మత్తయి సువార్త

యేసు వంశావళి
(లూకా 3:23-38)

1 యేసు క్రీస్తు వంశక్రమము: ఈయన దావీదు
మరియు అబ్రాహాము వంశానికి చెందినవాడు.

2 అబ్రాహాము కుమారుడు ఇస్సాకు.
ఇస్సాకు కుమారుడు యాకోబు
యాకోబు కుమారులు యూదా
మరియు అతని సహోదరులు.
3 యూదా కుమారులు పెరెసు మరియు
జెరహు.
పెరెసు, జెరహుల తల్లి తామారు.
పెరెసు కుమారుడు ఎస్రోము
ఎస్రోము కుమారుడు అరాము
4 అరాము కుమారుడు అమ్మీనాదాబు.
అమ్మీనాదాబు కుమారుడు నయస్సోను.
నయస్సోను కుమారుడు శల్మా.
5 శల్మా కుమారుడు బోయజు,
బోయజు తల్లి రాహాబు.
బోయజు కుమారుడు ఓబేదు.
ఓబేదు తల్లి రూతు.
ఓబేదు కుమారుడు యెష్షయి,
6 యెష్షయి కుమారుడు రాజు దావీదు.
దావీదు కుమారుడు సొలొమోను.
సొలొమోను తల్లి పూర్వం ఊరియా భార్య.
7 సొలొమోను కుమారుడు రెహబాము.
రెహబాము కుమారుడు అబీయా.
అబీయా కుమారుడు ఆసా.
8 ఆసా కుమారుడు యెహోషాపాతు.
యెహోషాపాతు కుమారుడు
యెహోరాము.
యెహోరాము కుమారుడు ఉజ్జియా.
9 ఉజ్జియా కుమారుడు యోతాము.
యోతాము కుమారుడు ఆహాజు.
ఆహాజు కుమారుడు హిజ్కియా.
10 హిజ్కియా కుమారుడు మనష్షే.
మనష్షే కుమారుడు ఆమోసు.
ఆమోసు కుమారుడు యోషీయా.
11 యోషీయా కుమారులు యెకొన్యా
మరియు అతని సోదరులు.
వీళ్ళ కాలంలోనే యూదులు
బబులోను నగరానికి బందీలుగా
కొనిపోబడినారు.
12 బబులోను నగరానికి కొనిపోబడిన
తరువాతి వంశ క్రమము:
యెకొన్యా కుమారుడు షయల్తీయేలు.
షయల్తీయేలు కుమారుడు జెరుబ్బాబెలు.
13 జెరుబ్బాబెలు కుమారుడు అబీహూదు.
అబీహూదు కుమారుడు ఎల్యాకీము.
ఎల్యాకీము కుమారుడు అజోరు.
14 అజోరు కుమారుడు సాదోకు.
సాదోకు కుమారుడు ఆకీము.
ఆకీము కుమారుడు ఎలీహూదు.
15 ఎలీహూదు కుమారుడు ఎలియాజరు.
ఎలియాజరు కుమారుడు మత్తాను.
మత్తాను కుమారుడు యాకోబు.
16 యాకోబు కుమారుడు యోసేపు.
యోసేపు భార్య మరియ.
మరియ కుమారుడు యేసు.
ఈయన్ని క్రీస్తు అంటారు.

17 అంటే అబ్రాహాము కాలం నుండి దావీదు కాలం
వరకు మొత్తం పదునాలుగు తరాలు. దావీదు కాలం
నుండి బబులోను నగరానికి బందీలుగా కొనిపోబడిన
కాలం వరకు పదునాలుగు తరాలు. అలా కొనిపోబడిన
కాలం నుండి క్రీస్తు వరకు పదునాలుగు తరాలు.

యేసు క్రీస్తు జననం
(లూకా 2:1-7)

18 యేసు క్రీస్తు జననం ఇలా సంభవించింది: యేసు
క్రీస్తు తల్లి మరియకు, యోసేపు అనే వ్యక్తికి వివాహం
నిశ్చయమై ఉంది. వివాహంకాకముందే పవిత్రాత్మ శక్తి
ద్వారా మరియ గర్భవతి అయింది. 19 కాని ఆమె భర్త
యోసేపు నీతిమంతుడు. అందువల్ల అతడు ఆమెను
నలుగురిలో అవమాన పరచదలచుకోలేదు. ఆమెతో

రహస్యంగా తెగతెంపులు చేసుకోవాలని మనస్సులో
అనుకొన్నాడు.
20అతడీవిధంగా అనుకొన్న తర్వాత, దేవదూత
అతనికి కలలో కనిపించి, "యోసేపూ, దావీదు కుమా
రుడా, మరియ పవిత్రాత్మ ద్వారా గర్భవతి అయింది.
కనుక ఆమెను భార్యగా స్వీకరించటానికి భయపడకు.
21ఆమె ఒక మగ శిశువును ప్రసవిస్తుంది. ఆయన తన
ప్రజల్ని వాళ్ళు చేసిన పాపాలనుండి రక్షిస్తాడు. కనుక
ఆయనకు 'యేసు' అని పేరు పెట్టు" అని అన్నాడు.
22-23ప్రవక్త ద్వారా ప్రభువు ఈ విధంగా చెప్పాడు:
"కన్యక గర్భవతియై మగ శిశువును ప్రసవిస్తుంది. వాళ్ళా
యనను ఇమ్మానుయేలు అని పిలుస్తారు"* ఇది నిజం
కావటానికే ఇలా జరిగింది.
24యోసేపు నిద్రలేచి దేవదూత ఆజ్ఞాపించినట్లు
చేసాడు. మరియను తన భార్యగా స్వీకరించి తన
ఇంటికి పిలుచుకు వెళ్ళాడు. 25కాని, ఆమె కుమారుణ్ణి
ప్రసవించే వరకు అతడు ఆమెతో కలియలేదు. అతడు
ఆ బాలునికి 'యేసు' అని నామకరణం చేసాడు.

తూర్పు నుండి జ్ఞానులు రావటం

2 హేరోదు రాజ్యపాలన చేస్తున్న కాలంలో
యూదయ దేశంలోని బేత్లెహేములో యేసు
జన్మించాడు. తూర్పు దిశనుండి జ్ఞానులు యెరూష
లేముకు వచ్చి 2"యూదుల రాజుగా జన్మించినవాడు
ఎక్కడున్నాడు? తూర్పున మేమాయన నక్షత్రాన్ని
చూసి ఆయన్ని ఆరాధించటానికి వచ్చాము" అని
అన్నారు.
3ఈ విషయం విని హేరోదు చాలా కలవరం
చెందాడు. అతనితో పాటు యెరూషలేము ప్రజలు
కూడ కలవరపడ్డారు. 4అతడు ప్రధానయాజకుల్ని,
పండితుల్ని* సమావేశపరచి, "క్రీస్తు ఎక్కడ జన్మించ
బోతున్నాడు?" అని అడిగాడు. 5వాళ్ళు,"యూదయ
దేశంలోని బేత్లెహేములో, అని సమాధానం చెప్పారు.
దీన్ని గురించి ప్రవక్త ఈ విధంగా వ్రాసాడు:

> 6 'యూదయ దేశంలోని బేత్లెహేమా! నీవు
> యూదయ పాలకుల కన్నా తక్కువేమీ
> కాదు! ఎందుకంటే, నీ నుండి ఒక పాలకుడు
> వస్తాడు. ఆయన నా ప్రజల, అంటే ఇశ్రా
> యేలు ప్రజల,కాపరిగా ఉంటాడు.'"
>
> మీకా *5:2*

7ఆ తర్వాత హేరోదు జ్ఞానుల్ని రహస్యంగా పిలిచి
ఆ నక్షత్రం కనిపించిన సరియైన సమయం వాళ్ళనడిగి
తెలుసుకొన్నాడు. 8వాళ్ళను బేత్లెహేముకు పంపుతూ,
"వెళ్ళి, ఆ శిశువును గురించి సమాచారం పూర్తిగా
కనుక్కోండి. ఆ శిశువును కనుక్కొన్నాక నాకు వచ్చి
చెప్పండి. అప్పుడు నేను కూడా వచ్చి ఆరాధిస్తాను"
అని అన్నాడు.
9వాళ్ళు రాజు మాటలు విని తమ దారిన తాము
వెళ్ళిపొయ్యారు. వాళ్ళు తూర్పు దిశన చూసిన
నక్షత్రం వాళ్ళకన్నా ముందు వెళ్ళుతూ ఆ శిశువు
ఉన్న ఇంటి మీద ఆగింది. 10వాళ్ళా నక్షత్రం ఆగి
పోవటం చూసి చాలా ఆనందించారు. 11ఇంట్లోకి వెళ్ళి
ఆ పసివాడు తన తల్లి మరియతో ఉండటం చూసారు.
వాళ్ళు ఆయన ముందు మోకరిల్లి ఆయన్ని ఆరాధిం
చారు. ఆ తర్వాత తమ కానుకల మూటలు విప్పి
ఆయనకు బంగారు కానుకలు, సాంబ్రాణి, బోళం
బహూకరించారు.
12హేరోదు దగ్గరకు వెళ్ళొద్దని దేవుడు ఆ
జ్ఞానులతో చెప్పాడు. అందువల్ల వాళ్ళు తమ దేశానికి
మరో దారి మీదుగా వెళ్ళిపోయారు.

ఈజిప్టు దేశానికి తరలి వెళ్ళటం

13వాళ్ళు వెళ్ళిపొయ్యాక దేవదూత యోసేపుకు
కలలో కనిపించి,"లెమ్ము! తప్పించుకొని తల్లీ బిడ్డలతో
ఈజిప్టు దేశానికి వెళ్ళు! హేరోదు శిశువును చంపాలని
అతని కోసం వెతుక నున్నాడు. కనుక నేను చెప్పే
వరకు అక్కడే ఉండు" అని అన్నాడు.
14యోసేపు లేచి తల్లీ బిడ్డలతో ఆ రాత్రి ఈజిప్టు
దేశానికి బయలు దేరాడు. 15యోసేపు హేరోదు మర
ణించేదాకా అక్కడే ఉండి పొయ్యాడు. తద్వారా
ప్రభువు ప్రవక్త ద్వారా, "నేను నా కుమారుణ్ణి ఈజిప్టు
నుండి పిలుస్తాను."* అని అన్న మాట నిజమైంది.
16జ్ఞానులు తనను మోసం చేసారని గ్రహించి
హేరోదు కోపంతో మండిపొయ్యాడు. అతడు వాళ్ళు
చెప్పిన కాలాన్ననుసరించి బేత్లెహేములో, దాని పరిసర
ప్రాంతాల్లో రెండు సంవత్సరాలు, లేక అంతకన్నా
తక్కువ వయస్సు గల బాలురనందర్ని చంపివేయమని
ఆజ్ఞాపించాడు.
17తద్వారా యిర్మీయా ప్రవక్త ద్వారా ప్రభువు
చెప్పిన ఈ విషయం నిజమైంది:

> 18 "రామా గ్రామంలో అతి దుఃఖంతో ఏడు
> స్తున్న స్వరం వినిపించింది. రాహేలు తన
> సంతానం కొఱకు ఏడ్చింది. ఎవరు ఓదా
> ర్చిన వినలేదు. ఆమె సంతానంలో
> ఎవ్వరూ మిగల్లేదు."
>
> యిర్మీయా *31:15*

"కన్యక … పిలుస్తారు" యెషయా 7:14.

పండితుల్ని లేక శాస్త్రుల్ని.

"నేను … పిలుస్తాను" హోషేయ 11:1.

నజరేతుకు తిరుగు ప్రయాణం

19హేరోదు మరణించిన తర్వాత దేవదూత ఈజి
ప్టులో ఉన్న యోసేపుకు కలలో కనిపించి, 20“లెమ్ము!
శిశువును చంపాలని ప్రయత్నం చేసిన వాళ్ళు చనిపో
యారు. కనుక తల్లిని, బిడ్డను తీసుకొని ఇశ్రాయేలు
దేశానికి వెళ్ళు” అని అన్నాడు.
21అందువల్ల యోసేపు లేచి తల్లిని, బిడ్డను తీసు
కొని ఇశ్రాయేలు దేశానికి వెళ్ళాడు. 22కాని, యూదయ
దేశాన్ని హేరోదుకు మారుగా అతని కుమారుడు అర్కె
లాయు పాలిస్తున్నాడని విని అక్కడికి వెళ్ళటానికి భయ
పడిపొయ్యాడు. అతనికి ఒక కల వచ్చింది. ఆ కలలో
ప్రభువు హెచ్చరించటంవల్ల అతడు గలిలయ ప్రాంతా
నికి వెళ్ళిపొయ్యాడు. 23అక్కడికి వెళ్ళి నజరేతు అనే
గ్రామంలో నివసించాడు. తద్వారా, ఆయన నజరేతు
నివాసి అని పిలువబడతాడు అని దేవుడు ప్రవక్తల
ద్వారా చెప్పిన మాటలు నిజమయ్యాయి.

యోహాను ఉపదేశించుట

(మార్కు 1:1-8; లూకా 3:1-9, 15-17;
యోహాను 1:19-28)

3 బాప్తిస్మము* యిచ్చే యోహాను, ఆ కాలంలో
యూదయ దేశంలోని ఎడారిలో ఉపదేశిస్తూ ఉండే
వాడు. 2అతడు, “దేవుని రాజ్యం సమీపంలోనే ఉంది
కనుక మారుమనస్సు పొందండి!” అని ఉపదేశించాడు.
3ఇతణ్ణి గురించి దేవుడు యెషయా ప్రవక్త ద్వారా ఈ
విధంగా చెప్పాడుః

> “‘ప్రభువు మార్గాన్ని సిద్ధం చెయ్యమని,
> తిన్నని మార్గాన్ని వెయ్యమని’ ఎడారిలో
> ఒక గొంతు ఎలుగెత్తి పలికింది”
> యెషయా *40:3*

4యోహాను ఒంటె వెంట్రుకలతో చెయ్య బడిన
వస్త్రాల్ని ధరించి, నడుముకు తోలు దట్టి కట్టుకొని,
మిడుతల్ని, అడవి తేనెను తింటూ జీవించేవాడు.
5యెరూషలేము నుండి, యూదయ దేశము నుండి
యొర్దాను నదీ ప్రాంతాలన్నిటి నుండి ప్రజలు అతని
దగ్గరకు వెళ్ళి, 6తాము చేసిన పాపాల్ని ఒప్పుకొనే
వాళ్ళు. అతడు వాళ్ళకు యొర్దాను నదిలో బాప్తిస్మము
నిచ్చేవాడు. 7పరిసయ్యులు* సద్దూకయ్యులు*
యోహాను బాప్తిస్మమునిస్తున్న ప్రాంతానికి వచ్చారు.
అతడు వాళ్ళను చూసి, “మీరు సర్పసంతానం. దేవుని
కోపం నుండి తప్పించుకొనుటకు మిమ్మల్ని ఎవరు
హెచ్చరించారు? 8మీరు మారుమనస్సు పొందినట్లుగా
మీ ప్రవర్తన మార్చుకోండి. 9‘అబ్రాహాము మా తండ్రి’
అని మీలో మీరు గర్వించకండి. ఈ రాళ్ళ నుండి
దేవుడు అబ్రాహాముకు సంతానాన్ని సృష్టించ గలడని
నేను చెబుతున్నాను. 10చెట్ల వేర్ల మీద గొడ్డలి సిద్ధంగా
ఉంది. దేవుడు మంచి ఫలమివ్వని చెట్లను నరికి మంట
ల్లోకి వేస్తాడు.
11“మీరు మారుమనస్సు పొందారు కనుక నేను
మీకు బాప్తిస్మము నిస్తున్నాను. కాని నా తర్వాత
రానున్న వాడు నా కన్నా శక్తి కలవాడు! ఆయన
చెప్పుల్ని మోయటానికి కూడా నేను తగను. ఆయన
మీకు పవిత్రాత్మతో, అగ్నితో, బాప్తిస్మము నిస్తాడు.
12తూర్పార బట్టే చేట ఆయన చేతిలో ఉంది. ఆయన
కళ్ళమును శుభ్రం చేసి తన గోధుమల్ని ధాన్యపు
కొట్టులో వేసుకొంటాడు. పొట్టును ఆరని మంటల్లో
వేసి కాలుస్తాడు.”

యేసు బాప్తిస్మము పొందటం

(మార్కు 1:9-11; లూకా 3:21-22)

13గలిలయ నుండి యేసు యోహాను ద్వారా బాప్తి
స్మము పొందటానికి యొర్దాను నదీ ప్రాంతానికి
వచ్చాడు. 14కాని యోహాను ఆయనతో, “నీ ద్వారా
నేను బాప్తిస్మము పొందాలి కాని, నీవు నా ద్వారా బాప్తి
స్మము పొందటానికి రావటమా?” అని అంటూ
యేసును ఆపటానికి ప్రయత్నించాడు.
15యేసు సమాధానంగా, “ప్రస్తుతానికి ఇది జరుగ
నివ్వుము. నీతిని నిలబెట్టటానికి మనమిలా చెయ్యటం
సమంజసమే!” అని అన్నాడు. దీనికి యోహాను అంగీక
రించాడు. 16యేసు బాప్తిస్మము పొంది, నీళ్ళ నుండి
వెలుపలికి రాగానే అదే క్షణంలో ఆకాశం తెరుచుకొంది.
దేవుని ఆత్మ ఒక పావురంలాగ తన మీదికి రావటం
యేసు చూసాడు. 17పరలోకంనుండి ఒక స్వరం,
“ఈయన నా ప్రియ కుమారుడు. ఇతని పట్ల నాకెంతో
ఆనందం” అని అన్నది.

యేసుకు కలిగిన పరీక్షలు

(మార్కు 1:12-13; లూకా 4:1-13)

4 ఆ తర్వాత సైతాను కలిగించే పరీక్షల్ని ఎదుర్కో
వాలని పవిత్రాత్మ యేసును ఎడారి ప్రదేశానికి
తీసుకు వెళ్ళాడు. 2అక్కడ యేసు నలభై రోజులు
ఉపవాసం చేసాడు. ఆ తర్వాత ఆయనకు ఆకలి
వేసింది. 3సైతాను ఆయన దగ్గరకు వచ్చి, “నీవు
దేవుని కుమారుడవైతే ఈ రాళ్ళను రొట్టెలుగా
మార్చు” అని అన్నాడు. 4యేసు సమాధానంగా,

బాప్తిస్మము ఇది గ్రీకు పదము. ఇంగ్లీషులో బాప్టిజమ్. దీని అర్థము ప్రత్యేకమైన నీటి మునక.

పరిసయ్యులు యూదుల ధర్మశాస్త్రాన్ని, వాళ్ళ ఆచారాల్ని శ్రద్ధగా పాటించే ఒక యూదుల శాఖ.

సద్దూకయ్యులు రాజకీయ ప్రభావంగల యూదుల శాఖ. చనిపోయిన వారు బ్రతికిరారని వాదించేవారు.

“‘మనుష్యులను బ్రతికించేది కేవలం ఆహారం
మాత్రమే కాదు. కాని దేవుడు పలికిన ప్రతి
మాటవలన బ్రతకగలడు’ అని వ్రాసారు”
అని అన్నాడు.
ద్వితీయోపదేశ *8:3*

5ఆ తర్వాత సైతాను ఆయన్ని పవిత్ర నగరానికి
తీసుకు వెళ్ళాడు. అక్కడ దేవాలయం మీది ఒక ఎత్తైన
స్థలంపై నిలుచో బెట్టి, 6“నీవు దేవుని కుమారుడవైతే
క్రిందికి దూకు, ఎందుకంటే,

‘నీకు సహాయం చెయ్యమని, దేవుడు తన
దూతల్ని ఆజ్ఞాపిస్తాడు. వాళ్ళు వచ్చి నీ
పాదం ఏ రాయికీ తగలకుండా నిన్ను
తమ హస్తాలతో ఎత్తి పట్టుకొంటారు అని
వ్రాసి వుంది కదా!’” అని అన్నాడు.
కీర్తన *91:11-12*

7యేసు వానితో,

“‘నీ ప్రభువైన దేవుణ్ణి పరీక్షించరాదు!’
ద్వితీయోపదేశ *6:16*

అని కూడా వ్రాసి వుంది” అని అన్నాడు.
8సైతాను ఆయన్ని ఎత్తైన ఒక పర్వతం మీదికి
తీసుకు వెళ్ళి ఆయనకు ప్రపంచంలోని రాజ్యాలను,
వాటి వైభవాన్ని చూపి, 9“నీవు నా ముందు మోకరిల్లి
నన్ను పూజిస్తే వీటన్నిటిని నీకిస్తాను” అని అన్నాడు.
10యేసు:

“సైతానా! నా ముందునుండి వెళ్ళిపో!
ఎందుకంటే ‘నీ ప్రభువైన దేవుణ్ణి ఆరాధిం
చాలి. ఆయన సేవ మాత్రమే చెయ్యాలి!’
ద్వితీయోపదేశ *6:13*

అని కూడా వ్రాసి వుంది” అని అన్నాడు.
11అప్పుడు సైతాను ఆయన్ని వదిలి వెళ్ళిపో
య్యాడు. తర్వాత దేవదూతలు వచ్చి యేసుకు పరి
చర్యలు చేసారు.

గలిలయకు తిరిగి రావటం

(మార్కు 1:14-15; లూకా 4:14-15)
12యోహాను కారాగారంలో ఉన్నాడని విని యేసు
గలిలయకు తిరిగి వచ్చాడు. 13ఆయన నజరేతును
వదిలి, అక్కడి నుండి కపెర్నహూము అనే పట్టణానికి
వెళ్ళి అక్కడ నివసించాడు. కపెర్నహూము, జెబూ
లూను మరియు నఫ్తాలి ప్రాంతంలోని సరస్సు ఒడ్డున
ఉంది. 14ఈయన ఇలా చెయ్యటం వల్ల దేవుడు
యెషయా ప్రవక్త ద్వారా చెప్పిన విషయాలు నిజమ
య్యాయి. 15యెషయా ప్రవక్త ఈ విధంగా అన్నాడు:

“జెబూలూను ప్రాంతమా! నఫ్తాలి
ప్రాంతమా! సముద్రం ప్రక్కన ఉన్న ఓ
జనమా! యొర్దాను నదికి అవతలి వైపున
నున్న ప్రదేశమా! యూదులుకాని వాళ్ళు
నివసించే ఓ గలిలయా!
16 చీకట్లో నివసిస్తున్న ప్రజలు గొప్ప వెలు
గును చూసారు! మృత్యుఛాయలు పడే
ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలపై వెలుగు
ప్రకాశించింది.” యెషయా *9:1-2*

17ఆ నాటి నుండి యేసు, “దేవుని రాజ్యం దగ్గర
లోనే వుంది. కనుక మారుమనస్సు పొందండి!” అని
ఉపదేశించటం మొదలు పెట్టాడు.

యేసు శిష్యులు

(మార్కు 1:16-20; లూకా 5:1-11)
18యేసు గలిలయ సముద్రం ఒడ్డున నడుస్తూ
పేతురు అని పిలువబడే సీమోనును, అతని సోదరుడు
అంద్రెయను చూశాడు. ఈ సోదరులు చేపలు పట్టే
వారు. వాళ్ళు అప్పుడు నీళ్ళల్లో వల వేస్తూ ఉన్నారు.
19యేసు వాళ్ళతో, “నన్ను అనుసరించండి! మీరు
మనుష్యుల్ని పట్టుకొనేటట్లు చేస్తాను” అని అన్నాడు.
20వాళ్ళు వెంటనే తమ వలల్ని వదిలి ఆయన్ని అనుస
రించారు.
21యేసు అక్కడ నుండి వెళ్తూ మరో యిద్దర్ని
చూశాడు. వాళ్ళు కూడా సోదరులు. ఒకని పేరు
యాకోబు, మరొకని పేరు యోహాను. తండ్రి పేరు
జెబెదయి. ఆ సోదరులు తమ తండ్రితో కలసి పడవలో
కూర్చొని వలను సరిచేసు కొంటూ ఉన్నారు. యేసు
వాళ్ళను పిలిచాడు. 22వాళ్ళు వెంటనే పడవను, తమ
తండ్రిని వదిలి ఆయన్ని అనుసరించారు.
23యేసు సమాజమందిరాల్లో బోధిస్తూ దేవుని
రాజ్యాన్ని గురించి సువార్త ప్రకటిస్తూ గలిలయ ప్రాంత
మంతా పర్యటించాడు. ఆయన ప్రతి రోగిని, బాధ
పడ్తున్న ప్రతి వ్యక్తిని బాగు చేసాడు. 24ఆయన కీర్తి
సిరియ దేశమంతటా వ్యాపిస్తూవుండింది. ప్రజలు రక
రకాల రోగాలు ఉన్నవాళ్ళను, బాధ పడ్తున్న వాళ్ళను,
దయ్యాలు పట్టిన వాళ్ళను, మూర్ఛరోగుల్ని, పక్షవాత
రోగుల్ని, ఆయన దగ్గరకు పిలుచుకొని వచ్చారు.
ఆయన వాళ్ళను నయం చేశాడు. 25గలిలయ నుండి,
దెకపొలి* నుండి, యెరూషలేము నుండి, యూదయ

దెకపొలి అంటే పది పట్టణాలు.

నుండి, యొర్దాను నది అవతలి వైపుననున్న ప్రాంతాల నుండి ప్రజలు గుంపులు గుంపులుగా ఆయన్ని అను సరించారు.

కొండ మీద ఉపదేశం

(లూకా 6:20-23)

5 యేసు ప్రజా సమూహాల్ని చూసి ఒక కొండ మీదికి వెళ్ళి కూర్చొన్నాడు. ఆ తర్వాత ఆయన శిష్యులు ఆయన దగ్గరకు వెళ్ళారు. [2]యేసు ఈ విధంగా ఉపదేశించటం మొదలు పెట్టాడు:

[3] "ఆధ్యాత్మికంగా దీనులుగా ఉన్న వాళ్ళదే దేవుని రాజ్యం. కనుక వాళ్ళు ధన్యులు.
[4] దుఃఖించే వాళ్ళను దేవుడు ఓదారుస్తాడు కనుక వాళ్ళు ధన్యులు.
[5] నెమ్మది స్వభావం కలవాళ్ళు భూలోకానికి వారసులౌతారు. కనుక వాళ్ళు ధన్యులు.
[6] అన్నిటికన్నా నీతి విషయమై ప్రయాసపడే వాళ్ళకు ప్రతిఫలం దొరుకుతుంది. గనుక వాళ్ళు ధన్యులు.
[7] దయగల వాళ్ళకు దేవుని దయ దొరుకుతుంది. కనుక వాళ్ళు ధన్యులు.
[8] శుద్ధ హృదయం కలవాళ్ళు దేవుణ్ణి చూస్తారు. కనుక వాళ్ళు ధన్యులు.
[9] శాంతి స్థాపకుల్ని దేవుడు తన కుమారులుగా పరిగణిస్తాడు. కనుక శాంతి స్థాపకులు ధన్యులు.
[10] నీతి కోసం హింసల్ని అనుభవించిన వాళ్ళదే దేవుని రాజ్యం కనుక వాళ్ళు ధన్యులు.

[11-12]"నా కారణంగా ప్రజలు మిమ్మల్ని అవమానిస్తే లేక హింసిస్తే లేక అన్యాయంగా చెడు మాటలు పలికితే, మీకు పరలోకంలో గొప్ప బహుమతి లబిస్తుంది. కనుక మీరు ధన్యులు. ఆనందించండి. వాళ్ళు మిమ్మల్ని హింసించినట్లే మీ కన్నా ముందున్న ప్రవక్తల్ని కూడ హింసించారు.

ఉప్పు – వెలుగు

(మార్కు 9:50; లూకా 14:34-35)

[13]"మీరు ఈ ప్రపంచానికి ఉప్పు లాంటి వాళ్ళు. కాని ఉప్పులోవున్న ఉప్పు గుణం పోతే మళ్ళీ దాన్ని ఉప్పుగా ఎలా చెయ్యగలం? అది దేనికీ పనికి రాకుండా పోతుంది. అంతేకాక, దాన్ని పార వేయవలసి వస్తుంది. ప్రజలు దాన్ని త్రొక్కుతూ నడుస్తారు.

[14]"మీరు ఈ ప్రపంచానికి వెలుగు లాంటి వాళ్ళు. కొండ మీద ఉన్న పట్టణాన్ని మరుగు పరచటం అసంభవం.

[15]దీపాన్ని వెలిగించి దాన్ని ఎవ్వరూ గంప క్రింద దాచి ఉంచరు. దానికి మారుగా దాన్ని వెలిగించి ముక్కాలి పీటపై ఉంచుతారు. అప్పుడది యింట్లోని వాళ్ళందరికి వెలుగునిస్తుంది. [16]అదే విధంగా మీ జీవితం వెలుగులా ప్రకాశించాలి. అప్పుడు యితర్లు మీరు చేస్తున్న మంచి పనులు చూసి పరలోకంలో ఉన్న మీ తండ్రిని స్తుతిస్తారు.

ధర్మశాస్త్రాన్ని గురించి ఉపదేశం

[17]"నేను ధర్మశాస్త్రాన్ని కాని, ప్రవక్తల వచనాలను కాని రద్దు చేయటానికి వచ్చానని అనుకోవద్దు. నేను వాటిని రద్దుచేయటానికి రాలేదు. వాటిని పూర్తి చేయటానికి వచ్చాను. [18]ఇది సత్యం. భూమి, ఆకాశం గడచిపోయేలోపుల అన్ని సంగతులు, ధర్మశాస్త్రంలోని చిన్న అక్షరం, పొల్లుతో సహా నెరవేరుతాయి. [19]ఒక చిన్న ఆజ్ఞనైనా సరే రద్దుచేసిన వాడును, తనలాగే చెయ్యమని బోధించిన వాడును దేవుని రాజ్యంలో తక్కువ వాడుగా ఎంచబడుతాడు. కాని ఈ ఆజ్ఞల్ని అనుసరిస్తూ వాటిని బోధించినవాడు దేవుని రాజ్యంలో గొప్పవానిగా ఎంచబడతాడు. [20]ఎందుకంటే, మీరు శాస్త్రులకన్నా, పరిసయ్యుల* కన్నా గొప్ప నీతిమంతులని గుర్తింపబడకపోతే దేవుని రాజ్యంలోకి ప్రవేశింపలేరని నేను చెబుతున్నాను.

హత్య చెయ్య రాదు

[21]"పూర్వంలో 'హత్య చేయ రాదు, హత్య చేసిన వానికి శిక్ష పడుతుంది' అని ప్రజలకు చెప్పటం మీరు విన్నారు. [22]కాని నేను చెప్పే దేమిటంటే తన సోదరునిపై కోపగించిన* ప్రతి వ్యక్తి శిక్షింపబడతాడు. తన సోదరుణ్ణి 'పనికిమాలినవాడా' అన్న ప్రతి వ్యక్తి మహాసభకు సమాధానం చెప్పవలసి ఉంటుంది. తన సోదరుణ్ణి 'మూర్ఖుడా!' అన్న ప్రతి వ్యక్తి నరకంలో అగ్నిపాలు కావలసి వస్తుంది. [23-24]"మీరు, మీ కానుకను బలిపీఠం దగ్గరవుంచటానికి ముందు, మీ సోదరునికి మీపై ఏ కారణం చేతనైనా కోపం ఉందని జ్ఞాపకం వస్తే మీ కానుకను అక్కడే వదిలి వెళ్ళండి. వెళ్ళి, మీ సోదరునితో ముందు రాజీ పడండి. ఆ తర్వాత వచ్చి మీ కానుకను అర్పించండి. [25]"మీరు, మీ ప్రతివాదితో దారిలో ఉన్నప్పుడే అతనితో మీకున్న సమస్యల్ని త్వరగా పరిష్కరించుకోండి. అలా చేయక పోతే అతడు మిమ్మల్ని

పరిసయ్యులు యూదుల న్యాయశాస్త్రాన్ని, వాళ్ళ ఆచారాల్ని నిష్టగా పాటించే ఒక యూదుల శాఖ.

కోపగించిన కొన్ని వ్రాత ప్రతులలో కారణం లేకుండా అని చేర్చబడి ఉంది.

న్యాయాధిపతికి అప్పగించవచ్చు. ఆ న్యాయాధిపతి
మిమ్మల్ని భటునికి అప్పగించవచ్చు. ఆ భటుడు
మిమ్మల్ని కారాగారంలో పడవేయవచ్చు. 26ఇది
సత్యం. మీరు చెల్లించవలసిన చివరికాసు చెల్లించే వరకు
మీరా కారాగారం నుండి బయటపడరు.

వ్యభిచారం చేయరాదు

27“‘వ్యభిచారం చేయరాదు’* అని చెప్పటం మీరు
విన్నారు. 28కాని నేను చెప్పేదేమిటంటే, పరస్త్రీ వైపు
కామంతో చూసిన వాడు, హృదయంలో ఆమెతో
వ్యభిచరించిన వానిగా పరిగణింపబడతాడు. 29మీరు
పాపం చెయ్యటానికి మీ కుడి కన్ను కారణమైతే దాన్ని
పీకి పారవేయండి. మీ శరీరమంతా నరకంలో పడటం
కన్నా మీ శరీరంలోని ఒక అవయవము పోగొట్టు
కోవటం మంచిది. 30మీరు పాపం చెయ్యటానికి మీ
కుడి చెయ్యి కారణమైతే దానిని నరికి పారవేయండి.
మీ శరీరమంతా నరకంలో పడటం కన్నా మీ శరీరంలోని
ఒక అవయవము పోగొట్టుకోవటం మంచిది.
31“‘తన భార్యకు విడాకులివ్వదలచిన వ్యక్తి ఆమెకు
ఒక విడాకుల పత్రం ఇవ్వాలి’* అని చెప్పే వాళ్ళు.
32కాని నేను చెప్పేదేమంటే భార్య మీద వ్యభిచార
కారణంలేకుండా భర్త ఆమెకు విడాకులిస్తే ఆమె
వ్యభిచారిణిగా పరిగణింప బడటానికి అతడు కారకు
డౌతాడు. అలా విడాకులు పొందిన స్త్రీని వివాహమాడిన
వాడు వ్యభిచారిగా పరిగణింపబడతాడు. వ్యభిచార కార
ణాన మాత్రానే తన భార్యకు విడాకులివ్వాలి గాని వేరే
కారణాన కాదు.

ప్రమాణాలు

33“అంతేకాక మాట తప్పకండి. ప్రభువుతో చేసిన
ప్రమాణాల్ని నిలబెట్టుకోండి, అని పూర్వం ప్రజలకు
చెప్పటం మీరు విన్నారు. 34కాని నేను చెప్పేదేమి
టంటే, దేని మీదా ప్రమాణం చెయ్యకండి. ఆకాశం
దేవుని సింహాసనం కనుక ఆకాశం మీద ప్రమాణం
చెయ్యకండి. 35భూమి దేవుని పాదపీఠం కనుక
భూమ్మీద ప్రమాణం చెయ్యకండి. యెరూషలేము
మహారాజు నగరం కనుక దానిపై ప్రమాణం చెయ్య
కండి.
36మీ తలపై ఉన్న ఒక్క వెంట్రుకను కూడా
తెలుపుగా కాని, నలుపుగా కాని మార్చలేరు. కనుక,
మీ తలపై ప్రమాణం చెయ్యకండి. 37మీరు ‘ఔను’
అని అనాలనుకొంటే ఔననండి. ‘కాదు’ అని అనాలను
కొంటే కాదనండి. మరేవిధమైన ప్రమాణం మీ నుండి
వచ్చినా దానికి కారణం ఆ సైతానే.

కంటికి కన్ను

(లూకా 6:29-30)

38“‘కంటికి కన్ను, పంటికి పన్ను ఊడ
దీయాలి’* అని అనటం మీరు విన్నారు. 39కాని నేను
చెప్పేదేమిటంటే దుష్టుల్ని ఆపటానికి ప్రయత్నించ
కండి. మిమ్మల్ని ఎవరైనా కుడి చెంపమీద కొడితే
మీ రెండవ చెంప కూడా అతనికి చూపండి. 40ఎవరైనా
మీపై వ్యాజ్యము వేసి మీ చొక్కాను కూడా లాక్కో
వాలని చూస్తే, మీ కండువా కూడా తీసుకు వెళ్ళని
వ్వండి. 41ఎవరైనా మిమ్మల్ని తమతో మైలు దూరం
రమ్మని బలవంతం చేస్తే, అతనితో రెండు మైళ్ళు
వెళ్ళండి. 42అడిగిన వాళ్ళకు ఇవ్వండి. మీ దగ్గర అప్పు
పుచ్చుకోవాలని అనుకొని వచ్చిన వాళ్ళతో లేదనకండి.

శత్రువుల పట్ల ప్రేమ

(లూకా 6:27-28, 32-36)

43“‘పొరుగింటి వాణ్ణి ప్రేమించండి. శత్రువును
ద్వేషించండి’* అని చెప్పటం మీరు విన్నారు. 44కాని
నేను చెప్పేదేమిటంటే ‘మీ శత్రువుల్ని ప్రేమించండి*
మిమ్మల్ని హింసించిన వాళ్ళ కోసం దేవుణ్ణి ప్రార్థిం
చండి.’ 45అప్పుడు మీరు పరలోకంలో ఉన్న మీ
తండ్రికి బిడ్డలౌతారు. ఎందుకంటే దేవుడు చెడ్డ వాళ్ళ
కోసం, మంచి వాళ్ళ కోసం సూర్యోదయం కలిగిస్తాడు.
నీతిమంతుల కోసం, అనీతిమంతుల కోసం వర్షాలు
కురిపిస్తాడు. 46మిమ్మల్ని ప్రేమించిన వాళ్ళను మీరు
ప్రేమిస్తే మీకేం ప్రతిఫలం కలుగుతుంది? పాపులు
కూడా అలాచెయ్యటం లేదా? 47మీ సోదరులకు
మాత్రమే మీరు అభివందనాలు చేస్తే యితర్ల కన్నా
మీరు ఏం గొప్ప? యూదులుకాని వాళ్ళు కూడా
అలా చేస్తారే! 48పరలోకంలో ఉన్న మీ తండ్రి పరి
పూర్ణుడు. మీరును ఆయనలా ఉండాలి.
6 “జాగ్రత్త! మీరు చేసే నీతికార్యాలు ఇతర్లు
చూసేలా చెయ్యకండి. అలా చేస్తే పరలోకంలో
ఉన్న మీ తండ్రి మీకు ప్రతిఫలమివ్వడు.
2“అందువల్ల మీరు దానం చేసినప్పుడు చాటింపు
వేయించుకొని నలుగురికి తెలుపకండి. కపటులు
సమాజాల్లో, వీధుల్లో, ప్రజలు గౌరవించాలని అలా
చేస్తారు. ఇది సత్యం, వాళ్ళకు లభించవలసిన ప్రతి
ఫలం అప్పుడే పూర్తిగా లభించింది. 3కాని, మీరు దానం
చేసేటప్పుడు మీ కుడిచేయి ఏమి యిస్తుందో మీ
ఎడమచేతికి తెలియనివ్వకండి. 4అప్పుడే మీ దానం

‘వ్యభిచారం చేయరాదు’ నిర్గమ. 20:14.

‘తన భార్యకు ... ఇవ్వాలి’ ద్వితీ. 24:1.

‘కంటికి ... ఊడదీయాలి’ నిర్గమ. 21:24.

‘పొరుగింటి ... ద్వేషించండి’ లేవీ. 19:18.

మీ ... ప్రేమించండి కొన్ని వ్రాత ప్రతులలో, ‘దూషించిన వాణ్ణి ఆశీర్వదించండి. మిమల్ని ద్వేషించిన వాళ్ళకు మంచి చెయ్యండి’ అని చేర్చబడింది.

గుప్తంగా ఉంటుంది. అప్పుడు, మీరు రహస్యంగా చేస్తు
న్నది చూసి మీ తండ్రి మీకు ప్రతిఫలం యిస్తాడు.
5“మీరు ప్రార్థించేటప్పుడు కపటుల్లా ప్రార్థించ
కండి. వాళ్ళు సమాజమందిరాల్లో, వీధుల ప్రక్కన
నిలుచొని నలుగురూ చూడాలని ప్రార్థిస్తారు. అది
వాళ్ళకు ఆనందాన్నిస్తుంది. కాని ఇది సత్యం – వాళ్ళకు
లభించవలసిన ఫలితం వాళ్ళకప్పుడే పూర్తిగా లభిం
చింది. 6మీరు ప్రార్థించేటప్పుడు గదిలోకి వెళ్ళి తలుపు
వేసికొని కనిపించని మీ తండ్రికి ప్రార్థించండి. అప్పుడు
రహస్యంలో ఉండే మీ తండ్రి మీకు ప్రతిఫలం
యిస్తాడు.
7“అంతేకాక, మీరు ప్రార్థించేటప్పుడు యూదు
లుకానివాళ్ళవలె మాట్లాడవద్దు. అలా చేయడంవల్ల
దేవుడు వింటాడని వాళ్ళు అనుకొంటారు. 8వాళ్ళవలె
చేయకండి. మీకేం కావాలో మీరడగక ముందే మీ
తండ్రికి తెలుసు. 9కాబట్టి మీరీ విధంగా ప్రార్థించాలి:

‘పరలోకంలో ఉన్న మా తండ్రీ, నీ పేరు
సదా పవిత్ర పర్చబడాలని మేము ప్రార్థిస్తు
న్నాము.
10 నీ రాజ్యం రావాలనీ, పరలోకంలో నీ
చిత్తం నెరవేరునట్లే ఈ లోకంలో కూడా
నెరవేరాలని మేము ప్రార్థిస్తున్నాము.
11 ప్రతి రోజు మాకు కావలసిన ఆహారం
మాకు దయచేయుము.
12 ఇతరులు మా పట్ల చేసిన పాపాలను
మేము క్షమించినరీతి, మేము చేసిన పాపా
లను కూడా క్షమించుము.
13 మేము శోధనకు గురి అయ్యేలా చేయ
వద్దు. పైగా మమ్మలను దుష్టుని నుండి
కాపాడుము.’*

14“ఇతర్ల తప్పుల్ని మీరు క్షమిస్తే పరలోకంలో
ఉన్న మీ తండ్రి మిమ్మల్ని క్షమిస్తాడు. 15కాని యితర్లను
మీరు క్షమించక పోతే మీ తండ్రి మీ తప్పుల్ని క్షమిం
చడు.
16“కపటులు ఉపవాసం చేసి నప్పుడు ప్రజలు
గమనించాలని తమ ముఖాలు నీరసంగా కనిపించేటట్లు
చేసుకొంటారు. మీరు ఉపవాసం చేసినప్పుడు అలా
చేయకండి. ఇది సత్యం, వాళ్ళు పొందవలసిన ఫలాన్ని
పొందారు. యింకేమీ లభించదు. 17మీరు ఉపవాసం
చేసినప్పుడు తలకు నూనె రాసుకొని ముఖాన్ని
కడుక్కొండి. 18అలా చేస్తే, మీరు ఉపవాసం చేస్తున్నట్లు
ప్రజలకు కనిపించదు. కాని కనిపించని మీ తండ్రికి
మాత్రమే మీరు ఉపవాసం చేస్తున్నట్లు తెలుస్తుంది.
అందువలన రహస్యంగా చూసే మీ తండ్రి మీకు
ప్రతిఫలం యిస్తాడు.
19“మీకోసం ఈ ప్రపంచంలో ధనాన్ని కూడ
బెట్టుకోకండి. ఇక్కడ ఆ ధనానికి చెదలు పట్టుతుంది.
తుప్పు ఆ ధనాన్ని తినివేస్తుంది. దొంగలు పడి దోచు
కొంటారు.
20మీ ధనాన్ని పరలోకంలో కూడ బెట్టు కొండి.
అక్కడ చెదలు పట్టవు, తుప్పు తినివేయదు. దొంగలు
పడి దోచుకోరు. 21మీ సంపద ఎక్కడ ఉంటే మీ
మనస్సు కూడా అక్కడే ఉంటుంది.
22“కన్ను శరీరానికి ఒక దీపం లాంటిది. మీ కళ్ళు
బాగుంటే మీ శరీరమంతా వెలుగుగా ఉంటుంది. 23మీ
కళ్ళు బాగుండకపోతే మీ శరీరమంతా చీకటైపోతుంది.
మీలో ఉన్న వెలుగే చీకటై పోతే ఆ చీకటి ఎంత
భయంకరంగా ఉంటుందో కదా.
24“ఒకే వ్యక్తి యిద్దరు యజమానులకు సేవ చేయ
లేడు. అలా చేస్తే అతడు ఒకణ్ణి ప్రేమించి, యింకొకణ్ణి
ద్వేషిస్తూ ఉంటాడు. లేదా ఒకనికి అతిశ్రద్ధతో సేవ
చేసి, యింకొకణ్ణి అశ్రద్ధ చేస్తాడు. మీరు దేవునికి,
డబ్బుకు సేవకునిగా ఉండటమనేది అసంభవం.
25“అందువల్ల నేను చెప్పేదేమిటంటే, మీ జీవి
తాలకు కావలసిన ఆహారాన్ని గురించి కాని, మీ దేహా
లకు కావలసిన దుస్తుల్ని గురించి కాని చింతించకండి.
జీవితం ఆహారం కన్నా, దేహం దుస్తులకన్నా, ముఖ్య
మైనవి కావా. 26ఆకాశంలో ఎగిరే పక్షుల్ని గమనించండి.
అవి విత్తనం విత్తి పంటను పండించవు. ధాన్యాన్ని
ధాన్యపు కొట్టులో దాచివుంచవు. అయినా పర
లోకంలోవున్న మీ తండ్రి వాటికి ఆహారాన్ని యిస్తాడు.
మీరు వాటికన్నా విలువైన వాళ్ళు కారా! 27చింతించి
తన జీవితకాలాన్ని ఒక్క ఘడియ పొడిగించగలవాడు
మీలో ఎవరైనా ఉన్నారా?
28“మీరు దుస్తుల్ని గురించి ఎందుకు చింతిస్తు
న్నారు? గడ్డిమీద పెరిగే పువ్వుల్ని గమనించండి. అవి
పని చేసి దారాన్ని వడకవు. 29అయినా, నేను చెప్పే
దేమిటంటే గొప్ప వైభవమున్న సొలొమోను రాజు
కూడా అలంకరణలో ఈ పువ్వుల్లోని ఒక్క పువ్వుతో
కూడా సరితూగలేడు. 30ఈనాడు ఉండి రేపు మంటల్లో
పారవేయబడే ఈ గడ్డిని దేవుడంత అందంగా అలం
కరిస్తే మిమ్మల్ని యింకెంత అందంగా అలంకరిస్తాడో
కదా! మీలో దృఢ విశ్వాసం లేదు. 31‘ఏమి తినాలి?
ఏమి త్రాగాలి? ఏ దుస్తుల్ని వేసుకోవాలి?’ అని చింతిం
చకండి. 32యూదులు కానివాళ్ళు వాటివైపు పరుగె
త్తుతూ ఉంటారు. పరలోకంలో ఉన్న మీ తండ్రికి
యివన్నీ మీకవసరమని తెలుసు. 33కాని మొదట
ఆయన రాజ్యం కొఱకు, నీతి కొఱకు ప్రయాస
పడండి; అప్పుడు అవన్నీ దేవుడు మీకిస్తాడు. 34రేపటిని

వచనము 13 కొన్ని వ్రాత ప్రతులలో, “ఎందుకంటే రాజ్యము, అధికారము, మహిమ చిరకాలము నీవే. ఆమేన్”, అని చేర్చబడివుంది.”

గురించి చింతించకండి. రేపటి చింత రేపటిదే.
ఏరోజుకు తగ్గ కష్టాలు ఆరోజుకు ఉన్నాయి.

ప్రజలపై తీర్పు చెప్పే విషయంలో యేసు బోధించుట

(లూకా 6:37-38, 41-42)

7 "ఇతర్లపై తీర్పు చెప్పకండి. అలా చేస్తే ఇతర్లు
కూడ మీపై తీర్పు చెబుతారు. 2మీరు ఇతర్లపై
తీర్పు చెప్పినట్లే ఇతర్లు మీపై కూడా తీర్పు చెబుతారు.
మీరు కొలిచిన కొలతతో ఇతర్లు మీకు కొలిచి ఇస్తారు.
3మీరు మీ సోదరుని కంట్లో ఉన్న నలుసును గమని
స్తారు. కాని మీ కంట్లో ఉన్న దూలాన్ని గమనిం
చరెందుకు? 4మీ కంట్లో దూలం పెట్టుకొని 'నీ కంట్లో
ఉన్న నలుసును నన్ను తీయనివ్వు!' అని మీ సోదరు
నితో ఎట్లా అనగలుగుతున్నారు? 5కపటీ! మొదట నీ
కంట్లో ఉన్న దూలాన్ని నన్ను తీసివేయనీ! అప్పుడు
నీవు స్పష్టంగా చూడకలిగి, నీ సోదరుని కంట్లో ఉన్న
నలుసును తీయకలుగుతావు.
6"పవిత్రమైన దాన్ని కుక్కలకు పెట్టకండి. అలా
చేస్తే అవి తిరగబడి మిమ్మల్ని చీల్చి వేస్తాయి. ముత్యా
లను పందుల ముందు వేయకండి. వేస్తే అవి వాటిని
కాళ్ళ క్రింద త్రొక్కి పాడుచేస్తాయి.

అడగండి; వెతకండి; తట్టండి

(లూకా 11:9-13)

7"అడిగితే లభిస్తుంది. వెతికితే దొరుకుతుంది.
తట్టితే తలుపు తెరుచుకుంటుంది. 8ఎందుకంటే, అడి
గిన ప్రతి ఒక్కనికి లభిస్తుంది. వెతికిన ప్రతి ఒక్కనికి
దొరుకుతుంది. తట్టిన ప్రతి ఒక్కని కోసం తలుపు
తెరుచుకుంటుంది.
9"రొట్టె నడిగితే రాయినిచ్చే తండ్రి మీలో
ఎవడైనా ఉన్నాడా? 10లేక చేపనడిగితే పామునెవరైనా
యిస్తారా? 11దుష్టులైన మీకే మీ పిల్లలకు మంచి కాను
కలివ్వాలని తెలుసు కదా! మరి అలాంటప్పుడు పరలో
కంలోవున్న మీ తండ్రి తన్నడిగిన వాళ్ళకు మంచి
కానుకలివ్వడా? తప్పకుండా యిస్తాడు.

అతి ముఖ్యమైన నియమం

12"ప్రతి విషయంలో యితర్లు మీకోసం ఏం
చెయ్యాలని మీరు ఆశిస్తారో మీరు యితర్ల కోసం
అదే చెయ్యాలి. ఇదే మోషే ధర్మశాస్త్రం యొక్క,
ప్రవక్తలు ప్రవచించిన వాటి యొక్క అర్థం.

పరలోకానికి, నరకానికి మార్గాలు

(లూకా 13:24)

13-14"నరకానికి వెళ్ళే మార్గము సులభంగా
ఉంటుంది. దాని ద్వారం విశాలంగా ఉంటుంది. చాలా
మంది ఆ ద్వారాన్ని ప్రవేశిస్తారు. పరలోకానికి వెళ్ళే
మార్గము కష్టంగా ఉంటుంది. దాని ద్వారం ఇరుకుగా
ఉంటుంది. కొద్దిమంది మాత్రమే దాన్ని కను
గొంటారు. ఇది గమనించి, ఇరుకైన ద్వారాన్నే ప్రవేశిం
చండి.

చెట్టు, దాని ఫలము

(లూకా 6:43-44; 13:25-27)

15"కపట ప్రవక్తల విషయంలో జాగ్రత్తగా ఉండండి.
వాళ్ళు గొఱ్ఱె తోళ్ళు కప్పుకొని మీ దగ్గరకు వస్తారు.
కాని లోపల క్రూరమైన తోడేళ్ళలా ఉంటారు. 16వాళ్ళ
వల్ల కలిగిన ఫలాన్ని బట్టి వాళ్ళను మీరు గుర్తించ
కలుగుతారు. ముళ్ళపొదల నుండి ద్రాక్షపండ్లను, పల్లేరు
మొక్కల నుండి అంజూరపు పండ్లను పొందగలమా?
17మంచి చెట్టుకు మంచి పండ్లు కాస్తాయి. పులుపు
పండ్లు కాచే చెట్టుకు పులుపు పండ్లు కాస్తాయి. 18మంచి
చెట్టుకు పులుపు పండ్లు కాయవు. పులుపు పండ్లు
కాచే చెట్టుకు మంచి పండ్లు కాయవు. 19దేవుడు మంచి
ఫలమివ్వని చెట్టును నరికి మంటల్లో వేస్తాడు. 20అందు
వల్ల, వాళ్ళవల్ల కలిగిన ఫలాన్ని బట్టి మీరు వాళ్ళను
గుర్తించ కలుగుతారు.
21"నన్ను ప్రభూ! ప్రభూ! అని పిలిచినంత
మాత్రాన దేవుని రాజ్యంలోకి ప్రవేశింపగలమని అను
కోకండి. నా తండ్రి ఇష్టానుసారం నడచుకున్న వాళ్ళు
మాత్రమే ప్రవేశింపగలరు. 22ఆ రోజు చాలా మంది
నాతో 'ప్రభూ! ప్రభూ! నీపేరిట మేము దైవ సందేశాన్ని
ప్రకటించలేదా? దయ్యాల్ని పారద్రోలలేదా? ఎన్నో
అద్భుతాలు చెయ్యలేదా?' అని అంటారు. 23అప్పుడు
నేను వాళ్ళతో 'మీరెవరో నాకు తెలియదు. పాపాత్ము
లారా! నా ముందు నుండి వెళ్ళిపొండి' అని స్పష్టంగా
చెబుతాను.

తెలివిగలవాడు, తెలివిలేనివాడు

(లూకా 6:47-49)

24"అందువల్ల నామాటలు విని వాటిని ఆచరించే
ప్రతి ఒక్కడూ బండపై తన యింటిని కట్టుకొన్న
వానితో సమానము. 25ఆ ఇల్లు రాతి బండపై నిర్మిం
చబడింది. కనుక వర్షాలుపడి, వరదలు వచ్చి తుఫాను
గాలులు వీచి ఆ యింటిని కొట్టినా ఆయిల్లు పడిపో
లేదు. 26కాని నా మాటలు విని వాటిని ఆచరించని
ప్రతి ఒక్కడూ యిసుకపై తన యింటిని నిర్మించు
కొన్న మూర్ఖునితో సమానము. 27వర్షాలు వచ్చి, వర
దలు వచ్చి, తుఫాను గాలులు వీచి ఆ యింటిని
కొట్టాయి. ఆ యిల్లుకూలి నేలమట్టమై పోయింది"
దాని పతనం భయంకరమైనది.
28-29యేసు చెప్పటం ముగించాడు. ఆయన వాళ్ళ
శాస్త్రులవలే కాకుండా అధికారమున్న వానిలాగ బోధిం

చాడు. కనుక ప్రజలు ఆయన ఉపదేశాలు విని ఆశ్చర్య
పడ్డారు.

కుష్టు రోగికి నయం కావటం

(మార్కు 1:40-45; లూకా 5:12-16)

8 యేసు కొండదిగి రాగా, ప్రజలు గుంపులు
గుంపులుగా ఆయన్ని అనుసరించారు. 2కుష్టు
రోగంతో ఉన్న వాడొకడు వచ్చి ఆయన ముందు
మోకరిల్లి, "మీరు తలచుకొంటే నన్ను బాగు చెయ్య
గలరు" అని అన్నాడు. 3యేసు తన చేయి చాపి
అతణ్ణి తాకుతూ, "నీకు బాగు కావాలని కోరుతున్నాను,
స్వస్థుడవు కమ్ము!" అని అన్నాడు. వెంటనే అతనికి
నయమైపోయింది. 4అప్పుడు యేసు అతనితో, "ఈ
సంఘటనను గురించి ఎవ్వరికీ చెప్పకు. కాని
యాజకుని దగ్గరకు వెళ్ళి నీ దేహాన్ని చూపి, మోషే
ఆజ్ఞాపించిన కానుకను అర్పించు. తద్వారా నీకు
నయమైనట్లు వాళ్ళకు రుజు వౌతుంది" అని అన్నాడు.

శతాధిపతి యొక్క విశ్వాసం

(లూకా 7:1-10; యోహాను 4:43-54)

5యేసు కపెర్నహూము అనే పట్టణానికి వెళ్ళాక
శతాధిపతి ఒకడు ఆయన దగ్గరకు వచ్చి, ఆయన
సహాయం కావాలని కోరుతూ, 6"ప్రభూ! నా సేవకుడు
పక్షవాతం వచ్చి యింట్లో పడుకొని ఉన్నాడు. వానికి
చాలా బాధ కలుగుతోంది" అని అన్నాడు. 7యేసు,
"నేను వచ్చి నయం చేస్తాను" అని అన్నాడు.

8కాని శతాధిపతి సమాధానంగా, "ప్రభూ! మీరు
మా యింటి గడపలో కాలుపెట్టటానికి కూడా నేను
అర్హుడను కాను. కాని మీరు మాటంటే చాలు, నాసేవ
కునికి నయమై పోతుంది. 9ఎందుకంటే, నేను కూడా
అధికారుల క్రింద ఉన్న వాణ్ణి. నా క్రింద కూడా సైని
కులున్నారు. నేను ఈ సైనికునితో 'వెళ్ళు' అంటే
వెళ్తాడు; ఆ సైనికునితో 'రా' అంటే వస్తాడు. నా
సేవకునితో 'ఇది చేయి' అంటే చేస్తాడు" అని అన్నాడు.

10యేసు ఇదివిని ఆశ్చర్యపొయ్యాడు. ఆయన తన
వెంట వస్తున్న వాళ్ళతో, "ఇది సత్యం. ఇంత గొప్ప
విశ్వాసమున్న వ్యక్తి నాకు ఇశ్రాయేలీయులలో ఎవ్వరూ
కనిపించలేదు. 11నేను చెప్పేదేమిటంటే, తూర్పు
నుండి, పడమరనుండి, చాలామంది ప్రజలు వస్తారు.
వచ్చి, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో కలిసి
దేవుని రాజ్యంలో జరిగే విందులో పాల్గొంటారు. 12కాని
దేవుడు తన రాజ్యానికి తమ పుట్టుక వల్ల వారసులైన
వాళ్ళను అవతల దూరంగా చీకట్లో పారవే స్తాడు.
అక్కడ వాళ్ళు ఏడుస్తూ బాధననుభవిస్తారు."

13ఇలా అని, యేసు శతాధిపతితో, "వెళ్ళు! నీవు
విశ్వసించినట్లే జరుగుతుంది" అని అన్నాడు. అదే
క్షణంలో అతని సేవకునికి నయమైపోయింది.

యేసు అనేకులకు నయం చెయ్యటం

(మార్కు 1:29-34; లూకా 4:38-41)

14యేసు పేతురు యింటికి వచ్చి పేతురు అత్త
జ్వరంతో మంచం పట్టి ఉండటం చూసాడు.
15ఆయన ఆమె చేతిని తాకగానే, జ్వరం ఆమెను
వదిలి వెళ్ళి పోయింది. ఆమె లేచి ఆయనకు సపర్యలు
చెయ్యటం మొదలుపెట్టింది.

16ప్రజలు సాయంత్రం కాగానే, దయ్యాలు పట్టిన
వాళ్ళను చాలా మందిని యేసు దగ్గరకు పిలుచుకు
వచ్చారు. ఆయన ఒక మాటతో దయ్యాల్ని వదిలిం
చాడు. రోగాలున్న వాళ్ళందరికి నయం చేసాడు.
17యెషయా ప్రవక్త ద్వారా దేవుడు పలికిన ఈ
మాటలు నిజం కావటానికి ఇలా జరిగింది:

> "మన రోగాల్ని ఆయన తనపై వేసు
> కొన్నాడు. మన బాధల్ని ఆయన అను
> భవించాడు."
>
> *యెషయా 53:4*

యేసును అనుసరించటానికి చెల్లించవలసిన వెల

(లూకా 9:57-62)

18యేసు తన చుట్టూ ఉన్న ప్రజల గుంపును
చూసి, తన శిష్యులతో సరస్సు అవతలి వైపుకు వెళ్ళం
డని అన్నాడు. 19అప్పుడు శాస్త్రుడొకడు ఆయన దగ్గర
కు వచ్చి, "బోధకుడా! మీరెక్కడికి వెళ్తే నేనక్కడికి
వస్తాను" అని అన్నాడు.

20యేసు, "నక్కలు దాక్కోవటానికి బిలము
లున్నాయి. గాలిలో ఎగిరే పక్షులు ఉండటానికి గూళ్ళు
న్నాయి. కాని మనుష్యకుమారుడు తల వాల్చటానికి
కూడ స్థలం లేదు" అని అతనితో అన్నాడు.

21మరొక శిష్యుడు, "ప్రభూ! మొదట నా తండ్రిని
సమాధి చేసుకోనివ్వండి" అని అన్నాడు.

22యేసు అతనితో, "చనిపోయిన తమ వాళ్ళను
చనిపోయే వాళ్ళు సమాధి చేసుకోనిమ్ము! నీవు నన్ను
అనుసరించు!" అని అన్నాడు.

యేసు తుఫానును అణచివేయుట

(మార్కు 4:35-41; లూకా 8:22-25)

23యేసు పడవనెక్కాడు. ఆయన శిష్యులు
ఆయన్ని అనుసరించారు. 24అకస్మాత్తుగా ఒక పెద్ద
తుఫాను ఆ సరస్సు మీదికి రావటం వల్ల ఆ పడవ
అలల్లో చిక్కుకు పోయింది. ఆసమయంలో యేసు
నిద్రపోతూ ఉన్నాడు. 25శిష్యులు ఆయన దగ్గరకు
వచ్చి ఆయన్ని నిద్రలేపుతూ, "ప్రభూ! రక్షించండి.
మునిగిపోతున్నాము!" అని అన్నారు.

26యేసు, "మీ విశ్వాసం ఏమైంది? ఎందుకు భయ
పడుతున్నారు?" అని అంటూ లేచి గాలిని, అలల్ని

శాంతించమని ఆజ్ఞాపించాడు. అవి శాంతించాయి.
27వాళ్ళు ఆశ్చర్యపడి, "ఈయనేలాంటి వాడు? గాలి,
అలలు కూడా ఈయన మాట వింటున్నాయే!" అని
అన్నారు.

దయ్యం పట్టిన యిద్దరిని నయం చేయటం

(మార్కు 5:1-20; లూకా 8:26-39)

28యేసు, సరస్సు ఆవలి వైపుననున్న గదరేనీ
యుల ప్రాంతాన్ని చేరుకున్నాడు. దయ్యాలు పట్టిన
మనుష్యులిద్దరు స్మశానం నుండి వచ్చి ఆయన్ని
కలుసుకొన్నారు. వీళ్ళ క్రూర ప్రవర్తన వల్ల ఆ దారి
మీద ఎవ్వరూ వెళ్ళేవాళ్ళు కారు. 29అవి, "దేవుని
కుమారుడా! మాకేం చెయ్యాలని వచ్చావు తగిన
సమయం రాకముందే మమ్మల్ని శిక్షించాలని యిక్కడికి
వచ్చారా?" అని బిగ్గరగా అన్నాయి.

30వాళ్ళకు కొంత దూరంలో ఒక పెద్ద పందుల
గుంపు మేస్తూ ఉంది. 31ఆ దయ్యాలు యేసుతో,
"మీరు మమ్మల్ని వెళ్ళగొట్టాలని అనుకొంటే ఆ
పందుల గుంపులోకి పంపండి" అని ప్రాధేయపడ్డాయి.

32ఆయన వాటితో, "వెళ్ళండి!" అని అన్నాడు.
అందువల్ల అవి వెలుపలికి వచ్చి ఆ పందుల్లోకి ప్రవేశిం
చాయి. ఆ పందుల గుంపంతా నిటారుగా ఉన్న కొండ
మీదనుండి జారి సరస్సులో పడి చనిపొయ్యాయి.
33ఆ పందుల్ని కాస్తున్న వాళ్ళు అక్కడి నుండి పరుగెత్తి
గ్రామంలోకి వెళ్ళి జరిగిందంతా, అంటే ఆ దయ్యం
పట్టిన వాళ్ళ కేమైందో అంతా చెప్పారు. 34ఇది విని
ఆ గ్రామమంతా యేసును కలవటానికి వచ్చింది. వాళ్ళా
యన్ని చూసాక తమ పరిసరాల్ని వదిలి వెళ్ళమని
ఆయనను ప్రాధేయ పడ్డారు.

యేసు పక్షవాత రోగికి నయం చెయ్యటం

(మార్కు 2:1-12; లూకా 5:17-26)

9 యేసు పడవనెక్కి సముద్రం దాటి తన స్వగ్రామా
నికి వచ్చాడు. 2కొందరు వ్యక్తులు మంచం పట్టిన
ఒక పక్షవాత రోగిని చాప మీద పడుకోబెట్టి ఆయన
దగ్గరకు తీసికొని వచ్చారు. యేసు వాళ్ళ విశ్వాసాన్ని
చూసి ఆ పక్షవాత రోగితో, "ధైర్యంగా ఉండు, నీ
పాపాలు క్షమించబడ్డాయి" అని అన్నాడు.

3ఇది విని కొందరు శాస్త్రులు తమలో తాము,
"ఇతడు దైవ దూషణ చేస్తున్నాడు" అని అను
కొన్నారు.

4వాళ్ళు ఏమనుకొంటున్నారో యేసుకు తెలిసి
పోయింది. ఆయన వాళ్ళతో, "మీ హృదయాల్లోకి
దురాలోచనల్ని ఎందుకు రానిస్తారు? 5'నీ పాపాలు
క్షమించబడ్డాయి' అని అనటం సులభమా లేక 'లేచి
నిలుచో' అని అనటం సులభమా? 6పాపాలు క్షమించ
టానికి మనుష్య కుమారునికి అధికారముందని మీకు
తెలియాలి!" అని వాళ్ళతో అన్నాక, పక్షవాత రోగితో,
"లే! నీ చాపను తీసికొని యింటికి వెళ్ళు!" అని
అన్నాడు. 7పక్షవాతంతో ఉన్నవాడు లేచి యింటికి
వెళ్ళాడు. 8ఇది చూసి అక్కడున్న ప్రజల్లో భక్తి కలిగింది.
మానవులకు ఇలాంటి అధికారమిచ్చిన దేవుణ్ణి వాళ్ళు
స్తుతించారు.

మత్తయిని పిలవటం

(మార్కు 2:13-17; లూకా 5:27-32)

9యేసు అక్కడి నుండి బయలుదేరి వెళ్తుండగా,
మత్తయి అనేవాడు కూర్చొని పన్నులు వసూలు చేస్తూ
ఉండటం చూసాడు. యేసు అతనితో, "నన్ను అనుస
రించు!" అని అన్నాడు. మత్తయి లేచి ఆయన్ని అనుస
రించాడు.

10యేసు మత్తయి యింట్లో భోజనానికి కూర్చుని
ఉండగా, చాలామంది పన్నులు సేకరించే వాళ్ళు,
పాపులు వచ్చారు. వాళ్ళంతా యేసుతో, ఆయన
శిష్యులతో కలిసి భోజనానికి కూర్చున్నారు. 11పరిస
య్యులు ఇది గమనించి యేసు శిష్యులతో, "మీ
ప్రభువు పన్నులు సేకరించే వారితోను, పాపులతోను
కలిసి ఎందుకు భోజనం చేస్తాడు?" అని అడిగారు.
12యేసు ఇదివిని, "ఆరోగ్యంగా ఉన్న వాళ్ళకు వైద్యుని
అవసరం ఉండదు. రోగంతో ఉన్న వాళ్ళకే వైద్యుని
అవసరం ఉంటుంది. 13'నేను కోరేది దయ, జంతువుల
బలినికాదు'* అనే వాక్యానికి అర్థమేమిటో వెళ్ళి నేర్చు
కోండి. ఎందుకంటే నేను నీతిమంతులను పిలవటానికి
రాలేదు. పాపులను పిలవటానికి వచ్చాను" అని
అన్నాడు.

ఉపవాసం

(మార్కు 2:18-22; లూకా 5:33-39)

14ఆ తర్వాత యోహాను శిష్యులు వచ్చి, యేసును,
"మేము, పరిసయ్యులు ఉపవాసం చేస్తాం కదా; మరి
మీ శిష్యులు ఉపవాసం ఎందుకు చెయ్యరు?" అని
అడిగారు.

15యేసు, "పెళ్ళికుమారుని అతిథులు పెళ్ళి కుమా
రుడు వాళ్ళతో ఉండగా ఎందుకు ఉపవాసం చేస్తారు?
పెళ్ళి కుమారుడు వెళ్ళి పోయే సమయం వస్తుంది.
అప్పుడు వాళ్ళు ఉపవాసం చేస్తారు" అని సమాధానం
చెప్పాడు.

16"పాత వస్త్రం యొక్క చిరుగును క్రొత్త వస్త్రంతో
కుట్టరు. అలా చేస్తే ఆ అతుకు చినిగిపోతుంది. అంతే
కాక ఆ చిల్లు యింకా పెద్దదౌతుంది. 17అదే విధంగా
క్రొత్త ద్రాక్షా రసమును పాతతోలు సంచిలో దాచరు.
అలా చేస్తే ఆ తోలు సంచి చినిగిపోయి ఆ ద్రాక్షారసము

'నేను … బలినికాదు' హోషేయ 6:6.

నాశనమై పోతుంది. అంతేకాక ఆ తోలు సంచి నాశనమై పోతుంది. అందువల్ల క్రొత్త ద్రాక్షారసమును క్రొత్త తోలు సంచిలోనే దాచి ఉంచాలి. అలా చేస్తే రెండూ భద్రంగా ఉంటాయి" అని యేసు అన్నాడు.

చనిపోయిన బాలికను బ్రతికించటం

(మార్కు 5:21-43; లూకా 8:40-56)

18యేసు ఈ విధంగా మాట్లాడుతుండగా యూదుల సమాజమందిరానికి అధికారిగా ఉన్నవాడు ఒకడు వచ్చి, ఆయన ముందు మోకరిల్లి, "నా కూతురు చనిపోయింది. కాని మీరు వచ్చి మీ చేయి ఆమె మీద ఉంచితే ఆమె బ్రతుకుతుంది" అని అన్నాడు.

19యేసు, ఆయన శిష్యులు లేచి అతని వెంట వెళ్ళారు.

20వాళ్ళు వెళ్తుండగా పండ్రెండేండ్ల నుండి రక్త స్రావంతో బాధ పడ్తున్న ఒక స్త్రీ వెనుక నుండి వచ్చి ఆయన అంగీ యొక్క కొనను తాకింది. 21ఆమె, "నేను ఆయన వస్త్రాన్ని తాకగలిగితే చాలు నాకు నయమై పోతుంది" అని తనలో తాను అనుకొన్నది.

22యేసు వెనక్కు తిరిగి ఆమెనుచూసి, "ధైర్యంగా వుండమ్మా! నీ విశ్వాసమే నిన్ను బాగుచేసింది" అని అన్నాడు.

23యేసు ఆ అధికారి యింట్లోకి ప్రవేశిస్తూ, అక్కడ పిల్లన గ్రోవి వాయించే వాళ్ళు, గోల చేస్తున్న వాళ్ళు ఉండటం చూసాడు. 24వాళ్ళతో, "వెళ్ళిపొండి, ఆమె చనిపోలేదు. నిద్రపోతూ ఉంది, అంతే!" అని అన్నాడు. వాళ్ళాయన్ని హేళన చేసారు. 25ఆయన వాళ్ళను పంపేసాక లోపలికి వెళ్ళి ఆ అమ్మాయి చేయి తాకాడు. ఆమె వెంటనే లేచి నిలుచుంది. 26ఈ వార్త ఆ ప్రాంతమంతా వ్యాపించింది.

ఇద్దరు గ్రుడ్డి వాళ్ళకు చూపు కలిగించటం

27యేసు అక్కడినుండి బయలుదేరి వెళ్తుండగా యిద్దరు గ్రుడ్డివాళ్ళు, "దావీదు కుమారుడా! మాపై దయ చూపు!" అని పిలుస్తూ ఆయన్ని అనుసరించారు.

28యేసు యింట్లోకి వెళ్ళాక ఆ గుడ్డివాళ్ళాయన దగ్గరకు వెళ్ళారు. ఆయన వాళ్ళను, "ఇది నేను చేయ గలననే విశ్వాసం మీకుందా?" అని అడిగాడు. "ఉంది ప్రభూ!" అని వాళ్ళు సమాధానం చెప్పారు.

29అప్పుడాయన వాళ్ళ కళ్ళను తాకుతూ, "మీకెంత విశ్వాసముంటే అంత ఫలం కలుగనీ!" అని అన్నాడు. 30వాళ్ళకు చూపు వచ్చింది. యేసు, "ఈ విషయం ఎవ్వరికీ తెలియకుండా జాగ్రత్త పడండి!" అని వాళ్ళను హెచ్చరించాడు.

31కాని వాళ్ళు వెళ్ళి ఆయన్ని గురించి ఆ ప్రాంత మంతా ప్రచారం చేసారు. 32వాళ్ళు వెలుపలికి వెళ్తుండగా కొందరు వ్యక్తులు దయ్యం పట్టిన మూగ వాడి నొకణ్ణి యేసు దగ్గరకు పిలుచుకు వచ్చారు. 33యేసు దయ్యాన్ని వదిలించాక ఆ మూగవాడు మాట్లాడటం మొదలు పెట్టాడు. అక్కడున్న ప్రజలు నిర్ఘాంతపోయి, "ఇలాంటిదేదీ ఇదివర కెన్నడూ ఇశ్రాయేలులో జరగ లేదే?" అని అన్నారు. 34కాని పరిసయ్యులు, "అతడు దయ్యాల రాజు సహాయంతో దయ్యాల్ని పారద్రోలు తున్నాడు" అని అన్నారు.

కొద్దిమంది పనివాళ్ళు

35యేసు సమాజమందిరాల్లో బోధిస్తూ అన్ని పట్టణాలు, పల్లెలు పర్యటన చేసాడు. దేవుని రాజ్యాన్ని గురించి సువార్త ప్రకటించాడు. అన్నిరకాల రోగాల్ని, బాధల్ని నయం చేసాడు. 36ప్రజలు కాపరిలేని గొఱ్ఱెల్లా అలసి పోయి, చెదరి పోయి ఉండటం చూసి యేసు వాళ్ళపై జాలి పడ్డాడు. 37ఆ తర్వాత తన శిష్యులతో, "పంట బాగా పండింది కాని పని వాళ్ళే తక్కువగా ఉన్నారు. 38పంట ప్రభువును, పంట కోయటానికి పని వాళ్ళను పంపమని ప్రార్థించండి" అని అన్నాడు.

యేసు అపొస్తలులను పంపటం

(మార్కు 3:13-19; 6:7-13; లూకా 6:12-16; 9:1-6)

10 యేసు తన పన్నెండు మంది శిష్యుల్ని పిలిచి దయ్యాల్ని వదిలించటానికి, అన్ని రకాల వ్యాధుల్ని, బాధల్ని నయం చేయటానికి వాళ్ళకధికారం ఇచ్చాడు. 2ఆ పన్నెండుగురి అపోస్తలుల పేర్లు ఇవి: సీమోను; ఇతన్నే పేతురు అని పిలిచేవాళ్ళు. అతని సోదరుడు అంద్రెయ. జెబెదయి కుమారుడు యాకోబు, యాకోబు సోదరుడు యోహాను. 3ఫిలిప్పు, బర్తొలొమయి, తోమా, పన్నులు సేకరించే మత్తయి, అల్ఫయి కుమారుడు యాకోబు, తద్దయి అని పిలువబడే లెబ్బయి, 4కనానీయుడైన సీమోను, యేసుకు ద్రోహం చేసిన యూదా ఇస్కరియోతు.

5ఆ పన్నెండుగురిని ప్రజల వద్దకు పంపుతూ వారికి యేసు ఈ విధంగా ఉపదేశించాడు: "యూదులు కాని వాళ్ళ దగ్గరకు గాని, సమరయ దేశంలోని పట్టణాలలోకి గాని వెళ్ళకండి. 6దానికి మారుగా ఇశ్రాయేలు ప్రజల వద్దకు వెళ్ళండి. వారు తప్పిపోయిన గొఱ్ఱెలవలె ఉన్నారు. 7వెళ్ళి, దేవుని రాజ్యం దగ్గరలోనే ఉందని ప్రకటించండి. 8జబ్బుతో ఉన్న వాళ్ళకు నయం చెయ్యండి. దయ్యాలను వదిలించండి. మీకు ఉచితంగా లభించింది ఉచితంగా యివ్వండి. 9బంగారం కాని, వెండికాని, రాగి కాని మీ సంచిలో పెట్టుకొని వెళ్ళకండి, 10మీరు ప్రయాణం చేసేటప్పుడు సంచిని కాని, దుస్తుల్ని కాని, చెప్పుల్ని కాని, చేతి కర్రను కాని మీ వెంట తీసుకెళ్ళకండి. పని చేసిన వాళ్ళకు కూలి దొరకాలి కదా!

11"మీరు ఏ పట్టణానికి వెళ్ళినా, ఏ పల్లెకు వెళ్ళినా
మంచి వాడెవరో విచారించి, ఆ గ్రామం వదిలే దాకా
అతని ఇంట్లోనే ఉండండి. 12మీరా ఇంట్లోకి ప్రవేశిం
చినప్పుడు ఆ ఇంట్లో 'శాంతి కలుగునుగాక' అనండి.
13ఆ ఇంటివారు యోగ్యులైతే మీరు చెప్పిన శాంతి ఆ
ఇంటివారికి కలుగుతుంది. లేక పోయినట్లైతే ఆ శాంతి
మీకే తిరిగి వస్తుంది. 14ఒక వేళ, మీకు ఎవ్వరూ
స్వాగతం చెప్పక పోయినట్లైతే, ఆ ఇంటిని కాని లేక
ఆ గ్రామాన్ని కాని వదిలి వెళ్ళేముందు మీ కాలి ధూళి
దులిపి వెయ్యండి. 15ఇది సత్యం, తీర్పు చెప్పే రోజు
సొదొమ మరియు గొమొర్రా పట్టణాలకన్నా మీరు
వదిలిన గ్రామం భరించలేని స్థితిలో ఉంటుంది.
16"తోడేళ్ళ మధ్యకు గొఱ్ఱెల్ని పంపినట్లు
మిమ్మల్ని పంపుతున్నాను. అందువల్ల పాముల్లాగా తెలి
విగా, పావురాల్లా నిష్కపటంగా మీరు మెలగండి. 17కాని,
వాళ్ళ విషయంలో జాగ్రత్తగా ఉండండి. వాళ్ళు
మిమ్మల్ని స్థానిక సభలకు అప్పగిస్తారు. తమ సమాజ
మందిరాల్లో కొరడా దెబ్బలుకొడతారు. 18వాళ్ళు నా
కారణంగా మిమ్మల్ని పాలకుల ముందుకు, రాజుల
ముందుకు తీసుకు వెళ్తారు. మీరు వాళ్ళ ముందు,
యూదులుకాని ప్రజలముందు నా గురించి చెప్పాలి.
19వాళ్ళు మిమ్మల్ని అధికారులకు అప్పగించి
నప్పుడు, ఏ విధంగా మాట్లాడాలి? ఏం మాట్లాడాలి?
అని చింతించకండి. మీరు ఏం మాట్లాడాలో దేవుడు
ఆ సమయంలో మీకు తెలియచేస్తాడు. 20ఎందుకంటే,
మాట్లాడేది మీరు కాదు. మీ తండ్రి ఆత్మ మీ ద్వారా
మాట్లాడుతాడు.
21"సోదరుడు సోదరుణ్ణి, తండ్రి కుమారుణ్ణి మరణా
నికి అప్పగిస్తారు. పిల్లలు తమ తల్లి తండ్రులకు ఎదురు
తిరిగి వాళ్ళను చంపుతారు. 22ప్రజలందరూ నా పేరు
కారణంగా మిమ్మల్ని ద్వేషిస్తారు. కాని చివరి దాకా
సహనంతో ఉన్న వాళ్ళను దేవుడు రక్షిస్తాడు.
23మిమ్మల్ని ఒక పట్టణంలో హింసిస్తే తప్పించుకొని
యింకొక పట్టణానికి వెళ్ళండి. ఇది నిజం. మీరు
ఇశ్రాయేలు దేశంలోని పట్టణాలన్ని తిరగక ముందే
మనుష్యకుమారుడు వస్తాడు.
24"విద్యార్థి గురువు కన్నా గొప్పవాడు కాడు. అలాగే
సేవకుడు యజమానికన్నా గొప్పవాడు కాడు.
25విద్యార్థి గురువులా ఉంటే చాలు. అలాగే సేవకుడు
యజమానిలా ఉంటే చాలు. ఇంటి యజమానినే బయె
ల్జెబూలు* అని అన్న వాళ్ళు ఆయింటివాళ్ళను
యింకెంత అంటారో కదా!
26"అందువల్ల వాళ్ళకు భయపడకండి. రహస్యమై
నవి బయటపడతాయి. దాచబడినవి నలుగురికీ తెలు
స్తాయి.
27నేను రహస్యంగా చెబుతున్న విషయాలను
బాహాటంగా యితర్లకు చెప్పండి. మీ చెవుల్లో చెప్పిన
విషయాలను యింటి కప్పులపై ఎక్కి ప్రకటించండి.
28వాళ్ళు దేహాన్ని చంపగలరు కాని ఆత్మను చంపలేరు.
వాళ్ళను గురించి భయపడకండి. శరీరాన్ని, ఆత్మను
నరకంలో వేసి నాశనం చెయ్యగల వానికి భయపడండి.
29ఒక పైసాకు రెండు పిచ్చుకలు అమ్ముతారు కదా.
అయినా మీ తండ్రికి తెలియకుండా ఒక్క పిచ్చుక
కూడా నేల మీదికి పడదు. 30మీ తల మీద ఉన్న
వెంట్రుకల సంఖ్య కూడా ఆయనకు తెలుసు. 31అందు
వలన భయపడ కండి. ఎన్ని పిచ్చుకలైనా మీకు సాటి
కాలేవు.
32"నన్ను ప్రజల సమక్షంలో అంగీకరించిన ప్రతి
వ్యక్తిని పరలోకంలో ఉన్న నా తండ్రి సమక్షంలో
అంగీకరిస్తాను. 33కాని ప్రజల సమక్షంలో నన్ను తిర
స్కరించిన వాణ్ణి నేను పరలోకంలో ఉన్న నా తండ్రి
సమక్షంలో తిరస్కరిస్తాను.
34"నేను శాంతిని నెలకొల్పటానికి వచ్చానను
కోకండి. నేను ఈ ప్రపంచంలోకి శాంతిని తీసుకు
రాలేదు. కత్తిని తెచ్చాను.
35-36ఎందుకంటే,

నేను తల్లీ కూతుర్ల మధ్య, అత్తా కోడళ్ళ
మధ్య విరోధం కలిగిం చాలని వచ్చాను.
'ఒకే యింటికి చెందిన వాళ్ళు ఆ యింటి
యజమాని శత్రువులౌతారు.'"

మీకా 7:6

37"తన తల్లి తండ్రుల్ని నా కన్నా ఎక్కువగా
ప్రేమించే వ్యక్తి నాతో రావటానికి అర్హుడు కాడు. తన
కొడుకును కాని, లేక కూతుర్నికాని నాకన్నా ఎక్కువగా
ప్రేమించే వ్యక్తి నాతో రావటానికి అర్హుడుకాడు. 38నన్ను
వెంబడించేవాడు తనకియ్యబడిన సిలువను అంగీకరిం
చకపోతే, నాకు యోగ్యుడు కాడు. 39జీవితాన్ని కాపాడు
కొనువాడు దాన్ని పోగొట్టుకొంటాడు. నా కోసం
జీవితాన్ని పోగొట్టుకొన్నవాడు జీవితాన్ని సంపాదించు
కొంటాడు.
40"మిమ్మల్ని స్వీకరించువాడు నన్ను స్వీకరించి
నట్లే. నన్ను స్వీకరించినవాడు నన్ను పంపిన దేవుణ్ణి
స్వీకరించినట్లే. 41ఒక వ్యక్తి ప్రవక్త అయినందుకు అత
నికి స్వాగతం చెప్పిన వ్యక్తి ఆ ప్రవక్త పొందిన ఫలం
పొందుతాడు. ఒక వ్యక్తి నీతిమంతుడైనందుకు అతనికి
స్వాగతం చెప్పిన వ్యక్తి నీతిమంతుడు పొందే ఫలం
పొందుతాడు.
42మీరు నా అనుచరులై నందుకు, ఈ అమాయ
కులకు ఎవరు ఒక గిన్నెడు నీళ్ళనిస్తారో వాళ్ళకు
ప్రతిఫలం లభిస్తుంది. ఇది నిజం."

బయెల్జెబూలు అంటే సాతాను.

యోహాను అడగనంపిన ప్రశ్న

(లూకా 7:18-35)

11 యేసు తన పన్నెండుగురి శిష్యులకు వాళ్ళు
చెయ్యవలసిన వాటిని గురించి చెప్పటం
ముగించాడు. ఆ తర్వాత ఆయన అక్కడి నుండి
బయలుదేరి గ్రామాల్లో బోధించటానికి, ప్రకటించ
టానికి వెళ్ళాడు. 2కారాగారంలోవున్న యోహాను క్రీస్తు
చేస్తున్న వాటిని గురించి విన్నాడు. అతడు తన
శిష్యుల్ని యేసు దగ్గరకు పంపి, 3వాళ్ళ ద్వారా,
"రావలసిన వాడవు నువ్వేనా? లేక మరెవరికోసమైనా
మేము ఎదురు చూడాలా?" అని అడిగించాడు.

4యేసు, "మీరు విన్నవాటిని గురించి, చూసిన
వాటిని గురించి వెళ్ళి యోహానుకు చెప్పండి. 5గ్రుడ్డి
వాళ్ళు చూపు పొందుతున్నారని, కుంటివాళ్ళు నడువ
గలుగుతున్నారని, కుష్టురోగులకు నయమై పోతోం
దని, చెవిటి వాళ్ళు వినకలుగుతున్నారని, చనిపోయిన
వాళ్ళు బ్రతికి వస్తున్నారని, సువార్త పేదవాళ్ళకు ప్రక
టింపబడుతోందని చెప్పండి. 6నా విషయంలో అను
మానం చెందని వాడు ధన్యుడు" అని సమాధానం
చెప్పాడు.

7యోహాను శిష్యులు వెళ్తూ ఉంటే, యేసు యోహా
నును గురించి అక్కడున్న ప్రజలతో ఇలా మాట్లాడటం
మొదలు పెట్టాడు: "ఎడారి ప్రాంతాల్లోకి ఏం చూడాలని
వెళ్ళారు? గాలికి కొట్టుకొనే రెల్లును చూడాలని
వెళ్ళారా? 8మరి ఏం చూడాలని వెళ్ళారు? మంచి
దుస్తులు వేసుకొన్న మనిషిని చూడాలని వెళ్ళారా?
మంచి దుస్తులు వేసుకొన్న వాళ్ళు రాజభవనంలో
నివసిస్తారు. 9మరి, ఏం చూడాలని వెళ్ళారు? ప్రవక్తనా?
అవును, యోహాను ప్రవక్త కన్నా గొప్పవాడని నేను
చెబుతున్నాను. 10అతణ్ణి గురించి ఈ విధంగా వ్రాసారు:

> 'నీ కన్నా ముందు నా దూతను పంపుతాను,
> అతడు నీ కన్నా ముందు వెళ్ళి నీ మార్గాన్ని
> సిద్ధం చేస్తాడు.'
>
> మలాకీ *3:1*

11"ఇది సత్యం. ఇదివరకు జన్మించిన వాళ్ళలో
బాప్తిస్మము ఇచ్చే యోహాను కన్నా గొప్పవాడు లేడు.
అయినా దేవుని రాజ్యంలో అత్యల్పుడు యోహాను
కన్నా గొప్పవానిగా పరిగణింపబడతాడు. 12బాప్తిస్మము
ఇచ్చే యోహాను కాలం నుండి, నేటి వరకు దేవుని
రాజ్యం ముందడుగు వేస్తూవుంది. శక్తిగల వాళ్ళు దాన్ని
సంపాదించటానికి ప్రయత్నిస్తున్నారు. 13యోహాను
కాలం వరకు ప్రవక్తలు, ధర్మశాస్త్రము వీటిని గురించి
వచించటం జరిగింది. 14ఆ యోహానే రానున్న
ఏలీయా. ఇష్టముంటే అంగీకరించండి. 15ఇష్టమున్న
వాడు వింటాడు.

16"ఈ తరం వాళ్ళను నేను ఎవరితో పోల్చాలి?
వాళ్ళు సంతలో కూర్చొని బిగ్గరగా మాట్లాడుకొం
టున్న పిల్లలతో సమానము. 17"వాళ్ళు ఇలా అన్నారు:

> 'మేము పిల్లనగ్రోవి వూదాము, కాని మీరు
> నాట్యం చెయ్యలేదు, మేము విషాదగీతం
> పాడాము. కాని మీరు దుఃఖించలేదు.'

18ఎందుకంటే యోహాను తింటూ, త్రాగుతూ రాలేదు.
కాని అతనిలో దయ్యం ఉందన్నారు. 19మనుష్య కుమా
రుడు తింటూ త్రాగుతూ వచ్చాడు. కాని వాళ్ళు,
'ఇదిగో తిండిపోతు, త్రాగుపోతు. ఇతను పన్నులు
సేకరించే వాళ్ళకు, పాపులకు మిత్రుడు' అని అన్నారు.
జ్ఞానము దాని పనులను బట్టి తీర్పు పొందుతుంది"

విశ్వాసంలేని పట్టణాలు

(లూకా 10:13-15)

20ఆయన అనేక మహత్కార్యాలు చేసిన కొన్ని
పట్టణాలు మారుమనస్సు పొందలేదు. కనుక యేసు
వాటిని విమర్శించాడు. 21"అయ్యో! కొరాజీనా పట్టణ
మా! అయ్యో! బేత్సయిదా నగరమా! నేను మీలో
చేసిన అద్భుతాలను తూరు, సీదోను పట్టణాలలో
చేసివుంటే వాళ్ళు ఏనాడో గోనెపట్టలు కట్టుకొని,
బూడిదరాసుకొని మారుమనస్సు పొంది ఉండే వాళ్ళు.
22కానీ, నేను చెప్పేదేమిటంటే తీర్పు చెప్పేరోజున
తూరు, సీదోను నగరాలకన్నా మీరు భరించలేని స్థితిలో
ఉంటారు. 23ఇక, ఓ కపెర్నహూము నగరమా! నీవు
ఆకాశానికి ఎక్కుతాననుకొన్నావా? అలా జరుగదు!
నీవు మృత్యులోకానికి పడిపోతావు. నీలో చేసిన మహ
త్యాలు సొదొమ నగరంలో చేసివుంటే అది ఈనాటికీ
నిలిచి ఉండేది. 24కాని నేను మీకు చెప్పేదేమంటే
తీర్పుచెప్పే రోజున సొదొమ నగరానికన్నా మీరు
భరించలేని స్థితిలో ఉంటారు."

అలసిన వాళ్ళకు విశ్రాంతి

(లూకా 10:21-22)

25ఆ సమయంలో యేసు యింకా ఈ విధంగా
అన్నాడు, "తండ్రీ! ఆకాశానికి భూలోకానికి ప్రభువైన
నిన్ను స్తుతిస్తున్నాను. ఎందుకంటే, నీవు వీటిని తెలి
విగల వాళ్ళ నుండి, జ్ఞానుల నుండి దాచి చిన్న పిల్లలకు
తెలియ జేసావు. 26ఔను తండ్రీ! నీవీలాగు చేయటం
నీకిష్టమయింది.

27"నా తండ్రి నాకు అన్నీ అప్పగించాడు. తండ్రికి
తప్ప నాగురించి ఎవ్వరికి తెలియదు. నాకును, నా
తండ్రిని గురించి చెప్పాలనే ఉద్దేశంతో నేను ఎన్ను
కొన్న వాళ్ళకును తప్ప, తండ్రిని గురించి ఎవ్వరికీ
తెలియదు.

[28]"బరువు మోస్తూ అలసిపోయిన వాళ్ళంతా నా
దగ్గరకు రండి. నేను మీకు విశ్రాంతి కలిగిస్తాను.
[29]నేనిచ్చిన కాడిని మోసి, నా నుండి నేర్చుకోండి.
నేను సాత్వికుడను. నేను దీనుడను. [30]నేనిచ్చిన కాడిని
మోయటం సులభం. నేనిచ్చే భారం తేలికగా
ఉంటుంది. కనుక మీ ఆత్మలకు విశ్రాంతి కలుగు
తుంది."

12 ఒకప్పుడు ఒక విశ్రాంతి రోజున యేసు,
తన శిష్యులతో కలిసి పొలాల్లో నడుస్తూ
ఉన్నాడు. ఆయన శిష్యులు ఆకలితో ఉండటం వల్ల
కంకులు నలిపి తినటం మొదలు పెట్టారు. [2]పరిస
య్యులు ఇది చూసి యేసుతో, "విశ్రాంతి రోజు మీ
శిష్యులు చెయ్యరాని పని చేస్తున్నారు" అని అన్నారు.
[3-4]యేసు, "దావీదుకు, అతని అనుచరులకు ఆకలి
వేసినప్పుడు అతడు దేవాలయం లోకి ప్రవేశిం చారు.
తర్వాత అతడు, అతని అనుచరులు దేవుని సన్నిధిలో
పెట్టిన రొట్టెలు తిన్నారు. ఈ విషయాన్ని మీరు
చదువలేదా? యాజకులకు తప్ప దావీదుకు కాని,
అతని అనుచరులకు కాని, మరెవ్వరికి ఆ రొట్టెను
తినే అధికారం లేదు. [5]అంతేకాక, యాజకులు విశ్రాంతి
రోజు పని చేస్తారన్న విషయం ధర్మశాస్త్రంలో ఉంది.
ఇది మీరు చదువలేదా? వాళ్ళు అలా చెయ్యటం తప్పు
కాదు. [6]నేను చెప్పేదేమిటంటే మందిరం కన్నా గొప్ప
వాడు యిక్కడున్నాడు. [7]'నాకు దయకావాలి, బలి
కాదు'* అన్న వాక్యంలోని అర్థం మీకు తెలిసివుంటే
మీరు అమాయకుల్ని అవమానించే వాళ్ళు కాదు.
[8]"విశ్రాంతి రోజుకు మనుష్యకుమారుడు ప్రభువు"
అని అన్నాడు.
[9]ఆయన అక్కడి నుండి బయలు దేరి సమాజ
మందిరానికి వెళ్ళాడు. [10]అక్కడ ఎండి పోయిన చేయి
గలవాడొకడున్నాడు. యేసుపై నేరారోపణ చెయ్యా
లని ఎదురుచూస్తున్న పరిసయ్యులు, ఆయన్ని,
"విశ్రాంతి రోజు నయం చెయ్యటం ధర్మమా?" అని
అడిగారు.
[11]ఆయన వాళ్ళతో, "మీలో ఎవరి దగ్గరైనా ఒక
గొఱ్ఱె ఉందనుకొండి. విశ్రాంతి రోజు అది గోతిలో
పడితే దాన్ని పట్టి మీరు బయటికి లాగరా? [12]మరి
మానవుడు గొఱ్ఱెలకన్నా ఎన్నోరెట్లు విలువైన వాడు
కదా! అందువల్ల విశ్రాంతిరోజు మంచి చెయ్యటం
ధర్మమే!" అని అన్నాడు.
[13]అలా అన్నాక ఆ ఎండి పోయిన చెయ్యిగల
వానితో, "నీ చేయి చాపు!" అని అన్నాడు. అతడు
చేయి చాపాడు. చేయి పూర్తిగా నయమై రెండవ
చెయ్యిలా అయింది. [14]కాని పరిసయ్యులు బయటికి
వెళ్ళి, యేసును చంపటానికి పన్నాగం పన్నారు.

[15]యేసు ఇది తెలుసుకొని అక్కడి నుండి వెళ్ళి
పోయాడు. చాలా మంది ఆయన్ని అను సరించారు.
ఆయన వాళ్ళ వ్యాధుల్ని నయం చేసాడు. [16]తనను
గురించి ఎవ్వరికీ చెప్పవద్దని వాళ్ళను హెచ్చరించాడు.
[17]యెషయా ప్రవక్త ద్వారా దేవుడు చెప్పిన ఈ
వాక్యాలు నిజం కావటానికి ఈ విధంగా జరిగింది:

[18] "ఆయన నేనెన్నుకున్న నా సేవకుడు!
ఆయన పట్ల నాకు ప్రేమవుంది. ఆయన
నా ఆత్మకు చాలా ఆనందం కలిగించాడు.
నా ఆత్మ ఆయన పైకి రప్పించుదును.
ఆయన జనములకు న్యాయం చేకూరు
తుందని ప్రకటిస్తాడు.
[19] ఆయన పోట్లాడడు; కేకలు పెట్టడు.
ఆయన ధ్వని వీధిలోని వాళ్ళకెవ్వరికి
వినిపించదు.
[20] న్యాయం చేకూరే వరకు నలిగిన రెల్లును
ఆయన విరువడు. ఆరిపోతున్న దీపాన్ని
ఆయన ఆర్పడు.
[21] ఈయన పేరుమీద ఇతర జనాలకు నిరీక్షణ
కలుగుతుంది."

యెషయా 42:1-4

[22]ఆ తర్వాత కొందరు, దయ్యంపట్టి గ్రుడ్డివానిగా
మూగ వానిగా అయిపోయిన ఒకతణ్ణి యేసు దగ్గరకు
పిలుచుకు వచ్చారు. యేసు అతనికి నయం చేసాడు.
దానితో ఆ మూగ వానికి మాట, దృష్టి రెండూ
వచ్చాయి. [23]ప్రజలందరికి ఆశ్చర్యమేసి, "ఈయన
బహుశా దావీదు కుమారుడేమో!" అని అన్నారు.
[24]పరిసయ్యులు ఇదివిని, "దయ్యాల రాజైన బయె
ల్జెబూలు సహాయంతో యితడు దయ్యాలను వదిలి
స్తున్నాడు. అంతే!" అని అన్నారు.
[25]వాళ్ళ ఆలోచనలను యేసు తెలుసుకొన్నాడు.
వాళ్ళతో, "విభాగాలైన ప్రతి రాజ్యం నశించి పోతుంది.
విభాగాలైన ప్రతి పట్టణమూ, ప్రతి యిల్లు కూలి
పోతుంది. [26]సైతాను సైతాన్ని పారద్రోలితే వాడు
విడిపోతాడు. అప్పుడు వాని రాజ్యం ఏవిధంగా నిలు
స్తుంది? [27]నేను బయెల్జెబూలు ద్వారా దయ్యాన్ని
పారద్రోలుతున్నట్లైతే మీ కుమారులు ఎవరి ద్వారా
పారద్రోలుతున్నారు? మీరంటున్నది తప్పని మీ వాళ్ళే
ఋజువు చేస్తున్నారు. [28]ఒకవేళ నేను దేవుని ఆత్మ
ద్వారా దయ్యాల్ని పారద్రోలుతున్నట్లతే దేవుని
రాజ్యం మీకు వచ్చినట్లేగదా!
[29]"అంతేకాక మొదట బలవంతుణ్ణి కట్టి వేయ
కుండా అతని యింట్లోకి వెళ్ళి అతని వస్తువుల్ని
ఎవ్వరూ దోచుకోలేరు. ఆ బలవంతుణ్ణి కట్టివేసాక
అతని యింటిని దోచుకోగలరు.

'నాకు ... బలికాదు' హోషేయ 6:6.

30“నాతో ఉండని వాడు నాకు శత్రువుగా ఉంటాడు.
నాతో కలసిమెలసి ఉండనివాడు చెదరి పోతాడు.
31అందువలన నేను చెప్పేదేమిటంటే మానవుడు చేసిన
పాపాలన్నిటిని దేవ దూషణను దేవుడు క్షమిస్తాడు.
కాని పవిత్రాత్మను దూషించిన వాళ్ళను క్షమించడు.
32మనుష్య కుమారుణ్ణి దూషిస్తూ మాట్లాడిన వాణ్ణి
దేవుడు క్షమిస్తాడు. కాని పవిత్రాత్మను దూషిస్తూ
మాట్లాడిన వాణ్ణి ఈయుగంలో కాని, లేక రానున్న
యుగంలో కాని క్షమించడు.
33“మీరు మంచిఫలాలు కావాలనుకుంటే, చెట్టును
మంచిగా చేయాలి. నీ చెట్టు మంచిది కాకపోతే దానికి
చెడ్డ ఫలాలు కాస్తాయి. పండును బట్టి చెట్టు ఎట్టిదో
చెప్పబడుతుంది. 34మీరు పాముల్లాంటి వాళ్ళు.
దుష్టులు మంచి మాటలేవిధంగా ఆడగలుగుతారు.
హృదయంలో ఉన్నదాన్ని నోరు మాట్లాడుతుంది.
35మంచి వానిలో మంచి ఉంటుంది. కనుక అతని
నుండి మంచి బయటికి వస్తుంది. దుష్టునిలో చెడు
ఉంటుంది కనుక అతని నుండి చెడు బయటికి వస్తుంది.
36కాని నేను చెప్పేదేమిటంటే మానవులు తాము నిర్ల
క్ష్యంగా ఆడిన ప్రతి మాటకు తీర్పు చెప్పే రోజున
లెక్క చెప్పవలసి ఉంటుంది. 37ఎందుకంటే మీరాడిన
మాటల్ని బట్టి మీరు నిరపరాధులో, అపరాధులో నిర్ణ
యింపబడుతుంది” అని అన్నాడు.
38ఆ తర్వాత కొందరు శాస్త్రులు, పరిసయ్యులు
అయనతో, “బోధకుడా! మీరొక రుజువు చూపాలని
మా కోరిక!” అని అన్నారు. 39కాని ఆయన చెప్పాడు:
‘దుష్టులు, వ్యభిచారులు అయినటువంటి ఈ తరం
వాళ్ళు రుజువుచూపమని కోరుతారు. యోనా ప్రవక్త
ద్వారా చూపిన రుజువు తప్ప మరే రుజువు చూప
బడదు. 40ఎందుకంటే, యోనా పెద్ద చేప కడుపులో
మూడు పగళ్ళు, మూడు రాత్రులు గడిపాడు. అదే
విధంగా మనుష్య కుమారుడు మూడు రాత్రులు,
మూడు పగళ్ళు భూగర్భంలో గడుపుతాడు. 41నీనెవె
ప్రజలు యోనా ప్రకటించిన సందేశాన్ని విని మారు
మనస్సు పొందారు. కనుక తీర్పు చెప్పబడే రోజు
వాళ్ళు ఈ తరం వాళ్ళతో సహా నిలబడి ఈతరం
వాళ్ళు నేరస్థులని నిర్ణయిస్తారు. కాని యిప్పుడు
యోనా కంటె గొప్పవాడు యిక్కడున్నాడు. 42దక్షిణ
దేశపు రాణి సాలొమోను జ్ఞానాన్ని వినాలని చాలా
దూరం నుండి వచ్చింది. కనుక తీర్పు చెప్పే రోజు
ఆమె ఈ తరం వాళ్ళతో కలసి నిలబడి ఈ తరం
వాళ్ళు నేరస్థులని నిర్ణయిస్తుంది. కాని యిప్పుడు
సాలొమోను కన్నా గొప్పవాడు యిక్కడున్నాడు.
43“దయ్యం పట్టిన వాని నుండి బయటికి వచ్చిన
దయ్యం విశ్రాంతి కోసం వెతుకుతూ నీరులేని చోట
తిరుగుతుంది. కాని దానికి విశ్రాంతి దొరకదు. 44అప్పు
డది, ‘నేను వదిలి వచ్చిన నాయింటికి మళ్ళీ వెళ్తాను’
అని అనుకొంటుంది. అది తిరిగి వచ్చి, ఆయింటిని
ఎవ్వరూ ఆక్రమించనట్లు, పైగా శుభ్రంగా వూడ్చి
అన్నీ సరిదిద్దినట్లు గమనిస్తుంది. 45అప్పుడది వెళ్ళి
తనతో సహా, తనకన్నా దుష్టమైన ఏడు దయ్యాల్ని
పిలుచుకు వస్తుంది. అన్నీకలసి ఆ యింటిలోకి వెళ్ళి
నివసిస్తాయి. అప్పుడా వ్యక్తిగతి మొదటికన్నా
అధ్వాన్నం ఔతుంది. దుర్బుద్ధికల ఈ తరం వాళ్ళకు
ఇలాంటి గతి పడ్తుంది” అని చెప్పాడు.
46యేసు ప్రజలతో యింకా మాట్లాడు తూనే
ఉన్నాడు. ఇంతలో ఆయన తల్లి, సోదరులు ఆయనతో
మాట్లాడాలనుకొని వచ్చి, బయట నిలబడ్డారు.
47ఒకడు యేసుతో, “మీ తల్లి, సోదరులు మీతో మాట్లా
డాలని బయట నిలుచొన్నారు!” అని అన్నాడు.
48యేసు సమాధానం చెబుతూ, “ఎవరు నా తల్లి?
ఎవరు నా సోదరులు?” అని అన్నాడు. 49తన శిష్యుల
వైపు చూపుతూ, “ఇదిగో నా తల్లి, నా సోదరులు.
50ఎవరైతే పరలోకంలోని నా తండ్రి యిచ్చానుసారం
నడుచుకొంటారో వాళ్ళే నా సోదరులు, నా చెల్లెండ్రు,
నా తల్లి” అని అన్నాడు.

విత్తనాలు నాటటం

(మార్కు 4:1-9; లూకా 8:4-8)

13 అదే రోజు యేసు ఇంటి నుండి వెళ్ళి సరస్సు
ప్రక్కన కూర్చున్నాడు. 2ఆయన చుట్టు పెద్ద
ప్రజల గుంపు సమావేశమైంది. అందువల్ల ఆయన
పడవనెక్కి కూర్చున్నాడు. ప్రజలు సరస్సు ఒడ్డున
నిలుచున్నారు. 3ఆయన వాళ్ళకు ఎన్నో విషయాలు
ఉపమానాలు చెబుతూ బోధించాడు, “ఒక రైతు
విత్తనాలు చల్లటానికి వెళ్ళాడు. 4అతడు విత్తనాలు చల్లు
తుండగా కొన్ని విత్తనాలు దారి ప్రక్కన పడ్డాయి.
పక్షులు వచ్చి వాటిని తిని వేసాయి. 5మరి కొన్ని విత్త
నాలు మట్టి ఎక్కువగా లేని రాతి నేలపై పడ్డాయి.
మట్టి ఎక్కువగా లేనందున అవి త్వరగా మొలకెత్తాయి.
6కాని సూర్యోదయ మయ్యాక ఆ మొక్కలు వాడి
పొయ్యాయి. వాటివేర్లు పెరగనందు వల్ల అవి ఎండి
పొయ్యాయి. 7మరి కొన్ని విత్తనాలు ముండ్ల మొక్కల
మధ్య పడ్డాయి. ఆ ముళ్ళ మొక్కలు పెరిగి ధాన్యపు
మొక్కల్ని అణిచి వేసాయి. 8మరి కొన్ని విత్తనాలు
సారవంతమైన నేలపై బడ్డాయి. వాటిలో కొన్ని నూరు
రెట్ల పంటను, కొన్ని అరవైరెట్ల పంటను, కొన్ని
ముప్పైరెట్ల పంట నిచ్చాయి. 9వినేవాళ్లు వాళ్ళు
వినండి!” అన్నాడు.
10శిష్యులు వచ్చి యేసును, “మీరు ప్రజలతో ఉప
మానాలు ఉపయోగించి ఎందుకు మాట్లాడుతారు?”
అని అడిగారు.
11ఆయన ఈ విధంగా సమాధానం చెప్పాడు:
“దేవుని రాజ్యం యొక్క రహస్యాలను తెలుసుకొనే

జ్ఞానాన్ని మీరు పొందారు. వాళ్ళుకాదు. [12]దేవుడు
గ్రహింపు ఉన్న వాళ్ళకు ఇంకా ఎక్కువగా ఇస్తాడు.
లేని వాళ్ళ దగ్గరనుండి ఉన్నది కూడా తీసివేస్తాడు.
[13]నేను వాళ్ళతో ఉపమానాల ద్వారా ఎందుకు మాట్ల
డుతున్నానంటే, చూసినా వాళ్ళు అర్థం చేసుకోలేరు.
విన్నా అర్ధంచేసుకోరు, గ్రహించరు. [14]తద్వారా
యెషయా ప్రవక్త ద్వారా చెప్పిన ఈ ప్రవచనం వాళ్ళ
విషయంలో నిజమైంది:

> 'మీరు తప్పక వింటారు. కాని అర్థంచేసుకో
> లేరు. మీరు తప్పక చూస్తారు కాని గ్రహిం
> చలేరు.
> [15] వాళ్ళు కళ్ళతో చూసి, చెవుల్తోవిని,
> హృదయాలతో అర్థం చేసుకొని నావైపు
> మళ్ళితే నేను వాళ్ళను నయం చేస్తాను.
> కాని అలా జరుగరాదని ఈ ప్రజల హృద
> యాలు మొద్దుబారాయి. వాళ్ళకు బాగా
> వినిపించదు. వాళ్ళు తమ కళ్ళు మూసి
> కొన్నారు.'
>
> యెషయా *6:9-10*

[16]కాని మీ కళ్ళు చూడకలుగుతున్నాయి. కనుక అవి
ధన్యమైనవి. మీ చెవులు విన కలుగుతున్నాయి. కనుక
అవి ధన్యమైనవి. [17]ఎందుకంటే ఎందరో ప్రవక్తలు,
నీతిమంతులు మీరుచూస్తున్నవి చూడాలని ఆశిం
చారు. కాని చూడలేక పోయారు. మీరు వింటున్నవి
వినాలని ఆశించారు. కాని వినలేక పోయారు. ఇది
సత్యం.

[18]"మరి విత్తనాన్ని చల్లే రైతు ఉపమానాన్ని గురించి
వినండి. [19]కొందరు దేవుని రాజ్యాన్ని గురించి
వింటారు. కాని అర్థం చేసుకోరు. అలాంటి హృద
యాల్లో నాట బడిన దైవ సందేశాన్ని సైతాను తీసుకు
వెళ్తాడు. వీళ్ళను రహదారి ప్రక్కనపడిన విత్తనాలతో
పోల్చ వచ్చు. [20]దైవ సందేశాన్ని విని వెంటనే ఆనం
దంగా అంగీకరించే వాళ్ళను రాతి నేలపై బడ్డ విత్తనా
లతో పోల్చవచ్చు. [21]అలాంటి విత్తనాలకు వేర్లు
ఉండవు. కనుక అవి చాలా కాలం బ్రతుకవు. సందేశం
వలన కష్టాలుకాని హింసలు కాని సంభవించినప్పుడు
వాళ్ళు వెంటనే దాన్ని వదలి వేస్తారు. [22]దైవ సందేశాన్ని
విని జీవితంలోని కష్టాలకు, ధనం వలన కలిగే మోసానికి
ఉక్కిరి బిక్కిరై నిష్ఫలులై పోయే వాళ్ళను ముళ్ళ
మొక్కల్లో పడిన విత్తనాలతో పోల్చవచ్చు. [23]దైవ
సందేశాన్ని విని దాన్ని అర్థం చేసుకొనే వాళ్ళను సార
వంతమైన భూమిలో పడ్డ విత్తనాలతో పోల్చవచ్చు.
వాటిలో కొన్ని నూరురెట్లు పంటను, కొన్ని అరవై
రెట్లు పంటను, కొన్ని ముప్పైరెట్లు పంటను
యిస్తాయి."

కలుపు మొక్కలు

[24]యేసు వాళ్ళకింకొక ఉపమానం చెప్పాడు:
"దేవుని రాజ్యాన్ని మంచి విత్తనాల్ని తన పొలంలో
నాటిన మనిషితో పోల్చవచ్చు. [25]అందరూ నిద్రపో
తుండగా అతని శత్రువు వచ్చి గోధుమ విత్తనాల మధ్య
కలుపు విత్తనాలను చల్లిపోయాడు. [26]గోధుమ మొల
కెత్తి విత్తనం వేసింది. వాటితో సహా కలుపుమొక్కలు
కూడ కనిపించాయి. [27]పని వాళ్ళు, తమ యజమాని
దగ్గరకు వచ్చి 'అయ్యా! మీరు మీ పొలంలో మంచి
విత్తనాలను నాటలేదా? మరి కలుపు మొక్కలు ఎట్లా
మొలిచాయి?' అని అడిగారు. [28]'ఇది శత్రువు చేసిన
పని' అని ఆ యజమాని సమాధానం చెప్పాడు. పని
వాళ్ళు – 'మమ్మల్ని వెళ్ళి కలుపు తీయమంటారా?'
అని అడిగారు. [29]అతడు 'వద్దు! మీరిప్పుడు కలుపు
తీస్తే గోధుమ మొక్కల్ని కూడా పెరికి వేసే అవకాశం
ఉంది. [30]కోతకొచ్చేవరకు రెండింటినీ పెరగ నివ్వండి.
అప్పుడు నేను కోత కోసే వాళ్ళతో 'మొదట కలుపు
మొక్కలు కోసి, కాల్చివేయటానికి వాటిని మోపులుగా
కట్టి కాల్చి వేయండి. ఆ తర్వాత గోధుమ గింజల్ని
ప్రోగు చేసి నా ధాన్యపు కొట్టులోకి తీసుకు వెళ్ళ
మంటాను' అని అంటాడు."

ఆవగింజ

(మార్కు 4:30-34; లూకా 13:18-21)

[31]ఆయన వాళ్ళకింకొక ఉపమానం చెప్పాడు:
"దేవుని రాజ్యాన్ని ఒక ఆవగింజతో పోల్చవచ్చు. ఒక
వ్యక్తి ఒక ఆవగింజను తన తోటలో నాటాడు. [32]అది
విత్తనాలన్నిటికన్నా చిన్నదైనా, పెరిగి నప్పుడది
మొక్కలన్నిటి కన్నా పెద్దగా పెరిగి ఒక చెట్టవుతుంది.
గాలిలో ఎగిరే పక్షులు దాని కొమ్మలపై గూళ్ళు కట్టు
కొంటాయి." [33]యేసు వాళ్లకింకొక ఉపమానం
చెప్పాడు: "దేవుని రాజ్యం పులుపు పిండి లాంటిది.
ఒక స్త్రీ పులి పిండిని తీసికొని మూడు సేర్ల పిండిలో
కలిపింది. అలా చెయ్యటం వల్ల ఆ పిండంతా పులుపుగా
మారింది." [34]యేసు ప్రజలకు ఇవన్నీ ఉపమానాల
ద్వారా చెప్పాడు. ఉపమానం ఉపయోగించ కుండా
వాళ్ళకేదీ చెప్పలేదు. [35]దాంతో ప్రవక్త ద్వారా దేవుడు
చెప్పిన వాక్యాలు నిజమయ్యాయి:

> "నేను ఉపమానాల ద్వారా మాట్లాడి,
> పపంచం సృష్టింపబడిన నాటినుండి దాచ
> బడిన వాటిని చెబుతాను."
>
> కీర్తన *78:2*

కలుపు ఉపమానానికి అర్థం

[36]ఆ తర్వాత ఆయన ప్రజల్ని వదలి యింట్లోకి
వెళ్ళాడు. ఆయన శిష్యులు వచ్చి ఆయన్ని, "పొలం

లోని కలుపు మొక్కల ఉపమానాన్ని గురించి మాకు వివరంగా చెప్పండి” అని అడిగారు.

37యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు: “మంచి విత్తనాన్ని నాటుతున్న వాడు మనుష్య కుమారుడు. 38ఈ ప్రపంచం పొలంతో పోల్చబడింది. మంచి విత్తనాలు దేవుని రాజ్యంలోవున్న ప్రజలతో పోల్చబడ్డాయి. పొలంలోని కలుపు మొక్కలు సైతాను కుమారులతో పోల్చబడ్డాయి. 39వాటిని నాటిన శత్రువు సైతానుతో పోల్చబడ్డాడు. కోతకాలం యుగాంతంతో పోల్చబడింది. కోతకోసేవాళ్ళు దేవదూతలతో పోల్చబడ్డారు.

40“కలుపు మొక్కల్ని పెరికి మంటల్లో వేసి కాల్చి వేసినట్లే యుగాంతంలో కూడా మనుష్య కుమారుడు తన దూతల్ని పంపుతాడు. 41వాళ్ళు వచ్చి ఆయన రాజ్యంలో ఉన్న పాపుల్ని, పాపాలను కలుగజేసే వాళ్ళను ప్రోగు చేస్తారు. అలా ప్రోగు చేసి వాళ్ళను అగ్ని గుండంలో పారవేస్తారు. 42వాళ్ళు ఏడుస్తారు. బాధననుభవిస్తారు. 43ఆ తర్వాత నీతిమంతులు తమ తండ్రి రాజ్యంలో సూర్యునిలా ప్రకాశిస్తారు. విన్నవాళ్ళు అర్థం చేసుకోండి!

దాచిన నిధి

44“దేవుని రాజ్యం పొలంలో దాచబడిన నిధి లాంటిది. ఒక వ్యక్తి ఆ నిధిని కనుగొన్నాడు. కాని వెంటనే దాన్ని దాచేసాడు. ఆ తర్వాత ఆనందంగా వెళ్ళి తన దగ్గరున్న వన్నీ అమ్మివేసి ఆ పొలాన్ని కొన్నాడు.

45“దేవుని రాజ్యం మంచి ముత్యాల కోసం వెతికే వర్తకుని లాంటిది. 46ఒక వర్తకుడు మంచి విలువైన ఒక ముత్యాన్ని కనుగొన్నాడు. ఆ తర్వాత వెళ్ళి తన కున్నదంతా అమ్మేసి దాన్ని కొన్నాడు.

వల

47“దేవుని రాజ్యం సరస్సులోకి వేసి అన్ని రకాల చేపల్ని పట్టుకొనే ఒక వలలాంటిది. 48వల చేపల్తోనిండి పొయ్యాక బెస్తవాళ్ళు దాన్ని ఒడ్డుకు లాగి మంచి చేపల్ని బుట్టలో వేసికొని పనికిరాని చేపల్ని పారవేస్తారు. 49అదేవిధంగా యుగాంతంలో కూడా దేవదూతలు వచ్చి నీతిమంతులనుండి దుర్మార్గుల్ని వేరు చేసి, భయానకమైన మంటల్లో పార వేస్తారు. 50వాళ్ళు దుఃఖిస్తారు. బాధనను భవిస్తారు. పళ్ళు కొరుకుతారు.”

51“మీకివన్నీ అర్థమయ్యాయా?” అని యేసు అడిగాడు. అవునని వాళ్ళు సమాధానం చెప్పారు.

52యేసు వాళ్ళతో, “దేవుని రాజ్యాన్ని గురించి బోధన పొందిన శాస్త్రుల్ని తన ధనాగారం నుండి క్రొత్త నిధుల్ని, పాతనిధుల్ని తీసుకొని వచ్చే ఆసామితో పోల్చవచ్చు” అని అన్నాడు.

స్వగ్రామంలో

(మార్కు 6:1-6; లూకా 4:16-30)

53యేసు ఈ ఉపమానాలన్నిటిని చెప్పటం ముగించాక అక్కడి నుండి ప్రయాణమై తన స్వగ్రామం వెళ్ళాడు. అక్కడ సమాజ మందిరంలో ప్రజలకు బోధించటం మొదలు పెట్టాడు. 54వాళ్ళు ఆ బోధనలు విని చాలా ఆశ్చర్యపడి, “ఈ జ్ఞానం, ఈ శక్తి ఈయనకు ఎక్కడ నుండి లభించాయి? 55ఈయన వడ్రంగి కుమారుడే కదూ! ఈయన తల్లి పేరు మరియ కదూ! ఇతని సోదరులు యాకోబు, యోసేపు, సీమోను, యూదా కదూ! 56ఇతని అక్క చెల్లెండ్రందరూ మన గ్రామంలోనే నివసిస్తున్నారు కదూ! మరి ఈయనకు యివన్నీ ఎక్కడనుండి లభించాయి?” అని అన్నారు. 57ఆయనపై వాళ్ళకు కోపం వచ్చింది.

యేసు వాళ్ళతో, “స్వగ్రామం వాళ్ళు, యింటి వాళ్ళు తప్ప ప్రవక్తను అందరూ గౌరవిస్తారు” అని అన్నాడు. 58వాళ్ళు విశ్వసించలేదు. కనుక ఆయన అక్కడ ఎక్కువ అద్భుతాలు చేయలేదు.

యోహాను తల నరకటం

(మార్కు 6:14-29; లూకా 9:7-9)

14 ఆ కాలంలో గలిలయకు అధిపతియైన హేరోదు యేసును గురించి విన్నాడు. 2అతడు తన పరిచారకులతో, “ఇతడు బాప్తిస్మము నిచ్చే యోహాను అని నా నమ్మకం. అతడు బ్రతికి వచ్చాడు. కనుకనే అద్భుతాలు చేసే శక్తి ఆయనలోవుంది” అని అన్నాడు.

3అలా ఎందుకన్నాడంటే కొంతకాలానికి ముందు హేరోదు యోహానును బంధించి కారాగారంలో వేసాడు. ఇలా జరగటానికి కారణం హేరోదియ. ఈమె హేరోదు సోదరుడైన ఫిలిప్పుకు భార్య. 4పైగా యోహాను హేరోదుతో, “నీ వామెతో కలసి జీవించటం న్యాయం కాదు!” అని అనేవాడు. 5ఈ కారణంగా హేరోదు యోహానును చంపాలనుకున్నాడు. కాని ప్రజలు యోహానును ఒక ప్రవక్తగా పరిగణించేవారు కనుక హేరోదు వాళ్ళను చూసి భయపడి పోయాడు.

6హేరోదు పుట్టిన రోజు పండుగ జరిగింది. ఆరోజు హేరోదియ కుమార్తె సభలో నాట్యం చేసి హేరోదును మెప్పించింది. 7అందువల్ల అతడు ఆమె అడిగింది యిస్తానని వాగ్దానం చేసాడు. 8ఆమె తన తల్లి ప్రోద్బలంతో, “బాప్తిస్మమిచ్చు యోహాను తలను ఒక పళ్ళెంలో పెట్టి నాకివ్వండి” అని అడిగింది. 9ఇది విన్న రాజుకు దుఃఖం కలిగింది. కాని వాగ్దానం చేయటం వల్ల, అతిథులు అక్కడే ఉండటంవల్ల ఆమె కోరిక తీర్చమని ఆజ్ఞాపించాడు. 10వెంటనే భటుణ్ణి పంపి కారాగారంలో ఉన్న యోహాను తల నరికి వేయించాడు. 11ఒక భటుడు యోహాను తలను ఒక పళ్ళెంలో తీసుకు

వచ్చి ఆమె కిచ్చాడు. ఆమె దాన్ని తన తల్లి దగ్గరకు
తీసుకు వెళ్ళింది. 12యోహాను శిష్యులు వచ్చి అతని
దేహాన్ని తీసుకు వెళ్ళి సమాధి చేసారు. ఆ తర్వాత
వెళ్ళి యేసుతో చెప్పారు.

అయిదు వేలమందికి భోజనం

(*మార్కు 6:30-44; లూకా 9:10-17; యోహాను 6:1-14*)

13జరిగిందివిని యేసు పడవనెక్కి ఏకాంతంగా నిర్జన
ప్రదేశానికి వెళ్ళాడు. ఆయన వెళ్ళిన సమాచారం విని
ప్రజలు గుంపులు గుంపులుగా పట్టణాలనుండి వచ్చి
కాలినడకన ఆయన్ని అనుసరించారు. 14యేసు పడవ
నుండి దిగి ప్రజలు గుంపులు గుంపులుగా అక్కడ
ఉండటం చూసాడు. ఆయనకు జాలి వేసింది. వాళ్ళలో
రోగాలున్న వాళ్ళను ఆయన బాగు చేసాడు.
15సాయంకాలం కాగానే శిష్యులు ఆయన దగ్గరకు
వచ్చి, "ఈ ప్రదేశం ఏమూలో ఉంది, పైగా ఇప్పటికే
చాలా ప్రొద్దుపోయింది. వీళ్ళను పంపి వేయండి.
గ్రామాల్లోకి వెళ్ళి ఏదైనా కొనుక్కొని తింటారు" అని
అన్నారు.
16యేసు, "వాళ్ళు వెళ్ళనక్కరలేదు. తినటానికి మీరే
ఏదైనా యివ్వండి" అని వాళ్ళతో అన్నాడు. 17"మా
దగ్గర అయిదు రొట్టెలు, రెండు చేపలు మాత్రమే
ఉన్నాయి" అని వాళ్ళు సమాధానం చెప్పారు.
18"వాటిని ఇక్కడకు తీసుకు రండి" అని యేసు
అన్నాడు. 19ఆ తర్వాత ప్రజల్ని అక్కడున్న పచ్చిక
బయళ్ళలో కూర్చోమని అన్నాడు. ఆ అయిదు
రొట్టెల్ని, రెండు చేపల్ని తీసికొని ఆకాశం వైపు
చూసి దేవునికి స్తోత్రం చెల్లించాడు. ఆ రొట్టెను విరచి
తన శిష్యులకు ఇచ్చాడు. శిష్యులు ప్రజలకు పంచారు.
20అందరూ కడుపు నిండా తిన్నారు. ఆ తర్వాత
శిష్యులు మిగిలిన ముక్కల్ని పన్నెండు గంపల నిండా
నింపారు. 21స్త్రీలు, పిల్లలే కాకుండా అయిదువేల మంది
దాకా పురుషులు ఆ రోజు అక్కడ భోజనం చేసారు.

యేసు నీళ్ళపై నడవటం

(*మార్కు 6:45-52; యోహాను 6:15-21*)

22ఆ తర్వాత యేసు తన శిష్యులతో పడవనెక్కి
తనకన్నా ముందు అవతలి ఒడ్డుకు వెళ్ళమని చెప్పాడు.
తానక్కడే ఉండి ప్రజల్ని ఇళ్ళకు పంపాలని ఆయన
ఉద్దేశం. 23ప్రజల్ని పంపేశాక యేసు ఏకాంతంగా ప్రార్థిం
చటానికి కొండ మీదికి వెళ్ళాడు. సాయంకాలం
అయింది. అయినా ఆయనొక్కడే అక్కడ ఉండి
పోయాడు. 24పడవ ఒడ్డుకు చాలా దూరంలో ఉంది.
ఎదురు గాలి వీయటం వల్ల అలలు ఆ పడవను కొడ్తూ
ఉన్నాయి.
25రాత్రి నాలుగోఝామున యేసు నీళ్ళ మీద
నడుస్తూ శిష్యుల దగ్గరకు వెళ్ళాడు. 26ఆయన నీళ్ళ
పై నడవటం చూసి శిష్యులు 'దయ్యం' అంటూ
భయంతో పెద్దకేక పెట్టారు.
27యేసు వెంటనే, "నేనే! ధైర్యంగా ఉండండి!
భయపడకండి!" అని అన్నాడు.
28పేతురు, "ప్రభూ మీరైతే, నీళ్ళ మీద నడుస్తూ
నన్ను మీదగ్గరకు రానివ్వండి!" అని అన్నాడు.
29"రా" అని యేసు అన్నాడు.
అప్పుడు పేతురు పడవ దిగి నీళ్ళ మీద నడుస్తూ
యేసు దగ్గరకు వెళ్ళాడు. 30కాని గాలి వీయటం గమ
నించి భయపడి నీళ్ళలో మునుగుతూ, "ప్రభూ, నన్ను
రక్షించండి!" అని కేక వేశాడు.
31యేసు వెంటనే తన చేయి జాపి అతణ్ణి పట్టు
కొని, "నీలో దృఢవిశ్వాసం లేదు! ఎందుకు సందే
హించావు?" అని ప్రశ్నించాడు.
32వాళ్ళిద్దరూ పడవనెక్కాక గాలి తీవ్రత తగ్గిపో
యింది. 33పడవలోవున్న వాళ్ళు యేసుకు
మ్రొక్కుతూ, "మీరు నిజంగా దేవుని కుమారుడు!"
అని అన్నారు.
34వాళ్ళు సరస్సు దాటి గెన్నేసరెతు ఒడ్డును
చేరుకున్నారు. 35ఆ గ్రామం వాళ్ళు యేసును గుర్తించి
చుట్టూ ఉన్న ప్రాంతాల వాళ్ళందరికి కబురు పెట్టారు.
ప్రజలు రోగాలతో ఉన్న వాళ్ళను ఆయన దగ్గరకు
పిలుచుకు వచ్చి 36"వాళ్ళను మీ అంగీ అంచునైనా
తాకనివ్వండి" అని బ్రతిమిలాడారు. ఆయన్ని తాకిన
వాళ్ళకందరికి నయమైపోయింది.

15 కొందరు పరిసయ్యులు, శాస్త్రులు యెరూష
లేము నుండి వచ్చి, 2"మీ శిష్యులు భోజనానికి
ముందు చేతులెందుకు కడుక్కోరు? పెద్దలు నియ
మించిన ఆచారాల్ని వాళ్ళెందుకు ఉల్లంఘిస్తున్నారు?"
అని అడిగారు.
3యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు: "మీ
ఆచారాల కోసం దేవుని ఆజ్ఞల్ని ఎందుకుల్లంఘి
స్తున్నారు? 4దేవుడు 'తల్లి తండ్రుల్ని గౌరవించు' అని
అన్నాడు. అంతేకాక 'తల్లి తండ్రుల్ని దూషించిన వానికి
మరణ దండన వేయవలెను!' అని కూడా చెప్పాడు.
5-6కాని మీరు ఒక వ్యక్తి తన తల్లి తండ్రులతో 'మీ
అవసరాలకివ్వాలనుకొన్న ధనం దేవునికి ముడుపు
కట్టాను' అని అన్నవాడు, తల్లి తండ్రుల్ని గౌరవించ
నవసరం లేదని అంటున్నారు. అంటే మీరు మీ ఆచారం
కోసం దేవుని మాటను కాదంటున్నారన్న మాట.
7మీరు మోసగాళ్ళు. యెషయా మిమ్మల్ని గురించి
సరిగ్గా ముందే చెప్పాడు.

8 అతడు, 'ఈ ప్రజలు నన్ను పెదాలతో
గౌరవిస్తారు. కాని వాళ్ళ హృదయాలు నాకు
దూరంగా ఉంటాయి.

9 వాళ్ళ ఆరాధనలు వ్యర్థం! వాళ్ళ బోధ
నలు మానవులు సృష్టించిన ఆజ్ఞలతో
సమానం’ అని అన్నాడు.”

యెషయా 29:13

10యేసు ప్రజల్ని తన దగ్గరకు రమ్మని పిలిచి
వాళ్ళతో, “విని అర్థం చేసుకోండి. 11మానవుని నోటి
లోనికి వెళ్ళేదేదీ అతణ్ణి అపవిత్రం చెయ్యదు. అతని
నోటినుండి వచ్చే మాటలు అతణ్ణి అపవిత్రం
చేస్తాయి” అని అన్నాడు. 12ఆ తర్వాత ఆయన
శిష్యులు వచ్చి, “మీరన్నది విని పరిసయ్యులు కోప
గించు కొన్నారని మీకు తెలుసా?” అని అడిగారు.
13యేసు సమాధానంగా, “పరలోకంలో ఉన్న నా
తండ్రి నాటని ప్రతి మొక్క వేర్లతో పెరికి వేయ బడు
తుంది. 14వాళ్ళ విషయాన్ని వదిలెయ్యండి. వాళ్ళు
గ్రుడ్డివాళ్ళు. కాని వారు ఇతరులకు దారి చూపుతూ
ఉంటారు. గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి దారి చూపితే
యిద్దరూ గోతిలో పడ్తారు” అని అన్నాడు.
15పేతురు, “ఆ ఉపమానాన్ని మాకు విడమరచి
చెప్పండి” అని అడిగాడు.
16యేసు, “మీక్కూడా అర్థంకాలేదా? 17నోట్లోకి
వెళ్ళినవి కడుపులోకి వెళ్ళి తదుపరి శరీరం నుండి
బయటకు వెళ్తున్నాయని మీకు తెలియదా? 18కాని
నోటినుండి బయటకు వచ్చే మాటలు హృదయం
నుండి వస్తాయి. మనిషిని అపవిత్రం చేసేవి ఇవే.
19ఎందుకంటే, దురాలోచన, హత్య, లైంగిక అవినీతి,
వ్యభిచారం, దొంగతనము, తప్పుడు సాక్ష్యము, అప
నింద, మానవుని హృదయం నుండి వస్తాయి. 20వీటి
కారణంగా మానవుడు అపవిత్రమౌతున్నాడు. చేతులు
కడుక్కోకుండా భోజనం చేసినంత మాత్రాన అప
విత్రం కాడు” అని అన్నాడు.
21యేసు ఆ ప్రదేశాన్ని వదిలి తూరు, సీదోను
ప్రాంతాలకు వెళ్ళాడు. 22కనాను ప్రాంతానికి చెందిన
ఒక స్త్రీ యేసు దగ్గరకు ఏడుస్తూ వచ్చి, “ ప్రభూ!
దావీదు కుమారుడా! నాపై దయ చూపు. నా కూతురు
దయ్యం పట్టి చాలా బాధ పడుతుంది” అని ఆయనతో
అన్నది.
23యేసు ఏ సమాధానం చెప్పలేదు. అందువల్ల
శిష్యులు వచ్చి, “ఆమె బిగ్గరగా కేకలు వేస్తూ మన
వెంట వస్తోంది. ఆమెను వెళ్ళమనండి” అని విజ్ఞప్తి
చేసారు.
24యేసు, “తప్పిపోయిన ఇశ్రాయేలు ప్రజల*
కోసం మాత్రమే దేవుడు నన్ను పంపాడు” అని
అన్నాడు. 25ఆ స్త్రీ వచ్చి యేసు ముందు మోకరిల్లి,
“ప్రభూ! నాకు సహాయం చెయ్యండి!” అని అడిగింది.
26యేసు, “దేవుని సంతానానికి చెందిన ఆహారం
తీసుకొని కుక్కలకు వెయ్యటం న్యాయం కాదు” అని
సమాధానం చెప్పాడు.
27“ఔను ప్రభూ! కాని, కుక్కలు కూడా తమ
యజమాని విస్తరు నుండి పడిన ముక్కల్ని తింటాయి
కదా!” అని ఆమె అన్నది.
28అప్పుడు యేసు, “అమ్మా! నీలో ఉన్న విశ్వాసం
గొప్పది. నీవు కోరినట్లే జరుగుతుంది” అని సమాధానం
చెప్పాడు.
ఆ క్షణంలోనే ఆమె కూతురుకు నయమై
పోయింది.
29యేసు అక్కడి నుండి బయలు దేరి, గలిలయ
సరస్సు తీరము మీదుగా నడిచి కొండ మీదికి వెళ్ళి
కూర్చున్నాడు.
30ప్రజలు గుంపులు గుంపులుగా అక్కడికి
వచ్చారు. వాళ్ళు తమ వెంట కుంటి వాళ్ళను, గ్రుడ్డి
వాళ్ళను, కాళ్ళు చేతులు పడి పోయిన వాళ్ళను,
మూగ వాళ్ళను యింకా అనేక రకాల రోగాలున్న
వాళ్ళను తీసికొని వచ్చి ఆయన కాళ్ళ ముందు పడ
వేసారు. ఆయన వాళ్ళకు నయం చేసాడు. 31మూగ
వాళ్ళకు మాట వచ్చింది. కాళ్ళు చేతులు పడిపోయిన
వాళ్ళకు నయమై పోయింది. కుంటి వాళ్ళు నడిచారు.
గ్రుడ్డివాళ్ళకు చూపు వచ్చింది. ఇవన్నీ జరగటం చూసి
ప్రజలు ఆశ్చర్యపడి ఇశ్రాయేలు దేవుణ్ణి స్తుతించారు.
32యేసు తన శిష్యుల్ని పిలిచి వాళ్ళతో, “వీళ్ళ
పట్ల నాకు చాలా జాలి వేస్తోంది. వాళ్ళు మూడు
రోజులనుండి నా దగ్గరే ఉన్నారు. వాళ్ళ దగ్గర తినటానికి
ఏమీ లేదు. వాళ్ళను ఆకలితో పంపటం నాకిష్టం లేదు.
అలా పంపివేస్తే వాళ్ళు దారిలో మూర్ఛ పడిపో తారు”
అని అన్నాడు.
33ఆయన శిష్యులు సమాధానంగా, “ఈ మారు
మూల ప్రాంతంలో అందరికి సరిపోయె రొట్టెలు
ఎక్కడ దొరుకుతాయి?” అని అన్నారు.
34“మీ దగ్గర ఎన్ని రొట్టెలున్నాయి?” యేసు
అడిగాడు.
“ఏడు రొట్టెలు, కొన్ని చేపలు ఉన్నాయి” అని
వాళ్ళు సమాధానం చెప్పారు.
35యేసు ప్రజల్ని కూర్చోమన్నాడు. 36ఆ
తర్వాత ఆ ఏడు రొట్టెల్ని, చేపల్ని తీసుకొని దేవునికి
కృతజ్ఞతలు చెప్పి వాటిని విరిచి శిష్యులకు యిచ్చాడు.
శిష్యులు వాటిని ప్రజలకు పంచి పెట్టారు. 37అందరూ
సంతృప్తిగా తిన్నారు. ఆ తర్వాత శిష్యులు మిగిలిన
ముక్కల్ని ఏడు గంపల నిండా నింపారు.
38స్త్రీలు, చిన్న పిల్లలు కాక నాలుగు వేలమంది
పురుషులు ఆ రోజు అక్కడ భోజనం చేసారు. 39యేసు
ప్రజల్ని పంపేసాక పడవనెక్కి మగదాను ప్రాంతానికి
వెళ్ళాడు.

ప్రజలు మూలభాషలో “గొర్రెలు” అని వ్రాయబడివుంది.

అద్భుతకార్యం చూపమని అడగటం

(మార్కు 8:11-13; లూకా 12:54-56)

16 పరిసయ్యులు, సద్దూకయ్యులు యేసును పరీ
క్షించాలని వచ్చి, 'ఆకాశం నుండి ఒక అద్భు
తాన్ని మాక్కూడా చూపండి' అని అడిగారు.
2ఆయన, "సాయంత్రం వేళ ఆకాశం ఎర్రగా
ఉంటే ఆ రోజు వాతావరణం బాగుంటుందని మీరం
టారు. 3ఉదయం ఆకాశం ఎఱ్ఱగావుండి, ఆకాశంలో
మబ్బులు ఉంటే ఆ రోజు తుఫాను వస్తుందని
అంటారు. ఆకాశం వైపు చూసి మీరు వాతావరణాన్ని
సూచించ గలరుకాని ఈ కాలంలో కనబడుతున్న
అద్భుతాన్ని అర్థం చేసుకోలేరేం? 4దుష్టులు, వ్యభి
చారులు అయి నటువంటి ఈ తరం వాళ్ళు అద్భుత
కార్యాల్ని చూపమని కోరతారు. దేవుడు యోనా ద్వారా
చూపిన అద్భుతం తప్ప మరే అద్భుతం చూపబడదు"
అని చెప్పి వాళ్ళను వదిలి వెళ్ళి పోయాడు.

పులుపు

(మార్కు 8:14-21)

5శిష్యులు సరస్సు దాటి వెళ్ళే ముందు, తమ వెంట
రొట్టెల్ని తీసుకు వెళ్ళటం మరచి పొయ్యారు. 6యేసు
వాళ్ళతో, "జాగ్రత్త! పరిసయ్యులు కారణంగా, సద్దూక
య్యుల కారణంగా కలిగే పులిసిన పిండి విషయంలో
దూరంగా ఉండండి" అని అన్నాడు. 7ఈ విషయాన్ని
గురించి వారు తమలో తాము చర్చించుకొని, "మనం
రొట్టెలు తేలేదని అలా అంటు న్నాడు" అని అన్నారు.
8వాళ్ళ చర్చ యేసుకు తెలిసింది. వాళ్ళతో,
"మీలో దృఢ విశ్వాసం లేదు. రొట్టెలు లేవని మీలో
మీరెందుకు చర్చించు కొంటున్నారు. 9మీ కింకా
అర్థంకాలేదా? అయిదు వేల మందికి అయిదు రొట్టెల్ని
పంచినప్పుడు మిగిలిన ముక్కల్ని మీరెన్ని గంపల
నిండా నింపారో మీకు జ్ఞాపకం లేదా? 10మరి ఏడు
రొట్టెల్ని నాలుగు వేల మందికి పంచినప్పుడు మిగిలిన
ముక్కల్ని మీరెన్ని గంపల నిండా నింపారో జ్ఞాపకం
లేదా? 11నేను రొట్టెల్ని గురించి మాట్లాడలేదని
మీకెందుకు అర్థం కావటం లేదు? పరిసయ్యుల కార
ణంగా, సద్దూకయ్యుల కారణంగా కలిగే దుష్ప్రభావానికి
దూరంగా ఉండండి" అని అన్నాడు. 12ఆయన
రొట్టెలకు ఉపయోగించే పులుపు విష యంలో జాగ్రత్త
పడమనటం లేదని, పరిసయ్యుల బోధన విషయంలో,
సద్దూకయ్యుల బోధన విష యంలో జాగ్రత్త
పడమంటున్నాడని అప్పుడు వాళ్ళకు అర్థమయింది.

యేసే క్రీస్తు

(మార్కు 8:27-30 లూకా 9:18-21)

13యేసు ఫిలిప్పు స్థాపించిన కైసరయ పట్టణ
ప్రాంతానికి వచ్చాక తన శిష్యులతో, "మనుష్య కుమా
రుణ్ణి గురించి ప్రజలేమను కుంటున్నారు?" అని
అడిగాడు.
14వాళ్ళు, "కొందరు బాప్తిస్మమిచ్చు యోహాను
అంటున్నారు. కొందరు ఏలీయా అంటున్నారు.
కొందరు యిర్మీయా అంటున్నారు. మరి కొందరు
ప్రవక్తల్లో ఒకడై ఉండవచ్చని అంటున్నారు" అని
అన్నారు.
15యేసు, "కాని మీ విషయమేమిటి? నేనెవరని
మీరనుకొంటున్నారు?" అని వాళ్ళనడిగాడు.
16సీమోను పేతురు, "నీవు క్రీస్తువు! సజీవుడైన
దేవుని కుమారుడవు!" అని అన్నాడు.
17యేసు సమాధానం చెబుతూ, "యోనా కుమా
రుడా! ఓ! సీమోనూ, నీవు ధన్యుడవు! ఈ విష
యాన్ని నీకు మానవుడు చెప్పలేదు. పరలోకం
లోవున్న నా తండ్రి చెప్పాడు. 18నీవు పేతురు వని
నేను చెబుతున్నా. ఈ బండ మీద నేను నా సంఘాన్ని
నిర్మిస్తాను. మృత్యులోకపు శక్తులు సంఘాన్ని ఓడించ
లేవు. 19దేవుని రాజ్యం యొక్క తాళం చెవులు నేను
నీకిస్తాను. ఈ ప్రపంచంలో నీవు నిరాకరించిన వాళ్ళను
పరలోకంలో కూడా నిరాకరిస్తాను. ఈ ప్రపంచంలో
నీవు అంగీకరించిన వాళ్ళను పరలోకంలో కూడా అంగీ
కరిస్తాను" అని చెప్పాడు. 20ఆ తర్వాత, తాను క్రీస్తు
అన్న విషయం ఎవ్వరికీ చెప్ప వద్దని శిష్యులతో
చెప్పాడు.

యేసు పొందనున్న మరణం

(మార్కు 8:31-9:1; లూకా 9:22-27)

21అప్పటి నుండి యేసు తన శిష్యులతో తాను
యెరూషలేముకు వెళ్ళ వలసిన విషయాన్ని గురించి,
అక్కడున్న పెద్దలు, మహాయాజకులు, శాస్త్రులు తనను
హింసించే విషయాన్ని గురించి, తాను పొందవలసిన
మరణాన్ని గురించి, మూడవ రోజు బ్రతికి రావటాన్ని
గురించి చెప్పటం మొదలు పెట్టాడు.
22పేతురు ఆయనను ప్రక్కకు పిలిచి అలా మాట్లాడ
వద్దంటూ, "దేవుడు మీపై దయ చూపాలి ప్రభూ!
అలా ఎన్నటికి జరగ కూడదు!" అని అన్నాడు.
23యేసు పేతురు వైపు తిరిగి, "నా ముందు నుండి
వెళ్ళిపో సాతాను! నీవు నాకు ఆటంకం కలిగి స్తున్నావు!
నీవు మనుష్యుల సంగతుల గురించి ఆలోచిస్తున్నావు
కాని, దేవుని సంగతులు గురించి కాదు" అని అన్నాడు.
24యేసు తన శిష్యులతో, "నా వెంట రాదలచిన
వాడు అన్నీ విడచి పెట్టి, తన సిలువను మోసుకొంటూ
నన్ను అనుసరించాలి. 25తన ప్రాణాన్ని కాపాడాలను
కొన్నవాడు దాన్ని పోగొట్టుకొంటాడు. కాని నా కోసం
తన ప్రాణాన్ని ఒదులు కొన్నవాడు దాన్ని కాపాడు
కుంటాడు. 26ప్రపంచాన్నంతా జయించి తన

ప్రాణాన్ని* పోగొట్టుకొన్న వ్యక్తికి ఏం లాభం కలుగు
తుంది? ఆ ప్రాణాన్ని తిరిగి పొందటానికి అతడేమివ్వ
గలుగుతాడు? 27మనుష్యకుమారుడు తన దేవదూత
లతో కలిసి, తండ్రి మహిమతో రానున్నాడు. అప్పుడా
యన ప్రతి ఒక్కనికి, చేసిన పనిని బట్టి ప్రతిఫలం
ఇస్తాడు. 28ఇక్కడ నిలుచున్న వాళ్ళలో కొందరు
మనుష్యకుమారుడు రావటం చూసేవరకు జీవించే
వుంటారు" అని గట్టిగా చెప్పాడు.

దివ్యరూపం పొందటం
(మార్కు 9:2-13; లూకా 9:28-36)

17 యేసు ఆరు రోజుల తర్వాత పేతురును,
యాకోబును, యాకోబు సోదరుడైన యోహా
నును, ఒక ఎత్తైన కొండ మీదికి తన వెంట ప్రత్యేకంగా
పిలుచుకు వెళ్ళాడు. 2ఆయన అక్కడ వాళ్ళ సమక్షంలో
దివ్యరూపం పొందాడు. ఆయన ముఖం సూర్యునిలా
ప్రకాశించింది. ఆయన దుస్తులు వెలుతురువలే తెల్లగా
మారాయి. 3అదే క్షణంలో వాళ్ళ ముందు మోషే
మరియు ఏలీయా ప్రత్యక్షమయ్యారు. వాళ్ళు
యేసుతో మాట్లాడటం శిష్యులు చూసారు.

4పేతురు యేసుతో, "ప్రభూ! మనమిక్కడ
ఉండటం మంచిది. మీరు కావాలంటే మూడు పర్ణ
శాలలు నిర్మిస్తాము – మీకొకటి, మోషే కొకటి, ఏలీ
యా కొకటి" అని అన్నాడు.

5అతడు ఇంకా మాట్లాడుతుండగా ఒక కాంతి
వంతమైన మేఘం ఆ ముగ్గుర్ని కప్పివేసింది. ఆ మేఘం
నుండి ఒక స్వరం, "ఈయన నా ప్రియ కుమారుడు,
ఈయన పట్ల నాకు ప్రేమ ఉంది. ఈయన నాకు
చాలానచ్చాడు. ఈయన మాట వినండి" అని విని
పించింది.

6ఇది విని శిష్యులు భయంతో సాష్టాంగ పడ్డారు.
7యేసు వచ్చి వాళ్ళను తాకుతూ, "లేవండి! భయపడ
కండి!" అని అన్నాడు. 8వాళ్ళు తలెత్తి చూసారు.
వాళ్ళకు యేసు తప్ప యింకెవరూ కనపడలేదు.

9వాళ్ళు కొండ దిగి క్రిందికి వస్తుండగా యేసు,
"మనుష్యకుమారుడు బ్రతికి వచ్చే వరకు మీరు
చూసిన ఈ దృశ్యాన్ని గురించి ఎవ్వరికి చెప్పకండి"
అని ఆజ్ఞాపించాడు.

10"మరి మొదట ఏలీయా రావాలని శాస్త్రులు ఎందు
కంటున్నారు" అని శిష్యులు అడిగారు.

11యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు:
"ఏలీయా తప్పకుండా వస్తాడు. వచ్చి అన్నీ ముందు
న్నట్లు స్థాపిస్తాడు. 12నేను చెప్పేదేమిటంటే, ఏలీయా
ఇది వరకే వచ్చాడు. కాని వాళ్ళతన్ని గుర్తించలేదు.
పైగా అతని పట్ల తమ యిష్టానుసారంగా ప్రవర్తించారు.
అదే విధంగా వాళ్ళు మనుష్య కుమారునికి కూడా
బాధలు కలిగిస్తారు." 13యేసు బాప్తిస్మమునిచ్చే యోహా
నును గురించి మాట్లాడుతున్నట్లు శిష్యులకు అప్పుడు
అర్థమయింది.

దయ్యం పట్టిన బాలుని నయం చేయుట
(మార్కు 9:14-29; లూకా 9:37-43)

14వాళ్ళు ప్రజల దగ్గరకు రాగానే ఒక వ్యక్తి యేసు
దగ్గరకు వచ్చి మోకరిల్లి, 15"ప్రభూ! నా కుమారునిపై
దయ చూపండి. అతడు మూర్ఛ రోగంతో చాలా
బాధపడ్తున్నాడు. మాటి మాటికి నిప్పుల్లో పడ్తూ
ఉంటాడు. 16అతణ్ణి నేను మీ శిష్యుల దగ్గరకు తీసుకు
వచ్చాను. కాని వాళ్ళతనికి నయం చెయ్యలేక
పొయ్యారు" అని అన్నాడు.

17అప్పుడు యేసు, "మూర్ఖులైన ఈ తరానికి
చెందిన మీలో విశ్వాసం లేదు. మీకు సక్రమమైన
ఆలోచనలు రావు. నేనెంత కాలమని మీతో ఉండాలి?
ఎంతకాలమని మీ పట్ల సహనం వహించాలి. ఆ బాలుణ్ణి
నా దగ్గరకు పిలుచుకు రండి" అని అన్నాడు. 18యేసు
ఆ దయ్యానికి వెళ్ళిపొమ్మని గట్టిగా చెప్పాడు. అది
ఆ బాలుని నుండి వెలుపలికి వచ్చింది. అదే క్షణంలో
ఆ బాలునికి నయమై పోయింది.

19శిష్యులు ఆ తర్వాత యేసు దగ్గరకు ప్రత్యే
కంగా వచ్చి, "మేమెందుకు దాన్ని వెళ్ళగొట్టలేక
పోయాము?" అని అడిగారు.

20యేసు, "మీలో దృఢవిశ్వాసం లేదు కనుక మీరు
దాన్ని వెళ్ళగొట్టలేక పొయ్యారు. కాని ఇది సత్యం.
21మీలో ఆవగింజంత విశ్వాసమున్నా చాలు. మీరీ
కొండతో 'అక్కడికి వెళ్ళు' అని అంటే వెళ్తుంది. మీకు
అసాధ్యమనేది ఉండదు" అని అన్నాడు.

22వాళ్ళంతా గలిలయలో మళ్ళీ కలుసు కొన్న
ప్పుడు యేసు వాళ్ళతో, "మనుష్య కుమారుడు దుర్మా
ర్గులకు అప్పగించబడుతాడు. 23వాళ్ళాయన్ని చంపు
తారు. కాని మూడవ రోజు ఆయన తిరిగి బ్రతికి
వస్తాడు" అని అన్నాడు. ఇది విని శిష్యులు చాలా
దుఃఖించారు.

దేవాలయపు పన్ను

24యేసు, ఆయన శిష్యులు కపెర్నహూము చేరు
కొన్నారు. అక్కడ అరషెకెలు పన్నులు సేకరించే
అధికారులు పేతురు దగ్గరకు వచ్చి, "మీ బోధకుడు
గుడి పన్ను చెల్లించడా?" అని ప్రశ్నించారు. 25"చెల్లి
స్తాడు" అని పేతురు సమాధానం చెప్పి యింట్లోకి
వెళ్ళాడు.

అతడేం మాట్లాడక ముందే యేసు, "సీమోనూ!
నీవేమంటావు? రాజులు సుంకాలు, పన్నులు ఎవ

ప్రాణాన్ని గ్రీకు పదమునకు 'ఆత్మ' అని కూడా అర్థము.

రున్నుండి సేకరిస్తారు? తమ స్వంత కుమారులనుండా?
లేక యితర్లనుండా?" అని అడిగాడు.
26"ఇతర్లనుండి" అని పేతురు సమాధానం
చెప్పాడు.
యేసు, "అలాగయితే కుమారులు చెల్లించ వలసిన
అవసరం లేదన్న మాటేగా! 27కాని వాళ్ళకాటంకం
కలిగించటం నాకిష్టం లేదు. సరస్సు దగ్గరకు వెళ్ళి
గాలం వెయ్యి! మొదట పట్టుకొన్న చేప నోటిని
తెరిచి చూస్తే నీకు నాలుగు ద్రాక్మల* నాణెం కనబడు
తుంది. దాన్ని తీసుకువెళ్ళి నా పక్షాన, నీ పక్షాన
వాళ్ళకు చెల్లించు!" అని అన్నాడు.

దేవుని రాజ్యంలో ఎవరు గొప్ప?

(మార్కు 9:33-37; లూకా 9:46-48)

18 ఆ తర్వాత శిష్యులు యేసు దగ్గరకు వచ్చి,
"మరి దేవుని రాజ్యంలో అందరి కన్నా గొప్ప
వాడెవరు?" అని అడిగారు.
2యేసు ఒక చిన్న పిల్లవాణ్ణి దగ్గరకురమ్మని పిలిచి
అతణ్ణి వాళ్ళ మధ్య నిలుచో బెట్టి ఈ విధంగా అన్నాడు:
3"ఇది సత్యం. మీరు మారి, మీ హృదయాల్లో చిన్న
పిల్లల్లా ఉండకపోతే దేవుని రాజ్యంలో ప్రవేశించ లేరు.
4అందువల్ల ఈ చిన్నపిల్లవానిలో ఉన్న వినయాన్ని
అలవర్చు కున్నవాడు దేవుని రాజ్యంలో అందరికన్నా
గొప్ప వానిగా పరిగణింప బడతాడు.
5"అంతేకాక ఇలాంటి చిన్నపిల్లల్లో ఒకనికి నా పేరిట
స్వాగత మిచ్చిన వాణ్ణి నాకు స్వాగత మిచ్చిన వానిగా
నేను పరిగణిస్తాను. 6కాని నన్ను విశ్వసించే ఈ చిన్న
పిల్లల్లో ఎవరైనా పాపం చేయటానికి కారకుడవటం
కన్నా, మెడకు తిరుగటి రాయి కట్టబడి లోతై సము
ద్రంలో పడవేయబడటం మేలు. 7ప్రపంచంలోని మాన
వుల్ని చూచినప్పుడు విచారం కలుగుతుంది. ఎందు
కంటే వాళ్ళ చేత పాపం చేయించే సంగతులు
అలాంటివి. అవి జరుగక తప్పదు. కాని ఎవడు అలాం
టివి జరిగిస్తాడో వాని స్థితి భయంకరమైనది. 8మీ
కాలుగాని లేక మీ చేయిగాని మీ పాపానికి కారణమైతే
దాన్ని నరికి పారవేయండి. కాళ్ళు చేతులు ఉండి నర
కంలో శాశ్వతమైన మంటల్లో పడటం కన్నా, కుంటి
వానిగా లేక వికలాంగునిగా జీవం పొందటం మేలు.
9ఇక మీ కన్ను మీ పాపానికి కారణమైతే దాన్ని పీకి
పారవేయండి. రెండు కళ్ళుండి నరకంలోని మంటల్లో
పడటం కన్నా ఒక కన్నుతో జీవంలో ప్రవేశించి
జీవించటం మేలు.

తప్పిపోయిన గొర్రెల ఉపమానం

(లూకా 15:3-7)

10"ఈ చిన్న పిల్లల్లో ఎవర్నీ చిన్న చూపు చూడ
కండి. నేను చెప్పేదేమిటంటే పరలోకంలో ఉన్న వీళ్ళ
దూతలు పరలోకంలో ఉన్న నా తండ్రి ముఖాన్ని
ఎప్పుడూ చూస్తూ ఉంటారు. 11*
12"ఒకని దగ్గర వంద గొర్రెలు వున్నాయనుకోండి.
అందులో ఒక గొర్రె తప్పి పోతే, అతడు ఆ తొంభై
తొమ్మిది గొర్రెల్ని కొండమీద వదిలి, ఆ తప్పిపోయిన
గొర్రె కోసం వెతుక్కొంటూ వెళ్ళడా? మీరేమంటారు?
13ఇది సత్యం, ఒక వేళ ఆ గొర్రె దొరికితే ఆ తప్పిపోని
తొంభై తొమ్మిది గొర్రెలు తన దగ్గరున్న దానికన్నా
ఎక్కువ ఆనందిస్తాడు. 14అతనిలాగే పరలోకంలోవున్న
నా తండ్రి ఈ చిన్న పిల్లల్లో ఎవ్వరూ తప్పిపోరాదని
ఆశిస్తుంటాడు.

పాపం చేసిన సోదరుడు

(లూకా 17:3)

15"మీ సోదరుడు మీపట్ల అపరాధం చేస్తే అతని
దగ్గరకు వెళ్ళి అతడు చేసిన అపరాధాల్ని అతనికి
రహస్యంగా చూపండి. అతడు మీ మాట వింటే అతణ్ణి
మీరు జయించినట్లే! 16ఒక వేళ అతడు మీ మాట
వినకపోతే, ఒకరిద్దర్ని మీ వెంట తీసుకు వెళ్ళండి.
ఎందుకంటే ప్రతి విషయాన్ని నిర్ణయించటానికి
యిద్దరు లేక ముగ్గురు సాక్ష్యం చెప్పాలి. 17వాళ్ళ మాట
వినటానికి అతడు అంగీకరించకపోతే వెళ్ళి వాళ్ళ
సంఘానికి చెప్పండి. అతడు సంఘం చెప్పిన మాట
కూడా వినకపోతే అతణ్ణి మీ వానిగా పరిగణించకండి.
18"ఇది సత్యం. ఈ ప్రపంచములో మీరు నిరాక
రించిన వాళ్ళను పరలోకంలో నేను కూడా నిరాకరి
స్తాను. ఈ ప్రపంచంలో మీరు అంగీకరించిన వాళ్ళను
పరలోకంలో నేను కూడా అంగీకరిస్తాను.
19"అంతేకాక, నేను చెప్పేదేమిటంటే మీలో
యిద్దరు కలసి దేవుణ్ణి ఏమి అడగాలో ఒక నిర్ణయానికి
వచ్చి ప్రార్థించాలి. అప్పుడు పరలోకంలోవున్న నా
తండ్రి మీ కోరిక తీరుస్తాడు. 20ఎందుకంటే, నా పేరిట
యిద్దరు లేక ముగ్గురు ఎక్కడ సమావేశమైతే నేను
అక్కడ వాళ్ళతో ఉంటాను."

క్షమించని సేవకుని ఉపమానం

21అప్పుడు పేతురు యేసు దగ్గరకు వచ్చి,
"ప్రభూ! నా సోదరుడు నా పట్ల పాపం చేస్తే నేనెన్ని
సార్లు అతణ్ణి క్షమించాలి? ఏడుసార్లా?" అని అడిగాడు.

నాలుగు ద్రాక్మల ఆనాటి పనివాడు దినానికి ఒక ద్రాక్మా సంపాదించేవాడు.

వచనము 11 కొన్ని గ్రీకు ప్రతులలో 11 వ వచనం ఇలా ఉంది: "మనుష్యకుమారుడు తప్పి పోయిన ప్రజలను రక్షించ టానికి వచ్చాడు."

[22]యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు,
“ఏడుసార్లు కాదు, డెబ్బది ఏడు సార్లు* క్షమించాలని
చెబుతున్నాను.”
[23]“అందువల్లే దేవుని రాజ్యాన్ని తన సేవకులతో
లెక్కలు పరిష్కరించుకోవాలన్న రాజుతో పోల్చవచ్చు.
[24]ఆ రాజు లెక్కలు పరిష్కరించటం మొదలు పెట్టగానే
వేలకొలది తలాంతులు* అప్పు ఉన్న ఒక వ్యక్తిని
భటులు రాజుగారి దగ్గరకు పిలుచుకు వచ్చారు. [25]కాని
అప్పు ఉన్న వాని దగ్గర చెల్లించటానికి డబ్బు లేదు.
అందువల్ల ఆ రాజు అతణ్ణి, అతని భార్యను, అతని
సంతానాన్ని, అతని దగ్గర ఉన్న వస్తువులన్నిటిని
అమ్మేసి అప్పు చెల్లించమని ఆజ్ఞాపించాడు.
[26]“ఆ సేవకుడు రాజు ముందు మోకరిల్లి, ‘కొద్ది
గడువు యివ్వండి, మీకివ్వ వలసిన డబ్బంతా యిచ్చే
స్తాను’ అని వేడుకొన్నాడు. [27]రాజు ఆ సేవకునిపై
దయచూపి అతణ్ణి విడుదల చేసాడు.పైగా అతని
అప్పుకూడా రద్దు చేసాడు.
[28]“ఆ సేవకుడు వెలుపలికి వెళ్ళి, తనతో కలసి
పనిచేసే సేవకుణ్ణి చూసాడు. తనకు వంద దేనారాలు
అప్పువున్న అతని గొంతుక పట్టుకొని, ‘నా అప్పు
తీర్చు!’ అని వేధించాడు.
[29]“అప్పువున్నవాడు మోకరిల్లి, ‘కొద్ది గడువు
యివ్వు! నీ అప్పు తీరుస్తాను!’ అని బ్రతిమిలాడాడు.
[30]“కాని అప్పిచ్చిన వాడు దానికి అంగీకరించలేదు.
పైగా వెళ్ళి తన అప్పు తీర్చే దాకా ఆ అప్పున్నవాణ్ణి
కారాగారంలో వేయించాడు. [31]తోటి సేవకులు జరి
గింది చూసారు. వాళ్ళకు చాలా దుఃఖం కలిగింది.
వాళ్ళు వెళ్ళి జరిగిందంతా తమ రాజుతో చెప్పారు.
[32]“అప్పుడా ప్రభువు ఆ సేవకుణ్ణి పిలిచి, కోపంతో
‘దుర్మార్గుడా! నీవు బ్రతిమిలాడి నందుకు నీ అప్పంతా
రద్దు చేసాను. [33-34]మరి, నేను నీమీద దయ చూపినట్లే
నీవు నీ తోటి సేవకునిపై దయ చూపనవసరంలేదా?’
అని అన్నాడు. ఆ తదుపరి తన అప్పంతా తీర్చేదాకా
చిత్రహింస పెట్టమని ఆ సేవకుణ్ణి భటులకు అప్ప
గించాడు. [35]మీలో ప్రతి ఒక్కరూ మీ సోదరుణ్ణి
మనసారా క్షమించక పోతే పరలోకంలోవున్న నా తండ్రి
మీ పట్ల ఆ రాజులాగే ప్రవర్తిస్తాడు.”

విడాకుల్ని గురించి ఉపదేశించటం

(మార్కు 10:1-12)

19 యేసు మాట్లాడటం ముగించాక గలిలయ
వదలి యొర్దాను నది అవతలి వైపున ఉన్న
యూదయ ప్రాంతానికి వెళ్ళాడు. [2]ప్రజలు గుంపులు
గుంపులుగా ఆయన్ని అనుసరించారు. ఆయన
వాళ్ళకు నయం చేసాడు.
[3]కొందరు పరిసయ్యులు ఆయన్ని పరీక్షించాలని
వచ్చి, “పురుషుడు తన భార్యకు ఏదో ఒక కారణం
చూపి విడాకులివ్వవచ్చా?” అని అడిగారు.
[4-5]యేసు, “మొదట్లో సృష్టికర్త పురుషుణ్ణి, స్త్రీని
సృష్టించి ఇలా అన్నాడు: ‘పురుషుడు తన తల్లి తండ్రు
లను వదలి తన భార్యతో ఏక మౌతాడు. వాళ్ళి
ద్దరూ కలసి ఒకే శరీరంగా జీవిస్తారు!’* ఇది మీరు
చదువలేదా? [6]ఆ కారణంగా వాళ్ళనిక మీదట యిరు
వురిగా కాకుండా ఒకరిగా పరిగణించాలి! దేవుడు ఏకం
చేసిన వాళ్ళను మానవుడు వేరు చేయరాదు!” అని
సమాధానం చెప్పాడు.
[7]“మరి పురుషుడు విడాకుల పత్రం తన భార్య
కిచ్చి ఆమెను పంపివేయవచ్చని మోషే ఎందుకు ఆజ్ఞా
పించాడు?” అని వాళ్ళు అడిగారు.
[8]యేసు, “మీరు దేవుని ఆజ్ఞలను అనుసరించే
వాళ్ళు కాదు కాబట్టి మీ భార్యలకు విడాకులివ్వటానికి
మోషే మీకు అనుమతి యిచ్చాడు. అంతేకాని మొదటి
నుండి ఈ విధంగా లేదు. [9]కాని నేను చెప్పేదేమిటంటే
అవినీతిపరురాలు కాని తన భార్యకు విడాకులిచ్చి
మరొక స్త్రీని వివాహమాడిన వాడు వ్యభిచారిగా పరిగ
ణింపబడతాడు. విడువబడ్డ దానిని పెండ్లి చేసికొంటే
వాడును వ్యభిచారిగా అవుతాడు” అని అన్నాడు.
[10]శిష్యులు ఆయనతో, “విడాకులివ్వటానికి
ఇలాంటి కారణం కావలసి వస్తే వివాహం చేసుకోకుండా
ఉండటమే ఉత్తమం” అని అన్నారు.
[11-12]యేసు, “మీరన్నట్లు చెయ్యటం అందరికీ
సాధ్యంకాదు. కొందరు నపుంసకులుగా పుడ్తారు. కనుక
వివాహం చేసుకోరు. మరి కొందర్ని యితర్లు నపుంసకు
లుగా చేస్తారు. కనుక వివాహం చేసుకోరు. కాని కొందరు
దేవుని రాజ్యంకొరకు వివాహం చేసుకోరు. ఈ బోధను
అనుసరించ గలవాడే అనుసరించనీ” అని సమాధానం
చెప్పాడు.

యేసు చిన్న పిల్లల్ని ఆశీర్వదించటం.

(మార్కు 10:13-16; లూకా 18:15-17)

[13]యేసు తన చేతుల్ని చిన్న పిల్లల తలలపై
ఉంచి వాళ్ళకోసం ప్రార్థించాలని కొందరు వ్యక్తులు
వాళ్ళను ఆయన దగ్గరకు పిలుచుకొని వచ్చారు. కాని
ఆ పిలుచుకు వచ్చిన వాళ్ళను శిష్యులు చివాట్లు
పెట్టారు. [14]కాని యేసు, “దేవుని రాజ్యం అలాంటి
వాళ్ళదే కనుక వాళ్ళను నా దగ్గరకు రానివ్వండి! వాళ్ళ
నాపకండి!” అని అన్నాడు. [15]వాళ్ళ తలలపై చేతులుం
చాక యేసు అక్కడనుండి ముందుకు సాగి పొయ్యాడు

డెబ్బది ఏడు సార్లు లేక “ఏడు డెబ్బది సార్లు.”

వేలకొలది తలాంతులు ఒక తలాంతు అనగా రెండు వందల నలభై బంగారు నాణెములు. ఆది. 4:24.

‘మొదట్లో … జీవిస్తారు’ ఆది. 1:27.

ధనవంతుడు

(మార్కు 10:17-31; లూకా 18:18-30)

16ఒక వ్యక్తి యేసు దగ్గరకు వచ్చి, “బోధకుడా!
నిత్యజీవం పొందాలంటే నేను ఏ మంచి పని
చెయ్యాలి?” అని అడిగాడు.
17యేసు, “మంచిని గురించి నన్నెందుకు అడుగు
తున్నావు? ఒకే ఒక మంచి వాడున్నాడు. నీవు నిత్యజీవం
పొందాలంటే ఆజ్ఞల్ని పాటించు!” అని అన్నాడు. 18“ఏ
ఆజ్ఞలు?” ఆ వ్యక్తి అడిగాడు.
యేసు, “హత్యచేయరాదు, వ్యభిచరించ రాదు.
దొంగతనం చెయ్యరాదు. దొంగ సాక్ష్యం చెప్పరాదు.
19తల్లి తండ్రుల్ని గౌరవించాలి.* మీ పొరుగువాళ్ళను
మిమ్మల్ని మీరు ప్రేమించుకొన్నంతగా ప్రేమించాలి”
అని సమాధానం చెప్పాడు*
20ఆ యువకుడు, “నేనవన్నీ చేస్తూనే ఉన్నాను.
యింకా ఏం చెయ్యాలి?” అని అడిగాడు.
21యేసు, “నీవు పరిపూర్ణత పొందాలని అనుకుంటే
వెళ్ళి నీ దగ్గరున్నవన్నీ అమ్మేసి పేదవాళ్ళకివ్వు! అలా
చేస్తే నీకు పరలోకంలో ధనం లభిస్తుంది. ఆ తదుపరి
నన్ను అనుసరించు” అని సమాధానం చెప్పాడు.
22ఆ యువకుని దగ్గర చాలా ధనముంది కనుక
యేసు చెప్పింది విని విచారంతో వెళ్ళిపోయాడు.
23ఆ తర్వాత యేసు తన శిష్యులతో, “నేను
నిజం చెబుతున్నాను. ధనవంతుడు దేవుని రాజ్యంలోకి
ప్రవేశించటం చాలా కష్టం. 24నేను మళ్ళీ చెబుతు
న్నాను. ధనవంతుడు దేవుని రాజ్యంలోకి ప్రవేశించటం
కన్నా ఒంటె సూదిరంధ్రం ద్వారా వెళ్ళటం సులభం!”
అన్నాడు.
25శిష్యులు ఇది విని చాలా ఆశ్చర్యపడి, “మరి
రక్షణ ఎవరికి లభిస్తుంది?” అని అడిగారు.
26యేసు వాళ్ళ వైపు చూసి, “మానవులు దీన్ని
స్వతహాగా సాధించలేరు. కాని దేవునికి అన్నీ సాధ్యమే!”
అని అన్నాడు.
27అప్పుడు పేతురు, “మిమ్మల్ని అనుసరించ
టానికి మేము అన్నీ వదులుకున్నాము. మరి, మాకేం
లభిస్తుంది?” అని అన్నాడు.
28యేసు, “ఇది సత్యం. క్రొత్త ప్రపంచంలో
మనుష్యకుమారుడు తేజోవంతమైన సింహాసనంపై
కూర్చుంటాడు. నన్ను అనుసరిస్తున్న మీరు కూడా
పన్నెండు సింహాసనాలపై కూర్చొని ఇశ్రాయేలు జనాం
గంలోని పన్నెండు గోత్రాల్ని పాలిస్తారు. 29నా కోసం
ఇండ్లను కాని, సోదరుల్ని కాని, అక్కచెల్లెండ్లను కాని,
తల్లిని కాని, తండ్రిని కాని, సంతానాన్ని కాని, పొలాల్ని
కాని విడిచినవాడు దానికి నూరువంతుల ఫలం పొందు
తాడు. అంతేకాక నిత్యజీవం కూడా పొందుతాడు.
30కాని ముందున్న వాళ్ళలో చాలామంది వెనక్కి
వెళ్తారు. వెనుక నున్న వాళ్ళలో చాలా మంది ముందుకు
వస్తారు!” అని అన్నాడు.

ద్రాక్షతోటలోని పనివాళ్ళు

20 “దేవుని రాజ్యాన్ని ద్రాక్షతోట యజమా
నితో పోల్చవచ్చు. అతడు తన తోటలో
పని చెయ్యటానికి పని వాళ్ళను నియమించాలని ఉద
యమే లేచి వెళ్ళాడు. 2ఆ రోజు పనికి వాళ్ళకు ఒక
దీనారా యివ్వటానికి అంగీకరించి వాళ్ళను తన ద్రాక్ష
తోటకు పంపాడు.
3“అతడు ఉదయం తొమ్మిదిగంటలకు మళ్ళీ
సంతకు వెళ్ళాడు. అక్కడ మరికొంత మంది ఏ పనీ
చేయకుండా వూరికే నిల్చొని ఉండటం చూసాడు.
4అతడు వాళ్ళతో ‘మీరు కూడా వెళ్ళి నా ద్రాక్షతోటలో
పని చెయ్యండి. మీక్కూడా సమంజసమైన కూలి
యిస్తాను’ అని అన్నాడు. 5వాళ్ళు దానికి అంగీకరించి
వెళ్ళారు.
“అతడు పన్నెండు గంటలప్పుడు, మూడు గంట
లప్పుడు కూడా వెళ్ళి మళ్ళీ అలాగే చేసాడు. 6అతడు
అయిదు గంటలప్పుడు మళ్ళీ వెళ్ళి మరి కొంతమంది
అక్కడ నిలుచొని ఉండటం గమనించాడు. అతడు
వాళ్ళతో ‘మీరు ఏమీ చెయ్యకుండా దినమంతా
యిక్కడ ఎందుకు నిలుచున్నారు?’ అని అడిగాడు.
7“‘మాకెవ్వరూ పనివ్వలేదు’ అని వాళ్ళు సమా
ధానం చెప్పారు, అతడు వాళ్ళతో ‘మీరు కూడా నా
ద్రాక్షతోటలో పని చెయ్యండి!’ అని అన్నాడు.
8సాయంత్రం కాగానే ఆ ద్రాక్షతోట యజమాని పెద్ద
దాసునితో ‘పనివాళ్ళందరిని పిలిచి చివరకు వచ్చిన
వాళ్ళతో మొదలుపెట్టి కూలి యిచ్చేయి!’ అని
అన్నాడు.
9“అయిదు గంటలప్పుడు పని మొదలు పెట్టిన
కూలీలు వచ్చారు. వాళ్ళకు ఒక దీనారా లభించింది.
10మొదట పని మొదలుపెట్టిన వాళ్ళువచ్చి తమకు
ఎక్కువ కూలి లభిస్తుందని ఆశించారు. కాని వాళ్ళకు
కూడా ఒక దీనారా లభించింది. 11-12వాళ్ళు కూలి
తీసికొని యజమానునితో ‘చివరకు వచ్చిన వాళ్ళు
ఒకే గంట పని చేసారు. ఎండను సహించి దినమంతా
పనిచేసిన మమ్మల్ని, వాళ్ళనూ మీరు సమానంగా
చూస్తున్నారు’ అని సణగటం మొదలు పెట్టారు.
13“కాని అతడు ఒక కూలి వానితో, ‘మిత్రమా
నేను నీకు అన్యాయం చెయ్యటం లేదు. ఒక దీనారాకు
పని చేస్తానని నీవు ఒప్పుకోలేదా? 14నీ కూలి తీసికొని
వెళ్ళిపో! నీకిచ్చిన కూలినే చివరను వచ్చిన వానికి
కూడా యివ్వాలనుకొన్నాను. 15నా డబ్బుతో నా
యిష్టంవచ్చినట్లు చేసుకొనే అధికారం నాకులేదా?

‘తల్లి ... గౌరవించాలి’ నిర్గమ. 20:12-16.

‘మీ ... చెప్పాడు’ లేవీ. 19:18.

నేను ఔదార్యం చూపుతున్నందుకు నీవు ఓర్వలేకుండా
ఉన్నావా?’ అని అన్నాడు.
16“ఈ విధంగా చివరనున్న వాళ్ళు ముందుకు
వస్తారు; ముందున్న వారు చివరకు వెళ్తారు.”

యేసు తాను పొందనున్న మరణాన్ని గురించి మళ్ళీ చెప్పటం

(మార్కు 10:32-34; లూకా 18:31-34)

17యేసు యెరూషలేముకు వెళ్తూ పండ్రెండు
మంది శిష్యులను ప్రక్కకు పిలిచి ఈ విధంగా అన్నాడు:
18“మనమంతా యెరూషలేమునకు వెళ్తున్నాము.
అక్కడ మనుష్యకుమారుడు ప్రధానయాజకులకు,
శాస్త్రులకు అప్పగింప బడతాడు. వాళ్ళు ఆయనకు
మరణదండన విధించి, 19యూదులుకాని వాళ్ళకప్ప
గిస్తారు. ఆ యూదులుకాని వాళ్ళు ఆయన్ని హేళన
చేసి కొరడా దెబ్బలు కొట్టి సిలువకు వేస్తారు. మూడవ
రోజు ఆయన బ్రతికి వస్తాడు.”

ఒక తల్లి కోరిన కోరిక

(మార్కు 10:35-45)

20ఆ తర్వాత జెబెదయి భార్య తన కుమారులతో
కలిసి యేసు దగ్గరకు వచ్చి ఆయన ముందు మోకరిల్లి
ఒక ఉపకారం చెయ్యమని కోరింది.
21యేసు, “నీకేం కావాలి?” అని అడిగాడు.
ఆమె, “మీ రాజ్యంలో, నా ఇరువురు కుమారుల్లో
ఒకడు మీ కుడిచేతివైపున, మరొకడు మీ ఎడమచేతి
వైపున కూర్చునేటట్లు అనుగ్రహించండి” అని అడి
గింది.
22యేసు, “మీరేం అడుగుతున్నారో మీకు తెలి
యదు. నా పాత్రలో దేవుడు కష్టాల్ని నింపాడు. నేను
త్రాగటానికి సిద్ధంగా ఉన్నాను. మీరు త్రాగగలరా?”
అని అడిగాడు.
“త్రాగగలము” అని వాళ్ళు సమాధానం చెప్పారు.
23యేసు వాళ్ళతో, “మీరు నిజంగానే త్రాగవలసి
వస్తుంది. కాని నా కుడిచేతివైపున కూర్చోవటానికి,
లేక ఎడమచేతివైపు కూర్చోవటానికి అనుమతి యిచ్చే
అధికారం నాకు లేదు. ఈ స్థానాల్ని నా తండ్రి ఎవరి
కోసం నియమించాడో వాళ్ళకే అవి దక్కుతాయి”
అని అన్నాడు.
24మిగతా పదిమంది ఇది విని ఆ ఇరువురు సోదరుల
పట్ల కోపగించుకొన్నారు. 25యేసు వాళ్ళను పిలిచి,
“యూదులుకాని రాజులు తమ ప్రజలపై అధికారం
చూపుతూ ఉంటారు. వాళ్ళ పెద్దలు వాళ్ళను అణచి
పెడ్తూ ఉంటారు. ఈ విషయం మీకు తెలుసు. 26మీరు
అలాకాదు. మీలో గొప్పవాడు కాదలచినవాడు మీ సేవ
కునిగా ఉండాలి. 27మీలో ముఖ్యుడుగా ఉండ దలచిన
వాడు బానిసగా ఉండాలి. 28మనుష్యకుమారుడు సేవ
చేయించుకోవడానికి రాలేదు. సేవచెయ్యటానికి
వచ్చాడు. అనేకుల విమోచన కోసం తన ప్రాణాన్ని
ఒక వెలగా చెల్లించడానికి వచ్చాడు” అని అన్నాడు.

ఇద్దరు గ్రుడ్డి వాళ్ళకు చూపురావటం

(మార్కు 10:46-52; లూకా 18:35-43)

29యేసు, ఆయన శిష్యులు యెరికో పట్టణం
నుండి బయలు దేరి వెళ్తూండగా చాలా మంది ప్రజలు
ఆయన్ని అనుసరించారు. 30దారి ప్రక్కన కూర్చొన్న
ఇద్దరు గ్రుడ్డివాళ్ళు యేసు ఆ దారిన వస్తున్నాడని
విని, “మమ్మల్ని కరుణించు దావీదు కుమారుడా!”
అని బిగ్గరగా అన్నారు.
31ప్రజలు వాళ్ళను నిశ్శబ్దంగా వుండమని గద్దిం
చారు. కాని ఆ గ్రుడ్డివాళ్ళు యింకా బిగ్గరగా, “ప్రభూ!
దావీదు కుమారుడా! మాపై దయచూపు!” అని
అన్నారు. 32యేసు ఆగి ఆ గ్రుడ్డి వాళ్ళను పిలిచి,
“ఏం చెయ్యమంటారు?” అని అడిగాడు.
33“ప్రభూ! మాకు చూపుకావాలి!” అని వాళ్ళు
సమాధానం చెప్పారు. 34యేసుకు వాళ్ళపై దయ
కలిగి వాళ్ళ కళ్ళను తాకాడు. వెంటనే వాళ్ళకు చూపు
వచ్చింది. వాళ్ళు ఆయన్ని అనుసరించారు.

క్రీస్తు యెరూషలేమునకు వెళ్ళటం

*(మార్కు 11:1-11; లూకా 19:28-38;
యోహాను 12:12-19)*

21 వాళ్ళు యెరూషలేమునకు వెళ్తూ బేత్పగే
అనే గ్రామాన్ని చేరుకున్నారు. యేసు తన
శిష్యుల్లో యిద్దర్ని ఆ గ్రామానికి పంపుతూ వాళ్ళతో
ఈ విధంగా అన్నాడు: 2“గ్రామంలోకి వెళ్ళండి. అక్కడ
వాకిలిలో కట్టబడిన ఒక గాడిద, దాని పిల్ల కనబడు
తాయి. వాటిని విప్పి నా దగ్గరకు తీసుకురండి. 3ఎవ
రైనా అడిగితే, ‘ప్రభువుకు అవి కావాలి; వాటి అవసరం
తీరిన వెంటనే తిరిగి పంపుతాడు’ అని చెప్పండి.”
4దేవుడు ప్రవక్త ద్వారా పలికిన ఈ వాక్యాలు నిజం
కావటానికి ఇలా జరిగింది:

> 5“గాడిదనెక్కి వినయంగా నీ రాజు వస్తున్నాడు
> చూడు! బరువు మోసే గాడిద పిల్లనెక్కి
> వస్తున్నాడు చూడు! అని సీయోను
> కుమారితో చెప్పండి.”
>
> జెకర్యా *9:9*

6శిష్యులు వెళ్ళి యేసు ఆజ్ఞాపించినట్లు చేసారు.
7గాడిదను, గాడిద పిల్లను తీసుకు వచ్చి వాటిపై తమ
వస్త్రాలను పరిచారు. యేసు వస్త్రాలపైనెక్కి కూర్చు

న్నాడు. 8అక్కడున్న వాళ్ళలో చాలామంది తమ
వస్త్రాల్ని దారిపై పరిచారు. మరికొందరు చెట్ల
కొమ్మల్ని విరిచి దారిపై పరిచారు. 9ఆయనకు
ముందు, వెనుక నడుస్తున్న ప్రజలు ఇలా కేకలు వేసారు.

"దావీదు కుమారునికి హోసన్నా! ప్రభువు
పేరిట వస్తున్నవాడు ధన్యుడు! మహోన్న
తమైన స్థలములో హోసన్నా!"*
కీర్తన 118:26

10యేసు యెరూషలేమునకు వెళ్ళాడు. ఆ పట్టణ
మంతా ఆందోళన చెలరేగింది, "ఈయనెవరు?" అని
ప్రజలు ప్రశ్నించారు.
11"ఈయన యేసు, గలిలయలోని నజరేతు
గ్రామానికి చెందిన ప్రవక్త!" అని ఆయన వెంటనున్న
వాళ్ళే సమాధానం చెప్పారు.

యేసు ఆలయం లోకి వెళ్ళటం

*(మార్కు 11:15-19; లూకా 19:45-48;
యోహాను 2:13-22)*

12యేసు ఆలయంలోకి వెళ్ళి, అక్కడ అమ్ము
తున్న వాళ్ళను, కొంటున్న వాళ్ళను బయటికి వెళ్ళ
గొట్టాడు. డబ్బు మారకం చేస్తున్న వర్తకుల బల్లలను,
పావురాలు అమ్ముతున్న వర్తకుల పీఠల్ని క్రింద పడ
వేసాడు. 13ఆయన వాళ్ళతో, "'నా ఆలయం
ప్రార్థనాలయం అనిపించుకుంటుంది'* అని వ్రాసారు.
కాని దాన్ని మీరు దోపిడి దొంగల గుహగా మార్చారు"
అని అన్నాడు.
14గ్రుడ్డివాళ్ళు, కుంటివాళ్ళు ఆలయంలో ఉన్న
ఆయన దగ్గరకు వచ్చారు. ఆయన వాళ్ళకును నయం
చేసాడు. 15ప్రధాన యాజకులు, శాస్త్రులు ఆయన
చేసిన అద్భుతాలను చూసారు. మందిరావరణంలో
ఉన్న పిల్లలు, "దావీదు కుమారునికి హోసన్నా!"*
అని కేకలు వేయటం విన్నారు. వాళ్ళకు కోపం
వచ్చింది. 16"చిన్న పిల్లలేమంటున్నారో నీవు
విన్నావా?" అని వాళ్ళు యేసును ప్రశ్నించారు.
యేసు, "విన్నాను. 'చిన్న పిల్లలు, పసిపాపలు
కూడా నిన్ను స్తుతించేటట్లు చేసావు!'* అని వ్రాసారు.
ఇది మీరు ఎన్నడూ చదువలేదా?" అని అన్నాడు.
17ఆయన వాళ్ళను వదిలి, పట్టణం బయట ఉన్న
బేతనియ గ్రామానికి వెళ్ళి ఆ రాత్రి అక్కడ గడిపాడు.

అంజూరపు చెట్టు ఎండిపోవటం

(మార్కు 11:12-14, 20-24)

18ఉదయం ఆయన పట్టణానికి తిరిగి వెళ్తుండగా
ఆయనకు ఆకలి వేసింది. 19యేసు దారిప్రక్కనున్న
ఒక అంజూరపు చెట్టును చూసి దాని దగ్గరకు వెళ్ళాడు.
కాని ఆయనకు దానిపై ఆకులు తప్ప మరి ఏమియూ
కనిపించలేదు. ఆయన ఆ చెట్టుతో, "ఇక మీదట
నీకు ఫలం కలుగకుండా వుండుగాక!" అని అన్నాడు.
వెంటనే ఆ చెట్టు ఎండిపోయింది.
20శిష్యులు ఇది చూసి చాలా ఆశ్చర్య పడి, "అంజూ
రపు చెట్టు ఇంత త్వరగా ఎట్లా ఎండిపోయింది?"
అని అడిగారు.
21యేసు, "ఇది సత్యం. మీరు అనుమానం చెంద
కుండా విశ్వశిస్తే నేను అంజూరపు చెట్టుకు చేసినట్టు
మీరు కూడా చేయగలరు. అంతే కాకుండా మీరీ పర్వ
తంతో 'వెళ్ళి సముద్రంలో పడు' అని అంటే అది
అలాగే చేస్తుంది. 22దేవుడు మీరడిగినవి యిస్తాడని
విశ్వసించి ప్రార్థించండి. అప్పుడు మీరేవి అడిగితే అవి
లభిస్తాయి" అని అన్నాడు.

అధికారం ఎవరిచ్చారు?

(మార్కు 11:27-33; లూకా 20:1-8)

23యేసు మందిరానికి వెళ్ళి బోధిస్తుండగా ప్రధాన
యాజకులు, పెద్దలు వచ్చి, "ఏ అధికారంతో నీవు
ఈ పనులు చేస్తున్నావు? నీకీ అధికారం ఎవరిచ్చారు?"
అని అడిగారు.
24యేసు సమాధానం చెబుతూ, "నేను కూడా
మిమ్మల్నొక ప్రశ్న అడుగుతాను. మీరు దానికి సమా
ధానం చెబితే నేను ఇది ఎవరిచ్చిన అధికారంతో చేస్తు
న్నానో చెబుతాను.
25-26బాప్తిస్మమివ్వమని యోహానును ఎవరు
పంపారు? దేవుడా? మానవులా?" అని అడిగాడు.
వాళ్ళు, "'దేవుడు' అని సమాధానం చెబితే మరి
అలాగైతే అతణ్ణి ఎందుకు నమ్మలేదు? అని అంటాడు.
'మానవులు' అని సమాధానం ఇస్తే ప్రజలందరూ
యోహాను ఒక ప్రవక్త అని నమ్మేవాళ్ళు కనుక వాళ్ళు
ఏం చేస్తారో" అనే భయంతో పరస్పరం మాట్లాడు
కొన్నారు. 27అందువల్ల వాళ్ళు, "మాకు తెలియదు"
అని సమాధానం చెప్పారు.
ఆయన, "నేను కూడా ఎవరిచ్చిన అధికారంతో
యివి చేస్తున్నానో మీకు చెప్పను" అని అన్నాడు

తండ్రి మాట పాలించిన కుమారుని ఉపమానం

28"ఆలోచించి సమాధానం చెప్పండి. ఒకనికి
యిద్దరు కుమారులుండేవాళ్ళు. అతడు మొదటి కుమా
రుని దగ్గరకు వెళ్ళి, 'నాయనా! వెళ్ళి ఈ రోజు ద్రాక్ష
తోటలో పనిచెయ్యి!' అని అన్నాడు.

'నా ఆలయం ... అనిపించుకుంటుంది' యెషయా 56:7.

హోసన్నా ఇది హీబ్రూ పదం. దీని అర్థం "రక్షించు." కాని ఈ పదాన్ని దేవున్ని స్తోత్రించటానికి ఉపయోగించేవారు.

'విన్నాను ... చేసావు' కీర్తన 8:3.

29“కుమారుడు, ‘నాకిష్టంలేదు’ అని సమాధానం
చెప్పాడు. కాని తదుపరి తన మనస్సు మార్చుకొని
పని చెయ్యటానికి వెళ్ళాడు.
30“తండ్రి రెండవ కుమారునికి అదే విషయం
చెప్పాడు. రెండవ కుమారుడు ‘వెళ్తానండి’ అని
అన్నాడు. కాని వెళ్ళలేదు.
31“ఆ యిద్దరిలో తండ్రి మాటను ఎవరు పాలిం
చారు? అని యేసు అడిగాడు.”
“మొదటి వాడు” అని వాళ్ళు సమాధానం చెప్పారు.
యేసు వాళ్ళతో ఈ విధంగా అన్నాడు, “నేను
మీకు సత్యం చెబుతున్నాను. సుంకరులు, వేశ్యలు
మీకన్నా ముందు దేవుని రాజ్యంలోకి ప్రవేశిస్తారు.
32మీకు నీతిమార్గాన్ని చూపటానికి యోహాను
వచ్చాడు. మీరతణ్ణి నమ్మలేదు. కాని సుంకరులు,
వేశ్యలు ఆయన్ని విశ్వసించారు. ఇది చూసాక కూడా
మీరు మారుమనస్సు పొందలేదు, విశ్వసించలేదు.

కౌలుకు తీసుకొన్న రైతుల ఉపమానం

(*మార్కు 12:1-12; లూకా 20:9-19*)

33“ఇంకొక ఉపమానాన్ని వినండి. ఒక ఆసామి
ఉండేవాడు. అతడు ఒక ద్రాక్షతోట నాటాడు. చుట్టూ
ఒక గోడ కట్టించి ద్రాక్షరసాన్ని తీయటానికి ఒక
గానుగను, తొట్టిని కట్టించాడు. కావలి కాయటానికి
ఒక కంచె వేయించాడు. ఆ తర్వాత ఆ ద్రాక్షతోటను
కొంతమంది రైతులకు కౌలుకిచ్చి ప్రయాణమై వెళ్ళి
పోయాడు. 34కోతకాలం కాగానే తన సేవకుల్ని ఆ
రైతుల దగ్గరకు పంపి తన భాగం తీసుకు రమ్మన్నాడు.
35“ఆ రైతులు, ఆ సేవకుల్ని పట్టుకొని వాళ్ళలో
ఒకణ్ణి కొట్టారు. మరొకణ్ణి చంపారు. మూడవవాణ్ణి
రాళ్ళతో కొట్టి చంపారు. 36ఆ ఆసామి ఈసారి మొదటి
కన్నా యింకా ఎక్కువమంది సేవకుల్ని పంపాడు.
కాని ఆ రైతులు వాళ్ళ పట్ల కూడా అదే విధంగా
ప్రవర్తించారు. 37ఆ ఆసామి ‘నా కుమారుణ్ణి వాళ్ళు
గౌరవించవచ్చు!’ అని అనుకొని చివరకు తన కుమా
రుణ్ణి వాళ్ళ దగ్గరకు పంపాడు.
38“కాని ఆ రైతులు అతని కుమారుణ్ణి చూసి
‘ఇతడు వంశోద్ధారకుడు. రండి! ఇతణ్ణి చంపేసి అతని
ఆస్థిని తీసుకొందాం’ అని పరస్పరం మాట్లాడు
కొన్నారు.
39ఆ తర్వాత కుమారుణ్ణి పట్టుకొని చంపి
ద్రాక్షతోటకవతల పారవేసారు.
40“మరి ఆ ద్రాక్షతోట యజమాని తిరిగి వచ్చాక
ఆ రైతుల్ని ఏమి చేస్తాడంటారు?”
41వాళ్ళు, “ఆ దుష్టుల్ని ఘోరంగా చంపేస్తాడు.
ఆ తదుపరి పంట కాలంలో తన భాగాన్ని తనకిచ్చే
రైతులకు ఆ ద్రాక్షతోటను కౌలుకిస్తాడు” అని సమా
ధానం చెప్పారు.
42యేసు వాళ్ళతో ఈ విధంగా అన్నాడు: “లేఖ
నాల్లో మీరీ విషయం ఎన్నడూ చదువలేదా?

> ‘ఇల్లుకట్టువాళ్ళు తృణీకరించిన రాయి
> ముఖ్యమైన రాయి అయింది. ఇది ప్రభువు
> చేసాడు.. ఆ రాయి మన కండ్లకు ఆశ్చ
> ర్యంగా కనబడుతుంది!’
>
> *కీర్తన 118:22-23*

43“అందువల్ల నేను చెప్పేదేమిటంటే దేవుడు తన
రాజ్యాన్ని మీ నుండి తీసికొని, ఆ రాజ్యానికి తగిన
విధంగా ప్రవర్తించే వాళ్ళకు యిస్తాడు. 44ఈ బండ
మీద పడ్డవాడు ముక్కలై పోతాడు. ఎవని మీద ఈ
బండ పడ్తుందో అతడు నలిగి పోతాడు.”
45ప్రధాన యాజకులు, పరిసయ్యులు యేసు
చెప్పిన ఉపమానం విని ఆయన తమను గురించి
మాట్లాడుతున్నట్టుగా గ్రహించారు. 46వాళ్ళు ఆయన్ని
బంధించటానికి మార్గాన్ని వెతికారు. కాని ప్రజలు
ఆయన్ని ఒక ప్రవక్త అని అనుకొనే వాళ్ళు కనుక
వాళ్ళు ప్రజల్ని చూసి భయపడి పోయారు.

పెళ్ళి విందు ఉపమానం

(*లూకా 14:15-24*)

22 యేసు ఉపమానాలు ఉపయోగిస్తూ
వాళ్ళతో మళ్ళీ ఈ విధంగా చెప్పాడు:
2“దేవుని రాజ్యాన్ని తన కుమారుని వివాహ సందర్భంగా
విందునేర్పాటు చేసిన ఒక రాజుతో పోల్చవచ్చు. 3ఆ
రాజు విందుకు ఆహ్వానింపబడిన వాళ్ళను రమ్మని
పిలవటానికి తన సేవకుల్ని పంపాడు. కాని ఆహ్వాని
తులు రావటానికి నిరాకరించారు.
4“ఆ రాజు మరికొంతమంది సేవకుల్ని పంపుతూ
ఆహ్వానింపబడిన వాళ్ళతో ‘భోజనం సిద్ధంగా ఉందని
చెప్పండి. ఎద్దుల్ని, బాగా బలిసిన పశువుల్ని కోసి
అన్నీ సిద్ధంగా ఉంచామని చెప్పి వాళ్ళని పెళ్ళికి రమ్మ
నండి’ అని అన్నాడు.
5“కాని ఆహ్వానితులు లెక్క చెయ్యలేదు. ఒకడు
తన పొలానికి, ఇంకొకడు తన వ్యాపారం మీద వెళ్ళి
పొయ్యారు. 6మిగతా వాళ్ళు ఆ సేవకుల్ని పట్టుకొని
అవమానించి చంపేశారు. 7ఆ రాజుకు చాలా కోపం
వచ్చింది. తన సైన్యాన్ని పంపి ఆ హంతకుల్ని నాశనం
చేసి, వాళ్ళ పట్టణాన్ని కాల్చి వేసాడు.
8“ఆ తర్వాత తన సేవకులతో, ‘పెళ్ళి విందు
సిద్ధంగా ఉంది. కాని నేనాహ్వానించిన వాళ్ళు విందుకు
రావటానికి అర్హులుకారు. 9వీధుల్లోకి వెళ్ళి మీకు కని
పించిన వాళ్ళందర్ని విందుకాహ్వానించండి’ అని
అన్నాడు. 10ఆ సేవకులు వీధుల్లోకి వెళ్ళి తమకు
కనిపించిన వాళ్ళందర్ని అంటే మంచి వాళ్ళను, చెడ్డ

వాళ్ళను, అందర్నీ పిలుచుకు వచ్చారు. అతిథులతో
పెళ్ళి యిల్లంతా నిండిపోయింది.
[11]"రాజు అతిథుల్ని చూడాలని వచ్చాడు. అక్క
డున్న వాళ్ళల్లో ఒకడు పెళ్ళి దుస్తులు వేసుకోలేదని
గమనించాడు. [12]'మిత్రమా! పెళ్ళి దుస్తులు వేసు
కోకుండా లోపలికి ఎట్లా వచ్చావు?' అని రాజు అతన్ని
అడిగాడు. ఆ వ్యక్తి ఏమీ మాట్లాడలేక పొయ్యాడు.
[13]వెంటనే ఆ రాజు తన సేవకులతో, 'అతని కాళ్ళు,
చేతులు కట్టేసి అవతల చీకట్లో పారవేయండి. అక్క
డున్న వాళ్ళు ఏడుస్తూ బాధననుభవిస్తారు' అని
అన్నాడు.
[14]"దేవుడు అనేకుల్ని ఆహ్వానిస్తాడు. కాని కొందర్ని
మాత్రమే ఎన్నుకొంటాడు" అని అంటూ యేసు
చెప్పటం ముగించాడు.

చక్రవర్తికి పన్నులు కట్టటం ధర్మమా? కాదా?

(మార్కు 12:13-17; లూకా 20:20-26)

[15]ఆ తర్వాత పరిసయ్యులు వెళ్ళి ఆయన్ని
ఆయన మాటల్తోనే పట్టి వేయాలని కుట్ర పన్ని
తమ శిష్యుల్ని, హేరోదు పక్షమున్న వాళ్ళను యేసు
దగ్గరకు పంపారు. [16]వాళ్ళు, "బోధకుడా! మీరు సత్య
వంతులని, దైవ మార్గాన్ని ఉన్నది ఉన్నట్టుగా బోధి
స్తారని మాకు తెలుసు. ఇతర్ల అంతస్తులను లెక్క
చెయ్యరు. కనుక పక్షపాతం చూపరని కూడా మాకు
తెలుసు. [17]మరి చక్రవర్తికి పన్నులు కట్టడం ధర్మమా?
కాదా? మీరేమంటారు?" అని ఆయన్ని అడిగారు.
[18]యేసుకు వాళ్ళ దురుద్దేశం తెలిసి పోయింది.
వాళ్ళతో, "వేషధారులారా! నన్నెందుకు పరీక్షిస్తు
న్నారు? [19]ఏ నాణెంతో పన్నులు కడుతున్నారోదాన్ని
నాకు చూపండి" అని అన్నాడు. వాళ్ళు ఒక దీనారా
తెచ్చి ఆయనకు ఇచ్చారు.
[20]ఆయన, "ఈ బొమ్మ ఎవరిది? ఆ నాణెంపై
ఎవరి శాసనం ఉంది?" అని వాళ్ళనడిగాడు.
[21]"చక్రవర్తిది" అని వాళ్ళు సమాధానం చెప్పారు.
అప్పుడాయన వాళ్ళతో, "చక్రవర్తికి చెందింది చక్రవర్తికి
యివ్వండి. దేవునికి చెందింది దేవునికి యివ్వండి"
అని అన్నాడు.
[22]ఇది విని వాళ్ళు చాలా ఆశ్చర్యపడ్డారు. ఆ తదుపరి
ఆయన్ని వదిలి వెళ్ళి పొయ్యారు.

పునరుత్థానం తర్వాత వివాహ బంధం ఉండదు

(మార్కు 12:18-27; లూకా 20:27-40)

[23]అదే రోజు పునరుత్థానంలేదని వాదించే సద్దూక
య్యులు యేసు దగ్గరకు వచ్చి ఇలా అన్నారు:
[24]"బోధకుడా! ఒక వ్యక్తి సంతానం లేకుండా మరణిస్తే,
అతని సోదరుడు ఆ వితంతువును వివాహమాడి చని
పోయిన సోదరునికి సంతానం కలిగించాలని మోషే
అన్నాడు. [25]మాలో ఏడుగురు సోదరులున్న ఒక
కుటుంబం ఉండింది. మొదటివాడు వివాహం చేసుకొని
సంతానం లేకుండా మరణించాడు. కనుక ఆ వితంతు
వును చనిపోయిన వాని సోదరుడు వివాహం చేసు
కొన్నాడు. [26]రెండవవాడు, మూడవవాడు, ఏడవవాని
దాకా అదేవిధంగా ఆమెను పెళ్ళి చేసుకొని మరణిం
చారు. [27]చివరకు ఆ స్త్రీ కూడా మరణించింది. [28]ఆ
ఏడుగురు ఆ స్త్రీని వివాహం చేసుకొన్నారు కదా, మరి
పునరుత్థానం తర్వాత ఆమె ఆ ఏడుగురిలో ఎవరి
భార్యగా ఉంటుంది?" అని అడిగారు.
[29]యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు:,
"మీకు లేఖనాలు తెలియవు. దేవుని శక్తి గురించి మీకు
తెలియదు. అందువల్ల మీరు పొరబడుతున్నారు. [30]పున
రుత్థానమందు పెళ్ళి చేసుకోవటం కాని, చెయ్యటం
కాని ఉండదు. వాళ్ళు పరలోకంలోని దేవదూతల్లా
ఉంటారు. [31]ఇక చనిపోయిన వారు బ్రతకడాన్ని
గురించి దేవుడు మీకేం చెప్పాడో మీరు చదువ లేదా?
[32]'నేను అబ్రాహాముకు దేవుణ్ణి, ఇస్సాక్కు దేవుణ్ణి,
యాకోబుకు దేవుణ్ణి'* అని అన్నాడు. ఆయన చని
పోయిన వాళ్ళ దేవుడు కాదు. జీవిస్తున్న వాళ్ళ దేవుడు"
[33]ప్రజలు ఈ బోధన విని ఆశ్చర్యపొయ్యారు.

అన్నిటికన్నా గొప్ప ఆజ్ఞ

(మార్కు 12:28-34; లూకా 10:25-28)

[34]యేసు సద్దూకయ్యుల నోరు మూయించాడని
విని పరిసయ్యులు అక్కడ సమావేశమయ్యారు.
[35-36]వాళ్ళలో ఉన్న ధర్మశాస్త్ర పండితుడొకడు
యేసును పరీక్షించాలని, "బోధకుడా! ధర్మశాస్త్రాల్లో
ఉన్న ఆజ్ఞలన్నిటిలో ఏ ఆజ్ఞ గొప్పది?" అని ప్రశ్నిం
చాడు.
[37]యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు: "మీ
ప్రభువైన దేవుణ్ణి సంపూర్ణమైన హృదయంతో, సంపూ
ర్ణమైన ఆత్మతో, సంపూర్ణమైన బుద్ధితో ప్రేమిం
చండి.* [38]ఇది అన్ని ఆజ్ఞలకన్నా మొదటిది, గొప్పది.
[39]రెండవ ఆజ్ఞ కూడా అట్టిదే. 'నిన్ను నీవు ప్రేమిం
చుకొన్నంతగా నీ పొరుగువాణ్ణి ప్రేమించు'* [40]ధర్మ
శాస్త్రాలలో ఉన్న వాటన్నిటికి, ప్రవక్తలు వ్రాసిన వాట
న్నిటికి ఈ రెండు ఆజ్ఞలే ఆధారం."

క్రీస్తు ఎవరి కుమారుడు?

(మార్కు 12:35-37; లూకా 20:41-44)

[41]పరిసయ్యులు సమావేశమయ్యారు. యేసు
వాళ్ళను [42]"మీరు క్రీస్తును గురించి ఏమనుకుంటు

'నేను ... దేవుణ్ణి' నిర్గమ. 3:6.

'మీ ప్రభువైన ... ప్రేమించండి' ద్వితీ. 6:5.

' నిన్ను ... ప్రేమించు' లేవీ. 19:18.

న్నారు? ఆయన ఎవరి కుమారుడు?” అని అడిగాడు.
“దావీదు కుమారుడు” అని వాళ్ళు సమాధానం
చెప్పారు.
43యేసు వాళ్ళతో ఈ విధంగా అన్నాడు, “మరి
దావీదు దేవుని ఆత్మ ద్వారా మాట్లాడుతూ క్రీస్తును
‘ప్రభూ!’ అని ఎందుకు పిలిచాడు? దావీదు

44 ‘ప్రభువు, నా ప్రభువుతో నీ శత్రువుల్ని నీ
కాళ్ళ ముందు పడవేసే దాకా, నా కుడి
వైపు కూర్చో, అని అనలేదా?’
కీర్తన 110:1

45దావీదు క్రీస్తును ‘ప్రభూ’ అని అన్నాడు కదా. అలాంట
ప్పుడు క్రీస్తు దావీదు కుమారుడెట్లవుతాడు?”
46ఎవ్వరూ ఏ సమాధానం చెప్పలేక పొయ్యారు. ఆ
రోజు నుండి ఆయన్ని మరే ప్రశ్నలు అడగటానికి
ఎవ్వరికీ ధైర్యం చాలలేదు.

శాస్త్రుల్ని, పరిసయ్యుల్ని విమర్శించుట

(మార్కు 12:38-40; లూకా 11:37-52; 20:45-47)

23 ఆ తర్వాత యేసు ప్రజలతో, తన శిష్యు
లతో ఈ విధంగా చెప్పటం మొదలు పెట్టాడు:
2“శాస్త్రులు, పరిసయ్యులు మోషే స్థానంలో కూర్చుని
వున్నారు. 3అందువల్ల వాళ్ళు చెప్పినది విధేయతతో
చెయ్యండి. కాని వాళ్ళు బోధించినవి వాళ్ళే ఆచరించరు
కనుక వాళ్ళు చేసేవి చెయ్యకండి. 4వాళ్ళు బరువైన
మూటలు కట్టి ప్రజల భుజాలపై పెడతారు. కాని
వాళ్ళు మాత్రం ఆ బరువు మొయ్యటానికి తమ వేలు
కూడా కదిలించరు.
5“పెద్ద దేవుని వాక్యములు వ్రాసి పెట్టుకొన్న సంచు
లను కట్టుకొని, వెడల్పాటి అంచులుగల వస్త్రాలు
ధరించి చేసే ప్రతిపని ప్రజలు చూడాలని చేస్తారు.
6విందుల్లో, సమాజమందిరాల్లో ముఖ్యమైన స్థానాల్ని
ఆక్రమించటానికి చూస్తారు. 7సంతల్లో, ప్రజలు తమకు
నమస్కరించాలని, తమను రబ్బీ అని పిలవాలని
ఆశిస్తారు.
8“మీకందరికి బోధకుడు ఒకడే! మీరంతా సోద
రులు. కనుక మిమ్మల్ని రబ్బీ అని పిలువ నీయ
కండి. 9ప్రపంచంలో ఎవ్వర్నీ ‘తండ్రీ!’ అని సంబో
ధించకండి. మీ అందరికి తండ్రి ఒక్కడే. ఆ తండ్రి
పరలోకంలో ఉన్నాడు.10అదే కాకుండా మిమ్మల్ని
‘గురువు!’ అని పిలువ నియ్యకండి. మీకు ఒకే గురువు
ఉన్నాడు. ఆయనే ‘క్రీస్తు.’ 11మీలో గొప్ప వాడు మీ
సేవకునిగా ఉండాలి. 12ఎందుకంటే గొప్పలు చెప్పు
కొనేవాణ్ణి దేవుడు అణచి వేస్తాడు. అణకువతో ఉన్న
వాణ్ణి దేవుడు గొప్పవానిగా చేస్తాడు.

13“శాస్త్రులారా! పరిసయ్యులారా! మీరు మోస
గాళ్ళు. మీకు శిక్షతప్పదు. దేవుని రాజ్యంలోకి ప్రజల్ని
ప్రవేశింపనీయకుండా మీరు దాని మార్గాన్ని మూసి
వేస్తారు. మీరు ప్రవేశించక పోవటమేకాకుండా, ప్రవే
శించటానికి ప్రయత్నించే వాళ్ళను కూడా ఆపుతు
న్నారు. 14శాస్త్రులారా! పరిసయ్యులారా! మీకు శిక్ష
తప్పదు. మీరు మోసాలు చేస్తారు. వితంతువుల యిళ్ళు
దోస్తారు. ఇతర్లు చూడాలని గంటల కొలది ప్రార్థిస్తారు.
కనుక మీకు అందరికన్నా తీవ్రమైన శిక్ష లభిస్తుంది.
15“శాస్త్రులారా! పరిసయ్యులారా! మీరు మోస
గాళ్ళు. మీకు శ్రమ తప్పదు. మీరు మోసాలు చేస్తారు.
వితంతువుల ఇళ్ల దోస్తారు. ఇతర్లు చూడాలని గంటల
కొలది ప్రార్థిస్తారు. కనుక మీరు కఠినమైన శిక్ష పొందు
తారు.
16“గ్రుడ్డి మార్గదర్శకులారా! మీకు శిక్ష తప్పదు.
దేవాలయంపై ఒట్టు పెట్టుకొంటే నష్టం లేదుకాని,
‘దేవాలయంలోని బంగారంపై ఒట్టు పెట్టుకొంటే ఆ
ఒట్టుకు కట్టుబడి ఉండాలి’ అని మీరంటారు. 17మీరు
అంధులే కాక మూర్ఖులు కూడా! ఏది గొప్పది? బంగా
రమా? లేక బంగారాన్ని పవిత్రం చేసే దేవాలయమా?
18అంతేకాక, ‘బలిపీఠంపై ఒట్టుపెట్టుకొంటే నష్టంలేదు
కాని, దాని మీదనున్న కానుకపై ఒట్టు పెట్టుకొంటే
ఆ ఒట్టుకు కట్టుబడి ఉండాలి’ అని మీరంటారు.
19అంధులారా, ఏది గొప్పది? కానుకా? లేక ఆ కానుకను
పవిత్రంచేసే బలిపీఠమా? 20అందువల్ల బలిపీఠంపై
ఒట్టుపెట్టు కొంటే, దానిపై ఉన్న వాటి మీద కూడా
ఒట్టు పెట్టుకొన్నట్లే కదా! 21అదే విధంగా దేవాల
యంపై ఒట్టు పెట్టుకొంటే, దాని మీద, అందులో
నివసించే వాని మీద ఒట్టు పెటుకొన్నట్లే కదా! 22అదే
విధంగా పరలోకంపై ఒట్టు పెట్టుకొంటే అక్కడున్న
సింహాసనం మీదా, ఆ సింహాసనంపై కూర్చొన్న వాని
మీద ఒట్టు పెట్టుకొన్నట్టే గదా!
23“శాస్త్రులారా! పరిసయ్యులారా! మీరు మోస
గాళ్ళు. మీకు శిక్ష తప్పదు. మీరు పుదీనా, సోంపు,
జీలకర్ర మొదలగు వాటిలో పదో వంతు దేవునికి
అర్పిస్తారు. కాని ధర్మశాస్త్రంలో వున్న ముఖ్యమైన
వాటిని: అంటే న్యాయము, దయ, విశ్వాసము,
మొదలగు వాటిని వదిలి వేస్తారు. మొదటి వాటిని
విడువకుండా మీరు వీటిని ఆచరించి వుండ వలసింది.
24గ్రుడ్డి మార్గదర్శకులారా! దోమను వడకట్టి ఒంటెను
మింగువారివలే ఉన్నారు మీరు.
25“శాస్త్రులారా! పరిసయ్యులారా! మీరు మోస
గాళ్ళు! మీకు శిక్ష తప్పదు. మీరు చెంబుల్ని, పాత్రల్ని
బయటివైపు కడుగుతారు కాని లోపల దురాశ,
స్వార్థము పేరుకొని ఉన్నాయి. 26పరిసయ్యులారా!
మీరు అంధులు. మొట్టమొదట చెంబుల్ని, పాత్రల్ని
లోపలి వైపు శుభ్రంచేయండి. అప్పుడు వాటి బయటి

వైపుకూడా శుభ్రంగా ఉంటుంది. 27శాస్త్రులారా!
పరిసయ్యులారా! మీరు మోస గాళ్ళు. మీకు శిక్ష
తప్పదు. మీరు సున్నం కొట్టిన సమాధుల్లాంటి వాళ్ళు.
అవి బయటకు అందంగా కనబడుతాయి. కాని వాటి
నిండా ఎముకలు, కుళ్ళిన దేహం ఉంటాయి. 28అదే
విధంగా మీరు బాహ్యంగా నీతిమంతుల వలె కన్పిస్తారు.
కాని లోపల మోసం, అన్యాయం నిండి ఉన్నాయి.
29“శాస్త్రులారా! పరిసయ్యులారా! మీరు మోస
గాళ్ళు. మీకు శిక్ష తప్పదు. మీరు ప్రవక్తల కోసం
సమాధుల్ని కడతారు. నీతిమంతుల సమాధుల్ని అలం
కరిస్తారు. 30అంతేకాక ‘మేము మా తాత ముత్తాతల
కాలంలో జీవించి ఉంటే, వాళ్ళతో కలసి ప్రవక్తల
రక్తాన్ని చిందించి ఉండేవాళ్ళం కాదు’ అని మీరంటారు.
31అంటే మీరు ప్రవక్తల్ని హత్యచేసిన వంశానికి చెంది
నట్లు అంగీకరించి మీకు వ్యతిరేకంగా మీరే సాక్ష్యం
చెప్పుకొంటున్నారన్నమాట. 32మీ తాత ముత్తాతలు
ప్రారంభించారు. మీరు ముగించండి!
33“మీరు పాముల్లాంటి వాళ్ళు. మీది సర్పవంశం.
నరకాన్ని ఎట్లా తప్పించుకోగలరు? 34నేను మీ దగ్గరకు
ప్రవక్తల్ని, జ్ఞానుల్ని, బోధకులను పంపుతున్నాను.
వాళ్ళలో కొందరిని మీరు సిలువకు వేసి చంపుతారు.
మరి కొందరిని సమాజమందిరాల్లో కొరడా దెబ్బలు
కొడ్తారు. వాళ్ళను వెంటాడుతూ గ్రామ గ్రామానికి
వెళ్ళి మీరీ పనులు చేస్తారు. 35నీతిమంతుడైన హేబెలు
రక్తం నుండి దేవాలయానికి బలిపీఠానికి మధ్య మీరు
హత్యచేసిన బరకీయ కుమారుడైన జెకర్యా రక్తం దాకా
ఈ భూమ్మీద కార్చిన నీతిమంతుల రక్తానికంతటికి
మీరు బాధ్యులు. 36ఇది సత్యం. ఈ నేరాలన్నీ ఈ
తరం వాళ్ళపై ఆరోపింపబడతాయి.

యెరూషలేము విషయంలో దుఃఖించటం

(లూకా 13:34-35)

37“ఓ యెరూషలేమా! యెరూషలేమా! నీవు ప్రవ
క్తల్ని చంపావు! దేవుడు నీదగ్గరకు పంపిన వాళ్ళను
నీవు రాళ్ళతో కొట్టావు! కోడి తన పిల్లల్ని దాని
రెక్కల క్రింద దాచినట్లే నేను నీ సంతానాన్ని దాయా
లని ఎన్నోసార్లు ఆశించాను. కాని నీవు అంగీక
రించలేదు. 38అదిగో చూడు! పాడుబడిన మీ యింటిని
మీకొదిలేస్తున్నాను. 39‘ప్రభువు పేరిట రానున్న వాడు
ధన్యుడు!’ అని నీవనే దాకా నన్ను మళ్ళీ చూడవని
చెబుతున్నాను.”

యుగాంతం ముందు కనిపించే సూచనలు

(మార్కు 13:1-31; లూకా 21:5-33)

24 యేసు దేవాలయాన్ని వదిలి వెళ్తుండగా
ఆయన శిష్యులు దగ్గరకు వచ్చి ఆ దేవాల
యపు కట్టడాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. 2యేసు,
“ఇవన్నీ చూస్తున్నారుగా! ఇది సత్యం. రాయి మీద
రాయి నిలువకుండా వాళ్ళు అన్నీ పడగొడ్తారు” అని
అన్నాడు.
3యేసు ఒలీవ చెట్ల కొండ మీద కూర్చొన్నాడు.
ఆయన శిష్యులు ఆయన దగ్గరకు ప్రత్యేకంగా వచ్చి,
“చెప్పండి; ఇది ఎప్పుడు సంభవిస్తుంది? మీరు రావ
టానికి ముందు, ఈ యుగం అంతమవటానికి ముందు
ఏ సూచన కనిపిస్తుంది?” అని అడిగారు.
4యేసు సమాధానంగా, “మిమ్మల్నెవరూ మోసం
చెయ్యకుండా జాగ్రత్త పడండి. 5ఎందుకంటే చాలా
మంది నా పేరిట వచ్చి ‘నేను క్రీస్తును’ అని చెప్పు
కొంటూ అనేకుల్ని మోసం చేస్తారు. 6యుద్ధాలను
గురించి, యుద్ధముల వదంతుల్ని గురించి విన్నప్పుడు
మీరు దిగులు పడకండి. అవి తప్పక సంభవిస్తాయి.
కాని ‘అంతం’ అప్పుడే రాదు. 7దేశం మీదికి దేశం
యుద్ధానికి వస్తుంది. రాజ్యం మీదికి రాజ్యం యుద్ధానికి
వస్తుంది. పలుప్రాంతాల్లో క్షామాలు, భూకంపాలు,
సంభవిస్తాయి. 8అంటే, ప్రసవవేదనలు ఆరంభం
అయ్యాయన్నమాట.
9“ఆ తర్వాత వాళ్ళు మిమ్మల్ని అధికారులకు
అప్పగిస్తారు. ఆ అధికారులు మిమ్మల్ని హింసించి చంపు
తారు. నా కారణంగా దేశాలన్నీ మిమ్మల్ని ద్వేషిస్తాయి.
10ఆ సమయంలో అనేకులు ఈ విశ్వాసాన్ని వదిలి
వేస్తారు. పరస్పరం ద్వేషించు కొంటారు. 11దొంగ
ప్రవక్తలు అనేకులు వచ్చి ప్రజల్ని మోసం చేస్తారు.
12పాపం పెరగటం వల్ల అనేకుల్లో ప్రేమ చల్లారి
పోతుంది. 13కాని చివరి దాకా పట్టుదలతో నిలుచున్న
వాణ్ణి దేవుడు రక్షిస్తాడు. 14ఈ రాజ్యాన్ని గురించి చేప్పే
సువార్త ప్రపంచమంతా ప్రకటింప బడుతుంది. ఆ
సువార్త దేశాలన్నిటికిని ఒక ఋజువుగా ఉంటుంది.
అప్పుడు అంతం వస్తుంది.
15“అసహ్యం కలిగించేది, సర్వ నాశనం కలిగించేది
పవిత్ర స్థానంలో నిలుచొని ఉండటం మీరు చూస్తారు.
దీన్ని గురించి దానియేలు ప్రవక్త మాట్లాడాడు. పాఠ
కుడు దీని అర్థం గ్రహించాలి. 16అప్పుడు యూదయ
ప్రాంతంలోవున్న ప్రజలు కొండల మీదికి పారిపోవటం
మంచిది. 17మిద్దె మీద ఉన్నవాడు తన యింట్లోకి
వెళ్ళి ఏదీ తీసుకోరాదు. 18పొలంలో వున్నవాడు తన
వస్త్రాన్ని తీసుకు రావటానికి వెనక్కు మళ్ళరాదు. 19ఆ
రోజుల్లో గర్భిణీ స్త్రీలకు, పురిటి స్త్రీలకు ఎంత
దుఃఖంకలుగుతుందో కదా! 20ఆ రోజుల్లో చాలా
కష్టంగా ఉంటుంది. కనుక చలికాలంలో కాని, లేక
విశ్రాంతి రోజు కాని పారిపోవలసిన పరిస్థితి ఏర్పడ
కూడదని ప్రార్థించండి. 21ప్రపంచం సృష్టింపబడిన
నాటి నుండి నేటి దాకా అలాంటి కష్టం ఎన్నడూ
సంభవించలేదు. యిక ముందు సంభవించదు.
22దేవుడు ఆ రోజుల సంఖ్య తక్కువ చేసి ఉండక

పోయినట్లయితే, ఎవ్వరూ బ్రతికి ఉండే వాళ్ళు కాదు.
కాని దేవుడు తానెన్నుకొన్న వాళ్ళకోసం ఆ రోజుల
సంఖ్య తగ్గించాడు. 23ఆ రోజుల్లో మీలో ఎవరైనా,
'ఇదిగో చూడండి క్రీస్తు యిక్కడ ఉన్నాడు' అని కాని,
లేక, 'అక్కడున్నాడు' అని కాని అంటే నమ్మకండి.
24ఎందుకంటే క్రీస్తులమని, ప్రవక్తలమని చెప్పు
కొంటూ ప్రజల్ని మోసం చెయ్యటానికి గొప్ప మహ
త్యాలు, ఆశ్చర్యం కలిగించే కార్యాలు చేసే మోసగాళ్ళు
బయలు దేరుతారు. వీళ్ళు వీలైతే దేవుడు ఎన్నుకొన్న
వాళ్ళను కూడా మోసం చెయ్యటానికి ప్రయత్నిస్తారు.
25చూడండి! ముందే మీకు చెబుతున్నాను.

26"కనుక మీతో ఎవరైనా, 'అదిగో! ఆయన నిర్మా
నుష్య ప్రాంతాల్లో ఉన్నాడు' అంటే, అక్కడికి వెళ్ళ
కండి. లేక, 'యిక్కడ గదుల్లో ఉన్నాడు' అంటే, నమ్మ
కండి. 27తూర్పు నుండి పడమర దాకా మెరిసే మెరుపు
వలే మనుష్యకుమారుడు వస్తాడు. 28శవమున్న చోటే
రాబందులు ప్రోగౌతాయి.

29"ఆ కష్టకాలం గడిచిన వెంటనే:

> 'దేవుడు సూర్యుణ్ణి చీకటిగా చేస్తాడు.
> చంద్రుడు వెలుగు నివ్వడు నక్షత్రాలు
> ఆకాశంనుండి రాలిపోతాయి ఆకాశంలోని
> శక్తులు కదలిపోతాయి.'
>
> *యెషయా 13:10; 34:4*

30"అప్పుడు మనుష్యకుమారుని సూచన ఆకా
శంలో కనిపిస్తుంది. భూమ్మీద ఉన్న దేశాలన్నీ దుఃఖి
స్తాయి. మనుష్య కుమారుడు శక్తితో, గొప్ప తేజస్సుతో
ఆకాశంలోని మేఘాలపై రావటం వాళ్ళు చూస్తారు.
31అప్పుడు దేవుడు తన దూతల్ని గొప్ప బూరధ్వనితో
పంపుతాడు. ఆ దూతలు నలువైపుల నుండి అంటే,
ఆ చివరి నుండి ఈ చివరిదాకా గాలించి దేవుడెన్ను
కొన్న వాళ్ళను ప్రోగు చేస్తారు.

32"ఇక ఇప్పుడు అంజూరపు చెట్టు ఉపమానాన్ని
గురించి నేర్చుకోండి. వాటి రెమ్మలు మృదువై ఆకులు
చిగురించగానే, ఎండకాలం దగ్గరకు వచ్చిందని మీకు
తెలిసి పోతుంది. 33అదే విధంగా నేను చెప్పినవన్నీ
చూసిన వెంటనే ఆయన దగ్గరలోనే ఉన్నాడని అంటే
మీ తలుపు ముందే ఉన్నాడని తెలుసుకొంటారు. 34ఇది
సత్యం. ఇవన్నీ జరిగేదాకా ఈ తరం వాళ్ళు జీవించే
ఉంటారు. 35భూమి, ఆకాశము నశించి పోతాయి కాని
నా మాటలు శాశ్వతంగా నిలిచి పోతాయి!

ఆ దినం కాని, ఆ ఘడియ కాని ఎవ్వరికీ తెలియదు

(మార్కు 13:32-37; లూకా 17:26-30, 34-36)

36"ఆ రోజును గురించి లేక ఆ ఘడియను గురించి
పరలోకంలోని దేవ దూతలకు గాని, కుమారునికి గాని
ఎవ్వరికి తెలియదు. తండ్రికి మాత్రం తెలుసు.
37నోవహు కాలంలో ఏ విధంగా ఉందో మనుష్య కుమా
రుడు వచ్చినప్పుడు కూడా అదే విధంగా వుంటుంది.
38నోవహు తన నావలో ప్రవేశించేదాకా, ప్రళయానికి
ముందు రోజుల్లో ప్రజలు తింటూ, త్రాగుతూ,
పెళ్ళిళ్ళు చేసుకొంటూ, పెళ్ళిళ్ళు చేస్తూ జీవించారు.
39ప్రళయం వచ్చి వాళ్ళందరూ కొట్టుకొని పోయేదాకా
ఆ విధంగా జరుగు తుందని వాళ్ళకు తెలియదు.
మనుష్యకుమారుడు కూడా అదే విధంగా అకస్మాత్తుగా
వస్తాడు. 40ఆ రోజు ఇద్దరు వ్యక్తులు పొలంలో పని
చేస్తూవుంటే ఒకడు ఆయన వెంట తీసుకు పోబడ
తాడు. రెండవ వాడు వదిలి వేయ బడతాడు. 41ఇద్దరు
స్త్రీలు తిరుగలి విసురుతూ ఉంటే ఒక స్త్రీని తన వెంట
తీసుకు వెళ్తాడు. రెండవ స్త్రీని వదిలి వేస్తాడు.

42"మీ ప్రభువు ఏ రోజు రానున్నాడో మీకు తెలి
యదు కనుక సిద్ధముగా ఉండండి. 43కాని ఈ విషయం
తెలుసుకొండి. ఇంటి యజమానికి దొంగ ఎప్పుడు
వస్తాడో తెలిసి ఉంటే, తన యింట్లోకి దొంగను
రానీయ కుండా కాపలాకాస్తాడు. 44మనుష్యకుమా రుడు
కూడా మీరు అనుకోని ఘడియలో వస్తాడు. కనుక
మీరు కూడా అదే విధంగా సిద్ధంగా ఉండాలి.

45"విశ్వాసము, తెలివిగల ఒక సేవకుణ్ణి ఉదాహ
రణగా తీసుకోండి. అతని యజమాని అతణ్ణి తన
యింట్లో పనిచేసే వాళ్ళకు సరియైన సమయంలో
భోజనం పెట్టడానికి నియమించాడు. 46యజమాని
వచ్చినప్పుడు ఆ సేవకుడు తన యజమాని చెప్పినట్లు
చేస్తూవుంటే ధన్యుడు. 47నేను మీకు నిజం చెబుతు
న్నాను: యజమాని ఆ నౌకరును తనకున్న ఆస్తి
అంతటిపై అధికారిగా నియమిస్తాడు. 48ఒక వేళ ఆ
సేవకుడు దుర్మార్గుడైతే తనలో తాను 'నా యజమాని
త్వరలో రాడు' అని అనుకొని 49తన తోటి పని
వాళ్ళను కొట్టడం మొదలు పెడ్తాడు. అంతేకాక త్రాగు
బోతులతో కలసి తిని, త్రాగుతాడు. 50యజమాని
తన సేవకుడు ఎదురు చూడని రోజు, అతనికి తెలియని
ఘడియలో వచ్చి,

51"అతణ్ణి చంపించి పాపులతో సహా నరకంలో
పడవేస్తాడు. ఆ నరకంలో వాళ్ళంతా ఏడుస్తూ పండ్లు
కొరుకుతూ బాధననుభవిస్తారు.

పది మంది కన్యకల ఉపమానం

25 "దేవుని రాజ్యం ఇలా ఉంటుంది: పది
మంది కన్యకలు తమ తమ దీపాలు తీసుకొని
పెళ్ళి కుమారుణ్ణి కలవటానికి వెళ్ళారు. 2వాళ్ళలో
ఐదుగురు తెలివిలేని వాళ్ళు; ఐదుగురు తెలివిగల
వాళ్ళు. 3తెలివి లేని కన్యలు దీపాలు తీసుకెళ్ళారు
కాని తమ వెంట నూనె తీసుకు వెళ్ళలేదు. 4తెలివిగల
కన్యలు తమ దీపాలతో పాటు పాత్రలో నూనె కూడా

తీసుకు వెళ్ళారు. 5పెళ్ళి కుమారుడు రావటం ఆలస్యం
అయింది. అందరికి కునుకు వచ్చి నిద్దుర పొయ్యారు.
6“అర్ధరాత్రి వేళ, ‘అదిగో పెళ్ళి కుమారుడు! వచ్చి
చూడండి!’ అని ఎవరో బిగ్గరగా కేక వేసారు.
7“వెంటనే ఆ కన్యకలందరూ లేచి తమ దీపాల్ని
సరి చేసుకొన్నారు. 8తెలివి లేని కన్యలు ‘మీ నూనె
కొద్దిగా మాకివ్వండి; మా దీపాలలో నూనంతా అయి
పోయింది!’ అని తెలివిగల కన్యల్ని అడిగారు.
9“తెలివి గల కన్యలు, ‘ఈ నూనె మనకందరికి
సరిపోదేమో! దుకాణానికి వెళ్ళి మీకోసం కొద్ది నూనె
కొనుక్కురండి’ అని సమాధానం చెప్పారు.
10“కాని వాళ్ళు నూనె కొనుక్కురావటానికి వెళ్ళిన
ప్పుడు పెళ్ళి కుమారుడు వచ్చాడు. సిద్ధంగా ఉన్న
కన్యలు పెళ్ళి విందుకు అతనితో కలసి లోపలికి
వెళ్ళారు. ఆ తదుపరి తలుపు వేయబడింది.
11“మిగతా కన్యలు వచ్చి, ‘అయ్యా! అయ్యా!
తలుపు తెరవండి’ అని అడిగారు.
12“కాని అతడు, ‘నేను నిజం చెబుతున్నాను; మీరె
వరో నాకు తెలియదు’ అని సమాధానం చెప్పాడు.
13“మీకు ఆ రోజు, ఆ ఘడియ ఎప్పుడు వస్తుందో
తెలియదు కనుక మెలకువతో ఉండండి.

ముగ్గురు సేవకుల ఉపమానం

(లూకా 19:11-27)

14“దేవుని రాజ్యం ఇలా ఉంటుంది: ఒక వ్యక్తి ప్రయా
ణమై వెళ్తూ తన సేవకుల్ని పిలిచి తన ఆస్తిని వాళ్ళకు
అప్పగించాడు. 15ఒకనికి ఐదు తలాంతుల* ధనం
ఇచ్చాడు. రెండవ వానికి రెండు తలాంతులు, మూడవ
వానికి ఒక తలాంతు వాళ్ళ వాళ్ళ శక్తిని బట్టి ఇచ్చాడు.
ఆ తర్వాత ప్రయాణమై వెళ్ళాడు. 16ఐదు తలాంతులు
పొందిన వాడు వెంటనే వెళ్ళి ఆ ధనాన్ని ఉపయోగించి
మరో ఐదు తలాంతులు సంపాదించాడు. 17అదేవిధంగా
రెండు తలాంతులు పొందిన వాడు వెళ్ళి మరో రెండు
తలాంతులు సంపాదించాడు. 18కాని ఒక తలాంతు
పొందిన వాడు వెళ్ళి ఒక గొయ్యి త్రవ్వి యజమాని
యిచ్చిన ధనాన్ని అందులో దాచాడు.
19“చాలాకాలం తర్వాత ఆ యజమాని తిరిగి వచ్చి
లెక్కలు చూసాడు. 20ఐదు తలాంతులు పొందినవాడు
మరో ఐదు తలాంతులు తెచ్చి, ‘అయ్యా! మీరు నాకు
ఐదు తలాంతులు ఇచ్చారు. నేను మరో ఐదు సంపా
దించాను చూడండి!’ అని అన్నాడు.
21“ఆ యజమాని ‘మంచి పని చేసావు! నీలో
మంచితనం, విశ్వాసం ఉన్నాయి. నీవు కొంచెములో
నమ్మకంగా పని చేసావు! కనుక నిన్ను ఇంకా చాలా
వాటిపై అధికారిగా నియమిస్తాను. నీ యజమానితో
కలసి ఆనందించు!’ అని సమాధానం చెప్పాడు.
22 “రెండు తలాంతులు పొందిన వాడు కూడా
వచ్చి, ‘అయ్యా! నాకు రెండు తలాంతులు యిచ్చారు.
నేను మరో రెండు సంపాదించాను. చూడండి!’ అని
అన్నాడు.
23“ఆ యజమాని ‘మంచిపని చేసావు! నీలో
మంచితనము, విశ్వాసము ఉన్నాయి. నీవు కొంచె
ములో నమ్మకంగా పని చేసావు కనుక నిన్ను యింకా
చాలా వాటిపై అధికారిగా నియమిస్తాను, నీ యజ
మానితో కలసి ఆనందించు!’ అని అన్నాడు.
24“తదుపరి ఒక తలాంతు పొందిన వాడు వచ్చి
‘అయ్యా! మీరు కౄరమైన వారని నాకు తెలుసు. విత్తనం
నాటని చోట మీరు పంటను కోస్తారు. విత్తనం వేయని
పొలాలనుండి ధాన్యం ప్రోగు చేస్తారు. 25అందువల్ల
నేను భయపడి మీ తలాంతు తీసుకు వెళ్ళి భూమిలో
దాచి ఉంచాను. ఇదిగో! మీది మీరు తీసుకోండి!’
అని అన్నాడు.
26“ఆ యజమాని ఈ విధంగా సమాధానం
ఇచ్చాడు: ‘నీవు దుర్మార్గుడివి! సోమరివి! నేను విత్తనం
నాటని పొలం నుండి పంటను కోస్తానని, విత్తనం
వెయ్యని చోట ధాన్యం ప్రోగు చేస్తానని నీకు తెలుసు
నన్న మాట. అలా అనుకొన్నవాడివి నా డబ్బు వడ్డీ
వ్యాపారుల దగ్గర దాచి ఉంచ వలసింది. 27అలా
చేసుంటే నా డబ్బు వడ్డీతో సహా నాకు లభించేది.’
28“అతని దగ్గరున్న తలాంతు తీసుకొని పది తలాం
తులున్న వానికివ్వండి. 29ఎందుకంటే ఉన్న వాళ్ళకు
దేవుడు యింకా ఎక్కువ యిస్తాడు. అప్పుడు వాళ్ళ
దగ్గర సమృద్ధిగా ఉంటుంది. లేని వాళ్ళనుండి వాళ్ళ
దగ్గరున్నది కూడా తీసి వేయబడుతుంది. 30ఆ
పనికిరాని వాణ్ణి బయట చీకట్లో పడవేయండి.
అక్కడతడు ఏడుస్తూ బాధ ననుభవిస్తాడు.”

చివరి తీర్పు

31“తేజోవంతుడైన మనుష్యకుమారుడు తన దేవ
దూతలతో కలసి వస్తాడు. వచ్చి తేజోవంతమైన తన
సింహాసనంపై కూర్చుం టాడు. 32ప్రజలందర్నీ సమా
వేశ పరచి గొఱ్ఱెల కాపరి మేకల్లో నుండి గొఱ్ఱెల్ని
వేరు చేసినట్లు వాళ్ళను వేరుచేస్తాడు. 33తదుపరి కొంద
రిని తన కుడి వైపున, కొందరిని తన ఎడమ వైపున
ఉంచుతాడు.
34“అప్పుడా రాజు తన కుడి వైపునున్న వాళ్ళతో,
‘రండి! నా తండ్రి ఆశీర్వాదాలను మీరు పొందారు.
మీ రాజ్యాన్ని తీసుకొండి. ప్రపంచం సృష్టింపబడిన
ప్పుడే ఈ రాజ్యాన్ని దేవుడు మీకోసం ఉంచాడు.
35ఎందుకంటే, ‘నేను ఆకలితో ఉన్నప్పుడు మీరు
నాకు భోజనం పెట్టారు. దాహం వేసినప్పుడు మీరు

ఒక తలాంతు ముప్పై వేల దేనారాలకు సమానం.(ఒక
దేనారము పనివాని ఒకరోజు జీతము.)

నాకు నీళ్ళిచ్చారు. పరదేశీయునిగా మీ దగ్గరకు వచ్చిన
ప్పుడు నాకు ఆతిథ్యమిచ్చారు. 36దుస్తులు కావలసి
వచ్చినప్పుడు మీరు నాకు దుస్తులిచ్చారు. జబ్బుతో
ఉన్నప్పుడు మీరు నాకు సేవ చేసారు. నేను కారా
గారంలో ఉన్నప్పుడు వచ్చి పలకరించారు' అని
అంటాడు.

37"అప్పుడు నీతిమంతులు, 'ప్రభూ! మీరు
ఆకలితో ఉండగా మేము ఎప్పుడు మీకు భోజనం
పెట్టాము? మీరు దాహంతో ఉండగా మీకు నీళ్ళెప్పు
డిచ్చాము? 38మీరు పరదేశీయునిగా ఎప్పుడు
వచ్చారు? మిమ్మల్ని ఎప్పుడు ఆహ్వానించాము? మీకు
దుస్తులు ఎప్పుడు కావలసివచ్చింది? దుస్తులు మీకు
ఎప్పుడిచ్చాము? 39మీరు అనారోగ్యంగా ఉన్నప్పుడు
మేము ఎప్పుడు చూసాము? మీరు కారాగారంలో ఎప్పు
డువున్నారు? మిమ్మల్ని చూడటానికి ఎప్పుడు
వచ్చాము?' అని అడుగుతారు.

40"ఆ రాజు, 'ఇది సత్యం. హీన స్థితిలో ఉన్న నా
సోదరులకు మీరు చేసిన ప్రతి సహాయాన్ని నాకు
చేసినట్టుగా పరిగణిస్తాను' అని సమాధానం చెబుతాడు.

41"ఆ తర్వాత ఆ రాజు తన ఎడమ వైపునున్న
వాళ్ళతో, 'శాపగ్రస్తులారా! వెళ్ళి పొండి! సైతాను
కొరకు, వాని దూతలకొరకు సిద్ధం చేయబడిన శాశ్వత
మైన మంటల్లో పడండి. 42ఎందుకంటే, నేను ఆకలితో
ఉన్నప్పుడు మీరు నాకు భోజనం పెట్టలేదు. దాహం
వేసినప్పుడు మీరు నాకు నీళ్ళివ్వలేదు. 43నేను
పరదేశీయునిగా వచ్చినప్పుడు మీరు నన్ను ఆహ్వానించ
లేదు. నాకు దుస్తులు కావలసి వచ్చినప్పుడు మీరు
దుస్తుల్ని యివ్వలేదు. నేను జబ్బుతో కారాగారంలో
ఉన్నప్పుడు మీరు నాకు సేవ చేయలేదు' అని
అంటాడు.

44"అప్పుడు వాళ్ళు కూడా, 'ప్రభూ! మీరు ఆకలి
గావున్నప్పుడు గాని, లేక దాహంతో ఉన్నప్పుడు కాని,
లేక పరదేశీయునిగా కాని, లేక జబ్బుతో ఉన్న వానిగా
కాని లేక చెరసాలలో ఉన్నట్టుకాని ఎప్పుడు
చూసాము? అలా చూసి కూడా మీకు ఎప్పుడు
సహాయం చెయ్యలేదు?' అని అంటారు.

45"ఆయన, 'ఇది సత్యం. హీనస్దితిలో ఉన్న వానికి
మీరు సహాయం చెయ్యలేదు. కనుక నాకు సహాయం
చెయ్యనట్లే' అని చెబుతాడు.

46"వాళ్ళు వెళ్ళి శాశ్వతంగా శిక్షను అనుభవిస్తారు.
కాని నీతిమంతులు అనంత జీవితం పొందుతారు."

యేసును బంధించాలని కుట్ర పన్నటం

(మార్కు 14:1-2; లూకా 22:1-2; యోహాను 11:45-53)

26 యేసు చెప్పటం ముగించాడు. ఆ తదుపరి
శిష్యులతో 2"రెండు రోజుల తర్వాత పస్కా
పండుగ వస్తోందని మీకు తెలుసు. ఆ తర్వాత మనుష్య
కుమారునికి శ్రమ సంభవిస్తుంది. తత్ఫలితంగా ఆయన
శత్రువులు ఆయన్ని సిలువకు వేస్తారు" అని అన్నాడు.

3ప్రధానయాజకులు, పెద్దలు, కయప అని పిలువ
బడే ప్రధానయాజకుని యింటి ఆవరణంలో సమా
వేశమై 4యేసును ఏదో ఒక కుట్రతో బంధించి చంపా
లని పన్నాగం పన్నారు. 5"కాని పండుగ రోజుల్లో
కాదు. అలా చేస్తే ప్రజల్లో అల్లర్లు చెలరేగవచ్చు' అని
అనుకొన్నారు.

బేతనియ గ్రామంలో తైలాభిషేకం

(మార్కు 14:3-9; యోహాను 12:1-8)

6బేతనియ గ్రామంలో కుష్టురోగియగు సీమోను
అని పిలువబడే ఒక వ్యక్తి యింట్లో యేసు ఉన్నాడు.
7యేసు భోజనానికి కూర్చొని ఉండగా ఒక స్త్రీ చలువ
రాతి బుడ్డిలో అతి విలువైన అత్తరుతో ఆయన దగ్గరకు
వచ్చి ఆయన తలపై పోసింది.

8ఇది చూసి శిష్యులకు కోపం వచ్చింది. "ఎందు
కిలా వ్యర్థంచేయటం? 9ఈ అత్తరు పెద్ద మొత్తానికి
అమ్మి ఆ డబ్బు పేదవాళ్ళ కివ్వవలసింది!" అని
వాళ్ళన్నారు.

10యేసుకు ఈ విషయం తెలిసి, "ఆమెనెందు
కంటున్నారు? ఆమె సరియైన పని చేసింది, 11పేద
వాళ్ళు మీతో ఎప్పుడూ ఉంటారు. కాని నేను మీతో
ఎల్లకాలం ఉండబోను. 12ఆమె ఆ అత్తరు నా శరీరం
మీద పోసి నన్ను సమాధి చెయ్యటానికి సిద్ధం చేసింది.
13ఇది సత్యం – ఈ సువార్తను ప్రపంచంలో ఏ చోట
ప్రకటించినా ఆమె జ్ఞాపకార్థం ఆమె చేసింది కూడా
చెప్పబడుతుంది" అని అన్నాడు.

యేసుకు ద్రోహం చెయ్యటానికి యూదా అంగీకరించటం

(మార్కు 14:10-11; లూకా 22:3-6)

14ఆ తర్వాత పన్నెండుగురిలో ఒకడైన యూదా
ఇస్కరియోతు ప్రధాన యాజకుల దగ్గరకు వెళ్ళాడు.
15"ఆయన్ని మీ కప్పగిస్తే మీరు నాకేమివ్వాలను
కొన్నారు?" అని వాళ్ళ నడిగాడు. వాళ్ళు ముప్పై
వెండి నాణేలు లెక్క పెట్టి యిచ్చారు. 16అప్పటి
నుండి యూదా ఆయన్ని పట్టివ్వాలని అవకాశం కోసం
ఎదురు చూడసాగాడు.

ప్రభువుతో చివరి రాత్రి భోజనం

(మార్కు 14:21-22; లూకా 22:7-14, 21-23; యోహాను 13:21-30)

17పులియని రొట్టెలు తినే పండుగ రోజులు
వచ్చాయి. మొదటి రోజు శిష్యులు యేసు దగ్గరకు
వచ్చి, "పస్కా పండుగ భోజనం ఎక్కడ సిద్ధం చేయ
మంటారు?" అని అడిగారు.

18యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు: "పట్ట
ణంలోకి నేను చెప్పిన వ్యక్తి దగ్గరకు వెళ్ళండి. అతనితో
'నా సమయం దగ్గరకొచ్చింది. నేను నా శిష్యులతో
కలసి పస్కా పండుగ భోజనం మీ యింట్లో చెయ్యాల
నుకొంటున్నానని మా ప్రభువు చెప్పమన్నారు' అని
చెప్పండి." 19శిష్యులు యేసు సూచించిన విధంగా
పస్కాపండుగ విందు సిద్ధం చేసారు.
20సాయంత్రం కాగానే యేసు పన్నెండు మందితో
కలసి భోజనానికి కూర్చున్నాడు. 21అంతా భోజనం
చేస్తుండగా ఆయన, "ఇది సత్యం. మీలో ఒకడు నాకు
ద్రోహం చేస్తాడు" అని అన్నాడు.
22వాళ్ళకు దుఃఖం కలిగింది. ప్రతి ఒక్కడు ఆయ
నతో, "ప్రభూ! నేను కాదు కదా!" అని అన్నాడు.
23యేసు సమాధానం చెబుతూ, "నాతో కలసి
గిన్నెలో చెయ్యి ఉంచిన వాడు నాకు ద్రోహం చేస్తాడు.
24మనుష్యకుమారుడు లేఖనాల్లో వ్రాసినట్లు చనిపో
తాడు. కాని ఆయనకు ద్రోహంచేసిన వానికి బహు
శ్రమ కలుగుతుంది. వాడు జన్మించి ఉండక పోయినట్ల
యితే బాగుండేది" అని అన్నాడు.
25అప్పుడు ఆయనకు ద్రోహం చేయనున్న
యూదా, "నేను కాదు కదా రబ్బీ"* అని అన్నాడు.
యేసు, "ఔను! నువ్వే!"* అని సమాధానం చెప్పాడు.
26వాళ్ళు భోజనం చేస్తుండగా యేసు ఒక రొట్టె
తీసుకొని దేవునికి కృతజ్ఞతలు అర్పించి దాన్ని విరిచి
శిష్యులకిస్తూ, "ఇది తీసుకొని తినండి! ఇది నా దేహం!"
అని అన్నాడు.
27ఆ తర్వాత పాత్రను తీసుకొని దేవునికి కృతజ్ఞ
తలు అర్పించి వాళ్ళకిస్తూ, "అందరూ ఈ పాత్రలో
వున్న దాన్ని త్రాగండి. 28ఇది నా ఒడంబడిక* రక్తం.
అనేకులకు పాప క్షమాపణ కలగాలని నేనీ రక్తాన్ని
చిందించాను.
29ఈ రోజు నుండి నా తండ్రి రాజ్యంలో మీతో
కలసి ద్రాక్షారసాన్ని మళ్ళీ త్రాగే దాకా దీన్ని యిక
మీదట త్రాగనని మీతో చెబుతున్నాను" అని అన్నాడు.
30వాళ్ళు కీర్తనను పాడాక ఒలీవ చెట్ల కొండ మీదికి
వెళ్ళారు.

పేతురు యేసును ఎరుగనని చెప్పటం

(మార్కు *14:27-31;* లూకా *22:31-34;*
యోహాను *13:36-38*)

31ఆ తదుపరి యేసు వాళ్ళతో, "ఈ రాత్రి మీరు
నాకారణంగా చెదరిపోతారు. ఎందుకంటే:

'నేను గొఱ్ఱెల కాపరిని చంపుతాను అప్పుడా
గొఱ్ఱెల మంద చెదరి పోతుంది'
జెకర్యా 13:7

అని వ్రాయబడివుంది.

32"కాని దేవుడు నన్ను బ్రతికించాక నేను మీకన్నా
ముందే గలిలయకు వెళ్తాను" అని అన్నాడు.
33పేతురు, "అందరూ మిమ్మల్ని వదిలి వెళ్ళినా
నేను మాత్రం మిమ్మల్ని వదిలి వెళ్ళను" అని సమా
ధానం చెప్పాడు.
34యేసు, "ఇది సత్యం. ఈ రాత్రి కోడి కూయక
ముందే నేనెవరో తెలియదని మూడు సార్లు అంటావు"
అని సమాధానం చెప్పాడు.
35కాని పేతురు, "నేను మీతో కలసి మరణిస్తాను,
కాని మీరెవరో నాకు తెలియదని అనను" అని అన్నాడు.
శిష్యులందరూ అదే విధంగా అన్నారు.

గెత్సేమనే తోట

(మార్కు *14:32-42;* లూకా *22:39-46*)

36ఆ తర్వాత యేసు శిష్యులతో కలసి గెత్సేమనే
అనే ప్రదేశానికి వెళ్ళాడు. వాళ్ళతో, "ఇక్కడే
కూర్చోండి. నేను అక్కడికి వెళ్ళి ప్రార్థిస్తాను" అని
అన్నాడు. 37యేసు పేతుర్ని, జెబెదయి యొక్క
యిద్దరు కుమారుల్ని తన వెంట పిలుచుకు వెళ్ళాడు.
ఆయనకు దుఃఖం వచ్చింది. మనస్సు వ్యాకులం
చెందింది. 38అప్పుడాయన వాళ్ళతో, "నా ఆత్మ
మరణ వేదన పొందుతోంది. ఇక్కడే ఉండి నాతో
సహా మేలుకొని ఉండండి" అని అన్నాడు.
39యేసు యింకా కొంత దూరం వెళ్ళి సాష్టాంగ
పడి, "నా తండ్రీ! వీలైతే దుఃఖంతో నిండిన ఈ
పాత్రను నా నుండి తీసివేయి! అయినా నెరవేరవల
సింది నా యిచ్ఛకాదు. నీది" అని అంటూ ప్రార్థించాడు.
40ఆ తర్వాత తిరిగి వచ్చి శిష్యులు నిద్రిస్తూ ఉండటం
గమనించాడు. ఆయన, "నాతో సహా ఒక గంట సేపు
మేలుకోలేక పొయ్యారా?" అని అన్నాడు. 41"మెలకు
వగా ఉండి ప్రార్థించండి! అప్పుడే మీరు దుష్ప్రేరేప
ణకులోనై పోకుండా ఉంటారు. ఆత్మ సిద్ధంగా ఉంది
కాని శరీరం బలహీనంగా ఉంది!" అని పేతురుతో
అన్నాడు. 42ఆయన రెండవసారి వెళ్ళి, "నా తండ్రీ!
ఈ పాత్రలోవున్నది త్రాగితేగాని వీల్లేదంటే నేను దాన్ని
త్రాగుతాను. నీ యిష్టమే నెరవేరు గాక!" అని
ప్రార్థించాడు.
43ఆయన తిరిగి వచ్చి తన శిష్యులు మళ్ళీ నిద్రి
స్తుండటం గమనించాడు. కళ్ళు బరువెక్కటంవల్ల
వాళ్ళు నిద్రనాపుకోలేక పోయారు. 44ఆయన మూడవ
సారి వాళ్ళను వదిలి వెళ్ళి ముందు ప్రార్థించినట్లే మళ్ళీ
ప్రార్థించాడు. 45ఆ తదుపరి తన శిష్యుల దగ్గరకు

రబ్బీ అనగా గురువు లేక బోధకుడు.

నువ్వే లేక 'నీవే స్వయంగా అన్నావు!'

ఒడంబడిక కొన్ని గ్రీకు వ్రాత ప్రతులలో 'క్రొత్త' అని చేర్చబడింది.

వచ్చి, "మీరింకా నిద్రిస్తూ, విశ్రాంతి తీసుకొంటున్నారా.
చూడండి! మనుష్యకుమారుడు పాపాత్ములకు
అప్పగింపబడే ఘడియ దగ్గరకు వచ్చింది. 46వెళ్దాం,
లేవండి. అదిగో! నాకు ద్రోహం చేయనున్నవాడు
వస్తున్నాడు!" అని అన్నాడు.

యేసును బంధించటం
(మార్కు 14:43-50; లూకా 22:47-53;
యోహాను 18:3-12)

47ఆయనింకా మాట్లాడుతూ ఉండగానే పన్నెండు
గురిలో ఒకడైన యూదా వచ్చాడు. ప్రధాన యాజ
కులు, ప్రజాప్రముఖులు పంపించిన పెద్ద ప్రజల గుంపు
ఒకటి వాని వెంట ఉంది. వాళ్ళ చేతుల్లో కత్తులు,
కర్రలు ఉన్నాయి. 48ఆ ద్రోహి, "నేను వెళ్ళి ఎవర్ని
ముద్దు పెట్టుకుంటానో, ఆయన్ని బంధించండి!" అని
ముందే ఒక ఏర్పాటు చేసుకొన్నాడు. 49యూదా
వెంటనే యేసు దగ్గరకు వెళ్ళి, "వందనాలు రబ్బీ!"
అని ఆయన్ని ముద్దుపెట్టుకున్నాడు.
50యేసు, "మిత్రమా! నీవు చేయవచ్చిన పని
చెయ్యి" అని అన్నాడు.
వెంటనే కొందరు వ్యక్తులు ముందుకు వచ్చి
ఆయన్ని బంధించారు. 51యేసుతో ఉన్న వాళ్ళలో
ఒకడు వెంటనే తన కత్తిని వరనుండి తీసి, ప్రధాన
యాజకుని సేవకుని యొక్క చెవిని నరికి వేసాడు.
52యేసు, "కత్తిని వరలో పెట్టెయి! కత్తినెత్తిన వాడు
ఆ కత్తితోనే మరణిస్తాడు. 53నేను నా తండ్రిని సహాయం
కావాలని అడగలేననుకొన్నావా? నేను అడిగిన వెంటనే
పన్నెండు దళాలకంటే* ఎక్కువ మంది దేవదూతల్ని
పంపుతాడు. 54నేను అలాచేస్తే ఈ విధంగా జరగాలని
లేఖనాల్లో వ్రాసినవి ఎట్లా నెరవేరుతాయి?" అని
అన్నాడు.
55ఆ తదుపరి యేసు వచ్చిన ప్రజలతో, "దోపిడి
దొంగను పట్టుకోవటానికి వచ్చినట్లు కత్తులతో,
కర్రలతో వచ్చారేం? మందిరావరణంలో కూర్చొని
ప్రతి రోజు బోధించాను. కాని అప్పుడు మీరు నన్ను
బంధించలేదు. 56కాని, ప్రవక్తలు వ్రాసినవి నెరవేరాలని
యివన్నీ జరిగాయి" అని అన్నాడు. వెంటనే ఆయన
శిష్యులందరూ ఆయన్ని వదిలి వెళ్ళి పొయ్యారు.

మహా సభ ముందు యేసు
(మార్కు 14:53-65; లూకా 22:54-55, 63-71;
యోహాను 18:13-14, 19-24)

57వాళ్ళు యేసును బంధించి ప్రధాన యాజకు
డైన 'కయప' దగ్గరకు తీసుకు వెళ్ళారు. అక్కడ
శాస్త్రులు, పెద్దలు ఇది వరకే సమావేశమై వున్నారు.
58కాని పేతురు కొంత దూరంలోవుండి యేసును
ప్రధానయాజకుని యింటి దాకా అనుసరించాడు.
ఇంట్లో ఏం జరుగుతుందో చూడాలని భటుల్తో కలసి
యింటి ముంగిట్లో కూర్చున్నాడు.
59మరణ శిక్ష విధించాలనే ఉద్దేశ్యంతో ప్రధాన
యాజకులు, మహాసభ సభ్యులు యేసుకు ప్రతికూ
లంగా, దొంగ సాక్ష్యం కొరకు చూసారు. 60చాలా
మంది దొంగ సాక్ష్యం చెప్పటానికి ముందుకు వచ్చారు.
కాని చంపడానికి సరైన కారణం లభించలేదు. చివరకు
యిద్దరు వ్యక్తులు ముందుకు వచ్చి 61ఈ విధంగా
చెప్పారు, "ఈ వ్యక్తి 'నేను దేవాలయాన్ని నాశనం
చేసి మూడు రోజుల్లో మళ్ళీ నిర్మించగలను' అని
అన్నాడు."
62అప్పుడు ప్రధానయాజకుడు లేచి నిలబడి
యేసుతో, "నీవు సమాధానం చెప్పవా? వీళ్ళు చేస్తున్న
నేరారోపణ లేమిటి?" అని అడిగాడు. 63కాని యేసు
సమాధానం చెప్పలేదు.
ప్రధాన యాజకుడు, "సజీవుడైన దేవునిపై
ప్రమాణం చేసి చెప్పు, నీవు దేవుని కుమారుడైన నటు
వంటి క్రీస్తువా?" అని అడిగాడు.
64యేసు సమాధానం చెబుతూ, "ఔను! మీరన్నది
నిజం. అంతే. నేను మీతో చెప్పేదే మిటంటే యిక
మీదటి నుండి మనుష్యకుమారుడు సర్వశక్తిసంపన్నుని
కుడివైపు కూర్చొని ఉండటం మీరు చూస్తారు.
ఆయన మేఘాలపై రావటం మీరు చూస్తారు" అని
అన్నాడు.
65ఇది విని ప్రధానయాజకుడు తన దుస్తుల్ని చింపు
కొని కోపాన్ని వ్యక్తపరుస్తూ, "ఇతను దైవ దూషణ
చేస్తున్నాడు. మనకింక ఇతర సాక్ష్యాలు ఎందుకు?
చూడండి! అతడు చేసిన దైవ దూషణ విన్నారు
కదా! 66మరి మీరేమంటారు?" అని అడిగాడు.
"అతనికి మరణ దండన విధించవలసిందే" అని
వాళ్ళు సమాధానం చెప్పారు.
67వాళ్ళలో కొందరు ఆయన ముఖంమ్మీద ఉమ్మేసి
కొట్టారు. మరి కొందరు ఆయన చెంప మీద కొట్టి
68"ఓ క్రీస్తూ! నిన్నెవరు కొట్టారో చెప్పుకో!" అని
అన్నారు.

పేతురు యేసును ఎరుగననటం
(మార్కు 14:66-72; లూకా 22:56-62;
యోహాను 18:15-18, 25-27)

69ఇక్కడ పేతురు బయట ముంగిట్లో కూర్చొని
ఉండగా ఒక దాసీ పిల్ల అతని దగ్గరకు వచ్చి, 'నీవు
కూడా గలిలయ వాడైన యేసుతో ఉన్న వాడవే
కదూ!' అని అడిగింది.

నేను … దళాలకంటే దళం అనగా ఆరు వేల మంది
యోధులు.

70కాని అతడు వాళ్ళందరి ముందు, "నీవేం మాట్లా
డుతున్నావో నాకు తెలియదు!" అని అంటూ ఆమె
మాటను కాదన్నాడు. 71ఆ తదుపరి, అతడు అక్కడి
నుండి ద్వారం దగ్గరకు వెళ్ళాడు. అక్కడతణ్ణి మరో
దాసీ పిల్ల చూసి, అక్కడున్న ప్రజలతో, "ఈ వ్యక్తి,
నజరేతు యేసుతో ఉన్న వాడే!" అని అన్నది.
72పేతురు ఒట్టు పెట్టుకొని మళ్ళీ ఆమె మాటల్ని
కాదంటూ, "నాకు ఆ మనిషి ఎవరో తెలియదు!"
అని అన్నాడు. 73కొద్ది సేపయ్యాక అక్కడ నిలుచున్న
వాళ్ళు పేతురు దగ్గరకు వచ్చి, "నీవు తప్ప కుండా
వాళ్ళలో ఒకడివి. నీ మాట తీరు చూస్తేనే తెలిసి
పోతుంది!" అని అన్నారు.
74అప్పుడు పేతురు శపించుకోవటం మొదలు
పెట్టాడు. అతడు ప్రమాణం చేస్తూ, "ఆ మనిషి ఎవరో
నాకు తెలియదు!" అని అన్నాడు. వెంటనే కోడి
కూసింది. 75అప్పుడు యేసు చెప్పిన ఈ మాటలు
పేతురుకు జ్ఞాపకం వచ్చాయి: "కోడి కూయక ముందే
నేనెవరో తెలియదని మూడు సార్లంటావు" పేతురు
బయటకు వెళ్ళి భోరున ఏడ్చాడు.

యూదా ఉరి వేసుకోవటం

(మార్కు 15:1; లూకా 23:1-2; యోహాను 18:28-32)

27 తెల్లవారాక ప్రధానయాజకులు, పెద్దలు
అంతా సమావేశమై యేసును చంపటానికి
నిశ్చయించారు. 2వాళ్ళాయన్ని బంధించి తీసుకెళ్ళి
రాష్ట్ర పాలకుడైన పిలాతుకు అప్పగించారు.
3యేసుకు ద్రోహం చేసిన యూదా యేసుని
చంపటానికి నిశ్చయించారని విని చాలా బాధ పడ్డాడు.
తాను తీసుకొన్న ముప్పై వెండి నాణాల్ని ప్రధాన
యాజకులకు, పెద్దలకు తిరిగి యిచ్చేస్తూ 4"నేను
పాపం చేసాను. ఆ అమాయకుణ్ణి చావుకు అప్ప
గించాను" అని అన్నాడు. వాళ్ళు , "అది నీ గొడవ.
మాకు సంబంధం లేదు" అని సమాధానం చెప్పారు.
5యూదా ఆ డబ్బును దేవాలయంలో పారవేసి,
వెళ్ళి ఉరి వేసుకున్నాడు. 6ప్రధానయాజకులు
నాణాల్ని తీసికొని, "ఇది రక్తాని కోసం చెల్లించిన
డబ్బు కనుక ఈ డబ్బును ధనాగారంలో ఉంచటం
మంచిది కాదు" అని అన్నారు. 7వాళ్ళు ఆలోచించి
ఆ ధనంతో విదేశీయుల్ని సమాధి చెయ్యటానికి ఉప
యోగపడేటట్లు ఒక కుమ్మరి వాని పొలాన్ని కొన్నారు.
8అందువల్లే ఈ నాటికీ ఆ పొలాన్ని 'రక్తపు భూమి'
అని అంటారు.
9-10తద్వారా యిర్మీయా ప్రవక్త ద్వారా దేవుడు
పలికిన ఈ వాక్యాలు నెరవేరాయి, "వాళ్ళు ముప్పై
వెండి నాణాలు తెచ్చారు. ఇది అతని విలువ. ఇది
ఇశ్రాయేలు ప్రజలు నిర్ణయించిన విలువ. ప్రభువు ఆజ్ఞా
పించినట్లు వాళ్ళు ఆ ధనంతో కుమ్మరి పొలాన్ని
కొన్నారు."*

పిలాతు సమక్షంలో యేసు

*(మార్కు 15:6-5; లూకా 23:13-25;
యోహాను 18:39-19:16)*

11యేసు రాష్ట్రపాలకుని ముందు నిల్చున్నాడు.
ఆ రాష్ట్రపాలకుడు, "నీవు యూదులకు రాజువా?"
అని యేసును అడిగాడు.
"ఔను! నీవన్నది నిజం!" అని యేసు సమాధానం
చెప్పాడు.
12ప్రధానయాజకులు, పెద్దలు ఆయనపై నేరారో
పణలు చేస్తూ పోయారు. కాని ఆయన సమాధానం
చెప్పలేదు. 13అప్పుడు పిలాతు, "వాళ్ళు నీపై యిన్ని
నేరాలు మోపుతున్నారు కదా! నీవు వినటం లేదా?"
అని అడిగాడు.
14యేసు ఒక్క నేరారోపణకు కూడా సమాధానం
చెప్పలేదు. రాష్ట్రపాలకునికి చాలా ఆశ్చర్యం వేసింది.
15పండుగ రోజుల్లో ప్రజలు కోరిన ఒక
నేరస్తుణ్ణి విడుదల చేసే ఆచారాన్ని ఆ రాష్ట్రపాలకుడు
ఆచరిస్తూ ఉండేవాడు.
16ఆ రోజుల్లో బరబ్బ అనే ప్రసిద్ధిగాంచిన ఒక
నేరస్తుడు కారాగారంలో ఉన్నాడు. 17అందువల్ల ప్రజలు
సమావేశమయ్యాక పిలాతు, "ఎవర్ని విడుదల చెయ్య
మంటారు? బరబ్బనా లేక క్రీస్తు అని పిలువబడే
యేసునా?" అని వాళ్ళనడిగాడు. 18అసూయవల్ల
వాళ్ళు యేసుని తనకప్పగించారని పిలాతుకు తెలుసు.
19పిలాతు న్యాయపీఠంపై కూర్చోబోతుండగా
అతని భార్య, "ఆ నీతిమంతుని విషయంలో జోక్యం
కలిగించుకోకండి. నిన్న రాత్రి ఆయన గురించి కలగ
న్నాను. ఆ కలలో ఎన్నో కష్టాలను అనుభవించాను"
అన్న సందేశాన్ని పంపింది.
20బరబ్బాను విడుదల చేసి యేసుకు మరణ దండన
విధించేటట్లు కోరుకోమని ప్రధాన యాజకులు,
పెద్దలు ప్రజల్ని ప్రోద్బలం చేసారు.
21"ఇద్దర్లో నన్ను ఎవర్ని విడదల చెయ్యమం
టారు?" అని రాష్ట్రపాలకుడు అడిగాడు. "బరబ్బను"
అని వాళ్ళు సమాధానం చెప్పారు.
22"మరి 'క్రీస్తు' అని పిలువబడే ఈ యేసును
నన్నేమి చెయ్యమంటారు?" అని పిలాతు అడిగాడు.
అంతా, "సిలువకు వెయ్యండి!" అని సమాధానం
చెప్పారు. 23"ఆయనేం తప్పు చేసాడు?" అని పిలాతు
అడి గాడు. కాని వాళ్ళు, "అతన్ని సిలువకు వెయ్యండి"
అని యింకా బిగ్గరగా కేకలు వేసారు.

"వాళ్ళు ... కొన్నారు" జెకర్యా 11:12-13; యిర్మీయా 32:6-9.

[24]లాభం కలగటానికి మారుగా అల్లర్లు మొదలవటం పిలాతు గమనించాడు. తరువాత అతడు నీళ్ళు తీసు కొని ప్రజలముందు ఆ నీళ్ళను చేతులు మీదుగా వదుల్తూ, "ఈయన రక్తానికి నేను బాధ్యుణ్ణికాను. ఇది మీ బాధ్యత!" అని అన్నాడు.
[25]ప్రజలు, "అతని రక్తానికి మేము, మా సంతానము బాధ్యత వహిస్తాము!" అని సమాధానం చెప్పారు.
[26]ఆ తర్వాత పిలాతు బరబ్బను విడుదల చేసాడు. కాని యేసును కొరడా దెబ్బలు కొట్టించి సిలువకు వేయటానికి అప్పగించాడు.

భటులు యేసును ఎగతాళి చెయ్యటం

(మార్కు 15:16-20; యోహాను 19:2-3)

[27]ఆ తర్వాత రాష్ట్రపాలకుని సైనికులు యేసును కోటకు తీసుకు వెళ్ళారు. దళానికి చెందిన సైనికు లందరూ ఆయన చుట్టూ చేరారు. [28]ఆయన దుస్తుల్ని విప్పి, ఎఱ్ఱ రంగుగల ఒక పొడుగాటి వస్త్రాన్ని ఆయనకు తొడిగించారు. [29]ముళ్ళతో ఒక కిరీటాన్ని అల్లి ఆయన తలపై పెట్టారు. ఆయన కుడి చేతికి ఒక బెత్తాన్ని చ్చారు. ఆయన ముందు మోకరిల్లి నమస్కరిస్తూ, "యూదుల రాజా! జయము" అని హేళన చేసారు.
[30]ఆయన మీద ఉమ్మివేసారు. బెత్తాన్ని తీసుకొని దాంతో ఆయన తలపై కొట్టారు. [31]ఆయన్ని హేళన చేసాక ఆ పొడుగాటి వస్త్రాన్ని తీసేసి ఆయన దుస్తుల్ని ఆయనకు తొడిగించారు. ఆ తదుపరి ఆయన్ని సిలు వకు వెయ్యటానికి తీసుకెళ్ళారు.

యేసుని సిలువకు వెయ్యటం

(మార్కు 15:21-32; లూకా 23:26-43; యోహాను 19:17-27)

[32]వాళ్ళు బయటికి వెళ్తూండగా కురేనే పట్టణానికి చెందిన సీమోను అనేవాడు కనిపించాడు. అతణ్ణి బల వంతం చేసి యేసు సిలువను మొయ్యమన్నారు.
[33]వాళ్ళు గొల్గొతా అనే స్థలాన్ని చేరుకున్నారు. గొల్గొతా అంటే "పుర్రెలాంటి స్థలం" అని అర్థం.
[34]అక్కడ చేదుకలిపిన ద్రాక్షరసాన్ని యేసుకు త్రాగ టానికి యిచ్చారు. కాని రుచి చూసాక దాన్ని త్రాగ టానికి ఆయన నిరాకరించాడు. [35]ఆయన్ని సిలువకు వేసాక ఆయన దుస్తుల్ని చీట్లువేసి పంచుకున్నారు.*
[36]సైనికులు కూర్చొని ఆయనకు కాపలా కాశారు.
[37]ఆయనపై ఆరోపించిన, "ఇతడు యూదుల రాజు" అన్న నేరాన్ని వ్రాసి ఆయన తలపై భాగాన ఉంచారు.
[38]ఆ తదుపరి ఆయనతో పాటు దోపిడి దొంగలిద్దర్ని ఒకణ్ణి కుడివైపు, మరొకణ్ణి ఎడమ వైపు సిలువకు వేసారు. [39]ఆ దారిన వెళ్ళిన వాళ్ళు తమ తలలాడిస్తూ ఆయన్ని దూషిస్తూ [40]"దేవాలయాన్ని నాశనం చేసి మూడు రోజుల్లో పునర్నిర్మాణం చేయగల వాడివి! నిన్ను నీవు రక్షించుకో. నీవు దేవుని కుమారుడవైతే ఆ సిలువ నుండి దిగిరా!" అని అన్నారు.
[41]ప్రధానయాజకులు శాస్త్రులతో, పెద్దలతో కలసి ఆయన్ని అదే విధంగా హేళన చేస్తూ, [42]"అతడు యితరులను రక్షిస్తాడు. కాని తనను తాను రక్షించు కోలేడు. అతడు ఇశ్రాయేలు ప్రజలకు రాజైనట్లయితే ఆ సిలువ నుండి క్రిందికి దిగిరానీ. అప్పుడతణ్ణి విశ్వసి స్తాము. [43]అతడు దేవుణ్ణి విశ్వసిస్తాడు, 'నేను దేవుని కుమారుణ్ణి' అని అన్నాడు. దేవునికి కావలసివస్తే అతణ్ణి రక్షించుకోమనండి" అని అన్నారు. [44]ఆయనతో సహా సిలువకు వేయబడిన దోపిడి దొంగలు కూడా ఆయన్ని అదేవిధంగా అవమానించారు.

యేసు మరణం

(మార్కు 15:33-41; లూకా 23:44-49; యోహాను 19:28-30)

[45]మధ్యాహ్నం పన్నెండు గంటల నుండి మూడు గంటలదాకా ఆ దేశమంతా చీకటి వ్యాపించింది.
[46]సుమారు మూడు గంటలప్పుడు యేసు బిగ్గరగా, "ఏలీ! ఏలీ! లామా సబక్తానీ?" అని కేక వేసాడు. అంటే, "నా దైవమా! నా దైవమా! నన్నెందుకు ఒంటరిగా ఒదిలివేసావు!"* అని అర్థం.
[47]అక్కడ నిల్చున్న వాళ్ళు కొందరు ఇది విని, "అతడు ఏలీయాను పిలుస్తున్నాడు" అని అన్నారు.
[48]ఒకడు వెంటనే పరుగెత్తుకొంటూ వెళ్ళి ఒక 'స్పాంజి' తెచ్చాడు. దాన్ని పులిసిన ద్రాక్షారసంలో ముంచి ఒక బెత్తానికి పెట్టి యేసుకు త్రాగటానికి యిచ్చాడు. [49]కాని యితర్లు, "ఆగండి! అతణ్ణి రక్షించ టానికి ఏలీయా వస్తాడేమో చూద్దాం!" అని అన్నారు.
[50]యేసు మళ్ళీ ఒక మారు పెద్ద కేక వేసి తన ప్రాణం వదిలి వేసాడు.
[51]అదే క్షణంలో దేవాలయంలోని తెర పైనుండి క్రింది దాకా చినిగి పోయింది. భూకంపం వచ్చి బండలు పగిలి పొయ్యాయి. [52]సమాధులు తెరుచుకొన్నాయి. దేవుడు చనిపోయిన పరిశుద్ధులను అనేకుల్ని బ్రతికిం చాడు. [53]వాళ్ళు సమాధులనుండి వెలుపలికి వచ్చారు. యేసు బ్రతికి వచ్చాక వాళ్ళు పవిత్ర నగరాన్ని ప్రవేశించి చాలా మందికి కనిపించారు.
[54]యేసును కాపలాకాస్తున్న శతాధిపతి, సైనికులు భూకంపాన్ని, జరిగిన మిగతా సంఘటల్ని చూసి చాలా భయపడిపోయి, "ఈయన నిజంగా దేవుని కుమా

పంచుకొన్నారు కొన్ని ప్రతులలో, 'వాళ్ళు నా దుస్తుల్ని పంచుకొన్నారు. నా వస్త్రం కొరకు చీట్లు వేసారు,' అని ప్రవక్త అన్న ఈ మాట నిజం కావాలనిఅని వ్రాయబడి ఉంది

నా దైవమా … ఒదిలివేసావు కీర్తన. 22:1.

రుడే!” అని అన్నారు. 55చాలా మంది స్త్రీలు కొంత
దూరం నుండి చూస్తూ ఉన్నారు. వీళ్ళు యేసుకు
ఉపచారాలు చెయ్య టానికి గలిలయ నుండి ఆయన్ని
అనుసరిస్తూ వచ్చిన వాళ్ళు. 56వాళ్ళలో మగ్దలేనే
గ్రామస్తురాలైన మరియ, యాకోబు, యోసేపు
అనువారి తల్లి మరియ, జెబెదయి కుమారుల తల్లి
ఉన్నారు.

యేసును సమాధి చెయ్యటం

(మార్కు 15:42-47; లూకా 23:50-56;
యోహాను 19:38-42)

57సాయంత్రం అయ్యింది. యోసేపు అనే ధన
వంతుడు అరిమతయియ గ్రామం నుండి వచ్చాడు.
యోసేపు కూడా యేసు శిష్యుల్లో ఒకడు 58అతడు
పిలాతు దగ్గరకు వెళ్ళి యేసు దేహాన్ని యివ్వమని
కోరాడు. పిలాతు యివ్వమని ఆజ్ఞాపించాడు.
59యోసేపు ఆ దేహాన్ని తీసుకొని ఒక క్రొత్త గుడ్డలో
చుట్టాడు. 60ఒక పెద్ద రాయిని తొలిచి తన కోసం
నిర్మించుకొన్న క్రొత్త సమాధిలో దాన్ని ఉంచాడు.
ఒక రాయిని ఆ సమాధి ద్వారానికి అడ్డంగా దొర్లించి
వెళ్ళి పొయ్యాడు. 61మగ్దలేనే మరియ, యింకొక
మరియ ఆ సమాధికి ఎదురుగా అక్కడే కూర్చొని
ఉన్నారు.

సమాధిని కాపలా కాయటం

62అది విశ్రాంతికి సిద్ధమయ్యే రోజు. మరుసటి
రోజు పరిసయ్యులు పిలాతు సమక్షంలో సమావేశ
మయ్యారు. 63“అయ్యా! ఆ మోసగాడు బ్రతికి ఉండగా
‘మూడు రోజుల్లో నేను తిరిగి బ్రతికి వస్తాను’ అని
అనటం మాకు జ్ఞాపకం ఉంది. 64అందువల్ల మూడవ
రోజు వరకు ఆ సమాధిని జాగ్రత్తగా కాపలా కాయమని
ఆజ్ఞాపించండి. అలా చెయ్యకపోతే అతని శిష్యులు
వచ్చి అతని దేహాన్ని దొంగిలించి, ‘అతడు బ్రతికాడు’
అని ప్రజలతో చెప్పవచ్చు. ఈ చివరి మోసం మొదటి
మోసం కన్నా ఘోరంగా ఉంటుంది” అని అన్నారు.
65పిలాతు, “భటుల్ని తీసుకు వెళ్ళండి. వాళ్ళు
సమాధిని జాగ్రత్తగా కాపలా కాయటం మీ బాధ్యత”
అని చెప్పాడు. 66వాళ్ళు వెళ్ళి రాతికి ముద్రవేసి భటుల్ని
ఆ సమాధికి కాపలా ఉంచి దాన్ని భద్రం చేసారు.

యేసు బ్రతికి రావటం

(మార్కు 16:1-8; లూకా 24:1-12; యోహాను 20:1-10)

28 విశ్రాంతి రోజు గడిచింది. ఆదివారం సూర్యో
దయమవుతుండగా మగ్దలేనే మరియ,
యింకొక మరియ సమాధిని చూడటానికి వెళ్ళారు.
2అప్పుడు ఒక భూకంపం వచ్చింది. పరలోకం
నుండి ప్రభువు దూత వచ్చి ఆ సమాధి దగ్గరకు
వెళ్ళాడు. ఆ రాతిని దొర్లించి దాని మీద కూర్చొన్నాడు.
3ఆ రూపం మెరుపులా ఉంది. అతని దుస్తులు మంచు
వలె తెల్లగా ఉన్నాయి. 4సమాధిని కాపలా కాస్తున్న
భటులు అతన్ని చూసి భయపడి వణికి పోయి, చని
పోయిన వాళ్ళలా అయ్యారు. 5ఆ దేవదూత, స్త్రీలతో
ఈ విధంగా అన్నాడు, “భయపడకండి, సిలువకు
వేయబడిన యేసు కోసం మీరు చూస్తున్నారని నాకు
తెలుసు. 6ఆయనిక్కడ లేడు. ఆయన తాను చెప్పినట్లు
బ్రతికి వచ్చాడు. ఆయన్ని పడుకోబెట్టిన స్థలాన్ని
చూడండి. 7ఆ తదుపరి వెంటనే వెళ్ళి ఆయన
శిష్యులతో, ‘ఆయన బ్రతికి వచ్చాడు. మీకన్నా ముందే
గలిలయకు వెళ్ళ బోతున్నాడు. మీరు ఆయన్ని
అక్కడ కలుసుకొంటారు’ అని చెప్పండి. నేను
చెప్పవలసింది చెప్పాను.”
8ఆ స్త్రీలు ఆయన శిష్యులకు చెప్పాలని సమాధి
దగ్గరనుండి భయంతో, ఆనందంతో పరుగెత్తికొంటూ
వెళ్ళారు. 9యేసు వాళ్ళను కలుసుకొని, “శుభం!”
అని అన్నాడు. వాళ్ళు ఆయన దగ్గరకు వచ్చి ఆయన
కాళ్ళపై బడి ఆయనకు మ్రొక్కారు. 10అప్పుడు యేసు
వాళ్ళతో, “భయపడకండి. వెళ్ళి నా సోదరులతో
గలిలయకు వెళ్ళమని చెప్పండి. వాళ్ళు అక్కడ నన్ను
కలుసుకొంటారు” అని అన్నాడు.

ప్రధానయాజకులు భటుల్ని అబద్ధమాడమని కోరటం

11ఆ స్త్రీలు వెళ్ళి పొయ్యారు. అదే సమయంలో
కొంతమంది భటులు పట్టణంలోకి వెళ్ళి జరిగినదంతా
ప్రధానయాజకులతో చెప్పారు. 12ప్రధాన యాజ
కులు పెద్దల్ని కలుసుకొని ఒక కుట్ర పన్నారు. వాళ్ళు
భటులకు పెద్ద మొత్తాలిస్తూ వాళ్ళతో, 13“అతని
శిష్యులు, ‘మేము రాత్రి వేళ నిద్రిస్తుండగా వచ్చి అతని
దేహాన్ని దొంగిలించుకు పొయ్యారు’ అని చెప్పండి.
14ఈ వార్త రాష్ట్రపాలకునిదాకా వెళ్తే అతణ్ణి శాంత పరచి
మీకు కష్టం కలుగకుండా మేము చూస్తాము” అని
అన్నారు.15భటులు డబ్బు తీసుకొని వాళ్ళు చెప్పినట్లు
చేసారు. ఈ కథ బాగా వ్యాపించి ఈ నాటికీ వాడుకలో
ఉంది. 16ఆ తర్వాత ఆ పదకొండుగురు శిష్యులు గలి
లయకు వెళ్ళి, యేసు చెప్పిన కొండ మీదికి వెళ్ళారు.
17అక్కడ యేసును చూసి ఆయన ముందు సాష్టాంగ
పడ్డారు. కాని వాళ్ళలో కొందరు సందేహించారు
18అప్పుడు యేసు వాళ్ళ దగ్గరకు వచ్చి, “పరలో
కంలో, భూమ్మీదా ఉన్న అధికారమంతా దేవుడు నాకి
చ్చాడు. 19అందువల్ల అన్ని దేశాలకు వెళ్ళి, వాళ్ళను
శిష్యులుగా చెయ్యండి. తండ్రి పేరిట, కుమారుని
పేరిట, పవిత్రాత్మ పేరిట వాళ్ళకు బాప్తిస్మము
యివ్వండి. 20నేను మీకాజ్ఞాపించినవన్నీ వాళ్ళను ఆచ
రించమని బోధించండి. నేను అన్ని వేళలా ఈ
యుగాంతం దాకా మీ వెంట ఉంటాను” అని అన్నాడు.

మార్కు సువార్త

సువార్త ప్రారంభం
(*మత్తయి 3:1-12; లూకా 3:1-9, 15-17;*
యోహాను 1:19-28)

1 దేవుని కుమారుడైన* యేసు క్రీస్తును గురించి
సువార్త ప్రారంభం 2యెషయా ప్రవక్త వ్రాసిన
గ్రంథంలో ఈ విధంగా వ్రాయబడి ఉంది:

> "ఇతడు నా దూత. ఇతణ్ణి నీకన్నా ముందు పంపుతాను, ఇతడు నీ కోసం దారి సిద్ధం చేస్తాడు."
>
> *మలాకీ 3:1*

> 3 "'ప్రభువు మార్గాన్ని సిద్ధం చేయుము, అతని కోసం చక్కటిదారుల్ని, వేయుము' అని అరణ్య ప్రాంతంలో ఒక వ్యక్తి కేక వేయుచున్నాడు."
>
> *యెషయా 40:3*

4కనుక యోహాను ప్రజలకు ఎడారి ప్రాంతంలో
బాప్తిస్మమిచ్చాడు. పాపపరిహారార్థం మారుమనస్సు
పొందటం, బాప్తిస్మము పొందటం అవసరమని వాళ్ళకు
ప్రకటించాడు. 5యూదయ దేశంలోని ప్రజలు,
యెరూషలేములోని ప్రజలు అతని దగ్గరకు వెళ్ళారు.
తాము చేసిన పాపాలను చెప్పుకొన్నారు. అతడు
వాళ్ళకు యొర్దాను నదిలో బాప్తిస్మం* ఇచ్చాడు.
6యోహాను ఒంటె వెంట్రుకలతో చేసిన దుస్తుల్ని
వేసుకొనేవాడు. నడుముకు తోలుదట్టీ కట్టుకొనే
వాడు. మిడుతల్ని, అడవి తేనెను తింటూ జీవించే
వాడు. 7అతడు ప్రకటించిన సందేశం ఇది, "నా తర్వాత
నాకన్నా శక్తివంతుడైన వాడు వస్తాడు. నేను వంగి
అతని చెప్పులు విప్పే అర్హత కూడా నాకు లేదు.
8నేను మీకు నీళ్ళతో బాప్తిస్మము యిస్తున్నాను. కాని
అయన మీకు పవిత్రాత్మతో బాప్తిస్మమిస్తాడు."

యేసు బాప్తిస్మము పొందటం
(*మత్తయి 3:13-17; లూకా 3:21-22*)

9ఆ రోజుల్లో, గలిలయలోని నజరేతు పట్టణానికి
చెందిన యేసు వచ్చాడు. యోహాను ఆయనకు
యొర్దాను నదిలో బాప్తిస్మము యిచ్చాడు. 10యేసు
నీటి నుండి బయటికి వస్తుండగా ఆకాశం తెరుచుకొని
అందులో నుండి పవిత్రాత్మ ఒక పావురంలా తన
మీదికి దిగిరావడం ఆయన గమనించాడు.
11పరలోకం నుండి ఒక స్వరము, "నీవు నా ప్రియ
కుమారుడవు. నీవంటే నాకెంతో ఆనందం!" అని
అన్నది.
12వెంటనే దేవుని ఆత్మ యేసును ఎడారి ప్రాంతా
నికి తీసుకు వెళ్ళాడు. 13ఆయన అక్కడ నలభై రోజులు
న్నాడు. సైతాను ఆయన్ని పరీక్షించాడు. ఆయన
మృగాల మధ్య జీవించాడు. దేవదూతలు ఆయనకు
సపర్యలు చేసారు.

మొదటి శిష్యులు
(*మత్తయి 4:12-22; లూకా 4:14-15; 5:1-11*)

14యోహాను చెరసాలలో వేయబడ్డాడు. యేసు
గలిలయకు వెళ్ళి దేవుని సువార్తను ప్రకటించాడు.
15ఆయన, "దేవుని రాజ్యం వస్తుంది. ఆ సమయం
దగ్గరకు వచ్చింది. మారుమనస్సు పొంది సువార్తను
విశ్వసించండి" అని ప్రకటించాడు.
16యేసు గలిలయ సముద్రం ఒడ్డున నడుస్తూ
ఉన్నాడు. ఆయన చేపలు పట్టేవాళ్ళైన సీమోను
మరియు అతని సోదరుడు అంద్రెయ వల వేయటం
చూసాడు.
17యేసు వాళ్ళతో, "నన్ను అనుసరించండి. మీరు
మనుష్యులను పట్టుకొనేటట్లు చేస్తాను" అని అన్నాడు.
18వాళ్ళు వెంటనే తమ వలల్ని వదిలి ఆయన్ని
అనుసరించారు.
19ఆయన కొంతదూరం వెళ్ళాక జెబెదయి కుమా
రుడైన యాకోబు, అతని సోదరుడు యోహాను పడ
వలో ఉండటం చూసాడు. వాళ్ళు వల సిద్ధం చేసు
కొంటూ ఉన్నారు. 20యేసు వాళ్ళను పిలిచాడు.
వాళ్ళు తమ తండ్రి జెబెదయిని పనివాళ్ళతో అక్కడే
పడవలో వదిలివేసి యేసును అనుసరించారు.

కుమారుడైన కొన్ని ప్రతుల్లో 'దేవుని కుమారుడు' అని లేదు.

బాప్తిస్మము ఇది గ్రీకు పదము. ఇంగ్లీషులో దీని అర్థం ప్రత్యేకమైన నీటిమునక బాప్తిస్మము.

యేసు దయ్యాన్ని విడిపించటం

(లూకా 4:31-37)

21అంతా కలిసి కపెర్నహూము అనే పట్టణానికి
వెళ్ళారు. విశ్రాంతి రోజు వచ్చింది. యేసు సమాజ
మందిరానికి వెళ్ళి బోధించటం మొదలు పెట్టాడు.
22శాస్త్రులవలే కాకుండా అధికారమున్న వానిలా బోధిం
చాడు. కనుక ప్రజలు ఆయన బోధన విని ఆశ్చర్య
పడ్డారు. 23అదే సమయంలో దయ్యం పట్టిన వాడొకడు
ఆ సమాజమందిరానికి వచ్చాడు. 24వాడు, "నజరేయు
డవైన యేసూ! మాతో నీకేం పని? మమ్మల్ని నాశనం
చెయ్యటానికి వచ్చావా? నీవెవరవో నాకు తెలుసు.
నీవు దేవుని పరిశుద్ధుడవు" అని అన్నాడు.
25యేసు, "నోరుమూసికో వాని నుండి బయటకు
రా!" అని గద్దిస్తూ అన్నాడు. 26ఆ దయ్యం వాణ్ణి వణి
కించి పెద్దకేక పెడుతూ వానినుండి బయటికి వచ్చింది.
27ప్రజలందరూ చాలా ఆశ్యర్యపడ్డారు. వాళ్ళు, "ఇదే
మిటి? కొత్తబోధనా? పైగా అధికారంతో బోధిస్తు
న్నాడే! దయ్యాలను ఆజ్ఞాపిస్తే అవికూడా విధేయతతో
ఆయనకు లోబడుతున్నవి!" అని పరస్పరం మాట్లాడు
కున్నారు. 28గలిలయ ప్రాంతాల్లో ఉన్న వాళ్ళకందరికి
ఆయన గురించి తెలిసిపోయింది.

యేసు అనేకులకు నయం చెయ్యటం

(మత్తయి 8:14-17; లూకా 4:38-41)

29వాళ్ళు సమాజమందిరం వదిలి నేరుగా యాకోబు
మరియు యోహానులతో కలిసి సీమోను మరియు
అంద్రెయల ఇంటికి వెళ్ళారు. 30సీమోను అత్త
జ్వరంతో మంచం పట్టివుంది. ఆమెను గురించి వాళ్ళు
యేసుతో చెప్పారు. 31ఆయన ఆమెను సమీపించి
చేయి పట్టుకొని లేపి కూర్చోబెట్టాడు. జ్వరం ఆమెను
వదిలిపోయింది. ఆమె వెంటనే వాళ్ళకు సపర్యలు
చెయ్యటం మొదలు పెట్టింది.
32ఆ రోజు సాయంత్రం సూర్యాస్తమయం కాగానే
ప్రజలు వ్యాధిగ్రస్తుల్ని, దయ్యంపట్టిన వాళ్ళను, యేసు
దగ్గరకు పిలుచుకు వచ్చారు. 33ఆ ఊరంతా
ఆయనవున్న యింటిముందు చేరుకుంది. 34రకరకాల
వ్యాధులున్న వాళ్ళకు యేసు నయం చేసాడు. ఎన్నో
దయ్యాలను విడిపించాడు. ఆ దయ్యాలకు తానెవరో
తెలుసు కనుక ఆయన వాటిని మాట్లాడ నివ్వలేదు.

యేసు ఏకాంతంగా ప్రార్థించటం

(లూకా 4:42-44)

35యేసు తెల్లవారుఝామున ఇంకా చీకటియుండ
గానే లేచి యిల్లు వదిలి ఎడారి ప్రదేశానికి వెళ్ళి, అక్కడ
ప్రార్థించాడు. 36సీమోను మరియు అతని సహచరులు
యేసును వెతకటానికి వెళ్ళారు. 37ఆయన్ని చూసి
వాళ్ళు, "అంతా మీకోసం వెతుకుతున్నారు" అని
అన్నారు. 38యేసు సమాధానం చెబుతూ, "ఇతర
గ్రామాలకు వెళ్దాం రండి. అక్కడ కూడా ప్రకటించాలని
నా అభిలాష, నేను వచ్చింది కూడా అందుకే కదా!"
అని అన్నాడు. 39ఆయన గలిలయ ప్రాంతమంతా
పర్యటన చేసి అక్కడి సమాజమందిరాల్లో ప్రకటిం
చాడు. దయ్యాలను వదిలించాడు.

కుష్ఠరోగి

(మత్తయి 8:1-4; లూకా 5:12-16)

40ఒక కుష్ఠరోగి ఆయన దగ్గరకు వచ్చి మోకరిల్లి,
"మీరు దయతలిస్తే నయం చెయ్యగలరు" అని వేడు
కున్నాడు.
41యేసుకు జాలివేసింది. తన చేయి జాపి, "సరే
దయ చూపుతాను!" అని అంటూ అతణ్ణి తాకాడు.
42వెంటనే కుష్ఠరోగం అతన్ని వదిలిపోయింది. అతనికి
నయమైంది.
43అతణ్ణి పంపివేస్తూ, "ఈ విషయం ఎవ్వరికీ
చెప్పకుండా జాగ్రత్తపడు. 44కాని వెళ్ళి మీ యాజకునికి
చూపు. మోషే ఆజ్ఞాపించిన బలి యిచ్చి నీవు శుద్ధి
అయినట్లు రుజువు చేసుకో" అని గట్టిగా చెప్పాడు.
45కాని అతడు వెళ్ళి అందరికి చెప్పాడు. ఆ కారణంగా
యేసు ఆ గ్రామాన్ని బహిరంగంగా ప్రవేశించ లేకపో
య్యాడు. గ్రామాల వెలుపల అరణ్య ప్రదేశాల్లో బస
చేసాడు. అయినా ప్రజలు అన్ని ప్రాంతాలనుండి
అయన దగ్గరకు వచ్చారు.

పక్షవాత రోగికి నయం చెయ్యటం

(మత్తయి 9:1-8; లూకా 5:17-26)

2 కొద్ది రోజుల తర్వాత యేసు మళ్ళీ కపెర్న
హూము పట్టణానికి వెళ్ళాడు. ఆయన ఇంటికి
వచ్చాడన్న వార్త ప్రజలకు తెలిసింది. 2చాలా మంది
ప్రజలు సమావేశం అవటం వల్ల స్థలం చాలలేదు.
తలుపు అవతల కూడా స్థలం లేకపోయింది. యేసు
వాళ్ళకు ఉపదేశిస్తూ ఉన్నాడు. 3ఇంతలో నలుగురు
మనుష్యులు ఒక పక్షవాత రోగిని మోసికొని అక్కడికి
తీసుకు వచ్చారు. 4చాలామంది ప్రజలుండటం వల్ల
రోగిని యేసు ముందుకు తీసుకు రాలేకపోయారు.
అందువల్ల వాళ్ళు యేసువున్న గది పైకప్పు తెరచి,
ఆ పక్షవాత రోగిని, అతడు పడుకొని ఉన్న చాపతో
సహా ఆ సందు ద్వారా యేసు ముందుకు దించారు.
5యేసు వాళ్ళ విశ్వాసాన్ని చూసి పక్షవాత రోగితో,
"కుమారుడా! నీ పాపాలు క్షమించబడ్డాయి!" అని
అన్నాడు.
6అక్కడే కూర్చొని ఉన్న కొందరు శాస్త్రులు
తమలో తాము ఈ విధంగా అనుకొన్నారు. 7"ఇతడెం
దుకు ఈ విధంగా అంటున్నాడు? ఇది దైవ దూషణ

కాదా? దేవుడు తప్ప వేరెవ్వరు పాపాల్ని క్షమించ
గలరు?” అని అనుకొన్నారు.
8వాళ్ళు తమ మనస్సులో ఈ విధంగా ఆలోచిస్తు
న్నారని యేసు మనస్సు తక్షణమే గ్రహించింది. ఆయన
వాళ్ళతో, “మీరు దీన్ని గురించి ఆ విధంగా ఎందుకు
ఆలోచిస్తున్నారు? 9ఏది సులభం? పక్షవాత రోగితో,
‘నీ పాపాలు క్షమించబడ్డాయి!’ అని అనటం సులభమా
లేక, ‘నీ చాప తీసుకొని నడిచి వెళ్ళు!’ అని అనటం
సులభమా? 10భూలోకంలో పాపాలు క్షమించే అధి
కారం మనుష్య కుమారునికి ఉందని మీరు తెలుసు
కోవాలి!” అని అంటూ, పక్షవాత రోగితో, 11“నేను
చెబుతున్నాను, లేచి నీ చాప తీసుకొని యింటికి
వెళ్ళు!” అని అన్నాడు. 12వెంటనే ఆ పక్షవాత రోగి
లేచి నిలబడి తన చాప తీసుకొని అందరూ చూస్తుండగా
నడుస్తూ వెళ్ళి పోయాడు. ఇది చూసి అక్కడున్న
వాళ్ళందరూ ఆశ్చర్యపడ్డారు. “మేము ఇలాంటిది
ఎన్నడూ చూడలేదు!” అని అంటూ దేవుణ్ణి
స్తుతించారు.

మత్తయిని పిలవటం

(మత్తయి 9:9-13; లూకా 5:27-32)

13యేసు మళ్ళీ సముద్రం ఒడ్డుకు వెళ్ళాడు.
చాలామంది ప్రజలు ఆయన చుట్టూ చేరారు. ఆయన
వాళ్ళకు బోధించటం మొదలుపెట్టాడు. 14అక్కడి
నుండి బయలుదేరి ముందుకు నడుస్తూండగా అల్ఫయి
కుమారుడైన లేవి* పన్నులు వసూలు చేసే పాకలో
కూర్చొని వుండటం చూసాడు. యేసు అతనితో,
“నా వెంటరా” అని అన్నాడు. లేవి లేచి ఆయన్ని
అనుసరించాడు.
15యేసు, ఆయన శిష్యులు లేవి యింట్లో భోజనం
చేస్తూ ఉన్నారు. ఆయనతో సహా చాలామంది పన్నులు
వసూలు చేసేవాళ్ళు, పాపం చేసిన వాళ్ళు భోజనం
చేస్తూ ఉన్నారు. వీళ్ళలో చాలామంది యేసు
అనుచరులు. 16పరిసయ్యులలోని శాస్త్రులు యేసు
పాపం చేసిన వాళ్ళతో, పన్నులు వసూలు చేసే
వాళ్ళతో భోజనం చెయ్యటం చూసారు. వాళ్ళు
ఆయన శిష్యులతో, “ఆయన పాపం చేసిన వాళ్ళతో,
పన్నులు వసూలు చేసే వాళ్ళతో ఎందుకు కలసి
తింటాడు?” అని అడిగారు.
17ఇది విని యేసు వాళ్ళతో, “ఆరోగ్యంగా ఉన్న
వాళ్ళకు వైద్యుని అవసరం ఉండదు. రోగంతో ఉన్న
వాళ్ళకే వైద్యుని అవసరం ఉంటుంది. నేను నీతిమంతు
లను పిలవటానికి రాలేదు. పాపులను పిలవటానికి
వచ్చాను” అని అన్నాడు.

ఉపవాసాలను గురించి ప్రశ్న

(మత్తయి 9:14-17; లూకా 5:33-39)

18యోహాను శిష్యులు, పరిసయ్యులు, ఉపవాసాలు
చేస్తూ ఉంటారు. కొందరు యేసు దగ్గరకు వచ్చి,
“యోహాను శిష్యులు, పరిసయ్యుల శిష్యులు
ఉపవాసాలు చేస్తారు కదా! మీ శిష్యులు ఎందుకు
చెయ్యరు?” అని అడిగారు.
19యేసు, “పెళ్ళికుమారుడు వాళ్ళతో ఉన్నంత
కాలం వాళ్ళు ఉపవాసం చెయ్యరు. 20కాని, వాళ్ళనుండి
పెళ్ళికుమారుణ్ణి తీసుకు వెళ్ళేరోజు వస్తుంది. ఆ రోజు
వాళ్ళు ఉపవాసం చేస్తారు” అని అన్నాడు. 21“పాత
వస్త్రంపై ఉన్న చిరుగుకు క్రొత్త వస్త్రంతో ఎవరు
కుడ్తారు? అలా చేస్తే క్రొత్త వస్త్రం గుంజుకుపోయి
మొదటి చిరుగు ఇంకా పెద్దదౌతుంది. 22పాతతోలు
సంచుల్లో క్రొత్త ద్రాక్షారసం ఎవరూ దాచరు. అలా
దాస్తే క్రొత్త ద్రాక్షారసం ఆ తోలు సంచిని చినిగేటట్లు
చేస్తుంది. తోలుసంచీ, ద్రాక్షారసం రెండూ నాశన
మౌతాయి. అందువల్ల క్రొత్త ద్రాక్షారసం క్రొత్త తోలు
సంచుల్లోనే దాచాలి” అని కూడా యేసు అన్నాడు.

విశ్రాంతి రోజుకు ప్రభువు

(మత్తయి 12:1-8; లూకా 6:1-5)

23ఒక విశ్రాంతి రోజు యేసు పొలాల ద్వారా
వెళ్తూవున్నాడు. ఆయన శిష్యులు కూడా ఆయన
వెంటే ఉన్నారు. వాళ్ళు తినటానికి కొన్ని ధాన్యపు
కంకుల్ని త్రుంచారు. 24పరిసయ్యులు ఆయనతో,
“అదిగో చూడండి! వాళ్ళు విశ్రాంతి రోజు చేయ
కూడని పని ఎందుకు చేస్తున్నారు?” అని అడిగారు.
25యేసు, “దావీదు, అతని అనుచరులు ఆకలితో
ఉన్నప్పుడు వాళ్ళకు ఆహారం కావలసివచ్చింది.
అప్పుడు దావీదు ఏం చేసాడో మీరు ఎన్నడూ
చదవలేదా? 26అబ్యాతారు ప్రధానయాజకుడుగా ఉన్న
కాలంలో దావీదు దేవాలయంలోకి ప్రవేశించి దేవుని
సముఖమున పెట్టిన రొట్టె తీసుకొని, తానుతిని, తన
సహచరులకు కూడా కొంత యిచ్చాడు. ఈ రొట్టెను
యాజకులు తప్ప యితరులు తినకూడదు” అని
అన్నాడు.
27యేసు వాళ్ళతో మళ్ళీ ఈ విధంగా అన్నాడు:
“విశ్రాంతి రోజు మానవుని కోసం సృష్టింపబడింది.
కాని మానవుడు విశ్రాంతి రోజు కోసం సృష్టింపబడ
లేదు. 28అందువల్ల మనుష్యకుమారునికి విశ్రాంతి
రోజుపై కూడా అధికారం ఉంది.”
3 ఒక రోజు యేసు సమాజమందిరానికి వెళ్ళాడు.
అక్కడ చెయ్యి ఎండిపోయిన వాడొకడు
ఉన్నాడు. 2అక్కడున్న వాళ్ళలో కొందరు, యేసు
ఆ చేయి ఎండిపోయిన వానికి విశ్రాంతి రోజు నయం
చేస్తాడేమో చూడాలని జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు.

లేవి లేవికి ఇంకొక పేరు మత్తయి.

అలా చేస్తే ఆయనపై నేరం మోపాలని వాళ్ళ ఉద్దేశ్యం.
3యేసు ఆ చేయిపడిపోయిన వానితో, "అందరి
ముందుకి వచ్చి నిలుచో" అని అన్నాడు.
4అప్పుడు యేసు అక్కడున్న వాళ్ళతో, "విశ్రాంతి
రోజున మంచి చెయ్యటం ధర్మమా? లేక చెడు
చేయటం ధర్మమా? ప్రాణాన్ని రక్షించటం ధర్మమా
లేక చంపటం ధర్మమా?" అని అన్నాడు. కాని దానికి
వాళ్ళు ఏ సమాధానమూ చెప్పలేదు.
5ఆయన కోపంతో చుట్టూ చూసాడు. వాళ్ళవి
కఠిన హృదయాలైనందుకు ఎంతో దుఃఖిస్తూ, ఆ
చేయి ఎండిపోయిన వానితో, 'నీ చేయి చాపు' అని
అన్నాడు. వాడు చేయి చాపాడు. వెంటనే అతని
చేయి పూర్తిగా నయమైపోయింది. 6ఆ తర్వాత పరిస
య్యులు బయటికి వెళ్ళి, హేరోదీయులతో కలిసి
యేసును చంపాలని కుట్రపన్నటం మొదలు పెట్టారు.

ప్రజలు యేసును అనుసరించటం

7యేసు తన శిష్యులతో కలిసి సముద్రం దగ్గరకు
వెళ్ళాడు. గలిలయ నుండి చాలా మంది ప్రజలు
ఆయన్ని అనుసరించారు. 8యేసు చేస్తున్నవన్నీ విని
చాలామంది ప్రజలు యూదయ నుండి, యెరూష
లేము నుండి, ఇదూమియ నుండి, యొర్దాను నది
అవతలి వైపునున్న ప్రాంతాలనుండి, తూరు, సీదోను
పట్టణాల చుట్టూవున్న ప్రాంతాలనుండి ఆయన
దగ్గరకు వచ్చారు. 9చాలామంది ప్రజలు ఉండటం
వల్ల వాళ్ళు తనను త్రోయ కుండా ఉండాలని యేసు
తన శిష్యులతో ఒక చిన్న పడవను తన కోసం సిద్ధం
చేయమని చెప్పాడు. 10ఆయన చాలామందికి నయం
చేసాడు. అందువల్ల రోగాలున్నవాళ్ళు ఆయన్ని తాకా
లని ముందుకు త్రోసుకుంటూ వస్తూ ఉన్నారు.
11చెడు ఆత్మలు ఆయన్ని చూసినప్పుడల్లా ఆయన
ముందుపడి బిగ్గరగా, "నీవు దేవుని కుమారుడివి" అని
కేకలు వేసేవి. 12యేసు తానెవరో ఎవ్వరికీ చెప్పవద్దని
ఆ ప్రజల్ని గట్టిగా ఆజ్ఞాపించాడు.

పన్నెండు మంది అపొస్తలుల్ని నియమించటం

(మత్తయి 10:1-4; లూకా 6:12-16)

13యేసు కొండపైకి వెళ్ళి తనకు కావలసిన
వాళ్ళను పిలిపించాడు. వాళ్ళు ఆయన దగ్గరకు
వెళ్ళారు. 14ఆయన పన్నెండుగురిని తన అపొస్తలులుగా
నియమించాడు. వాళ్ళు తనతో ఉండాలని, ప్రకటించ
టానికి వాళ్ళను ప్రపంచంలోకి పంపాలని ఆయన
ఉద్దేశ్యం. 15దయ్యాలను వదిలించే అధికారం వాళ్ళ
కిచ్చాడు. 16ఆయన నియమించిన పన్నెండుగురు అపో
స్తలుల పేర్లు యివి: సీమోను, ఇతనికి పేతురు అనే
పేరునిచ్చాడు. 17జెబెదయి కుమారులైన యాకోబు
అతని సోదరుడు యోహాను, వీళ్ళకు బోయనేర్గెసు
అనే పేరునిచ్చాడు. బోయనేర్గెసు అంటే "ఉరుముకు
పుత్రులు" అని అర్థం.
18అంద్రెయ, ఫిలిప్పు, బర్తొలొమయి, మత్తయి,
తోమా, అల్ఫయి కుమారుడు యాకోబు, తద్దయి,
జెలటు అని పిలవబడే సీమోను, 19యేసుకు ద్రోహం
చేసిన యూదా ఇస్కరియోతు.

యేసు మరియు బయల్జెబూలు

(మత్తయి 12:22-32; లూకా 11:14-23; 12:10)

20ఆ తర్వాత యేసు యింటికి వెళ్ళాడు. మళ్ళీ
ప్రజలు సమావేశమయ్యారు. దీనితో ఆయనకు,
ఆయన శిష్యులకు తినటానికి కూడా సమయం దొరక
లేదు. 21ప్రజలు 'ఆయనకు మతిపోయింది' అని
అంటూ ఉండటం వల్ల ఆయన బంధువులు ఆయన
భారం వహించటానికి వచ్చారు.
22యెరూషలేము నుండి వచ్చిన శాస్త్రులు, "అతనికి
బయల్జెబూలు దయ్యం పట్టింది. దయ్యాల రాజు
సహాయంతో అతడు దయ్యాలను వదిలిస్తున్నాడు"
అని అన్నారు.
23అందువల్ల యేసు వాళ్ళను గురించి, ఉపమా
నాలు ఉపయోగించి వారితో ఈ విధంగా అన్నాడు:
"సైతాను తనను తాను ఏవిధంగా పారద్రోలుతాడు?
24ఏ రాజ్యంలో చీలికలు వస్తాయో ఆ రాజ్యం నిలువదు.
25కుటుంబంలో చీలికలు వస్తే ఆ కుటుంబం నిలు
వదు. 26సైతాను తనకు తాను విరోధి అయి తన
అధికారంతో చీలికలు తెచ్చుకొంటే ఆ సైతాను
నిలవడు. వాని అధికారం అంతమౌతుంది. 27నిజానికి
బలవంతుని యింట్లోకి వెళ్ళి అతని వస్తువుల్ని దోచు
కోవాలనుకొంటే మొదట ఆ బలవంతుణ్ణి కట్టి
వేయవలసి వస్తుంది. అప్పుడే ఆ యింటిని దోచు
కోగల్గుతాడు. 28నేను నిజం చెబుతున్నాను. మానవులు
చేసిన అన్ని పాపాలను, వాళ్ళ దూషణలను, దేవుడు
క్షమిస్తాడు. 29కాని పవిత్రాత్మను దూషించిన వాణ్ణి
దేవుడు ఎప్పటికి క్షమించడు. అతణ్ణి శాశ్వతమైన పాపం
చేసిన వానిగా పరిగణిస్తాడు."
30ధర్మశాస్త్రపండితులు తనలో దురాత్మ ఉందని
అనటం వలన ఆయన పై విధంగా అన్నాడు.

యేసు తల్లి, సోదరులు

(మత్తయి 12:46-50; లూకా 8:19-21)

31యేసు తల్లి, ఆయన సోదరులు అక్కడికి
వచ్చారు. బయటే నిలుచుని యేసును పిలవమని ఒకణ్ణి
లోపలికి పంపారు. 32యేసు చుట్టూ జనసమూహం
ఉంది. వాళ్ళు ఆయనతో, "మీ తల్లి, సోదరులు
మీకోసం అడుగుతూ బయట నిలుచున్నారు" అని
అన్నారు. 33"ఎవరు నా తల్లి? ఎవరు నా సోదరులు?"
అని అంటూ 34చుట్టూ కూర్చున్న వాళ్ళ వైపు చూసి,

"వీరే నా తల్లి, నా సోదరులు. 35దైవేచ్ఛానుసారం
నడుచుకొనే వాళ్ళు నా సోదరులు, నా అక్కచెల్లెండ్లు,
నా తల్లి" అని అన్నాడు.

రైతు ఉపమానం
(మత్తయి 13:1-9; లూకా 8:4-8)

4 ఒక రోజు యేసు సముద్రం దగ్గర బోధించటం
మొదలుపెట్టాడు. ఆయన చుట్టూ చాలమంది
ప్రజలు చేరటం వల్ల ఆయన పడవనెక్కి కూర్చొని
నీళ్ళలోకి వెళ్ళాడు. ప్రజలు ఒడ్డున ఉన్నారు. 2ఆయన
ఉపమానాలు ఉపయోగిస్తూ వాళ్ళకు చాలా విషయాలు
బోధించాడు. ఆ విధంగా బోధిస్తూ, 3"వినండి! ఒక
రైతు విత్తనాలు చల్లటానికి వెళ్ళాడు. 4అతడు విత్తన
ములు చల్లుతుండగా కొన్ని దారి ప్రక్కన పడ్డాయి.
వాటిని పక్షులు తినివేసాయి. 5మరికొన్ని మట్టి
ఎక్కువగా లేని రాతి నేలపై పడ్డాయి. మట్టి ఎక్కువగా
లేనందువల్ల అవి త్వరగా మొలకెత్తాయి. 6కాని
సూర్యుడు రాగానే అవి ఆ వేడికి వాడిపోయాయి.
వాటికి వేర్లు పెరగనందువల్ల అవి ఎండిపొయ్యాయి.
7మరికొన్ని విత్తనాలు ముళ్ళ మొక్కల మధ్య పడ్డాయి.
ఆ ముళ్ళ మొక్కలు పెరిగి ధాన్యపుమొక్కలను అణచి
వేయటం వల్ల వాటికి ధాన్యం పండలేదు. 8మరికొన్ని
విత్తనాలు సార వంతమైన భూమ్మీద పడ్డాయి. అవి
మొలకెత్తి పెరిగి, ముప్పై వంతుల, అరవై వంతుల,
నూరువంతుల పంటను కూడా యిచ్చాయి."

9ఈ విధంగా చెప్పి యేసు, "చెవులున్న వాడు
విననీ!" అని అన్నాడు.

10ఆయన ఏకాంతంగా ఉన్నప్పుడు ఆయన
పన్నెండుగురు శిష్యులు ఆయన చుట్టూ ఉన్న మిగతా
వాళ్ళు ఆ ఉపమానాన్ని గురించి అడిగారు.

11ఆయన వాళ్ళతో, "దేవుని రాజ్యంయొక్క
రహస్య జ్ఞానాన్ని మీకు చెప్పాను. కాని యితరులకు
ఈ జ్ఞానం ఉపమానాల ద్వారా చెబుతాను.
12ఎందుకంటే,

'వాళ్ళు ఎప్పుడూ చూస్తారు కాని ఏదీ
గ్రహించరు. అన్నీ వింటారు కాని ఒక్కటీ
అర్థం చేసుకోరు. వాళ్ళు అలా చేస్తే దేవుని
వైపు మళ్ళవచ్చు దేవుడు వాళ్ళను
క్షమిస్తాడు.'"

యెషయా 6:9-10

రైతు ఉపమానానికి యేసు అర్థం చెప్పటం
(మత్తయి 13:18-23; లూకా 8:11-15)

13యేసు వాళ్ళతో ఈ విధంగా అన్నాడు: "మీకీ
ఉపమానం అర్థం కాలేదా? మరి మిగతా ఉపమానాల్ని
ఎలా అర్థం చేసుకొంటారు? 14రైతు , దైవ సందేశాన్ని
విత్తుతున్నవాడు. 15కొందరు వ్యక్తులు దారి మీది మట్టి
లాంటి వాళ్ళు. వీళ్ళలో విత్తనం నాటిన వెంటనే,
అంటేవాళ్ళు విన్న వెంటనే, సైతాను వచ్చి వాళ్ళలో
నాట బడిన దైవసందేశాన్ని తీసుకువెళ్తాడు. 16మరి
కొందరు రాతినేలలాంటి వాళ్ళు. వీళ్ళు సందేశాన్ని
విని ఆనందంతో దాన్ని స్వీకరిస్తారు. 17కాని వాళ్ళు
సందేశాన్ని లోతైన జీవితంలోనికి నాటనివ్వరు. కొంత
కాలం మాత్రమే నిలుస్తుంది. ఆ సందేశం కారణంగా
కష్టంకాని, హింసకాని కలిగితే వాళ్ళువెంటనే దాన్ని
వదిలేస్తారు.

18మరి కొందరు ముళ్ళమొక్కలు మొలిచే
నేలలాంటి వాళ్ళు. వాళ్ళు దైవసందేశం వింటారు కాని
19ఈ జీవితం వల్ల కలిగే చింతలు, ధనం కలిగించే
మోసం, యితర వస్తువుల పట్ల వ్యామోహం, ఆ దైవ
సందేశాన్ని అణిచివేసి ఫలించ కుండా చేస్తాయి.
20ఇతరులు సారవంతమైన భూమిలాంటివాళ్ళు. కనుక
వీళ్ళు దైవసందేశాన్ని విని అంగీకరించి ఫలంపొందే
వాళ్ళు. కనుక వీళ్ళు ముప్పై, అరవై, నూరువంతుల
ఫలం ఫలిస్తారు."

దీపస్తంభం
(లూకా 8:16-18)

21ఆయన మళ్ళీ వాళ్ళతో ఈ విధంగా అన్నాడు:
"మీరు దీపాన్ని తెచ్చి స్తంభం మీద పెట్టకుండా మంచం
క్రింద లేక పాత్ర క్రింద పెడతారా? లేదు, దీపస్తంభం
మీద పెడతారు. 22దాచబడినవన్నీ బహిరంగమౌతాయి.
అన్ని రహస్యాలు బయటపడతాయి. 23వింటున్న మీరు
జాగ్రత్తగా వినండి."

24యేసు మళ్ళీ ఈ విధంగా అన్నాడు: "మీరు
విన్నదాన్ని జాగ్రత్తగా గమనించండి. మీరు ఏ కొలతతో
కొలిచి యిస్తారో అదే కొలతతో యింకా ఎక్కువగా
కొలిచి దేవుడు మీకిస్తాడు. 25వున్నవానికి దేవుడు
యింకా ఎక్కువగా యిస్తాడు. లేనివాని దగ్గరనుండి
అతని దగ్గర ఉన్నది కూడా తీసివేస్తాడు."

పెరిగే విత్తనం యొక్క ఉపమానం

26యేసు మళ్ళీ ఈ విధంగా అన్నాడు: "దేవుని
రాజ్యం ఈ విధంగా ఉంటుంది. ఒక వ్యక్తి విత్తనాల్ని
భూమ్మీద చల్లుతాడు. 27అవి రాత్రి, పగలు, అతడు
పడుకొని ఉన్నా, లేచివున్నా మొలకెత్తి పెరుగుతూ
ఉంటాయి. అవి ఏ విధంగా పెరుగుతున్నాయో అతనికి
తెలియదు.

28భూమి తనంతకు తానె ధాన్యాన్ని పండి స్తుంది.
మొదట మొలక వేసి ఆ తర్వాత కంకువేసి, ఆకంకి
నిండా ధాన్యం పండుతుంది. 29పంటకాలం వరకు ఆ
ధాన్యం పూర్తిగా పండి పోతుంది. వెంటనే, రైతు
కొడవలిపెట్టి కోస్తాడు."

ఆవగింజ ఉపమానం

(మత్తయి 13:31-32, 34-35; లూకా 13:18-19)

30ఆయన మళ్ళీ ఈ విధంగా అన్నాడు: "దేవుని
రాజ్యం ఏవిధంగా ఉందని చెప్పాలి? ఏ ఉపమానాన్ని
ఉపయోగించి దాన్ని వర్ణించాలి? 31అది ఆవగింజ
లాంటిది. మనం భూమిలో నాటే విత్తనాలన్నిటి కన్నా
అది చాలా చిన్నది. 32కాని ఆ ఆవగింజను నాటాక
తోటలో ఉన్న అన్ని మొక్కల కన్నా అది పెద్దగా
పెరుగుతుంది. దాని కొమ్మలు పెద్దగా ఉంటాయి.
గాలిలో ఎగిరే పక్షులు దాని నీడలో గూడుకట్టు
కొంటాయి."

33యేసు ఇలాంటి ఉపమానాల్ని ఎన్నో ఉపయో
గించి, దైవసందేశాన్ని వాళ్ళు అర్థం చేసుకొన్నంత
బోధించాడు. 34ఉపమానాల్ని ఉపయోగించకుండా
వాళ్ళకు ఏదీ బోధించ లేదు. కాని ఆయన తన
శిష్యులతో ఒంటరిగా ఉన్నప్పుడు వాళ్ళకు అన్నీ
వివరించి చెప్పాడు.

యేసు పెనుగాలిని అణచి వేయటం

(మత్తయి 8:23-27; లూకా 8:22-25)

35ఆ రోజు సాయంత్రం ఆయన తన శిష్యులతో,
"సముద్రం అవతలివైపుకు వెళ్దాం!" అని అన్నాడు.
36శిష్యులు, అక్కడ ఉన్న ప్రజా సమూహాన్ని వదిలి
పడవలో ఉన్న యేసును తమవెంట తీసుకు వెళ్ళారు.
మరికొన్ని పడవలు కూడా వాళ్ళను అనుసరించాయి.
37ఇంతలో తీవ్రమైన ఒక పెనుగాలి వీచింది. అలలు
రేగి ఆ పడవలోకి నీళ్ళు వచ్చాయి. పడవ నిండి
పోసాగింది. 38పడవ వెనుక వైపు యేసు తలక్రింద
ఒక దిండు పెట్టుకొని నిద్రపోతూ ఉన్నాడు. శిష్యులు
ఆయన్ని లేపి ఆయనతో, "బోధకుడా! మేము మునిగి
పోయినా మీకు చింతలేదా?" అని అన్నారు.

39ఆయన లేచి గాలిని, అలల్ని గద్దిస్తూ, "ఆగిపో,
నెమ్మదించు!" అని ఆజ్ఞాపించాడు. వెంటనే గాలి తీవ్రత
తగ్గిపోయింది. అంతటా శాంతం ఏర్పడింది.

40ఆయన తన శిష్యులతో, "మీరెందుకింత భయ
పడుతున్నారు? మీలో యింకా విశ్వాసం కలుగలేదా?"
అని అన్నాడు.

41వాళ్ళకు చాలా భయంవేసింది. తమలో తాము,
"ఎవరీయన? గాలి, అలలు కూడా ఆయన మాటకు
లోబడుతున్నాయే!" అని ఆశ్చర్యపడ్డారు.

దయ్యం పట్టినవానికి నయం చెయ్యటం

(మత్తయి 8:28-34; లూకా 8:26-39)

5 వాళ్ళు సముద్రం దాటి గెరాసేనుల ప్రాంతానికి
వెళ్ళారు. 2యేసు పడవ నుండి క్రిందికి దిగగానే
దయ్యం పట్టిన వాడొకడు స్మశానం నుండి ఆయన
దగ్గరకు వచ్చాడు. 3వాడు స్మశానంలో నివసిస్తుండే
వాడు. ఇనుప గొలుసులతో కట్టినా వాణ్ణి ఎవ్వరూ
పట్టి ఉంచలేక పోయారు. 4వాని చేతుల్ని, కాళ్ళను
ఎన్నోసార్లు యినుప గొలుసులతో కట్టివేసే వాళ్ళు.
కానివాడు ఆ గొలుసుల్ని తెంపి, కాళ్ళకు వేసిన యినుప
కడ్డీలను విరిచి వేసేవాడు. వాణ్ణి అణచగలశక్తి ఎవ్వరికి
లేదు. 5వాడు స్మశానంలో సమాధుల దగ్గర, కొండల
మీదా, రాత్రింబగళ్ళు బిగ్గరగా ఏడుస్తూ తిరుగుతూ
ఉండేవాడు. రాళ్ళతో తన శరీరాన్ని గాయపరుచు
కొనేవాడు.

6వాడు యేసును దూరంనుండి చూసి పరుగెత్తి
వెళ్ళి ఆయన ముందు మోకరిల్లాడు. 7"యేసూ!
మహోన్నతుడైన దేవుని కుమారుడా! మాజోలికి రావ
ద్దయ్యా! మమ్మల్ని హింసించనని దేవుని మీద ప్రమా
ణంతో చెప్పండి" అని వాడు బిగ్గరగా అరుస్తూ ప్రాధేయ
పడ్డాడు. 8ఎందుకంటే ఒక్క క్షణం క్రితం యేసు
వానితో, "ఓ! దయ్యమా! ఆ మనిషి నుండి బయట
కురా!" అని అన్నాడు.

9యేసు వాణ్ణి 'నీ పేరేమి?' అని అడిగాడు.

"నా పేరు 'పటాలం'.* మా గుంపు చాలా పెద్దది"
అని ఆ మనిషి సమాధానం చెప్పాడు. 10వానిలోని
దయ్యాలు యేసుతో, తమను ఆ ప్రాంతం నుండి
పంపివేయవద్దని దీనంగా ఎన్నోసార్లు వేడుకొన్నాయి.

11ఆ కొండ ప్రక్కన ఒక పెద్ద పందుల గుంపు
మేస్తూవుంది. 12ఆ దయ్యాలు యేసుతో, "మమ్మల్ని
ఆ పందుల్లోకి పంపండి. వాటిలో ప్రవేశించటానికి
అనుమతివ్వండి" అని అన్నాయి. 13యేసు వాటికి
అనుమతి యిచ్చాడు. దయ్యాలు వాని నుండి వెలుప
లికి వచ్చి పందుల్లోకి ప్రవేశించాయి. రెండువేల దాకా
ఉన్న ఆ పందుల గుంపు వాలుగా ఉన్న కొండమీద
నుండి వేగంగా పరుగెత్తుకొనిపోయి సరస్సు పడి మునిగి
పొయ్యాయి.

14ఆ పందుల్ని కాస్తున్న వాళ్ళు పారిపోయి పట్ట
ణంలో, పల్లెప్రాంతాల్లో, ఈ సంఘటనను గురించి
చెప్పారు. ప్రజలు జరిగినదాన్ని చూడాలని వచ్చారు.
15వాళ్ళు యేసు దగ్గరకు వచ్చి అక్కడి దయ్యాల
పటాలం పట్టినవాడు దుస్తులు వేసుకొని సక్రమమైన
బుద్ధితో, కూర్చొని ఉండటం గమనించారు. వాళ్ళకు
భయం వేసింది. 16జరిగిన దాన్ని పూర్తిగా చూసిన
వాళ్ళు, దయ్యాలుపట్టిన వానికి జరిగిన దాన్ని గురించి,
పందుల్ని గురించి వాళ్ళకం దరికి చెప్పారు. 17వాళ్ళు
యేసును తమ ప్రాంతాన్ని వదిలి వెళ్ళమని వేడు
కొన్నారు. 18యేసు పడవనెక్కుతుండగా దయ్యం
పట్టిన వాడు వెంటవస్తానని బ్రతిమలాడాడు.

'పటాలం' రోమాసైన్యంలో పటాలం అనగా ఐదు వేల
మంది సైనికులు.

19యేసు దానికి అంగీకరించలేదు. అతనితో,
"ఇంటికి వెళ్ళి ప్రభువు నీకు ఎంత సహాయం చేశాడో,
నీపై ఎంత కరుణ చూపాడో నీ కుటుంబం లోని
వాళ్ళతో చెప్పు" అని అన్నాడు. 20అతడు వెళ్ళి
దెకపొలిలో* యేసు తనకోసం చేసినదంతా చెప్పాడు.
అందరూ చాలా ఆశ్చర్యపడ్డారు.

ఒక స్త్రీకి, ఒక బాలికకు నయం చెయ్యటం

(*మత్తయి 9:18-26; లూకా 8:40-56*)

21యేసు మళ్ళీ పడవనెక్కి సముద్రం దాటి అవతలి
గట్టు చేరుకొన్నాడు. ఒక పెద్ద ప్రజల గుంపు ఆయన
చుట్టూ చేరింది. ఆయన యింకా సముద్రం దగ్గరే
ఉన్నాడు. 22ఇంతలో సమాజ మందిరానికి అధి
కారులలో ఒకడు అక్కడికి వచ్చాడు. అతని పేరు
యాయీరు. అతడు యేసును చూసి ఆయన కాళ్ళ
మీద పడి, 23"నా చిన్నకూతురు చావు బ్రతుకుల్లో
ఉంది. మీరు దయచేసి వచ్చి మీ చేతుల్ని ఆమె మీద
ఉంచితే ఆమెకు నయమై జీవిస్తుంది" అని దీనంగా
వేడుకొన్నాడు.

24యేసు అతని వెంట వెళ్ళాడు. ఒక పెద్ద ప్రజాస
మూహం ఆయన్ని త్రోసుకుంటూ ఆయన్ని అనుస
రించింది.

25పన్నెండు సంవత్సరాల నుండి రక్త స్రావంతో
బాధపడుతున్న ఒక స్త్రీ ఆ గుంపులో ఉంది. 26ఆమె
చాలామంది వైద్యుల దగ్గరకు వెళ్ళింది. కాని ఆమె
బాధ ఏమాత్రం తగ్గలేదు. తన దగ్గరున్న డబ్బంతా
వ్యయం చేసింది. కాని నయమవటానికి మారుగా
ఆమెస్థితి యింకా క్షీణించింది. 27ఆమె యేసును
గురించి వినటం వల్ల గుంపులోనుండి యేసు వెనుకగా
వచ్చింది. 28తన మనస్సులో, "నేను ఆయన వస్త్రాన్ని
తాకితే చాలు, నాకు నయమైపోతుంది" అని అనుకొని,
ఆయన వస్త్రాన్ని తాకింది. 29వెంటనే ఆమె రక్తస్రావం
ఆగిపోయింది. తన శరీరంలోని బాధలనుండి విముక్తి
పొందినట్లు ఆమెకు అర్థమయింది. 30వెంటనే,
యేసుకు తన నుండి శక్తి పోయినట్లు తెలిసింది.
చుట్టూ ఉన్న ప్రజల వైపు తిరిగి చూసి, "నా దుస్తుల్ని
ఎవరు తాకారు?" అని అన్నాడు.

31ఆయన శిష్యులు, "ప్రజలు మిమ్మల్ని త్రోసు
కొంటూ మీ మీద పడుతున్నారు గదా! అయినా
ఎవరు తాకారని అడుగుతున్నా రెందుకు?" అని
అన్నారు.

32కాని యేసు, 'ఎవరు తాకారు?' అని చుట్టూ
చూస్తూ ఉండిపోయాడు. 33అప్పుడా స్త్రీ తనకు నయ
మైపోయిందని తెలుసుకొని, భయంతో వణుకుతూ
వచ్చి యేసు కాళ్ళపై పడి జరిగినదంతా చెప్పింది.
34ఆయనామెతో, "అమ్మా! నీ విశ్వాసమే నీకు నయం
చేసింది. శాంతంగా వెళ్ళు, నీ బాధలు నివారణ
అయ్యాయి" అని అన్నాడు.

35యేసు ఇంకా మాట్లాడుతుండగా సమాజ మంది
రానికి అధికారియైన యాయీరు ఇంటి నుండి
కొందరు మనుష్యులు వచ్చి యాయీరుతో, "మీ
కూతురు మరణించింది. బోధకునికి శ్రమ కలిగించటం
దేనికి?" అని అన్నారు.

36యేసు వాళ్ళన్న దాన్ని విని లెక్క చేయకుండా
సమాజమందిరపు అధికారితో, "భయపడకు. నమ్మ
కంతో ఉండు" అని అన్నాడు. 37యేసు పేతుర్ని,
యాకోబును, యాకోబు సోదరుడైన యోహాన్ను
తప్ప మరెవ్వరిని తనవెంట రానివ్వలేదు.

38యాయీరు యింటికి వచ్చాక అక్కడున్న
వాళ్ళు బిగ్గరగా ఏడుస్తూ పెడ బొబ్బలు పెడుతూ
ఉండటం యేసు చూసాడు. ఏమీ తోచక అందరూ
దిగులుతో ఉండినారు. 39ఆయన యింట్లోకి వెళ్ళి
వాళ్ళతో, "ఎందుకు దిగులు? ఎందుకీ ఏడుపు? ఆమె
చనిపోలేదు. నిద్రలోవుంది! అంతే!" అని అన్నాడు.
40కాని వాళ్ళాయన్ని హేళన చేసారు. యేసు వాళ్ళ
నందరినీ వెలుపలికి పంపాడు. ఆమె తండ్రిని, తల్లిని,
తనతోవున్న శిష్యుల్ని వెంటబెట్టుకొని, ఆమె ఉన్న
గదికి వెళ్ళాడు. 41ఆమె చేయి తన చేతిలోకి తీసుకొని
"తలీతాకుమీ!" అని అన్నాడు. అంటే చిన్నమ్మాయి!
నేను చెబుతున్నాను లెమ్ము అని అర్థం 42ఆమె వెంటనే
లేచి నడవటం మొదలుపెట్టింది. ఆమె వయస్సు
పన్నెండు సంవత్సరాలు. ఇది చూసి అందరికీ చాలా
ఆశ్చర్యం కలిగింది. 43దీన్ని గురించి ఎవ్వరికీ చెప్పవద్దని
ఖచ్చితంగా ఆజ్ఞాపించాడు. ఆమెకు తిన టానికి ఏదైనా
యివ్వమని వాళ్ళకు చెప్పాడు.

నజరేతు ప్రజలు యేసును తృణీకరించటం

(*మత్తయి 13:53-58; లూకా 4:16-30*)

6 యేసు అక్కడినుండి తన శిష్యులతో కలిసి
స్వగ్రామానికి వెళ్ళాడు. 2విశ్రాంతి రోజు రాగానే
సమాజమందిరంలో బోధించటం మొదలుపెట్టాడు.
చాలామంది ఆయన చెప్పిన విషయాలు విని ఆశ్చర్య
పడ్డారు. వాళ్ళు పరస్పరం ఈ విధంగా మాట్లాడు
కొన్నారు: "ఈయన కింత జ్ఞానం ఏవిధంగా
లభించింది? ఈ జ్ఞానం ఎలాంటిది? ఈయన మహ
త్యాలు ఎట్లా చేస్తున్నాడు. 3ఈయన వడ్రంగి కదా!
మరియ కుమారుడు కదూ! యాకోబు, యోసే,
యూదా, సీమోనుల సోదరుడే యితడు. ఇతని
చెల్లెండ్లు యిక్కడ మనతోనే ఉన్నారు కదూ!" అని
అంటూ వాళ్ళు ఆయన్ని తృణీకరించారు.

4యేసు వాళ్ళతో, "ప్రవక్తకు స్వగ్రామంలో, తన
బంధువుల్లో, తన యింట్లో తప్ప అన్నిచోట్లా గౌరవం

దెకపొలి అనగా పది పట్టణాలు.

లభిస్తుంది” అని అన్నాడు. 5యేసు కొందరు వ్యాధి
గ్రస్తుల మీద తన చేతులుంచి, వాళ్ళకు నయం
చేయటం తప్ప మరేమహత్యాలు అక్కడ చేయలేక
పోయాడు. 6వాళ్ళలో విశ్వాసం లేక పోవటం చూసి
ఆయనకు ఆశ్చర్యం వేసింది. ఆ తర్వాత యేసు,
గ్రామ గ్రామానికి వెళ్ళి బోధించాడు.

యేసు పన్నెండు మందిని పంపటం

(మత్తయి 10:1, 5-15; లూకా 9:1-6)

7ఆయన పన్నెండుగురిని పిలిచి వాళ్ళకు దయ్యా
లపై అధికారమిచ్చాడు. ఇద్దరిద్దరి చొప్పున పంపుతూ,
8వాళ్ళకు ఈ విధంగా ఉపదేశించాడు: “ప్రయాణం
చేసేటప్పుడు చేతి కర్రను తప్ప మరేదీ తీసుకు
వెళ్ళకండి. ఆహారము, సంచీ, దట్టీలో డబ్బు, తీసుకు
వెళ్ళకండి. 9చెప్పులు వేసుకోండి. కాని మారు దుస్తులు
తీసుకు వెళ్ళకండి. 10ఒకరి యింటికి వెళ్ళాక ఆ గ్రామం
వదిలి వెళ్ళేదాకా ఆ యింట్లోనే ఉండండి. 11ఒక గ్రామం
వాళ్ళు మీకు స్వాగతమివ్వక పోతే, లేక మీ బోధనల్ని
వినకపోతే మీరా గ్రామం వదిలేముందు వాళ్ళ వ్యతిరే
కతకు గుర్తుగా మీ కాలికంటిన వాళ్ళ ధూళిని
దులపండి.”*

12వాళ్ళు వెళ్ళి ప్రజలకు మారుమనస్సు పొందమని
బోధించారు. 13ఎన్నో దయ్యాలను వదిలించారు.
చాలామంది వ్యాధిగ్రస్తులకు నూనెరాచి నయం చేసారు.
14యేసుకు పేరు ప్రఖ్యాతులు రావడంతో హేరోదు
రాజుకు వీటిని గురించి తెలిసింది. బాప్తిస్మము* నిచ్చే
యోహాను బ్రతికివచ్చాడని, కనుకనే మహత్వపూర్వక
మైన కార్యాలు చేసేశక్తి అతనిలో ఉన్నదని అన్నాడు.

15ఆయన ఏలీయా అని కొందరన్నారు ప్రవక్త
అని మరికొందరన్నారు.

“పూర్వకాలపు ప్రవక్తల్లాంటివాడు” అని మరి
కొందరన్నారు.

16కాని హేరోదు వీటిని గురించి విని, “నేను తల
నరికించిన యోహాను బ్రతికి వచ్చాడు” అని అన్నాడు.

బాప్తిస్మము నిచ్చే యోహాను మరణం

17క్రితంలో హేరోదు, స్వయంగా యోహానును
బంధించి కారాగారంలో వేయమని ఆజ్ఞాపించాడు. తాను
వివాహం చేసుకొన్న హేరోదియ కారణంగా ఈ పని
చేయవలసి వచ్చింది. ఈమె హేరోదు సోదరుడైన
ఫిలిప్పు భార్య. 18పైగా యోహాను హేరోదుతో, “నీ
సహోదరుని భార్యను చేసుకోవటం అన్యాయం”
అంటూ ఉండేవాడు. 19అందువల్ల హేరోదియకు
యోహాను అంటే యిష్టం వుండేదికాదు. అంతేకాక,
ఆమె అతణ్ణి చంపి వేయాలని ఆశించింది. కాని
యోహాను అంటే హేరోదు భయపడేవాడు. కనుక
అలా చెయ్య లేకపొయ్యాడు. 20పైగా యోహాను నీతి
మంతుడని, పవిత్రమైనవాడని హేరోదుకు తెలుసు.
కనుక అతణ్ణి కాపాడుతూ వుండేవాడు. హేరోదు
యోహాను మాటలు విన్నప్పుడు ఎంతో కలవరం
చెందేవాడు. అయినా అతని మాటలు వినటానికి
యిష్టపడేవాడు.

21చివరకు హేరోదియకు అవకాశం లభించింది.
హేరోదు తన రాజ్యంలోని ప్రముఖ అధికారులను,
సైన్యాధిపతులను గలిలయలోని ప్రముఖులను పిలిచి
తన పుట్టినరోజు పండుగ చేసాడు. 22హేరోదియ
కూతురు వచ్చి నాట్యం చేసింది. ఆమె హేరోదును,
అతని అతిథుల్ని మెప్పించింది.

హేరోదు ఆమెతో, “నీకు కావలసింది ఏదైనా
కోరుకో! యిస్తాను!” అని అన్నాడు. 23“నీవేదడిగినా
యిస్తాను, అర్థ రాజ్యాన్నైనా సరే!” అని ప్రమాణం
చేసాడు.

24ఆమె వెళ్ళి తన తల్లితో, “నన్నేమి కోరుకో
మంటావు?” అని అడిగింది.

“బాప్తిస్మము నిచ్చే యోహాను తల కోరుకో!”
అని ఆమె సమాధానం చెప్పింది.

25వెంటనే ఆమె రాజు దగ్గరకు పరుగెత్తి, “బాప్తి
స్మము నిచ్చే యోహాను తలను ఒక పళ్ళెంలో పెట్టి
తక్షణమే యిప్పించమని మిమ్మల్ని వేడుకొంటు
న్నాను” అని అన్నది.

26రాజుకు చాలా దుఃఖం కలిగింది. కాని తాను
ప్రమాణం చేసాడు. పైగా అతిథులక్కడే ఉన్నారు.
కనుక ఆమె కోరికను నిరాకరించ దలచుకోలేదు.
27అందువల్ల అతడు వెంటనే యోహాను తల తీసుకు
రమ్మని ఆజ్ఞాపిస్తూ ఒక భటుణ్ణి పంపాడు. ఆ భటుడు
వెళ్ళి యోహాను తలను కారాగారంలోనే నరికి వేసి,
28దాన్ని ఒక పళ్ళెంలో పెట్టి తీసుకు వచ్చి ఆమెకు
బహూకరించాడు. ఆమె దాన్ని తన తల్లికి ఇచ్చింది.
29యోహాను శిష్యులు ఇదివిని అక్కడికి వెళ్ళి అతని
దేహాన్ని తీసుకువెళ్ళి సమాధిచేసారు.

యేసు ఐదువేలమందికి భోజనం పెట్టటం

*(మత్తయి 14:13-21; లూకా 9:10-17;
యోహాను 6:1-4)*

30అపొస్తలులు యేసు చుట్టూ చేరి తాము చేసిన
వాటిని గురించి, బోధించిన వాటిని గురించి వివరంగా
ఆయనకు చెప్పారు. 31వాళ్ళ దగ్గరకు చాలామంది
వస్తూ పోతూ ఉండటం వల్ల వాళ్ళకు తినటానికి కూడా
సమయం లేకపోయింది. అందుకు యేసు వాళ్ళతో,

ఒక గ్రామం … దులపండి వాళ్ళ తీర్పుకువాళ్ళే ఉత్తర వాదులు అని తీర్పు చెప్పటం.

బాప్తిస్మము ఇది గ్రీకు పదము. ఇంగ్లీషులో బాప్తిజం. దీని అర్థం ప్రత్యేకమైన నీటిమునక.

“నాతో మీరు మాత్రమే ఏకాంత ప్రదేశానికి వచ్చి
కొంత విశ్రాంతి తీసుకోండి” అని అన్నాడు.
32అందువల్ల వాళ్ళు మాత్రమే ఒక పడవనెక్కి నిర్జన
ప్రదేశానికి వెళ్ళారు. 33కాని, వాళ్ళు వెళ్ళటం చాలా
మంది చూసారు. వాళ్ళెవరో గుర్తించి అన్ని పట్టణాల
నుండి పరుగెత్తుకొంటూ వెళ్ళి, వాళ్ళకన్నా ముందే
ఆ ఎడారి ప్రాంతాన్ని చేరుకొన్నారు. 34యేసు పడవ
దిగి ఆ ప్రజాసమూహాన్ని చూసాడు. కాపరి లేని గొర్రెల్లా
ఉన్న ఆ ప్రజల్ని చూసి ఆయనకు జాలివేసింది.
అందువల్ల వాళ్ళకు ఎన్నో విషయాలు బోధించటం
మొదలు పెట్టాడు.
35అప్పటికే మధ్యాహ్నం దాటి సాయంకాల మవు
తూవుంది. ఆయన శిష్యులు వచ్చి, “ఇది నిర్మానుష్య
ప్రాంతం. ఇప్పటికే సాయంకాల మవుతూవుంది.
36మీరీ ప్రజల్ని పంపివేస్తే వాళ్ళు చుట్టూవున్న పల్లెలకో
లేక గ్రామాలకో వెళ్ళి ఏదైనా కొనుక్కొని తింటారు”
అని అన్నారు.
37కాని యేసు, “వాళ్ళు తినటానికి మీరే ఏదైనా
ఇవ్వండి!” అని సమాధానం చెప్పాడు.
“రెండు వందల దేనారాలకు రొట్టెలు కొని వాళ్లకు
పంచి పెట్టమంటావా?” అని ఆయన్ని అడిగారు.
38“మీ దగ్గర ఎన్ని రొట్టెలు ఉన్నాయో వెళ్ళి
చూడండి” అని యేసు అన్నాడు.
వాళ్ళు వెళ్ళి చూసి వచ్చి, “ఐదు రొట్టెలు, రెండు
చేపలు ఉన్నాయి” అని అన్నారు.
39పచ్చిగడ్డి మీద అందరినీ గుంపులు గుంపులుగా
కూర్చొబెట్టమని శిష్యులతో చెప్పాడు. 40ప్రజలు
గుంపుకు యాభై, నూరుగురి చొప్పున కూర్చున్నారు.
41యేసు ఆ ఐదు రొట్టెల్ని రెండు చేపల్ని తీసుకొని
ఆకాశం వైపు చూసి కృతజ్ఞత చెప్పి రొట్టెల్ని
తుంచాడు. అవి తన శిష్యులకిచ్చి ప్రజల ముందుంచ
మన్నాడు. అదే విధంగా ఆ రెండు చేపల్ని కూడా
భాగాలు చేసి అందరికి పంచాడు. 42అందరూ సంతృప్తిగా
తిన్నారు. 43శిష్యులు మిగిలిన రొట్టెముక్కల్ని, చేప
ముక్కల్ని పన్నెండు గంపల నిండా నింపారు. 44ఆ
రోజు అక్కడ ఐదు వేలమంది పురుషులు భోజనం
చేసారు.

యేసు నీళ్ళపై నడవటం

(మత్తయి 14:22-33; యోహాను 6:15-21)

45ఆ తదుపరి యేసు తన శిష్యులతో, పడవనెక్కి,
తనకన్నాముందు బేత్సయిదాకు వెళ్ళ మని గట్టిగా
చెప్పాడు. బేత్సయిదా సముద్రంకు ఆవలివైపున ఉంది.
యేసు ప్రజల్ని తమ తమ యిండ్లకు వెళ్ళమని
చెప్పాడు. 46వాళ్ళను వదిలి ప్రార్థించటానికి కొండ
మీదికి వెళ్ళాడు.
47అర్ధరాత్రికి శిష్యులున్న పడవ సముద్రం మధ్య
వుంది. యేసు మాత్రం యింకా గట్టునే ఉన్నాడు.
48ఎదురు గాలి వీయటం వల్ల శిష్యులు కష్టంగా తెడ్లు
వేయటం ఆయన చూసాడు. తెల్లవారు ఝామున
యేసు నీళ్ళ మీదుగా నడిచి వాళ్ళ దగ్గరకు వెళ్ళాడు.
వాళ్ళను దాటి ముందుకు వెళ్తుంటే 49ఆయన శిష్యులు
ఆయన నీళ్ళమీద నడవటం చూసి, దయ్యం అనుకొని
భయపడి బిగ్గరగా కేకలు వేసారు. 50వెంటనే ఆయన
వాళ్ళతో మాట్లాడుతూ, “ధైర్యంగా ఉండండి. నేనే!
భయపడకండి!” అని అన్నాడు. 51ఆయన పడవనెక్క
గానే గాలి తీవ్రత పూర్తిగా తగ్గి పోయింది. వాళ్ళు ఇది
చూసి దిగ్భ్రాంతి చెందారు. రొట్టెలు పంచిన అద్భు
తాన్ని వాళ్ళు చూశారు. 52కాని దానిని అర్థం చేసుకోలేక
పోయారు. 53సముద్రం దాటి గెన్నేసరెతు తీరాన్ని
చేరుకొని అక్కడ పడవను నిలిపారు. 54వాళ్ళు పడవ
దిగగానే ప్రజలు యేసును గుర్తించారు. 55ప్రజలు
చుట్టూ ఉన్న ప్రాంతాలకు పరుగెత్తి వెళ్ళి రోగుల్ని
చాపలపై పడు కోబెట్టి ఆయనున్న చోటికి తీసుకు
వచ్చారు. 56పల్లెల్లో, పట్టణాల్లో, పొలాల్లో, చుట్టూ,
ఆయన వెళ్ళిన ప్రతిచోట రోగుల్ని వీధుల్లో పడు
కోబెట్టారు. ఆయన వస్త్రానైనా తాకనీయ మని
ఆయన్ని బ్రతిమలాడారు. ఆయన్ని తాకిన ప్రతి ఒక్క
రికి నయమై పోయింది.

పరిశుభ్రం, అపరిశుభ్రం

(మత్తయి 15:1-20)

7 యెరూషలేము నుండి వచ్చిన పరిసయ్యులు,*
శాస్త్రులు యేసు చుట్టూ చేరారు. 2వాళ్ళు, యేసు
శిష్యుల్లో కొందరు అపరిశుభ్రమైన చేతులతో, అంటే
ఆచారం ప్రకారం చేతులు కడుక్కోకుండా భోజనం
చేయటం గమనించారు. 3పరిసయ్యులే కాక యూదు
లందరూ పెద్దలు చెప్పిన ఆచారం ప్రకారం తమ
చేతుల్ని ప్రత్యేకంగా శుభ్రం చేసుకోకుండా భోజనం
చెయ్యరు. 4వాళ్ళు వీధిలోకి వెళ్ళివస్తే చేతులు కడు
క్కోకుండా భోజనం చెయ్యరు. ఇదేకాక వాళ్ళింకా
అనేకమైన ఆచారాలు పాటిస్తారు. లోటాలను, చెంబు
లను, గిన్నెలను* శుద్ధి చేయటం వాళ్ళ ఆచారం.
5అందువల్ల పరిసయ్యులు, శాస్త్రులు యేసుతో,
“మీ శిష్యులు చేతులు కడుక్కోకుండా భోజనం
ఎందుకు చేస్తారు? పెద్దలు చెప్పిన ఆచారం ఎందుకు
పాటించరు?” అని అడిగారు.

పరిసయ్యులు యూదుల న్యాయశాస్త్రాన్ని, వాళ్ళ ఆచారాల్ని నిష్ఠగా పాటించే ఒక యూదుల శాఖ.

గిన్నెలను కొన్ని ప్రాచీన ప్రతుల్లో భోజనం చేసే బల్లల్ని అని కూడా ఉంది.

6యేసు సమాధానంగా, "యెషయా వేషధారులైన
మిమ్మల్ని గురించి సరిగ్గా ప్రవచించాడు. అతడు తన
గ్రంథంలో ఇలా ప్రవచించాడు:

'వీళ్ళు మాటలతో నన్ను గౌరవిస్తారు. కాని
వాళ్ళ హృదయాలు నాకు చాలా దూరంగా
ఉన్నాయి.
7 వాళ్ళు మానవ కల్పితమైన నియమాలను
బోధిస్తారు. కనుక వాళ్ళ ఆరాధన నిరర్థకం.'
యెషయా *29:13*

8"దేవుని ఆజ్ఞల్ని పాటించటం మానేసి, మాన
వుడు కల్పించిన ఆచారాల్ని పట్టుకొని మీరు పాటిస్తు
న్నారు" అని అన్నాడు.
9"మీరు దేవుని ఆజ్ఞల్ని కాదని, మీ ఆచారాలను
స్థాపించటంలో ఘనులు. 10ఉదాహరణకు, మోషే మీ
తల్లితండ్రుల్ని గౌరవించమని* మరియు తల్లిని కాని,
తండ్రిని కాని దూషించినవారికి మరణ దండన విధించ
మని ఆజ్ఞాపించాడు.* 11కాని ఒక మనిషి దగ్గర తన
తల్లితండ్రులకు సహాయం చెయ్యటానికి కొంత ధనం
ఉన్నా అతడు వాళ్ళతో, అది అంటే దేవునికి అర్పితం
అని అంటే, 12ఆ మనిషి తన తల్లి తండ్రులకు సహాయం
చేయనవసరంలేదని మీరు అతణ్ణి సమర్థిస్తున్నారు. 13మీ
పెద్దల ఆచారం దేవుని ఆజ్ఞను రద్దు చేస్తోంది. ఇలాంటివి
మీరు ఎన్నో చేస్తున్నారు."
14యేసు మళ్ళీ, ప్రజల్ని తన దగ్గరకు పిలిచి,
"ప్రతి ఒక్కళ్ళు ఇది వినండి. అర్థం చేసుకోండి.
15బయట ఉన్నవేవీ మనిషి కడుపులోకి వెళ్ళి అతణ్ణి
అపవిత్రం చేయవు. 16మనిషినుండి బయటకు వచ్చేది
అతణ్ణి అపవిత్రం చేస్తోంది" అని అన్నాడు.
17యేసు ప్రజల్ని వదిలి యింట్లోకి వెళ్ళాక ఆయన
శిష్యులు ఆ ఉపమానాన్ని గురించి అడిగారు.
18"మీరింత అజ్ఞానులా! బయట ఉన్నది లోపలికి వెళ్ళి
మనిషిని అపవిత్రం చెయ్యటం లేదని మీరు గమనిం
చటం లేదా! 19అది మనిషి హృదయంలోకి వెళ్ళదు.
కడుపులోకి వెళ్ళి అక్కడ నుండి బయటకు వచ్చే
స్తుంది." యేసు ఈ విధంగా చెప్పి అన్ని ఆహార
పదార్థాలు తినడానికి పవిత్రమైనవని అని సూచించాడు.
20ఆయన మళ్ళీ ఈ విధంగా అన్నాడు: "మనిషి
నుండి బయటకు వచ్చేవి అతణ్ణి అపవిత్రం చేస్తాయి.
21ఎందుకంటే, మానవుల హృదయాల నుండి దురాలో
చనలు, జారత్వం, దొంగతనం, నరహత్యలు, వ్యభి
చారం, 22లోభం, చెడుతనం, కృత్రిమం, కామవికారం,
మత్సరం, దేవదూషణ, అహంభావం, అవివేకం బయ
టకు వస్తాయి.* 23ఇవే లోపల నుండి బయటకు
వచ్చి నరుని అపవిత్రం చేస్తాయి."

సిరియలోని ఫెనికయ స్త్రీ యొక్క విశ్వాసము
(మత్తయి 15:21-28)
24యేసు ఆ ప్రాంతం వదిలి తూరు* ప్రాంతానికి
వెళ్ళాడు. అక్కడ ఒకరి యింటికి వెళ్ళాడు. తనక్కడ
ఉన్నట్లు ఎవ్వరికీ తెలియరాదని ఆయన ఉద్దేశ్యం.
కాని దాన్ని రహస్యంగా ఉంచలేకపోయాడు. 25ఒక స్త్రీ
వెంటనే యేసును గురించి విన్నది. ఆమె కూతురుకు
దయ్యం పట్టివుంది. ఆమె అక్కడికి వచ్చి యేసు
కాళ్ళపై పడింది. 26ఆమె గ్రీసు దేశస్తురాలు. జన్మస్థానం
సిరియ దేశంలోని ఫోనీషియా. తన కూతురు నుండి
ఆ దయ్యాన్ని వదిలించమని ఆమె యేసును వేడు
కొంది. 27ఆయన ఆమెతో, "మొదట చిన్నపిల్లల్ని
వాళ్ళకు కావలసినవి తిననివ్వాలి. ఎందుకంటే చిన్న
పిల్లల ఆహారాన్ని తీసుకొని కుక్కలకు వేయటం
సమంజసం కాదు" * అని అన్నాడు.
28"ఔను! ప్రభూ! కాని, బల్లక్రిందవున్న కుక్కలు
కూడా చిన్నపిల్లలు వదిలివేసిన ముక్కల్ని తింటాయి
కదా!" అని ఆమె సమాధానం చెప్పింది.
29అప్పుడు యేసు ఆమెతో, "అలాంటి సమా
ధానం చెప్పావు కనుక వెళ్ళు. దయ్యం నీ కూతుర్ని
వదిలి వెళ్ళింది" అని అన్నాడు.
30ఆమె యింటికి వెళ్ళి తన కూతురు పడకపై
పడుకొని ఉండటం చూసింది. దయ్యం నిజంగా ఆమె
నుండి వెళ్ళిపోయింది.

చెముడు, నత్తి ఉన్న వానికి నయం చేయటం
31ఆ తర్వాత యేసు తూరు ప్రాంతం వదిలి,
సీదోను వెళ్ళి అక్కడినుండి దెకపొలి ద్వారా గలిలయ
సముద్రం చేరుకొన్నాడు. 32అక్కడ కొందరు చెముడు,
నత్తి ఉన్న ఒక మనిషిని యేసు దగ్గరకు పిలుచుకు
వచ్చారు. అతనిపై తన చేయి పెట్టమని వాళ్ళు
యేసును వేడుకొన్నారు.
33యేసు అతణ్ణి ప్రజలనుండి ప్రక్కకు పిలుచుకు
వెళ్ళి తన చేతి వ్రేళ్ళను అతని చెవుల్లో ఉంచాడు.
ఉమ్మివేసి ఆ వ్యక్తి యొక్క నాలుక తాకాడు. 34ఆకాశం
వైపుచూసి నిట్టూర్చి, "ఎప్ఫతా" అని అన్నాడు. అంటే
'తెరుచుకో' అని అర్థం 35వెంటనే అతని చెవులు తెరుచు
కొన్నాయి. అతని నాలుక వదులైంది. అతడు స్పష్టంగా
మాట్లాడటం మొదలు పెట్టాడు.

మీ తల్లి ... గౌరవించమని నిర్గమ. 20:12; ద్వితీ 5:16.

తల్లిని ... ఆజ్ఞాపించాడు నిర్గమ. 21:17; లేవీ. 20:9.

ఎందుకంటే ... వస్తాయి రోమా. 1:29; గలతీ. 5:19.

తూరు మరియు సీదోను అని అనేక ప్రతులలో ఉంది.

సమంజసం కాదు యూదులు ఇతర్లను కుక్కలుగా భావించే వాళ్ళు.

36యేసు దీన్ని ఎవ్వరికీ చెప్పవద్దని ఆజ్ఞాపించాడు.
కాని ఆయన చెప్పిన కొద్దీ వాళ్ళు దాన్ని గురించి
యింకా ఎక్కువగా చెప్పారు. 37 ప్రజల ఆశ్చర్యానికి
అంతులేక పోయింది. వాళ్ళు, "ఈయన అన్నీ బాగా
చేస్తాడు. పైగా చెవిటివాడు వినేటట్లు, నత్తివాడు మాట్లా
డేటట్లు కూడా చేస్తున్నాడు" అని అన్నారు.

యేసు నాలుగువేల మందికి భోజనం పెట్టటం

(మత్తయి 15:32-39)

8 ఆ రోజుల్లో మళ్ళీ ఒకసారి పెద్ద ప్రజల గుంపు
సమావేశమైంది. వాళ్ళ దగ్గర తినటానికి ఏమీ
ఉండనందువల్ల యేసు శిష్యుల్ని పిలిచి, 2"నాకు జాలి
వేస్తోంది. వాళ్ళిప్పటికే మూడు రోజులనుండి నా దగ్గరు
న్నారు. తినటానికి వాళ్ళ దగ్గర ఏమీలేదు. 3నేను
వాళ్ళను ఆకలితో యింటికి పంపివేస్తే వాళ్ళలో
కొందరు చాలా దూరం నుండి వచ్చారు. కనుక వాళ్ళు
దారిలో మూర్ఛపోవచ్చు" అని అన్నాడు.
4ఆయన శిష్యులు, "ఈ ఎడారి ప్రాంతంలో వాళ్ళు
తినటానికి చాలినంత ఆహారం ఎక్కడనుండి
తెమ్మంటారు?" అని అన్నారు.
5"ఎన్ని రొట్టెలున్నాయి" అని యేసు అడిగాడు.
"ఏడు" అని వాళ్ళు సమాధానం చెప్పారు.
6యేసు ప్రజల్ని కూర్చోమని చెప్పాడు. ఆ ఏడు
రొట్టెలు తీసుకొని దేవునికి కృతజ్ఞతలు చెప్పి వాటిని
విరిచాడు. ఆ రొట్టెముక్కల్ని తన శిష్యులకిచ్చి ప్రజ
లకు పంచమన్నాడు. వాళ్ళు అలాగే చేసారు. 7వాళ్ళ
దగ్గర కొన్ని చేపలుకూడా ఉన్నాయి. వాటి కోసం
కూడా దేవునికి కృతజ్ఞతలు చెప్పి వాటిని కూడా
పంచమని తన శిష్యులకు యిచ్చాడు. 8ప్రజలు వాటిని
తిని సంతృప్తి చెందారు. ఆ తర్వాత ప్రజలు తినగా
మిగిలిన ముక్కల్ని ఏడు గంపలనిండా నింపారు.
9నాలుగు వేలమంది ప్రజలు అక్కడవున్నారు. వాళ్ళను
పంపివేసి వెంటనే 10యేసు తన శిష్యులతో కలిసి
పడవనెక్కి దల్మనూతా ప్రాంతానికి వెళ్ళాడు.
11పరిసయ్యులు వచ్చి యేసును ప్రశ్నించటం
మొదలుపెట్టారు. ఆయన్ని పరీక్షించే ఉద్దేశ్యంతోనే
ఆకాశంనుండి ఒక రుజువు చూపమన్నారు. 12ఆయన
పెద్దగా నిట్టూర్చి, "ఈ కాలపు వాళ్ళు అద్భుతాల్ని
రుజువులుగా చూపమని ఎందుకు అడుగుతారు? ఇది
నిజం. మీకు ఏ రుజువూ చూపబడదు" అని అన్నాడు.
13అ తర్వాత ఆయన వాళ్ళను వదిలి పడవనెక్కి
అవతలి ఒడ్డు చేరుకొన్నాడు. 14శిష్యులు రొట్టెలు
తేవటం మరిచిపోయారు. వాళ్ళ దగ్గర ఒక రొట్టె
మాత్రమే ఉంది. 15యేసు, "జాగ్రత్తగా ఉండండి. పరిస
య్యుల పులుపును హేరోదు పులుపును* గమనిస్తూ
ఉండండి" అని వాళ్ళను హెచ్చరించాడు. 16ఇది వాళ్ళు
పరస్పరం చర్చించుకొంటూ, "మన దగ్గర రొట్టెలు
లేవని అలా అంటున్నాడా!" అని అనుకొన్నారు.
17వాళ్ళు ఏమి చర్చించుకొంటున్నారో యేసు
కనిపెట్టి, "రొట్టెలులేవని ఎందుకు చర్చించు కుంటు
న్నారు? మీకు యింకా అర్థం కాలేదా? మీరు చూడ
లేదా? మీ బుద్ధి మందగించిందా? 18మీకు కళ్ళున్నాయి
కాని చూడలేరు. చెవులున్నాయి కాని వినలేరు. మీకు
జ్ఞాపకం లేదా? 19నేను ఐదు రొట్టెల్ని విరిచి ఐదువేల
మందికి పంచిపెట్టినప్పుడు మిగిలిన ముక్కల్ని మీరెన్ని
గంపలనిండా నింపారు?" అని అడిగాడు.
"పన్నెండు" అని వాళ్ళు సమాధానం చెప్పారు.
20"మరి ఏడు రొట్టెలు విరిచి నాలుగు వేలమందికి
పంచినప్పుడు మిగిలిన ముక్కల్ని ఎన్ని గంపలనిండా
నింపారు?" అని యేసు అన్నాడు.
"ఏడు" అని వాళ్ళు సమాధానం చెప్పారు.
21"యింకా మీకు అర్థంకాలేదా?" అని ఆయన
వాళ్ళతో అన్నాడు.

బేత్సయిదాలో గ్రుడ్డివానికి నయం చేయటం

22యేసు, ఆయన శిష్యులు బేత్సయిదాకు
వచ్చారు. అక్కడి ప్రజలు గ్రుడ్డివాణ్ణి యేసు దగ్గరకు
తీసుకు వచ్చారు. అతణ్ణి తాకమని వాళ్ళు ఆయనను
వేడుకొన్నారు. 23యేసు ఆ గ్రుడ్డివాని చేయి పట్టుకొని
ఊరిబయటకు తీసుకు వెళ్ళాడు. యేసు ఆ గ్రుడ్డివాని
కళ్ళ మీద ఉమ్మివేసి తన చేతుల్ని వాటిపై వుంచి,
'నీకేమైనా కనబడుతోందా' అని అడిగాడు.
24ఆ గ్రుడ్డివాడు తలెత్తి, "మనుష్యులు నడుస్తు
న్నట్లు కనబడుతున్నారు. కాని వాళ్ళు చెట్లలా కనబడు
తున్నారు" అని అన్నాడు.
25యేసు మళ్ళీ ఒకసారి అతని కళ్ళపై తన చేతుల్ని
ఉంచాడు. వెంటనే అతని కళ్ళు తెరుచుకున్నాయి.
అతనికి దృష్టి వచ్చింది. అన్నీ స్పష్టంగా చూడగలిగి
నాడు. 26యేసు అతణ్ణి యింటికి పంపుతూ, "గ్రామం
లోకి వెళ్ళవద్దు"* అని అన్నాడు.

పేతురు యేసును "క్రీస్తు" అని అంగీకరించటం

(మత్తయి 16:13-20; లూకా 9:18-21)

27యేసు తన శిష్యులతో కలిసి, కైసరయ ఫిలిప్పి
పట్టణానికి చుట్టూవున్న పల్లెలకు వెళ్ళాడు. దారిలో
యేసు వాళ్ళతో, "ప్రజలు నేనెవరని అనుకొంటు
న్నారు?" అని అడిగాడు.
28వాళ్ళు, "బాప్తిస్మము నిచ్చే యోహాను అని
కొందరు, ఏలీయా అని కొందరు, ప్రవక్తలలో ఒకడై

పులుపు అంటే దుష్ప్రచారము.

"గ్రామంలోకి వెళ్ళవద్దు" కొన్ని ప్రతుల్లో 'వెళ్ళి గ్రామంలో ఎవ్వరికీ చెప్పవద్దు 'అని ఉంది .

ఉండవచ్చని మరికొందరు అంటున్నారు” అని సమా
ధానం చెప్పారు.
29 “మరి మీ సంగతేమిటి? మీరేమంటారు?” అని
అడిగాడు.
పేతురు, “మీరే క్రీస్తు”* అని సమాధానం చెప్పాడు.
30 తనను గురించి ఎవ్వరికీ చెప్పవద్దని వాళ్ళను
హెచ్చరించాడు.

యేసు తన మరణాన్ని గురించి ముందుగా చెప్పటం

(మత్తయి *16:21-28;* లూకా *9:22-27*)

31 ఆ తదుపరి యేసు వాళ్ళకు ఈ విధంగా చెప్పటం
మొదలుపెట్టాడు: “మనుష్య కుమారుడు కష్టాలు
అనుభవిస్తాడు. పెద్దలు, ప్రధానయాజకులు, శాస్త్రులు,
ఆయన్ని తృణీకరిస్తారు. ఆయన చంపబడి మూడు
రోజుల తర్వాత మళ్ళీ బ్రతికివస్తాడు.” 32 యేసు ఈ
విషయాన్ని గురించి స్పష్టంగా మాట్లా డాడు. పేతురు
ఆయన చేయిపట్టుకొని వారించటం మొదలుపెట్టాడు.
33 కాని యేసు వెనక్కు తిరిగి తన శిష్యుల వైపు
ఒకసారి చూసి, పేతురుతో “సైతానా! నాముందు
నుండి వెళ్ళిపో! నీవు మానవరీతిగా ఆలోచిస్తున్నావు
కాని, దేవుని రీతిగా కాదు” అని అన్నాడు.
34 ఆ తర్వాత తన శిష్యుల్ని, ప్రజల్ని దగ్గరకు
పిలిచి, “మీరు నన్ను అనుసరింపదలిస్తే, తనను తాను
విసర్జించుకొని తన సిలువను మోస్తూ అనుసరించాలి.
35 ఎందుకంటే, తన ప్రాణాన్ని కాపాడుకోవాలను కొన్న
వాడు దాన్ని పోగొట్టుకొంటాడు. కాని నాకోసం,
సువార్త కోసం ప్రాణాన్ని పోగొట్టుకొన్నవాడు దాన్ని
కాపాడుకొంటాడు. 36 ప్రపంచాన్నంతా జయించి తన
ప్రాణాన్ని వదులుకొన్న మనిషికి ఏంలాభం కలుగు
తుంది? 37 తన ప్రాణాన్ని తిరిగి పొందటానికి మనిషి
ఏంయివ్వగలడు? 38 ఈ తరం వ్యభిచారంతో,
పాపంతో, నిండివుంది. నా విషయంలో కాని, నా
బోధనల విషయంలో కాని ఎవ్వడు సిగ్గుపడతాడో,
మనుష్య కుమారుడు తండ్రి తేజస్సుతో, పవిత్రమైన
దేవదూతలతో కలిసి వచ్చినప్పుడు వాని విషయంలో
సిగ్గుపడతాడు.”
9 ఆయన వాళ్ళతో, “ఇది నిజం. ఇక్కడ నిలు
చున్న వాళ్ళలో కొందరు దేవుని రాజ్యం శక్తితో
రావటం చూస్తారు. దానికి ముందు వాళ్ళు మరణిం
చరు” అని అన్నాడు.

దివ్యరూపం

(మత్తయి *17:1-13;* లూకా *9:28-36*)

2 ఆరురోజుల తర్వాత యేసు పేతురును, యాకో
బును, యోహానును ఒక ఎత్తైన కొండ మీదికి తనవెంట
పిలుచుకు వెళ్ళాడు. వాళ్ళు అక్కడ ఏకాంతంగా
ఉన్నారు. అక్కడ యేసు వాళ్ళ సమక్షంలో దివ్యరూపం
పొందాడు. 3 ఆయన దుస్తులు మెరువ సాగాయి.
ప్రపంచంలో ఏ చాకలి చలువ చేయలేనంత తెల్లగా
మారిపొయ్యాయి. 4 ఏలీయా, మోషేలు ప్రత్యక్షమ
య్యారు. వాళ్ళు యేసుతో మాట్లాడటం శిష్యులు
చూసారు.
5 పేతురు యేసుతో, “రబ్బీ! మనమిక్కడే ఉండటం
మంచిది. మేము మూడు పర్ణశాలలు వేస్తాము.
మీకొకటి, మోషే కొకటి, ఏలీయా కొకటి” అన్నాడు
6 శిష్యులు భయపడుతూ ఉండటం వల్ల పేతురుకు
ఏమనాలో తోచలేదు.
7 అప్పుడు ఒక మేఘం కనిపించి వాళ్ళను కప్పి
వేసింది. ఆ మేఘం నుండి, “ఈయన నా ప్రియమైన
కుమారుడు. ఈయన మాట వినండి” అని అనటం
వినిపించింది.
8 వెంటనే వాళ్ళు తమ చుట్టూ చూశారు. మిగతా
యిద్దరూ వాళ్ళకు కనిపించలేదు. యేసు మాత్రమే
కనిపించాడు.
9 వాళ్ళు కొండదిగి క్రిందికి వస్తుండగా యేసు,
“మనుష్యకుమారుడు చనిపోయి బ్రతికి వచ్చేవరకు
మీరు చూసిన దృశ్యాన్ని ఎవ్వరికీ చెప్పకండి” అని
ఆజ్ఞాపించాడు.
10 అందువల్ల వాళ్ళావిషయాన్ని తమలోనే దాచు
కొని, చనిపోయి బ్రతికి రావటాన్ని గురించి చర్చించు
కొన్నారు.
11 వాళ్ళాయనతో, “ఏలీయా మొదట రావాలని
శాస్త్రులు ఎందుకంటున్నారు?” అని అడిగారు.
12 యేసు సమాధానం చెబుతూ, “ఏలీయా మొదట
వచ్చినప్పుడు సరి చేస్తాడన్నమాట నిజం. కాని,
మనుష్యకుమారుడు కష్టాలను అనుభవించాలని, తృణీ
కరింపబడాలని ధర్మశాస్త్రంలో ఎందుకు వ్రాసారు?
13 ఏలీయా వచ్చాడు. లేఖనాల్లో వ్రాసిన విధంగా ప్రజలు
చేయాలనుకొన్నవన్నీ ఇతనికి చేసారు” అని అన్నాడు

దయ్యం పట్టిన బాలునికి నయం చెయ్యటం

(మత్తయి *17:14-20;* లూకా *9:37-43*)

14 వీళ్ళు మిగతా శిష్యుల దగ్గరకు వచ్చారు. అక్కడ
ఒక పెద్ద ప్రజల గుంపు శిష్యుల చుట్టూ ఉండటం,
వాళ్ళతో ఏవో వాదిస్తూ ఉండటం చూసారు.
15 యేసును చూడగానే అక్కడున్న వాళ్ళందరూ ఆశ్చ
ర్యపడి స్వాగతం చెప్పటానికి ఆయన దగ్గరకు
పరుగెత్తారు.
16 యేసు శిష్యులను, “వాళ్ళతో మీరేమి వాదిస్తు
న్నారు” అని అడిగాడు.
17 ఆ గుంపులో నుండి ఒకడు, “అయ్యా! నేను
నా కుమారుణ్ణి మీదగ్గరకు పిలుచుకు వచ్చాను.

* “క్రీస్తు” లేక మెస్సీయ.

దయ్యం పట్టి అతనికి మాట పడిపోయింది. 18ఆ
దయ్యం మీదికి వచ్చినప్పుడంతా అది అతణ్ణి నేలపై
పడ వేస్తుంది. అప్పుడు నా కుమారుని నోటినుండి
నురుగు వస్తుంది. పండ్లు కొరుకుతాడు. అతని శరీరం
కట్టెబారిపోతుంది. ఆ దయ్యాల్ని వదిలించమని మీ
శిష్యుల్ని అడిగాను. కాని వాళ్ళు ఆ పని చేయలేక
పోయారు" అని అన్నాడు.
19యేసు, "ఈనాటి వాళ్ళలో విశ్వాసం లేదు.
నేనెంత కాలమని మీతో ఉండాలి? ఎంతకాలమని
మిమ్మల్ని భరించాలి? ఆ బాలుణ్ణి నా దగ్గరకు పిలు
చుకురండి" అని అన్నాడు.
20వాళ్ళు ఆ బాలుణ్ణి పిలుచుకు వచ్చారు. ఆ
దయ్యం యేసును చూసిన వెంటనే, ఆ బాలుణ్ణి
వణికేటట్లు చేసింది. ఆ బాలుడు క్రింద పడ్డాడు.
నురుగు కక్కుతూ పొర్లాడటం మొదలు పెట్టాడు.
21యేసు ఆ బాలుని తండ్రితో, "ఎంత కాలం
నుండి యితడీవిధంగా ఉన్నాడు?" అని అడిగాడు.
"చిన్ననాటి నుండి" అని అతడు సమాధానం
చెప్పాడు. 22"ఆ దయ్యం అతణ్ణి చంపాలని ఎన్నో
సార్లు అతణ్ణి నిప్పుల్లో, నీళ్ళలో పడవేసింది. మీరేదైనా
చేయగల్గితే మా మీద దయవుంచి మాకు సహాయం
చెయ్యండి" అని అ బాలుని తండ్రి అన్నాడు.
23యేసు, "నీవు విశ్వసించగలిగితే, విశ్వాసమున్న
వానికి ఏదైనా సాధ్యమౌతుంది" అని అన్నాడు.
24వెంటనే ఆ బాలుని తండ్రి, "నేను విశ్వసిస్తు
న్నాను. నాలో ఉన్న అపనమ్మకం తొలిగిపోవటానికి
సహాయపడండి" అన్నాడు.
25యేసు ప్రజలగుంపు తన దగ్గరకు పరుగెత్తు
కుంటూ రావటం చూసి ఆ దయ్యంతో, "ఓ చెవిటి,
మూగ దయ్యమా! అతని నుండి బయటకు రమ్మని,
మళ్ళీ అతనిలో ప్రవేశించవద్దని నేను ఆజ్ఞాపిస్తున్నాను"
అని అన్నాడు.
26ఆ దయ్యం కేకపెట్టి అతణ్ణి తీవ్రంగా వణికించి
బయటకు వచ్చింది. ఆ బాలుడు శవంలా పడివుండుట
వల్ల చాలా మంది అతడు చనిపొయ్యాడనుకొన్నారు.
27కాని, యేసు అతని చేతులు పట్టుకొని లేపి నిలుచో
బెట్టాడు.
28ఇంట్లోకి వెళ్ళాక శిష్యులు రహస్యంగా, "మేమెం
దుకు వెళ్ళగొట్టలేక పొయ్యాము?" అని అడిగారు.
29యేసు, "ఈ రకమైన దయ్యాన్ని ప్రార్థనతో*
మాత్రమే వెళ్ళగొట్టగలము" అని సమాధానం
చెప్పాడు.
30-31వాళ్ళా ప్రాంతాన్ని వదిలి గలిలయ ద్వారా
ప్రయాణం సాగించారు. యేసు తన శిష్యులకు
బోధిస్తూ ఉండటం వల్ల తామెక్కడ ఉన్నది కూడా
ఎవ్వరికీ తెలియకూడదని ఆశించాడు. ఆయన
వాళ్ళతో, "ఒకడు మనుష్యకుమారునికి ద్రోహం చేసి
శత్రువులకు అప్పగిస్తాడు. వాళ్ళాయన్ని చంపుతారు.
మూడు రోజుల తర్వాత ఆయన తిరిగి బ్రతికివస్తాడు"
అని అన్నాడు. 32కాని యేసు చెప్పింది శిష్యులకు
అర్థంకాలేదు. దాన్ని గురించి అడగటానికి వాళ్ళకు
భయం వేసింది.

ఎవరు గొప్ప

(*మత్తయి 18:1-5; లూకా 9:46-48*)

33వాళ్ళు కపెర్నహూము అనే పట్టణాన్ని చేరు
కొన్నారు. అందరూ యింట్లోకి వెళ్ళాక యేసు
వాళ్ళతో, "దార్లో దేన్ని గురించి చర్చించుకొన్నారు?"
అని అడిగాడు. 34వాళ్ళు వచ్చేటప్పుడు అందరికన్నా
గొప్ప వాడెవరన్న విషయాన్ని గురించి చర్చించారు.
కాబట్టి అందరూ మౌనంగా ఉండిపొయ్యారు.
35యేసు కూర్చుంటూ, పన్నెండుగురిని పిలిచి,
"ముఖ్యస్థానాన్ని వహించాలనుకొన్నవాడు అందరికన్నా
చివరన ఉండి సేవచేయ్యాలి" అని అన్నాడు.
36ఒక బాలుణ్ణి పిలుచుకు వచ్చి వాళ్ళ మధ్య
నిలుచోబెట్టాడు. ఆ బాలుణ్ణి ఎత్తుకొని, 37"నా పేరిట
ఇలాంటి పసివానిని అంగీకరించే వాడు నన్ను అంగీక
రించినవానిగా పరిగణింపబడతాడు. నన్ను అంగీకరించే
వాడు నన్నే కాదు, నన్ను పంపినవానిని కూడా అంగీ
కరిస్తాడు" అని అన్నాడు.
38"బోధకుడా! ఒకడు, మీ పేరిట దయ్యాల్ని
వదిలించటం మేము చూశాము. అతడు మనవాడు
కానందువల్ల అలా చెయ్యటం మానెయ్యమని అతనికి
చెప్పాము" అని యోహాను అన్నాడు.
39యేసు ఈ విధంగా అన్నాడు: "అతణ్ణి ఆపకండి,
నా పేరిట అద్భుతం చేసిన వాడు నాకు వ్యతిరేకంగా
మాట్లాడలేడు. 40ఎందుకంటే, మనకు వ్యతిరేకంగా
లేనివాడు మన పక్షాన ఉన్న వానితో సమానము.
41ఇది నిజం, మీరు క్రీస్తుకు చెందిన వాళ్ళని గమనించి
నా పేరిట ఒక గిన్నెడు నీళ్ళు మీకు త్రాగటానికి
యిచ్చినవాడు తప్పక ప్రతిఫలం పొందుతాడు.

పాపానికి కారకుడు అవటం

(*మత్తయి 18:6-9; లూకా 17:1-2*)

42"నన్ను విశ్వసించే ఈ పసివాళ్ళు పాపం చేయ
టానికి కారకులు అవటం కన్నా మెడకు ఒక పెద్ద
తిరుగటిరాయి కట్టుకొని సముద్రంలో పడటం మేలు.
43మీరు పాపం చెయ్యటానికి మీ చేయి కారణమైతే
దాన్ని నరికి వేయండి. ఆరని మంటలు మండే నరకానికి
రెండు చేతులతో వెళ్ళటం కన్నా, అవిటివానిగా నిత్య

ప్రార్థనతో ప్రాచీన ప్రతులలో "ఉపవాసము వలననే" అని చేర్చబడింది.

జీవంపొందటం ఉత్తమం. 44* 45పాపం చెయ్యటానికి
మీ కాలు కారణమైతే దాన్ని నరికివేయండి. రెండు
కాళ్ళుండి నరకంలో పడటంకన్నా కుంటివానిగా నిత్య
జీవం పొందటం ఉత్తమం. 46-47*పాపం చెయ్యటానికి
మీ కన్ను కారణమైతే దాన్ని పీకివేయండి. రెండు
కళ్ళతో నరకంలో పడటంకన్నా ఒక కన్నుతో దేవుని
రాజ్యాన్ని ప్రవేశించటం ఉత్తమం. 48అక్కడ నరకంలో
పడ్డవాళ్ళు చావరు. 'వాళ్ళను కరుస్తున్న పురుగులు
చావవు! ఆ మంటలు ఆరిపోవు'* 49ప్రతి వాడు ఈ
అగ్నిలో శిక్షననుభవిస్తాడు.

50"ఉప్పు మంచిదే. కాని దానిలో ఉన్న ఉప్పు
గుణం పోతే ఆ గుణం మళ్ళీ ఏవిధంగా తేగలరు?
కాబట్టి మీరు మంచివారై ఉండండి. ఒకరితో ఒకరు
శాంతంగా ఉండండి."

విడాకులను గురించి

(మత్తయి 19:1-12)

10 యేసు ఆ ప్రాంతాన్ని వదిలి యూదయ
ప్రాంతానికి వెళ్ళాడు. అక్కడి నుండి
యొర్దాను నది అవతల వైపునున్న ప్రాంతానికి
వెళ్ళాడు. మళ్ళీ ప్రజల గుంపులు ఆయన దగ్గరకు
వచ్చాయి. యేసు ఎప్పటిలాగే వాళ్ళకు బోధించాడు.
2కొందరు పరిసయ్యులు* ఆయన్ని పరీక్షించాలి
అనుకొని వచ్చి, "ఒక మనిషి తన భార్యకు విడాకు
లివ్వటం న్యాయ సమ్మత మేనా?" అని అడిగారు.
3యేసు, "మోషే మీకు ఏమని ఆజ్ఞాపించాడు?"
అని అడిగాడు.

4వాళ్ళు, "విడాకుల పత్రం వ్రాసి భార్యను పంపి
వేయటానికి మోషే అనుమతి ఇచ్చాడు" అని అన్నారు.
5యేసు, "మీరు దేవునికి లోబడనివారు కనుక
మోషే అలా వ్రాశాడు. 6కాని, దేవుడు తన సృష్టి
ప్రారంభించినప్పుడు ఆడ, మగ అనే జాతుల్ని సృష్టిం
చాడు'* 7అందువల్లే, పురుషుడు తన తల్లి తండ్రుల్ని
వదిలి తన భార్యతో కలిసి జీవిస్తున్నాడు.* 8వాళ్ళిద్దరూ
ఐక్యమై ఒకే దేహంగా మారిపోతారు. అందువల్ల వాళ్ళు
యిద్దరివలే కాకుండా ఒకరిలా జీవిస్తారు. 9కనుక దేవుడు
ఐక్యం చేసిన వాళ్ళను ఏ మానవుడూ వేరు చేయ
కూడదు" అని అన్నాడు.

10అంతా యింట్లోకి వచ్చాక శిష్యులు యేసును
ఈ విషయాన్ని గురించి విశదంగా చెప్పమని కోరారు.
11యేసు ఇలాగన్నాడు: "తన భార్యకు విడాకులిచ్చి
మరొక స్త్రీని వివాహం చేసుకొన్నవాడు తన భార్యకు
వ్యతిరేకంగా వ్యభిచరించినవాడౌతాడు. 12అదే విధంగా
తన భర్తకు విడాకులిచ్చి మరొక పురుషుని వివాహం
చేసుకొన్న స్త్రీ వ్యభిచారిణిగా పరిగణింపబడుతుంది."

యేసు చిన్నపిల్లల్ని దీవించటం

(మత్తయి 19:13-15; లూకా 18:15-17)

13యేసు తాకాలని, ప్రజలు చిన్నపిల్లల్ని పిలుచు
కొని వస్తూవుంటే శిష్యులు వాళ్ళని గద్దించారు. 14ఇది
చూసి యేసుకు మనస్సులో బాధకలిగింది. ఆయన
వాళ్ళతో, "చిన్నపిల్లల్ని నా దగ్గరకు రానివ్వండి.
వాళ్ళను ఆపకండి. దేవుని రాజ్యం చిన్న పిల్లల్లాంటి
వారిది. 15ఇది నిజం. చిన్న పిల్లవాని వలే దేవుని
రాజ్యాన్ని స్వీకరించనివాడు ఆ రాజ్యంలోకి ప్రవేశించ
లేడు" అని అన్నాడు. 16ఆయన ఆ చిన్న పిల్లల్ని
దగ్గరకు పిలిచి వాళ్ళపై తన చేతులుంచి ఆశీర్వ
దించాడు.

ధనవంతుడు

(మత్తయి 19:16-30; లూకా 18:18-30)

17యేసు బయలుదేరుతుండగా ఒక మనిషి పరుగె
త్తుకొంటూ ఆయన దగ్గరకు వచ్చి ఆయన ముందు
మోకరిల్లి, "మంచి బోధకుడా! నేను నిత్యజీవం పొందా
లంటే ఏమి చెయ్యాలి?" అని అడిగాడు.

18యేసు, "నేను మంచివాణ్ణి అని ఎందుకు అంటు
న్నావు. దేవుడు తప్ప ఎవరూ మంచి వారు కారు.
మోషే ఆజ్ఞలు నీకు తెలుసు కదా! 19హత్య చేయరాదు,
వ్యభిచారం చేయరాదు. దొంగతనము చెయ్యరాదు.
దొంగ సాక్ష్యం చెప్పరాదు. మోసం చెయ్యరాదు. నీ
తల్లి తండ్రుల్ని గౌరవించు" అని అన్నాడు.

20అతడు, "అయ్యా! నా చిన్నతనంనుండి నేను
వీటిని పాటిస్తున్నాను!" అని అన్నాడు.

21యేసు అతని వైపు చూసాడు. అతనిపై యేసుకు
అభిమానం కలిగింది. అతనితో, "నీవు యింకొకటి
చెయ్యాలి. వెళ్ళి నీ దగ్గరున్నవన్నీ అమ్మేసి పేదవాళ్ళ
కివ్వు. అప్పుడు నీకు పరలోకంలో సంపద లభిస్తుంది.
ఆ తదుపరి నన్ను అనుసరించు" అని అన్నాడు.

22ఇది విన్నాక ఆ వచ్చిన వ్యక్తి ముఖం చిన్న
బోయింది. అతని దగ్గర చాలా ధనముండటం వల్ల
దుఃఖంతో అక్కడినుండి వెళ్ళిపొయ్యాడు.

23యేసు చుట్టూ చూసి తన శిష్యులతో, "ధన
మున్నవాడు దేవుని రాజ్యంలోకి ప్రవేశించటం చాలా

వచనము 44 కొన్ని ప్రాచీన గ్రీకు ప్రతులు 44వ వాక్యాన్ని చేర్చాయి. అది. 48వ వాక్యము రెండూ ఒకటే.

వచనము 46 కొన్ని ప్రాచీన గ్రీకు ప్రతులు 46వ వాక్యాన్ని చేర్చాయి. అది. 48వ వాక్యము రెండూ ఒకటే.

వాళ్లను ... ఆరిపోవు యెషయా 66:24.

పరిసయ్యులు యూదుల ధర్మశాస్త్రాన్ని, వాళ్ళ ఆచారాల్ని నిష్టగా పాటించే ఒక యూదుల శాఖ.

దేవుడు ... సృష్టించాడు ఆది. 1:27.

అందువల్లే ... జీవిస్తున్నాడు ఆది. 2:24.

కష్టం” అని అన్నాడు. 24శిష్యులు ఆయన మాటలకు
ఆశ్చర్యపోయారు. యేసు మళ్ళీ, “శిష్యులారా! దేవుని
రాజ్యంలో ప్రవేశించటం ఎంతో కష్టం! 25ధనవంతుడు
దేవుని రాజ్యంలోకి ప్రవేశించటం కన్నా ఒంటె సూది
రంధ్రం ద్వారా వెళ్ళటం సులభం” అని అన్నాడు.
26ఇది విని శిష్యులు యింకా ఎక్కువ ఆశ్చర్య
పడ్డారు. అలాగైతే, “ఎవరికి రక్షణ లభిస్తుంది?” అంటూ
పరస్పరం మాట్లాడుకున్నారు.
27యేసు వాళ్ళవైపు చూసి, “మానవునికి ఇది అసా
ధ్యమైన పని కాని, దేవునికి అన్నీ సాధ్యమే!” అని
అన్నాడు. 28పేతురు ఆయనతో, “మిమ్మల్ని అనుసరిం
చాలని మేము అన్నీ వదిలివేసాము” అని అన్నాడు.
29-30యేసు, “ఇది నిజం. నా కోసం, సువార్త కోసం,
తన యింటినికాని, సోదరులనుకాని, అక్క చెల్లెండ్లను
కాని, తల్లినికాని, తండ్రినికాని, సంతానాన్ని కాని, పొలా
ల్నికాని, విడిచినవాడు ఈ తరంలోనే నూరు రెట్లు
యిళ్ళను, సోదరులను, అక్క చెల్లెండ్లను, తల్లుల్ని,
సంతానాన్ని, పొలాల్ని పొందుతాడు. వీటితో పాటు
హింసల్ని కూడా పొందుతాడు. రానున్న లోకంలో
నిత్యజీవం పొందుతాడు. 31కాని ముందున్న వాళ్ళు
చివరివాళ్ళై, చివర వున్న వాళ్ళు ముందుకు వెళ్తారు”
అని అన్నాడు.

యేసు తన మరణాన్ని గురించి మళ్ళీ ప్రవచనం చెప్పటం

(మత్తయి 20:17-19; లూకా 18:31-34)

32యేసు, ఆయనతో ఉన్న వాళ్ళు అంతా యెరూ
షలేము వెళ్ళటానికి బయలుదేరారు. యేసు అంద
రికన్నా ముందు నడుస్తూ ఉన్నాడు. ఆయన శిష్యులు
దిగులుతో నడుస్తూ ఉన్నారు. యేసును అనుసరిస్తున్న
యితరులు భయపడుతూ నడుస్తూ ఉన్నారు. యేసు
మళ్ళీ తన శిష్యులను ప్రక్కకు పిలిచి తనకు జరుగ
నున్న వాటిని గురించి వాళ్ళకు చెప్పాడు. 33ఆయన,
“వినండి, మనం యెరూషలేము దాకా వెళ్తున్నాము.
అక్కడ మనుష్యకుమారునికి ద్రోహం జరుగుతుంది.
ఆయన ప్రధానయాజకులకు, శాస్త్రులకు అప్పగింప
బడతాడు. వాళ్ళాయనకు మరణ శిక్ష విధించి యూదు
లుకాని వాళ్ళకు అప్పగిస్తారు. 34యూదులుకాని వాళ్ళు
ఆయన్ని హేళన చేసి ఆయన మీద ఉమ్మివేస్తారు.
ఆయన్ని కొరడా దెబ్బలుకొడతారు. ఆ తర్వాత
చంపివేస్తారు. మూడు రోజుల తర్వాత ఆయన బ్రతికి
వస్తాడు” అని అన్నాడు.

యాకోబు మరియు యోహానుల నివేదన

(మత్తయి 20:20-28)

35జెబెదయి కుమారులు యాకోబు మరియు
యోహానులు ఆయన దగ్గరకు వచ్చారు. వాళ్ళు,
“బోధకుడా! మేము అడిగింది చెయ్యమని కోరుతు
న్నాము” అని అన్నారు.
36“ఏమి చెయ్యమంటారు?” అని యేసు అడిగాడు.
37వాళ్ళు, “మీరు మహిమను పొందినప్పుడు మాలో
ఒకరిని మీ కుడిచేతి వైపు, మరొకరిని మీ ఎడమ
చేతివైపు కూర్చోనివ్వండి” అని అడిగారు.
38యేసు, “మీరేమి అడుగుతున్నారో మీకు తెలి
యదు. నేను త్రాగినదాన్ని మీరు త్రాగగలరా? నేను
పొందిన బాప్తిస్మము మీరు పొందగలరా?” అని
అడిగాడు.
39“పొందగలము” అని వాళ్ళు సమాధానం
చెప్పారు. యేసు వాళ్ళతో, “నేను త్రాగిన దాన్ని మీరు
త్రాగుదురు, నేను పొందిన బాప్తిస్మము మీరు పొందు
దురు. 40కాని నా కుడివైపు, లేక నా ఎడమ వైపు
కూర్చోమనటానికి అనుమతి యిచ్చేది నేను కాదు.
ఈ స్థానాలు ఎవరి కోసం నియమించబడ్డాయో వాళ్ళు
మాత్రమే కూర్చోగలరు” అని అన్నాడు.
41ఇది విని మిగతా పది మందికి యాకోబు మరియు
యోహానులపై కోపం వచ్చింది. 42యేసు వాళ్ళను
దగ్గరకు పిలిచి, “యూదులుకాని వాళ్ళను పాలించ
వలసిన ప్రభువులు, వాళ్ళపై తమ అధికారం చూపుతూ
ఉంటారు. ఇతర అధికారులు కూడా వాళ్ళపై అధికారం
చూపుతూ ఉంటారు. ఇది మీకు తెలుసు. 43మీ
విషయంలో అలా కాదు. మీలో అందరి కన్నా గొప్ప
కావాలనుకున్నవాడు మిగతా వాళ్ళందరికీ సేవ
చేయాలి. 44మీలో ప్రాముఖ్యత పొందాలను కొన్న
వాడు మీ అందరికీ బానిసగా ఉండాలి. 45ఎందుకంటే
మనుష్యకుమారుడు కూడా సేవ చేయించు కోవటానికి
రాలేదు. కాని సేవ చేయటానికి, అందరి పక్షాన తన
ప్రాణాన్ని క్రయధనంగా ధారపోయటానికి వచ్చాడు”
అని అన్నాడు.

బర్తిమయికి చూపు ఇవ్వటం

(మత్తయి 20:29-34; లూకా 18:35-43)

46ఆ తర్వాత వాళ్ళు యెరికో చేరుకున్నారు.
యేసు, ఆయన శిష్యులు, వాళ్ళతో ఉన్న ప్రజల
గుంపు ఆ పట్టణాన్ని వదిలి బయలుదేరారు. తీమయి
కుమారుడు బర్తిమయి అనే ఒక గ్రుడ్డివాడు దారి
ప్రక్కన కూర్చుని ఉండినాడు. అతడు బిక్షగాడు. 47ఆ
గ్రుడ్డివాడు, వస్తున్నది నజరేతు నివాసి యేసు అని
తెలుసుకొని, “యేసూ! దావీదు కుమారుడా! నాపై
దయ చూపు!” అని బిగ్గరగా అనటం మొదలు పెట్టాడు.
48చాలామంది అతణ్ణి తిట్టి ఊరుకో మన్నారు.
కాని ఆ గ్రుడ్డివాడు. “దావీదు కుమారుడా! నా మీద
దయ చూపు” అని యింకా బిగ్గరగా అరిచాడు.
49యేసు ఆగి, “అతణ్ణి పిలవండి” అని అన్నాడు.
వాళ్ళా గ్రుడ్డివానితో, “ధైర్యంగా లేచి నిలుచో. ఆయన

నిన్ను పిలుస్తున్నాడు” అని అన్నారు. 50ఆ గుడ్డివాడు
కప్పుకొన్న వస్త్రాన్ని ప్రక్కకు త్రోసి, గభాలున లేచి
యేసు దగ్గరకు వెళ్ళాడు.
51యేసు, “ఏమి కావాలి?” అని అడిగాడు. ఆ
గ్రుడ్డివాడు, “రబ్బీ! నాకు చూపు కావాలి” అని అన్నాడు
52యేసు, “నీ విశ్వాసం నీకు నయం చేసింది.
యిక వెళ్ళు” అని అన్నాడు.
వెంటనే అతనికి చూపు వచ్చింది. అతడు యేసును
అనుసరిస్తూ ఆయన వెంట వెళ్ళాడు.

మెస్సీయ యెరూషలేము ప్రవేశించటం

(*మత్తయి 21:1-11; లూకా 19:28-40;
యోహాను 12:12-19*)

11 వాళ్ళు యెరూషలేము పట్టణాన్ని సమీపిం
చారు. ఒలీవలకొండ దగ్గరున్న బేత్పగే
మరియు బేతనియ గ్రామాలకు రాగానే యేసు తన
శిష్యుల్లో యిద్దరిని పంపుతూ, 2వాళ్ళతో, “ముందున్న
గ్రామానికి వెళ్ళండి. మీరాగ్రామంలోకి వెళ్ళిన వెంటనే
అక్కడ వయస్సులో ఉన్న ఒక గాడిద పిల్ల మీకు
కనబడుతుంది. అది ఒక వాకిలి ముందు కట్టబడి
ఉంటుంది. దాని మీద ఇది వరకెవ్వరూ స్వారి చెయ్య
లేదు. దాన్ని విప్పి యిక్కడకు తీసుకొని రండి. 3అలా
ఎందుకు చేస్తున్నారని మిమ్మల్ని ఎవరైనా అడిగితే,
‘ప్రభువుకు కావాలి. త్వరలోనే తిరిగి పంపు తాము’*
అని సమాధానం చెప్పండి” అని అన్నాడు.
4శిష్యులు వెళ్ళి, ఇంటి ముందు వీధిలో ఒక గాడిద
ఉండటం చూసారు. వాళ్ళు దాన్ని విప్పుతుండగా
5అక్కడ నిలుచున్న కొందరు మనుష్యులు, “గాడిదను
ఎందుకు విప్పుతున్నారు?” అని అడిగారు. 6వాళ్ళు
యేసు చెప్పమన్న సమాధానం చెప్పారు. ఆ మను
ష్యులు వాళ్ళను పోనిచ్చారు. 7వాళ్ళా గాడిదను యేసు
దగ్గరకు తీసుకొని వచ్చి, తమ వస్త్రాల్ని దాని మీద
పరిచారు. యేసు దానిపై కూర్చున్నాడు. 8చాలామంది
ప్రజలు తమ వస్త్రాలను దారిమీద పరిచారు. మరి
కొందరు తోటలనుండి తెచ్చిన చెట్ల రెమ్మల్ని దారి
మీద పరిచారు. 9ముందు నడుస్తున్న వాళ్ళు, వెనుక
నడుస్తున్న వాళ్ళు,

“హోసన్నా,* ప్రభువు పేరిట వచ్చుచున్న
వాడు ధన్యుడు
కీర్తన. *118:25-26*
10 రానున్న మన తండ్రి దావీదు రాజ్యం
ధన్యమైనది. మహోన్నతుడైన వానికి
హోసన్నా!”

అని బిగ్గరగా కేకలు వేసారు.

11యేసు యెరూషలేం పట్టణం ప్రవేశించి అక్క
డున్న ఆలయానికి* వెళ్ళాడు. చుట్టూ ఉన్న వాటిని
చూసాడు. అప్పటికే ప్రొద్దు పోయి ఉండటం వల్ల
పన్నెండు గురితో కలిసి బేతనియకు వెళ్ళాడు.

యేసు దేవాలయమును శుద్ధిచేయటం

(*మత్తయి 21:18-19*)

12మరుసటిరోజు వాళ్ళు బేతనియనుండి బయలు
దేరి వస్తుండగా యేసుకు ఆకలి వేసింది. 13కొంత
దూరంలో ఆకులున్న అంజూరపు చెట్టు ఉండటం
యేసు చూసాడు. దాని మీద పండ్లున్నాయేమో చూడా
లని దగ్గరకు వెళ్ళాడు. కాని దగ్గరకు వెళ్ళాక, అది
పండ్లు కాచేకాలం కానందువల్ల ఆయనకు ఆకులు
తప్ప పండ్లు కనిపించలేదు. 14అప్పుడు యేసు ఆ
చెట్టుతో, “ఎన్నడూ ఎవ్వరూ నీ ఫలాల్ని తినకూడ
దు!” అని అన్నాడు. ఆయన అలా అనటం శిష్యులు
విన్నారు.
15యెరూషలేము చేరుకొన్నాక యేసు దేవాల
యంలోకి ప్రవేశించి వ్యాపారం చేస్తున్న వాళ్ళను
తరిమి వేయటం మొదలుపెట్టాడు. డబ్బు మార్చే
వ్యాపారస్తుల బల్లల్ని, పావురాలు అమ్ముతున్న వ్యాపార
స్తుల బల్లల్ని క్రింద పడవేసాడు. 16దేవాలయం ద్వారా
ఎవరూ సరుకులు మోసుకు పోనీయకుండా చేసాడు.
17ఆయన బోధిస్తూ, “‘నా ఆలయం అన్ని జనాంగా
లకు ప్రార్థనా ఆలయం అనిపించుకొంటుంది’ అని
గ్రంథాల్లో వ్రాసారు.* కాని మీరు దాన్ని దోపిడి
దొంగలు దాచుకొనే గుహగా మార్చారు”* అని
అన్నాడు. 18అక్కడున్న ప్రజలు యేసు బోధను విని
ఆశ్చర్యపొయ్యారు. ప్రధానయాజకులు, శాస్త్రులు
భయపడి యేసును చంపటానికి మార్గం వెతకటం
మొదలు పెట్టారు. 19సాయంత్రంకాగానే ఆయన,
శిష్యులు పట్టణం వదిలి వెళ్ళిపొయ్యారు.

ఎండిపోయిన అంజూరపు చెట్టు

(*మత్తయి 21:20-22*)

20ఉదయం ఆ దారిన నడుస్తూ వాళ్ళా అంజూరపు
చెట్టు వ్రేళ్ళు మొదలుకొని ఎండి పోయి ఉండటం

ప్రభువుకు ... పంపుతాము ‘ప్రభువుకు కావాలి. అది ఆయనకు అవసరమై యున్నది’ అని కొన్ని ప్రతుల్లో ఉంది.

హోసన్నా అంటే, ‘రక్షించు’ అని అర్థం. కాని దాని అర్థం ‘జయంగా’ మారిపోయింది.

ఆలయము యెరూషలేములో ఉన్న ఆలయం. ప్రపంచంలో ఉన్న యూదులందరికి ఇది ఒక్కటే ఆలయం.

నా ఆలయం ... వ్రాసారు యెషయా 56:7.

మీరు ... మార్చారు యిర్మీయా 7:11.

గమనించారు. 21పేతురుకు యేసు అన్నమాటలు
జ్ఞాపకం వచ్చి యేసుతో, “రబ్బీ! అదిగో చూడండి;
మీరు శపించిన అంజూరపు చెట్టు ఎండిపోయింది”
అని అన్నాడు.
22యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు.
“దేవుణ్ణి విశ్వసించండి. 23ఇది నిజం. హృదయంలో
అనుమానించకుండా తాను అన్నది జరుగుతుందని
నమ్మి ఒక కొండతో ‘వెళ్ళి సముద్రంలో పడు’ అని
అంటే, అలాగే సంభవిస్తుంది. 24అందువల్ల నేను చెప్పేదే
మిటంటే, మీరు ప్రార్థించేటప్పుడు ఏది అడిగినా మీకు
లభిస్తుందని సంపూర్ణంగా విశ్వసించండి. అప్పుడు
మీకది లభిస్తుంది. 25అంతేకాక, మీరు ప్రార్థించటానికి
నిలుచున్నప్పుడు మీకు ఎవరితోనన్న విరోధం ఉంటే
అతణ్ణి క్షమించండి. అప్పుడు పరలోకంలో ఉన్న మీ
తండ్రి మీ పాపాలను క్షమిస్తాడు. 26మీరు ఇతరులను
క్షమించకపోతే, పరలోకంలో ఉన్న మీ తండ్రి కూడా
మీ పాపాలను క్షమించడు.”*

యేసు అధికారాన్ని ప్రశ్నించటం

(మత్తయి 21:23-27; లూకా 20:1-8)

27యేసు, ఆయన శిష్యులు యెరూషలేం చేరు
కొన్నారు. ఆయన మందిరావరణంలో నడుస్తుండగా
ప్రధానయాజకులు, శాస్త్రులు పెద్దలు ఆయన దగ్గరకు
వచ్చారు. 28వాళ్ళాయన్ని, “ఎవరిచ్చిన అధికారంతో
నీవు వీటిని చేస్తున్నావు? ఇవి చేయటానికి అధికార
మెవరిచ్చారు?” అని అడిగారు.
29యేసు సమాధానంగా, “నన్ను ఒక్క ప్రశ్న
అడుగనివ్వండి. దానికి మీరు సమాధానం చెప్పండి.
అప్పుడు నేనివి ఎవరిచ్చిన అధికారంతో చేస్తున్నానో
చెబుతాను. 30యోహాను బాప్తిస్మము పరలోకంలో
నుండి వచ్చినదా? లేక మానవులనుండి వచ్చినదా?
సమాధానం చెప్పండి” అన్నాడు.
31వాళ్ళు, ఆ విషయాన్ని గురించి పరస్పరం చర్చిం
చుకొని, “మనం ‘పరలోకం నుండి’ అని అంటే, ‘మరి
అలాగైతే మీరు యోహాన్ను ఎందుకు నమ్మలేదు?’
అని అడుగుతాడు. 32మనం ‘మానవుల నుండి’ అని
అంటే ప్రజలకు మనమంటే కోపం వస్తుంది” అని
అనుకున్నారు. యోహాను ఒక ప్రవక్త అని ప్రతి ఒక్కడు
నమ్మటం వల్ల వాళ్ళు ప్రజలంటే భయపడ్డారు. 33కనుక
వాళ్ళు, “మాకు తెలియదు.” అని సమాధానం
చెప్పారు. యేసు, “అలాగైతే నేను కూడా యివి
ఎవరిచ్చిన అధికారంతో చేస్తున్నానో చెప్పను” అని
అన్నాడు.

కౌలుదార్లు – కుమారుడు ఉపమానం

(మత్తయి 21:33-46; లూకా 20:9-19)

12 ఆ తర్వాత ఆయన వాళ్ళతో దృష్టాంతాలు
చెబుతూ ఇలా మాట్లాడటం మొదలు పెట్టాడు:
“ఒకడు ద్రాక్షతోట వేసి, చుట్టూ ఒక గోడ కట్టాడు.
ద్రాక్షపళ్ళు త్రొక్కటానికి ఒక తొట్టి కట్టించాడు.
అక్కడే ఒక గోపురం కట్టించాడు. ఆ తర్వాత ఆ
ద్రాక్షతోటను కొంతమంది రైతులకు కౌలుకిచ్చి
ప్రయాణమై వెళ్ళిపోయాడు. 2పంటకాలం రాగానే
పంటలో తనకు రావలసిన భాగం తీసుకు రమ్మని
ఒక సేవకుణ్ణి వాళ్ళ దగ్గరకు పంపాడు. 3కాని ఆ
రైతులతణ్ణి పట్టుకొని కొట్టి వట్టిచేతులతో పంపి
వేసారు. 4ఆ తర్వాత అతడు యింకొక సేవకుణ్ణి
పంపాడు. వాళ్ళతణ్ణి తలపై బాది అవమానపరిచారు.
5అతడు యింకొక సేవకుణ్ణి కూడా పంపాడు. వాళ్ళ
తణ్ణి చంపివేసారు. అతడింకా చాలామందిని పంపాడు.
కాని ఆ రైతులు వారిలో కొందరిని చంపారు. మరి
కొందరిని కొట్టారు. 6తన ప్రియమైన కుమారుడు
తప్ప పంపటానికి యింకెవ్వరూ మిగల్లేదు. వాళ్ళు
తన కుమారుణ్ని గౌరవిస్తారనుకొని చివరకు తన
కుమారుణ్ణి పంపాడు. 7కాని ఆ రైతులు ‘ఇతడు
వారసుడు! యితణ్ణి చంపుదాం; అప్పుడు ఆ
వారసత్వం మనకు దక్కు తుంది’ అని పరస్పరం
మాట్లాడుకొన్నారు. 8ఆ కార ణంగా వాళ్ళతణ్ణి
పట్టుకొని చంపి ఆ ద్రాక్షతోటకు అవతల పడవేసారు.
9“అప్పుడు ఆ ద్రాక్షతోట యజమాని ఏం చేస్తాడు?
వచ్చి ఆ రైతుల్ని చంపేసి ఆ ద్రాక్షతోటను
యితరులకు కౌలుకిస్తాడు. 10లేఖనాల్లో ఈ విధంగా
వ్రాసారు: ఇది మీరు చదువలేదా?

> ‘ఇల్లుకట్టువాళ్ళు పనికిరాదని పారవేసిన
> రాయి తలరాయిగా మారింది.
> 11 ఇది ప్రభువు చేసాడు. ఆ అద్భుతాన్ని
> మనం కండ్లారా చూసాము.’”
>
> కీర్తన *118:22-23*

12ఈ దృష్టాంతం తమనుగూర్చి చెప్పాడని
యూదులు గ్రహించారు. కనుక ఆయన్ని బంధించ
టానికి మార్గం ఆలోచించారు. కాని ప్రజల గుంపును
చూసి భయపడిపొయ్యారు. అందువల్ల ఆయన్ని వదిలి
వెళ్ళిపొయ్యారు.

చక్రవర్తికి పన్నులు కట్టటం

(మత్తయి 22:15-22; లూకా 20:20-26)

13ఆ తర్వాత యేసును ఆయన మాటల్లో పట్టే
యాలని కొంతమంది పరిసయ్యుల్ని* హేరోదు రాజు

వచనము 26 కొన్ని గ్రీకు ప్రతులలో 26వ వచనం చేర్చ బడింది.

పరిసయ్యులు యూదుల న్యాయశాస్త్రాన్ని వాళ్ళ ఆచారాల్ని నిష్ఠగా పాటించే ఒక యూదుల శాఖ.

పక్షముననున్న వాళ్ళను ఆయన దగ్గరకు పంపారు.
14వాళ్ళు ఆయన దగ్గరకు వచ్చి , “అయ్యా! మీరు
సత్యవంతులని మాకు తెలుసు. మీరు మానవుల మాట
లకు లొంగిపోరు. వాళ్ళెవరనే విషయం మీకు అవసరం
లేదు. సత్యమార్గాన్ని మీరు ఉన్నది ఉన్నట్లు బోధి
స్తారు. మరి చక్రవర్తికి పన్నులు కట్టటం న్యాయమా?
కాదా? 15మేము పన్నులు కట్టాలా మానాలా?” అని
అడిగారు. యేసుకు వాళ్ళ కుట్ర తెలిసి పోయింది.
“నన్నెందుకు మోసం చేయాలని అనుకుంటున్నారు?
ఒక దేనారా* యివ్వండి. నన్ను దాన్ని చూడని
వ్వండి” అని అన్నాడు. 16వాళ్ళు ఒక నాణాన్ని తీసుకు
వచ్చారు. యేసు, “దీని మీద ఎవరి బొమ్మ ఉంది?
ఎవరి శాసనం ఉంది?” అని అడిగాడు. “చక్రవర్తిది”
అని వాళ్ళు సమాధానం చెప్పారు.
17అప్పుడు యేసు వారితో, “చక్రవర్తికి చెందింది
చక్రవర్తికి యివ్వండి, దేవునికి చెందింది దేవునికి
యివ్వండి” అని అన్నాడు. ఆయన సమాధానం విని
వాళ్ళు ఆశ్చర్యపొయ్యారు.

మళ్ళీ బ్రతికి రావటం

(మత్తయి 22:23-33; లూకా 20:27-40)

18చనిపోయిన వాళ్ళు మళ్ళీ బ్రతకరని వాదించే
సద్దూకయ్యులు ఆయన దగ్గరకు వచ్చి ఒక ప్రశ్న
వేసారు. 19“అయ్యా, ఒకని సోదరుడు చనిపోతే, ఆ
చనిపోయిన సోదరునికి సంతానం లేకపోయినట్టయితే,
ఆ చనిపోయిన సోదరుని భార్యను బ్రతికివున్న సోద
రుడు వివాహమాడి, చనిపోయిన సోదరునికి సంతానం
కలిగేటట్లు చెయ్యాలని మోషే మనకోసం ధర్మ
శాస్త్రంలో వ్రాసాడు. 20ఒకప్పుడు ఏడుగురు సోదరు
లుండే వాళ్ళు. మొదటివాడు వివాహం చేసుకొని
సంతానం లేకుండా చనిపొయ్యాడు. 21రెండవ వాడు
అతని వితంతువును వివాహమాడాడు. కాని అతడు
కూడా సంతానం లేకుండా చనిపొయ్యాడు. మూడవ
వానికి కూడా అదే సంభవించింది. 22ఆ ఏడుగురిలో
ఎవ్వరికి సంతానం కలగలేదు. చివరకు ఆ స్త్రీకూడా
చనిపోయింది. 23చనిపోయిన వాళ్ళు బ్రతికి వచ్చి
నప్పుడు ఆమె ఎవరి భార్యగా పరిగణింపబడుతుంది?
ఆమెను ఆ ఏడుగురు పెండ్లి చేసుకొన్నారు కదా?”
అని అడిగారు.
24యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు: “మీకు
లేఖనాలు, దేవుని శక్తి తెలియవు. కనుక పొరబడు
తున్నారు. 25చనిపోయిన వాళ్ళు బ్రతికివచ్చాక
వివాహం చేసుకోరు. వాళ్ళు ఆడ, మగ అని ఉండరు.
వాళ్ళు పరలోకంలో ఉన్న దేవదూతల్లా ఉంటారు.
26ఇక చనిపోయిన వాళ్ళు బ్రతకటం విషయంలో
మోషే తాను వ్రాసిన గ్రంథంలో ‘పొదను’ గురించి
వ్రాసినప్పుడు, దేవుడు అతనితో, ‘నేను అబ్రాహాముకు
దేవుణ్ణి, ఇస్సాక్కు దేవుణ్ణి, యాకోబుకు దేవుణ్ణి’*
అని అతనితో చెప్పాడు. 27‘నేను వాళ్ళ దేవుణ్ణి’ అని
ఆయన అన్నప్పుడు, వాళ్ళు నిజంగా చనిపోలేదన్న
మాట. అంటే ఆయన బ్రతికివున్న వాళ్ళకు మాత్రమే
దేవుడు. మీరు చాలా పొరబడుతున్నారు.”*

అన్నిటికన్నా గొప్ప ఆజ్ఞ

(మత్తయి 22:34-40; లూకా 10:25-28)

28శాస్త్రుల్లో ఒకడు వచ్చి వాదన విన్నాడు. యేసు
చక్కటి సమాధానం చెప్పాడని గ్రహించి, “ఆజ్ఞలన్ని
టిలో ఏ ఆజ్ఞ ముఖ్య మైనది?” అని యేసును అడిగాడు.
29యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు: “ఓ
ఇశ్రాయేలు జనాంగమా విను. మొదటిది ఇది: మన
ప్రభువైన దేవుడు మాత్రమే ప్రభువు. 30నీ శక్తి, బుద్ధి,
సంపూర్ణంగా ఉపయోగిస్తూ నీ ప్రభువైన దేవుణ్ణి నీ
సంపూర్ణమైన ఆత్మతో మనస్ఫూర్తిగా ప్రేమించు,*
31రెండవది ఇది: నిన్ను నీవు ప్రేమించుకున్నంతగా
నీ పొరుగు వాణ్ణి ప్రేమించు.* వీటిని మించిన ఆజ్ఞ
మరొకటి లేదు.”
32ఆ శాస్త్రి, “అయ్యా! చక్కగా చెప్పారు. దేవుడు
ఒక్కడేనని, ఆయన తప్ప మరెవ్వరూ లేరని సరిగ్గా
చెప్పారు. 33ఆ దేవుణ్ణి సంపూర్ణమైన బుద్ధితో, సంపూర్ణ
మైన మనస్సుతో శక్తినంతా ఉపయోగిస్తూ ప్రేమించా
లని, మరియు తనను ప్రేమించు కొన్నంతగా, తన
పొరుగు వాణ్ణి ప్రేమించాలని చక్కగా చెప్పారు. ఈ
రెండు ఆజ్ఞలు, బలులకన్నా, దహన బలులకన్నా
ముఖ్యమైనవి” అని అన్నాడు.
34అతడు తెలివిగా చెప్పాడని యేసు గ్రహించి
అతనితో, “నీవు దేవుని రాజ్యానికి దూరంగా లేవు!”
అని అన్నాడు. ఆ తర్వాత ఆయన్ని ప్రశ్నలు అడగ
టానికి ఎవ్వరికి ధైర్యం చాలలేదు.

క్రీస్తు ఎవరి కుమారుడు?

(మత్తయి 22:41-46; లూకా 20:41-44)

35యేసు మందిరంలో బోధిస్తూ ఈ విధంగా
అన్నాడు: “క్రీస్తు దావీదు కుమారుడని శాస్త్రులు ఎందు
కంటున్నారు? 36దావీదే స్వయంగా పవిత్రాత్మ ద్వారా
మాట్లాడుతూ ఈ విధంగా అన్నాడు:

దేనారా అంటే ఓ వెండి నాణెము.

‘నేను ... దేవుణ్ణి’ నిర్గమ. 3:6.

నేను ... పొరబడుతున్నారు అబ్రాహాము, ఇస్సాకు యాకోబులు ఇంకా బ్రతికి వున్నారు.

‘నీ శక్తి, బుద్ధి ... ప్రేమించు’ ద్వితీ. 6:4,5.

‘నీ పొరుగు ... వాణ్ణి ప్రేమించు’ లేవీ. 19:18.

'ప్రభువు, నా ప్రభువుతో ఈ విధంగా
అన్నాడు: 'నీ శత్రువుల్ని నీ కాళ్ళ ముందు
పడవేసే వరకు నా కుడి చేతి వైపు
కూర్చొనుము.'

కీర్తన *110:1*

37దావీదు స్వయంగా ఆయన్ని, 'ప్రభూ!' అని పిలి
చాడు కదా! మరి అలాంటప్పుడు క్రీస్తు దావీదు కుమా
రుడెట్లా ఔతాడు?" అక్కడున్న ప్రజలగుంపు అత్యా
నందంగా ఆయన మాటలు విన్నారు.
38యేసు యింకా ఎన్నో విషయాలు బోధిస్తూ
ఈ విధంగా అన్నాడు: "శాస్త్రుల విషయంలో జాగ్రత్తగా
ఉండండి. వాళ్ళు పొడుగాటి దుస్తులు ధరించి నడ
వాలని, సంతల్లో ప్రజలు తమకు నమస్కరించాలని
కోరుతూ ఉంటారు. 39వాళ్ళు సమాజాల్లో ముఖ్య
స్థానాలను, విందుల్లో గౌరవప్రదమైన స్థానాలను ఆక్ర
మించాలని ఆశిస్తూ ఉంటారు. 40వాళ్ళు వితంతువుల
యిండ్లను దోచుకుంటూ, పైకి మాత్రం గంటల
తరబడి ప్రార్థిస్తూవుంటారు. అలాంటి వాళ్ళను దేవుడు
అతితీవ్రంగా శిక్షిస్తాడు."

వితంతువు యిచ్చిన కానుక

(లూకా *21:1-4*)

41ఒక రోజు యేసు, మందిరంలో కానుకలు వేసే
పెట్టెకు ఎదురుగా కూర్చొని ఉన్నాడు. ప్రజలు ఆ
పెట్టెలో డబ్బును వేయటం ఆయన గమనించాడు
ధనవంతులు చాలామంది పెద్ద పెద్ద మొత్తాల్ని ఆ
పెట్టెలో వేసారు. 42కాని ఒక పేద వితంతువు వచ్చి
రెండు రాగి నాణేలను ఆ పెట్టెలో వేసింది.
43యేసు తన శిష్యులను దగ్గరకు పిలిచి, "ఇది
నిజం. ఈ పేద వితంతువు ఆ పెట్టెలో అందరికన్నా
ఎక్కువ డబ్బు వేసింది. 44మిగతా వాళ్ళు తాము
దాచుకొన్న ధనంలో కొంత భాగం మాత్రమే వేసారు.
కాని ఆమె పేదదైనా తన దగ్గరున్నదంతా వేసింది"
అని అన్నాడు.

చివరి కాలంలో జరిగే సంఘటనలు

(మత్తయి *24:1-44;* లూకా *21:5-33*)

13 యేసు మందిరం నుండి వెళ్తుండగా శిష్యుల్లో
ఒకడు, "బోధకుడా! చూడండి, ఎంత అద్భుత
మైన పెద్దరాళ్ళో! ఎంత పెద్ద కట్టడాలో చూడండి!"
అని అన్నాడు.
2యేసు సమాధానంగా, "నీవు పెద్ద కట్టడాన్ని
చూస్తున్నావా? రాయి మీద రాయి నిలువకుండా
రాళ్ళన్నీ పడిపోతాయి" అని అన్నాడు.
3యేసు మందిరానికి ఎదురుగా ఉన్న ఒలీవల
కొండపై కూర్చొన్నాడు. ఆయన వెంట ఆయన
శిష్యులు పేతురు, యాకోబు, యోహాను మరియు
అంద్రెయ ఉన్నారు. వాళ్ళు ఆయనతో 4"ఇది
ఎప్పుడు జరుగుతుందో మాకు చెప్పండి. ఇవి జరుగ
బోయే సమయం వచ్చిందని సూచించటానికి ఏం
జరుగుతుంది?" అని అడిగారు.
5యేసు వాళ్ళతో, "మిమ్మల్నెవరూ మోసం చేయ
కుండా జాగ్రత్తపడండి. 6అనేకులు నా పేరు పెట్టు
కొని వచ్చి, నేనే ఆయన్ని అని చెప్పి అనేకుల్ని
మోసం చేస్తారు. 7మీరు యుద్ధాల్ని గురించి కాని,
యుద్ధాల వదంతుల్ని గురించి కాని వింటే వెంటనే
ఆందోళన చెందకండి. అవి తప్పక సంభవిస్తాయి.
కాని అంతం అప్పుడే రాదు. 8దేశాలకు, రాజ్యాలకు
మధ్య యుద్ధాలు సంభవిస్తాయి. అనేక ప్రాంతాల్లో
భూకంపాలు వస్తాయి. కరువులు వస్తాయి. అంటే ప్రస
వించే ముందు కలిగే నొప్పులు ప్రారంభమయ్యా
యన్నమాట.
9"మీరు జాగ్రత్తగా ఉండండి. కొందరు మనుష్యులు
మిమ్మల్ని మహాసభలకు అప్పగిస్తారు. సమాజ మంది
రాల్లో మీరు కొరడా దెబ్బలు తినవలసి వస్తుంది. నా
కారణంగా మీరు రాజ్యాధికారుల ముందు, రాజుల
ముందు నిలుచొని సాక్ష్యం చెప్పవలసి వస్తుంది.
10మొదట మీరు అన్ని దేశాలకు సువార్త తప్పక ప్రక
టించాలి. 11మిమ్మల్ని బంధించి విచారణ జరపటానికి
తీసుకు వెళ్తారు. అప్పుడు మీరు ఏం మాట్లాడాలో
అని చింతించకండి. ఆ సమయంలో మీకు తోచింది
మాట్లాడండి. ఎందుకంటే, అప్పుడు మాట్లాడేది మీరు
కాదు. పవిత్రాత్మ మీ ద్వారా మాట్లాడుతాడు. 12"సోద
రులు ఒకరికొకరు ద్రోహం చేసుకొని, ఒకరి మరణానికి
ఒకరు కారకులౌతారు. అదే విధంగా తండ్రి తన కుమా
రుని యొక్క మరణానికి కారకుడౌతాడు. పిల్లలు తమ
తల్లిదండ్రులకు ఎదురు తిరిగి వాళ్ళ మరణానికి కారకు
లౌతారు. 13నా కారణంగా ప్రజలందరూ మిమ్మల్ని
ఏవగించు కొంటారు. కాని చివరిదాకా పట్టుదలతో
ఉన్న వాణ్ణి దేవుడు రక్షిస్తాడు.
14"నాశనం కలిగించేది, అసహ్యమైనది, తనది కాని
స్థానంలో నిలుచొని ఉండటం మీకు కనిపిస్తే* యూద
యలో ఉన్నవాళ్ళు కొండల మీదికి పారిపోండి.
15ఇంటి మిద్దె మీద ఉన్న వాళ్ళు క్రిందికి దిగి తమ
వస్తువులు తెచ్చుకోవటానికి తమ యిళ్ళలోకి వెళ్ళ
రాదు. 16పొలాల్లో పని చేస్తున్న వాళ్ళు తమ దుస్తులు
తెచ్చుకోవటానికి యిళ్ళకు వెళ్ళరాదు. 17గర్భిణీ
స్త్రీలకు, బాలింతలకు ఆ రోజులు ఎంత దుర్భరంగా
ఉంటాయో కదా! 18ఈ సంఘటన చలికాలంలో సంభ
వించకూడదని ప్రార్థించండి. 19ప్రపంచంలో ఇదివరకు
ఎన్నడూ, అంటే దేవుడు ఈ ప్రపంచాన్ని సృష్టించి

నాశనం … కనిపిస్తే దానియేలు 9:27; 11:31; 12:11.

నినాటి నుండి ఈనాటి వరకూ సంభవించని దుర్భ
రమైన కష్టాలు ఆ రోజుల్లో సంభవిస్తాయి. అలాంటి
కష్టాలు యిక ముందు కూడా ఎన్నడూ కలగవు.
20కాని దేవుడు ఆ రోజుల సంఖ్య తక్కువ చేసాడు.
లేకపోయినట్లయితే ఎవ్వరూ బ్రతికేవాళ్ళు కాదు.
తానెన్నుకున్న తన ప్రజల కోసం ఆ రోజుల సంఖ్యను
తగ్గించాడు. 21ఆ రోజుల్లో మీలో ఎవరైనా 'ఇదిగో!
క్రీస్తు యిక్కడ ఉన్నాడని' కాని, 'అదిగో అక్కడు
న్నాడని' కాని అంటే నమ్మకండి. 22దొంగ క్రీస్తులు,
దొంగ ప్రవక్తలు వచ్చి అద్భుతాలు, మహత్యాలు చేసి
ఐనంత వరకు దేవుడు ఎన్నుకొన్న వాళ్ళను మోసం
చెయ్యాలని చూస్తారు. 23అందువల్ల మీరు జాగ్రత్తగా
ఉండాలని, అన్ని విషయాలు మీకు ముందే
చెబుతున్నాను.
24"కాని ఆ కష్టాలు గడిచిన తర్వాత వచ్చే రోజుల్లో

'సూర్యుడు చీకటైపోతాడు. చంద్రుడు తన
వెలుగును వెదజల్లడు.
25 ఆకాశంలోని నక్షత్రాలు రాలిపోతాయి. ఆకా
శంలో వున్నవన్నీ మార్పుచెందుతాయి.'
యెషయా *13:10; 34:4*

26"అప్పుడు మనుష్యకుమారుడు గొప్ప శక్తితో,
తేజస్సుతో మేఘాలమీద రావటం మానవులు
చూస్తారు. 27ఆయన నలువైపుల నుండి, అంటే ఈ
మూల నుండి ఆ మూల దాకా, తన దేవదూతలను
పంపి తానెన్నుకున్న ప్రజలను ప్రోగు చేయిస్తాడు.

అంజూరపు చెట్టు పాఠం

28"అంజూరపు చెట్టును చూసి ఈ పాఠం నేర్చు
కోండి. దాని రెమ్మలు ఆకులు చిగురించుట చూసి
ఎండాకాలం రానున్నదని మీరు గ్రహిస్తారు. 29అదే
విధంగా యివి జరగటం మీరు చూసినప్పుడు ఆయన
త్వరగా రానైయున్నాడని గ్రహిస్తారు. 30ఇది నిజం.
ఈ కాలపువాళ్ళు జీవిస్తూండగానే ఇవన్ని జరుగును.
31ఆకాశం, భూమి గతించి పోతాయి కాని, నా మాటలు
ఎన్నటికి గతించిపోవు.

ఆ దినము, ఘడియ ఎవ్వరికీ తెలియదు

32"ఆ దినము, ఆ ఘడియ ఎప్పుడు వస్తుందో,
పరలోకంలోని దేవదూతలకు గాని, కుమారునికి గాని,
మరెవ్వరికి గాని తెలియదు. అది తండ్రికి మాత్రమే
తెలుసు. 33జాగ్రత్తగా, సిద్ధంగా ఉండండి.* ఆ
సమయం ఎప్పుడు రాబోతోందో మీకు తెలియదు.
34ఇది తన యిల్లు విడిచి దూరదేశం వెళ్ళే ఒక మనిషిని
పోలి ఉంటుంది. అతడు తన యింటిని సేవకులకు
అప్పగిస్తాడు. ప్రతి సేవకునికి ఒక పని అప్పగిస్తాడు.
ద్వారం దగ్గరవున్నవానికి కాపలా కాయమని చెబుతాడు.
35ఎల్లప్పుడు సిద్ధంగా ఉండమని చెబుతాడు. ఇంటి
యజమాని ఎప్పుడు తిరిగి వస్తాడో మీకు తెలియదు.
సాయంత్రం వస్తాడో, మధ్యరాత్రి వస్తాడో, కోడికూసే
వేళకు వస్తాడో, సూర్యోదయం వేళకు వస్తాడో,
ఎప్పుడు వస్తాడో మీకు తెలియదు. 36అతడు అకస్మా
త్తుగా వచ్చి మీరు నిద్రిస్తూ ఉండటం చూస్తాడేమో.
37హెచ్చరికగా ఉండండి అని మీకు చెబుతున్నాను.
అదే ప్రతి ఒక్కనికి చెబుతున్నాను."

బేతనియలో యేసుకు అత్తరుతో తలంటు

(*మత్తయి 26:1-5; లూకా 22:1-2;*
యోహాను 11:45-53)

14 పస్కా పండుగకు, పులియబెట్టని రొట్టెల
పండుగకు రెండురోజుల ముందు ప్రధాన
యాజకులు, శాస్త్రులు యేసును బంధించి చంపటానికి
పన్నాగం పన్నటం మొదలుపెట్టారు. 2"కాని పండుగ
రోజుల్లో కాదు. అలా చేస్తే ప్రజలు అల్లర్లు మొదలు
పెట్టవచ్చు' అని మాట్లాడుకొన్నారు.
3ఆ సమయంలో యేసు బేతనియలో ఉన్నాడు.
ఆయన కుష్టురోగి సీమోను ఇంట్లో భోజనానికి
కూర్చొని ఉండగా, ఒక స్త్రీ ఆ ఇంట్లోకి వచ్చింది.
ఆమె స్వచ్ఛమైన అగరు చెట్లనుండి చేసిన మిక్కిలి
విలువైన అత్తరును ఒక చలువరాతి బుడ్డిలో తన
వెంట తెచ్చింది. ఆ బుడ్డి మూత పగులగొట్టి ఆ
అత్తరును యేసు తలపై పోసింది.
4ఇది చూసి అక్కడున్న వాళ్ళలో కొందరికి కోపం
వచ్చింది. వాళ్ళు పరస్పరం, "అత్తరును ఇలా వృథా
చేయటం ఎందుకు? 5దాన్ని అమ్మితే మూడు వందల
దేనారాలు* వచ్చేవి. ఆ డబ్బు పేదవాళ్ళకు యిచ్చి
ఉండవలసింది" అని ఆ స్త్రీని గూర్చి గొణుక్కున్నారు.
6యేసు, "ఆపండి. ఆమెనెందుకు కంగారు పెడుతు
న్నారు. ఆమె మంచి పని చేసింది. 7పేదవాళ్ళు మీలో
ఎప్పుడూ ఉంటారు. మీ కిష్టం వచ్చినప్పుడు మీరు
వాళ్ళకు సహాయం చెయ్యవచ్చు. కాని నేను ఎల్లకాలం
మీతో ఉండను. 8ఆమె చేయగలిగింది ఆమె చేసింది.
నన్ను సమాధికి సిద్ధం చేయాలని ఆమె నాదేహంపై
అత్తరు పోసింది.* 9ఇది నిజం. ప్రపంచంలో సువార్త
ప్రకటించిన ప్రతిచోటా ఆమె జ్ఞాపకార్థంగా ఆమె
చేసింది కూడా చెప్పబడుతుంది" అని అన్నాడు.

ఉండండి. కొన్ని వ్రాత ప్రతులు 'ప్రార్థించండి' అని చేర్చాయి.

మూడు వందల దేనారాలు వెండి నాణాలు.

అత్తరు పోసింది ఇది యూదుల ఆచారము.

[10]ఆ తర్వాత పన్నెండుగురిలో ఒకడైన యూదా
ఇస్కరియోతు, యేసును ప్రధాన యాజకులకు పట్టి
వ్వటానికి వాళ్ళ దగ్గరకు వెళ్ళాడు. [11]వాళ్ళు ఇది విని
చాలా ఆనందపడి, అతనికి డబ్బిస్తామని వాగ్దానం
చేసారు. అందువల్ల యూదా యేసును పట్టివ్వటానికి
తగిన అవకాశం కోసం ఎదురు చూడసాగాడు.

ప్రభువు చివరి రాత్రి భోజనం

*(మత్తయి 26:17-25; లూకా 22:7-14, 21-23;
యోహాను 13:21-30)*

[12]పులియబెట్టని రొట్టెల పండుగ వచ్చింది.
మొదటి రోజు పస్కా గొఱ్ఱెపిల్లను బలి యివ్వటం
ఆచారం. ఆ రోజు యేసు శిష్యులు ఆయనతో,
"ఎక్కడికి వెళ్ళి పస్కా* పండుగ భోజనం సిద్ధం
చెయ్యమంటారు?" అని అడిగారు.
[13]యేసు తన శిష్యుల్లో యిద్దరిని పంపుతూ
వాళ్ళతో ఈ విధంగా అన్నాడు: "నగరంలోకి వెళ్ళండి.
నీళ్ళ కడవనెత్తుకొని వస్తున్న ఒక మనిషి మీకు కని
పిస్తాడు. అతణ్ణి అనుసరించండి. [14]అతడు ప్రవేశించిన
యింటి యజమానితో, అతిథులు ఉండే గది ఎక్క
డుందో బోధకుడు అడగమన్నాడని, ఆయన తన
శిష్యులతో కలిసి ఆ గదిలో పస్కా పండుగ భోజనం
చెయ్యాలని అనుకుంటున్నాడని, నేను అన్నట్లు
చెప్పండి. [15]అన్ని వస్తువులతో సిద్ధంగా ఉన్న మేడ
మీది విశాలమైన గదిని అతడు మీకు చూపుతాడు.
మనకోసం అక్కడ భోజనం ఏర్పాటు చేయండి."
[16]శిష్యులు పట్టణంలోకి వెళ్ళారు. యేసు చెప్పి
నట్లే అన్నీ జరిగాయి. వాళ్ళు పస్కా పండుగ భోజనం
సిద్ధం చేసారు.
[17]సాయంత్రం కాగానే యేసు పన్నెండు గురితో
కలిసి వచ్చాడు. [18]వాళ్ళంతా బల్లముందు కూర్చొని
భోజనం చేస్తూవున్నారు. అప్పుడు యేసు వాళ్ళతో,
"ఇది నిజం. మీలో ఒకడు అంటే ప్రస్తుతం నాతో
కూర్చొని భోజనం చేస్తున్నవాళ్ళలో ఒకడు, నాకు
ద్రోహం చేస్తాడు" అని అన్నాడు.
[19]వాళ్ళకు దుఃఖం వచ్చింది. 'ఖచ్చితంగా నేను
కాదుగదా ప్రభూ' అని ఒకరి తర్వాత ఒకరు ఆయనతో
అన్నారు.
[20]యేసు, "మీ పన్నెండుగురిలో ఒకడు, నాతో
కలిసి రొట్టె గిన్నెలో ముంచేవాడు, నాకు ద్రోహం
చేస్తాడు. [21]లేఖనాల్లో వ్రాసిన విధంగా మనుష్య కుమా
రుడు వెళ్ళి పోవుచున్నాడు. కాని మనుష్యకుమారునికి
ద్రోహం చేసినవాడు శాపగ్రస్తుడౌతాడు. వాడు జన్మించి
వుండకపోతే బాగుండేది" అని అన్నాడు. [22]అంతా
భోజనం చేస్తుండగా, యేసు రొట్టె తీసు కొని దేవునికి

పస్కా ముఖ్యమైన యూదుల పండుగ.

కృతజ్ఞతలు చెప్పాడు. దాన్ని విరిచి శిష్యులకిస్తూ,
"ఇది నా దేహం. దీన్ని తీసుకొండి" అని అన్నాడు.
[23]ఆ తర్వాత గిన్నె తీసుకొని దేవునికి కృతజ్ఞతలు
చెప్పి వాళ్ళకిచ్చాడు. వాళ్ళందరూ ఆ గిన్నె నుండి
త్రాగారు. [24]ఇది నా నిబంధన* రక్తం. ఆ రక్తాన్ని
అందరికోసం కార్చాను. [25]ఇది నిజం. నేను దేవుని
రాజ్యంలో ప్రవేశించి క్రొత్త ద్రాక్షారసం త్రాగేదాకా,
యిప్పుడు తప్ప మరెప్పుడూ ద్రాక్షారసం త్రాగను"
అని యేసు అన్నాడు. [26]వాళ్ళు ఒక భక్తిగీతం పాడాక
ఒలీవల కొండ మీదికి వెళ్ళారు.

యేసు ఎవరో తెలియదంటాడని ఆయన చెప్పటం

*(మత్తయి 26:31-35; లూకా 22:31-34;
యోహాను 13:36-38)*

[27]యేసు వాళ్ళతో, "మీ మనస్సులు చెదరి
పోతాయి. ఎందుకంటే లేఖనాల్లో,

'నేను గొఱ్ఱెల కాపరిని కొడతాను! గొఱ్ఱె
లన్నీ చెదరిపోతాయి!' *జెకర్యా 13:7*

అని వ్రాయబడింది.

[28]"కాని, నేను బ్రతికివచ్చాక మీకన్నా ముందుగా గలిల
యకు వెళ్తాను" అని యేసు వాళ్ళతో అన్నాడు.
[29]అప్పుడు పేతురు, "అందరి విశ్వాసం పోయినా
నా విశ్వాసం సన్నగిల్లదు" అని అన్నాడు. [30]యేసు
సమాధానంగా, "ఇది నిజం. ఈ రోజు, అంటే ఈ
రాత్రి కోడి రెండు* సార్లు కూయకముందే నీవు
మూడుసార్లు నేనెవరో తెలియదంటావు" అని
అన్నాడు. [31]కాని పేతురు ఎన్నటికి అలా అనని
అంటూ, "నేను మీతో మరణించవలసి వచ్చినా సరే
నేనెన్నటికీ మీరెవరో తెలియదనను" అని అన్నాడు.
మిగతా శిష్యులు కూడా అదేవిధంగా అన్నారు.

గెత్సేమనె

(మత్తయి 26:36-46; లూకా 22:39-46)

[32]అంతా గెత్సేమనె అనే స్థలానికి వెళ్ళారు. అక్కడ
యేసు తన శిష్యులతో, "నేను ప్రార్థించి వచ్చేదాకా
మీరిక్కడే ఉండండి" అని అన్నాడు. [33]కాని యేసు
పేతురును, యాకోబును, యోహానును, తన వెంట
పిలుచుకు వెళ్ళాడు. ఆయనకు చాలా దుఃఖం,* ఆవే
దన కలగటం మొదలుపెట్టింది. [34]ఆయన వాళ్ళతో,
"నా ఆత్మ ప్రాణం పోయేటంత దుఃఖాన్ని అనుభ

నిబంధన కొన్ని వ్రాతప్రతులు 'క్రొత్త' అని చేర్చాయి.

రెండు కొన్ని ప్రాచీన ప్రతులలో 'రెండు' అన్న సంఖ్య లేదు.

దుఃఖం అంటే మరణము.

విస్తోంది. ఇక్కడే కూర్చొని మెలకువతో ఉండండి”
అని అన్నాడు. 35ఆయన కొంత దూరం వెళ్ళి
నేలపై మోకరిల్లి వీలైతే ‘ఆ ఘడియ’ రాకూడదని
ప్రార్థిస్తూ, 36ఆయన, “అబ్బా తండ్రీ! నీ కన్నీ సాధ్యం.
ఈ దుఃఖాన్ని నాకు దూరంగా తీసివేయి. కాని, నెరవేర
వలసింది నా కోరిక కాదు, నీది” అని అన్నాడు.

37ఆయన వచ్చి తన శిష్యులు నిద్రిస్తుండడం
చూసాడు. ఆయన పేతురుతో, “సీమోనూ! నిద్రిస్తు
న్నావా, ఒక గంట మేలుకో లేక పోయావా? 38మెలకు
వతో ఉండండి. ప్రార్థించండి. అప్పుడే మీరు సైతాను
ప్రేరణకు లొంగకుండా ఉంటారు. ఆత్మ సిద్ధమే కాని
శరీరంలో బలం లేదు” అని అన్నాడు.

39యేసు, మళ్ళీ వెళ్ళి మొదటివలే ప్రార్థించాడు.
40ఆయన తిరిగివచ్చి శిష్యుల కళ్ళు భారంగా ఉండటం
వల్ల వాళ్ళు నిద్రిస్తూ వుండటం గమనించాడు. ఆయ
నకు ఏం సమాధానం చెప్పాలో శిష్యులకు తోచలేదు.

41యేసు మూడవసారి తిరిగివచ్చి వాళ్ళతో,
“ఇంకా హాయిగా నిద్రిస్తున్నారా? చాలించండి.
సమయం ఆసన్నమైంది. అదిగో చూడండి. మనుష్య
కుమారుడు పాపులకు అప్పగింపబడుతున్నాడు.
42లేవండి! వెళ్దాం రండి. అదిగో! ద్రోహి వస్తున్నాడు!”
అని అన్నాడు.

యేసును బంధించటం

(*మత్తయి 26:47-56; లూకా 22:47-53;*
యోహాను 18:3-12)

43అయన ఇంకా మాట్లాడుతుండగా పన్నెండు
గురిలో ఒకడైన యూదా వచ్చాడు. ప్రధాన యాజ
కులు, శాస్త్రులు, పెద్దలు పంపిన ప్రజలు కత్తులు,
కర్రలు పట్టుకొని యూదా వెంట ఉన్నారు.

44ఆ ద్రోహి వాళ్ళతో, “నేను వెళ్ళి ఎవర్ని ముద్దు
పెట్టుకొంటానో* ఆయనే యేసు. ఆయన్ని బంధించి
భటుల మధ్య ఉంచి తీసుకు వెళ్ళండి” అని వాళ్ళతో
చెప్పాడు. ఆయన్ని ముద్దు పెట్టుకొని వాళ్ళకు సంజ్ఞ
చేస్తానని ముందే వాళ్ళతో మాట్లాడుకొన్నాడు.
45వెంటనే యూదా, యేసు దగ్గరకు వెళ్ళి, “రబ్బీ!”
అని అంటూ ఆయన్ని ముద్దు పెట్టుకొన్నాడు.
46వచ్చిన ప్రజలు యేసును బంధించారు. 47యేసు
ప్రక్కన నిలుచున్న వాడొకడు తన కత్తి తీసి
ప్రధానయాజకుని సేవకుని చెవి నరికి వేసాడు.

48యేసు, “మీరు కత్తులతో, కర్రలతో వచ్చి
బంధించటానికి నేనేమైనా దొంగనా? 49నేను ప్రతి
రోజు మందిరంలో బోధిస్తూ మీతో ఉన్నవాణ్ణే.
అప్పుడు నన్ను ఎందుకు బంధించలేదు? కాని,
లేఖనాల్లో వ్రాసింది జరిగి తీరాలి” అని అన్నాడు.
50అప్పుడు యేసు అనుచరులందరూ ఆయన్ని ఒంట
రిగా వదిలి పారిపోయారు.

51ఒక యువకుడు యేసును అనుసరిస్తూ ఉన్నాడు.
అతని వంటిమీద నడుముకు కట్టుకొన్న గుడ్డ తప్ప
మరేది లేదు. ప్రజలు వానిని కూడా గభాలున
పట్టుకున్నారు. కాని, 52అతడు తన అంగీపై వేసుకొన్న
గుడ్డ జారిరాగా అతడు దాన్ని వదిలి పారిపోయాడు.

మహాసభ ముందు

(*మత్తయి 26:57-68; లూకా 22:54-55, 63-71;*
యోహాను 18:13-14, 19-24)

53వాళ్ళు యేసును ప్రధానయాజకుని దగ్గరకు
తీసుకు వెళ్ళారు. ప్రధాన యాజకులు, పెద్దలు,
శాస్త్రులు అందరూ అక్కడ సమావేశం అయ్యారు.
54పేతురు కొంత దూరంలో ఉండి వాళ్ళను అనుస
రిస్తూ ప్రధాన యాజకుని యింటి పెరట్లోకి వచ్చాడు.
భటులతో పాటు తాను కూడా చలి మంటలు వేసు
కొంటూ వాళ్ళతో కూర్చున్నాడు.

55ప్రధానయాజకులు, మహాసభకు చెందిన
అందరు సభ్యులు, యేసుకు మరణదండన విధించ
టానికి తగిన సాక్ష్యం కోసం వెతక సాగారు. కాని
వాళ్ళకు సాక్ష్యం లభించలేదు. 56చాలా మంది ప్రతి
కూలంగా దొంగసాక్ష్యం చెప్పారు. కాని వాళ్ళ సాక్ష్యాలు
ఒకదానితో ఒకటి పొసగలేదు.

57అప్పుడు కొందరు లేచి ఈ దొంగ సాక్ష్యం
చెప్పారు: 58“మానవులు కట్టిన ఈ మందిరాన్ని పడ
గొట్టి మూడు రోజుల్లో మానవులు కట్టని మరొక
మందిరాన్ని నిర్మిస్తాను’ అని అతడు అనటం మేము
విన్నాము.” 59కాని ఆ సాక్ష్యం కూడా ఒకరు ఒక
విధంగా, యింకొకరు యింకో విధంగా చెప్పారు.

60ఆ తర్వాత ప్రధాన యాజకుడు లేచి సభ్యుల
ముందు నిలుచొని యేసుతో, “నీవు సమాధానం చెప్ప
దలచుకోలేదా? వీళ్ళు నీకు వ్యతిరేకంగా సాక్ష్యం చెబు
తున్నారు కదా! నీవేమంటావు?” అని అడిగాడు. 61కాని
యేసు ఏ సమాధానం చెప్పక మౌనం వహించాడు.

ప్రధానయాజకుడు, “నీవు దేవుని కుమారుడవైన
క్రీస్తువా? మానవులు స్తుతించే దేవుని కుమారుడవా?”
అని మళ్ళీ ప్రశ్నించాడు.

62యేసు, “ఔను. సర్వశక్తి సంపన్నుడైన దేవుని
కుడిచేతి వైపు మనుష్యకుమారుడు కూర్చొని
ఉండటం, ఆయన పరలోకంలో నుండి మేఘాలపై
రావటం మీరు చూస్తారు” అని అన్నాడు.
63ప్రధానయాజకుడు తన దుస్తుల్ని చింపుకొని*

ముద్దు పెట్టుకొంటానో ఎవరి నుదురు ముద్దు పెట్టు కొంటానో అని పాఠాంతరం.

దుస్తుల్ని చింపుకొని వాళ్ళు ఇలా తమ కోపం వ్యక్త పరిచే వాళ్ళు.

“మనకు యితర సాక్ష్యాలు ఎందుకు? 64అతడు దైవ
దూషణ చేయటం మీరు విన్నారుగదా; మీ అభి
ప్రాయమేమిటి?” అని సభ్యుల్ని అడిగాడు.

అందరూ మరణ దండన విధించాలని అన్నారు.
65ఆ తర్వాత కొందరు యేసు మీద ఉమ్మివేయటం
మొదలుపెట్టారు. కొందరు ఆయన కళ్ళకు గంతలు
కట్టి తమ పిడికిలితో గుద్ది, “ఎవరో చెప్పుకో” అని
హేళన చేసారు. కాపలాకాచే భటులు ఆయన్ని తీసుకు
వెళ్ళి కొట్టారు.

పేతురు యేసు ఎవరో తనకు తెలియదనటం

(మత్తయి *26:69-75;* లూకా *22:56-62;*
యోహాను *18:15-18, 25-27*)

66పేతురు, క్రింద యింటి ముందు పెరట్లో
ఉన్నాడు. ప్రధానయాజకుని దాసీలలో ఒకతె అక్క
డకు వచ్చింది. 67పేతురు చలిమంటలు వేసుకొంటూ
అక్కడ ఉండటం చూసి అతని దగ్గరకు వెళ్ళి అతణ్ణి
పరీక్షగా చూసింది. “నజరేతు యేసుతో నీవు కూడా
ఉన్నావు కదూ!” అని ఆమె పేతురుతో అన్నది.
68అతడు నాకు తెలియదంటూ, “నీవేం అంటు
న్నావో నాకు అర్థం కావటంలేదు” అని అన్నాడు.
పేతురు ద్వారం వైపు వెళ్ళాడు. వెంటనే కోడికూసింది.
69ఆ దాసీపిల్ల పేతురును చూసి, చుట్టూ ఉన్న
వాళ్ళతో ఇతడు వాళ్ళలో ఒకడు అని మళ్ళీ అన్నది.
70మళ్ళీ పేతుర , “అది నిజం కాదు; నాకు తెలియదు”
అని అన్నాడు. కొద్దిసేపయ్యాక పేతురుతో నిలుచున్న
వాళ్ళు అతనితో, “నీవు కూడ గలిలయ వాడవు కనుక
తప్పకుండా వాళ్ళలో ఒకడివి” అని అన్నారు.
71పేతురు తన మీద ఒట్టు పెట్టుకొంటూ, “ప్రమా
ణంగా చెబుతున్నాను. మీరు మాట్లాడుతున్న మనిషి
ఎవరో నాకు తెలియదు” అన్నాడు.
72వెంటనే రెండవసారి* కోడికూసింది. అప్పుడు
యేసు తనతో అన్న ఈ మాటలు పేతురుకు జ్ఞాపకం
వచ్చాయి: “కోడి రెండు సార్లు కూయకముందే
నేనెవరో తెలియదని మూడుసార్లు అంటావు.” పేతురు
దుఃఖం ఆపుకోలేక శోకించటం మొదలు పెట్టాడు.

పిలాతు సమక్షంలో యేసు

(మత్తయి *27:1-2, 11-14;* లూకా *23:1-5;*
యోహాను *18:28-38*)

15 తెల్లవారుఝామున ప్రధాన యాజకులు,
పెద్దలు, శాస్త్రులు, మహాసభకు చెందిన అందరు
సభ్యులు కలిసి ఒక నిర్ణయానికి వచ్చారు. వాళ్ళు
యేసును బంధించి తీసుకెళ్ళి పిలాతుకు* అప్పగిం
చారు. 2పిలాతు, “నీవు యూదులకు రాజువా?” అని
అడిగాడు. “మీరే అంటున్నారుగా!” అని యేసు
సమాధానం చెప్పాడు.
3ప్రధానయాజకులు యేసు మీద ఎన్నో నేరాలు
మోపారు. 4అందువల్ల పిలాతు యేసుతో మళ్ళీ, “నీవు
సమాధానం చెప్పదలచుకోలేదా? వాళ్ళు నీ మీద ఎన్ని
నేరాలు మోపుతున్నారో చూడు!” అని అన్నాడు.
5అయినా యేసు సమాధానం చెప్పలేదు. ఇది
చూసి పిలాతుకు చాలా ఆశ్చర్యం వేసింది.
6పండుగ రోజు ప్రజల కోరిక ప్రకారం ఒక నేరస్థుణ్ణి
విడుదల చేయటం ఒక ఆచారం. 7తిరుగుబాటులో
పాల్గొని హత్యలు చేసిన వాళ్ళు కారాగారంలో ఉన్నారు.
వాళ్ళలో బరబ్బ ఒకడు. 8ప్రజలు పిలాతు దగ్గరకు
వచ్చి ప్రతి సంవత్సరం విడుదల చేసినట్లే ఆ సంవత్సరం
కూడా ఒకణ్ణి విడుదల చెయ్యమని కోరారు.
9-10ప్రధానయాజకులు అసూయ వల్ల యేసును
తనకప్పగించారని పిలాతుకు తెలుసు. కనుక,
“యూదుల రాజును విడుదల చెయ్యమంటారా?” అని
అడిగాడు. 11కాని ప్రధానయాజకులు యేసుకు
మారుగా బరబ్బాను విడుదల చేసేటట్లు పిలాతును
కోరమని ప్రజలను పురికొల్పారు.
12పిలాతు, “మరి మీరు ‘యూదుల రాజు’ అని
పిలిచే ఈ మనిషిని ఏం చెయ్యమంటారు?” అని
అడిగాడు.
13వాళ్ళు, “సిలువకు వేయుము!” అని కేకలు
వేసారు.
14“ఎందుకు? అతడు చేసిన నేరమేమిటి?” అని
పిలాతు అడిగాడు.
ప్రజలు యింకా బిగ్గరగా, “అతణ్ణి సిలువకు
వేయండి” అని కేకలు వేసారు. 15ఆ ప్రజల గుంపును
ఆనందపరచాలని వాళ్ళు అడిగినట్లు బరబ్బను విడుదల
చేసాడు. కొరడా దెబ్బలు కొట్టి సిలువకువెయ్యమని
యేసును భటు లకు అప్పగించాడు.

భటులు యేసును హేళన చేయటం

16భటులు యేసును రాజభవనంలో, అంటే ప్రేతో
ర్యమునకు తీసుకెళ్ళి, భటులందరిని సమావేశ పర
చారు. 17వాళ్ళాయనకు ఊదారంగు రాజ దుస్తులను
తొడిగించారు. ముళ్ళతో ఒక కిరీటాన్ని అల్లి ఆయన
తలపై పెట్టారు. 18ఆ తర్వాత, “యూదుల రాజా!
జయము!” అని ఆయన్ని పిలుస్తూ కేకలు వేసారు.
19ఆయన తలపై కర్రతో మాటి మాటికి కొడుతూ
ఆయన మీద ఉమ్మివేసారు. ఆయన ముందు వంగి
తమ మోకాళ్ళపై కూర్చొని ఆయన్ని వ్యంగ్యంగా

రెండవసారి కొన్ని ప్రాచీన ప్రతుల్లో రెండవసారి అన్న సంఖ్యలేదు.

పిలాతు యూదయ రాష్ట్రపాలకుడు. క్రీ. శ. 26-36.

పూజించారు. 20ఆయన్ని హేళన చేసిన తర్వాత, ఊదా
రంగు దుస్తుల్ని తీసేసి ఆయన దుస్తుల్ని ఆయనకు
తొడిగించారు. ఆ తర్వాత ఆయన్ని సిలువకు వేయ
టానికి తీసుకు వెళ్ళారు.

సిలువకు వేయటం

(*మత్తయి 27:32-44; లూకా 23:26-43;
యోహాను 19:17-27*)

21కురేనే పట్టణానికి చెందిన సీమోను అనే వాడొ
కడు పొలాలనుండి ఆ దారిన వెళ్తూ ఉన్నాడు. ఇతడు
అలెక్సంద్రుకు మరియు రూపునకు తండ్రి. భటులు
యితనితో బలవంతంగా సిలువ మోయించారు.
22వాళ్ళు యేసును గొల్గొతాకు తీసుకువచ్చారు.
గొల్గొతా అంటే "పుర్రెలాంటి స్థలం" అని అర్థం
23అక్కడ వాళ్ళు ఆయనకు ద్రాక్షారసంలో మత్తు కలిపి
త్రాగమని యిచ్చారు. కాని ఆయన త్రాగలేదు. 24ఆ
తర్వాత వాళ్ళాయన్ని సిలువకు వేసారు. ఆయన
దుస్తులు పంచుకోవటానికి చీట్లు వేసి ఎవరికి వచ్చినవి
వాళ్ళు తీసుకొన్నారు. 25ఆయన్ని సిలువ వేసినప్పుడు
ఉదయం తొమ్మిది గంటలు. 26ఆయనపై మోపబడిన
నేరాన్ని, "యూదులరాజగు యేసు" అని ఒక పలకపై
వ్రాసి తగిలించారు. 27ఆయనతో సహా యిద్దరు బంది
పోటు దొంగలను ఒకణ్ణి కుడి వైపు, మరొకణ్ణి
ఎడమవైపు సిలువకు వేసారు. 28 'తద్వారా ఆయన్ని
నేరస్తులతో సమాచంగా పరిగణించారు' అని శాస్త్రాల్లో
వ్రాసిన వాక్యం నిజమయింది.* 29ఆ దారి మీద
నడిచివెళ్ళే వాళ్ళు ఆయన్ని అవమాన పరచారు. వాళ్ళు
తమ తలలాడిస్తూ, "మరి మందిరాన్ని పడగొట్టి మూడు
రోజుల్లో మళ్ళీ కట్టిస్తానన్న వాడవు గదా. 30సిలువ
నుండి క్రిందికి దిగి నిన్ను నీవు కాపాడుకోలేవా?"
అని అన్నారు. 31ప్రధానయాజకులు, శాస్త్రులు కూడా
ఆయన్ని హేళన చేస్తూ "ఇతరులను రక్షించాడు కాని
తనను తాను రక్షించుకోలేడు. 32ఈ క్రీస్తు, ఈ
ఇశ్రాయేలు రాజు సిలువనుండి క్రిందికి దిగివస్తే చూసి
అప్పుడు విశ్వసిస్తాము" అని పరస్పరం మాట్లాడు
కొన్నారు. ఆయనతో సహా సిలువకు వేయబడ్డ వాళ్ళు
కూడా యేసును అవమానించారు.

యేసు మరణం

(*మత్తయి 27:45-56; లూకా 23:44-49;
యోహాను 19:28-30*)

33మధ్యాహ్నం పన్నెండు గంటలనుండి మూడు
గంటలదాకా ఆ దేశమంతా చీకటి వ్యాపించింది.
34మూడు గంటలకు యేసు బిగ్గరగా, "ఎలోయీ,
ఎలోయీ, లామా సబక్తానీ" అంటే, "నాదేవా! నాదేవా!
నన్నెందుకు ఒంటరిగా వదిలివేసావు"* అని కేకవేసాడు.
35దగ్గర నిలుచున్న కొందరు ఇది విని, "వినండి!
అతడు ఏలీయాను పిలుస్తున్నాడు" అని అన్నారు.
36ఒకడు పరుగెత్తి వెళ్ళి ఒక స్పాంజిని పులిసిన
ద్రాక్షరసంలో ముంచి ఒక కట్టెకు తగిలించి యేసుకు
త్రాగటానికి అందించాడు. మరొకడు, "అతణ్ణి వద
లండి! అతణ్ణి క్రిందికి దింపటానికి ఏలీయా వస్తాడేమో
చూద్దాం!" అని అన్నాడు.
37పెద్ద కేక పెట్టి యేసు ప్రాణం వదిలాడు.
38అప్పుడు మందిరంలోని తెర మీది నుండి క్రింది
వరకు రెండు భాగాలుగా చినిగిపోయింది. 39యేసు
ముందు నిలుచొని ఉన్న శతాధిపతి ఆయన కేక విని,*
ఆయన చనిపోయిన విధం చూసి, "ఈయన తప్పక
దేవుని కుమారుడు" అని అన్నాడు.
40కొందరు స్త్రీలు దూరం నుండి అన్నీ గమనిస్తూ
ఉన్నారు. వాళ్ళలో మగ్దలేనే మరియ, చిన్న యాకో
బుకు, యోసేపుకు తల్లి అయిన మరియ మరియు
సలోమే ఉన్నారు. 41గలిలయలో ఉన్నప్పుడు వీళ్ళు
యేసును అనుసరిస్తూ, ఆయన సేవచేస్తూ ఉండే
వాళ్ళు, వీళ్ళేగాక ఆయన వెంట యెరూషలేమునకు
వచ్చిన స్త్రీలు కూడా అక్కడ ఉన్నారు.

యేసును సమాధి చెయ్యటం

(*మత్తయి 27:57-61; లూకా 23:50-56;
యోహాను 19:38-42*)

42అది సబ్బాతుకు సిద్ధమయ్యే రోజు, అనగా
విశ్రాంతి రోజుకు ముందు రోజు సాయంత్రమయింది.
43అరిమతయియ గ్రామస్తుడు యోసేపు ధైర్యంగా
పిలాతు దగ్గరకు వెళ్ళి యేసు దేహాన్ని అడిగాడు.
యోసేపు మహాసభలో పేరుగల సభ్యుడు. ఇతడు
స్వయంగా దేవుని రాజ్యంకొరకు కాచుకొని ఉండే
వాడు. 44యేసు అప్పుడే చనిపోయాడని విని పిలాతు
ఆశ్చర్యపడ్డాడు. శతాధిపతిని పిలిచి, "యేసు అప్పుడే
చనిపోయాడా?" అని అడిగాడు. 45ఆ సైన్యాధి పతి
ఔనని అన్నాక యేసు దేహాన్ని తీసుకు వెళ్ళటానికి
యోసేపుకు అనుమతి యిచ్చాడు. 46యోసేపు,
నారతో చేసిన వస్త్రాన్ని కొనుక్కొని వచ్చి, యేసు
దేహాన్ని క్రిందికి దింపి ఆ వస్త్రంలో చుట్టాడు. ఆ
తర్వాత ఆ దేహాన్ని తీసుకువెళ్ళి రాతితో మలచిన
సమాధిలో ఉంచాడు. ఒక రాయిని అడ్డంగా దొర్లించి
ఆ సమాధి మూసివేసాడు. 47మగ్దలేనే మరియ,
యోసేపు తల్లి మరియ ఆ దేహం ఉంచిన స్థలాన్ని
చూసారు.

తద్వారా ... నిజమయింది అని కొన్ని గ్రీకు ప్రతులలో చేర్చబడింది.

'నాదేవా ... వేసావు' కీర్తన. 22:1.

విని కొన్ని ప్రతులలో 'అతని కేక విని' అని లేదు.

బ్రతికి రావటం
*(మత్తయి 28:1-8; లూకా 24:1-12;
యోహాను 20:1-10)*

16 విశ్రాంతి రోజు* ముగియగానే, మగ్దలేనే
మరియ, యాకోబు తల్లి మరియ మరియు
సలోమే యేసు దేహానికి పూయటానికి సుగంధ
ద్రవ్యాలుకొన్నారు. 2ఆదివారం ఉదయం సూర్యో
దయం అవుతుండగా వాళ్ళు సమాధి దగ్గరకు వెళ్ళాలని
బయలుదేరారు. 3“ఇంతకూ సమాధికి అడ్డంగా ఉన్న
రాయిని ఎవరు తీస్తారు?” అని పరస్పరం దారిలో
మాట్లాడుకొన్నారు.
4వాళ్ళు కళ్ళెత్తి సమాధి వైపు చూసారు. ఆ
పెద్దరాయి దొర్లిపోయి ఉంది. 5వాళ్ళు సమాధిలోకి
ప్రవేశించారు. అక్కడ దానికి కుడి వైపు ఒక యువకుడు
తెల్లటి దుస్తులు ధరించి ఉండటం చూసారు. వాళ్ళకు
భయం వేసింది.
6ఆ యువకుడు, “భయపడకండి, సిలువకు వేయ
బడిన నజరేతు యేసు కోసం చూస్తున్నారా? ఆయన
యిక్కడ లేడు. ఆయన బ్రతికి వచ్చి వెళ్ళిపొయ్యాడు.
ఆయన్ని పడుకోబెట్టిన స్థలం చూడండి. 7కాని మీరు
వెళ్ళి శిష్యులతో, ముఖ్యంగా పేతురుతో ఈ విధంగా
చెప్పండి: ‘యేసు మీకు ముందే గలిలయకు వెళ్తు
న్నాడు. ఆయన ముందే చెప్పి నట్లు, మీరు ఆయన్ని
అక్కడ చూస్తారు.’”
8ఆ స్త్రీలు దిగ్భ్రాంతిచెంది వణుకుతూ ఆ సమాధి
నుండి పరుగెత్తి పోయారు. భయం వల్ల వాళ్ళు ఎవరికీ
ఏమీ చెప్పలేదు.

ముఖ్యమైన ప్రాచీన వ్రాతప్రతులు మార్కు
16:8తో సమాప్తమయ్యాయి.

యేసు కనిపించటం
*(మత్తయి 28:9-10; లూకా 24:13-35;
యోహాను 20:11-18)*

9యేసు ఆదివారం తెల్లవారుఝామున బ్రతికి వచ్చి
మొదట మగ్దలేనే మరియకు కనిపించాడు. గతంలో
యేసు ఈమె నుండి ఏడు దయ్యాలను వదిలించి
ఉన్నాడు. 10ఆమె ఇదివరలో యేసుతో
ఉన్నవాళ్ళ దగ్గరకు వెళ్ళింది. వాళ్ళు దుఃఖంతో
విలపిస్తూ ఉన్నారు. అమె వాళ్ళకు జరిగిన సంగతి
చెప్పింది. 11యేసు బ్రతికి ఉన్నాడని, తాను ఆయన్ని
చూసానని చెప్పింది. ఇది వాళ్ళు విన్నారు. కాని వాళ్ళు
ఆమె మాటలు నమ్మలేదు.
12ఆ తర్వాత యేసు తన యిద్దరు శిష్యులు వారి
గ్రామానికి నడుస్తుండగా మరో రూపంలో కని
పించాడు. 13వీళ్ళు తిరిగి వచ్చి జరిగిన విషయం మిగిలిన
శిష్యులకు చెప్పారు. కాని వాళ్ళు వీళ్ళను కూడా
నమ్మలేదు.
14ఆ తర్వాత పదకొండుగురు భోజనం చేస్తుండగా
యేసు వాళ్ళకు కనిపించాడు. తాను బ్రతికి వచ్చిన
విషయం కొందరు చెప్పినా శిష్యులు నమ్మలేదు. కనుక
యేసు వాళ్ళు తనను నమ్మనందుకు వాళ్ళను
గద్దించాడు.
15యేసు వాళ్ళతో, “ప్రపంచమంతా పర్యటన చేసి
ప్రజలందరికి సువార్త ప్రకటించండి. 16విశ్వసించి
బాప్తిస్మము పొందిన వాళ్ళను దేవుడు రక్షిస్తాడు. కాని,
విశ్వసించని వాళ్ళను దేవుడు శిక్షిస్తాడు. 17విశ్వసించిన
వాళ్ళకు ఈ ఋజువులు కనిపిస్తాయి. నాపేరిట వాళ్ళు
దయ్యాలను వెళ్ళగొట్టకలుగుతారు. తమకు రాని
భాషల్లో మాట్లాడకలుగుతారు. 18తమ చేతుల్తో
పాముల్ని పట్టుకో గలుగుతారు. విషం త్రాగినా వాళ్ళ
కేహానీ కలుగదు. వాళ్ళు తమ చేతుల్ని రోగులపై
ఉంచితే వాళ్ళకు నయమైపోతుంది” అని అన్నాడు.

యేసు పరలోకానికి వెళ్ళటం
(లూకా 24:50-53; అపొ. కా 1:9-11)

19యేసు ప్రభువు వాళ్ళతో మాట్లాడిన తరువాత
దేవుడాయన్ని పరలోకానికి పిలుచుకొన్నాడు. ఆయన
అక్కడ దేవుని కుడిచేతి వైపున కూర్చున్నాడు.
20ఆ తర్వాత వాళ్ళు అన్ని ప్రాంతాలకు వెళ్లి
ప్రకటించారు. ప్రభువు వాళ్ళతో సహా పని చేసి వాళ్ళు
ప్రకటించిన సందేశం నిజమని నిరూపించటానికి ఎన్నో
అద్భుతాలు చేసి చూపాడు. ఆమేన్.

విశ్రాంతి రోజు అంటే సబ్బాతు.

లూకా సువార్త

గౌరవనీయులైన థెయొఫిలాకు,

1 మనలో జరిగిన సంఘటనల్ని మొదటి నుండి
కండ్లారా చూసి, దైవ సందేశాన్ని బోధించిన వాళ్ళు
మనకు వాటిని అందించారు. 2-3వీటన్నిటినీ నేను
మొదట నుండి క్షుణ్ణంగా పరిశోధించాను కనుక నాకు
కూడా వీటన్నిటిని క్రమపద్ధతిలో వ్రాసి మీకు అందిం
చటం ఉత్తమమనిపించింది. 4మీరు నేర్చు కొన్నవి
నిజమని మీరు తెలుసుకోవాలనే ఉద్దేశంతో నేను ఈ
గ్రంథం మీకోసం వ్రాస్తున్నాను.

యోహాను జన్మనుగురించి ప్రవచనం

5హేరోదు* రాజు యూదయను పాలించే
కాలంలో జెకర్యా అనే ఒక యాజకుడు ఉండేవాడు.
ఇతడు అబీయా* అనబడే యాజక శాఖకు చెందిన
వాడు. ఇతని భార్య అహరోను శాఖకు చెందినది. ఆమె
పేరు ఎలీసబెతు. 6ఈ దంపతులు యథార్థంగా, దేవునికి
ప్రీతికరంగా నడుచుకుంటూ ప్రభువు ఆజ్ఞల్ని పాటిస్తూ
ఏ అపకీర్తి లేకుండా నిష్టాపరులై జీవించే వాళ్ళు, 7ఎలీస
బెతు గొడ్రాలు. పైగా వాళ్ళిద్దరూ వయస్సు మళ్ళిన
వాళ్ళు. వాళ్ళకు సంతానం కలుగలేదు."

8తన శాఖకు చెందిన వాళ్ళు చేయవలసిన వంతు
రావటం వల్ల జెకర్యా యాజక పనులు చేస్తూ ఉన్నాడు.
9దేవాలయంలో దేవునికి ధూపం వేయటానికి వాడుక
ప్రకారం చీట్లు వేసి జెకర్యాను ఎన్నుకున్నారు.
10అతడు ధూపం వేస్తుండగా బయట సమావేశమైన
భక్తులు ప్రార్థిస్తున్నారు.

11ధూపవేదికకు కుడివైపున జెకర్యాకు ఒక దేవ
దూత ప్రత్యక్షం అయ్యాడు. 12జెకర్యా అతణ్ణి చూడ
గానే ఉలిక్కి పడ్డాడు. అతనికి భయం వేసింది. 13దేవ
దూత అతనితో, "జెకర్యా భయపడకు. దేవుడు నీ
ప్రార్థనలు విన్నాడు. నీ భార్య ఎలీసబెతు ఒక మగశిశు
వును కంటుంది. ఆ పిల్లవానికి యోహాను అని నామ
కరణం చెయ్యి. 14ఇతని పుట్టుకవల్ల నీవు చాలా
ఆనందిస్తావు. నీవేకాక ప్రజలందరూ ఆనందిస్తారు.
15అతడు ఆధ్యాత్మికతతో గొప్ప వాడౌతాడు. దేవుడ
తని గొప్ప తనం చూసి ఆనందిస్తాడు. అతడు ద్రాక్షా
రసం కాని, లేక యితర రకములైన మద్యపానాల్ని
కాని ముట్టడు. పుట్టినప్పటి నుండే అతనిలో పవి
త్రాత్మ* ఉంటాడు. 16ఇశ్రాయేలు ప్రజల ప్రభువైన
దేవుని దగ్గరకు యితడు చాలా మంది ప్రజల్ని తీసుకు
వస్తాడు. 17తండ్రుల హృదయాలను పిల్లల వైపు
మళ్ళించటానికి, దేవుణ్ణి నమ్మని వాళ్ళను నీతిమంతుల
జ్ఞానం సంపాదించేటట్లు చెయ్యటానికి, ప్రభువు రాకకు
ప్రజల్ని సిద్ధపరచటానికి ఇతడు ఏలీయాలో* ఉన్న
ఆత్మ బలంతో ప్రభువు కన్నా ముందుగా వెళ్తాడు"
అని అన్నాడు.

18జెకర్యా దేవదూతతో, "మీరన్న విధంగా జరుగు
తుందన్నదానికి నిదర్శన మేమిటి? నేను ముసలి వాణ్ణి.
నా భార్యకు కూడా వయస్సు మళ్ళింది" అని అన్నాడు.
19దేవదూత ఈ విధంగా సమాధానం చెప్పాడు:
"నా పేరు గాబ్రియేలు. నేను దేవుని దూతను. నీతో
మాట్లాడి నీకీ సువార్త చెప్పుమని దేవుడు నన్ను
పంపాడు. 20జాగ్రత్త! నీవు నామాటలు నమ్మటం లేదు
కనుక మూగవాడవై పోతావు. తగిన సమయం వచ్చాక
నా మాటలు నిజమౌతాయి. అంతదాకా నీకు మాటలు
రావు."

21బయట ప్రజా సమూహం జెకర్యా దేవా
లయంలో యింతదాకా ఎందుకున్నాడో అని ఆశ్చ
ర్యంతో అతని కోసం కాచుకొని ఉన్నారు. 22జెకర్యా
వెలుపలికి వచ్చాడు. కాని వాళ్ళతో మాట్లాడలేక
పోయాడు. ఏమీ మాట్లాడలేక సంజ్ఞలు చెయ్యటం
వల్ల దేవాలయంలో అతనికి దివ్య దర్శనం కలిగినదని
అక్కడున్న వాళ్ళు గ్రహించారు.

23సేవాదినములు ముగిసాక అతడు తన యింటికి
వెళ్ళిపోయాడు.

హేరోదు యూదయకు రాజైనపెహేరోదు, క్రీ.పూ. 40–4.

అబీయా యూదా యాజకుల 24 శాఖలలో ఒకటి ఇది. 1దిన 24.

పవిత్రాత్మ ఈయన దైవత్వంలో మూడవ వ్యక్తి. ఈయన్ని దేవుని ఆత్మ, క్రీస్తు ఆత్మ, ఆదరణ కర్త అని కూడా అంటారు. ఈయన లోకంలో జనుల మధ్య దైవ కార్యాన్ని చేస్తాడు.

ఏలీయా క్రీ.పూ. 850 లో జీవించిన ప్రవక్త.

[24]కొన్ని రోజుల తర్వాత అతని భార్య ఎలీసబెతు
గర్భవతి అయింది. ఐదు నెలల దాకా ఆమె గడప
దాటలేదు. [25]"ప్రభువు ఈ దశలో నాకీ గర్భం యిచ్చి
నన్ను అనుగ్రహించాడు; నలుగురిలో నాకున్న అవ
మానం తొలగించాడు" అని ఆమె అన్నది.

యేసు జన్మిస్తాడని ప్రవచనం

[26]ఎలీసబెతు ఆరు నెలల గర్భంతో ఉంది. అప్పుడు
దేవుడు గాబ్రియేలు అనే దేవదూతను గలిలయలోని
నజరేతు అనే పట్టణంలో ఉన్న ఒక కన్య దగ్గరకు
పంపాడు. [27]దావీదు వంశస్థుడైన యోసేపు అనే
వ్యక్తితో ఈ కన్యకు పెళ్ళి నిశ్చయమైంది. ఈ కన్య
పేరు మరియ. [28]ఈ దేవదూత ఆమె దగ్గరకు వెళ్ళి
ఆమెతో, "నీకు శుభం కలుగుగాక! ప్రభువు నిన్ను
అనుగ్రహించాడు. ఆయన నీతో ఉన్నాడు" అని
అన్నాడు.
[29]దేవదూత మాటలు విని మరియ కంగారు పడి
ఇతని దీవెనకు అర్థమేమిటా అని ఆశ్చర్యపడింది.
[30]ఇది చూసి దేవదూత ఆమెతో యిలా అన్నాడు:
"భయపడకు మరియా! దేవుడు నిన్ను అను
గ్రహించాడు.
[31]నీవు గర్భం దాల్చి మగ శిశువును కంటావు.
ఆయనకు యేసు అని పేరు పెట్టు. [32]ఆయన చాలా
గొప్ప వాడై సర్వోన్నతుడైన దేవుని కుమారుడని
పిలువబడతాడు. ప్రభువైన దేవుడు ఆయన పూర్వి
కుడైన దావీదు సింహాసనాన్ని ఆయనకు యిస్తాడు.
[33]యాకోబు వంశానికి చెందిన వాళ్ళందర్నీ ఈయన
చిరకాలం పాలిస్తాడు. ఆయన రాజ్యం ఎన్నటికీ అంత
రించదు."
[34]"నా కింకా పెండ్లి కాలేదే! ఇది ఎట్లా సాధ్యమవు
తుంది?" అని మరియ దేవదూతను అడిగింది.
[35]ఆ దేవదూత ఈ విధంగా సమాధానం చెప్పాడు:
"పవిత్రాత్మ నీ మీదికి వచ్చునప్పుడు సర్వోన్నతుడైన
దేవుని శక్తి నిన్ను ఆవరిస్తుంది. అందువలన నీకు
పుట్టబోయే శిశువు పవిత్రంగా ఉంటాడు. ఆ శిశువు
దేవుని కుమారుడని పిలువబడతాడు. [36]నీ బంధువు
ఎలీసబెతు తన వృద్ధాప్యంలో తల్లి కాబోతోంది. గొడ్రా
లని పిలవబడే ఆమె యిప్పుడు ఆరు నెలల గర్భంతో
ఉంది. [37]దేవునికి సాధ్యం కానిది ఏదీ లేదు."
[38]మరియ, "నేను దేవుని సేవకురాలను. మీరన్న
విధంగానే జరుగనీ!" అని సమాధానం చెప్పింది. ఆ
తర్వాత దేవదూత వెళ్ళిపోయాడు.

మరియ ఎలీసబెతును కలుసుకోవటం

[39]మరియ వెంటనే యూదా పర్వత ప్రాంతం
లోని ఒక గ్రామానికి వెళ్ళటానికి ప్రయాణమైంది.
[40]ఆ గ్రామంలోనున్న జెకర్యా యింటికి వెళ్ళి ఎలీస
బెతును కలుసుకొని ఆమె క్షేమ సమాచారాలు అడిగింది.
[41]ఎలీసబెతు ఆమె మాటలు విన్న తక్షణమే, ఆమె
గర్భంలో ఉన్న శిశువు గంతులు వేసాడు. ఎలీసబెతు
పవిత్రాత్మతో నిండిపోయింది. [42]ఆమె బిగ్గరగా,
"దేవుడు ఏ స్త్రీనీ దీవించనంతగా నిన్ను దీవించాడు.
అదే విధంగా నీ గర్భంలోనున్న శిశువు కూడా ధన్యుడు.
[43]కాని దేవుడు నా మీద యింత దయ ఎందుకు
చూపుతున్నాడు. నా ప్రభువు తల్లి నాదగ్గరకు రావ
టమా? [44]నీ మాటలు నా చెవిలో పడగానే నా గర్భంలో
ఉన్న శిశువు ఆనందంతో గంతులు వేశాడు. [45]ప్రభువు
చెప్పినట్లు జరుగుతుందని విశ్వసించావు. ధన్యు
రాలవు" అని అన్నది.

మరియ పాడిన భక్తి గీతం

[46]మరియ ఈ విధంగా అన్నది:

[47] "నా ఆత్మ ప్రభువును కొలిచింది. దేవుడు
చేసిన ఈ మంచికి నా మనస్సు ఆనందం
పొందింది. ఆయనే నా రక్షకుడు.
[48] దీనురాల్ని నేను! ఆయన దాసీని నేను,
నన్ను కరుణించాడు! ఇక నుండి అందరూ
నన్ను ధన్యురాలంటారు!
[49] దేవుడు సర్వశక్తి సంపన్నుడు. ఆయన
నాకు ఎంతో మంచి చేశాడు! ఆయన
నామం పవిత్రం!
[50] తనంటే భయపడే వాళ్ళపై తరతరాలు
దయ చూపుతాడు.
[51] తన బలమైన హస్తాన్ని జాపి గర్వించే
వాళ్ళను వాళ్ళ ఆలోచనల్ని అణిచి
వేస్తాడు.
[52] రాజుల్ని, వాళ్ళ సింహాసనాల నుండి దింపి
వేస్తాడు. దీనులకు గొప్ప స్థానాలిస్తాడు.
[53] పేదవాళ్ళ అవసరాలన్నీ తీరుస్తాడు. ధనవం
తుల్ని వట్టి చేతుల్తో పంపేస్తాడు.
[54] తరతరాల నుండి మన పూర్వీకులతో,
అబ్రాహాముతో, అతని సంతతితో చెప్పి
నట్లు
[55] దేవుని ఇష్టానుసారం జీవించిన ఇశ్రాయేలు
ప్రజలకు సహాయం చేశాడు. మరవకుండా
వాళ్ళపై దయ చూపాడు."

[56]మరియ ఎలీసబెతు యింట్లో మూడు నెల
లుండి, ఆ తర్వాత యింటికి తిరిగి వెళ్ళిపోయింది.

యోహాను జన్మ వృత్తాంతం

[57]ఎలీసబెతుకు నెలలు నిండి మగశిశువును ప్రసవిం
చింది. [58]బంధువులు మరియు ఇరుగు పొరుగు వాళ్ళు
ప్రభువు ఆమెను కనికరించినందుకు ఆనందించారు.

[59]ఎనిమిదవ రోజు వాళ్ళు పిల్లవానికి సున్నతి
చేయటానికి వచ్చి అతనికి జెకర్యా అని అతని తండ్రి
పేరే పెట్టబోయారు. [60]కాని తల్లి వారిస్తూ, "ఆ పేరు
వద్దు! యోహాను అని పేరు పెట్టండి" అని అన్నది.
[61]వాళ్ళు, "మీ బంధువుల్లో ఆ పేరున్న వాళ్ళు
ఎవ్వరూ లేరే?" అని అన్నారు. [62]ఆ పిల్లవాని తండ్రికి
సంజ్ఞలుచేసిఅతడే పేరు పెట్టదలచాడో" అని అడిగారు.
[63]అతడు వ్రాయటానికి ఒక పలక నివ్వమని అడిగి
దానిపై, "అతనికి యోహాను అని పేరు పెట్టండి"
అని వ్రాసాడు. ఇది చూసి అంతా ఆశ్చర్యపోయారు.
[64]వెంటనే అతని నోరు, నాలుక కదిలి బాగై పోయింది.
అతడు దేవుణ్ణి స్తుతిస్తూ మాట్లాడటం మొదలు
పెట్టాడు. [65]ఇరుగు పొరుగు వాళ్ళలో భక్తి, భయమూ
నిండుకుపొయ్యాయి. యూదయ పర్వత ప్రాంత
మంతా ఈ వార్త వ్యాపించింది. [66]ఈ విషయం విన్న
ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపడి, "ఈ పసివాడు ఎంతగొప్ప
వాడౌతాడో కదా!" అని అన్నారు. ఆ బాలునికి ప్రభువు
హస్తం తోడుగా ఉంది.

జెకర్యా చెప్పిన భవిష్యం

[67]ఆ బాలుని తండ్రి జెకర్యా పవిత్రాత్మతో నింప
బడి దేవుని సందేశాన్ని ఈ విధంగా చెప్పాడు:

[68] "తన ప్రజలకు స్వేచ్ఛ కలిగించి, రక్షించ
వచ్చిన ప్రభువును స్తుతించండి! ఇశ్రా
యేలు ప్రజల దేవుణ్ణి స్తుతించండి!
[69] మహాశక్తి గల రక్షకుణ్ణి తన సేవకుడైన
దావీదు వంశం నుండి మనకోసం పంపాడు.
[70] గతంలో మహాత్ములైన ప్రవక్తల ద్వారా
ఈ విషయం చెప్పాడు.
[71] దేవుడు శత్రువుల బారినుండి, మనను
ద్వేషించే వారినుండి, మనల్ని రక్షిస్తాడు.
[72] మన తండ్రులను, తాత ముత్తాతలను,
కరుణిస్తానన్నాడు. పవిత్రమైన ఒడంబడిక
మరిచి పోనన్నాడు!
[73] శత్రువుల బారినుండి రక్షిస్తానని మన తండ్రి
అబ్రాహాముతో ప్రమాణం చేశాడు.
[74] మనం ఏ భయం లేకుండా తనను
సేవించాలి.
[75] జీవితాంతం పవిత్రంగా, ధర్మంగా, తన
కోసం జీవించాలని ఆయన ఉద్దేశ్యం!
[76] "ఓ శిశువా! నీవు సర్వోన్నతుని ప్రవక్తవని
పిలువబడతావు! ప్రభువు కన్నా ముందు
వెళ్ళి ప్రభువు రాకకు మార్గం వేస్తావు!
[77] పాప క్షమాపణ ద్వారా రక్షణ కలుగు
తుందన్న జ్ఞానాన్ని ఆయన ప్రజలకు
బోధిస్తావు!
[78] మన దేవుడు తన కనికరంవల్ల పరలోకం
నుండి ఒక నీతిసూర్యుణ్ణి పంపించి
[79] మరణమనేచీకటి నీడలో నివసించే మనపై
ప్రకాశించునట్లు చేసి మనల్ని శాంతి
మార్గంలో నడిపిస్తాడు!"

[80]ఆ బాలుడు పెరిగి పెద్దవాడై ఆత్మలో బలం
పొందాడు. ఇశ్రాయేలు ప్రజలకు బోధించే సమయం
వచ్చే దాకా యోహాను ఎడారుల్లో జీవించాడు.

యేసు జన్మ వృత్తాంతం

(మత్తయి 1:18-25)

2 ఇది యిలా వుండగా రోమా సామ్రాజ్యమంతటా
జనాభా లెక్కలు సేకరించటానికి కైసరు ఔగుస్తు
చక్రవర్తి ఒక ప్రకటన జారీ చేశాడు. [2]కురేనియు సిరియ
దేశాన్ని పాలిస్తున్న కాలంలో మొదటి సారిగా ఇలాంటి
జనాభా లెక్కలు సేకరింపబడ్డాయి. [3]అందువల్ల ప్రతి
ఒక్కరూ జాబితాలో తమ పేర్లు వ్రాయబడటానికి
తమ స్వగ్రామాలకు వెళ్ళారు.
[4]యోసేపు దావీదు వంశానికి చెందినవాడు కాబట్టి
అతడు గలిలయలోని నజరేతు అనే పట్టణం నుండి
యూదయ దేశంలోని దావీదు పట్టణానికి వెళ్ళాడు.
దీన్ని బేత్లెహేము అని అనే వాళ్ళు. [5]మరియతో ఇతనికి
పెళ్ళి నిశ్చయమై ఉంది. మరియ గర్భంతో ఉంది.
అతడు ఆమెను తన వెంట తీసుకొని తమ పేర్లు
జాబితాలో వ్రాయించుకోటానికి వెళ్ళాడు. [6]వాళ్ళక్కడ
ఉండగా ఆమెకు ప్రసవ వేదన వచ్చింది. [7]ఆమె మగశి
శువును ప్రసవించింది. ఈయన ఆమె మొదటి కుమా
రుడు. వాళ్ళకు సత్రంలో గది దొరకనందువల్ల ఆమె
ఆ పసివాణ్ణి పొత్తి గుడ్డలతో చుట్టి పశువుల తొట్టిలో
ఉంచింది.

గొఱ్ఱెల కాపరులు చూసిన దృశ్యం

[8]ఊరు ప్రక్క పొలాల్లో ఉన్న గొఱ్ఱెల కాపరులు
రాత్రివేళ తమ గొఱ్ఱెల్ని కాపలాకాస్తూ ఉన్నారు. [9]ఒక
దేవదూత వాళ్ళకు ప్రత్యక్ష మయ్యాడు. వాళ్ళ చుట్టూ
దివ్యమైన వెలుగు ప్రకాశించింది. వాళ్ళు చాలా భయ
పడ్డారు.
[10]ఆ దేవదూత వాళ్ళతో, "భయపడకండి! మీకే
కాక ప్రజలందరికీ ఆనందం కలిగించే సువార్త తెచ్చాను.
[11]దావీదు పట్టణంలో ఈ రోజు మీకోసం రక్షకుడు
జన్మించాడు. ఆయనే మన ప్రభువు. [12]మీకొక గుర్తు
చెబుతాను. పశువుల తొట్టిలో, పొత్తిగుడ్డలతో చుట్ట
బడిన ఒక పసివాడు మీకు కనిపిస్తాడు" అని అన్నాడు.
[13]తక్షణం పరలోకంలోనుండి చాలామంది దేవ
దూతలు వచ్చి అక్కడున్న దేవదూతతో నిలుచొని
దేవుణ్ణి స్తుతిస్తూ ఈ విధంగా అన్నారు:

[14]"మహోన్నత లోకంలోవున్న దేవునికి
మహా తేజస్సు కలుగుగాక! భూమ్మీద
ఆయన ప్రేమించే ప్రజలకు శాంతి కలుగు
గాక!"

[15]దేవదూతలు వాళ్ళను వదిలి పరలోకానికి వెళ్ళి
పొయ్యాక గొఱ్ఱెల కాపరులు, "జరిగిన దాన్ని గురించి
ప్రభువు మనకు చెప్పాడు. బేత్లెహేము వెళ్ళి ఇది
చూసి వద్దాం" అని మాట్లాడుకొన్నారు.
[16]వాళ్ళు తక్షణం అక్కడికి వెళ్ళారు. మరియను,
యోసేపును, తొట్టిలో పడుకొనివున్న పసివాణ్ణి,
చూసారు. [17]ఆ బాలుణ్ణి చూసాక ఆయన్ని గురించి
దేవదూత తమతో చెప్పిన విషయం అందరితో
చెప్పారు. [18]వాళ్ళు చెప్పింది విని అంతా ఆశ్చర్య
పోయారు. [19]కాని, మరియ యివన్నీ మనస్సులో
భద్రంగా దాచుకొని వాటిని గురించి ఆలోచించేది.
[20]గొఱ్ఱెల కాపరులు తాము విన్నవి, చూసినవి దేవ
దూత చెప్పినట్లు జరిగినందుకు వాటిని గురించి మాట్లా
డుకొంటూ దేవుణ్ణి స్తుతిస్తూ, ఆయన తేజస్సును పొగు
డుతూ తిరిగి వెళ్ళిపొయ్యారు.
[21]ఎనిమిదవ రోజున సున్నతి చేయించి ఆ బాలునికి
యేసు అని నామకరణం చేసారు. మరియ గర్భవతి
కాకముందే దేవదూత ఈ పేరు మరియకు చెప్పాడు.

బాలుని దేవాలయానికి తీసుకెళ్ళటం

[22]మోషే ధర్మశాస్త్రానుసారం మరియ, యోసే
పులు పరిశుభ్రం కావలసిన సమయం వచ్చింది. వాళ్ళు
ఆ బాలుణ్ణి ప్రభువుకు అర్పించటానికి యెరూషలే
ముకు వెళ్ళారు. [23]ప్రభువు యొక్క ధర్మశాస్త్రంలో
మొదటి మగసంతానాన్ని దేవునికి సమర్పించాలి* అని
వ్రాయబడి ఉంది. [24]అంతేకాక, ప్రభువు యొక్క ధర్మ
శాస్త్రం ఆదేశించిన విధంగా వాళ్ళు వెళ్ళి రెండు పావు
రాలనైనా లేక రెండు గువ్వలనైనా బలి యివ్వా
లనుకొన్నారు.
[25]ఇక్కడ యెరూషలేములో సుమెయోను అని
పిలువబడే ఒక వ్యక్తివున్నాడు. ఇతడు భక్తితో నీతిగా
జీవించేవాడు. ఇశ్రాయేలు ప్రజలకు దేవుడు ఎప్పుడు
సహాయం చేస్తాడా అని కాచుకొని ఉండేవాడు. అతడు
పవిత్రాత్మ పూర్ణుడు. [26]ప్రభువు వాగ్దానం చేసిన
క్రీస్తును చూసే వరకు మరణించడని పవిత్రాత్మ అతనికి
బయలుపర్చాడు. [27]పవిత్రాత్మ తన మీదికి రాగా అతడు
దేవాలయంలోకి వెళ్ళాడు. అదే సమయానికి ధర్మ
శాస్త్రం చెప్పిన ఆచారం నెరవేర్చడానికి మరియ,
యోసేపు బాలునితో సహా మందిరంలోకి వచ్చారు.
[28]సుమెయోను ఆ బాలుణ్ణి తన చేతుల్తో ఎత్తి దేవుణ్ణి
ఈ విధంగా స్తుతించటం మొదలు పెట్టాడు:

[29]"మహా ప్రభూ! నీ మాట ప్రకారం నీ సేవ
కుణ్ణి శాంతంగా వెళ్ళనివ్వు.
[30] నీవు నియమించిన రక్షకుణ్ణి కళ్ళారా
చూసాను.
[31] నీవు ఆయన్ని ప్రపంచములోని ప్రజలం
దరి ముందు ఎన్నుకొన్నావు!
[32] యూదులుకాని వాళ్ళకు నీ మార్గాన్ని
చూపే వెలుగు ఆయనే. నీ ఇశ్రాయేలు
ప్రజల కీర్తి చిహ్నం ఆయనే!"

[33]యేసు తల్లితండ్రులు అతడు చెప్పిన విష
యాలు విని ఆశ్చర్యపడ్డారు. [34]ఆ తర్వాత సుమె
యోను వాళ్ళను ఆశీర్వదించి యేసు తల్లియైన మరి
యతో ఈ విధంగా అన్నాడు: "ఈ బాలుని కారణంగా
ఎందరో ఇశ్రాయేలీయులు అభివృద్ధి చెందుతారు!
మరెందరో పడిపోతారు! ఈ బాలుడు దేవుని చిహ్నం.
ఈ చిహ్నాన్ని చాలా మంది ఎదిరిస్తారు. [35]తద్వారా
మనుష్యుల మనస్సుల్లో ఉన్న రహస్యాలు బయట
పడ్తాయి. ఒక కత్తి నీ గుండెను దూసుకుపోతుంది."
[36]ఆ మందిరంలో, "అన్న" అనే ఒక ప్రవక్త్రి కూడా
ఉండేది. ఈమె పనూయేలు కుమార్తె. ఆషేరు తెగకు
చెందింది. ఆమె వయస్సులో చాలా పెద్దది. పెండ్లి
అయిన ఏడు సంవత్సరాలకే ఆమె వితంతువు అయింది.
[37]అప్పటికి ఆమెకు ఎనభై నాలుగు సంవత్సరాలు.
మందిరం విడిచి వెళ్ళేది కాదు. రాత్రింబగళ్ళు
ప్రార్థించేది. ఉపవాసాలు చేసేది. [38]మరియ, యోసే
పులు అక్కడ ఉండగా ఆమె వాళ్ళ దగ్గరకు వచ్చింది.
దేవునికి కృతజ్ఞతలు చెప్పి యెరూషలేములో విముక్తి
కొరకు ఎదురు చూస్తున్న వాళ్ళందరికి ఆ బాలుణ్ణి
గురించి చెప్పింది.
[39]ప్రభువు ధర్మశాస్త్రానుసారం చేయవలసినవన్నీ
చేశాక మరియ, యోసేపులు తమ స్వగ్రామమైన గలిల
యలోని నజరేతుకు తిరిగి వెళ్ళిపోయారు. [40]యేసు
పెరిగి పెద్ద వాడయ్యాడు. బలంతోపాటు తెలివి కూడా
ఆయనలో అభివృద్ధి కొనసాగింది. దేవుని అనుగ్రహం
ఆయన మీద ఉంది.

పన్నెండు ఏండ్ల తర్వాత

[41]ప్రతి సంవత్సరం ఆయన తల్లిదండ్రులు పస్కా
పండుగకు యెరూషలేము వెళ్ళేవాళ్ళు. [42]కనుక ఎప్ప
టిలాగే అలవాటు ప్రకారం యేసుకు పండ్రెండు సంవ
త్సరాలున్నప్పుడు వాళ్ళు పండుగ కోసం యెరూష
లేముకు వెళ్ళారు. [43]పండుగ తర్వాత ఆయన తల్లి
దండ్రులు తిరిగి తమ ఊరికి వెళ్ళటానికి ప్రయాణ

మొదటి … సమర్పించాలి లేవీ. 12:8.

మయ్యారు. కాని యేసు యెరూషలేములోనే ఉండి
పొయ్యాడు. తల్లిదండ్రులకు ఇది తెలియదు. 44తమ
గుంపులో ఉన్నాడనుకొని వాళ్ళు ఒక రోజంతా
ప్రయాణం చేసారు. తమతో లేడని గ్రహించాక వాళ్ళు
తమ స్నేహితులతో, బంధువులతో ఉన్నాడనుకొని
వాళ్ళలో వెతకసాగారు. 45ఆయన కనిపించక పోయే
సరికి వాళ్ళు ఆయన్ని వెతకటానికి యెరూషలేము
తిరిగి వెళ్ళారు. 46మూడు రోజులు వెతికాక ఆయన
వాళ్ళకు మందిరంలో కూర్చొని వాళ్ళు చెప్పినవి
వింటూ, వాళ్ళను ప్రశ్నిస్తూ ఉండగా కన్పించాడు.
47ఆయనలో ఉన్న గ్రహింపు శక్తికి, ఆయన సమాధా
నాలకు అక్కడవున్న వాళ్ళంతా ఆశ్చర్యపోయారు.
48ఆయన తల్లిదండ్రులు కూడ ఆయన్ను చూసి చాలా
ఆశ్చర్య పోయారు. యేసు తల్లి ఆయనతో, "ఇలా
ఎందుకు చేసావు బాబు? నేను, మీ నాన్న దిగులుపడి
అన్ని చోట్లా వెతికాము!" అని అన్నది.
49యేసు, "నా కోసం ఎందుకు వెతికా రమ్మా!
నేను నా తండ్రి పనిలో ఉండాలని మీకు తెలియదా?"
అని అన్నాడు. 50వాళ్ళకు ఆయన అన్న మాటలు
అర్థం కాలేదు.
51ఆ తర్వాత ఆయన వాళ్ళ వెంట నజరేతుకు
వెళ్ళాడు. వినయ విధేయలతో నడుచుకునే వాడు.
కాని ఆయన తల్లి జరిగిన ఈ సంఘటనల్ని తన
మనస్సులో ఆలోచిస్తూ ఉండేది. 52యేసు జ్ఞానంలో,
బలంలో, అభివృద్ధి చెందుతూ పెరగసాగాడు. దేవుని
మెప్పు, ప్రజల మెప్పు సంపాదించాడు.

3 కైసరు తిబెరి రాజ్యపాలన చేస్తున్న పదు నైదవ
సంవత్సరములో యూదయ దేశాన్ని పొంతి
పిలాతు పాలిస్తూ ఉన్నాడు. హేరోదు గలిలయ దేశానికి
సామంతరాజుగా ఉన్నాడు.
హేరోదు తమ్ముడు ఫిలిప్పు ఇతూరయ, త్రకోనీత
ప్రాంతాలకు పాలకుడుగా ఉన్నాడు.
లుసానియా అబిలేనే రాష్ట్రానికి సామంతరాజుగా
ఉన్నాడు.
2ఇతని కాలంలోనే అన్న మరియు కయప ప్రధాన
యాజకులుగా ఉన్నారు. వీళ్ళ కాలంలోనే జెకర్యా
కుమారుడైన యోహాను అరణ్య ప్రాంతాల్లో జీవిస్తూ
ఉన్నాడు. అక్కడ అతనికి దేవుని సందేశం లభించింది.
3ఆ తర్వాత అతడు యొర్దాను నది చుట్టూ ఉన్న
ప్రాంతాలన్నీ తిరిగి, 'పాప క్షమాపణ పొందాలంటే
మారుమనస్సు కలిగి బాప్తిస్మము పొందాలి' అని బోధిం
చాడు. 4దీన్ని గురించి యెషయా ప్రవక్త గ్రంథంలో
ఈ విధంగా వ్రాయబడివుంది :

"ప్రభువు కోసం మార్గం వేయుమని ఆయన
బాటలు చక్కగా చేయుమని ఎడారి ప్రాంత
ములో ఒక గొంతు ఎలుగెత్తి పలికింది.
5 లోయలు పూడ్చివేయ బడుతాయి.
కొండలు గుట్టలు నేలమట్టమౌతాయి.
వంకర బాటలు చక్కగ ఔతాయి. కరుకు
బాటలు నునుపుగా ఔతాయి.
6 మానవులు దేవుడు ప్రసాదించే రక్షణను
చూస్తారు!"

యెషయా 40:3-5

7ప్రజలు బాప్తిస్మము పొందటానికి గుంపులు గుంపు
లుగా యోహాను దగ్గరకు వచ్చారు. యోహాను, "మీరు
సర్పసంతానం. దేవునికి కోపం రానున్నది. ఆ కోపం
నుండి పారిపోవాలను కుంటున్నారు. అలా చేయుమని
ఎవరు చెప్పారు? 8మారుమనస్సు పొందినట్లు ఋజువు
చేసే పనులు చెయ్యండి. 'అబ్రాహాము మా తండ్రి'
అని గొప్పలు చెప్పుకొన్నంత మాత్రాన లాభం లేదు.
ఈ రాళ్ళ నుండి దేవుడు అబ్రాహాము సంతానాన్ని
సృష్టించగలడని నేను చెబుతున్నాను. 9చెట్లవేళ్ళమీద
గొడ్డలి సిద్ధంగా ఉంది. మంచి ఫల మివ్వని చెట్టును
కొట్టేసి ఆయన మంటల్లో పార వేస్తాడు" అని అన్నాడు.
10"మరి మేము ఏం చెయ్యాలి?" అని ప్రజలు
అడిగారు.
11యోహాను, "రెండు చొక్కాలున్న వాడు ఒక
చొక్కాకూడా లేని వానితో వాటిని పంచుకోవాలి.
అలాగే మీ ఆహారం కూడా పంచుకోవాలి" అని
అన్నాడు.
12పన్నులు సేకరించేవాళ్ళు కూడా బాప్తిస్మము
పొందటానికి వచ్చారు. వాళ్ళు, "బోధకుడా! మేము
ఏం చెయ్యాలి?" అని అడిగారు.
13"సేకరించ వలసిన పన్నుల కన్నా ఎక్కువ
పన్నులు సేకరించవద్దు" అని అతడు వాళ్ళతో
అన్నాడు.
14కొందరు సైనికులు కూడా వచ్చి, "మేము ఏం
చెయ్యాలి?" అని అతణ్ణి అడిగారు.
అతడు సమాధానం చెబుతూ, "ప్రజల నుండి
డబ్బు గుంజవద్దు! వాళ్ళపై తప్పుడు నిందలు మోప
కండి. మీ జీతంతో తృప్తి చెందండి" అని అన్నాడు.
15ప్రజలు రానున్న వాని కోసం ఆశతో కాచుకొని
ఉన్నరోజులవి. వాళ్ళు యోహానే క్రీస్తు అయి
ఉండవచ్చనుకున్నారు.
16యోహాను వాళ్ళకు ఈ విధంగా సమాధానం
చెప్పాడు: "నేను మీకు నీటిలో బాప్తిస్మము* నిచ్చాను.
కాని నాకన్నా శక్తిగలవాడు వస్తాడు. ఆయన కాలిచె
ప్పులు విప్పే అర్హతకూడా నాకు లేదు. ఆయన మీకు
పవిత్రాత్మలో, అగ్నిలో బాప్తిస్మమునిస్తాడు. 17చేట

బాప్తిస్మము ఇది గ్రీకు పదము. ఇంగ్లీషులో బాప్టిజమ్.
దీని అర్థం ప్రత్యేకమైన నీటి మునక.

ఆయన చేతిలో ఉంది. ఆయనాచేటతో ధాన్యాన్ని
శుభ్రపరచి తన ధాన్యాన్ని కొట్టులో దాచుకొని,
పొట్టును ఆరని మంటల్లో కాల్చివేస్తాడు. 18యోహాను
వాళ్ళకు హెచ్చరిక కలిగేటట్లు యింకా ఎన్నో విష
యాలు చెప్పాడు. సువార్త కూడా ప్రకటించాడు.
19రాజ్యాధికారి హేరోదుకు అతని సోదరుని భార్య
అయిన హేరోదియతో సంబంధంవుంది. దీని కార
ణంగా, హేరోదు చేసిన యితర దుష్కార్యాల కారణంగా
యోహాను అతణ్ణి తీవ్రంగా విమర్శించాడు. 20తద్వారా
హేరోదు, యోహానును కారాగారంలో ఉంచాడు. ఇలా
చేసి తాను చేసిన దుష్కార్యాలకు మరొక దుష్కార్యం
చేర్చుకొన్నాడు.
21యోహాను ప్రజలకు బాప్తిస్మమునిస్తూ వుండి
నాడు. అప్పుడు వాళ్ళతో సహా యేసుకు కూడా
బాప్తిస్మమునిచ్చాడు. యేసు ప్రార్థిస్తుండగా పరలోకం
తెరువబడింది. 22పవిత్రాత్మ ఒక పావురం రూపంలో
దిగివచ్చి ఆయనపై వ్రాలాడు. వెంటనే పరలోకం
నుండి ఒక స్వరం, "నీవు నా ప్రియ కుమారుడివి.
నిన్ను నేను ప్రేమించుచున్నాను.నీయందు ఎక్కువగా
నేను ఆనందించుచున్నాను" అని వినబడింది.

యోసేపు వంశ వృక్షం

(మత్తయి *1:1-17*)

23యేసు బోధించటం మొదలు పెట్టినప్పుడు
ఆయనకు సుమారు ముప్పై సంవత్సరాలు. యేసు
యోసేపు కుమారుడు అని ప్రజలు అనుకునేవాళ్ళు.
యోసేపు హేలీ కుమారుడు, 24హేలీ మత్తతు
కుమారుడు, మత్తతు లేవి కుమారుడు. లేవి మెల్కీ
కుమారుడు. మెల్కీ యన్న కుమారుడు. యన్న
యోసేపు కుమారుడు. 25యోసేపు మత్తతీయ
కుమారుడు, మత్తతీయ ఆమోసు కుమారుడు.
ఆమోసు నాహూము కుమారుడు, నాహూము ఎస్లి
కుమారుడు. ఎస్లి నగ్గయి కుమారుడు. 26నగ్గయి
మయతు కుమారుడు. మయతు మత్త తీయ
కుమారుడు. మత్తతీయ సిమియ కుమారుడు. సిమియ
యోశేఖు కుమారుడు యోశేఖు యోదా కుమారుడు.
27యోదా యోహన్న కుమారుడు. యోహన్న
రేసా కుమారుడు, రేసా జెరుబ్బాబెలు కుమారుడు.
జెరుబ్బాబెలు షయల్తీయేలు కుమారుడు. షయల్తీ
యేలు నేరి కుమారుడు, 28నేరి మెల్కీ కుమారుడు,
మెల్కీ అద్ది కుమారుడు, అద్ది కోసాము కుమారుడు,
కోసాము ఎల్మదాము కుమారుడు,ఎల్మదాము ఏరు
కుమారుడు, 29ఏరు యెహోషువ కుమారుడు.
యెహోషువ ఎలీయెజెరు కుమారుడు. ఎలీయెజెరు
యోరీము కుమారుడు. యోరీము మత్తతు కుమా
రుడు, మత్తతు లేవి కుమారుడు,
30లేవి షిమ్యోను కుమారుడు, షిమ్యోను యూదా
కుమారుడు, యూదా యోసేపు కుమారుడు.
యోసేపు యోనాము కుమారుడు. యోనాము ఎల్యా
కీము కుమారుడు, 31ఎల్యాకీము మెలెయా కుమా
రుడు. మెలెయా మెన్నా కుమారుడు. మెన్నా మత్తతా
కుమారుడు. మత్తతా నాతాను కుమారుడు. నాతాను
దావీదు కుమారుడు, 32దావీదు యెష్షయి కుమారుడు,
యెష్షయి ఓబేదు కుమారుడు, ఓబేదు బోయజు
కుమారుడు, బోయజు శల్మాను కుమారుడు, శల్మాను
నయస్సోను కుమారుడు,
33నయస్సోను అమ్మీనాదాబు కుమారుడు. అమ్మీ
నాదాబు అరాము కుమారుడు. అరాము ఎస్రోము
కుమారుడు, ఎస్రోము పెరెసు కుమారుడు, పెరెసు
యూదా కుమారుడు. 34యూదా యాకోబు కుమా
రుడు, యాకోబు ఇస్సాకు కుమారుడు, ఇస్సాకు అబ్రా
హాము కుమారుడు, అబ్రాహాము తెరహు కుమారుడు,
తెరహు నాహోరు కుమారుడు, 35నాహోరు సెరూగు
కుమారుడు, సెరూగు రయూ కుమారుడు, రయూ
పెలెగు కుమారుడు, పెలెగు హెబెరు కుమారుడు,
హెబెరు షేలహు కుమారుడు,
36షేలహు కేయినాను కుమారుడు, కేయినాను
అర్పక్షదు కుమారుడు, అర్పక్షదు షేము కుమారుడు,
షేము నోవహు కుమారుడు, నోవహు లెమెకు కుమా
రుడు, 37లెమెకు మెతూషెల కుమారుడు, మెతూషెల
హనోకు కుమారుడు, హనోకు యెరెదు కుమారుడు,
యెరెదు మహలలేలు కుమారుడు, మహలలేలు కేయి
నాను కుమారుడు, 38 కేయినాను ఎనోషు కుమారుడు,
ఎనోషు షేతు కుమారుడు, షేతు ఆదాము కుమా
రుడు, ఆదాము దేవుని కుమారుడు.

సైతాను యేసును శోధించటం

(మత్తయి *4:1-11;* మార్కు *1:12-13*)

4 యేసు యొర్దాను నది ప్రాంతం నుండి తిరిగి
వచ్చాడు. ఆయన పవిత్రాత్మపూర్ణుడై యుండి
ఎడారి ప్రాంతానికి ఆత్మ చేత నడిపించబడ్డాడు.
2అక్కడ సైతాను ఆయన్ని నలభై దినాలు శోధిం
చాడు. ఆ నలభై రోజులు యేసు ఉపవాసం చేశాడు.
ఆ తర్వాత ఆయనకు ఆకలి వేసింది.
3సైతాను ఆయనతో, "నీవు దేవుని కుమారుడ
వైతే ఈ రాయిని రొట్టెగా మారుమని ఆజ్ఞాపించు!"
అని అన్నాడు.

4 యేసు, "'మనిషి జీవించటానికి ఆహారం
మాత్రమే చాలదు' అని వ్రాయబడింది"
అని సమాధానం చెప్పాడు.

ద్వితీయోపదేశ *8:3*

[5]ఆ సైతాను ఆయన్ని ఎత్తైన స్థలానికి తీసుకు
వెళ్ళాడు. ఒక్క క్షణంలో ప్రపంచంలోని రాజ్యాలన్ని
ఆయనకు చూపించాడు. [6]ఆయనతో, "వీటిపై అధి
కారము, వాటివల్ల లభించే గౌరవము నీకిస్తాను. అవి
నావి. నా కిష్టం వచ్చిన వానికివ్వగలను. [7]నా కాళ్ళ
మీద పడితే వీటిని నీకిస్తాను" అని అన్నాడు.

[8]యేసు,

"'నీ ప్రభువైన దేవుని ముందు మాత్రమే
మోకరిల్లి, ఆయన సేవ మాత్రమే చెయ్యి'
అని వ్రాయబడింది"

అని సమాధానం చెప్పాడు.

ద్వితీయోపదేశ *6:13*

[9]సైతాను ఆయన్ని యెరూషలేములో ఉన్న
ఆలయానికి తీసుకెళ్ళి ఎత్తైన స్థలంలో నిలుచోబెట్టి
"నీవు దేవుని కుమారుడవైతే యిక్కడి నుండి క్రిందికి
దూకు.

[10] 'దేవుడు తన దూతలతో నిన్ను కాపాడు
మని ఆజ్ఞాపిస్తాడు'

కీర్తన *91:11*

[11]అంతేకాక:

'ఆ దూతలు నీ కాళ్ళు రాతికి తగలకుండా
నిన్ను తమ చేతుల్తో ఎత్తి పట్టుకుంటారు'
అని వ్రాయబడింది" అని అన్నాడు.

కీర్తన *91:12*

[12]యేసు,

"'నీ ప్రభువైన దేవుణ్ణి పరీక్షించరాదు' అని
కూడా వ్రాయబడింది" అని సమాధానం
చెప్పాడు.

ద్వితీయోపదేశ *6:16*

[13]ఆ సైతాను యేసును పరీక్షించటం మానేసి అప్పటికి
ఆయన్ని వదిలి పొయ్యాడు.

నజరేతు ప్రజలు యేసును నిరాకరించటం

(మత్తయి 4:12-17; మార్కు 1:14-15)

[14]యేసు పవిత్రాత్మ శక్తితో గలిలయకు తిరిగి
వచ్చాడు. ఆయన్ని గురించి ఆ చుట్టూ ఉన్న ప్రాంతా
ల్లోని ప్రజలకు తెలిసింది. [15]ఆయన ఆ ప్రాంతాల్లో
ఉన్న సమాజ మందిరాల్లో బోధించాడు. ప్రతి ఒక్కరూ
ఆయన్ని స్తుతించారు.

[16]ఆ తర్వాత తాను పెరిగిన నజరేతు గ్రామానికి
వెళ్ళాడు. ఒక విశ్రాంతి రోజున అలవాటు ప్రకారం
సమాజమందిరానికి వెళ్ళి, చదవటానికి నిలుచున్నాడు.
[17]అక్కడున్న వాళ్ళు, ప్రవక్త యెషయా గ్రంథాన్ని
ఆయన చేతికి ఇచ్చారు. ఆయనా గ్రంథములో ఈ
వాక్యాలున్న పుటను తెరిచి చదవటం మొదలు
పెట్టాడు:

[18]"ప్రభువు నన్నభిషేకించి పేదవాళ్ళకు
నన్ను సువార్త ప్రకటించుమన్నాడు.
అందుకే ప్రభువు ఆత్మ నాలో ఉన్నాడు.
బంధితులకు స్వేచ్ఛ ప్రకటించుమని,
గుడ్డివారికి చూపు కలిగించాలని, హింసిం
పబడే వారికి విడుదల కలిగించాలని,
నన్ను పంపాడు.
[19] ప్రభువు 'తాను దయ చూపే సంవత్సరం'
ప్రకటించుమని నన్ను పంపాడు."

యెషయా *61:1-2*

[20]ఆ తదుపరి యేసు గ్రంథం మూసేసి దాన్ని
తెచ్చిన వానికి యిచ్చి కూర్చున్నాడు. సమాజ మంది
రంలో ఉన్నవాళ్ళందరి కళ్ళు ఆయనపై ఉన్నాయి.
[21]ఆయన వాళ్ళతో, "ఈ రోజు గ్రంథములో వ్రాయ
బడిన ఈ వాక్యాలు మీరు వింటుండగానే నెరవేరాయి"
అని అన్నాడు.
[22]అంతా ఆయన్ని మెచ్చుకున్నారు. అంతే కాక
ఆయన నోటినుండి వచ్చిన ఆ చక్కటి మాటలు
విని అందరూ ఆశ్చర్యపోయారు. వాళ్ళు, "ఈయన
యోసేపు కుమారుడు కదా!" అని అన్నారు. [23]యేసు
వాళ్ళతో ఈ విధంగా అన్నాడు: "'వైద్యుడా! నిన్ను
నీవు నయం చేసుకో!' అన్న సామెత మీరు నాకు
చెబుతారని తెలుసు. పైగా మీరు, 'కపెర్నహూములో
చేసిన మహాత్యాల్ని గురించి మేము విన్నాము. వాటిని
యిక్కడ నీ స్వగ్రామంలో కూడా చెయ్యి!" అని
అంటారని నాకు తెలుసు. [24]ఇది నిజం. ఏ ప్రవక్తనూ
అతని స్వగ్రామపు ప్రజలు అంగీకరించలేదు. [25]ఏలీయా
కాలంలో ఇశ్రాయేలు దేశంలో చాలామంది వితం
తువులుండినారని ఖచ్చితంగా చెప్పగలను. ఆ కాలంలో
మూడున్నర సంవత్సరాలు వర్షాలు కురియలేదు. దేశ
మంతటా తీవ్రమైన కరువు వ్యాపించి ఉంది. [26]సీదోను
రాష్ట్రంలోని సారెపతు అనే గ్రామంలో ఒక వితంతువు
ఉండేది. దేవుడు ఏలీయాను ఆమె దగ్గరకు తప్ప
మరెవ్వరి దగ్గరకు పంపలేదు. [27]ప్రవక్త ఎలీషా*
కాలంలో ఇశ్రాయేలు దేశంలో చాలా మంది కుష్ఠు

ఎలీషా ఏలీయా కాలం తరువాత నివసించిన ప్రవక్త
ఎలీషా.

రోగులుండే* వాళ్ళు. కాని సిరియ దేశానికి చెందిన
నయమాను అనేవాణ్ణి తప్ప దేవుడు వీళ్ళలో ఒక్కరిని
కూడా నయం చేయలేదు.”
28సమాజమందిరములోవున్న వాళ్ళందరికి యిది
విని ఆయనపై చాలా కోపం వచ్చింది. 29వాళ్ళు లేచి
ఆయన్ని గ్రామం నుండి వెళ్ళగొట్టారు. ఆ గ్రామం
కొండ మీద ఉంది. వాళ్ళు ఆయన్ని క్రిందికి త్రోయా
లని కొండ చివరకు తీసుకు వెళ్ళారు. 30కాని ఆయన
వాళ్ళ మధ్యనుండి నడిచి తన దారిన తాను వెళ్ళి
పోయాడు.

యేసు దయ్యాన్ని వెళ్ళ గొట్టటం

(మార్కు 1:21-28)

31అక్కడి నుండి ఆయన గలిలయలోని కపె
ర్నహూము అనే పట్టణానికి వెళ్ళాడు. అక్కడ విశ్రాంతి
రోజున బోధించటం మొదలు పెట్టాడు. 32ఆయన
అధికారమున్న వానిలా బోధించటం వల్ల వాళ్ళు
ఆశ్చర్యపోయారు. 33అదే సమయంలో దయ్యం పట్టిన
వాడొకడు ఆ సమాజమందిరంలోకి వచ్చాడు. ఆ
దయ్యం బిగ్గరగా 34“ఓ నజరేయుడవైన యేసూ!
మాతో నీకేం పని? మమ్మల్ని నాశనం చెయ్యటానికి
వచ్చావా? నీవెవరో నాకు తెలుసు. నీవు దేవుని
పరిశుద్ధుడవు” అని అన్నది.
35యేసు, “నోరు మూసుకొని అతని నుండి
బయటకు రా!” అని గద్దించాడు. ఆ దయ్యం తాను
పట్టిన వాణ్ణి క్రింద పడవేసి ఏ హానీ చెయ్యకుండా ఆ
దయ్యం వెలుపలికి వచ్చింది.
36అక్కడున్న ప్రజలందరూ ఆశ్చర్యపోయారు.
వాళ్ళు పరస్పరం, “ఏమిటిది? దయ్యాలను కూడా
ఆయన అధికారంతో ఆజ్ఞాపిస్తున్నాడే? అవి బయటికి
రావటానికి ఈయన మాటల్లో ఎంత శక్తి ఉందో కదా?”
అని మాట్లాడుకున్నారు. 37ఆ చుట్టు ఉన్న ప్రాంతాల్లో
ఈయన్ని గురించి అందరికీ తెలిసింది.

యేసు అనేకులకు స్వస్థత చెయ్యటం

(మత్తయి 8:14-17; మార్కు 1:29-34)

38యేసు సమాజమందిరాన్ని వదిలి సీమోను
యింటికి వెళ్ళాడు. సీమోను అత్తకు జ్వరం తీవ్రంగా
ఉంది. వాళ్ళు ఆమె జ్వరాన్ని గురించి యేసుకు
చెప్పారు. 39యేసు, ఆమె దగ్గరకు వచ్చి జ్వరాన్ని
వదిలి పొమ్మని గద్దించాడు. జ్వరం ఆమెను వదిలి
వెళ్ళిపోయింది. వెంటనే ఆమె లేచి అందరిని ఆదరిం
చటం మొదలు పెట్టింది.
40సూర్యాస్తమయమౌతుండగా ప్రజలు రక రకాల
రోగాలున్న వాళ్ళను ఆయన దగ్గరకు తీసుకు
వచ్చారు. ఆయన ప్రతి ఒక్కరి మీద తన చేతుల్ని
ఉంచి అందరిని నయం చేశాడు. 41“నీవు దేవుని కుమా
రుడవు” అని బిగ్గరగా కేకలు వేస్తూ చాలా మంది
నుండి దయ్యాలు బయటకు వచ్చాయి. వాటికి తాను
క్రీస్తు అని తెలియటం వల్ల యేసు వాటిని మాట్లా
డవద్దని గద్దించాడు.
42తెల్లవారుతుండగా యేసు గ్రామం వదిలి ఎడారిగా
ఒంటరిగా ఒక ప్రత్యేక స్థలానికి వెళ్ళాడు. ప్రజలాయన
కోసం వెతుకుతూ ఆయనున్న చోటికి వచ్చారు.
ఆయన తమను మళ్ళీ వదిలి వెళ్ళకుండా చెయ్యాలని
ప్రయత్నించారు. 43కాని యేసు, “దేవుని రాజ్యం
యొక్క సువార్త నేను యితర పట్టణాల్లో కూడా ప్రక
టించాలి. దేవుడు నన్ను అందుకే పంపాడు” అని
అన్నాడు. 44ఆయన యూదయ ప్రాంతాల్లోని సమాజ
మందిరాల్లో బోధించాడు.
5 ఒక రోజు యేసు గెన్నేసరెతు సరస్సు ప్రక్కన
నిలబడి దైవసందేశం ఉపదేశి స్తున్నాడు. ప్రజలు
ఆయన ఉపదేశం వినటానికి త్రోసుకుంటూ ఆయన
చుట్టూ చేరారు. 2యేసు సరస్సు ప్రక్కన రెండు
పడవలుండటం చూశాడు. బెస్తవాళ్ళు పడవలు దిగి
ఆ ప్రక్కనే తమ వలలు కడుక్కుంటున్నారు. 3యేసు
సీమోను అనే వ్యక్తికి చెందిన పడవనెక్కి పడవను
ఒడ్డునుండి కొంతదూరం తీసుకొని వెళ్ళమన్నాడు.
ఆ తర్వాత ఆయన ఆ పడవలో కూర్చొని ప్రజలకు
బోధించటం మొదలు పెట్టాడు.
4ఆయన మాట్లాడటం ముగించాక సీమోనుతో,
“పడవను నీళ్ళు లోతుగా ఉన్న చోటికి పోనిచ్చి వల
వేయండి. మీకు చేపలు దొరుకుతాయి” అని
అన్నాడు.
5సీమోను, “అయ్యా! మేము రాత్రంతా చాలా
కష్టపడి పనిచేసినా చేపలు పట్టలేక పోయాము. అయినా
మీరు చెబుతున్నారు కాబట్టి మేము వేస్తాము” అని
అన్నాడు. 6వాళ్ళు, ఆయన చెప్పినట్లు చేసి ఎన్నో
చేపలు పట్టారు. ఆ బరువుకు వలలు చినగటం మొదలు
పెట్టాయి. 7కాబట్టి ప్రక్క పడవలో ఉన్న తమతోటి
పని వాళ్ళను వచ్చి తమకు సహాయం చెయ్యమని
అడిగారు. వాళ్ళు వచ్చి ఆ రెండు పడవల్ని పూర్తిగా
చేపల్తో నింపారు. ఆ బరువుకు వాళ్ళ పడవలు
మునగసాగాయి.
8సీమోను పేతురు యిది చూసి యేసు
కాళ్ళపైపడి, “నేనొక పాపిని. వెళ్ళిపొండి ప్రభూ!”
అని అన్నాడు. 9అతడు, అతనితో ఉన్న వాళ్ళు తాము
పట్టిన చేపలు చూసి ఆశ్చర్యపోయారు. 10వీళ్ళే కాక
జెబెదయి కుమారులు యాకోబు, యోహానులు
కూడా ఆశ్చర్యపోయారు. వీళ్ళు సీమోను భాగస్థులు.

కుష్ఠ రోగము గ్రీకు పదము తత్ సంబంధమైన ఇతర రోగా
లను కూడా సూచిస్తుంది.

యేసు సీమోనుతో, "చింతించకు. ఇప్పటి నుండి
నువ్వు మనుష్యుల్ని పడ్తావు!" అని అన్నాడు.
11వాళ్ళు పడవలు ఒడ్డుకు చేర్చి అన్నీ వదిలేసి
ఆయన్ని అనుసరించారు.

కుష్టురోగి

(మత్తయి 8:1-4; మార్కు 1:40-45)

12యేసు ఒక గ్రామంలో ఉండగా ఒళ్ళంతా కుష్టు
రోగం ఉన్న వాడు ఆయన్ని చూడాలని వచ్చాడు.
యేసును చూడగానే ఆయన కాళ్ళ ముందు సాష్టాంగ
పడి, "ప్రభూ! మీరు దయ తలిస్తే నాకు నయం
చెయ్యగలరు!" అని వేడుకొన్నాడు.
13యేసు, "నీకు నయం చేస్తాను!" అని అంటూ
తన చేయి జాపి అతణ్ణి తాకాడు. వెంటనే కుష్టురోగం
అతణ్ణి వదలి పోయింది. 14ఆ తర్వాత యేసు, "ఈ
విషయం ఎవ్వరికీ చెప్పవద్దు. కాని వెళ్ళి యాజకునికి
చూపు! నీకు నయమై పోయిందని నిరూపించుకో!"
అని ఆజ్ఞాపించాడు.
15కాని యేసును గురించి యింకా చాలా మందికి
తెలిసిపోయింది. ఆయన బోధనలు వినటానికి, తమ
రోగాలు నయం చేసుకోవటానికి ప్రజలు గుంపులు
గుంపులుగా వచ్చారు. 16కాని యేసు ప్రార్థించటానికి
అరణ్యప్రాంతానికి వెళ్ళాడు.

యేసు పక్షవాత రోగిని నయం చెయ్యటం

(మత్తయి 9:1-8; మార్కు 2:1-12)

17ఒక రోజు ఆయన బోధిస్తుండగా పరిస
య్యులు,* శాస్త్రులు అక్కడ కూర్చొని ఉన్నారు.
వీళ్ళు గలిలయలోని పల్లెల నుండి, యూదయ,
యెరూషలేము పట్టణాల నుండి వచ్చిన వాళ్ళు.
రోగులకు నయం చేసే శక్తి యేసులో ఉంది.
18కొంతమంది ఒక పక్షవాత రోగిని ఒక మంచం మీద
మోసుకొని వచ్చారు. అతణ్ణి యేసు ముందు ఉంచా
లని, యేసు ఉన్న యింట్లోకి తీసుకువెళ్ళటానికి
ప్రయత్నించారు. 19కాని ప్రజాసమూహం అధికముగా
ఉండటం వల్ల అలా చెయ్యటం వీలుకాలేదు. వాళ్ళు
ఇంటి మీదికి వెళ్ళి పైకప్పు ద్వారా ఆ రోగిని
మంచంతో సహా యేసు ముందు దించారు. యేసు
ప్రజల మధ్య ఉన్నాడు. 20ఆయన వాళ్ళ విశ్వాసం
చూసి, "మిత్రమా, నీ పాపాలు క్షమించాను!" అని
అన్నాడు.
21పరిసయ్యులు, శాస్త్రులు మనస్సులో, "భక్తి హీను
నిగా మాట్లాడుతున్నాడే? వీడెవడు? దేవుడు తప్ప

పరిసయ్యులు యూదుల ధర్మశాస్త్రాన్ని, వాళ్ళ ఆచా
రాల్ని నిష్టగా పాటించే ఒక యూదుల శాఖ.

యితరులెవరు పాపాలు క్షమించగలరు?" అని అను
కున్నారు.
22వాళ్ళేమనుకుంటున్నారో యేసుకు తెలిసి
పోయింది. ఆయన, "మీరు మీ మనస్సులో అలా
ఎందుకాలోచిస్తున్నారు? 23'నీ పాపాలు క్షమించాను'
అని అనటం తేలికా? లేదా 'లేచి నడు' అని అనటం
తేలికా? 24కాని మనుష్యకుమారునికి ఈ భూమ్మీద
పాపాలు క్షమించటానికి అధికారముందని మీరు గ్రహిం
చాలి" అని అంటూ ఆ పక్షవాత రోగితో, "నేను
చెబుతున్నాను; లేచి నీ మంచం తీసుకొని యింటికి
వెళ్ళు!" అని అన్నాడు.
25ఆ పక్షవాత రోగి వెంటనే అందరి ముందు లేచి
తానిదివరకు పడుకున్న మంచమును తీసుకొని దేవుణ్ణి
స్తుతిస్తూ యింటికి వెళ్ళిపోయాడు. 26అక్కడున్న
వాళ్ళంతా దిగ్భ్రాంతి చెంది దేవుణ్ణి స్తుతించటం
మొదలు పెట్టారు. వాళ్ళు భయంతో, "ఈ రోజు
మనం అనుకోని గొప్ప సంఘటన చూసాము" అని
అన్నారు.
27తర్వాత యేసు అక్కడి నుండి వెళ్ళి పోయాడు.
లేవి* అనే ఒక పన్నులు సేకరించే గుమాస్తా, పన్నులు
సేకరిస్తూ ఒక గదిలో కూర్చొని ఉన్నాడు. యేసు
అతణ్ణి చూసి, "నా వెంట రా!" అని అతనితో అన్నాడు.
28లేవి లేచి అన్నీవదిలి యేసును అనుసరించాడు.
29ఆ తర్వాత లేవి తన యింట్లో యేసు కోసం
ఒక పెద్ద విందు చేశాడు. చాలా మంది పన్నులు
వసూలు చేసేవాళ్ళు, ఇతర్లు ఆయనతో కలసి భోజనం
చేస్తూఉన్నారు. 30పరిసయ్యులు, వాళ్ళ గుంపుకు చెంది
నశాస్త్రులు యేసు అనుచరులతో, "మీరు పన్నులు
సేకరించే వాళ్ళతో, పాపులతో కలిసి ఎందుకు
తింటారు?" అని విమర్శిస్తూ అడిగారు.
31యేసు, "ఆరోగ్యంగా ఉన్న వాళ్ళకు వైద్యుని
అవసరం ఉండదు. అనారోగ్యంగా ఉన్న వాళ్ళకు
వైద్యుని అవసరం ఉంటుంది. 32నేను నీతిమంతుల్ని
పిలిచి, వాళ్ళకు మారుమనస్సు పొందుమని చెప్పటానికి
రాలేదు. పాపుల కోసం వచ్చాను" అని సమాధానం
చెప్పాడు.
33వాళ్ళు, "యోహాను శిష్యులు ఎప్పుడూ ఉప
వాసాలు, ప్రార్థనలు చేస్తూ ఉంటారు. పరిసయ్యులు
కూడా అదేవిధంగా చేస్తూ ఉంటారు. కాని మీ వాళ్ళు
తింటూ త్రాగుతూ ఉంటారు" అని ఆయనతో
అన్నారు.
34యేసు, "పెళ్ళి కుమారుని అతిథులు పెళ్ళి
కుమారునితో ఉన్నప్పుడు ఉపవాసం చేస్తారా? 35కాని
పెళ్ళి కుమారుణ్ణి వాళ్ళనుండి తీసుకు వెళ్ళే సమయం
వస్తుంది. అప్పుడు వాళ్ళు ఉపవాసం చేస్తారు" అని

లేవి లేవికి ఇంకొక పేరు మత్తయి.

అన్నాడు. 36యేసు వాళ్ళకు ఈ ఉపమానం కూడా
చెప్పాడు: “క్రొత్త బట్టను చింపి పాత బట్టకు ఎవ్వరూ
అతుకులు వెయ్యరు. అలా వేస్తే క్రొత్త బట్ట పాత
బట్టను చింపివేస్తుంది. పైగా క్రొత్తబట్ట నుండి చింపిన
గుడ్డ పాతబట్టకు సరిగ్గా అతకదు. 37అదేవిధంగా క్రొత్త
ద్రాక్షారసాన్ని పాత తిత్తిలో ఎవ్వరూ నింపరు. అలా
చేస్తే క్రొత్త రసం తిత్తిని చింపుతుంది. ద్రాక్షారసం
కారి పోతుంది. తిత్తి కూడా నాశనమౌతుంది. 38అలా
చెయ్యరాదు. క్రొత్త ద్రాక్షారసం క్రొత్త తిత్తిలోనే
పొయ్యాలి. 39పాత ద్రాక్షారసం త్రాగిన వాడు క్రొత్త
ద్రాక్షారసాన్ని కోరడు. అతడు ‘పాతది బాగుంది’ అని
అంటాడు.”

విశ్రాంతి రోజు ప్రభువు

(*మత్తయి 12:1-8; మార్కు 2:23-28*)

6 ఒక విశ్రాంతి రోజు యేసు ధాన్యపు పొలాల్లో
నడుస్తూ ఉన్నాడు. ఆయన శిష్యులు కంకులు
త్రుంచి వాటిని నలిపి తినటం మొదలుపెట్టారు.
2కొందరు పరిసయ్యులు, “విశ్రాంతి రోజున చెయ్యరాని
పనులు ఎందుకు చేస్తున్నారు?” అని అడిగారు.
3యేసు, “దావీదు తనకు, తనతో ఉన్న వాళ్ళకు
ఆకలి వేసినప్పుడు ఏమిచేసాడో మీరు చదవలేదా?
4అతడు దేవుని ఆలయంలోకి వెళ్ళాడు. అక్కడ దేవుని
సన్నిధిని పెట్టిన రొట్టెలు ఉండినవి. వాటిని యాజ
కులు తప్ప యితర్లు తిన కూడదు. అతడు వాటిని
తీసుకొని తాను తిని, తనతో ఉన్న వాళ్ళకు కూడా
ఇచ్చాడు” అని సమాధానం చెప్పాడు. 5యేసు మళ్ళీ,
“మనుష్యకుమారుడు విశ్రాంతి రోజుకు ప్రభువు!” అని
అన్నాడు.

చేయి పడిపోయిన వానికి నయం చెయ్యటం

(*మత్తయి 12:9-14; మార్కు 3:1-6*)

6మరొక విశ్రాంతి రోజు యేసు సమాజ మంది
రానికి వెళ్ళి బోధిస్తూ ఉన్నాడు. అక్కడ కుడి చేయి
పడిపోయిన వాడొకడున్నాడు. 7పరిసయ్యులు,
శాస్త్రులు యేసును ఏదో ఒక కారణంతో నిందించాలని
ఎదురు చూస్తూ ఉన్నారు. కనుక వాళ్ళు విశ్రాంతి
రోజు ఆయన ఆ చేయి పడిపోయిన వానిని నయం
చేస్తాడేమోనని ఆయన్ని జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు.
8యేసుకు వాళ్ళేమాలోచిస్తున్నారో తెలుసు. ఆయన
ఆ చేయి పడి పోయిన వానితో,“లేచి అందరి ముందు
నిలుచో!” అని అన్నాడు. ఆ చేయి పడిపోయిన
వాడు లేచి నిలుచున్నాడు. 9ఆ తదుపరి యేసు
వాళ్ళతో, “విశ్రాంతి రోజు ఏది చెయ్యటం న్యాయమని
మిమ్మల్ని అడుగుతున్నాను? ఒకరికి మేలు
చేయటమా? లేక కీడు చేయటమా? ప్రాణాన్ని రక్షించ
టమా? లేక నాశనం చేయటమా?” అని అన్నాడు.
10యేసు వాళ్ళ వైపు ఒకసారి చూసి, చేయి పడిపోయిన
వానితో, “నీ చేయి చాపు!” అని అన్నాడు. ఆ చేయి
పడిపోయినవాడు యేసు చెప్పినట్లు చేశాడు. అతని
చేయి పూర్తిగా నయమై పోయింది. 11ఇది చూసి
అక్కడున్న వాళ్ళకు చాలా కోపం వచ్చింది. వాళ్ళు
యేసును ఏమి చెయ్యాలో తమలో తాము
ఆలోచించుకొన్నారు.

పన్నెండు మందిని ఎన్నుకోవటం

(*మత్తయి 10:1-4; మార్కు 3:13-19*)

12ఆ తర్వాత యేసు ఒక రోజు ప్రార్థించటానికి
కొండ మీదికి వెళ్ళాడు. రాత్రంతా దేవుణ్ణి ప్రార్థిస్తూ
గడిపాడు. 13ఉదయం కాగానే తన శిష్యులందర్ని
దగ్గరకు పిలిచి వాళ్ళలో పన్నెండు మందిని ఎన్నుకొని
వాళ్ళను తన అపొస్తలులుగా నియమించాడు. 14వారె
వరనగా, సీమోను, యేసు ఇతనికి ‘పేతురు’ అని పేరు
పెట్టాడు, అతని తమ్ముడు అంద్రెయ. యాకోబు,
యోహాను, ఫిలిప్పు, బర్తొలొమయి, 15మత్తయి,
తోమా, అల్ఫయి కుమారుడు యాకోబు, జెలోతె*
అని పిలువ బడే సీమోను 16యాకోబు కుమారుడు
యూదా, యూదా ఇస్కరియోతు. ఈ యూదా
ఇస్కరియోతు మున్ముందు ద్రోహి ఔతాడు.

దీవెనలు, శ్రమలు

(*మత్తయి 4:23-25; 5:1-12*)

17యేసు వాళ్ళతో సహా కొండ దిగి సమంగా
ఉన్న స్థలంలో నిలుచున్నాడు. చాలా మంది శిష్యులు
ఆయనతో ఉన్నారు. ఆయన శిష్యులే కాక యూదయ
నుండి, యెరూషలేం నుండి చాలా మంది ప్రజలు
వచ్చారు. సముద్ర తీరంలో ఉన్న తూరు, సీదోను
పట్టణాల నుండి కూడా చాలా మంది ప్రజలు వచ్చారు.
18ఆయన బోధనలు వినాలని ఆయన ద్వారా తమ
రోగాలు బాగు చేయించుకోవాలని వాళ్ళ ఉద్దేశ్యం.
దయ్యాలు పట్టి బాధ పడ్తున్న వాళ్ళు కూడా వచ్చారు.
వాళ్ళకు కూడా నయమై పోయింది. 19ఆయన నుండి
శక్తి ప్రవహించి అందరికి నయం చేస్తూవుండటం వల్ల
అందరూ ఆయన్ని తాకటానికి ప్రయత్నించారు.
20యేసు తన శిష్యుల వైపు చూసి ఈ విధంగా
అన్నాడు:

21“దీనులైన మీరు ధన్యులు. దేవుని రాజ్యం
మీది. ఇప్పుడు ఆకలితో ఉన్న మీరు
ధన్యులు. మీ ఆకలి తీరుతుంది. ఇప్పుడు
దుఃఖిస్తున్న మీరు ధన్యులు. భవిష్య
త్తులో మీరు నవ్వుతారు.

జెలోతె అనగా మతాభిమాని అని అర్థం.

[22]"మనుష్యకుమారుని కారణంగా ప్రజలు మిమ్మల్ని ద్వేషించినప్పుడు, మిమ్మల్ని దూరం చేసి అవమానించినప్పుడు, మీ పేరే హానికరమైనదని వారు భావించి నప్పుడు మీరు ధన్యులౌతారు! [23]మీకు పరలోకంలో గొప్ప బహుమతి లభిస్తుంది. కనుక యిది జరిగిన రోజు ఆనందంతో గంతులు వెయ్యండి! వీళ్ళ పూర్వీకులు కూడా ఆనాడు ప్రవక్తల పట్ల యిదే విధంగా ప్రవర్తించారు.

[24]"ఓ ధనికులారా! మీకు శ్రమ తప్పదు!
మీరు అనుభవించవలసిన సుఖాన్ని యిది
వరకే అనుభవిం చారు!
[25] కడుపులు నిండిన ప్రజలారా మీకు శ్రమ
తప్పదు. మీకు ఆహారం దొరకదు! నవ్వు
తున్న ప్రజలారా! మీకు శ్రమ తప్పదు!
మీరు దుఃఖిస్తారు. శోకిస్తారు!

[26]"పొగడ్తలుపొందే ప్రజలారా! మీకు శిక్ష తప్పదు! వాళ్ళ పూర్వులు యిదే విధంగా అబద్ధప్రవక్తల్ని పొగిడారు.

శత్రువులపట్ల ప్రేమ

(మత్తయి 5:38-48; 7:12)

[27]"కాని, నా మాటలు వినే వాళ్ళకు యిది నేను చెబుతున్నాను: మీ శత్రువుల్ని ప్రేమించండి. మిమ్మల్ని ద్వేషించే వాళ్ళకు మంచి చెయ్యండి.
[28]మిమ్మల్ని దూషించే వాళ్ళను దీవించండి. మీకు కీడు చేసిన వాళ్ళకు మంచి కలగాలని ప్రార్థించండి.
[29]ఒక చెంప మీద కొట్టిన వానికి రెండవ చెంప కూడా చూపండి. నీ పై కండువాను తీసికొనే వానిని నీ చొక్కాను కూడ తీసికోనివ్వు. [30]అడిగిన వాళ్ళకు యివ్వండి. మీ వస్తువుల్ని ఎవరైనా తీసుకుంటే వాటిని తిరిగి అడక్కండి. [31]ఇతర్లు మీ పట్ల ఏ విధంగా ప్రవ ర్తించాలని మీరు ఆశిస్తారో అదేవిధంగా మీరు యితర్ల పట్ల ప్రవర్తించండి. [32]మిమ్మల్ని ప్రేమించిన వాళ్ళను ప్రేమిస్తే అందులో గొప్పేముంది? పాపులు కూడా తమను ప్రేమించిన వాళ్ళను ప్రేమిస్తారు. [33]మీకు మంచి చేసిన వాళ్ళకు మీరు మంచి చేస్తే అందులో గొప్పేముంది? పాపులు కూడా అదే విధంగా చేస్తారు.
[34]అప్పు తిరిగి చెల్లిస్తారని ఆశించి అప్పిస్తే అందులో గొప్పే ముంది? తమ అప్పు పూర్తిగా చెల్లిస్తారని పాపులు కూడా తమలో తాము యిచ్చి పుచ్చుకుంటారు. [35]మీ శత్రువుల్ని ప్రేమించండి. వాళ్ళకు మంచి చెయ్యండి. తిరిగి చెల్లిస్తారని ఆశించకుండా అప్పివ్వండి. విశ్వాస ఘాతుకుల మీద, దుర్మార్గుల మీద కూడా దేవుడు దయ చూపుతాడు. మీరు నేను చెప్పినట్లు చేస్తే సర్వోన్నతుడైన దేవుడు మిమ్మల్ని తన కుమారులుగా పరిగణిస్తాడు. మీకు గొప్ప బహుమతి లభిస్తుంది. [36]మీ తండ్రివలె మీరు కూడా దయ, ప్రేమ చూపుతూ జీవించండి.
[37]"ఇతర్లపై తీర్పు చెప్పకండి. అప్పుడు ఇతర్లు మీపై తీర్పు చెప్పరు. ఇతర్లను నిందించకండి. అప్పుడు యితర్లు మిమ్మల్ని నిందించరు. ఇతరులను క్షమిం చండి. అప్పుడు యితర్లు మిమ్మల్ని క్షమిస్తారు.
[38]ఇతర్లకు యివ్వండి, మీకివ్వబడుతుంది. అప్పుడు మీకు కొలతలు నింపి, అదిమి, కుదిల్చి ఒలికిపోతుం డగా మీ ఒడిలో పోస్తారు. మీరు ఏ కొలతతో యిస్తే ఆ కొలతతో మీకు లభిస్తుంది."
[39]ఆయన ఈ ఉపమానం కూడా చెప్పాడు: "ఒక గ్రుడ్డివాడు మరొక గ్రుడ్డివానికి దారి చూపగలడా? అలా చేస్తే యిద్దరూ గోతిలో పడ్తారు కదా! [40]శిష్యుడు తన గురువు కన్నా గొప్ప కాదు. కాని శిక్ష సంపూర్ణంగా పొందిన తర్వాత అతని గురువుతో సమానమౌతాడు.
[41]"నీ కంట్లోవున్న పెద్ద దూలంను నీవు చూడక నీ సోదరుని కంట్లోవున్న చిన్న నలుసును ఎందుకు చూస్తావు? [42]నీ కంట్లో దూలం పెట్టుకొని, 'నీ కంట్లో ఉన్న నలుసును నన్ను తియ్యనివ్వు' అని అతనితో ఏలాగు అనగలుగుతున్నావు? ఓ కపటీ! నీ కంట్లో దూలాన్ని ముందు తీసేయి. అప్పుడు నీవు బాగా చూడ కలిగి నీ సోదరుని కంట్లో ఉన్న నలుసును ఏ విధంగా తియ్యాలో తెలుసుకుంటావు.

చెట్టు, దాని ఫలము

(మత్తయి 7:17-20; 12:34-35)

[43]"మంచి చెట్టుకు చెడు పండ్లు కాయవు. అదే విధంగా చెడ్డ చెట్టుకు మంచి పండ్లు కాయవు.
[44]పండ్లను బట్టి చెట్టు జాతి తెలుస్తుంది. ముండ్ల పొదల నుండి అంజూరపు పండ్లు, గోరింట పొదల నుండి ద్రాక్షాపండ్లు లభించవు. [45]మంచి వాని హృదయం మంచి గుణాలతో నిండి ఉంటుంది. కాబట్టి అతని నుండి మంచి తనమే బయటకు వస్తుంది. చెడ్డవాని హృదయం చెడు గుణాలతో నిండి ఉంటుంది. కాబట్టి అతనినుండి చెడే బయటకు వస్తుంది. మనిషి తన హృదయములో ఉన్న గుణాలను బట్టి మాట్లాడుతాడు.

రెండు రకాల పునాదులు

(మత్తయి 7:24-27)

[46]"నేను చెప్పింది చెయ్యకుండా నన్ను 'ప్రభూ! ప్రభూ!' అని పిలవటం ఎందుకు? [47]నా దగ్గరకు వచ్చి నా మాటలు విని వాటిని అనుసరించే వాడు ఎలాంటి వాడో చెబుతాను వినండి. [48]అలాంటి వాణ్ణి భూమి లోతుగా త్రవ్వి రాళ్ళ పునాది వేసి యిల్లు కట్టుకున్న వానితో పోల్చవచ్చు. ఇతడు తన యింటిని సక్రమమైన పద్ధతిలో కట్టాడు కనుక వరదలు వచ్చి

నీటి ప్రవాహం ఆ యింటిని కొట్టినా ఆ యిల్లు
కూలి పోలేదు. 49నా మాటలు విని వాటిని అనుసరించని
వాడు పునాది వేయకుండా, నేలపై ఇల్లు కట్టుకొన్న
వానితో సమానము. వరదలు వచ్చాయి. ఆ నీటి
ప్రవాహానికి ఆ యిల్లు కూలి నేల మట్టమై పోయింది."

శతాధిపతి యొక్క విశ్వాసం

(మత్తయి 8:5-13; యోహాను 4:43-54)

7 యేసు తాను చెప్పవలసినవన్నీ చెప్పాడు. ప్రజలు
ఆయన చెప్పినవన్నీ విన్నారు. ఆ తర్వాత యేసు
కపెర్నహూముకు వెళ్ళాడు. 2అక్కడ కపెర్నహూ
ములో ఒక శతాధిపతి ఉండేవాడు. అతని సేవకుడు
జబ్బుతో చాలా బాధపడ్తూ చివరి దశలో ఉన్నాడు.
శతాధిపతి అతణ్ణి చాలా ప్రేమతో చూసుకొనేవాడు.
3ఆ శతాధిపతి యేసును గురించి విన్నాడు. అతడు
యూదుల పెద్దల్ని కొందర్ని పంపించి తన సేవకునికి
వచ్చి నయం చేయమని అడగమన్నాడు.

4వాళ్ళు యేసు దగ్గరకు వచ్చి, "ఈ మనిషి మీ
సహాయం పొందటానికి అర్హుడు. 5మన సమాజ
మందిరాన్ని కట్టించిన వాడు అతడే" అని దీనంగా
అన్నారు.

6యేసు వాళ్ళ వెంట వెళ్ళాడు. ఆయన శతాధిపతి
యింటికి వస్తుండగా ఆ శతాధిపతి తన స్నేహితుల్ని
పంపి ఆయనతో యిలా చెప్పమన్నాడు: "ప్రభూ!
మీరు నా గడప దాటి నా యింట్లో కాలు పెట్టే అర్హత
నాకు లేదు. మీకా శ్రమ వద్దు. 7నేను మీ దగ్గరకు
వచ్చే అర్హత నాకు ఉందనుకోను. కనుక అక్కడినుండి
ఆజ్ఞాపిస్తే నా సేవకునికి నయమై పోతుంది. 8ఆజ్ఞాపిం
చటం అంటే ఏమిటో నాకు తెలుసు. ఎందుకంటే
నేను ఒకరి అధికారంలో ఉన్నవాణ్ణి. నా క్రింద ఉన్న
సైనికులపై నాకు అధికారం ఉంది. ఇతణ్ణి 'వెళ్ళు'
అంటే వెళ్తాడు. అతణ్ణి 'రా' అంటే వస్తాడు. నా సేవకు
నితో 'యిది చెయ్యి' అంటే చేస్తాడు."

9యేసు శతాధిపతి చెప్పి పంపింది విని ఆశ్చర్య
పొయ్యాడు. తనను అనుసరిస్తున్న ప్రజల వైపు తిరిగి,
"ఇంత భక్తి నేను ఇశ్రాయేలులో కూడా చూడలేదని
చెప్పగలను" అని అన్నాడు.

10యేసు దగ్గరకు పంపబడిన పెద్దలు తిరిగి శతా
ధిపతి దగ్గరకు వెళ్ళారు. అక్కడ ఆ సేవకునికి నయమై
ఉండటం గమనించారు.

చనిపోయిన వాణ్ణి బ్రతికించటం

11ఆ తర్వాత యేసు నాయీను అనే పట్టణానికి
వెళ్ళాడు. ఆయన శిష్యులు, చాలా మంది ప్రజలు
ఆయన వెంట వెళ్ళారు. 12ఆయన ఆ పట్టణం యొక్క
ముఖ్యద్వారం చేరుకుంటుండగా కొందరు శవాన్ని
మోసుకొని వెళ్తుండటం చూశాడు. అతని తల్లికి ఈ
చనిపోయిన వాడు మాత్రమే కుమారుడు. తల్లి
వితంతువు. ఆ వూరి వాళ్ళు అనేకులు ఆమె
వెంటవున్నారు. 13ఆమెను చూసి ప్రభువు హృదయం
కరిగి పోయింది. ఆయన ఆమెతో, "దుఃఖించకమ్మా"
అని అన్నాడు. 14ఆ తదుపరి వెళ్ళి పాడెను తాకాడు.
పాడె మోసుకు వెళ్తున్న వాళ్ళు కదలకుండా ఆగి
పోయారు. యేసు, "బాబూ! లెమ్మని నీతో చెబుతు
న్నాను!" అని అన్నాడు. 15ఆ చనిపోయిన వాడు
లేచి కూర్చొని మాట్లాడటం మొదలుపెట్టాడు. యేసు
అతణ్ణి అతని తల్లికి అప్పగించాడు.

16వాళ్ళందరిలో భక్తి, భయము నిండుకు
పోయాయి. వాళ్ళు దేవుణ్ణి స్తుతించారు. వాళ్ళు, "ఒక
గొప్ప ప్రవక్త మనకు ప్రత్యక్షమయ్యాడు. దేవుడు తన
ప్రజల్ని కాపాడటానికి వచ్చాడు" అని అన్నారు.

17యేసును గురించి యూదయ ప్రాంతంలోను,
దాని చుట్టూవున్న ప్రాంతాల్లోను తెలిసిపోయింది.

యోహాను అడగనంపిన ప్రశ్న

(మత్తయి 11:2-19)

18యోహాను శిష్యులు యోహానుకు వీటన్నిటిని
గురించి చెప్పారు. 19అతడు తన శిష్యుల్లో యిద్దర్ని
పిలిచి, "రానున్నది మీరేనా? లేక మరొకరి కోసం
మేము ఎదురు చూడాలా?" అని ప్రభువును అడిగి
రమ్మని పంపాడు.

20వాళ్ళు యేసు దగ్గరకు వచ్చి, "బాప్తిస్మము నిచ్చి,
ఉపదేశం చేసే యోహాను ఈ విధంగా అడిగి రమ్మని
మమ్మల్ని పంపాడు: 'రానున్నది మీరేనా? మరొకరి
కోసం మేము ఎదురుచూడాలా?'" అని అన్నారు.

21వాళ్ళు అక్కడ ఉండగా యేసు రోగగ్రస్తులకు,
బాధితులకు, దయ్యాలు పట్టిన వాళ్లకు నయం చేశాడు.
చాలా మంది గ్రుడ్డి వాళ్ళకు దృష్టినిచ్చాడు. 22యేసు,
ఆ వర్తమానం తెచ్చిన వాళ్ళతో, "వెళ్ళి యోహానుతో
గ్రుడ్డివాళ్ళకు దృష్టి లభిస్తోందని, కుంటివాళ్ళు నడుస్తు
న్నారని, కుష్టురోగులకు నయమౌతుందని, చెవిటి
వాళ్ళు వింటున్నారని, పేదవాళ్ళకు దైవ సందేశము
బోధింపబడ్తోందని చెప్పండి. మీరు చూసిన వాటిని,
విన్నవాటిని అతనికి చెప్పండి. 23నన్ను విశ్వసించ
టానికి వెనుకంజ వెయ్యని వాడు ధన్యుడు" అని
అన్నాడు.

24ఆ వార్త తెచ్చిన వాళ్ళు వెళ్ళి పొయ్యాక యేసు
అక్కడ సమావేశమైన ప్రజలకు యోహానును గురించి
ఈ విధంగా చెప్పటం మొదలు పెట్టాడు: "ఎడారి
ప్రాంతాలకు ఏం చూడాలని వెళ్ళారు? రెల్లు గాలికి
కదలటం చూడాలని వెళ్ళారా? 25ఏమి చూడాలని
వెళ్ళారు? విలువైన వస్త్రాల్ని ధరించిన వాళ్ళనా? విలు
వైన వస్త్రాలను ధరించేవారు రాజగృహాల్లో ఉంటారు.
26మరి ఏమి చూడాలని వెళ్ళారు? ప్రవక్తనా? ఔను,

యోహాను ప్రవక్త కన్నా గొప్పవాడని మీతో చెప్పుచు న్నాను. 27యోహాన్ను గురించి లేఖనాల్లో ఈ విధంగా వ్రాయబడి ఉంది:

‘ఇతడు నా దూత, ఇతణ్ణి నీ కన్నా ముందుగా
పంపుతాను. ఇతడు నీ కోసం దారి సిద్ధం
చేస్తాడు ’ *మలాకీ 3:1*

28యోహాను ప్రపంచములో పుట్టిన మానవులం దరి కన్నా గొప్పవాడు. కాని దేవుని రాజ్యంలో అంద రికన్నా అల్పుడు యోహాను కన్నా గొప్పవాడని నేను చెబుతున్నాను.”

29యోహాను బోధనలు విని ప్రజలు, చివరకు పన్నులు వసూలు చేసేవాళ్ళు కూడా, యోహాను ద్వారా బాప్తిస్మము పొందారు. తద్వారా వాళ్ళు దేవుడు సంకల్పించినట్లు చేసారు. 30కాని పరిసయ్యులు, శాస్త్రులు యోహాను చేత బాప్తిస్మము పొందటానికి నిరాకరించారు. తద్వారా వాళ్ళు దేవుడు తమకోసం సంకల్పించిన దాన్ని నిరాకరించారు. 31మరి ఈ కాలపు ప్రజల్ని నేను దేనితో పోల్చాలి? వాళ్ళు ఏ విధంగా ఉంటారు? 32వాళ్ళు సంతలో కూర్చొని

‘మేము మీకోసం పిల్లన గ్రోవి ఊదాము.
కాని మీరు నాట్యం చేయలేదు. మేము
చనిపోయిన వాని కోసం పాట పాడాము.
కాని మీరు దుఃఖించలేదు’

అని మాట్లాడుకొంటున్న చిన్న పిల్లల్లాంటి వాళ్ళు.

33“బాప్తిస్మమునిచ్చే యోహాను ఆహారం తినలేదు. ద్రాక్షారసం త్రాగలేదు. మీరు అతనికి దయ్యం పట్టింద న్నారు. 34మనుష్యకుమారుడు తింటూ, త్రాగుతూ వచ్చాడు. ఆయన్ని మీరు తిండిపోతు, త్రాగుపోతు అని అన్నారు. పన్నులు వసూలు చేసే వాళ్ళతో, పాపులతో స్నేహం చేస్తాడని ఆయన్ని విమర్శించారు. 35జ్ఞానము దానిని పొందినవాని ద్వారా సరైనదని ఋజువు చేయబడుతుంది.”

పాపపు స్త్రీ యేసు పాదాలకు అత్తరు పూయటం

36ఒకసారి ఒక పరిసయ్యుడు యేసును తన యింటికి భోజనానికి పిలిచాడు. యేసు అతని యింటికి వెళ్ళాడు. ఆయన భోజనానికి కూర్చొని ఉండగా 37ఆ పట్టణంలో పాపాలు చేస్తూ జీవిస్తున్న ఒక స్త్రీ యేసు పరిసయ్యుని యింట్లో భోజనం చేస్తు న్నాడని తెలుసుకొని అక్కడికి వెళ్ళింది. వెళ్ళేముందు చలువరాతి బుడ్డిలో ఖరీదైన అత్తరు తన వెంట తీసుకు వెళ్ళింది. 38వెనుకనుండి వచ్చి ఆయన కాళ్ళ దగ్గర నిలుచొంది. ఆయన పాదాలను తన కన్నీటితో తడిపి, తన వెంట్రుకలతో తుడిచి ముద్దు పెట్టుకుంది. వాటిపై అత్తరు పోసింది. 39ఆయన్ని ఆహ్వానించిన పరిసయ్యుడు ఇది చూసి, “ఆయన ప్రవక్త అయినట్లైతే తనను ఎవరు తాకారో, ఆమె ఎలాంటి స్త్రీయో, అంటే ఆమె పాపం చేస్తూ జీవించే స్త్రీయని తెలుసుకుంటాడు” అని తన మనస్సులో అనుకున్నాడు.

40యేసు అతనితో, “సీమోనూ, నీకో విషయం చెప్పాలి!” అని అన్నాడు.

“చెప్పండి, బోధకుడా!” అని సీమోను అన్నాడు.

41యేసు, “ఇద్దరు వ్యక్తులు ఒక షావుకారికి అప్పుం డినారు. వాళ్ళలో ఒకడు అయిదు వందల దేనారాలు, యింకొకడు యాభై దేనారాలు అప్పు తీసుకొని ఉన్నారు. 42ఇద్దరిలో ఎవ్వరి దగ్గర కూడా అప్పు తీర్చటానికి డబ్బులేదు. అందువల్ల ఆ షావుకారు వాళ్ళిద్దరి అప్పు రద్దు చేశాడు. ఆ యిద్దరిలో ఎవరు ఆ షావుకారి పట్ల ఎక్కువ ప్రేమ కనుబరుస్తారు?” అని అడిగాడు.

43“ఎక్కువ ధనం అప్పున్నవాడని నేననుకొం టాను” అని సీమోను సమాధానం చెప్పాడు.

యేసు, “నీ తీర్పు సరియైనది” అని అన్నాడు. 44ఆ తర్వాత ఆ స్త్రీ వైపు తిరిగి సీమోనుతో, “ఈ స్త్రీని చూస్తున్నావా? నేను నీ యింటికి వచ్చాను. కాళ్ళు కడుక్కోవటానికి నీవు నీళ్ళు కూడా యివ్వలేదు. కాని ఈమె నా కాళ్ళు తన కన్నీటితో కడిగి తన వెంట్రుకలతో తుడిచింది. 45నీవు నన్ను ప్రేమతో హృదయానికి హత్తుకోలేదు. కాని ఈమె యింట్లోకి వచ్చినప్పటినుండి నా కాళ్ళను భక్తితో ముద్దాడటం మానలేదు. 46నీవు నా తలకు నూనె అంటలేదు. కాని ఈమె నా కాళ్ళకు అత్తరు రాసింది. 47అందువల్ల నేను చెప్పేదేమిటంటే ఆమె చేసిన పాపాలన్నీ క్షమించ బడ్డాయి. దీనికి ఆమె చూపిన అమితమైన ప్రేమే నిదర్శనం. కొన్ని పాపాలు మాత్రమే క్షమించబడిన వానికి కొంత ప్రేమ మాత్రమే ఉంటుంది” అని అన్నాడు. 48ఆ తర్వాత యేసు ఆమెతో, “నీ పాపాలు క్షమించబడ్డాయి” అని అన్నాడు. 49అక్కడున్న మిగతా అతిథులు, “పాపాలు కూడా క్షమించటానికి యితడె వరు?” అని పరస్పరం మాట్లాడుకున్నారు.

50యేసు ఆ స్త్రీతో, “నీ విశ్వాసమే నిన్ను రక్షిం చింది. శాంతంగా వెళ్ళు!” అని అన్నాడు.

8 ఆ తర్వాత యేసు పట్టణాలు, పల్లెలు పర్యటించి దేవుని రాజ్యం యొక్క సువార్త ప్రజలకు ప్రక టించాడు. పన్నెండుమంది అపొస్తలులు ఆయన వెంటే ఉన్నారు. 2దయ్యాలు విడిపించబడిన కొందరు స్త్రీలు, రోగాలు నయం చేయబడిన కొందరు స్త్రీలు కూడా ఆయన వెంట ఉన్నారు. వీళ్ళలో మగ్దలేనే అని పిలవ బడే మరియ ఒకతె. ఈమె నుండి ఏడు దయ్యాలు విడిపించబడ్డాయి. 3హేరోదు రాజుకు కుడిభుజంగా

ఉన్న కూజా భార్య యోహన్న, సూసన్న, మొదలగు
చాలా మంది స్త్రీలు ఆయన వెంట ఉన్నారు. వీళ్ళు
తమ స్వంత డబ్బుతో యేసుకు, ఆయన అపొస్త
లులకు సహాయం చేస్తూ ఉండేవాళ్ళు.
4అనేక గ్రామాల నుండి ప్రజలు యేసు దగ్గరకు
వచ్చారు. ఒక పెద్ద గుంపు సమావేశమైంది. యేసు
వాళ్ళకీ ఉపమానం చెప్పటం మొదలు పెట్టాడు:
5"ఒక రైతు విత్తనాలు చల్లడానికి పొలానికి వెళ్ళాడు.
అతడు విత్తనాలు చల్లుతుండగా కొన్ని విత్తనాలు దారిపై
పడ్డాయి. వాటిని ప్రజలు త్రొక్కి వేసారు. పక్షులు
వచ్చి వాటిని తిని వేసాయి. 6మరికొన్ని విత్తనాలు
మట్టి కొద్దిగా ఉన్న రాతి నేలపై పడ్డాయి. అవి
మొలకెత్తాయి, కాని వాటికి తేమ దొరకనందు వలన
అవి వాడి పొయ్యాయి. 7మరి కొన్ని విత్తనాలు ముళ్ళ
మొక్కల స్థలంలో పడ్డాయి. ఈ విత్తనాలతో పాటు
ముళ్ళ మొక్కలు కూడా పెరిగి వాటిని పెరగ నివ్వలేదు.
8మరి కొన్ని విత్తనాలు సారవంతమైన భూమీమ్మద
పడ్డాయి. అవి మొలకెత్తి, పెరిగి పెద్దవై నూరు రెట్లు
ఫలాన్నిచ్చాయి."

ఈ విధంగా చెప్పి, "వినే వాళ్ళు జాగ్రత్తగా వినాలి"
అని బిగ్గరగా అన్నాడు.
9శిష్యులు, "ఈ ఉపమానానికి అర్థమేమిటని"
ఆయన్ని అడిగారు.
10యేసు, "దేవుని రాజ్యం యొక్క రహస్య జ్ఞానం
తెలుసుకొనే అవకాశం మీకివ్వబడింది. కాని యితర్లకు,
ఆ రహస్యం ఉపమానాలు ఉపయోగించి చెబుతాను.
ఎందుకంటే,

'వాళ్ళు చూస్తున్నట్లే వుండి చూడలేరు,
వాళ్ళు వింటున్నదానిని అర్థం చేసు
కోలేరు.'

యెషయా 6:9

11"ఇందులోని అర్థం యిది: విత్తనం దైవ సందేశం.
12దారిపై బడ్డ విత్తనాల సంఘటనకు అర్థం యిది:
కొందరు ప్రజలు వింటారు. కాని సైతాను వచ్చి వాళ్ళ
హృదయాల్లో ఉన్న దైవ సందేశాన్ని తీసుకు వెళ్తాడు.
వీళ్ళు విశ్వసించ రాదని, రక్షింపబడరాదని వాని ఉద్దేశ్యం.
13రాతి నేలపై బడ్డ విత్తనాల సంఘటనకు అర్థం యిది:
కొందరు దైవ సందేశం విని దాన్ని ఆనందంగా స్వీకరి
స్తారు. కాని వీళ్ళ విశ్వాసానికి వేర్లు ఉండవు. కనుక
వాళ్ళు కొద్ది కాలం మాత్రమే విశ్వసిస్తారు. పరీక్షా
సమయం రాగానే వెనుకంజ వేస్తారు. 14ముళ్ళు పెరిగే
నేలపై బడ్డ విత్తనాల సంఘటనకు అర్థంయిది:
కొందరు వింటారు కాని సుఖదుఃఖాలు, ధనము వాళ్ళను
అణచి వేయటం వల్ల వాళ్ళు సంపూర్ణంగా ఫలించరు.
15సారవంతమైన నేలపై బడ్డ విత్తనాల సంఘటనకు
అర్థం యిది: కొందరు ఉత్తమమైన మంచి మనస్సుతో
విని, విన్న వాటిని హృదయాల్లో దాచుకొని పట్టు
దలతో మంచి ఫలాన్నిస్తారు.

జ్ఞానం దీపం లాంటిది

(మత్తయి 4:21-25)

16"దీపాన్ని వెలిగించి ఏ కుండ క్రిందో లేక మంచం
క్రిందో ఎవ్వరూ దాచరు. ఇంట్లోకి వచ్చిన వాళ్ళకు
వెలుగు కనిపించాలని ఆ దీపాన్ని ఎత్తైన దీప స్థంభంపై
పెడ్తాము. 17తెలియబడని, బయలు పర్చబడని రహస్య
మేదియు ఉండదు.* అందువల్ల మీరు ఎట్లా వింటు
న్నారో జాగ్రత్తగా ఆలోచించండి. 18కలిగియున్న వానికి
ఇంకా ఎక్కువ యివ్వ బడుతుంది. లేని వాని నుండి
వాని దగ్గరున్నదని అనుకొంటున్నది కూడా తీసి వేయ
బడుతుంది" అని అన్నాడు.

నిజమైన బంధువులు

(మత్తయి 12:46-50; మార్కు 3:31-35)

19ఒకసారి యేసు తల్లి, ఆయన సోదరులు ఆయన్ని
చూడాలని వచ్చారు. ప్రజల గుంపు ఆయన చుట్టూ
ఉండటం వల్ల వాళ్ళు ఆయన దగ్గరకు వెళ్ళలేక
పొయ్యారు. 20ఒకడు యేసుతో, "మీ తల్లి, సోదరులు
మిమ్మల్ని చూడాలని వచ్చి బయట నిలుచున్నారు"
అని అన్నాడు.
21యేసు, "దైవ సందేశం విని దాన్ని అనుసరించే
వాళ్ళే నా తల్లి, నా సోదరులు" అని సమాధానం
చెప్పాడు.

యేసు పెనుగాలిని అణిచి వేయటం

(మత్తయి 8:23-27; మార్కు 4:35-41)

22ఒక రోజు యేసు, ఆయన శిష్యులు పడవలో
ఉండగా, "సముద్రం అవతలి ఒడ్డుకు వెళ్దాం" అని
అన్నాడు. అందువల్ల వాళ్ళు ప్రయాణమయ్యారు.
23ప్రయాణం సాగిస్తుండగా యేసు నిద్రపొయ్యాడు.
అకస్మాత్తుగా పెనుగాలి ఆ సముద్రం మీదుగా వీచింది.
నీళ్ళు పడవలోకి రావటం మొదలుపెట్టాయి. వాళ్ళం
దరూ పెద్ద ప్రమాదంలో చిక్కుకొని పొయ్యారు.
24శిష్యులు యేసును నిద్ర లేపుతూ, "ప్రభూ! ప్రభూ!
మనము మునిగి పోతున్నాం!" అని అన్నారు.

ఆయన లేచి గాలిని, నీళ్ళను ఆగమని గద్దించాడు.
పెనుగాలి ఆగిపోయింది. 25"యేసు, మీ విశ్వాసం
ఏమైంది?" అని తన శిష్యుల్ని అడిగాడు.

వాళ్ళు భయంతో ఆశ్చర్యంగా, "ఆయన ఎంత
గొప్పవాడు! నీళ్ళను, గాలిని కూడా ఆజ్ఞాపిస్తున్నాడే!

వచనము 17 ప్రకారము అన్నీ బాహాటంగా తెలియ జేయ
బడును.

అవి విధేయతతో ఆయన ఆజ్ఞను పాటిస్తున్నాయే!"
అని పరస్పరం మాట్లాడుకున్నారు.
26వాళ్ళు గెరాసేనులు అనే ప్రజలు నివసించే
ప్రాంతాన్ని చేరుకున్నారు. ఆ ప్రాంతం గలిలయ సము
ద్రానికి అవతలి వైపున ఉంటుంది. 27యేసు ఒడ్డు
చేరగానే దయ్యం పట్టిన ఆ ఊరి వాడొకడు యేసు
దగ్గరకు వచ్చాడు. చాలాకాలం నుండి అతడు బట్టలు
వేసుకొనేవాడు కాదు. ఇంట్లో నివసించే వాడు కాదు.
స్మశానాల్లో నివసించేవాడు. 28ఆ దయ్యం పట్టినవాడు
యేసును చూడగానే పెద్ద గొంతుతో, "యేసూ! దేవుని
కుమారుడా! నాతో నీకేం పని? నన్ను హింసించ
వద్దని వేడుకొంటున్నాను" అని బిగ్గరగా అంటూ
ఆయన కాళ్ళ మీద పడ్డాడు. 29యేసు ఆ దయ్యాన్ని
అతని నుండి బయటకు రమ్మని ఆజ్ఞా పించాడు. ఈ
దయ్యం అతణ్ణి చాలాసార్లు ఆవరించింది. అతని కాళ్ళు
చేతులు గొలుసులతో కట్టేసి కాపలాలోవుంచేవాళ్ళు.
అయినా అతడు ఆ గొలుసులను తెంపుకొనే వాడు.
ఆ దయ్యం అతణ్ణి నిర్మానుష్య స్థలాలకు లాక్కొని
వెళ్ళేది.
30యేసు, "నీ పేరేమిటి?" అని అడిగాడు.
అతడు, "సేన" అని సమాధానం చెప్పాడు. ఎన్నో
దయ్యాలు వానిలో ఉండటం వల్ల ఈ విధంగా సమా
ధానం చెప్పాడు. 31ఆ దయ్యాలు తమను పాతాళం
లోకి పడవేయ వద్దని ఎంతో ప్రాధేయ పడ్డాయి.
32అక్కడ కొండ మీద ఒక పెద్ద పందుల గుంపు
మేస్తూ ఉంది. ఆ దయ్యాలు, తాము ఆ పందుల్లోకి
వెళ్ళేటట్లు అనుమతి యివ్వమని యేసును వేడుకు
న్నాయి. ఆయన అనుమతినిచ్చాడు. 33ఆ దయ్యాలు
ఆ మనిషి నుండి బయటకు వచ్చి పందుల్లోకి జొర
బడ్డాయి. ఆ తర్వాత అవి ఆ కొండనుండి క్రిందికి
పరుగెత్తి సముద్రంలో పడి మునిగి పొయ్యాయి.
34పందులు కాస్తున్న వాళ్ళు జరిగింది చూసి పరు
గెత్తి వెళ్ళి గ్రామంలో ఉన్న వాళ్ళకు, పొలాల్లో ఉన్న
వాళ్ళకు చెప్పారు. 35ప్రజలు ఏమి జరిగిందో చూడా
లని అక్కడికి వెళ్ళారు. అంతా యేసు దగ్గరకు వచ్చారు.
అక్కడ దయ్యాలు వదిలింపబడ్డవాడు యేసు కాళ్ళ
దగ్గరవుండటం వాళ్ళు చూశారు. అతని ఒంటిపై
దుస్తులువున్నాయి. అతని ప్రవర్తన సహజంగా ఉంది.
ఇది గమనించి వాళ్ళకు భయం వేసింది. 36జరిగింది
చూసిన వాళ్ళు ఆ దయ్యం పట్టినవానికి ఏ విధంగా
నయమైపోయిందో వచ్చిన వాళ్ళకు చెప్పారు. 37గెరా
సేను ప్రజలందరికి చాలా భయం వేయటం వల్ల తమ
ప్రాంతం వదిలి వెళ్ళమని వాళ్ళు యేసుతో అన్నారు.
అందువల్ల ఆయన పడవనెక్కి వెళ్ళిపోయాడు.
38దయ్యాలు వదిలింపబడ్డ వాడు వెంటవస్తానని
యేసును బ్రతిమిలాడాడు. 39యేసు అతనితో, "నీ
ఇంటికి తిరిగి వెళ్ళి దేవుడు చేసిన మేలు అందరికి
చెప్పు" అని అతణ్ణి పంపివేసాడు. అందువల్ల అతడు
వెళ్ళి యేసు తనకు చేసిన మేలు తన గ్రామంలో
ఉన్న వాళ్ళకందరికి చెప్పాడు.
40ప్రజలందరూ యేసు కోసం వేచి ఉన్నారు.
ఆయన రాగానే వాళ్ళు ఆయనకు స్వాగతమిచ్చారు.
41అదే సమయానికి సమాజ మందిరానికి అధికారిగా
ఉన్న యాయీరు అన్న వ్యక్తి ఒకడు వచ్చి యేసు
కాళ్ళ మీద పడ్డాడు. 42తన పన్నెండేండ్ల కుమార్తె
కూతురు చనిపోతుందని, తనకు ఒకే కూతురని, తన
యింటికి వచ్చి ఆమెకు నయం చేయమని వేడు
కున్నాడు.
యేసు అతని ఇంటికి వెళ్తుండగా, ప్రజలు త్రోసు
కొంటూ ఆయన చుట్టూ ఉన్నారు. 43ఆ గుంపులో
పన్నెండేండ్లనుండి రక్తస్రావంతో బాధపడ్తున్న ఒక స్త్రీ
ఉంది. ఆమె తన దగ్గరున్న ధనమంతా ఖర్చు పెట్టినా
ఏ వైద్యుడూ ఆమె రోగాన్ని నయం చేయలేక
పోయాడు. 44ఆమె యేసు వెనుకనుండి వచ్చి ఆయన
అంగీ యొక్క కొనను తాకింది. వెంటనే ఆమె రక్త
స్రావం ఆగిపోయింది. 45ఆయన, "నన్నెవరు
తాకారు?" అని అడిగాడు.
అంతా తాము కాదన్నారు. అప్పుడు పేతురు,
"ప్రభూ! ప్రజలు త్రోసుకొంటూ మీ మీద పడ్తున్నారు
కదా! ఎవరని చెప్పగలము?" అని అన్నాడు.
46యేసు, "కాని ఎవరోనన్ను తాకారు. నా నుండి
శక్తి వెళ్ళటం గమనించాను" అని అన్నాడు. 47అప్పుడా
స్త్రీ తనను గమనించకుండా ఉండరని గ్రహించి, వణ
కుతూ వచ్చి యేసు కాళ్ళపై పడింది. తాను ఆయన్ని
ఎందుకు తాకిందో, తనకు ఎలా వెంటనే నయమైందో
అందరి సమక్షంలో చెప్పింది. 48అప్పుడు యేసు
ఆమెతో, "అమ్మా! నీ విశ్వాసం నీకు నయం చేసింది.
శాంతంగా వెళ్ళు" అని అన్నాడు.
49యేసు యింకా మాట్లాడుతుండగా ఆ సమాజ
మందిరపు అధికారి ఇంటినుండి ఒకడు వచ్చి అతనితో,
"మీ కూతురు చనిపోయింది. ప్రభువును కష్టపెట్ట
నవసరం లేదు" అని అన్నాడు.
50ఇది విని యేసు యాయీరుతో, "భయపడకు,
విశ్వాసం ఉంచుకో, ఆమెకు నయమైపోతుంది" అని
అన్నాడు.
51యేసు యాయీరు యింటికి వచ్చాడు.
పేతురు, యోహాను, యాకోబు ఆ అమ్మాయి తల్లి
తండ్రుల్ని తప్ప మరెవ్వరిని తన వెంట రానివ్వలేదు.
52వాళ్ళంతా ఆమె కోసం శోకిస్తూ ఉన్నారు. యేసు,
"మీ శోకాలు ఆపండి. ఆమె చనిపోలేదు, నిద్రపోతూ
ఉంది అంతే" అని అన్నాడు.
53ఆమె చనిపోయిందని వాళ్ళకు తెలుసు. కనుక
వాళ్ళు ఆయన్ని హేళన చేసారు. 54యేసు ఆమె
చేతులు పట్టుకొని, "లే అమ్మాయి!" అని అన్నాడు.

[55]ఆమె ఆత్మ తిరిగి ఆమెలో చేరింది. ఆమె వెంటనే
లేచి కూర్చొంది. యేసు వాళ్ళతో, "ఆమెకు ఏదైనా
తినటానికి యివ్వండి" అని అన్నాడు. [56]ఆమె తల్లి
తండ్రులు దిగ్భ్రాంతి చెందారు. కాని యేసు జరిగిన
దాన్ని గురించి ఎవ్వరికి చెప్పవద్దని ఆజ్ఞాపించాడు.

యేసు తన పన్నెండుమంది శిష్యుల్ని పంపటం

(మత్తయి 10:5-15; మార్కు 6:7-13)

9 యేసు తన పన్నెండు మంది శిష్యుల్ని సమావేశ
పరిచి దయ్యాల్ని పారద్రోలటానికి, రోగాలను
నయం చేయటానికి వాళ్ళకు శక్తి, అధికారము
ఇచ్చాడు. [2]వాళ్ళను ప్రపంచంలోకి పంపుతూ దేవుని
రాజ్యాన్ని గురించి ప్రకటించుమని, రోగాలున్న
వాళ్ళకు నయం చెయ్యమని వాళ్ళతో చెప్పాడు.
[3]వాళ్ళతో, "ప్రయాణం చేస్తున్నప్పుడు మీ వెంట
చేతి కర్రకాని, సంచికాని, ఆహారంకాని, ధనంకాని,
మారు దుస్తులు కాని, యితర వస్తువులు కాని తీసుకు
వెళ్ళకండి. [4]ఒక యింటికి వెళ్తే ఆ గ్రామం వదిలే
దాకా ఆ యిల్లు విడిచి వెళ్ళకండి. [5]ప్రజలు మీకు
స్వాగతం ఇవ్వకుంటే ఆ ఊరు వదిలి వెళ్ళే ముందు
వాళ్ళు చేసిన పొరపాటు చూపటానికి మీ కాలి ధూళి
దులపండి" అని అన్నాడు.
[6]ఆ తర్వాత వాళ్ళు బయలు దేరి ప్రతి గ్రామానికి
వెళ్ళారు. ప్రతిచోటా దైవ సందేశాన్ని ప్రకటించారు.
రోగాలున్న వాళ్ళకు నయం చేసారు.

హేరోదు ఆందోళన

(మత్తయి 14:1-12; మార్కు 6:14-29)

[7]సామంతరాజైన హేరోదు జరుగుతున్న వాటిని
గురించి విని చాలా కంగారు పడ్డాడు. యోహాను బ్రతికి
వచ్చాడని కొందరన్నారు. [8]ఏలీయా కనిపించాడని
కొందరన్నారు. మరి కొందరు పూర్వకాలం నాటి
ప్రవక్తల్లో ఒకడు బ్రతికి వచ్చాడని అన్నారు. [9]కాని
హేరోదు, "నేను యోహాను తల నరికించాను కదా.
మరి ఎవర్ని గురించి వింటున్నాను?" అని మనస్సులో
అనుకొన్నాడు. హేరోదు యేసును చూడాలని ఆతృత
పడ్డాడు.

ఐదు వేలమందికి భోజనం పెట్టటం

*(మత్తయి 14:13-21; మార్కు 6:30-44;
యోహాను 6:1-14)*

[10]అపొస్తలులు తిరిగి వచ్చి తాము చేసినవన్నీ
యేసుతో చెప్పారు. ఆ తర్వాత యేసు అపొస్తలులను
ప్రజలకు దూరంగా బేత్సయిదా అనే పట్టణానికి తన
వెంట తీసుకు వెళ్ళాడు. [11]ప్రజలకు ఈ విషయం
తెలిసింది. వాళ్ళు యేసును చూడటానికి అక్కడికి
కూడా వెళ్ళారు. ఆయన వాళ్ళను ఆహ్వానించి దేవుని
రాజ్యాన్ని గురించి చెప్పి రోగాలున్న వాళ్ళకు నయం
చేశాడు.
[12]సూర్యాస్తమయమౌతుండగా ఆయన వద్దకు
పన్నెండు మంది అపొస్తలులు వచ్చి, "మనం ఏ మూలో
ఉన్నాం. ప్రజల్ని వెళ్ళమనండి. చుట్టూ ఉన్న పల్లెలకు,
గ్రామాలకు వెళ్ళి ఆహారము, విశ్రమించటానికి స్థలం,
చూసుకొంటారు" అని అన్నారు.
[13]యేసు వాళ్ళతో, "వాళ్ళు తినటానికి మీరే ఏదైనా
ఆహారం ఇవ్వండి" అని అన్నాడు.
వాళ్ళు, "మా దగ్గర అయిదు రొట్టెలు, రెండు
చేపలు మాత్రమే ఉన్నాయి. మేము వెళ్ళి వీళ్ళంద
రికోసం ఆహారం కొనుక్కు రావాలని మీ ఉద్దేశ్యమా?"
అని అన్నారు. [14]సుమారు ఐదువేలమంది పురుషులు
అక్కడ ఉన్నారు.
కాని యేసు తన శిష్యులతో, "పంక్తికి యాభై
మంది చొప్పున వాళ్ళను కూర్చో బెట్టండి" అని
అన్నాడు.
[15]శిష్యులు ఆయన చెప్పినట్లు చేసారు. వచ్చిన
వాళ్ళందరూ కూర్చున్నారు. [16]యేసు ఆ ఐదు
రొట్టెలు, రెండు చేపలు తీసుకొని ఆకాశం వైపు
చూసి, దేవునికి కృతజ్ఞత చెప్పి వాటిని భాగాలు చేశాడు.
వాటిని తన శిష్యుల కిచ్చి ప్రజలకు పంచమన్నాడు.
[17]అందరూ కడుపు నిండుగా తిన్నారు. ఆ తర్వాత
శిష్యులు మిగిలిన ఆహారాన్ని పండ్రెండు గంపల నిండా
నింపారు.

పేతురు యేసును "క్రీస్తు" అని చెప్పటం

(మత్తయి 16:13-19; మార్కు 8:27-29)

[18]ఒక రోజు యేసు ఏకాంతంగా ప్రార్థిస్తూ ఉన్నాడు.
ఆయన శిష్యులు ఆయన దగ్గరకు వచ్చారు. ఆయన
ప్రార్థించటం ముగించాక వాళ్ళతో, "ప్రజలు నేను
ఎవర్నని అంటున్నారు?" అని అడిగాడు.
[19]వాళ్ళు, "కొందరు బాప్తిస్మము నిచ్చే యోహాను
అని అంటున్నారు. మరికొందరు పూర్వకాలం నాటి
ప్రవక్త బ్రతికి వచ్చాడు అని అంటున్నారు" అని
సమాధానం చెప్పారు.
[20]"మీ సంగతేమిటి? మీరేమంటారు?" అని ఆయన
అడిగాడు. పేతురు, "మీరు దేవుడు పంపిన క్రీస్తు"
అని సమాధానం చెప్పాడు.
[21]"ఈ విషయం ఎవ్వరికీ చెప్పవద్దు" అని యేసు
ఖండితంగా చెప్పాడు. [22]ఆయన వాళ్ళతో, "మనుష్య
కుమారుడు ఎన్నో కష్టాలు అనుభవిస్తాడు. పెద్దలు,
ప్రధాన యాజకులు, శాస్త్రులు ఆయన్ని తిరస్కరిస్తారు.
ఆయన చంపబడి మూడవ రోజున బ్రతికింపబడ
తాడు" అని అన్నాడు.
[23]ఆ తర్వాత వాళ్ళతో ఈ విధంగా అన్నాడు:
"నా వెంట రావాలనుకొన్నవాడు తన కోరికల్ని చంపు

కొని, తన సిలువను ప్రతిరోజు మోసుకొంటూ నన్ను
అనుసరించాలి. 24తన ప్రాణాన్ని రక్షించు కోవాలను
కొన్నవాడు దాన్ని పోగొట్టు కొంటాడు. కాని నా
కోసం తన ప్రాణాన్ని పోగొట్టుకొనువాడు దాన్ని
రక్షించుకొంటాడు. 25ప్రపంచాన్నంతా జయించి
తనను పోగొట్టుకొని, తన జీవితాన్ని నాశనం చేసు
కొంటే దానివల్ల కలిగే లాభమేమిటి? 26నన్ను, నా
సందేశాన్ని అంగీకరించటానికి సిగ్గు పడిన వాళ్ళ విష
యంలో, మనుష్యకుమారుడు తన తేజస్సుతో, తండ్రి
తేజస్సుతో, పవిత్రమైన దేవదూతల తేజస్సుతో వచ్చి
నప్పుడు సిగ్గుపడతాడు. 27ఇది నిజం. ఇక్కడ నిలు
చున్న వాళ్ళలో కొందరు దేవుని రాజ్యాన్ని చూడ
కుండా మరణించరు.”

దివ్య దర్శనం

(మత్తయి 17:1-8; మార్కు 9:2-8)

28ఈ విధంగా చెప్పిన ఎనిమిది రోజులకు పేతురు,
యోహాను, యాకోబును తన వెంట తీసుకొని ఒక
కొండ మీదికి యేసు ప్రార్థించటానికి వెళ్ళాడు.
29ఆయన ప్రార్థిస్తుండగా ఆయన ముఖతేజస్సు
మారింది. ఆయన దుస్తులు తెల్లగా ప్రకాశించటం
మొదలు పెట్టాయి. 30అకస్మాత్తుగా యిద్దరు వ్యక్తులు
తేజస్సుతో యేసు ముందు ప్రత్యక్షమై ఆయనతో
మాట్లాడటం మొదలు పెట్టారు. వాళ్ళు మోషే, ఏలీ
యాలు. 31యెరూషలేములో నెరవేర్చబడనున్న దైవే
చ్ఛను గురించి, అంటే ఆయన మరణాన్ని గురించి,
మాట్లాడారు. 32పేతురు, అతని వెంటనున్న వాళ్ళు
మంచి నిద్రమత్తులో ఉన్నారు. వాళ్ళకు మెలకువ
వచ్చింది. వాళ్ళు లేచి యేసు తేజస్సును, ఆయనతో
నిలుచొని ఉన్న ఆ యిద్దరి పురుషుల తేజస్సును
చూసారు.

33మోషే, ఏలీయాలు వెళ్తుండగా పేతురు
యేసుతో, “ప్రభూ! మనము యిక్కడ ఉండటం
మంచిది. మీకొకటి, మోషే కొకటి, ఏలీయా కొకటి
మూడు పర్ణశాలలు వేయమంటారా?” అని అడిగాడు.
పరిస్థితి అర్థం చేసుకోకుండా అతడు ఈ మాటలు
అన్నాడు.

34పేతురు ఈ మాట అంటుండగానే ఒక మేఘం
వచ్చి వాళ్ళను కప్పి వేసింది. వాళ్ళను ఆ మేఘం
కప్పివేస్తుండగా పేతురుకు, అతనితో ఉన్న వాళ్ళకు
భయం వేసింది. 35ఆ మేఘం నుండి ఒక స్వరం,
“ఈయన నా ప్రియ కుమారుడు, నేను ఎన్నుకొన్న
వాడు. ఆయన చెప్పినట్లు చెయ్యండి” అని వినబడింది.

36ఆ స్వరం మాట్లాడటం ముగించాక వాళ్ళకు
అక్కడ యేసు మాత్రమే కనిపించాడు. చాలా కాలం
దాకా శిష్యులు తాము చూసిన దాన్ని ఎవ్వరికి చెప్ప
లేదు.

దయ్యం పట్టిన బాలునికి నయం చేయటం

(మత్తయి 17:14-18; మార్కు 9:14-27)

37మరుసటి రోజు వాళ్ళు కొండ దిగగానే పెద్ద
ప్రజల గుంపు ఒకటి యేసును చూడటానికి అక్కడ
సమావేశమైంది. 38ఆ గుంపులో నుండి ఒకడు,
“అయ్యా! వచ్చి నా కుమారుణ్ణి కటాక్షించుమని వేడు
కుంటున్నాను. నాకు ఒక్కడే కుమారుడు. 39ఒక
దయ్యం అతణ్ణి ఆవరిస్తుంది. అది మీదికి రాగానే అతడు
బిగ్గరగా కేకలు వేస్తాడు. అది అతణ్ణి క్రింద పడవేస్తుంది.
అతడు వణుకుతూ నోటినుండి నురుగులు కక్కు
తాడు. అది అతణ్ణి వదలటం లేదు. అతణ్ణి పూర్తిగా
నాశనం చేస్తోంది. 40ఆ దయ్యాన్ని వెళ్ళగొట్టమని మీ
శిష్యుల్ని వేడుకున్నాను. కాని వాళ్ళు ఆ పని చెయ్యలేక
పొయ్యారు” అని అన్నాడు.

41యేసు, “మూర్ఖతరం వారలారా! విశ్వాస
హీనులారా! మీతో ఉండి ఎన్ని రోజులు సహించాలి?
నీ కుమారుణ్ణి పిలుచుకురా!” అని అన్నాడు.

42ఆ దయ్యం పట్టిన వాడు వస్తూవుంటే అది
అతణ్ణి నేల మీద పడవేసింది. యేసు ఆ దయ్యాన్ని
వెళ్ళిపొమ్మని గద్దించి ఆ బాలునికి నయం చేశాడు.
తదుపరి అతణ్ణి అతని తండ్రికి అప్పగించాడు. 43దేవుని
మహిమ చూసి అందరూ ఆశ్చర్యపోయారు. యేసు
చేసింది చూసి వాళ్ళు తమ ఆశ్చర్యం నుండి కోలుకోక
ముందే యేసు తన శిష్యులతో ఈ విధంగా అన్నాడు:

44“నేను చెప్పబోయేది జాగ్రత్తగా వినండి.
మనుష్యకుమారుణ్ణి ఒక ద్రోహి యితరులకు అప్పగి
స్తాడు.” 45వాళ్ళకు దీని అర్థం తెలియలేదు. వాళ్ళకు
అర్థం కాకుండునట్టు రహస్యంగా ఉంచబడింది. దాన్ని
గురించి అడగటానికి వాళ్ళకు ధైర్యం చాలలేదు.

ఎవరు గొప్ప?

(మత్తయి 18:1-5; మార్కు 9:33-37)

46తమలో అందరి కన్నా ఎవరు గొప్ప అన్న
అంశంపై శిష్యుల మధ్య ఒక వాదం మొదలైంది.
47యేసుకు వాళ్ళ ఆలోచనలు తెలిసిపోయాయి.
ఆయన ఒక చిన్న పిల్లవాణ్ణి తీసుకొని తన ప్రక్కన
నిలబెట్టుకొని 48వాళ్ళతో ఈ విధంగా అన్నాడు: “నా
పేరిట ఈ పసివానిని అంగీకరిస్తే నన్ను అంగీకరించిన
దానితో సమానము. నన్ను అంగీకరిస్తే నన్ను పంపిన
వానిని అంగీకరించిన దానితో సమానము. మీలో అంద
రికన్నా తక్కువవాడు అందరికన్నా గొప్పవానితో
సమానము.”

49యోహాను, “అయ్యా! మీ పేరుతో ఒకడు
దయ్యాల్ని వదిలిస్తున్నాడు. అతడు మన వాడు కాదు.
కనుక అలా చెయ్యవద్దని అడ్డగించాము” అని అన్నాడు.
50యేసు, “అతణ్ణి ఆపకండి. నాకు వ్యతిరేకంగా ఉండని

వాడు నాకు అనుకూలంగా ఉన్న వానితో సమానము”
అని అన్నాడు.

విశ్వసించని గ్రామము

51ఆయన పరలోకానికి వెళ్ళే సమయం దగ్గర
పడసాగింది. యేసు యెరూషలేము వెళ్ళాలని గట్టిగా
నిశ్చయించుకున్నాడు. 52తన దూతల్ని తనకన్నా
ముందు పంపాడు. వాళ్ళు ఆయన కోసం అన్నీ సిద్ధం
చెయ్యాలని ఒక సమరయ పల్లెకు వెళ్ళారు. 53ఆ
వూరి వాళ్ళు ఆయన యెరూషలేము వెళ్తుండటం
వలన ఆయనకు స్వాగతమివ్వలేదు. 54ఆయన శిష్యు
లలో యాకోబు, యోహాను యిది చూసి యేసుతో,
“ప్రభూ! వాళ్ళను నాశనం చేయటానికి ఆకాశం నుండి
అగ్ని రప్పించమంటారా?”* అని అడిగారు.
55యేసు వాళ్ళవైపు చూసి వాళ్ళను గద్దించాడు.*
56అక్కడి నుండి వాళ్ళంతా మరొక గ్రామానికి వెళ్ళారు.

యేసును అనుసరించటానికి చెల్లించవలసిన వెల

(మత్తయి 8:19-22)

57వాళ్ళు దారిమీద నడుస్తుండగా ఒకడు యేసుతో,
“మీరు ఎక్కడికి వెళ్తే నేనక్కడికి వస్తాను” అని అన్నాడు.
58యేసు, “నక్కలు నివసించటానికి బొరియలు
ఉన్నాయి. ఆకాశ పక్షులకు గూళ్ళున్నాయి. కాని
మనుష్యకుమారుడు తల వాల్చటానికి కూడా స్థలం
లేదు” అని అన్నాడు.
59యేసు యింకొకనితో, “నా వెంట రా!” అని
అన్నాడు.
కాని అతడు, “ప్రభూ! నేను వెళ్ళి ముందు నా
తండ్రిని సమాధి చేసి రానివ్వండి!” అని అన్నాడు.
60యేసు అతనితో, “చనిపోయిన వాళ్ళ సంగతి
చనిపోయినవాళ్ళు చూసుకోనీ. నీవు వెళ్ళి దేవుని
రాజ్యాన్ని గురించి ప్రకటించు” అని అన్నాడు.
61ఇంకొకడు, “ప్రభూ! నేను మిమ్మల్ని అనుస
రిస్తాను. కాని ముందు వెళ్ళి నాయింటి వాళ్ళకు చెప్పి
రానివ్వండి” అని అన్నాడు.
62అందుకు యేసు, “దున్నుటకు నాగల్ని పట్టు
కొని వెనక్కి తిరిగేవాడు దేవుని రాజ్యానికి అర్హుడుకాడు”
అని అతనితో చెప్పాడు.

వచనము 54 కొన్ని గ్రీకు ప్రతులలో “ఏలీయ చేసినట్లు” అని చేర్చబడింది.

వచనము 55 కొన్ని గ్రీకు ప్రతులలో “అందుకు యేసు ‘మీరు ఏ ఆత్మకు సంబంధించిన వాళ్ళో మీకు తెలియదు.’ 56 మనుష్యకుమారుడు మానవుల్ని నాశనం చేయడానికి కాక రక్షించడానికే వచ్చాడు.”

యేసు తన శిష్యుల్ని పంపటం

10 ఆ తర్వాత యేసు మరొక డెబ్బది* మందిని
నియమించాడు. వాళ్ళను జతలు జతలుగా
తాను వెళ్ళబోయే ప్రతి గ్రామానికి, పల్లెకు తన కంటే
ముందు పంపుతూ, 2“పంటబాగా పండింది. కాని
పనివాళ్ళు తక్కువగా ఉన్నారు. అందువల్ల పంటనిచ్చిన
ఆ ప్రభువును పని వాళ్ళను తన పొలాలకు పంపమని
ప్రార్థించండి. 3వెళ్ళండి! తోడేళ్ళ మందలోకి గొర్రెల్ని
పంపినట్లు మిమ్మల్ని పంపుతున్నాను. 4మీ వెంట
డబ్బు దాచుకొనే సంచి కాని, జోలి కాని, చెప్పులు
కాని, తీసుకు వెళ్ళకండి. దారి మీద ఎవ్వరితో మాట్లాడ
కండి.
5ఒకరి యింట్లోకి వెళ్ళేముందు, మొదట సమా
ధానం కలుగుగాక అని చెప్పండి. 6ఆ యింటిలో
శాంతి పొందనర్హుడైన వ్యక్తి ఉంటే మీ ఆశీస్సు అతనికి
తోడౌతుంది. లేని పక్షంలో మీ ఆశీస్సు మీకు
తిరిగివస్తుంది. 7ఉన్న యింట్లోనే ఉండండి. ఇచ్చిన
దాన్ని భుజించండి. పని చేసిన వానికి కూలి దొరకాలి
కదా! ఇల్లిల్లు తిరగకండి. 8ఒక గ్రామంలోకి వెళ్ళిన
ప్పుడు ఆ గ్రామస్థులు స్వాగతమిచ్చి ఏది మీ ముందు
పెడితే అది భుజించండి. 9గ్రామంలో ఉన్న రోగులకు
నయం చెయ్యండి. వాళ్ళతో, ‘దేవుని రాజ్యం మీ
దగ్గరకు వస్తోంది’ అని చెప్పండి. 10మీరొక గ్రామానికి
వెళ్ళినప్పుడు ఆ గ్రామస్థులు స్వాగత మివ్వకుంటే
11వీధిలోకి వెళ్ళి మీరు చేస్తున్నది తప్పని సూచించ
టానికి, ‘మా కాలికంటిన మీ ఊరి ధూళి కూడా
దులిపి వేస్తున్నాము. కాని యిది మాత్రం నిజం. దేవుని
రాజ్యం సమీపంలోనే ఉంది. తెలిసికోండి’ అని అనండి.
12తీర్పు చెప్పబోయేరోజున, ఆ ఊరి ప్రజల్ని దేవుడు
సొదొమ ప్రజలకన్నా ఎక్కువగా శిక్షిస్తాడని నేను చెబు
తున్నాను.
13“అయ్యో కొరాజీనా! అయ్యో బేత్సయిదా!
మీకోసం చేసిన అద్భుతాలు తూరు, సీదోను పట్టణా
లలో చేసివుంటే వాళ్ళు చాలా కాలం క్రిందటే గోనెపట్ట
కట్టుకొని బూడిద తలపై వేసుకొని పశ్చాత్తాపం చెంది,
మారుమనస్సు పొందివుండే వాళ్ళు. 14కాని తీర్పు చెప్ప
బడే రోజున తూరు, సీదోను ప్రజలకన్నా మిమ్మల్ని
ఎక్కువగా శిక్షిస్తాడు. 15ఇక, ఓ కపెర్నహూమా! ఆకాశ
మంత ఎత్తుగా హెచ్చించుకొందువా? పాతాళానికి
త్రోసి వేయబడతావు.
16“మీ బోధనలు వింటే నా బోధనలు విన్నట్టే.
మిమ్మల్ని నిరాకరిస్తే నన్నును నిరాకరించినట్టే. నన్ను
నిరాకరిస్తే నన్ను పంపినవానిని నిరాకరించినట్లే” అని
వాళ్ళతో అన్నాడు.

డెబ్బది కొన్ని ప్రతులలో డెబ్బదిరెండు అని ఉన్నది.

17ఆ డెబ్బైమంది శిష్యులు ఆనందంతో తిరిగి
వచ్చి, "ప్రభూ! మీ పేరు చెప్పగానే దయ్యాలు కూడా
మా మాటలకు లోబడ్డాయి" అని అన్నారు. 18యేసు,
"సైతాను ఆకాశం నుండి మెరుపువలే పడిపోవటం
నేను చూశాను. 19పాముల మీద నడవటానికి మీకు
అధికారము యిచ్చాను. శత్రువును జయించే అధికారం
యిచ్చాను. ఏదీ మీకు హాని చెయ్యలేదు. 20దయ్యాలు
మీ మాట వింటున్నంత మాత్రాన ఆనందించకండి.
మీ పేరు పరలోకంలో వ్రాయబడినందుకు ఆనందిం
చండి" అని అన్నాడు.
21ఆయన పవిత్రాత్మలో సంతోషిస్తూ, "ఆకాశా
నికి, భూమికి ప్రభువైనటు వంటి ఓ తండ్రీ! నీకు
స్తుతులు! నీవీ విషయాలు చదువుకున్న వాళ్ళనుండి,
విజ్ఞానుల నుండి దాచి, అమాయకులకు తెలియ
చేసావు. ఔను, తండ్రీ! ఇదే నీచిత్తము" అని అన్నాడు.
22"నా తండ్రి నాకు అన్నీ యిచ్చాడు. తండ్రికి
తప్ప కుమారుడెవరో ఇతర్లకు తెలియదు. కుమా
రుడు చెప్పదలచిన వాళ్లకు తప్ప తండ్రి ఎవరో
యితర్లకు తెలియదు" అని అన్నాడు.
23ఆ తర్వాత తన శిష్యుల వైపు తిరిగి, "మీరు
చూస్తున్నవి చూసే కన్నులు ధన్యమైనవి. 24నేను
చెప్పేదేమిటంటే మీరు చూస్తున్నవి చూడాలని చాలా
మంది ప్రవక్తలు, రాజులు ఆశించారు. కాని చూడలేక
పోయారు. మీరు వింటున్నవి వినాలని వాళ్ళాశించారు.
కాని వినలేక పోయారు" అని రహస్యంగా వారితో
అన్నాడు.

నిజమైన పొరుగువాడు

25ఒక ధర్మశాస్త్రపండితుడు యేసును పరీక్షిం
చాలనుకొని లేచి, "బోధకుడా! నేను నిత్యజీవం*
పొందాలంటే ఏమి చెయ్యాలి?" అని అడిగాడు.
26దానికి యేసు, "ధర్మశాస్త్రంలో ఏమి వ్రాసారు?
నీవు ఏమిచదివావు?" అని అడిగాడు.
27అతడు, "'నీ ప్రభువైనటువంటి దేవుణ్ణి సంపూర్ణ
మైన మనస్సుతో, సంపూర్ణమైన ఆత్మతో, సంపూర్ణ
మైన బుద్ధితోనూ, శక్తితోనూ ప్రేమించు. అంతేకాక,
నిన్ను ప్రేమించుకొన్నంతగా నీ పొరుగు వాళ్ళను
ప్రేమించు'* అని వ్రాయబడివుంది" అని చెప్పాడు.
28యేసు ఈ విధంగా అన్నాడు: "నీవు సరియైన
సమాధానం చెప్పావు. ఆ విధంగా నడుచుకో, అనంత
జీవితం పొందుతావు." 29ఆ పండితుడు తాను
నీతిమంతుడనని రుజువు చేయటానికి యేసుతో, "మరి
నా పొరుగువాడు ఎవరు?" అని అడిగాడు.

30యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు:
"ఒకడు యెరూషలేము నుండి యెరికోకు ప్రయాణం
చేస్తూ దార్లో దొంగల చేతిలో చిక్కాడు. వాళ్ళతణ్ణి
నిలువు దోపిడి చేసి బాగాకొట్టి వదిలి వేసారు. అతడు
కొన ప్రాణంతో ఉన్నాడు. 31అనుకోకుండా ఒక
యాజకుడు ఆ దారిన రావటం తటస్థించింది. అతణ్ణి
చూసి కూడా ఆ యాజకుడు ప్రక్కకు తొలిగి
వెళ్ళిపొయ్యాడు. 32అదే విధంగా ఒక లేవీయుడు
కూడా వచ్చి అతణ్ణి చూసి ప్రక్కకు తొలిగి వెళ్ళి
పొయ్యాడు.
33ఒక సమరయ ప్రాంతపువాడు ప్రయా ణంచేస్తూ
అతని దగ్గరకు వచ్చాడు. అతణ్ణి చూసి ఆ సమరయ
వానికి చాలా జాలి కలిగింది. 34అతని దగ్గరకు వెళ్ళి
అతని గాయాలమీద ద్రాక్షారసం పోసి, నూనె రాచి,
కట్లు కట్టాడు. ఆ తర్వాత తన దగ్గరున్న గాడిద మీద
అతణ్ణి ఎక్కించుకొని ఒక సత్రానికి తీసుకు వెళ్ళాడు.
ఈ విధంగా అతనికి చాలా ఉపకారం చేశాడు. 35మరుసటి
రోజు ఆ సత్రపు యజమానికి రెండు దేనారాలిచ్చి,
'ఇతణ్ణి జాగ్రత్తగా చూసుకో. ఇతని కోసం నేనిచ్చిన
దాని కన్నా ఎక్కువ ఖర్చు చేయవలసి వస్తే నేను
తిరిగి వచ్చినప్పుడు ఆ డబ్బు నీకిస్తాను' అని చెప్పి
వెళ్ళిపొయ్యాడు."
36ఈ విషయం చెప్పి యేసు, "దొంగల చేతుల్లో
చిక్కిన వానికి ఈ ముగ్గురిలో ఎవరు పొరుగువాడని నీ
అభిప్రాయం?" అని అడిగాడు.
37ఆ పండితుడు, "అతనిపై జాలి చూపిన వాడే!"
అని సమాధానం చెప్పాడు. దానికి యేసు, "నీవు
కూడా అతనిలాగే నడుచుకో" అని చెప్పాడు.

యేసు మార్త యింటికి వెళ్ళటం

38యేసు తన శిష్యులతో ప్రయాణం చేస్తూ ఒక
గ్రామం చేరుకున్నాడు. ఆ గ్రామంలో మార్త అనే స్త్రీ
ఆయన్ని తన యింటికి ఆహ్వానించింది. 39ఆమెకు
మరియ అనే ఒక సోదరి ఉంది. మరియ యేసు
ప్రభువు కాళ్ళ దగ్గర కూర్చొని ఆయన చెప్పిన విష
యాలు వింటూ ఉంది. 40కాని మార్తకు పని ఎక్కువగా
ఉండటం వల్ల చిరాకు కలిగింది. ఆమె యేసు దగ్గరకు
వచ్చి, "ప్రభూ! నా సోదరి యింటి పనంతా నామీద
వదిలి వేయటం మీకు న్యాయ మనిపిస్తుందా? వచ్చి
నాకు సహాయం చెయ్యమని ఆమెతో చెప్పండి" అని
అన్నది.
41ప్రభువు, "మార్తా! మార్తా! పనులు ఎక్కువగా
ఉండటం వల్ల నీకు చింత, చిరాకు కలుగుతున్నాయి.
42నిజంగా చెయ్యవలసింది ఒక్కటే పని. మరియ ఏది
ఉత్తమమో దాన్ని ఎన్నుకొంది. దాన్ని ఆమెనుండి
ఎవ్వరూ తీసుకోలేరు" అని అన్నాడు.

నిత్యజీవం నిత్యజీవం అనగా మరణించిన తర్వాత శాశ్వతంగా దేవుని రాజ్యంలో జీవించుట (అనంత జీవం).

నీ ప్రభువై … ప్రేమించు' లేవీ 19:18.

యేసు ప్రార్థన గురించి బోధించటం

(మత్తయి 6:9-15; మార్కు 7:7-11)

11 ఒక రోజు యేసు ఒక చోట ప్రార్థిస్తూ
ఉన్నాడు. ఆయన ప్రార్థించటం ముగించాక
ఆయన శిష్యుల్లో ఒకడు, "ప్రభూ! యోహాను తన
శిష్యులకు ప్రార్థించటం నేర్పించినట్లు మాక్కూడా
ప్రార్థించటం నేర్పండి" అని అడిగాడు.
2ఆయన వాళ్ళతో, "మీరు ఈ విధంగా ప్రార్థించాలి:

'తండ్రీ! నీ పేరు పవిత్రంగానే ఉండాలి! నీ
రాజ్యం రావాలి!
3 మాకు ప్రతి రోజు ఆహారం యివ్వు!
4 మా పట్ల పాపం చేసిన వాళ్ళను మేము
క్షమించి నట్లు మా పాపాలు క్షమించు.
మమ్మల్ని శోధనలో పడనివ్వవద్దు!'"

5-6ఆ తర్వాత ఆయన వాళ్ళతో, "ఒక వేళ మీలో
ఒకడు అర్థరాత్రివేళ తన స్నేహితుని యింటికి వెళ్ళి,
'నా స్నేహితుడు ఒకడు అకస్మాత్తుగా మా యింటి
కొచ్చాడు. మా యింట్లో తినటానికి ఏమీ లేదు.
మూడు రొట్టెలుంటే యిస్తావా?' అని అడిగాడను
కొండి. 7ఆ స్నేహితుడు యింటి నుండి బయటకు
రాకుండా, 'నేను, నా పిల్లలు పడుకున్నాం. తలుపులు
కూడా తాళం వేసాం. అనవసరంగా బాధ పెట్టొద్దు.
అయినా యిప్పుడు లేచి నేను రొట్టె లివ్వలేను' అని
అన్నాడనుకోండి. నేను చెప్పేదేమిటంటే, 8అతడు
తన స్నేహితుడై నందుకు రొట్టెలు యివ్వకపోయినా
మొండిగా అడగటం వల్ల తప్పక లేచి అతడడిగిన
రొట్టెలు యిస్తాడు. 9కనుక, నేను మీకు చెప్పేదేమంటే:
అడగండి, మీకు లభిస్తుంది. వెతకండి దొరుకుతుంది.
తలుపు తట్టండి, అది మీకోసం తెరుచుకుంటుంది.
10ఎందుకంటే, అడిగిన ప్రతి ఒక్కనికి లభిస్తుంది.
వెతికిన వానికి దొరుకుతుంది. తలుపు తడితే అది
అతని కోసం తెరుచుకుంటుంది. 11మీలో ఏ తండ్రి
తన కుమారుడు చేప నడిగితే, చేపకు బదులుగా
పామునిస్తాడు? 12లేక గ్రుడ్డునడిగితే తేలునిస్తాడు?
13మీరు చెడ్డవాళ్ళైనా మీ కుమారులకు మంచి
బహుమతులు ఎట్లా యివ్వాలో మీకు తెలుసు. కనుక
పరలోకంలో ఉన్న మీ తండ్రి తన్నడిగినవాళ్ళకు
పవిత్రాత్మను తప్పక యిస్తాడని గ్రహించండి" అని
చెప్పాడు.

యేసు శక్తికి మూలం

(మత్తయి 12:22-30; మార్కు 3:20-27)

14ఒక రోజు యేసు ఒక మూగ దయ్యాన్ని పార
ద్రోలుతూ ఉన్నాడు. ఆ దయ్యం వెళ్ళిపోగానే అది
పట్టిన మనిషి మాట్లాడటం మొదలు పెట్టాడు. అది
చూసి ప్రజలు దిగ్భ్రాంతి చెందారు. 15కొందరు,
"బయెల్జెబూలు అనే దయ్యాలరాజు ద్వారా అతడు
దయ్యాల్ని పారద్రోలుతున్నాడు" అని అన్నారు.
16మరి కొందరు యేసును పరీక్షించుచూ ఒక
అద్భుతం పరలోకంనుండి చూపుమని అడిగారు.
17యేసుకు వాళ్ళ అభిప్రాయం తెలిసిపోయింది.
అందువల్ల వాళ్ళతో ఈ విధంగా అన్నాడు: "చీలికలు
కలిగిన యిల్లు పడిపోతుంది.
18సైతానురాజ్యంలో చీలికలు కలిగితే వాని రాజ్యం
ఎలా నిలుస్తుంది? ఇలా ఎందుకు అంటున్నానంటే
బయెల్జెబూలు సహాయంతో నేను దయ్యాల్ని వదిలిస్తు
న్నానని మీరు అంటున్నారు. 19నేను బయెల్జెబూలు
ద్వారా దయ్యాల్ని వదిలిస్తున్నట్లైతే, మీ వాళ్ళు దేని
సహాయంతో దయ్యాల్ని వదిలిస్తున్నారు? అందువల్ల
మీ వాదన తప్పని మీ వాళ్ళే రుజువు చేస్తున్నారు.
20కాని నేను దైవశక్తితో దయ్యాల్ని వదిలిస్తున్నాను
కనుక, దేవుని రాజ్యం వచ్చినట్లు స్పష్టంగా తెలుస్తోంది.
21"ఒక బలవంతుడు ఆయుధాల్ని ధరించి తన
యింటిని కాపలా కాస్తే అతని యింట్లోని వస్తువులు
భద్రంగా ఉంటాయి. 22కాని అతని కన్నా బలవంతుడు
వచ్చి మీదపడి అతన్ని ఓడిస్తే అతడిన్నాళ్ళు నమ్ము
కున్న ఆయుధాలన్నీ ఇంటివానియొద్ద నుండి తీసు
కొని, ఆదోచుకొన్నవస్తువుల్ని అందరికీపంచిపెడ్తాడు.
23"నాతో ఉండని వాడు నాకు వ్యతిరేకంగా ఉన్న
వానితో సమానము. నాతో కలిసి గొఱ్ఱెల్ని ప్రోగు
చేయటానికి సహాయం చెయ్యనివాడు వాటిని చెదర
గొట్టిన వానితో సమానము.
24"దయ్యము ఒక మనిషి నుండి వెలుపలికి వచ్చాక
విశ్రాంతి కోసం నీరులేని స్థలాల్లో వెతుకుతుంది. కాని
దానికి విశ్రాంతి లభించదు. అప్పుడది, 'నేను వదిలి
వచ్చిన యింటికి వెళ్తాను' అని అనుకుంటుంది. 25అక్క
డికి వెళ్ళాక ఆ యిల్లు ఊడ్చబడి వుండటం ఎక్కడి
వస్తువులక్కడ సక్రమంగా వుండటం చూస్తుంది. 26అది
మళ్ళీ బయటికి వెళ్ళి తనకన్నా దుర్మార్గులైన ఏడు
దయ్యాలను తనవెంట తీసుకువస్తుంది. ఆ దయ్యా
లన్నీ కలిసి ఆ యింట్లో నివసించటానికి వెళ్తాయి.
అప్పుడు ఆ మనిషి స్థితి మొదటిస్థితికన్నా అధ్వాన్నంగా
ఉంటుంది." 27యేసు ఈ విషయాలు చెబుతుండగా
ప్రజల్లో ఒక స్త్రీ బిగ్గరగా, "నిన్ను కని పెంచిన ఆ తల్లి
ధన్యురాలు" అని అన్నది. 28ఆయన, "అవునుగాని,
దైవసందేశం విని దాన్ని పాటించే వాళ్ళు ఇంకా
ధన్యులు" అని సమాధానం చెప్పాడు.

దేవుడు చూపిన రుజువు

(మత్తయి 12:38-42; మార్కు 8:12)

29ప్రజల గుంపు పెరుగుతూ పోయింది. యేసు
ఈ విధంగా చెప్పటం మొదలు పెట్టాడు: "ఈ కాలం

వాళ్ళు చెడ్డవాళ్ళు, గనుక అద్భుతాలు అడుగుతారు.
దేవుడు యోనాను పంపి యిచ్చిన రుజువు తప్ప,
మరే రుజువు మీకు యివ్వబడదు. 30ఎందుకంటే,
నీనెవె ప్రజలకు యోనా ఏ విధంగా ఒక రుజువో అదే
విధంగా మనుష్యకుమారుడు ఈ తరం వాళ్ళకు ఒక
రుజువు. 31దక్షిణ దేశపు రాణి సొలొమోను రాజు బోధి
స్తున్న జ్ఞానాన్ని వినటానికి చాలా దూరం నుండి
వచ్చింది. కాని యిప్పుడు సొలొమోను కన్నా గొప్ప
వాడు యిక్కడున్నాడు. ఈనాటి ప్రజలు ఆయన
మాటలు వినటం లేదు. కనుక తీర్పు చెప్పబడే రోజు
ఆ రాణి వీళ్ళతో సహా నిలబడి వీళ్ళు తప్పు చేశారని
నిరూపిస్తుంది. 32నీనెవె ప్రజలు యోనా బోధనలు
విని మారుమనస్సు పొందారు. కనుక తీర్పు చెప్పబడే
రోజున వాళ్ళు ఈనాటి ప్రజలతో సహా నిలుచొని
వీళ్ళు తప్పు చేశారని నిరూపిస్తారు. కాని యిప్పుడు
యోనా కన్నా గొప్పవాడు ఇక్కడున్నాడు.

దేహం యొక్క వెలుగు

(మత్తయి *5:15; 6:22-23*)

33“దీపాన్ని వెలిగించి, యింటికి వచ్చే పోయే
వాళ్ళకు కనిపించేలా ఒక ఎత్తైన బల్ల మీద పెట్టాము
కాని, గంప క్రింద దాచి ఉంచము. 34మీ కళ్ళు దేహానికి
దీపం లాంటివి. మీ కళ్ళు బాగుంటే మీ దేహమంతా
కాంతితో వెలుగుతుంది. కాని, అవి చెడిపోతే, మీ
దేహమంతా చీకటైపోతుంది. 35అందువలన మీలో
ఉన్న వెలుగు చీకటైపోకుండా చూసుకొండి. 36మీ
దేహమంతా కొంచెం కూడా చీకటిలో లేకుండా వెలు
గుతూ ఉంటే అది సంపూర్ణంగా వెలుగుతూ ఉంటుంది.
ఆ దేహం దీపపు వెలుగు ప్రకాశించినట్లు ప్రకాశిస్తుంది.”

యేసు పరిసయ్యుల్ని, శాస్త్రుల్ని విమర్శించటం

(మత్తయి *23:1-36;* మార్కు *12:38-40;*
లూకా *20:45-47*)

37యేసు మాట్లాడటం ముగించాడు. ఒక పరి
సయ్యుడు యేసును తన యింటికి ఆహ్వానించాడు.
యేసు అతని యింటికి వెళ్ళి భోజనానికి కూర్చుని
ఉన్నాడు. 38యేసు భోజనానికి ముందు చేతులు
కడుక్కోకుండా కూర్చోవటం గమనించి పరిసయ్యు
నికి ఆశ్చర్యం వేసింది. 39అప్పుడు ప్రభువు అతనితో,
“మీ పరిసయ్యులు గిన్నెల్ని, పళ్ళేల్ని వెలుపలి భాగం
శుభ్రం చేస్తారు. కాని లోపల దురాశ, దుష్టత్వము
నిండివుంటాయి. 40మూర్ఖులారా! వెలుపలి భాగం
సృష్టించిన వాడే లోపలి భాగం సృష్టించలేదా? 41మీరు
దాచుకున్న వాటిని పేదవాళ్ళకు దానం చెయ్యండి.
అప్పుడు మీరు పూర్తిగా శుభ్రమౌతారు. 42మీరు మీ
తోటలో పండిన పుదీనా, సదాప మొదలగు కూరగా
యల యొక్క పదవ వంతు దేవునికి యిస్తారు. కాని
న్యాయాన్ని, దేవుని ప్రేమని నిర్లక్ష్యం చేస్తున్నారు.
కనుక మీకు శ్రమ. పదవ వంతు ఇవ్వటం మాను
కోకుండా న్యాయాన్ని, దేవుని ప్రేమను కూడా అలవ
రుచుకోవలసింది. 43మీరు సమాజమందిరాల్లో ఉన్నత
స్థలాల్లో కూర్చోవటానికోసం ప్రాకులాడుతారు. దారి
మీద వెళ్తూవుంటే ప్రజలు గౌరవమివ్వాలని ఆశిస్తారు.
కనుక మీకు శ్రమ తప్పదు. 44ప్రజలు తమకు
తెలియకుండా త్రొక్కుతూ నడిచే సమాధుల్లాంటి
వాళ్ళు మీరు. మీకు శ్రమ తప్పదు” అని అన్నాడు.
45ధర్మశాస్త్రంలో పాండిత్యం ఉన్న ఒకడు లేచి,
“బోధకుడా! మీరీ విధంగా మాట్లాడి మమ్మల్ని కూడా
అవమానిస్తున్నారు” అని అన్నాడు.
46యేసు, “ధర్మశాస్త్ర పండితులారా! మీరు ప్రజ
లపై వాళ్ళు మోయలేని భారం వేస్తున్నారు. కాని
వాటిని లేపటానికి మీరు ఒక్క వ్రేలు కూడా కదల్చరు.
కనుక మీకు శ్రమ తప్పదు. 47మీరు ప్రవక్తల కోసం
సమాధులు కట్టిస్తారు. కాని మీ పూర్వీకులు వాళ్ళను
చంపారు. కనుక మీకు శిక్ష తప్పదు. 48అంటే పూర్వీ
కులు చేసిన దాన్ని అంగీకరిస్తున్నట్లు నిరూపించు
కొంటున్నారన్న మాట. వాళ్ళు ప్రవక్తల్ని చంపారు.
మీరు సమాధులు కట్టించారు.
49అందువల్లే దేవుడు దివ్యజ్ఞానంతో ఈ విధంగా
చెప్పాడు: ‘నేను వాళ్ళకోసం ప్రవక్తల్ని, అపొస్తలులను
పంపుతాను. 50కొందర్ని వాళ్ళు చంపుతారు. మిగతా
వాళ్ళను హింసిస్తారు.’ అందువలన ప్రపంచం పుట్టిన
నాటినుండి ప్రవక్తలు కార్చిన రక్తానికి ఈ తరం వాళ్ళు
బాధ్యులు.
51హేబెలు హత్య మొదలుకొని ధూప వేదికకు,
మందిరానికి మధ్య చంపబడిన జెకర్యా హత్య దాకా
వీళ్ళు బాధ్యులు. ఔను. ఈ కాలం వాళ్ళు వీటికి
బాధ్యులని నేను చెబుతున్నాను.
52“ధర్మశాస్త్ర పండితులారా! జ్ఞానం యొక్క తాళం
చెవి మీరు తీసుకున్నారు. దాని తలుపులు తెరిచి
మీరు లోనికి వెళ్ళలేరు. పైగా వెళ్తున్న వాళ్ళను అడ్డగి
స్తారు. మీకు శిక్ష తప్పదు” అని చెప్పాడు.
53యేసు అక్కడినుండి వెళ్ళిన తర్వాత పరిస
య్యులును, శాస్త్రులును ఆయనను ఇంకా ఎక్కువగా
వ్యతిరేకించారు. ప్రశ్నలతో ఆయన్ని వేధించారు.
54ఆయనను మాటలలో చిక్కించాలని ప్రయ
త్నించారు.

జాగ్రత్త

12 అంతలో వేలమంది ప్రజలు సమావేశ మవటం
వలన ఒకళ్ళనొకళ్ళు త్రోసు కోవటం
మొదలు పెట్టారు. యేసు మొదట తన శిష్యులతో
మాట్లాడుతూ ఈ విధంగా అన్నాడు: “పరిసయ్యుల
ప్రభావానికి గురికాకుండా జాగ్రత్త పడండి. 2బయట

పడకుండా ఏదీ దాగివుండదు. దాచబడింది ఏదీ బహి
రంగం కాకుండా పోదు. 3చీకట్లో మాట్లాడుకున్న
మాటలు అందరికీ వినిపిస్తాయి. గది తలుపులు వేసు
కొని రహస్యంగా మాట్లాడుకున్న విషయాలు ఇంటి
కప్పుల మీదినుండి ప్రకటింపబడతాయి.
4“మిత్రులారా! నేను చెబుతున్నది వినండి: ఈ
శరీరాన్ని చంపేవాళ్ళను చూసి భయపడకండి. దాన్ని
చంపాక వాళ్ళేమీ చెయ్యలేరు. 5ఎవరికి భయపడాలో
నేను చెబుతున్నాను. శరీరం చనిపోయాక మిమ్మల్ని
నరకంలో పారవేయటానికి అధికారమున్న వానికి భయ
పడండి! ఔను, ఆయనకు భయపడుమని చెబు
తున్నాను.
6“రెండు కాసులకు ఐదు పిచ్చుకలు అమ్ముడు
పోతాయి కదా! అయినా, ఒక్క పిచ్చుకనైనా దేవుడు
మరచిపోలేదు. 7మీ తల మీద ఎన్ని వెంట్రుకలు
ఉన్నాయో కూడా దేవునికి తెలుసు. పిచ్చుకలకన్నా
మీ విలువ ఎక్కువే! కనుక భయపడకండి.
8“బహిరంగంగా నన్ను అంగీకరించిన వాణ్ణి మనుష్య
కుమారుడు దేవదూతల సమక్షంలో అంగీకరి స్తాడని
నేను చెబుతున్నాను. 9కాని ప్రజల సమక్షంలో నన్ను
కాదన్న వాణ్ణి మనుష్యకుమారుడు దేవుని సమక్షంలో
కాదంటాడు.
10“మనుష్యకుమారుణ్ణి దూషించిన వాణ్ణి దేవుడు
క్షమించవచ్చునేమో కాని పవిత్రాత్మను దూషించి
నవాణ్ణి దేవుడు క్షమించడు.
11“సమాజమందిరాల ముందు, లేక పాలకుల
ముందు, లేక అధికారులముందు మిమ్మల్ని నిలబెడితే
ఏ విధంగా మాట్లాడాలో, నిర్దోషులని ఏ విధంగా
ఋజువు చేసుకోవాలో చింతించకండి. 12మీరు ఏమి
మాట్లాడాలో అప్పుడు పవిత్రాత్మ మీకు చెబుతాడు.”

పిసినారి ఉపమానం

13ప్రజల నుండి ఒకడు, “అయ్యా! నా సోదరుణ్ణి
ఆస్థి పంచిపెట్టమని చెప్పండి” అని అన్నాడు.
14యేసు, “నన్ను మీ న్యాయాధిపతిగా లేక మీ
మధ్యవర్తిగా ఎవరు నియమించారు?” అన్నాడు. 15ఆ
తర్వాత వాళ్ళతో, “జాగ్రత్త! అత్యాసలకు పోకండి.
మానవుని జీవితం అతడు ఎంత ఎక్కువ కూడ
బెట్టాడన్న దానిపై ఆధారపడి ఉండదు” అని అన్నాడు.
16ఆయన వాళ్ళకు ఈ ఉపమానం చెప్పాడు: “ఒక
ధనికుడు ఉండేవాడు. అతని పొలంలో బాగాపంట
పండింది. 17అతడు ‘నేనేం చేయాలి? నా దగ్గర ఈ
ధాన్యం దాచటానికి స్థలం లేదే’ అని తనమనస్సులో
ఆలోచించసాగాడు. 18‘ఆ! ఇలా చేస్తాను. నా ధాన్యపు
కొట్టుల్ని పడగొట్టి యింకా పెద్దవి కట్టిస్తాను. వాటిలో
నా ధాన్యాన్ని, వస్తువుల్ని దాస్తాను’ అని అనుకొన్నాడు.
ఆ తర్వాత అతడు, తనతో 19‘అదృష్టవంతుడివి, సంవ
త్సరాలదాకా సరిపోయే వస్తువుల్ని కూడబెట్టుకు
న్నావు. ఇక జీవితాన్ని సుఖంగా గడుపు. తిను, త్రాగు,
ఆనందించు’ అని చెప్పుకుంటానని అను కొన్నాడు.
20కాని దేవుడు అతనితో ‘మూర్ఖుడా! ఈ రాత్రే నీ
ప్రాణం పోతుంది. అప్పుడు నీవు నీకోసం దాచుకొన్నవి
ఎవరు అనుభవిస్తారు?’ అని అడిగాడు.
21“ఐహిక సంపదల్ని కూడబెట్టుకొని, ఆధ్యాత్మిక
సంపదల్ని నిర్లక్ష్యం చేసినవాని గతి అదే విధంగా
ఉంటుంది.”

దేవుణ్ణి నమ్మండి

(మత్తయి *6:25-34; 19-21*)

22ఈ విధంగాచెప్పి యేసు తన శిష్యులతో ఇలా
అన్నాడు: “అందువల్ల నేను చెప్పేదేమిటంటే జీవించ
టానికి ఏమి తినాలి? మీ దేహాలకు ఏ దుస్తులు ధరిం
చాలి? అని చింతించకండి. 23మీ జీవితం ఆహారాని
కన్నా ముఖ్యమైనది. దేహం దుస్తులకన్నా విలువైనది.
24పక్షుల్ని చూడండి. అవి విత్తనాలు నాటవు. పంట
కోయవు. వాటిదగ్గర ఎలాంటి ధాన్యపు కొట్లు లేవు.
దేవుడు వాటికి ఆహారం చూపిస్తున్నాడు. మీరాపక్షుల
కన్నా విలువైన వాళ్ళు. 25చింతించి తన జీవితాన్ని
ఒక గంట పొడిగించగల వాళ్ళు మీలో ఎవరైనా
ఉన్నారా?
26మీరింత చిన్న విషయం సాధించ లేనప్పుడు
మిగతా వాటిని గురించి ఎందుకు చింతిస్తున్నారు?
27పువ్వులు ఏ విధంగా పెరుగుతున్నాయో గమనిం
చండి. అవి పని చేయవు. దారం వడకవు. నేను
చెప్పేదేమిటంటే ఖరీదైన దుస్తులు వేసుకొనే సొలొ
మోను రాజుకూడా ఏ ఒక్క పువ్వుతో సరితూగలేడు.
28మీలో కొంతకూడా విశ్వాసం లేదు. ఎందుకు? ఈ
రోజు ఉండి, రేపు అగ్నిలో కాలిపోయే గడ్డిని దేవుడు
అంత అందంగా అలంకరించాడు కదా! మరి మిమ్మ
ల్నెంత అందంగా అలంకరిస్తాడో ఆలోచించండి.
29అందువల్ల ఏమి తినాలి, ఏమి త్రాగాలి అని ప్రాకులాడ
కండి. వాటిని గురించి చింతించకండి. 30ప్రపం
చంలోవున్న ప్రతి ఒక్కడూ వాటికోసం ప్రాకులాడు
తాడు. మీ తండ్రికి మీ కేవి అవసరమో తెలుసు.
31ఆయన రాజ్యాన్ని, నీతిని సంపాదించుకోండి.
అప్పుడు దేవుడు మీకు యివి కూడా యిస్తాడు.
32“మీరు అమాయకమైన చిన్న మందలాంటి
వాళ్ళు. కాని భయపడకండి. మీ తండ్రి తన రాజ్యాన్ని
మీకు ఆనందంగా ఇస్తాడు. 33మీ ఆస్థి అమ్మి పేద
వాళ్ళకు దానం చెయ్యండి. పాతబడని డబ్బుల సంచి
సిద్ధం చేసుకోండి. మీ ధనాన్ని పరలోకంలో దాచండి.
అక్కడ అది తరగదు. దొంగలు దాన్ని ముట్టలేరు. ఆ
సంపదకు చెదలు పట్టవు. 34మీ ధనమున్న చోటే మీ
మనస్సు కూడా ఉంటుంది.

సిద్ధంగా ఉండండి
(మత్తయి 24:45-51)

35"మీ నడికట్టుతో నడుముకు చుట్టి, దీపాలు
వెలిగించి సిద్ధంగా ఉండండి. 36పెళ్ళి విందుకు వెళ్ళి
యింటికి వస్తున్న యజమాని కోసం కాచుకొని ఉండే
సేవకుల్లా ఉండండి. అలా చేస్తే యజమాని వచ్చి
తలుపు తట్టిన వెంటనే అతనికోసం మీరు తలుపు
తీయకలుగుతారు. 37యజమాని వచ్చినప్పుడు మెలు
కువతో ఉన్న సేవకులు ధన్యులు. ఇది నిజం. యజ
మాని వచ్చి తానే నడుము బిగించుకొని స్వయంగా
సేవ చేస్తాడు. సేవకుల్ని కూర్చోబెట్టి వాళ్ళకు వడ్డించ
టానికి సిద్ధమౌతాడు. 38అతడు ఏ అర్థరాత్రికో లేక
తెల్లవారుఝామునో వచ్చినప్పుడు అతని కోసం
సిద్ధంగావున్న సేవకులు ధన్యులు. వాళ్ళకు శుభం
కలుగుతుంది. 39కాని యిది అర్థంచేసుకోండి. దొంగ
ఏ ఘడియలో వస్తాడో యింటి యజమానికి తెలిస్తే
అతడు తన యింట్లోకి దొంగల్ని రానివ్వడు. 40మీరు
కూడా సిద్ధంగా వుండండి. ఎందుకంటే మనుష్య
కుమారుడు మీరు అనుకోని సమయంలో వస్తాడు."
41పేతురు, "ప్రభూ! మీరీ ఉపమానం మాకోసం
చెబుతున్నారా లేక అందరి కోసమా?" అని అడిగాడు.
42ప్రభువు ఈ విధంగా సమాధానం చెప్పాడు:
"తెలివిగల ఉత్తమ సేవకుడు ఎవడు? ఆ యజమాని
తిరిగి వచ్చినప్పుడు తాను విశ్వసించగల వాణ్ణి, తెలివి
గలవాణ్ణి తన యితర సేవకులకు సరియైన ఆహారం
ఇవ్వటానికి వాళ్ళపై అధికారిగా నియమిస్తాడు. 43ఆ
యజమాని వచ్చినప్పుడు, అతడు చెప్పిన విధంగా
నడుచుకొన్న సేవకుడు ధన్యుడు. 44ఇది నిజం. ఆ
యజమాని అతణ్ణి తన ఆస్థికంతటికి అధికారిగా నియ
మిస్తాడు. 45కాని ఒకవేళ ఆ సేవకుడు తనలో తాను,
'నా యజమాని త్వరలో రాడు' అని అనుకొని తన
క్రింద పనిచేసేవాళ్ళను ఆడా మగా అనే భేదం లేకుండా
కొట్టి, తిని త్రాగటం మొదలు పెడతాడనుకోండి.
46యజమాని ఆ సేవకుడు ఎదురుచూడని రోజున
అనుకోని సమయంలో వచ్చి ఆ సేవకుణ్ణి నరికించి
భక్తిహీనుల గుంపులో చేరుస్తాడు.
47"తన యజమాని మనస్సు తెలిసి కూడా, అతని
యిష్టానుసారం పని చెయ్యని సేవకుడికి ఎక్కువ
దెబ్బలు తగులుతాయి. 48కాని తెలియక శిక్షార్హమైన
పనులు చేసిన వాడికి తక్కువ దెబ్బలు తగులుతాయి.
దేవుడు తాను ఎక్కువగా యిచ్చిన వాళ్ళనుండి
ఎక్కువ కోరుతాడు. ఎక్కువ అప్పగించినవాళ్ళ నుండి
యిచ్చిన దానికన్నా ఎక్కువ ఆశిస్తాడు.

శాంతికి మారుగా పోట్లాట

49"నేను ఈ భూమ్మీద అగ్నివేయడానికి వచ్చాను.
ఆ అగ్ని యిదివరకే రగిలి ఉండాలని ఆశించాను.
50కాని నేను పొందవలసిన బాప్తిస్మము ఉంది. అది
జరిగే వరకు నాకీ వేదన తప్పదు. 51శాంతిని కలుగ
జేయుటకు నేనీ భూమ్మీదికి వచ్చాననుకొంటు
న్నారా? కాదు. దీన్ని విభజించటానికి వచ్చాను.
52ఇప్పటి నుండి ఒక కుటుంబంలో ఐదుగురు ఉంటే,
వాళ్ళు విడిపోయి, ముగ్గురు ఒకవైపుంటే ఇద్దరొకవైపు;
యిద్దరొక వైపుంటే ముగ్గురొక వైపు చేరి
పోట్లాడుతారు.

> 53 తండ్రి కుమారునితో, కుమారుడు
> తండ్రితో, తల్లి కూతురుతో, కూతురు
> తల్లితో, అత్త కోడలితో, కోడలు అత్తతో
> పోట్లాడుతారు."

కాలాన్ని అర్థం చేసుకోండి
(మత్తయి 16:2-3)

54యేసు అక్కడున్న ప్రజలతో, "మీరు పడమరన
మేఘాలు కమ్ముకోవటం చూసిన వెంటనే, 'వర్షం
కురుస్తుంది' అని అంటారు. 55దక్షిణం నుండి గాలివీయ
గానే, 'వేడి ఎక్కువౌతుంది' అని అంటారు. మీరన్నట్లే
జరుగుతుంది. 56కాని మీరు వంచకులు. భూమివైపు,
ఆకాశం వైపు చూసి ఏమి జరుగబోతుందో చెప్పగలరు.
కాని ప్రస్తుతం జరుగుతున్న దాన్ని చూసి ఏమి జరుగ
బోతుందో ఎందుకు చెప్పలేరు?
57"ఏది న్యాయమో స్వయంగా మీరే నిర్ణయిం
చండి. 58మీ ప్రతి వాదితో కలిసి న్యాయాధిపతి దగ్గరకు
వెళ్ళటానికి ముందు దారి మీద ఉన్నప్పుడే అతనితో
రాజీ పడటానికి గట్టిగా ప్రయత్నించండి. అలా చెయ్య
కపోతే అతడు మిమ్మల్ని న్యాయాధిపతి ముందుకు
లాగవచ్చు. ఆ న్యాయాధిపతి మిమ్మల్ని భటులకు
అప్పగించవచ్చు. ఆ భటులు మిమ్మల్ని కారాగారంలో
వేయవచ్చు. 59నేను చెప్పేది వినండి. మీ దగ్గర ఉన్న
చివరి పైసా చెల్లించే దాకా మీరు బయటపడరు."

పాపాలు చెయ్యటం మానుకోండి

13 ఆ సమయంలో అక్కడున్న వాళ్ళలో కొందరు
యేసుతో, "పిలాతు గలిలయ ప్రజల రక్తాన్ని
బలి యిచ్చిన జంతువుల రక్తంతో కలిపాడని"
చెప్పారు. 2యేసు వాళ్ళకు ఈ విధంగా సమాధానం
చెప్పాడు: "ఈ విధంగా చనిపోయినందుకు వీళ్ళు
యితర గలిలయ ప్రజలకంటే ఎక్కువ పాపం చేసారని
మీ అభిప్రాయమా? 3నేను కాదంటాను. మీరు వాళ్ళలా
నాశనం కాకముందే మారుమనస్సు పొందండి. 4గోపురం
మీదపడి సిలోయములో చనిపోయిన ఆ పద్దెనిమిది
మంది సంగతేమిటి? యెరూషలేములో నివసించే ఇతర
ప్రజలకు కాకుండా వీళ్ళకు ఈ గతి పట్టటం సమంజ

సమని మీ అభిప్రాయమా? 5నేను కాదంటాను. మీరు
వాళ్ళలా నాశనం కాకముందే మారుమనస్సు పొందండి.”

పండ్లుకాయని అంజూరపు చెట్టు యొక్క ఉపమానం

6ఆ తర్వాత యేసు ఈ ఉపమానం చెప్పాడు:
“ఒకడు తన ద్రాక్షాతోటలో ఒక అంజూరపు చెట్టు
నాటాడు. పండ్ల కోసం ఆ అంజూరపు చెట్టు దగ్గరకు
వెళ్ళి అతడు తరచు చూస్తూవుండేవాడు. కాని అతనికి
పండ్లు కనిపించలేదు. 7అతడు తోటమాలితో, ‘ఈ
చెట్టుకు పండ్లు కాస్తాయేమోనని మూడేళ్ళు చూసాను.
కాని దానికి పండ్లు కాయలేదు. దాన్ని కొట్టేయి. అది
అనవసరంగా భూమి సారాన్ని గుంజి వేస్తోంది’ అని
అన్నాడు. 8ఆ తోట మాలి, ‘అయ్యా! దీన్ని యింకొక
సంవత్సరం వదిలెయ్యండి. నేను చుట్టూ పాదు త్రవ్వి
ఎరువు వేస్తాను. 9వచ్చే సంవత్సరం పంట కాస్తే
మంచిదే. కాయకపోతే అప్పుడు కొట్టి వేయవచ్చు’
అని అన్నాడు.”
10ఒక విశ్రాంతి రోజు యేసు సమాజ మందిరంలో
బోధిస్తూ ఉన్నాడు. 11దయ్యం పట్టటంవల్ల పద్దెనిమిది
ఏళ్ళనుండి రోగంతో బాధపడ్తున్న స్త్రీ అక్కడ ఉంది.
ఆమె నడుము వంగి ఉంది. ఆమె చక్కగా నిలువ
లేకపోయేది. 12యేసు ఆమెను చూసి దగ్గరకు రమ్మని
పిలిచి ఆమెతో, “అమ్మా! నీ రోగం నుండి నీకు
విముక్తి కలిగించాను.” 13అని అంటూ ఆమె మీద తన
చేతుల్ని ఉంచాడు. వెంటనే ఆమె చక్కగా నిలబడి
దేవుణ్ణి స్తుతించటం మొదలు పెట్టింది.
14విశ్రాంతి తీసుకోవలసిన రోజున ఆమెకు నయం
చేసినందుకు ఆ సమాజమందిరపు అధికారికి కోపం
వచ్చింది. అతడు ప్రజలతో, “ఆరు రోజులు పని
చెయ్యటానికి ఉన్నాయి. ఆ రోజుల్లో వచ్చి నయం
చేయించుకోండి. విశ్రాంతి తీసుకోవవలసిన రోజున
కాదు” అని అన్నాడు.
15యేసు, “మీరు కపటులు. విశ్రాంతి రోజు మీ
ఎద్దును, గాడిదను కొట్టం నుండి విప్పుకొని వెళ్ళి
నీళ్ళు త్రాగించరా? 16ఈమె అబ్రాహాము కుమార్తె.
పద్దెనిమిది సంవత్సరాలు సైతాను ఈమెను తన
ఆధీనంలో ఉంచుకొన్నాడు. మరి ఈమెకు విశ్రాంతి
రోజు ఆ బంధంనుండి విముక్తి కలిగించనవసరం లేదం
టారా?” అని అడిగాడు. 17ఈ మాటలు, ఆయన
విరోధులు సిగ్గుపడేటట్లు చేశాయి. కాని ఆయన చేసిన
మహత్కార్యాల్ని చూసి ప్రజలు చాలా ఆనందించారు.

ఆవగింజ ఉపమానం

(మత్తయి 13:31-33; మార్కు 4:30-32)

18ఆ తర్వాత యేసు, “దేవుని రాజ్యం ఏ విధంగా
ఉంటుంది? దాన్ని దేనితో పోల్చాలి? 19అది ఒక ఆవ
గింజ లాంటిది. దాన్ని ఒకడు తన తోటలో నాటాడు.
అది పెరిగి చెట్టయింది. ఆకాశంలో ఎగిరే పక్షులు
దాని కొమ్మల మీద వ్రాలాయి” అని అన్నాడు.
20యేసు మళ్ళీ, “దేవుని రాజ్యాన్ని దేనితో
పోల్చాలి?” అని అడిగి, 21“అది పిండిలో కలిపే పులుపు
లాంటిది. ఒక స్త్రీ ఆ పులుపును మూడు కుంచాల
పిండిలో ఆ పిండంతా పులిసేదాకా కలిపింది” అని
సమాధానం చెప్పాడు.

ఇరుకు ద్వారం

(మత్తయి 7:13-14, 21-23)

22యేసు పట్టణాల్లో, పల్లెల్లో బోధిస్తూ యెరూష
లేము వైపు ప్రయాణం సాగించాడు. 23ఒకడు,
“ప్రభూ! కొద్దిమంది మాత్రమే రక్షింపబడతారా?” అని
అడిగాడు.
24ఆయన వాళ్ళతో, “దేవుని రాజ్యానికి ఉన్న
ద్వారం యిరుకైనది. ఆ ద్వారం ద్వారా ప్రవేశించ
టానికి గట్టి ప్రయత్నం చెయ్యండి. అనేకులు ఆ
ద్వారం ద్వారా ప్రవేశించటానికి ప్రయత్నం చేస్తారు.
కాని ప్రవేశించలేరు. 25ఇంటి యజమాని లేచి తలుపు
లకు తాళం వేస్తాడు. మీరు బయట నిలబడి తలుపు
తడుతూ ‘అయ్యా! మాకోసం తలుపు తెరవండి!’
అని వేడుకొంటారు. కాని ఆయన ‘మీరెవరో, ఏ
ఊరినుండి వచ్చారో నాకు తెలియదు’ అని సమాధానం
చెబుతాడు. 26అప్పుడు మీరు, ‘మీతో కలిసి తిన్నాము.
మీరు మా వీధుల్లో బోధించారు’ అని అంటారు. 27కాని
ఆయన, ‘మీరెవరో నాకు తెలియదు. ఎక్కడినుండి
వచ్చారో తెలియదు. ఇక్కడినుండి వెళ్ళండి, మీరంతా
దుర్మార్గులు’ అని అంటాడు. 28మీరు అబ్రాహామును,
ఇస్సాకును, యాకోబును ఇతర ప్రవక్తలను దేవుని
రాజ్యంలో చూస్తారు. మిమ్మల్ని బయట పారవేసి
నందుకు మీరు దుఃఖిస్తారు. బాధననుభవిస్తారు.
29ప్రజలు ఉత్తర దక్షిణాల నుండి, తూర్పు పడమరల
నుండి దేవుని రాజ్యంలో జరుగుతున్న విందుకు వచ్చి
తమ తమ స్థానాల్లో కూర్చుంటారు. 30ఇప్పుడు చివరి
స్థానాల్లో కూర్చున్నవాళ్ళు అక్కడ ముందు స్థానాల్లో
కూర్చుం టారు. ఇప్పుడు మొదటి స్థానాల్లో ఉన్న
వాళ్ళు అక్కడ చివరి స్థానాల్లో కూర్చుంటారు” అని
అన్నాడు.

యేసు యెరూషలేము విషయంలో దుఃఖించటం

(మత్తయి 23:37-39)

31అప్పుడు కొందరు పరిసయ్యులు యేసు దగ్గరకు
వచ్చి, “ఈ ప్రాంతం వదిలి యింకెక్కడికైనా వెళ్ళు.
హేరోదు రాజు నిన్ను చంపాలను కుంటున్నాడు”
అని అన్నారు.
32యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు: “ఈ
రోజు, రేపు ప్రజలకు నయం చేస్తాను. దయ్యాల్ని

వదిలిస్తాను. మూడవరోజు నేను చేయవలసిన కార్యం
ముగుస్తుంది. వెళ్ళి ఈ విషయం ఆ గుంట నక్కతో
చెప్పండి. 33ప్రవక్త అయినవాడు యెరూషలేమునకు
బయట మరణించకూడదు కదా. కనుక ఏది ఏమైనా
ఈ రోజు, రేపు, ఎల్లుండి నా ప్రయాణం సాగిస్తూ
ఉండవలసిందే.

34“ఓ యెరూషలేమా! యెరూషలేమా! నీవు
ప్రవక్తలను చంపుతున్నావు. దేవుడు పంపిన ప్రచార
కుల్ని రాళ్ళతో కొడుతున్నావు. కోడి తన పిల్లల్ని
రక్షించటానికి రెక్కల క్రిందికి చేర్చుకొన్నట్లే నీ
ప్రజలను నాదగ్గరకు చేర్చుకోవాలని ఎన్నో సార్లు
అనిపించింది! కాని నీవు దానికి అంగీకరించలేదు! 35నీ
ఇల్లు పాడుబడుతుంది. ‘ప్రభువు పేరిట వచ్చినవాడు
ధన్యుడు’* అని నీవనే వరకు నీవు నన్ను చూడవు.”

యేసు ఒక రోగికి నయం చెయ్యటం

14 ఒక విశ్రాంతి రోజు యేసు పరిసయ్యుల అధి
కారులలో ఒకని ఇంటికి భోజనానికి వెళ్ళాడు.
వాళ్ళు ఆయన్ని జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు. 2దేహ
మంతా నీరొచ్చిన* ఒక వ్యక్తి యేసు ముందు
కొచ్చాడు. 3యేసు శాస్త్రుల్ని, పరిసయ్యుల్ని, “విశ్రాంతి
రోజు నయం చెయ్యటం శాస్త్ర సమ్మతమా? కాదా?”
అని అడిగాడు. 4వాళ్ళు దానికి సమాధానం చెప్పలేదు.
యేసు ఆ రోగి మీద తన చేతులుంచి నయం చేసి
పంపాడు. 5ఆ తర్వాత, “మీ కుమారుడో లేక మీ
ఎద్దు విశ్రాంతి రోజు బావిలో పడితే మీరు వెంటనే
పైకి లాగి రక్షించరా?” అని అడిగాడు. 6దానికి వాళ్ళు
సమాధానం చెప్పలేక పోయారు.

7విందుకు వచ్చిన అతిథులు గౌరవ స్థానం ఆక్ర
మించుట గమనించి యేసు వాళ్ళకు ఈ ఉపమానం
చెప్పాడు: 8“మీరు పెళ్ళి విందుకు ఆహ్వానింపబడి
నప్పుడు, మీకన్నా ముఖ్యమైన అతిథులు ఆహ్వానించ
బడి ఉండవచ్చు. కనుక ముందు స్థానాల్లో కూర్చో
కండి. 9అలాచేస్తే ఆ యింకొక వ్యక్తిని ఆహ్వానించిన
వాడు వచ్చి నీతో ‘ఈ స్థలం యితనికి యివ్వు’ అని
అంటాడు. నీవు అవమానం పొంది చివరన ఉన్న
స్థలంలో కూర్చో వలసి వస్తుంది. 10అందువల్ల నిన్ను
ఆహ్వానించినప్పుడు చివరన ఉన్న స్థలంలో కూర్చో.
అలా చేస్తే నిన్ను ఆహ్వానించిన వ్యక్తి నీ దగ్గరకు
వచ్చి ‘మిత్రమా! ముందుకు వచ్చి మంచి స్థలంలో
కూర్చో’ అని అంటాడు. అప్పుడు అక్కడున్న
వాళ్ళలో నీ గౌరవం పెరుగుతుంది. 11ఎందుకంటే
ఉన్నత స్థానాన్ని ఆక్రమించినవాడు అల్ప స్థానానికి
దించబడతాడు. తనంతట తాను అల్పస్థానాన్ని
ఆక్రమించినవాడు ఉన్నత స్థానానికి ఎత్తబడతాడు.”

12అప్పుడు యేసు తన అతిథితో, “భోజనానికి
లేక విందుకు ఆహ్వానించదలచి నప్పుడు మీ
స్నేహితుల్ని కాని, మీ సోదరుల్ని కాని, మీ బంధువుల్ని
కాని ధనికులైన మీ ఇరుగు పొరుగు వాళ్ళను కాని
ఆహ్వానించకండి. అలా చేస్తే మిమ్మల్ని కూడా వాళ్ళు
ఆహ్వానిస్తారు. అప్పుడు వాళ్ళ ఋణం తీరిపోతుంది.
13కనుక మీరు విందు చేసినప్పుడు పేదవాళ్ళను,
వికలాంగులను, కుంటివాళ్ళను, గ్రుడ్డివాళ్ళను ఆహ్వానిం
చండి. 14వాళ్ళు మీ ఋణం తీర్చలేరు. కనుక మీరు
ధన్యులౌతారు. ఎందుకంటే మంచి వాళ్ళు బ్రతికి వచ్చి
నప్పుడు దేవుడు మీరు చేసిన మంచి పనికి మంచి
బహుమతి నిస్తాడు” అని అన్నాడు.

పెద్ద విందు ఉపమానం

(*మత్తయి 22:1-10*)

15భోజనానికి కూర్చున్న వాళ్ళలో ఒకడు యిది
విని యేసుతో, “దేవుని రాజ్యంలో జరిగే విందులో
పాల్గొన్నవాడు ధన్యుడు” అని అన్నాడు.

16యేసు యిలా చెప్పాడు: “ఒకడు పెద్ద విందు
చేయదలచి చాలా మందిని ఆహ్వానించాడు. 17వంటలు
సిద్ధమయ్యాక తాను ఆహ్వానించిన వాళ్ళ దగ్గరకు
తన సేవకుణ్ణి పంపి ‘రండి! అంతా సిద్ధం’ అని చెప్ప
మన్నాడు. 18కాని అందరూ ఒకే రీతిగా సాకులు
చెప్పారు. మొదటివాడు ‘నేను పొలం కొన్నాను, వెళ్ళి
తప్పకుండా దాన్ని చూడాలి; నన్ను క్షమించు’ అని
అన్నాడు. 19ఇంకొకడు ‘నేను ఐదు జతల ఎద్దులు
కొన్నాను. వెళ్ళి అవి ఏ విధంగా పనిచేస్తాయో చూడాలి,
నన్ను క్షమించును’ అని అన్నాడు. 20మరొకడు ‘నేను
ఈ రోజే పెళ్ళి చేసు కున్నాను కనుక రాలేను’ అని
అన్నాడు. 21ఆ సేవకుడు తిరిగి వచ్చి జరిగినదంతా
తన యజమానితో చెప్పాడు. అతనికి కోపం వచ్చి
తన సేవకునితో, ‘వెంటనే పట్టణంలో ఉన్న అన్ని
వీధుల్లోకి వెళ్ళి పేదవాళ్ళను, వికలాంగులను, గ్రుడ్డి
వాళ్ళను, కుంటివాళ్ళను పిలుచుకురా!’ అని అన్నాడు.
22ఆ సేవకుడు మళ్ళీవచ్చి, ‘అయ్యా! మీరు చెప్పినట్లు
చేసాను. కాని భోజనశాలలు ఇంకా నిండలేదు’ అని
అన్నాడు. 23అప్పుడు ఆ యజమాని తన సేవకునితో
‘ఊరి బయటనున్న రహదారులకు, పొలాలకు వెళ్ళి
అక్కడి వాళ్ళను తప్పక రమ్మనమని చెప్పు. వాళ్ళతో
నా యిల్లంతా నిండి పోవాలి. 24నేను చెప్పేదేమిటంటే
నేనిదివరకు పిలిచిన వాళ్ళలో ఒక్కడు కూడా నా
విందు రుచి చూడడు’ అని అన్నాడు.”

25ప్రజలు గుంపులు గుంపులుగా యేసుతో
ప్రయాణం చేస్తూవున్నారు. యేసు వాళ్ళ వైపు తిరిగి,
26“నాతో వచ్చి, తన తల్లి తండ్రులకన్నా, తన భార్య

ప్రభువు … ధన్యుడు కీర్తన 118:26.

నీరొచ్చిన జలోదర రోగం అని కొన్ని తర్జుమాల్లో ఉంది.

కన్నా, తన సంతానానికన్నా, తన తోబుట్టు వులకన్నా, చివరకు తన ప్రాణానికన్నా నన్ను ఎక్కువగా ప్రేమించ లేనివాడు నా శిష్యుడు కాలేడు. 27అంతేకాక తన సిలువను మోసికొని నన్ను అనుసరించనివాడు నా శిష్యుడు కాలేడు. 28గోపురం కట్టాలను కొన్నవాడు కూర్చొని దానికి ఎంత వ్యయ మౌతుందో అంచనా వేయడా? తన దగ్గర కావలసినంత డబ్బు ఉందో లేదో చూసుకోడా? 29-30పునాదులు వేసాక దాన్ని పూర్తి చెయ్యలేక పోతే చూసిన వాళ్ళంతా 'ఇతడు కట్టటం మొదలెట్టాడు కాని పూర్తి చెయ్యలేక పోయాడు' అని అతణ్ణి హేళన చేస్తారు.

31"అంతేకాక ఒక రాజు మరొక రాజుతో యుద్ధం చెయ్యటానికి వెళ్తాడనుకోండి. అతడు శాంతంగా కూర్చొని తన పదివేల సైన్యంతో యుద్ధం చేయబో తున్న ఇరవై వేల సైన్యాన్ని ఎదిరించగలనా లేదా అని ఆలోచించడా? 32యుద్ధం చేయలేనని అనుకుంటే సైన్యాలు దూరంగా ఉన్నప్పుడే తన రాయబారుల్ని పంపి సంధి చేసుకొంటాడు. 33అదే విధంగా మీరు కూడా జాగ్రత్తగా ఆలోచించండి. మీరు మీకున్న వాటిని వదిలివేయకుంటే నా శిష్యులు కాలేరు.

34"ఉప్పు మంచిదే, కాని దానిలో ఉన్న ఉప్పు గుణం పోతే దాన్ని మళ్ళీ ఉప్పుగా ఎట్లా చెయ్యగలము? 35అది పెంట కుప్పకు పనికి రాదు. పొలానికి పనికి రాదు. దాన్ని పారవేయవలసి వస్తుంది. చెప్పిన వాటిని జాగ్రత్తగా గమనించండి."

తప్పి పోయిన గొఱ్ఱె ఉపమానం
(మత్తయి 18:12-14)

15 ఒక రోజు పన్నులు వసూలు చేసే వాళ్ళు, పాపులు ఆయన చెప్పినవి వినటాని కాయన చుట్టూ సమావేశమయ్యారు. 2కాని పరిసయ్యులు, శాస్త్రులు, "ఇతడు పాపుల్ని పిలిచి వాళ్ళతో కలిసి తింటాడు" అని గొణిగారు.

3అప్పుడు యేసు వాళ్ళకు ఈ ఉపమానం చెప్పాడు: 4"మీలో ఒకని దగ్గర వంద గొఱ్ఱెలు ఉన్నా యనుకోండి. అందులో ఒక గొఱ్ఱె తప్పిపోతే అతడు తన తొంబది తొమ్మిది గొఱ్ఱెల్ని అక్కడ బయల్లో వదిలేసి ఆ తప్పిపోయిన గొఱ్ఱె దొరికేదాకా వెతకడా? 5అది దొరికిన వెంటనే దాన్ని భుజాలపై మోసికొని ఆనందంతో 6యింటికి వెళ్ళి తన స్నేహితుల్ని, ఇరుగు పొరుగు వాళ్ళను పిలిచి 'తప్పిపోయిన నా గొఱ్ఱె దొరి కింది. మన మంతా ఆనందించుదాం' అని అంటాడు. 7నేను చెప్పేదేమిటంటే అదేవిధంగా మారుమనస్సు పొందనవసరం లేని తొంభై తొమ్మిది మంది నీతి మంతుల విషయంలో కలిగే ఆనందం కన్నా పాపం చేసిన ఒక్కడు మారుమనస్సు పొందితే పరలోకంలో ఉన్న వాళ్ళు ఎక్కువ ఆనందిస్తారు.

పోగొట్టుకున్న నాణెం ఉపమానం

8"ఒక స్త్రీ దగ్గర పది వెండి నాణాలు ఉన్నాయను కోండి. అందులో ఒక నాణెం పోగొట్టుకొంటే ఆమె దీపం వెలిగించి యిల్లంతా వూడ్చి అది దొరికే దాకా జాగ్రత్తగా వెతకదా? 9దొరికిన వెంటనే తన స్నేహి తుల్ని, ఇరుగు పొరుగు వాళ్ళను పిలిచి 'పోగొట్టు కున్న నా నాణెం దొరికింది. మనమంతా ఆనందించు దాం!' అని అంటుంది. 10నేను చెప్పేది ఏమిటంటే అదే విధంగా ఒక పాపాత్ముడు మారుమనస్సు పొందితే దేవదూతలు ఆనందిస్తారు" అని అన్నాడు.

తప్పిపోయిన కుమారుని ఉపమానం

11యేసు ఇంకా ఇలా చెబుతూ పోయాడు: "ఒకనికి యిద్దరు కుమారులు ఉన్నారు. 12చిన్నవాడు తండ్రితో, 'నాన్నా! నా భాగం ఆస్తి నాకు ఇచ్చేయి' అని అడిగాడు. తండ్రి సరేనని తన ఆస్తిని ఇరువురి మధ్య పంచిపెట్టాడు. 13కొద్ది రోజుల్లో చిన్నవాడు తనపాలు భాగం తీసుకొని దూర దేశాలకు వెళ్ళి పొయ్యాడు. ఉన్న డబ్బంతా విలాసాలకు ఖర్చు పెట్టాడు. 14అంతా ఖర్చయి పోయింది. ఇంతలో అత డున్న దేశంలో తీవ్రమైన క్షామం వచ్చింది. అతని దగ్గర ఏమీ మిగల్లేదు. కనుక ఆ దేశంలో ఉన్న ఒక ఆసామి దగ్గర ఉద్యోగంలో చేరాడు. 15ఆ ఆసామి అతణ్ణి పందులు కాయటానికి నియమించాడు. 16ఆ పందులు తినే ఆహారంతో తన కడుపు నింపుకోవాలని అనుకున్నాడు. అయినా ఎవ్వరూ అతనికి ఏదీ ఇవ్వ లేదు.

17అతనికి బుద్ధి వచ్చింది. అతడు 'నా తండ్రి పనివాళ్ళ దగ్గర కూడా కావలసినంత తిండి ఉంది. నేనేమో ఇక్కడ ఆకలితో చచ్చిపోతున్నాను. 18నేను ఈ గ్రామం వదిలి తిరిగి తండ్రి దగ్గరకు వెళ్తాను. వెళ్ళి అతనితో నాన్నా! నేను దేవుని పట్ల, నీ పట్ల కూడా పాపం చేశాను. 19నేను నీ కుమారుడనని చెప్పు కొంటానికి కూడా తగను. నన్ను కూడా నీ దగ్గర పని చేసేవాళ్ళతో ఉండనీ!' అని చెప్పాలని మనస్సులో అనుకున్నాడు. 20వెంటనే అతడు తన తండ్రి దగ్గరకు వెళ్ళాడు.

"ఇంటికి కొంత దూరంలో ఉండగానే అతని తండ్రికి తనకుమారుణ్ణి చూసి చాలా కనికరం కలిగింది. అతడు పరుగెత్తుకొంటూ తన కుమారుని దగ్గరకు వెళ్ళి అతణ్ణి కౌగిలించుకొని ముద్దు పెట్టుకొన్నాడు. 21అతడు తండ్రితో 'నాన్నా! నేను దేవుని పట్ల, నీ పట్ల పాపం చేసాను. నేను నీ కుమారుణ్ణని చెప్పు కోవటానికి కూడా తగను' అని అన్నాడు. 22అతని తండ్రి పని వాళ్ళతో, 'వెంటనే వెళ్ళి మంచి దుస్తులు, వేలికి ఉంగరము, కాళ్ళకు జోళ్ళు తెచ్చి యితనికి తొడిగించండి. 23బాగా బలిసిన దూడను తీసుకు వచ్చి

కొయ్యండి. పండుగ చేసుకొందాం. 24చనిపోయిన
నా కుమారుడు బ్రతికి వచ్చాడు. తప్పి పోయినవాడు
తిరిగి దొరికాడు' అని అన్నాడు. వాళ్ళు వెంటనే పండుగ
చేసుకోవడం మొదలు పెట్టారు.
25"ఇంతలో పెద్దవాడు పొలంనుండి ఇంటికి వస్తూ
వున్నాడు. అతనికి ఇంటినుండి సంగీతము, నాట్యము
జరుగుతున్న ధ్వనులు వినిపించాయి. 26అతడు పని
వాళ్ళలో ఒకణ్ణి పిలిచి, 'ఏమి జరుగుతోంది?' అని
అడిగాడు. 27ఆ పనివాడు 'మీ తమ్ముడు వచ్చాడు.
మీ నాన్న అతడు క్షేమంగా తిరిగి వచ్చాడని బాగా
బలిసిన దూడను కోసి విందు చేస్తున్నాడు' అని
చెప్పాడు. 28ఇది విని అతనికి కోపం వచ్చింది. కనుక
ఇంట్లోకి అడుగు పెట్టనని అన్నాడు. అందువల్ల అతని
తండ్రి వెలుపలికి వచ్చి బ్రతిమిలాడాడు. 29అతడు
తండ్రితో, 'యిదిగో నాన్నా! ఎన్నో ఏండ్లనుండి నేను
బానిసలాగా పనిచేసాను. నీ ఆజ్ఞ జవదాట లేదు. అయినా
నేను నా స్నేహితులతో విందు చేసుకోవటానికి నీవు
ఒక్క చిన్న గొఱ్ఱెను కూడా ఇవ్వలేదు. 30కాని, నీ
ఈ కుమారుడు ఆస్థినంతా వేశ్యలకు తగలెట్టి ఇల్లు
చేరుకొంటే వానికోసం బలిసిన దూడను కోస్తునావు!'
అని అన్నాడు. 31కాని తండ్రి అతనితో, 'నా బాబూ!
నీవెప్పుడూ నా దగ్గరే ఉంటున్నావు. కనుక నా దగ్గర
ఉన్నవన్నీ నీవి. 32కాని నీ ఈ తమ్ముడు చనిపోయి
తిరిగి బ్రతికాడు. తప్పిపోయిన వాడు దొరికాడు. కనుక
మనం ఆనందంగా పండుగ చేసుకోవాలి' అని
అన్నాడు."

అవినీతి గుమాస్తా యొక్క ఉపమానం

16 యేసు తన శిష్యులతో ఈ విధంగా చెప్పటం
మొదలుపెట్టాడు: "ఒక ధనవంతుని దగ్గర ఒక
గుమాస్తా పని చేస్తూ ఉండేవాడు. కొందరు, గుమాస్తా
ఆ ధనవంతుని ధనం వ్యర్థం చేస్తున్నాడని అతనిపై
ఆ ధనవంతునితో ఫిర్యాదు చేశారు. 2ఆ కారణంగా ఆ
ధనవంతుడు తన గుమాస్తాను పిలిచి, 'నేను నిన్ను
గురించి వింటున్నదేమిటి? జమాఖర్చుల లెక్కలు
నాకు చూపు. నీవిక నా గుమాస్తాగా ఉండటానికి వీల్లేదు'
అని అన్నాడు. 3ఆ గుమాస్తా 'నేనేం చెయ్యాలి? నా
యజమాని నన్ను ఉద్యోగం నుండి తీసివేస్తున్నాడు.
పొలం దున్ని జీవించాలంటే శక్తి లేదు. భిక్ష మెత్తు
కోవాలంటే సిగ్గేస్తుంది. 4ఆ! నా ఉద్యోగం పోయి
నప్పుడు ప్రజలు నన్ను తమ ఇండ్లలోనికి ఆహ్వానించే
టట్లు ఏమి చెయ్యాలో తెలిసింది' అని అనుకున్నాడు.
5వెంటనే అతడు తన యజమానికి అప్పున్న వాళ్ళను
ఒక్కొక్కరిని పిలిచాడు. మొదటివానితో 'నా యజ
మానికి ఎంత అప్పున్నావు!' అని అడిగాడు. 6'వంద
లీటరులు ఒలీవ నూనె' అని అతడు సమాధానం
చెప్పాడు. ఆ గుమాస్తా 'ఈ రసీదు తీసుకొని అక్కడ
కూర్చొని దాన్ని వెంటనే యాభై లీటర్లు చెయ్యి'
అని అతనితో అన్నాడు. 7ఆ తర్వాత రెండవ వానితో,
'నీవెంత అప్పున్నావు?' అని అడిగాడు. 'వంద గోధుమ
సంచులు' అని అతడు సమాధానం చెప్పాడు. ఆ
గుమాస్తా, 'ఈ రసీదు తీసుకొని దాన్ని ఎనభై సంచులు
చెయ్యి' అని అతనితో అన్నాడు. 8ఆ యజమాని, ఆ
అవినీతి గుమాస్తాను తెలివిగా ప్రవర్తించినందుకు అభినం
దించాడు. దైవ చింతన కల వాళ్ళు ఆధ్యాత్మిక విష
యాల్లో చూపుతున్న తెలివి కన్నా, ప్రాపంచిక విష
యాల్లో ఉన్న వాళ్ళు తమ పరిస్థితుల్ని ఎక్కువ
తెలివిగా ఎదుర్కొంటారు.
9"నేను చెప్పేదేమిటంటే, మీ ఐహిక సంపదను
ఉపయోగించి ఈ లోకపు స్నేహితులను సంపాదిం
చండి. మీ ధనం తరిగిపోయిన తర్వాత వారు మీకు
సహాయం అవుతారు. 10చిన్న విషయాల్లో నమ్మగలిగిన
వాణ్ణి పెద్ద విషయాల్లో కూడా నమ్మ వచ్చు. చిన్న
విషయాల్లో అవినీతిగా ఉన్నవాడు పెద్ద విషయా
ల్లోకూడా అవినీతిగా ఉంటాడు. 11ఐహిక సంపద విష
యంలో మిమ్మల్ని నమ్మలేనప్పుడు నిజమైన సంపద
విషయంలో మిమ్మల్నెవరు నమ్ముతారు? 12ఇతరుల
ఆస్థి విషయంలో మిమ్మల్ని నమ్మలేనప్పుడు మీకు
మీ స్వంత ఆస్థిని ఎవరిస్తారు? 13ఏ సేవకుడూ ఇద్దరు
యజమానులకు సేవ చేయ లేడు. అలాచేస్తే అతడు
ఒకరిని ప్రేమించి ఇంకొకరిని ద్వేషిస్తాడు. ఒకని పట్ల
విశ్వాసం చూపి యింకొకని పట్ల నీచంగా ప్రవర్తిస్తాడు.
దేవుణ్ణి, ధనాన్ని సమంగా కొలువలేము."

ధర్మశాస్త్రము, దేవుని రాజ్యము

(మత్తయి 11:12-13)

14పరిసయ్యులు ధనాన్ని ప్రేమించేవాళ్ళు కనుక
వాళ్ళు ఇది విని యేసును హేళన చేశారు. 15యేసు
వాళ్ళతో, "మీరు ప్రజల ముందు నీతిమంతులుగా
ప్రవర్తిస్తారు. కాని మీ హృదయాల్లో ఏముందో దేవునికి
తెలుసు. మానవులు వేటికి అత్యధికమైన విలువనిస్తారో
వాటిని దేవుడు తిరస్కరిస్తాడు.
16"యోహాను కాలందాకా ధర్మశాస్త్రము, ప్రవక్తలు
వ్రాసిన విషయాలు ఆచరణలో ఉన్నాయి. యోహాను
కాలం నుండి దేవుని రాజ్యాన్ని గురించి సువార్త ప్రక
టింపబడుతోంది. ప్రతి ఒక్కరూ ఆ రాజ్యంలోకి వెళ్ళా
లని తమ శక్త్యానుసారం కష్టపడుతున్నారు. 17భూమి,
ఆకాశము నశించిపోవచ్చు, కాని ధర్మశాస్త్రంలో ఉన్న
ఒక్క అక్షరం కూడా పొల్లుపోదు.
18"తన భార్యకు విడాకులిచ్చి మరొక స్త్రీని వివాహం
చేసుకొన్న ప్రతివాడు వ్యభిచారిగా పరిగణింపబడతాడు.
విడాకులివ్వబడిన స్త్రీని వివాహం చేసుకొన్నవాడు
కూడా వ్యభిచారిగా పరిగణింపబడతాడు" అని అన్నాడు.

ధనవంతుడు, లాజరు

19“ఒకప్పుడు ఒక ధనవంతుడు ఉండేవాడు. అతడు
మంచి విలువైన దుస్తులు వేసుకొని ప్రతిరోజు
భోగాలనుభవిస్తూ జీవించేవాడు. 20అతని గడప ముందు
లాజరు అనే భిక్షగాడు ఉండేవాడు. అతని ఒంటినిండా
కురుపులు ఉండేవి. కుక్కలు వచ్చి అతని కురుపులు
నాకుతూ ఉండేవి. 21అతడాధనికుని బల్లమీద నుండి
పడిన ఎంగిలి ముక్కలతో తన కడుపు నింపుకోవటానికి
ఆశతో అక్కడ పడి ఉండేవాడు. 22ఆ భిక్షగాడు చని
పొయ్యాడు. అతణ్ణి దేవదూతలు తీసుకువెళ్ళి అబ్రా
హాము ప్రక్కన కూర్చుండబెట్టారు. ఆ తర్వాత ఆ
ధనికుడు కూడా చనిపొయ్యాడు. అతడు సమాధి
చెయ్యబడ్డాడు. 23నరకంలో ఆ ధనికుడు హింసలు
అనుభవిస్తూవుండేవాడు. తలెత్తి చూడగా లాజరును
తన ప్రక్కన కూర్చోబెట్టుకున్న అబ్రాహాము కని
పించాడు. వాళ్ళు చాలా దూరంగా ఉన్నారు. 24అందు
వల్ల అబ్రాహామును పిలిచి, ‘తండ్రీ అబ్రాహామా! నామీద
దయ చూపు. నేను ఈ మంటల్లో తీవ్రంగా
బాధపడ్తున్నాను. లాజరుతో ఇక్కడకు వచ్చి తన వేలు
ముంచి నా నాలుక తడపమని చెప్పండి’ అని అన్నాడు.
25కాని అబ్రాహాము, ‘కుమారుడా! జ్ఞాపకం తెచ్చుకో!
నీవు బ్రతికిన రోజుల్లో సుఖాలను భవించావు. లాజరు
కష్టాలనుభవించాడు. కాని అతడిక్కడ ఆనందంగా
ఉన్నాడు. నీవు బాధలను అనుభవిస్తున్నావు. 26ఇక్కడి
వాళ్ళు అక్కడకు రాకూడదని, అక్కడివాళ్ళు యిక్కడికి
రాకూడదని మన మధ్య పెద్ద అఘాతం ఉంది’ అని
అన్నాడు. 27ఆ ధనికుడు అలాగైతే ‘తండ్రీ! లాజరును
మా తండ్రి ఇంటికి పంపు. 28అక్కడ నా ఐదుగురు
సోదరు లున్నారు. వాళ్ళు యిక్కడకు వచ్చి హింసలు
అనుభవించకుండా ఉండేటట్లు వాళ్ళకు బోధించుమని
చెప్పు’ అని అన్నాడు. 29అబ్రాహాము ఈ విధంగా
సమాధానం చెప్పాడు: ‘మోషే, ప్రవక్తలు ఉన్నారు
కదా! వాళ్ళు చెప్పినట్లు చెయ్యనీ!’ 30‘తండ్రీ! అబ్రా
హామా! చనిపోయిన వాళ్ళ నుండి ఎవరైనా వెళ్తే
వాళ్ళు విని మారుమనస్సు పొందుతారు’ అని ఆ
ధనికుడు అన్నాడు. 31అబ్రాహాము, ‘వాళ్ళు మోషే,
ప్రవక్తలు చెప్పినట్లు విననట్లైతే చనిపోయినవాడు
బ్రతికి వచ్చినా వాళ్ళు వినరు’ అని అన్నాడు.”

పాపము

(మత్తయి 18:6-7, 21-22; మార్కు 9:42)

17 యేసు తన శిష్యులతో ఇలా అన్నాడు:
“ప్రజలు పాపం చేసే పరిస్థితులు కలుగ చేసే
వాళ్ళకు శిక్ష తప్పదు. 2ఈ అమాయకుల్లో ఏ ఒక్కడు
పాపం చేసేటట్లు చేసినా శిక్ష తప్పదు. అది జరుగక
ముందే అలాంటి వాని మెడకు తిరగటి రాయి కట్టి
సముద్రంలో పడవేస్తే అది అతనికి మేలు చేసి నట్లవు
తుంది. 3అందువల్ల జాగ్రత్త!
“మీ సోదరుడు పాపం చేస్తే గద్దించండి. పశ్చాత్తాపం
చెందితే క్షమించండి. 4అతడు రోజుకు ఏడుసార్లు మీ
పట్ల పాపం చేసి ఏడుసార్లు మీ దగ్గరకు వచ్చి, ‘నేను
పశ్చాత్తాపం చెందాను’ అని అంటే అతణ్ణి క్షమించండి.”
5అపొస్తలులు ప్రభువుతో, “మా విశ్వాసాన్ని గట్టి
పరచండి” అని అన్నారు.
6ప్రభువు, “మీలో ఆవగింజంత విశ్వాసం ఉన్నా
చాలు; మీరు కంబళి చెట్టుతో, ‘నీవు నీ వేర్లతో బాటు
పెళ్లగింపబడి వెళ్ళి సముద్రంలో పడి అక్కడ
నాటుకుపో!’ అని అంటే అది మీ మాట వింటుంది.

సేవకుని కర్తవ్యం

7“మీ పొలం దున్నే సేవకుడో లేక మీ గొఱ్ఱెలు
కాచే సేవకుడో ఒకడున్నాడనుకోండి. అతడు పొలం
నుండి యింటికి రాగానే, ‘రా! వచ్చి కూర్చొని భోజనం
చెయ్యి’ అని అతనితో అంటారా? అనరు. 8దీనికి
మారుగా, ‘వంటవండి, దుస్తులు మార్చుకొని, నేను
తిని త్రాగేదాకా పనిచేస్తూవుండు. ఆ తర్వాత నువ్వు
కూడా తిని త్రాగు’ అని అంటారు. 9మీరు చెప్పినట్లు
విన్నందుకు మీ సేవకునికి కృతజ్ఞత తెలుపు
కుంటారా? 10మీరు కూడా చెప్పిన విధంగా చేసాక
‘మేము మామూలు సేవకులము, చెప్పినట్లు చేసాము.
అది మా కర్తవ్యం’ అని అనాలి.”

పదిమంది కుష్టురోగులకు నయం చెయ్యటం

11యేసు యెరూషలేముకు ప్రయాణం సాగిస్తూ
గలిలయ నుండి సమరయ పొలిమేరలకు వచ్చాడు.
12ఒక గ్రామంలోకి వెళ్తూండగా పదిమంది కుష్టురోగులు
ఆయన దగ్గరకు వచ్చారు. వాళ్ళు ఆయనకు కొద్ది
దూరంలో నిలుచొని, 13“యేసు ప్రభూ! మాపై
దయచూపు” అని బిగ్గరగా అన్నారు.
14ఆయన వాళ్ళను చూసి, “వెళ్ళి యాజకులకు
చూపండి” అని అన్నాడు.
వాళ్ళు వెళ్తూంటే వాళ్ళకు నయమై పోయింది.
15వాళ్ళలో ఒకడు తనకు నయమవటం గమనించి,
గొంతెత్తి దేవుణ్ణి స్తుతిస్తూ వెనక్కు వెళ్ళాడు. 16యేసు
ముందు మోకరిల్లి కృతజ్ఞత చెప్పుకున్నాడు. అతడు
సమరయ వాడు. 17యేసు, “పదిమందికి నయమైంది
కదా! మిగతా తొమ్మిది మంది ఏరి? 18ఈ సమర
యుడు తప్ప మరెవ్వరూ దేవుణ్ణి స్తుతించటానికి తిరిగి
రాలేదా?” అని అన్నాడు. 19ఆ తర్వాత అతనితో,
“లేచి వెళ్ళు. నీ విశ్వాసమే నీకు నయం చేసింది” అని
అన్నాడు.

దేవుని రాజ్యం రావటం
(మత్తయి 24:23-28, 37-41)

20"కొందరు పరిసయ్యులు దేవుని రాజ్యం ఎప్పుడు వస్తుందని అడిగారు."

యేసు, "దేవుని రాజ్యం అందరికీ కనిపించేలా రాదు.
21'ఇదిగో, దేవుని రాజ్యం ఇక్కడ ఉంది; అదిగో అక్కడ ఉంది' అని ఎవరూ అనరు. ఎందుకంటే దేవుని రాజ్యం మీలో ఉంది!" అని సమాధానం చెప్పాడు.

22ఆ తర్వాత, తన శిష్యులతో, "మనుష్యకుమారుడు మీతో ఒక్క రోజన్నా ఉండాలని మీరు తహతహలాడే సమయం వస్తుంది. కాని అలా జరగదు.
23ప్రజలు, 'అదిగో అక్కడ ఉన్నాడని' కాని, లేక 'ఇదిగో ఇక్కడున్నాడని' కాని అంటే వాళ్ళ వెంట పరుగెత్తి వెళ్ళకండి.

24"ఎందుకంటే మనుష్యకుమారుడు తిరిగి వచ్చినప్పుడు ఆకాశంలో ఈ చివరినుండి ఆ చివరి దాకా మెరిసే మెరుపులా ఉంటాడు.
25కాని దానికి ముందు ఆయన ఎన్నో కష్టాలు అనుభవించాలి. ఈ తరం వాళ్ళతో తృణీకరింపబడాలి.
26నోవహు కాలంలో జరిగిన విధంగా మనుష్యకుమారుని కాలంలో కూడా జరుగుతుంది.
27నోవహు నావలో ప్రవేశించేదాకా ప్రజలు తింటూ, త్రాగుతూ, వివాహాలు చేస్తూ, వివాహాలు చేసుకొంటూ గడిపారు. అతడు నావలో ప్రవేశించాక వరదలు రాగా మిగిలిన వాళ్ళందరూ నాశనమయ్యారు.
28లోతు కాలంలో కూడా అదేవిధంగా జరిగింది. ప్రజలు తింటూ, త్రాగుతూ, అమ్ముతూ, కొంటూ, పొలాలు సాగుచేస్తు, ఇళ్ళు కడుతూ జీవించారు.
29కాని లోతు సొదొమ పట్టణం వదిలి వెళ్ళిన వెంటనే ఆకాశం నుండి మంటలు, గంధకము వర్షంలా కురిసి అందర్నీ నాశనం చేసింది.
30మనుష్యకుమారుణ్ణి దేవుడు వ్యక్తం చేసిన రోజు కూడా ఇదే విధంగా జరుగుతుంది.

31"ఆ రోజు ఇంటి కప్పు మీదనున్న వాళ్ళు తమ వస్తువులు తెచ్చుకోవటానికి ఇళ్ళలోకి వెళ్ళరాదు. అదేవిధంగా పొలాల్లో ఉన్నవాళ్ళు ఏ వస్తువు కోసం ఇంటికి తిరిగి వెళ్ళరాదు.
32లోతు భార్యను జ్ఞాపకం తెచ్చుకొండి.
33తన ప్రాణాన్ని కాపాడు కోవాలనుకొన్నవాడు పోగొట్టుకొంటాడు. ప్రాణం పోగొట్టుకోవటానికి సిద్ధంగా ఉన్నవాడు తన ప్రాణం కాపాడుకొంటాడు.
34ఆ రాత్రి ఒక పడక మీద ఇద్దరు నిద్రిస్తూ ఉంటే ఒకడు వదిలి వేయబడి మరొకడు తీసుకొని వెళ్ళబడతాడు.
35ఇద్దరు స్త్రీలు తిరుగలి విసురుతూ ఉంటే ఒకామె తీసుకు వెళ్ళబడుతుంది, మరొకామె వదిలి వేయ బడుతుంది."
36*

37"ఇవి ఎక్కడ సంభవిస్తాయి ప్రభూ!" అని వాళ్ళు అడిగారు.

ఆయన, "ఎక్కడ శవముంటే అక్కడ రాబందులుంటాయి" అని సమాధానం చెప్పాడు.

పట్టు వదలని వితంతువు యొక్క ఉపమానం

18 నిరంతరం ప్రార్థిస్తూ ఉండాలని, నిరుత్సాహం చెందరాదని, బోధించటానికి యేసు తన శిష్యులకు ఈ ఉపమానం చెప్పాడు:
2"ఒక గ్రామంలో ఒక న్యాయాధిపతి ఉండేవాడు. అతనికి దేవుడంటే భయంకాని, ప్రజలు తనని గురించి ఏమనుకొంటారనే భీతికాని లేకుండెను.
3అదే గ్రామంలో ఒక వితంతువు ఉండేది. ఆమె ఆ న్యాయాధిపతి దగ్గరకు ప్రతీరోజు వచ్చి 'నాకు ఒకడు అన్యాయం చేశాడు. నాకు న్యాయం చేకూర్చండి' అని అడుగుతూ ఉండేది.
4చాలా కాలం అతడు ఆమె మాటలు పట్టించుకోలేదు. కాని చివరకు 'నాకు దేవుడంటే భయంకాని, ప్రజలంటే భీతికాని లేదు.
5కాని ఈ వితంతువు వచ్చి నన్ను విసిగిస్తోంది. కాబట్టి ఈమె మళ్ళీ మళ్ళీ నా దగ్గరకు రాకుండ ఈమెకు న్యాయం జరిగేలా చూస్తాను' అని తన మనస్సులో అనుకున్నాడు."

6ఇలా చెప్పి ప్రభువు, "ఆ నీతి నియమం లేని న్యాయాధిపతి అనుకొన్న మాటలు విన్నారు కదా!
7మరి దేవుడు తనను రాత్రింబగళ్ళు ప్రార్థించే తన వాళ్ళకు న్యాయం చేకూర్చకుండా ఉంటాడా? వాళ్ళకు న్యాయం చెయ్యటంలో ఆలస్యం చేస్తాడా!
8ఆయన వాళ్ళకు వెంటనే న్యాయం చేకూరుస్తాడని నేను చెబుతున్నాను. కాని మనుష్యకుమారుడు వచ్చినప్పుడు ఈ ప్రపంచంలోని ప్రజలలో విశ్వాసాన్ని కనుగొంటాడా?" అని అన్నాడు.

పరిసయ్యుడు, పన్నులు సేకరించేవాడు

9తాము మాత్రమే నీతిమంతులమని అనుకొని యితర్లను చిన్నచూపు చూసేవాళ్ళకు యేసు ఈ ఉపమానం చెప్పాడు:
10"ఇద్దరు మనుష్యులు మందిరానికి వెళ్ళారు. ఒకడు పరిసయ్యుడు, ఒకడు పన్నులు వసూలు చేసేవాడు.
11పరిసయ్యుడు ఒక ప్రక్క నిలుచొని ఈ విధంగా ప్రార్థించటం మొదలు పెట్టాడు: 'ప్రభూ! నేను యితరుల్లా, అంటే మోసగాళ్ళల్లా, దుర్మార్గుల్లా, వ్యభిచారుల్లా ఉండనందుకు నీకు కృతజ్ఞుణ్ణి. ఈ పన్నులు సేకరించేవానిలా నేను ఉండనందుకు కూడా కృతజ్ఞుణ్ణి.
12నేను వారానికి రెండుసార్లు ఉపవాసాలు చేస్తాను. నా సంపదలో పదవవంతు దేవుని పేరిట యిస్తాను.'

13"ఆ పన్నులు సేకరించేవాడు మరొక ప్రక్క నిలుచొని ఆకాశం వైపు కూడా చూడ ధైర్యము లేక గుండెలు బాదుకుంటూ, 'దేవుడా! నేనొక పాపిని,

---

వచనము 36 'ఇద్దరు మనుష్యులు పొలంలో ఉంటే ఒకణ్ణి తీసుకువెళ్ళి యింకొకణ్ణి వదిలి వేస్తాడు.'

నాపై దయచూపు' అని అన్నాడు. [14]దేవుని దృష్టిలో పరిసయ్యునికి మారుగా ఇతడు నీతిమంతుడనిపించు కొని ఇంటికి వెళ్ళాడు. ఎందుకంటే గొప్పలు చెప్పు కొన్నవాడు అణచబడతాడు. అణుకువతో ఉన్నవాడు గొప్ప స్థానానికి ఎత్తబడతాడు."

యేసు చిన్న పిల్లల్ని దీవించటం

(మత్తయి 19:13-15; మార్కు 10:13-16)

[15]యేసు వారిని తాకాలని ప్రజలు చిన్న పిల్లల్ని ఆయన దగ్గరకు పిలుచుకు వచ్చారు. శిష్యులు యిది చూసి ప్రజల్ని వారించారు. [16]కాని, యేసు ఆ చిన్న పిల్లల్ని తన దగ్గరకు పిలుస్తూ, "చిన్న పిల్లల్ని నా దగ్గరకు రానివ్వండి. వాళ్ళను ఆపకండి. దేవుని రాజ్యం వాళ్ళలాంటి వారిదే. [17]యిది నిజం. దేవుని రాజ్యాన్ని చిన్న పిల్లల్లా అంగీకరించనివాడు అందులోకి ప్రవేశించ లేడు" అని అన్నాడు.

ధనవంతుడు

(మత్తయి 19:16-30; మార్కు 10:17-31)

[18]ఒక యూదుల నాయకుడు యేసును, "బోధ కుడా! మీరు మంచివాళ్ళు. నేను అనంత జీవితం పొందాలంటే ఏమి చెయ్యాలి?" అని అడిగాడు.

[19]"నేను మంచివాణ్ణని ఎందుకంటున్నావు? దేవుడు తప్ప మరెవ్వరూ మంచి వాళ్ళు కాదు. [20]నీకు దేవుని ఆజ్ఞలు తెలుసు కదా: 'వ్యభిచారం చెయ్యరాదు, హత్య చెయ్యరాదు. దొంగతనము చెయ్యరాదు. దొంగ సాక్ష్యాలు చెప్పరాదు. తల్లి తండ్రుల్ని గౌరవించవ లెను'"* అని యేసు సమాధానం చెప్పాడు.

[21]"నేను చిన్ననాటినుండి ఈ నియమాలు పాటి స్తూనేవున్నాను" అని ఆ యూదుల పెద్ద అన్నాడు.

[22]ఇది విని యేసు అతనితో, "నీలో యింకొక లోపం ఉంది. నీ దగ్గరున్నవన్నీ అమ్మేసి పేదవాళ్ళకు దానం చెయ్యి. అది నీకు పరలోకంలో సంపద అవు తుంది. ఆ తదుపరి నన్ను అనుసరించు" అని అన్నాడు. [23]ఆ యూదుల పెద్ద చాలా ధనవంతుడు. అందువల్ల యిది విని అతనికి చాలా దుఃఖం కలిగింది.

[24]యేసు అతడు దుఃఖపడటం చూసి, "ధన వంతులు దేవుని రాజ్యంలో ప్రవేశించటం చాలా కష్టం. [25]ధనవంతుడు దేవుని రాజ్యంలోకి ప్రవేశించటంకన్నా ఒంటె సూది రంధ్రం ద్వారా వెళ్ళటం సులభం" అని అన్నాడు.

[26]ఇది విని వాళ్ళు,"మరి ఎవరు రక్షింపబడుతారు?" అని అడిగారు.

[27]"మానవునికి సాధ్యంకానిది దేవునికి సాధ్య మౌతుంది" అని యేసు అన్నాడు.

[28]పేతురు, "మిమ్మల్ని అనుసరించటానికి మాకు న్నవన్నీ వదిలివేసాము" అని అన్నాడు.

[29]యేసు, "ఇది నిజం. దేవుని రాజ్యం కొరకు తన యింటిని, భార్యను, సోదరుల్ని, తల్లితండ్రుల్ని, సంతానాన్ని వదిలినవాడు ఏ మాత్రం నష్టపోడు. [30]ఇప్పుడు ఎన్నోరెట్లు ఫలం పొందటమే కాకుండా ముమ్ముందు అనంత జీవితం పొందుతాడు" అని అన్నాడు.

యేసు తన మరణాన్ని గురించి మళ్ళీ ప్రవచనం చెప్పటం

(మత్తయి 20:17-19; మార్కు 10:32-34)

[31]యేసు పన్నెండుమందిని ప్రక్కకు పిలుచుకు వెళ్ళి, "మనం యెరూషలేము వెళ్ళాలి. మనుష్యకుమా రుణ్ణి గురించి ప్రవక్తలు వ్రాసినవన్నీ నిజం కాబోతు న్నాయి. [32]ఆయన యూదులుకాని వాళ్ళకు అప్పగింప బడతాడు. వాళ్ళాయన్ని హేళన చేస్తారు. అవమాని స్తారు, ఆయనపై ఉమ్మి వేస్తారు, [33]కొరడా దెబ్బలు కొడతారు, చివరకు చంపివేస్తారు. మూడవ రోజు ఆయన బ్రతికి వస్తాడు" అని అన్నాడు. [34]శిష్యులకు ఆయన చెప్పింది ఏ మాత్రం అర్థం కాలేదు. ఆయన చెప్పిన దానిలో గూఢార్థం ఉంది. కాని వాళ్ళకది బోధపడలేదు.

గ్రుడ్డివానికి దృష్టి కలిగించటం

(మత్తయి 20:29-34; మార్కు 10:46-52)

[35]యేసు యెరికో పట్టణాన్ని సమీపిస్తున్నాడు. అదే సమయానికి ఒక గ్రుడ్డివాడు దారిప్రక్కన భిక్ష మెత్తుకుంటూ కూర్చొని ఉన్నాడు. [36]అతడు ప్రజల గుంపు వెళ్తుండటం గమనించి ఏమి జరుగుతోందని అడిగాడు.

[37]వాళ్ళు, "నజరేతు నివాసి యేసు ఈ దారిలో వెళ్తున్నాడు" అని చెప్పారు.

[38]ఆ గ్రుడ్డివాడు బిగ్గరగా, "యేసూ! దావీదు కుమారుడా! నామీద దయ చూపు!" అని అన్నాడు.

[39]ముందున్న వాళ్ళు అతణ్ణి గద్దిస్తూ నోరు మూసుకోమని చెప్పారు. కాని, అతడు యింకా బిగ్గరగా, "దావీదు కుమారుడా! నా మీద దయ చూపు" అని అన్నాడు.

[40]యేసు ఆగి ఆ గ్రుడ్డివాణ్ణి తన దగ్గరకు పిలుచుకు రమ్మని ఆజ్ఞాపించాడు. అతడు దగ్గరకు రాగానే యేసు అతణ్ణి

[41]"ఏమి కావాలి?" అని అడిగాడు.

"ప్రభూ! నాకు దృష్టి కావాలి" అని గ్రుడ్డివాడు సమాధానం చెప్పాడు.

[42]యేసు, "నీకు దృష్టి కలగాలి! నీవు విశ్వసించావు కనుక నీకు దృష్టి కలిగింది" అని అన్నాడు.

'వ్యభిచారం ... గౌరవించవలెను' నిర్గమ 20:16 ద్వితీ. 12:5, 16-20.

43వెంటనే అతడు చూడగలిగాడు. ఆ గ్రుడ్డివాడు దేవుణ్ణి స్తుతిస్తూ యేసును అనుసరించాడు. ప్రజలందరూ యిది చూసి వారుకూడా దేవుణ్ణి స్తుతించారు.

19 యేసు యెరికోను చేరి ఆ పట్టణం ద్వారా వెళ్తూవున్నాడు. 2ఆ గ్రామంలో జక్కయ్య అనే వాడు ఉండేవాడు. అతడు పన్నులు సేకరించేవాళ్ళలో పెద్ద అధికారి. గొప్ప ధనికుడు కూడా. 3జక్కయ్య యేసు ఎవరో చూడాలను కొన్నాడు. కాని ప్రజలు గుంపులు గుంపులుగా వుండిరి అతడు పొట్టి వాడు అవటం వలన యేసును చూడలేక పోయాడు. 4యేసు ఆ దారిలో వస్తున్నాడని తెలిసి ఆయన్ని చూడటానికి అందరికన్నా ముందు పరుగెత్తి ఒక మేడి చెట్టెక్కి కూర్చున్నాడు. 5యేసు ఆ చెట్టుదగ్గరకు వచ్చాక పైకి చూసి, "జక్కయ్యా! జక్కయ్యా! వెంటనే క్రిందికి దిగిరా! ఈ రోజు నేను నీ యింట్లో బస చెయ్యాలి!" అని అన్నాడు.

6అతడు వెంటనే క్రిందికి దిగి ఆనందంతో యేసుకు స్వాగతం చెప్పాడు. 7ప్రజలు జరిగిన దంతా చూసి, "యేసు ఒక పాపి యింట్లో బస చెయ్యటానికి వెళ్తున్నాడే!" అని గొణిగారు.

8కాని జక్కయ్య ప్రభువుతో, "ప్రభూ! నేను యిక్కడే నా ఆస్థిలో సగం పేదవాళ్ళకు యిస్తాను. నేను ఎవరినుండైనా ఏదైనా మోసం చేసి తీసుకొని ఉంటే దానికి నాలుగు రెట్లు వాళ్ళకు చెల్లిస్తాను" అని అన్నాడు.

9అప్పుడు యేసు, "ఇతడు కూడా అబ్రాహాము కుమారుడు. కనుక ఈ యింటికి ఈ రోజు రక్షణ వచ్చింది. 10మనుష్యకుమారుడు తప్పిపోయిన వాళ్ళను వెతికి రక్షించటానికి వచ్చాడు" అని అన్నాడు.

పది మీనాల ఉపమానం

(మత్తయి 25:14-30)

11ప్రజలు ఆయన చెబుతున్న విషయాలు వింటూ ఉన్నారు. ఆయన యెరూషలేము దగ్గరగా ఉండటం వల్ల ప్రజలు దేవుని రాజ్యం రాబోతోందని అనుకున్నారు. కనుక ఆయన వాళ్ళకు ఈ ఉపమానం చెప్పాడు: 12"గొప్ప కుటుంబంలో పుట్టిన వాడొకడు దూర దేశానికి వెళ్ళి తన దేశానికి రాజుగా నియమింపబడ్డాక తిరిగి రావాలనుకొన్నాడు. 13వెళ్ళేముందు తన సేవకుల్ని పది మందిని పిలిచి ఒక్కొక్కనికి ఒక మీనా యిచ్చి, నేను తిరిగి వచ్చేదాకా ఈ డబ్బుతో వ్యాపారం చెయ్యండి' అని అన్నాడు. 14అతని ప్రజలకు అతడంటే యిష్టం ఉండేది కాదు. కనుక వాళ్ళు తమ ప్రతినిధుల్ని పంపి, 'ఇతడు మా రాజుగా ఉండటం మాకిష్టం లేదు' అని చెప్పనంపారు.

15"అయినా అతడు రాజుగా నియమింపబడ్డాడు. ఆ తర్వాత అతడు తన దేశానికి తిరిగి వచ్చాడు. తాను డబ్బిచ్చిన సేవకులు ఎంత సంపాదించారో కనుక్కోవటానికి వాళ్ళను పిలిపించాడు. 16మొదటి వాడు వచ్చి, 'ప్రభూ! మీరిచ్చిన మీనాతో మరొక పది మీనాలు సంపాదించాను' అని అన్నాడు. 17'మంచిది! నీవు మంచి సేవకుడివి. నీవు చిన్న వాటిలో కూడా ఇంత నమ్మకంగా ఉన్నందుకు పది గ్రామాలపై నీకు అధికారం ఇస్తున్నాను' అని ఆ రాజు అన్నాడు. 18రెండవ వాడు వచ్చి 'ప్రభూ! మీరిచ్చిన మీనాతో ఐదు మీనాలు సంపాదించాను' అని అన్నాడు. 19'నిన్ను ఐదు గ్రామాలపై అధికారిగా నియమిస్తున్నాను' అని ఆ రాజు అన్నాడు. 20మూడవవాడు వచ్చి, 'ప్రభూ! ఇదిగో మీరిచ్చిన మీనా. దాన్ని నేను ఒక గుడ్డలో చుట్టి దాచి ఉంచాను. 21మీరు చాలా కఠినాత్ములు కనుక మీరంటే నాకు భయం. మీరు మీవి కానివాటిని లాక్కుంటారు; విత్తకుండానే కోయాలంటారు' అని అన్నాడు. 22ఆ రాజు, 'ఓరి, దుర్మార్గుడా! నిన్ను శిక్షించటానికి నీ మాటలే ఉపయోగిస్తాను. నేను కఠినాత్ముడనని నీకు తెలుసునన్నమాట. నేను ఇవ్వని వాటిని లాక్కుంటానన్నమాట. విత్తనం వేయకుండా ఫలం పొందుతానన్న మాట. 23అలాంటప్పుడు నా డబ్బు వడ్డీకి ఎందుకు యివ్వలేదు? అలా చేసివుంటే నేను తిరిగి వచ్చినప్పుడు నా డబ్బు వడ్డీతో సహా నాకు లభించేది కదా!' అని అన్నాడు. 24ఆ తర్వాత అక్కడ నిలుచున్న వాళ్ళతో 'వాని నుండి ఆ మీనా తీసుకొని పదిమీనాలున్న వానికి ఇవ్వండి!' అని అన్నాడు. 25'అయ్యా! అతని దగ్గర పదిమీనాలున్నాయి కదా!' అని వాళ్ళు అన్నారు. 26అతడు 'వున్నవానికి యింకా ఎక్కువ ఇవ్వబడుతుంది. ఏమీలేని వాని నుండి అతని దగ్గర ఉన్నవి కూడా తీసివేయబడతాయి. 27ఇక నేను తమ రాజుగా ఉండటానికి నిరాకరించిన శత్రువుల్ని పిలుచుకు వచ్చి నా ముందు చంపండి' అని అన్నాడు."

మహా రాజులా ప్రవేశించటం

(మత్తయి 21:1-11; మార్కు 11:1-11; యోహాను 12:12-19)

28యేసు ఈ ఉపమానం చెప్పి యెరూషలేము వైపు ప్రయాణం సాగించాడు. 29-30వాళ్ళు ఒలీవల కొండ దగ్గర ఉన్న బేత్పగే, బేతనియ గ్రామాలను చేరుకొన్నాక యేసు తన శిష్యుల్లో యిద్దరిని పంపుతూ, "ముందున్న గ్రామానికి వెళ్ళండి. మీరా గ్రామాన్ని ప్రవేశించగానే స్థంభానికి కట్టబడిన ఒక గాడిద పిల్ల కనబడుతుంది. దాని మీద యిదివరకు ఎవ్వరూ ఎక్కలేదు. దాన్ని విప్పి యిక్కడకు తీసుకొని రండి. 31ఎవరైనా 'ఎందుకు విప్పుతున్నారు?' అని అడిగితే ఇది ప్రభువుకు కావాలని చెప్పండి" అని అన్నాడు.

32వాళ్ళు వెళ్ళి ఆయన చెప్పిన విధంగా గాడిద స్థంభానికి కట్టబడి ఉండటం చూసారు. 33వాళ్ళు దాన్ని

విప్పుతుండగా దాని యజమానులు వచ్చి, “గాడిదను
ఎందుకు విప్పుతున్నారు?” అని అడిగారు.
[34]ఇది “ప్రభువుకు కావాలి” అని వాళ్ళు సమాధానం
చెప్పారు. [35]వాళ్ళు దాన్ని యేసు దగ్గరకు తీసుకు
వచ్చి తమ వస్త్రాల్ని దానిపై పరిచి, దాని మీద యేసును
ఎక్కించారు. [36]ఆయన వెళ్తుండగా ప్రజలు తమ
వస్త్రాల్ని దారి మీద పరిచారు.
[37]ఆయన ఒలీవల కొండమీద నుండి క్రిందికి దిగే
స్థలాన్ని చేరుకున్నాడు. శిష్యుల గుంపంతా తాము
మహత్యాలు చూసినందుకు ఆనందంతో బిగ్గరగా
యిలా దేవుణ్ణి స్తుతించటం మొదలు పెట్టారు:

[38]“ప్రభువు పేరిట రానున్న రాజు ధన్యుడు!
కీర్తన 118:26
పరలోకంలో శాంతి! మహోన్నత
స్థలాల్లో దేవునికి మహిమ!”

[39]గుంపులో ఉన్న కొందరు పరిసయ్యులు
యేసుతో, “బోధకుడా! మీ శిష్యుల్ని అదుపులో
పెట్టుకో!” అని అన్నారు. [40]యేసు, “వాళ్ళు గొంతెత్తి
మాట్లాడటం ఆపితే, రాళ్ళు గొంతెత్తి మాట్లాడటం
మొదలు పెడతాయి” అని సమాధానం చెప్పాడు.
[41-42]ఆయన యెరూషలేము సమీపిస్తూ ఆ
పట్టణాన్ని చూసి ఈ విధంగా విలపించసాగాడు:
“శాంతిని స్థాపించటానికి ఏమి కావాలో నీకు ఈ రోజైనా
తెలిసుంటే బాగుండేది. కాని అది నీకిప్పుడు అర్థం
కాదు. [43]నీ శత్రువులు నీ చుట్టూ గోడకట్టి నాలుగు
వైపులనుండి ముట్టడి చేసే రోజులు రానున్నాయి.
[44]వాళ్ళు నిన్ను, నీ ప్రజల్ని నేల మట్టం చేస్తారు.
దేవుని రాకను నీవు గమనించలేదు. కనుక వాళ్ళు ఒక
రాయి మీద యింకొక రాయి ఉండకుండా చేస్తారు”
అని అన్నాడు.
[45]ఆ తర్వాత ఆయన మందిరంలోకి ప్రవేశించి
అక్కడ అమ్ముతున్న వ్యాపారస్తుల్ని తరిమి వేయటం
మొదలు పెట్టాడు. [46]వాళ్ళతో, “నా ఆలయం ప్రార్థనా
ఆలయం.* కాని మీరు దాన్ని దొంగలు దాగుకొనే
స్థలంగా మార్చారు!”* అని చెప్పబడిందని అన్నాడు.
[47]ఆయన ప్రతి రోజు మందిరంలో బోధిస్తూ
ఉండేవాడు. ప్రధానయాజకులు, శాస్త్రులు, ప్రజా
నాయకులు ఆయన్ని చంపాలని ప్రయత్నిస్తూ
ఉన్నారు. [48]కాని ప్రజలు యేసు మాటలు శ్రద్ధతో
వింటూ ఉండటం వల్ల ఆయన్ని ఏ విధంగా చంపాలో
వాళ్ళకు బోధపడలేదు.

నా ... ఆలయం యెషయా 56:7.

కాని ... మార్చారు! యిర్మీయా 7:11.

యూదుల నాయకులు యేసును ప్రశ్నించుట

(మత్తయి 21:23-27; మార్కు 11:27-33)

20 ఒక రోజు మందిరంలో యేసు ప్రజలకు
బోధిస్తూ, సువార్త ప్రకటిస్తూ ఉన్నాడు.
అప్పుడు ప్రధానయాజకులు, శాస్త్రులు, పెద్దలు అంతా
కలిసి ఆయన దగ్గరకు వచ్చారు. [2]“ఎవరిచ్చిన
అధికారంతో నీవు ఇవన్నీ చేస్తున్నావు? నీకీ అధికారం
ఎవరిచ్చారు? చెప్పు” అని వాళ్ళు అడిగారు.
[3]ఆయన, “నన్నొక ప్రశ్న అడుగనివ్వండి.
[4]యోహానుకు బాప్తిస్మము నిచ్చే అధికారం ఎవ
రిచ్చారు? దేవుడా? లేక ప్రజలా” అని అన్నాడు.
[5]వాళ్ళు పరస్పరం ఈ విధంగా చర్చించు కున్నారు:
“దేవుడంటే, అతడు ‘మరి మీరు యోహానును ఎందుకు
నమ్మలేదు?’ అని అంటాడు [6]ప్రజలంటే, ‘ప్రజలు
యోహానును ఒక ప్రవక్త అని విశ్వసిస్తూ ఉండేవాళ్ళు
కనుక వాళ్ళు మనల్ని రాళ్ళతో కొడ తారు.’ [7]అందువల్ల
ఆ అధికారం ఎక్కడినుండి వచ్చిందో మాకు తెలి
యదు” అని సమాధానం చెప్పారు.
[8]యేసు, “మరి అలాగైతే నేను కూడా ఎవరి అధికా
రంతో యివన్నీ చేస్తున్నానో చెప్పను” అని అన్నాడు.

రైతుల ఉపమానం

(మత్తయి 21:33-46; మార్కు 12:1-12)

[9]ఆ తర్వాత ప్రజలకు ఈ ఉపమానం చెప్పటం
మొదలుపెట్టాడు: “ఒకడు ఒక ద్రాక్షాతోట వేసి
రైతులకు కౌలుకిచ్చి చాలాకాలం దేశాంతరం వెళ్ళి
పొయ్యాడు. [10]పండ్లు కోసే సమయానికి తన పాలు
వసూలుచేసుకురమ్మని సేవకుణ్ణి పంపాడు. ఆ
రైతులు అతణ్ణి కొట్టి వట్టి చేతుల్తో పంపారు. [11]ఆ
ఆసామి మరొక సేవకుణ్ణి పంపాడు. ఆ రైతులు అతణ్ణి
కూడా బాగా కొట్టి అవమానించి వట్టిచేతుల్తో పంపారు.
[12]అతడు మూడవ వాణ్ణి పంపాడు. వాళ్ళతణ్ణి తీవ్రంగా
గాయపరచి తరిమి వేసారు. [13]ఆ ద్రాక్షాతోట యజ
మాని ‘నేనేం చెయ్యాలి? ఆ! నా ముద్దుల కొడుకుని
పంపుతాను. బహుశా వాళ్ళతణ్ణి గౌరవించ వచ్చు’ అని
అనుకున్నాడు. [14]కాని రైతులు అతని కుమారుణ్ణి
చూసి, తమలో ‘ఇతడు వారసుడు కనుక యితణ్ణి
చంపేద్దాం. అప్పుడు ఈ తోట మనకే ఉంటుంది’
అని నిశ్చయించుకొన్నారు. [15]అతణ్ణి ద్రాక్షాతోట
నుండి బైటకు తరిమి చంపివేసారు.
“ఆ ద్రాక్షాతోట ఆసామి వాళ్ళనేమి చేస్తాడు?
[16]వచ్చి ఆ రైతుల్ని చంపేసి ఆ ద్రాక్షతోట యింకొ
కరికి కౌలుకు యిస్తాడు” అని అన్నాడు.
ప్రజలు యిది విని, “అలా ఎన్నటికి జరుగ
కూడదు” అని అన్నారు. [17]యేసు వాళ్ళవైపు సూటిగా
చూసి మరి అలాగైతే లేఖనాల్లో వ్రాయబడిన ఈ
వాక్యానికి అర్థమేమిటి:

> 'పనికి రానిదని ఇళ్ళుకట్టేవాళ్ళు పారవేసిన
> రాయి ముఖ్యమైన రాయి అయింది?'
> *కీర్తన 118:22*

[18]ఆ రాయిమీద ఎవరు పడతారో వాళ్ళు ముక్కలై
పోతారు. ఆ రాయి ఎవరి మీద పడుతుందో వాళ్ళు
నలిగి పోతారు" అని అన్నాడు.
[19]శాస్త్రులు, ప్రధానయాజకులు ఈ ఉపమానం
తమను ఉద్దేశించి చెప్పిందని గ్రహించి ఆయన్ని బంధిం
చటానికి వెంటనే ప్రయత్నించారు. కాని ప్రజల్ని చూసి
భయపడి పోయారు.

చక్రవర్తికి పన్నులు చెల్లించటం

(*మత్తయి 22:15-22; మార్కు 12:13-17*)

[20]వాళ్ళు సరియైన అవకాశం కోసం ఎదురు
చూడసాగారు. కనుక వాళ్ళు తమ వాళ్ళను కొందర్ని
రహస్యంగా ఆయన దగ్గరకు పంపారు. వాళ్ళు మంచి
వాళ్ళుగా నటిస్తూ యేసు చెప్పిన విషయాల్లో ఏదైనా
తప్పు పట్టి ఆయన్ని ఆ ప్రాంతం యొక్క రాజ్యాధి
కారికి అప్పగించటానికి ప్రయత్నించసాగారు. ఆ రాజ్యా
ధికారికి శిక్షించటానికి అధికారం ఉంది. [21]ఒక రోజు
వాళ్ళు యేసుతో, "బోధకుడా! మీరు సత్యం మాట్లా
డుతారు. సత్యం బోధిస్తారు. పక్షపాతం చూపరు. దేవుని
మార్గాన్ని ఉన్నది ఉన్నట్లు బోధిస్తారని మాకు తెలుసు.
[22]మరి మేము చక్రవర్తికి పన్నులు కట్టాలా వద్దా?"
అని అడిగారు. [23]వాళ్ళ పన్నాగం గమనించి [24]యేసు,
"ఒక దేనారా చూపండి. దాని మీద ఎవరి బొమ్మవుంది?
ఎవరి పేరు ఉంది" అని అడిగాడు.

"చక్రవర్తిది" అని వాళ్ళుసమాధానం చెప్పారు.
[25]ఆయన అలాగైతే, "చక్రవర్తికి చెందింది చక్రవ
ర్తికి యివ్వండి. దేవునికి చెందింది దేవునికి యివ్వండి"
అని అన్నాడు.
[26]ఆయన అక్కడ ప్రజల సమక్షంలో చెప్పిన ఈ
సమాధానంలో వాళ్ళు ఏ తప్పూ పట్టలేకపోయారు.
పైగా వాళ్ళాయన సమాధానానికి ఆశ్చర్యపడి మౌనం
వహించారు.

బ్రతికి రావటం

(*మత్తయి 22:23-33; మార్కు 12:18-27*)

[27]చనిపొయ్యాక మళ్ళీ బ్రతికిరారని వాదించే సద్దూ
కయ్యుల తెగకు చెందిన కొందరు యేసు దగ్గరకు
వచ్చి ఈ విధంగా ప్రశ్నించారు: [28]"బోధకుడా! మోషే
'ఒక వ్యక్తి సంతానం లేకుండా మరణిస్తే అతని సోదరుడు
ఆ చనిపోయిన వానికి సంతానం కలుగ చేయటానికి
అతని భార్యను వివాహం చేసుకోవాలి' అని వ్రాశాడు.
[29]ఒకప్పుడు ఏడుగురు సోదరులుండే వారు. మొదటి
వాడు పెళ్ళి చేసుకొని సంతానం లేకుండా మరణిం
చాడు. [30]రెండవవాడు ఆమెను పెళ్ళి చేసుకొని మరణిం
చాడు. [31]మూడవవాడును ఆమెను పెళ్ళి చేసుకొ
న్నాడు. అదేవిధంగా ఆ ఏడుగురు సోదరులు సంతానం
లేకుండా మరణించారు. [32]చివరకు ఆమెకూడా మర
ణించింది. [33]మరణించిన వాళ్ళందరూ బ్రతికి వచ్చిన
ప్పుడు ఆమెను ఆ ఏడుగురూ పెళ్ళి చేసుకొంటారు
గనుక ఆమె ఎవరి భార్య అవుతుంది?" అని అడిగారు.
[34]యేసు, "ఈ భూమ్మీద వాళ్ళు పెళ్ళిళ్ళు చేస్తారు.
చేసుకొంటారు. [35]పరలోకమునకు పునరుత్థానమగు
టకు అర్హత ఉన్నవాళ్ళు అనంత జీవితం పొంది
రానున్న కాలంలో జీవిస్తారు. అప్పుడు వాళ్ళు పెళ్ళిళ్ళు
చేసుకోరు, చెయ్యరు. [36]వాళ్ళు దేవదూతల వలె,
దేవుని కుమారులవలె ఉంటారు. కనుక వారిక చావరు.
వాళ్ళు మరణాన్ని జయించి బ్రతికి వచ్చిన వాళ్ళు
కనుక దేవుని సంతానంగా పరిగణింపబడతారు.
[37]మండుచున్న పొదను గురించి వ్రాస్తూ, 'ప్రజలు
చావునుండి బ్రతికింపబడతారు' అని మోషే సూచిం
చాడు. ఎందుకంటే, అతడు ప్రభువును గురించి ప్రస్తా
విస్తూ 'ప్రభువు అబ్రాహాముకు, ఇస్సాకుకు, యాకో
బుకు దేవుడు' * అని వ్రాసాడు. [38]ప్రభువు చనిపోయిన
వాళ్ళకు దేవుడు కాదు. ఆయన సజీవంగా ఉన్నవాళ్ళకే
దేవుడు. ఆయన అందర్ని జీవిస్తున్న వాళ్ళుగా పరి
గణిస్తాడు" అని అన్నాడు.
[39]కొందరు శాస్త్రులు, "బోధకుడా! చక్కగా
చెప్పారు" అని అన్నారు. [40]ఆ తదుపరి ఆయన్ని
ప్రశ్నించటానికి ఎవరికీ ధైర్యం చాలలేదు.

క్రీస్తు దావీదు కుమారుడా?

(*మత్తయి 22:41-46; మార్కు 12:35-37*)

[41]ఆ తర్వాత యేసు వాళ్ళతో, "క్రీస్తు దావీదు
కుమారుడని వాళ్ళు ఎందుకు అంటున్నారు?
[42-43]దావీదు, తన కీర్తనలో ఈ విధంగా వ్రాశాడు
కదా!

> 'ప్రభువు నా ప్రభువుతో: నేను నీ శత్రువుల్ని
> నీ పాదపీఠంగా చేసేవరకూ నా కుడి
> వైపు కూర్చో'
> *కీర్తన 110:1*

[44]దావీదు ఆయన్ని 'ప్రభూ!' అని అన్నాడు కదా!
అలాంటప్పుడు ఆయన దావీదు కుమారుడెట్లా
ఔతాడు?" అని అన్నాడు.

'ప్రభువు ... దేవుడు' నిర్గమ. 3:6.

శాస్త్రుల్ని విమర్శించటం
(*మత్తయి 23:1-36; మార్కు 12:38-40;*
లూకా 11:37-54)

45ప్రజలు యేసు చెబుతున్న విషయాలు వింటూ
అక్కడే ఉన్నారు. ఆయన తన శిష్యులకు ఈ విధంగా
చెప్పాడు: 46“శాస్త్రుల విషయంలో జాగ్రత్తగా ఉండండి.
నిండుగా అంగీలువేసుకొని తిరగాలి అంటే వారికి చాలా
యిష్టం. సంతలో నడుస్తున్నప్పుడు ప్రజలు దండాలు
పెడితే సంతసిస్తారు. విందుకు వెళ్ళినప్పుడు, సమాజ
మందిరానికి వెళ్ళినప్పుడు ముఖ్యమైన స్థానాల్లో
కూర్చోవటానికి ప్రాకులాడుతారు. 47వితంతువుల్ని
మోసం చేసి వాళ్ళ ఇళ్ళు దోచుకుంటారు. కాని పైకి
మాత్రం చాలాసేపు ప్రార్థనలు చేస్తూవుంటారు.
అలాంటి వాళ్ళను దేవుడు తీవ్రంగా శిక్షిస్తాడు.”

విధవరాలు ఇచ్చిన కానుక
(*మార్కు 12:41-44*)

21 యేసు చుట్టూ చూసాడు. ధనవంతులు
హుండీలో కానుకలు వేయటం ఆయన గమ
నించాడు. 2అతి పేదరాలైన ఒక వితంతువు రెండు
పైసాలు హుండీలో వెయ్యటం కూడా ఆయన గమ
నించాడు. 3ఆయన, “నేను చెప్పేదేమిటంటే ఈ బీద
వితంతువు అందరికన్నా ఎక్కువ ఆ హుండీలో వేసింది.
4యితర్లు తమ దగ్గరున్న సంపద నుండి కొంత
మాత్రమే కానుకగా వేసారు. కాని ఆమె తాను జీవించ
టానికి దాచుకొన్నదంతా ఆ హుండీలో వేసింది” అని
అన్నాడు.

మందిరం నాశనమౌతుందని యేసు చెప్పటం
(*మత్తయి 24:1-14; మార్కు 13:1-13*)

5ఆయన శిష్యుల్లో కొందరు ఆ మందిరానికి చెక్క
బడిన రాళ్ళ అందాన్ని గురించి, ప్రజలు యిచ్చిన
కానుకలతో చేసిన అలంకరణను గురించి మాట్లాడు
కొంటూ ఉన్నారు.
6కాని యేసు, “మీరిక్కడ చూస్తున్నవన్నీ రాయి
మీద రాయి నిలువకుండా నేలమట్టమై పొయ్యే
సమయం వస్తుంది” అని అన్నాడు.
7వాళ్ళు, “అయ్యా! యివి ఎప్పుడు సంభవిస్తాయి!
ఇవి జరుగబోయేముందు ఎలాంటి సూచనలు
కనిపిస్తాయి” అని అడిగారు.
8ఆయన, “జాగ్రత్త! మోసపోకండి. నా పేరిట
అనేకులు వచ్చి, ‘నేనే ఆయన్ని అని, కాలం సమీపిం
చింది’ అని అంటారు. వాళ్ళను అనుసరించకండి.
9యుద్ధాల్ని గురించి, తిరుగుబాట్లను గురించి వింటే
భయపడకండి. ఇవన్నీ ముందు జరిగి తీరవలసిందే.
కాని అంతం అప్పుడే రాదు” అన్నాడు.
10ఆ తర్వాత ఆయన వాళ్ళతో, “దేశం దేశంతో,
రాజ్యం రాజ్యంతో యుద్ధం చేస్తుంది. 11అన్నిచోట్లా
తీవ్రమైన భూకంపాలు, కరువులు, రోగాలు సంభవి
స్తాయి. ఎన్నో భయంకరమైన సంఘటనలు జరుగు
తాయి. ఆకాశంలో భయంకర గుర్తులు కనిపిస్తాయి.
12“కాని యివన్నీ జరుగక ముందే యూదులు
మిమ్మల్ని బంధించి, హింసించి సమాజమందిరాలకు
అప్పగిస్తారు. ఆ సమాజ మందిరాల అధికారులు
మిమ్మల్ని కారాగారంలో పడవేస్తారు. రాజుల ముందు,
రాజ్యధికారుల ముందు నిలబెడతారు. ఇవన్నీ నాపేరు
కారణంగా జరుగుతాయి. 13తద్వారా వాళ్ళకు
సువార్తను గురించి చేప్పే అవకాశం మీకు కలుగుతుంది.
14వాళ్ళ సమక్షంలో మిమ్మల్ని మీరు సమర్థించు
కోవటానికి సిద్ధం కారాదని మీ మనస్సులో నిర్ణయించు
కోండి. 15ఎందుకంటే సరియైన సమయానికి మాట్లాడ
టానికి అవసరమైన పదాన్ని నేను మీకు అందిస్తాను.
కావలసిన జ్ఞానం యిస్తాను. మీ ప్రతివాదులు మీ
మాటల్ని ఖండించకుండా ఉండేటట్లు చేస్తాను.
వాళ్ళలో తిరిగి వాదించే శక్తి లేకుండా చేస్తాను. 16మీ
తల్లి తండ్రులు, సోదరులు, బంధువులు, మిత్రులు
మీకు ద్రోహం చేస్తారు. మీలో కొందర్ని చంపి వేస్తారు.
17నా కారణంగా ప్రజలందరూ మిమ్మల్ని ఏవగించు
కొంటారు. 18కాని మీ తల మీదనున్న ఒక్కవెంట్రుక
కూడా రాలిపోదు. 19సహనంతో ఉండండి. అప్పుడే
మిమ్మల్ని మీరు వీటన్నిటియందు విశ్వాసం ద్వారా
రక్షించుకో గలుగుతారు.

యేసు యెరూషలేము నాశనమౌతుందని చెప్పటం
(*మత్తయి 24:15-21; మార్కు 13:14-19*)

20“యెరూషలేము చుట్టూ సైన్యాలు చూసి
నప్పుడు అది నాశనమయ్యే రోజులు వచ్చాయని
గ్రహించండి. 21అప్పుడు యూదయలో ఉన్న మీరు
పరుగెత్తి కొండల మీదికి వెళ్ళండి. పట్టణంలో ఉన్న
వాళ్ళు అక్కడి నుండి వెళ్ళిపొండి. గ్రామాల్లో ఉన్న
వాళ్ళు పట్టణాల్లోకి వెళ్ళకండి. 22ఇది శిక్షా సమయం.
ఇదివరకు లేఖనాల్లో వ్రాసినవన్నీ నిజంకానున్న
సమయం. 23ఆ రోజుల్లో గర్భిణీ స్త్రీలకు, పురిటి
స్త్రీలకు ఎంత కష్టం కలుగుతుందో కదా! ఈ దేశానికి
పెద్ద దుఃఖంకలుగనున్నది. దేవుడు తన కోపాన్ని ఈ
దేశంపై చూపనున్నాడు. 24కొందరు కత్తికి బలి
అవుతారు. మరి కొందరు ఖైదీలుగా యితర దేశాలకు
తీసుకు వెళ్ళబడతారు. యూదులుకాని వాళ్ళ కాలం
ముగిసేదాకా వాళ్ళు యెరూషలేమును అణగత్రొక్కి
ఉంచుతారు.
25“సూర్యునిలో, చంద్రునిలో, నక్షత్రాల్లో సూచ
నలు కన్పిస్తాయి. సముద్రాల రోదనకు, తీవ్రమైన
అలలకు దేశాలు భయపడి కలవరం చెందుతాయి.

26రానున్న ఘోరాన్ని తలంచుకొని ప్రజలు భయంతో
మూర్ఛపోతారు. ఆకాశపు జ్యోతులు గతి తప్పుతాయి.
27అప్పుడు శక్తితో, గొప్ప తేజస్సుతో మేఘం మీద
మనుష్యకుమారుడు రావటం వాళ్ళు చూస్తారు. 28ఇవి
జరగటం మొదలైనప్పుడు లేచి మీ తలలెత్తి చూడండి.
అంటే మీకు రక్షణ దగ్గరకు వచ్చిందని అర్థం” అని
అన్నాడు.

చెట్ల ఉపమానం

(*మత్తయి 24:32-35; మార్కు 13:28-31*)

29ఆయన వాళ్ళకు ఈ ఉపమానం చెప్పాడు: “ఆ
అంజూరపు చెట్టును చూడండి. అంతెందుకు;
చెట్లన్నిటిని చూడండి. 30చెట్టు చిగురు వేయగానే
ఎండాకాలం దగ్గరకు వచ్చిందని గ్రహిస్తారు 31అదే
విధంగా ఈ సంఘటనలు జరగటం చూసి నప్పుడు
దేవుని రాజ్యం దగ్గరకు వచ్చిందని గ్రహించండి.
32“ఇది నిజం. ఇవన్నీ సంభవించేవరకు ఈ
తరంవాళ్ళు గతించరు. 33ఆకాశం, భూమి గతించి
పోవచ్చుకాని నామాటలు చిరకాలం నిలిచి పోతాయి.

అన్ని వేళలా సిద్ధంగా ఉండండి

34“జాగ్రత్త! విందులు, వినోదాలు చేసుకొంటూ
త్రాగుబోతులై జీవించకండి. ప్రాపంచిక విషయాల్లో
మునిగిపోకండి. అలా చేస్తే మీ బుద్ధి పని చెయ్యటం
మానేస్తుంది. అప్పుడు ఆ దినం మీరు సిద్ధంగా లేన
ప్పుడు వచ్చి మీ మీద పడుతుంది. 35అది ప్రపంచం
మీదికంతా వస్తుంది. 36అన్ని వేళలా జాగ్రత్తగా ఉండండి.
ఈ దుర్ఘటనలనుండి తప్పించుకొనే శక్తి, మనుష్య
కుమారుని సమక్షంలో నిలబడగలిగే శక్తి కలగాలని
ప్రార్థించండి”
37యేసు ప్రతి రోజు మందిరంలో బోధిస్తూ
ఉండేవాడు. ప్రతిరాత్రి ఒలీవలకొండ మీదికి వెళ్ళి గడిపే
వాడు. 38ప్రజలందరు ఆయన బోధనలు వినాలని
తెల్లవారుఝామునే మందిరానికి వెళ్ళేవాళ్ళు.

యేసును చంపటానికి కుట్ర

(*మత్తయి 26:1-5, 14-16; మార్కు 14:1-2, 10-11;*
యోహాను 11:45-53)

22 పులవకుండా రొట్టెలు చేసే పండుగ దగ్గరకు
వచ్చింది. దాన్ని “పస్కా” అనే వాళ్ళు.
2ప్రజల్లో ఉన్న విశ్వాసం చూసి ప్రధాన యాజకులు,
శాస్త్రులు భయపడి పోయారు. వాళ్ళు ఏదో ఒక విధంగా
యేసును చంపాలని ప్రయత్నం చేయసాగారు.
3పన్నెండు మందిలో ఒకడైన ఇస్కరియోతు
అనబడే యూదాలో సాతాను ప్రవేశించాడు. 4యూదా
ప్రధానయాజకులను, ముఖ్య ద్వార పాలకుల్ని కలుసు
కొని తాను ఏవిధంగా యేసును వాళ్ళకప్ప గించగలడో
చర్చించాడు. 5యూదా చెప్పింది విని ప్రధాన
యాజకులు ఆనందించారు. యేసును అప్పగిస్తే
అతనికి కొంత డబ్బు యిస్తామని వాళ్ళు చెప్పారు.
6అతడు దానికి అంగీకరించి ప్రజలు లేనప్పుడు
యేసును వాళ్ళకప్పగించాలనుకొని మంచి సమయం
కోసం ఎదురు చూడసాగాడు.

చివరి భోజనం

(*మత్తయి 26:17-25; మార్కు 14:12-21;*
యోహాను 13:21-30)

7పులవకుండా రొట్టెలు చేసే పండుగ వచ్చింది.
ఆ రోజు పస్కా గొఱ్ఱె పిల్లను బలి ఇచ్చే వాళ్ళు.
8యేసు పేతురు, యోహానులతో, “వెళ్ళి పస్కా
పండుగ భోజనం సిద్ధం చెయ్యండి” అని చెప్పాడు.
9వాళ్ళు, “ఎక్కడ సిద్ధం చెయ్యమంటారు?” అని
అడిగారు. 10ఆయన, “మీరు పట్టణంలోకి ప్రవేశిస్తుంటే
నీళ్ళ కడవ ఎత్తుకొని వెళ్తున్న వాడొకడు కనిపిస్తాడు.
అతణ్ణి అనుసరించి అతడు ఏ యింట్లోకి వెళ్తాడో ఆ
యింట్లోకి వెళ్ళండి. 11ఆయింటి యజమానితో, ‘మా
బోధకుడు తన శిష్యులతో కలిసి పస్కా భోజనం
చెయ్యాలి. కనుక అతిథులుండే గది ఎక్కడుందో
మాకు చూపండి’ అని అతనితో అనండి. 12అతడు
మీకు మేడ మీద ఉన్న ఒక విశాలమైన గది చూపిస్తాడు.
ఆ గదిలో అన్ని సౌకర్యాలు ఉంటాయి. పస్కా భోజనం
అక్కడ తయారు చెయ్యండి.”
13వాళ్ళు వెళ్ళి, అన్నీ యేసు చెప్పిన విధంగా
ఉండటం గమనించారు. అక్కడ వాళ్ళు పస్కా పండుగ
భోజనం తయారు చేసారు.
14భోజనం చేసే సమయం దగ్గరకు వచ్చింది.
యేసు, ఆయన అపొస్తలులు భోజనానికి కూర్చు
న్నారు. 15ఆయన వాళ్ళతో, “నేను చనిపోకముందే
మీతో కలిసి ఈ పస్కా భోజనము చెయ్యాలని ఎంతో
ఆశ పడ్డాను. 16ఎందుకంటే దేవుని రాజ్యంలో ఈ
పస్కా భోజనమునకు ఉన్న నిజమైన అర్థం నెరవేరు
తుంది. అంతదాకా ఈ భోజనం మళ్ళీ చెయ్యను”
అని అన్నాడు. 17ఆయన గిన్నె తీసుకొని దేవునికి
కృతజ్ఞతలు చెప్పి, “ఇది తీసుకొని మీ మధ్య
పంచుకొండి. 18ఎందు కంటే దేవుని రాజ్యం
వచ్చేవరకు నేను ద్రాక్షతో చేసిన ఈ పానీయం మళ్ళీ
త్రాగనని మీతో చెబుతున్నాను” అని అన్నాడు.
19ఆ తర్వాత ఒక రొట్టె తీసుకొని దేవునికి కృతజ్ఞ
తలు చెప్పి దాన్ని త్రుంచి వాళ్ళకిస్తూ, “ఇది నా
శరీరం. మీకోసం యివ్వబడింది. నా జ్ఞాపకార్థం యిది
చెయ్యండి” అని అన్నాడు. 20అదే విధంగా భోజనం
అయ్యాక ఆయన గిన్నె తీసుకొని, “ఇది నా రక్తంతో
చేసిన క్రొత్త నిబంధన. నేను ఈ రక్తాన్ని మీకోసం
చిందిస్తున్నాను.”

[21]“నాకు ద్రోహం చేయబోతున్నవాడు నాతో
యిక్కడ భోజనానికి కూర్చొని ఉన్నాడు. [22]దేవుడు
నిర్ణయించినట్లు మనుష్యకుమారుడు మరణించ బోతు
న్నాడు. ఆయనకు ద్రోహం చేసిన వానికి శిక్ష తప్పదు”
అని అన్నాడు.
[23]వాళ్ళు తమలో, “ఎవరీపని చేస్తారా?” అని
పరస్పరం ప్రశ్నించుకొన్నారు.

ఎవరు గొప్ప

[24]ఆ తర్వాత వాళ్ళలో ‘ఎవరుగొప్ప’ అన్న విష
యంపై వాదన మొదలైంది. [25]యేసు వాళ్ళతో,
“యూదులుకాని వాళ్ళను వాళ్ళ రాజులు క్రూరంగా
పాలిస్తారు. అధికారంలో ఉన్నవాళ్ళు తమను పొగడమని
ప్రజల్ని ఒత్తిడి చేస్తారు. [26]కాని మీరు అలా ఉండ
కూడదు. మీలో అందరికన్నా గొప్పవాడు అందరికన్నా
చిన్నవానిలా మెలగాలి. నాయకుడు సేవకునిలా
ఉండాలి. [27]ఎవరు గొప్ప? భోజనానికి కూర్చొన్నవాడా
లేక భోజనం వడ్డించేవాడా? భోజనానికి కూర్చొన్న
వాడేకదా! కాని నేను మీ సేవకునిలా ఉంటున్నాను.
[28]“మీరు నా కష్టసమయాల్లో నా వెంట ఉన్న
వాళ్ళు. [29]కనుక నా తండ్రి నాకు రాజ్యాన్ని అప్పగించి
నట్లు నేను మీకు రాజ్యాన్ని అప్పగిస్తాను. [30]అప్పుడు
మీరు నా రాజ్యంలో నాతో కలిసి కూర్చొని తింటారు.
సింహాసనాలపై కూర్చుని పండ్రెండు వంశాల వారిపై
తీర్పు చేస్తారు.

పేతురు తనను నిరాకరిస్తాడని యేసు చెప్పటం

*(మత్తయి 26:31-35; మార్కు 14:27-31;
యోహాను 13:36-38)*

[31]“సీమోనూ! సీమోనూ! మిమ్మల్ని గోధుమలు
చెరిగినట్లు చెరిగి పరీక్షించటానికి సైతాను అనుమతి
పొందాడు. [32]కాని సీమోనూ! నీలో ఉన్న విశ్వాసం
సన్నగిల్ల రాదని నేను ప్రార్థించాను. నీ విశ్వాసం మళ్ళీ
బలపడినప్పుడు నీ సోదరుల విశ్వాసాన్ని గట్టి పరుచు”
అని అన్నాడు.
[33]కాని సీమోను, “ప్రభూ! మీ వెంట కారాగారానికి
రమ్మన్నా, చనిపొమ్మన్నా సిద్ధమే!” అని సమాధానం
చెప్పాడు.
[34]యేసు, “పేతురూ! నేను చెప్పేది విను. ఈ
రోజు కోడి కూయక ముందే నేనెవరినో నీకు తెలియ
దని మూడు సార్లంటావు” అని అన్నాడు.

రానున్న కష్టాలు

[35]ఆ తర్వాత యేసు, “నేను మిమ్మల్ని డబ్బు
దాచుకొనే సంచీ, చేతి సంచీ, చెప్పుల జోళ్ళూ
లేకుండా పంపినప్పుడు మీ అవసరాలు తీరలేదా?”
అని అడిగాడు.
“తీరాయి” అని వాళ్ళు సమాధానం చెప్పారు.
[36]యేసు వాళ్ళతో, “ఇప్పుడు మీ దగ్గర డబ్బులు
దాచుకొనే సంచి ఉంటే దాన్ని మీ వెంట తీసుకెళ్ళండి.
మీ దగ్గర కత్తి లేకుంటే మీ వస్త్రాన్ని అమ్మి కత్తి
కొనండి. [37]లేఖనాల్లో

‘అతడు నేరస్థునిగా పరిగణింపబడ్డాడు.’
యెషయా 53:12

అని వ్రాయబడి ఉంది. అది నా విషయంలో నిజ
మౌతుంది. ఔను! అది యిప్పుడు నా విషయంలో
నిజమౌతుంది!” అని అన్నాడు.
[38]శిష్యులు ఆయనతో, “ఇదిగో ప్రభూ! యిక్కడ
రెండు కత్తులున్నాయి” అని అన్నారు.
“ఆ విషయం ఇకచాలించండి” అని ఆయన
అన్నాడు.

ఒలీవల కొండ మీద ప్రార్థించటం

(మత్తయి 26:36-46; మార్కు 14:32-42)

[39]“అలవాటు ప్రకారం యేసు ఒలీవల కొండ మీదికి
వెళ్ళటానికి బయలుదేరాడు. ఆయన శిష్యులు
ఆయన్ని అనుసరించారు. [40]అక్కడికి చేరుకొన్నాక
వాళ్ళతో, మీరు శోధనలో పడకుండ ఉండటానికి
ప్రార్థించాలి” అని అన్నాడు.
[41]ఆయన వాళ్ళనుండి రాయి విసిరినంత దూరం
వెళ్ళి, మోకరిల్లి ఈ విధంగా ప్రార్థించాడు: [42]“తండ్రీ!
నీ కిష్టమైతే ఈ గిన్నె నా నుండి తీసివెయ్యి. కాని
నెరవేరవలసింది నా యిచ్ఛ కాదు; నీది.” [43]అప్పుడు
ఒక దేవదూత పరలోకంలోనుండి వచ్చి ఆయనకు
శక్తి నివ్వటానికి ప్రత్యక్షమైనాడు. [44]ఆయన ఆవేదనతో
యింకా తీవ్రంగా దేవుణ్ణి ప్రార్థించాడు. నేలమీద
పడ్తున్న ఆయన చెమట చుక్కలు రక్తపు చుక్కల్లా
ఉన్నాయి.*
[45]ప్రార్థించటం ముగించాక ఆయన తన శిష్యుల
దగ్గరకు వెళ్ళాడు. దుఃఖం వల్ల అలసిపోయి వాళ్ళు
నిద్రిస్తూ ఉన్నారు. [46]వాళ్ళతో, “ఎందుకు పడుకు
న్నారు? లేచి మీరు శోధింపబడకూడదని ప్రార్థించండి”
అని అన్నాడు.

యేసును బంధించటం

*(మత్తయి 26:47-56; మార్కు 14:43-50;
యోహాను 18:3-11)*

[47]ఆయనింకా మాట్లాడుతుండగా ప్రజల గుంపు
ఒకటి అక్కడికి వచ్చింది. పన్నెండుమందిలో ఒకడైన

వచనము 43,44 కొన్ని ప్రాచీన గ్రీకు ప్రతులలో
ఈ వాక్యాలు లేవు.

యూదా అన్నవాడు అందరి కన్నా ముందు ఉన్నాడు.
వాడు యేసును ముద్దు పెట్టుకోవటానికి ఆయన
దగ్గరకు వెళ్ళాడు.
48కాని యేసు వానితో, “యూదా! ముద్దు పెట్టు
కొని దేవుని కుమారునికి ద్రోహం చెయ్యాలని నీ
ఉద్దేశ్యమా?” అని అడిగాడు. 49యేసు శిష్యులు జరుగ
బోయే సంఘటనను గ్రహించారు. వాళ్ళు, “ప్రభూ!
మా కత్తులతో వాళ్ళను నరకమంటారా?” అని అడి
గారు. 50ఇంతలో ఆయన శిష్యుల్లో ఒకడు తన కత్తి
దూసి ప్రధానయాజకుని సేవకుని యొక్క కుడిచెవి
నరికి వేశాడు.
51యేసు, “ఆపండి” అని అంటూ ఆ సేవకుని
చెవి తాకి అతనికి నయం చేశాడు.
52ఆ తర్వాత యేసు తనను బంధించటానికి వచ్చిన
ప్రధానయాజకులతో, మందిరం యొక్క ముఖ్య
ద్వారపాలకులతో, పెద్దలతో ఈ విధంగా అన్నాడు:
“నేనొక దొంగనైనట్లు మీరు కత్తులతో, కర్రలతో
రావలసిన అవసరమేమొచ్చింది? 53నేను మీతోపాటు
ప్రతీరోజు ఆలయంలో ఉన్నాను. కాని మీరు అప్పుడు
నన్ను బంధించలేదు. ఇది మీ ఘడియ. సైతాను
శక్తులు రాజ్యం చేస్తున్న ఘడియ.”

పేతురు యేసు తనకు తెలియదనటం

(మత్తయి 26:57-58, 69-75; మార్కు 14:53-54, 66-72; యోహాను 18:12-18, 25-27)

54యేసును బంధించి ప్రధాన యాజకుని యింటికి
తీసుకొని వెళ్ళారు. పేతురు కొంత దూరంలో ఉండి
వాళ్ళను అనుసరించాడు. 55వాళ్ళు పెరటి మధ్య
చలిమంటలు వేసి చుట్టూరా కూర్చొన్నారు. పేతురు
వచ్చి వాళ్ళతో సహా కూర్చున్నాడు. 56ఒక పనిపిల్ల
ఆ మంటల వెలు తురులో పేతురు అక్కడ కూర్చుని
ఉండటం గమనించింది. దగ్గరకు వచ్చి అతణ్ణి చూస్తూ,
“ఇతడు కూడా యేసుతో ఉన్నాడు” అని అనింది.
57కాని పేతురు అది నిజంకాదంటూ, “ఆయనె
వరో నాకు తెలియదు అమ్మాయి!” అని అన్నాడు.
58కొంత సేపయ్యాక మరొకడు అతణ్ణి చూసి, “నీవు
కూడా వాళ్ళలో ఒకడివి” అని అన్నాడు.
“నేను వాళ్ళలో ఒకణ్ణి కాదు” అని సమాధానం
చెప్పాడు.
59ఒక గంట తర్వాత యింకొకడు, “ఇతడు గలి
లయ దేశస్థుడు. కనుక తప్పక అతనితో ఉన్నవాడే!”
అని అన్నాడు.
60“అయ్యా! మీరేం మాట్లాడుతున్నారో నాకు
తెలియదు” అని పేతురు సమాధానం చెప్పాడు.
అతడీ మాటలంటుండగానే కోడి కూసింది.
61ప్రభువు అటువైపు మళ్ళీ సూటిగా పేతురు వైపు
చూశాడు. అప్పుడు ప్రభువు, “ఈ రోజు కోడి కూయక
ముందే నేనెవరినో తెలియదని మూడుసార్లంటావు”
అని అన్న మాటలు పేతురుకు జ్ఞాపకం వచ్చాయి.
62పేతురు బయటకు వెళ్ళి భోరున ఏడ్చాడు.

భటులు యేసును హేళన చెయ్యటం

(మత్తయి 26:67-68; మార్కు 14:65)

63-64యేసును కాపలా కాస్తున్న వాళ్ళు ఆయన్ని
హేళన చేస్తూ కొట్టటం మొదలు పెట్టారు. ఆయన
కళ్ళకు బట్టకట్టి, “నిన్నెవరు కొట్టారో దివ్యదృష్టితో
చూసి చెప్పు!” అని ఆయన్ని కవ్వించి అడిగారు.
65అవమానిస్తూ ఎన్నెన్నో మాటలు అన్నారు.

మహాసభ సమక్షంలో యేసు

(మత్తయి 26:59-66; మార్కు 14:55-64; యోహాను 18:19-24)

66సూర్యోదయం కాగానే యూదుల పెద్దలు,
ప్రధానయాజకులు, శాస్త్రులు సమావేశమయ్యారు.
వాళ్ళు యేసును మహాసభ ముందుకు పిలుచుకు
వచ్చారు. 67మహాసభ సభ్యులు, “నీవు క్రీస్తువైనట్లైతే
మాతో చెప్పు” అని అన్నారు.
యేసు, “నేను చెబితే మీరు నమ్మరు. 68నేను
అడిగితే మీరు చెప్పరు. 69కాని యిప్పటినుండి మనుష్య
కుమారుడు సర్వశక్తిసంపన్నుడైన దేవుని యొక్క కుడి
వైపున కూర్చుంటాడు” అని సమాధానం చెప్పాడు.
70వాళ్ళు, “నీవు దేవుని కుమారునివా?” అని
అడిగారు. ఆయన, “మీరన్నది నిజం” అని అన్నాడు.
71ఆ తదుపరి వాళ్ళు, “మనకిక ఇతర సాక్ష్యాలు
ఎందుకు? స్వయంగా అతని నోటినుండే విన్నాము”
అని అన్నారు.

పిలాతు సమక్షంలో యేసు

(మత్తయి 27:1-2, 11-14; మార్కు 15:1-5; యోహాను 18:28-38)

23 మహాసభ సభ్యులందరూ లేచి యేసును
పిలాతు ముందుకు పిలుచుకు వచ్చి, 2“ఇతడు
మన దేశాన్ని తప్పుదారి పట్టించటం మేము గమనిం
చాము. చక్రవర్తికి పన్నులు కట్టరాదని, తాను క్రీస్తునని,
రాజునని చెప్పుకుంటున్నాడు” అని ఫిర్యాదు చేసారు.
3ఇది విని పిలాతు యేసుతో, “నీవు యూదుల
రాజువా?” అని అడిగాడు.
“ఔను, మీరన్నది నిజం!” అని యేసు సమాధానం
చెప్పాడు.
4ఆ తర్వాత పిలాతు ప్రధాన యాజకులతో,
ప్రజలతో, “ఇతనికి శిక్ష విధించటానికి నాకు ఏ కారణం
కనిపించటం లేదు” అని అన్నాడు.
5కాని వాళ్ళు, “ఇతడు తన బోధనలతో యూదయ
ప్రాంతంలో ఉన్న ప్రజలనందరిని పురికొలుపు

చున్నాడు. ఇది యితడు గలిలయలో ప్రారంభించి
యిక్కడి దాకా వచ్చాడు” అని మళ్ళీ మళ్ళీ అన్నారు.

హేరోదు సమక్షంలో యేసు

6ఇది విని పిలాతు వాళ్ళను, “అతడు గలిలయ
దేశస్థుడా?” అని అడిగాడు. 7యేసు, హేరోదు పాలి
స్తున్న ప్రాంతానికి చెందినవాడని తెలుసుకొన్న
వెంటనే, పిలాతు ఆయన్ని హేరోదు దగ్గరకు పంపాడు.
అప్పుడు హేరోదు యెరూషలేములో ఉన్నాడు.
8హేరోదుకు చాలాకాలం నుండి యేసును చూడాలని
ఉంది. కనుక ఆయన్ని చూడగానే హేరోదుకు చాలా
ఆనందం కలిగింది. యేసును గురించి విన్నవాటిని
బట్టి ఆయన ఏదైనా మహత్మ్యం చేస్తాడేమోనని
ఆశించాడు. 9అతడు యేసును ఎన్నో ప్రశ్నలు అడి
గాడు. కాని యేసు ఒక్కదానికి కూడా సమాధానం
చెప్పలేదు. 10ప్రధానయాజకులు, శాస్త్రులు యేసుపై
తీవ్రంగా నేరారోపణ చేస్తూ అక్కడే నిలుచొని ఉన్నారు.
11హేరోదు, అతని భటులు యేసును తిరస్కరించి,
హేళన చేస్తూ నవ్వారు. ఆయనకు రాజ దుస్తులు
తొడిగించి తిరిగి పిలాతు దగ్గరకు పంపారు. 12ఆ
రోజు హేరోదు, పిలాతు ఇద్దరూ మిత్రులయ్యారు.
ఆనాటివరకు వాళ్ళు శత్రువులుగా ఉన్నారు.

మరణదండన విధించటం

*(మత్తయి 27:15-26; మార్కు 15:6-15;
యోహాను 18:39-19:16)*

13పిలాతు ప్రధానయాజకుల్ని, పాలకుల్ని,
ప్రజల్ని సమావేశపరిచాడు. 14వాళ్ళతో, “తిరుగు బాటు
చెయ్యటానికి ప్రజల్ని పురికొలుపుతున్నాడని అతణ్ణి
మీరిక్కడికి పిలుచుకు వచ్చారు. మీ సమక్షంలోనే అతణ్ణి
విచారించాము. మీ నేరారోపణలకు నాకు ఏమాత్రం
కారణం కనపడటం లేదు. 15హేరోదుకు కూడా ఏ
తప్పూ కనిపించలేదు. కనుకనే అతణ్ణి తిరిగి మా
దగ్గరకు పంపాడు. మరణ దండన పొందవలసిన నేరం
అతడు చెయ్యలేదని మీరు గమనించారు. 16అందువల్ల
కొన్ని కొరడా దెబ్బలు కొట్టి విడుదల చేస్తాను” అని
అన్నాడు. 17*

18వాళ్ళంతా ఒకే గొంతుతో, “అతణ్ణి చంపండి,
బరబ్బను విడుదల చెయ్యండి” అని కేకలు వేశారు.
19బరబ్బ తాను పట్టణంలో చేసిన యొక తిరుగుబాటు
కారణంగా, హత్య కారణంగా కారాగారంలో ఉన్నాడు.
20యేసును విడుదల చెయ్యాలనే ఉద్దేశ్యంతో పిలాతు
మళ్ళీ విజ్ఞప్తి చేశాడు. 21కాని వాళ్ళు బిగ్గరగా, “అతణ్ణి
సిలువకు వెయ్యండి!” అని కేకలు వేశారు.

22మూడవసారి, పిలాతు వాళ్ళతో ఈ విధంగా
అన్నాడు: “ఎందుకు? అతడేమి నేరం చేశాడు? అతనికి
మరణ దండన విధించటానికి నాకు ఏ కారణం కన్పించ
లేదు. అందువల్ల కొన్ని కొరడా దెబ్బలు కొట్టి విడుదల
చేస్తాను.” అని అన్నాడు.

23కాని, అతణ్ణి సిలువకు వెయ్యమని కేకలు
వేయటం వాళ్ళు మానలేదు. చివరకు వాళ్ళు గెలిచారు.
24పిలాతు వాళ్ళడిగినట్లు చెయ్యటానికి ఒప్పు
కున్నాడు. 25తిరుగుబాటు కారణంగా, హత్య కారణంగా
కారాగారంలో ఉన్న వాళ్ళడిగిన బరబ్బను విడుదల
చేసి యేసును వాళ్ళ కప్పగించాడు.

సిలువకు వెయ్యటం

*(మత్తయి 27:32-44; మార్కు 15:21-32;
యోహాను 19:17-27)*

26వాళ్ళు యేసును తీసుకొని వెళ్తూ, గ్రామం నుండి
పట్టణంలోకి వస్తున్న సీమోను అనే వాణ్ణి పట్టుకొని
అతనిపై సిలువను పెట్టి యేసు వెనుక నడిపించారు.
సీమోను కురేనే గ్రామస్థుడు.

27చాలామంది ప్రజలు యేసు వెనుక నడుస్తూ
ఉన్నారు. వాళ్ళలో కొందరు స్త్రీలు కూడా ఉన్నారు.
వాళ్లు గుండెలు బాదుకుంటూ, ఏడుస్తూ యేసు వెనుక
నడిచారు. 28యేసు వాళ్ళవైపు తిరిగి, “యెరూషలేము
బిడ్డలారా! నా కోసం దుఃఖించకండి. మీకోసం, మీ
సంతానం కోసం దుఃఖించండి. 29‘గొడ్రాళ్ళుగా ఉన్న
స్త్రీలు ధన్యులని, పిల్లలు కనని కడుపులు, పాలివ్వని
స్తనములు ధన్యములైనవి’ అనే రోజులు వస్తాయి.
30అప్పుడు వాళ్ళు పర్వతాలతో తమ మీద పడమని
అంటారు. కొండలతో కూలి తమను కప్పి వేయమని
అడుగుతారు.* 31చెట్టు పచ్చగా ఉన్నప్పుడే ప్రజలు
ఈ విధంగా చేస్తే అది ఎండిపొయ్యాక ఏం చేస్తారు?”
అని అన్నాడు.

32మరణ దండన విధించటానికి, ఇద్దరు నేరస్థుల్ని
కూడా యేసు వెంట తీసుకొని వెళ్తూ ఉన్నారు.
33కల్వరి* అనబడే స్థలాన్ని చేరుకొన్నాక ఆ నేరస్థులు
యిద్దర్నీ ఒకణ్ణి యేసుకు కుడివైపు, మరొకణ్ణి
ఎడమవైపు ఉంచి ముగ్గుర్నీ సిలువకు వేసారు.
34యేసు, “తండ్రీ, వాళ్ళను క్షమించు. వాళ్ళేం చేస్తు
న్నారో వాళ్ళకే తెలియదు” అని అన్నాడు.*

వచనము 17 “కొన్ని గ్రీకు ప్రతులలో 17వ వచనం యిలా చేర్చబడింది: ప్రతి సంవత్సరం పస్కా పండుగ సందర్భంగా ప్రజలకోరికపై ఒక ఖైదీని పిలాతు విడుదల చేయుట ఆనవాయితీ.”

పర్వతాలతో … అడుగుతారు హోషేయా 10:8.

కల్వరి అనగా పుర్రె.

వచనము 34 కొన్ని ప్రాచీన గ్రీకు ప్రతులలో ఈ పదాలు లేవు.

వాళ్ళు చీట్లు వేసి ఆయన దుస్తుల్ని పంచు
కొన్నారు. 35ప్రజలు జరుగుతున్న వాటిని చూస్తూ
నిలబడి ఉన్నారు. పాలకులు ఎగతాళి చేసారు. వాళ్ళు,
“ఇతర్లను రక్షించాడే! తాను దేవుడెన్నుకొన్న వాడైన
ట్లైతే, తాను ‘క్రీస్తు’ అయినట్లైతే తనను తాను రక్షించు
కోనీ!” అని అన్నారు.
36భటులు కూడా దగ్గరకు వచ్చి ఆయన్ని హేళన
చేసారు. వాళ్ళు ఆయనకు పులిసిన ద్రాక్షారసం యిస్తూ
37“నీవు యూదుల రాజువైతే నిన్ను నీవు రక్షించుకో!”
అని ఎగతాళి చేసారు.
38“ఇతడు యూదుల రాజు” అని వ్రాసి సిలువకు
తగిలించారు.
39ఆయనతో సహా సిలువకు వేయబడిన ఒక
నేరస్థుడు, “నీవు క్రీస్తువు కదా! నిన్ను రక్షించుకొని
మమ్మల్ని కూడా రక్షించు!” అని అవమాన పరిచాడు.
40కాని మరొక నేరస్థుడు మొదటి వాణ్ణి గద్దిస్తూ,
“నీవు దేవునికి భయపడవా! నీవు కూడా అదే శిక్ష
అనుభవిస్తున్నావు కదా! మనల్ని శిక్షించటం న్యాయమే.
41మనము చేసిన నేరానికి తగిన శిక్ష అనుభవిస్తున్నాము.
కాని ఆయన ఏ అపరాధమూ చెయ్యలేదు” అని
అన్నాడు.
42ఆ తదుపరి ఆయనతో, “యేసూ! నీవు నీ
రాజ్యం చెయ్యటం మొదలు పెట్టినప్పుడు నన్ను
జ్ఞాపకముంచుకో ” అని అన్నాడు.
43యేసు, “ఇది నిజం, ఈ రోజు నువ్వు నాతో
సహా పరదైసులో* ఉంటావు” అని సమాధానం
చెప్పాడు.
44-45అప్పుడు మధ్యాహ్నం పండ్రెండు గంటల
సమయం. సూర్యుడు ప్రకాశించటం మానేయటం
వల్ల అప్పటినుండి మూడు గంటలదాకా ఆ దేశమంతా
చీకటితో నిండిపోయింది. మందిరంలో ఉన్న తెర
రెండు భాగాలుగా చినిగి పోయింది.
46యేసు బిగ్గరగా, “తండ్రీ! నా ఆత్మను నీ చేతుల్లో
పెడ్తున్నాను” అని అన్నాడు. వెంటనే తన ప్రాణం
వదిలాడు.
47శతాధిపతి జరిగిందిచూసి దేవుణ్ణి స్తుతిస్తూ,
“ఈయన నిజంగా నీతిమంతుడై ఉన్నాడు!” అని
అన్నాడు.
48ఈ దృశ్యం చూడాలని గుమికూడిన ప్రజలు
జరిగినదాన్ని చూసి తమ గుండెలు బాదుకుంటూ
వెళ్ళిపోయారు. 49కాని ఆయనకు తెలిసిన వాళ్ళు,
గలిలయ నుండి ఆయన్ని అనుసరిస్తూ వచ్చిన స్త్రీలు,
యివన్నీ చూస్తూ కొంతదూరంలో నిలుచొని
ఉన్నారు.

పరదైసు చనిపోయిన విశ్వాసుల ఆత్మలు విశ్రాంతి తీసికొనే స్థలం.

యేసును సమాధి చెయ్యటం

(మత్తయి 27:57-61; మార్కు 15:42-47;
యోహాను 19:38-42)

50అరిమతయియ యూదుల గ్రామం. ఆ గ్రామా
నికి చెందిన యోసేపు అనేవాడు అక్కడ ఉన్నాడు.
అతడు మహాసభ సభ్యుడు. 51నీతిమంతుడు, మంచి
వాడు. యోసేపు దేవుని రాజ్యం కొరకు ఎదురు
చూస్తూ ఉన్నాడు. మహాసభ సభ్యులు యేసుకు మరణ
శిక్ష విధించటానికి నిర్ణయించినప్పుడు అతడు ఒప్పు
కోలేదు.52యోసేపు పిలాతు దగ్గరకు వెళ్ళి యేసు
దేహాన్ని తీసుకెళ్ళటానికి అనుమతి పొందాడు. 53అతడు
ఆ దేహాన్ని సిలువ నుండి క్రిందికి దింపి ఒక విలువైన
బట్టలో చుట్టాడు. ఆ తర్వాత దాన్ని తీసుకెళ్ళి
యిదివరకు ఎవర్నీపెట్టని ఒక సమాధిలో ఉంచాడు.
ఆ సమాధి పెద్దరాయి మలచి సిద్ధం చేయబడి ఉంది.
54అది విశ్రాంతిరోజు కొరకు సిద్ధమౌతున్న రోజు.
అది ప్రారంభం అవ్వబోతుంది.
55యేసు వెంట గలిలయనుండి వచ్చిన స్త్రీలు
యోసేపు వెంట వెళ్లి సమాధిని, అతడు ఆ సమాధిలో
యేసు దేహాన్ని ఉంచిన దృశ్యాన్ని చూసారు. 56ఆ
తర్వాత వాళ్ళు యింటికి వెళ్ళి, అత్తరు, సుగంధ
ద్రవ్యాలు సిద్ధం చేసారు.
కాని విశ్రాంతి రోజు ప్రారంభం అయినందువల్ల
వాళ్ళు మోషే శాస్త్రం ప్రకారం ఏ పనీ చేయలేదు.

బ్రతికి రావటం

(మత్తయి 28:1-10; మార్కు 16:1-8;
యోహాను 20:1-10)

24 ఆదివారం తెల్లవారుఝామున ఆ స్త్రీలు తాము
సిద్ధం చేసిన సుగంధ ద్రవ్యాలను తీసుకొని
సమాధి దగ్గరకు వెళ్ళారు. 2సమాధికి ఉన్న రాయి
త్రోసి వేయబడి ఉండటం గమనించి లోపలికి వెళ్ళి
చూసారు. 3అక్కడ వాళ్ళకు యేసు ప్రభువు దేహం
కనిపించ లేదు. 4దీన్ని గురించి వాళ్ళింకా ఆశ్చర్య
పడుతుండగా అకస్మాత్తుగా యిద్దరు వ్యక్తులు ప్రత్యక్షమై
వాళ్ళ ప్రక్కన నిలుచున్నారు. వాళ్ళ దుస్తులు మెరుపు
వలె మెరుస్తూ ఉన్నాయి. 5భయంతో ఆ స్త్రీలు
ముఖాల్ని వంచుకొన్నారు. ఆ దేవదూతలు, “మీరు
బ్రతికి ఉన్నవాని కోసం చనిపోయిన వాళ్ళ మధ్య
ఎందుకు వెతుకుతున్నారు? 6-7ఆయన బ్రతికి,
యిక్కడినుండి వెళ్లి పోయాడు. ఆయన మీతో కలిసి
గలిలయలో ఉన్నప్పుడు, ‘మనుష్యకుమారుడు పాపా
త్ములకు అప్పగింపబడాలి; సిలువ మీద చంప బడాలి.
మూడవ రోజు బ్రతికి రావాలి!’ అని అన్నవిషయం
మీకు జ్ఞాపకం లేదా!” అని అన్నారు. 8అప్పుడు వాళ్ళకు
ఆయన మాటలు జ్ఞాపకం వచ్చాయి.

9-10మగ్దలేనే మరియ, యోహాను, యాకోబుల
తల్లి మరియ, మిగతా స్త్రీలు సమాధినుండి వెళ్ళి ఈ
విషయాలు ఆ పదకొండుగురికి, మిగతా వాళ్ళకు
చెప్పారు. 11ఆ స్త్రీల మాటలకు అర్థం లేదనుకొని
శిష్యులు వాళ్ళమాటలు నమ్మలేదు. 12అయినా
పేతురు లేచి ఆ సమాధి దగ్గరకు పరుగెత్తాడు. లోనికి
తొంగి చూసి, కట్టబడిన వస్త్రాలు అక్కడ పడివుండటం
గమనించాడు. ఏమి జరిగి ఉంటుందా? అని ఆశ్చర్య
పడ్తూ వెళ్ళి పోయాడు.

ఎమ్మాయు దారి

(మార్కు 16:12-13)

13అదేరోజు వాళ్ళలో ఇద్దరు ఎమ్మాయు అనే
గ్రామానికి వెళ్తూవున్నారు. అది యెరూషలేంకు ఏడు
మైళ్ళ దూరంలో ఉంది. 14వాళ్ళు జరిగిన సంఘ
టనలను గురించి మాట్లాడుకొంటున్నారు. 15వాళ్ళు
ఈ విషయాన్ని గురించి చర్చిస్తూండగా యేసు
స్వయంగా వచ్చి వాళ్ళతో కలిసి నడవటం మొదలు
పెట్టాడు. 16కాని తానెవ్వరో వాళ్ళను గుర్తుపట్టనివ్వ
లేదు. 17యేసు వాళ్ళతో, “మీరు ఏం మాట్లాడుకొంటు
న్నారు?” అని అడిగాడు.

వాళ్ళు ఆగిపొయ్యారు. వాళ్ళ ముఖాల్లో దుఃఖం
ఉంది. 18వాళ్ళలో క్లెయొపా అనే వాడు ఈ విధంగా
సమాధానం చెప్పాడు: “ఈ మధ్య జరిగిన సంఘటనలు
తెలుసుకోకుండా యెరూషలేములో నివసిస్తూన్న
వాడివి నీవొక్కడివేనా!” అని అన్నాడు.

19“ఏ సంఘటనలు?” అని యేసు అడిగాడు.

వాళ్ళు, “నజరేతు నివాసియైన యేసును గురించి.
ఆయన ఒక ప్రవక్త. గొప్ప విషయాలు చెప్పాడు.
గొప్ప పనులు చేశాడు. ప్రజల మెప్పు, దేవుని మెప్పు
పొందాడు. 20మా ప్రధాన యాజకులు, పాలకులు,
మరణ దండన విధించుమని ఆయన్ని అధికారులకు
అప్పగించారు. వాళ్ళు ఆయన్ని సిలువకు వేసారు.
21ఆయన ఇశ్రాయేలును రక్షిస్తాడని ఆశించాము. పైగా
యివన్నీ మూడు రోజుల క్రితం జరిగాయి. 22అంతే
కాక మాతో ఉన్న కొందరు స్త్రీలు ఆశ్చర్యం కలిగించే
విషయం మాకు చెప్పారు. వాళ్ళు ఈ రోజు తెల్లవారు
ఝామున సమాధిదగ్గరకు వెళ్ళారు. 23కాని, అక్కడ
వాళ్ళకు యేసు దేహం కనిపించలేదు. తాము దేవ
దూతల్ని చూసినట్లు, ఆ దేవదూతలు యేసు బ్రతికి
వచ్చాడని చెప్పినట్లు మాకు చెప్పారు. 24మాతో ఉన్న
వాళ్ళు కొందరు సమాధి దగ్గరకు వెళ్ళి అది ఆ స్త్రీలు
వర్ణించిన విధంగా ఉండటం గమనించారు. కాని అక్కడ
యేసు కనిపించలేదు” అని అన్నారు.

25యేసు వాళ్ళతో, “అజ్ఞానులారా! ప్రవక్తలు
చెప్పిన విషయాలు నమ్మటానికి యింత ఆలస్యం
ఎందుకు చేస్తున్నారు? 26క్రీస్తు చనిపోయి తర్వాత
కదా తేజస్సు పొందాలి!” అని అన్నాడు. 27ఆ తదుపరి
మోషే గ్రంథాలతో, ప్రవక్తల వ్రాతలతో మొదలు పెట్టి
తనను గురించి లేఖనాల్లో వ్రాసినవన్నీ వాళ్ళకు అర్థ
మయ్యేటట్లు చెప్పాడు.

28వాళ్ళు వెళ్ళనున్న గ్రామం దగ్గరకు వచ్చింది.
యేసు తాను యింకా ముందుకు వెళ్ళనున్న వానిలా
కనిపించాడు. 29కాని వాళ్ళు, “సాయంకాలమైంది.
చీకటి కాబోతోంది. మాతో ఉండిపొండి!” అని
అన్నారు. యేసు సరేనని వాళ్ళతో వాళ్ళ యింటికి
వెళ్ళాడు.

30వాళ్ళతో భోజనానికి కూర్చున్నాక ఆయన
రొట్టె తీసుకొని దేవునికి కృతజ్ఞత చెప్పి దాన్ని విరిచి
వాళ్ళకిచ్చాడు. 31అప్పుడు వాళ్ళ కండ్లు తెరిపించాడు.
వెంటనే వాళ్ళు ఆయన్ని గుర్తించారు. కాని ఆయన
అదృశ్యమయ్యాడు. 32ఆ తర్వాత వాళ్ళు, “దారిపై
నడుస్తుండగా ఆయన మాట్లాడి, లేఖనాల్లో నిజమైన
అర్థాన్ని మనకు చెప్పినప్పుడు గుండెల్లో మండు
తున్నట్లు అనిపించలేదా?” అని ఆ యిద్దరూ మాట్లాడు
కున్నారు.

33వాళ్ళు లేచి వెంటనే యెరూషలేము వెళ్ళారు.
అక్కడ ఆ పదకొండుగురు శిష్యులు, మిగతా వాళ్ళు
సమావేశమై ఉన్నారు. 34వాళ్ళలో ఒకడు, “ఔను!
ఇది నిజం. ప్రభువు బ్రతికి వచ్చి సీమోనుకు కని
పించాడు” అని అన్నాడు.

35ఆ తదుపరి ఆ వచ్చిన వాళ్ళు దారిపై జరిగిన
సంఘటనను, యేసు రొట్టెను విరిచినప్పుడు తాము
ఆయన్ని గుర్తించిన విషయము చెప్పారు.

యేసు తన శిష్యులకు కనిపించటం

(మత్తయి 28:16-20; మార్కు 16:14-18;
యోహాను 20:19-23; అపొ. కా 1:6-8)

36వాళ్ళు ఈ విషయాన్ని గురించి యింకా మాట్లా
డుతుండగా యేసు స్వయంగా వచ్చి వాళ్ళతో నిలు
చుని, “శాంతి కలుగు గాక” అని అన్నాడు.

37వాళ్ళు భూతాన్ని చూసామనుకొని వణికి
భయపడిపోయారు. 38యేసు వాళ్ళతో, “మీరెందుకు
భయపడ్తున్నారు. మీకు సందేహాలు ఎందుకు కలుగు
తున్నాయి? 39నా చేతులు, కాళ్ళు చూడండి. నేనే
ఆయనను. తాకి చూడండి. నాకు మాంసము, ఎము
కలు ఉన్నాయి. భూతానికి అవి ఉండవు” అని అన్నాడు.

40ఆయన ఈ మాటలు అంటూ తన చేతులు,
కాళ్ళు వాళ్ళకు చూపాడు. 41వాళ్ళకు ఆశ్చర్యము,
ఆనందము కలిగాయి. వాళ్ళు నమ్మలేకపొయ్యారు.
అప్పుడు యేసు, “మీ దగ్గర తినటానికి ఏమైనా ఉందా?”
అని అడిగాడు. 42వాళ్ళు ఒక కాల్చిన చేపను
తెచ్చి యిచ్చారు. 43ఆయన దాన్ని తీసుకొని
వాళ్ళ సమక్షంలో తిన్నాడు.

44ఆయన, "నేను మీతో కలిసి ఉన్నప్పుడు మోషే
ధర్మశాస్త్రంలో, ప్రవక్తల గ్రంథాలలో, కీర్తనలలో నన్ను
గురించి వ్రాసిన వన్నీ జరుగుతాయి అని చెప్పాను"
అని అన్నాడు.
45అప్పుడు వాళ్ళు లేఖనాలను అర్థం చేసు కోవాలనే
ఉద్దేశ్యంతో వాళ్ళ కండ్లు తెరిపించాడు. 46ఆయన
వాళ్ళతో, "ఈ విధంగా వ్రాయబడి ఉంది: క్రీస్తు చని
పోయి మూడవరోజున బ్రతికి వస్తాడు! 47పశ్చాత్తా
పాన్ని గురించి, పాప క్షమాపణ గురించి ఆయన పేరిట
ప్రకటించటం యెరూషలేంలో మొదలౌ
తుంది. ఆ పిదప అది అన్ని దేశాల్లో ప్రకటింపబడు
తుంది. 48మీరు వీటికి సాక్షులు. 49నా తండ్రి వాగ్దానం
చేసిన ఆయన్ని నేను పంపుతాను. కాని పరలోకం
నుండి మీకు పరిశుద్ధాత్మ శక్తి లభించే దాకా ఈ
పట్టణంలోనే ఉండండి" అని చెప్పాడు.

పరలోకానికి వెళ్ళటం

(మార్కు 16:19-20; అపో. కా 1:9-11)

50ఆ తర్వాత వాళ్ళను అక్కడి నుండి బేతనియ
దాకా తీసుకు వెళ్ళి తన చేతులెత్తి వాళ్ళను ఆశీర్వ
దించాడు. 51వాళ్ళను ఆశీర్వదిస్తుండగా ఆయన వాళ్ళ
నుండి దూరం చేయబడ్డాడు. ఆ తర్వాత పరలోకానికి
తీసుకు వెళ్ళబడ్డాడు. 52ఆ తర్వాత వాళ్ళాయనకు
నమస్కరించి చాలా ఆనందంతో యెరూషలేముకు
తిరిగి వెళ్ళారు. 53వాళ్ళు మందిరంలో ఉండి విరామం
లేకుండా దేవుని స్తుతించారు.

యోహాను సువార్త

వాక్యము మానవావతారం ఎత్తటం

1 సృష్టికి ముందు నుండి జీవంగల వాక్యము ఉండెను.
ఆ వాక్యము దేవునితో ఉండెను. ఆ వాక్యమే
దేవుడు. 2ఆయన సృష్టికి ముందు దేవునితో ఉండే
వాడు. 3ఆయన ద్వారా అన్నీ సృష్టింపబడ్డాయి. సృష్టిం
పబడిన దేదీ ఆయన లేకుండా సృష్టింపబడలేదు.
4ఆయన జీవానికి మూలం. ఆ జీవం మానవ జాతికి
వెలుగునిచ్చెను. 5వెలుగు చీకట్లో వెలుగుతోంది, కాని
చీకటి దాన్ని అర్థం చేసుకోలేదు.
6దేవుడు ఒక వ్యక్తిని పంపాడు. అతని పేరు
యోహాను. 7తన ద్వారా మానవులు విశ్వసించాలని
అతడు వెలుగును గురించి చెప్పటానికి వచ్చాడు.
8అతడు ఆ వెలుగు కాదు. ఆ వెలుగును గురించి
చెప్పటానికి వచ్చిన సాక్షి మాత్రమే అతడు. 9ప్రతి
ఒక్కరికి వెలుగునిచ్చే ఆ నిజమైన వెలుగు ప్రపంచం
లోకి వస్తూ ఉన్నాడు.
10ఆయన ప్రపంచంలోకి వచ్చాడు. ఆయన ద్వారా
ప్రపంచం సృష్టింపబడినా, ప్రపంచం ఆయన్ని గుర్తించ
లేదు. 11ఆయన తన స్వంత వాళ్ళదగ్గరకు వచ్చాడు.
కాని వాళ్ళాయనను ఒప్పుకోలేదు. 12అయినా, తనను
ఒప్పుకొన్న వాళ్ళందరికి, అంటే తనను నమ్మిన
వాళ్ళకందరికి, దేవుని సంతానమయ్యే హక్కును
ఇచ్చాడు. 13కాని వీళ్ళు మానవుల రక్తం వలనకాని,
శారీరక వాంఛలవల్ల కాని, మనుష్యుని నిర్ణయంవల్ల
కాని, జన్మించలేదు. వీళ్ళు దేవుని సంతానం.
14ఆ జీవంగల వాక్యము మానవరూపం దాల్చి మాన
వుల మధ్య జీవించాడు. ఆయనలో కృప, సత్యము
సంపూర్ణంగా ఉన్నాయి. ఆయన తండ్రికి ఏకైక
పుత్రుడు. కనుక ఆయనలో ప్రత్యేకమైన తేజస్సు
ఉంది. ఆ తేజస్సును మేము చూసాము. 15యోహాను
ఆయన్ని గురించి ఈ విధంగా నొక్కి చెప్పాడు:
"ఈయన గురించి నేను యిది వరకే ఈ విధంగా
చెప్పాను, 'నా తర్వాత రానున్నవాడు నాకన్నా ముందు
నుండి ఉన్నవాడు. కనుక ఆయన నాకన్నా
గొప్పవాడు.'"
16ఆయన పరిపూర్ణత వల్ల మనమంతా అనుగ్రహం
మీద అనుగ్రహం పొందాము. 17దేవుడు మోషే ద్వారా
ధర్మశాస్త్రాన్ని ఇచ్చాడు. యేసు క్రీస్తు ద్వారా కృపను,
సత్యాన్ని ఇచ్చాడు. 18ఎవ్వరూ ఎన్నడూ దేవుణ్ణి చూడ
లేదు. దేవుని ప్రక్కనవున్న ఆయన ఏకైక పుత్రుడు
దేవునితో సమానము. ఆయన మనకు దేవుణ్ణి గురించి
తెలియచేసాడు.

బాప్తిస్మము నిచ్చిన యోహాను యొక్క సందేశము

(మత్తయి 3:1-12; మార్కు 1:2-8; లూకా 3:15-17)

19యోహాన్ను అడిగి, అతడెవరన్న విషయం
కనుక్కురావటానికి, యెరూషలేములోని యూదులు
యాజకులను లేవీయులను* అతని దగ్గరకు పంపారు.
20యోహాను సమాధానం చెప్పటానికి నిరాకరించ
లేదు. పైగా ఏదీ దాచకుండా స్పష్టంగా సమాధానం
చెప్పాడు. యోహాను, "నేను క్రీస్తును* కాదు!" అని
చెప్పాడు. 21వాళ్ళు అతణ్ణి, "మరి నీవెవరు?
ఏలీయావా?" అని అడిగారు.
అతడు, "కాదు" అని అన్నాడు.
"ప్రవక్తవా?"
"కాదు."
22చివరకు వాళ్ళు, "మరి నీవెవరవు? మమ్మల్ని
పంపిన వాళ్ళకు చెప్పటానికి మాకో సమాధానం
చెప్పండి. మమ్మల్ని పంపిన వాళ్ళకు చెప్పటానికి నీ
గురించి నీవేమని చెప్పుచున్నావు?" అని అడిగారు.
23యోహాను యిలా సమాధానం చెప్పాడు:

> "ప్రభువు కోసం చక్కటి మార్గం వేయుమని
> ఎడారి ప్రాంతాల్లో ఒక స్వరం ఎలుగెత్తి
> పలికింది."
>
> *యెషయా 40:3*

ఇవి యెషయా ప్రవక్త అన్న మాటలు.
24వీళ్ళను పంపింది పరిసయ్యులు. 25వాళ్ళు మరొక
ప్రశ్న వేస్తూ, "నీవు క్రీస్తువు కానంటున్నావు. ఏలీయా
వుకానంటున్నావు. ప్రవక్తవుకానంటున్నావు. అటువం
టప్పుడు నీవు ప్రజలకు బాప్తిస్మము ఎందుకి
స్తున్నావు?" అని అడిగారు.

లేవీయులు సహాయం చేసేవాళ్ళు.

క్రీస్తు లేక మెస్సీయ ఇది హీబ్రూ పదము.

26యోహాను సమాధానం చెబుతూ, “నేను నీళ్ళ ద్వారా బాప్తిస్మము యిస్తున్నాను. కాని మీరెరుగని వాడొకాయన మీ మధ్య ఉన్నాడు. 27నా తర్వాత రానున్నవాడు ఆయనే. ఆయన చెప్పులు విప్పటానికి కూడా నేను తగను” అని అన్నాడు.

28ఈ సంఘటనలన్నీ బేతనియ గ్రామంలో జరిగాయి. అది యోహాను బాప్తిస్మము ఇచ్చిన యొర్దాను నదికి అవతల వైపున ఉంది.

దేవుని గొఱ్ఱె పిల్ల

29మరుసటి రోజు యోహాను యేసు తన వైపు రావటం చూసి, “అదిగో! దేవుని గొఱ్ఱె పిల్ల! ఆయన ప్రజల పాపాలను తన మీద వేసుకొంటాడు. 30నేను యిదివరలో, ‘నా తర్వాత రానున్న వాడొకడున్నాడు. ఆయన నాకన్నా ముందు నుండి ఉన్నవాడు. అందు వలన ఆయన నాకన్నా గొప్పవాడు’ అని నేను చెప్పింది ఈయన్ని గురించే! 31అప్పుడాయన ఎవరో నాక్కూడా తెలియదు. కాని, ఆయన్ని ఇశ్రాయేలు ప్రజలకు తెలియ చేయటానికి బాప్తిస్మము నిస్తూ వచ్చాను.”

32ఆ తర్వాత యోహాను మళ్ళీ ఈ విధంగా చెప్పాడు: “ఆకాశం నుండి పవిత్రాత్మ ఒక పావురంలా వచ్చి ఆయనపై వాలటం చూసాను. 33బాప్తిస్మము నివ్వటానికి దేవుడు నన్ను పంపాడు. ‘పవిత్రాత్మ క్రిందికి వచ్చి ఎవరి మీద వ్రాలుతాడో ఆ వ్యక్తి పవిత్రాత్మ ద్వారా బాప్తిస్మము యిస్తాడు’ అని దేవుడు నాకు ముందే చెప్పక పోయివుంటే ఆయనెవరో నాకు తెలిసేది కాదు. 34నేను ఈ సంఘటనను చూసాను. ఈయన దేవుని కుమారుడని సాక్ష్యం చెబుతున్నాను.”

35మరుసటి రోజు యోహాను అక్కడ నిలబడి ఉన్నాడు. అతని శిష్య బృందానికి చెందిన యిద్దరు అతనితో ఉండినారు. 36అదే సమయాన యేసు అలా వెళ్ళటం చూసి, “అదిగో దేవుని గొఱ్ఱె పిల్లను చూడండి!” అని అన్నాడు.

37ఆ యిద్దరు శిష్యులు అతడీమాట అనటం విని, యేసును అనుసరించారు. 38యేసు వాళ్ళ వైపు తిరిగి, వాళ్ళు రావటం చూసి, “మీకేం కావాలి?” అని అడిగాడు.

వాళ్ళు, “రబ్బీ! మీరెక్కడ ఉంటున్నారు?” అని అడిగారు. అంటే గురువు అని అర్థం.

39యేసు, “వచ్చి చూడండి” అని సమాధానం చెప్పాడు. వాళ్ళు వెళ్ళి ఆయనెక్కడ ఉంటున్నాడో చూసారు. ఆ రోజు ఆయనతో గడిపారు. అప్పుడు సుమారు సాయంకాలం నాలుగు గంటలు అయింది.

40యోహాను చెప్పింది విని, యేసును అనుసరించిన యిద్దరిలో అంద్రెయ ఒకడు. అంద్రెయ సీమోను పేతురు సోదరుడు. 41అంద్రెయ వెంటనే తన సోదరుడైన సీమోన్ను కనుగొని అతనితో, “మెస్సీయను కనుగొన్నాము” అని అన్నాడు.

42తర్వాత సీమోన్ను యేసు దగ్గరకు పిలుచుకు వచ్చాడు. యేసు అతణ్ణి చూసి, “నీ పేరు సీమోను! నీవు యోహాను కుమారుడవు. ఇప్పటి నుండి నీవు కేఫా* అని పిలువ బడుతావు” అని అన్నాడు. కేఫా అంటే పేతురు అని అర్థం

43మరుసటి రోజు యేసు గలిలయకు వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు. ఫిలిప్పు దగ్గరకు వెళ్ళి అతనితో, “నన్ను అనుసరించు” అని అన్నాడు. 44అంద్రెయ, పేతురుల్లాగే, ఫిలిప్పు కూడా బేత్సయిదా గ్రామస్థుడు. 45ఫిలిప్పు నతనయేలు కోసం వెతికి అతనితో, “మేము మోషే ధర్మశాస్త్రంలో ఎవర్ని గురించి వ్రాయబడివుందో ఆయన్ని కనుగొన్నాము. ప్రవక్తలు వ్రాసింది ఈయన్ని గురించే. ఈయన పేరు యేసు. ఈయన యోసేపు కుమారుడు. నజరేతు గ్రామస్థుడు” అని చెప్పాడు.

46నతనయేలు, “నజరేతు గ్రామం నుండి మంచి జరగటం సంభవమా!” అని అడిగాడు.

“వచ్చి చూడు!” అని ఫిలిప్పు అన్నాడు.

47నతనయేలు తన వైపు రావటం యేసు చూసాడు. అతణ్ణి గురించి, “అదిగో! నిజమైన ఇశ్రాయేలీయుడు! అతనిలో ఏ కపటమూ లేదు” అని అన్నాడు.

48“మీకు నేనెలా తెలుసు?” అని నతనయేలు అడిగాడు. యేసు, “ఫిలిప్పు నిన్ను పిలువక ముందే, నీవు అంజూరపు చెట్టు క్రింద ఉన్నప్పుడే నిన్ను చూసాను” అని అన్నాడు.

49నతనయేలు, “రబ్బీ! మీరు నిజముగా దేవుని కుమారుడు. ఇశ్రాయేలు జనాంగానికి ప్రభువు” అని అన్నాడు.

50యేసు, “నీవు అంజూరపు చెట్టు క్రింద ఉండటం చూసానని చెప్పినందుకు విశ్వసిస్తున్నావా? వీటికన్నా గొప్ప వాటిని చూస్తావు!” అని అన్నాడు. 51ఆయన మళ్ళీ, “ఇది నిజం. ఆకాశం తెరుచు కోవటం, దేవ దూతలు మనుష్యకుమారుని యొద్దకు దిగటం, మరల ఎక్కిపోవటం చూస్తావు” అని అన్నాడు.

కానా పట్టణంలో వివాహం

2 మూడవరోజు గలిలయ దేశంలోని “కానా” పట్టణంలో ఒక పెళ్ళి జరిగింది. యేసు తల్లి అక్కడ ఉన్నది. 2యేసు, ఆయన అనుచరులు కూడా ఆ పెళ్ళికి ఆహ్వానించబడ్డారు. 3ద్రాక్షారసం అయిపోయాక యేసు తల్లి ఆయనతో, “వాళ్ళ దగ్గర ద్రాక్షారసం అయిపోయింది!” అని చెప్పింది.

కేఫా అంటే “రాయి” దీన్నే గ్రీకు భాషలో “పేతురు” అంటారు.

4యేసు, “నాకెందుకు చెబుతున్నావమ్మా! నా
సమయమింకా రాలేదు!” అని సమాధానం చెప్పాడు.
5ఆయన తల్లి పనివాళ్ళతో, “ఆయన చెప్పినట్లు
చెయ్యండి!” అని అనింది.
6ప్రక్కనే రాతితో చేయబడిన ఆరు బానలు
ఉన్నాయి. అలాంటి బానల్ని యూదులు ఆచారపు
స్నానం చేసి పరిశుద్ధం కావటానికి ఉపయోగించే
వాళ్ళు. ఒక్కొక్క బానలో ఎనభై నుండి నూరు లీటర్ల
దాకా నీళ్ళు పట్టేవి.
7యేసు పనివాళ్ళతో, “ఆ బానల్ని నీళ్ళతో
నింపండి!” అని అన్నాడు. వాళ్ళు బానల నిండా నీళ్ళు
నింపారు. 8ఆ తర్వాత యేసు వాళ్ళతో, “ఇప్పుడు
ఒక బానలో నుంచి కొద్దిగా తీసి పెళ్ళి పెద్ద దగ్గరకు
తీసుకెళ్ళండి” అని అన్నాడు.
వాళ్ళు అలాగే చేసారు. ఆ పెళ్ళి పెద్ద ద్రాక్షారసంగా
మారిన ఆ నీళ్ళు రుచి చూసాడు. 9ఆ పనివాళ్ళకు
అది ఎక్కడనుండి వచ్చిందో తెలుసు. కాని ఆ పెళ్ళి
పెద్దకు అది ఎక్కడి నుండి వచ్చిందో అర్థం కాలేదు.
కనుక అతడు పెళ్ళి కుమారుణ్ణి ప్రక్కకు పిలిచి
అతనితో, 10“అందరూ మంచి ద్రాక్షారసంను మొదట
పోస్తారు. అతిథులంతా త్రాగి మత్తులయ్యాక
మామూలు ద్రాక్షారసంను పోస్తారు. కాని నీవు మంచి
ద్రాక్షారసంను యింత దాకా ఎందుకు దాచావు?” అని
అన్నాడు.
11యేసు చేసిన అద్భుతాలలో యిది మొదటిది.
ఇది గలిలయలోని కానాలో జరిగింది. ఈ విధంగా
ఆయన తన మహిమను చాటాక ఆయన శిష్యులకు
ఆయన పట్ల విశ్వాసం కలిగింది.

యేసు మందిరాన్ని పరిశుభ్రం చేయటం

(*మత్తయి 21:12-13; మార్కు 11:15-17;
లూకా 19:45-46*)

12ఇది జరిగాక యేసు తన తల్లితో, సోదరులతో,
శిష్యులతో కలిసి కపెర్నహూము అనే పట్టణానికి
వెళ్ళాడు. అక్కడ వాళ్ళు కొద్దిరోజులు బస చేసారు.
13యూదుల పస్కా పండుగ దగ్గర పడగానే యేసు
యెరూషలేము వెళ్ళాడు. 14ప్రజలు మందిర ఆవర
ణంలో ఎద్దుల్ని, గొఱ్ఱెల్ని, పావురాల్ని, అమ్మటం
చూసాడు. కొందరు బల్లల ముందు కూర్చొని డబ్బు
మార్చటం చూసాడు. 15త్రాళ్ళతో ఒక కొరడా చేసి
అందర్నీ ఆ మందిరావరణం నుండి తరిమి వేసాడు.
ఎద్దుల్ని, గొఱ్ఱెల్ని తరిమేసి, డబ్బులు మారుస్తున్న
వాళ్ళ డబ్బును క్రింద చల్లి వాళ్ళ బల్లల్ని తల క్రిందు
లుగా చేసివేసాడు. 16పావురాలు అమ్ముతున్న
వాళ్ళతో, “అవన్నీ అక్కడనుండి తీసివేయండి! నా
తండ్రి ఆలయాన్ని సంత దుకాణంగా మార్చటానికి
మీకెన్ని గుండెలు?” అని అన్నాడు.
17ఆయన శిష్యులు లేఖనాల్లో వ్రాయబడిన ఈ
విషయం జ్ఞాపకం చేసుకున్నారు:

> “నీ యింటిపై నాకున్న ఆశ నన్ను
> దహించివేస్తుంది”
>
> *కీర్తన 69:9*

18యూదులు యేసుతో, “ఒక అద్భుతాన్ని చేసి
చూపించు. దానితో నీకు యివి చేయటానికి అధికార
మున్నదని నమ్ముతాము” అని అన్నారు.
19యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు: “ఈ
మందిరాన్ని పడగొట్టండి. నేను దాన్ని మూడు
రోజుల్లో మళ్ళీ కడతాను.”
20యూదులు, “ఈ మందిరం కట్టటానికి నలభై
ఆరు సంవత్సరాలు పట్టింది. నీవు దాన్ని మూడు
రోజుల్లో నిర్మిస్తావా?” అని అన్నారు.
21కాని యేసు మాట్లాడింది ఆలయమనే తన
దేహాన్ని గురించి. 22ఆయన బ్రతికింపబడ్డాక, ఆయన
శిష్యులకు ఆయన చెప్పింది జ్ఞాపకం వచ్చింది.
అప్పుడు వాళ్ళు గ్రంథాల్లో వ్రాయబడిన వాటిని,
యేసు చెప్పిన వాటిని విశ్వసించారు.
23పస్కా పండుగ రోజుల్లో ఆయన యెరూష
లేములో ఉండి చేసిన అద్భుతాల్ని ప్రజలు చూసారు.
వాళ్ళకు ఆయన పట్ల విశ్వాసము కలిగింది. 24కాని
ఆయనకు మానవ స్వభావము తెలుసు. కనుక తనను
తాను వాళ్ళకు అప్పగించుకోలేదు. 25మానవ స్వభావం
ఆయనకు తెలుసు కనుక మానవుల్ని గురించి
ఆయనకు ఎవడును చెప్పనవసరం లేదు.

యేసు నికోదేముకు బోధించటం

3 నీకొదేము అనే పరిసయ్యుడు యూదుల నాయ
కునిగా ఉండేవాడు. 2అతడు ఒకనాటి రాత్రి యేసు
దగ్గరకు వెళ్ళి, “రబ్బీ! నీవు దేవుని నుండి వచ్చిన
బోధకుడవని మాకు తెలుసు. నీవు చేస్తున్న అద్భు
తాలు దేవుని అండ లేకుండా ఎవ్వరూ చెయ్యలేరు”
అని అన్నాడు.
3యేసు జవాబు చెప్పుతూ, “ఇది సత్యం. క్రొత్తగా
జన్మిస్తే తప్ప ఎవ్వరూ దేవుని రాజ్యాన్ని చూడలేరు”
అని స్పష్టంగా చెప్పాడు. 4నికోదేము, “కాని ఒక వ్యక్తి
వృద్ధుడయ్యాక తిరిగి ఏవిధంగా జన్మిస్తాడు? మళ్ళీ
జన్మించటానికి తల్లిగర్భంలోకి రెండవ సారి ప్రవే
శించలేము కదా!” అని అడిగాడు.
5యేసు జవాబు చెప్పుతూ, “ఇది సత్యం. నీళ్ళ
ద్వారా, పవిత్రాత్మద్వారా, జన్మిస్తే తప్ప ఎవ్వరూ
దేవుని రాజ్యంలోకి ప్రవేశించలేరు. 6మానవుడు భౌతి
కంగా జన్మిస్తాడు. కాని, ఆధ్యాత్మికత పవిత్రాత్మ వల్ల
జన్మిస్తుంది. 7అందువల్ల నేను, “నీవు మళ్ళీ జన్మిం

చాలి" అనటం విని ఆశ్చర్యపోవద్దు. 8గాలి తన యిష్టం
వచ్చినట్లు వీస్తుంది. మీరు దాని ధ్వని వినగలరు కాని
అది ఏ వైపు నుండి వీచిందో, ఏ వైపుకు వీస్తుందో
చెప్పలేరు. పవిత్రాత్మవల్ల జన్మించిన ప్రతి ఒక్కరూ
అలాగే ఉంటారు."
9"అది ఏ విధంగా సంభవమౌతుంది?" అని నికో
దేము అడిగాడు.
10యేసు, "నీవు ఇశ్రాయేలు వారిలో పండితుడవు
కదా! నీకీ విషయాలు అర్థం కాలేదా? 11ఇది నిజం.
మేము మాకు తెలిసిన విషయాలు చెబుతున్నాము.
చూసిన వాటికి సాక్ష్యం చెబుతున్నాము. అయినా మీరు
మేము చెబుతున్న వాటిని అంగీకరించరు. 12నేను
మాట్లాడిన ప్రాపంచిక విషయాలను గురించి మీరు
నమ్మలేదు. అటువంటప్పుడు పరలోక విషయాలు
మాట్లాడితే ఎట్లా నమ్ముతారు? 13పరము నుండి
వచ్చిన మనుష్యకుమారుడు తప్ప పరమునకు
ఎవ్వరూ ఎప్పుడూ వెళ్ళలేదు.
14-15 "ఆయన్ని నమ్మిన ప్రతి ఒక్కడూ నశించ
కుండా అనంత జీవితం పొందాలంటే, మోషే ఎడారిలో
పామును ఎత్తినట్లు మనుష్యకుమారుడు కూడా ఎత్త
బడాలి" అని అన్నాడు.
16దేవుడు ఈ ప్రపంచప్రజల్ని ఎంతగానో ప్రేమిం
చాడు. తన ఒక్కగానొక్క కుమారుణ్ణి ఈ ప్రపంచం
లోకి పంపాడు. ఆయన్ని నమ్మిన వాళ్ళెవ్వరూ నాశనం
కాకూడదని, వాళ్ళు అనంత జీవితం పొందాలనీ ఆయన
ఉద్దేశ్యం. 17దేవుడు తన కుమారుని ద్వారా ఈ ప్రపం
చానికి రక్షణనివ్వటానికే గాని తీర్పు చెప్పటానికి పంప
లేదు. 18తన కుమారుణ్ణి నమ్మినవానికి ఆయన శిక్ష
విధించడు. నమ్మని వానిపై, అనగా తన ఏకైక కుమా
రుణ్ణి నమ్మ లేదు కనుక, యిదివరకే శిక్ష విధించాడు.
19దేవుడు చెప్పిన తీర్పు యిది: ప్రపంచంలోకి వెలుగు
వచ్చింది. ప్రజలు దుర్మార్గపు పనులు చేసారు. కనుక
వాళ్ళు వెలుగుకు మారుగా చీకటిని ప్రేమిం
చారు.20చెడుపనులు చేసేవాడు వెలుగును ద్వేషిస్తాడు.
తన చెడు బయట పడుతుందేమోనని అతడు వెలుగు
లోకి రాడు.
21మంచి పనులు చేసేవాడు తాను చేసిన పనులు
దేవుని వల్ల చేసిన విషయమై ప్రజలు గ్రహించాలని
వెలుగులోకి వస్తాడు.

యోహాను చెప్పిన సందేశం

22ఇది జరిగిన తర్వాత యేసు తన శిష్యులతో
యూదయ ప్రాంతానికి వెళ్ళి అక్కడ కొద్దిరోజులు
గడిపాడు, బాప్తిస్మము నిచ్చాడు. 23అదేవిధంగా
యోహాను కూడా సలీము పట్టణం దగ్గరున్న ఐనోను
గ్రామంలో నీళ్ళు పుష్కలంగావుండటం వల్ల, అక్కడి
ప్రజలకు బాప్తిస్మమునిస్తూ ఉన్నాడు. ప్రజలు బాప్తి
స్మము పొందటానికి అక్కడికి వెళ్తూ ఉండేవాళ్ళు.
24ఇది యోహానును కారాగారంలో వేయకముందు
జరిగిన సంఘటన.
25పవిత్రం కావటానికి శుద్ధి చేసే ఆచారం విష
యంలో ఒక యూదునికి, యోహాను శిష్యులకు వాదన
జరిగింది. 26వాళ్ళు యోహాను దగ్గరకు వచ్చి, "రబ్బీ!
యొర్దాను నదికి అవతలి వైపున మీతో ఉన్నవాడు,
మీరు ఎవర్ని గురించి సాక్ష్యము చెప్పారో ఆయన
బాప్తిస్మము నిస్తున్నాడు. అందరూ ఆయన దగ్గరకు
వెళ్తున్నారు" అని చెప్పారు.
27యోహాను సమాధానం చెబుతూ, "దేవుడిస్తే
తప్ప ఎవ్వరూ దేన్నీ పొందలేరు. 28నేను క్రీస్తును
కానని, ఆయన కన్నా ముందు పంపబడిన వాణ్ణి మాత్ర
మేనని నేను ముందే చెప్పాను. దీనికి మీరు సాక్ష్యం.
29పెళ్ళి కూతురు పెళ్ళి కుమారుని సొత్తు. కాని పెళ్ళి
కుమారుని స్నేహితుడు పెళ్ళికుమారుని మాట
వినాలని కాచుకొని ఉంటాడు. అతని స్వరం వినిపించ
గానే ఆనందిస్తాడు. నాదీ అలాంటి ఆనందమే. ఆ
ఆనందం నాకిప్పుడు సంపూర్ణంగా కలిగింది. 30ఆయన
ప్రాముఖ్యత పెరగాలి. నా ప్రాముఖ్యత తరగాలి.
31"పై నుండి వచ్చిన వాడు అందరికన్నా
గొప్పవాడు. ఈ ప్రపంచంలో పుట్టిన వాడు ఈ ప్రపం
చానికి చెందుతాడు. అలాంటి వాడు ప్రాపంచిక విష
యాల్ని గురించి మాట్లాడుతాడు. పరలోకం నుండి
వచ్చిన వాడు అందరికన్నా గొప్పవాడు. 32ఆయన
తాను చూసిన వాటిని గురించి, విన్నవాటిని గురించి
సాక్ష్యం చెబుతాడు. కాని ఆయన సాక్ష్యాన్ని ఎవ్వరూ
అంగీకరించరు. 33దాన్ని అంగీకరించిన మనిషి దేవుడు
సత్యవంతుడని అంగీకరిస్తాడు. 34ఎందుకంటే దేవుడు
పంపిన వాడు దేవుడు చెప్పిన మాటలు చెబుతాడు.
ఆయనకు దేవుడు పవిత్రాత్మను అపరిమితంగా
ఇస్తాడు. 35తండ్రి కుమారుణ్ణి ప్రేమిస్తున్నాడు. అందు
వలన అంతా ఆయన చేతుల్లో ఉంచాడు. 36ఆ కుమా
రుణ్ణి నమ్మిన ప్రతి ఒక్కడూ అనంత జీవితం పొందు
తాడు. కాని ఆ కుమారుణ్ణి తృణీకరించినవాడు అనంత
జీవితం పొందలేడు. దేవుని కోపం నుండి ఎవడూ
తప్పించుకోలేడు" అని అన్నాడు.

సమరయ స్త్రీతో మాట్లాడటం

4 యేసు యోహాను కన్నా ఎక్కువ మందిని శిష్యు
లుగా చేసుకుంటున్నాడని, అతని కన్నా ఎక్కువ
మందికి బాప్తిస్మము నిస్తున్నాడని పరిసయ్యులు
విన్నారు. 2నిజానికి, బాప్తిస్మము నిచ్చింది యేసు కాదు.
ఆయన శిష్యులు. 3యేసు యిది గమనించి,
యూదయ వదిలి మళ్ళీ గలిలయకు వెళ్ళిపోయాడు.
4ఆయన సమరయ ద్వారా ప్రయాణం చేయవలసి
వచ్చింది.

5ప్రయాణం చేసి సమరయలోని సుఖారు అనే
గ్రామాన్ని చేరుకున్నాడు. ఈ గ్రామాన్ని ఆనుకొని
ఉన్న భూమిని, యాకోబు తన కుమారుడైన యోసే
పుకు యిచ్చాడు. 6అక్కడ యాకోబు బావి ఉండేది.
యేసు ప్రయాణం వల్ల అలసి ఆ బావి దగ్గరకు వచ్చి
కూర్చున్నాడు. అప్పుడు మధ్యాహ్నం సుమారు
పన్నెండు గంటలు. 7ఒక సమరయ స్త్రీ నీళ్ళు తోడు
కొని వెళ్ళటానికి వచ్చింది. యేసు ఆమెతో, "అమ్మా!
నాకు త్రాగటానికి నీళ్ళిస్తావా?" అని అడిగాడు. 8ఆయన
శిష్యులు ఆహారం కొనుక్కొని రావటానికి పట్టణంలోకి
వెళ్ళారు.
9ఆ సమరయ స్త్రీ ఆయనతో, "మీరు యూదులు,
నేను సమరయ స్త్రీని. నన్ను నీళ్ళివ్వమని అడుగుతు
న్నారేం?" అని అన్నది. యూదులు సమరయులతో
స్నేహంగా ఉండరు.
10యేసు సమాధానం చెబుతూ, "దేవుడు ఏమివ్వ
గలడో నీకు తెలియదు. నిన్ను నీళ్ళు ఎవరు అడుగుతు
న్నారో నీకు తెలియదు. అది నీకు తెలిసివుంటే నేను
అడగటానికి బదులు నీవు నన్ను నీళ్ళు అడిగేదానివి.
నేను నీకు జీవజలాన్ని యిచ్చేవాణ్ణి" అని అన్నాడు.
11ఆ స్త్రీ, "అయ్యా! బావి లోతుగా ఉంది. పైగా
మీ దగ్గర చేదటానికి ఏమీ లేదు. ఈ జీవజలం మీకెట్లా
లభిస్తుంది? 12మీరు మా తండ్రి యాకోబు కన్నా
గొప్పవారా? అతడు ఈ బావి మాకిచ్చాడు. ఈ బావి
నీళ్ళు అతడు, అతని కుమారులు, అతని గొఱ్ఱెలు
త్రాగాయి" అని అన్నది.
13యేసు, "ఈ నీళ్ళు త్రాగినా మళ్ళీ దాహం
వేస్తుంది! 14కాని నేనిచ్చే నీళ్ళు త్రాగినవానికి మళ్ళీ
దాహం కాదు. నేనిచ్చిన నీళ్ళు అతనిలో ఒక సజీవమైన
ఊటగా మారి అతనికి అనంత జీవితాన్నిస్తుంది" అని
సమాధానం చెప్పాడు.
15ఆ స్త్రీ, "అయ్యా! నాకు మళ్ళీ దాహం కలుగ
కుండా, నేను నీళ్ళు చేదటానికి ఇక్కడికి ప్రతి రోజూ
రాకుండా ఉండేటట్లు నాకా జలాన్ని ప్రసాదించండి"
అని అడిగింది.
16ఆయన, "వెళ్ళి నీ భర్తను పిలుచుకొని రా!"
అని ఆమెతో అన్నాడు.
17"నాకు భర్తలేడు" అని ఆమె తెలియ
చెప్పింది.18యేసు, "నీకు భర్తలేడని సరిగ్గా సమాధానం
చెప్పావు. నిజానికి నీకు ఐదుగురు భర్తలుండిరి.
ప్రస్తుతం నీవు ఎవరితో నివసిస్తున్నావో అతడు నీ
భర్త కాడు. నీవు నిజం చెప్పావు" అని అన్నాడు.
19ఆమె, "అయ్యా! మీరు ప్రవక్తలా కనిపిస్తున్నారు.
20మా పూర్వులు ఈ కొండ మీద పూజించారు. కాని
మీ యూదులు, 'మేము పూజించవలసింది యిక్కడ
కాదు, యెరూషలేములో పూజించాలి' అని అంటు
న్నారు" అని ఆ స్త్రీ అన్నది. 21యేసు, "నన్ను
నమ్మమ్మా! తండ్రిని ఆరాధించటానికి ఈ కొండ
మీదికి గాని లేక యెరూషలేముకు గాని వెళ్ళవలసిన
అవసరం తీరిపోయే సమయం వస్తుంది. 22మీ సమ
రయ దేశస్థులు తెలియనిదాన్ని ఆరాధిస్తారు. రక్షణ
యూదుల నుండి రానున్నది కనుక మేము మాకు
తెలిసిన దాన్ని ఆరాధిస్తాము. 23నిజమైన ఆరాధికులు
తండ్రిని ఆత్మతోను, సత్యముతోను ఆరాధించే
సమయం రానున్నది. ఆ సమయం ఇప్పుడే వచ్చింది
కూడా. ఎందుకంటే తండ్రి అటువంటి ఆరాధికుల
కోసమే ఎదురు చూస్తున్నాడు. 24దేవుడు ఆత్మ అయి
వున్నాడు. కనుక ఆయన ఆరాధించేవారు ఆయన్ని
ఆత్మతోను, సత్యముతోను ఆరాధించాలి" అని
అన్నాడు.
25ఆ స్త్రీ, "క్రీస్తు అనబడే మెస్సీయ రానున్నాడని
నాకు తెలుసు. ఆయన వచ్చినప్పుడు మాకన్నీ విశ
దంగా చెబుతాడు" అని అనింది.
26యేసు, "నీతో మాట్లాడుతున్నవాడు ఆయనే!"
అని అన్నాడు.
27అదే క్షణంలో ఆయన శిష్యులు తిరిగి వచ్చారు.
ఆయనొక స్త్రీతో మాట్లాడటం చూసి ఆశ్చర్యపడ్డారు.
కాని, "మీకేమి కావాలి?" అని కాని, లేక, "ఆమెతో
ఎందుకు మాట్లాడుతున్నారని కాని" వాళ్ళు అడగలేదు.
28ఆ స్త్రీ తన కడవనక్కడ వదలి గ్రామంలోకి
తిరిగి వెళ్ళిపోయింది. 29ప్రజలతో, "రండి! నేను చేసిన
వాటన్నిటిని చెప్పిన వ్యక్తిని చూడండి. ఈయనే క్రీస్తు
అవును గదా" అని అన్నది. 30వాళ్ళందరూ గ్రామం
నుండి బయలు దేరి ఆయన దగ్గరకు వచ్చారు.
31ఇంతలో ఆయన శిష్యులు, "రబ్బీ! భోజనం
చెయ్యండి" అని వేడుకున్నారు.
32కాని ఆయన వాళ్ళతో, "నా దగ్గర తినటానికి
ఆహారం ఉంది. కాని ఆ ఆహారాన్ని గురించి మీకేమీ
తెలియదు" అని అన్నాడు.
33ఆయన శిష్యులు, "ఆయన కోసం ఎవరో
భోజనం తెచ్చివుంటారు!" అని పరస్పరం మాట్లాడు
కున్నారు.
34యేసు, "నన్ను పంపిన వాని కోరిక తీర్చటం,
ఆయన కార్యాన్ని పూర్తి చేయటయే, నా భోజనం.
35'విత్తిన తర్వాత నాలుగు నెలల్లో పంట వస్తుంది!'
అని మీరంటున్నారు. కాని నేను చెప్పేదేమిటంటే కళ్ళు
తెరచి పొలాల వైపు చూడండి. పంట కోయటానికి
సిద్ధంగా ఉంది. 36దాన్ని విత్తిన వాడు, కోసేవాడు
ఫలం పొందుతున్నారు. అనంత జీవితం కోసం, అతడు
ఆ పంటను కోస్తున్నాడు. తద్వారా విత్తనం నాటిన
వాడు, పంటకోసే వాడు, యిద్దరూ ఆనందిస్తారు.
37'విత్తనం ఒకడు నాటితే ఫలం ఇంకొకడు పొందు
తాడు' అన్న సామెత ఈ సందర్భంలో వర్తిస్తుంది.
38మీరు కష్టపడి పని చెయ్యని పంట కోయటానికి

మిమ్మల్ని పంపాను. దాని కోసం యితర్లు చాలా
కష్టించి పని చేసారు. వాళ్ళ కష్టానికి మీరు ఫలం
పొందుతున్నారు" అని చెప్పాడు.
39ఆ పట్టణంలో ఉన్న సమరయ ప్రజలతో ఆ
స్త్రీ, "నేను చేసినదంతా ఆయన చెప్పాడు" అని
చెప్పింది. ఆ కారణంగా అనేకులు యేసును నమ్మారు.
40అందువల్ల ఆ సమరయ ప్రజలాయన దగ్గరకు వెళ్ళి
తమతో ఉండుమని వేడుకున్నారు. ఆయన వాళ్ళతో
రెండు రోజులున్నాడు. 41ఆయన చెప్పిన విషయాల
వలన యింకా అనేకులు విశ్వాసులైయ్యారు.
42ఆ సమరయ ప్రజలు ఆమెతో, "మొదట నీవు
చెప్పిన విషయాలు విని ఆయన్ని విశ్వసించాము.
కాని యిప్పుడు మేము ఆయన మాటలు స్వయంగా
విన్నాము. కనుక ఆయన్ని సంపూర్ణంగా విశ్వసి
స్తునాము. ఆయన ప్రపంచాన్ని రక్షించటానికి వచ్చిన
వాడని మాకు బాగా తెలిసిపోయింది" అని అన్నారు.

రాజ్యాధికారి కుమారునికి నయం చేయటం

(మత్తయి 8:5-13; లూకా 7:1-10)

43రెండు రోజుల తర్వాత ఆయన గలిలయకు
వెళ్ళాడు. 44అక్కడ యేసు, "ప్రవక్తకు తన స్వగ్రా
మంలో గౌరవం లేదు" అని అన్నాడు. 45ఆయన గలి
లయ వచ్చాక అక్కడి ప్రజలు ఆయనకు స్వాగత
మిచ్చారు. గలిలయ ప్రజలు కూడా పస్కా పండుగ
కోసం యెరూషలేము వెళ్ళారు. కనుక, వాళ్ళు ఆయన
అక్కడ పండుగ రోజుల్లో చేసిన వాటన్నిటిని చూశారు.
46యేసు, తాను నీళ్ళను ద్రాక్షారసంగా మార్చిన
గలిలయలోని 'కానా'ను మళ్ళీ దర్శించాడు. కపెర్న
హూము పట్టణంలో ఒక రాజ్యాధికారి ఉండే వాడు.
అతని కుమారుడు జబ్బుతో ఉన్నాడు. 47యేసు
యూదయ నుండి గలిలయకు వచ్చాడని విని ఆ
రాజ్యాధికారి ఆయన దగ్గరకు వెళ్ళాడు. వెళ్ళి చావుకు
దగ్గరగా ఉన్న తన కుమారునికి నయం చేయుమని
వేడుకున్నాడు. 48"మహత్కార్యాలు, అద్భుతాలు
చూస్తే కాని మీరు నమ్మరు" అని యేసు అతనితో
అన్నాడు.
49ఆ రాజ్యాధికారి, "అయ్యా! నా కుమారుడు
మరణించకముందే దయచేసి రండి!" అని అన్నాడు.
50యేసు,"నీవు వెళ్ళు! నీ కుమారుడు జీవిస్తాడు"
అని అన్నాడు.
అతడు యేసు మాట విశ్వసించి వెళ్ళి పోయాడు.
51అతడు యింకా దారిలో ఉండగానే అతని సేవకులు
ఎదురుగా వచ్చి బాబుకు నయమై పోయిందని
చెప్పారు. 52అతడు వాళ్ళను తన కుమారునికి ఏ
సమయంలో నయమైందని అడిగాడు.
వాళ్ళు, "నిన్న ఒంటిగంటకు జ్వరం విడిచింది"
అని సమాధానం చెప్పారు. 53సరిగ్గా అదే సమయానికి
యేసు తనతో, "నీ కుమారుడు జీవిస్తాడు" అని అన్న
విషయం అతనికి జ్ఞాపకం వచ్చింది. అందువల్ల అతడు,
అతని యింట్లోని వాళ్ళంతా ప్రభువుని నమ్మారు.
54యూదయ దేశం నుండి గలిలయకు వచ్చాక
యిది యేసు చేసిన రెండవ మహత్కార్యము.

చిన్న కొలను దగ్గర నయం చేయటం

5 కొద్ది రోజుల తర్వాత యూదుల పండుగ
వచ్చింది. యేసు యెరూషలేముకు వెళ్ళాడు.
2అక్కడ యెరూషలేములో గొఱ్ఱెల ద్వారం దగ్గర
ఒక కొలను ఉండేది. దీన్ని హీబ్రూ భాషలో బేతెస్థ
అని అంటారు. దీని చుట్టూ ఐదు మండపాలు ఉండేవి.
3చాలామంది వికలాంగులు, గ్రుడ్డి వాళ్ళు, కుంటివాళ్ళు,
పక్షవాత రోగులు అక్కడ వేచి ఉండేవాళ్ళు. 4"అప్పుడ
ప్పుడు ప్రభువు దూత దిగి వచ్చి ఆ నీళ్ళను కదిలించేవాడు.
అలా నీళ్ళు కదిలిన వెంటనే ఆ కోనేరులోకి దిగిన మొదటి
వాని రోగాలన్నీ నయమయ్యేవి. అని చెప్పబడింది.* 5అక్క
డున్న వాళ్ళలో ఒకడు ముప్పైఎనిమిది సంవత్సరాల
నుండి రోగంతో బాధ పడ్తూ ఉన్నాడు. 6యేసు
అతడక్కడ ఉండటం చూసాడు. చాలాకాలం నుండి
అతడాస్థితిలో ఉన్నాడని గ్రహించి అతనితో, "నీకు
నయం కావాలని ఉందా?" అని అడిగాడు.
7ఆ వికలాంగుడు, "అయ్యా! నీళ్ళు కదిలి నప్పుడు
ఆ కోనేరులోకి దించటానికి ఎవరూ లేరు; అయినా
వెళ్ళటానికి ప్రయత్నిస్తుండగానే, ఇంకొకడు నాకన్నా
ముందు ఆ నీళ్ళలోకి దిగుతాడు" అని అన్నాడు.
8అప్పుడు యేసు అతనితో, "లే! నీ చాప తీసు
కొని నడువు!" అని అన్నాడు. 9అతనికి వెంటనే
నయమైపోయింది. అతడు తన చాపతీసుకొని వెళ్ళి
పోయాడు.
ఈ సంఘటన విశ్రాంతి రోజున జరిగింది. 10తత్కా
రణంగా యూదులు కోలుకున్న వానితో, "ఇది
విశ్రాంతి రోజు. ధర్మశాస్త్రం ప్రకారం నీవు చాపమోసుక
వెళ్ళటానికి వీల్లేదు" అని అన్నారు.
11కాని అతడు, "నాకు నయం చేసిన వ్యక్తి, 'నీ
చాప పట్టుకొని వెళ్ళు' అని అన్నాడు" అని సమాధానం
చెప్పాడు.
12వాళ్ళు, "నీ చాప తీసుకొని నడవమన్న
వాడెవడు?" అని అడిగారు.
13ప్రజల గుంపు ఉండటం వల్ల యేసు అక్కడి
నుండి వెళ్ళిపోయాడు. కనుక తనకు నయం చేసిన
వాడెవరో అతడు చూపలేక పోయాడు.
14ఆ తర్వాత యేసు అతణ్ణి మందిరంలో కలుసు
కొని, "చూడు! నీవు తిరిగి ఆరోగ్యవంతుడవు

వచనము 4 కొన్ని గ్రీకు ప్రతులలో, "వారు నీళ్ళు
కదలింపబడేవరకు వేచి ఉండెడి వారు" అని చేర్చబడింది.

అయ్యావు. పాపాలు చెయ్యటం మానేయి. లేకపోతే
ఇంతకన్నా ఎక్కువ కీడు సంభవించవచ్చు!” అని
అన్నాడు.
15ఆ తర్వాత వాడు వెళ్ళి, తనకు నయం చేసిన
వ్యక్తి యేసు అని చెప్పాడు.

కుమారుని ద్వారా జీవము

16యేసు విశ్రాంతి రోజున యివన్నీ చెశాడని తెలి
యటం వల్ల యూదులు ఆయన్ని పీడించటం
మొదలు పెట్టారు. 17యేసు వాళ్ళతో, “నా తండ్రి
అన్నివేళలా పని చేస్తాడు. అందువల్ల నేనుకూడా పని
చేస్తున్నాను” అని సమాధానం చెప్పాడు.
18ఈ కారణంగా యూదులాయన్ని చంపటానికి
యింకా గట్టిగా ప్రయత్నించారు. వాళ్ళు, “అతడు
విశ్రాంతి రోజును పాటించక పోవటమే కాకుండా,
దేవుడు తన తండ్రి అని కూడా అంటున్నాడు. అలా
చేసి తనను దేవునితో సమానం చేసు కొంటున్నాడు”
అని అన్నారు.
19యేసు, “ఇది నిజం. కుమారుడు ఏదీ స్వయంగా
చెయ్యలేడు. తన తండ్రి చేస్తున్న దాన్ని చూసి,
దాన్ని మాత్రమే కుమారుడు చెయ్యగలడు. తండ్రి
ఏది చేస్తాడో, కుమారుడూ అదే చేస్తాడు. 20తండ్రికి
కుమారుని పట్ల ప్రేమ ఉంది కనుక తాను చేస్తున్నవన్నీ
ఆయనకు చూపిస్తాడు. భవిష్యత్తులో ఆయనకు
యింకా గొప్ప వాటిని చూపిస్తాడు. అప్పుడు మీరంతా
ఆశ్చర్య పోతారు. 21తండ్రి చనిపోయిన వాళ్ళను బ్రతి
కించినట్లే కుమారుడు కూడా తనకు యిష్టం వచ్చిన
వాళ్ళకు ప్రాణం పోస్తాడు. 22అంతేకాదు, తండ్రి ఎవరి
మీద తీర్పు చెప్పడు. తీర్పు చెప్పటానికి కుమారునికి
సర్వాధికారాలు ఇచ్చాడు. 23తండ్రిని గౌరవించినట్లు,
కుమారుణ్ణి గౌరవించాలని యిలా చేసాడు. కుమారుణ్ణి
గౌరవించని వాడు, ఆ కుమారుణ్ణి పంపిన తండ్రిని
కూడా గౌరవించనట్లే పరిగణింపబడతాడు” అని
అన్నాడు.
24యేసు, “ఇది సత్యం. నామాటలు విని నన్ను
పంపిన వానిని నమ్మువాడు అనంత జీవితం పొందు
తాడు. అలాంటి వాడు శిక్షింపబడడు. అంటే అతడు
చావు తప్పించుకొని జీవాన్ని పొందాడన్న మాట.
25ఇది సత్యం. దేవుని కుమారుని స్వరం చనిపోయిన
వాళ్ళు వినే కాలం రాబోతూవుంది. ఇప్పటికే వచ్చింది.
ఆ స్వరం విన్నవాళ్ళు క్రొత్త జీవితాన్ని పొందుతారు.
26ఎందుకంటే, జీవానికి తండ్రి ఏ విధంగా మూలపురు
షుడో అదేవిధంగా కుమారుడు కూడా జీవానికి మూల
పురుషుడు. కుమారుణ్ణి మూలపురుషుడుగా చేసింది
తండ్రి! 27కుమారుడు మానవావతారం పొందాడు
కనుక తండ్రి ఆయనకు తీర్పు చెప్పే అధికారం
యిచ్చాడు. ఆయన స్వరం వినే కాలం రానున్నది.
28ఆశ్చర్యపడకండి! సమాధుల్లో ఉన్న వాళ్ళందరూ
ఆయన స్వరం వినే కాలం రానున్నది. 29వెలుపలికి
రండి! మంచి చేసిన వాళ్ళు నిరంతరం జీవించటానికి
బ్రతికి వస్తారు. కీడు చేసిన వాళ్ళు నిరంతరం
శిక్షింపబడటానికి బ్రతికివస్తారు.
30“నేను స్వయంగా ఏదీ చెయ్యలేను. నేను దేవుడు
చెప్పమన్న తీర్పు చెబుతాను. అందువలన నా తీర్పు
న్యాయమైనది. నెరవేర వలసింది నాయిచ్ఛ కాదు.
నేను నన్ను పంపిన వాని యిచ్ఛ నెర వేర్చటానికి
వచ్చాను.

సాక్ష్యం

31“నా పక్షాన నేను సాక్ష్యం చెబితే దానికి విలువ
ఉండదు. 32కాని నా పక్షాన సాక్ష్యం చెప్పేవాడు మరొ
కాయన ఉన్నాడు. నా విషయంలో ఆయన చెప్పే
సాక్ష్యానికి విలువ ఉందని నాకు తెలుసు.
33“మీరు మీ వాళ్ళను యోహాను దగ్గరకు పంపారు.
అతడు న్యాయం పక్షాన మాట్లాడాడు. 34మానవుని
సాక్ష్యం నాకు కావాలని కాదు. మీరు రక్షింపబడాలని
ఈ విషయం చెబుతున్నాను. 35యోహాను ఒక దీపంలా
మండుచూ వెలుగు నిచ్చాడు. కొంతకాలం మీరా
వెలుగు ద్వారా లాభంపొంది ఆనందించారు.
36“నా దగ్గర యోహాను సాక్ష్యాని కన్నా గొప్ప
సాక్ష్యం ఉంది. పూర్తి చెయ్యమని తండ్రి నాకు అప్ప
గించిన కార్యాల్ని నేను పూర్తి చేస్తున్నాను. ఈ కార్యాలు
తండ్రి నన్ను పంపాడని నిరూపిస్తాయి. 37నన్ను పంపిన
తండ్రి స్వయంగా నన్ను గురించి చెప్పాడు. మీరాయన
స్వరం ఎన్నడూ వినలేదు. ఆయన రూపాన్ని
ఎప్పుడూ చూడలేదు. 38అంతే కాక ఆయన పంపిన
వాణ్ణి మీరు నమ్మటం లేదు. కనుక, ఆయన బోధనలు
మీ మనస్సులో నివసించటంలేదు. 39లేఖనాల ద్వారా
అనంత జీవితం లభిస్తుందని మీరు వాటిని పరిశోధి
స్తారు. కాని ఆ లేఖనాలే నన్ను గురించి సాక్ష్యం చెపుతు
న్నాయి. 40అయినా మీరు నా దగ్గరకు వచ్చి నానుండి
క్రొత్త జీవితాన్ని పొందటానికి నిరాకరిస్తున్నారు.
41“నాకు మానవుల పొగడ్తలు అవసరం లేదు. 42కాని
మీ గురించి నాకు తెలుసు. మీకు దేవునిపట్ల ప్రేమ
లేదని నాకు తెలుసు. 43నేను నా తండ్రి పేరిట
వచ్చాను. నన్ను మీరు అంగీకరించలేదు. కాని ఒక
వ్యక్తి స్వయంగా తన పేరిట వస్తే అతణ్ణి మీరు అంగీక
రిస్తారు. 44మీరు పరస్పరం పొగడుకుంటారు. కాని
దేవుని మెప్పు పొందాలని ప్రయత్నించరు. అలాంట
ప్పుడు నన్ను ఎట్లా విశ్వసించగలరు? 45నేను
మిమ్మల్ని నా తండ్రి సమక్షంలో నిందిస్తానని అనుకో
కండి. మీరు ఆధారంగా చేసుకొన్న మోషే మిమ్మల్ని
నిందిస్తున్నాడు. 46మీరు మోషేను నమ్మినట్లైతే, అతడు
నన్ను గురించి వ్రాసాడు కనుక మీరు నన్ను కూడా

నమ్మే వాళ్ళు. [47]అతడు వ్రాసింది మీరు నమ్మనప్పుడు
నేను చెప్పింది ఎట్లా నమ్మగలరు?" అని అన్నాడు.

ఐదువేల మందికి భోజనం పెట్టటం
(మత్తయి 14:13-21; మార్కు 6:30-44;
లూకా 9:10-17)

6 ఇది జరిగిన కొద్ది రోజులకు, యేసు గలిలయ
సముద్రం (తిబెరియ సముద్రం) దాటి వెళ్ళాడు.
[2]ఆయన అద్భుతమైన మహిమలతో రోగులకు బాగు
చెయ్యటం చూసి, పెద్ద ప్రజల గుంపు ఒకటి ఆయన్ని
అనుసరిస్తూ వచ్చింది. [3]యేసు తన శిష్యులతో కలిసి
కొండ మీదికి వెళ్ళి అక్కడ కూర్చున్నాడు. [4]అవి
పస్కా పండుగకు ముందు రోజులు. పస్కా యూదుల
పండుగ.

[5]యేసు తలెత్తి పెద్ద ప్రజలగుంపు తన వైపు రావటం
చూసి, ఫిలిప్పుతో, "వీళ్ళు తినటానికి ఆహారం ఎక్కడ
కొందాం?" అని అడిగాడు. [6]అతణ్ణి పరీక్షించటానికి
మాత్రమే ఈ ప్రశ్న అడిగాడు. యేసు తాను ఏమి
చెయ్యాలో ముందే ఆలోచించు కొన్నాడు.

[7]ప్రతి ఒక్కనికి ఒక్కొక ముక్క దొరకాలన్నా,
రెండువందల దేనారాలు ఖర్చు చేయవలసి వస్తుంది.
అయినా అది చాలదు.

[8]యేసు శిష్యుల్లో ఒకడైన అంద్రెయ అక్కడు
న్నాడు. యితడు సీమోను పేతురు సోదరుడు.
[9]"ఇక్కడ ఒక బాలుని దగ్గర యవలతో చేసిన ఐదు
రొట్టెలు, రెండు కాల్చిన చేపలు ఉన్నాయి. కాని
యింతమందికి అవి ఎట్లా సరిపోతాయి?" అని
అన్నాడు.

[10]యేసు, "ప్రజల్ని కూర్చోపెట్టండి!" అని
అన్నాడు. అక్కడ చక్కటి పచ్చిక బయళ్ళు ఉన్నాయి.
ప్రజలందరూ కూర్చున్నారు. అక్కడున్న పురుషుల
సంఖ్య ఐదువేలు. [11]యేసు ఆ రొట్టెల్ని తీసుకొని,
దేవునికి కృతజ్ఞత చెప్పి, అక్కడ కూర్చున్నవాళ్ళకు
పంచిపెట్టాడు. అదే విధంగా చేపల్ని కూడా పంచి
పెట్టాడు. అందరూ కావలసినంత తిన్నారు.

[12]వాళ్ళు తృప్తిగాతిన్నాక, తన శిష్యులతో, "ఏదీ
వృధా కాకుండా వాళ్ళు తినగా మిగిలిన ముక్కల్ని
ఎత్తి పెట్టండి!" అని అన్నాడు. [13]ఐదు బార్లీ రొట్టెల్ని
పంచగా మిగిలిన ముక్కల్ని శిష్యులు పండ్రెండు గంపల
నిండా నింపారు.

[14]ప్రజలు యేసు చేసిన ఆ మహా కార్యాన్ని చూసి,
"లోకానికి రానున్న ప్రవక్త ఈయనే!" అని అనటం
మొదలుపెట్టారు.

[15]యేసు వాళ్ళు తనను బలవంతంగా రాజును
చెయ్యాలనుకుంటున్నారని గ్రహించాడు. కనుక
ఆయన ఏకాంతంగా కొండకు వెళ్ళిపొయ్యాడు.

యేసు నీళ్ళపై నడవటం
(మత్తయి 14:22-27; మార్కు 6:45-52)

[16]సాయంకాలమైంది. ఆయన శిష్యులు సముద్రం
దగ్గరకు వెళ్ళారు. [17]వాళ్ళు ఒక పడవనెక్కి సముద్రంకు
అవతలి వైపుననున్న కపెర్నహూము అనే పట్టణం
వైపు వెళ్ళసాగారు. అప్పటికే చీకటి పడింది. యేసు
వాళ్ళనింకా కలుసుకోలేదు. [18]గాలి తీవ్రంగా వీయటం
వల్ల అలలు అధికమయ్యాయి. [19]మూడు నాలుగు
మైళ్ళ దూరందాకా తెడ్లు వేసాక, యేసు నీళ్ళ పై
నడుస్తూ పడవ దగ్గరకు రావటం వాళ్ళు చూసారు.
వాళ్ళకు బాగా భయం వేసింది. [20]కాని, యేసు
వాళ్ళతో, "నేనే! భయపడకండి!" అని అన్నాడు.
[21]ఈ మాట అన్న తర్వాత ఆయన పడవలోకి రావటా
నికి వాళ్ళు అంగీకరించారు. ఆ తదుపరి వాళ్ళు, తాము
వెళ్ళదలచిన తీరాన్ని త్వరలోనే చేరుకున్నారు.

[22]తెల్లవారింది. అవతలి ఒడ్డున ఉండి పోయిన
ప్రజలకు అక్కడ ఒకే పడవ ఉందని, యేసు శిష్యులతో
కలసి వెళ్ళలేదని, శిష్యులు మాత్రమే వెళ్ళారని, తెలుసు
కొన్నారు. [23-24]వాళ్ళు యేసు, ఆయన శిష్యులు
అక్కడ లేరని గ్రహించిన వెంటనే, వెతకటానికి నిశ్చ
యించుకున్నారు. తిబెరియ నుండి కొన్ని పడవలు
వచ్చి ఒడ్డు చేరాయి. ప్రభువు దేవునికి కృతజ్ఞత చెప్పి,
రొట్టెల్ని ప్రజలకు పంచిన స్థలం దీని సమీపంలో
ఉంది. వాళ్ళు ఆ పడవలెక్కి ఆయన్ని వెదుకుతూ
కపెర్నహూము వెళ్ళారు.

యేసు మన జీవితానికి ఆహారం లాంటివాడు

[25]యేసు అవతలి ఒడ్డున కనిపించగానే, వాళ్ళు
ఆయనతో, "రబ్బీ! మీరు ఇక్కడికి ఎప్పుడు
వచ్చారు?" అని అడిగారు.

[26]యేసు, "ఇది నిజం. అద్భుతాల్ని చూసినందు
వలన నన్ను మీరు వెతకటం లేదు. రొట్టెలు తిని మీ
కడుపులు నింపుకొన్నందుకు నా కోసం వెతుకు
తున్నారు. [27]చెడిపోయే ఆహారం కోసం పాటు పడ
కండి. చిరకాలం ఉండే ఆహారం కోసం పాటు పడండి.
దాన్ని మనుష్యకుమారుడు మీకిస్తాడు. ఆయన పై
తండ్రి అయిన దేవుడు తన అంగీకార ముద్రవేశాడు"
అని చెప్పాడు.

[28]వాళ్ళు ఆయన్ని, "దైవకార్యం చెయ్యాలంటే
మేము ఏమి చెయ్యాలి?" అని అడిగారు.

[29]యేసు, "ఆయన్ని పంపిన వాణ్ణి నమ్మటమే
దైవకార్యం" అని సమాధానం చెప్పాడు.

[30]కనుక వాళ్ళు ఆయనతో చెప్పారు, "అలాగైతే,
మేము నమ్మేటట్లు ఏ అద్భుత కార్యాన్ని చేసి చూపి
స్తారు? [31]మా ముత్తాతలు ఎడారుల్లో మన్నాను*

మన్నా యూదులు ఎడారుల్లో ఉండగా దేవుడిచ్చిన ఆహారం.

తిన్నారు. దీన్ని గురించి గ్రంథాల్లో ఈ విధంగా వ్రాయ
బడి ఉంది, ‘ఆయన వాళ్ళు తినటానికి పరలోకం
నుండి ఆహారం యిచ్చాడు.’”
32యేసు జవాబు చెప్పుతూ, “ఇది నిజం. పర
లోకం నుండి నిజమైన ఆహారం ఇచ్చేంది మోషే
కాదు. దాన్ని యిచ్చేవాడు నా తండ్రి. 33ఆ జీవాహారం
పరలోకం నుండి దిగి వచ్చిన క్రీస్తే. ఆయన లోకానికి
జీవాన్నిస్తాడు” అని అన్నాడు.
34వాళ్ళు, “అయ్యా! యికనుండి ఈ ఆహారం
మాకివ్వండి!” అని అన్నారు.
35యేసు ఈ విధంగా చెప్పాడు: “నేను జీవాన్నిచ్చే
ఆహారాన్ని. నా దగ్గరకు వచ్చిన వాడు ఆకలితో పోడు.
నన్ను నమ్మినవానికి ఎన్నడూ దాహం కలుగదు. 36కాని
నేను ఇంతకు క్రితం చెప్పినట్లు, నన్ను చూసారు!
అయినా మీరు నమ్మలేదు! 37తండ్రి నాకప్పగించిన
వాళ్ళందరూ నా దగ్గరకు వస్తారు. నా దగ్గరకు వచ్చిన
వాణ్ణెవణ్ణి నేను ఎన్నటికి నెట్టి వేయను. 38ఎందుకంటే,
నేను పరలోకం నుండి నా యిష్టం నెర వేర్చుకోవటానికి
దిగిరాలేదు. నన్ను పంపిన వాని ఇష్టాన్ని నెర వేర్చటానికి
వచ్చాను. 39నన్ను పంపిన వాని కోరిక యిది: నా
కప్పగింపబడిన వాళ్ళను నేను పోగొట్టు కోరాదు.
వాళ్ళను చివరి రోజు బ్రతికించాలి. 40కుమారుని వైపు
చూసి ఆయన్ని నమ్మిన వాడు అనంత జీవితం
పొందాలి. ఇది నా తండ్రి కోరిక. అలా నమ్మిన వాణ్ణి
నేను చివరి రోజు బ్రతికిస్తాను.”
41ఆయన, “నేను పరలోకం నుండి వచ్చిన ఆహా
రాన్ని” అని అనటం విని యూదులు గొణిగారు.
42“ఇతడు యోసేపు కుమారుడైన యేసు కదా! ఇతని
తల్లిదండ్రుల్ని మనం ఎరుగుదుమే! మరి యిప్పు
డితడు, ‘నేను పరలోకంనుండి దిగి వచ్చానని’ ఎందుకు
అంటున్నాడు?” అని వాళ్ళన్నారు.
43యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు:
“మీలో మీరు గొణుక్కోవడం చాలించండి. 44నన్ను
పంపిన తండ్రి పంపితే తప్ప, నా దగ్గరకు ఎవ్వడూ
రాలేడు. నా దగ్గరకు వచ్చిన వాణ్ణి చివరి రోజు నేను
బ్రతికిస్తాను. 45ప్రవక్తల గ్రంథంలో ఈ విధంగా వ్రాయ
బడింది: ‘దేవుడు వాళ్ళందరికీ బోధిస్తాడు.’* తండ్రి
మాట విని ఆయన చెప్పింది నేర్చుకున్న వాళ్ళు నా
దగ్గరకు వస్తారు. 46దేవుని నుండి వచ్చిన వాడు తప్ప
తండ్రినెవ్వరూ చూడలేదు. ఆయన మాత్రమే తండ్రిని
చూసాడు. 47ఇది నిజం. నమ్మిన వానికి అనంత జీవితం
లభిస్తుంది. 48నేను మీ జీవితానికి ఆహారాన్ని. 49మీ
పూర్వీకులు ఎడారిలో ఉన్నప్పుడు
మన్నా తిన్నారు. అయినా చనిపోయారు. 50కాని
ఈయన పరమునుండి వచ్చిన నిజమైన ఆహారం.
దీన్ని అందరూ తినవచ్చు. దీన్ని తిన్నవాడు మరణిం
చడు. 51పరమునుండి వచ్చిన సజీవమైన ఆ ఆహారాన్ని
నేనే. దీన్ని తిన్నవాడు చిరకాలం జీవిస్తాడు. ఈ ఆహారం
నా శరీరం. నా శరీరాన్ని లోకం యొక్క జీవం కోసం
యిస్తాను.”
52ఆ తర్వాత, “మనకు తన శరీరాన్ని తినటానికి
ఈయన ఏవిధంగా యిస్తాడు?” అని యూదులు పర
స్పరం తీవ్రంగా వాదించుకున్నారు. 53యేసు వాళ్ళతో
ఈ విధంగా అన్నాడు: “ఇది సత్యం. మనుష్యకుమారుని
శరీరం తిని, ఆయన రక్తం త్రాగితే తప్ప మీలో జీవం
ఉండదు. 54నా శరీరము తిని, నా రక్తం త్రాగిన వానికి
అనంతజీవితం లభిస్తుంది. అతణ్ణి నేను చివరి రోజు
బ్రతికిస్తాను. 55ఎందుకంటే నా శరీరం నిజమైన
ఆహారం. నా రక్తం నిజమైన పానీ యము. 56నా
శరీరం తిని, నా రక్తం త్రాగినవాడు నాలో ఉంటాడు.
57సజీవుడైన నా తండ్రి నన్ను పంపాడు. ఆయన
కారణంగానే నేను జీవిస్తున్నాను. అదే విధంగా నన్ను
ఆహారంగా తిన్నవాడు నాకారణంగా జీవిస్తాడు. 58పర
లోకంనుండి దిగివచ్చిన నిజమైన ఆహారం యిదే!
ఇది మన పూర్వీకులు తిన్న ఆహారం లాంటిది కాదు.
వాళ్ళు అది తిన్నా చని పొయ్యారు. కాని ఈ ఆహారాన్ని
తిన్నవాళ్ళు అనంతజీవితం పొందు తారు.” 59యేసు,
కపెర్నహూము లోని యూదుల సమాజ మందిరంలో
బోధిస్తూ ఈ విషయాలు చెప్పాడు.

చాలా మంది శిష్యులు యేసును వదిలి వెళ్ళటం

60ఆయన చెప్పినవి విని చాలా మంది శిష్యులు,
“ఈ బోధన చాలా కష్టమైనది. దీన్ని ఎవరు అంగీకరించ
గలరు?” అని అన్నారు.
61తన శిష్యులు ఈ విషయాన్ని గురించి గొణు
క్కుంటున్నారని యేసు గ్రహించాడు. ఆయన
వాళ్ళతో, “ఇది మీకు కష్టంగా ఉందా? 62మనుష్య
కుమారుడు, తాను ముందున్న చోటికి వెళ్ళటం
చూస్తే మీరేమంటారు? 63ఆత్మ జీవాన్నిస్తాడు. శరీరానికి
విలువ లేదు. నా మాటలు ఆత్మకు సంబంధించినవి.
అవి జీవం. 64కాని, మీలో కొందరు నమ్మటం లేదు”
అని అన్నాడు. తనను నమ్మని వాడెవడో, తనకు
ద్రోహం చేసేవాడెవడో యేసుకు ముందునుండి
తెలుసు. 65యేసు యింకా ఈ విధంగా అన్నాడు:
“తండ్రి అనుమతిస్తే తప్ప నా దగ్గరకు ఎవ్వరూ రాలేరని
అందుకే అన్నాను.”
66ఆ రోజు నుండి చాలా మంది శిష్యులు ఆయన్ని
అనుసరించటం మానుకొని వెనక్కు మళ్ళి పోయారు.
67యేసు, “మీరు కూడా వెళ్ళాలని అను కుంటు
న్నారా?” అని పన్నెండు మందిని అడిగాడు.
68సీమోను పేతురు, “ప్రభూ మేము ఎవరి దగ్గరకు
వెళ్ళాలి? అనంత జీవితాన్ని గురించి చెప్పే మాటలు

దేవుడు … బోధిస్తాడు యెషయా 54:13.

మీ దగ్గర ఉన్నాయి. 69మీరు దేవునికి సంబంధించిన
వారని, పవిత్రులని మాకు తెలుసు. అది మేము
నమ్ముతున్నాము" అని సమాధానం చెప్పాడు.
70అప్పుడు యేసు, "మీ పన్నెండు మందిని ఎన్ను
కొన్న వాణ్ణి నేనే కదా! అయినా మీలో ఒకడు
సైతాను!" అని అన్నాడు.
71ఆయన ఉద్దేశ్యం సీమోను కుమారుడైన ఇస్కరి
యోతు యూదా అని. యూదా పన్నెండు మందిలో
ఒకడైయుండి యేసుకు ద్రోహం చేస్తాడు.

యేసు పర్ణశాలల పండుగకు వెళ్ళటం

7 ఇది జరిగిన తర్వాత, యేసు గలిలయలో
మాత్రమే పర్యటన చేసాడు. యూదులు ఆయన
ప్రాణం తీయాలనుకోవటం వలన ఆయన కావాలనే
యూదయలో పర్యటన చెయ్యలేదు. 2యూదుల
పర్ణశాలల పండుగ దగ్గరకు వచ్చింది. 3యేసు సోదరులు
యేసుతో, "నీవీ ప్రాంతం వదిలి యూదయకు వెళ్ళు.
అలా చేస్తే నీ శిష్యులు నీవు చేసే కార్యాల్ని
చూడగలుగుతారు. 4నీవు ఈ కార్యాల్ని చేస్తున్నావు.
కనుక నీవు ప్రజలముందుకు రావాలి. ఎందుకంటే,
ప్రజానాయకుడు కాదలచిన వాడు రహస్యంగా కార్యం
చేయడు" అని అన్నారు. 5అంటే ఆయన సోదరులు
కూడా ఆయన్ని నమ్మలేదన్నమాట! 6యేసు
వాళ్ళతో, "నాకింకా సమయం రాలేదు. మీకు ఏ
సమయమైనా మంచిదే. 7ప్రపంచం మిమ్మల్ని ద్వేషిం
చదు. కాని నేను దాని పనులు దుర్మార్గములని
అంటాను. కనుక అది నన్ను ద్వేషిస్తున్నది. 8మీరు
పండుగకు వెళ్ళండి. నాకు తగిన సమయం యింకా
రాలేదు కనుక నేను యిప్పుడు రాను" అని అన్నాడు.
9ఇలాగు అన్న తర్వాత యేసు గలిలయలోనే ఉండి
పోయాడు.
10ఆయన సోదరులు వెళ్ళాక ఆయన కూడా పండు
గకు వెళ్ళాడు. కాని బహిరంగంగా కాదు. రహస్యంగా.
11అక్కడ పండుగ జరిగే స్థలంలో యూదులు, 'అతడె
క్కడున్నాడు?' అని అంటూ ఆయన కోసం
వెదకసాగారు.
12ప్రజలు ఆయన్ని గురించి రహస్యంగా మాట్లా
డటం మొదలుపెట్టారు. కొందరు ఆయన మంచివాడ
న్నారు. మరి కొందరు, "కాదు, అతడు ప్రజల్ని మోసం
చేస్తున్నాడు!" అని అన్నారు. 13యూదులకు భయపడి
ఆయన్ని గురించి బహిరంగంగా ఎవ్వడూ ఏమీ
అనలేదు.

యేసు పండుగ సమయంలో బోధించటం

14పండుగ సగం కాకముందే యేసు మందిరంలోకి
వెళ్ళి బోధించటం మొదలుపెట్టాడు. 15యూదులు
ఆశ్చర్యపడి, "చదవకుండా యితడు యింత జ్ఞానాన్ని
ఏ విధంగా సంపాదించాడు" అని అన్నారు.
16యేసు, "నేను బోధించేవి నావి కావు. అవి నన్ను
పంపిన దేవునివి. 17దైవేచ్ఛానుసారం జీవించ దలచిన
వానికి నా బోధనలు దేవునివా లేక నేను స్వయంగా
నా అధికారంతో మాట్లాడుతున్నవా అన్న విషయం
తెలుస్తుంది. 18స్వతహాగా మాట్లాడే వాడు గౌరవం
సంపాదించాలని చూస్తాడు. కాని తనను పంపిన వాని
గౌరవం కోసం మాట్లాడేవాడే నిజమైన వాడు. అలాంటి
వాడు అసత్యమాడడు. 19మోషే మీకు ధర్మశాస్త్రాన్ని
అందించాడు కదా! అయినా మీలో ఒక్కడు కూడా
దాన్ని పాటించలేదు. నన్ను చంపటానికి ఎందుకు
ప్రయత్నిస్తున్నారు" అని అన్నాడు.
20"నీకేమన్నా దయ్యం పట్టిందా? నిన్ను చంప
టానికి ఎవరు ప్రయత్నిస్తున్నారు?" అని ప్రజలు
అన్నారు.
21యేసు వాళ్ళతో ఈ విధంగా అన్నాడు: "నేను
ఒక మహత్కార్యాన్ని చేసాను. దానికే మీరింత ఆశ్చర్య
పడిపోయారు. 22మోషే మీకు సున్నతి* చేయించు
కోమని చెప్పాడు. నిజానికి యిది మోషే నుండి కాదు
కాని పితరులనుండి ప్రారంభమైనది. 23కనుక అవసర
మైతే మీరు విశ్రాంతి రోజున సున్నతి చేస్తే తప్పుకాదు
కాని, నేను ఒక మనిషి దేహాన్ని సంపూర్ణంగా నయం
చేసినందుకు మీకు కోపం వస్తోందా? 24పైన చూసి
తీర్పు చెప్పటం మానుకోండి. న్యాయంగా తీర్పు
చెప్పండి."

యేసు, "క్రీస్తు"?

25అదే క్షణాన కొందరు యెరూషలేము ప్రజలు
ఈ విధంగా అనటం మొదలుపెట్టారు: "వాళ్ళు చంపా
లని ప్రయత్నిస్తున్నది ఈయనే కదా! 26ఆయనిక్కడ
బహిరంగంగా మాట్లాడుతున్నా వాళ్ళు ఆయన్ని ఒక్క
మాట కూడా అనటం లేదే! అధికారులు కూడా
ఈయన నిజంగా క్రీస్తు అని తలంచారా ఏమి? 27కాని
క్రీస్తు వచ్చేటప్పుడు ఎక్కడనుండి వస్తాడో ఎవ్వరికీ
తెలియదు. మరి ఈయనెక్కడి నుండి వచ్చాడో
మనకందరికి తెలుసు!"
28అప్పుడు యేసు మందిరంలో ఇంకను మాట్లా
డుతూ ఉండినాడు. ఆయన బిగ్గరగా, "ఔను! నేనె
వరినో మీకు తెలుసు. నేను స్వతహాగా యిక్కడికి
రాలేదు. నన్ను పంపించిన వాడు సత్యవంతుడు. ఆయ

సున్నతి పురుషాంగము యొక్క ముందు చర్మాన్ని కోయటం. ప్రతి యూద బాలునికి ఈ సున్నతి చెసేవాళ్ళు. దేవుడు అబ్రాహాముతో చేసిన ఒప్పందానికి యిది బాహ్యమైన గుర్తు.

నెవరో మీకు తెలియదు. 29కాని ఆయన నన్ను
పంపాడు కాబట్టి ఆయన దగ్గర నుండి నేను యిక్కడికి
వచ్చాను. కాబట్టి ఆయనెవరో నాకు తెలుసు” అని
అన్నాడు.
30ఇది విని వాళ్ళు ఆయన్ని బంధించాలని ప్రయ
త్నించారు. కాని ఆయన సమయం యింకా రాలేదు
కనుక ఆయన మీద ఎవ్వరూ చేయి వేయలేదు.
31అక్కడున్న వాళ్ళలో చాలా మంది ఆయన్ని విశ్వ
సించారు. వాళ్ళు, “క్రీస్తు వచ్చినప్పుడు ఈయన కన్నా
గొప్ప అద్భుతాలు చేస్తాడా?” అని అన్నారు.
32ప్రజలు ఆయన్ని గురించి యిలా మాట్లాడు
కోవటం పరిసయ్యులు విన్నారు. వాళ్ళు, ప్రధాన
యాజకులు కలిసి ఆయన్ని బంధించటానికి భటుల్ని
పంపారు. 33కనుక యేసు ప్రజలతో, “నేను మీతో
కొద్దికాలమే ఉంటాను. ఆ తర్వాత నన్ను పంపిన
వాని దగ్గరకు వెళ్తాను. 34నా కోసం మీరు వెతుకుతారు.
కాని నన్ను కనుక్కోలేరు. నేనున్న చోటికి మీరు
రాలేరు” అని అన్నాడు.
35యూదులు తమలో తాము, “మనం కనుక్కో
కుండా ఉండేటట్లు ఇతడు ఎక్కడికి వెళ్ళ దలిచాడు?
గ్రీకుల మధ్య నివసిస్తున్న మనవాళ్ళ దగ్గరకు వెళ్ళి
గ్రీకులకు బోధిస్తాడా? 36‘నా కోసం వెతుకుతారు,
కాని కనుక్కోలేరు. నేనున్న చోటికి మీరు రాలేరు’
అని అతడు అనటంలో అర్థమేమిటి?” అని మాట్లాడు
కున్నారు.
37పండుగ చివరి రోజు చాలా ముఖ్య మైనది. ఆ
రోజు యేసు నిలుచుని పెద్ద గొంతుతో, “దాహం
వేసినవాడు నా దగ్గరకు రావచ్చు. వచ్చి తన దాహం
తీర్చుకోవచ్చు. 38లేఖనాలు చెప్పినట్లు, నన్ను నమ్మిన
వాని లోపలి నుండి జీవపు ఊటలు ప్రవహిస్తాయి”
అని అన్నాడు. 39అంటే, తనను నమ్మిన వాళ్ళకు
ముందుగా లభించబోయే ఆత్మను గురించి ఈ
మాటలు చెప్పాడు. ఆయన మహిమపర్చబడలేదు.
కనుక దేవుడు యింత వరకు ఆత్మను ఎవ్వరికీ
యివ్వలేదు.
40ఆయన మాటలు విన్నాక కొందరు, “ఈయన
తప్పక ప్రవక్త అయివుండాలి” అని అన్నారు.
41మరికొందరు, “ఈయన క్రీస్తు అయ్యి ఉండాలి”
అని అన్నారు.
కాని యితర్లు, “క్రీస్తు గలిలయనుండి ఎట్లా
వస్తాడు? 42ఆయన దావీదు వంశం నుండి, దావీదు
నివసించిన బేత్లెహేమునుండి వస్తాడని లేఖనాల్లో
వ్రాసారు కదా!” అని అన్నారు.
43యేసును బట్టి అక్కడున్న ప్రజలలో భేధాభి
ప్రాయం కలిగింది. 44కనుక ఆయన్ని బంధించాలను
కున్నారు. కాని ఎవ్వరూ ఆయన పై చెయ్యి వెయ్య
లేదు.

యూదుల నాయకులు విశ్వసించక పోవటం

45చివరకు భటులు ప్రధానయాజకుల దగ్గరకు,
పరిసయ్యుల దగ్గరకు తిరిగి వెళ్ళి పొయ్యారు. వాళ్ళు
ఆ భటుల్ని, “అతణ్ణెందుకు పిలుచుకొని రాలేదు?”
అని అడిగారు.
46వాళ్ళు, “అతడు మాట్లాడినట్లు ఇంత వరకు
ఎవ్వరూ మాట్లాడలేదు!” అని అన్నారు.
47పరిసయ్యులు, “అంటే! మిమ్మల్ని కూడా అతడు
మోసం చేసాడా? 48పాలకుల్లో కాని, పరిసయ్యుల్లో
కాని అతణ్ణి నమ్మిన వాళ్ళెవ్వరూ లేరు. 49ధర్మశాస్త్రాన్ని
గురించి ఏమీ తెలియని ఆ ప్రజల మీద దేవుని శాపం
ఉందన్నట్లే!” అని అన్నారు.
50నీకొదేము వాళ్ళలో ఒకడు. ఇతడు ఇదివరలో
యేసు దగ్గరకు వెళ్ళి వచ్చాడు. 51అతడు, “మన
ధర్మశాస్త్రం విచారణ చేయకుండా, అతని వాదన విన
కుండా, అతడు చేసింది తెలుసుకోకుండా శిక్ష విధి
స్తుందా?” అని అడిగాడు.
52వాళ్ళు, “నీవు కూడా గలిలయవాడవా? ధర్మ
శాస్త్రాన్ని చదువు. ప్రవక్త గలిలయనుండి రాడని నీకే
తెలుస్తుంది” అని సమాధానం చెప్పారు.

ముఖ్యమైన ప్రాచీన వ్రాతప్రతులు యోహాను
7:53-8:11 లేవు.

వ్యభిచరించిన స్త్రీ

53ఆ తర్వాత అందరూ తమ తమ ఇళ్ళకు వెళ్ళి
పొయ్యారు.
8 యేసు మళ్ళీ ఒలీవల చెట్ల కొండ మీదికి వెళ్ళాడు.
2సూర్యోదయం అవుతుండగా ఆయన మళ్ళీ
మందిరంలో కనిపించాడు. అక్కడ ప్రజలు ఆయన
చుట్టూ సమావేశమయ్యారు. వాళ్ళకు బోధించటానికి
ఆయన కూర్చున్నాడు. 3వ్యభిచారం చేస్తుండగా పట్టు
బడిన స్త్రీని శాస్త్రులు, పరిసయ్యులు కలిసి అక్కడికి
తీసుకొని వచ్చారు. ఆమెను అందరి ముందు నిలుచో
బెట్టి 4యేసుతో, “బోధకుడా! ఈ స్త్రీ వ్యభిచారం
చేస్తుండగా పట్టుబడింది. 5మోషే, ధర్మశాస్త్రంలో
యిలాంటి స్త్రీని రాళ్ళతో కొట్టి చంపు మని ఆజ్ఞాపిం
చాడు. మీరేమంటారు?” అని అడిగారు. 6ఆయన్ని
పరీక్షించటానికి ఈ ప్రశ్న వేసారు. ఆయన్ని శిక్షించ
టానికి కారణం దొరుకుతుందని వాళ్ళ ఉద్దేశ్యం. కాని
యేసు వంగి, నేలపై తన వ్రేలితో వ్రాయటం మొదలు
పెట్టాడు. 7వాళ్ళు ప్రశ్నలు వేస్తూనే ఉన్నారు. యేసు
తలెత్తి చూస్తూ, “మీలో పాపం చెయ్యని వాడు ఎవరైనా
ఉంటే, అతడు ఆమెపై మొదటిరాయి విసర వచ్చు!”
అని అన్నాడు. 8ఇలా అన్నాక, మళ్ళీ క్రిందికి వంగి
నేలపై వ్రాస్తూ ఉన్నాడు.

9ఇది విన్న వాళ్ళు ఒక్కొక్కరు అక్కడి నుండి
వెళ్ళటం మొదలుపెట్టారు. మొదట వృద్ధులు వెళ్ళి
పోయారు. చివరకు అక్కడ నిలుచున్న స్త్రీతో యేసు
మాత్రం మిగిలి పోయ్యాడు. 10యేసు తలెత్తి చూస్తూ,
“వాళ్ళెక్కడమ్మా! నిన్నెవ్వరూ శిక్షించ లేదా?” అని
అడిగాడు.
11“లేదు ప్రభూ!” అని ఆమె అన్నది.
“నేను కూడా శిక్ష విధించను. వెళ్ళు! ఇకనుండి
పాపం చెయ్యకు!” అని అన్నాడు.

యేసు ఈ ప్రపంచానికి వెలుగు

12యేసు మరొక సమయంలో ప్రజలకు బోధించి
నప్పుడు, “నేను ప్రపంచానికి వెలుగును. నన్ను అను
సరించినవాళ్ళు అంధకారంలో నడవరు. వాళ్ళకు
జీవితం యొక్క వెలుగు లభిస్తుంది” అని అన్నాడు.
13పరిసయ్యులు సవాలు చేస్తూ, “నీ పక్షాన నీవు
సాక్ష్యం చెప్పుకుంటున్నావు. నీ సాక్ష్యం పనికి రాదు”
అని అన్నారు.
14యేసు సమాధానం చెబుతూ, “నేను నా పక్షాన
సాక్ష్యం చెబితే ఆ సాక్ష్యం నమ్మవచ్చు. ఎందుకంటే,
నేనెక్కడినుండి వచ్చానో, ఎక్కడికి వెళ్తున్నానో నాకు
తెలుసు. కాని నేను ఎక్కడినుండి వచ్చానో ఎక్కడికి
వెళ్తున్నానో మీకు తెలియదు.
15మీరు అందరి మానవుల వలె తీర్పుచెబుతారు.
నేను ఎవరిపైనా తీర్పు చెప్పను. 16కాని నేను ఒక
వేళ తీర్పు చెబితే నా తీర్పు సత్యసమ్మతమైనది.
ఎందుకంటే, నేను ఒంటరిగా తీర్పు చెప్పటం లేదు.
నన్ను పంపిన నా తండ్రి నాతో ఉన్నాడు. 17ఇద్దరు
కలసి సాక్ష్యం చెబితే ఆ సాక్ష్యాన్ని నమ్మవచ్చని మీ
ధర్మశాస్త్రంలో వ్రాసారు. 18నేను నా పక్షాన సాక్ష్యం
చెబుతున్నాను. నా యింకొక సాక్షి నన్ను పంపిన ఆ
తండ్రి” అని అన్నాడు. 19అప్పుడు వాళ్ళు, “నీ తండ్రి
ఎక్కడ ఉన్నాడు?” అని అడిగారు.
యేసు, “మీకు నేను ఎవరినో, నా తండ్రి ఎవరో
తెలియదు. నేనెవరినో తెలిస్తే, నా తండ్రి ఎవరో
మీకు తెలుస్తుంది” అని సమాధానం చెప్పాడు. 20ఆయ
నీవిషయాలన్నీ మందిరంలో కానుకలు వేసే చోట
నిలుచొని బోధిస్తూ మాట్లాడాడు. అయినా ఆయన్నె
వరూ బంధించలేదు; కారణం? ఆయన ఘడియ
యింకా రాలేదు!
21యేసు మరొకసారి వాళ్ళతో, “నేను వెళ్తు న్నాను.
మీరు నా కోసం వెతుకుతారు. కాని నేను వెళ్ళేచోటికి
మీరు రాలేరు. ఎందుకంటే మీరు మీ పాపాల్లో మరణి
స్తారు” అని అన్నాడు.
22యూదులు, “ఆత్మహత్య చేసుకొంటాడా?
అందుకేనా, ‘నేను వెళ్ళే చోటికి మీరు రాలేరు’ అని
అంటున్నాడు” అని అన్నారు.
23యేసు, “మీరు యిక్కడి వాళ్ళు. నేను పైనుండి
వచ్చిన వాణ్ణి. మీరు ఈలోకపు వాళ్ళు, నేను ఈ
లోకపు వాణ్ణి కాదు. 24మీరు మీ పాపాలతో మరణిస్తారు”
అని అన్నాడు.
25వాళ్ళు, “అది సరే కాని, నీవెవరు?” అని అడిగారు.
యేసు, “నేను యింతదాకా ఎవర్నని చెబు
తున్నానో ఆయన్నే” అని అన్నాడు. 26“నేను మీ
తీర్పు విషయంలో ఎన్నో సంగతులు చెప్పగలను.
కాని దానికి మారుగా నన్ను పంపిన వాని నుండి విన్న
వాటిని మాత్రమే ప్రపంచానికి చెబుతున్నాను. ఆయన
నమ్మదగినవాడు” అని అన్నాడు.
27ఆయన తన తండ్రిని గురించి చెబుతున్నాడు.
వాళ్ళు అర్థం చేసుకోలేదు. 28అందువలన యేసు
వాళ్ళతో, “మనుష్యకుమారుణ్ణి పైకి లేపినప్పుడు
ఆయన నేనేనని మీరు తెలుసుకుంటారు. అంతేకాక
స్వతహాగా నేను ఏమీ చెయ్యనని, నా తండ్రి బోధించిన
వాటిని మాత్రమే చెబుతానని తెలుసుకుంటారు.
29నన్ను పంపిన వాడు నాతో ఉన్నాడు. నేను అన్ని
వేళలా ఆయనకు యిష్టమైనవే చేస్తాను. కనుక ఆయన
నన్ను ఒంటరిగా వదిలి వేయడు” అని అన్నాడు.
30ఆయన చెప్పిన విషయాలు విని అనేకులు ఆయన
విశ్వాసులైయ్యారు.

అబ్రాహాము సంతానం

31తనను నమ్మిన యూదులతో యేసు, “మీరు
నా బోధనలు పాటిస్తే, మీరు నా నిజమైన శిష్యులు.
32అప్పుడు మీరు సత్యాన్ని గురించి తెలుసు కుంటారు.
ఆ సత్యమే మీకు స్వేచ్ఛ కలిగిస్తుంది” అని అన్నాడు.
33వాళ్ళు, “మేము అబ్రాహాము వంశీయులం.
మేమింతవరకు ఎవ్వరికి బానిసలుగా ఉండలేదు. మరి
మాకు స్వేచ్ఛ కలుగుతుందని ఎందుకంటున్నావు?”
అని అన్నారు. 34యేసు జవాబు చెప్పుతూ, “ఇది నిజం.
పాపం చేసిన ప్రతి ఒక్కడూ పాపానికి బానిస ఔతాడు.
35బానిసకు కుటుంబంలో శాశ్వతమైన స్థానం ఉండదు.
కాని కుమారుడు శాశ్వతంగా ఆ యింటికి చెందినవాడు.
36కుమారుడు స్వేచ్ఛ కలిగిస్తే మీకు నిజమైన స్వేచ్ఛ
కలుగుతుంది. 37మీరు అబ్రాహాము సంతానమని నాకు
తెలుసు. అయినా మీకు నా సందేశం నచ్చలేదు.
కనుక నన్ను చంపటానికి ప్రయత్నిస్తున్నారు. 38నేను
నా తండ్రి సమక్షంలో చూసిన దాన్ని చెబుతున్నాను.
మీరు మీ తండ్రి* నుండి విన్నదాన్ని చేస్తున్నారు”
అని అన్నాడు.
39“అబ్రాహాము మా తండ్రి” అని వాళ్ళు
సమాధానం చెప్పారు.

మీ తండ్రి ఇక్కడ సాతాను వాళ్ళ తండ్రి అని అర్థము. 8:44 వచనం చూడండి.

యేసు, “మీరు అబ్రాహాము సంతానమైతే అబ్రా
హాము చేసినట్లు చేసేవాళ్ళు! 40నేను చేసిందల్లా దేవుని
నుండి విన్న సత్యాన్ని చెప్పటమే! దానికి మీరు నన్ను
చంపాలని ప్రయత్నిస్తున్నారు. అబ్రాహాము మీలా ప్రవ
ర్తించలేదు. 41మీరు మీ తండ్రి చేసినట్లు చేస్తున్నారు”
అని అన్నాడు.
వాళ్ళు, “మేము అక్రమంగా పుట్టలేదు. మాకు
దేవుడొక్కడే తండ్రి” అని అన్నారు.
42యేసు వాళ్ళతో ఈ విధంగా అన్నాడు: “దేవుడు
మీ తండ్రి అయినట్లయితే నేను దేవునినుండి వచ్చానని
నమ్మేవాళ్ళు. కనుక మీరు నన్ను ప్రేమించే వాళ్ళు.
స్వతహాగా నేను యిక్కడికి రాలేదు. దేవుడే నన్ను
పంపాడు. 43మీరు నా సందేశం అంగీకరించటం లేదు
కనుక నేను చెప్పేది మీకు అర్థం కావటం లేదు.
44మీరు సైతానుకు చెందిన వాళ్ళు. వాడే మీ తండ్రి.
మీ తండ్రి కోరికల్ని తీర్చడమే మీ అభిలాష. వాడు
మొదటి నుండి హంతకుడు. వాడు సత్యాన్ని అనుస
రించడు. వాడిలో సత్యమనేది లేదు. అబద్ధ మాడటం
వాడి ప్రకృతి. కనుక వాడు అన్ని వేళలా అబద్ధమాడు
తాడు. వాడు అబద్ధానికి తండ్రి. 45నేను నిజం చెప్పటం
వల్ల మీరు నమ్మటంలేదు. 46నేను పాపం చేశానని
మీలో ఎవరైనా నిరూపించగలరా? నేను నిజం చెబుతు
న్నాను కదా! నన్నెందుకు విశ్వసించరు. 47దేవుని
సంతానం దేవుని మాట వింటుంది. మీరు దేవుని
సంతానం కాదు కనుక నేను చెప్పింది వినటంలేదు.”

యేసు, అబ్రాహాము

48“నీవు సమరయ దేశస్థుడవని, నీకు దయ్యం
పట్టిందని మేమనటంలో నిజం లేదా?” అని వాళ్ళు
ప్రశ్నించారు.
49“నాకు దయ్యం పట్టలేదు. నేను నా తండ్రిని
గౌరవిస్తాను. మీరు నన్ను అగౌరవ పరుస్తున్నారు.
50నేను నా కీర్తిని కోరటం లేదు. కాని నా కీర్తి కోరేవాడొ
కాయన ఉన్నాడు. ఆయనే న్యాయాధిపతి. 51ఇది
నిజం. నా బోధ అనుసరించిన వాడు ఎన్నటికీ చావు
చూడడు” అని అన్నాడు.
52ఇది విని యూదులు బిగ్గరగా, “నీకు దయ్యం
పట్టిందని మాకిప్పుడు తెలిసింది! అబ్రాహాము చని
పోయాడు. అలాగే ప్రవక్తలు చనిపోయారు. అయినా
నీ బోధన అనుసరించిన వాడు చనిపోడని అంటు
న్నావు. 53నీవు మా తండ్రి అబ్రాహాము కన్నా గొప్ప
వాడవా? అతడు చనిపొయ్యాడు. ప్రవక్తలు కూడా
చనిపొయ్యారు. నీ మనస్సులో నీవెవరవనుకుంటు
న్నావు?” అని అన్నారు.
54యేసు, “నన్ను నేను పొగుడుకుంటే ఆ పొగడ్తకు
అర్థం లేదు. నన్ను పొగిడేవాడు నా తండ్రి. ఆయన
మీ దేవుడని మీరే అంటున్నారు. 55ఆయన మీకు
తెలియదు. కాని నాకాయన తెలుసు. ఆయన నాకు
తెలియదని అంటే, నేను మీలాగే అబద్ధాలాడినట్ల
వుతుంది. కాని ఆయన నాకు తెలుసు. ఆయన మాట
నేను పాటిస్తాను. 56మీ తండ్రి అబ్రాహాము నా కాలాన్ని
చూడగలనని గ్రహించిన వెంటనే ఆనందపడ్డాడు.
అతడు చూశాడు; ఆనంద పడ్డాడు” అని అన్నాడు.
57ఆ కారణంగా యూదులు, “నీకింకా యాభై
ఏళ్ళైనా నిండలేదు. నీవు అబ్రాహామును చూసావా?”
అని అన్నారు.
58యేసు, “ఇది నిజం. అబ్రాహాము పుట్టక ముందే
నేను ఉన్నాను” అని అన్నాడు. 59ఇది విని వాళ్ళు
ఆయన్ని కొట్టాలని రాళ్ళు ఎత్తి పట్టుకున్నారు. కాని
యేసు వాళ్ళకు కనిపించకుండా దాక్కొని ఆ గుంపు
నుండి వెళ్ళిపోయాడు.

యేసు ఒక పుట్టు గ్రుడ్డివానిని నయం చేయటం

9 ఆయన వెళ్తూ ఒక పుట్టు గ్రుడ్డి వాణ్ణి చూశాడు.
2ఆయన శిష్యులు ఆయనతో, “రబ్బీ! యితడు
గ్రుడ్డివానిగా పుట్టాడే! ఎవరు పాపం చేసారంటారు?
ఇతడా లేక యితని తల్లిదండ్రులా?” అని అడిగారు.
3యేసు, “ఇతడు కాని, యితని తల్లిదండ్రులు
కాని పాపం చెయ్యలేదు! దేవుని శక్తి యితని జీవితం
ద్వారా ప్రదర్శింపబడాలని గ్రుడ్డివానిగా పుట్టాడు.
4సూర్యాస్తమయం అయ్యేలోగా మనం నన్ను పంపిన
వాని కార్యం చేయాలి. రాత్రి రాబోతోంది. అప్పుడు
ఎవ్వరూ పని చెయ్యలేరు. 5ఈ ప్రపంచంలో నేను
ఉన్నంత కాలం నేను దానికి వెలుగును” అని అన్నాడు.
6ఈ విధంగా మాట్లాడి నేల మీద ఉమ్మి వేసాడు.
ఆ ఉమ్మితో బురద చేసి, ఆ గ్రుడ్డివాని కళ్ళమీద
పూసాడు. 7అతనితో, “వెళ్ళి, సిలోయం కోనేట్లో
కడుక్కో!” అని అన్నాడు. సిలోయం అన్న పదానికి
అర్థం ‘పంపబడిన వాడు’. ఆ గ్రుడ్డివాడు వెళ్ళి తన
కళ్ళు కడుక్కున్నాడు. అతనికి దృష్టి వచ్చాక తిరిగి
వచ్చాడు.
8అతని ఇరుగు, పొరుగు వాళ్ళు, అతడు భిక్షమెత్తు
కుంటుండగా చూసిన వాళ్ళు, “ఈ మనిషి కూర్చొని
భిక్షమెత్తు కుంటూవుండే వాడు కదా!” అని అన్నారు.
9కొందరు, “ఔనన్నారు. మరికొందరు, కాదు
ఇతడు అతనిలా కనిపిస్తున్నాడు, అంతే!” అని అన్నారు.
కాని అతడు స్వయంగా, “నేనే అతణ్ణి” అని
అన్నాడు. 10“మరి అలాగైతే నీకు దృష్టి ఎట్లా
వచ్చింది!” అని వాళ్ళు అడిగారు.
11అతడు, “యేసు అని పిలుస్తారే ఆయన బురద
చేసి నా కళ్ళ మీద పూసాడు. తర్వాత నన్ను వెళ్ళి
సిలోయం కొనేరులో కడుక్కో మన్నాడు. నేను అలాగే
వెళ్ళి కడుక్కున్నాను. ఆ తర్వాత నాకు దృష్టి
వచ్చింది” అని సమాధానం చెప్పాడు.

12వాళ్ళు, "అతడెక్కడ ఉన్నాడు?" అని అడిగారు.
ఆయన, "నాకు తెలియదు" అని అన్నాడు.

పరిసయ్యులు విచారించటం

13వాళ్ళు యింతకు పూర్వం గ్రుడ్డివానిగా ఉన్న
వాణ్ణి పరిసయ్యుల దగ్గరకు పిలుచుకు వచ్చారు.
14బురద చేసి ఆ గ్రుడ్డివానికి నయం చేసింది విశ్రాంతి
రోజు. 15పరిసయ్యులు దృష్టి ఎట్లా వచ్చిందని అతణ్ణి
ప్రశ్నించారు.
అతడు, "ఆయన నా కళ్ళమీద బురద పూసాడు.
నేను వెళ్ళి కడుక్కొన్నాను. నాకు దృష్టి వచ్చింది"
అని అన్నాడు.
16కొందరు పరిసయ్యులు, "అతడు విశ్రాంతి
రోజును పాటించడు. కనుక అతడు దేవుని నుండి
రాలేదు!" అని అన్నారు.
మరికొందరు, "ఇతడు పాపాత్ముడైతే ఇలాంటి
అద్భుతాలు చేయగలడా?" అని అన్నారు. అలా
వారిలో వారికి వివాదం కలిగింది.
17వాళ్ళు మళ్ళీ గ్రుడ్డివానితో, "నీవు అతని గురించి
ఏమనుకొంటున్నావు" అని అడిగారు.
"ఆయన ఒక ప్రవక్త!" అని ఆ నయమైన వాడు
సమాధానం చెప్పాడు.
18ఇదివరలో గ్రుడ్డివానిగా ఉన్నవాడు యితడేనని;
యిప్పుడతనికి దృష్టి వచ్చిందని, అతని తల్లిదండ్రుల్ని
పిలువనంపే దాకా యూదులు నమ్మలేదు. 19అతని
తల్లిదండ్రులతో, "ఇతడు మీ కుమారుడా! గ్రుడ్డి వానిగా
జన్మించింది ఇతడేనా? ఇతడు ఇప్పుడెట్లా చూడగలుగు
తున్నాడు?" అని అడిగారు.
20అతని తల్లిదండ్రులు, "అతడు మా కుమారుడని,
గ్రుడ్డివానిగా జన్మించాడని మాకు తెలుసు. 21కాని
అతడు ఇప్పుడేవిధంగా చూడగలుగు తున్నాడో, అత
నికి దృష్టి ఎవరిచ్చారో మాకు తెలియదు. అతణ్ణే
అడగండి! తనను గురించి సమాధానం చెప్పుకోగల
వయస్సు అతనికి ఉంది" అని అన్నారు. 22యేసే,
"క్రీస్తు" అన్న ప్రతి ఒక్కణ్ణి సమాజ మందిరం నుండి
బహిష్కరించాలని యూదులు యిది వరకే నిశ్చయిం
చారు. కనుక వాళ్ళకు భయపడి అతని తల్లిదండ్రులు
ఈ విధంగా సమాధానం చెప్పారు. 23అందుకే వాళ్ళు,
"అతనికి వయస్సు వచ్చింది. అతణ్ణే అడగండి!" అని
అన్నారు.
24యూదులు గ్రుడ్డివానిగా ఉన్నవాణ్ణి రెండవసారి
పిలువనంపారు. అతనితో, "దేవుణ్ణి స్తుతించు, అతణ్ణి
కాదు. అతడు పాపాత్ముడని తెలుసు!" అని అన్నారు.
25"ఆయన పాపాత్ముడో, కాదో నాకు తెలియదు.
నాకు ఒకటి తెలుసు. నేనిదివరలో గ్రుడ్డి వాణ్ణి. ఇప్పుడు
చూడగలుగుతున్నాను" అని అతడు సమాధానం
చెప్పాడు.
26"అతడు ఏమి చేసాడు? ఏ విధంగా నీకు దృష్టి
కలిగించాడు?" అని వాళ్ళు అడిగారు.
27అతడు, "నేను యిది వరకే చెప్పాను. కాని
మీరు వినలేదు. మళ్ళీ ఎందుకు అడుగుతున్నారు?
మీరు కూడా ఆయన శిష్యులు కావాలని అనుకుంటు
న్నారా?" అని అన్నాడు.
28వాళ్ళు అతణ్ణి అవమానపరచారు. అతనితో,
"నువ్వు అతని శిష్యుడివి. మేము మోషే శిష్యులము.
29దేవుడు మోషేతో మాట్లాడాడని మాకు తెలుసు.
ఇక ఇతని గురించా? ఇతడెక్కడినుండి వచ్చాడో కూడా
మాకు తెలియదు" అని అన్నారు.
30అతడు, "ఇది చాలా విచిత్రం. ఆయన ఎక్కడి
నుండి వచ్చాడో కూడా మీకు తెలియదు. అయినా
ఆయన నాకు దృష్టి కలిగించాడు. 31దేవుడు పాపా
త్ముల మాటలు వినడని, తన ఆజ్ఞలను పాటిస్తున్న
విశ్వాసుల మాటలు వింటాడని మాకు తెలుసు. 32పుట్టు
గ్రుడ్డివానికి కళ్ళు తెప్పించటం ఇది వరకు ఎవ్వరూ
వినలేదు. 33ఇతడు దేవుని నుండి రానట్లైతే ఏమీ చెయ్య
లేకపొయ్యేవాడు" అని అన్నాడు.
34ఇది విని వాళ్ళు, "నీవు పాపంలో పుట్టావు.
పాపంలో పెరిగావు. మాకు ఉపదేశించటానికి నీకెంత
ధైర్యం?" అని అంటూ అతణ్ణి వెలివేశారు.
35అతణ్ణి వెలివేశారని యేసు విన్నాడు. యేసు
అతణ్ణి కనుగొని, "నీవు మనుష్యకుమారుణ్ణి నమ్ము
చున్నావా?" అని అడిగాడు.
36ఆ వ్యక్తి, "ఆయనెవరో చెప్పండి ప్రభూ!
విశ్వసిస్తాను!" అని అన్నాడు.
37యేసు, "నీవు ఆయన్ని చూస్తున్నావు. నీతో
మాట్లాడుతున్నవాడాయనే!" అని అన్నాడు.
38అతడు, "ప్రభూ! నేను నమ్ముతున్నాను!" అని
అంటూ ఆయన ముందు మోకరిల్లాడు.
39యేసు, "నేను తీర్పు చెప్పటానికి ఈ ప్రపంచం
లోకి వచ్చాను. ఆ తీర్పేదనగా-గ్రుడ్డివాళ్ళు చూడగల
గాలనీ, చూడగలమని అంటున్న వాళ్ళు గ్రుడ్డి వాళ్ళు
కావాలని నేను వచ్చాను" అని అన్నాడు.
40ఆయనతో ఉండి ఆయనన్న మాటలు విన్న
కొందరు పరిసయ్యులు, "మేము కూడా గ్రుడ్డి వాళ్ళ
మంటున్నావా?" అని అన్నారు.
41యేసు, "మీరు గ్రుడ్డి వాళ్ళైనట్లైతే మిమ్మలను
దోషులుగా పరిగణించవలసిన అవసరం ఉండదు. కాని
మీరు చూడగలము అంటున్నారు. కనుక మిమ్మల్ని
దోషులనవలసిందే!" అని అన్నాడు.

గొఱ్ఱెలకాపరి, తన గొఱ్ఱెలు

10 "ఇది నిజం. గొఱ్ఱెల దొడ్డిలోకి తలుపు ద్వారా
వెళ్ళకుండా గోడనెక్కి వెళ్ళే వాడు దొంగ,
దోపిడిగాడు. 2తలుపు ద్వారా ప్రవేశించేవాడు ఆ

గొఱ్ఱెలకు కాపరి. 3ద్వార పాలకుడు అతని కోసం
తలుపు తెరుస్తాడు. గొఱ్ఱెలు అతని స్వరము గుర్తి
స్తాయి. ఆ గొఱ్ఱెలు అతనివి. అతడు ఆ గొఱ్ఱెలను
పేరుపెట్టి పిలిచి వాటిని వెలుపలికి తీసుకొని వెళ్తాడు.
4తన గొఱ్ఱెల్ని వెలుపలికి పిలుచుకొని వచ్చాక అతడు
ముందు నడుస్తాడు. వాటికి అతని స్వరం తెలుసు
కనుక అవి అతణ్ణి అనుసరిస్తాయి. 5అవి క్రొత్త వాని
వెంట వెళ్ళవు. క్రొత్త వాని స్వరం గుర్తుపట్టలేవు.
కనుక పారిపోతాయి." 6యేసు ఈ ఉపమానం ఉపయో
గించి బోధించాడు. కాని వాళ్ళకు ఆయనేమి చెబుతు
న్నాడో అర్థం కాలేదు.

7అందువల్ల యేసు మళ్ళీ ఈ విధంగా చెప్పటం
మొదలు పెట్టాడు: "నిజంగా నేను గొఱ్ఱెలకు ద్వారాన్ని.
8నాకన్నా ముందు వచ్చిన వాళ్ళు దొంగలు, దోపిడి
గాళ్ళు. కనుక గొఱ్ఱెలు వాళ్ళ మాటలు వినలేదు.
9నేను ద్వారాన్ని. నా ద్వారా ప్రవేశించిన వాళ్ళు రక్షింప
బడతారు. వాళ్ళు స్వేచ్ఛతో లోపలికి వస్తూ పోతూ
ఉంటారు. ఆ గొఱ్ఱెలకు పచ్చిక బయళ్ళు కనిపిస్తాయి.
10దొంగ దొంగతనం చేయటానికి, చంపటానికి,
నాశనం చేయటానికి వస్తాడు. నేను వాళ్ళకు క్రొత్త
జీవితం ఇవ్వాలని వచ్చాను. ఆ క్రొత్త జీవితం సంపూర్ణ
మైనది.

11"మంచి కాపరి గొఱ్ఱెల కోసం చావటానికి కూడా
సిద్ధమౌతాడు. నేను ఆ మంచి కాపరిని. 12కూలి కోసం
పనిచేసే వాడు కాపరికాడు. గొఱ్ఱెలు అతనివి కావు.
కనుక అతడు తోడేళ్ళు రావటం చూస్తే గొఱ్ఱెల్ని
వదిలి పారిపోతాడు. అప్పుడు తోడేళ్ళు వచ్చి మంద
మీద పడి వాటిని చెదరగొడతాయి. 13అతడు కూలి
కొరకు పని చేసేవాడు కాబట్టి గొఱ్ఱెల క్షేమం చూడడు.

14-15"నేను మంచి కాపరిని. నా తండ్రికి నన్ను
గురించి, నాకు నా తండ్రిని గురించి తెలుసు. అదే
విధంగా నాకు నా గొఱ్ఱెల్ని గురించి, నా గొఱ్ఱెలకు
నా గురించి తెలుసు. నా గొఱ్ఱెల కోసం నేను ప్రాణం
ఇస్తాను. 16ఈ మందకు చెందని గొఱ్ఱెలు కొన్ని
ఉన్నాయి. అవికూడా నావే. వాటిని కూడా నేను
తీసుకొని రావాలి. అవి నా మాట వింటాయి. అప్పుడు
అన్నీ ఒకే మందగా ఉంటాయి. ఒకే ఒక కాపరి ఉంటాడు.
17నేను నా ప్రాణం యివ్వటానికి సిద్ధంగా ఉన్నాను.
దాన్ని తిరిగి పొందడానికి శక్తిమంతుడను. కనుకనే నా
తండ్రి నన్ను ప్రేమిస్తున్నాడు. 18నా ప్రాణాన్ని
నానుండి ఎవ్వరూ తీసుకోలేరు. నేను స్వయంగా నా
ప్రాణం యిస్తాను. నా ప్రాణం యివ్వటానికి, తిరిగి
తీసుకోవటానికి నాకు అధికారం ఉంది. అది నా తండ్రి
ఆజ్ఞ."

19ఈ మాటల వల్ల యూదుల్లో తిరిగి చీలికలు
వచ్చాయి. 20చాలా మంది, "దయ్యం పట్టి అతనికి
బాగా పిచ్చెక్కింది. అతని మాటలెందుకు వినటం?"
అని అన్నారు. 21కాని మరికొందరు, "అవి దయ్యం
పట్టినవాని మాటలు కావు. దయ్యం గ్రుడ్డి వాళ్ళకు
ఎట్లా దృష్టిని కలిగించగలదు?" అని అన్నారు.

యూదులు విశ్వసించకపోవటం

22ఆలయ ప్రతిష్ఠిత అనే పండుగ యెరూష
లేములో జరుగుతూంది. 23అది చలికాలం. యేసు
మందిరావరణంలో సొలొమోను మంటపం దగ్గర
నడుస్తూవున్నాడు. యూదులు ఆయన చుట్టూ గుమి
కూడారు. 24వాళ్ళు, "నీవు మమ్మల్ని ఎంతకాలం సందే
హంలో ఉంచుతావు? నీవు క్రీస్తువయినట్లైతే దాచ
కుండా చెప్పు" అని అన్నారు.

25యేసు, "ఆ విషయం నేను ఇది వరకే చెప్పాను.
కాని మీరు నమ్మటం లేదు. నా తండ్రి పేరిట నేను
చేస్తున్న అద్భుతాలే నేను ఎవరన్న దానికి రుజువు.
26కాని మీరు నా మందకు చెందిన వాళ్ళు కాదు.
కాబట్టి నన్ను విశ్వసించటం లేదు. 27నా గొఱ్ఱెలు నా
మాట గుర్తిస్తాయి. నాకు వాటిని గురించి తెలుసు.
అవి నన్ను అనుసరిస్తాయి. 28వాటికి నేను అనంత
జీవితం యిస్తాను. అవి ఎన్నటికీ మరణించవు. వాటిని
నా అండ నుండి ఎవ్వరూ తీసుకొని పోలేరు. 29వాటిని
నాకిచ్చిన నా తండ్రి అందరి కన్నా గొప్పవాడు. నా
తండ్రి అండనుండి వాటిని ఎవ్వరూ తీసుకొని పోలేరు.
30నేను, నా తండ్రి ఒకటే!" అని అన్నాడు.

31యూదులు ఆయన్ని కొట్టాలని మళ్ళీ రాళ్ళె
త్తారు. 32కాని యేసు వాళ్ళతో, "నేను నా తండ్రి
చేయుమన్న ఎన్నో మంచి పనులు చేసాను. వీటిలో
దేన్ని చేసినందుకు మీరు నన్ను కొట్టాలనుకుంటు
న్నారు?" అని అన్నాడు.

33యూదులు, "నీవు మంచి పనులు చేసినందుకు
రాళ్ళు రువ్వటం లేదు కాని, నీవు దైవదూషణ చేస్తు
న్నందుకు. మనిషివై దేవుణ్ణని అంటున్నందుకు నిన్ను
చంపదలచాము" అని అన్నారు.

34యేసు సమాధానంగా, "మీ ధర్మశాస్త్రంలో, 'మీరు
దేవుళ్ళని' దేవుడు అన్నట్లు వ్రాయబడి ఉంది. 35మీ
ధర్మశాస్త్రం అసత్యం చెప్పదు. దేవుడు తన సందేశం
విన్న ప్రజల్ని దేవుళ్ళుగా అన్నాడు. 36తండ్రి నన్ను
ఎన్నుకొని తన కార్యం చెయ్యటానికి ఈ ప్రపం
చంలోకి పంపాడు. మరి నేను దేవుని కుమారుణ్ణని
అనటం ఆయన్ని దూషించటం ఎట్లా ఔతుంది?
37నేను, నా తండ్రి కార్యం చేస్తే తప్ప నన్ను విశ్వసించ
కండి. 38నేను నా తండ్రి కార్యాన్ని చేసాను. కనుక
మరి నన్ను విశ్వసించకపోయినా కనీసం నా కార్యాన్ని
విశ్వసించండి. అలా చేస్తే నా తండ్రి నాలో ఉన్నాడని,
నేను నా తండ్రిలో ఉన్నానని మీకు స్పష్టంగా తెలిసి
పోతుంది."

39ఆయన్ని బంధించాలని వాళ్ళు మరొక సారి
ప్రయత్నించారు. కాని ఆయన అక్కడ నుండి వెళ్ళి
పోయాడు.
40యేసు మళ్ళీ యొర్దాను నది యొక్క అవతలి
ఒడ్డుకు వెళ్ళి అక్కడ ఉండిపొయ్యాడు. ఇదివరలో
యోహాను బాప్తిస్మము నిచ్చింది ఇక్కడే. 41అనేకులు
ఆయన దగ్గరకు వచ్చారు. "వాళ్ళు యోహాను ఏ
మహాత్యం చెయ్యలేదు. కాని ఈయన్ని గురించి అతను
చెప్పిన ప్రతీ విషయం నిజం" అని పరస్పరం మాట్లాడు
కున్నారు. 42అక్కడ అనేకులు యేసును విశ్వసించారు.

11 బేతనియ గ్రామానికి చెందిన లాజరుకు జబ్బు
చేసింది. మరియ, ఆమె సోదరి మార్త కూడా
ఆ గ్రామంలో ఉండే వాళ్ళు. 2ఒకప్పుడు ప్రభువు
పాదాల మీద అత్తరు పోసి తన తల వెంట్రుకలతో
తుడిచింది ఈ మరియయే! జబ్బుతో ఉండిన లాజరు
మరియ సోదరుడు. 3ఈ స్త్రీలు, "ప్రభూ! మీరు ప్రేమి
స్తున్న లాజరు జబ్బుతో ఉన్నాడు" అన్న వార్త
యేసుకు పంపారు.
4యేసు, విని, "ఈ జబ్బు చంపటానికి రాలేదు.
దేవుని కుమారునికి మహిమ కలుగచేసి తద్వారా దేవుని
మహిమను ప్రకటించటానికి వచ్చింది" అని అన్నాడు.
5యేసుకు మార్త పట్ల, ఆమె సోదరి పట్ల, లాజరు
పట్ల ప్రేమ ఉంది. 6లాజరు జబ్బుతో ఉన్నాడని యేసు
విన్నాడు. అక్కడ రెండురోజులు ఉండి, 7ఆ తర్వాత
తన శిష్యులతో, "మనమంతా యూదయకు తిరిగి
వెళ్దాం" అని అన్నాడు.
8వాళ్ళు, "కాని రబ్బీ! యింతకు ముందే
యూదులు మిమ్మల్ని రాళ్ళతో కొట్టాలని ప్రయత్నిం
చారు. అయినా మీరు తిరిగి అక్కడికి వెళ్తున్నారా?"
అని అడిగారు.
9యేసు, "దినానికి పన్నెండు గంటలు వెలుతురుం
టుంది. పగటి వేళ నడిచేవాడు ప్రపంచం యొక్క
వెలుగు చూస్తుంటాడు. కనుక క్రిందపడడు. 10రాత్రి
వేళ నడిచే వానిలో వెలుగు ఉండదు. కనుక క్రింద
పడతాడు" అని అన్నాడు.
11ఈ విషయాలు చెప్పాక యేసు యింకా ఈ
విధంగా అన్నాడు: "మన స్నేహితుడు లాజరు నిద్ర
పోయాడు. అతణ్ణి నిద్రనుండి లేపటానికి నేను అక్కడికి
వెళ్తున్నాను."
12ఆయన శిష్యులు, "ప్రభూ! నిద్రపోతే ఆరో
గ్యంగా ఉంటాడు" అని అన్నారు.
13యేసు మాట్లాడింది అతని చావును గురించి.
కాని ఆయన శిష్యులు ఆయన సహజమైన నిద్రను
గురించి మాట్లాడుతున్నాడనుకున్నారు. 14అప్పుడు
యేసు స్పష్టంగా, "లాజరు చనిపోయాడు. 15నేనక్కడ
లేనిది మంచిదైంది. మీ కోసమే అలా జరిగింది. మీరు
నమ్మాలని నా ఉద్దేశ్యం. ఇప్పుడు అక్కడికి వెళ్దాం"
అని అన్నాడు.
16దిదుమ అని పిలువబడే తోమా, మిగతా శిష్యు
లతో, "యేసుతో కలసి చనిపోవటానికి మనం కూడా
ఆయన వెంట వెళ్దాం" అని అన్నాడు.

లాజరు కుటుంబాన్ని ఓదార్చుట

17యేసు అక్కడికి చేరుకున్నాడు. నాలుగు రోజుల
ముందే లాజరు సమాధి చేయబడ్డాడని ఆయనకు
తెలిసింది.
18బేతనియ, యెరూషలేమునకు సుమారు రెండు
మైళ్ళ దూరంలో ఉంటుంది. 19చాలా మంది
యూదులు మార్తను, మరియను వాళ్ళ సోదరుడు
చనిపోయినందుకు ఓదార్చటానికి వచ్చారు.
20యేసు వస్తున్నాడని విని మార్త ఆయన్ని
కలుసుకోవటానికి వెళ్ళింది. కాని మరియ ఇంట్లోనే
ఉండిపోయింది. 21మార్త యేసుతో, "ప్రభూ! మీరి
క్కడ ఉండి ఉంటే నా సోదరుడు చనిపోయే వాడు
కాదు. 22కాని, యిప్పటికైనా మీరడిగితే దేవుడు
మీరడిగింది యిస్తాడని నాకు తెలుసు" అని అంది.
23యేసు ఆమెతో, "మీ సోదరుడు మళ్ళీ బ్రతికి
వస్తాడు" అని అన్నాడు.
24మార్త, "చివరి రోజున అనగా అందరూ బ్రతికి
వచ్చే రోజున అతడూ బ్రతికి వస్తాడని నాకు తెలుసు"
అని సమాధానం చెప్పింది.
25యేసు, "బ్రతికించే వాణ్ణి, బ్రతుకును నేనే.
నన్ను నమ్మినవాడు చనిపోయినా జీవిస్తాడు. 26జీవి
స్తున్నవాడు నన్ను విశ్వసిస్తే ఎన్నటికి మరణించడు.
ఇది నీవు నమ్ముతున్నావా?" అని అడిగాడు.
27ఆమె, "నమ్ముతున్నాను ప్రభూ! మీరు క్రీస్తు
అని, ఈ ప్రపంచంలోకి వచ్చిన దేవుని కూమారుడవని
నమ్ముతున్నాను" అని అన్నది.
28ఈ విధంగా అన్న తర్వాత యింటికి వెళ్ళి తన
సోదరి మరియను ప్రక్కకు పిలిచి, ఆమెతో,
"బోధకుడు వచ్చాడు. నీ కొరకు అడుగుతున్నాడు"
అని అంది. 29మరియ యిది విని వెంటనే లేచి ఆయన
దగ్గరకు వెళ్ళింది. 30యేసు గ్రామంలోకి రాలేదు. ఆయ
నింకా మార్త కలుసుకొన్న చోటే ఉన్నాడు. 31మరియ
యింట్లో ఆమెను ఓదారుస్తున్న యూదులు ఆమె
హడావుడిగా లేచి బయటకు వెళ్ళటం చూసారు. ఆమె
దుఃఖించటానికి సమాధి దగ్గరకు వెళ్తోందని ఆమె వెంట
వెళ్ళారు. 32మరియ యేసు ఉన్న చోటికి వెళ్ళి
ఆయన్ని చూసి, కాళ్ళ ముందుపడి, "ప్రభూ! మీరి
క్కడ ఉండి ఉంటే నా సోదరుడు చనిపోయేవాడు
కాదు!" అని అన్నది.
33ఆమె, ఆమెతో వచ్చిన యూదులు దుఃఖించటం
చూసి యేసు తన ఆత్మలో కలవర పడ్డాడు. ఆయన

హృదయం కరిగి పోయింది. 34“అతన్నెక్కడ సమాధి
చేసారు?” అని యేసు అడిగాడు. “వచ్చి చూడండి
ప్రభూ!” అని వాళ్ళు సమాధానం చెప్పారు.
35యేసు కళ్ళలో నీళ్ళు తిరిగాయి.
36అప్పుడు యూదులు, “యేసు అతన్నెంతగా
ప్రేమించాడో చూడండి!” అని అన్నారు.
37కాని కొందరు, “గ్రుడ్డివానికి కళ్ళు తెప్పించిన
యితడు, చనిపోకుండా చెయ్యలేక పోయాడా?” అని
అన్నారు.
38యేసు హృదయం మళ్ళీ కదిలింది. ఆయన
సమాధి దగ్గరకు వెళ్ళాడు. ఆ సమాధి ఒక గుహలా
ఉంది. ఒక రాయి దానికి అడ్డంగా పెట్టబడి ఉంది.
39“ఆ రాయి తీసి వెయ్యండి!” అని అన్నాడు.
చనిపోయిన వాని సోదరి మార్త, “కాని, ప్రభూ!
అతని దేహం నాలుగు రోజులనుండి అక్కడవుంది.
యిప్పటికది కంపు కొడ్తూ ఉంటుంది” అని అంది.
40అప్పుడు యేసు, “నమ్మితే దేవుని మహిమను
చూస్తావని నేను చెప్పలేదా?” అని అన్నాడు.
41వాళ్ళు ఆ రాయి తీసి వేసారు. యేసు పైకి
చూసి, “తండ్రీ నీవు నామాటలు విన్నందుకు కృత
జ్ఞుణ్ణి. 42నా మాటలు అన్ని వేళలా వింటావని నాకు
తెలుసు. నీవు నన్ను పంపించినట్లు వీళ్ళు నమ్మాలని,
వీళ్ళకు అర్థం కావాలని అక్కడ నిలుచున్న వాళ్ళ
మంచి కోసం యిలా అంటున్నాను” అని అన్నాడు.
43ఈ విధంగా అన్నాక యేసు పెద్ద స్వరంతో,
“లాజరూ! వెలుపలికి రా!” అని పిలిచాడు. 44చని
పోయిన వాడు వెలుపలికి వచ్చాడు. అతని కాళ్ళు
చేతులు వస్త్రాలతో చుట్టబడి ఉన్నాయి. అతని ముఖం
మీద కూడా ఒక గుడ్డ కట్టబడి ఉంది.
యేసు వాళ్ళతో, “సమాధి దుస్తుల్ని తీసి వేయండి,
అతణ్ణి వెళ్ళనివ్వండి!” అని అన్నాడు.
45మరియ దగ్గరకు వచ్చిన యూదుల్లో చాల మంది
యేసు చేసింది చూసి ఆయన యందు నమ్మకం
ఉంచారు. 46కొందరు మాత్రం పరిసయ్యుల దగ్గరకు
వెళ్ళి యేసు చేసింది చెప్పారు. 47అప్పుడు ప్రధాన
యాజకులు, పరిసయ్యులు మహాసభను ఏర్పాటు
చేసారు. “మనం ఏం చేద్దాం? ఈ మనుష్యుడు చాలా
మహత్కార్యాలు చేస్తున్నాడు. 48అతణ్ణి ఈ విధంగా
వదిలి వేస్తే ప్రతి ఒక్కడు అతని శిష్యుడవుతాడు. ఆ
తర్వాత రోమనులు వచ్చి మన మందిరాన్ని, మన
దేశాన్ని నాశనం చేస్తారు” అని అన్నారు.
49వాళ్ళలో ఒకడైన కయప అనబడే వాడు, “మీకేమీ
తెలియదు!” అని అన్నాడు. కయప ఆ సంవత్స రానికి
ప్రధాన యాజకుడు. 50అతడు యింకా, “దేశమంతా
నాశనం కావటానికన్నా ప్రజల కోసం ఒక మనిషి
చావటం మంచిది. ఇది మీకు అర్థం కాదా?” అని
అన్నాడు.

51-52యూదుల దేశం కోసమేకాక, ప్రపంచంలో
చెదరియున్న దేవుని ఇతర జనాంగములను ఒకటిగా
చేయటానికి కూడా యేసు ప్రాణమిస్తాడని కయప
ప్రవచనం చెప్పాడు. అవి అతడు స్వయంగా ఆడిన
మాటలు కావు. అవి అతడు ఆ సంవత్సరపు ప్రధాన
యాజకునిగా పలికిన మాటలు.
53ప్రధాన యాజకుని మాటలు విని ప్రజలు ఆనాటి
నుండి యేసును చంపటానికి పన్నాగాలు పన్నటం
మొదలు పెట్టారు. 54అందువల్ల యేసు యూదుల
మధ్య బహిరంగంగా తిరగటం మానేసి వాళ్ళకు
దూరంగా ఎడారి దగ్గర ఉన్న ఎఫ్రాయిము అనే గ్రామా
నికి వెళ్ళి పోయాడు. అక్కడ ఆయన తన శిష్యులతో
కొంత కాలం గడిపాడు.
55యూదుల పస్కా పండుగ దగ్గరకు వచ్చింది.
పండుగకు ముందు శుద్ధి చేసుకోవటానికి గ్రామ గ్రామా
లనుండి చాలా మంది ప్రజలు యెరూషలేంకు వెళ్ళారు.
56అక్కడ వీళ్ళంతా యేసు కోసం వెతికారు. మంది
రంలో సమావేశం అయ్యాక వాళ్ళు, “మీరేమను
కుంటున్నారు? పండుగకు వస్తాడా? రాడా?” అంటూ
పరస్పరం మాట్లాడుకున్నారు. 57ప్రధానయాజకులు,
పరిసయ్యులు, “యేసు ఎక్కడున్న విషయం తెలిసిన
వాడు వెంటనే తమకు తెలియచేయవలెనని” ఒక ఆజ్ఞ
ప్రకటించారు. యేసును బంధించాలని వాళ్ళ ఉద్దేశ్యం.

12 పస్కా పండుగకు ఆరు రోజుల ముందే యేసు
బేతనియ చేరుకున్నాడు. యేసు బ్రతికించిన
లాజరు యింతకు పూర్వం ఆ గ్రామంలో నివసిస్తూ
ఉండేవాడు. 2అక్కడ యేసు గౌరవార్థం ఒక విందు
ఏర్పాటు చేయబడింది. మార్త వడ్డిస్తూ ఉంది.
యేసుతో సహా కూర్చున్న వాళ్ళలో లాజరు ఒకడు.
3మరియ జటామాంసి చెట్టుతో చేయబడిన ఒక
సేరున్నర విలువైన మంచి అత్తరు యేసు పాదాల
మీద పోసి, తన తల వెంట్రుకలతో పాదాలను
తుడిచింది. ఇల్లంతా అత్తరు వాసనతో నిండిపోయింది.
4-5యూదా ఇస్కరియోతు యేసు శిష్యుల్లో
ఒకడు. యేసుకు ద్రోహం చెయ్యబోయేవాడు వీడే.
యూదా, “ఈ అత్తరు అమ్మి, ఆ డబ్బు పేద వాళ్ళ
కెందుకివ్వలేదు. ఆ అత్తరు వెల మూడువందల దేనారా
లన్నా ఉంటుంది కదా!” అని అన్నాడు. 6యూదాకు
పేద వాళ్ళపై కనికరం ఉండుటవలన యిలా అనలేదు.
వీడు దొంగ. డబ్బు సంచి తన దగ్గర ఉండటంవల్ల
దానిలోవున్న డబ్బు దొంగిలించే వాడు.
7యేసు, “ఆమె ఈ అత్తరుతో నన్ను సమాధికి
సిద్ధం చెయ్యటానికి ఈనాటి దాకా దాన్ని దాచి
ఉంచింది. 8మీతో పేదవాళ్ళు ఎప్పటికీ ఉంటారు.
కాని నేను ఎల్లకాలం మీతో ఉండను” అని అన్నాడు.
9ఇంతలో పెద్ద యూదుల గుంపు ఒకటి యేసు
అక్కడవున్నాడని విని అక్కడికి వచ్చింది. ఆయన

కోసమే కాకుండా ఆయన బ్రతికించిన లాజరును
కూడా చూడటానికి వచ్చారు. [10-11]తద్వారా ప్రధాన
యాజకులు లాజరును కూడా చంపాలని పన్నాగం
పన్నారు. ఎందుకంటే యితని కారణంగానే చాలామంది
యూదులు యేసు దగ్గరకు వెళ్ళి ఆయన యందు
నమ్మకం ఉంచారు.

మెస్సీయ యెరూషలేములో ప్రవేశించటం

(మత్తయి 21:1-11; మార్కు 11:1-11; లూకా 19:28-40)

[12]మరుసటి రోజు పండుగ కోసం వచ్చిన గుంపు
ఒకటి యేసు యెరూషలేంలోకి వస్తున్నాడని విన్నది.
[13]వాళ్ళు ఖర్జూరపు మట్టల్ని పట్టుకొని,

"హోసన్నా!* ప్రభువు పేరిట వచ్చిన
ఇశ్రాయేలు రాజు ధన్యుడు!"
కీర్తన 118:25-26

అని కేకలు వేస్తూ ఆయన్ని కలవటానికి వచ్చారు.

[14]యేసు ఒక గాడిదపిల్లను కనుగొని దానిపై
కూర్చున్నాడు. ఈ సందర్భాన్ని గురించి ప్రవచనాల్లో
ఈ విధంగా వ్రాయబడి ఉంది:

[15] "సీయోను కుమారీ, భయపడకు! గాడిద
పిల్లపై కూర్చొని నీ రాజు వస్తున్నాడు
చూడు!"
జెకర్యా 9:9

[16]ఇవి ఆయన శిష్యులకు అప్పుడు అర్థంకాలేదు.
కాని యేసు మహిమ పొందిన తర్వాత ప్రవక్తలు
ఆయన్ను గురించి వ్రాశారని గుర్తించారు. అంతేగాక
తాము చేసిన వాటిని గురించి అర్థం చేసుకొన్నారు.
[17]యేసు లాజరును సమాధినుండి లేచి రమ్మని
పిలవటము, అతణ్ణి బ్రతికించటము చూసిన ప్రజలు
ఆవార్త ప్రచారం చేసారు. [18]చాలా మంది ఆయన ఈ
అద్భుతాన్ని చేసాడని విన్నందువలన ఆయన్ని కలుసు
కోవటానికి వెళ్ళారు. [19]అందువలన పరి సయ్యులు
పరస్పరం, "చూడండి! మనం గెలవటం లేదు. ప్రపంచ
మంతా అతని వెంట ఎట్లా వెళ్తున్నారో చూడండి!"
అని మాట్లాడుకున్నారు.

యేసు తన మరణం గురించి ప్రవచించాడు

[20]పండుగ రోజు ఆరాధన చెయ్యటానికి వెళ్ళిన
వాళ్ళల్లో గ్రీకులు కూడా ఉన్నారు. [21]వాళ్ళు ఫిలిప్పును
కలుసుకొని, "అయ్యా! మేము యేసును చూడటానికి
వచ్చాము" అని అన్నారు. ఫిలిప్పు, గలిలయలోని
బేత్సయిదా అనే గ్రామానికి చెందిన వాడు. [22]ఫిలిప్పు
వెళ్ళి అంద్రెయతో చెప్పాడు. వీళ్ళిద్దరూ వెళ్ళియేసుతో
చెప్పారు.
[23]యేసు ఇలా అన్నాడు: "మనుష్యకుమారుడు
మహిమపొందు గడియ దగ్గరకు వచ్చింది. [24]ఇది నిజం.
గోధుమ విత్తనం భూమ్మీద పడి చనిపోకపోతే అది
ఒకటిగానే ఉంటుంది. అది చనిపోతే ఎన్నో విత్తనాల్ని
ఉత్పత్తి చేస్తుంది. [25]తన ప్రాణాన్ని ప్రేమించే వాడు
దాన్ని పోగొట్టుకుంటాడు. కాని ఈ ప్రాపంచిక జీవి
తాన్ని ఏవగించుకొన్నవాడు తన ప్రాణాన్ని కాపాడు
కొంటాడు. పైగా అనంతజీవితం పొందుతాడు. [26]నా
సేవ చేయదలచిన వాడు నన్ను అనుసరించాలి. నేను
ఎక్కడ ఉంటే నా సేవకుడు అక్కడ ఉంటాడు. నా
సేవ చేసేవాణ్ణి నా తండ్రి గౌరవిస్తాడు.
[27]"ఇక నా ఆత్మ కలవరం చెందుతున్నది. తండ్రీ
నేనేమనాలి? ఈ గడియనుండి నన్ను రక్షించుమని
అడగాలా? కాదు! నేను వచ్చింది ఈ గడియ కోసమే
కదా! [28]తండ్రీ నీ పేరుకు మహిమ కలిగించుకో."
అప్పుడు పరలోకం నుండి ఒక స్వరం, "నేను
యిదివరలో నా పేరుకు మహిమ కలిగించాను. మళ్ళీ
దానికి మహిమ కలిగిస్తాను!" అని అన్నది.
[29]అక్కడ నిలుచున్న ప్రజలు యిది విన్నారు.
కొందరు ఉరిమిందన్నారు. మరి కొందరు, "దేవదూత
ఆయనతో మాట్లాడాడు" అని అన్నారు.
[30]యేసు, "ఆ గొంతు మీ కోసం పలికింది. నా
కోసం కాదు. [31]ఈ ప్రపంచంపై తీర్పు చెప్పే సమయం
వచ్చింది. ఈ లోకాధికారిని బయటకు తరిమి వేసే
సమయం వచ్చింది. [32]కాని దేవుడు నన్ను ఈ భూమ్మీ
దినుండి పైకెత్తినప్పుడు నేను ప్రజలందర్ని నా
యొద్దకు ఆకర్షిస్తాను. వాళ్ళను నా దగ్గరకు పిలి పించు
కుంటాను" అని అన్నాడు. [33]ఇది చెప్పి తాను ఏ
విధంగా మరణించనున్నాడో సూచించాడు.
[34]ప్రజలు, "మేము ధర్మశాస్త్రం ద్వారా 'క్రీస్తు'
చిరకాలం ఉంటాడని విన్నాము. అలాంటప్పుడు
మనుష్యకుమారుణ్ణి దేవుడు పైకెత్తుతాడని ఎట్లా అన
గలుగుతున్నావు? ఈ మనుష్యకుమారుడెవరు?" అని
అన్నారు. [35]అప్పుడు యేసు వాళ్ళతో, "వెలుగు మీ
కోసం యింకా కొంత కాలం మాత్రమే ఉంటుంది.
చీకటి రాకముందే, అంటే వెలుగు ఉండగానే ప్రయాణం
సాగించండి. చీకట్లో నడిచే వ్యక్తికి తానెక్కడికి వెళుతు
న్నాడో తెలియదు. [36]వెలుగు ఉన్నప్పుడే దాన్ని విశ్వ
సించండి. అప్పుడు మీరు వెలుగు యొక్క సంతానంగా
లెక్కింపబడతారు" అని అన్నాడు. యేసు మాట్లాడటం
ముగించాక వాళ్ళకు కనిపించకుండా ఉండాలని
దూరంగా వెళ్ళి పోయాడు.

హోసన్నా అంటే రక్షించు అని అర్థం. కాని దాని అర్థం ఒక
పొగడ్తగా మారిపోయింది.

యూదులు నిరాకరించటం

[37]యేసు ఇన్ని మహాత్కార్యాలు వాళ్ళ సమక్షంలో చేసినా వాళ్ళలో ఆయన పట్ల విశ్వాసం కలుగలేదు.
[38]ప్రవక్త యెషయా చెప్పిన ఈ వాక్యాలు నిజం కావటానికి యిలా జరిగింది:

"ప్రభూ! మా సందేశం ఎవరు విశ్వ
సించారు? ప్రభువు తన శక్తిని ఎవరికి
చూపాడు?"

యెషయా 53:1

[39]అందుచేత వాళ్ళు విశ్వసించలేక పోయారు. ఈ విషయాన్ని యెషయా ప్రవక్త మరొక చోట చెప్పినది నెరవేరునట్లు యిలా జరిగింది:

[40] "ప్రభువు వాళ్ళ కళ్ళు కప్పి, వాళ్ళ హృద
యాలు మూసి వేశాడు. వాళ్ళు చూడ
రాదని, వాళ్ళు అర్థం చేసుకోరాదని ఆయన
ఉద్దేశ్యం. అలా చేయకపోతే వాళ్ళు నా
వైపు మళ్లుతారు. వాళ్ళకు నేను నయం
చేయవలసివస్తుంది."

యెషయా 6:10

[41]యెషయా యేసు మహిమను చూసాడు. కనుకనే ఆయన్ని గురించి ఆ విధంగా మాట్లాడాడు.
[42]ఈ పరిస్థితుల్లో కూడా యూదుల నాయకుల్లో కొందరు యేసును విశ్వసించారు. కాని పరిసయ్యులు తమను సమాజం నుండి బహిష్కరిస్తారనే భయం వల్ల ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పలేదు.
[43]ఎందుకంటే, వీళ్ళకు దేవుని మెప్పుకన్నా ప్రజల పొగడ్తలంటే ఎక్కువ యిష్టం.
[44]యేసు, "నన్ను విశ్వసించేవాడు, నన్నే కాక నన్ను పంపిన వానియందు కూడా విశ్వసిస్తాడు.
[45]అతడు నన్ను చూసేటప్పుడు నన్ను పంపిన వానిని చూస్తున్నట్లే!
[46]నేను ఈ ప్రపంచంలోకి వెలుగ్గా వచ్చాను! ఎందుకంటే నన్ను విశ్వసించేవాడు చీకటిలో ఉండ కూడదని. అందుచేత నేను చెప్పే మాటలన్నీ తండ్రి నాతో చెప్పుమని ఇచ్చిన మాటలే.
[47]"ఎవడైనను నా మాటలు విని వాటిని అనుసరించని వానికి నేను తీర్పు తీర్చను. ఎందుకంటే నేను ఈ ప్రపంచానికి తీర్పు తీర్చటానికి రాలేదు, కాని నేను రక్షించటానికి వచ్చాను.
[48]నన్ను, నా మాటల్ని ఇష్టపడక వ్యతిరేకించేవానిపై ఒక న్యాయాధిపతి ఉన్నాడు. నేను పలికిన మాటయే చివరి దినమున వానికి తీర్పుతీరుస్తుంది.
[49]నేను నా యిష్ట ప్రకారం మాట్లాడలేదు, గాని నా తండ్రి ఏమి చెప్పుమని నాకు ఆజ్ఞాపించాడో అలాగే చెప్పాను.
[50]ఆయన ఆజ్ఞ నిత్య జీవానికి నడిపిస్తుందని నాకు తెలుసు. అందుచేత నేను చెప్పే మాటలన్నీ తండ్రి నాతో చెప్పుమని ఇచ్చిన మాటలే" అని అన్నాడు.

యేసు తన శిష్యుల పాదాలు కడగటం

13 పస్కా పండుగ దగ్గరకు వచ్చింది. ఈ ప్రపంచాన్ని వదిలి తన తండ్రి దగ్గరకు వెళ్ళే సమయం వచ్చిందని యేసుకు తెలుసు. ఆయన ఈ ప్రపంచంలో ఉన్న తన వాళ్ళను ప్రేమించాడు. తాను వాళ్ళనెంత సంపూర్ణంగా ప్రేమించాడంటే ఆ ప్రేమను వాళ్ళకు చూపించాడు.
[2]యేసు, ఆయన శిష్యులు రాత్రి భోజనం చేయుటకు కూర్చొని ఉన్నారు. సైతాను అప్పటికే సీమోను కుమారుడైన యూదా ఇస్కరియోతులో ప్రవేశించి యేసుకు ద్రోహం చెయ్యమని ప్రేరేపించాడు.
[3]తండ్రి తనకు సంపూర్ణమైన అధికారమిచ్చినట్లు యేసుకు తెలుసు. తాను దేవుని నుండి వచ్చిన విషయము, తిరిగి ఆయన దగ్గరకు వెళ్ళ బోతున్న విషయము ఆయనకు తెలుసు.
[4]అందువల్ల ఆయన భోజన పంక్తి నుండి లేచాడు. తన పైవస్త్రాన్ని తీసివేసి, ఒక కండువాను నడుముకు చుట్టుకున్నాడు.
[5]ఆ తర్వాత ఒక వెడల్పయిన పళ్ళెంలో నీళ్ళు పోసి తన శిష్యుల పాదాలు కడగటం మొదలుపెట్టాడు. నడుముకు చుట్టుకున్న కండువాతో వాళ్ళ పాదాలు తుడిచాడు.
[6]యేసు సీమోను పేతురు దగ్గరకు రాగానే, పేతురు ఆయనతో, "ప్రభూ! మీరు నా పాదాలు కడుగుతారా?" అని అన్నాడు.
[7]యేసు, "నేను చేస్తున్నది నీకు యిప్పుడు అర్థం కాదు. తదుపరి అర్థమౌతుంది" అని సమాధానం చెప్పాడు.
[8]పేతురు, "మీరు నా పాదాలు ఎన్నటికీ కడుగ కూడదు. నేను ఒప్పుకోను" అని అన్నాడు.
యేసు, "నీ పాదాలు కడిగితే తప్ప నీకు, నాకు సంబంధం ఉండదు!" అని సమాధానం చెప్పాడు.
[9]సీమోను పేతురు, "ప్రభూ! అలాగైతే నా పాదాలే కాదు, నా చేతుల్ని, నా తలను కూడా కడగండి!" అని అన్నాడు.
[10]యేసు సమాధానం చెబుతూ, "స్నానం చేసిన వాని శరీరమంతా శుభ్రంగా ఉంటుంది. కనుక అతడు పాదాలు మాత్రం కడుక్కుంటే చాలు ఒక్కడు తప్ప మీరందరూ పవిత్రులై ఉన్నారు" అని అన్నాడు.
[11]తనకు ద్రోహం చేయనున్న వాడెవడో యేసుకు తెలుసు. కనుకనే ఒక్కడు తప్ప అందరూ పవిత్రంగా ఉన్నారని ఆయనన్నాడు.
[12]ఆయన వాళ్ళ పాదాలు కడగటం ముగించి, పై వస్త్రాన్ని వేసుకొని తాను యింతకు ముందు కూర్చున్న స్థలానికి వెళ్ళాడు. యేసు, "నేను చేసింది మీకు అర్థమైందా?
[13]మీరు నన్ను 'బోధకుడా!' అని

'ప్రభూ!' అని పిలుస్తారు. నేను బోధకుడను కనుక మీరు నన్ను ఆ విధంగా పిలవటం సమంజసమే! 14మీ బోధకుడను, ప్రభువును అయిన నేను మీ పాదాలు కడిగాను. కనుక మీరు కూడా ఒకరి పాదాలు ఒకరు కడగాలి. 15నేను చేసిన దాన్ని ఆదర్శంగా తీసు కొని నేను చేసినట్లు మీరు కూడా చేయాలని నా ఉద్దేశ్యం. 16ఇది నిజం. యజమాని కంటే సేవకుడు గొప్ప కాదు. అలాగే వార్త తెచ్చేవాడు వార్త పంపిన వాని కన్నా గొప్ప కాదు. 17ఇవన్నీ మీరు తెలుసు కున్నారు. వీటిని ఆచరిస్తే ధన్యులౌతారు.

18"నేనిది మీ అందర్ని గురించి చెప్పటం లేదు. నేను ఎన్నుకొన్న వాళ్ళు నాకు తెలుసు. కాని ఈ విషయం జరిగి తీరాలి: 'నాతో రొట్టె పంచుకొన్న వాడు నాకు ద్రోహం చేస్తాడు.'* ఇవి జరుగక ముందే మీకు అన్నీ చెబుతున్నాను. 19అవి జరిగినప్పుడు నేనే ఆయన్ని అని మీరు విశ్వసించాలని నా ఉద్దేశ్యం. 20ఇది నిజం. నేను పంపిన వాణ్ణి అంగీకరించిన వాడు నన్ను అంగీకరించిన వానిగా పరిగణింపబడతాడు. నన్ను అంగీ కరించిన వాడు నన్ను పంపిన వాణ్ణి అంగీకరించినట్లు పరిగణింపబడతాడు" అని అన్నాడు.

వంచకుడు

(మత్తయి 26:20-25; మార్కు 14:17-21; లూకా 22:21-23)

21యేసు మాట్లాడటం ముగించాడు. ఆయన మన స్సుకు చాలా వేదన కలిగింది. ఆయన, "ఇది నిజం. మీలో ఒకడు నాకు ద్రోహం చేస్తాడు" అని అన్నాడు. 22ఆయన శిష్యులు, ఆయన ఎవర్ని గురించి అంటు న్నాడో తెలుసుకోలేక ఒకరి ముఖం ఒకరు చూసుకు న్నారు. 23యేసు ప్రేమించిన శిష్యుల్లో ఒకడు యేసు ప్రక్కనే కూర్చొని ఉన్నాడు. 24సీమోను పేతురు ఆ శిష్యునితో, "ఎవర్ని గురించి అంటున్నాడో అడుగు" అని సంజ్ఞ చేసాడు.

25అతడు యేసుకు దగ్గరగా ఒరిగి, "ప్రభూ! ఎవరు!" అని అడిగాడు.

26యేసు, "నేనీ రొట్టె ముక్కను పాత్రలో ముంచి ఎవరికిస్తానో వాడే!" అని సమాధానం చెప్పాడు. తదుపరి రొట్టెముక్కను పాత్రలో ముంచి సీమోను కుమారుడైన ఇస్కరియోతు యూదాకు యిచ్చాడు. 27రొట్టె తీసుకొన్న వెంటనే సైతాను వానిలోకి ప్రవే శించాడు. యేసు వానితో, "నీవు చేయబోయేదేదో త్వరగా చెయ్యి" అని అన్నాడు. 28కాని, భోజనా నికి కూర్చున్న వాళ్ళకెవ్వరికీ యేసు ఆ విధంగా ఎందు కంటున్నాడో అర్థం కాలేదు. 29డబ్బు యూదా ఆధీ నంలో ఉండేది. కాబట్టి పండుగకు కావలసినవి కొని తెమ్మంటున్నాడని కొందరనుకున్నారు. పేదలకు కొంత పంచి పెట్టమంటున్నాడని మరికొందరను కున్నారు.

30యూదా రొట్టె తీసుకొని వెంటనే బయటకు వెళ్ళిపోయాడు. అది రాత్రి సమయం.

మహిమ

31వాడు వెళ్ళిపోయాక యేసు, "ఇప్పుడు మనుష్య కుమారుని మహిమ వ్యక్తమయింది. అలాగే ఆయనలో దేవుని మహిమ వ్యక్తమయింది. 32దేవుడు ఆయన ద్వారా మహిమ పొందాక తన కుమారుణ్ణి తనలో ఐక్యం చేసికొని మహిమపరుస్తాడు. ఆలస్యం చేయడు." 33యేసు, "బిడ్డలారా! నేను మీతో మరి కొంత కాలం మాత్రమే ఉంటాను. మీరు నా కోసం చూస్తారు. యూదులకు చెప్పిన విషయాన్నే మీకూ చెబుతు న్నాను. నేను వెళ్ళే చోటికి మీరు యిప్పుడురారు.

క్రొత్త ఆజ్ఞ

34"నేను మీకొక క్రొత్త ఆజ్ఞనిస్తున్నాను. మీరు ఒకరినొకరు ప్రేమించుకొనండి. నేను మిమ్మల్ని ప్రేమించిన విధంగా మీరు కూడా ఒకరిపట్ల ఒకరు ప్రేమ కలిగి వుండండి 35మీరు ఒకరినొకరు ప్రేమతో చూసుకున్నప్పుడే మీరు నాకు శిష్యులని లోకమంతా తెలుసుకుంటారు.

యేసు పేతురుతో మాట్లాడటం

(మత్తయి 26:31-35; మార్కు 14:27-31; లూకా 22:31-34)

36సీమోను పేతురు, "ప్రభూ! మీరెక్కడికి వెళ్తు న్నారు?" అని అడిగాడు.

యేసు, "నేను ఎక్కడికి వెళ్తున్నానో అక్కడికి నీవు యిప్పుడు నా వెంట రాలేవు. కాని తర్వాత నన్ను అనుసరించగలుగుతావు" అని అన్నాడు.

37పేతురు, "ప్రభూ! యిప్పుడే ఎందుకు నేను నీ వెంట రాలేను? నేను మీకోసం నా ప్రాణాల్ని అర్పించ టానికి సిద్ధంగా ఉన్నాను" అని అన్నాడు.

38యేసు, "నీవు నిజంగా నా కోసం నీ ప్రాణం యిస్తావా? ఇది నిజం. కోడి కూసేలోగా నేనెవరినో తెలియదని మూడుసార్లు అంటావు!" అని సమాధానం చెప్పాడు.

'మార్గము, సత్యము, జీవము – ఈ మూడు యేసే'

14 "మీరు ఆందోళన చెందకండి. దేవుణ్ణి నమ్మండి. నన్ను కూడా నమ్మండి. 2నా తండ్రి యింట్లో ఎన్నో గదులున్నాయి. అలా లేక పోయినట్లైతే మీకు చెప్పేవాణ్ణి. మీకోసం ఒక స్థలము నేర్పాటు చేయటానికి అక్కడికి వెళ్తున్నాను. 3నేను

'నాకు ద్రోహం చేస్తాడు' కీర్తన 41:9.

వెళ్ళి మీకోసం స్థలం ఏర్పాటు చేశాక తిరిగి వచ్చి మిమ్మల్ని నాతో పిలుచుకొని వెళ్తాను. నేను ఎక్కడ ఉంటే మీరు అక్కడ ఉండటం నా ఉద్దేశ్యం. 4నేను వెళ్ళే చోటికి వచ్చే దారి మీకు యిదివరకే తెలుసు” అని యేసు అన్నాడు.

5తోమా ఆయనతో, “ప్రభూ! మీరు వెళ్ళే చోటు ఎక్కడుందో మాకు తెలియదు. అలాంటప్పుడు మాకా దారి ఏ విధంగా తెలుస్తుంది?” అని అన్నాడు.

6యేసు, “మార్గము, సత్యము, జీవము, నేనే! నా ద్వారా తప్ప తండ్రి దగ్గరకు ఎవ్వరూ రాలేరు. 7నేను ఎవరో మీకు నిజంగా తెలిసివుంటే నా తండ్రి ఎవరో మీకు తెలుస్తుంది. యిప్పుడు ఆయన్ని చూసారు. ఆయనెవరో మీకు తెలుసు” అని సమాధానం చెప్పాడు.

8ఫిలిప్పు, “ప్రభూ! మాకు తండ్రిని చూపండి. అది చాలు” అని అన్నాడు.

9యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు: “నేను యింత కాలం మీతో కలిసి ఉన్నాను కదా! అయినా నేనెవరినో నీకు తెలియదా ఫిలిప్పు? నన్ను చూస్తే నా తండ్రిని చూసినట్లే. అలాగైతే తండ్రిని చూపుమని ఎందుకు అడుగుతున్నావు? 10నేను తండ్రిలో, తండ్రి నాలో ఉన్నాడని, నీవు నమ్మటం లేదా? నేను చెప్పే మాటలు నా స్వంతవి కావు. నాలో నివసిస్తున్న తండ్రి తన పనిని చేస్తున్నాడు. 11నేను తండ్రిలో, తండ్రి నాలో ఉన్నామని నమ్మండి. లేక మహాత్కార్యాలు చూసైనా నమ్మండి. 12ఇది నిజం. నేను తండ్రి దగ్గరకు వెళ్తున్నాను. నన్ను నమ్మిన ప్రతి ఒక్కడూ నేను చేసిన కార్యాలు చేస్తాడు. వీటికన్నా యింకా గొప్ప కార్యాలే చేస్తాడు. 13కుమారుని ద్వారా తండ్రి మహిమ పొందటానికి మీరు నా పేరిట ఏమి అడిగినా చేస్తాను. 14నా పేరిట నన్ను ఏమడిగినా నేను చేస్తాను.

పవిత్రాత్మ వాగ్దానం

15“మీకు నా మీద ప్రేమ ఉంటే నేను ఆజ్ఞాపించినట్లు చేస్తారు. 16-17మీతో చిరకాలం ఉండి, మీకు సహాయం చెయ్యటానికి మరొక ఉత్తరవాదిని* పంపుమని నేను తండ్రిని అడుగుతాను. ఆయన ఆత్మను పంపుతాడు. ఆ పవిత్రాత్మ సత్యాన్ని ప్రకటించటం తన కర్తవ్యం. ప్రపంచం ఆయన్ని చూడలేదు. ఆయన గురించి ప్రపంచానికి తెలియదు. కనుక ఆయన్ని అంగీకరించలేదు. ఆయన మీతో ఉన్నాడు కనుక మీకు ఆయన గురించి తెలుసు. ఆయన భవిష్యత్తులో మీతో ఉంటాడు. లోకం ఆయన్ని అంగీకరించలేదు, ఎందుకంటే అది ఆయన్ని చూడలేదు, తెలుసుకోలేదు.

18“నేను మిమ్మల్ని అనాథలుగా వదిలి వేయను. మీ దగ్గరకు తిరిగి వస్తాను. 19కొద్ది రోజుల తర్వాత ఈ ప్రపంచం నన్ను చూడదు. కాని మీరు నన్ను చూస్తారు. ఎందుకంటే నేను ఏ విధంగా జీవిస్తున్నానో అదే విధంగా మీరు కూడా జీవిస్తారు. 20ఆ రోజు నేను తండ్రిలో, మీరు నాలో, నేను మీలో ఉన్నామన్న విషయం మీరు గ్రహిస్తారు. 21నా ఆజ్ఞలు విని వాటిని అనుసరించినవాడే నన్ను ప్రేమించిన వానిగా పరిగణింపబడతాడు. నన్ను ప్రేమించిన వాణ్ణి నా తండ్రి ప్రేమిస్తాడు. నేను కూడా అతణ్ణి ప్రేమించి అతనికి ప్రత్యక్షమౌతాను.” 22అప్పుడు యూదా (యూదా ఇస్కరియోతు కాదు), “కాని ప్రభూ! మీరు మాకు మాత్రమే ప్రత్యక్షమై, ప్రపంచానికి ప్రత్యక్షంకానని ఎందుకంటున్నారు?” అని అన్నాడు.

23యేసు, ఈ విధంగా సమాధానం చెప్పాడు: “నన్ను ప్రేమించేవాడు నేను చెప్పినట్లు చేస్తాడు. అలాంటివాణ్ణి నా తండ్రి ప్రేమిస్తాడు. మేము వచ్చి అతనితో నివసిస్తాము. 24నన్ను ప్రేమించనివాడు నా మాట వినడు. మీరు వింటున్న నా ఈ మాటలు నావి కావు. అవి నన్ను పంపిన తండ్రివి.

25“నేను వెళ్ళిపోక ముందే ఈ విషయాలన్నీ మీకు చెప్పాను. 26తండ్రి నా పేరిట పంపనున్న ఆదరణకర్త, అంటే పవిత్రాత్మ, మీకు సహాయం చెయ్యటానికి వస్తాడు. ఆయన మీకు అన్నీ బోధిస్తాడు. నేను చెప్పినవన్నీ మీకు జ్ఞాపకం చేస్తాడు.

27“ ‘శాంతిని’ మీకు యిస్తున్నాను. అది నాలో ఉన్న శాంతి. ప్రపంచం దాన్ని మీకివ్వ జాలదు. కనుక చింతించకండి. భయపడకండి. 28నేను వెళ్తున్నానని, మళ్ళీ తిరిగి మీ దగ్గరకు వస్తానని చెప్పటం మీరు విన్నారు. మీకు నా మీద ప్రేమ ఉంటే నేను తండ్రి దగ్గరకు వెళ్తున్నందుకు మీరు ఆనందిస్తారు. ఎందుకంటే తండ్రి నాకన్నా గొప్పవాడు. 29ఇది జరిగినప్పుడు మీరు విశ్వసించాలని మీకీ విషయం ముందే చెబుతున్నాను. 30ఈ లోకాధికారి రాబోతున్నాడు. అందువలన మీతో ఎక్కువ కాలం మాట్లాడను. వాడు నన్నేమీ చెయ్యలేడు. 31కాని నాకు తండ్రిపై ప్రేమ ఉందన్న విషయము, ఆయన ఆజ్ఞాపించినట్లు నేను చేస్తున్న విషయము ప్రపంచానికి తెలియాలి. అందుకే యిలా చేస్తున్నాను. రండి, యిక్కడి నుండి వెళ్దాం!

తీగ, కొమ్మలు

15 “నా తండ్రి తోట యజమాని. నేను నిజమైన ద్రాక్షా తీగను. 2నాలో ఫలం కాయని కొమ్మలన్నిటిని నా తండ్రి పూర్తిగా కొట్టి వేస్తాడు. ఫలమిచ్చే కొమ్మల్ని, అవి యింకా ఎక్కువ ఫల మిచ్చేటట్లు చెయ్యటానికి వాటకొనల్ని కత్తిరిస్తాడు. 3నేను మీకు బోధించిన విషయాలవల్ల ఎక్కువ ఫల మిచ్చేటట్లు మీరిదివరకే కత్తిరింపబడ్డారు. 4నాలో ఐక్యమై ఉండండి.

ఉత్తరవాది లేక ఆదరణకర్తను.

నేను మీలో ఐక్యమై ఉంటాను. కొమ్మ స్వతహాగా
ఫలమివ్వ లేదు. అది తీగకు అంటుకొని ఉండాలి.
అదేవిధంగా మీరు నాలో ఉంటేనే ఫలమివ్వగలరు.
5“నేను తీగను. మీరు నా కొమ్మలు. ఒక వ్యక్తి
నాలో ఉండి నేను అతనిలో ఉంటే అతడెక్కువ ఫల
మివ్వగలడు. నాకు దూరంగా ఉండి మీరేమీ చెయ్య
లేరు. 6నాలో ఉండని వాళ్ళు కొమ్మవలే పారవేయబడ
తారు. అప్పుడు కొమ్మలు ఎండి పోతాయి. వాటిని
ప్రోగుచేసి ప్రజలు మంటల్లో వేస్తారు. అవి కాలి
పోతాయి.
7“మీరు నాలో, నా ఉపదేశాలు మీలో ఉంటే మీరు
మీకిష్టమైన దేదైనా అడగండి. అది మీకిస్తాను. కోరింది
జరుగుతుంది. 8మీరు ఎక్కువ ఫలం ఫలించి నా
శిష్యులుగా ఉంటే నా తండ్రి మహిమ వ్యక్తం చేసిన
వాళ్ళౌతారు. 9నా తండ్రి నన్ను ప్రేమించినట్లు నేను
మిమ్మల్ని ప్రేమించాను. నా ప్రేమకు పాత్రులై
ఉండండి. 10నేను నా తండ్రి ఆజ్ఞలకు లోబడి ఆయన
ప్రేమలో నిలిచి యున్నట్లుగా మీరు నా ఆజ్ఞలకు
లోబడినట్లైతే నా ప్రేమలో నిలిచియుంటారు. 11నా
ఆనందం మీరు కూడా పంచుకోవాలని, మీరు సంపూ
ర్ణంగా ఆనందించాలని మీకీ విషయాలన్నీ చెప్పాను.
12నా ఆజ్ఞ యిది: నేను మిమ్మల్ని ఏ విధంగా ప్రేమిస్తు
న్నానో, అదే విధంగా మీరు కూడా పరస్పరం ప్రేమతో
ఉండండి. 13స్నేహితుల కోసం ప్రాణాలి వ్వటం కన్నా
గొప్ప ప్రేమ లేదు. 14నేను ఆజ్ఞాపించి నట్లు చేస్తే
మీరు నా స్నేహితులు. 15నేను యిక మీదటి నుండి
మిమ్మల్ని సేవకులుగా భావించను. ఎందుకంటే, సేవ
కునికి తన యజమాని చేస్తున్న దేమిటో తెలియదు.
కాని నేను నా తండ్రి నుండి విన్న వాటినన్నిటిని
మీకు చెప్పాను. అందుకే మీరు నా స్నేహితులని
అన్నాను. 16మీరు నన్ను ఎన్నుకో లేదు. నేను
మిమ్మల్ని ఎన్నుకొన్నాను. మీరు వెళ్ళి చిరకాలం
ఉండే ఫలమివ్వాలని మిమ్మల్ని ఎన్నుకొని నియమిం
చాను. మీరు నా పేరిట ఏది అడిగినా నా తండ్రి
మీకిస్తాడు. 17ఒకరిపట్ల ఒకరు ప్రేమ కలిగి ఉండండి.
ఇది నా ఆజ్ఞ.

ప్రపంచం యొక్క ద్వేషం

18“ప్రపంచం మిమ్మల్ని ద్వేషిస్తే, ఆ ప్రపంచం
మీకన్నా ముందు నన్ను ద్వేషించిందన్న విషయం
జ్ఞాపకం ఉంచుకోండి. 19మీరు ప్రపంచానికి చెందిన
వాళ్ళైతే ఆ ప్రపంచంలోని ప్రజలు మిమ్మల్ని తమ
వాళ్ళుగా ప్రేమిస్తారు. నేను మిమ్మల్ని ఈ ప్రపంచం
నుండి ఎన్నుకొన్నాను. కనుక యిప్పుడు మీరు ఈ
ప్రపంచానికి చెందరు. అందుకే ప్రపంచం మిమ్మల్ని
ద్వేషిస్తుంది. 20‘యజమాని కంటే సేవకుడు గొప్ప
కాదు’ అని నేను చెప్పిన మాటలు జ్ఞాపకం ఉంచుకోండి.
వాళ్ళు నన్నే హింసించారు. కనుక మిమ్మల్ని కూడా
హింసిస్తారు. వాళ్ళు నా సందేశం పాటించి ఉంటే మీ
సందేశం కూడా పాటిస్తారు. 21నన్ను పంపింది ఎవరో
వాళ్ళకు తెలియదు. కనుక నా పేరిట వెళ్ళిన మీ
పట్ల ఈ విధంగా ప్రవర్తిస్తారు. 22నేను రాకుండా,
వాళ్ళకు బోధించకుండా ఉండివుంటే పాపదోషము
వాళ్ళ మీద ఉండేది కాదు. కాని ఇప్పుడు వాళ్ళు తమ
పాపాల నుండి తప్పించుకోలేరు. 23నన్ను ద్వేషించిన
వాడు నా తండ్రిని కూడా ద్వేషించిన వానిగా పరిగ
ణింబడతాడు. 24నేను వాళ్ళ కోసం ఎవరూ చేయని
ఈ మహాత్కార్యాలు చేసివుండక పోయినట్లైతే వాళ్ళకు
ఈ పాపం అంటి ఉండేది కాదు. కాని యిప్పుడు
వాళ్ళు నా అద్భుతాన్ని చూసారు. అయినా నన్ను,
నా తండ్రిని ద్వేషిస్తున్నారు. 25కాని ధర్మశాస్త్రంలో,
‘వాళ్ళు నిష్కారణంగా నన్ను ద్వేషించారు,* అని
వ్రాయబడింది. నెరవేరటానికి యిలా జరిగింది.
26“నేను నా తండ్రి నుండి సత్య స్వరూపియైన
ఆత్మను మీకు ఆదరణకర్తగా పంపుతాను. తండ్రిలో
నుండి వచ్చిన ఈ ఆత్మ నన్ను గురించి సాక్ష్యమిస్తాడు.
27మీరు నాతో మొదటి నుండి ఉన్న వాళ్ళు కనుక
మీరు కూడా సాక్ష్యం చెప్పాలి.
16 “మీ విశ్వాసం చెదరిపోకూడదని ఈ విషయా
లన్నీ మీకు చెప్పాను. 2వాళ్ళు మిమ్మల్ని
సమాజ మందిరాల నుండి వెలి వేస్తారు. నిజం చెప్పా
లంటే, మిమ్మల్ని చంపితే దేవుని సేవ చేసిన దానితో
సమానంగా భావించే కాలం వస్తుంది. 3వాళ్ళకు నా
గురించి కాని, తండ్రిని గురించి కాని తెలియదు కనుక
అలా చేస్తారు. 4ఆ సమయం వచ్చినప్పుడు నేను
హెచ్చరించినట్లు మీకు జ్ఞాపకం ఉండాలని ఈ విషయం
చెపుతున్నాను. ఇన్నాళ్ళు మీతో ఉన్నాను. కనుక
మీకీ విషయం మొదట చెప్పలేదు.

పవిత్రాత్మ చేసిన క్రియలు

5“కాని యిప్పుడు నేను నన్ను పంపిన వాని దగ్గరకు
వెళ్తున్నాను. కాని మీలో ఒక్కరైనా నేను ఎక్కడికి
వెళ్తున్నానని అడగలేదు. 6నేను ఈ విషయం చెప్పటం
వల్ల మీ హృదయాలు దుఃఖంతో నిండిపోయాయి.
7కాని నేను వెళ్ళటం మీ మంచి కోసమే. ఇది నిజం.
నేను వెళ్ళకపోతే మీకు సహాయం చెయ్యటానికి ఆదర
ణకర్త రాడు. నేను వెళ్తే ఆయన్ని పంపగలను. 8ఆయన
వచ్చాక పాపాన్ని గురించి, నీతిని గురించి, తీర్పును
గురించి ప్రపంచాన్ని ఒప్పింప చేస్తాడు. 9ప్రజలు నన్ను
విశ్వసించలేదు కనుక వాళ్ళలో ‘పాపం’ వుందని రుజువు
చేస్తాడు. 10మీరు చూడలేని చోటికి, అంటే తండ్రి

వాళ్లు … ద్వేషించారు కీర్తన 35:19.

దగ్గరకు, వెళ్తున్నాను. కనుక తండ్రితో నాకున్న
సంబంధాన్ని ఆయన రుజువు చేస్తాడు. 11కనుక నీతి
విషయంలో ఈ లోకాధికారియైన సైతానుకు ఇది
వరకే శిక్ష విధింపబడింది. కనుక 'తీర్పు' విషయంలో
ఒప్పింప చేస్తాడు.
12"నేను మీకు చెప్పవలసిన విషయాలు ఎన్నో
ఉన్నాయి. కాని వాటికి మీరు ప్రస్తుతం తట్టుకొనలేరు.
13కాని సత్యాన్ని ప్రకటించే ఆత్మ వచ్చాక మిమ్మల్ని
సంపూర్ణంగా సత్యంలోకి నడిపిస్తాడు. ఆయన స్వత
హాగా మాట్లాడడు. తాను విన్న వాటిని మాత్రమే
మాట్లాడుతాడు. జరుగనున్న వాటిని గురించి మీకు
చెబుతాడు. 14నా సందేశం మీకు తెలియజేయుట
వల్ల ఆయన నన్ను మహిమ పరుస్తాడు. 15తండ్రికి
చెందినవన్నీ నావి. అందువల్లే ఆత్మ నా సందేశం
తీసుకొని మీకు తెలియచేస్తాడని చెప్పాను.
16"కొంత కాలం గడిచాక మీరు నన్ను చూడరు.
ఆ తదుపరి మరి కొంత కాలం గడిచాక మీరు నన్ను
చూస్తారు."
17ఆయన శిష్యుల్లో కొందరు, "'కొంత కాలం
గడిచాక మీరు నన్ను చూడరు' అని అనటంలోను
మరియు, 'మరి కొంత కాలం గడిచాక మీరు మళ్ళీ
నన్ను చూస్తారు' అని అనటంలో అర్థమేమిటి? పైగా
'నేను తండ్రి దగ్గరకు వెళ్తున్నానని' అంటున్నాడే!
అంటే ఏమిటి?" అని పరస్పరం మాట్లాడుకున్నారు.
18"కొంత కాలం తర్వాత అని అనటంలో ఆయన
ఉద్దేశ్యమేమిటి? ఆయనేమంటున్నాడో అర్థం కావటం
లేదు!" అని వాళ్ళు మళ్ళీ మళ్ళీ అనుకొన్నారు.
19ఈ విషయాన్ని గురించి వాళ్ళడగాలని అను
కుంటున్నారని యేసు గ్రహించాడు. అందువలన
ఆయన వాళ్ళతో ఈ విధంగా అన్నాడు, 'కొంతకాలం
గడిచాక నన్ను చూడరు, మరి కొంత కాలం గడిచాక
నన్ను చూస్తారు' అని నేనటంలో అర్థమేమిటని పర
స్పరం మాట్లాడుకుంటున్నారా? 20మీరు దుఃఖిస్తున్న
ప్పుడు ప్రపంచం ఆనందిస్తుంది. మీ మనస్సుకు చాలా
బాధ కలుగుతుంది. కాని మీ దుఃఖం ఆనందంగా మారు
తుంది. ఇది నిజం. 21'ప్రసవించే సమయం వచ్చి
నప్పుడు గర్భంతో ఉన్న స్త్రీ నొప్పులు అనుభవిస్తుంది.
శిశువు పుట్టాక ఒక జీవిని ఈ ప్రపంచంలోకి తెచ్చిన
ఆనందంలో తన వేదన మరచి పోతుంది.' 22అదే
విధంగా యిది మీరు దుఃఖించే సమయం. కాని నేను
మిమ్మల్ని మళ్ళీ కలుసుకుంటాను. అప్పుడు మీ హృద
యాలు ఆనందంతో నిండిపోతాయి. ఆ ఆనందాన్ని
ఎవ్వరూ దోచుకోలేరు. 23ఆ రోజు మీరు నన్ను
ఏమీ అడగరు. ఇది నిజం. నా పేరిట మీరేది అడిగినా
తండ్రి మీకిస్తాడు. 24ఇంత కాలం మీరు నా పేరిట
ఏమీ అడగలేదు. 'అడగండి; మీకు లభిస్తుంది' అప్పుడు
మీకు సంపూర్ణమైన ఆనందం కలుగుతుంది.
25"నేను యింత వరకూ ఉపమానాలతో మాట్లా
డుతూ వచ్చాను. కాని యిలాంటి భాష ఉపయోగించ
కుండా నేను స్పష్టంగా మాట్లాడే సమయం వస్తోంది.
అప్పుడు నేను మీకు తండ్రిని గురించి స్పష్టంగా చెబు
తాను. 26ఆ రోజు మీరు నా పేరిట తండ్రిని అడుగు
తారు. మీ పక్షాన నేను తండ్రిని అడుగుతున్నానని
అనటం లేదు. 27నేను తండ్రి నుండి వచ్చానని మీరు
నమ్మారు. మీకు నా పట్ల ప్రేమ ఉంది. కనుక తండ్రికి
స్వయంగా మీ పట్ల ప్రేమ ఉంది. 28నేను తండ్రి
నుండి ఈ ప్రపంచంలోకి వచ్చాను. ఇప్పుడు నేనీ
ప్రపంచాన్ని వదిలి తండ్రి దగ్గరకు వెళ్తున్నాను."
29శిష్యులు, "ఇప్పుడు మీరు ఉపమానాల ద్వారా
కాకుండా స్పష్టంగా మాట్లాడుతున్నారు. 30మీకు అన్నీ
తెలుసునని మేము ఇప్పుడు గ్రహించాము. ఎవరునూ
మీకు ప్రశ్న వేయవలసిన అవసరం లేదు. అందువల్ల
మీరు దేవుని నుండి వచ్చారని విశ్వసిస్తున్నాము" అని
అన్నారు.
31యేసు, "చివరకు నమ్ముతున్నారన్న మాట!
32మీరు నన్ను ఒంటరిగా ఒదిలి మీమీ యిండ్లకు వెళ్ళే
సమయం రానున్నది. ఇప్పుడే వచ్చింది. నా తండ్రి
నాతో ఉన్నాడు. కనుక నేను ఒంటరిగా ఉండను.
33"నా ద్వారా మీకు శాంతి కలగాలని యివన్నీ
మీకు చెప్పాను. ఈ ప్రపంచంలో మీకు కష్టాలు కలుగు
తాయి. కాని ధైర్యంగా ఉండండి. నేను ప్రపంచాన్ని
జయించాను" అని అన్నాడు.

17 ఆ తర్వాత యేసు ఆకాశం వైపు చూసి ఈ
విధంగా ప్రార్థించాడు: "తండ్రీ! సమయం
వచ్చింది. నీ కుమారునికి మహిమ కలిగించు. అప్పుడు
కుమారుడు నీకు మహిమ కలిగిస్తాడు. 2ప్రజలందరిపై
కుమారునికి అధికారమిచ్చావు. నీవు అప్పగించిన
వాళ్ళకు, ఆయన అనంత జీవితం యివ్వాలని నీ
ఉద్దేశ్యం. 3నీవు మాత్రమే నిజమైన దేవుడవు. నిన్నూ,
నీవు పంపిన 'యేసుక్రీస్తు'ను తెలుసుకోవటమే అనంత
జీవితం. 4పూర్తి చేయుమని నీవు నాకు అప్పగించిన
కార్యాన్ని పూర్తిచేసి ఈ ప్రపంచంలో నీకు కీర్తి కలిగిం
చాను. 5తండ్రీ! ఈ ప్రపంచం ఆరంభం కాక ముందు
నీతో పాటు నాకు కూడా మహిమ ఉండేది. ఇప్పుడు
ఆ మహిమ నీ సమక్షంలో నాకు కలిగేటట్లు చేయుము.
6"ఈ ప్రపంచంలో నీవు నాకు అప్పగించిన వాళ్ళకు
నిన్ను గురించి తెలియ చేసాను. వాళ్ళు నీ వాళ్ళు.
కాని వాళ్ళను నీవు నాకు అప్పగించావు. వాళ్ళు నీ
సందేశాన్ని పాటించారు. 7నీవు నాకు ఎన్నో
యిచ్చావు. అవన్నీ నాకిచ్చినావని వాళ్ళకిప్పుడు తెలి
సింది. 8ఎందుకంటే, నీవు నాకు చెప్పిన సందేశాన్ని
వాళ్ళకు చెప్పాను. వాళ్ళు దాన్ని అంగీకరించారు.
నేను నిజంగా నీ నుండి వచ్చానని వాళ్ళకు తెలుసు.
నీవు నన్ను పంపావన్న విశ్వాసం యిప్పుడు వాళ్ళలో

కలిగింది. [9]నేను వాళ్ళ కోసం ప్రార్థిస్తున్నాను. ప్రపంచా
నికోసం ప్రార్థించటం లేదు. నీవు నాకు అప్పగించిన
వాళ్ళు నీ వాళ్ళు కావాలని ప్రార్థిస్తున్నాను. [10]నావన్నీ
నీవి, నీవన్నీ నావి. నా వాళ్ళ ద్వారా నాకు మహిమ
కలుగుతోంది. [11]నేనీ ప్రపంచంలో యిక ఉండను.
కాని వాళ్ళు ఈ ప్రపంచంలోనే ఉన్నారు. నేను నీ
దగ్గరకు రాబోతున్నాను. ఓ తండ్రీ! నీలో పవిత్రత
ఉంది. నీవు నాకిచ్చిన, నీ నామంలో ఉన్న మహిమతో
వాళ్ళను రక్షించు. అలా చేస్తే మనం ఒకటిగా ఉన్నట్లు
వాళ్ళు కూడా ఒకటిగా ఉంటారు. [12]నేను వాళ్ళతో
ఉన్నప్పుడు, నీవు నా కిచ్చిన నామంతో వాళ్ళను
రక్షించి కాపాడాను. లేఖనాల్లో వ్రాసినవి నిజం కావటానికి
నాశనం కావలసిన వాడు తప్ప మరెవ్వరూ నాశనం
కాలేదు.

[13]"నేను నీ దగ్గరకు వస్తున్నాను. నా ఆనందం
వాళ్ళ హృదయాల్లో పూర్తిగా నిండి పోవాలని నేనీ
ప్రపంచంలో ఉన్నప్పుడే ఈ విషయాలు చెబుతు
న్నాను. [14]నీ సందేశం నా శిష్యులకు చెప్పాను. నేను
ఈ ప్రపంచానికి చెందిన వాణ్ణి కాదు. అదే విధంగా నా
శిష్యులు కూడా ఈ ప్రపంచానికి చెందిన వాళ్ళు కాదు.
కనుక ప్రపంచం వాళ్ళను ద్వేషిస్తుంది. [15]వాళ్ళనీ
ప్రపంచం నుండి తీసుకు వెళ్ళమని నేను ప్రార్థించటం
లేదుగాని దుర్మార్గుని నుండి వాళ్ళను రక్షించుమని
ప్రార్థిస్తున్నాను. [16]నేను ఏ విధంగా ఈ ప్రపంచానికి
చెందనో అదే విధంగా వాళ్ళు కూడా ఈ ప్రపంచానికి
చెందరు. [17]సత్యంలో వారిని పవిత్రపర్చు, నీ వాక్యమే
సత్యం. [18]నీవు నన్ను ఏ విధంగా పంపావో, అదే
విధంగా వాళ్ళను నేను ఈ ప్రపంచంలోకి పంపాను.
[19]వాళ్ళ కోసం నన్ను నేను ప్రత్యేకపరచు కొన్నాను.
వాళ్ళు కూడా నిజంగా ప్రత్యేకించబడాలని నా ఉద్దేశ్యం.

[20]"నా ప్రార్థన వాళ్ళ కోసం మాత్రమే కాదు.
వాళ్ళ సందేశం ద్వారా నన్ను విశ్వసించే వాళ్ళ కోసం
కూడా నేను ప్రార్థిస్తున్నాను. [21]తండ్రీ! నేను నీలో,
నీవు నాలో ఉన్నట్లే వాళ్ళందరూ ఒకటిగా ఉండాలని
ప్రార్థిస్తున్నాను. నీవు నన్ను పంపినట్లు ఈ ప్రపంచం
నమ్మాలంటే వాళ్ళను కూడా మనలో ఐక్యం
చేయుము.

[22]మనము ఒకటిగా ఉన్నట్లు వాళ్ళు కూడా ఒకటిగా
ఉండాలని, నీవు నాకిచ్చిన మహిమను నేను వాళ్ళ
కిచ్చాను. [23]నేను వాళ్ళలో ఉన్నాను. నీవు నాలో
ఉన్నావు. వాళ్ళలో సంపూర్ణమైన ఐక్యత కలిగేటట్లు
చేయుము. అలా చేస్తే నీవు నన్ను పంపావని, నన్ను
ప్రేమించినంతగా వాళ్ళను కూడా ప్రేమించావని ప్రపం
చానికి తెలుస్తుంది.

[24]"తండ్రీ! నీవు నాకు అప్పగించిన వాళ్ళు నేను
ఎక్కడ ఉంటే అక్కడ ఉండాలని కోరుకుంటున్నాను.
ఈ ప్రపంచం పుట్టక ముందు నుండి నన్ను ప్రేమిం
చావు. నాకు మహిమను ఇచ్చావు. ఆ మహిమను వాళ్ళు
చూడాలని నా అభిలాష. [25]నీతి స్వరూపుడవగు తండ్రీ!
ప్రపంచానికి నీవెవరవో తెలియక పోయినా నీవు నాకు
తెలుసు. నీవు నన్ను పంపావని వీళ్ళకు తెలుసు.
[26]నీవెవరవో వాళ్ళకు తెలియ చేసాను. తెలియ చేస్తూ
ఉంటాను. నాయందు నీకున్న ప్రేమ వాళ్ళయందు
కూడా ఉండాలని, వాళ్ళలో నేను స్వయంగా ఉండాలని
నా ఉద్దేశ్యం."

యేసును బంధించటం

(*మత్తయి 26:47-56; మార్కు 14:43-50;*
లూకా 22:47-53)

18 యేసు ప్రార్థించటం ముగించాక తన శిష్యు
లతో కలిసి ప్రయాణమయ్యాడు. అంతా
కలిసి కెద్రోను లోయ దాటి వెళ్ళారు. అక్కడ ఒక
ఒలీవల తోట ఉంది. వాళ్ళు ఆ తోటలోకి వెళ్ళారు.
[2]యేసు తన శిష్యులతో తరుచు యిక్కడ కలుసు
కొంటూ ఉండేవాడు కనుక ఆయనకు ద్రోహం చేసిన
యూదాకు ఈ స్థలం తెలుసు. [3]అందువల్ల యూదా
ఒక సైనిక దళాన్ని, ప్రధాన యాజకులు, పరిసయ్యులు
పంపిన కొంతమంది రక్షక భటుల్ని వెంట బెట్టుకొని
వచ్చాడు. వాని వెంట ఉన్న వాళ్ళు ఆయుధాలను,
దివిటీలను, దీపాలను, పట్టుకొని వాణ్ణి అనుసరించారు.
[4]యేసుకు జరుగనున్నదంతా తెలుసు. ఆయన
ముందుకు వచ్చి, "వాళ్ళతో మీకెవరు కావాలి?" అని
అడిగాడు.

[5]"నజరేతుకు చెందిన యేసు!" అని వాళ్ళు
సమాధానం చెప్పారు.

"ఆయన్ని నేనే!" అని యేసు అన్నాడు. ద్రోహం
చేసిన యూదా వాళ్ళతో నిలుచుని ఉన్నాడు. [6]యేసు,
'నేనే ఆయన్ని' అని అనటం విని వాళ్ళు ఒక అడుగు
వెనక్కు వేసి క్రింద పడిపోయారు.

[7]యేసు, "మీ కెవరు కావాలి?" అని మళ్ళీ అడిగాడు.

వాళ్ళు, "నజరేతుకు చెందిన యేసు" అని
సమాధానం చెప్పారు.

[8]యేసు, "ఆయన్ని నేనే అని చెప్పానుగా? మీరు
నా కోసం చూస్తుంటే వీళ్ళను మాత్రం వెళ్ళ నివ్వండి"
అని అన్నాడు. [9]'నీవు నాకప్పగించిన వాళ్ళలో ఒక్కణ్ణి
కూడా నేను పోగొట్టుకో లేదు' అని ఆయన అన్న
మాటలు నిజం కావటానికి యిలా జరిగింది.

[10]సీమోను పేతురు దగ్గర ఒక కత్తి ఉండింది. అతడు
ఆ కత్తి దూసి ప్రధాన యాజకుని సేవకుణ్ణి నరకటానికి
పోయి, అతని కుడి చెవి నరికి వేసాడు. ఆ సేవకుని
పేరు 'మల్కు'. [11]యేసు పేతురుతో, "నీ కత్తి ఒరలో
పెట్టు! నా తండ్రి యిచ్చిన పాత్ర నేను త్రాగకుండా
ఉంటానా?" అని అన్నాడు.

యేసును అన్న దగ్గరకు పిలుచుకు వెళ్ళటం

(మత్తయి 26:57-58; మార్కు 14:53-54; లూకా 22:54)

12ఆ తర్వాత సైనిక దళము, దళాధిపతి, రక్షక
భటులు యేసును బంధించి, మొదట అన్న దగ్గరకు
తీసుకు వెళ్ళారు. అన్న ‘కయప’కు కూమార్తె నిచ్చిన
మామ. 13‘కయప’ ఆ సంవత్సరానికి ప్రధాన యాజ
కుడుగా ఉన్నాడు. 14ప్రజల కొరకు ఒకే ఒక వ్యక్తి
చనిపోవటం మంచిదని యూదులకు సలహా ఇచ్చిన
వాడు ఇతడే!

పేతురు తెలియదనటం

(మత్తయి 26:69-70; మార్కు 14:66-68; లూకా 22:55-57)

15సీమోను పేతురు, అతనితో పాటు యింకొక
శిష్యుడు యేసు వెంట వెళ్ళారు. ఈ యింకొక శిష్యుడు
ప్రధాన యాజకునికి తెలిసినవాడు. అందువల్ల అతడు
యేసు వెంట ప్రధాన యాజకుని యింటి ఆవర
ణంలోకి వెళ్ళాడు. 16కాని పేతురు బయట ద్వారం
దగ్గర ఉండవలసి వచ్చింది. ప్రధాన యాజకునికి పరి
చయమున్న ఆ యింకొక శిష్యుడు, బయటికి వచ్చి
అక్కడవున్న కాపలా ఆమెతో మాట్లాడి పేతుర్ని
లోపలికి పిలుచుకు వెళ్ళాడు. 17“నీవు అతని శిష్యుల
గుంపుకు చెందిన వాడవు కావా?” అని ద్వారం దగ్గరున్న
కాపలాది పేతుర్ని అడిగింది.
“లేదు!” అని అతడు జవాబు చెప్పాడు.
18చలిగా ఉంది కనుక రక్షక భటులు, సేవకులు,
చలిమంట వేసి దాని చుట్టూ నిల్చున్నారు. పేతురు
వెళ్ళి వారితో సహా చలికాచుకొనుచున్నాడు.

ప్రధానయాజకుడు యేసును బంధించటం

(మత్తయి 26:59-66; మార్కు 14:55-64; లూకా 22:66-71)

19ప్రధానయాజకుడు యేసును ఆయన శిష్యుల్ని
గురించి, ఆయన బోధిస్తున్న విషయాల్ని గురించి
ప్రశ్నించాడు. 20యేసు, “నేను సమాజమందిరాల
లోను, యూదులు సమావేశమయ్యే దేవాలయం
లోను బహిరంగంగా ఈ ప్రపంచానికి బోధించేవాణ్ణి.
నేను రహస్యంగా ఏదీ బోధించలేదు. 21అలాంటప్పుడు
నన్నెందుకు ప్రశ్నిస్తున్నారు. నేను చెప్పిన వాటిని
గురించి, నా బోధనలను విన్న వాళ్ళను అడగండి.
నేను చెప్పినవి వాళ్ళకు తెలుసు” అని అన్నాడు.
22యేసు ఈ విధంగా మాట్లాడటం వలన ఆయన
ప్రక్కన నిలుచున్న ఒక రక్షకభటుడు ఆయన చెంప
మీద కొడుతూ, “ప్రధానయాజకునితో అలాగేనా
మాట్లాడటం?” అని అన్నాడు.
23యేసు, “నేను ఏదైనా తప్పు మాట్లాడి ఉంటే
చెప్పు. కాని నేను నిజం మాట్లాడాను. మరినన్నెందుకు
కొట్టావు?” అని అడిగాడు. 24ఆ తర్వాత అన్న ఆయ
నకు కట్టిన త్రాళ్ళు విప్పకుండా ప్రధాన యాజకుడు
కయప దగ్గరకు పంపాడు.

పేతురు రెండవసారి, మూడవసారి తెలియదని అనటం

(మత్తయి 26:71-75; మార్కు 14:69-72; లూకా 22:58-62)

25సీమోను పేతురు నిలుచొని యింకా చలి
కాగుతూ ఉన్నాడు. వాళ్ళు, “నీవు అతని శిష్యుల్లో
ఒకడివి కదూ?” అని అడిగారు.
“కాదు” అని పేతురు అన్నాడు.
26ప్రధాన యాజకుని దగ్గర ఒకడు పని చేస్తూ
ఉండేవాడు. వీని బంధువు చెవును పేతురు నరికి
వేసాడు. వాడు పేతురుతో, “నీవు అతనితో కలిసి
తోటలో ఉండగా చూడలేదని అనుకొంటున్నావా?”
అని అన్నాడు.
27పేతరు మళ్ళీ, “లేదు” అన్నాడు. వెంటనే కోడి
కూసింది.

పిలాతు సమక్షంలో యేసు

(మత్తయి 27:1-2, 11-31; మార్కు 15:1-20; లూకా 23:1-25)

28ఆ తర్వాత యూదులు యేసును కయప నుండి
రోము రాజ్యాధికారి భవనానికి తీసుకు వెళ్ళారు.
తెల్లవారింది. పస్కా పండుగ భోజనం చెయ్యటానికి
ముందు మైలపడ కూడదని వాళ్ళు రాజభవనంలోకి
వెళ్ళలేదు. 29పిలాతు వాళ్ళను కలవటానికి వెలుపలికి
వచ్చి, “ఇతడేమి తప్పు చేసాడు?” అని అడిగాడు.
30“అతడు నేరస్థుడు కానట్లైతే మీకు అప్పగించే
వాళ్ళం కాదు!” అని అన్నారు.
31పిలాతు, “అతణ్ణి మీరే తీసుకు వెళ్ళి మీ ధర్మ
శాస్త్రాన్ననుసరించి విచారణ చేసుకోండి” అని
అన్నాడు.
32యూదులు, “మాకు మరణశిక్ష విధించే అధికారం
లేదే!” అని సమాధానం చెప్పారు.
యేసు, తాను ఎలాంటి మరణం పొందనున్నాడో
యిది వరకే చెప్పాడు. అది నిజం కావాలని యిలా
జరిగింది.
33పిలాతు భవనంలోకి వెళ్ళి యేసును పిలి
పించాడు. ఆయనతో, “నీవు యూదుల రాజువా?”
అని అడిగాడు.
34యేసు, “అది నీవు స్వయంగా వేసిన ప్రశ్నా
లేక యితర్లు నా గురించి అలా చెప్పారా?” అని
అడిగాడు. 35పిలాతు, “నేను యూదుణ్ణని అను కుంటు
న్నావా? నీ వాళ్ళు, మీ ప్రధాన యాజకుడు నిన్ను
నాకు అప్పగించారు. నీవు ఏం చేసావు?” అని అడిగాడు.

36యేసు, "నా రాజ్యం ఈ ప్రపంచానికి సంబం
ధించింది కాదు. అలాగైనట్లైతే నా అనుచరులు
యూదుల చేత నేను బంధింపకుండా ఉండాలని
వాళ్ళతో యుద్ధం చేసేవాళ్ళు. కాని నా రాజ్యం పరలోక
సంబంధమైంది" అని అన్నాడు.
37"అలాగైతే నీవు రాజువన్న మాట!" అని పిలాతు
అన్నాడు.

యేసు జవాబు చెప్పుతూ, "నన్ను రాజని నీవ
నటం నిజమే. నేను సత్యాన్ని గురించి చెప్పటానికి
జన్మించాను. ఆ కారణంగానే ఈ ప్రపంచంలోకి
వచ్చాను. సత్యాన్ని ప్రేమించే వాళ్ళు నా మాట
వింటారు."
38"సత్యం అంటే ఏమిటి?" అని పిలాతు అడిగాడు.
ఇలా అన్నాక అతడు మళ్ళీ యూదుల దగ్గరకు వెళ్ళి,
"అతణ్ణి శిక్షించటానికి నాకు ఏ కారణం కనిపించటం
లేదు! 39కాని మీ ఆచారం ప్రకారం ప్రతి పస్కా పండు
గకు ఒక ఖైదీని విడుదల చెయ్యటం నా ధర్మం,
'యూదుల రాజును' విడుదల చేయమంటారా?" అని
అడిగాడు. 40వాళ్ళు బిగ్గరగా కేకలు వేస్తూ, "వద్దు, అతణ్ణి
కాదు. బరబ్బను విడుదల చెయ్యండి!" అని అన్నారు.
ఈ బరబ్బ ఒక బందిపోటు దొంగ.*

యేసుకు సిలువ శిక్ష విధించటం

19 ఆ తర్వాత పిలాతు యేసును తీసుకు వెళ్ళి
కొరడాలతో కొట్టించాడు. 2భటులు
ముళ్ళతో ఒక కిరీటాన్ని అల్లి యేసు తలపై పెట్టారు.
ఆయనకు ఊదారంగు వస్త్రాన్ని తొడిగించారు.
3ఆయన దగ్గరకు మాటి మాటికి వెళ్ళి, "యూదుల
రాజా! జయము!" అని అంటూ ఆయన ముఖం
మీద కొట్టారు.
4పిలాతు మరొకసారి వెలుపలికి వచ్చి యూదు
లతో, "యిదిగో చూడండి! అతణ్ణి మీ ముందుకు
తెస్తున్నాను. అతణ్ణి శిక్షించటానికి నాకే కారణం కనిపించ
టంలేదు. ఇది మీరు గ్రహించాలి" అని అన్నాడు.
5యేసుకు ముళ్ళ కిరీటాన్ని, ఊదారంగు దుస్తుల్ని
ధరింపజేసి వెలుపలికి తీసుకొచ్చారు. పిలాతు వాళ్ళతో,
"ఆ మనిషిని చూడండి!" అని అన్నాడు.
6ప్రధానయాజకులు, అధికారులు యేసును చూడ
గానే, "సిలువకు వెయ్యండి! సిలువకు వెయ్యండి!" అని
కేకలు వేసారు.

కాని పిలాతు, "మీరే తీసుకు వెళ్ళి సిలువకు
వెయ్యండి. అతణ్ణి శిక్షించటానికి నాకే కారణం కని
పించటం లేదు" అని అన్నాడు.
7కాని యూదులు, "మాకో న్యాయశాస్త్రం ఉంది.
తాను, 'దేవుని కుమారుడను' అని అన్నాడు కనుక,
మా న్యాయశాస్త్రం ప్రకారం అతడు మరణ దండన
పొందాలి!" అని అన్నారు.
8పిలాతు ఇది విని యింకా భయపడి పొయ్యాడు.
9అతడు తిరిగి భవనంలోకి వెళ్ళి యేసుతో, "నీ
స్వగ్రామం ఏది?" అని అడిగాడు. కాని యేసు దానికి
సమాధానం చెప్పలేదు. 10పిలాతు "నాతో మాట్లాడ
టానికి నిరాకరిస్తున్నావా? నిన్ను విడుదల చేయటానికి,
సిలువకు వేయటానికి నాకు అధికారం ఉందని నీకు
తెలియదా?" అని అన్నాడు.
11యేసు సమాధానంగా, "పైన ఉన్నవాడు యిస్తే
తప్ప నీకు నాపై ఏ అధికారం లేదు. కనుక నన్ను
నీకు అప్పగించిన వాడు ఎక్కువ పాపం చేసాడు"
అని అన్నాడు.
12ఆ క్షణం నుండి, పిలాతు యేసును విడుదల
చెయ్యాలని ప్రయత్నించాడు. కాని యూదులు,
"ఇతణ్ణి విడుదల చేస్తే నీవు చక్రవర్తికి మిత్రుడవు కాదు.
తాను రాజునన్న ప్రతి ఒక్కడూ చక్రవర్తిని వ్యతిరేకించిన
వాడౌతాడు!" అని కేకలు వేసారు.
13ఇది విని పిలాతు యేసును వెలుపలికి పిలుచు
కొని వచ్చాడు. 'రాళ్ళు పరచిన స్థలంలో' ఉన్న న్యాయ
పీఠంపై కూర్చున్నాడు. దీన్ని హీబ్రూ భాషలో
'గబ్బతా' అని అంటారు.
14అది పస్కా పండుగకు సిద్ధపడబొయ్యేరోజు.
అప్పుడు ఉదయం సుమారు ఆరు గంటల సమయం.
పిలాతు యూదులతో, "ఇదిగో మీ రాజు" అని
అన్నాడు.
15కాని వాళ్ళు, "తీసుకు వెళ్ళండి, తీసుకు వెళ్ళండి.
సిలువకు వేయండి!" అని కేకలు వేసారు.

పిలాతు, "మీ రాజును సిలువకు వేయ మంటారా?"
అని అన్నాడు.

ప్రధానయాజకులు, "చక్రవర్తి తప్ప మాకు వేరే
రాజు లేడు" అని సమాధానం చెప్పారు. 16తదుపరి,
పిలాతు ఆయన్ని సిలువకు వెయ్యమని భటులకు
అప్పగించాడు.

సిలువ

(మత్తయి 27:32-44; మార్కు 15:21-32;
లూకా 23:26-43)

17భటులు యేసును తీసుకు వెళ్ళారు. తన సిలు
వను మోసుకొని యేసు పుర్రె స్థలాన్ని చేరుకున్నాడు.
హీబ్రూ భాషలో దీన్ని 'గొల్గొతా' అంటారు. 18ఇక్కడ
ఆయన్ని సిలువకు వేసారు. ఆయనకు ఇరువైపు
మరొక యిద్దర్ని సిలువకు వేసారు. 19పిలాతు, ఒక
ప్రకటన వ్రాయించి ఆయన సిలువకు తగిలించాడు.
ఆ ప్రకటనలో, 'నజరేతు నివాసి యేసు యూదుల
రాజు' అని వ్రాయబడి ఉంది. 20యేసును సిలువకు

బందిపోటు దొంగ అనగా రోమా రాజ ద్రోహి, హంతకుడు.

వేసిన స్థలము పట్టణానికి దగ్గరగా ఉంది. ఆ ప్రకటన
హీబ్రూ, రోమా, గ్రీకు భాషల్లో వ్రాయబడి ఉంది.
కనుక చాలా మంది యూదులు ఈ ప్రకటన చదివారు.
21యూదుల ప్రధాన యాజకులు దీన్ని గురించి
పిలాతు ముందు ఫిర్యాదు చేస్తూ, "'యూదుల రాజు'
అని వ్రాసారెందుకు? 'ఇతడు, తాను యూదుల రాజని
అన్నాడు' అని వ్రాయండి" అని అన్నారు.
22పిలాతు, "వ్రాసిందేదో వ్రాసాను" అని సమా
ధానం చెప్పాడు.
23భటులు యేసును సిలువకు వేసాక ఆయన
దుస్తుల్ని నాలుగు భాగాలుగా చేసి తలొకటి పంచు
కున్నారు. వాళ్ళు ఆయన పొడుగాటి అంగీని కూడా
లాక్కున్నారు. అది పై నుండి క్రింది దాకా కుట్టు
లేకుండా నేయబడి ఉంది. 24ఆ భటులు, "దీన్ని
చింపకుండా చీట్లు వేసి ఎవరికి దొరుకుతుందో
చూద్దాం!" అని మాట్లాడుకున్నారు. ఈ విధంగా అను
కున్నట్లు చేసారు.

> "వాళ్ళు నా దుస్తుల్ని పంచుకొన్నారు! నా
> దుస్తుల కోసం చీట్లు వేసారు!"
> *కీర్తన. 22:18*

అని లేఖనాల్లో వ్రాయబడిన విషయం నిజం కావటానికి
యిలా జరిగింది.

25యేసు సిలువదగ్గర ఆయన తల్లి, తల్లి యొక్క
సోదరి, క్లోపా భార్య మరియ, మగ్దలేనే మరియ, నిలు
చొని ఉన్నారు. 26యేసు తన తల్లి, తన ప్రియ
శిష్యుడు అక్కడ నిలుచొని ఉండటం చూసాడు. తన
తల్లితో, "అమ్మా! ఇదిగో నీ కుమారుడు" అని
అన్నాడు. 27ఆ శిష్యునితో, "ఇదిగో నీ తల్లి!" అని
అన్నాడు. ఆనాటి నుండి ఆ శిష్యుడు ఆమెను తన
ఇంట్లో చేర్చుకున్నాడు.

యేసు మరణం

*(మత్తయి 27:45-56; మార్కు 15:33-41;
లూకా 23:44-49)*

28ఆ తర్వాత యేసు అంతా ముగిసిందని గ్రహిం
చాడు. ఆయన, "నాకు దాహం వేస్తోంది" అని అన్నాడు.
లేఖనాల్లో వ్రాసింది నిజంకావటానికి ఇలా జరిగింది.
29పులిసిన ద్రాక్షారసం ఉన్న ఒక కుండ అక్కడ ఉంది.
వాళ్ళు ఒక స్పాంజి ఆ కడవలో ముంచి, హిస్సోపు
చెట్టుకొమ్మపై ఆ స్పాంజి పెట్టి, దాన్ని యేసు
పెదాలకు అందించారు. 30ఆయన దాన్ని రుచిచూచి,
"అంతా ముగిసింది" అని అన్నాడు. ఆ మాట అన్నాక,
తలవాల్చి ఆత్మను అప్పగించాడు.

31అది పండుగకు సిద్ధమయ్యే రోజు. మరుసటి
రోజు విశేషమైన విశ్రాంతి రోజు* కనుక ఆ రోజు
వాళ్ళను సిలువపై వదిలి వేయటం యూదులకు
యిష్టం లేదు. అందువల్ల వాళ్ళు వారి కాళ్ళు విరగ్గొట్టి
వారిని క్రిందికి దింపి వేయించుమని పిలాతును అడి
గారు. 32భటులు వచ్చి యేసుతో సిలువకు వేయబడిన
మొదటి వాని కాళ్ళు, రెండవ వాని కాళ్ళు విరగ్గొట్టారు.
33వాళ్ళు యేసు దగ్గరకు వచ్చి ఆయన అప్పటికే
చనిపోయినట్లు గమనించారు. అందువల్ల వాళ్ళు
ఆయన కాళ్ళు విరగ్గొట్టలేదు. 34దానికి మారుగా
భటుల్లో ఒకడు యేసు డొక్కను బల్లెంతో పొడిచాడు.
వెంటనే రక్తం, నీళ్ళు కారాయి. 35మీరు కూడా విశ్వ
సించాలని ఈ సంఘటన చూసిన వాడు దీన్ని గురించి
చెప్పాడు. అతడు చెప్పింది నిజం. తాను సత్యం పలుకు
తున్నట్లు అతనికి తెలుసు. 36-37లేఖనాల్లో వ్రాయ
బడిన విషయాలు నిజం కావటానికి యిలా జరిగింది.
ఒకచోట ఇలా వ్రాయబడి ఉంది: "ఆయనలో ఒక్క
ఎముక కూడ విరువబడదు."* మరొక చోట, ఇలా
వ్రాయబడివుంది: "తాము పొడిచిన వాని వైపు వాళ్ళు
చూస్తారు"*

యేసును సమాధి చెయ్యటం

*(మత్తయి 27:57-61; మార్కు 15:42-47;
లూకా 23:50-56)*

38ఆ తర్వాత 'అరిమతయియ' గ్రామానికి చెందిన
యోసేపు, యేసు దేహాన్నివ్వమని పిలాతును అడి
గాడు. యోసేపు యూదులంటే భయపడేవాడు. కనుక
రహస్యంగా యేసు శిష్యుడైనాడు. పిలాతు అంగీకారం
పొంది అతడు యేసు దేహాన్ని తీసుకు వెళ్ళాడు.
39అతని వెంట 'నీకొదేము' కూడా ఉన్నాడు. క్రితంలో
ఒక నాటి రాత్రి యేసును కలుసుకున్న వాడు యితడే.
ఇతడు ముప్పై అయిదు కిలోలబోళం, అగరుల మిశ్ర
మాన్ని తన వెంట తీసుకు వచ్చాడు. 40వాళ్ళిద్దరూ
కలిసి యేసు దేహాన్ని సుగంధ ద్రవ్యాల్లో ఉంచి, దాన్ని
నారగుడ్డలో చుట్టారు. ఇలా చెయ్యటం యూదుల
సాంప్రదాయం. 41యేసును సిలువకు వేసిన చోట
ఒక తోట ఉంది. ఆ తోటలో ఒక కొత్త సమాధి
ఉంది. ఆ సమాధిలో అంతవరకు ఎవర్నీ ఉంచలేదు.
42అది యూదులు పండుగకు సిద్ధం అవ్వ బోయే
రోజు. పైగా ఆ సమాధి సిలువకు సమీపంలో ఉంది.
కనుక వాళ్ళు ఆయన దేహాన్ని ఆ సమాధిలో ఉంచారు.

విశ్రాంతి రోజు నిర్గమ. 12:16.

ఆయన … విరువబడదు నిర్గమ. 12:46 సంఖ్యా. 9:12.

తాము … చూస్తారు కీర్తన 34:20, 19:37; జెకర్యా 12:10.

యేసు బ్రతికి రావటం
(మత్తయి 28:1-10; మార్కు 16:1-8; లూకా 24:1-12)

20 ఆ రోజు ఆదివారం. 'మగ్దలేనే'కు చెందిన
మరియ చీకటి ఉండగా లేచి ఆ సమాధి
దగ్గరకు వెళ్ళింది. దాని ద్వారానికి ఉన్న రాయి తీసి
వేయబడి ఉండటం గమనించింది. 2అందువల్ల ఆమె
సీమోను పేతురు దగ్గరకు, 'యేసు ప్రేమించిన
యింకొక శిష్యుని' దగ్గరకు పరుగెత్తుకొంటూ వెళ్ళి,
వాళ్ళతో, 'ఎవరో ప్రభువును సమాధి నుండి తీసుకు
వెళ్ళారు. ఎక్కడ ఉంచారో తెలియదు' అని అన్నది.
3పేతురు, 'ఆ యింకొక శిష్యుడు' సమాధి చూడ
టానికి బయలుదేరి వెళ్ళారు. 4వాళ్ళు కలిసి పరుగెత్తు
కుంటూ వెళ్లారు కాని, 'ఆ యింకొక శిష్యుడు' పేతురు
కన్నా ముందు పరుగెత్తి సమాధిని మొదట చేరు
కున్నాడు. 5అతడు తొంగి లోపల చూసాడు. అక్కడ
పడివున్న నారబట్టలు అతనికి కనిపించాయి. కాని
అతడు లోపలికి వెళ్ళలేదు. 6అతని వెనుక వస్తున్న
పేతురు వచ్చి సమాధిలోకి వెళ్ళాడు. అక్కడ పడి
ఉన్న బట్టల్ని చూసాడు. 7వాటినే కాక యేసు తల
చుట్టూ చుట్టబడిన వస్త్రాన్ని కూడా చూసాడు. మడత
పెట్టబడిన తల వస్త్రం నారబట్టలతో కాక వేరుగా
ఉంచబడి ఉంది. 8సమాధి దగ్గరకు ముందు వెళ్ళిన
శిష్యుడు కూడా తర్వాత లోపలికి వెళ్ళాడు. ఆ దృశ్యం
చూసి విశ్వసించాడు. 9'యేసు బ్రతికి వస్తాడని' లేఖ
నాల్లో వ్రాయబడిన విషయం వాళ్ళకు యింకా అర్థం
కాలేదు.
10ఆ తర్వాత శిష్యులు తమ తమ యిండ్లకు
వెళ్ళిపొయ్యారు.

మగ్దలేనే మరియకు యేసు కనిపించటం
(మార్కు 16:9-11)

11కాని, మరియ సమాధి బయట దుఃఖిస్తూ నిలు
చొని ఉంది. ఆమె దుఃఖం ఆగలేదు. సమాధిలోకి
తొంగి చూసింది. 12తెల్లటి దుస్తుల్లో ఉన్న యిద్దరు
దేవదూతలు అక్కడ కూర్చొని ఉండటం ఆమె గమనిం
చింది. యేసు దేహాన్ని ఉంచిన చోట ఒక దేవదూత
తల వైపు, మరొక దేవదూత కాళ్ళ వైపు కూర్చొని
ఉన్నారు.
13వాళ్ళామెను, "ఎందుకు దుఃఖిస్తున్నావమ్మా?"
అని అడిగారు.
ఆమె, "వాళ్ళు నా ప్రభువును తీసుకు వెళ్ళారు.
ఆయన్ని ఎక్కడ ఉంచారో నాకు తెలియదు" అని
అన్నది. 14అలా అన్నాక వెనక్కు తిరిగింది. అక్కడ
యేసు నిలుచొని ఉండటం చూసింది. కాని ఆయనే
'యేసు' అని ఆమె గుర్తించలేదు.
15ఆయన, "ఎందుకు విలపిస్తున్నావమ్మా! ఎవరి
కోసం చూస్తున్నావు?" అని అడిగాడు.
అతడొక తోటమాలి అనుకొని, "అయ్యా మీరా
యన్ని ఎత్తుకుపోయి ఉంటే ఎక్కడ ఉంచారో
చెప్పండి. నేను వెళ్ళి తెచ్చుకుంటాను" అని అంది.
16యేసు ఆమెను 'మరియా' అని పిలిచాడు.
ఆమె ఆయన వైపు చూసి హీబ్రూ భాషలో
'రబ్బూనీ!' అని అన్నది. రబ్బూనీ అంటే బోధకుడు
అని అర్థం.
17యేసు, "నేనింకా తండ్రి దగ్గరకు వెళ్ళలేదు కనుక
నన్ను తాకవద్దు. నా సోదరుల దగ్గరకు వెళ్ళి నాకు,
మీకు తండ్రి, దేవుడు అయినటువంటి వాని దగ్గరకు
వెళ్తున్నానని చెప్పు" అని అన్నాడు.
18మగ్దలేనే మరియ శిష్యుల దగ్గరకు వెళ్ళింది.
తాను ప్రభువును చూసిన వార్త, ప్రభువు తనకు చెప్పిన
సందేశము, వాళ్ళతో చెప్పింది.

యేసు శిష్యులకు కనిపించటం
(మత్తయి 28:16-20; మార్కు 16:14-18;
లూకా 24:36-49)

19ఆ ఆదివారం సాయంకాలం శిష్యులందరు ఒకే
చోట సమావేశమయి ఉన్నారు. యేసు వచ్చి వాళ్ళ
మధ్య నిలుచొని, "మీకు శాంతి కలుగు గాక!" అని
అన్నాడు. 20ఇలా అన్నాక ఆయన తన చేతుల్ని,
ప్రక్క భాగాన్ని చూపించాడు. ప్రభువును చూసాక
శిష్యులకు చాలా ఆనందం కలిగింది.
21యేసు మళ్ళీ, "మీకు శాంతి కలుగు గాక! తండ్రి
నన్ను పంపినట్లు నేను మిమ్మల్ని పంపుతున్నాను"
అని అన్నాడు. 22ఇలా అన్నాక, "పవిత్రాత్మను
పొందండి!" అని వాళ్ళపై ఊదాడు. 23ఆ తర్వాత,
"మీరు ఎవరి పాపాలు క్షమిస్తే వారి పాపాలు క్షమింప
బడతాయి. మీరు ఎవరి పాపాలు క్షమించకపోతే వారి
పాపాలు క్షమించబడవు" అని వాళ్ళతో అన్నాడు.

తోమా యేసును చూడటం

24యేసు వచ్చినప్పుడు పండ్రెండుగురిలో ఒకడైన
తోమా శిష్యుల్తోలేడు. ఇతణ్ణి 'దిదుమ' అని పిలిచే
వాళ్ళు. 25మిగతా శిష్యులు తోమాతో, 'మేము ప్రభు
వును చూసాము' అని అన్నారు. కాని తోమా, "నేను
స్వయంగా ఆయన చేతులకున్న మేకుల గాయాల్ని
చూసి, వాటిని చేతుల్తో తాకి, ఆయన ప్రక్క డొక్కపై
నా చేతుల్ని ఉంచాక ఆయన్ని నమ్ముతాను" అని
అన్నాడు.
26ఒక వారం రోజుల తర్వాత యేసు శిష్యులు
ఒక యింట్లో ఉన్నారు. తోమా కూడా వాళ్ళతో
ఉన్నాడు. తలుపులు మూసి వేసి ఉన్నా యేసు లోపలికి
వచ్చి వాళ్ళ మధ్య నిలుచొని, "మీకు శాంతి కలుగు
గాక!" అని అన్నాడు. 27యేసు తోమాతో, "నా
చేతులు చూడు. నీ వేళ్ళతో వాటిని తాకు. నా ప్రక్క

భాగంపై నీ చేతుల్ని ఉంచు! ఇక అనుమానించకు”
అని అన్నాడు.
28తోమా ఆయనతో, “దేవా! నా ప్రభూ!” అని
అన్నాడు.
29అప్పుడు యేసు అతనితో, “నన్ను చూసావు
కనుక నమ్మావు. నన్ను చూడకున్నా విశ్వసించే వాళ్ళు
ధన్యులు” అని అన్నాడు.

ఈ గ్రంథం వ్రాయటంలో ఉద్దేశ్యం

30నేను ఈ గ్రంథంలో వ్రాసినవే కాక, యేసు
ఇంకా అనేకమైన మహాత్కార్యాలు చేసాడు. వాటన్నిటినీ
శిష్యులు చూసారు. 31యేసు ‘క్రీస్తు’ అని, ‘దేవుని
కుమారుడని’ ఆయన్ని విశ్వసించిన వాళ్ళకు ఆయన
పేరిట అనంత జీవితం లభిస్తుందని మీరు నమ్మాలనే
ఉద్దేశ్యంతో యివి వ్రాయబడ్డాయి.

యేసు మళ్ళీ కనిపించటం

21 ఆ తర్వాత తిబెరియ సముద్రం దగ్గర యేసు
మళ్ళీ కనిపించాడు. అది ఈ విధంగా జరిగింది:
2సీమోను పేతురు, దిదుమ అని పిలువబడే తోమా,
గలిలయలోని కానా పట్టణానికి చెందిన ‘నతనయేలు’,
జెబెదయి కుమారులు, మరొక యిద్దరు శిష్యులు,
అంతా కలిసి ఒక చోట ఉన్నారు. 3సీమోను పేతురు,
“నేను చేపలు పట్టటానికి వెళ్తున్నాను” అని అన్నాడు.
మిగతా వాళ్ళు, “మేము కూడా వస్తున్నాము” అని
అన్నాక అంతా కలిసి వెళ్ళి పడవనెక్కారు. కాని ఆ
రాత్రి వాళ్ళకు చేపలు దొరక లేదు.
4తెల్లవారే సమయానికి యేసు ఒడ్డున నిలుచొని
ఉన్నాడు. కాని శిష్యులు ఆయనే ‘యేసు’ అని గ్రహించ
లేదు. 5యేసు, “మిత్రులారా! చేపలు ఏమైనా దొరి
కాయా?” అని అడిగాడు.
‘లేదు’ అని వాళ్ళన్నారు.
6ఆయన, “పడవ కుడి వైపు మీ వల వేయండి.
మీకు చేపలు దొరుకుతాయి” అని అన్నాడు. వాళ్ళు
ఆయన చెప్పిన విధంగా వల వేసారు. చేపలు ఎక్కువగా
వలలో పడటంవల్ల వాళ్లు ఆ వల లాగలేక పొయ్యారు.
7యేసు ప్రేమించిన శిష్యుడు పేతురుతో, “అదిగో
చూడు ప్రభువు” అని అన్నాడు. సీమోను పేతురు,
“అదిగో ప్రభువు!” అని అతడు అనటం విన్న వెంటనే,
యిది వరకు తీసివేసిన తన పై వస్త్రాన్ని నడుముకు
చుట్టుకొని నీళ్ళలోకి దూకాడు. 8మిగతా శిష్యులు
ఒడ్డుకు వంద గజాల దూరంలో ఉన్నారు. అందువల్ల
వాళ్ళు చేపలతో నిండిన వలను లాగుతూ పడవను
నడుపుకుంటూ అతణ్ణి అనుసరిస్తూ ఒడ్డును చేరు
కున్నారు. 9వాళ్ళు పడవ దిగాక కాలుతున్న బొగ్గుల
మీద చేపలు ఉండటం చూసారు. కొన్ని రొట్టెలు
కూడా అక్కడ ఉన్నాయి. 10యేసు వాళ్ళతో “మీరు
పట్టిన కొన్ని చేపలు తీసుకురండి” అని అన్నాడు.
11సీమోను పేతురు పడవ ఎక్కి వలను ఒడ్డుకు
లాగాడు. ఆ వలనిండా పెద్ద పెద్ద చేపలు ఉన్నాయి.
మొత్తం నూట ఏబది మూడు చేపలు ఉన్నాయి.
అన్ని చేపలున్నా ఆ వల చినుగలేదు! 12యేసు
వాళ్ళతో, “రండి! వచ్చి భోజనం చెయ్యండి” అని
అన్నాడు. ‘మీరెవరు’ అని అడగటానికి శిష్యుల కెవ్వరికీ
ధైర్యం చాలలేదు.

అతడు ప్రభువని వాళ్ళకు తెలుసు

13యేసు వాళ్ళ దగ్గరకు వచ్చి, రొట్టెను తీసుకొని
వాళ్ళకిచ్చాడు. అదే విధంగా చేపల్ని కూడా
యిచ్చాడు. 14ఆయన బ్రతికింపబడ్డాక తన శిష్యులకు
కనిపించడం యిది మూడవసారి.

యేసు మరియు పేతురు

15వాళ్ళు భోజనం చెయ్యటం ముగించాక యేసు,
సీమోను పేతురుతో, “యోహాను కుమారుడవైన
సీమోనూ! వీళ్ళకన్నా నన్ను నీవు ఎక్కువగా ప్రేమిస్తు
న్నావా?” అని అడిగాడు.
“ఔను ప్రభూ! ప్రేమిస్తున్నానని మీకు తెలి
యదా!” అని అన్నాడు.
యేసు, “నా గొఱ్ఱెల్ని మేపు!” అని అన్నాడు.
16యేసు, “యోహాను కుమారుడవైన సీమోనూ!
నీవు నిజంగా నన్ను ప్రేమిస్తున్నావా?” అని మళ్ళీ
అడిగాడు.
అతడు, “ఔను ప్రభూ! నేను ప్రేమిస్తున్నానని
మీకు తెలియదా!” అని అన్నాడు.
యేసు, “నా గొఱ్ఱెల్ని జాగ్రత్తగా చూసుకో!” అని
అన్నాడు.
17మూడవసారి అతనితో, “యోహాను కుమారుడ
వైన సీమోనూ! నన్ను ప్రేమిస్తున్నావా?” అని
అన్నాడు.
మూడవసారి, ‘నన్ను ప్రేమిస్తున్నావా’ అని అడిగి
నందుకు పేతురు మనస్సు చివుక్కుమన్నది. అతడు,
“ప్రభూ! మీకన్నీ తెలుసు. నేను మిమ్మల్ని ప్రేమిస్తు
న్నానని కూడా తెలుసు” అని అన్నాడు.
యేసు, “నా గొఱ్ఱెల్ని మేపు! 18ఇది నిజం.
వయస్సులో ఉన్నప్పుడు నీ దుస్తులు నీవు వేసుకొని
నీ యిష్టం వచ్చిన చోటికి వెళ్ళే వాడవు. కాని వయస్సు
మళ్ళిన తర్వాత నీవు చేతులు చాపితే మరొకళ్ళు
నీకు దుస్తులు తొడిగించి నీకు యిష్టం లేదన్న చోటికి
తీసుకు వెళ్తారు” అని అన్నాడు. 19పేతురు ఎలాంటి
మరణం పొంది దేవునికి కీర్తి తెస్తాడో సూచించటానికి
యేసు ఇలా అన్నాడు. ఆ తర్వాత అతనితో “నన్ను
అనుసరించు!” అని అన్నాడు.

20పేతురు వెనక్కు తిరిగి చూసాడు. యేసు
ప్రేమించిన శిష్యుడు వెంట రావటం గమనించాడు.
రాత్రి భోజనాలప్పుడు యేసుకు ఆనుకొని, “ప్రభూ!
మీకు ఎవరు ద్రోహం చేస్తారు!” అని ప్రశ్నించిన
వాడు యితడే. 21పేతురు అతణ్ణి చూసి యేసుతో
“ప్రభూ! అతని సంగతి ఏమిటి?” అని అడిగాడు.
22యేసు సమాధానంగా, “నేను తిరిగి వచ్చే వరకు
అతడు బ్రతికి ఉండాలని నాకిష్టమైతే! ఆ సంగతి నీ
కెందుకు. నీవు నన్ను అనుసరించు!” అని అన్నాడు.
23యేసు ఈ విధంగా అనటం వల్ల ఈ శిష్యుడు
చనిపోడనే వదంతి సోదరుల్లో వ్యాపించింది. కాని యేసు
అతడు చనిపోడని అనలేదు. అతడు, “నేను తిరిగి
వచ్చేవరకు అతడు బ్రతికి ఉండాలని నా ఉద్దేశ్యమైతే
ఆ సంగతి నీకెందుకు?” అని అన్నాడు, అంతే.
24వీటిని గురించి సాక్ష్యం చెప్పిన వాడు, వ్రాసిన
వాడు ఈ శిష్యుడే. అతని సాక్ష్యం నిజమైనదని మనకు
తెలుసు. 25యేసు యింకా ఎన్నో కార్యాలు చేసాడు.
వాటన్నిటిని గురించి వ్రాస్తే ఈ గ్రంథాలకు ఈ ప్రపం
చంలో ఉన్న స్థలమంతా కూడా సరిపోదని నేనను
కుంటాను.

అపొస్తలుల కార్యములు

1 ప్రియమైన థెయొఫిలాకు,
నేను నా మొదటి గ్రంథంలో యేసు చేసింది,
బోధించింది మొదలుకొని ఆయన పరలోకానికి తీసుకు
వెళ్ళబడిన రోజు వరకు జరిగినదంతా వ్రాసాను.
2ఆయన పరలోకానికి తీసుకు వెళ్ళబడే ముందు పవి
త్రాత్మ మహిమతో తానెన్నుకొన్న అపొస్తలులకు*
వాళ్ళు చేయవలసిన కర్తవ్యాలను చెప్పాడు. 3ఆయన
చనిపోయిన తర్వాత వాళ్ళకు కనిపించి తాను బ్రతికే
ఉన్నానని ఎన్నో నిదర్శనాలను చూపించాడు. వాళ్ళకు
నలభై రోజుల దాకా కనిపించి దేవుని రాజ్యాన్ని గురించి
బోధించాడు. 4ఆయన వారిని ఒకసారి కలిసికొని ఈ
విధంగా ఆజ్ఞాపించాడు: "యెరూషలేము పట్టణాన్ని
వదిలి వెళ్ళకండి. నా తండ్రి వాగ్దానం చేసిన వరం
కోసం కాచుకొని ఉండండి. దాన్ని గురించి నేను మీకి
దివరకే చెప్పాను. 5యోహాను నీళ్ళతో బాప్తిస్మము
నిచ్చాడు. కాని కొద్ది రోజుల్లో మీరు పవిత్రాత్మలో
బాప్తిస్మము పొందుతారు."
6వాళ్ళంతా కలుసుకొన్నప్పుడు, "ప్రభూ! మీరు
ఈ సమయాన ఇశ్రాయేలు ప్రజలకు రాజ్యాన్ని తిరిగి
ఇస్తారా?" అని యేసును అడిగారు.
7ఆయన వాళ్ళతో, "తండ్రి తన అధికారంతో
గడియలను, రోజులను నియమించాడు. కాని వాటిని
తెలుసుకొనే అవసరం మీకు లేదు. 8కాని పవిత్రాత్మ
మీ మీదికి వచ్చినప్పుడు మీలో శక్తి కలుగుతుంది.
మీరు మొదట యెరూషలేములోనూ, యూదయ,
సమరయ ప్రాంతాలన్నిటిలోనూ ప్రపంచపు అన్ని
స్థలాల్లోనూ నన్ను గురించి సాక్ష్యమిస్తారు" అని
అన్నాడు.
9ఈ విధంగా చెప్పాక వాళ్ళ కళ్ళ ముందే ఆయన
పరలోకానికి తీసుకు వెళ్ళబడ్డాడు. వాళ్ళకు కనపడ
కుండా ఒక మేఘం ఆయన్ని కప్పివేసింది. 10ఆయన
వెళ్తూ ఉంటే వాళ్ళు దీక్షతో ఆకాశం వైపు చూస్తూ
నిలుచున్నారు. అకస్మాత్తుగా తెల్లని దుస్తులు వేసుకొన్న
యిద్దరు వ్యక్తులు వాళ్ళ ప్రక్కన నిలుచొని వాళ్ళతో,
11"గలిలయ ప్రజలారా! ఆకాశంలోకి చూస్తూ
ఎందుకు నిలుచున్నారు? మీ నుండి పరలోకానికి
తీసుకు వెళ్ళబడిన ఈ యేసు మీరు చూస్తున్నప్పుడు
పరలోకానికి వెళ్ళినట్లే మళ్ళీ తిరిగి వస్తాడు" అని
అన్నారు.

మత్తీయని ఎన్నుకోవటం

12ఆ తర్వాత వాళ్ళు ఒలీవల కొండనుండి యెరూష
లేమునకు తిరిగి వచ్చారు. ఈ కొండ పట్టణానికి
విశ్రాంతి రోజున నడిచినంత దూరంలో ఉంటుంది.*
13వాళ్ళు వచ్చి మేడ మీద తాము నివసిస్తున్న గదిలోకి
వెళ్ళారు. అక్కడున్న అపొస్తలులు ఎవరనగా: పేతురు,
యోహాను, యాకోబు, అంద్రెయ, ఫిలిప్పు, తోమా,
బర్తొలొమయి, మత్తయి, అల్ఫయి కుమారుడు
యాకోబు, 'జెలోతే'* అని పిలువబడే సీమోను,
యాకోబు కుమారుడు యూదా.
14వీళ్ళంతా సమావేశమై ఒకే మనస్సుతో ఎప్పుడూ
ప్రార్థిస్తూ ఉండేవాళ్ళు. కొందరు స్త్రీలు, యేసు తల్లి
మరియ, యేసు సోదరులు కూడా వీళ్ళతో ఉండే
వాళ్ళు.
15ఒక రోజు భక్తులందరూ సమావేశం అయ్యారు.
వాళ్ళ సంఖ్య నూటఇరవై. పేతురు మాట్లాడటానికి
లేచి నిలుచున్నాడు. 16అతడు వాళ్ళతో ఈ విధంగా
అన్నాడు: "నా సోదరులారా! చాలా కాలం క్రిందటే
పవిత్రాత్మ యూదాను గురించి దావీదు నోటి ద్వారా
పలికాడు. లేఖనాల్లో వ్రాయబడిన ఈ విషయాలు
తప్పక జరుగవలసినవి. ఈ యూదా యేసును బంధిం
చిన వాళ్ళకు దారి చూపాడు. 17యూదా మాలో
ఒకడు. మాతో కలసి సేవ చెయ్యటానికి ఎన్నుకోబడ్డ
వాడు."
18యూదా చేసిన ఈ కుట్రకు అతనికి డబ్బు
దొరికింది. ఆ డబ్బుతో ఒక భూమి కొనబడింది. ఆ
తర్వాత యూదా తలక్రిందుగా పడిపోయాడు. అతని
దేహం చీలిపోయి ప్రేగులు బయటపడ్డాయి. 19యెరూ
షలేములోని వాళ్ళంతా దీన్ని గురించి విన్నారు. అందు
వలన తమ భాషలో ఆ భూమిని అకెల్దమ అని పిలిచే
వాళ్ళు. దీని అర్థం రక్తపు భూమి."

అపొస్తలులు అనగా పంపబడిన వారు.

ఈ కొండ ... ఉంటుంది ఒక కిలోమీటరు.

జెలోతే తన మతము, దేవునిపై అభిమానంగల యూదుడు.

20పేతురు యింకా ఈ విధంగా అన్నాడు: “దీన్ని
గురించి కీర్తనల గ్రంథంలో ఈ విధంగా వ్రాయబడి
వుంది:

‘అతని భూమిని పాడు పడనిమ్ము అక్కడె
వ్వరూ నివసించకుండా పోనిమ్ము.’
కీర్తన 69:25

అతని స్థానాన్ని యింకొకడు ‘ఆక్రమించ
నిమ్ము!’
కీర్తన 109: 8

21“ఇప్పుడు యింకొకడు మనలో చేరాలి. అతడు
వాళ్ళలో, అంటే యేసు మనతో కలసి జీవించినంత
కాలం మనతో కలసి ఉన్న వాళ్ళలో ఒకడై ఉండాలి.
22అతడు యేసుప్రభువు చావునుండి బ్రతికి వచ్చాడన్న
దానికి మనతో కలసి సాక్ష్యం చెప్పాలి. యోహాను
బాప్తిస్మము నివ్వటం మొదలు పెట్టినప్పటి నుండి
యేసును మననుండి పరలోకానికి తీసుకు వెళ్ళిన
దినం దాకా మనతో కలసి జీవించినవాడై ఉండాలి.”
23వాళ్ళు ఇద్దరి పేర్లను సూచించారు. బర్సబ్బా అని
పిలువబడే యోసేపు పేరు ఇతన్నే యూస్తు అని
కూడా అంటారు, మత్తీయ పేరు. 24-25అంతా కలసి
ఈ విధంగా ప్రార్థించారు: “ప్రభూ! నీకు ప్రతి ఒక్కరి
మనస్సు తెలుసు. యూదా తన స్థానాన్ని వదిలి తాను
వెళ్ళతగిన స్థానానికి వెళ్ళాడు. ఇప్పుడు ఈ ఇద్దరిలో
అపొస్తలత్వాన్ని, ఈ సేవా స్థానాన్ని ఆక్రమించటానికి
నీవెన్నుకొన్న వాణ్ణి మాకు చూపించు.” 26ఆ తర్వాత
వాళ్ళు చీటీలు వేసారు. వాళ్ళు తీసిన చీటీలో మత్తీయ
పేరు వ్రాయబడి ఉంది. అందువల్ల అతడు ఆ
పదకొండుగురిలాగే అపొస్తలుడయ్యాడు.

పవిత్రాత్మ రావటం

2 పెంతెకొస్తు అనే పండుగ వచ్చింది. ఆ రోజు
వాళ్ళంతా ఒక చోట సమావేశం అయ్యారు.
2తీవ్రమైన గాలి వీచినప్పుడు కలిగే ధ్వనిలాంటిది పర
లోకంనుండి అకస్మాత్తుగా వచ్చి వాళ్ళు కూర్చొన్న
యింటినంతా నింపి వేసింది. 3అప్పుడు వాళ్ళకు నాలు
కల్లా అగ్ని జ్వాలలు కనిపించాయి. అవి విడిపోయి
ప్రతి ఒక్కరి మీదా దిగినవి. 4అందరూ పవిత్రాత్మతో
నిండిపోయి తమ భాషల్లో కాక యితర భాషల్లో మాట్లా
డటం మొదలు పెట్టారు. వాళ్ళిలా మాట్లాడటానికి
పవిత్రాత్మ శక్తినిచ్చాడు.
5అప్పుడు ఈ యెరూషలేము పట్టణంలో అన్ని
దేశాలకు చెందిన దైవభక్తిగల యూదులు ఉండినారు.
6ఆ మాటల శబ్దం విని ఒక పెద్ద ప్రజల గుంపు
అక్కడికి వచ్చింది. గుంపులోని ప్రతి ఒక్కడూ తన
స్వంత భాషలో వాళ్ళు మాట్లాడటం విని దిగ్భ్రాంతి
చెందాడు. 7వాళ్ళు దిగ్భ్రాంతి చెంది, “మాట్లాడుతున్న
వాళ్ళందరూ గలిలయ ప్రాంతపు వాళ్ళే కదా? 8అలాం
టప్పుడు, మాలోని ప్రతి ఒక్కడూ, అతని స్వంత
భాషలో వాళ్ళు మాట్లాడటం ఎట్లా వింటున్నాడు.
9మేము, అంటే ‘పార్తి’ దేశం వాళ్ళు, ‘మాదీ’ దేశం
వాళ్ళు, ‘ఏలామీ’ దేశం వాళ్ళు, ‘మెసొపొతమియ’ నివా
సులు, యూదయ, కప్పదొకియ, పొంతు, ఆసియ
నివాసులు, 10ఫ్రుగియ, పంఫులియ, ఈజిప్టు ప్రాంతాల
వాళ్ళు, ‘లిబియ’ లోని ‘కురేనే’ దగ్గరున్న ప్రాంతాల
నుండి వచ్చిన వాళ్ళు, రోము నగరం నుండి వచ్చిన
వాళ్ళు, 11యూదులు, యూద మతంలో చేరిన వాళ్ళు,
క్రేతీయులు, అరబీయులు, వాళ్ళు దేవుని మహిమల్ని
గురించి మా స్వంత భాషలో చెప్పటం వింటున్నామే!”
అని అన్నారు.
12దిగ్భ్రాంతి చెందటం వల్ల, జరిగిన విషయాలు
అర్థం కాక పోవటం వల్ల, “దీని అర్థమేమిటి” అని పర
స్పరం ప్రశ్నించుకొన్నారు. 13‘బాగా మద్యం త్రాగి
మత్తులో ఉన్నారు’ అని కొందరు వాళ్ళనెగతాళి
చేసారు.

పేతురు ఉపన్యసించటం

14ఇది విని పేతురు పదకొండుగురితో లేచి, పెద్ద
గొంతుతో ప్రజల్ని సంబోధిస్తూ, “తోటి యూదా
సోదరులారా! యెరూషలేంలో నివసిస్తున్న సమస్త ప్రజ
లారా! నన్ను దీన్ని గురించి మీకు చెప్పనివ్వండి.
నేను చెప్పేది జాగ్రత్తగా వినండి. 15మీరనుకొన్నట్లు
వీళ్ళు త్రాగలేదు. ఇప్పుడు ఇంకా ఉదయం తొమ్మిది
గంటలే కదా! 16దీన్ని గురించి ప్రవక్త యోవేలు ఈ
విధంగా వ్రాసాడు కనుక యివి జరుగుతున్నాయి:

17 ‘దేవుడు ఈ విధంగా అంటున్నాడు: ఈ
చివరి దినాల్లో నా ఆత్మను అందరిపై
కురిపిస్తాను! మీ కుమారులు, కుమార్తెలు,
నా ప్రవచనాలు పలుకుతారు! మీ యువ
తరం దివ్యదర్శనాలు చూస్తుంది. వయస్సు
మళ్ళిన మీ వాళ్ళు కలలు గంటారు.
18 ఆడా, మగా అనే భేదం లేకుండా నా
సేవకులందరిపై ఆ దినాల్లో నా ఆత్మను
కురిపిస్తాను. అప్పుడు వాళ్ళు నా ప్రవచ
నాలు చెబుతారు.
19 పైన ఆకాశంలో నేను అద్భుతాలు చూపి
స్తాను. క్రింద భూమ్మీద రుజువులు చూపి
స్తాను. రక్తం, మంటలు, చిక్కటి పొగలు
చెలరేగుతాయి.
20 సూర్యుణ్ణి చీకటిగా మారుస్తాను. చంద్రుణ్ణి
ఎర్రటి రక్తంలా మారుస్తాను. ఉత్కృష్టమైన

టువంటి, తేజోవంతమైనటువంటి ప్రభు
వుయొక్క దినం రాక ముందే యిది జరుగు
తుంది.
21 అప్పుడు ఆయన నామంలో ప్రార్థించు
ప్రతి ఒక్కణ్ణి ప్రభువు రక్షిస్తాడు.’
యోవేలు *2:28-32*

22“ఇశ్రాయేలు ప్రజలారా! ఇది వినండి. దేవుడు
నజరేతు నివాసియైన యేసును, తాను ప్రత్యేకంగా
నియమించాడన్న విషయం మీకు నిరూపించాలని
ఆయన ద్వారా మహాత్యాలు, అద్భుతాలు మీకోసం
చేసాడు. సూచనలు చూపాడు. ఈ మహాత్యాలు,
అద్భుతాలు చేసినట్లు, సూచనలు చూపినట్లు మీకు
ఇదివరకే తెలుసు. 23దైవ సంకల్పానుసారం ఆయన
దివ్యజ్ఞానానుసారం యేసు మీకు అప్పగింపబడ్డాడు.
ఆ తర్వాత మీరు దుర్మార్గుల సహాయంతో ఆయనను
సిలువకు వేసి, మేకులు కొట్టి ఆయన్ని చంపారు.
24కాని దేవుడాయన్ని బ్రతికించాడు. ఆయనకు మరణ
వేదన నుండి విముక్తి కలిగించాడు. మరణానికి ఆయన్ని
బంధించి ఉంచటం చేతకాలేదు. 25దావీదు యేసును
గురించి ఈ విధంగా అన్నాడు:

‘ప్రభువును, నేను నా ముందు అన్ని వేళలా
చూసాను. నన్ను రక్షించటానికి ప్రభువు
నా వెంట ఉన్నాడు!
26 అందుకే నా మాటల్లో ఆనందం నిండి
యున్నది. అందుకే నా దేహం ఆశతో
జీవిస్తోంది.
27 ఎందుకంటే, నా ఆత్మను నీవు చని
పోయిన వాళ్ళతో వదిలివేయవు నీవు నీ
భక్తుని దేహాన్ని కుళ్ళ నీయవు
28 నాకు జీవపు దారుల్ని చూపావు! నా వెంటే
ఉండి నాకు ఆనందం కలిగించావు!’
కీర్తన *16:8-11*

29“సోదరులారా! మన వంశీయుడైన దావీదును
గురించి నేనిది ఖచ్చితంగా చెప్పగలను. అతడు చని
పొయ్యాడు. అతణ్ణి సమాధి చేసారు. ఆ సమాధి ఈ
నాటికీ ఉంది. 30దావీదు ఒక ప్రవక్త. దావీదు వంశంలో
పుట్టిన వాణ్ణొకణ్ణి సింహాసనంపై కూర్చొ బెడ్తానని
దేవుడు అతనికి ప్రమాణ పూర్వకంగా వాగ్దానం చేసాడు.
ఇది దావీదుకు తెలుసు. 31ఈ జరుగనున్న దాన్ని
గురించి దావీదుకు ముందే తెలుసు. అందువల్లే అతడు
క్రీస్తు బ్రతికి రావటాన్ని గురించి ఈ విధంగా అన్నాడు:

‘దేవుడు ఆయన్ని సమాధిలోవదిలి వేయ
లేదు. ఆయన శరీరము కుళ్ళు పట్టలేదు.’

క్రీస్తు సమాధినుండి లేచే విషయమై దావీదు మాటలా
డుచూ ఉన్నాడు. 32కావున దేవుడు ఈ యేసునే
మృత్యువు నుండి బ్రతికించినాడు. దీనికి మేమంతా
సాక్ష్యము. 33యేసు పరలోకానికి ఎత్తబడినాడు.
ఇప్పుడు యేసు దేవునితో ఆయన కుడిప్రక్కన
ఉన్నాడు. తండ్రి పరిశుద్ధాత్మను యేసుకు ఇచ్చాడు.
దేవుడు ఇస్తానని వాగ్దానము చేసినది పరిశుద్ధాత్మయే.
యేసు ఇప్పుడాయాత్మను ఇస్తున్నాడు. ఇదే మీరు
వింటున్నదీ, చూస్తున్నదీ. 34-35యేసులా దావీదు పర
లోకానికి వెళ్ళలేదు. అయినా, అతడీవిధంగా అన్నాడు:

‘ప్రభువు నా ప్రభువుతో, నేను నీ శత్రువుల్ని
నీ పాదపీఠంగా చేసే వరకు నీవు నా కుడి
వైపు కూర్చో!’
కీర్తన *110:1*

36“అందువల్ల ఇశ్రాయేలు ప్రజలందరూ యిది ఖచ్చి
తంగా తెలుసుకోవాలి. దేవుడు, మీరు సిలువకు వేసి
చంపిన ఈ యేసును ప్రభువుగా, క్రీస్తుగా నియ
మించాడు.”
37ఇది విని ప్రజల హృదయాలు కదిలి పొయ్యాయి.
వాళ్ళు పేతురు మరియు యితర అపొస్తలులను,
“సోదరులారా! మేము ఏం చెయ్యాలి?” అని అడిగారు.
38పేతురు ఈ విధంగా జవాబు చెప్పాడు: “మీలో
ప్రతి ఒక్కడూ పాప క్షమాపణ నిమిత్తం మారుమనస్సు
కలిగి యేసు క్రీస్తు పేరిట బాప్తిస్మము పొందాలి.
అప్పుడు మీ పాపాలు క్షమించబడ్తాయి. మీకు
పవిత్రాత్మ వరం లభిస్తుంది. 39దేవుడు ఈ వాగ్దానాన్ని
మీకోసం, మీ సంతానాని కోసం, ప్రభువు ఆహ్వానించ
బోయే దూర ప్రాంతాల వాళ్ళకందరి కోసం చేసాడు.”
40వాళ్ళకు అనేక మాటల ద్వారా ఎన్నో విష
యాలు చెప్పాడు. అంతేకాక, వాళ్ళతో ఈ విధంగా
బ్రతిమలాడాడు: “వక్రబుద్ధులున్న ఈ తరం వాళ్లనుండి
విడిపోయి రక్షణ పొందండి.” 41అతని సందేశాన్ని అంగీక
రించిన వాళ్ళు బాప్తిస్మము పొందారు. ఆ రోజు
సుమారు మూడువేల మంది విశ్వాసులుగా చేరారు.

విశ్వాసుల సహవాసం

42వాళ్లు అపొస్తలుల బోధను వింటూ సహవాసము
లోను, రొట్టె విరుచుటలోను పాలి భాగస్థులై; ప్రార్థన
చేయుటలో నిమగ్నులై యుండేవాళ్లు. 43దేవుడు అపొ
స్తలుల ద్వారా ఎన్నో అద్భుతాలు చేసాడు. చిహ్నాలు
చూపాడు. ప్రతి ఒక్కనిలో దైవ భీతి కలిగింది. 44భక్తు
లంతా ఒకే చోట సమావేశమయ్యారు. తమ దగ్గరున్న
ప్రతి వస్తువును అందరితో కలిసి పంచుకొనే వాళ్ళు.
45తమ ఆస్తిని, వస్తువుల్ని అమ్మి అవసరమున్న వాళ్ళకు
యిచ్చేవాళ్ళు. 46ప్రతి రోజు మందిరావరణంలో ఒకే

ఉద్దేశ్యంతో సమావేశమయ్యేవాళ్ళు. ఇండ్లలో సమావే
శమై ఆహారాన్ని పంచుకొని తినేవాళ్ళు. మంచి మన
స్సుతో అమితానందంగా భుజించే వాళ్ళు, 47దేవుణ్ణి
స్తుతించే వాళ్ళు. ప్రజలందరూ వాళ్ళను యిష్టపడే
వాళ్ళు. ప్రభువు తాను రక్షించిన వాళ్ళను విశ్వాసులతో
చేరుస్తూ వచ్చాడు.

పేతురు కుంటివానిని నయం చెయ్యటం

3 ఒక రోజు పేతురు, యోహాను పగలు మూడు
గంటలప్పుడు మందిరానికి వెళ్తున్నారు. అది
ప్రార్థనా సమయం. 2కొందరు ఒక పుట్టు కుంటి
వాణ్ణి ప్రతిరోజూ మోసుకొని వెళ్ళి ఒక ద్వారం ముందు
దించే వాళ్ళు. దీన్నే సౌందర్య ద్వారం అనేవాళ్ళు.
మందిరంలోకి ప్రవేశించే వాళ్ళనుండి ఆ కుంటివాడు
భిక్షమెత్తుకొంటూ ఉండేవాడు. 3ఈ కుంటివాడు,
పేతురు యోహానులు ఆలయంలోకి ప్రవేశించ
బోతుండగా చూసి వాళ్ళను భిక్షమడిగాడు. 4పేతురు
అతనివైపు ఏక దృష్టితో చూసాడు. యోహాను కూడా
అలాగే చూసాడు. పేతురు ఆ కుంటివానితో, "మా
వైపు చూడు!" అని అన్నాడు. 5ఆ కుంటివాడు వాళ్ళే
దైనా యిస్తారని వాళ్ళ వైపు చూసాడు. 6అప్పుడు
పేతురు, "నా దగ్గర వెండి, బంగారాలు లేవు కాని నా
దగ్గరున్న దాన్ని నీకిస్తాను. నజరేతు నివాసి యేసు
క్రీస్తు పేరిట నడువు!" అని అంటూ, 7అతని కుడి
చేయి పట్టుకొని లేపాడు. వెంటనే ఆ కుంటివాని
చీలమండలకు, పాదాలకు బలం వచ్చింది. 8అతడు
గంతేసి నిలబడి నడవటం మొదలు పెట్టాడు. తదుపరి
అతడు నడుస్తూ గంతులేస్తూ దేవుణ్ణి స్తుతిస్తూ వాళ్ళతో
సహా మందిరంలోకి ప్రవేశించాడు. 9మందిరంలో ఉన్న
వాళ్ళంతా అతడు నడవటం, దేవుణ్ణి స్తుతించటం
చూసారు. 10భిక్షమెత్తుకోవటానికి మందిరంలోని
సౌందర్య ద్వారం ముందు కూర్చునేవాడు అతడేనని
గుర్తించారు. జరిగింది చూసి వాళ్ళు భయపడి
దిగ్భ్రాంతి చెందారు.

పేతురు ఉపన్యసించటం

11ఆ భిక్షమెత్తుకొనేవాడు పేతురు, యోహానులను
అంటి పెట్టుకొనే ఉన్నాడు. ప్రజల్లో కలిగిన ఆశ్చర్యం
తగ్గలేదు. వాళ్ళు సొలొమోను మంటపంలో ఉన్న
పేతురు, యోహానుల దగ్గరకు పరుగెత్తుకొంటూ
వెళ్ళారు. 12పేతురు వాళ్ళను చూసి ఈ విధంగా
అన్నాడు: "ఇశ్రాయేలు ప్రజలారా! ఇది మీకెందుకు
ఆశ్చర్యం కలిగిస్తోంది? మేము మా స్వశక్తితో లేక మా
మంచితనంతో యితణ్ణి నడిపించినట్లు మావైపు అంత
దీక్షతో ఎందుకు చూస్తున్నారు? 13అబ్రాహాము,
ఇస్సాకు, యాకోబుల దేవుడు, మన వంశీయుల
దేవుడు తన సేవకుడైన యేసును మహిమ పర్చాడు.
మీరాయన్ని అధికారులకు అప్పగించారు. పిలాతు
ఆయన్ని విడుదల చెయ్యాలని నిర్ణయించినప్పుడు
మీరు పిలాతు ముందు యేసును నిరాకరించారు. 14పవి
త్రుడు, నీతిమంతుడు, అయిన ఆయన్ని నిరాకరించి,
ఆయనకు మారుగా ఒక హంతకుణ్ణి విడుదల చెయ్యా
లని మీరు కోరారు. 15మీరు, మీకు నిత్యజీవాన్నిచ్చే
దాతను చంపారు. కాని దేవుడాయన్ని చావు నుండి
బ్రతికించాడు. మేము దీనికి సాక్షులం. 16మాకు 'యేసు'
అనే పేరులో నమ్మకం ఉండబట్టే మీకు తెలిసిన యిత
నికి, మీరు చూస్తున్న యితనికి నయమై పోయింది.
యేసు పేరు, ఆయన కలిగించిన విశ్వాసము యితనికి
పూర్తిగా స్వస్థత కలిగించాయి. ఇది మీరు చూసారు.
17"సోదరులారా! మీ నాయకులవలె మీరు కూడా
అమాయకంగా ప్రవర్తించారని నాకు తెలుసు. 18కాని,
'క్రీస్తు తప్పక చనిపోవాలి' అని ప్రవక్తలందరి ద్వారా
దేవుడు ముందే పలికిన వాక్కుల్ని ఈ విధంగా నిజం
చేసాడు. 19మారుమనస్సు పొంది దేవునివైపు మళ్ళండి.
అలా చేస్తే దేవుడు మీ పాపాలు కడిగి వేస్తాడు. మీకు
విమోచనం కలిగే రోజులు వస్తాయి. 20మీకోసం దేవుడు
క్రీస్తుగా నియమించిన యేసును పంపుతాడు. 21చాలా
కాలం క్రితమే తమను తాము దేవునికి అంకితం చేసు
కొన్న ప్రవక్తల నోటి ద్వారా యిలా అభయ మిచ్చాడు,
"సర్వం పునః స్థాపితం చేసేకాలం వచ్చేవరకు యేసు
పరలోకంలోనే ఉండాలి. 22మోషే ఈ విధంగా
అన్నాడు: 'ప్రభువైన దేవుడు మీ కొరకు నాలాంటి
ప్రవక్తను పంపుతాడు. ఆయన మీ సోదరులనుండి
వస్తాడు. ఆయన చెప్పినట్లు మీరు వినాలి. 23దేవుడు
ఆయన మాటల్ని వినని ప్రతి ఒక్కణ్ణి తమ వాళ్ళ
నుండి దూరం చేసి నాశనం చేస్తాడు'* 24సమూయేలు
కాలం నుండి ప్రవక్తలందరూ ఈ రోజులు రాను
న్నాయని చెప్పారు. 25మీ పూర్వీకులతో దేవుడు చేసిన
ఒప్పందానికి, మీ ప్రవక్తలకు, మీరు వారసులు. దేవుడు
అబ్రాహాముతో, 'నీ వంశీయుని ద్వారా భూమ్మీద
ఉన్న ప్రజలందర్ని దీవిస్తాను'* అని అన్నాడు.
26దేవుడు తన సేవకుణ్ణి మొదట మీ దగ్గరకు పంపాడు.
మీ అందర్ని మీ మీ దుర్మార్గాలనుండి మళ్ళించటానికి
ఆయన్ని పంపాడు. అలా చేసి మిమ్మల్ని దీవించాలని
అనుకొన్నాడు."

4 యాజకులు, మందిరం యొక్క ద్వార పాలకుల
అధిపతి, సద్దూకయ్యులు కలిసి పేతురు, యోహా
నులు ఉన్న చోటికి వెళ్ళారు. అప్పుడు వాళ్ళు ప్రజలకు
ఉపదేశిస్తూ ఉన్నారు. 2ఆ అపొస్తలులు ప్రజలకు ఉప
దేశించటం, యేసును ఉదాహరణగా తీసుకొని చని
పోయిన వాళ్ళు బ్రతికి వస్తారని ప్రకటించటం విని

దేవుడు … చేస్తాడు ద్వితీ. 18:15, 19.

నీ వంశీయుని … దీవిస్తాను ఆది. 22:18, 26:24.

వాళ్ళకు చాలా కోపం వచ్చింది. 3వాళ్ళు పేతురును,
యోహానును బంధించారు. అప్పటికే సాయంకాలమై
ఉండటం వల్ల మరుసటి రోజు దాకా వాళ్ళను బంధించి
ఉంచారు. 4వాళ్ళ సందేశాన్ని విని అనేకులు విశ్వాసుల
య్యారు. ఆ విశ్వాసుల సంఖ్య సుమారు అయిదు
వేలదాకా పెరిగి పోయింది.

5మరుసటి రోజు నాయకులు, పెద్దలు, పండితులు
యెరూషలేములో సమావేశం అయ్యారు. 6'అన్న,'
అనే ప్రధానయాజకుడు, కయప, యోహాను, అలె
క్సంద్రు, ప్రధాన యాజకుని కుటుంబానికి చెందిన
వాళ్ళు అంతా ఆ సమావేశంలో ఉన్నారు. 7పేతురును,
యోహానును వీళ్ళ ముందుకు పిలుచుకు వచ్చారు.
"ఏ అధికారంతో, ఎవరి పేరిట మీరాపని చేసారు?"
అని వాళ్ళు ప్రశ్నించటం మొదలు పెట్టారు.

8అదే సమయంలో, పేతురు పవిత్రాత్మతో నిండి
నవాడై వాళ్ళకు ఈ విధంగా సమాధానం చెప్పాడు:
"ప్రజా నాయకులారా! పెద్దలారా! 9ఒక కుంటివానికి
చేసిన ఉపకారాన్ని గురించి మమ్మల్ని ప్రశ్నించాలను
కొంటున్నారా? అతనికి ఎవరు నయం చేసారని
తెలుసుకోవాలనుకొంటున్నారా? 10అలాగైతే మీరు,
ఇశ్రాయేలు ప్రజలు ఇది తెలుసుకోవాలి. నజరేతు
నివాసి యేసు క్రీస్తు పేరిట ఈ కుంటి వాడు పూర్తిగా
నయమై మీ ముందు నిలుచున్నాడు. మీరు యేసును
సిలువకు వేసి చంపినా దేవుడాయన్ని బ్రతికించాడు.

11 'ఇల్లుకట్టు వాళ్ళైన మీరు పార వేసిన రాయి
ఈ యేసే! ఇప్పుడది మూలకు తలరాయి
అయింది, ఆ రాయి యేసే.'

కీర్తన 118:22

12రక్షణ యింకెవరి ద్వారా లభించదు. ఎందుకంటే,
రక్షణ పొందటానికి ఈ పేరు (యేసు క్రీస్తు) తప్ప
మరే పేరును దేవుడు మానవులకు తెలుప లేదు. ఈ
పేరుకు తప్ప ఆ శక్తి ప్రపంచంలో మనుష్యులకివ్వబడిన
మరే పేరుకు లేదు."

13పేతురు, యోహానులు చదువురాని మామూలు
మనుష్యులని వాళ్ళకు తెలిసి పోయింది. కాని వాళ్ళ
ధైర్యాన్ని చూసి సభ్యులకు ఆశ్చర్యం వేసింది. అప్పుడా
సభ్యులు వాళ్ళు యేసుతో ఉన్న వాళ్ళని గ్రహించారు.
14కాని నయమైన మనిషి వాళ్ళతో నిలిచి ఉండటం
చూసి యింకే ఆక్షేపణలు చెయ్యలేక పోయారు.
15వాళ్ళను మహా సభనుండి వెళ్ళమని ఆజ్ఞాపించి
పరస్పరం యిలా చర్చించుకొన్నారు: 16"వీళ్ళనేం
చెయ్యాలి? యెరూషలేము నివాసులందరికి వీళ్ళు
అద్భుతమైన మహిమ చేసారని బాగా తెలుసు. మనం
దాన్ని కాదనలేం. 17కాని యిది ప్రజల్లో యింకా ఎక్కు
వగా వ్యాపించక ముందే యిక మీదట అతని పేరిట
ఎవరితో ఏమీ మాట్లాడవద్దని వాళ్ళను వారించాలి."
18వాళ్ళను మళ్ళీ పిలిచి యేసు పేరిట బోధించ
కూడదని, ఆయన గురించి మాట్లాడకూడదని ఆజ్ఞాపిం
చారు. 19కాని పేతురు, యోహానులు వాళ్ళకు సమా
ధానం చెబుతూ, "మీరు చెప్పింది చెయ్యాలో, దేవుడు
చెప్పింది చెయ్యాలో, దేవుని దృష్టిలో ఏది న్యాయమో
మీలో మీరు నిర్ణయించుకోండి. 20ఎందుకంటే మేము
చూసిన దాన్ని, విన్న దాన్ని గురించి ప్రజలకు చెప్ప
కుండా వుండలేము" అని అన్నారు.

21వాళ్ళు పేతురును, యోహానును, యింకా
కొంచెం భయపెట్టి వదిలేసారు. 22దేవుని మహిమ వల్ల
నయమైన వ్యక్తి నలభై ఏండ్లు దాటినవాడు. ఈ జరిగిన
సంఘటనవల్ల ప్రజలంతా కలిసి దేవుణ్ణి స్తుతించటం
మొదలుపెట్టారు. అందువలన వీళ్ళను ఏ విధంగా
శిక్షించాలో వాళ్ళు నిర్ణయం తీసుకోలేక పోయారు.

విశ్వాసుల ప్రార్థన

23విడుదలయ్యాక పేతురు, యోహానులు తమ
వాళ్ళ దగ్గరకు వెళ్ళి ప్రధాన యాజకులు, పెద్దలు
చెప్పినదంతా చెప్పారు. 24ఇది విన్నాక వాళ్ళంతా కలిసి
ఒకే ధ్యేయంతో దేవుణ్ణి ఈ విధంగా ప్రార్థించారు:
"మహా ప్రభూ! నీవు ఆకాశాన్ని, భూమిని, సముద్రాన్ని
వాటిలో ఉన్న సకల వస్తువుల్ని సృష్టించావు. 25నీవు
పవిత్రాత్మ ద్వారా నీ సేవకుడు, మా తండ్రి అయిన
దావీదు నోటినుండి యిలా పలికించావు:

'జనాంగములు ఎందుకు రెచ్చుతున్నాయి?
26 ప్రజలెందుకు వృధాగా పన్నాగాలు పన్ను
తున్నారు? రాజులు, పాలకులు కలిసి
ప్రభువును, ఆయన క్రీస్తును ఎందుకు
ఎదిరిస్తున్నారు?'

కీర్తన 2:1-2

27హేరోదు మరియు పొంతి పిలాతు, ఇశ్రాయేలు ప్రజ
లతో మరియు యితర దేశ ప్రజలతో కలిసారు.
అంతా కలిసి పవిత్రతగల నీ సేవకుణ్ణి, నీవు క్రీస్తుగా
నియమించిన యేసును నిజంగానే ఎదిరించారు. 28ఏది
జరగాలో నీ శక్తి సంకల్పానుసారం నీవు ముందే నిర్ణయిం
చావు. వాళ్ళు నీవు నిర్ణయించినట్లే చేసారు. 29ఇప్పుడు
వాళ్ళు మమ్మల్ని భయ పెడ్తున్నారు, చూడు ప్రభూ!
నీ సందేశాన్ని ధైర్యంగా చెప్పే శక్తిని నీ సేవకులకు
యివ్వు! 30యేసు పవిత్రమైనవాడు, నీ సేవకుడు.
ఆయన పేరిట రోగుల్ని నయం చేయటానికి, అద్భు
తాలు, మహాత్యాలు చెయ్యటానికి నీ అభయ హస్తాన్ని
చాపి మాకు శక్తి నివ్వు!"

31వాళ్ళ ప్రార్థన ముగిసాక వాళ్ళు సమావేశమైన
స్థలం కంపించింది. అందరిలో పవిత్రాత్మ నింపుదల

కలిగింది. వాళ్ళు దైవ సందేశాన్ని ధైర్యంగా చెప్పటం
మొదలు పెట్టారు.

విశ్వాసుల ఐకమత్యం

32విశ్వాసుల మనస్సు, ఆత్మ ఒకే విధంగా ఉండేవి.
ఎవ్వరూ 'ఇది నాది' అని అనకుండా తమకున్న వాటిని
ఇతర్లతో పంచుకొనే వాళ్ళు. 33దైవికమైన శక్తితో అపొస్త
లులు ప్రభువు బ్రతికి వచ్చాడని ఋజువు చేసారు.
దేవుని అనుగ్రహం వాళ్ళందరిపై సంపూర్ణంగా ఉంది.
34వాళ్ళలో ఎవ్వరికీ ఏ కొరతలు ఉండేవి కావు. ఇండ్లు,
పొలాలు ఉన్న వాళ్ళు వాటిని అమ్మి, 35ఆ డబ్బును
అపొస్తలుల పాదాల ముందుంచే వాళ్ళు. ఆ అపొస్తలులు
అవసరమున్న ప్రతి ఒక్కనికి ఆ డబ్బును పంచే వాళ్ళు.
36యోసేపు అనే అతడు లేవి వంశీయుడు. ఇతడు
సైప్రసు (కుప్ర) ద్వీపానికి చెందిన వాడు. ఇతణ్ణి
అపొస్తలులు బర్నబా (ప్రోత్సాహపు కుమారుడని ఈ
పదానికి అర్థం) అని పిలిచే వాళ్ళు. 37ఇతడు తన
పొలాన్ని అమ్మి ఆ డబ్బు తెచ్చి అపొస్తలుల పాదాల
ముందుంచాడు.

అననీయ మరియు సప్పీరా

5 'అననీయ' అనబడే ఒక వ్యక్తి, అతని భార్య
'సప్పీరా' కలిసి తమ భూమి అమ్మేసారు. 2'అన
నీయ' తన కొరకు కొంత డబ్బు దాచుకొన్నాడు.
ఈ విషయం అతని భార్యకు తెలుసు. 'అననీయ'
మిగతా డబ్బు తెచ్చి అపొస్తలుల కాళ్ళ ముందుంచాడు.
3అప్పుడు పేతురు ఈ విధంగా అన్నాడు: "అననీయా
నీ మనస్సులో సైతాను ఎందుకు చేరాడు? భూమి
అమ్మగా వచ్చిన డబ్బులో కొంత భాగాన్ని దాచి పవి
త్రాత్మను ఎందుకు మోసం చేసావు? 4అది అమ్మక
ముందు కూడా నీదే కదా! అమ్మిన తర్వాత కూడా
ఆ డబ్బు నీ ఆధీనంలోనే ఉంది కదా! ఇలా చెయ్య
టానికి నీకెట్లా బుద్ధి పుట్టింది. నీవు మనుష్యులతో
కాదు అబద్ధం ఆడింది, దేవునితో." 5ఈ మాటలు
విని అననీయ క్రింద పడి ప్రాణాలు విడిచాడు. ఈ
సంఘటన విన్న వాళ్ళందరికీ ఒక పెద్ద భయం పట్టు
కుంది. 6కొందరు యువకులు ముందుకొచ్చి అననీయ
దేహాన్ని ఒక వస్త్రంలో చుట్టి మోసుకెళ్ళి సమాధి
చేసారు.
7మూడు గంటల తర్వాత అననీయ భార్య అక్కడికి
వచ్చింది. అక్కడ జరిగిందేదీ ఆమెకు తెలియదు.
8పేతురు, "మీరు భూమి అమ్మగా లభించిన డబ్బు
యింతేనా? చెప్పు!" అని ఆమెను అడిగాడు.

"ఔనండి! అంతే డబ్బు లభించింది" అని ఆమె
సమాధానం చెప్పింది.

9పేతురు ఆమెతో, "నీవు, నీ భర్త కలిసి ప్రభువు
ఆత్మను పరీక్షించాలని ఎందుకు నిశ్చయించు
కున్నారు? ఆ తలుపు దగ్గరనుండి వస్తున్న అడుగుల
చప్పుడు విను! అవి నీ భర్తను సమాధి చేసిన వాళ్ళవి.
వాళ్ళు నిన్ను కూడా మోసుకు వెళ్తారు" అని అన్నాడు.
10తక్షణమే ఆమె అతని పాదములముందు పడి
ప్రాణాలు విడిచింది. ఆ తర్వాత యువకులు లోపలికి
వచ్చి ఆమె చనిపోయి ఉండటం చూసి ఆమెను కూడా
మోసుకు వెళ్ళి ఆమె భర్త ప్రక్కన సమాధి చేసారు.
11సంఘానికీ, ఈ సంఘటనలు విన్న వాళ్ళకు పెద్ద
భయం పట్టుకుంది.

అనేకులను నయం చేయటం

12అపొస్తలులు, విశ్వాసులు, ఉమ్మడిగా సొలొమోను
మండపంలో సమావేశమౌతూ ఉండే వాళ్ళు. వీళ్ళు
ప్రజల్లో ఎన్నో అద్భుతాలు, మహత్యాలు చేసారు.
13ప్రజలు అపొస్తలుల్ని పొగుడుతూ ఉన్నప్పటికి
మిగతా వాళ్ళు వాళ్ళతో చేరడానికి తెగించలేదు.
14చాలా మంది స్త్రీలు, పురుషుల ప్రభువును విశ్వసిం
చారు. ప్రభువు వాళ్ళను సంఘంలో చేర్చాడు. 15ఇవి
చూసిన ప్రజలు జబ్బుతో ఉన్న వాళ్ళను దారి మీదికి
తెచ్చి పరుపుల మీద చాపల మీద పడుకోబెట్టారు.
పేతురు ఆ దారి మీదుగా నడిచినప్పుడు అతని నీడ
కొందరి మీదనన్నా పడుతుందని వాళ్ళ ఉద్దేశ్యం.
16ప్రజలు యెరూషలేము చుట్టూ ఉన్న ప్రాంతాల
నుండి గుంపులు గుంపులుగా వచ్చారు. తమలో
జబ్బుతో ఉన్న వాళ్ళను, దయ్యాలు పట్టి బాధపడ్తున్న
వాళ్ళను తీసుకు వచ్చారు. వాళ్ళందరికి నయమై
పోయింది.

అపొస్తలులు హింసించబడుట

17సద్దూకయ్యుల తెగకు చెందిన ప్రధాన యాజ
కుడు, అతనితో ఉన్న వాళ్ళు అసూయతో నిండి
పోయారు. 18వాళ్ళు అపొస్తలులను బంధించి కారాగా
రంలో వేసారు. 19కాని రాత్రివేళ దేవదూత కారాగారపు
తలుపులు తీసి వాళ్ళను బయటికి పిలుచుకు వచ్చాడు.
20వాళ్ళతో, "వెళ్ళి మందిర ఆవరణంలో నిలుచొని
ఈ క్రొత్త జీవితాన్ని గురించి విశదంగా ప్రజలకు
చెప్పండి" అని చెప్పాడు. 21దేవదూత చెప్పినట్లు విని
వాళ్ళు తెల్లవారుతుండగా మందిరం యొక్క ఆవర
ణంలో ప్రవేశించి ప్రజలకు బోధించటం మొదలు
పెట్టారు.

ప్రధానయాజకుడు, అతనితో ఉన్న వాళ్ళు ఇశ్రా
యేలు ప్రజల పెద్దలందర్ని సమావేశపరిచి మహాసభను
ఏర్పాటు చేసారు. ఆ తర్వాత అపొస్తలులను పిలుచుకు
రమ్మని కొందర్ని కారాగారానికి పంపారు. 22-23భటులు
కారాగారానికి వచ్చారు. కాని వాళ్ళకు అపొస్తలులు కన
పడలేదు. వాళ్ళు తిరిగి వెళ్ళి, "మేము కారాగారపు
ద్వారాలు భద్రంగా తాళం వేయబడి ఉండటం

చూసాము. ద్వార పాలకులు ద్వారాల దగ్గర ఉండటం
చూసాము. కాని ద్వారాలు తెరిచి చూస్తే అపొస్తలులు
లేరు” అని జరిగిన విషయం చెప్పారు. 24ఈ సంగతి
విని మందిరం యొక్క ద్వారపాలకుల అధిపతి, ప్రధాన
యాజకులు, వాళ్ళు ఏమై ఉంటారా? అని ఆశ్చర్య
పడ్డారు. 25ఇంతలో ఒకడు వచ్చి, “మీరు కారాగారంలో
ఉంచిన వాళ్ళు మందిరం యొక్క ఆవరణంలో నిలబడి
ప్రజలకు బోధిస్తున్నారు” అని చెప్పాడు. 26ఇది విని
ద్వారపాలకుల అధిపతి భటులను వెంట తీసుకొని
వాళ్ళను పట్టుకు రావటానికి వెళ్ళాడు. ప్రజలు తమను
రాళ్ళతో కొడతారనే భయం వాళ్ళలో ఉంది. కనుక
అపొస్తలులపై వాళ్ళు ఏ దౌర్జన్యం చేయలేదు.
27అపొస్తలుల్ని పిలుచుకు వచ్చి మహాసభ ముందు
నిలుచో బెట్టారు. ప్రధానయాజకుడు విచారణ చేస్తూ,
28“మీ యేసు పేరిట బోధించవద్దని మేము యిది
వరకే ఖచ్చితంగా ఆజ్ఞాపించాము. అయినా యెరూషలే
మంతా మీ బోధనలతో నింపివేసారు. అంతేకాక అతని
మరణాన్ని మాపై మోపాలని చూస్తున్నారు” అని
అన్నాడు. 29పేతురు, మిగతా అపొస్తలులు యిలా
అన్నారు: “మేము దేవుని ఆజ్ఞల్ని పాటిస్తున్నాము,
మానవుల ఆజ్ఞల్ని కాదు. 30మీరు సిలువకు వ్రేలాడదీసి
చంపిన యేసును మా పూర్వీకుల దేవుడు బ్రతికిం
చాడు. 31దేవుడు ఆయనకు తన కుడి వైపుననున్న
స్థానాన్నిచ్చాడు. ఆయన్ని ఒక అధిపతిగా, రక్షకుడిలా
నియమించాడు. తద్వారా ఇశ్రాయేలు ప్రజలకు పశ్చా
త్తాపం పొందే అవకాశము, తమ పాపాలకు క్షమాపణ
పొందే అవకాశము కలగాలని ఆయన ఉద్దేశ్యం. 32వీటికి
మేము సాక్షులము. దేవుడు తన ఆజ్ఞల్ని పాటించిన
వాళ్ళ కిచ్చిన పవిత్రాత్మ కూడా దీనికి సాక్షి.”
33ఇది విని వాళ్ళకు చాలా కోపం వచ్చింది. వాళ్ళు,
అపొస్తలులను చంపాలనుకున్నారు. 34కాని ‘గమలీ
యేలు’ అనే పరిసయ్యుడు ఆ మహాసభలో లేచి నిలు
చొని అపొస్తలుల్ని కొంతసేపు అవతలకు తీసుకు
వెళ్ళమని ఆజ్ఞాపించాడు. గమలీయేలు ధర్మశాస్త్ర పండి
తుడు. ప్రజల గౌరవం పొందినవాడు. 35అతడు వాళ్ళని
సంబోధిస్తూ, “ఇశ్రాయేలు ప్రజలారా! వీళ్ళను ఏమి
చెయ్యాలో జాగ్రత్తగా ఆలోచించండి! 36ఇదివరలో
థూదా కనిపించి తానొక గొప్ప వాణ్ణని చెప్పుకున్నాడు.
సుమారు నాలుగువందల యాభై మంది అతణ్ణి అనుస
రించారు. అతడు చంపబడ్డాడు. ఆ తర్వాత అతని
అనుచరులు చెదిరి పోయారు. చివరకు ఏమీ మిగల్లేదు.
37అతని తర్వాత జానాభా లెక్కల కాలంలో యూదా
అనే వాడు వచ్చి ప్రజల్ని చేరదీసి తిరుగుబాటు చేసాడు.
ఇతడు గలిలయవాడు. ఇతడు కూడా చంపబడ్డాడు.
అతని అనుచరులందరూ చెదిరిపోయారు, 38అందువల్ల
వాళ్ళ విషయంలో నా సలహా ఇది: వాళ్ళ విషయం
పట్టించుకోకండి! వాళ్ళను వదిలివేయండి! వాళ్ళ
కార్యము, వాళ్ళ ఉద్దేశ్యము మానవుడు సృష్టించినదైతే
అది నశిస్తుంది. 39అలా కాకుండా అది దైవేచ్ఛ వలన
అయితే మీరు వాళ్ళను ఆపలేరు. అలా చేస్తే మీరు
దేవునికి ఎదురు తిరిగిన వాళ్ళౌతారు” అని అన్నాడు.
40సభ్యులు అతడు చెప్పినట్లు విన్నారు. అపొస్త
లుల్ని పిలిపించి కొరడా దెబ్బలు కొట్టించారు. ఆ
తర్వాత, యేసు పేరిట మాట్లాడవద్దని వారించి వదిలి
వేసారు. 41అపొస్తలులు యేసు కోసం అవమానింప
బడటానికి తాము అర్హులైనందుకు సంతోషిస్తూ మహా
సభ నుండి వెళ్ళి పోయారు. 42ప్రతి రోజూ మంది
రంలో, ఇంటింటా, “యేసే క్రీస్తు” అని ప్రకటించారు.
ఈ సువార్త ప్రకటించటం మానుకోలేదు.

ఏడుగురిని ఎన్నుకోవటం

6 యేసు అనుచరుల సంఖ్య పెరుగుతూ ఉంది. ఆ
రోజుల్లో గ్రీకు భాషలో మాట్లాడే యూదులు
హీబ్రూ భాష మాట్లాడే యూదులతో, “మా వితంతు
వుల్ని ప్రతి రోజు చేసే దానాల విషయంలో సరిగ్గా
చూడటం లేదు” అని తగువు పెట్టుకొన్నారు.
2అందువలన ఆ పన్నెండుమంది అపొస్తలులు అను
చరులందర్ని సమావేశపరిచి ఈ విధంగా అన్నారు:
“అన్న దానాల విషయం చూడటానికోసం మేము
దేవుని సందేశం యొక్క బోధన విషయంలో అశ్రద్ధ
వహించటం మంచిది కాదు. 3సోదరులారా! పవిత్రాత్మ
సంపూర్ణంగాగల వాళ్ళను, పూర్ణ జ్ఞానం కల వాళ్ళను
ఏడుగురిని మీలోనుండి ఎన్నుకోండి. ఈ బాధ్యత
వాళ్ళకప్పగిస్తాం. 4మేము మా కాలాన్ని ప్రార్థనలకు,
దేవుని సందేశాన్ని ఉపదేశించటానికి వినియోగిస్తాము.”
5అపొస్తలులు చెప్పింది వాళ్ళకందరికి బాగా
నచ్చింది. వాళ్ళు స్తెఫనును ఎన్ను కొన్నారు. స్తెఫను
దేవుని పట్ల గొప్ప విశ్వాసం గలవాడు. అతనిలో పవి
త్రాత్మ సంపూర్ణంగా ఉంది. అతణ్ణే కాక ఫిలిప్పును,
ప్రొకొరును, నీకానోరును, తీమోనును, పర్మెనాసును,
నీకొలాసును కూడా ఎన్నుకొన్నారు. ఈ నీకొలాసు
అంతియొకయకు చెందినవాడు. పూర్వం యూదుల
మతంలో చేరినవాడు. 6ప్రజలు వీళ్ళను అపొస్తలుల
ముందుకు పిలుచుకొని వచ్చారు. అపొస్తలులు
ప్రార్థించి తమ చేతుల్ని వాళ్ళపై ఉంచారు.
7దేవుని సందేశం ప్రచారమైంది. యెరూషలేములో
శిష్యుల సంఖ్య బాగా పెరిగి పోయింది. చాలా మంది
యాజకులు విశ్వసించారు.

స్తెఫనును బంధించటం

8దేవునినుండి సంపూర్ణమైన శక్తిని, అనుగ్రహాన్ని
పొందిన స్తెఫను ప్రజల సమక్షంలో గొప్ప అద్భుతాలు
చేసాడు. అద్భుతమైన చిహ్నాలు చూపాడు. 9కాని
స్వతంత్రుల సమాజమని పిలువబడే సమాజానికి

చెందిన కొందరు యూదులు స్తెఫనుతో వాదన పెట్టు
కొన్నారు. వీళ్ళలో కురేనీ, అలెక్సంద్రియ పట్టణాలకు
చెందిన యూదులు, కిలికియ, ఆసియ ప్రాంతాలకు
చెందిన యూదులు కూడా ఉన్నారు. 10కాని మాట్లాడ
టానికి పవిత్రాత్మ అతనికి తెలివి నిచ్చాడు. కనుక
అతని మాటలకు వాళ్ళు ఎదురు చెప్పలేక పోయారు.
11ఆ తర్వాత యూదులు కొందరిని పురికొలిపి, "ఈ
స్తెఫను మోషేను, దేవుణ్ణి దూషిస్తూ మాట్లాడటం
మేము విన్నాము" అని చెప్పమన్నారు. 12అదే విధంగా
ప్రజల్ని, పెద్దల్ని, పండితుల్ని, కూడా పురికొలిపి
పంపారు. ఆ తదుపరి స్తెఫన్ను బంధించి మహాసభ
ముందుకు తెచ్చారు. 13-14తప్పుడు సాక్ష్యాలు తెచ్చి,
"యితడు ఈ పవిత్ర స్థానాన్ని గురించి, ధర్మశాస్త్రాన్ని
గురించి ఎదిరిస్తూ మాట్లాడటం మానుకోడు. ఎందు
కంటే, ఇతడు నజరేతు నివాసి యేసు ఈ ప్రాంతాన్ని
నాశనం చేస్తాడని, మోషే మనకందించిన ఆచారాన్ని
మారుస్తాడని చెప్పటం మేము విన్నాము" అని వాళ్ళతో
చెప్పించారు. 15సభలో కూర్చొన్న వాళ్ళంతా స్తెఫను
వైపు శ్రద్ధగా చూసారు. వాళ్ళకు అతని ముఖం ఒక
దేవదూత ముఖంలా కనిపించింది.

స్తెఫను ఉపన్యాసం

7 ఆ తర్వాత ప్రధానయాజకుడు, "ఈ నేరారో
పణలు నిజమా?" అని అతణ్ణి అడిగాడు. 2అతడు
సమాధానంగా, "అయ్యలారా! సోదరులారా! నేను
చెప్పేది వినండి. అది, మన తండ్రి అబ్రాహాము
'మెసొపొతమియలో' నివసిస్తున్న కాలం. అంటే, అతడు
అప్పటికి యింకా తన నివాసాన్ని 'హారాను' పట్టణానికి
మార్చలేదన్న మాట. 3అక్కడ అతనికి తేజస్వి అయిన
దేవుడు కనిపించి, 'నీ దేశాన్ని, ప్రజల్ని వదిలి నేను
చూపబోయే దేశానికి వెళ్ళు' అని అన్నాడు. 4అందువల్ల
అతడు కల్దీయులదేశాన్ని వదిలి హారానులో స్థిరపడ్డాడు.
అతని తండ్రి చనిపోయాక ఆ దేశాన్ని కూడా వదలమని,
మీరిప్పుడు నివసిస్తున్న ఈ దేశంలో దేవుడతణ్ణి
స్థిరపర్చాడు. 5దేవుడతనికి ఈ దేశంలో ఒక్క అడుగు
భూమి కూడా ఆస్థిగా యివ్వలేదు. అతనికి అప్పుడు
సంతానం లేక పోయినా, అతనికి, అతని తర్వాత
రానున్న వాళ్ళకు ఆ దేశం ఆస్తిగా ఉంటుందని వాగ్దానం
చేసాడు. 6దేవుడతనితో, 'నీ వారసులు పరదేశంలో
నివసిస్తారు. ఆ పరదేశీయులు, నీ వాళ్ళను నాలుగు
వందల సంవత్సరాలు తమ బానిసలుగా ఉంచుకొని
వాళ్ళను కష్టపెడతారు. 7వాళ్ళను బానిసలుగా చేసిన
దేశాన్ని, నేను శిక్షిస్తాను. ఆ తర్వాత నీ ప్రజలు ఆ
దేశం వదిలి నన్ను యిక్కడ ఆరాధిస్తారు' అని అన్నాడు.
8సున్నతి నియమాన్ని పాటిస్తే తన వాగ్దానాన్ని నిలుపు
కొంటానని దేవుడు అబ్రాహాముతో ఒక ఒప్పందం
చేసాడు. ఇస్సాకు పుట్టిన ఎనిమిదవ రోజున అబ్రాహాము
అతనికి సున్నతి చేయించాడు. అదే విధంగా ఇస్సాకు
తన కుమారుడైన యాకోబుకు సున్నతి చేయిం
చాడు. యాకోబు తన పన్నెండుమంది కుమారులకు
సున్నతి చేయించాడు. ఈ పన్నెండు మంది పండ్రెండు
వంశాలకు మూల పురుషులయ్యారు.
9"వీళ్ళకు, తమలో ఒకడైన యోసేపు మీద ఈర్ష్య
ఉండేది. అందువల్ల వాళ్ళతణ్ణి ఈజిప్టు దేశానికి బానిసగా
అమ్మేసారు. కాని దేవుడతనికి అండగా ఉండి, 10అతణ్ణి
కష్టాల నుండి రక్షించాడు. అతనికి జ్ఞానాన్ని యిచ్చాడు.
ఆ జ్ఞానంతో అతడు ఈజిప్టు రాజైన 'ఫరో' అభిమా
నాన్ని సంపాదించాడు. 'ఫరో' అతణ్ణి ఈజిప్టు దేశానికి
పాలకునిగా, తన రాజ భవనాలకు అధికారిగా నియమిం
చాడు. 11ఇంతలో ఈజిప్టు, కనాను దేశాల్లో కరువు
రాగా ప్రజలు చాలా కష్టాలనుభవించారు. మన పూర్వీకు
లకు తినటానికి తిండి కూడా లేకుండింది. 12ఈజిప్టు
దేశంలో ధాన్యం ఉందని తెలియగానే యాకోబు మన
పూర్వీకుల్ని మొదటి సారిగా అక్కడకు పంపాడు.
13రెండవసారి వచ్చినప్పుడు, యోసేపు తానెవ్వరన్న
విషయం తన సోదరులకు చెప్పాడు. యోసేపు
కుటుంబాన్ని గురించి ఫరోకు తెలిసిపోయింది. 14ఆ
తర్వాత యోసేపు తన తండ్రి యాకోబును, డెబ్బై
ఐదు మందిగల తన కుటుంబాన్ని పిలవనంపాడు.
15యాకోబు ఈజిప్టు దేశానికి వచ్చాక, అతడు, మన
పూర్వీకులు అందరూ చనిపోయారు. 16వాళ్ళ దేహాలు
షెకెము పట్టణానికి తేబడ్డాయి. అబ్రాహాము యిదివ
రలో హమోరు వంశం వాళ్ళకు డబ్బిచ్చి వాళ్ళనుండి
ఒక స్మశాన భూమిని కొని ఉన్నాడు. వాళ్ళు అక్కడ
సమాధి చేయబడ్డారు.
17"దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానం ఫలించే
సమయం దగ్గరకు వచ్చింది. ఈజిప్టులో మన వాళ్ళ
సంఖ్య బహుగా పెరిగింది. 18కొంత కాలం తర్వాత
యోసేపును గురించి ఏమీ తెలియనివాడు ఈజిప్టు
దేశానికి పాలకుడయ్యాడు. 19అతడు మన వాళ్ళను
మోసం చేసాడు. మన వాళ్ళ సంతానం చనిపోవాలని,
వాళ్ళకు పుట్టిన పసికందుల్ని బయట వేయించి వాళ్ళ
పట్ల క్రూరంగా ప్రవర్తించాడు. 20ఆ కాలంలోనే మోషే
జన్మించాడు. ఇతడు సామాన్యుడు కాడు. మోషే
మూడు నెలల దాకా తన తల్లి దండ్రుల దగ్గర పెరిగాడు.
21ఇతణ్ణి యింటి బయట ఉంచగానే ఫరో కుమార్తె
తీసుకెళ్ళి తన స్వంత కుమారునిగా పెంచుకుంది.
22ఈజిప్టు దేశస్థుల జ్ఞానాన్నంతా అతనికి నేర్పించింది.
మోషే గొప్ప విషయాలు చెప్పటంలో గొప్ప పనులు
చేయటంలో ఆరితేరిన వాడయ్యాడు.
23"మోషేకు నలభై సంవత్సరాలు రాగానే అతడు
తన తోటి ఇశ్రాయేలు ప్రజల్ని కలుసుకొన్నాడు.
24ఒక సారి మోషే, ఈజిప్టు దేశస్థుడు ఇశ్రాయేలు వానితో
అన్యాయంగా ప్రవర్తించటం చూసి ఇశ్రాయేలీవానికి

సహాయం చెయ్యాలనే ఉద్దేశ్యంతో, అతణ్ణి రక్షించటా
నికి వెళ్ళాడు. ఈజిప్టు దేశస్థుణ్ణి చంపి ఇశ్రాయేలు
వాని పక్షాన పగ తీర్చుకున్నాడు. 25ఇశ్రాయేలు ప్రజల్ని
రక్షించటానికి దేవుడు తనను ఉపయోగిస్తున్న విషయం
వాళ్ళు తెలుసుకొంటారని మోషే ఆశించాడు. కాని
వాళ్ళకది అర్థంకా లేదు. 26మరుసటి రోజు మోషే
యిద్దరు ఇశ్రాయేలీయులు పోట్లాడటంచూసి, వాళ్ళను
శాంత పరచాలనే ఉద్దేశ్యంతో, 'అయ్యా! మీరు సోద
రులు! పరస్పరం ఎందుకు పోట్లాడుతున్నారు?' అని
అడిగాడు. 27ఏ ఇశ్రాయేలు వాడు తోటివాడికి
అన్యాయం చేశాడో వాడు, మోషేను ప్రక్కకు త్రోసి,
'మా మీద తీర్పు చెప్పటానికి, మమ్మల్ని పాలించటానికి
నిన్నెవరు నియమించారు? 28ఈజిప్టు దేశస్థుణ్ణి నిన్న
చంపినట్లు నన్ను కూడా చంపాలని చూస్తున్నావా?'
అని అన్నాడు. 29ఈ విమర్శ విని మోషే ఈజిప్టు
దేశాన్ని వదిలి, మిద్యాను దేశానికి పారిపోయి అక్కడ
పరదేశీయునిగా స్థిరపడ్డాడు. అక్కడ అతనికి యిద్దరు
కుమారులు కలిగారు.

30"నలభై సంవత్సరాలు గడిచాయి. ఒక రోజు
సీనాయి పర్వతంపై మండుతున్న పొదలో మోషేకు
ఒక దేవదూత కనిపించాడు. 31ఆ దృశ్యాన్ని చూసి
మోషే దిగ్భ్రాంతి చెందాడు. దగ్గరనుండి చూడాలను
కొని ముందుకు వెళ్తుండగా అతనికి ప్రభువు స్వరం
వినిపించింది. 32ఆ స్వరం అతనితో 'నేను మీ పూర్వుల
దేవుణ్ణి! అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల దేవుణ్ణి!'*
అని అన్నాడు. మోషే వణికి పోయాడు. తలెత్తి చూడ
టానికి అతనికి ధైర్యం చాలలేదు. 33ప్రభువు, "చెప్పులు
తీసెయ్యి! నీవు నిలుచున్న స్థలం పవిత్రమైనది. 34నా
ప్రజల్ని ఈజిప్టులో అణచి ఉంచటం చూసాను. వాళ్ళ
ఏడుపులు విన్నాను. వాళ్ళకు విముక్తి కలిగించటానికి
వచ్చాను. రా! నిన్ను తిరిగి ఈజిప్టు పంపుతాను!'*
అని అన్నాడు.

35స్తెఫను ఇంకా ఇలా చెప్పాడు: "నిన్ను పాలకు
నిగా, న్యాయాధిపతిగా చేసిందెవరు?' అని వాళ్ళచే
తిరస్కరింపబడినవాడే ఈ మోషే. ఈ మోషేను
దేవుడు వాళ్ళపాలకునిగా, రక్షకునిగా పంపినట్లు పొదలో
కనిపించిన దేవదూత ద్వారా తెలియచేసాడు. 36మోషే
అద్భుతాలు, మహాత్యాలు చేసి వాళ్ళను ఈజిప్టు నుండి
వెలుపలికి పిలుచుకు వచ్చాడు. ఎఱ్ఱ సముద్రం దగ్గర,
ఆ తర్వాత నలభై సంవత్సరాలు ఎడారుల్లో కూడా
అద్భుతాలు, మహాత్యాలు చేసాడు. 37'నా లాంటి
ప్రవక్తను దేవుడు మీ నుండి ఎన్నుకొని మీకందిస్తాడు'
అని ఇశ్రాయేలు ప్రజలతో చెప్పిన మోషే ఇతడే!
38ఇశ్రాయేలు ప్రజలందరూ ఎడారిలో సమావేశమైన
ప్పుడు, అక్కడున్న మన పూర్వీకులతో కలిసి ఉన్న
వాడు మోషేనే. సీనాయి పర్వతంపై దేవదూతతో
మాట్లాడింది మోషేనే. మనకు అందివ్వటానికి సజీవ
మైన దైవసందేశాన్ని పొందింది మోషేనే.

39"కాని మన పూర్వీకులు అతని మాటలు వినలేదు.
పైగా అతణ్ణి తిరస్కరించి ఈజిప్టు దేశానికి తిరిగి వెళ్ళా
లనుకొన్నారు. 40అందువల్ల అహరోనుతో, 'మాకు దారి
చూపించగల దేవుళ్ళ విగ్రహాలను సిద్ధం చేయించు.
మమ్మల్ని ఈజిప్టు నుండి పిలుచుకు వచ్చిన ఆ
మోషేకు ఏమైందో ఏమో!'* అని అన్నారు. 41వెంటనే
అందరూ కలిసి దూడ రూపంలో ఒక విగ్రహాన్ని సిద్ధం
చేసారు. ఆ విగ్రహానికి బలి అర్పించారు. తమ చేతుల్తో
తయారు చేసిన ఆ విగ్రహం పేరిట పండుగ చేసు
కొన్నారు. 42కాని దేవుడు విరక్తి చెంది, 'ఆకాశంలోని
మీ దేవుళ్ళను మీరు పూజించుకొండి' అని అన్నాడు.
దీన్ని గురించి ప్రవక్తల గ్రంథంలో యిలా వ్రాయబడి
వుంది:

'ఓ ఇశ్రాయేలు ప్రజలారా! ఎడారుల్లో
నలభై సంవత్సరాలు పశువుల్ని బలి
యిచ్చింది నా కోసం కాదు!
43 మీరు మీ వెంట మోసుకు వెళ్ళింది,
'మొలొకు' యొక్క డేరా! మీరు మోసుకు
వెళ్ళింది మీరు దేవుడను కొంటున్న
'రొంఫా' నక్షత్రం యొక్క విగ్రహాన్ని!
దాన్ని మీరు పూజించుకోవటానికి సృష్టిం
చుకున్నారు. కనుక మిమ్మల్ని బబులోను
నగరానికి దూరంగా పంపుతాను!'

ఆమోసు *5:25-27*

44"మన పూర్వులు ఎడారుల్లో ఉన్నప్పుడు వాళ్ళ
వద్ద దేవుని గుడారం ఉంది. ఇది మోషేచే నిర్మింప
బడినది. ఇది నిర్మింపబడక ముందు దేవుడు ఒక
నమూనాను మోషేకు చూపి దాని ప్రకారం నిర్మించు
మని ఆజ్ఞాపించాడు. 45ఆ తర్వాత ఇది మన పూర్వీకు
లకు లభించింది. వాళ్ళు యెహోషువ నాయకత్వాన,
దేవుడు పారద్రోలిన ప్రజలు వదిలి వెళ్తున్న భూమిపై
స్థిరపడుతున్న సమయాన ఈ గుడారం వాళ్ళ దగ్గరే
ఉంది. దావీదు కాలందాకా అది ఆ దేశంలో ఉంది.
46దావీదు దేవుని అనుగ్రహం పొంది యాకోబు వంశీ
యుల కోసం మందిరాన్ని నిర్మించే అవకాశం యివ్వ
మని దేవున్ని కోరాడు. 47అయితే ఈ మందిరాన్ని
నిర్మించింది సొలొమోను రాజు.

48"కాని సర్వోన్నతుడైన దేవుడు మానవులు నిర్మిం
చిన మందిరాల్లో నివసించడు. దీన్ని గురించి ప్రవక్త
యిలా అన్నాడు:

నేను ... దేవుణ్ణి నిర్గమ. 3:6.

వాళ్ళకు ... పంపుతాను నిర్గమ. 3:5-10.

మాకు ... ఏమో నిర్గమ. 32:1.

49 ‘ఆకాశం నా సింహాసనం! భూమి నా పాద
పీఠం! నా కెలాంటి మందిరం నిర్మిస్తారు
మీరు? విశ్రాంతికి నాకు స్థలం ఏది?
50 ఇవన్నీ నిర్మించింది నేనే కాదా?’ అని ప్రభు
వన్నాడు.” *యెషయా 66:1-2*

51స్తెఫను ఉపన్యాసం సాగిస్తూ, “మూర్ఖులారా! మీ
హృదయాలు యూదులుకాని వాళ్ళ హృదయాల వలే
ఉన్నాయి. మీ చెవులు దైవ సందేశాన్ని వినటానికి
నిరాకరిస్తున్నాయి. మీరు మీ పూర్వులు ప్రవర్తించి
నట్లు ప్రవర్తిస్తున్నారు. వాళ్ళవలె మీరు కూడా అన్ని
వేళలా పవిత్రాత్మను తృణీకరించారు. 52మీ పూర్వులు
హింసించని ప్రవక్త ఒక్కడైనా ఉన్నాడా! నీతిమంతుడు
రానున్నాడని ప్రవచనం చెప్పిన వాళ్ళను వాళ్ళు చంపి
వేసారు. ఇక మీరు ద్రోహం చేసి క్రీస్తుని కూడా చంపే
సారు. 53దేవదూతల ద్వారా అందివ్వబడిన దేవుని
ధర్మశాస్త్రం లభించింది మీకు. కాని దాన్ని మీరు పాటిం
చను కూడా లేదు” అని అన్నాడు.

స్తెఫన్ను రాళ్ళతో కొట్టి చంపటం

54ఈ మాటలు విని వాళ్ళు కోపంతో మండి పోయి,
అతణ్ణి చూసి పళ్ళు కొరికారు. 55కాని స్తెఫను పవిత్రా
త్మతో నిండిపోయి పరలోకం వైపే చూసి దేవుని
తేజస్సును, యేసు దేవుని కుడి వైపు ఉండటం
చూసాడు. 56“అదిగో చూడండి! పరలోకం తెరుచు
కోవటం. దేవుని కుమారుడు ఆయన కుడి వైపు
నిలుచొని వుండటం చూస్తున్నాను!” అని అన్నాడు.
57ఈ మాటలు విని వెంటనే వాళ్ళు తమ చెవులు
మూసుకున్నారు. బిగ్గరగా కేకలు వేస్తూ అతని మీదికి
వెళ్ళారు. 58అతణ్ణి ఊరి బయటికి లాగి రాళ్ళతో
కొట్టటం మొదలు పెట్టారు. ఈ సంఘటన చూస్తున్న
వాళ్ళు తమ వస్త్రాల్ని ‘సౌలు’ అనబడే ఒక యువకుని
కాళ్ళ ముందు వుంచారు. 59వాళ్ళు రాళ్ళు విసరు
తుండగా స్తెఫను, “యేసు ప్రభూ! నా ఆత్మను నీలో
చేర్చుకో!” అని ప్రార్థించాడు. 60ఆ తదుపరి మోకరిల్లి,
“ప్రభూ! వాళ్ళపై ఈ పాపం మోపవద్దు!” అని బిగ్గరగా
అన్నాడు. ఈ మాట అన్న వెంటనే కళ్ళు మూసాడు.
8 అతణ్ణి చంపటానికి తన అంగీకారం చూపుతు
న్నట్లు సౌలు అక్కడే ఉన్నాడు.

సౌలు సంఘాన్ని హింసించటం

2-3కొందరు విశ్వాసుల స్తెఫన్ను సమాధి చేసి,
అతని కోసం దుఃఖించారు. ఆ రోజు యెరూషలేము
లోని సంఘంపై పెద్ద హింసాకాండ మొదలైంది. సౌలు
సంఘాన్ని నాశనం చెయ్యటం మొదలు పెట్టాడు.
ఇంటింటికి వెళ్ళి ఆడవాళ్ళను, మగవాళ్ళను బయటకు
లాగి కారాగారంలో వేసాడు. అపొస్తలులు తప్ప మిగతా
వాళ్ళంతా చెదిరిపోయి,యూదయ,సమరయ ప్రాంతా
లకు వెళ్ళిపోయారు. 4ఇలా చెదిరిపోయిన వాళ్ళు
తాము వెళ్ళిన ప్రతిచోటా సువార్త ప్రకటించారు.

సమరయలో ఫిలిప్పు

5ఫిలిప్పు సమరయలోని ఒక పట్టణానికి వెళ్ళి
క్రీస్తును గురించి ప్రకటించాడు. 6-7ప్రజలు ఫిలిప్పు
చెప్పిన ఉపన్యాసాలు విన్నారు. చేసిన అద్భుతాలు
చూసారు. దయ్యాలు పట్టిన వాళ్ళు, పక్షవాత రోగులు,
కుంటివాళ్ళు చాలా మంది అక్కడ ఉన్నారు.
దయ్యాలు పట్టిన వాళ్ళనుండి దయ్యాలు పెద్దకేకలు
వేస్తూ వెలుపలికి వచ్చాయి. పక్షవాత రోగులకు, కుంటి
వాళ్ళకు నయమైంది. ఈ కారణంగా వాళ్ళు అతడు
చెప్పిన విషయాల్ని జాగ్రత్తగా గమనించారు. 8ఆ
పట్టణంలో ఉన్న వాళ్ళందరూ ఆనందించారు.

మాంత్రికుడైన సీమోను

9సీమోను సమరయకు చెందినవాడు. అతడు చాలా
కాలం నుండి ఇంద్రజాలం చేస్తూ, సమరయ ప్రజల్ని
ఆశ్చర్య పరుస్తుండేవాడు. తానొక గొప్ప వాణ్ణని చెప్పు
కొనేవాడు. 10చిన్నా, పెద్దా అంతా అతడు చెప్పినవి
జాగ్రత్తగా వినేవాళ్ళు. “మనం గొప్ప శక్తి అంటామే ఆ
దైవికమైన శక్తి అతనిలో మూర్తీభవించి ఉంది” అని
ప్రజలు అనే వాళ్ళు. 11అతడు వాళ్ళను తన ఇంద్ర
జాలంతో చాలాకాలం నుండి ఆశ్చర్య పరుస్తూ ఉండ
టంవల్ల వాళ్ళు అతడు చెప్పినట్లు చేసేవాళ్ళు. 12కాని
దేవుని రాజ్యాన్ని గురించిన శుభవార్తను, యేసు క్రీస్తు
పేరును ఫిలిప్పు ప్రకటించిన తరువాత ఆడ, మగా
అందరూ విని, విశ్వసించి, బాప్తిస్మము పొందారు.
13సీమోను కూడా విశ్వసించి బాప్తిస్మము పొందాడు.
అతడు ఫిలిప్పుకు సన్నిహితంగా ఉండి అతడు చేసిన
మహాత్యాల్ని అద్భుతాల్ని చూసి ఆశ్చర్య పడ్డాడు.
14యెరూషలేములోని అపొస్తలులు సమరయ దేశం
దేవుని సందేశాన్ని అంగీకరించిందని విని, పేతురును,
యోహాన్ను అక్కడికి పంపారు. 15పేతురు, యోహా
నులు వచ్చి అక్కడి వాళ్ళకు పవిత్రాత్మ లభించాలని
ప్రార్థించారు. 16ఎందుకంటే అక్కడి వాళ్ళు యేసు
ప్రభువు పేరిట బాప్తిస్మము పొందారు. కాని వాళ్ళమీదికి
పవిత్రాత్మ యింకారాలేదు. 17వాళ్ళు తమ చేతుల్ని
అక్కడి ప్రజలపై ఉంచిన వెంటనే ఆ ప్రజలు పవి
త్రాత్మను పొందారు.
18అపొస్తలులు తమ చేతుల్ని వాళ్ళపై ఉంచిన
వెంటనే వాళ్ళలోకి పవిత్రాత్మ రావటం సీమోను గమ
నించి వాళ్ళతో, 19“నేను మీకు డబ్బులిస్తాను; నా
చేతులుంచిన ప్రతి ఒక్కనికి పవిత్రాత్మ లభించేటట్లు
చేసే ఈ శక్తి నాక్కూడా యివ్వండి” అని అడిగాడు.

20పేతురు, “దేవుని వరాన్ని డబ్బుతో కొనగలనని
అనుకొన్నావు కనుక నీ డబ్బు నీతో నాశనమైపోనీ!
21దేవుని దృష్టిలో నీ హృదయం మంచిది కాదు. కనుక
ఈ సేవలో నీకు స్థానం లేదు. 22నీ దుర్బుద్ధికి పశ్చా
త్తాపం చెంది ప్రభువును ప్రార్థించు. అలాంటి ఆలోచన
నీలో కలిగినందుకు ప్రభువు నిన్ను క్షమించవచ్చు.
23నీలో విషం నిండి ఉండటం నేను చూస్తున్నాను.
నీవు అధర్మానికి లోబడి పోయావు” అని సమాధానం
చెప్పాడు.
24ఆ తదుపరి సీమోను వాళ్ళతో, “మీరన్నదేదీ
నాకు కలగకూడదని నా పక్షాన ప్రభువును ప్రార్థిం
చండి” అని అడిగాడు.
25పేతురు, యోహానులు తాము ప్రభువును గురించి
విన్నది, చూసినది అక్కడి ప్రజలకు చెప్పారు. ప్రభువు
చెప్పిన సందేశాన్ని ప్రకటించారు. ఆ తర్వాత వాళ్ళు
శుభవార్తను ఎన్నో సమరయ పల్లెల్లో ప్రకటిస్తూ
యెరూషలేమునకు తిరిగి వచ్చారు.

ఫిలిప్పు ఇథియోపియా దేశస్థునికి బాప్తిస్మము ఇవ్వటం

26ఒక దేవదూత ఫిలిప్పుతో, “లే! దక్షిణంగా వెళ్ళి
యెరూషలేము నుండి గాజా వెళ్ళే ఎడారి దారిని
చేరుకో!” అని అన్నాడు. 27అతడు లేచి వెళ్ళాడు.
అక్కడ ఇథియోపియా దేశానికి చెందిన ఒక వ్యక్తి కని
పించాడు. అతడు నపుంసకుడు. ఇథియోపియన్ల రాణి
కందాకే రాజ్యంలో ప్రధాన కోశాధికారిగా పని చేస్తుండే
వాడు. యెరూషలేమునకు ఆరాధనకు వెళ్ళి, 28తిరిగి
వస్తూ తన రథంలో కూర్చొని యెషయా గ్రంథాన్ని
చదువుచుండగా, 29దేవుని ఆత్మ ఫిలిప్పుతో, “ఆ రథం
దగ్గరకు వెళ్ళి అక్కడే ఉండు” అని అన్నాడు. 30ఫిలిప్పు
రథందగ్గరకు పరుగెత్తుతూ యెషయా ప్రవక్త గ్రంథాన్ని
ఆ కోశాధికారి చదవటం విన్నాడు. అక్కడికి వెళ్ళి ఆ
కోశాధికారిని, “నీవు చదువుతున్నది అర్థమౌతోందా?”
అని అడిగాడు.
31“ఎవరైనా నాకు విడమర్చి చెబితే తప్ప ఎట్లా
అర్థమౌతుంది” అని కోశాధికారి అన్నాడు. అతడు
ఫిలిప్పును రథమెక్కి కూర్చోమని చెప్పాడు. 32ఆ
కోశాధికారి ధర్మశాస్త్రంలోని ఈ వాక్యాన్ని చదువుతు
న్నాడు:

“చంపటానికి తీసుకు వెళ్ళుతున్న
గొఱ్ఱెలా ఆయన నడిపించబడ్డాడు తన
బొచ్చును కత్తిరిస్తున్న గొఱ్ఱెపిల్ల మౌనం
వహించినట్లుగా ఆయన మాట్లాడ లేదు!
33 ఆయన దీనత్వాన్ని చూసి అన్యాయం
జరిగించారు. ఆయన జీవితాన్ని భూమ్మీ
దనుండి తొలగించారు. ఆయన సంత
తిని గురించి యిక మాట్లాడేదెవరు?”
యెషయా 53:7-8

34ఆ కోశాధికారి ఫిలిప్పును, “ఈ ప్రవక్త ఎవర్ని
గురించి మాట్లాడుతున్నాడు? తనను గురించా లేక
మరొకర్ని గురించా? దయచేసి చెప్పండి!” అని
అడిగాడు. 35ఫిలిప్పు ప్రవచనాల్లోని ఆ వాక్యాలతో
మొదలెట్టి, యేసును గురించిన శుభవార్తను అతనికి
చెప్పాడు.
36ఆ దారిన ప్రయాణం చేస్తూ వాళ్ళు నీళ్ళున్న
ఒక ప్రదేశాన్ని చేరుకొన్నారు. ఆ కోశాధికారి, “ఇదిగో!
ఇక్కడ నీళ్ళున్నాయి, మీరు నాకు బాప్తిస్మమునెందుకు
ఇవ్వకూడదు?” అని అడిగాడు. 37దాన్ని ఆపమని
ఆజ్ఞాపించి, ఫిలిప్పు ఆ కోశాధికారి ఇద్దరు కలిసి నీళ్ళ
లోకి వెళ్ళారు.* 38ఫిలిప్పు అతనికి బాప్తిస్మము
నిచ్చాడు. 39వాళ్ళు నీళ్ళ నుండి వెలుపలికొచ్చాక
ప్రభువు ఆత్మ అకస్మాత్తుగా ఫిలిప్పును అక్కడినుండి
తీసుకొని వెళ్ళాడు. ఆ కోశాధికారి ఫిలిప్పును మళ్ళీ
చూడలేదు. అయినా అతడు ఆనందంతో తన దారిన
తాను వెళ్ళిపొయ్యాడు. 40ఫిలిప్పు అజోతు అనే పట్ట
ణంలో కనిపించాడు. అక్కడి నుండి బయలు దేరి
అన్ని పట్టణాలకు వెళ్ళి శుభవార్తను ప్రకటించాడు.
చివరకు కైసరియ చేరుకొన్నాడు.

సౌలు మార్పునొందటం

9 సౌలు, ప్రభువు అనుచరుల్ని చంపిస్తానని ఇంకా
బుసలు కొడ్తూనే ఉన్నాడు. 2ప్రధాన యాజకుని
దగ్గరకు వెళ్ళి డెమాస్కను పట్టణంలోని సమాజమంది
రాలకు ఉత్తరాలు వ్రాసి యివ్వమని అడిగాడు. ప్రభువు
మార్గాన్ని అనుసరించే వాళ్ళు కనిపిస్తే స్త్రీ, పురుష
భేదం లేకుండా వాళ్ళను బంధించి యెరూషలేముకు
తీసుకు రావాలని అతని ఉద్దేశ్యం.
3అతడు డెమాస్కను పొలిమేరలు చేరుకున్నాడు.
అకస్మాత్తుగా ఆకాశం నుండి ఒక వెలుగు అతని చుట్టూ
ప్రకాశించింది. 4అతడు నేల కూలి పొయ్యాడు. ఒక
స్వరం, “సౌలా! సౌలా! నన్నెందుకు హింసిస్తున్నావు?”
అని వినబడింది. 5“ప్రభూ! మీరెవరు?” అని సౌలు
అడిగాడు. 6“నేను నీవు హింసిస్తున్న యేసును. లేచి
పట్టణంలోకి వెళ్ళు. నీవేం చెయ్యాలో అక్కడ నీకు
చెప్పబడుతుంది” అని ఆయన సమాధానం చెప్పాడు.
7సౌలుతో ప్రయాణం చేస్తున్న వాళ్ళు మూగ
వాళ్ళలా నిల్చున్నారు. వాళ్ళు ఆ స్వరం విన్నారే కాని

వచనము 37 కొన్ని వ్రాతప్రతుల్లో 37వ వాక్యాన్ని చేర్చాయి: ఫిలిప్పు, “నీవు మనస్పూర్తిగా విశ్వసిస్తే అలాగే చేస్తాను” అని అన్నాడు. ఆ కోశాధికారి, “యేసుక్రీస్తు దేవుని కుమారుడని నేను విశ్వసిస్తున్నాను” అని అన్నాడు.

వాళ్ళకెవ్వరూ కనపడలేదు. [8]క్రింద పడ్డ సౌలు లేచి
నిలుచొని కళ్ళు తెరిచాడు. కాని అతనికి ఏమీ కనిపించ
లేదు. వాళ్ళతని చేయి పట్టుకొని డెమాస్కసులోనికి
నడిపించారు. [9]మూడు రోజుల దాకా అతడు గ్రుడ్డి
వానిగానే ఉండిపోయాడు. ఆహారం కాని నీళ్ళుకాని
ముట్టలేదు.
[10]డెమాస్కసులో యేసు భక్తుడొకడుండే వాడు.
అతని పేరు అననీయ. ప్రభువతనికి దివ్యదర్శనంలో
కనపడి, 'అననీయా!' అని పిలిచాడు.

"ఇదిగో, ఇక్కడున్నాను ప్రభూ!" అని అతడు
జవాబు చెప్పాడు

[11]ప్రభువతనితో, "'తిన్నని వీధి' అని పిలువబడే
వీధిలో ఉన్న 'యూదా' యింటికి వెళ్ళు, 'తార్సు'
అనే పట్టణం నుండి వచ్చిన సౌలు అనే వ్యక్తి కోసం
అడుగు. అతడు ప్రార్థిస్తూ ఉంటాడు. [12]అతడొక దివ్య
దర్శనంలో 'అననీయ' అనే పేరుగల వాడు అతని
దగ్గరకు వచ్చినట్టు, అతనికి దృష్టి రావటానికి అతనిపై
చేతులుంచబడినట్లు చూసాడు" అని చెప్పాడు.
[13]అననీయ, "ప్రభూ, అతడు యెరూషలేంలోని
పరిశుద్ధులకు చాలా హాని చేసినట్లు చాలా మంది
విన్నారు. [14]మిమ్మల్ని శరణు జొచ్చిన ప్రతి ఒక్కణ్ణి
బంధించే అధికారం అతడు ప్రధాన యాజకులదగ్గర
నుండి పొందాడు", అని సమాధానం చెప్పాడు.
[15]అప్పుడు ప్రభువు అననీయతో, "వెళ్ళు! నా
పేరు యూదులు కాని వాళ్ళకు, వాళ్ళ పాలకులకు,
ఇశ్రాయేలు ప్రజలకు ప్రచారం చేయటానికి యితణ్ణి
నేను ఒక సాధనంగా ఎన్నుకొన్నాను. [16]నా పేరిట
అతడెన్ని కష్టాలు పడవలసి వస్తుందో నేనతనికి తెలియ
చేస్తాను" అని అన్నాడు.
[17]ఆ తర్వాత అననీయ అక్కడి నుండి బయలుదేరి
సౌలు ఉన్న యింటికి వెళ్ళాడు. తన చేతుల్ని సౌలు
మీద ఉంచి, "సోదరుడా! సౌలా! యేసు ప్రభువు నీవిక్క
డికి వస్తున్నప్పుడు నీకు దారిలో కనిపించాడే, ఆయనే,
నీవు మళ్ళీ చూడగలగాలని, పవిత్రాత్మ నీలో నిండాలని
నన్ను పంపాడు" అని అన్నాడు. [18]వెంటనే పొరల్లాం
టివి సౌలు కళ్ళనుండి రాలి క్రిందపడ్డాయి. అతడు
మళ్ళీ చూడగలిగాడు. అతడు లేచి బాప్తిస్మము
పొందాడు. [19]ఆ తర్వాత కొంత ఆహారాన్ని పుచ్చు
కొన్నాక అతనికి బలం వచ్చింది.

సౌలు డెమాస్కసులో బోధించుట

సౌలు డెమాస్కసులో ఉన్న విశ్వాసులతో కొద్ది
రోజులు గడిపాడు. [20]ఆ తర్వాత, యూదుల సమాజ
మందిరాల్లో, "యేసు దేవుని కుమారుడు" అని బోధిం
చటం మొదలు పెట్టాడు.
[21]అతని మాటలు విన్న వాళ్ళందరూ ఆశ్చర్యపడి,
"యెరూషలేములో యేసును నమ్మిన వాళ్ళను చంపిన
వాడు ఇతడే కదా! ఇక్కడికి వచ్చింది యేసు శిష్యులను
బంధించటానికే కదా! అలా బంధించి వాళ్ళను ప్రధాన
యాజకుల దగ్గరకు తీసుకొని వెళ్ళాలనే కదా అతని
ఉద్దేశ్యం!" అని అనుకొన్నారు.
[22]కాని సౌలు ఇంకా ఎక్కువ ఆత్మ బలంతో డెమా
స్కసులో నివసించే యూదులకు, 'యేసు ప్రభువే
క్రీస్తు' అని రుజువు చేసి వాళ్ళను ఆశ్చర్య పరిచాడు.
[23]చాలా రోజులు గడిచిపోయాయి. యూదులు
అతణ్ణి చంపాలని కుట్రపన్నారు. [24]కాని సౌలుకు వాళ్ళ
కుట్ర తెలిసి పోయింది. యూదులు అతణ్ణి చంపాలని
రాత్రింబగళ్ళు పట్టణ ద్వారాలను జాగ్రత్తగా కాపలా
కాచారు. [25]కాని అతని శిష్యులు రాత్రివేళ అతణ్ణి ఒక
బుట్టలో దాచి కోట గోడనుండి క్రిందికి దింపారు.
[26]సౌలు యెరూషలేముకు వచ్చాక శిష్యులతో కలిసి
పోవటానికి ప్రయత్నించాడు. కాని వాళ్ళు అతడంటేనే
భయపడిపోయారు. [27]కాని బర్నబా అతణ్ణి పిలుచుకొని
అపొస్తలుల దగ్గరకు వచ్చి వాళ్ళతో సౌలు ప్రయా
ణంలో ప్రభువును చూసిన విషయము, ప్రభువు అత
నితో మాట్లాడిన విషయము, అతడు డెమాస్కసులో
యేసు పేరును ధైర్యంగా ప్రకటించిన విషయము
చెప్పాడు.
[28]స్వేచ్ఛగా తిరుగుతూ ప్రభువు పేరును ధైర్యంగా
ప్రకటిస్తూ సౌలు వాళ్ళతో కలిసి యెరూషలేములో
ఉండిపోయాడు. [29]గ్రీకు మాట్లాడే యూదులతో
మాట్లాడి వాదించాడు. వాళ్ళు అతణ్ణి చంపాలని నిశ్చ
యించారు. [30]సోదరులకు యిది తెలియగానే అతణ్ణి
కైసరియకు తీసుకెళ్ళి అక్కడి నుండి తార్సుకు
పంపారు. [31]ఆ తర్వాత యూదయ, గలిలయ, సమర
యలోని సంఘాలు కొద్ది రోజులు ప్రశాంతంగా గడి
పాయి. ఆయా ప్రాంతాలలోని సంఘాలకు చెందిన
సభ్యులు ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతూ ప్రభు
వంటే భయభక్తులు కలిగి, పవిత్రాత్మ ద్వారా ప్రోత్సా
హపొందుతూ జీవించారు. సభ్యులసంఖ్య పెరుగుతూ
వచ్చింది.

లుద్ద మరియు జొప్పలో పేతురు

[32]పేతురు దేశమంతా తిరుగుతూ 'లుద్ద' అనే పట్ట
ణంలో నివసిస్తున్న విశ్వాసుల్ని కలుసుకోవటానికి
వెళ్ళాడు. [33]అక్కడ ఎనిమిదేళ్ళ నుండి పక్షవాతంతో
మంచంపట్టిన 'ఐనెయ' అనే వాణ్ణి చూసాడు.
[34]"ఐనెయా! అని పిలిచి యేసు క్రీస్తు నీకు నయం
చేస్తాడు. లేచి నీ పరుపును సర్దుకో!" అని అన్నాడు.
ఐనెయ వెంటనే లేచి నిలుచున్నాడు. [35]లుద్ద, షారోను
పట్టణాల్లో నివసిస్తున్న వాళ్ళంతా ఐనెయను చూసి
ప్రభువునందు విశ్వాసముంచారు.
[36]'యొప్పే' అనే పట్టణంలో, తబితా అనే శిష్యు
రాలు ఉండేది. ఈమెను గ్రీకు భాషలో దొర్కా అని

పిలిచే వాళ్ళు. ఈమె పేదలకు సహాయం చేస్తూ
ఉండేది. ఎప్పుడూ మంచి పనులు చేసేది. [37]పేతురు
అదే ప్రాంతాల్లో ఉండగా ఆమె జబ్బు పడి చని
పోయింది. ఆమె శవానికి స్నానం చేయించి మేడ
మీది గదిలో ఉంచారు. [38]లుద్ద యొప్పే పట్టణానికి
దగ్గరగా ఉండింది. పేతురు లుద్దలో ఉన్నాడని, శిష్యులు
యిద్దరు మనుష్యుల్ని అతని దగ్గరకు పంపి వెంటనే
రమ్మని వేడుకున్నారు.
[39]పేతురు వాళ్ళ వెంట వెళ్ళాడు. అతడు రాగానే
మేడ మీది గదికి తీసుకు వెళ్ళారు. అతని చుట్టూ
చేరిన వితంతువులు, దొర్కా తమతో ఉన్నప్పుడు
కుట్టిన రకరకాల దుస్తుల్ని చూపి విలపించారు.
[40]పేతురు వాళ్ళందర్నీ గదినుండి వెలుపలికి పంపి తన
మోకాళ్ళపై ప్రార్థించాడు. శవం వైపు తిరిగి, "లే,
తబితా!" అని అన్నాడు. ఆమె కళ్లు తెరిచింది. పేతు
రును చూసి లేచి కూర్చుంది. [41]అతడు చేతులందించి
ఆమె నిలబడటానికి సహాయం చేసాడు. ఆ తదుపరి
పేతురు భక్తుల్ని, వితంతువుల్ని పిలిచి వాళ్ళకు
ప్రాణంతో ఉన్న తబితాను చూపాడు.
[42]యొప్పే ప్రాంతమంతా యిది తెలిసి పోయింది.
అనేకులు ప్రభువు భక్తులయ్యారు. [43]పేతురు
యొప్పేలో సీమోను అనే ఒక చెప్పులు కుట్టే వాని
యింట్లో చాలా రోజులు గడిపాడు.

కొర్నేలీ పేతురును పిలిపించటం

10 కైసరియ అనే పట్టణంలో కొర్నేలీ అనే
పేరుగల ఒక వ్యక్తి ఉండేవాడు. అతడు, 'ఇటలీ'
దళంలో శతాధిపతిగా* పని చేస్తూ ఉండేవాడు. [2]అత
నికి, అతని యింట్లోని వాళ్ళకందరికి దేవుడంటే
భయభక్తులుండేవి. అతడు తన డబ్బును ధారాళంగా
దానం చేసేవాడు. దేవుణ్ణి ఎల్లప్పుడు ప్రార్థించే వాడు.
[3]ఒక రోజు మధ్యాహ్నం మూడు గంటలప్పుడు అతనికి
ఒక దివ్య దర్శనంలో ఒక దేవదూత తన ముందు
ప్రత్యక్షం కావటం స్పష్టంగా చూసాడు. ఆ దేవదూత
అతణ్ణి సమీపించి, 'కొర్నేలీ' అని పిలిచాడు.
[4]కొర్నేలీ అతని వైపు చూసి భయంతో, "ఏమిటి
ప్రభూ" అని అడిగాడు.
ఆ దేవదూత కొర్నేలీతో, "నీ ప్రార్థనలు, పేద
వాళ్ళకు నీవు చేస్తున్న దానాలు దేవుడు గుర్తించాడు.
[5]ఇప్పుడు నీవు కొందర్ని సీమోను అని పిలువబడే
పేతురును పిలుచుకొని రావటానికి యొప్పేకు పంపు.
[6]అతడు ప్రస్తుతం సీమోను అనే చెప్పులు కుట్టే వాని
యింట్లో అతిథిగా ఉంటున్నాడు. అతని యిల్లు
సముద్రము తీరాన ఉంది" అని అన్నాడు. [7]ఇలా చెప్పి
దేవదూత వెళ్ళి పోయాడు. ఆ తదుపరి కొర్నేలీ తన
సేవకుల్లో యిద్దర్ని పిలిచాడు. ఇంటి పనులు చేసే
భటుల్లో ఒకణ్ణి పిలిచాడు. ఈ భటుడు దైవ భక్తి
కలవాడు. [8]జరిగినదంతా వాళ్ళకు చెప్పి వాళ్ళను
యొప్పేకు పంపాడు.

పేతురుకు దివ్య దర్శనం కలగటం

[9]మరుసటి రోజు వాళ్ళు యొప్పేను సమీపించారు.
అప్పుడు మధ్యాహ్నం పన్నెండు గంటలు. అదే సమ
యంలో పేతురు ప్రార్థించటానికి మిద్దె మీదికి వెళ్ళి
నాడు. [10]పేతురుకు ఆకలి వేసింది. ఏదైనా తినాలను
కొన్నాడు. అతని కోసం వంట సిద్ధం చేస్తుండగా అత
నికి దర్శనం కలిగింది. [11]"ఆ దర్శనంలో ఆకాశం
తెరుచుకొని ఏదో క్రిందికి దిగి రావటం చూశాడు.
అది ఒక పెద్ద దుప్పటిలా ఉంది. ఎవరో దాని నాలుగు
మూలలు పట్టుకొని క్రిందికి దింపుతున్నట్లు అది
భూమ్మీదికి దిగింది. [12]అందులో నాలుగు కాళ్ళున్న
అన్ని రకాల జంతువులు, ప్రాకే ప్రాణులు, గాలిలో
ఎగిరే పక్షులు ఉన్నాయి. [13]ఒక స్వరం, "పేతురూ,
లే! వాటిని చంపి తిను" అని అన్నది.
[14]పేతురు, "ప్రభూ! నేనలా చెయ్యలేను. అధమ
మైన దాన్ని, పరిశుభ్రంగా లేనిదాన్ని నేను ఎన్నడూ
తినలేదు" అని సమాధానం చెప్పాడు.
[15]ఆ స్వరం రెండవసారి, "దేవుడు పవిత్రం చేసిన
వాటిని అపవిత్రం అనకు" అని అన్నది. [16]ఇలా మూడు
సార్లు జరిగిన వెంటనే అది ఆకాశానికి తీసుకు వెళ్ళ
బడింది. [17]పేతురు ఈ దివ్య దర్శనానికి అర్థం తెలియక
దాన్నిగురించి ఆశ్చర్యంతో ఆలోచిస్తున్నాడు. ఇంతలో
కొర్నేలీ పంపిన మనుష్యులు సీమోను యిల్లు ఎక్క
డుందో కనుక్కొని అతని యింటి ముందు ఆగారు.
[18]"పేతురు అని పిలుస్తారే ఆ సీమోను యిక్కడ అతిథిగా
ఉంటున్నాడా?" అని యింటి వాళ్ళను అడిగారు.
[19]దివ్య దర్శనాన్ని గురించి పేతురు యింకా ఆలోచి
స్తుండగా దేవుని ఆత్మ అతనితో, "ఇదిగో! ముగ్గురు
వ్యక్తులు నీ కోసం వెతుకుతున్నారు. [20]లేచి క్రిందికి
వెళ్ళు. వాళ్ళను పంపింది నేనే. కనుక వాళ్ళ వెంట
వెళ్ళటానికి కొంచెం కూడా సంకోచపడకు" అని
చెప్పాడు. [21]పేతురు క్రిందికి వెళ్ళి వాళ్ళతో, "ఇదిగో!
మీరు చూస్తున్నది నా కొరకే! ఎందుకొచ్చారు!" అని
అడిగాడు.
[22]వాళ్ళు, "మేము కొర్నేలీ అనే శతాధిపతి దగ్గ
ర్నుండి వచ్చాము. అతడు మంచివాడు. దేవుని పట్ల
భయభక్తులు కలవాడు. యూదులందరు అతణ్ణి గౌరవి
స్తారు. మిమ్మల్ని తన యింటికి ఆహ్వానించి మీరు
చెప్పింది వినవలెనని పవిత్రమైన దేవదూత అతనితో
చెప్పాడు" అని సమాధానం చెప్పారు. పేతురు వాళ్ళను
యింట్లోకి రమ్మని పిలిచి ఆ రాత్రికి అక్కడే ఉండు
మన్నాడు.

శతాధిపతి అనగా వంద సైనికులపై అధిపతి.

కొర్నేలీ యింటికి పేతురు వెళ్ళటం

23మరుసటి రోజు పేతురు వాళ్ళతో ప్రయాణ
మయ్యాడు. యొప్పేలోని కొందరు సోదరులు కూడా
అతని వెంట వెళ్ళారు. 24ఆ మరుసటి రోజు వాళ్ళు
కైసరియ చేరుకొన్నారు. వీళ్ళు రానున్నారని తెలిసి
కొర్నేలీ సన్నిహితులైన బంధువుల్ని తన యింటికి
ఆహ్వానించాడు. 25పేతురు యింట్లోకి అడుగు పెట్టుం
డగానే కొర్నేలీ అతనికి ఎదురు వెళ్ళి అతని కాళ్ళ
ముందు సాష్టాంగపడి నమస్కరించాడు. 26పేతురు అత
నిని లేపుతూ, "లెమ్ము! నేను కూడా ఒక మనిషినే"
అని అన్నాడు. 27పేతురు అతనితో మాట్లాడుతూ
లోపలికి వెళ్ళాడు. అక్కడ చాలా మంది ప్రజలు సమా
వేశమై ఉండటం చూసాడు. 28పేతురు వాళ్ళతో,
"యూదుడు, యూదుడు కాని వానితో కలిసి ఉండ
రాదనీ, అతని యింటికి వెళ్ళరాదనీ యూదుల న్యాయ
శాస్త్రం అంటుంది. ఇది తప్పని మీకందరికి తెలుసు.
కావున ఏ వ్యక్తినీ అధమంగా భావించరాదు. పరిశుభ్రత
లేని వాడని అనకూడదు. ఇది నాకు దేవుడు తెలియ
జేసాడు. 29కాబట్టి నా కోసం పిలవనంపగానే వచ్చాను.
నన్నెందుకు పిలిచారో నేను యిప్పుడు కారణం
అడగవచ్చా?" అని అన్నాడు.

30కొర్నేలీ యిలా చెప్పాడు: "నాలుగు రోజుల
క్రితం యిదే సమయంలో యింట్లో కూర్చొని దేవుణ్ణి
ప్రార్థిస్తున్నాను. అప్పుడు పగలు మూడు గంటలు.
అకస్మాత్తుగా తెల్లటి మెరిసే దుస్తులు వేసుకొని ఒక
వ్యక్తి నా ముందు ప్రత్యక్షమయ్యాడు. 31అతడు నాతో,
'కొర్నేలీ! దేవుడు నీ ప్రార్థనల్ని విన్నాడు. నీవు పేదలకు
చేస్తున్న దానాలను గుర్తించాడు. 32పేతురు అని పిలువ
బడే సీమోన్ను పిలుచుకు రావటానికి కొందర్ని
యొప్పేకు పంపు. అతడిప్పుడు సీమోను అనే
చెప్పులు కుట్టే వాని యింట్లో అతిథిగా ఉన్నాడు.
ఈ చెప్పులు కుట్టేవాని యిల్లు సముద్ర తీరాన ఉంది'
అని చెప్పాడు. 33మిమ్మల్ని పిలుచుకు రావటానికి
తక్షణం మనుష్యుల్ని పంపాను. మీరొచ్చి మంచి పని
చేసారు. ఇప్పుడు మనమంతా దేవుని ముందున్నాము.
మాకు చెప్పుమని ప్రభువు మీ కాజ్ఞాపించిన వన్నీ విన
టానికి సిద్ధంగా ఉన్నాము."

పేతురు వాక్యోపదేశం

34-35పేతురు ఇలా చెప్పటం మొదలు పెట్టాడు:
"దేవుడు పక్షపాతం చూపడని, తానంటే భయ భక్తు
లున్న వాళ్ళను, నిజాయితీ పరుల్ని వాళ్ళు ఏ
దేశస్థులైనా అంగీకరిస్తాడని యిప్పుడు నాకు బాగా
తెలిసింది. 36ఈ సందేశాన్ని దేవుడు ఇశ్రాయేలు వంశీ
యులకు అందించాడు. దేవుడు మన కందరికి ప్రభు
వైన యేసు క్రీస్తు ద్వారా శాంతి లభిస్తుందనే శుభ
వార్తను ప్రకటించాడు. 37యోహాను బోధించిన బాప్తిస్మ
మును ప్రజలు పొందాక గలిలయలో ఒక సంగతి
ప్రారంభమైంది. ఆ సంగతిని గురించిన ప్రకటనలు
యూదయ ప్రాంతం అంతా వ్యాపించాయి. ఇది
మీకంతా తెలుసు. 38నజరేతు నివాసి యేసును దేవుడు
పవిత్రాత్మతో అభిషేకించాడు. అద్భుతమైన శక్తి
యిచ్చాడు. దేవుడు ఆయనతో ఉండటం వల్ల యేసు
ప్రజలకు మేలు చేస్తూ అన్ని ప్రాంతాలు పర్యటించాడు.
సైతాను పీడవలన బాధపడ్తున్న వాళ్ళకు నయం
చేసాడు. ఈ విషయాలన్నీ మీకు తెలుసు. 39యెరూష
లేము, యూదయ దేశంలో ఉన్న మిగతా ప్రాంతాల్లో
ఆయన చేసిన ప్రతి పనిని మేము కళ్ళారా చూసాము.
వాళ్ళు ఆయన్ని మ్రానుతో చేసిన సిలువకు మేకులు
కొట్టి చంపారు. 40కాని మూడవ రోజున దేవుడు
ఆయన్ని బ్రతికించాడు. ఆయన ప్రజలకు కనిపించా
లని దేవుని ఉద్దేశ్యం. 41అందరూ ఆయన్ని చూడలేదు.
ఇది వరకే దేవుడు ఎన్ను కొన్న కొందరు మాత్రం
చూసారు. మేమే ఆ సాక్షులం. ఆయన బ్రతికి వచ్చాక
మేమంతా ఆయనతో కలిసి భోజనం చేసాం. 42ఆయన
అందరికీ న్యాయాధిపతి. అంటే బ్రతికి ఉన్న వాళ్ళకు,
పునర్జీవం పొందనున్న వాళ్ళకు. ఈ పదవిని దేవుడు
ఆయనకిచ్చాడు. దీన్ని గురించి ప్రజలముందు సాక్ష్యం
చెప్పుమని, సువార్తను ప్రకటించుమని ఆయన మాకు
ఆజ్ఞాపించాడు. 43యేసును నమ్మిన వాళ్ళు తమ పాపా
లకు ఆయన ద్వారా క్షమాపణ పొందుతారని ప్రవక్త
లందరు చెప్పారు."

44పేతురు యింకా మాట్లాడుతుండగానే అతని
సందేశాన్ని వింటున్న అక్కడి వాళ్ళందరి మీదికి పరి
శుద్ధాత్మ వచ్చాడు. 45పేతురుతో వచ్చిన వాళ్ళందరు
యూదులు. 46యేసునందు విశ్వసించినవారు. వీళ్ళు
యూదులుకాని వాళ్ళు యితర భాషల్లో మాట్లాడటం,
దేవుణ్ణి స్తుతించటం చూసారు. దేవుడు తన పరి
శుద్ధాత్మను వరంగా యూదులు కాని వాళ్ళకు కూడా
యిచ్చాడని గ్రహించి వాళ్ళకు ఆశ్చర్యం వేసింది.
తదుపరి పేతురు యిలా అన్నాడు: 47"వీళ్ళకు బాప్తి
స్మము నివ్వటానికి అడ్డు చెప్పే ధైర్యం ఎవరికుంది?
మనలాగే వీళ్ళు కూడా దేవుని పరిశుద్ధాత్మ పొందారు."
48యేసు పేరిట వాళ్ళు బాప్తిస్మం పొందాలని పేతురు
ఆజ్ఞాపించాడు. ఇదంతా ముగిసాక వాళ్ళు పేతురును
తమతో కొద్ది రోజులు ఉండుమని అడిగారు.

పేతురు తన అనుభవాల్ని చెప్పటం

11 అపొస్తలులు, యూదయ దేశంలో ఉన్న సోద
రులు, యూదులు కాని వాళ్ళకు కూడా దైవ
సందేశం లభించిందని విన్నారు. 2పేతురు యెరూష
లేము వచ్చాడు. సున్నతి చేసుకోవాలి అని వాదించే
వాళ్ళ గుంపు అతణ్ణి విమర్శిస్తూ, 3"నీవు సున్నతి

చేసుకోని వాళ్ళ యిళ్ళలోకి వెళ్ళి వాళ్ళతో కలిసి
తిన్నావు!” అని అన్నారు.
4పేతురు వాళ్ళకు జరిగింది జరిగినట్లు ఈ విధంగా
విడమర్చి చెప్పటం మొదలు పెట్టాడు: 5“నేను యొప్పే
పట్టణంలో ప్రార్థిస్తుండగా నాకు దర్శనం కలిగింది. ఆ
దర్శనంలో ఒక దివ్య సంగతి చూసాను. ఆ దివ్య
దర్శనంలో ఒక పెద్ద దుప్పటి లాంటిది ఆకాశంనుండి
ఎవరో దాని నాలుగు మూలలు పట్టుకొని క్రిందికి
దింపుతున్నట్లు చూసాను. అది నేనున్న స్థలంలో
దిగింది. 6నేను అందులో ఏముందోనని జాగ్రత్తగా
చూసాను. భూమ్మీద నివసించే నాలుగు కాళ్ళ జంతు
వులు, క్రూర మృగాలు, ప్రాకే ప్రాణులు, గాల్లో ఎగిరే
పక్షులు కనిపించాయి. 7అంతలో నాకొక స్వరం విని
పించి నాతో, ‘పేతురూ! లే! వీటిలో ఏ జంతువునైనా
చంపి దానిని తిను!’ అని అంది. 8‘నేనాపని చేయలేను
ప్రభూ! తిన కూడదన్న దాన్ని నా నాలుక ఎన్నడూ
రుచి చూడలేదు’ అని నేను సమాధానం చెప్పాను.
9ఆకాశం నుండి ఆ స్వరం రెండవసారి యిలా అంది:
‘దేవుడు తినవచ్చని అన్న వాటిని తిన కూడదని
అనకు.’ 10ఇలా మూడు సార్లు జరిగాక అది ఆకాశానికి
తీసుకు వెళ్ళబడింది. 11అదే క్షణంలో నన్ను పిలుచుకు
వెళ్ళడానికి కైసరియనుండి వచ్చిన ముగ్గురు వ్యక్తులు
నేనున్న యింటి ముందు ఆగారు. 12వాళ్ళతో వెళ్ళ
టానికి నేను ఏ మాత్రం వెనకాడరాదని దేవుని ఆత్మ
నాతో చెప్పాడు. అక్కడున్న ఆరుగురు సోదరులు
కూడా నాతో వచ్చారు. మేమంతా కలిసి కొర్నేలీ
యింటికి వెళ్ళాం. 13అతడు తన యింట్లో ఒక దేవ
దూత ప్రత్యక్షమైన విషయము, అతణ్ణి తాను చూసిన
విషయము, దేవదూత, ‘పేతురు అని పిలువబడే
సీమోన్ను పిలుచుకురావటానికి కొందర్ని యొప్పేకు
పంపు,

14అతడు మాట్లాడే విషయాలు నిన్ను, నీ
యింట్లోని వాళ్ళనందరిని రక్షిస్తాయి’ అని తనతో
చెప్పిన విషయము మాకు చెప్పాడు. 15నేను మాట్లా
డటం మొదలెడుతుండగా, మొట్టమొదట మన మీదికి
వచ్చినట్లే పరిశుద్ధాత్మ వాళ్ళ మీదకు కూడా వచ్చాడు.
16‘యోహాను నీళ్ళతో బాప్తిస్మము యిచ్చాడు కాని
నీవు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుతావు!’ అని
అన్న యేసుప్రభువు మాటలు నాకు జ్ఞాపకం
వచ్చాయి. 17మనం యేసు క్రీస్తు ప్రభువును నమ్మి
నందుకు మనకిచ్చిన వరమునే దేవుడు వాళ్ళకు కూడా
యిచ్చాడు. అలాంటప్పుడు దేవుణ్ణి ఎదిరించటానికి
నేనెవర్ని?”

18వాళ్ళీ మాటలు విన్నాక వేరే ఆక్షేపణలు చేయ
లేదు. దేవుడు యూదులు కాని వాళ్ళకు కూడా మారు
మనస్సు కలిగి రక్షణ పొందే అవకాశ మిచ్చాడంటూ
వాళ్ళు దేవుణ్ణి స్తుతించారు.

అంతియొకయ ప్రజలకు శుభవార్త తెలియటం

19స్తెఫను చనిపోయిన తర్వాత జరిగిన హింసలకు
భక్తులు చెదిరిపోయారు. వీళ్ళలో కొందరు ఫోనీషియ,
సైప్రసు, అంతియొకయ పట్టణాలకు వెళ్ళి దైవ సందే
శాన్ని యూదులకు మాత్రమే చెప్పారు. 20సైప్రసు,
కురేనీ పట్టణాలకు చెందిన వీళ్ళలో కొందరు అంతి
యొకయకు వెళ్ళి, గ్రీకువారితో కూడా మాట్లాడటం
మొదలు పెట్టారు. 21ప్రభువు అభయ హస్తం వాళ్ళవెంట
ఉంది. కనుక అనేకులు వాళ్ళు చెప్పిన దానిలో ఉన్న
సత్యాన్ని గ్రహించి ప్రభువునందు విశ్వాసులైయ్యారు.

22యెరూషలేములోవున్న సంఘం ఈ వార్త విని
బర్నబాను అంతియొకయకు పంపింది. 23అతడు అంతి
యొకయకు వెళ్ళి అక్కడి ప్రజలపై దైవానుగ్రహం
అమితంగా ఉండటం గమనించి చాలా ఆనందించాడు.
ప్రభువు పట్ల మనసారా భక్తి చూపుతూ ఉండుమని,
అక్కడి వాళ్ళందర్ని వేడుకున్నాడు. 24బర్నబా ఉత్త
ముడు. పరిశుద్ధాత్మ ప్రభావం అతనిపై సంపూర్ణంగా
ఉంది. అంతేకాక దేవుని పట్ల సంపూర్ణమైన విశ్వాసం
ఉంది. అనేకులు ప్రభువునందు విశ్వాసులైయ్యారు.

25ఆ తర్వాత బర్నబా, తార్సు అనే పట్టణానికి
వెళ్ళి సౌలు కోసం చూసాడు. అతణ్ణి కలుసుకొని
అంతియొకయకు పిలుచుకు వచ్చాడు. 26సౌలు,
బర్నబా ఒక సంవత్సరం అంతియొకయలో ఉన్నారు.
అక్కడి సంఘాన్ని కలుసుకొంటూ అనేకులకు
బోధించే వాళ్ళు. అంతియొకయలోని శిష్యులు మొద
టిసారిగా “క్రైస్తవులు” అని పిలువబడ్డారు.

27ఆ రోజుల్లో కొంత మంది ప్రవక్తలు యెరూష
లేము నుండి అంతియొకయకు వచ్చారు. 28వాళ్ళలో
ఒకతని పేరు అగబు. అతడు లేచి నిలబడి పరిశుద్ధాత్మ
శక్తితో, “తీవ్రమైన కరువు త్వరలో ప్రపంచమంతా
రాబోతోంది” అని సూచించాడు. ఈ కరువు క్లౌదియ
చక్రవర్తి పరిపాలిస్తున్న కాలంలో సంభవించింది. 29ఇది
విని అంతియొకయలో ఉన్న శిష్యులు యూదయలో
నివసిస్తున్న తమ సోదరుల కోసం తమకు చేతనయిన
సహాయం వాళ్ళు చెయ్యాలని నిర్ణయించుకొన్నారు.
30అనుకొన్న విధంగా బర్నబా, సౌలు ద్వారా తాము
పంపదలచిన వాటిని యూదయలోని పెద్దలకు
పంపారు.

హింసలు

12 ఆ రోజుల్లోనే హేరోదు రాజు సంఘానికి
చెందిన కొందర్ని హింసించటం మొదలు
పెట్టాడు. 2అతడు యోహాను సోదరుడైన యాకోబును
కత్తితో నరికి వేయించాడు. 3ఈ సంఘటనకు
యూదులు ఆనందించారు. ఇది గమనించి అతడు
పేతురును కూడా బంధించాలని వెళ్ళాడు. ఈ సంఘ
టన యూదులు పులియని రొట్టెలు తినే పండుగ

రోజుల్లో సంభవించింది. 4అతణ్ణి బంధించి కారాగా
రంలో వేసాడు. పూటకు నలుగురి చొప్పున కాపలా
కాయుమని చెప్పి పదహారుగురు భటులకు అతణ్ణి
అప్పగించాడు. పస్కా పండుగ జరిగాక అతణ్ణి ప్రజల
ముందుకు తెచ్చి విచారణ జరిపించాలని అతని
ఉద్దేశ్యం. 5పేతురును అంతదాకా కారాగారంలో
ఉంచాడు. పేతురు కోసం సంఘానికి చెందిన వాళ్ళు
దీక్షతో దేవుణ్ణి ప్రార్థించారు.

ప్రభువు దూత పేతురును విడిపించటం

6హేరోదు రేపు విచారణ చేస్తాడనగా ఆ నాటి
రాత్రి పేతురు యిరువురి సైనికుల మధ్య నిద్రిస్తూ
ఉన్నాడు. సైనికులు అతణ్ణి రెండు యినుప గొలుసు
లతో కట్టివేసి ఉంచారు. మరి కొందరు సైనికులు
కారాగారం ముందు కాపలా కాస్తూ ఉన్నారు. 7అకస్మా
త్తుగా ప్రభువు దూత ప్రత్యక్షం అయ్యాడు. ఆ గది
యంతా వెలుగుతో నిండి పోయింది. ప్రభువు దూత
పేతురు భుజం తట్టి, "త్వరగా లెమ్ము!" అని అంటూ
అతణ్ణి నిద్రలేపాడు. మణికట్లకు కట్టిన సంకెళ్ళు వూడి
పోయాయి. 8ఆ దూత, "లేచి, నీ దుస్తులు సరిచేసు
కొని, చెప్పులు తొడుక్కో!" అని అన్నాడు. పేతురు
అలాగే చేసాడు. "నీ దుప్పటి శరీరం మీద కప్పుకొని
నా వెంటరా!" అని ఆ దూత అన్నాడు. 9పేతురు
అతణ్ణి అనుసరిస్తూ కారాగారంనుండి వెలుపలికి
వచ్చాడు. కాని దేవదూత చేస్తున్నదంతా నిజంగా జరు
గుతుందని అతడు అనుకోలేదు. తానొక కలకంటున్నా
ననుకొన్నాడు. 10వాళ్ళు మొదటి కాపలా వాణ్ణి, రెండవ
కాపలా వాణ్ణి, దాటి పట్టణంలోకి వెళ్ళే యినుప ద్వారం
దగ్గరకు వచ్చారు. అది వాళ్ళ కోసం దానంతట అదే
తెరుచుకుంది. వాళ్ళు దాన్ని దాటి వెళ్ళారు. కొంత
దూరం నడిచాక అకస్మాత్తుగా ఆ ప్రభువు దూత అతణ్ణి
వదిలి వెళ్ళి పోయాడు.

11అప్పటికి పేతురుకు తెలివి వచ్చింది. అతడు,
"ప్రభువు తన దూతను పంపి హేరోదు బంధం నుండి
మరియు కీడు కలగాలని ఎదురు చూస్తున్న యూదుల
నుండి, నన్ను రక్షించాడు. ఇందులో ఏ మాత్రం
సందేహం లేదు" అని తనలో తాను అనుకొన్నాడు.

12జరిగిన వాటిని గ్రహించాక యోహాను తల్లియైన
మరియ యింటికి వెళ్ళాడు. యోహాన్ని మార్కు అని
కూడా పిలిచే వాళ్ళు. అక్కడ చాలా మంది సమావేశమై
ప్రార్థిస్తూ ఉన్నారు. 13పేతురు తలుపు తట్టాడు. 'రోదే'
అనే పనిపిల్ల తలుపు తీయటానికి వచ్చింది. 14ఆమె
పేతురు స్వరం గుర్తించి చాలా ఆనందించింది. ఆ
ఆనందంలో తలుపు కూడా తెరువకుండా లోపలికి
పరుగెత్తి, "పేతురు తలుపు ముందున్నాడు" అని కేక
వేసింది. 15వాళ్ళంతా "నీకు మతిపోయింది" అని
అన్నారు. కాని ఆమె తాను చెప్పింది నిజమని నొక్కి
చెప్పింది. దానికి వాళ్ళు, "అది అతని దూత అయివుం
టుంది" అని అన్నారు.

16పేతురు ఇంకా తలుపు తడుతూనే ఉన్నాడు.
వాళ్ళు వెళ్ళి తలుపు తెరిచి చూసి చాలా ఆశ్చర్యపడ్డారు.
17పేతురు వాళ్ళందర్ని నిశ్శబ్దంగా ఉండుమని సంజ్ఞ
చేసాడు. ఆ తదుపరి దేవుడు తనను కారాగారం నుండి
ఏ విధంగా బయటికి తీసుకొని వచ్చాడో అందరికీ
విశదంగా చెప్పాడు. "యాకోబుకు, మిగతా సోదరులకు
దీన్ని గురించి చెప్పండి" అని చెప్పి, వాళ్ళను వదిలి
వేరే ప్రదేశానికి వెళ్ళి పొయ్యాడు.

18ఉదయం సైనికుల్లో చాలా అలజడి చెలరేగింది.
"పేతురు ఏమై ఉంటాడు?" అని వాళ్ళు ప్రశ్నించు
కున్నారు. 19హేరోదు పేతుర్ని వెతకటానికి అంతా
గాలించమన్నాడు. కాని పేతురు కనిపించలేదు.
హేరోదు కాపలా వాళ్ళను అడ్డు ప్రశ్నలు వేసి విచారిం
చాడు. ఆ తదుపరి ఆ కాపలా వాళ్ళను చంపుమని
ఆజ్ఞాపించాడు. ఇది జరిగిన తదుపరి హేరోదు యూద
యనుండి కైసరియకు వెళ్ళి అక్కడ కొద్ది రోజులు
గడిపాడు.

హేరోదు మరణం

20హేరోదు తూరు, సీదోను ప్రజల పట్ల చాలా
కోపంతో ఉన్నాడు. వాళ్ళంతా యిప్పుడు ఒకటై
హేరోదుతో మాట్లాడటానికి వెళ్ళారు. రాజుగారి ఆంత
రంగిక స్నేహితుడైన 'బ్లాస్తు'ను తమ వైపు త్రిప్పుకొని
శాంతి కావాలని అడిగారు. వీళ్ళ రాజ్యం తమ ఆహార
ధాన్యాల కోసం హేరోదు రాజ్యంపై ఆధారపడి ఉండ
టమే దీనికి కారణం.

21ఒక నియమితమైన రోజు హేరోదు రాజ దుస్తులు
ధరించాడు. సింహాసనంపై కూర్చొని ప్రజల్ని సంబో
ధిస్తూ ఒక ఉపన్యాసం యిచ్చాడు. 22"ఇది దేవుని
కంఠం. మనిషిది కాదు" అని ప్రజలు ఆపకుండా కేకలు
వేసారు.

23దేవునికి చెందవలసిన ఘనత అతడు అంగీక
రించినందుకు ప్రభువు దూత అతణ్ణి తక్షణమే
రోగంతో పడవేసాడు. పురుగులు పట్టి అతడు చని
పోయాడు. 24దైవ సందేశం విని విశ్వసిస్తున్న ప్రజల
సంఖ్య పెరుగుతూ వచ్చింది.

25బర్నబా, సౌలు తమ పని ముగించుకొని యెరూష
లేము నుండి తిరిగి వచ్చారు. తమ వెంట మార్కు
అని పిలువబడే యోహాన్ను కూడా పిలుచుకు
వచ్చారు.

బర్నబాను, సౌలును ఎన్నుకొని పంపటం

13 అంతియొకయలోని సంఘంలో ఉన్న ప్రవ
క్తలు, పండితులు ఎవరనగా: బర్నబా, 'నీగెరు'
అని పిలువబడే 'సుమెయోను' కురేనీ గ్రామానికి

చెందిన లూకియ, మనయేను (ఇతడు, సామంత
రాజైన హేరోదు, యిద్దరూ కలిసి పెరిగారు), మరియు
సౌలు. 2వీళ్ళు ఉపవాసాలు చేసి ప్రభువును ప్రార్థిస్తుం
డగా పరిశుద్ధాత్మ, "బర్నబాను, సౌలును నా కోసం
వేరుచేయండి. వాళ్ళను ఒక ప్రత్యేకమైన పని కోసం
పిలిచాను" అని అన్నాడు.
3అక్కడున్న వాళ్ళు వీళ్ళిద్దర్ని పంపే ముందు
ప్రార్థనలు, ఉపవాసాలు చేసి, వాళ్ళపై తమ చేతులుంచి
పంపారు.

సైప్రసులో

4పవిత్రాత్మ వాళ్ళను పంపాడు. వాళ్ళు 'సెలూ
కయ' అనే పట్టణానికి వెళ్ళి అక్కడినుండి ఓడలో
ప్రయాణం చేసి సైప్రసు (కుప్ర) అనే ద్వీపాన్ని
చేరుకున్నారు. 5అక్కడి నుండి సలామి అనే పట్టణానికి
వెళ్ళారు. అక్కడున్న యూదుల సమాజమందిరాల్లో
దైవ సందేశాన్ని ప్రకటించారు. వాళ్ళకు సహాయంగా
యోహాను వాళ్ళ వెంటే ఉన్నాడు.
6వాళ్ళు ఆ ద్వీపాన్నంతా పర్యటించి 'పాఫు' అనే
పట్టణం చేరుకున్నారు. ఇంద్రజాలం చేస్తూ తానొక
ప్రవక్తనని చెప్పుకుంటున్న వ్యక్తిని అక్కడ కలుసు
కున్నారు. అతడు యూదుడు. పేరు 'బర్‌యేసు,'
7అతడు 'సెర్గిపౌలు' అనే రాష్ట్రపాలకునికి సన్నిహితంగా
ఉండేవాడు. సెర్గిపౌలు తెలివిగలవాడు. దైవ సందేశాన్ని
వినాలని బర్నబాను, సౌలును ఆహ్వానించాడు. 8ఇంద్ర
జాలికుడైన 'ఎలుమ' గ్రీకు భాషలో ఇది ఇతని పేరు.
రాష్ట్రపాలకుణ్ణి ఈ విశ్వాసానికి దూరంగా ఉంచాలని
ప్రయత్నించాడు. 9అప్పుడు సౌలు (ఇతణ్ణి పౌలు అని
కూడా పిలిచే వారు) పరిశుద్ధాత్మతో నిండిపోయి ఎలు
మను సూటిగా చూస్తూ, 10"నీవు సైతానుకు పుట్టావు!
మంచిదన్న ప్రతిదీ నీకు శత్రువు! నీలో అన్ని రకాల
మోసాలు, కుట్రలు ఉన్నాయి! ప్రభువు యొక్క
సక్రమ మార్గాల్ని వక్రంగా మార్చటం ఎప్పుడు మాను
కొంటావు?
11ఇదిగో చూడు, ప్రభువు ఇప్పుడు నిన్ను శిక్షిస్తాడు.
కొంతకాలం దాకా నీవు సూర్యుని వెలుగు చూడలేవు!
గుడ్డి వాడివై పోతావు!" అని అన్నాడు.
తక్షణమే పొగమంచు, చీకట్లు అతణ్ణి చుట్టివేసాయి.
తన చేయిపట్టుకొని నడిపేందుకు ఎవరైనా దొరుకు
తారేమోనని తారాడుతూ చూసాడు. 12ఆ రాష్ట్రపాల
కుడు ప్రభువును గురించి చెప్పిన బోధనలు విని
ఆశ్చర్యపడి ప్రభువును నమ్మాడు.

పిసిదియ అంతియొకయలో

13'పాఫు' నుండి పౌలు, అతని స్నేహితులు, పంఫూలి
యాలోని 'పెర్గే' అనే పట్టణానికి ఓడలో ప్రయాణం
చేసి వెళ్ళారు. యోహాను వాళ్ళను అక్కడ వదిలి
యెరూషలేమునకు తిరిగి వెళ్ళిపోయాడు. 14వాళ్ళు
పెర్గే నుండి పిసిదియ ప్రక్కన ఉన్న అంతియొకయ
అనే పట్టణాన్ని చేరుకున్నారు. ఒక విశ్రాంతి రోజు
యూదుల సమాజ మందిరములోకి వెళ్ళి కూర్చు
న్నారు. 15ధర్మశాస్త్రంలోని విషయాలు, ప్రవక్తల
గ్రంథాలు చదివారు. ఆ తదుపరి సమాజమందిరం
యొక్క అధికారులు, "సోదరులారా! ప్రజలను ఉత్సాహ
పరిచే ఆధ్యాత్మిక విషయాలు ఏవైనా ఉంటే దయచేసి
మాట్లాడండి" అని అడగనంపారు.
16పౌలు లేచి నిలుచొని చేతులెత్తి, "ఇశ్రాయేలు
ప్రజలారా! యూదులవలె దైవభీతిగల ప్రజలారా! నా
మాటలు వినండి. 17ఇశ్రాయేలు ప్రజల దేవుడు మన
పూర్వులను ఎన్నుకొని వాళ్ళు ఈజిప్టులో పర దేశీ
యులుగా ఉన్నప్పుడు వాళ్ళను గొప్ప వాళ్ళుగా
చేసాడు. తన అద్భుతమైన శక్తితో ఆ దేశం నుండి
వాళ్ళను పిలుచుకెళ్ళి, 18ఎడారుల్లో వాళ్ళ ప్రవర్తనను
నలభై సంవత్సరాలు సహిస్తూ వాళ్ళను కాపాడాడు.
19కనాను దేశంలో ఏడు జాతుల్ని పడగొట్టి తన ప్రజల్ని
ఆ ప్రాంతానికి వారసులుగా చేసాడు. 20ఇవి చేయటానికి
నాలుగు వందల ఏబది సంవత్సరాలు పట్టింది.
"ఆ తర్వాత దేవుడు సమూయేలు ప్రవక్త కాలం
దాకా, నాయకత్వం వహించగల న్యాయా ధిపతుల్ని
పంపాడు. 21తమకు 'రాజు' కావాలని కోరగా కీషు
కుమారుడైన 'సౌలును' వాళ్ళకు రాజుగా పంపాడు.
ఇతడు బెన్యామీను వంశానికి చెందినవాడు. సౌలు నలభై
సంవత్సరాలు పాలించాడు. 22సౌలును తీసివేసాక
దావీదును వాళ్ళ రాజుగా చేసాడు. దావీదు విషయంలో
తన అంగీకారం చూపుతూ దేవుడు యిలా అన్నాడు:
'యెష్షయి కుమారుడైన దావీదు నా మనస్సుకు
నచ్చాడు. అతడు నేను చెప్పినట్లు చేస్తాడు.' 23దేవుడు
తన వాగ్దానానుసారం ఇశ్రాయేలు ప్రజల కోసం రక్షకుడై
నటువంటి యేసును ఇతని వంశంలో జన్మింపచేసాడు.
24యేసు రాకముందు, యోహాను మారుమనస్సును
గురించి బాప్తిస్మమును గురించి ఇశ్రాయేలు ప్రజలకు
బోధించాడు. 25తన కర్తవ్యం ముగిసే చివరి దశలో
అతడు ఇలా అన్నాడు: 'నేనెవర్ననుకొన్నారు. నేను
మీరనుకొంటున్న వాణ్ణి కాదు! కాని నా తర్వాత ఆయన
రాబోతున్నాడు. ఆయన చెప్పులు తాకే అర్హత కూడా
నాకు లేదు.'
26"సోదరులారా! అబ్రాహాము వంశీయులారా! దైవ
భీతిగల ఇతర ప్రజలారా! రక్షణ గురించి తెలియ చేసే
సందేశాన్ని దేవుడు మనకు తెలియచేసాడు. 27కాని
యెరూషలేము ప్రజలు, వాళ్ళ పాలకులు ఈ యేసును
గుర్తించలేదు. యేసుకు మరణదండన వేయించి ప్రతి
విశ్రాంతి రోజున చదివే ప్రవక్తల మాటలు నిజం చేసారు.
28ఆయనకు మరణ దండన విధించటానికి వాళ్ళకు
ఏ కారణం దొరక్కపోయినా ఆయనను చంపివేయిం

చుమని పిలాతును కోరారు. 29లేఖనాల్లో ఆయన్ని
గురించి వ్రాసిన విధంగా వాళ్ళాయనను చంపారు. ఆ
తర్వాత సిలువనుండి క్రిందికి దింపి సమాధి చేసారు.
30కాని దేవుడాయన్ని బ్రతికించాడు. 31ఇదివరలో ఆయ
నతో కలిసి గలిలయనుండి యెరూషలేమునకు
ప్రయాణం చేసిన ప్రజలకు చాలా రోజులదాకా కనిపిం
చాడు. 32వాళ్ళు ఆయన కోసం ఇశ్రాయేలు ప్రజల
ముందు సాక్ష్యం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారు.
33దేవుడు మన పూర్వులకు చేసిన వాగ్దానాన్ని
యిప్పుడు వాళ్ళ సంతతియైన మన కోసం పూర్తి
చేసాడు. యేసును బ్రతికించటంతో ఈ వాగ్దానం
పూర్తి అయింది. ఇదే మేము చెప్పే సువార్త. దీన్ని
గురించి కీర్తన గ్రంథంలో ఇలా వ్రాయబడివుంది:

> 'నీవు నా కుమారుడవు! నేడు నేను నీకు
> తండ్రి నయ్యాను.' *కీర్తన 2:7*

34దేవుడు ఆయన్ని బ్రతికించాడు. ఆయన ఎన్నటికీ
మట్టిలో కలిసిపోడు. అందువల్ల దేవుడు మరొక చోట,

> 'నేను దావీదుకు తప్పక యిస్తానన్న పవిత్ర
> మైన ఆశీస్సులను నీకిస్తాను' అని అన్నాడు.
> *యెషయా 55:3*

35మరొక చోట యిలా చెప్పబడింది:

> 'నీ పవిత్రుడి దేహాన్ని సమాధిలో నీవు
> క్రుళ్ళి పోనియ్యవు!'
> *కీర్తన 16:10*

36దావీదు తన కాలంలో దేవుని ఆజ్ఞానుసారం నడుచు
కొన్నాడు. అతడు చనిపోగానే అతణ్ణి అతని పూర్వీ
కులతో సమాధి చేసారు. అతని దేహం మట్టిలో కలిసి
పోయింది. 37కాని దేవుడు బ్రతికించిన వాడు మట్టిలో
కలిసి పోలేదు. 38మీరీ విషయం తెలుసుకోవాలి: యేసు
ద్వారా మీ పాపాలు క్షమించ బడుతాయని మేము
ప్రకటిస్తున్నాము. మోషే ధర్మశాస్త్రం క్షమించలేని
పాపాలనుండి, 39యేసు తనను నమ్ముకొన్న ప్రతి
ఒక్కణ్ణీ క్షమిస్తాడు. 40ప్రవక్తలు చెప్పిన ఈ విషయాలు
మీకు సంభవించకుండా జాగ్రత్త పడండి:

> 41 'పరిహాసం చేసే ప్రజలారా! ఆశ్చర్యం
> పొందండి! నశించండి! ఎందుకనగా మీ
> కాలంలో మీరు నమ్మలేనిది నేనొకటి
> చేయబోతున్నాను! మరొకరు చెప్పినా
> మీరు నమ్మరు.'"
> *హబక్కూకు 1:5*

42పౌలు, బర్నబా యూదుల సమాజ మందిరాన్ని
వదిలి వెళ్తుండగా వచ్చే విశ్రాంతి రోజు ఈ విషయాల్ని
గురించి యింకా ఎక్కువగా మాట్లాడుమని ప్రజలు
అడిగారు. 43ప్రజలు వెళ్ళి పోయాక చాలామంది
యూదులు, యూదుల మతంలో భక్తిగలవాళ్ళు పౌలు,
బర్నబా వెంట వెళ్ళారు. పౌలు, బర్నబాలు ప్రజలతో,
"దేవుని అనుగ్రహాన్ని విశ్వసిస్తూ యిలాగే జీవిస్తూ
ఉండండి!" అని చెప్పారు.

44మరుసటి విశ్రాంతి రోజున పట్టణమంతా ప్రభువు
సందేశాన్ని వినాలని సమావేశం అయ్యింది. 45సమావేశ
మయిన ప్రజల్ని చూసి యూదుల్లో ఈర్ష్య నిండి
పోయింది. వాళ్ళు పౌలుకు ఎదురు తిరిగి మాట్లాడి
అతణ్ణి దూషించారు. 46పౌలు, బర్నబాలు ధైర్యంగా
సమాధానం చెబుతూ, "అందరికన్నా ముందు దైవ
సందేశాన్ని మీకు చెప్పటం మా కర్తవ్యం. కాని మీరు
నిరాకరించటంవల్ల, నిత్యజీవానికి అనర్హులమని మీలో
మీరు అనుకోవటం వల్ల మేము మిమ్మల్ని వదిలి
యితరుల దగ్గరకు వెళ్తున్నాము. 47ప్రభువు యిలా
ఆజ్ఞాపించాడు అని అన్నాడు:

> 'ప్రపంచానికి రక్షణ కలిగించాలని యితర
> దేశాలకు నిన్నొక వెలుగుగా చేసాను!'"
> *యెషయా 49:6*

48యూదులు కాని వాళ్ళు ఇది విని ఆనందించారు.
ప్రభువు సందేశాన్ని అంగీకరించారు. అనేకులు విశ్వాసు
లైయ్యారు. శాశ్వతమైన క్రొత్త జీవితాన్నివ్వటానికి
దేవుడు వీళ్ళను ఎన్నుకొన్నాడు.

49దైవ సందేశం ఆ ప్రాంతమంతా వ్యాపించింది.
50కాని యూదులు పట్టణంలోని పెద్దలతో, దైవ భక్తిగల
గొప్పింటి స్త్రీలతో మాట్లాడి వాళ్ళకు పౌలు, బర్నబాల
పట్ల కోపం కలిగేటట్లు చేసారు. అంతా కలిసి వాళ్ళను
హింసించి ఆ తదుపరి వాళ్ళను తమ పట్టణం నుండి
తరిమి వేసారు. 51పౌలు, బర్నబా తమ నిరసనకు
చిహ్నంగా కాలి ధూళిని దులిపి 'ఈకొనియ' అనే పట్ట
ణానికి వెళ్ళి పోయారు. 52కాని విశ్వాసులపై పవిత్రాత్మ
ప్రభావం ఉండటంవల్ల వాళ్ళలో ఉన్న ఉత్సాహం
తగ్గలేదు.

ఈకొనియలో

14 ఈకొనియలో పౌలు, బర్నబా ఎప్పటిలాగే
యూదుల సమాజమందిరానికి వెళ్ళి, బాగా
మాట్లాడారు. తద్వారా చాలా మంది యూదులు,
యూదులుకాని వాళ్ళు విశ్వాసులైయ్యారు. 2వాళ్ళ
సందేశాన్ని నమ్మని యూదులు, యూదులు కాని
వాళ్ళను రేకెత్తించి మన సోదరులకు విరుద్ధంగా వాళ్ళ
మనసుల్ని పాడుచేసారు. 3కాబట్టి, వాళ్ళు ప్రభువు

పట్ల తమ విశ్వాసము విడువక ధైర్యంగా మాట్లాడుతూ
అక్కడ చాలాకాలం ఉన్నారు. ప్రభువు వాళ్ళకు అద్భు
తాలను, మహిమలను చేసే శక్తినిచ్చాడు. ఈ విధంగా
తన అనుగ్రహాన్ని గురించి ఋజువు చేసాడు. 4ఆ
పట్టణంలోని ప్రజలు రెండు వర్గాలుగా చీలిపోయి
కొందరు యూదుల పక్షం, మరికొందరు అపొస్తలుల
పక్షం చేరిపోయారు.
5యూదులు కాని వాళ్ళు, యూదులు తమ తమ
నాయకులతో కలిసి అపొస్తలుల్ని అవమానించి.
రాళ్ళతో కొట్టి చంపివేయాలను కొన్నారు. 6కాని
అపొస్తలులు ఇది కనిపెట్టి లుకయొనియలోని లుస్త్ర,
దెర్బే, అనే పట్టణాల చుట్టూ ఉన్న ప్రాంతాలకు
వెళ్ళి పోయారు. 7ఆయా ప్రాంతాల్లో వాళ్ళు దేవుని
సువార్తను ప్రకటించటం కొనసాగించారు.

లుస్త్ర, దెర్బే పట్టణాల్లో

8లుస్త్రలో ఒక కుంటివాడుండే వాడు. ఇతడు
కుంటివానిగా పుట్టాడు. ఎన్నడూ నడవలేదు. 9పౌలు
మాట్లాడుతుండగా అతడు విన్నాడు. పౌలు అతని వైపు
సూటిగా చూసి నయం కాగల విశ్వాసం అతనిలో
ఉందని గ్రహించి, 10"లేచి నీ కాళ్ళపై నిలబడు!" అని
అతనితో బిగ్గరగా అన్నాడు. తక్షణం అతడు గంతేసి
నడవటం మొదలు పెట్టాడు. 11పౌలు చేసింది చూసి
ప్రజలు తమ లుకయొనియ భాషలో, "మానవ బృహ
స్పతి రూపంలో దేవుళ్ళు దిగివచ్చారు" అని బిగ్గరగా
అన్నారు. 12బర్నబాను ద్యుపతి అని, ప్రధాన ఉపన్యాస
కుడు కాబట్టి పౌలును హెర్మే అని పిలిచారు. 13వీళ్ళు
దేవుళ్ళని అనుకోవటం వల్ల వీళ్ళకు బలి యివ్వాలనే
ఉద్దేశ్యంతో ఊరి బయట ఉన్న ద్యుపతి మందిరం
యొక్క పూజారి, ప్రజలు కలిసి ఎద్దుల్ని, పూలహా
రాలను పట్టణ ద్వారాల దగ్గరకు తెచ్చారు.
14కాని అపొస్తలులైన బర్నబా, పౌలు ఇది విని
తమ దుస్తుల్ని చింపుకుంటూ ఆ ప్రజల గుంపులోకి
పరుగెత్తి యిలా బిగ్గరగా అన్నారు: 15"అయ్యలారా!
మీరిలా ఎందుకు చేస్తున్నారు? మేము కూడా మనుష్య
లమే! మీలాంటి మనుష్యులమే! ఈ పనికి రానివాటి
నుండి మిమ్మల్ని దూరం చేసి ఆకాశాన్ని, భూమిని,
సముద్రాల్ని వాటిలో ఉన్న వాటన్నిటిని సృష్టించిన
దేవుని వైపు మళ్ళించే సువార్తను తెచ్చాము. ఆ దేవుడు
సజీవమైనవాడు. 16ఇదివరలో దేవుడు ప్రజల్ని తమ
యిష్టం వచ్చినట్లు చెయ్యనిచ్చాడు. 17కాని ఆకాశం
నుండి వానలు కురిపించి, పంట కాలంలో పంటలు
పండించి తినటానికి కావలసినంత ఆహారాన్నిచ్చి మన
మనసుల్ని ఆనందంతో నింపి మనపై దయచూపి
దేవుడు తానున్నట్లు తెలియ చేసాడు." 18ఇన్ని చెప్పాక
కూడా ప్రజలు తాము యివ్వాలను కొన్న బలినివ్వటం
మానుకోలేదు.
19కాని కొందరు యూదులు అంతియొకయ, ఈకొ
నియ పట్టణాలనుండి వచ్చి ప్రజల్ని తమవైపు మళ్ళిం
చుకొన్నారు. అంతా కలిసి పౌలు మీద రాళ్ళు విసిరారు.
అతడు చనిపోయాడనుకొని అతణ్ణి ఊరి బయట
పారవేసారు. 20శిష్యులు అతని చుట్టూ చేరారు. ఆ
తదుపరి అతడు లేచి మళ్ళీ పట్టణంలోకి వెళ్ళాడు.
మరుసటి రోజు అతడు బర్నబాను కలుసుకొన్నాడు.
ఇద్దరూ కలిసి దెర్బే అనే పట్టణానికి ప్రయాణ
మయ్యారు.

సిరియలోని అంతియొకయకు తిరిగిరావటం

21ఆ పట్టణంలో సువార్తను ప్రకటించి చాలామందిని
శిష్యులుగా చేసుకొన్నారు. లుస్త్ర, ఈకొనియ, అంతి
యొకయ పట్టణాలకు తిరిగి వచ్చారు. 22శిష్యుల్ని
ఆత్మీయంగా బలపరుస్తూ భక్తి వదలకుండా ఉండుమని
ఉత్సాహం కలిగే మాటలు చెప్పారు. "దేవుని రాజ్యం
లోకి ప్రవేశించటానికి మనం ఎన్నో కష్టాలను
భవించాలి" అని వాళ్ళు అన్నారు. 23పౌలు, బర్నబా
కలిసి ప్రతి సంఘానికి కొందరు పెద్దల్ని నియమిం
చారు. ఈ పెద్దలు ఇంతకు క్రితమే ప్రభువును విశ్వసిం
చిన వాళ్ళు కనుక పౌలు, బర్నబా ప్రార్థనలు, ఉపవా
సాలు చేసి వాళ్ళను ప్రభువుకు అప్పగించారు.
24ఆ తదుపరి పిసిదియ ప్రాంతాలకు వెళ్ళి అక్కడ
నుండి పంఫూలియ చేరుకొన్నారు. 25పెర్గేలో సందే
శాన్ని ప్రకటించి అక్కడినుండి అత్తాలియకు వెళ్ళారు.
26అత్తాలియ నుండి అంతియొకయకు తిరిగి ప్రయాణ
మయ్యారు. ప్రస్తుతం ముగించిన దైవ కార్యాన్ని చేయ
టానికి దైవానుగ్రహం కలగాలని దీవించి వీళ్ళను దేవునికి
అప్పగించింది యిక్కడే.
27అంతియొకయకు వచ్చాక సంఘాన్ని పిలిచి
దేవుడు తమ ద్వారా చేసినవన్నీ చెప్పారు. యూదులు
కాని వాళ్ళు కూడా తనను నమ్మేటట్లు దేవుడు ద్వారా
లను ఏ విధంగా తెరిచాడో చెప్పారు. 28వాళ్ళు అక్క
డున్న శిష్యులతో చాలా కాలం గడిపారు.

యెరూషలేములో సమావేశం

15 కొందరు యూదయనుండి అంతియొకయకు
వచ్చి అక్కడున్న సోదరులకు, "సున్నతి అనే
మోషే ఆచారాన్ని పాటిస్తే తప్ప మీకు రక్షణ లభిం
చదు" అని బోధించారు. 2ఈ కారణంగా పౌలు, బర్నబా
వాళ్ళతో తీవ్రమైన వాదనలు, చర్చలు చేసారు.
అపొస్తలుల్ని ఈ విషయాన్ని గురించి సంప్రదించాలనే
ఉద్దేశ్యంతో పౌలును, బర్నబాను, మరి కొంతమందిని
యెరూషలేమునకు పంపాలనే నిర్ణయం జరిగింది.
3అక్కడున్న సంఘం వీళ్ళకు వీడ్కోలు యిచ్చింది.
వీళ్ళు ఫొనీషియ, సమరయ పట్టణాల ద్వారా
ప్రయాణం చేస్తూ యూదులు కాని వాళ్ళలో వచ్చిన

మార్పును గురించి అక్కడి వాళ్ళకు చెప్పారు. ఇది
సోదరులందరికీ చాలా ఆనందం కలిగించింది. 4వీళ్ళు
యెరూషలేము చేరగానే సంఘము, అపొస్తలులు,
పెద్దలు అంతా కలిసి వీళ్ళకు స్వాగతం యిచ్చారు.
పౌలు, బర్నబా దేవుడు తమ ద్వారా చేసిన వాటిని
వాళ్ళకు చెప్పారు. 5పరిసయ్యుల తెగకు చెందిన
కొందరు భక్తులు లేచి, "యూదులు కాని వాళ్ళు
తప్పక సున్నతి చేసుకోవాలి. మోషే ధర్మశాస్త్రాన్ని
పాటించాలి" అని అన్నారు.
6అపొస్తలులు, పెద్దలు కలిసి ఈ విషయాన్ని
పరిశీలించారు. 7ఎన్నో చర్చలు జరిగాక పేతురు లేచి
యిలా అన్నాడు: "సోదరులారా! యూదులు కాని
వాళ్ళు నా నోటి నుండి సువార్త విని విశ్వాసులు కావా
లని చాలా కాలం క్రిందటే దేవుడు మనందరి నుండి
నన్నెన్నుకొన్నట్లు మీకు తెలుసు. 8మానవుల మనస్సు
తెలిసిన దేవుడు, మనకిచ్చినట్లే పవిత్రాత్మను వాళ్ళకు
కూడా యిచ్చి వాళ్ళను అంగీకరించినట్లు మనకు
తెలియ చేసాడు. 9మనకు, వాళ్ళకూ వ్యత్యాసం చూప
లేదు. వాళ్ళు విశ్వసించారు. కనుక వాళ్ళ హృదయా
లను పవిత్రం చేసాడు. 10మరి అలాంటప్పుడు బరువైన
ఈ కాడిని శిష్యుల మెడపై ఎందుకు పెడ్తున్నారు?
ఈ బరువును మనము, మన పెద్దలు కూడా మోయలేక
పోయాము కదా! దేవుడు కోప్పడుతాడో లేదో చూడా
లని ఉందా? 11యేసు ప్రభువు దయతో మనము,
వీళ్ళు కూడా రక్షింప బడుతామని నమ్ముతున్నాము."
12సభలో ఉన్న వాళ్ళందరూ నిశ్శబ్దం వహించారు.
బర్నబా, పౌలు యూదులు కాని వాళ్ళలో దేవుడు
తమ ద్వారా చేసిన మహిమల్ని గురించి, అద్భుతాల్ని
గురించి, చెప్పగా వాళ్ళు విన్నారు. 13పౌలు, బర్నబా
మాట్లాడటం ముగించాక యాకోబు ఈ విధంగా
అన్నాడు: "సోదరులారా! నా మాటలు వినండి!
14దేవుడు మొదట్లో యూదులు కాని వాళ్ళపట్ల తన
అభిమానాన్ని చూపి వాళ్ళనుండి కొందర్ని ఎన్నుకొని
తన ప్రజగా ఎలా చేసుకొన్నాడో సీమోను మనకు
వివరించి చెప్పాడు. 15ఈ సంఘటనను ప్రవక్తలు ఈ
వాక్యాల్లో సరిగ్గా వర్ణించారు:

16 'కూలి పోయిన దావీదు యింటిని పునః
నిర్మిస్తాను! ఆ శిథిలాలతో క్రొత్త యింటిని
నిర్మిస్తాను!
17 మిగతా వాళ్ళంతా ప్రభువును వెతుకు
తారు! నేనెన్నుకొన్న యూదులుకాని
ప్రజలు కూడా వెతుకుతారు,
ఆమోసు *9:11-12*

18 అని ప్రభువు చాలా కాలం క్రిందటే తెలియ
చేసాడు.'

19"దేవుడు యూదులు కాని వాళ్ళను కూడా అంగీ
కరించాడు కాబట్టి, దేవుని వైపు మళ్ళుతున్న వాళ్ళ
మనస్సుకు కష్టం కలిగించ కూడదని నా అభిప్రాయం.
20-21కాని తరతరాలనుండి మోషే ధర్మశాస్త్రాన్ని ప్రతి
పట్టణంలో ప్రకటిస్తూ, వాటిని ప్రతి విశ్రాంతి రోజు
సమాజ మందిరాల్లో చదివారు కాబట్టి,

విగ్రహాలకు నైవేద్యం పెట్టిన ఆహారం ముట్ట
రాదని, పరస్త్రీని కామించకూడదని, గొంతు
నులిమి చంపిన జంతువుల మాంసం ముట్ట
రాదని, జంతువుల రక్తాన్ని తినరాదని
వాళ్ళకు మనం వ్రాయాలి."

యూదులు కాని భక్తులకు లేఖ

22అపొస్తలులు, పెద్దలు, సంఘసభ్యులు, అంతా
కలిసి సంఘంనుండి కొందర్ని ఎన్నుకొని పౌలు, బర్న
బాతో సహా వాళ్ళను అంతియొకయకు పంపారు.
సోదరుల్లో ముఖ్యులైన బర్సబ్బా అని పిలువబడే
యూదాను, సీలను ఎన్నుకొని 23వాళ్ళవెంట ఈ
లేఖను పంపారు: మీ సోదరులైన అపొస్తలులనుండి,
పెద్దలనుండి, అంతియొకయ, సిరియ, కిలికియ
పట్టణాల్లోని యూదులుకాని సోదరులకు, శుభం!

ప్రియ సహోదరులారా!
24మా అనుమతి లేకుండా మాలో కొందరు
అక్కడికి వచ్చి తమ మాటల్తో మీలో అశాంతి
కలిగించి మీ మనస్సుల్ని పాడుచేసారని
విన్నాము. 25మా ప్రియమిత్రులైన బర్నబాతో,
పౌలుతో కొందర్ని మీ వద్దకు పంపాలని
మేమంతా కలిసి నిర్ణయించాము. 26వీళ్ళు మన
యేసుక్రీస్తు ప్రభువు కోసం తమ ప్రాణాల్ని
తెగించిన వాళ్ళు. 27అందువల్ల, మేము వ్రాస్తు
న్నవి తమ నోటిద్వారా మీకు తెలపాలని
యూదాను, సీలను, పంపుతున్నాము. 28ఈ
నియమాల్నితప్ప మిగతా నియమాల్ని మీపై
మోపటం భావ్యంకాదని పవిత్రాత్మకు, మాకు
అనిపించింది:

29 విగ్రహాలకు నైవేద్యం పెట్టిన ఆహారాన్ని,
గొంతునులిమి చంపిన జంతువుల
మాంసాన్ని, జంతువుల రక్తాన్ని ముట్ట
కండి. పరస్త్రీని వాంఛించకండి.

ఇలా వీటికి దూరంగా ఉండటంవల్ల మీలో సత్ప్రవర్తన
కలుగుతుంది.
వీడ్కోలు.
30వాళ్ళు సెలవు తీసుకొని అంతియొకయకు
వెళ్ళారు. యేసు భక్తులందర్ని పిలిచి వాళ్ళకి లేఖ

నిచ్చారు. 31ప్రోత్సాహపరిచే ఈ లేఖను చదివి ప్రజలు
చాలా ఆనందించారు. 32యూదా, సీల కూడా ప్రవక్తలు
కాబట్టి ఆ ఊరి సోదరులతో చాలా సేపు మాట్లాడి
వాళ్ళను ప్రోత్సాహపరిచి ఆధ్యాత్మికంగా బలపరిచారు.
33వాళ్ళక్కడ కొద్దిరోజులు గడిపారు. ఆ తదుపరి
అక్కడి సోదరులు, ‘శాంతి కలుగుగాక’ అని కోరుతూ
వాళ్ళకు వీడ్కోలు చెప్పారు. వీళ్ళు తమను పంపిన
వాళ్ళ దగ్గరకు తిరిగి వెళ్ళిపోయారు. 34“కాని సీల
అక్కడే ఉండిపోవాలనుకొన్నాడు.”*
35పౌలు, బర్నబా అంతియొకయలో కొద్ది రోజులు
గడిపారు. వీళ్ళు, యింకా అనేకులు కలిసి ప్రభువు
సందేశాన్ని ఉపదేశించి బోధించారు.

పౌలు, బర్నబా విడిపోవటం

36కొంతకాలం తర్వాత పౌలు, బర్నబాతో,
“ప్రభువు సందేశాన్ని ఉపదేశించిన ప్రతి పట్టణానికి,
మనం మళ్ళీ వెళ్దాం. అక్కడి సోదరుల్ని కలుసుకొని
వాళ్ళు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నారో చూసి
వద్దాం” అని అన్నాడు. 37బర్నబా, మార్కు అని పిలువ
బడే యోహానును కూడా తమ వెంట పిలుచుకు
వెళ్దామనుకొన్నాడు. 38కాని తమతో పని చెయ్యకుండా
తమను పంఫూలియలో వదిలి వేసాడు కాబట్టి పౌలు
అతణ్ణి పిలుచుకు వెళ్ళటం మంచిది కాదనుకొన్నాడు.
39బర్నబా, పౌలు మధ్య తీవ్రమైన స్పర్థ కలగటంవల్ల
వాళ్ళు విడిపోయారు. బర్నబా మార్కును తన వెంట
పిలుచుకొని ఓడలో సైప్రసుకు వెళ్ళాడు. 40పౌలు,
సీలను తన వెంట పిలుచుకొని వెళ్ళాడు. అక్కడున్న
సోదరులు అతనికి ప్రభువు అనుగ్రహం కలగాలని
దీవించి ప్రభువుకు అప్పగించారు. 41అతడు సిరియ,
కిలికియ పట్టణాల ద్వారా ప్రయాణం చేసి అక్కడి
సంఘాలను ఆధ్యాత్మికంగా బలపరిచాడు.

పౌలు, సీలల వెంట తిమోతి వెళ్ళటం

16 ఆ తర్వాత పౌలు దెర్బే వెళ్ళి అక్కడి నుండి
లుస్త్రకు వెళ్ళాడు. లుస్త్రలో తిమోతి అనే
పేరుగల ఒక విశ్వాసి ఉండేవాడు. అతని తల్లి భక్తిగల
యూదురాలు; తండ్రి గ్రీసు దేశస్థుడు. 2లుస్త్ర,
ఈకొనియ పట్టణాల్లో నివసించే సోదరుల్లో తిమోతి
మంచి పేరు తెచ్చుకున్నాడు. పౌలు అతణ్ణి తన వెంట
పిలుచుకు వెళ్దామనుకొన్నాడు. 3తిమోతి తండ్రి గ్రీసు
దేశస్థుడని ఆ ప్రాంతంలో నివసించే యూదులందరికి
తెలుసు. కాబట్టి అతనికి సున్నతి చేయించాడు. 4అపొ
స్తలులు, పెద్దలు యెరూషలేములో నిర్ణయించిన నియ
మాల్ని, వాళ్ళు ప్రతి పట్టణానికి వెళ్ళి ప్రజలకు తెలియ
చేసి, వాటిని పాటించుమని చెప్పారు. 5తద్వారా
సంఘాల్లో భక్తి అభివృద్ధి చెందింది. రోజు రోజుకూ
ఆ సంఘాల సంఖ్య పెరుగుతూ వచ్చింది.

పౌలుకు దివ్యదర్శనం కలగటం

6వాళ్ళు ఆసియ ప్రాంతాలకు వెళ్ళి ఈ సందేశాన్ని
బోధించాలనుకొన్నారు. కాని పరిశుద్ధాత్మ వాళ్ళను
ఆపాడు. కనుక, వాళ్ళు ఫ్రుగియ, గలతీయలలోని
ప్రతి గ్రామానికి వెళ్ళారు. 7ముసియ పొలిమేరలకు
వచ్చాక బితూనియకు వెళ్ళటానికి ప్రయత్నించారు.
కాని యేసు ఆత్మ అందుకు అంగీకరించలేదు. 8ఆ
కారణంగా వాళ్ళు ముసియ దాటి త్రోయకు వెళ్ళారు.
9మాసిదోనియ ప్రాంతంవాడొకడు,“మాసిదోనియకు
వచ్చి మమ్మల్ని రక్షించండి” అని వేడుకొన్నట్లు ఆ
రాత్రి పౌలుకు ఒక దర్శనం కలిగింది. 10పౌలుకు దర్శనం
కలిగాక మాసిదోనియ నివాసులకు సువార్త ప్రకటించ
టానికి దేవుడు మమ్మల్ని ఎన్నుకొన్నాడని గ్రహించి
తక్షణమే మేము అక్కడికి వెళ్ళటానికి సిద్ధం
అయ్యాము.

లూదియ భక్తురాలు కావటం

11‘త్రోయ’ నుండి సముద్ర ప్రయాణం చేసి నేరుగా
సమొత్రాకేకు వెళ్ళి మరుసటి రోజు నెయపొలి చేరు
కొన్నాము. 12అక్కడి నుండి ప్రయాణమై రోము
సామ్రాజ్యంలోని ఫిలిప్పీకి వెళ్ళాం. ఫిలిప్పీ మాసిదోని
యలోని ప్రాంతంలో చాలా ముఖ్యమైన పట్టణం.
మేము ఆ పట్టణంలో చాలా రోజులు గడిపాము.
13ఒక విశ్రాంతి రోజున ప్రార్థనలు చేయటానికి
స్థలం దొరుకుతుందని ఆశిస్తూ ఊరి బయట ఉన్న
నది దగ్గరకు వెళ్ళాము. అక్కడికి వచ్చిన ఆడవాళ్ళతో
కూర్చొని మాట్లాడటం మొదలుపెట్టాము. 14మా
మాటలు వింటున్న ఒకావిడ పేరు ‘లూదియ.’ ఈవిడ
తుయతైర గ్రామానికి చెందింది. ఊదారంగు పొడిని
వ్యాపారం చేసే ఈ లూదియ భక్తురాలు. దేవుడు
ఆవిడ మనస్సును మార్చి పౌలు సందేశం వినేటట్లు
చేసాడు.
15ఆమె, ఆమె యింట్లో ఉన్న వాళ్ళంతా
బాప్తిస్మము పొందాక మమ్మల్ని యింటికి ఆహ్వానిం
చింది. “నేను నిజంగా ప్రభువు భక్తురాలననే నమ్మకం
మీలో ఉన్నట్లయితే వచ్చి మా యింట్లో ఉండండి”
అని మమ్మల్ని వేడుకొని చాలా బలవంతం చేసింది.

పౌలు మరియు సీల కారాగారంలో

16ఒకసారి మేము ప్రార్థనా స్థలానికి వెళ్తుండగా ఒక
బానిస పిల్ల కనిపించింది. ఆమెకు సోదె చెప్పే శక్తిగల
‘పుతోను’ అనే ఒక దయ్యము పట్టివుంది. ఆమె సోదె
చెప్పటం వల్ల ఆమె యజమానులు చాలా డబ్బు

కాని … పోవాలనుకొన్నాడు కొన్ని ప్రతులు 34వ వాక్యాన్ని చేర్చాయి.

గడించారు. 17ఆమె పౌలును, మమ్మును అనుసరిస్తూ,
“వీళ్ళు సర్వోన్నతుడైన దేవుని సేవకులు. రక్షణకు
దారి చూపుతున్నారు” అని బిగ్గరగా కేక పెట్టేది. 18ఇలా
చాలా రోజులు చేసింది. చివరకు పౌలు విసుగు చెంది
వెనక్కి తిరిగి ఆమెలో ఉన్న దయ్యంతో, “యేసు
క్రీస్తు పేరిట ఆమెను వదిలి పొమ్మని ఆజ్ఞాపిస్తున్నాను”
అని అన్నాడు. వెంటనే దయ్యం ఆమెను వదిలివేసింది.
19ఆ బానిస పిల్ల యజమానులు తాము డబ్బు
చేసుకొనే ఆశ నశించిందని గ్రహించి పౌలును, సీలను
బంధించారు. 20వాళ్ళను బహిరంగంగా రోము సైనికాధి
కారులముందుకు పిలుచుకువచ్చి,“వీళ్ళు యూదులు.
మన పట్టణంలో అలజడి లేపుతున్నారు. 21రోము
పౌరులుగా మనము ఆచరించలేని ఆచారాలను వాళ్ళు
మనకు చెబుతున్నారు. వాటిని అంగీకరించటం కూడా
న్యాయం కాదు” అని అన్నారు. 22ప్రజల గుంపు పౌలు,
సీలల మీద పడింది. అధికారులు వాళ్ళ దుస్తుల్ని
చింపి కొట్టమని ఆజ్ఞాపించారు. 23చావకొట్టి, వాళ్ళను
చెరసాలలో పడవేస్తూ, “వీళ్ళను జాగ్రత్తగా కాపలా
కాయండి” అని ఆ చెరసాల అధికారితో చెప్పారు.
24కనుక ఆ చెరసాల అధికారి వాళ్ళ కాళ్ళను బొండ
కొయ్యకు గల రంధ్రాల్లో బిగించి లోపలి గదిలో
పడవేసాడు.
25అర్ధరాత్రి వేళ పౌలు, సీల ప్రార్థనలు చేస్తూ,
దైవకీర్తనలు పాడుతుండగా ఇతర బందీలు వింటు
న్నారు. 26అకస్మాత్తుగా ఒక పెద్ద భూకంపం వచ్చింది.
దానితో చెరసాల పునాదులు కదిలి పోయాయి.
వెంటనే చెరసాల తలుపులన్నీ తెరుచుకున్నాయి.
వీళ్ళకు కట్టిన కట్లు తెగిపొయ్యాయి. 27చెరసాల
అధికారి మేలుకొని చెరసాల తలుపులు తెరచి ఉండటం
చూసి నేరస్థులు అందరు తప్పించుకు పోయారనుకొని
కత్తి దూసి తనను తాను చంపుకోబోయాడు. 28కాని
పౌలు, ‘హాని చేసుకోవద్దు! మేమంతా యిక్కడే
ఉన్నాము’ అని బిగ్గరగా అన్నాడు.
29ఆ అధికారి దీపాలు తెప్పించి లోపలికి పరుగెత్తి
కొంటూ వెళ్ళి వణకుతూ పౌలు, సీలల కాళ్ళ మీద
పడ్డాడు. 30ఆ తరువాత వాళ్ళను బయటికి పిలుచుకు
వచ్చి, “అయ్యా! నేను రక్షణ పొందాలంటే ఏమి
చేయాలి?” అని అడిగాడు.
31వాళ్ళు, “యేసు ప్రభువును నమ్ము! నీకు, నీ
యింట్లోని వాళ్ళకందరికీ రక్షణ లభిస్తుంది” అని సమా
ధానం చెప్పారు. 32ఆ తరువాత వాళ్ళు ప్రభువు
సందేశాన్ని అతనికి, అతని యింట్లోని వాళ్ళకందరికీ
చెప్పారు. 33ఆ అధికారి, ఆ రాత్రివేళ వాళ్ళను పిలుచుకు
వెళ్ళి గాయాలను కడిగాడు. వెంటనే అతడు, అతని
యింట్లోని వాళ్ళు బాప్తిస్మము పొందారు. 34ఆ
తరువాత అతడు వాళ్ళను తన యింటికి పిలుచుకు
వెళ్ళి వాళ్ళకు భోజనం పెట్టాడు. అతడు, అతని
యింట్లోని వాళ్ళు తాము దేవుణ్ణి విశ్వసించటం
మొదలు పెట్టినందుకు చాలా ఆనందించారు.
35తెల్లవారగానే న్యాయాధికారులు తమ భటుల్ని
చెరసాల అధికారి దగ్గరకి పంపి వాళ్ళను విడుదల
చేయుమని ఆజ్ఞాపించారు.
36“నిన్ను, సీలను విడుదల చేయుమని న్యాయాధి
కారులు సెలవిచ్చారు. మీరిక వెళ్ళొచ్చు, క్షేమంగా
వెళ్ళండి!” అని చెరసాల అధికారి అన్నాడు.
37కాని పౌలు వాళ్ళతో, “మేము రోము పౌరులమైనా
విచారణ జరుపకుండా ప్రజల ముందు మమ్మల్ని
కొరడా దెబ్బలు కొట్టారు. కారాగారంలో పడవేసారు.
కాని యిప్పుడు రహస్యంగా పంపి వేయాలని చూస్తు
న్నారు. వీల్లేదు, స్వయంగా వచ్చి మమ్మల్ని విడుదల
చేయుమని అధికారులతో చెప్పండి” అని అన్నాడు.
38భటులు ఈ వార్త అధికారులకు తెలియజేసారు.
వాళ్ళు పౌలు, సీలలు రోము పౌరులని విని భయపడి
పోయారు. 39అందువల్ల అధికారులు వాళ్ళ దగ్గరకు
వెళ్ళి తమ తప్పు క్షమించుమని వేడుకొన్నారు.
వాళ్ళను ఊరి బయటకు పిలుచుకు వెళ్ళి, దయ
ఉంచి తమ ఊరు విడిచి వెళ్ళమని వాళ్ళను కోరారు.
40పౌలు, సీలలు కారాగారంనుండి లూదియ యింటికి
వెళ్ళారు. అక్కడున్న సోదరులను కలుసుకొని వాళ్ళలో
విశ్వాసం పెరిగే విధంగా మాట్లాడి వెళ్ళి పోయారు.

థెస్సలొనీకలో

17 వాళ్ళు ‘అంఫిపొలి’, ‘అపోల్లొనియ’, పట్టణాల
ద్వారా ప్రయాణం చేసి థెస్సలొనీక అనే
పట్టణం చేరుకున్నారు. అక్కడ ఒక యూదుల సమాజ
మందిరం ఉంది. 2అలవాటు ప్రకారం పౌలు ఆ సమాజ
మందిరానికి వెళ్ళాడు. అక్కడ మూడు శనివారాలు
గడిపాడు. వాళ్ళతో యూదుల లేఖనాలు చెప్పి, విష
యాలు తర్కించాడు. 3క్రీస్తు చనిపోవలసిన అవసరం,
బ్రతికి రావలసిన అవసరం ఉందని వాళ్ళకు అర్థమయ్యే
టట్లు చెప్పాడు. ఈ విషయాన్ని లేఖనాలుపయోగించి
ఋజువు చేసాడు. “నేను చెబుతున్న ఈ యేసే క్రీస్తు!”
అని వాళ్ళకు నచ్చ చెప్పాడు. 4తద్వారా కొందరు
సమ్మతించి పౌలు, సీలల పక్షము చేరి పోయారు.
దైవ భీతిగల చాలా మంది గ్రీకులు, ముఖ్యమైన స్త్రీలు
వీళ్ళ పక్షం చేరిపోయారు.
5ఇది గమనించి యూదులు అసూయ పడ్డారు.
సంతలో ఉన్న పనిలేని వాళ్ళను కొందర్ని సమావేశ
పరచి పట్టణంలో అల్లర్లు మొదలు పెట్టారు. పౌలు,
సీలలను ప్రజల ముందుకు లాగాలనుకొని అంతా కలిసి
యాసోను యింటి మీద పడ్డారు. 6వాళ్లు అక్కడ కని
పించక పొయే సరికి యాసోన్ను, మరి కొందరు
సోదరుల్ని పట్టణపు అధికారుల ముందుకు తీసుకొని
వచ్చి, “ప్రపంచాన్నే కలవరపరచిన ఈ మనుష్యులు

ఇప్పుడిక్కడికి వచ్చారు. 7వీళ్ళకు యాసోను తన
యింట్లో ఆతిథ్యమిచ్చాడు. వీళ్ళంతా చక్రవర్తి నియ
మాల్ని అతిక్రమిస్తూ యేసు అనే మరొక రాజున్నా
డంటున్నారు” అని కేకలు వేసారు.
8ఈ మాటలు విని అక్కడున్న ప్రజలు, అధికారులు
రేకెత్తి పోయారు. 9ఆ తర్వాత యాసోనుతో, మిగతా
వాళ్ళందరితో పత్రాన్ని వ్రాయించుకొని వాళ్ళను
వదిలి వేసారు.

బెరయలో

10అర్థరాత్రి కాగానే సోదరులు పౌలు, సీలలను
బెరయ అనే పట్టణానికి పంపించారు. బెరయకు వచ్చిన
వాళ్ళు యూదుల సమాజ మందిరానికి వెళ్ళారు. 11థెస్స
లొనీక వాళ్ళకన్నా బెరయ వాళ్ళు మర్యాద కల వాళ్ళు.
వాళ్ళు దైవ సందేశాన్ని శ్రద్ధతో వినేవాళ్ళు. ప్రతీరోజు
పవిత్ర గ్రంథాలు చదివి, ఆ సందేశంలోని నిజానిజాలు
పరిశీలించే వాళ్ళు. 12చాలామంది యూదులు విశ్వాసు
లైయ్యారు. వాళ్ళలాగే ముఖ్యమైన గ్రీకు స్త్రీలు, పురు
షులు కూడా విశ్వాసులైయ్యారు. 13పౌలు దైవ సందే
శాన్ని బెరయలో కూడా ఉపదేశిస్తున్నాడని థెస్సలొనీక
లోని యూదులకు తెలిసింది. వాళ్ళు అక్కడికి వెళ్ళి
ప్రజలను పురికొలిపి, వాళ్ళలో అల్లర్లు రేకెత్తించారు.
14వెంటనే సోదరులు పౌలును సముద్ర తీరానికి
పంపారు. సీల, తిమోతి బెరయలోనే ఉండి పోయారు.
15పౌలుతో వెళ్ళిన వాళ్ళు అతనితో కలిసి ఏథెన్సుదాకా
వెళ్ళారు. సీలను, తిమోతిని అయినంత త్వరలో రమ్మ
నమని పౌలు వాళ్ళ ద్వారా కబురు పంపాడు. ఈ
వార్తతో వాళ్ళు తిరిగి బెరయకు వెళ్ళిపోయారు.

ఏథెన్సులో

16పౌలు ఏథెన్సులో వాళ్ళ కోసం ఎదురు చూస్తూ
కొద్ది రోజులు ఆగిపొయ్యాడు. ఆ పట్టణం విగ్రహాలతో
నిండి ఉండటం గమనించి అతని ఆత్మ క్షోభించింది.
17అందువల్ల సమాజ మందిరంలో సమావేశమయ్యే
యూదులతో, దైవ భీతిగల యూదులు కాని ప్రజ
లతో, సంతకు వచ్చి పోయే ప్రజలతో ప్రతి రోజూ
మాట్లాడేవాడు. 18ఎపికూరీయులు అని అనబడే
కొందరు తత్వజ్ఞులు, స్తోయికులు అనబడే కొందరు
తత్వజ్ఞులు అతనితో తర్కించారు.
“ఆ వదరబోతు ఏమంటున్నాడు?” అని కొందరు
అన్నారు. “ఇతర దేవుళ్ళను గురించి ప్రబోధిస్తున్న
ట్లుంది” అని మరి కొందరు అన్నారు. పౌలు యేసును
గురించి, ఆయన బ్రతికి రావటాన్ని గురించి ప్రక
టించటం వల్ల అతణ్ణి వాళ్ళిలా విమర్శించారు. 19వాళ్ళు
అతనిని పట్టుకొని అరేయొపగు సభకు పిలుచుకు
వచ్చారు. “నీవు చెబుతున్న ఈ క్రొత్త బోధన ఏమిటో
మేము తెలుసుకో వచ్చా?” అని కొందరు అడిగారు.
20“మీరు చిత్రమైన విషయాలు మా చెవుల్లో వేసారు.
వాటి అర్థం మాకు చెప్పండి” అని మరి కొందరడిగారు.
21ఏథెన్సు ప్రజలు, ఆ పట్టణంలో నివసించే పరదేశీ
యులు, తమ కాలాన్నంతా కొన్ని సిద్ధాంతాలను చెప్ప
టంలోనో లేక వినటంలోనో గడిపే వాళ్ళు. మరే
పని చేసే వాళ్ళు కాదు.
22పౌలు అరేయొపగు సభలో నిల్చొని, “ఏథెన్సు
ప్రజలారా! మీరు అన్ని విషయాల్లో చాలా నిష్టగా
ఉన్నారు. ఇది నేను గమనించాను. 23నేను మీ పట్టణ
మంతా పర్యటించాను. మీరు పూజించే వాటిని
చూసాను. అంతేకాదు సాంబ్రాణి వేసే ఒక బలిపీఠం
మీద, ‘తెలియని దేవునికి’ అని వ్రాయబడి ఉండటం
చూసాను. అందువల్ల మీకు తెలియకున్నా మీరు
పూజించే ఆ దేవుణ్ణి గురించి ప్రకటించబోతున్నాను.
24ఈ ప్రపంచాన్ని, దానిలో ఉన్న ప్రతి వస్తువును
సృష్టించిన దేవుడు; ఆకాశానికి, భూమికి ప్రభువైనటు
వంటి దేవుడు, మానవులు కట్టిన మందిరాల్లో నివ
సించడు. 25మానవులు దేవుని కోసం చేయగలిగిందేదీ
లేదు. జీవి పీల్చుకొనే గాలిని, కావలసిన ప్రతీ వస్తువును
యిచ్చిన దేవునికి మానవుని సేవలు కావాలా?
26ఆయన ఒక్క మనుష్యునితో మానవులందర్ని
సృష్టించి వాళ్ళు ఈ ప్రపంచమంతా నివసించేటట్లు
చేసాడు. వాళ్ళ కోసం ఒక కాలాన్ని నియమించాడు.
ఏ దేశపు ప్రజలు ఎక్కడ నివసించాలో ఆ స్థలాన్ని,
కాలాన్ని సరిగ్గా నియమించాడు. 27మానవులు తనను
వెతకాలనీ, గ్రుడ్డివాడు తడిమినట్టు తడిమి తనను కను
గొనే అవకాశం వాళ్ళకు కలిగించాలనీ యిలా చేసాడు.
కాని నిజానికి ఆయన ఎవ్వరికీ దూరంగాలేడు:

28 ‘మనం ఆయనలో జీవిస్తున్నాం
ఆయనలో కదులుతున్నాం.
ఆయన కారణంగా మనం ఉన్నాం’

మీలోని కొందరు కవులు చెప్పినట్లు:

‘మనం ఆయన సంతానం.’

29మనం దేవుని సంతానం కదా! అలాంటప్పుడు,
దేవుడు బంగారంతోకాని లేక వెండితోకాని, లేక రాతితో
కాని చేయబడిన విగ్రహంలాంటి వాడని మనం ఎట్లా
అనగలం? ఆయన మానవుడు తన కల్పనతో, కళతో
సృష్టించిన విగ్రహంలాంటివాడుకాడు. 30గతంలో మాన
వుని అజ్ఞానం పట్ల ఆయన చూసీ చూడనట్లు ప్రవ
ర్తించాడు. కాని యిప్పుడు ప్రతి ఒక్కణ్ణీ మారు మనస్సు
పొందుమని ఆజ్ఞాపిస్తున్నాడు. 31ప్రపంచంలో ఉన్న
ప్రతీ వ్యక్తిపై న్యాయమైన తీర్పు చెప్పనున్న రోజును
నిర్ణయించాడు. ఎవని ద్వారా తీర్పు చెప్పనున్నాడో
ఆయన్ని నియమించాడు. ఆయన్ని బ్రతికించితాను
చేయనున్న దాన్ని ప్రజలందరికీ ఋజువు చేసాడు.”

32చనిపోయిన వారు యేసువలె బ్రతికివస్తారన్న విషయం విని కొందరు అతణ్ణి హేళన చేసారు. మరి కొందరు, “ఈ విషయాన్ని గురించి మాకింకా వినాలని ఉంది” అని అన్నారు. 33పరిస్థితులు యిలా అవటం వల్ల పౌలు ఆ సభనుండి వెళ్ళిపొయ్యాడు. 34కొందరు విశ్వాసులై పౌలును అనుసరించారు. వాళ్ళలో అరేయొ పగు అను సభకు సభ్యత్వం ఉన్న దియొనూసియు అనేవాడు, దమరి అనే స్త్రీ మొదలగు వాళ్ళున్నారు.

కొరింథు

18 ఆ తరువాత పౌలు ఏథెన్సు వదిలి కొరింథుకు వెళ్ళాడు. 2అక్కడ అకుల అనే యూదుణ్ణి కలుసుకొన్నాడు. ఇతని స్వగ్రామం పొంతు. క్లౌదియ యూదులందర్నీ రోము నగరం వదిలి వెళ్ళుమని ఆజ్ఞాపించటంవలన అకుల ఇటలీ నుండి తన భార్య ప్రిస్కిల్లతో కలిసి ఈ మధ్య యిక్కడికి వచ్చాడు. పౌలు వాళ్ళను చూడటానికి వెళ్ళాడు. 3తనలాగే వాళ్ళు కూడా గుడారాలు చేసి జీవించే వాళ్ళు కనుక వాళ్ళతో కలిసిఉండి పని చేసాడు. 4ప్రతి విశ్రాంతి రోజూ సమాజ మందిరాల్లో తర్కించి యూదుల్ని, గ్రీకుల్ని ఒప్పించ టానికి ప్రయత్నించేవాడు.

5మాసిదోనియ నుండి సీల, తిమోతిలు వచ్చాక పౌలు తన కాలాన్నంతా బోధించటానికి వినియోగిం చాడు. యూదుల సమక్షంలో మాట్లాడి, యేసుప్రభువే క్రీస్తు అని నిరూపించేవాడు. 6కాని యూదులు ఎదురు తిరిగి అతణ్ణి దూషించారు. పౌలు తన నిరసనను వ్యక్త పరుస్తూ తన దుస్తుల్ని దులిపి, “మీరు పొందనున్న శిక్షకు మీరే బాధ్యులు, నేను బాధ్యుణ్ణి కాదు. ఇక మీదట నేను యూదులు కాని వాళ్ళ దగ్గరకు వెళ్తాను” అని అన్నాడు. 7పౌలు సమాజమందిరాన్ని వదిలి ప్రక్క నున్న తీతియు యూస్తు అనే విశ్వాసి యింటికి వెళ్ళాడు. 8యూదుల సమాజమందిరంపై అధికారిగా పని చేస్తున్న క్రిస్పు అనే వ్యక్తీ అతని యింట్లోని వాళ్ళు ప్రభువును విశ్వసించారు. చాలా మంది కొరింథు ప్రజలు పౌలు చెప్పిన వాటిని విని ప్రభువును విశ్వసించి బాప్తిస్మము పొందారు.

9-10ఒక నాటి రాత్రి ప్రభువు పౌలుకు కలలో కని పించి, “ఈ పట్టణంలో నా ప్రజలు చాలా మంది ఉన్నారు. కనుక మౌనం వహించక ధైర్యంగా బోధించు. నేను నీ వెంటే ఉన్నాను. ఎవ్వరూ నీకు ఎదురు తిరగ లేరు. ఏ హానీ చెయ్యలేరు” అని అన్నాడు. 11పౌలు ఒకటిన్నర సంవత్సరాలు అక్కడుండి దైవ సందేశాన్ని వాళ్ళకు బోధించాడు.

12గల్లియో అనే పేరుగల ఒక వ్యక్తి అకయ ప్రాంతా నికి సామంత రాజుగా ఉండేవాడు. అతని కాలంలో యూదులందరూ కలిసి పౌలుకు ఎదురు తిరిగారు. అతణ్ణి న్యాయస్థానం ముందుకు తెచ్చి, 13“ఇతడు మనశాస్త్రానికి విరుద్ధమైన పద్ధతిలో దేవుణ్ణి పూజించు మని ప్రజల్ని ఒత్తిడి చేస్తున్నాడు” అని అతణ్ణి నిందిం చారు. 14పౌలు సమాధానం చెప్పటానికి సిద్ధం అయ్యాడు. ఇంతలో గల్లియో యూదులతో, “మీరు ఘోరమైన నేరాన్ని గురించి కాని, లేక చెడు నడతను గురించి కాని చెప్పదలిస్తే నేను మీ విన్నపం వినటం సమంజసంగా ఉంటుంది. 15కాని మీ ఆరోపణ పదాలను గురించి, పేర్లను గురించి, మీ శాస్త్రాల్ని గురించి కాబట్టి మీలో మీరు తీర్మానం చేసుకోండి. 16అలాంటి వాటిపై నేను తీర్పు చెప్పను” అని అంటూ వాళ్ళను న్యాయ స్థానం నుండి తరిమి వేసాడు.

17వాళ్ళు యూదుల సమాజమందిరానికి పెద్ద అయినటువంటి సోస్తెనేసును పట్టకొని అతణ్ణి న్యాయ స్థానం ముందుకొట్టారు. అయినా గల్లియో తనకు సంబంధం లేనట్టు వూరుకొన్నాడు.

అంతియొకయకు తిరిగి వెళ్ళటం

18పౌలు కొరింథులో కొంతకాలం ఉన్నాడు. ఆ తర్వాత అక్కడున్న సోదరుల్ని వదిలి, ప్రిస్కిల్లను, అకులను తన వెంట పిలుచుకొని ఓడలో సిరియ దేశానికి ప్రయాణమయ్యాడు. ప్రయాణానికిముందు తాను మ్రొక్కుబడి తీర్చుకోవటానికి కెంక్రేయలో తన వెంట్రుకలు కత్తిరించు కున్నాడు. 19వాళ్ళు ఎఫెసు చేరుకున్నారు. అక్కడ పౌలు ప్రిస్కిల్లను వదిలి తానొ క్కడే సమాజమందిరానికి వెళ్ళి యూదులతో తర్కిం చాడు. 20వాళ్ళు అతణ్ణి తమతో మరికొన్ని రోజులుం డుమని అడిగారు. అతడు వీల్లేదన్నాడు. 21కాని వెళ్ళే ముందు, “దేవుని చిత్తమైతే మళ్ళీ వస్తాను” అని వాళ్ళతో చెప్పి అక్కడినుండి ఓడలో ప్రయాణం చేసాడు.

22అతడు కైసరియ తీరాన్ని చేరుకొని అక్కడి నుండి యెరూషలేము వెళ్ళాడు. అక్కడున్న సంఘానికి శుభాకాంక్షలు తెలిపి అక్కడినుండి అంతియొకయకు వెళ్ళాడు. 23అంతియొకయలో కొద్ది రోజులు గడిపి అక్కడినుండి ప్రయాణమై గలతియ, ఫ్రుగియ ప్రాంతాల్లో పర్యటన చేసి, ఆయా ప్రాంతాల్లో ఉన్న విశ్వాసుల్లో విశ్వాసం అభివృద్ధి చెందేటట్లు చేసాడు.

అపొల్లో ఎఫెసులో

24ఇది యిలా ఉండగా అపొల్లో అనే యూదుడు ఎఫెసు పట్టణానికి వెళ్ళాడు. అపొల్లో స్వగ్రామం అలె క్సంద్రియ. ఇతడు గొప్ప పండితుడు. యూదుల శాస్త్రాల్లో ఆరితేరినవాడు. 25ప్రభువు మార్గాన్ని గురించి ఉపదేశం పొందినవాడు. యేసును గురించి సక్రమంగా గొప్ప ఉత్సాహంతో బోధించాడు. కాని బాప్తిస్మము విషయంలో అతనికి యోహాను బోధించిన విషయాలు మాత్రమే తెలుసు. 26అతడు యూదుల సమాజ మంది

రంలో ధైర్యంగా మాట్లాడటం మొదలు పెట్టాడు.
ప్రిస్కిల్ల, అకుల యితని బోధన విని అతణ్ణి తమ
యింటికి పిలిచి దైవ మార్గాన్ని గురించి అతనికి యింకా
విశదంగా చెప్పారు. 27అపొల్లో అకయ ప్రాంతానికి
వెళ్ళాలనుకొన్నాడు. సోదరులు అతని ఉద్దేశాన్ని బల
పరిచారు. అకయ ప్రాంతాల్లో ఉన్న శిష్యులకు ఉత్తరం
వ్రాసి యితనికి స్వాగతం చెప్పుమని అడిగారు. అతడు
వెళ్ళి, దైవానుగ్రహంవల్ల యేసును విశ్వసించిన
వాళ్ళకు చాలా సహాయం చేసాడు. 28ప్రజలందరి
ముందు యూదులతో తీవ్రమైన వాద వివాదాలు చేసి,
వాళ్ళను ఓడించి శాస్త్రాల ద్వారా యేసుప్రభువే క్రీస్తు
అని రుజువు చేసాడు.

19 అపొల్లో యింకా కొరింథులోనే ఉన్నాడు.
పౌలు భూమార్గం ద్వారా ప్రయాణం చేసి
ఎఫెసు చేరుకున్నాడు. అక్కడ కొంత మంది శిష్యుల్ని
కలుసుకొని 2వాళ్ళతో, "మీరు విశ్వసించిన పిదప
పవిత్రాత్మను పొందారా?" అని అడిగాడు.
వాళ్ళు, "లేదండి! పవిత్రాత్మ ఉన్నాడనేది కూడా
మేము వినలేదు" అని సమాధానం చెప్పారు.
3పౌలు, "మీరు ఎలాంటి బాప్తిస్మం పొందారు?"
అని అడిగాడు.
"యోహాను బాప్తిస్మం" అని వాళ్ళు చెప్పారు.
4పౌలు, "యోహాను మారుమనస్సుకు సంబంధిం
చిన బాప్తిస్మము నిచ్చాడు. అతడు, తన తర్వాత
రానున్న వాణ్ణి, అంటే యేసును నమ్ముమని ప్రజలకు
బోధించాడు కదా!" అని అన్నాడు.
5ఇది విన్నాక వాళ్ళు యేసు ప్రభువు పేరిట
బాప్తిస్మము పొందారు. 6పౌలు తన చేతుల్ని వాళ్ళ
తలలపై ఉంచగానే పరిశుద్ధాత్మ వాళ్ళ మీదికి వచ్చాడు.
వాళ్ళంతా తమకు రాని భాషల్లో మాట్లాడారు. దేవుడు
ప్రేరేపించిన సత్యాలు ప్రకటించారు. 7అక్కడ మొత్తం
పన్నెండు మంది ఉన్నారు.
8పౌలు యూదుల సమాజమందిరానికి మూడు
నెలలు వెళ్ళాడు. దేవుని రాజ్యాన్ని గురించి ధైర్యంగా
వాదించి వాళ్ళను ఒప్పించటానికి ప్రయత్నించాడు.
9కాని కొందరు నమ్మలేదు. తమ పట్టు వదులుకో
లేదు. పైగా ప్రభువు చూపిన మార్గాన్ని బహిరంగంగా
దూషించారు. అందువల్ల పౌలు వాళ్ళను వదిలి,
శిష్యుల్ని తన వెంట పిలుచుకు వెళ్ళాడు. అతడు,
తురన్ను ఉపన్యాసశాలలో ప్రతి రోజూ తర్కించేవాడు.
10ఇలా రెండు సంవత్సరాలు గడిచాయి. ఫలితంగా
ఆసియ ప్రాంతాల్లో నివసిస్తున్న యూదులు, గ్రీకులు
అందరూ ప్రభువు సందేశాన్ని విన్నారు.
11దేవుడు పౌలు ద్వారా ఎన్నో మహాత్కార్యాలు
చేసాడు. 12ప్రజలు అతడు తాకిన జేబు రుమాళ్ళను,
తుండు గుడ్డల్ని తీసుకొని జబ్బుతో ఉన్న వాళ్ళ దగ్గ
రకు వెళ్ళే వాళ్ళు. వాటితో వాళ్ళ జబ్బులు నయ
మయ్యేవి. పట్టిన దయ్యాలు వదిలిపొయ్యేవి.
13చుట్టూ ఉన్న ప్రాంతాలలో తిరిగి దయ్యాల్ని
వదిలిస్తున్న కొందరు యూదులు యేసు ప్రభువు
పేరునుపయోగించి దయ్యాలు పట్టిన వాళ్ళకు నయం
చెయ్యటానికి ప్రయత్నించారు. వాళ్ళు, "పౌలు ప్రకటి
స్తున్న యేసు పేరిట ఆజ్ఞాపిస్తున్నాము. బయటకు
రా!" అని అనే వాళ్ళు. 14స్కెవ అనే యూదుల
ప్రధాన యాజకుడు, అతని ఏడుగురు కుమారులు
యిలా చేసే వాళ్ళు. 15ఒకసారి ఆ దయ్యం, "యేసు
ఎవరో నాకు తెలుసు. పౌలు ఎవరో నాకు తెలుసు.
కాని మీరెవరు?" అని అడిగింది.
16ఆ దయ్యం పట్టిన వాడు వాళ్ళ మీద పడి వాళ్ళను
బాగా కొట్టాడు. వాళ్ళు రక్తం కార్చుకుంటూ ఆ యిల్లు
వదిలి దిగంబరంగా పారిపోయారు. 17ఎఫెసులో నివసి
స్తున్న యూదులకు, గ్రీకులకు ఈ విషయం తెలి
సింది. వాళ్ళందరూ భయపడి యేసు ప్రభువు
నామాన్ని చాలా గౌరవించటం మొదలు పెట్టారు. 18ఇది
జరిగాక చాలామంది తాము చేసిన వాటిని బహిరంగంగా
ఒప్పుకోవటం మొదలు పెట్టారు. 19మంత్ర విద్య
నేర్చిన కొందరు తమ గ్రంథాల్ని తెచ్చి అందరి సమ
క్షంలో వాటిని కాల్చి వేసారు. ఆ తదుపరి వాళ్ళు
తాము కాల్చిన గ్రంథాల వెలగట్టి వాటి వెల సుమారు
యాభై వేల ద్రాక్మాలని* నిర్ణయించారు. 20ఈ విధంగా
ప్రభువు సందేశం బాగా వ్యాపించింది. దాని ప్రభావం
అభివృద్ధి చెందుతూ వచ్చింది. 21ఆ సంఘటనలు
జరిగాక పౌలు మాసిదోనియ, అకయ ప్రాంతాల ద్వారా
యెరూషలేము వెళ్ళాలని పరిశుద్ధాత్మ సహాయంతో
నిశ్చయించుకున్నాడు. అక్కడికి వెళ్ళాక రోము నగ
రాన్ని తప్పక దర్శించాలను కున్నాడు. 22తనకు
సహాయం చేసే వాళ్ళలో యిద్దర్ని మాసిదోనియకు
పంపాడు. వాళ్ళ పేర్లు తిమోతి, ఎరస్తు. అతడు ఆసియ
ప్రాంతంలో మరి కొంత కాలం గడిపాడు.

ఎఫెసులో అల్లర్లు

23ఆ రోజుల్లోనే ప్రభువు చూపిన మార్గాన్ని గురించి
పెద్ద గొడవ జరిగింది 24'దేమేత్రి' అనే ఒక కంసాలి
ఉండేవాడు. ఇతడు అర్తెమి దేవత ఉండే మందిరం
యొక్క ప్రతి రూపాలను వెండితో తయారు చేసి
అమ్మేవాడు. తద్వారా తన క్రింద పని చేసే వాళ్ళకు
చాలినంత పని కల్పించేవాడు. 25తన పనివాళ్ళను,
తనలాంటి వృత్తి చేసే వాళ్ళను సమావేశ పరిచి ఈ
విధంగా అన్నాడు: "అయ్యలారా! మనమీ వ్యాపారంలో
చాలా ధనం గడిస్తున్న విషయం మీకందరికీ తెలుసు.

ద్రాక్మాలు ఒక ద్రాక్మ ఒక రోజు బత్యం. ఇది దేనారాకు
సమానం. దేనారా అనగా సుమారు అర్ధ రూపాయి.

26ఈ పౌలు అనే వాడు ఏం చేస్తున్నాడో మీరు చూస్తు
న్నారు. ఇతడిక్కడ ఎఫెసులో, సుమారు ఆసియ
ప్రాంతాలన్నిటిలో మానవుడు సృష్టించిన విగ్రహాలు
దేవుళ్ళు కాదంటూ చాలా మంది ప్రజల్ని నమ్మించి
తప్పు దారి పట్టిస్తున్నాడన్న విషయం మీరు విన్నారు.
27ఈ కారణంగా మన వ్యాపారానికున్న మంచిపేరు
పోయే ప్రమాదం ఉంది. పైగా అర్తెమి మహాదేవి మంది
రాని కున్న విలువ పోతుంది. ఆసియ ప్రాంతాల్లోనే
కాక ప్రపంచమంతా పూజింపబడుతున్న ఆ దేవత
యొక్క గొప్పతనము కూడా నశించి పోతుంది.”

28ఈ మాటలు విన్న వాళ్ళకు చాలా ఉద్రేకం కలి
గింది. వాళ్ళు బిగ్గరగా, “ఎఫెసు ప్రజల అర్తెమి దేవత
గొప్పది!” అని నినాదం చెయ్యటం మొదలు పెట్టారు.

29ఈ అలజడి ఆ పట్టణమంతా వ్యాపించి
పోయింది. మాసిదోనియకు చెందిన ‘గాయియు,
అరిస్తర్కు’ అనే యిద్దరు వ్యక్తులు పౌలు వెంట ఉన్నారు.
ప్రజలు వీళ్ళను బంధించి త్రోసుకొంటూ ఒక్క
గుంపుగా పెద్ద నాటక శాలలోకి ప్రవేశించారు. 30పౌలు
ప్రజల ముందుకు రావాలనుకొన్నాడు. కాని అనుచరు
లతన్ని వెళ్ళనివ్వలేదు. 31పౌలు స్నేహితులు కొందరు
ఆ ప్రాంతాలకు పాలకులుగా ఉండే వాళ్ళు. నాటక
శాలలోకి వెళ్ళ వద్దని వేడుకుంటూ వీళ్లు పౌలుకు ఒక
ఉత్తరం పంపారు.

32ఆ సభ అంతా గందరగోళంగా ఉంది. కొందరు
యిదని, కొందరు అదని బిగ్గరగా కేకలు వేసారు. కొంద
రికి తప్ప మిగతా వాళ్ళకెవ్వరికీ తామక్కడికి ఎందుకు
వచ్చిందీ తెలియదు.

33యూదులు అలెక్సంద్రును ముందుకు త్రోసారు.
కొందరు కేకలు వేస్తూ అతనికి ఏదో సలహా యిచ్చారు.
అతడందర్నీ శాంతంగా ఉండుమని సంజ్ఞ చేసి సమాధా
నంగా ఏదో చెప్పబోయాడు. 34అతడు కూడా ఒక
యూదుడని తెలుసుకొన్నాక వాళ్ళంతా రెండు గంటల
సేపు ఒకే గొంతుతో, “ఎఫెసు ప్రజల అర్తెమి దేవత
చాలా గొప్పది” అని నినాదం చేసారు.

35ఆ గ్రామాధికారి ప్రజల్ని శాంత పరుస్తూ యిలా
అన్నాడు: “ఎఫెసు ప్రజలారా! మహా దేవత అర్తెమి
యొక్క మందిరాన్ని, స్వర్గంనుండి పడిన శిలా విగ్ర
హాన్ని చూసుకొనే బాధ్యత ఎఫెసు పట్టణంపై ఉంది.
ఇది ప్రపంచానికంతా తెలుసు. 36దీన్ని ఎవరూ కాదన
లేరు. కనుక మీరు ఆలోచించకుండా తొందర పడి
ఏదీ చెయ్యకండి. శాంతంగా ఉండండి! 37వీళ్ళు మన
మందిరాన్ని దోచుకోలేదు. మన దేవతను దూషించ
లేదు. అయినా మీరు వీళ్ళనిక్కడికి పట్టుకొని వచ్చారు.
38దేమేత్రికి లేక అతనితో కలిసి పనిచేసే వాళ్ళకు
వాళ్ళపై నేరం మోపాలని ఉంటే న్యాయస్థానాలు తెరిచి
ఉన్నాయి. వాళ్ళ వాద వివాదాలు వినటానికి న్యాయధి
పతులున్నారు. 39మీరింకేదైనా చెప్పుకోవాలనుకొంటే
చట్ట ప్రకారం జరిగే ప్రజా సమావేశాల్లో చెప్పుకోండి.
40ఈనాడు జరిగిన సంఘటనవల్ల మనం తిరుగుబాటు
చేసామని అధికారులు మనపై నేరం మోపే ప్రమాదం
వుంది. అది జరిగితే ఈ అలజడికి ఏ కారణం లేదు
కనుక మనం ఏ సమాధానమూ చెప్పలేము.” 41ఇలా
చెప్పి అందర్నీ అక్కడినుండి వెళ్ళమన్నాడు.

20 అల్లర్లు తగ్గిపొయ్యాక, పౌలు యేసు శిష్యుల్ని
పిలిచాడు. వాళ్ళను ఆత్మీయంగా ప్రోత్సాహ
పరిచి, వాళ్ళనుండి సెలవు తీసుకొన్నాడు. ఆ తర్వాత
మాసిదోనియకు వెళ్ళాడు. 2ఆ ప్రాంతాన పర్యటన
చేసి ఆత్మీయంగా ఉత్సాహపరిచే ఎన్నో విషయాలు
ప్రజలకు చెప్పి చివరకు గ్రీసు దేశం చేరుకున్నాడు.
3అక్కడ మూడు నెలలున్నాడు. అక్కడినుండి సిరియ
దేశానికి ఓడలో ప్రయాణం చెయ్యాలనుకొని సిద్ధ
మయ్యాడు. ఇంతలో యూదులు తనను చంపాలని
అనుకొంటున్నారని అతనికి తెలిసింది. అందువలన
అతడు తిరిగి మాసిదోనియకు వెళ్ళి అక్కడినుండి
ప్రయాణం చేసాడు. 4అతని వెంట ఉన్న వాళ్ళు ఎవ
రనగా: బెరయ పట్టణంనుండి పుర్రు కుమారుడైన
సోపత్రు, థెస్సలొనీక పట్టణం నుండి అరిస్తర్కు,
సెకుందు, దెర్బే పట్టణం నుండి గాయియు, తిమోతి,
ఆసియ నుండి తుకికును, త్రోఫిము. 5వీళ్ళు ముందే
వెళ్ళి మా కోసం త్రోయలో కాచుకొని ఉన్నారు.
6కాని మేము ఫిలిప్పీనుండి ప్రత్యేకమైన పులియని
రొట్టెల పండుగ తర్వాత ఓడలో ప్రయాణ
మయ్యాము. అయిదు రోజులు ప్రయాణం చేసాక
త్రోయలో వాళ్ళను కలుసు కున్నాము. అక్కడ ఏడు
రోజులు ఉన్నాము.

7ఆదివారం రోజున అంతా కలిసి రొట్టె విరుచుటకు
సమావేశమయ్యాము. పౌలు మరుసటి రోజు
ప్రయాణం చేయాలని అనుకోవటం వలన అర్ధరాత్రి
దాకా ప్రజలతో మాట్లాడాడు. 8మేము మేడపైనున్న
గదిలో సమావేశమయ్యాము. మాగదిలో చాలా దీపాలు
వెలుగుతూ ఉన్నాయి. 9ఆ గది కిటికీలో ఐతుకు
అనే యువకుడు కూర్చొని ఉన్నాడు. పౌలు ఏకధాటిగా
మాట్లాడుతూ ఉన్నాడు. ఇంతలో ఐతుకుకు నిద్ర
వచ్చి గాఢంగా నిద్రపొయ్యాడు. ఆ నిద్రలో మూడవ
అంతస్తు నుండి క్రింద పడ్డాడు. కొంత మంది వచ్చి
చనిపోయిన అతణ్ణి చూసారు. 10పౌలు క్రిందికి వెళ్ళి
ఆ యువకుని ప్రక్కన ఒరిగి అతణ్ణి తన చేతుల్తో
ఎత్తి, “దిగులు పడకండి, ప్రాణం ఉంది” అని అన్నాడు.
11అతడు మళ్ళీ మేడ మీదికి వెళ్ళి రొట్టె విరిచి
సోదరులకు పంచి తాను తిన్నాడు. తెల్లవారే దాకా
వాళ్ళతో మాట్లాడి వెళ్ళిపొయ్యాడు. 12ప్రజలు బ్రతి
కింపబడిన ఆ యువకుణ్ణి అతని యింటికి పిలుచుకు
వెళ్ళారు. ఆ తర్వాత వాళ్ళ మనస్సులు ఎంతో నెమ్మది
పడ్డాయి.

13మేము పౌలును వదిలి ఓడనెక్కి 'అస్సు'కు
వెళ్ళాము. తాను కాలి నడకన అస్సుకు చేరుకొని
మమ్మల్ని అక్కడ కలుసుకొంటానని చెప్పాడు. అక్కడి
నుండి మాతో కలిసి ఓడలో ప్రయాణం చెయ్యాలని
అతని ఉద్దేశ్యం. 14మేము అతణ్ణి అస్సులో కలుసు
కొన్నాక అతడు మా ఓడనెక్కాడు. అంతా కలిసి 'మితు
లేనే' వెళ్ళాము. 15మితులేనే నుండి మరుసటి రోజు
ఓడలో మళ్ళీ ప్రయాణం సాగించి, 'కీయొసు' ద్వీపం
కొంత దూరం ఉందనగానే లంగరు వేసాము. ఆ మరు
సటి రోజు ప్రయాణం చేసి 'సమొసు' ద్వీపానికి దగ్గ
రగా వచ్చాము. మరొక రోజు ప్రయాణం చేసాక
'మిలేతు' చేరుకున్నాము. 16పౌలు యెరూషలేము
త్వరగా వెళ్ళాలని అనుకొన్నాడు. ఆసియ ప్రాంతంలో
కాలాన్ని వ్యర్థం చెయ్యటం యిష్టం లేక ఎఫెసులో
ఆగకుండా వెళ్ళాడు. వీలైతే పెంతెకొస్తు పండుగనాటికి
యెరూషలేంలో ఉండాలని అనుకొన్నాడు.

17పౌలు కొందర్ని మిలేతునుండి ఎఫెసుకు పంపి
అక్కడున్న సంఘ పెద్దల్ని పిలిపించాడు. 18వాళ్ళు
వచ్చాక వాళ్ళతో యిలా చెప్పాడు: "నేను ఆసియలో
అడుగు పెట్టిన నాటినుండి మీతో ఉన్నన్ని రోజులు
ఏ విధంగా జీవించానో మీకు తెలుసు. 19యూదుల
పన్నాగాలవల్ల నాకు ఎన్నో కష్టాలు, దుఃఖాలు సంభ
వించాయి. అయినా ప్రభువు సేవ సంపూర్ణమైన విశ్వా
సంతో చేసాను. 20ఆత్మీయ విషయాల్లో మీకు
దోహదమయ్యే ప్రతీ విషయాన్ని దాచకుండా,
బహిరంగంగా ప్రకటించటమే కాకుండా యింటింటికీ
వెళ్లి బోధించానని మీకు తెలుసు. 21మారు మనస్సు
పొంది, దేవుని కోసం జీవించుమని, మన యేసు
ప్రభువును నమ్ముమని యూదులకు, గ్రీకులకు
చెప్పాను. 22పరిశుద్ధాత్మ చెప్పినట్లు చెయ్యాలనే ఉద్దే
శ్యంతో నేను యెరూషలేము వెళ్తున్నాను. అక్కడేం
జరుగుతుందో నాకు తెలియదు. 23నేను కష్టాలు, కారా
గారాలు ఎదుర్కొంటానని పరిశుద్ధాత్మ నన్ను ప్రతి
పట్టణంలో ముందే వారించాడు. ఇది మాత్రం నాకు
తెలుసు. 24నా జీవితాన్ని నేను లెక్కచెయ్యను. కాని
ఈ పరుగు పందెం ముగించి యేసు ప్రభువు చెప్పిన
ఈ కార్యాన్ని పూర్తి చేస్తే చాలు. దేవుని అనుగ్రహాన్ని
గురించి చెప్పే సువార్తను ప్రకటించటమే నా కర్తవ్యం.

25"మళ్ళీ మిమ్మల్ని చూడటం వీలు పడదని నాకు
తెలుసు. నేను మీతో ఉండి దేవుని రాజ్యాన్ని గురించి
ప్రకటించాను. 26అందువల్ల ఈ రోజు నేనిది ఖచ్చితంగా
చెప్పగలను. మీలో ఎవరైనా ఆత్మీయంగా మరణిస్తే
దానికి నేను బాధ్యుణ్ణి కాను. 27ఎందుకంటే, నేను
దేవుడు చెయ్యదలచిన దాన్ని సంపూర్ణంగా కొంచెం
కూడా సంకోచించకుండా ప్రకటించాను. 28పరిశు
ద్ధాత్మ మిమ్మల్ని సంఘానికి కాపరులుగా నియమిం
చాడు. ఆ దేవుని సంఘానికి మీరు గొఱ్ఱెల కాపరుల్లా
ఉండాలి. ఆయన తన సంఘమును తన స్వంత
రక్తంతో సంపాదించాడు. మీ విషయంలో, ఈ సంఘ
విషయంలో జాగ్రత్తగా ఉండండి. 29నేను వెళ్ళి
పొయ్యాక భయంకరమైన తోడేళ్ళు మీ మందలోకి
వచ్చి హాని కలిగిస్తాయని నాకు తెలుసు. 30మీలోనుండి
కూడా కొందరు ముందుకు వచ్చి మీతో ఉన్న అను
చరుల్ని దొంగిలించాలని అబద్ధాలాడుతారు. 31అందుకే
జాగ్రత్తగా ఉండండి. నేను మూడు సంవత్సరాలు మీతో
ఉన్నాను. కంట తడి పెట్టుకొని రాత్రింబగళ్ళు మీలో
ఉన్న ప్రతి ఒక్కర్నీ వారించాను. ఈ విషయం మరిచి
పోకండి.

32"ఇప్పుడు మిమ్మల్ని దేవునికి, ఆయన అను
గ్రహాన్ని గురించి బోధించే సందేశానికి అప్పగిస్తున్నాను.
ఆ సందేశంలో మిమ్మల్ని ఆత్మీయంగా అభివృద్ధి
పరచగల శక్తి ఉంది. అంతేకాక అది పరిశుద్ధమైన దేవుని
విశ్వాసులకు లభించిన వారసత్వం మీక్కూడా లభించే
టట్లు చేస్తుంది. 33మీ నుండి నేను వెండి బంగారాలు
కాని, మంచి దుస్తులు కాని ఆశించలేదు. 34నేను నా
చేతుల్తో పని చేసి, నా అవసరాలు, నాతో ఉన్న
వాళ్ళ అవసరాలు తీర్చుకొన్నానని మీకు తెలుసు.
35కష్టించి పని చేసి దిక్కులేని వాళ్ళకు సహాయం
చెయ్యటం ఉత్తమమని మీకు అన్ని విధాలా తెలియ
చేసాను. యేసు ప్రభువు, 'తీసుకోవటంలో కన్నా
యివ్వటంలో చాలా దీవెన ఉంది!' అని అన్నాడు.
ఈ మాటలు జ్ఞాపకం ఉంచుకోవటం అవసరమని
మీకు ఋజువు చేసాను."

36ఈ విధంగా చెప్పి, అతడు తన మోకాళ్ళాని
అందరితో కలిసి ప్రార్థించాడు. 37ఆ తర్వాత అందరూ
కంట తడిపెట్టుకొని అతనికి ప్రేమతో వీడ్కోలు
యిచ్చారు. 38'మిమ్మల్ని మళ్ళీ చూడటం వీలుపడదు'
అని అతడన్న మాటలు వాళ్ళకు చాలా దుఃఖం కలి
గించాయి. ఆ తదుపరి వాళ్ళతనితో ఓడవరకు
వెళ్ళారు.

యెరూషలేముకు ప్రయాణం

21 మేము సెలవు పుచ్చుకొని నేరుగా 'కోసు'కు
ఓడలో ప్రయాణం చేసాము. మరుసటి రోజు
'రొదు' చేరుకున్నాము. అక్కడినుండి బయలుదేరి
'పతర' చేరుకున్నాము. 2ఒక ఓడ ఫొనీషియ వెళ్ళటం
గమనించి అందులో ప్రయాణం చేసాము. 3సైప్రసు
ద్వీపం కనపడ్డాక ఆ ద్వీపానికి దక్షిణంగా వెళ్ళి సిరియ
దేశం చేరుకున్నాం. మా ఓడ సరుకు దింపవలసి
ఉంది కనుక తూరుద్వీపంలో ఆగాము. 4అక్కడ భక్తు
లుండటం గమనించి వాళ్ళతో ఏడు రోజులున్నాము.
వాళ్ళు పరిశుద్ధాత్మ శక్తి ద్వారా యెరూషలేము వెళ్ళ
వద్దని పౌలుతో చెప్పారు. కాని వెళ్ళవలసిన సమయం
రాగానే ప్రయాణమై మా దారిన మేము వెళ్ళాము.

5విశ్వాసులు, తమ భార్యా బిడ్డలతో కలిసి మా వెంట
ఊరి అవతలి వరకు వచ్చారు. సముద్ర తీరం చేరు
కున్నాక, అందరమూ మోకరిల్లి ప్రార్థించాము. 6పర
స్పరం వీడ్కోలు చెప్పుకున్నాక మేము ఓడనెక్కాము.
వాళ్ళు తమ తమ యిండ్లకు తిరిగి వెళ్ళిపోయారు.
7మేము తూరు నుండి మా ప్రయాణం సాగించి
తొలెమాయి తీరం చేరుకున్నాము. అక్కడున్న సోద
రుల్ని కలుసుకొని వాళ్ళతో ఒక రోజు గడిపాము.
8మరుసటి రోజు ప్రయాణమై కైసరియ చేరు
కున్నాము. అక్కడ సువార్త ప్రచారం చేస్తున్న ఫిలిప్పు
అనే వ్యక్తి యింట్లో బసచేసాము. అతడు యెరూష
లేములో ఎన్నుకోబడ్డ ఏడుగురిలో ఒకడు. 9అతనికి
నలుగురు పెళ్ళికాని కూతుర్లు ఉన్నారు. వాళ్ళు దైవే
చ్ఛను చెప్పటంలో ప్రతిభావంతులు. 10అక్కడ మేము
చాలా రోజులున్నాక, అగబు అనే ప్రవక్త యూదయ
నుండి వచ్చాడు. 11అతడు మా దగ్గరకు వచ్చి, పౌలు
నడికట్టు తీసుకొని దాంతో తన కాళ్ళు చేతులు కట్టి
వేసుకొని ఈ విధంగా అన్నాడు: “ఈ నడికట్టు
ఎవరిదో, అతణ్ణి యెరూషలేములో యూదులు ఈ
విధంగా కట్టేసి యూదులుకాని వాళ్ళకు అప్పగిస్తారు
అని పరిశుద్ధాత్మ చెపుతున్నాడు.”
12ఇది విని అక్కడి ప్రజలు, మేము కలిసి పౌలును
యెరూషలేము వెళ్ళవద్దని బ్రతిమిలాడాము. 13పౌలు,
“మీరు దుఃఖించి నా గుండెలెందుకు పగుల గొడ్తు
న్నారు? యేసుప్రభువు పేరిట బంధింప బడటానికే
కాదు, మరణించటానికి కూడా నేను సిద్ధంగా
ఉన్నాను!” అని సమాధానం చెప్పాడు. 14మేము అతని
మనస్సు మార్చలేమని తెలుసుకొన్నాక, “ప్రభువు ఇచ్ఛ
ఏ విధంగా ఉంటే ఆ విధంగా జరుగుతుంది,” అనుకొని
మేమేమీ మాట్లాడలేదు.
15ఆ తర్వాత అంతా సిద్ధమై యెరూషలేము
వెళ్ళాము. 16కైసరియ నుండి కొందరు శిష్యులు మా
వెంట వచ్చి మమ్మల్ని ‘మ్నాసోను’ అనే అతని
యింటికి పిలుచుకు వెళ్ళారు. అక్కడ మా బస.
మ్నాసోను, సైప్రసు ద్వీపానికి చెందినవాడు. మొదట్లో
విశ్వాసులైన వాళ్ళలో ఇతడు ఒకడు.

పెద్దల్ని కలుసుకోవటం

17మేము యెరూషలేము వచ్చాము. అక్కడి సోద
రులు మాకు మనసారా స్వాగతమిచ్చారు. 18మరుసటి
రోజు మేము పౌలుతో కలిసి యాకోబును చూడాలని
వెళ్ళాము. అక్కడ సంఘ పెద్దలందరూ ఉన్నారు.
19పౌలు వాళ్ళను కుశల ప్రశ్నలు అడిగి తాను చేసిన
కార్యాలవల్ల దేవుడు యూదులు కాని వాళ్ళతో చేసిన
వాటినన్నిటిని ఒక్కొక్కటి విడమరిచి చెప్పాడు.
20వాళ్ళా మాటలు విని దేవుణ్ణి స్తుతించారు. ఆ తర్వాత
పౌలుతో, “సోదరుడా! వేలకొలది యూదులు విశ్వాసు
లవటం నీవు చూస్తున్నావు. మోషే ధర్మశాస్త్రాన్ని
పాటించటం ముఖ్యమని వాళ్ళ అభిప్రాయం. 21కాని
నీవు మోషే ధర్మశాస్త్రాన్ని వదులమని, కుమారులకు
సున్నతి చేయించటం తప్పని యూదుల ఆచారాలను
పాటించవద్దని యూదులుకాని వాళ్ళ మధ్య నివసిస్తున్న
యూదులకు బోధించినట్లు వీళ్ళకు ఎవరో చెప్పారు.
22ఏం చెయ్యాలి? నీవు వచ్చిన విషయం వాళ్ళకు
తప్పక తెలుస్తుంది. 23అందువల్ల మేము చెప్పినట్లు
చెయ్యి. మా దగ్గర మ్రొక్కుబడి ఉన్న వాళ్ళు నలుగురు
న్నారు. 24వీళ్ళను నీ వెంట పిలుచుకెళ్ళు. వాళ్ళతో
కలిసి శుద్ధీకరణ చేయి. వాళ్ళు తల వెంట్రుకలు తీయిం
చుకోవటానికి అయ్యే డబ్బు చెల్లించు. అలా చేస్తే నీ
గురించి విన్నవి నిజం కాదని అందరికీ రుజువౌతుంది.
మోషే ధర్మశాస్త్రాన్ని పాటిస్తూ జీవిస్తున్నావని వాళ్ళకు
తెలుస్తుంది. 25ఇక యూదులు కాని భక్తుల విషయంలో
మేమిదివరకే మా అభిప్రాయం తెలియచేసాము. వాళ్ళు
ఈ నియమాన్ని మాత్రం పాటిస్తే చాలని ఇదివరకే
వాళ్ళకు వ్రాసి పంపాము:

‘విగ్రహాలకు పెట్టిన నైవేద్యం ముట్టరాదు.
రక్తాన్ని, గొంతునులిపి చంపిన జంతువుల
మాంసాన్ని తినరాదు. పరస్త్రీని కోరరాదు’”
అని అన్నారు.

26మరుసటి రోజు పౌలు వాళ్ళను పిలుచుకెళ్ళి
వాళ్ళతో సహా శుద్ధి చేసుకొన్నాడు. ఆ తదుపరి యెరూ
షలేము మందిరానికి వెళ్ళి పూర్తిగా శుద్ధి కావటానికి
ఎన్ని రోజులు వేచివుండాలో ప్రకటించాడు. చివరి
రోజున తనతో వచ్చిన ప్రతి ఒక్కరి పక్షాన బలి ఇవ్వ
వచ్చని చెప్పాడు.

పౌలు బంధింపబడటం

27-28ఏడు రోజులు పూర్తిగా గడవక ముందే ఆసియ
ప్రాంతం నుండి వచ్చిన కొందరు యూదులు పౌలును
మందిరంలో చూసారు. వాళ్ళు ప్రజల్ని పురికొలిపి
పౌలును బంధించారు. ప్రజలతో, “ఇశ్రాయేలు ప్రజ
లారా! మాతో సహకరించండి. ఇతడు అన్ని ప్రాంతాలు
తిరిగి ఇశ్రాయేలు ప్రజల్ని గురించి, మోషే ధర్మ
శాస్త్రాన్ని గురించి యెరూషలేములోని మందిరాన్ని
గురించి విరుద్ధంగా అందరికీ బోధించాడు. ఇప్పుడు
గ్రీకుల్ని కొందర్ని మందిరంలోకి పిలుచుకొని వెళ్లి,
ఈ పవిత్ర స్థానాన్ని అపవిత్రం చేసాడు” అని బిగ్గరగా
అన్నారు. 29ప్రజలు ఎఫెసుకు చెందిన త్రోఫిమును
పౌలుతో కలిసి పట్టణంలో తిరగటం చూసారు. కనుక
పౌలు అతణ్ణి మందిరంలోకి పిలుచుకెళ్ళాడను
కున్నారు.

[30]పట్టణమంతా అల్లర్లు వ్యాపించాయి. ప్రజలు అన్ని
వైపులనుండి పరుగెత్తికొంటూ వచ్చారు. పౌలును పట్టు
కొని మందిరం అవతలికి లాగి వెంటనే మందిరం
యొక్క తలుపులు మూసి వేసారు. [31]వాళ్ళు, అతణ్ణి
చంపే ప్రయత్నంలో ఉన్నారు. యెరూషలేమంతా
అల్లర్లతో నిండిపోయిందనే వార్త సైన్యాధిపతికి పంప
బడింది. [32]ఆ సైన్యాధిపతి వెంటనే, కొందరు సైని
కుల్ని, సైన్యాధిపతుల్ని తన వెంట బెట్టుకొని ప్రజలు
గుమి కూడిన చోటికి వెళ్ళాడు. వాళ్ళు సైన్యాధిపతిని,
సైనికుల్ని చూసి, పౌలును కొట్టడం మానివేసారు.
[33]సైన్యాధిపతి అతని దగ్గరకు వెళ్ళి, అతణ్ణి పట్టుకొని
యినుప గొలుసులతో కట్టి వేయుమని ఆజ్ఞాపిస్తూ
సైనికులకు అప్పగించాడు. "అతడెవరు? ఏం
చేసాడు?" అని తదుపరి ప్రజల్ని విచారించాడు.
[34]ప్రజలు బిగ్గరగా కేకలు వేస్తూ, ఒకరొకటి,
మరొకరు మరొకటి చెప్పారు. అల్లరిగా ఉండటం వల్ల
సైన్యాధిపతికి జరిగిందేమిటో తెలియలేదు. పౌలును
కోటలోకి తీసుకు వెళ్ళుమని ఆజ్ఞాపించాడు. [35]పౌలు
మెట్లు ఎక్కుతుండగా ప్రజలు చాలా అల్లరి చేసారు.
అందువల్ల సైనికులు పౌలును మోసికొని కోటలోకి
తీసుకు వెళ్ళారు. [36]ప్రజలు అతణ్ణి వెంటాడుతూ,
"అతణ్ణి చంపాలి!" అని బిగ్గరగా నినాదం చేసారు.

ప్రజలతో మాట్లాడటం

[37]సైనికులు పౌలును కోటలోకి తీసుకు వెళ్ళే
ముందు, అతడు సైన్యాధిపతితో, "నేను మీతో కొద్దిగా
మాట్లాడవచ్చా?" అని అడిగాడు.
సైన్యాధిపతి, "నీవు గ్రీకు భాష మాట్లాడుతున్నావే!
[38]క్రితంలో ప్రభుత్వాన్ని ధిక్కరించి నాలుగు వేల మంది
హంతకుల్ని ఎడారుల్లోకి పిలుచుకు వెళ్ళిన ఈజిప్టు
దేశపువాడవు నీవే కదూ?" అని అడిగాడు.
[39]పౌలు, "నేను యూదుణ్ణి, కిలికియ దేశంలోని
తార్సు అనే ముఖ్య పట్టణానికి చెందిన పౌరుణ్ణి. నన్ను
ప్రజలతో మాట్లాడ నివ్వండి!" అని అడిగాడు.
[40]సైన్యాధిపతి సరేనన్నాడు. పౌలు మెట్ల మీద
నిలబడి చేతులెత్తి శాంతించమని ప్రజల్ని కోరాడు.
అందరూ శాంతించాక 'హెబ్రీ' భాషలో ఈ విధంగా
మాట్లాడాడు:

22 "పెద్దలారా! సోదరులారా! నా సమాధానం
వినండి," [2]అతడు హెబ్రీ భాషలో మాట్లా
డటం విని వాళ్ళు మరింత నిశ్శబ్దం వహించారు. [3]పౌలు
ఈ విధంగా చెప్పుకొంటూ పొయ్యాడు: "నేను
యూదుణ్ణి, కిలికియ దేశంలోని తార్సు అనే పట్టణంలో
జన్మించాను. ఈ పట్టణంలో పెరిగాను. మన పూర్వులు
అప్పగించిన ధర్మశాస్త్రంలో గమలీయేలు వద్ద సంపూ
ర్ణంగా శిక్షణ పొందాను. మీరు ఈనాడు దేవుని పట్ల ఏ
పద్ధతిననుసరించి మీ భక్తిని ప్రదర్శిస్తున్నారో అదే
పద్ధతిలో నేనూ ప్రదర్శిస్తూ ఉండేవాణ్ణి. [4]నేను యేసు
మార్గాన్ని అనుసరించిన వాళ్ళను ఎన్నో హింసలు
పెట్టాను. తద్వారా కొందరికి మరణం కూడా సంభవిం
చింది. ఆడా, మగా అనే భేదం లేకుండా అందర్ని
బంధించి కారాగారంలో వేసేవాణ్ణి. [5]ప్రధాన యాజ
కుడు, మహా సభకు చెందిన పెద్దలు దీనికి సాక్ష్యం.
వాళ్ళను, డెమాస్కసులోని వాళ్ళ సోదరులకు ఉత్తరాలు
వ్రాసి ఇవ్వమని అడిగి తీసుకొన్నాను. అక్కడికి వెళ్ళి
యేసు మార్గాన్ని అనుసరిస్తున్న వాళ్ళను బంధించి
యెరూషలేమునకు పట్టుకు వచ్చి వాళ్ళకు శిక్ష
ఇవ్వాలనేదే నా ఉద్దేశ్యం.
[6]"నేను డెమాస్కసుకు వెళ్ళినప్పుడు, ఆ పట్టణపు
పొలిమేరలకు చేరగానే అకస్మాత్తుగా ఆకాశం నుండి
తేజోవంతమైన వెలుగు నా చుట్టూ ప్రకాశించింది.
అప్పుడు మధ్యాహ్నం సుమారు పన్నెండు గంటలు.
[7]నేను నేల కూలిపొయ్యాను. నాతో ఒక స్వరం,
'సౌలా! సౌలా! నన్నెందుకు హింసిస్తున్నావు!' అని
అడిగింది. [8]'మీరెవరు ప్రభూ!' అని నేనడిగాను. 'నేను
నజరేతుకు చెందిన యేసును. నీవు హింసిస్తున్నది
నన్నే!' అని ఆ స్వరం జవాబు చెప్పింది. [9]నాతో
ఉన్నవాళ్ళు ఆ వెలుగును చూసారు. కాని ఆ స్వరం
ఏం మాట్లాడుతోందో వాళ్ళకు అర్థంకాలేదు. [10]'నన్నేం
చేయమంటారు ప్రభూ!' అని నేనడిగాను. 'లే! లేచి
డెమాస్కసు వెళ్ళు. అక్కడికి వెళ్ళాక నీవు చేయవలసిన
పనులు చెప్పబడుతాయి' అని ప్రభువు అన్నాడు. [11]ఆ
వెలుగు నన్ను గ్రుడ్డివానిగా చెయ్యటంవల్ల నాతో ఉన్న
వాళ్ళు నన్ను నా చేయి పట్టుకొని డెమాస్కసుకు
నడిపించుకు వెళ్ళారు.
[12]"అననీయ అనే పేరుగల వ్యక్తి నన్ను చూడటానికి
వచ్చాడు. అతడు మోషే ధర్మశాస్త్రాన్ని శ్రద్ధతో
పాటించే విశ్వాసి. అక్కడ నివసిస్తున్న యూదులందరు
అతణ్ణి గౌరవించేవాళ్ళు. అననీయ నా ప్రక్కన నిల్చొని
[13]'సౌలా! నా సోదరా! నీకు దృష్టి కలుగుగాక!' అని
అన్నాడు. తక్షణం నేను చూడ గలిగాను. [14]ఆ తదుపరి
అతడు, 'మన పూర్వీకులు పూజించిన దేవుడు, తాను
చేయదలచిన విషయం తెలుపటానికి, నీతిమంతుడై
నటువంటి తన సేవకుణ్ణి చూడటానికి, ఆయన నోటి
మాటలు వినటానికి, నిన్ను ఎన్నుకొన్నాడు. [15]నీవు
చూసిన వాటిని గురించి, విన్న వాటిని గురించి ఆయన
పక్షాన అందరి ముందు సాక్ష్యం చెబుతావు. [16]ఇంకా
ఎందుకు చూస్తున్నావు? లే! బాప్తిస్మము పొందు.
ఆయన పేరున ప్రార్థించి నీ పాపాలు కడుక్కో!' అని
అన్నాడు. [17]"నేను యెరూషలేమునకు తిరిగి వచ్చి
మందిరంలో ప్రార్థనలు చేస్తుండగా నాకు దర్శనం
కలిగింది. [18]ఆ దర్శనంలో ప్రభువు, 'త్వరగా లే!
వెంటనే యెరూషలేము వదిలి వెళ్ళిపో! నా గురించి
నీవు చెప్పే సత్యాన్ని వాళ్ళు అంగీకరించరు' అని

అనటం విన్నాను. [19]నేను, ‘ప్రభూ! నేను ప్రతి
యూదుల సమాజమందిరంలోకి వెళ్ళి భక్తుల్ని
బంధించి శిక్షించిన విషయం అందరికీ తెలుసు. [20]నీ
సాక్షి స్తెఫను తన రక్తాన్ని చిందించినప్పుడు నేను నా
అంగీకారం చూపుతూ, అతణ్ణి చంపుతున్న వాళ్ళ
దుస్తుల్ని కాపలా కాస్తూ అక్కడే నిలుచొని ఉన్నాను’
అని అన్నాను.

[21]అప్పుడు ప్రభువు నాతో, ‘వెళ్ళు! నిన్ను
దూరంగా యూదులుకాని వాళ్ళ దగ్గరకు పంపుతాను’
అని అన్నాడు.”

[22]ప్రజలు, పౌలు చెప్పింది అంతదాకా విన్నారు.
కాని అతడు ఈ మాట అనగానే, బిగ్గరగా, “అతడు
బ్రతకటానికి వీల్లేదు, చంపి పారవేయండి!” అని కేకలు
వేసారు. [23]వాళ్ళు తమ దుస్తుల్ని చింపి పారవేస్తూ,
దుమ్ము రేపుతూ కేకలు వేసారు.

[24]సేనాధిపతి పౌలును కోట లోపలికి తీసుకు
వెళ్ళుమని ఆజ్ఞాపించాడు. ప్రజలు అతణ్ణి చూసి ఎందు
కిలా కేకలు వేస్తున్నారో తెలుసుకోవటానికి పౌలును
కొరడాలతో కొట్టుమని ఆజ్ఞాపించాడు. [25]అతణ్ణి కొట్ట
టానికి కట్టి వేస్తుండగా పౌలు అక్కడున్న శతాధిపతి,
“నేరస్తుడని నిర్ణయం కాకముందే రోము పౌరుణ్ణి కొరడా
దెబ్బలు కొట్టటం న్యాయమేనా?” అని అడిగాడు.

[26]ఇది విన్నాక ఆ సేనాధిపతి, సహస్రాధిపతి దగ్గరకు
వెళ్ళి పౌలు అన్నది చెబుతూ, “మీరేమి చేస్తున్నారో
మీకు తెలుసా? అతడు రోము పౌరుడట!” అని
అన్నాడు.

[27]ఆ సహస్రాధిపతి పౌలు దగ్గరకు వెళ్ళి, “ఇప్పుడు
చెప్పు! నీవు రోము పౌరుడివా?” అని అడిగాడు.

“ఔను!” పౌలు సమాధానం చెప్పాడు.

[28]సహస్రాధిపతి, “నేను రోము పౌరుడవటానికి చాలా
డబ్బు యివ్వవలసి వచ్చింది” అని అన్నాడు.

పౌలు, “నేను పుట్టినప్పటి నుండి రోము పౌరుణ్ణి!”
అని అన్నాడు.

[29]అతణ్ణి ప్రశ్నలడగాలనుకొన్న వాళ్ళు తక్షణమే
వెనుకంజ వేసారు. ఆ సహస్రాధిపతి కూడా తాను
రోము పౌరుణ్ణి బంధించిన విషయం గమనించి భయ
పడి పోయాడు.

[30]అతడు పౌలుపై యూదులు మోపిన నిందకు
సరియైన కారణం తెలుసుకోవాలను కొన్నాడు. కనుక
మరుసటి రోజు ప్రధాన యాజకుల్ని, మిగతా సభ్యుల్ని
సమావేశం కమ్మని ఆజ్ఞాపించాడు. పౌలును విడుదల
చేసి వాళ్ళ ఎదుటకు పిలుచుకు వెళ్ళాడు.

23 పౌలు మహాసభ వైపు సూటిగా చూసి,
“సోదరులారా! నేను ఈనాటివరకు నిష్కల్మ
షంగా జీవించాను. దీనికి దేవుడే సాక్షి” అని అన్నాడు.

[2]ఈ మాటలు అనగానే ప్రధాన యాజకుడైన
అననీయ, పౌలు ప్రక్కన నిలుచున్న వాళ్ళతో, “అతని
మూతి మీద కొట్టి నోరు మూయించండి” అని ఆజ్ఞా
పించాడు. [3]అప్పుడు పౌలు అతనితో, “దేవుడు నీ
నోరు మూయిస్తాడు. నీవు సున్నం కొట్టిన గోడవి.
ధర్మశాస్త్రం ప్రకారం నా మీద తీర్పు చెప్పటానికి
నీవక్కడ కూర్చున్నావు. కాని నన్ను కొట్టుమని
ఆజ్ఞాపించి నీవా ధర్మశాస్త్రాన్నే ఉల్లంఘిస్తున్నావు” అని
అన్నాడు.

[4]పౌలు ప్రక్కన నిలుచున్న వాళ్ళు, “దేవుని ప్రధాన
యాజకుని అవమానించటానికి నీకెంత ధైర్యం?” అని
అన్నారు.

[5]అందుకు పౌలు, “సోదరులారా! ప్రధాన యాజకు
డని నాకు తెలియదు. మన లేఖనాల్లో యిలా వ్రాయ
బడివుంది, ‘ప్రజానాయకుల్ని గురించి చెడుగా మాట్లాడ
రాదు.’”*

[6]పౌలుకు వాళ్ళలో కొందరు సద్దూకయ్యులని, మరి
కొందరు పరిసయ్యులని తెలుసు. అందువల్ల అతడు
ఆ మహాసభలో బిగ్గరగా, “సోదరులారా! నేను పరి
సయ్యుణ్ణి. నా తండ్రి పరిసయ్యుడు. నేను యిక్కడ
నిందితునిగా నిలుచోవటానికి కారణం చనిపోయిన
వాళ్ళు బ్రతికి వస్తారన్నదే నాలోని ఆశ” అని అన్నాడు.
[7]అతడీ మాట అనగానే, సద్దూకయ్యులకు, పరిసయ్యు
లకు సంఘర్షణ జరిగి వాళ్ళు రెండు భాగాలుగా చీలి
పోయారు. [8]సద్దూకయ్యులు మనుష్యులు బ్రతికి
రారని, దేవదూతలు, ఆత్మలు అనేవి లేవని వాదిస్తారు.
కాని పరిసయ్యులు యివి ఉన్నాయి అంటారు. [9]సభలో
పెద్ద అలజడి మొదలైంది. పరిసయ్యులకు సంబంధిం
చిన కొందరు పండితులు లేచి బిగ్గరగా వాదిస్తూ,
“యితనిలో మాకే తప్పు కనిపించలేదు. దేవదూతో
లేక ఆత్మో అతనితో మాట్లాడి ఉండవచ్చు!” అని
అన్నారు. [10]సంఘర్షణ చాలా తీవ్రంగా మారిపోయింది.
ఆ రెండు గుంపులు కలిసి, పౌలును చీల్చివేస్తారేమోనని
సహస్రాధిపతి భయపడిపొయ్యాడు. అతడు తన సైని
కులతో, “వెళ్ళండి! అతణ్ణి వాళ్ళనుండి విడిపించు
కొచ్చి కోట లోపలికి తీసుకెళ్ళండి” అని ఆజ్ఞాపిం
చాడు. [11]ఆ రాత్రి ప్రభువు పౌలు ప్రక్కన నిలుచొని,
“ధైర్యంగా ఉండి, నా గురించి నీవు యెరూషలేములో
బోధించిన విధంగా రోములో కూడా బోధించాలి”
అని అన్నాడు.

పౌలును చంపటానికి కుట్ర

[12]మరుసటి రోజు యూదులు ఒక కుట్ర పన్నారు.
పైగా, పౌలును చంపేవరకు అన్నపానాలు ముట్టరాదని
వాళ్ళందరూ ఒక ప్రమాణం తీసుకున్నారు. [13]నలభై
మంది కంటే ఎక్కువే ఈ కుట్రలో పాల్గొన్నారు.
[14]వాళ్ళు ప్రధానయాజకుల దగ్గరకు, పెద్దల దగ్గరకు

---

* **ప్రజా … మాట్లాడరాదు** నిర్గమ. 22:28.

వెళ్లి, “మేము పౌలును చంపే వరకు అన్న పానాలు
ముట్టరాదని ప్రమాణం తీసుకున్నాం. 15కనుక మీరు
మహాసభ పక్షాన అతణ్ణి గురించి, ‘మేము యింకా
విశదంగా తెలుసుకోవాలనుకొంటున్నాము’ అని అబ
ద్ధాలు చెప్పి, ఆ సాకుతో పౌలును పంపుమని సహస్రాధి
పతిని అడగండి. అతడు ఇక్కడికి చేరకముందే అతణ్ణి
చంపటానికి మేము సిద్ధంగా ఉంటాము” అని అన్నారు.
16పౌలు మేనల్లుడు ఈ కుట్రను గూర్చి విని కోట
లోకి వెళ్ళి పౌలుతో చెప్పాడు. 17పౌలు శతాధిపతిని
పిలిచి, “ఈ యువకుణ్ణి సహస్రాధిపతి దగ్గరకు పిలుచు
కెళ్ళు. అతనికి యితడు చెప్పవలసిన విషయం ఒక
టుంది” అని అన్నాడు. 18శతాధిపతి ఆ యువకుణ్ణి
సహస్రాధిపతి దగ్గరకు పిలుచుకెళ్ళి, “చెరసాలలో ఉన్న
పౌలు నన్ను పిలిచి ఈ యువకుణ్ణి మీ దగ్గరకు
పిలుచుకెళ్ళమన్నాడు. ఇతడు మీకొక విషయం చెప్ప
దలిచాడు!” అని అన్నాడు.
19సహస్రాధిపతి ఆ యువకుని చేయి పట్టుకొని
ప్రక్కకు తీసుకెళ్ళి, “నాకేం చెప్పాలనుకొన్నావు?”
అని అడిగాడు.
20ఆ యువకుడు, “పౌలును గురించి యింకా విశ
దంగా తెలుసుకోవాలనే సాకుతో యూదులందరూ
కలిసి, పౌలును రేపు మహాసభకు పిలుచుకు రమ్మని
మీకు విజ్ఞాపన చెయ్యాలనుకొంటున్నారు. 21వాళ్ళ
విజ్ఞాపనను అంగీకరించకండి. నలభై కంటే ఎక్కువ
మంది పౌలును పట్టుకోవటానికి కాచుకొని ఉన్నారు.
అతణ్ణి చంపే దాకా అన్నపానీయాలు ముట్టమని
ప్రమాణం తీసుకున్నారు” అని అన్నాడు.
22సహస్రాధిపతి యువకుణ్ణి వెళ్ళుమని చెబుతూ,
తనకీవిషయం చెప్పినట్టు ఎవ్వరికీ చెప్పవద్దని జాగ్రత్త
పరిచాడు.

పౌలును కైసరియకు పంపటం

23తదుపరి తన శతాధిపతుల్ని యిద్దర్ని పిలిచి,
“రెండు వందల సైనికుల్ని, డెబ్బైమంది గుఱ్ఱపు
రౌతుల్ని, బళ్ళేలు ఉయోగించే రెండు వందల సైని
కుల్ని మీ వెంట తీసుకొని ఈ రాత్రి తొమ్మిది గంట
లకు కైసరియకు వెళ్ళండి. 24పౌలుకు గుర్రాన్నిచ్చి
రాష్ట్రాధిపతియైన ఫేలిక్సు దగ్గరకు క్షేమంగా పంపండి”
అని ఆజ్ఞాపించాడు. 25సహస్రాధిపతి యిలా ఒక ఉత్తరం
వ్రాసి ఇచ్చాడు:

26“గౌరవనీయులైన ఫేలిక్సు రాష్ట్రాధిపతికి,
క్లౌదియ లూసియ అభివందనాలు చెప్పి
వ్రాయునది,
27ఇతణ్ణి యూదులు పట్టుకొని చంపబో
య్యారు. కాని, నేను యితడు రోము పౌరుడు
అని తెలుసుకొని నా దళాలతో వెళ్లి అతణ్ణి
రక్షించాను. 28వాళ్ళెందుకు అతణ్ణి అపరాధి
అంటున్నారో తెలుసుకోవాలని అతణ్ణి వాళ్ళ
మహాసభకు పిలుచుకు వెళ్ళాను. 29వాళ్ళు, తమ
ధర్మశాస్త్రం విషయంలో యితణ్ణి అపరాధి
అంటున్నారని నాకు తెలిసింది. కారాగారంలో
ఉంచవలసిన నేరం కాని, మరణ దండన వేయ
వలసిన నేరం కాని ఇతడు చేయలేదు. 30వాళ్ళు
ఇతణ్ణి చంపటానికి కుట్ర పన్నుతున్నారని తెలి
సింది. అందువలన వెంటనే మీ దగ్గరకు పంపు
తున్నాను. ఇతనిపై నేరారోపణ చేసిన వాళ్ళతో
ఆ నేరారోపణ మీ సమక్షంలో చెయ్య వచ్చని
చెప్పాను.

31సహస్రాధిపతి ఆజ్ఞాపించినట్లు సైనికులు పౌలును
రాత్రి వేళ తమతో పిలుచుకు వెళ్ళి అంతిపత్రికి చేరు
కున్నారు.32మరుసటి రోజు రౌతుల్ని పౌలు వెంట
పంపి, సైనికులు కోటకు తిరిగి వచ్చారు. 33పౌలుతో
వెళ్ళిన వాళ్ళు కైసరియ చేరుకొని ఆ ఉత్తరాన్ని,
పౌలును, రాష్ట్రాధిపతికి అప్పగించారు. 34రాష్ట్రాధిపతి
ఆ ఉత్తరాన్ని చదివి, “నీవు ఏ ప్రాంతం వాడవు?”
అని పౌలును అడిగాడు. అతడు కిలికియ వాడని తెలుసు
కొని, 35“నీపై నేరారోపణ చేసిన వాళ్ళు యిక్కడికి
వచ్చాక నీ విషయం విచారిస్తాను” అని అన్నాడు. ఆ
తర్వాత పౌలును హేరోదు భవనంలో ఉంచి కాపలా
కాయుమని భటులతో చెప్పాడు.

ఫేలిక్సు సమక్షంలో విచారణ

24 అయిదు రోజుల తర్వాత ప్రధాన యాజకు
డైన అననీయ, కొంతమంది పెద్దలతో,
తెర్తుల్లు అనబడే న్యాయవాదితో కలిసి కైసరియ చేరు
కున్నాడు. పౌలు పట్ల తాము చేయదలచిన నేరారో
పణల్ని రాష్ట్రాధిపతి ముందు ఉంచాడు. 2తెర్తుల్లు తన
వాదనను ప్రారంభిస్తూ, “మీ పాలనలో చాలాకాలం
శాంతంగా జీవించాము. ఇది మా అదృష్టం. మీ ముందు
చూపువల్ల ఈ దేశంలో ఎన్నో సంస్కరణలు జరిగాయి.
3“మహా ఘనత పొందిన ఫేలిక్సు ప్రభూ! మీరు
చేసిన వాటిని అన్ని ప్రాంతాల్లో ఉన్న మా ప్రజలు,
ఎంతో కృతజ్ఞతతో, సంపూర్ణంగా అంగీకరిస్తున్నారు.
4మిమ్మల్ని ఎక్కువగా విసిగించటం మాకు ఇష్టం లేదు.
కనుక క్లుప్తంగా చెపుతాము. మేము చెప్పేది మాపై
దయవుంచి వినుమని విజ్ఞప్తి చేస్తున్నాము. 5ఇతడు
సమస్యలు, కష్టాలు కలిగిస్తాడని మాకు తెలిసింది.
ప్రపంచంలో ఉన్న యూదులందరిలో ఇతడు అల్లర్లు
లేపాడు. ఇతడు కుట్రలు పన్నే నజరేతు జాతికి
నాయకుడు. 6ఇతడు దేవాలయాన్ని అపవిత్రం చెయ్య

టానికి ప్రయత్నించాడు. [7] * [8]మీరితణ్ణి విచారిస్తే మేము
చేసిన అరోపణల యొక్క నిజానిజాలు మీకే తెలు
స్తాయి” అని అన్నాడు. [9]న్యాయస్థానంలో యూదులం
దరూ ఈ ఆరోపణలు నిజమని చెబుతూ, తెర్తుల్లు
వాదనను బలపరిచారు.

[10]రాష్ట్రాధిపతి పౌలును మాట్లాడుమని సంజ్ఞ
చేసాడు. పౌలు ఈ విధంగా మాట్లాడటం మొదలు
పెట్టాడు: “మీరు ఈ దేశంలో ఎన్నో సంవత్సరాలు
న్యాయాధిపతిగా ఉన్నారు. అందువల్ల నేను ఆనందంగా
నా నిర్దోషత్వం నిరూపిస్తాను. [11]నేను ఆరాధించటానికి
యెరూషలేము వెళ్ళి యింకా పన్నెండు రోజులు
కాలేదు. నేను చెబుతున్న దానిలోని నిజానిజాలు మీరు
సులభంగా విచారించవచ్చు. [12]నాపై నేరారోపణ చేసిన
వీళ్ళు నేను మందిరంలో వాదిస్తుండగా చూసారా?
లేదు. సమాజమందిరంలో కాని పట్టణంలో మరెక్క
డైనా కాని, నేను ప్రజల్ని పురికొల్పటం వీళ్ళు
చూసారా? లేదు. [13]వీళ్ళు ప్రస్తుతం నాపై మోపుతున్న
నేరాల్ని నిరూపించలేరు. [14]వాళ్ళు, దేన్ని వేరొక జాతిగా
పరిగణిస్తారో దాన్ని నేను అనుసరిస్తున్నానని ఒప్పు
కుంటాను. ఈ మార్గాన్ననుసరించి నేను మా పూర్వీ
కుల దేవుణ్ణి ఆరాధిస్తున్నాను. పైగా, ధర్మశాస్త్రంలో
వ్రాయబడినవాటిని, మన ప్రవక్తలు వ్రాసిన వాటిని,
నేను సంపూర్ణంగా విశ్వసిస్తాను. [15]వాళ్ళలాగే నాకూ
దేవుడంటే నమ్మకం ఉంది. వాళ్ళలాగే, సన్మార్గుడు,
దుర్మార్గుడు బ్రతికివస్తారని నేను ఎదురు చూస్తున్నాను.
[16]అందువలన నా ఆత్మను దేవుని దృష్టిలో, మానవుని
దృష్టిలో మలినం కాకుండా ఉంచుకోవటానికి
ఎప్పుడూ మనసారా ప్రయత్నిస్తున్నాను.

[17]“పేద వాళ్ళకు డబ్బు దానం చెయ్యాలని,
దేవునికి కానుకలివ్వాలని ఎన్నో ఏండ్ల తర్వాత నేను
యెరూషలేముకు వచ్చాను. [18]నేనీ కార్యాలు మంది
రావరణంలో చేస్తుండగా వాళ్ళు చూసారు. నేను శాస్త్ర
యుక్తంగా శుభ్రమయ్యాను. నా వెంట ప్రజా సమూహం
లేదు. నేను ఏ అల్లర్లు మొదలు పెట్టలేదు. [19]కానీ
అక్కడికి ఆసియనుండి వచ్చిన కొందరు యూదులకు
నేను నేరం చేసానని అనిపిస్తే, యిక్కడికి వచ్చి నేరా
రోపణ చేయవలసి ఉంది. [20]నేను మహాసభ ముందు
నిలుచున్నప్పుడు నాలో ఏ అపరాధం కనిపెట్టారో
ఇక్కడ నిలుచున్న వాళ్ళను చెప్పమనండి. [21]ఔను!
నేను ఒకటి చేసాను. వాళ్ళ సమక్షంలో నిలుచొని
బిగ్గరగా ‘చనిపోయిన వాళ్ళు బ్రతికి వస్తారని నమ్మి
నందుకు మీ ముందు ఈ రోజు నేరస్థునిగా నిలు
చున్నాను’ అని అన్నాను. ఇది తప్ప నేనేమీ
చెయ్యలేదు.”

[22]యేసు ప్రభువు మార్గం బాగా తెలిసిన ఫేలిక్సు
సభను ముగిస్తూ, “సహస్రాధిపతి లూసియ వచ్చాక
నీ విషయం నిర్ణయిస్తాను” అని అన్నాడు. [23]శతాధి
పతితో, “పౌలును కాపలాలో ఉంచు! కాని కొంత
స్వేచ్ఛ నివ్వు. అతని స్నేహితులు అతనికి ఏదైనా
ఇవ్వటానికి వస్తే వాళ్ళనాపవద్దు” అని అన్నాడు.

[24]కొద్ది రోజుల తర్వాత ఫేలిక్సు తన భార్య ద్రుసి
ల్లతో వచ్చాడు. ద్రుసిల్ల యూదురాలు. ఫేలిక్సు
పౌలును పిలిపించాడు. ‘యేసుక్రీస్తులో విశ్వాసం’ అనే
విషయాన్ని గురించి, పౌలు మాట్లాడాడు. ఫేలిక్సు
విన్నాడు. [25]పౌలు సన్మార్గాన్ని గురించి, మనో నిగ్ర
హాన్ని గురించి, రానున్న తీర్పును గురించి చెప్పటం
విని ఫేలిక్సు భయపడి, “ఇప్పటికి చాలించి, వెళ్ళు!
నాకు వీలున్నప్పుడు నిన్ను మళ్ళీ పిలిపిస్తాను” అని
అన్నాడు. [26]కాని తనకు లంచమిస్తాడని ఆశించి అతణ్ణి
మాటిమాటికి పిలిపించి అతనితో మాట్లాడే వాడు.

[27]రెండు సంవత్సరాలు గడిచాక పోర్కియు ఫేస్తు
ఫేలిక్సు స్థానంలో వచ్చాడు. ఫేలిక్సు యూదులకు
ఒక ఉపకారం చెయ్యాలనే ఉద్దేశంతో పౌలును కారాగా
రంలోనే ఉంచాడు.

ఫేస్తు సమక్షంలో విచారణ

25 ఫేస్తు ఆ ప్రాంతానికి వచ్చిన మూడు రోజుల
తర్వాత కైసరియ నుండి యెరూషలేమునకు
వెళ్ళాడు. [2]అక్కడ ప్రధాన యాజకులు, యూదుల
పెద్దలు అతణ్ణి కలుసుకొని, పౌలును గురించి చెప్పారు.
[3]పౌలును వెంటనే యెరూషలేముకు పంపి తమకు
ఉపకారం చెయ్యుమని వేడుకున్నారు. ఎవ్వరికీ తెలియ
కుండా పౌలును దారిలో చంపేయాలని వాళ్ళ కుట్ర.
[4]ఫేస్తు, “పౌలు కైసరియలో బందీగా ఉన్నాడు. నేను
కూడా అక్కడికి త్వరలోనే వెళ్తున్నాను. [5]మీలో ముఖ్య
మైన వాళ్ళు నావెంట వస్తే, అతడు ఒకవేళ ఏదైనా
నేరం చేసి ఉంటే అతనిపై మీ నేరారోపణలు అక్కడే
చేయవచ్చు” అని అన్నాడు.

[6]అక్కడ వాళ్ళతో ఎనిమిది, పది రోజులు గడిపాక
కైసరియకు వెళ్ళాడు. వెళ్ళిన మరుసటి రోజు
న్యాయసభను ఏర్పాటు చేసి పౌలును తన ముందుకు
పిలుచుకు రమ్మని ఆజ్ఞాపించాడు. [7]పౌలు కనపడగానే
యెరూషలేము నుండి వచ్చిన యూదులు అతని
చుట్టూచేరి అతనిపై తీవ్రమైన నేరాలు ఆరోపించారు.
ఎన్ని నేరాల్ని ఆరోపించినా, ఒక్క నేరాన్ని కూడా
నిరూపించలేక పోయారు. [8]తదుపరి పౌలు, తాను
నేరస్థుడు కాదని నిరూపించుకోవటానికి ఈ విధంగా

వచనము 6–8 కొన్ని గ్రీకు ప్రతులు ఈ వచనాన్ని కూడా చేర్చాయి: “ఇతనిని బంధించి ఇతనిపై మా ధర్మశాస్త్రాను సారం తీర్పు చెప్పాలనుకొన్నాము. 7కాని సహస్రాధిపతి యైన లూసియ తన బలగంతో వచ్చి ఇతనిని మా నుండి తీసికొని పోయాడు. 8పైగా ఇతనిపై నేరారోపణ చేయు వారిని మీ వద్దకు వెళ్ళుమని కూడా ఆజ్ఞాపించాడు.”

వాదించాడు, “నేను యూదుల ధర్మశాస్త్రాన్ని కాని,
మందిర నియమాల్ని కాని అతిక్రమించ లేదు. చక్రవర్తికి
ఎదురు తిరిగి ప్రవర్తించనూ లేదు.”
9ఫేస్తు, యూదులకు ఉపకారం చేయాలని,
పౌలుతో,“నీవు యెరూషలేము వచ్చి అక్కడ నా ఎదుట
న్యాయస్థానంలో నిలుచోగలవా?” అని అడిగాడు.
10పౌలు ఈ విధంగా సమాధానం చెప్పాడు. “నేను
ప్రస్తుతం చక్రవర్తి యొక్క న్యాయస్థానంలో నిలుచు
న్నాను. ఇక్కడే తీర్పు జరగాలి. నేను యూదులకు
ఏ అన్యాయం చెయ్యలేదు. ఇది మీకు బాగా తెలుసు.
11మరణదండన పొందవలసిన నేరం నేను ఒక వేళ
ఏదైనా చేసివుంటే, మరణించటానికి నేను వెనుకంజ
వేయను. కాని వీళ్ళు ఆరోపించిన నేరాలు అసత్యమైతే
నన్ను వీళ్ళకప్పగించే అధికారం ఎవ్వరికీ లేదు. చక్ర
వర్తినే ఈ విషయంపై తీర్పు చెప్పుమని నేను విన్న
వించుకొంటాను.”
12ఫేస్తు తన సలహాదార్లతో సంప్రదించి యిలా
ప్రకటించాడు: “నీవు చక్రవర్తి సమక్షంలో విన్నవించు
కోవాలని కోరావు. కనుక నిన్ను చక్రవర్తి దగ్గరకు
పంపుతాను.”

ఫేస్తు అగ్రిప్పను సంప్రదించటం

13కొద్ది రోజుల తర్వాత అగ్రిప్పరాజు, బెర్నీకే,
ఫేస్తును కలుసుకొందామని కైసరియకు వచ్చారు.
14వాళ్ళక్కడ చాలా రోజులున్నారు. ఫేస్తు పౌలు విష
యాన్ని రాజుగారితో చర్చిస్తూ, “ఇక్కడ, ఫేలిక్సు
కారాగారంలో ఉంచిన వాడొకడున్నాడు. 15నేను
యెరూషలేముకు వెళ్ళినప్పుడు ప్రధానయాజకులు,
యూదుల పెద్దలు అతనిపై నేరారోపణ చేసి అతనికి
మరణదండన విధించుమని నన్ను కోరారు. 16నేను,
‘నేరమారోపింపబడిన వానికి తనపై నేరారోపణ చేసిన
వాళ్ళను ప్రత్యక్షంగా కలుసుకొని, వాళ్ళారోపించిన నేరా
లకు ప్రతిగా తన రక్షణార్థం మాట్లాడే అవకాశం కలగాలి.
దానికి ముందు అతణ్ణి అప్పగించటం రోమనుల పద్ధతి
కాదు’ అని జవాబు చెప్పాను. 17నాతో కలిసి వాళ్ళిక్కడికి
వచ్చారు. నేను ఆలస్యం చెయ్యకుండా మరుసటి
రోజే సభనేర్పాటు చేసి పౌలును సభలోకి పిలుచు
కురమ్మని ఆజ్ఞాపించాను. 18అతనిపై నేరారోపణ చేసిన
వాళ్ళు లేచి మాట్లాడారు. కాని నేననుకున్న ఏ నేరాన్నీ
అతనిపై అరోపించలేదు. 19దానికి మారుగా తామను
సరించే మతాన్ని గురించి అతనితో వాదించారు. చని
పోయిన యేసును గురించి తర్కించారు. కాని పౌలు
యేసు బ్రతికే ఉన్నాడని వాదించాడు. 20అలాంటి విష
యాలు ఏ విధంగా విచారణ చెయ్యాలో నాకు తెలి
యదు. అందువల్ల నేను అతణ్ణి, ‘విచారణ కోసం
నీవు యెరూషలేము వెళ్తావా?’ అని అడిగాను. 21చక్రవర్తే
తీర్పు చెప్పాలని, అంతదాకా తనను కారాగారంలో
ఉంచుమని పౌలు కోరాడు. ఆ కారణంగా అతణ్ణి కైసరు
దగ్గరకు పంపేదాకా కారాగారంలో ఉంచుమని ఆజ్ఞాపిం
చాను” అని చెప్పాడు.
22అగ్రిప్ప ఫేస్తుతో, “అతడు మాట్లాడే విషయాలు
వినాలని నాక్కూడా ఉంది” అని అన్నాడు.
“రేపు మీరతని మాటలు వింటారు” అని ఫేస్తు
జవాబు చెప్పాడు.

అగ్రిప్ప సమక్షంలో పౌలు

23మరుసటి రోజు అగ్రిప్ప, బెర్నీకే మిక్కిలి ఆడం
బరంగా సభలోకి వచ్చి సహస్రాధిపతులతో, పట్టణ
ప్రముఖులతో కలిసి కూర్చున్నారు. ఫేస్తు ఆజ్ఞాపించ
గానే పౌలు సభలోకి తేబడ్డాడు. 24ఫేస్తు యిలా
అన్నాడు: “అగ్రిప్ప రాజా! సభికులారా! మీరు
చూస్తున్న ఈ వ్యక్తిని గురించి యూదులు యెరూషలే
ములో, ఇక్కడ, ‘ఇతడిక ఎక్కువ రోజులు బ్రతక
టానికి వీల్లేదు’ అని బిగ్గరగా కేకలు వేసి నాకు ఫిర్యాదు
చేసారు. 25మరణ దండన విధించవలసిన నేరమేదీ
అతడు చెయలేదని నాకర్థమైనది. కాని అతడు చక్రవర్తికి
విన్నవించు కొంటానని అన్నాడు. కనుక అతణ్ణి చక్రవర్తి
దగ్గరకు పంపాలని నిశ్చయించుకున్నాను. 26ఇతణ్ణి
గురించి చక్రవర్తికి వ్రాయటానికి నాకేదీ కనిపించలేదు.
అందువల్ల యితణ్ణి మీ ముందుకు పిలుచుకు వచ్చాను.
అగ్రిప్ప రాజా! ముఖ్యంగా మీకోసం యితణ్ణి పిలిపిం
చాను. మీ విచారణ వల్ల వ్రాయటానికి నాకేదైనా కని
పించవచ్చు. 27ఒక బందీని, అతడు చేసిన నేరం
స్పష్టంగా చూపకుండా పంపటం న్యాయం కాదని నా
అభిప్రాయం.”

పౌలు తాను నిర్దోషినని వాదించటం

26 అప్పుడు అగ్రిప్పరాజు పౌలుతో, “నీవు
చెప్పుకోదలచింది ఇక చెప్పుకోవచ్చు!” అని
అన్నాడు. పౌలు తన చేతులెత్తి, తాను నిర్దోషినని
నిరూపించుకోవటానికి ఈ విధంగా చెప్పటం మొదలు
పెట్టాడు: 2“అగ్రిప్ప రాజా! ఈ రోజు మీ ముందు
నిలుచొని యూదులు నాపై అరోపించిన నేరాలు
అసత్యమని ఋజువు చేసుకోవటానికి అవకాశం కల
గటం నా అదృష్టం. 3మీకు యూదులతో, వాళ్ళ
ఆచారాలతో, వాళ్ళు తర్కించే విషయాలతో బాగా
పరిచయముంది. కనుక యిది నిజంగా నా అదృష్టం.
నేను చెప్పేది మీరు శాంతంగా వినాలని మనవి చేసు
కుంటున్నాను.
4“నేను చిన్ననాటినుండి ఏ విధంగా జీవించానో
యూదులకందరికీ తెలుసు. నా దేశంలో గడిచిన నా
బాల్యం మొదలుకొని యెరూషలేములో జరిగిన సంఘ
టనల దాకా జరిగినదంతా వాళ్ళకు తెలుసు. 5వాళ్ళు
నన్ను ఎన్నో సంవత్సరాలనుండి ఎరుగుదురు. నేను,

మన మతంలోని నిష్ఠగల పరిసయ్యుల తెగను అను
సరిస్తూ జీవించానని వాళ్ళకు తెలుసు. కావాలనుకొంటే
వాళ్ళే యిది నిజమని సాక్ష్యం చెబుతారు. 6దేవుడు
మన పూర్వీకులకు చేసిన వాగ్దానంలో నాకు నమ్మకం
ఉంది. అందువల్లే నేను ఈ రోజు ఈ పరీక్షకు నిల
బడవలసి వచ్చింది. 7ఈ వాగ్దానం పూర్తి కావాలని
మన పండ్రెండు గోత్రాల వాళ్ళు రాత్రింబగళ్ళు విశ్వా
సంతో దేవుణ్ణి సేవిస్తూ ఎదురు చూస్తున్నారు. ఓ
రాజా! ఈ ఆశ నాలో ఉండటం వల్లే యూదులు
నన్ను నేరస్థునిగా పరిగణిస్తున్నారు. 8దేవుడు చని
పోయిన వాళ్ళను బ్రతికిస్తాడు. ఈ సత్యాన్ని మీరు
ఎందుకు కాదంటున్నారు? 9"ఒక్కప్పుడు నేను కూడా
నజరేతు నివాసి యేసు నామము లేకుండా చెయ్యటం
నా కర్తవ్యంగా భావించాను. 10నేను యెరూషలేములో
చేసింది అదే. ప్రధాన యాజకులు యిచ్చిన అధి
కారంతో నేను చాలామంది పరిశుద్ధుల్ని కారాగారంలో
వేసాను. వాళ్ళను చంపటానికి నేను నా అంగీకారం
కూడా తెలిపాను. 11ఎన్నోసార్లు నేను ఒక సమాజ
మందిరమునుండి మరొక సమాజ మందిరానికి వెళ్ళి
వాళ్ళను శిక్షించాను. వాళ్ళతో బలవంతంగా యేసును
దూషింప చేసాను. పిచ్చి కోపంతో యితర పట్టణాలకు
కూడా వెళ్ళి ఆ మార్గాన్ని అనుసరించే వాళ్ళను
హింసించాను.

12"ఒక రోజు నేను, ప్రధానయాజకుల అధికా
రంతో, అనుమతితో డెమాస్కుసుకు వెళ్తు న్నాను.
13సుమారు మధ్యాహ్నం పన్నెండు గంటలప్పుడు, ఓ
రాజా! నేను దారిలో ఉండగా ఆకాశంనుండి ఒక గొప్ప
వెలుగు రావటం చూసాను. ఆ వెలుగు సూర్యుని
కన్నా యింకా ఎక్కువ వెలుగుతో వచ్చి నా మీద
నాతో ఉన్న వాళ్ళ మీద ప్రకాశించింది. 14మేమంతా
నేలపై పడిపొయ్యాము. ఒక స్వరం హెబ్రీ బాషలో
నాతో ఈ విధంగా అనటం విన్నాను: 'సౌలా! సౌలా!
నన్ను ఎందుకు హింసిస్తున్నావు? ఇలా చేయటంవల్ల
నీకే నష్టం కలుగుతుంది.' 15నేను, 'మీరెవరు ప్రభూ!'
అని అడిగాను. 'నేను నీవు హింసిస్తున్న యేసును'
అని ప్రభువు జవాబు చెప్పాడు. 16'ఇక లేచి నిలబడు,
నిన్ను నా సేవకునిగా నియమించుకోవాలని అను
కున్నాను. నన్ను చూసిన ఈ సంఘటనను గురించి,
నేను చూపబోయే వాటిని గురించి యితర్లకు చెప్ప
టానికి నిన్ను నియమించాలని నీకు ప్రత్యక్షమయ్యాను.
17నిన్ను నీ వాళ్ళనుండి, యూదులుకాని వాళ్ళనుండి
రక్షిస్తాను.

18వాళ్ళ కళ్ళు తెరిపించి వాళ్ళను చీకటినుండి
వెలుగులోకి పిలుచుకు రావటానికి నిన్ను పంపుతు
న్నాను. వాళ్ళను సైతాను ఆధీనం నుండి కాపాడి,
దేవుని వైపు మళ్ళించటానికి నిన్ను పంపుతున్నాను.
వాళ్ళు నన్ను విశ్వసించి తమ పాపాలకు క్షమాపణ
పొందాలని, దేవుడు ఎన్నుకొన్న వాళ్ళతో కలిసి తమ
స్థానం పొందాలని యిలా చేస్తున్నాను"

19"అందువల్ల అగ్రిప్ప రాజా! ఆకాశంనుండి వచ్చిన
దివ్య దర్శనమును నేను అతిక్రమించలేను. 20మారు
మనస్సు పొంది దేవుని వైపు మళ్ళుమని, తమ నిజమైన
పశ్చాత్తాపం మారుమనస్సు అన్న విషయం పనుల
ద్వారా ఋజువు చేయుమని ఉపదేశించాను. ఈ ఉప
దేశం డెమాస్కసు ప్రజలతో మొదలుపెట్టి యెరూష
లేములోని ప్రజలకు, యూదయలోని యితర ప్రజ
లకు, యూదులుకాని వాళ్ళకు చెప్పాను. 21ఆ కార
ణంగా యూదులు నన్ను మందిరంలో పట్టుకొని
చంపాలని ప్రయత్నించారు. 22కాని దేవుని దయ
ఈనాటికీ నా మీద ఉంది. కనుక చిన్నా, పెద్దా, అనే
భేధం లేకుండా అందరికీ దీన్ని గురించి చెబుతున్నాను.
మోషే, మరియు ప్రవక్తలు జరుగనున్న వాటిని గురించి
ముందే ఈ విధంగా చెప్పారు: 23'క్రీస్తు మరణించవలసి
వస్తుంది. కాని బ్రతికి వచ్చిన వాళ్ళలో ఆయన
మొదటివాడౌతాడు. తన ప్రజలకు, యూదులుకాని
వాళ్ళకు వెలుగునివ్వటానికి వచ్చాడని చెపుతున్నాను.'
నేను వీళ్ళు చెప్పినవి తప్ప వేరే విషయాలు చెప్పటం
లేదు."

24పౌలు, తన రక్షణార్థం ఈ విధంగా మాట్లాడు
తుండగా, ఫేస్తు, పౌలుతో వాదన ఆపమంటూ, "నీకు
మతిపోయింది పౌలూ! నీ పాండిత్యం నిన్ను పిచ్చివాణ్ణి
చేస్తుంది" అని బిగ్గరగా అన్నాడు. 25పౌలు, "మహా
ఘనత పొందిన ఓ ఫేస్తూ! నేను పిచ్చివాణ్ణి కాదు.
సక్రమంగానే మాట్లాడాను. సత్యం చెప్పాను. 26రాజు
గారికి యివన్నీ తెలుసు. నేను రాజుగారితో స్వేచ్ఛగా
మాట్లాడగలను. ఇవి అతని దృష్టి నుండి తప్పించు
కోలేవన్న నమ్మకం నాకుంది. ఎందుకంటే యివి
రహస్యంగా సంభవించలేదు. 27అగ్రిప్ప రాజా! మీరు
ప్రవక్తలు వ్రాసిన వాటిని నమ్ముచున్నారా? అవును,
నమ్ముచున్నారని నాకు తెలుసు" అని పౌలు అన్నాడు.

28అగ్రిప్ప, "అంత సులభంగా నన్ను క్రైస్తవునిగా
చెయ్యాలనుకుంటున్నావా?" అని అన్నాడు.

29పౌలు, "సులభమో, కష్టమో! మీరే కాదు, ఈ
రోజు నా మాటలు వింటున్న ప్రతి ఒక్కడూ ఈ
సంకెళ్ళు తప్ప మిగిలిన వాటిలో నావలె కావాలని
దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను" అని అన్నాడు.

30రాజు లేవగానే రాష్ట్రాధిపతి, బెర్నీకే, మరియు
వాళ్ళతో కూర్చున్న వాళ్ళు లేచి నిలుచున్నారు.
31వాళ్ళా గది వదిలివెళ్తూ తమలో తాము, "ఇతడు
మరణ దండన పొందటానికి కాని, కారాగారంలో ఉండ
వలసిన నేరం కాని ఏదీ చేయలేదు" అని అనుకున్నారు.
32అగ్రిప్ప ఫేస్తుతో, "ఇతడు చక్రవర్తికి విన్నపం చేయ
కుండా ఉండినట్లైతే విడుదలచేసి ఉండే వాణ్ణి!" అని
అన్నాడు.

పౌలు రోముకు వెళ్ళటం

27 మేము ఇటలీకి ఓడలో ప్రయాణం చేయాలని అధికారులు నిర్ణయించి పౌలును, ఇతర ఖైదీలను 'యూలి' అనబడే శతాధిపతికి అప్పగించారు. ఇతడు చక్రవర్తి దళానికి చెందినవాడు. [2]మేము ఆసియ తీరాలకు వెళ్ళటానికి సిద్ధమవుతున్న 'అద్రముత్తియ' అనే ఓడనెక్కి ప్రయాణం అయ్యాము. మాసిదోనియ ప్రాంతంలోని థెస్సలొనీకకు చెందిన అరిస్తార్కు అనే వాడు మా వెంట ఉన్నాడు. [3]మరుసటి రోజు మేము సీదోను చేరుకున్నాము. యూలి, పౌలు తన స్నేహితుల్ని కలుసుకొని సహాయం పొందేటట్లు అతనికి అనుమతిచ్చి అతనిపై దయచూపాడు. [4]అక్కడి నుండి మళ్ళీ ఓడలో ప్రయాణం సాగించాము. ఎదురుగాలి వీస్తూ ఉంది. అందువల్ల కుప్రకు దక్షిణంగా గాలి వీచని నీళ్లలో ప్రయాణం సాగించాము. [5]కిలికియ, పంఫూలియల దగ్గర ఉన్న సముద్రం మీద ప్రయాణం చేస్తూ 'లుకియ' ప్రాంతంలో ఉన్న 'మూర' అనే పట్టణాన్ని చేరుకున్నాము. [6]మా వెంట ఉన్న శతాధిపతి ఇటలీకి వెళ్తున్న 'అలెక్సంద్రియ' ఓడను చూసి, మమ్మల్ని ఆ ఓడలో ఎక్కించాడు.

[7]ఎదురు గాలి వీస్తూవుండటం వల్ల మా ప్రయాణం చాలా రోజుల వరకు మెల్లగా సాగింది. చాలా కష్టంగా 'క్నీదు' తీరాన్ని చేరుకున్నాము. ఎదురు గాలి వల్ల ముందుకు వెళ్లలేక పొయ్యాము. అందువల్ల దక్షిణంగా వెళ్ళి 'క్రేతు' ద్వీపాన్ని అడ్డంగా పెట్టుకొని 'సల్మోనే' తీరంగుండా ప్రయాణం సాగించాము. [8]ఆ నీళ్లలో మా ప్రయాణం కష్టంగా సాగింది. ఏదో విధంగా 'మంచి రేవులు' అనే స్థలాన్ని చేరుకున్నాము. ఈ తీరం 'లసైయ' అనే పట్టణానికి దగ్గరగా ఉంది.

[9]అప్పటికే చాలా కాలం వృధా అయిపోయింది. కాని ప్రయాణం చెయ్యటం ప్రమాదకరమైపోయింది. ఉపవాస దినం* చేసే దినం కూడా దాటి పోయింది. అందుకు పౌలు వాళ్ళను జాగ్రత్తపడుమని చెబుతూ, [10]"ప్రజలారా! ఈ ప్రయాణంలో మనకు కష్టాలు సంభవిస్తాయని నాకనిపిస్తూవుంది. ఓడను, సరుకును నష్టపోవటమే కాకుండా మన ప్రాణాలకు కూడా ప్రమాదం కలుగవచ్చు!" అని అన్నాడు. [11]కాని ఆ శతాధిపతి పౌలు మాటలు వినక ఆ ఓడ యొక్క యజమాని మాటలు, నావికుని మాటలు విన్నాడు. [12]వాళ్ళున్న రేవు చలి కాలంలో ఉండటానికి పనికి రాదు. కనుక అనేకులు ప్రయాణం సాగించుమని సలహా యిచ్చారు. చలికాలం గడపటానికి 'ఫీనిక్సు' అనే రేవు చేరగలమని అంతా ఆశించారు. ఈ ఫీనిక్సు రేవు క్రేతు ద్వీపంలో ఉంది. నైరుతి, వాయవ్య దిశలనుండి మాత్రమే ఆ రేవును ప్రవేశించటానికి వీలుంటుంది.

తుఫాను

[13]దక్షిణ గాలి వీచగానే తమకు కావలసింది దొరికిందని వాళ్ళనుకున్నారు. లంగరు తీసి, ఓడను క్రేతు తీరం ప్రక్కగా నడుపుతూ ప్రయాణం సాగించారు. [14]అంతలోనే, ఊరకులోను అనబడే తీవ్రమైన తుఫాను గాలి క్రేతు ద్వీపం మీదుగా వీచటం మొదలైంది. [15]ఓడ ఆ తుఫానుగాలికి కొట్టుకొని పోయింది. ఎదురు గాలివల్ల మా ఓడ ముందుకు పోలేక పోయింది. మేమేమీ చెయ్యలేక పోయాము. గాలి వీచిన వైపు మా ఓడ కొట్టుకొని పోయింది. [16]'కౌద' అనబడే చిన్న ద్వీపాన్ని అడ్డంగా పెట్టుకొని దాని ప్రక్కగా ప్రయాణం సాగించాము. ఓడకు కట్టబడిన పడవను చాలా కష్టంగా కాపాడగలిగాము. [17]దానిని ఓడమీదకి ఎక్కించిన తర్వాత త్రాళ్ళు బిగించి ఓడను గట్టిగా కట్టారు. ఓడ 'సూర్తిస' ప్రాంతంలోని యిసుక తిప్పల మీదికి వెడ్తుందని భయపడ్డారు. కనుక తెరచాపలు దించి ఓడను గాలి వీచే వైపు పోనిచ్చారు. [18]మరుసటి రోజు, తుఫానుగాలి తీవ్రంగా వీచటంవల్ల ఓడలోవున్న సరుకులు సముద్రంలో పడవేసారు. [19]మూడవ రోజు ఓడలో ఉపయోగించే పనిముట్లను కూడా సముద్రంలో పడవేసారు. [20]సూర్యుడు కాని, నక్షత్రాలు కాని చాలా రోజుల దాకా కనపడ లేదు. తుఫానుగాలి తీవ్రత తగ్గలేదు. మేము బ్రతుకుమీద ఆశ యిక పూర్తిగా వదులుకున్నాము.

[21]చాలా రోజులనుండి వాళ్ళు ఆహారం తినలేదు. పౌలు వాళ్ళ మధ్య నిలబడి, "నా సలహా పాటించి మీరు క్రేతు నుండి ప్రయాణం చేయకుండా ఉండవలసింది. అలా చేసి ఉంటే మీకు కష్టంగాని, నష్టంగాని కలిగేది కాదు. [22]కాని, యిప్పుడు మిమ్మల్ని ఒకటి కోరుతున్నాను. ధైర్యంగా ఉండండి. మీలో ఒక్కరు కూడా ప్రాణాల్ని కోల్పోరు. కాని ఓడ మాత్రం నష్టమౌతుంది. [23]నేను ఎవరికి చెందానో, ఎవరి సేవ నేను చేస్తున్నానో ఆయన దూత నిన్న రాత్రి నా ప్రక్కన నిలబడి ఇలా చెప్పాడు: [24]'పౌలూ! భయపడకు. విచారణకై నీవు చక్రవర్తి ముందు నిలబడతావు దేవుడు దయదలిచి, నీ కోసం నీతో ప్రయాణం చేస్తున్న వాళ్ళ ప్రాణాలను రక్షించాడు.' [25]అందువల్ల ప్రజలారా! ధైర్యంగా ఉండండి. నాకు దేవుని పట్ల నమ్మకం ఉంది. ఆయన చెప్పినట్లే జరుగుతుంది. [26]మనం త్వరలోనే ఒక ద్వీపానికి కొట్టుకుపోతాము" అని అన్నాడు.

[27]పదునాల్గవ రోజు రాత్రి కూడా మేమింకా అద్రియ సముద్రంలో గాలికి కొట్టుకొని పోతున్నాము. సుమారు అర్థరాత్రి వేళ నావికులు భూమి దగ్గరకొచ్చిందని గ్రహించారు. [28]బుడుదు* నీళ్ళలోకి వేసి ఇరవై బారల లోతుందని తెలుసుకున్నారు. కొంతసేపైన తర్వాత

ఉపవాస దినం ఇది యూదులకు పవిత్రమైన దినము.

బుడుదు నీళ్ళ లోతును కొలిచే పనిముట్టు.

మళ్ళీ బుడుదు నీళ్ళలోకి వేసి పదునైదు బారల లోతుం
దని తెలుసుకున్నారు. 29ఓడ, రాళ్ళకు కొట్టుకుంటుం
దని భయపడి ఓడ వెనుక భాగంనుండి నాలుగు లంగర్లు
వేసారు. ఆ తదుపరి సూర్యుని వెలుగు కోసం ప్రార్థిం
చారు. 30నావికులు ఓడ ముందుభాగంనుండి లంగర్లు
నీళ్ళలోకి దింపుతున్నట్లు నటిస్తూ ఓడకు కట్టబడిన
చిన్న పడవను సముద్రంలోకి దింపారు. తప్పించుకు
వెళ్ళాలని వాళ్ళ ఉద్దేశ్యం. 31అప్పుడు పౌలు శతాధి
పతితో, సైనికులతో, “ఈ నావికులు ఓడలో ఉంటే
తప్ప మీరు రక్షింపబడరు” అని అన్నాడు. 32ఇది విని
సైనికులు పడవకు కట్టిన త్రాళ్ళను కోసి ఆ పడవను
నీళ్ళలోకి పోనిచ్చారు. 33సూర్యోదయానికి ముందు
పౌలు వాళ్ళ నందర్నీ తినుమని చెబుతూ, “గడిచిన
పదునాలుగు రోజుల నుండి మీరు ఆహారం ముట్ట
కుండా జీవించారు. ఏం జరుగనున్నదో మీకు తెలి
యదు. అయినా కాచుకున్నారు. 34ఇక మిమ్మల్ని
కొంచెం తినుమని వేడుకొంటున్నాను. మిమ్మల్ని
రక్షించుకోవాలంటే తినటం అవసరం. మీ తలలపై
ఉన్న ఒక్క వెంట్రుక కూడా రాలిపోదు” అని అన్నాడు.
35ఇలా చెప్పాక అతడు రొట్టెను తీసుకొని దేవునికి
అందరి ముందు కృతజ్ఞతలు చెప్పి దాన్నుండి ఒక
ముక్కను విరిచి తినటం మొదలు పెట్టాడు. 36అప్పు
డందరూ ధైర్యం తెచ్చుకొని ఆహారం పుచ్చుకున్నారు.
37మా సంఖ్య మొత్తం రెండువందల డెబ్బది ఆరు.
38వాళ్ళంతా తృప్తిగా తిన్నారు. ఆ తర్వాత ఓడలో
ఉన్న మిగతా ధాన్యాన్ని సముద్రంలోకి పారవేసి ఓడను
తేలిక చేసారు.

ఓడ పగిలి పోవటం

39సూర్యోదయమయింది. వాళ్ళకు భూమి కనిపిం
చింది. కాని వాళ్ళు అది గుర్తించలేదు. ఇసుక ఉన్న
తీరం యొక్క పాయ కనపడగానే ఓడను వీలైతే అక్కడ
ఆపాలనుకున్నారు. 40త్రాళ్ళు కోసేసి లంగర్లను సము
ద్రంలోకి పడనిచ్చారు. చుక్కానుల త్రాళ్ళు విప్పారు.
ఓడ యొక్క ముందుభాగంలో ఉన్న తెరచాపను లేపి
ఓడను తీరం వైపు పోనిచ్చారు. 41కాని ఆ ఓడ నీళ్ళలో
ఉన్న యిసుకకు తగిలి భూమిలో చిక్కుకొని
పోయింది. ఓడ యొక్క ముందుభాగం యిసుకలో
చిక్కుకుపోవటం వల్ల ఓడ కదల్లేదు. అలలు తీవ్రంగా
కొట్టటం వల్ల ఓడ యొక్క వెనుక భాగం ముక్కలై
పోయింది.

42నేరస్థులు ఈది పారిపోకుండా ఉండాలనే ఉద్దే
శ్యంతో సైనికులు వాళ్ళను చంపాలని నిశ్చయించు
కున్నారు. 43కాని పౌలు ప్రాణాన్ని కాపాడాలనే ఉద్దే
శ్యంతో ఆ శతాధిపతి సైనికులు చేయదలచిన దానిని
చేయనివ్వలేదు. ఈద గలిగిన వాళ్ళను, నీళ్ళలోకి
దూకి ఒడ్డును చేరుకోమని ఆజ్ఞాపించాడు. 44మిగతా
వాళ్ళను చెక్కల సహాయంతో, ఓడ యొక్క విరిగిన
ముక్కల సహాయంతో, ఒడ్డును చేరుకోమన్నాడు. ఈ
విధంగా అందరూ క్షేమంగా తీరాన్ని చేరుకున్నారు.

మెలితే ద్వీపం

28 తీరం చేరుకున్నాక ఆ ద్వీపాన్ని ‘మెలితే’
అంటారని తెలుసుకున్నాము. 2ఆ ద్వీపంలో
నివసించే వాళ్ళు మాపై చాలా దయచూపారు.
అప్పుడు వర్షం కురుస్తూవుంది. చలి తీవ్రంగా ఉంది.
వాళ్ళు చలిమంటలు వేసి మమ్మల్ని కూడా రమ్మ
న్నారు. 3పౌలు కట్టెలు ప్రోగుచేసి ఆ మోపును
మంటపై వేసాడు. ఆ కట్టెల మోపునుండి ఒక పాము
ఆ వేడికి తట్టుకోలేక వెలుపలికి వచ్చి, పౌలు చేతిని
కరిచి దాని పళ్ళతో పట్టుకుంది. 4ఆ ద్వీపవాసులు
పౌలు చేతికి పాము వ్రేలాడి ఉండటం చూసి తమలో
తాము, “ఇతడు తప్పక ఒక హంతకుడై ఉండాలి!
సముద్రంనుండి తప్పించుకున్నాడు కాని, దేవుడతన్ని
బ్రతుకనివ్వలేదు” అని అనుకున్నారు. 5కాని పౌలు,
ఆ పామును మంటలోకి దులిపి వేసాడు. అతనికి ఏ
హానీ కలుగలేదు. 6వాళ్ళు అతని శరీరం వాచి
పోతుందనో, లేక అతడు అకస్మాత్తుగా చనిపోతాడనో
అనుకొని చాలా సేపు కాచుకున్నారు. అతనికి ఏ హానీ
కలగక పోవటం గమనించి, వాళ్ళు తమ మనస్సును
మార్చుకొని, “అతడు ఒక దేవత” అని అన్నారు.

7ఆ ప్రక్కనున్న పొలాలు ‘పొప్లి’ అనే అతనికి చెంది
నవి. పొప్లి ఆ ద్వీపానికి అధికారి. అతడు మమ్మల్ని
తన యింటికి అహ్వానించి మూడు రోజుల దాకా
అతిథిసత్కార్యాలు చేసాడు. 8పొప్లి తండ్రి జ్వరంతో,
చీమునెత్తురు విరేచనాలతో మంచం పట్టి ఉన్నాడు.
పౌలు అతణ్ణి చూడటానికి వెళ్ళాడు. దేవుణ్ణి ప్రార్థించి
పౌలు తన చేతుల్ని అతని తలపై ఉంచాడు. వెంటనే
అతనికి నయమై పోయింది. 9ఈ విధంగా జరిగిన
తర్వాత ఆ ద్వీపంలో ఉన్న మిగతా రోగులు కూడా
వచ్చారు. వాళ్ళక్కూడా నయమైపోయింది. 10ఆ ద్వీప
వాసులు మమ్మల్ని ఎన్నో విధాలుగా గౌరవించి మేము
ప్రయాణమయ్యేముందు మాకు కావలసిన సామగ్రి
నిచ్చారు.

రోముకు రావటం

11చలికాలమంతా ఆ ద్వీపంలో ఉండి పోయిన
ఒక ఓడలో మూడు నెలల తర్వాత ప్రయాణం
చేసాము. అది అలెక్సంద్రియ నగరానికి చెందిన ఓడ.
దాని పేరు “కవల దేవతలు.” 12మేము ‘సురకూసై’
అనే పట్టణానికి చేరుకున్నాము. సురకూసైలో మేము
మూడు రోజులుండి, మరల బయలు దేరాము.
13మేము రేగియ నగరానికి వచ్చాము. మరుసటి రోజు
నైరుతి గాలి వీచటంతో మేము బయలు దేరగలిగాము.

ఒక రోజు తరువాత మేము పొతియొలీ నగరం చేరాము.
14అక్కడున్న సోదరుల్లో కొందర్ని కలుసు కున్నాము.
వాళ్ళు మమ్మల్ని ఆహ్వానించి తమతో ఒక వారం
ఉండుమన్నారు. ఈ విధంగా రోము చేరుకు న్నాము.
15రోములో ఉన్న సోదరులు మేము వస్తున్నా మని
విన్నారు. మమ్మల్ని కలుసుకోవ టానికి వాళ్ళు
అప్పీయా ఫోరన్,* త్రెయిన్ టావెర్న్ అనే గ్రామాల
వరకు వచ్చారు. వీళ్ళను చూడగానే పౌలు దేవునికి
కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. అతనిలో ధైర్యం కలి
గింది. 16మేము రోము పట్టణం చేరుకున్నాక పౌలును
ఏకాంతంగా ఉండనిచ్చారు. కాని ఒక సైనికుణ్ణి అతనికి
కాపలాగా ఉంచారు.

రోము నగరంలో బోధించటం

17మూడు రోజుల తర్వాత పౌలు యూదుల నాయ
కుల్ని పిలిపించాడు. అంతా సమావేశమయ్యాక పౌలు
వాళ్ళతో, "సోదరులారా! మన ప్రజలకు విరుద్ధంగా
లేక మన పూర్వీకుల ఆచారాలకు విరుద్ధంగా నేను
ఏదీ చెయ్యలేదు. అయినా నన్ను యెరూషలేములో
బంధించి రోము అధికారులకు అప్పగించారు. 18వాళ్ళు
విచారణ చేసారు. కాని యూదులు ఆరోపించినట్లు
మరణదండన పొందవలసిన అపరాధమేదీ నేను చెయ్య
లేదు. కనుక నన్ను విడుదల చెయ్యాలనుకున్నారు.
19కాని, దానికి యూదులు ఒప్పుకోలేదు. నేను చక్ర
వర్తికి విజ్ఞాపన చెయ్యటం అవసరమైంది. యూదులపై
నేరారోపణ చెయ్యటానికి నేనిక్కడికి రాలేదు. 20ఈ
కారణంగానే నేను మిమ్మల్ని చూసి మాట్లాడాలని
పిలువనంపాను. ఇశ్రాయేలు ప్రజల్లో ఉన్న ఆశ కోసం
నేనీ సంకెళ్ళలో ఉన్నాను" అని అన్నాడు.
21వాళ్ళు ఈ విధంగా సమాధానం చెప్పారు:
"యూదయ నుండి మిమ్మల్ని గురించి మాకెలాంటి
ఉత్తరంరాలేదు. అక్కడినుండి వచ్చిన సోదరులు కూడా
మిమ్మల్ని గురించి ఏ సమాచారం చెప్పలేదు. చెడుగా
మాట్లాడలేదు. 22కాని అన్ని ప్రాంతాల వాళ్ళు ఈ
మతాన్ని గురించి విరుద్ధంగా మాట్లాడుతున్నారని
మాకు తెలుసు. అందువలన దీన్ని గురించి మీ అభి
ప్రాయం వినాలని ఉంది."

23పౌలును కలుసుకోవటానికి వాళ్ళు ఒక దినాన్ని
నిర్ణయించారు. ఆ రోజు మొదటి రోజుకన్నా ఎక్కువ
మంది పౌలు నివసిస్తున్న స్థలానికి వచ్చారు. పౌలు
ఉదయంనుండిసాయంకాలందాకా వాళ్ళతో మాట్లాడి,
దేవుని రాజ్యాన్ని గురించి విడమరచి చెప్పాడు. మోషే
ధర్మశాస్త్రంనుండి, ప్రవక్తల వ్రాతల నుండి ఉదాహ
రణలు తీసుకొని, యేసును గురించి చెప్పి వాళ్ళను
ఒప్పించటానికి ప్రయత్నించాడు. 24అతడు చెప్పింది
కొందరు నమ్మారు. కొందరు నమ్మలేదు. 25వాళ్ళలో
వాళ్ళకు భేదాభిప్రాయం రావటం వలన వాళ్ళు వెళ్ళి
పోవటం మొదలుపెట్టారు. పౌలు ఈ చివరి మాట
చెప్పటం మొదలు పెట్టాడు: "పరిశుద్ధాత్మ మీ పూర్వీ
కులతో ప్రవక్త యెషయా ద్వారా ఈ విధంగా చెప్పి
నిజం పలికాడు:

26 'ప్రజలతో ఈ విధంగా చెప్పు: మీరెప్పుడూ
వింటుంటారు. కాని ఎన్నటికీ అర్థం చేసు
కోరు! మీరు అన్ని వేళలా చూస్తుంటారు.
కాని ఎన్నటికీ గ్రహించరు.
27 వాళ్ళు కళ్ళతో చూసి, చెవుల్తో విని
హృదయాలతో అర్థం చేసుకొని నా వైపు
మళ్ళితే నేను వాళ్ళకు నయం చేస్తాను.
కాని అలా జరుగకూడదని ఈ ప్రజల హృద
యాలు ముందే మొద్దు బారాయి. వాళ్ళకు
బాగా వినిపించదు. వాళ్ళు తమ కళ్ళు
మూసుకున్నారు.'

యెషయా 6:9-10

28"అందువల్ల మీరీ విషయాన్ని గ్రహించాలి. రక్ష
ణను గురించి ఈ సందేశం యూదులు కాని వాళ్ళ
వద్దకు పంపబడింది. వాళ్ళు వింటారు!" 29*
30పౌలు రెండు సంవత్సరాలు తాను అద్దెకు తీసు
కున్న ఇంట్లో నివసించాడు. తనను చూడాలని వచ్చిన
వాళ్ళందరికీ స్వాగతం చెప్పాడు. 31ధైర్యంగా,
స్వేచ్ఛతో దేవుని రాజ్యాన్ని గురించి చెప్పి, యేసు
క్రీస్తు ప్రభువును గురించి బోధించాడు.

అప్పీయా ఫోరన్ రోము నగరము దగ్గర అప్పీయాకు వెళ్ళే మార్గములోనున్న ఒక సంత జరిగే గ్రామము. త్రెయిన్ టావెర్న్ అనగా మూడు సత్రాల గ్రామము.

వచనం 29 కొన్ని వ్రాత ప్రతులలో 29వ వాక్యము చెప్ప బడింది: "అతడిలా అన్నాక, యూదులు తమలో తాము తీవ్రంగా వాదించుకొంటూ వెళ్ళిపోయారు."

రోమీయులకు వ్రాసిన లేఖ

1 యేసుక్రీస్తు సేవకుడైన పౌలు నుండి: దేవుడు
తన అపొస్తలునిగా* పని చేయటానికి రమ్మని
నన్ను పిలిచినాడు. దేవుని సువార్తను ప్రకటించటానికి
నన్ను ప్రత్యేకించినాడు.
2దేవుడు ఈ సువార్తను తన ప్రవక్తలతో వ్రాయించి
పవిత్ర లేఖనముల ద్వారా ఇంతకు క్రితమే తెలియ
చేసాడు. 3ఈ సువార్త దేవుని కుమారుడును మన
ప్రభువు అయిన యేసుక్రీస్తును గురించి. ఆయన
దావీదు వంశంలో మానవునిగా జన్మించాడు. 4పవిత్ర
మైన దేవుని ఆత్మ ఆయన్ని తన శక్తితో బ్రతికించి,
ప్రభువైన యేసుక్రీస్తు దేవుని కుమారుడని నిరూపించి
నాడు. 5ఆయన ద్వారా నేను దేవుని దయను పొంది
ఆయన కోసం అపొస్తలుడనయ్యాను. ప్రజలందరు
సువార్తను విశ్వసించి దాన్ని అనుసరించాలని దేవుని
ఉద్దేశ్యం. 6యేసుక్రీస్తుకు చెందిన వారవుటకు పిలువ
బడిన వాళ్ళలో మీరు కూడా ఉన్నారు. 7అందువల్ల
రోము పట్టణంలో ఉన్న మీ అందరికీ వ్రాయుట
మేమనగా మీరు దేవునికి ప్రియమైన వాళ్ళు. ఆయన
మిమ్మల్ని తన ప్రజగా ఉండటానికి పిలిచాడు. మన
తండ్రియైన దేవుడు, యేసుక్రీస్తు ప్రభువు మీకు
అనుగ్రహాన్ని ప్రసాదించి మీలో శాంతి కలుగు
జేయునుగాక!

రోము నగరాన్ని దర్శించాలని అభిలాష

8మీ విశ్వాసాన్ని గురించి ప్రపంచానికంతా తెలి
సింది. కనుక నన్ను ముందు యేసుక్రీస్తు ద్వారా
దేవునికి కృతజ్ఞతలు అర్పించనివ్వండి. 9నేను దేవుని
కుమారుని సువార్తను ప్రకటించి మనస్ఫూర్తిగా ఆయన
సేవ చేస్తున్నాను. 10నేను ప్రార్థనలు చేసినప్పుడెల్లా
విడువకుండా మిమ్మల్ని జ్ఞాపకం చేసుకొంటాను.
దానికి ఆ దేవుడే సాక్షి. చివరకు ఇప్పుడైనా నేను మీ
దగ్గరకు రావటానికి దైవేచ్ఛవల్ల మార్గం ఏర్పడాలని
ప్రార్థిస్తున్నాను. 11మీకు ఆధ్యాత్మిక శక్తి కలిగేటట్లు
ఆత్మీయవరాన్ని అందించాలని మీ దగ్గరకు రావాలను
కొంటున్నాను. 12అంటే మీరూ, నేనూ మనలోవున్న
విశ్వాసం ద్వారా పరస్పరం ప్రోత్సాహపరచు కోవాలని
ఆశిస్తున్నాను. 13సోదరులారా! నేను, మిగతా యూదు
లుకాని వాళ్ళనుండి ఫలం పొందినట్లే మీ నుండి కూడా
ఫలం పొందాలని, మీ దగ్గరకు రావాలని ఎన్నోసార్లు
అనుకున్నాను. కాని ఇప్పటి వరకు ఆటంకాలు కలి
గాయి. ఈ విషయం మీరు గ్రహించాలని నా కోరిక.
14గ్రీకులకు, గ్రీకులు కాని వాళ్ళకు, జ్ఞానులకు,
అజ్ఞానులకు బోధించవలసిన కర్తవ్యం నాది. 15అందుకే
రోము నగరంలో ఉన్న మీకు కూడా సువార్త ప్రక
టించాలని అనుకొంటున్నాను.
16సువార్త విషయంలో నేను సిగ్గుపడను. ఎందు
కంటే, విశ్వాసమున్న ప్రతి ఒక్కరికీ, అంటే యూదులకే
కాక ఇతరులకు కూడా రక్షణను కలిగించే దేవుని శక్తి
అది. 17ఈ సువార్తలో దేవుడు మానవుల్ని నీతిమంతు
లుగా పరిగణించే విధానాన్ని గురించి చెప్పబడివుంది.
అది విశ్వాసంతో మొదలై విశ్వాసంతో అంతమౌ
తుంది. దీన్ని గురించి లేఖనాల్లో, “విశ్వాసంవల్ల నీతి
మంతుడైన వాడు అనంతజీవితం పొందుతాడు”* అని
వ్రాయబడి ఉంది.

యూదులుకాని వాళ్ళు చేసిన పాపాలు

18భక్తిహీనులై దుర్బుద్ధితో సత్యాన్ని అణిచిపెట్టే
ప్రజలపై, దేవుడు స్వర్గంనుండి తన ఆగ్రహాన్ని
చూపుతాడు. 19తనను గురించి తెలియవలసిన విష
యాలు దేవుడు వాళ్ళకు తెలియచేసాడు కనుక అవి
వాళ్ళకు స్పష్టంగా తెలుసు. 20కంటికి కనిపించని దేవుని
గుణాలు, అంటే, శాశ్వతమైన ఆయన శక్తి, దైవికమైన
ఆయన ప్రకృతి ప్రపంచం సృష్టింపబడిన నాటినుండి
స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆయన సృష్టి ద్వారా,
ఆయన గుణాన్ని మానవులు చూడగలిగారు. కనుక
వాళ్ళు ఏ సాకూ చెప్పలేని స్థితిలో ఉన్నారు. 21ఎందు
కంటే, వాళ్ళకు దేవుడెవరో తెలిసినా, వాళ్ళాయనను
దేవునిగా స్తుతింపలేదు. ఆయనకు కృతజ్ఞతలు కూడా
చెప్పలేదు. దానికి మారుగా వాళ్ళలో పనికిమాలిన
ఆలోచనలు కలిగాయి. తెలివిలేని వాళ్ళ మనసులు
అంధకారమైపోయాయి. 22వాళ్ళు తాము తెలివిగల
వాళ్ళమని చెప్పుకొన్నారు కాని మూర్ఖులవలె

అపొస్తులుడు అనగా పంపబడినవాడు అని అర్థం.

విశ్వాసం ... పొందుతాడు హబక్కూకు 2:4.

ప్రవర్తించారు. 23ఏలాగనగా చిరకాలం ఉండే దేవుని
తేజస్సును నశించిపోయే మనిషిని పోలిన విగ్రహాలకు,
పక్షి విగ్రహాలకు, జంతువుల విగ్రహాలకు, ప్రాకే ప్రాణుల
విగ్రహాలకు మార్చి వాటిని పూజించారు.

24అందువల్ల దేవుడు వాళ్ళను, వాళ్ళ హృదయా
లలోని మలినమైన లైంగిక కోరికలు తీర్చు కోవటానికి
వదిలివేసాడు. తద్వారా వాళ్ళు పరస్పరం తమ దేహా
లను మలినం చేసుకొన్నారు. 25దేవుడు చెప్పిన
సత్యాన్ని అసత్యానికి మార్చారు. సృష్టికర్తను పూజించి
ఆయన సేవ చెయ్యటానికి మారుగా ఆ సృష్టికర్త
సృష్టించిన వాటిని పూజించి వాటి సేవ చేసారు.
సృష్టికర్త సర్వదా స్తుతింపదగినవాడు. ఆమేన్!

26పురుషులు కూడా ఈ విధంగా చెయ్యటం వల్ల,
దేవుడు వాళ్ళను సిగ్గుమాలిన తమ కోరికలకు
వదిలివేసాడు. వాళ్ళ స్త్రీలు కూడా సహజ సంపర్కాలను
వదిలివేసి అసహజమైన సంపర్కాలకు అలవాటు పడి
పోయారు. 27అదే విధంగా, పురుషులు కూడా స్త్రీలతో
సహజ సంపర్కాలు వదిలి వేసి పురుషులతో సంపర్కం
పొందాలనే కోరికలతో చెలరేగి పోయారు. పురుషులు
పురుషులతో అసహజమైన సహవాసాలు చేసి తమ
అసహజతకు తగిన శిక్షను స్వయంగా అను
భవిస్తున్నారు.

28పైగా వాళ్ళు దేవునికి సంబంధించిన జ్ఞానాన్ని
లెక్కచెయ్యలేదు. కనుక దేవుడు వాళ్ళను వాళ్ళ నీచ
బుద్ధికి వదిలి వేసాడు. తద్వారా వాళ్ళు చెయ్యరాని
పనులు చేసారు. 29అన్యాయం, దుష్టత్వం, దురాశ,
దుర్నీతి, ద్వేషం, హత్య, పోరాటం, మోసం, అసూయ
అనే గుణాలు వాళ్ళలో సంపూర్ణంగా నిండి పోయాయి.
వాళ్ళు వృధాగా మాట్లాడుతూ, 30ఇతర్లను నిందిస్తూ,
దేవుణ్ణి ద్వేషిస్తూ, ఇతర్లపై దౌర్జన్యం చూపుతూ,
గర్విస్తూ, బడాయిలు చెప్పుకొంటూ జీవిస్తూ
ఉంటారు. దుర్మార్గపు పనులు చెయ్యటానికి రకరకాల
మార్గాలు కనిపెడ్తూ ఉంటారు. అంతేకాక తమ తల్లి
దండ్రుల పట్ల అవిధేయతగా ప్రవర్తిస్తూ ఉంటారు.
31వాళ్ళలో తెలివిలేదు, విశ్వాసము లేదు, హృదయము
లేదు, కనికరం లేదు. 32దేవుని నీతి నియమములకు
వ్యతిరేకంగా ఇలాంటి పనులు చేసే వాళ్ళకు మరణ
శిక్ష తప్పదని వాళ్ళకు తెలుసు. కాని వాళ్ళు ఆ పనులు
చేస్తూ ఉండటమే కాకుండా ఆ పనులు చేసే వాళ్ళను
మెచ్చుకొంటూ ఉంటారు.

దేవుని తీర్పు

2 ఇతర్లపై తీర్పు చెప్పే నీవు, ఏ సాకూ చెప్పలేని
స్థితిలో ఉన్నావు. ఎందుకంటే, ఏ విషయాల్లో
నీవు ఇతర్లపై తీర్పు చెపుతున్నావో అవే పనులు నీవు
కూడా చేస్తున్నావు. అందువల్ల నీకు నీవే శిక్ష
విధించుకుంటున్నావు. 2దేవుడు అలాంటి దుర్మార్గపు
పనులు చేస్తున్న వాళ్ళకు సత్యం ఆధారం మీద న్యాయ
మైన శిక్ష విధిస్తాడని మనకు తెలుసు. 3మిత్రమా! ఏ
కారణాల వల్ల నీవు వాళ్ళపై తీర్పు చెపుతున్నావో
అవే పనులు నీవు కూడా చేస్తున్నావు. మరి అలాంట
ప్పుడు దేవుని శిక్షను తప్పించుకోగలనని ఎలా అను
కుంటున్నావు? 4లేక, నీవు దేవుని అనంతమైన
దయను, క్షమను, సహనాన్ని ద్వేషిస్తున్నావా? నీవు
మారుమనస్సు పొందాలని దేవుడు నీపై దయ
చూపాడు. ఈ విషయం నీకు తెలియదా? 5కాని,
నీది కఠిన హృదయం. అది పశ్చాత్తాపం పొందదు.
కనుక దేవుడు ఆగ్రహం చూపే రోజున నీకు లభింప
నున్న శిక్షను స్వయంగా ఎక్కువ చేసు కొంటు
న్నావు. ఆ రోజు న్యాయమైన తీర్పు నీకు వ్యక్తమౌ
తుంది. 6ఆ రోజు దేవుడు ప్రతి ఒక్కనికి అతడు
చేసిన పనిని బట్టి ప్రతిఫలం ఇస్తాడు.* 7కొందరు
ఎప్పుడూ మంచి పనులు చేస్తూ ఉంటారు. వాళ్ళు
తేజస్సును, గౌరవాన్ని, నశించని దేహాన్ని పొందాలని
ఎదురుచూస్తూ ఉంటారు. అలాంటి వాళ్ళకే దేవుడు
అనంత జీవాన్నిస్తాడు. 8మరికొందరు సత్యాన్ని తృణీ
కరించి, చెడును అనుసరిస్తూ స్వార్థంతో జీవిస్తూ
ఉంటారు. దేవుడు అలాంటి వాళ్ళపై తన ఆగ్రహాన్ని
తీవ్రంగా చూపుతాడు. 9చెడును చేసిన ప్రతి మనిషికి
కష్టాలు, దుఃఖాలు సంభవిస్తాయి. అవి యూదులకు,
తర్వాత ఇతరులకు కూడా సంభవిస్తాయి. 10మంచి
చేసిన ప్రతి ఒక్కనికి తేజస్సు, గౌరవము, శాంతి లభి
స్తాయి. అవి మొదట యూదులకు తర్వాత ఇతరులకు
కూడా లభిస్తాయి. 11దేవుడు పక్షపాతం చూపడు.

12ధర్మశాస్త్రము లేని పాపులు ధర్మశాస్త్రము లేకుం
డానే నశించిపోతారు. అలాగే ధర్మశాస్త్రం ఉండి కూడా
పాపం చేసిన వాళ్ళపై దేవుడు ధర్మ శాస్త్రానుసారం
తీర్పు చెపుతాడు. 13ఎందుకంటే, ధర్మశాస్త్రాన్ని
విన్నంత మాత్రాన దేవుని దృష్టిలో నీతి మంతులు
కాలేరు. కాని ధర్మశాస్త్రంలో ఉన్న నియమాల్ని విధేయ
తతో ఆచరించే వాళ్ళను దేవుడు నీతిమంతులుగా
పరిగణిస్తాడు. 14యూదులుకాని వాళ్ళకు ధర్మశాస్త్రం
లేదు. కాని వాళ్ళు సహజంగా ధర్మశాస్త్రం చెప్పినట్లు
నడుచుకొంటే వాళ్ళకు ధర్మశాస్త్రం లేకపోయినా,
వాళ్ళు నడుచుకునే పద్ధతే ఒక ధర్మశాస్త్రం అవుతుంది.
15వాళ్ళ ప్రవర్తన, ధర్మశాస్త్ర నియమాలు వాళ్ళ హృద
యాలపై వ్రాయబడినట్లు చూపిస్తుంది. ఇది నిజమని
వాళ్ళ అంతరాత్మలు కూడా చెపుతున్నాయి. వాళ్ళు
కొన్ని సార్లు సమర్థించుకొంటూ, మరి కొన్నిసార్లు
నిందించుకొంటూ, తమలోతాము వాదించుకుంటూ
ఉంటారు. 16ఆ రోజు దేవుడు మానవుల రహస్య
ఆలోచనలపై యేసుక్రీస్తు ద్వారా తీర్పు చెపుతాడు.

ప్రతి … ఇస్తాడు కీర్తన 62:12; సామె. 24:12.

నేను ప్రజలకు అందించే సువార్త ఈ విషయాన్ని తెలియ జేస్తుంది.

యూదులు, వాళ్ళ ధర్మశాస్త్రము

17నీవు యూదుడవని చెప్పుకొంటావు. ధర్మ
శాస్త్రాన్ని నమ్ముకొన్నావు. దేవునితో నీకు ఉన్న సంబం
ధాన్ని గురించి గర్వంగా చెప్పుకుంటావు. 18నీవు ధర్మ
శాస్త్రం ప్రకారము శిక్షణ పొందావు. దేవుని ఉద్దేశ్యం
తెలుసుకొన్నావు. మంచిని గుర్తించ గలుగుతున్నావు.
19అంధులకు మార్గదర్శివని, చీకట్లో ఉన్నవాళ్ళకు
వెలుగువంటివాడవని నీవను కొంటున్నావు. 20మీ ధర్మ
శాస్త్రంలో జ్ఞానం, సత్యం ఉన్నాయి కనుక నీవు మూర్ఖు
లను సరిదిద్దగలననుకొంటున్నావు. అజ్ఞానులకు
బోధించగలననుకొంటున్నావు. 21ఇతర్లకు బోధించే
నీవు స్వయంగా నీకు నీవే ఎందుకు బోధించుకోవటం
లేదు? దొంగతనము చేయరాదని బోధించే నీవు
దొంగతనము చేయవచ్చా? 22వ్యభిచారం చేయరాదని
బోధించే నీవు వ్యభిచారం చేయవచ్చా? విగ్రహారా
ధనను అసహ్యించుకునే నీవు మందిరాలు దోచు
కోవచ్చా? 23ధర్మశాస్త్రాన్ని గురించి గర్వంగా చెప్పు
కొనే నీవు ధర్మశాస్త్రాన్ని అతిక్రమించి దేవుణ్ణి అగౌరవ
పరచవచ్చా? 24ఈ విషయంపై, "నీ కారణంగా దేవుని
పేరు యూదులుకాని వాళ్ళ మధ్య దూషింపబడింది"*
అని వ్రాయబడివుంది.
25ధర్మశాస్త్రాన్ని అనుసరిస్తే సున్నతికి* విలువ
ఉంది. కాని నీవు ధర్మశాస్త్రాన్ని ఉల్లంఘిస్తే, నీ సున్నతికి
విలువలేదు. 26కనుక సున్నతి చేయించుకోని వాళ్ళు
ధర్మశాస్త్ర నియమాల్ని పాటిస్తే వాళ్ళు సున్నతి
చేయించుకొన్న వాళ్ళతో సమానము కదా?
27యూదులైన మీ దగ్గర ధర్మశాస్త్రం వ్రాత మూలంగా
ఉంది. మీరు సున్నతి చేయించుకుంటారు. అయినా,
మీరు ధర్మశాస్త్రాన్ని ఉల్లంఘించారు కనుక, ధర్మ
శాస్త్రాన్ని అనుసరిస్తున్న వ్యక్తి, అతడు సున్నతి పొందని
వాడైనా మీరు తప్పు చేస్తున్నారని రుజువు చేస్తున్నాడు.
28నిజమైన సున్నతి బాహ్యమైనది, శారీరకమైనది
కాదు. అదేవిధంగా యూదునివలే బాహ్యంగా కనబడి
నంత మాత్రాన యూదుడుకాలేడు. 29అంతరంగంలో
యూదునిగా ఉన్నవాడే నిజమైన యూదుడు. హృద
యపు సున్నతి అంటే పరిశుద్ధాత్మ ద్వారా సున్నతి
పొందటం అన్నమాట. ధర్మశాస్త్ర నియమంతో కాదు.
ఇలాంటివాణ్ణి దేవుడు మెచ్చుకొంటాడు. మానవులు
కాదు.

3 సున్నతి పొందిన వాళ్ళలో ఏదైనా ప్రత్యేకత
ఉందా? లేదు. మరి అలాంటప్పుడు యూదు
లుగా ఉండటంవల్ల వచ్చిన లాభమేమిటి? 2ఎంతో
లాభం ఉంది. అన్నిటికన్నా ముఖ్యమేమిటంటే దేవుడు
వాళ్ళకు తన సందేశాన్ని అప్పగించాడు. 3మరి వాళ్లల్లో
కొందరు నమ్మతగని వాళ్ళున్నంత మాత్రాన దేవుడు
నమ్మతగని వాడని అనగలమా? 4అలా అనలేము. ప్రతి
ఒక్కడూ అసత్యం చెప్పినాసరే, దేవుడు మాత్రం
సత్యవంతుడుగా ఉంటాడు! ఈ విషయమై ఇలా
వ్రాయబడివుంది:

> "నీవు మాట్లడినప్పుడు నిజం చెప్పావని
> బుజువౌతుంది. నీపై విచారణ జరిగి
> నప్పుడు నీవు గెలుస్తావు!"
>
> *కీర్తన 51:4*

5మనం అధర్మంగా ఉన్నాము కనుకనే దేవునిలో
ఉన్న ధర్మం స్పష్టంగా కనిపిస్తోందంటే ఏమనగలము?
దేవుడు మనల్ని శిక్షించి తప్పు చేస్తున్నాడనగలమా?
నేను మానవ నైజం ప్రకారం తర్కిస్తున్నాను. 6ఎన్న
టికీ కాదు. అలాగైనట్లైతే దేవుడు ప్రపంచంపై ఎట్లా
తీర్పు చెప్పగలడు?
7"నేను అసత్యవంతునిగా ఉండటంవల్ల దేవుడు
సత్యవంతుడనే కీర్తి పెరుగుతున్నట్లైతే, నేను పాపినని
ఇంకా ఎందుకంటున్నారు? 8మంచి కలగటానికి మనం
పాపంచేద్దాం" అని అనకూడదు. మేమీ విధంగా బోధిం
చినట్లు కొందరు మమ్మల్ని నిందించి అవమానిస్తు
న్నారు. వాళ్ళకు తగిన శిక్ష లభిస్తుంది.

నీతిమంతుడొక్కడూ లేడు

9మరి ఇంతకూ ఏమని నిర్ణయం చేద్దాం? మనం
వాళ్ళకంటే ఉత్తమమైన వాళ్ళమనా? ఎన్నటికి కాదు.
యూదులు, యూదులుకాని వాళ్ళు, అందరూ సమా
నంగా పాపం చేసారు. దీన్ని నేనిదివరకే బుజువు
చేసాను. 10ఈ విషయమై ఇలా వ్రాయబడి ఉంది:

> "నీతిమంతుడు లేడు. ఒక్కడు కూడా లేడు!
> 11 అర్థం చేసుకొనేవాడొక్కడూ లేడు. దేవుణ్ణి
> అన్వేషించే వాడెవ్వడూ లేడు.
> 12 అందరూ వెనక్కు తిరిగి వెళ్ళిపోయారు.
> అందరూ కలిసి పనికిరాని వాళ్ళైపోయారు.
> మంచి చేసే వాడొక్కడూ లేడు. ఒక్కడు
> కూడా లేడు!"
>
> *కీర్తన 14:1-3*

నీ కారణంగా ... దూషింపబడింది యెషయా 52:5; యెహెజ్కే. 36:22

సున్నతి పురుషాంగము యొక్క ముందు చర్మాన్నికోయటం. ప్రతియూదా బాలునికి ఈ సున్నతి చేసే వాళ్ళు. దేవుడు అబ్రాహాముతో చేసిన ఒప్పందానికి ఇది బాహ్యమైన గుర్తు.

13 "వాళ్ళ నోళ్ళు తెరుచుకొన్న సమాధుల్లా
ఉన్నాయి. వాళ్ళ నాలుకలు మోసాలు పలు
కుతూ ఉంటాయి;"
కీర్తన 5:9

"వాళ్ళ పెదాలపై పాము విషం ఉంటుంది!"
కీర్తన 140:3

14 "వాళ్ళ నోటినిండా తిట్లూ, ద్వేషంతో
కూడుకొన్న మాటలు ఉంటాయి!"
కీర్తన 10:7

15 "వాళ్ళ పాదాలు రక్తాన్ని చిందించటానికి
తొందర పడ్తుంటాయి.
16 వాళ్ళు తాము నడిచిన దారుల్లో వినాశ
నాన్ని, దుఃఖాన్ని వదులుతుంటారు.
17 వాళ్ళకు శాంతి మార్గమేదో తెలియదు!"
యెషయా 59:7-8

18 "వాళ్ళ కళ్ళలో దైవభీతి కనిపించదు."
కీర్తన 36:1

19ధర్మశాస్త్ర నియమాలు ధర్మశాస్త్రాన్ని అనుసరిం
చవలసిన వారికి వర్తిస్తాయని మనకు తెలుసు. తద్వారా
ప్రపంచంలో ఉన్న వాళ్ళందరూ, అంటే యూదులు
కాని వాళ్ళేకాక, యూదులు కూడా దేవునికి లెక్క
చెప్పవలసి ఉంటుంది. ఎవ్వరూ తప్పించుకోలేరు.
20ధర్మశాస్త్రం తెలిస్తే పాపాన్ని గురించి జ్ఞానం కలుగు
తుంది. అంతేకాని, ధర్మశాస్త్రాన్ని అనుసరించినంత
మాత్రాన దేవుని దృష్టిలో నీతిమంతులం కాలేము.

విశ్వాసం ద్వారా నీతిమంతుడు కావటం

21కాని దేవుడు ఇప్పుడు ధర్మశాస్త్రం ఉపయోగిం
చకుండా నీతిమంతులయ్యే విధానం మనకు తెలి
యచేసాడు. ఈ విధానాన్ని ప్రవక్తలు ముందే చెప్పారు.
ఇది ధర్మశాస్త్రంలోనూ ఉంది. 22దీని ప్రకారం యేసు
క్రీస్తులో మనకున్న విశ్వాసంవల్ల దేవుడు మనల్ని
నిర్దోషులుగా పరిగణిస్తున్నాడని విదితమౌతుంది.
ఆయనను విశ్వసించిన ప్రతి ఒక్కనికి ఈ విధానం
వర్తిస్తుంది. 23అందరూ పాపం చేసారు, కనుక దేవుని
తేజస్సు* పంచుకోవటానికి ఎవ్వరికీ అర్హత లేదు.
అందువల్ల ఈ విధానం అందరికీ వర్తిస్తుంది. వ్యత్యాసం
లేదు. 24కాని, దేవుడు వాళ్ళను తన ఉచితమైన కృపవల్ల
నీతిమంతులుగా చేస్తున్నాడు. ఇది యేసుక్రీస్తు వల్ల
కలిగే విముక్తి ద్వారా సంభవిస్తుంది. 25దేవుడు ఇది
వరలో ప్రజలు చేసిన పాపాల్ని లెక్క చెయ్యకుండా
సహనం వహించాడు. ఆయన తన నీతిని నిరూపించా
లని యేసుక్రీస్తు రక్తాన్ని విశ్వసించే ప్రజలకోసం ఆయ
నను కరుణాపీఠంగా చేసాడు. 26అలా చేసి ఇప్పుడు
తన నీతిని ప్రదర్శిస్తున్నాడు. ప్రజలు తనను నీతిమంతు
నిగా పరిగణించాలని, యేసును విశ్వసించే ప్రజలను
నీతిమంతులుగా చెయ్యాలని ఆయన ఉద్దేశ్యం.
27మరి, మనం గర్వించటానికి కారణం ఉందా?
ఖచ్చితంగా లేదు. ఏ న్యాయం ప్రకారం కారణం లేదని
చెప్పగలుగుతున్నాము? విశ్వాసానికి సంబంధించిన
న్యాయంవల్ల కారణం లేదని చెపుతున్నాము. కాని
క్రియా న్యాయం వల్లకాదు. 28మనిషిలో ఉన్న విశ్వాసం
అతణ్ణి నీతిమంతునిగా చేస్తుంది. ధర్మశాస్త్రం ఆదే
శించిన క్రియలు చేసినందుకు కాదు. ఇది నేను ఖచ్చి
తంగా చెప్పగలను. 29దేవుడు యూదులకు మాత్రమే
దేవుడా? దేవుడొక్కడే కనుక ఆయన యూదులు
కానివాళ్లకు కూడా దేవుడే. 30దేవుడు సున్నతి పొందిన
వాళ్లను వాళ్ళలో విశ్వాసం ఉంది కనుక నీతిమంతులుగా
పరిగణిస్తాడు. సున్నతి పొందని వాళ్ళను కూడా వాళ్ళ
విశ్వాసాన్ని బట్టి నీతిమంతులుగా పరిగణిస్తాడు. 31మరి
అలాగైతే, ఈ విశ్వాసాన్ని స్థాపించి మనం ధర్మశాస్త్రాన్ని
రద్దు చేస్తున్నామా? కాదు. దాని విలువను ఎత్తి
చూపిస్తున్నాము.

అబ్రాహాము యొక్క విశ్వాసం

4 అబ్రాహాము మన మూలపురుషుడు. అతడు ఈ
విషయంలో ఏమి నేర్చుకొన్నాడు! 2అబ్రాహాము
చేసిన కార్యాలవలన అతడు నీతిమంతునిగా పరిగణింప
బడి ఉంటే అతడు గర్వించటానికి కారణం ఉండేది.
కాని దేవుని యెదుట కాదు 3ఈ విషయాన్ని గురించి
ఈ విధంగా వ్రాయబడి ఉంది: "అబ్రాహాము దేవుణ్ణి
విశ్వసించాడు కనుక దేవుడు అతణ్ణి నీతిమంతునిగా
పరిగణించాడు."*
4పనిచేసేవానికి కూలి దొరుకుతుంది. అది అతని
హక్కు. ఆ వచ్చిన జీతం బహుమానం కాదు. 5దుర్మా
ర్గుల్ని నీతుమంతులుగా చెయ్యగల దేవుడు, వాళ్ళు
కార్యాలు చెయ్యకపోయినా వాళ్ళు తనను విశ్వసిస్తే,
వాళ్ళ విశ్వాసాన్నిబట్టి వాళ్ళను నీతిమంతులుగా
పరిగణిస్తాడు. 6క్రియలు చేయకున్నా దేవునిచే నీతి
మంతునిగా పరిగణింపబడిన మానవుడు ధన్యుడు. ఈ
విషయాన్ని గురించి దావీదు ఈ విధంగా అన్నాడు:

7 "దేవుడు ఎవరి తప్పుల్ని, పాపాల్ని, క్షమి
స్తాడో వాళ్ళు ధన్యులు.

తేజస్సు అనగా మహిమ.

అబ్రాహాము … పరిగణించాడు ఆది. 15:6.

8ఎవరి పాపాల్ని ప్రభువు వాళ్ళ లెక్కలో
వెయ్యడో వాళ్ళు ధన్యులు.”
కీర్తన 32:1-2

9మరి, సున్నతి చేయించుకొన్న వాళ్ళు మాత్రమే
ధన్యులా లేక సున్నతి చేయించుకోని వాళ్ళు కూడా
ధన్యులా? అబ్రాహాములో విశ్వాసం ఉండటం వల్ల
దేవుడతణ్ణి నీతిమంతునిగా పరిగణించాడని మన
మంటూ వచ్చాము. 10దేవుడు, అతణ్ణి నీతిమంతు
నిగా ఎప్పుడు అన్నాడు? సున్నతి చేయించుకొన్న
పిదపనా లేక ముందా? సున్నతి చేయించుకున్న పిదప
కాదు, ముందే. 11అబ్రాహాము సున్నతి చేయించు
కోకముందు అతనిలో విశ్వాస ముండటం వల్ల దేవుడ
తణ్ణి నీతిమంతునిగా పరిగణించాడు. దీనికి చిహ్నంగా
అబ్రాహాము సున్నతిని ఒక ముద్రగా పొందాడు.
తద్వారా సున్నతి పొందకున్నా, విశ్వాసం ఉన్న
వాళ్ళకు అతడు తండ్రి అయ్యాడు. వీళ్ళను నీతిమంతు
లుగా పరిగణించాలని దేవుని ఉద్దేశం. 12అబ్రాహాము
సున్నతి చేయించు కొన్న వాళ్ళకు కూడా తండ్రి.
అంటే అందరికీ కాదు. మన తండ్రి అబ్రాహాము సున్నతి
చేయించు కోకముందు నుండి అతనిలో ఉన్న విశ్వా
సాన్ని తమలో చూపిన వాళ్ళకు మాత్రమే అతడు
తండ్రి. 13అబ్రాహాము మరియు అతని సంతానం
ప్రపంచాన్ని వారసత్వంగా పొందుతారని దేవుడు
వాగ్దానం చేసాడు. ఈ వాగ్దానం ధర్మశాస్త్రాన్ని పాటించి
నందుకు చెయ్యలేదు. అతనిలో విశ్వాస ముండటం
వలన దేవుడతణ్ణి నీతిమంతునిగా పరిగణించి ఈ
వాగ్దానం చేసాడు. 14ఒకవేళ వారసులు కావటానికి ధర్మ
శాస్త్రం కారణమైతే, విశ్వాసానికి విలువ ఉండదు. పైగా
వాగ్దానానికి అర్థం ఉండదు. 15ధర్మశాస్త్రం ఉంటే దేవుని
ఆగ్రహం ఉంటుంది. కాని ధర్మశాస్త్రం లేకపోతే దాన్ని
అతి క్రమించే ప్రశ్నేరాదు.

16ఆ వాగ్దానము విశ్వాసము ఉండటం వల్ల సంభవి
స్తోంది. అది ఉచితంగా లభించాలని దేవుని ఉద్దేశ్యం.
అది అబ్రాహాము సంతానాని కంతా వర్తిస్తుందని దేవుడు
అభయమిచ్చాడు. అంటే ధర్మశాస్త్రం ఉన్న వాళ్ళకే
కాకుండా అబ్రాహాములో ఉన్న విశ్వాసాన్ని తమలో
వ్యక్తం చేసే వాళ్ళకు కూడా అది వర్తిస్తుందన్న మాట.
అబ్రాహాము మనందరికీ తండ్రి. 17దీన్ని గురించి ఈ
విధంగా వ్రాయబడి ఉంది: “నేను నిన్ను ఎన్నో జనాం
గములకు తండ్రినిగా చేస్తాను.”* దేవుని దృష్టిలో
అబ్రాహాము మనకు తండ్రిలాంటి వాడు. దేవుడు చని
పోయిన వాళ్ళకు ప్రాణం పొయ్యగలడు. తన ఆజ్ఞ
లతో లేనివాటిని సృష్టించగలడు. అలాంటి దేవుణ్ణి
అబ్రాహాము విశ్వసించాడు.

18నిరాశా సమయంలో అబ్రాహాము ఆశతో నమ్మి
కొన్నాడు. అందుకే అతడు ఎన్నో జనములకు తండ్రి
అయ్యాడు. “నీ సంతతి వాళ్ళు చాలా మంది ఉంటారు”
అని దేవుడు చెప్పిన ప్రకారమే జరిగింది. 19అప్పటికి
అబ్రాహాముకు సుమారు నూరు సంవత్సరాల వయస్సు.
అతని శరీరం బలహీనంగా ఉండింది. పైగా శారాకు
గర్భం దాల్చే వయస్సు దాటిపోయి ఉంది. ఈ
సంగతులు అబ్రాహాముకు తెలుసు. అయినా అతని
విశ్వాసం సన్నగిల్లలేదు. 20దేవుడు చేసిన వాగ్దా నంలో
అతడు తన విశ్వాసాన్ని కోల్పోలేదు. దానికి మారుగా
అతడు దృఢ విశ్వాసంతో దేవుణ్ణి స్తుతించాడు.
21దేవుడు తాను చేసిన వాగ్దానాన్ని నిలుపు కోగలడని,
ఆ శక్తి ఆయనలో ఉందని అబ్రాహాముకు సంపూర్ణ
మైన విశ్వాసం ఉండినది. 22ఈ కారణంగానే, “దేవు
డతణ్ణి నీతిమంతునిగా పరిగణించాడు.” 23‘నీతిమంతు
నిగా పరిగణించాడు’ అన్న పదాలు అతనికొరకు
మాత్రమే వ్రాయబడలేదు. 24అవి మనకోసం కూడా
వ్రాయబడ్డాయి. మనము మన యేసుప్రభువును బ్రతి
కించిన దేవునియందు విశ్వసిస్తున్నాము. కనుక దేవుడు
మనల్ని కూడా నీతిమంతులుగా పరిగణిస్తాడు.
25దేవుడు మన పాపాల కోసం ఆయన్ని మరణానికి
అప్పగించాడు. మనం నీతిమంతులం కావాలని
ఆయన్ని బ్రతికించాడు.

దేవునితో స్నేహము

5 మనలో విశ్వాసము ఉండటం వలన దేవుడు
మనము నీతిమంతులమని తీర్పు చెప్పాడు. ఆ
కారణంగా, మన యేసు క్రీస్తు ప్రభువు ద్వారా మనకు
దేవునితో స్నేహం కలిగింది. 2మనం ప్రస్తుతం జీవి
స్తున్న జీవితం దేవుని అనుగ్రహం వల్ల సంభవించింది.
ఇది విశ్వాసంగల మనకు యేసుక్రీస్తు ద్వారా లభిం
చింది. దేవుని తేజస్సులో భాగం పంచుకొంటామనే
ఆశ మనలో ఉండటం వల్ల మనకు ఎంతో ఆనందం
కలుగుతోంది. 3అంతేకాదు, కష్టాలు సహనాన్ని
పెంపొందింపచేస్తాయని మనకు తెలుసు. కనుక
మనము కష్టాలు అనుభవించటంలో కూడా ఆనం
దాన్ని పొందుతున్నాము. 4సహనం వల్ల దేవుని మెప్పు,
మెప్పువల్ల ఆయన తేజస్సులో భాగం పంచు
కొంటామనే నిరీక్షణ కలుగుతోంది. 5దేవుడు మన
కిచ్చిన పరిశుద్ధాత్మ ద్వారా తన ప్రేమను మనపై
కురిపించాడు. కనుక ఆ ఆశ విషయంలో మనకు
నిరాశ కలుగదు.

6నిజానికి మనలో శక్తి లేని సమయాన భక్తిహీనుల
మైన మన కోసం క్రీస్తు మరణించాడు. 7నీతిమంతుల
కోసం మరణించటం చాలా అరుదు. మంచి స్నేహితుని
కోసం ఒకడు ధైర్యం చేసి, మరణిస్తే మరణించవచ్చు.

నేను ... చేస్తాను ఆది. 17:5.

8కాని మనమింకా పాపంలో ఉన్నప్పుడే క్రీస్తు మన
కోసం మరణించాడు. ఈ విధంగా దేవుడు తన ప్రేమను
మనకోసం వ్యక్తం చేసాడు.
9దేవుడు యేసుక్రీస్తు రక్తంద్వారా మనము
నీతిమంతులమని తీర్పు చెప్పాడు. కనుక మనము
దేవుని ఆగ్రహం నుండి తప్పకుండా రక్షింపబడుతాము.
ఇది యేసుక్రీస్తు ద్వారా సంభవిస్తుంది. 10ఒకప్పుడు
మనం దేవుని శత్రువులం. అయినా తన కుమారుని
మరణంవల్ల మనకు ఆయనతో సమాధానం కలిగింది.
కనుక క్రీస్తు జీవితం ద్వారా ఆయన మనల్ని తప్ప
కుండా రక్షిస్తాడు. 11పైగా మన యేసుక్రీస్తు ప్రభువు
ద్వారా దేవునితో స్నేహం కలిగినందుకు మనం
ఇప్పుడు ఆనందిస్తున్నాము.

ఆదాము వల్ల మరణం, క్రీస్తు వల్ల జీవం

12పాపం ఈ ప్రపంచంలోకి ఆదాము ద్వారా
ప్రవేశించింది. పాపం ద్వారా మరణం సంభవించింది.
అంతేకాక అందరూ పాపంచేసారు కనుక అందరికీ
మరణం ప్రాప్తించింది. 13ధర్మశాస్త్రానికి ముందే పాపం
ఈ ప్రపంచంలో ఉండేది. కాని ధర్మశాస్త్రం లేక పోయి
నట్లైతే పాపం లెక్కలోకి వచ్చేది కాదు. 14అయినా,
ఆదాము కాలంనుండి మోషే కాలం వరకు మానవులపై
మరణం రాజ్యం చేసింది. ఆదాము దేవుని ఆజ్ఞను
అతిక్రమించాడు. కాని అతనివలే పాపం చెయ్యని
వాళ్ళపై కూడా మరణం రాజ్యం చేసింది.
ఆదాముకు, రానున్న వానికి కొంత పోలిక ఉంది.
15కాని దేవుడు ఇచ్చిన వరానికి, ఆదాము చేసిన పాపానికి
పోలికలేదు. ఒకడు చేసిన పాపం వల్ల చాలా మంది
మరణించారు. మరొకని అనుగ్రహం వల్ల, అంటే
యేసుక్రీస్తు అనుగ్రహంవల్ల, దేవునిలో వరము, ఆయన
అనుగ్రహము ఉచితంగా లభించాయి. 16పైగా ఆదాము
ఒక్కసారి చేసిన పాపానికి నేరస్థుడుగా తీర్పు ఇవ్వ
బడింది. కాని ఎన్నో పాపాలు చేసిన మనకు దేవుని
నుండి నీతిమంతులముగా అయ్యే వరం లభించింది.
అందువల్ల ఆదాము పాపాన్ని దేవుని వరంతో పోల్చ
లేము. 17ఆదాము పాపం చేసాడు. ఆ ఒక్కని పాపం
వల్ల మరణం రాజ్యం చేసింది. కాని ఆ 'ఇంకొకని'
ద్వారా అంటే యేసుక్రీస్తు ద్వారా ఆధ్యాత్మిక జీవితం
పొంది రాజ్యం చెయ్యటం తథ్యం. ఇది దేవుని నుండి
నీతియను వరాన్ని, సంపూర్ణమైన ఆయన అను
గ్రహాన్ని పొందిన వాళ్ళకు సంభవిస్తుంది.
18అందువల్ల ఒకడు చేసిన పాపం వల్ల ప్రజలం
దరికీ శిక్ష విధించబడింది. అదే విధంగా ఒకడు ఒక
నీతికార్యాన్ని చేయటం వల్ల, అందరూ శిక్షను తప్పించు
కొని అనంతజీవితం పొందుటకు మార్గమేర్ప డింది.
19ఒకని అవిధేయతవల్ల అనేకులు పాపులుగా చేయ
బడిరి. అలాగే ఒకని విధేయతవల్ల అనేకులు నీతిమంతు
లగుదురు. 20పాపం అధికం కావాలని దేవుడు ధర్మశా
స్త్రాన్నిచ్చాడు. కాని పాపం అధికమైన చోటే అనుగ్రహం
ఇంకా అధికమయ్యింది. 21పాపం మరణంద్వారా రాజ్యం
చేసినట్లు దైవానుగ్రహం నీతిద్వారా రాజ్యం చేసింది.
మన యేసుక్రీస్తు ప్రభువుద్వారా అది మనకు అనంత
జీవం కలిగిస్తుంది.

పాపం విషయంలో మరణించాము గాని క్రీస్తులో బ్రతికినాము

6 దైవానుగ్రహం అధికం కావాలని మనం పాపం
చేసుకొంటూ పోదామంటారా? 2ఎన్నటికీ కాదు.
పాపపు జీవితం విషయంలో మనం మరణించిన
వారము. అలాంటప్పుడు మనం పాపంలో జీవించు
కొంటూ ఎట్లా ఉండగలము? 3బాప్తిస్మము పొందిన
మన మందరము క్రీస్తుయేసులో ఐక్యత పొందాము.
ఈ బాప్తిస్మము ద్వారా ఆయన మరణంలో కూడా
భాగం పంచుకొన్నామని మీకు తెలియదా? 4ఈ బాప్తి
స్మము ద్వారా మరణించి మనం ఆయనతో సహా
సమాధి పొందాము. తండ్రి తేజస్సు ద్వారా క్రీస్తు
బ్రతికింపబడినట్లుగానే మనం కూడా నూతన జీవి
తాన్ని పొందటమే ఇందులోని ఉద్దేశ్యం.
5మనం ఆయన మరణంలో ఐక్యమైనట్లుగా
ఆయన పునరుత్థానములో కూడా మనం ఐక్యం
కాగలం. 6మన పాపజీవితం క్రీస్తుతో కూడ సిలువ
వేయబడినందున, ఈ పాప శరీరం బలహీనమై, మన
మిక పాపానికి దాసులుగానుండమని మనకు తెలుసు.
7ఎందుకంటే మరణించిన ప్రతీ వ్యక్తి పాపం నుండి
విముక్తి పొందుతాడు. 8మనం క్రీస్తుతో కలిసి మరణిస్తే
ఆయనతో కూడా జీవిస్తామని నమ్ముచున్నాము.
9దేవుడు క్రీస్తును బ్రతికించాడని, ఆయనకు మళ్ళీ
మరణం ప్రాప్తించదని మనకు తెలుసు. మరణానికి
ఆయనపై అధికారం ఉండదు. 10పాపం విషయమై
ఆయన ఒకే ఒకసారి మరణించాడు. కాని ఆయన
జీవిస్తున్న జీవితం దేవుని కోసం జీవిస్తున్నాడు. 11అదే
విధంగా, మీరు పాపం విషయంలో మరణించినట్లు
దేవునికోసం యేసుక్రీస్తులో జీవిస్తున్నట్లు భావించండి.
12నశించిపోయే మన శరీరాన్ని పాపం పాలించ
కుండా జాగ్రత్త పడండి. దాని కోరికలకు లోబడకండి.
13మీ అవయవాలను దుర్నీతికి సాధనాలుగా పాపానికి
అర్పించకండి. దానికి మారుగా మీరు చనిపోయి బ్రతికి
వచ్చిన విషయం జ్ఞాపకం పెట్టుకొని మిమ్మల్ని మీరు
దేవునికి అర్పించుకోండి. మీ అవయవాలను నీతికి
సాధనాలుగా దేవునికి అర్పించండి. 14మీరు ధర్మశాస్త్రం
యొక్క ఆధీనంలోలేరు. కాని దైవానుగ్రహంలో
ఉన్నారు. కనుక పాపం మీపై రాజ్యం చెయ్యదు.

నీతికి బానిసలు

15అంటే? మనం ధర్మశాస్త్రం యొక్క ఆధీనంలో
లేమని దానికి మారుగా దైవానుగ్రహంలోనున్నామని
పాపం చెయ్యవచ్చా? అలా చెయ్యలేము. 16సేవ
చెయ్యటానికి మిమ్మల్ని మీరు బానిసలుగా అర్పించు
కొంటే మీరు సేవ చేస్తున్న యజమానికి నిజంగా
బానిసలై ఉంటారు. ఇది మీకు తెలియదా? మీరు
పాపానికి బానిసలైతే అది మరణానికి దారితీస్తుంది.
కాని, దేవుని పట్ల విధేయతగా ఉంటే మీరు నీతిమంతు
లౌతారు.
17ఒకప్పుడు మీరు పాపానికి బానిసలు. కాని
మీకందివ్వబడిన బోధనా విధానాన్ని మనసారా స్వీక
రించి దాన్ని అనుసరించారు. దానికి మనం దేవునికి
కృతజ్ఞతలు చెప్పుకొందాం. 18మీరు పాపం నుండి
విముక్తులై నీతికి బానిసలయ్యారు.
19మీకు వీటిని అర్థం చేసుకొనే శక్తి లేదు కనుక
నేను మామూలు ఉదాహరణలు ఉపయోగిస్తూ మాట్లా
డుతున్నాను. ఇదివరలో మీరు మీ అవయవాల్ని అపవి
త్రతకు, దుర్మార్గపు పనులు చెయ్యటానికి బానిసలుగా
అర్పించుకొన్నారు. అదే విధంగా ఇప్పుడు మీ అవ
యవాల్ని నీతికి, పవిత్రతకు నడిపించే బానిసలుగా
అర్పించుకోండి.
20మీరు పాపానికి బానిసలుగా ఉన్నప్పుడు నీతి
మీపై రాజ్యం చెయ్యలేదు. 21ఆ పనులవల్ల మీరు
ఏమి ఫలం పొందారు? వాటివల్ల మరణమే కలుగు
తుంది. 22ఇక ఇప్పుడు మీరు పాపంనుండి విముక్తులై
దేవునికి బానిసలయ్యారు. కనుక మీరు పొందుతున్న
ఫలం పవిత్రతకు దారి తీస్తుంది. చివరకు అనంత
జీవితం లభిస్తుంది. 23పాపం మరణాన్ని ప్రతి ఫలంగా
ఇస్తుంది. కాని దేవుడు యేసుక్రీస్తు ప్రభువు ద్వారా
అనంతాన్ని బహుమానంగా ఇస్తాడు.

వివాహ బంధం

7 సోదరులారా! నేను ధర్మశాస్త్రం తెలిసిన వాళ్ళతో
మాట్లాడుతున్నాను. ధర్మశాస్త్రానికి ఒక వ్యక్తిపై
అతడు బ్రతికి ఉన్నంతవరకే అధికారం కలిగి
ఉంటుందని మీకు తెలియదా?
2ఉదాహరణకు, ధర్మశాస్త్రం ప్రకారం స్త్రీ అమె భర్త
జీవించి ఉన్నంతవరకే అతనికి బద్ధురాలై ఉంటుంది.
ఒకవేళ అతడు మరణిస్తే ధర్మశాస్త్ర బంధం నుండి
ఆమెకు విముక్తి కలుగుతుంది. 3ఆమె భర్త జీవించి
ఉండగా ఇంకొకణ్ణి వివాహమాడితే ఆమె వ్యభిచారి
అనబడుతుంది. కాని అమె భర్త మరణిస్తే ఆమెకు ఆ
చట్టం నుండి విముక్తి కలుగుతుంది. అప్పుడు ఆమె
ఇంకొకణ్ణి వివాహం చేసుకొన్నా ఆమె వ్యభిచరించిన
దానిగా పరిగణింపబడదు.
4అదే విధంగా నా సోదరులారా! మీరు కూడా క్రీస్తు
శరీరంతో పాటు చనిపోయి ధర్మశాస్త్ర బంధం నుండి
విముక్తి పొందారు. మీరు బ్రతికింపబడ్డ క్రీస్తుకు చెందిన
వారై దేవుని కొరకు ఫలిస్తారు. 5ధర్మశాస్త్రం మూలంగా
కలిగిన దురాశలు మన శరీరాల్లో పని చేయటంవల్ల
మనం మరణాన్ని పొందాము. 6మనల్ని బంధించి
ఉంచిన ధర్మశాస్త్రం విషయంలో మనం మరణించాము
కనుక ఇప్పుడు మనము ఆ బంధం నుండి స్వేచ్ఛను
పొందాము. అందువల్ల వ్రాత పూర్వకంగా ఉన్న
ధర్మశాస్త్రానికి మనమిక బానిసలము కాము. దేవుని
ఆత్మ చూపించిన క్రొత్త మార్గాన్ని అనుసరించి
మనము ఆయన సేవ చేస్తున్నాము.

ధర్మశాస్త్రము, పాపము

7అంటే, ధర్మశాస్త్రం పాపంతో కూడుకున్నదని
అర్థమా? కాదు. ధర్మశాస్త్రం లేకపోయినట్లయితే
పాపమంటే నాకు తెలిసేది కాదు. “ఇతర్లకు చెందిన
వాటిని ఆశించవద్దని”* ధర్మశాస్త్రం చెప్పి ఉండకపోతే,
ఆశించటమంటే ఏమో నాకు తెలిసేది కాదు. 8ధర్మ
శాస్త్రం చెప్పిన ఆజ్ఞను ఉపయోగించి పాపం నాలో
అన్ని రకాల దురాశల్ని కలిగించింది. ధర్మశాస్త్రం లేక
పోయినట్లైతే పాపంలో ప్రాణముండేది కాదు. 9ఒక
ప్పుడు నేను ధర్మశాస్త్రం లేకుండా జీవించాను. కాని
ఆజ్ఞ రాగానే పాపం మొలకెత్తింది. దానితో నేను
మరణించాను. 10జీవాన్నివ్వటానికి ఉద్దేశింపబడిన ఆ
ఆజ్ఞ నాకు మరణాన్ని కలుగ చెయ్యటం గమనించాను.
11“ఆజ్ఞ” కలుగ చేసిన అవకాశాన్ని ఉపయోగించుకొని,
పాపం నన్ను మోసం చేసి ఆ ఆజ్ఞద్వారా నన్ను
చంపివేసింది.
12సరే! మరి, ధర్మశాస్త్రం పవిత్రమైంది. ధర్మ
శాస్త్రంలో ఉన్న ప్రతీ ఆజ్ఞ పవిత్రమైంది. దానిలో
నీతి, మంచితనము ఉన్నాయి. 13అలాగైతే, మరి ఆ
మంచి ధర్మశాస్త్రం నాకు మరణాన్ని కలిగించిందా?
ఎన్నటికి కాదు. ధర్మశాస్త్రాన్ని ఉపయోగించి పాపం
నాకు మరణాన్ని కలిగించి తన నిజ స్వరూపాన్ని
వ్యక్త పరిచింది. అందువల్ల ధర్మశాస్త్రం యొక్క ఆజ్ఞ
ద్వారా పాపం ఇంకా గొప్ప పాపంగా కనిపించింది.
14ధర్మశాస్త్రం ఆధ్యాత్మికమైనదని మనకు తెలుసు.
కాని నేను బలహీనమైన మనిషిని, పాపానికి బానిసగా
అమ్ముడుపోయిన వాణ్ణి. 15నేనేం చేస్తున్నానో నాకు
తెలియదు. నేను చెయ్యాలనుకొన్నదాన్ని చెయ్యటం
లేదు. దేన్ని ద్వేషిస్తున్నానో దాన్నే చేస్తున్నాను.
16నేను వద్దను కున్న దాన్నే చేస్తే ధర్మశాస్త్రం మంచిదని
అంగీకరిస్తున్నాను. 17నిజానికి చేస్తున్నది నేను కాదు.
నాలో నివసిస్తున్న పాపం ఇలా చేస్తోంది. 18నా శరీరంలో

ఇతర్లకు … వద్దని నిర్గమ. 20:17; ద్వితీ. 5 :12.

మంచి అనేది నివసించటం లేదని నాకు తెలుసు,
మంచి చెయ్యాలనే కోరిక నాలో ఉంది కాని, అలా
చెయ్యలేకపోతున్నాను. 19చెయ్యాలను కొన్న మంచిని
నేను చెయ్యటం లేదు. దానికి మారుగా చెయ్య
రాదనుకొన్న చెడుపు నేను చేస్తూ పోతున్నాను.
20చెయ్యకూడదనుకొన్న దాన్ని నేను చేస్తున్నానంటే,
దాన్ని చేస్తున్నది నేను కాదు. నాలో నివసిస్తున్న
పాపమే అలా చేయిస్తోంది.

21అందువల్ల, 'నేను మంచి చెయ్యాలని అను
కొన్నప్పుడు చెడు నాతో అక్కడే ఉంటుంది' అనే
ఈ నియమం నాలో పని చేస్తున్నట్లు గమనిస్తున్నాను.
22నా అంతరాత్మ దేవుడిచ్చిన ధర్మశాస్త్ర విషయంలో
ఆనందం పొందుతోంది. 23కాని, నా అవయవాల్లో
వేరొక నియమం పని చేస్తున్నట్లు గమనిస్తున్నాను.
నన్ను పాపాత్మునిగా చేస్తున్న ఈ నియమం నా
మెదడులో ఉన్న ధర్మశాస్త్రంతో పోరాడి నన్ను ఖైదీగా
చేస్తోంది. 24నేనెంత దౌర్భాగ్యుణ్ణి! మరణం యొక్క
ఆధీనంలో ఉన్న ఈ నా శరీరం నుండి నన్ను ఎవరు
రక్షిస్తారు?

25అందువల్ల మన యేసుక్రీస్తు ప్రభువు ద్వారా
మనం దేవునికి కృతజ్ఞతలు తెలుపు కొందాం.
స్వయంగా, బుద్ధి పూర్వకంగా నేను దేవుని ధర్మ
శాస్త్రానికి బానిసను. కాని నా శరీరం పాపాన్ని కలుగచేసే
నియమానికి బానిస.

ఆత్మ ద్వారా జీవము

8 అందువల్ల, ప్రస్తుతం యేసు క్రీస్తులో ఐక్యత
పొంది జీవిస్తున్న వాళ్ళకు దేవుడు శిక్ష విధించడు.
2దేవుని ఆత్మ మనం యేసుక్రీస్తుతో ఐక్యత పొందటం
వల్ల మనలో జీవాన్ని కలుగ చేశాడు. ఆ ఆత్మ యొక్క
నియమం మన పాపానికి, మరణానికి చెందిన నియమం
నుండి నాకు విముక్తి కలిగించింది. 3ధర్మశాస్త్రం అన్నీ
చెయ్యలేక పోయింది. పాపస్వభావం దాన్ని బలహీనం
చేసింది. అందువల్ల దేవుడు తన కుమారుణ్ణి పాపాలు
చేసే మానవుని రూపంలో పాపాలకు బలిగా పంపాడు.
ఆయన వచ్చి మానవునిలో ఉన్న పాపాలకు శిక్ష
విధించాడు. 4ధర్మశాస్త్రం ఆదేశించిన నీతికార్యాలు మన
ద్వారా జరగాలని ఆయన ఉద్దేశ్యం. మనము పాప
స్వభావంతో జీవించటం లేదు. పరిశుద్ధాత్మ చెప్పినట్లు
జీవిస్తున్నాము.

5ప్రాపంచికంగా జీవించే వాళ్ళ మనస్సు ప్రాపంచిక
విషయాలకు లోనై వుంటుంది. కాని దేవుని ఆత్మ
చెప్పినట్లు జీవించే వాళ్ళ మనస్సు ఆ ఆత్మకు సంబం
ధించిన విషయాలకులోనై ఉంటుంది. 6ప్రాపంచిక
విషయాలకు లోనవటం వల్ల మరణం సంభవిస్తుంది.
కాని పరిశుద్ధాత్మకు లోనవటం వల్ల జీవం, శాంతం
లభిస్తాయి. 7ఎందుకంటే, ప్రాపంచిక విషయాలకు
లోనైనవాని మనస్సు దేవుణ్ణి ద్వేషిస్తుంది. అలాంటి
మనస్సు దేవుని ధర్మశాస్త్రానికి ఆధీనమై ఉండదు. ఉండ
జాలదు. 8ప్రాపంచికంగా జీవించే వాళ్ళు దేవుని మెప్పు
పొందలేరు.

9దేవుని ఆత్మ మీలో నిజంగా నివసిస్తున్నట్లైతే,
మీరు ఈ లోక సంబంధంగా జీవించటంలేదన్నమాట.
అంటే మీరు ఆత్మీయంగా జీవిస్తున్నారన్నమాట. క్రీస్తు
యొక్క ఆత్మ తనలో లేనివాడు క్రీస్తుకు చెందడు.
10ఒక వేళ క్రీస్తు మీలో జీవిస్తున్నట్లైతే పాపం కారణంగా
మీ శరీరం చనిపోయినా మీలోవున్న దేవుడు మిమ్మల్ని
నీతిమంతులుగా చేసాడు కనుక, ఆయన ఆత్మ మీకు
జీవాన్నిస్తాడు. 11మరణించిన యేసును దేవుడు లేపి
నాడు. దేవుని ఆత్మ మీలో నివసిస్తున్నట్లైతే, నశించి
పోయే మీ దేహాలకు ఆయన జీవం పోస్తాడు. మృతి
నుండి యేసును లేపినవాడు దేవుడే కావున మీలో
నివసిస్తున్న ఆయన ఆత్మ ద్వారా దేవుడు మీ శరీరాలను
జీవింప చేస్తాడు.

12అందువల్ల సోదరులారా! మనము మన ఐహిక
వాంఛల ప్రకారం బ్రతకనవసరం లేదు. 13ఎందుకంటే,
ఐహికవాంఛలతో జీవిస్తే మీరు మరణిస్తారు. కాని శరీరం
చేస్తున్న చెడ్డ పనుల్ని ఆత్మద్వారా రూపు మాపితే
మీరు జీవిస్తారు.

14దేవుని ఆత్మను అనుసరించిన వాళ్ళు దేవుని
కుమారులు. 15మీరు బానిసలయ్యే ఆత్మను పొంద
లేదు. మీరు దేవుని కుమారులుగా అయ్యే ఆత్మను
పొందారు. ఇది మీలో భయం కలిగించదు. దానికి
మారుగా మనము దేవుణ్ణి, 'అబ్బా! తండ్రీ!' అని
పిలుస్తున్నాము 16మనం దేవుని పుత్రులమని దేవుని
ఆత్మ మన ఆత్మతో కలిసి సాక్ష్యం చెపుతున్నాడు.
17మనము దేవుని సంతానము కనుక మనము ఆయన
వారసులము. క్రీస్తుతో సహా వారసులము. మనము
ఆయనలో కలిసి ఆయన తేజస్సును పంచు
కోవాలనుకొంటే, ఆయనతో కలిసి ఆయన కష్టాలను
కూడా పంచుకోవాలి.

రానున్న తేజస్సు

18మనకు వ్యక్తం కానున్న తేజస్సు, మనం ప్రస్తుతం
అనుభవిస్తున్న కష్టాలకన్నా ఎన్నో రెట్లు గొప్పదని
నా అభిప్రాయం. 19దేవుడు తన కుమారుల్ని బయలు
పర్చాలని సృష్టి అంతా ఆతృతతో కాచుకొని ఉంది.
20సృష్టి నాశనంకు అప్పగింపబడింది. అయితే తన
కోరిక ప్రకారం కాకుండ, దాన్ని లోబర్చిన వాని చిత్త
ప్రకారం నిరీక్షణలో అప్పగించబడింది. 21బాని
సత్వంతో క్షీణించిపోతున్న ఈ సృష్టి ఒక రోజు విడు
దలపొంది, దేవుని సంతానం అనుభవింపనున్న తేజో
వంతమైన స్వేచ్ఛను అనుభవిస్తుందనే ఒక విశ్వాసం
ఉంది.

22సృష్టి అంతా ప్రసవించునప్పుడు స్త్రీకి కలిగే
బాధలాంటి నొప్పులతో మూలుగుతూ ఈనాటి వరకు
బాధపడుతుందని మనకు తెలుసు. 23అంతేకాదు,
దేవుని ఆత్మను మొదటి ఫలంగా పొందిన మనము
కూడా మన మనస్సులో మూలుగుతున్నాము. మనం
దత్త పుత్రులం కావాలనీ, మన శరీరాలకు విముక్తి
కలగాలనీ ఆతృతతో కాచుకొని ఉన్నాము. 24మనం
రక్షింపబడినప్పుడు ఈ నిరీక్షణ మనలో ఉంది. కాని
విశ్వాసంతో ఎదురు చూస్తున్నది లభించిన తర్వాత
దాని కోసం ఆశించవలసిన అవసరం ఉండదు. తన
దగ్గరున్న దానికోసం ఎవరు ఎదురు చూస్తారు? 25కాని
మన దగ్గర లేనిదాని కోసం ఆశిస్తే దాని కోసం ఓర్పుతో
నిరీక్షిస్తాము. 26అదే విధంగా మనం బలహీనులం కనుక,
ఏ విధంగా ప్రార్థించాలో మనకు తెలియదు. కనుక,
దేవుని ఆత్మ స్వయంగా మన పక్షాన మాటలు వ్యక్త
పరచలేని మూలుగులతో దేవునికి తెలిపి మనకు
సహాయపడుతున్నాడు. 27ఆయన దేవునితో తన
ప్రజలకోసం ఆయన ఇచ్ఛానుసారం విన్నపం చేస్తు
న్నాడు. మన హృదయాలను పరిశోధించే దేవునికి
ఆయన యొక్క ఆలోచనలు తెలుసు.

గొప్ప విజయం

28దేవుడు తనను ప్రేమించే ప్రజల కోసం, తన
ఉద్దేశానుసారం పిలువబడిన వాళ్లకోసం ఆయన సమ
స్తము చేయుచున్నాడని మనకు తెలుసు. ఈ ప్రజల్ని
దేవుడు తన ఉద్దేశానుసారంగా పిలిచాడు. 29దేవుడు
తనకు ఇదివరకే తెలిసిన వాళ్ళను తన కుమారునిలా
రూపొందించాలని ప్రత్యేకంగా ఉంచాడు. తనకు చాలా
మంది పుత్రులుండాలని, వాళ్ళలో యేసు మొట్ట
మొదటి వానిగా ఉండాలని ఆయన ఉద్దేశ్యం. 30దేవుడు
ఎవర్ని ప్రత్యేకంగా ఉంచాడో వాళ్ళను పిలిచాడు.
ఎవర్ని పిలిచాడో వాళ్ళను నీతిమంతులుగా చేసాడు.
ఎవర్ని నీతిమంతులుగా చేసాడో వాళ్ళతో తన మహి
మను పంచుకొన్నాడు.

31మరి, మనము దీనికి ఏమి ప్రత్యుత్తరం ఇవ్వ
గలము? దేవుడే మనవైపు ఉన్నప్పుడు మనకు
విరుద్ధంగా ఎవరుంటారు? 32మనందరి కోసం, ఆయన
తన స్వంత కుమారుణ్ణి ఇవ్వటానికి కూడా వెనుకాడ
లేదు. అలాంటప్పుడు తన కుమారునితో సహా అన్నీ
మనకివ్వడా? 33దేవుడు ఎన్నుకొన్న వాళ్ళపై ఎవరు
నేరం మోపుతారు? మనల్ని నీతిమంతులుగా చేసేవాడు
దేవుడే. 34ఇక మనకు ఎవ్వరూ శిక్ష విధించలేరు.
చనిపోయి, బ్రతికి వచ్చిన యేసు క్రీస్తు దేవుని కుడిచేతి
వైపు కూర్చొని మన పక్షాన వేడుకుంటున్నాడు.
35క్రీస్తు ప్రేమనుండి మనల్ని ఎవరు దూరం చెయ్య
గలరు? కష్టం, దుఃఖం, హింస, కరువు, దిగంబరత్వం,
అపాయం, ఖడ్గం, మనల్ని దూరం చెయ్యగలవా?
36దీన్ని గురించి ఈ విధంగా వ్రాయబడి ఉంది:

> “నీ కోసం దినమంతా మరణాన్ని ఎదు
> ర్కొంటూ ఉన్నాము, మేము చంపబడ
> నున్న గొర్రెలవలె ఉన్నాం.”
> *కీర్తన 44:22*

37ఈ విషయాలన్నిటిలో, మనల్ని ప్రేమించిన
ఆయన ద్వారా సంపూర్ణ విజయాన్ని సాధించాము.
38చావుగాని, బ్రతుకుగాని, దేవదూతలుగాని, దయ్యా
లుగాని, ప్రస్తుతంగాని, భవిష్యత్తుగాని, మరే శక్తులుగాని
39ఎత్తుగాని, అగాధంగాని, సృష్టిలో ఉన్న మరేదైనాగాని
మన యేసుక్రీస్తు ప్రభువు ద్వారా మనకు లభిస్తున్న
దేవుని ప్రేమనుండి మనల్ని విడదీయలేవని నేను
ఖండితంగా చెప్పగలను.

దేవుడు, తాను ఎన్నుకొన్న ప్రజలు

9 క్రీస్తు పేరిట నేను నిజం చెపుతున్నాను. నేను
అసత్యమాడటం లేదు. నా అంతరాత్మ, పవి
త్రాత్మ ద్వారా ఇది నిజమని సాక్ష్యం చెబుతోంది.
2నాలో చాలా దుఃఖం ఉంది. అంతంగాని ఆవేదన నా
హృదయంలో ఉంది. 3నా వంశానికి చెందిన నా సోద
రుల కోసం దేవుడు నన్ను శపించినా, క్రీస్తు నుండి
నన్ను వేరు చేసినా నాకు సంతోషమే. 4ఈ నా
సోదరులు ఇశ్రాయేలు వంశానికి చెందిన వాళ్ళు. దేవుడు
వాళ్ళను తన పుత్రులుగా చేసుకొని మహిమను, ఒడం
బడికలను, ధర్మశాస్త్రాన్ని, ఆరాధనా విధానాన్ని ఇచ్చి
వాగ్దానాలు చేసాడు. 5మూలపురుషులు వీళ్ళ వంశానికి
చెందిన వాళ్ళు. క్రీస్తు వీళ్ళ వంశంలో జన్మించాడు.
క్రీస్తు అందరికీ దేవుడు. ఆయన్ని చిరకాలం అందరూ
స్తుతించుగాక! ఆమేన్!

6ఇశ్రాయేలు వంశానికి చెందిన వాళ్ళందర్ని దేవుడు
తన ప్రజగా ఎన్నుకోలేదు. కాబట్టి దేవుని మాట
పరాజయం పొందిందని మనమనకూడదు. 7లేక
అబ్రాహాము సంతానమందరూ నిజంగా అబ్రాహాము
సంతానమని మనమనలేము. కాని ఈ విషయంపై
ఈ విధంగా వ్రాయబడి ఉంది: “ఇస్సాకు వల్ల మాత్రమే
నీ సంతానం గుర్తింపబడుతుంది.”* 8ఇంకొక రీతిగా
చెప్పాలంటే అబ్రాహాముకు ప్రకృతి సహజంగా జన్మిం
చినంత మాత్రాన దేవుని సంతానంగా పరిగణింప
బడరు. కాని దేవుని వాగ్దానం మూలంగా అతనికి కలిగిన
సంతానం అబ్రాహాము సంతానంగా పరిగణింప బడు
తుంది. 9ఈ వాగ్దానం ఈ విధంగా వ్రాయబడి ఉంది:

ఇస్సాకు ... గుర్తింపబడుతుంది ఆది. 21:12.

“నియమిత సమయానికి నేను తిరిగి వస్తాను, శారాకు
పుత్రుడు జన్మిస్తాడు.”*
10అంతేకాదు. రిబ్కాకు, మన మూల పురుషుడైన
ఇస్సాకు ద్వారా ఇద్దరు పుత్రులు కలిగారు. 11-12కాని
దేవుడు ఒక్కణ్ణే ఎన్నుకోవాలని, తద్వారా తన ఉద్దేశ్యం
సంపూర్ణంగా నెరవేరాలని, రిబ్కాతో, “పెద్ద వాడు,
చిన్నవాని సేవ చేస్తాడు”* అని అన్నాడు. అప్పటికింకా
ఈ కవలలు జన్మించలేదు కనుక వాళ్ళు మంచి, చెడు,
చేసే ప్రశ్నే రాదు. అంటే దేవుడు తన ఇష్ట ప్రకారం
పిలిచాడు. కాని, ఈ పిలుపు వాళ్ళు చేసిన పనులపై
ఆధారపడలేదన్న మాట. 13ఈ విషయంపై ఈ
విధంగా వ్రాయబడి ఉంది: “నేను యాకోబును ప్రేమిం
చాను, కాని ఏశావును ద్వేషించాను.”*
14మరి, మనమేమనాలి? దేవుడు అన్యాయం
చేసాడా? లేదు. 15ఎందుకంటే ఆయన మోషేతో ఈ
విధంగా అన్నాడు: “నాకిష్టం వచ్చిన వాళ్ళను
కరుణిస్తాను, నాకిష్టం వచ్చిన వాళ్ళపై దయ చూపి
స్తాను.”* 16అందువల్ల ఇది, మానవుని అభీష్టంపై
కాని, లేక అతని శ్రమపై కాని ఆధారపడింది కాదు.
ఇది దేవుని కనికరంపై ఆధారపడింది. 17లేఖనము
ఫరోతో ఈ విధంగా అంటుంది: “నీ ద్వారా నా శక్తి
వ్యక్తం చెయ్యాలనీ, ప్రపంచమంతా నా పేరు ప్రకటింప
బడాలనీ, నేను నిన్ను రాజుగా చేసాను.”* 18అంటే,
దేవుడు తనకిష్టమున్న వాళ్ళపై కనికరం చూపిస్తాడు,
తనకిష్టమున్న వాళ్ళపై కఠినత్వం చూపిస్తాడు
19మీరు నాతో, “మరి, దేవుడు మమ్మల్ని ఎందుకు
ఇంకా నిందిస్తున్నాడు? ఆయన ఇష్టాన్ని ఎవరు కాదన
గలరు?” అని అనవచ్చు. 20కాని, ఓ మనిషీ! దేవునితో
ఎదురు తిరిగి మాట్లాడటానికి నీ వెవరవు? సృష్టింప
బడింది సృష్టికర్తతో, “నన్నీవిధంగా ఎందుకు సృష్టిం
చావు?”* అని అడగవచ్చా? 21కుమ్మరి ఒకే మట్టి
ముద్దతో కొన్ని కుండల్ని మంచి పనులకోసం, మరి
కొన్నిటిని మామూలుగా ఉపయోగించుకోవటానికి
చేస్తాడు. అలా చెయ్యటానికి అతనికి అధికారం లేదా?
22భవిష్యత్తులో దేవుడు తన కోపాన్ని చూపాలని,
తన శక్తిని తెలియచెయ్యాలని, నాశనం చెయ్యతగిన
దుర్మార్గుల పట్ల సహనం వహించాడంటే మనమేమన
గలము? 23దేవుడు తన తేజస్సులోని గొప్పతనాన్ని
తెలియ చెయ్యాలని తన మహిమను పంచుకోవటానికి
దయతో ఇతర్లను సృష్టించాడంటే మనం ఏమనగలం?
24యూదుల నుండే కాక, యూదులుకాని వాళ్ళ నుండి
కూడా దేవుడు ప్రజల్ని పిలిచాడు. ఆయన పిలిచింది
మనల్నే. 25హోషేయ గ్రంథంలో దేవుడు ఈ విధంగా
చెప్పాడు:

> “నా ప్రజలు కాని వాళ్ళను నా ప్రజలని
> పిలుస్తాను నా ప్రియురాలుకాని జనాన్ని
> నా ప్రియురాలా అని పిలుస్తాను.”
> హోషేయ *2:23*

> 26 “మీరు నా ప్రజలు కారు అని అన్నచోటనే
> మీరు సజీవంగా ఉండే దేవుని పుత్రులు
> అని అనటం సంభవిస్తుంది.”
> హోషేయ *1:10*

27యెషయా ప్రవక్త ఇశ్రాయేలు వంశాన్ని గురించి
ఇలా అన్నాడు:
“ఇశ్రాయేలు పుత్రుల సంఖ్య సముద్ర తీరంపై
ఉన్న ఇసుక రేణువుల్లా ఉన్నా, కొందరు మాత్రమే
రక్షింపబడతారు. 28ఎందుకంటే, ప్రపంచానికి విధించిన
శిక్షను ప్రభువు త్వరలోనే నెర వేరుస్తాడు.”*
29యెషయా జరుగుతుందని చెప్పినట్లు: “సర్వ
శక్తిసంపన్నుడైన ప్రభువు కొంత మందిని మనకు వదిలి
ఉండక పోయినట్లైతే మనం
సొదొమ ప్రజల వలే, గొమొఱ్ఱా ప్రజలవలె ఉండే
వాళ్ళం.”*

ఇశ్రాయేలు మరియు సువార్త

30మరి మనమేమనాలి? నీతిమంతులు కావటానికి
ప్రయత్నించని యూదులుకానిప్రజలు నీతి మంతుల
య్యారు. అది వాళ్ళల్లో విశ్వాసం ఉండటం వల్ల
సంభవించింది. 31కాని ధర్మశాస్త్రంద్వారా నీతిమంతులు
కావాలని ప్రయత్నించిన ఇశ్రాయేలు వంశీయులు నీతి
మంతులు కాలేదు. 32ఎందుకు? వాళ్ళు విశ్వాసంతో
కాకుండా కార్యాలు చేసి ప్రయత్నించారు. కనుక
అడ్డురాయి తగిలి తొట్రుపడ్డారు. 33దీన్ని గురించి
ఈ విధంగా వ్రాయబడి ఉంది:

> “నేను సీయోనులో ఒక రాయిని స్థాపిం
> చాను. దాని వల్ల కొందరు తొట్రుపడ
> తారు. నేనొక శిలను స్థాపిస్తాను. దాని వల్ల

నియమిత … జన్మిస్తాడు ఆది. 18:10,14.

పెద్ద … చేస్తాడు ఆది. 25:23.

నేను … ద్వేషించాను మలాకీ 1:2-3.

నాకిష్టం … చూపిస్తాను నిర్గమ. 33:2,19.

నీ … చేసాను నిర్గమ. 9:16.

నన్నీ … సృష్టించావు యెషయా 29:16, 45:9.

ఇశ్రాయేలు … నెరవేరుస్తాడు యెషయా 10:22-23.

సర్వశక్తి … వాళ్ళం యెషయా 1:9.

వాళ్ళు క్రింద పడతారు. ఆయన్ని నమ్మిన
వానికెన్నడూ ఆశాభంగం కలుగదు."
యెషయా *8:14; 28:16*

10 సోదరులారా! దేవుడు ఇశ్రాయేలు వంశీయుల్ని
రక్షించాలని హృదయ పూర్వకంగా ప్రార్థిస్తు
న్నాను. 2వాళ్ళు శ్రద్ధతో దేవుని సేవ చేస్తున్నారని
నేను సాక్ష్యం చెప్పగలను. కాని వాళ్ళ శ్రద్ధ జ్ఞానం
మీద ఆధారపడ లేదు. 3దేవుడు నీతిమంతులుగా చేసే
విధానాన్ని గురించి తెలియక వాళ్ళు తమ విధానాన్ని
స్థాపించాలనుకొన్నారు. కనుక వాళ్ళు దేవుడు చెప్పిన
విధానాన్ని అంగీకరించ లేదు. 4నమ్మిన ప్రతి ఒక్కడూ
నీతిమంతుడు కావాలని క్రీస్తు వచ్చాక ధర్మశాస్త్రం
అంతమైపోయింది.

విశ్వసించిన వాళ్ళందరికీ మోక్షం

5ధర్మశాస్త్రం ద్వారా లభించే నీతిని గురించి మోషే
ఈ విధంగా వ్రాస్తున్నాడు: "ధర్మశాస్త్ర క్రియలుచేసే
మానవుడు వీటి ద్వారా జీవిస్తాడు"* 6కాని విశ్వాసం
వల్ల కలిగే నీతిని గురించి ఈ విధంగా వ్రాశారు: "పరలో
కానికి ఎవరు ఎక్కుతారు?" అని అనకండి. అంటే
ఎవరు పరలోకానికి ఎక్కి క్రీస్తును క్రిందికి పిలుచుకు
రాగలరు? 7"అగాధంలోకి ఎవరు దిగుతారు?"* అని
అనకండి. అంటే ఎవరు అగాధంలోకి దిగి క్రీస్తును
చావునుండి పిలుచుకురాగలరు? 8మరి వాక్య మేమంటు
న్నది! "దైవ సందేశం మీకు దగ్గరగా ఉంది. అది మీ
నోటిలో ఉంది, మీ హృదయాల్లో ఉంది."* ఇది
విశ్వాసానికి సంబంధించిన సందేశము. దీన్ని మేము
ప్రకటిస్తున్నాము. 9యేసు, ప్రభువని మీ నోటితో
బహిరంగంగా ఒప్పుకొని చనిపోయిన వారిలో నుండి
దేవుడాయన్ని బ్రతికించాడని మీ హృదయాల్లో విశ్వ
సిస్తే మీరు రక్షింపబడుతారు. 10ఎందుకంటే మనము,
మన హృదయాలతో విశ్వసిస్తాము కనుక నీతిమంతు
లుగా పరిగణింపబడుతాము. నోటితో ఒప్పుకొం
టాము కనుక రక్షణను పొందుతాము. 11లేఖ నాల్లో
ఈ విధంగా వ్రాసారు: "ఆయన్ని నమ్మిన వానికి ఆశా
భంగం కలుగదు."* 12యూదులకు, యూదులుకాని
వాళ్ళకు వ్యత్యాసం లేదు. ప్రభువు ఒక్కడే. ఆయనే
అందరికి ప్రభువు. ఆయన, తనను ప్రార్థించిన వాళ్ళం
దరికీ అడిగినంత ఇస్తాడు. 13దీన్ని గురించి, "ప్రభువును
ప్రార్థించిన ప్రతి ఒక్కడూ రక్షింపబడతాడు"* అని
వ్రాయబడి ఉంది.
14మరి, విశ్వసించకుండా ఎలా ప్రార్థించగలరు?
ఆయన్ని గురించి వినకుండా వాళ్ళు ఆయన్ని ఏ
విధంగా విశ్వసించగలరు? వాళ్ళకు ఎవరో ఒకరు చెప్ప
కుంటే వాళ్ళు ఏ విధంగా వినగలరు? 15ఎవరైనా
పంపందే వాళ్ళు వచ్చి ఎలా చెపుతారు? దీన్ని గురించి
ఈ విధంగా వ్రాసారు: "సువార్తను తెచ్చేవాళ్ళ పాదాలు
ఎంత అందంగా ఉన్నాయి!" *
16కాని సువార్తను అందరూ అంగీకరించలేదు.
యెషయా ఈ విధంగా అన్నాడు: "ప్రభూ! మేము
చెప్పినదాన్ని ఎవరు నమ్మారు?"* 17తద్వారా,
సువార్తను వినటం వల్ల విశ్వాసం కలుగుతుంది. క్రీస్తు
సందేశం ద్వారా సువార్త వినటం సంభవిస్తుంది.
18"వాళ్ళు వినలేదా?" అని నేనడుగుతున్నాను.
వాళ్ళు విన్నారు. ఆ విషయమై ఈ విధంగా వ్రాయబడి
ఉంది:

"వాళ్ళ స్వరం ప్రపంచమంతా వినిపించింది.
వాళ్ళు పలికిన మాటలు ప్రపంచం నలు
మూలలా వినిపించాయి."
కీర్తన *19:4*

19"ఇశ్రాయేలుకు ఈ విషయం తెలియదా?" అని
నేను మళ్ళీ అడుగుచున్నాను. అవును వారికి తెలిసింది.
మోషే మొదట ఈ విధంగా అన్నాడు:

"జనాంగము కాని వారి ద్వారా మీరు
అసూయ పడేటట్లు చేస్తాను అర్థం చేసు
కోలేని జనము ద్వారా మీరు కోపం చెందే
టట్లు చేస్తాను."
ద్వితీయోపదేశ *32:21*

20యెషయా ధైర్యంగా ఇలా అన్నాడు:

"నా కోసం వెదకని వాళ్ళు నన్ను కను
గొంటారు. నా కోసం అడగని వాళ్ళకు
నేను స్వయంగా ప్రత్యక్ష మయ్యాను."
యెషయా *65:1*

21కాని ఇశ్రాయేలు ప్రజల్ని గురించి అతడు ఈ విధంగా
అన్నాడు: "అవిధేయతతో ఎదురుతిరిగి మాట్లాడు
తున్న ప్రజల కోసం దినమంతా వేచియున్నాను."*

ధర్మశాస్త్ర ... జీవిస్తాడు లేవీ. 18:5; ద్వితీ. 30:12.

అగాధంలోకి ... దిగెతారు ద్వితీ. 30:13.

దైవ సందేశం ... ఉంది ద్వి తీ. 30:14.

ఆయన్ని ... కలుగదు యెషయా 28:16.

ప్రభువును ... రక్షింపబడతాడు యోవేలు 2:32.

సువార్తను ... ఉన్నాయి యెషయా 52:7.

ప్రభూ ... నమ్మారు యెషయా 53:1.

అవిధేయతతో ... వేచియున్నాను యెషయా 65:2.

దేవుని దయ

11 "మరి దేవుడు తన ప్రజల్ని నిరాకరించాడా?"
అని నేను అడుగుతున్నాను. లేదు, నేను
స్వయంగా ఇశ్రాయేలు వంశీయుణ్ణి. బెన్యామీను తెగకు
చెందిన వాణ్ణి. అబ్రాహాము మా మూలపురుషుడు.
2తనకు ముందే తెలిసిన ప్రజల్ని దేవుడు నిరాక
రించలేదు. లేఖనాల్లో ఏలీయాను గురించి ఏమని
వ్రాసారో మీకు తెలియదా? అతడు ఇశ్రాయేలు వంశీ
యులపై నేరారోపణ చేస్తూ దేవునితో ఈ విధంగా
విన్నవించు కొన్నాడు: 3"ప్రభూ! వాళ్ళు నీ ప్రవక్తల్ని
చంపి వేసారు. నీ బలిపీఠాన్ని నేల మట్టం చేసారు.
మిగిలిన వాణ్ణి నేనొక్కణ్ణే. నన్ను కూడా చంపాలని
ప్రయత్నిస్తున్నారు."* 4అప్పుడు దేవుని స్వరం ఈ
విధంగా అన్నది: "బయలు ముందు మోకరించని
ఏడువేలమందిని నా కోసం ప్రత్యేకంగా ఉంచుకొ
న్నాను."* 5అదే విధంగా ఇప్పుడు కూడా దేవుడు
కరుణించిన కొద్దిమంది మిగిలిపొయ్యారు. 6ఇది దేవుని
అనుగ్రహం వల్ల జరిగింది. అంటే, అది మానవులు
చేసిన కార్యాలపై ఆధారపడింది కాదన్నమాట. అలా
కాక పోయినట్లైతే అనుగ్రహానికి అర్థం ఉండేది కాదు.*
7-8అంటే ఏమిటి? ఇశ్రాయేలు ప్రజలకు వాళ్ళు
మనసారా కోరుకొన్నది లభించలేదు. కాని దేవుడు
ఎన్నుకొన్న వాళ్ళకు అది లభించింది. ఇశ్రాయేలు
దేశంలోని మిగతా ప్రజలు సువార్తను నిరాకరించారన్న
విషయమై ఈ విధంగా వ్రాయబడి ఉంది:

> "దేవుడు వాళ్ళకు మత్తుగల ఆత్మను."
> *యెషయా 29:10*

> చూడలేని కళ్ళను, వినలేని చెవుల్ని
> ఇచ్చాడు. ఈ నాడు కూడా వాళ్ళు అదే
> స్థితిలో ఉన్నారు."
> ద్వితీయోపదేశ *29:4*

9ఈ సందర్భాన్ని గురించి దావీదు ఈ విధంగా
అంటున్నాడు:

> "వాళ్ళు విందులు చేస్తున్నప్పుడు
> వేసుకొన్న బల్లలు బోనులవలె, వలలవలె
> మారుగాక! వాళ్ళు క్రింద పడి శిక్షను
> అభవించుదురు గాక!
> 10 వాళ్ళ కన్నులు చీకటితో నిండిపోయి,
> వాళ్ళ దృష్టి నశించుగాక! వాళ్ళ నడుములు
> కష్టాలతో వంగిపోయి వాళ్ళు ఎప్పుడూ
> అదే స్థితిలో ఉండిపోవుదురు గాక!"
> *కీర్తన 69:22-23*

అంటు వేయబడ్డ కొమ్మలు

11నేను ఇంకొక ప్రశ్న వేస్తాను: యూదులు లేవలే
నంత క్రిందపడి పొయ్యారా? లేదు. వాళ్ళు పాపాలు
చేయటంవల్ల యూదులుకాని వాళ్ళకు రక్షణ లభిం
చింది. యూదుల్లో ఈర్ష్య కలగాలని ఇలా జరిగింది.
12వాళ్ళు పాపాలు చెయ్యటంవల్ల ప్రపంచానికి ఐశ్వర్యం
కలిగింది వాళ్ళకు నష్టం కలగటంవల్ల యూదులు
కానివాళ్ళు భాగ్యవంతులయ్యారు. ఆలాగైతే వాళ్ళు
సంపూర్ణంగా క్రీస్తును అంగీకరించి యుంటే ఇంకెంత
లాభం కలుగుతుందో గ్రహించండి.

13యూదులుకాని ప్రజలారా! ఇప్పుడిక నేను మీతో
మాట్లాడుతున్నాను. నేను మీకోసం క్రీస్తు అపొ
స్తలునిగా పని చేస్తున్నాను కనుక, నేను చేస్తున్న పనిపట్ల
నాకు ఎంతో గౌరవం ఉంది.

14ఈ విధంగానైనా నా వాళ్ళలో ఈర్ష్య కలుగచేసి,
వాళ్ళలో కొందరినైనా రక్షించ కలుగుతానని ఆశిస్తు
న్నాను. 15వాళ్ళు నిరాకరించటం వల్ల ప్రపంచానికి
దేవునితో స్నేహం కలిగింది. అలాంటప్పుడు వాళ్ళు
అంగీకరించియుంటే మరణంనుండి జీవానికి వచ్చినట్లే.
పిండిముద్దలో ఒక భాగం ప్రథమ ఫలంగా సమర్పిస్తే
అది పవిత్రమైతే 16దేవునికి పవిత్రమైనట్లే కదా! వేర్లు
పవిత్రమైతే కొమ్మలు పవిత్రమైనట్లే కదా!
17చెట్టు కొమ్మల్ని కొన్నిటిని కొట్టివేసి, అడవి
ఒలీవచెట్ల కొమ్మలవలెనున్న మిమ్మల్ని దేవుడు
అంటుకట్టాడు. తద్వారా వేరులో నున్న బలాన్ని మీరు
పంచుకొంటున్నారు.

18కాని ఆ కొమ్మలపైగా గర్వించకండి. మీ వల్ల
వేరు పోషింపబడటం లేదు. వేరువల్ల మీరు పోషింపబడు
తున్నారు. 19మమ్మల్ని అంటు కట్టాలని కొమ్మలు
కొట్టి వేయబడ్డాయి, అని మీరనవచ్చు.
20నిజమే! విశ్వాసం లేనందువల్ల అవి కొట్టి వేయ
బడ్డాయి. మీలో విశ్వాసం ఉండటం వల్ల మీరా చెట్టు
నంటుకొని ఉన్నారు. అలా అని గర్వించకండి.
భయంతో ఉండండి. 21ఎందుకంటే, సహజంగా పెరిగిన
కొమ్మల్ని దేవుడు లెక్కచేయ లేదంటే మిమ్మల్ని
కూడా లెక్కచేయడు.

22అందువల్ల దేవుని కరుణను, కోపాన్ని అర్థం
చేసుకొనండి. విశ్వసించని కొమ్మల్ని నరికి వేసి
ఆయన తన కోపాన్ని ప్రదర్శించాడు. మీరు ఆయన
కరుణను అంటిపెట్టుకొని జీవిస్తుంటే కరుణను

ప్రభూ ... ప్రయత్నిస్తున్నారు 1రాజులు19:10,14.

బయలు ... ఉంచు కొన్నాను 1 రాజులు 19:18.

ఇది దేవుని ... ఉండేది కాదు కొన్ని వ్రాత ప్రతులు, కార్యం వల్ల అయితే, అది అనుగ్రహం కాదు. అది అను గ్రహమైతే, కార్యాలు కార్యాలు కావు అని చేర్చాయి.

చూపుతూ ఉంటాడు. లేని పక్షాన మిమ్మల్ని కూడా
కొట్టివేస్తాడు.
[23]వాళ్ళు, మేము విశ్వాసహీనంగా ఉంటామని
మొండి పట్టు పట్టకుండా ఉంటే, దేవుడు మళ్ళీ వాళ్ళను
అంటు కడతాడు. వాళ్ళను తిరిగి అంటుకట్టే శక్తి దేవునికి
ఉంది.
[24]స్వాభావికంగా అడవి జాతికి చెందిన ఒలీవల
చెట్లనుండి కొట్టిన కొమ్మలవలెనున్న మిమ్మల్ని
మేలురకపు చెట్టుకు అంటు వేయగలిగితే, మేలు రకపు
ఒలీవల చెట్ల కొమ్మల్ని స్వజాతికి చెందిన చెట్టుకు
అంటు వేయటం ఇంకెంత సులభమో ఆలోచించండి.

ఇశ్రాయేలు ప్రజలు

[25]సోదరులారా! మీరు తెలుసుకోవాలని మీకీ
రహస్యం చెప్పాలనుకొంటున్నాను. మీరు అజ్ఞానులుగా
ఉండటం నాకిష్టం లేదు. కొందరు ఇశ్రాయేలు ప్రజలు
మూర్ఖత్వంతో ఉన్నారు. నాటబడాలని కోరుకొం
టున్న యూదులుకాని ప్రజలు నాటబడే వరకు ఈ
మూర్ఖత్వం వీళ్ళలో ఉంటుంది. [26]శాస్త్రాల్లో వ్రాసినట్లు
ఇశ్రాయేలు ప్రజలు ఈ విధంగా రక్షింపబడతారు:

"రక్షకుడు సీయోను నుండి వస్తాడు; అతడు
యాకోబు వంశీయుల్లో ఉన్న చెడును
తొలగిస్తాడు.
[27] నేను వాళ్ళ పాపాలను తొలగించినప్పుడు,
వాళ్ళతో ఈ ఒడంబడిక చేస్తాను."
యెషయా 59:20-21; 27:9

[28]ఒక విధంగా చూస్తే వాళ్ళు సువార్తను బట్టి మీకు
శత్రువులు. మరొక విధంగా చూస్తే వాళ్ళు దేవుడు
ఎన్నుకొన్న వాళ్ళు కనుక, వాళ్ళ మూల పురుషుల్ని
బట్టి వాళ్ళు ప్రేమించబడ్డారు. [29]ఎందుకంటే, దేవుడు
'వరాల' విషయంలో, 'పిలుపు' విషయంలో మనస్సు
మార్చుకోడు. [30]యూదులు కాని మీరు ఒకప్పుడు
దేవుణ్ణి నిరాకరించారు. కాని ఇప్పుడు యూదులు
సువార్తను నిరాకరించటంవల్ల దైవానుగ్రహం మీకు
లభించింది.
[31]అదే విధంగా ఇప్పుడు యూదులు దేవుణ్ణి
నిరాకరిస్తున్నారు. అందువల్ల, మీకు లభించిన అను
గ్రహం ద్వారా వాళ్ళకు కూడా దైవానుగ్రహం లభి
స్తుంది. [32]ఎందుకంటే, దేవుడు అందరిపై అనుగ్రహం
చూపాలని అందర్ని కలిపి అవిధేయతకు బంధించి
వేసాడు?

స్తుతి

[33]దేవుని దగ్గర గొప్ప ఐశ్వర్యం ఉంది. దేవుని
జ్ఞానం, విజ్ఞానం అతీతమైనది. ఆయన తీర్పులు
ఎవ్వరికీ అర్థం కావు. ఆయన మార్గాల్ని ఎవ్వరూ కని
పెట్టలేరు.

[34] "ప్రభువు మనస్సు ఎవరికి తెలుసు?
ఆయనకు సలహా చెప్పే వాడెవరు?"
యెషయా 40:13

[35] "దేవునికి ఎవరు అప్పిచ్చారు? ఆయన
ఎవ్వరికీ ఋణపడలేదు."
యోబు 41:11

[36]అన్ని వస్తువులు, ఆయన్నుండి వచ్చాయి.
ఆయన ద్వారా వచ్చాయి, అన్నీ ఆయన కొరకే
ఉన్నాయి. ఆయనకు చిరకాలం మహిమ కలుగుగాక!
ఆమేన్.

క్రొత్త జీవితము

12 అందువల్ల నా సోదరులారా! నేను మీకీ విజ్ఞప్తి
చేస్తున్నాను, దేవుడు తన అనుగ్రహం చూపిం
చాడు కనుక మీ జీవితాల్ని ఆయనకు అర్పించుకోండి.
ఆయనకు ఆనందం కలిగేటట్లు పవిత్రంగా జీవించండి.
ఇదే మీరు చేయవలసిన నిజమైన సేవ! [2]ఇక మీదట
ఈ లోకంతీరును అనుసరిస్తూ జీవించకండి. మీ మన
స్సు మార్చుకొని మీరు కూడా మార్పు చెందండి.
అప్పుడు మీరు దైవేచ్ఛ ఏమిటో తెలుసుకొని, అది
ఉత్తమమైనదనీ, ఆనందం కలిగిస్తుందనీ, పరిపూర్ణ
మైనదనీ గ్రహిస్తారు!
[3]దేవుడు నాకిచ్చిన అనుగ్రహాన్ని ఆధారంగా తీసు
కొని మీలో ప్రతి ఒక్కరికీ నేను చెప్పేదేమిటంటే,
మిమ్మల్ని గురించి మీరు ఉన్నదాని కంటే గొప్పగా
భావించకండి. సక్రమంగా ఉండి దేవుడిచ్చిన విశ్వా
సంతో మిమ్మల్ని మీరు అంచనా వేసుకోండి. [4]దేహానికి
ఎన్నో అవయవాలుంటాయి. ఈ అవయవాలన్నిటికీ
ఒకే పని ఉండదు. [5]అదే విధంగా అధిక సంఖ్యలో
ఉన్న మనమంతా క్రీస్తులో ఒకే దేహంగా రూపొందింప
బడ్డాము. ప్రతి సభ్యునికి మిగతా సభ్యులతో సంబంధం
ఉంది. [6]దేవుని అనుగ్రహం వల్ల మనందరికి రకరకాల
కృపావరాలు లభించాయి. దైవ సందేశాన్ని గురించి
మాట్లాడే వరాన్ని పొందిన వాళ్ళు ఆ పనిని విశ్వాసంతో
చెయ్యాలి. [7]సేవచేసే వరం పొందిన వాళ్ళు సేవ
చెయ్యాలి. బోధించే వరం పొందినవాళ్ళు బోధించాలి.
[8]ప్రజలను ప్రోత్సాహ పరచే వరం పొందిన వాళ్ళు
ప్రోత్సాహ పరచాలి. దానం చేసే వరం పొందిన వాళ్ళు
ధారాళంగా దానం చెయ్యాలి. నాయకత్వం వహిం
చాలని వరం పొందిన వాళ్ళు శ్రద్ధతో నాయకత్వం
చెయ్యాలి. దయ చూపాలని వరం పొందిన వాళ్ళు
ఆనందంగా దయ చూపాలి.

ప్రేమ

9ప్రేమలో నిజాయితీగా ఉండండి. దుర్మార్గాన్ని
ద్వేషించండి. మంచిని అంటి పెట్టుకొని ఉండండి.
10సోదర ప్రేమతో, మమతతో ఉండండి. మీ సోదరు
లను మీకన్నా అధికులుగా భావించి గౌరవిస్తూ
ఉండండి. 11ఉత్సాహాన్ని వదులు కోకుండా ఉత్తేజిత
మైన ఆత్మతో ప్రభువు సేవ చేయండి. 12పరలోకం
లభిస్తుందన్న ఆశతో ఆనందం పొందుతూ, కష్ట సమ
యాల్లో సహనం వహించి, అన్ని వేళలా విశ్వాసంతో
ప్రార్థిస్తూ ఉండండి. 13మీ సహాయం అవసరమున్న
దేవుని ప్రజలతో మీకున్న వాటిని పంచుకోండి. ఆతి
థ్యాన్ని మరువకండి.

14మిమ్మల్ని హింసిస్తున్న వాళ్ళను ఆశీర్వదిం
చండి. ఆశీర్వదించాలి, కాని దూషించ కూడదు.
15ఆనందంగా ఉన్నవాళ్ళతో వాళ్ళ ఆనందాన్ని,
దుఃఖంగా ఉన్నవాళ్ళతో వాళ్ళ దుఃఖాన్ని పంచుకోండి.
16అందరి విషయంలో ఒకే విధంగా ప్రవర్తించండి.
గర్వించకండి. తక్కువ స్థాయిగల వాళ్ళతో సహవాసం
చెయ్యండి. మీలో మాత్రమే జ్ఞానం ఉందని
భావించకండి.

17కీడు చేసిన వాళ్ళకు కీడు చెయ్యకండి. ప్రతి
ఒక్కరి దృష్టిలో మంచిదనిపించే దాన్ని చెయ్యటానికి
జాగ్రత్త పడండి. 18అందరితో శాంతంగా ఉండటానికి
ప్రయత్నించండి. 19మిత్రులారా! పగతీర్చుకోకండి.
ఆగ్రహం చూపటానికి దేవునికి అవకాశం ఇవ్వండి.
ఎందుకంటే లేఖనాల్లో, “పగతీర్చుకోవటం నావంతు.
నేను ప్రతీకారం తీసుకొంటాను”* అని వ్రాయబడి
ఉంది. 20దానికి మారుగా, “మీ శత్రువు ఆకలితో ఉంటే
అతనికి ఆహారం ఇవ్వండి. అతనికి దాహం వేస్తుంటే
నీళ్ళివ్వండి. ఇలా చేయటం వల్ల కాలే నిప్పులు అతని
తలపై కుమ్మరించినట్లు అతనికి అనిపిస్తుంది”* అని
వ్రాయబడివుంది. 21చెడు మీపై గెలుపు సాధించకుండా
జాగ్రత్తపడండి. చెడ్డతనాన్ని మంచితనంతో గెలవండి.

అధికారులు

13 ప్రభుత్వాన్ని దేవుడే నియమించాడు కనుక
ప్రతి ఒక్కడూ ప్రభుత్వం చెప్పినట్లు
చెయ్యాలి. ప్రస్తుతమున్న ప్రభుత్వాన్ని కూడా దేవుడే
నియమించాడు. 2అందువల్ల ప్రభుత్వాన్ని ఎదిరించిన
వాడు దేవుని ఆజ్ఞను ఎదిరించిన వానితో సమానము.
వాళ్ళు శిక్షననుభవింపవలసి వస్తుంది. 3సక్రమంగా
నడుచుకొనే వాళ్ళు పాలకులకు భయపడరు. తప్పు
చేసిన వాళ్ళకే ఆ భయం ఉంటుంది. ప్రభుత్వానికి
భయపడకుండా ఉండాలంటే, సక్రమంగా నడుచు
కోండి. అప్పుడు ప్రభుత్వం మిమ్మల్ని మెచ్చు
కుంటుంది. 4మీ మంచి కోసం ప్రభుత్వ అధికారులు
దేవుని సేవకులుగా పని చేస్తున్నారు. కాని మీరు తప్పు
చేస్తే భయపడ వలసిందే! వాళ్ళు ఖడ్గాన్ని వృధాగా
ధరించరు. దేవుని సేవకులుగా వాళ్ళు తప్పు చేసిన
వాళ్ళను శిక్షించటానికి ఉన్నారు. 5అందువల్ల శిక్షింప
బడుతారనే కాకుండా మీ అంతరాత్మల కోసం కూడా
అధికారులు చెప్పినట్లు చెయ్యటం అవసరం.

6అధికారులు దేవుని సేవకులు. వాళ్ళు తమ
కాలాన్నంతా దీని కోసమే ఉపయోగిస్తున్నారు. అందు
వల్లే మీరు పన్నులు చెల్లిస్తున్నారు. 7ఎవరికేది ఋణపడి
ఉంటే అది వాళ్ళకివ్వండి. పన్నులు ఋణ పడి ఉంటే
పన్నుల్ని, సుంకాలు ఋణపడి ఉంటే సుంకాల్ని,
మర్యాదను ఋణపడి ఉంటే మర్యాదను, గౌరవాన్ని
ఋణపడి ఉంటే గౌరవాన్ని ఇవ్వండి.

ప్రేమ

8తోటి వాళ్ళను ప్రేమిస్తే ధర్మశాస్త్రాన్నంతా అను
సరించినట్లే కనుక ఇతర్లను ప్రేమించటం అనే
ఋణంలో తప్ప మరే ఋణంలో పడకండి. 9“వ్యభి
చారం చెయ్యరాదు; హత్య చెయ్యరాదు; దొంగతనం
చెయ్యరాదు; ఇతర్లకు చెందిన వాటిని ఆశించరాదు”*
అనే మొదలగు ఆజ్ఞలన్నీ, “నిన్ను నీవు ప్రేమించు
కొన్నంతగా నీ పొరుగు వాణ్ణి ప్రేమించు” అనే ఆజ్ఞలో
మిళితమై ఉన్నాయి. 10ప్రేమ పొరుగు వానికి హాని
కలిగించదు. కాబట్టి ధర్మశాస్త్రం సాధించాలి అనుకొన్న
దాన్ని ప్రేమ సాధిస్తుంది.

నిద్రనుండి మేలుకోండి

11యేసుక్రీస్తును మనం నమ్మిననాటి కంటే నేడు
రక్షణ దగ్గరగా ఉంది కనుక ప్రస్తుత కాలాన్ని అర్థం
చేసుకోండి. ఆ గడియ అప్పుడే వచ్చేసింది. కనుక
నిద్రనుండి మేలుకోండి. 12రాత్రి గడిచిపోతోంది.
అంతంకాని పగలు త్వరలోనే రాబోతోంది. అందువల్ల
చీకట్లో చేసే పనుల్ని ఆపి, పగటి వేళ ధరించే ఆయు
ధాల్ని ధరించండి. 13పగటి వేళకు తగ్గట్టుగా మర్యాదగా
మసలుకొండి. ఉగ్రత తాండవం చెయ్య కుండా, త్రాగి
మత్తులు కాకుండా, వ్యభిచారం చెయ్యకుండా, నీతి
లేని పనులు చెయ్యకుండా, కలహాలు, అసూయలు
లేకుండా ప్రవర్తించండి. 14యేసుక్రీస్తు ప్రభువును
వస్త్రంగా ధరించండి. శారీరక వాంఛల్ని ఏ విధంగా
తృప్తిపరుచుకోవాలా అని ఆలోచించటం మానుకోండి.

పగతీర్చుకో … తీసుకొంటాను ద్వితీ. 32:35.

మీ శత్రువు … అనిపిస్తుంది సామె. 25:21-22.

వ్యభిచారం … ఆశించరాదు నిర్గమ. 20:13, 15:17.

విమర్శించకండి

14 సంపూర్ణమైన విశ్వాసం లేని వాణ్ణి నిరాకరించకండి. వాదగ్రస్తమైన సంగతుల్ని విమర్శించకండి. 2ఒకడు అన్నీ తినవచ్చని విశ్వసిస్తాడు. కాని సంపూర్ణ విశ్వాసం లేని ఇంకొకడు కూరగాయలు మాత్రమే తింటాడు. 3అన్నీ తినే వ్యక్తి అలా చెయ్యని వ్యక్తిని చిన్న చూపు చూడకూడదు. అదే విధంగా అన్నీ తినని వాడు, తినేవాణ్ణి విమర్శించకూడదు. అతణ్ణి కూడా దేవుడు అంగీకరించాడు కదా. 4ఇతర్ల సేవకునిపై తీర్పు చెప్పటానికి నీ వెవరవు? అతడు నిలిచినా పడిపోయినా అది అతని యజమానికి సంబంధించిన విషయం. ప్రభువు అతణ్ణి నిలబెట్ట గలడు కనుక అతడు నిలబడ గలుగుతున్నాడు.

5ఒకడు ఒక రోజు కన్నా మరొక రోజు ముఖ్యమైనదని భావించవచ్చు. ఇంకొకడు అన్ని రోజుల్ని సమానంగా భావించవచ్చు. ప్రతి ఒక్కడూ తాను పూర్తిగా నమ్మిన వాటిని మాత్రమే చెయ్యాలి. 6ఒక రోజును ప్రత్యేకంగా భావించే వాడు ప్రభువు పట్ల అలా చేస్తాడు. మాంసాన్ని తినేవాడు తినటానికి ముందు దేవునికి కృతజ్ఞతలు చెపుతాడు. కనుక అతనికి ప్రభువు పట్ల విశ్వాసం ఉందన్నమాట. తినని వాడు కూడా ప్రభువుకు కృతజ్ఞతలు చెపుతాడు కనుక అతనికి కూడా ప్రభువు పట్ల విశ్వాసము ఉందన్నమాట. 7మనలో ఎవ్వరూ తమకోసం మాత్రమే బ్రతకటం లేదు. అదే విధంగా తమ కోసం మాత్రమే మరణించటం లేదు. మనం జీవిస్తున్నది ప్రభువు కొరకు జీవిస్తున్నాము. 8మనం మరణించేది ప్రభువు కోసం మరణిస్తున్నాము. అందువల్ల మనం మరణించినా, జీవించినా ప్రభువుకు చెందిన వాళ్ళమన్న మాట.

9ఈ కారణంగానే మరణించిన వాళ్ళకు, జీవించే వాళ్ళకు ప్రభువుగా ఉండాలని క్రీస్తు చనిపోయి తిరిగి బ్రతికి వచ్చాడు. 10ఇక ఇదిగో నీవు! నీ సోదరునిపై ఎందుకు తీర్పు చెపుతున్నావు. మరి మీలో కొంద రెందుకు మీ సోదరుని పట్ల చిన్నచూపు చూస్తున్నారు? మనమంతా ఒక రోజు దేవుని సింహాసనం ముందు నిలబడతాము. 11దీన్ని గురించి ఈ విధంగా వ్రాయబడి ఉంది:

> "ప్రభువు ఈ విధంగా అన్నాడు: నా పై ప్రమాణం చేసి చెపుతున్నాను. నా ముందు అందరూ మోకరిల్లు తారు, దేవుని ముందు ప్రతి నాలుక ఆయన అధికారాన్ని అంగీకరిస్తుంది."
>
> *యెషయా 45:23*

12అందువల్ల మనలో ప్రతి ఒక్కడూ తనను గురించి దేవునికి లెక్కచూపవలసి ఉంటుంది.

13కాబట్టి ఇతర్లపై తీర్పు చెప్పటం మానుకొందాం. అంతేకాక, మీ సోదరుని మార్గంపై అడ్డు రాయి పెట్టనని, అతనికి ఆటంకాలు కలిగించనని తీర్మానం చేసుకోండి. 14ఏ ఆహారం అపవిత్రం కాదని యేసుప్రభువు ద్వారా నేను తెలుసుకొన్నాను. కానీ ఎవరైనా ఒక ఆహారం అపవిత్రమని తలిస్తే అది అతనికి అపవిత్రమౌతుంది. 15నీవు తినే ఆహారం వల్ల నీ సోదరునికి దుఃఖం కలిగితే నీవు ప్రేమగా ఉండటం మానుకొన్నావన్నమాట. నీ ఆహారం కారణంగా నీ సోదరుణ్ణి నాశనం చెయ్యవద్దు. అతనికోసం క్రీస్తు మరణించాడు. 16నీ మంచి పనుల్ని ఇతర్లు దూషించకుండా ప్రవర్తించు. 17దేవుని రాజ్యం అంటే తినటం త్రాగటం కాదన్నమాట. అది పవిత్రాత్మ ద్వారా లభించే నీతికి, శాంతికి, ఆనందానికి సంబంధించింది. 18ఈ విధంగా క్రీస్తు సేవ చేసిన వాణ్ణి దేవుడు మెచ్చుకొంటాడు. ఇతర్లు కూడా మెచ్చుకొంటారు.

19అందువల్ల మనము శాంతికి, మన అభివృద్ధికి దారి తీసే కార్యాలను చేద్దాం.

20ఆహారం కొరకు దేవుని పనిని నాశనం చెయ్యకూడదు. అన్ని ఆహారాలు తినవచ్చు. కాని, ఇతర్ల ఆటంకానికి కారణమయ్యే ఆహారాన్ని తినటం అపరాధం. 21నీ సోదరుడికి ఆటంక కారకుడివి అవటం కన్నా, మాంసాన్ని తినకుండా ఉండటం, ద్రాక్షారసం త్రాగకుండా ఉండటం, అలాంటి పన్లేవీ చెయ్యకుండా ఉండటం ఉత్తమం.

22అందువల్ల వీటి విషయంలో నీవు ఏది నమ్మినా ఎలా ఉన్నా అది నీకు, దేవునికి సంబంధించిన విషయం. తానంగీకరిస్తున్న వాటి విషయంలో తనను తాను నిందించుకోని వ్యక్తి ధన్యుడు. 23సందేహిస్తూ తినే వ్యక్తి విశ్వాసంలేకుండా తింటున్నాడు. కనుక దేవుడతనికి శిక్ష విధిస్తాడు. విశ్వాసంతో చేయని పనులన్నీ పాపంతో కూడుకొన్నవి.

15 సంపూర్ణ విశ్వాసంగల మనము సంపూర్ణ విశ్వాసం లేని వాళ్ళ బలహీనతల్ని సహించాలి. మనం మన ఆనందం మాత్రమే చూసుకోకూడదు. 2ప్రతి వ్యక్తి తన సోదరుని మేలు కోసం, అభివృద్ధి కోసం అతనికి అనుగుణంగా నడుచుకోవాలి. 3క్రీస్తు కూడా తన ఆనందం మాత్రమే చూసుకోలేదు. దీన్ని గురించి ఈ విధంగా వ్రాసారు: "దేవా! నిన్ను అవమానించిన వాళ్ళు నన్నూ అవమానించారు." 4గతంలో వ్రాసిన లేఖనాలు మనకు బోధించటానికి వ్రాశారు. వాటి ద్వారా సహనము, ప్రోత్సాహము పొంది, రక్షణ లభిస్తుందన్న నమ్మకం మనలో కలగాలని దానిలోని ఉద్దేశ్యం.

5మనలో సహనము, ప్రోత్సాహము, కలుగచేసే దేవుడు, యేసుక్రీస్తు ద్వారా మీ మధ్య ఐకమత్యము కలుగచేయును గాక! 6అప్పుడు మనము ఒకే హృద

యంతో, ఒకే నాలుకతో మన యేసుక్రీస్తు ప్రభువుకు
తండ్రి ఐనటువంటి దేవుణ్ణి స్తుతించ కలుగుతాము.
[7]దేవునికి ఘనత కలగాలని క్రీస్తు మిమ్మల్ని
అంగీకరించినట్లే మీరు కూడా ఇతర్లను అంగీకరించండి.
[8]మూలపురుషులకు దేవుడు చేసిన వాగ్దానాన్ని నిల
బెట్టాలని, దేవుడు సత్యవంతుడని నిరూపించాలని, క్రీస్తు
యూదుల సేవకుడు అయ్యాడు. [9]యూదులు కాని
వాళ్ళు దేవుని అనుగ్రహం కోసం ఆయన్ని స్తుతిం
చాలని క్రీస్తు ఉద్దేశ్యం. ఈ సందర్భాన్ని గురించి ఈ
విధంగా వ్రాయబడి ఉంది:

> "ఈ కారణంగానే యూదులుకాని వాళ్ళతో
> కలిసి నిన్ను స్తుతిస్తాను. నీ పేరిట భక్తి
> గీతాలు పాడతాను."
>
> కీర్తన *18:49*

[10]మరొక చోట:

> "యూదులుకాని ప్రజలారా! మీరు కూడా
> దేవుని ప్రజలతో ఆనందించండి."
>
> ద్వితీయోపదేశ *32:43*

[11]ఇంకొక చోట ఇలా వ్రాయబడివుంది:

> "యూదులుకాని ప్రజలారా! పభువును
> స్తుతించండి. ఆయన్ని స్తుతిస్తూ గీతాలు
> పాడండి!"
>
> కీర్తన *117:1*

[12]యెషయా ఒకచోట ఈ విధంగా అన్నాడు:

> "యెష్షయి వంశ వృక్షం యొక్క వేరు
> చిగురిస్తుంది. ఆయన దేశాలను పాలిస్తాడు
> యూదులుకాని వాళ్ళు ఆయనలో
> నిరీక్షిస్తారు."
>
> యెషయా *11:10*

[13]రక్షణ లభిస్తుందని నిరీక్షణ కలిగించే ఆ దేవుడు
మీలో ఉన్న విశ్వాసం ద్వారా మీకు సంపూర్ణమైన
ఆనందాన్ని, శాంతిని కలుగచేయు గాక! అప్పుడు మీలో
ఉన్న నిరీక్షణ పరిశుద్ధాత్మ శక్తి ద్వారా పొంగి పొర్లుతుంది.

ఉద్దేశ్యం

[14]సోదరులారా, మీలో మంచితనముందని, సంపూ
ర్ణమైన జ్ఞానం మీలో ఉందని, పరస్పరం బోధించుకో
గల సామర్థ్యం మీలో ఉందని నాకు నమ్మకం ఉంది.
[15]అయినా నేను కొన్ని విషయాల్ని గురించి మీకు
జ్ఞాపకం చెయ్యాలని వాటిని గురించి మీకు ధైర్యంగా
వ్రాసాను. దేవుడిచ్చిన వరం వల్ల ఇది చెయ్యగలిగాను.
ఆ వరము ఏదనగా [16]నేను యాజకునిగా పని చేస్తూ
దైవసందేశాన్ని యూదులుకాని వాళ్ళకు బోధించాలని
దేవుడు నన్ను యేసు క్రీస్తుకు సేవకునిగా చేసాడు.
ఇందువలన యూదులుకాని వాళ్ళు పరిశుద్ధాత్మ ద్వారా
పవిత్రం చేయబడి దేవునికి అంగీకారమైన సంతానం
కాగలరు.

[17]అందువల్ల, నేను యేసుక్రీస్తు ద్వారా దేవుని సేవ
చేస్తున్నందుకు గర్విస్తున్నాను. [18]క్రీస్తు నా ద్వారా
చేసిన వాటిని గురించి మాత్రమే నేను ధైర్యంగా చెప్పు
కుంటాను. యూదులుకాని వాళ్ళు నేను చేసిన బోధ
నల ద్వారా, నా కార్యాల ద్వారా దైవ సందేశాన్ని
అనుసరించేటట్లు క్రీస్తు చేసాడు. [19]గుర్తుల ద్వారా,
అద్భుతాల ద్వారా, పరిశుద్ధాత్మ శక్తి ద్వారా ఈ పని
సాధించాడు. అందుకే యెరూషలేము నుండి ఇల్లూరికు
దాకా అన్ని ప్రాంతాలలో క్రీస్తు యొక్క సువార్తను
ప్రకటించగలిగాను. [20]క్రీస్తును గురించి తెలియని
ప్రాంతాలలో సువార్తను ప్రకటించాలనే ఆశయం నాలో
ఉంది. మరొకడు వేసిన పునాదిపై ఇల్లు కట్టటం నా
కిష్టం లేదు. [21]అందుకే ఈ విధంగా వ్రాయబడి ఉంది:

> "ఆయన్ని గురించి చెప్పబడిన వాళ్ళు
> చూస్తారు. కాని వాళ్ళు తెలుసుకొంటారు.
> ఆయన్ని గురించి వినని వాళ్ళు అర్థం చేసు
> కొంటారు."
>
> యెషయా *52:15*

రోము నగరాన్ని దర్శించాలని ప్రయత్నం

[22]మీ దగ్గరకు రావటానికి ఈ పరిస్థితుల కారణంగా
నాకు ఎన్నో ఆటంకాలు కలిగాయి.

[23]ఈ ప్రాంతంలో నేను చేయవలసిన పని ముగి
సింది. అంతేకాక ఎన్నో సంవత్సరాలనుండి మిమ్ముల్ని
కలుసుకోవాలనుకొంటున్నాను. [24]నేను స్పెయిను
దేశానికి వెళ్ళేటప్పుడు రోము నగరానికి వచ్చి కొన్ని
రోజులు మీతో ఆనందంగా గడపాలని ఆశిస్తున్నాను.
అక్కడి నుండి నేను ప్రయాణం సాగించినప్పుడు మీరు
నాకు సహాయం చేస్తారని ఆశిస్తున్నాను. [25]కాని
ప్రస్తుతం నేను యెరూషలేములోని దేవుని ప్రజలకు
సహాయం చెయ్యటానికి అక్కడికి వెళ్తున్నాను. [26]ఎందు
కంటే యెరూషలేములోని దేవుని ప్రజల్లో ఉన్న పేద
వాళ్ళ కోసం మాసిదోనియ, అకయ ప్రాంతాలలోని
సోదరులు చందా ఇవ్వటానికి ఆనందంగా అంగీకరిం
చారు. [27]వాళ్ళు ఈ చందా అనందంగా ఇచ్చారు.
వాళ్ళకు, వీళ్ళు సహాయం చెయ్యటం సమంజసమే.
ఎందుకంటే, యూదులుకాని వాళ్ళు, యెరూషలేము
లోని దేవుని ప్రజలు ఆత్మీయ ఆశీర్వాదంలో భాగం
పంచుకొన్నారు. కనుక తమకున్న వాటిని వీళ్ళు

వాళ్ళతో పంచుకోవటం సమంజసమే. [28]ఈ కార్యాన్ని
ముగించి వాళ్ళందరికీ చందా తప్పక ముట్టేటట్లు చూసి
స్పెయిను దేశానికి వెళ్ళే ముందు మిమ్మల్ని చూడటా
నికి వస్తాను. [29]నేను మీ దగ్గరకు వచ్చినప్పుడు క్రీస్తు
నుండి సంపూర్ణంగా ఆశీస్సులు పొంది వస్తానని నాకు
తెలుసు.
[30]సోదరులారా! మన యేసు క్రీస్తు ప్రభువు ద్వారా,
పరిశుద్ధాత్మ ప్రేమ ద్వారా మిమ్మల్ని వేడుకొనే
దేమిటంటే, నా కోసం దేవుణ్ణి హృదయపూర్వకంగా
ప్రార్థించండి. [31]యూదయ ప్రాంతంలోని విశ్వాస
హీనులనుండి నేను రక్షింపబడాలని, యెరూషలేము
లోని దేవుని ప్రజలు నా సహాయాన్ని ఆనందంగా
అంగీకరించాలని ప్రార్థించండి. [32]తదుపరి, నేను దేవుని
చిత్తమైతే మీ దగ్గరకు ఆనందంగా వచ్చి మీతో
సమయం గడుపుతాను. [33]శాంతి ప్రదాత అయినటు
వంటి దేవుడు మీ అందరికీ తోడుగా ఉండు గాక!
ఆమేన్.

కుశలములు

16 కేంక్రేయ పట్టణంలో ఉన్న సంఘానికి సేవ
చేస్తున్న మన సోదరి ఫీబే చాలా మంచిది.
[2]దేవుని ప్రజలకు తగిన విధంగా ప్రభువు పేరిట ఆమెకు
స్వాగతం చెప్పండి. ఆమె అనేకులకు చాలా సహాయం
చేసింది. నాకు కూడా చాలా సహాయం చేసింది.
కనుక ఆమె మీ నుండి ఏ సహాయం కోరితే ఆ
సహాయం చెయ్యండి.
[3]నాతో కలిసి యేసుక్రీస్తు సేవ చేస్తున్న ప్రిస్కి
ల్లకు, ఆమె భర్త అకులకు నా వందనాలు చెప్పండి.
[4]వాళ్ళు నా కోసం తమ ప్రాణాలనే తెగించారు. నేనే
కాక, యూదులుకాని వాళ్ళ సంఘాలన్నీ వాళ్ళకు
కృతజ్ఞతతో ఉంటాయి.
[5]వాళ్ళ ఇంట్లో సమావేశమయ్యే వాళ్ళందరికీ నా
వందనాలు చెప్పండి. ఆసియ ప్రాంతంలో క్రీస్తును
నమ్మిన వాళ్ళలో నా ప్రియమిత్రుడు ఎపైనెటు మొద
టివాడు. అతనికి నా శుభములు అందించండి.
[6]మీకోసం చాలా కష్టపడి పని చేస్తున్న మరియకు నా
వందనములు చెప్పండి. [7]నాతో సహా కారాగారంలో
గడిపిన నా బంధువులు ఆంద్రోనీకును, యూనీయ
కును నా వందనాలు చెప్పండి. వాళ్ళు అపొస్తలులలో
గొప్పవారు. అంతేకాక వాళ్ళు నాకన్నా ముందే క్రీస్తును
అంగీకరించారు. [8]ప్రభువు వల్ల నేను, అంప్లీయతు
స్నేహితులమయ్యాము. అతనికి నా వందనాలు
చెప్పండి. [9]మాతో కలిసి క్రీస్తు సేవచేస్తున్న ఊర్బా
నును, నా ప్రియ మిత్రుడైనటువంటి స్టాకుకు నా
వందనాలు చెప్పండి. [10]అపెల్లెకు క్రీస్తు పట్ల నిజమైన
భక్తి ఉన్నట్లు నిరూపించబడింది. అతనికి నా వందనాలు
చెప్పండి. అరిస్టొబూలు కుటుంబానికి చెందిన వాళ్ళకు
వందనాలు చెప్పండి. [11]హెరోదియోను నా బంధువు.
అతనికి నా వందనాలు చెప్పండి. ప్రభువుకు చెందిన
నార్కిస్సు కుటుంబాన్ని అడిగానని చెప్పండి. [12]ప్రభువు
కోసం కష్టించి పని చేస్తున్న త్రుపైనా, త్రుఫోసా అనే
స్త్రీలకు నా వందనాలు చెప్పండి. మరొక స్త్రీ పెర్సిసు
చాలా కష్టించి పని చేసింది. ఆమెకు నా వందనాలు
చెప్పండి. [13]ప్రభువు ఎన్నుకొన్న రూఫునకు, అతని
తల్లికి నా వందనాలు చెప్పండి. అతని తల్లి నాకు
కూడా తల్లిలాంటిది. [14]అసుంక్రితును, ప్లెగోనును,
హెర్మేను, పత్రొబను, హెర్మాను, వాళ్ళతో ఉన్న ఇతర
సోదరులకు వందనాలు చెప్పండి. [15]ఫిలొలొగును,
యూలియా అనే సోదరిని, నేరియను, అతని సోదరిని,
ఒలుంపాను వాళ్ళతో ఉన్న దేవుని ప్రజలందరికి వంద
నాలు చెప్పండి. [16]మీరు ఒకరినొకరు కలిసినప్పుడు
పవిత్రమైన ముద్దులతో పరస్పరం శుభాకాంక్షలు తెలుపు
కోండి. క్రీస్తు సంఘాలన్నీ మీకు శుభాకాంక్షలు తెలుపు
తున్నాయి.
[17]సోదరులారా! నేను మిమ్మల్ని అర్థించే దేమి
టంటే చీలికలు కలిగించే వాళ్ళను, మీ దారికి ఆటం
కాలు కలిగించే వాళ్ళను, మీరు నేర్చుకొన్న వాటికి
వ్యతిరేకంగా బోధించే వాళ్ళను గమనిస్తూ వాళ్ళకు
దూరంగా ఉండండి. [18]అలాంటి వాళ్ళు యేసుక్రీస్తు
ప్రభువు సేవ చెయ్యరు. దానికి మారుగా వాళ్ళు తమ
కడుపులు నింపుకొంటారు. మంచి మాటలు ఆడుతూ,
ముఖస్తుతి చేస్తూ అమాయకుల్ని మోసం చేస్తూ
ఉంటారు. [19]మీరు క్రీస్తును చాలా విధేయతతో అను
సరిస్తున్నారన్న విషయం అందరూ విన్నారు. అందు
వల్ల మీ విషయంలో చాలా ఆనందంగా ఉంది. మీరు
మంచివాటిని గురించి జ్ఞానం సంపాదిస్తూ చెడు విష
యంలో అజ్ఞానులుగా ఉండాలని నా కోరిక! [20]శాంతి
దాత అయినటువంటి దేవుడు త్వరలోనే సైతాన్ను
మీ కాళ్ళ క్రింద అణగ త్రొక్కుతాడు. మన యేసుక్రీస్తు
ప్రభువు యొక్క అనుగ్రహం మీకు తోడుగా ఉండుగాక!
[21]నాతో కలిసి సేవ చేస్తున్న తిమోతి మీకు
వందనములు తెలుపుతున్నాడు. నా బంధువులు,
లూకియ, యాసోను, సోసిపత్రు కూడా మీకు వంద
నాలు తెలుపుతున్నారు. [22]పౌలు చెప్పుచున్న ఈ
లేఖను వ్రాస్తున్న తెర్తియు అనే నేను ప్రభువు పేరిట
మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను.
[23]మొత్తం సంఘానికి, నాకు, ఆతిథ్యమిస్తున్న
గాయియు, మీకు వందనాలు చెపుతున్నాడు పట్టణ
కోశాధికారి అయిన ఎరస్తు, మా సోదరుడు క్వర్తు
మీకు వందనాలు తెలుపమన్నారు.
[24-25]నేను బోధించే సువార్తానుసారం, యేసు
క్రీస్తును గురించి ప్రకటించిన సందేశానుసారం
ఎన్నో సంవత్సరాలనుండి దాచబడి ప్రస్తుతం వ్యక్తం
చెయ్యబడిన ఈ రహస్య సత్యం ప్రకారం, మీలో

ఉన్న విశ్వాసాన్ని దృఢ పరచగలుగుతున్న ఆ దేవుణ్ణి స్తుతించుదాం. 26కాని ఇప్పుడు ప్రవక్తల వ్రాతల మూలంగా ఆ రహస్య సత్యం బయటపడింది. అందరూ దేవుణ్ణి విశ్వసించి విధేయతతో ఆయన్ని అనుసరించాలని అమరుడైన దేవుని ఆదేశానుసారం అన్ని దేశాలకు ఆ రహస్యం తెలుపబడింది. 27సర్వజ్ఞుడైనటువంటి దేవునికి, యేసు క్రీస్తు ద్వారా సదా మహిమ కలుగుగాక! ఆమేన్.

కొరింథీయులకు వ్రాసిన మొదటి లేఖ

1 దైవేచ్ఛవల్ల యేసుక్రీస్తు అపొస్తలుడుగా వుండ
టానికి పిలువబడ్డ పౌలు నుండి, మరియు సోదరు
డైన సొస్తెనేసు నుండి.
2కొరింథులోని దేవుని సంఘానికి అంటే యేసు
క్రీస్తులో పరిశుద్ధులుగా నుండుటకు పిలువబడిన
మీకును, ఇతర ప్రాంతాల్లో నివసిస్తూ, యేసుక్రీస్తు
నామంలో ప్రార్థిస్తున్న వారందరికి శుభం కలుగు గాక!
3మన తండ్రియైన దేవుని నుండి ప్రభువైన యేసు
క్రీస్తు నుండి మీకు శాంతి, అనుగ్రహం లభించుగాక!

కృతజ్ఞత

4యేసు క్రీస్తు ద్వారా మీకు తన అనుగ్రహం
ప్రసాదించిన దేవునికి నేను మీ పక్షాన అన్ని వేళలా
కృతజ్ఞతలు అర్పిస్తాను. 5మీరు ఆయనలో ఐక్యత
పొందారు. కనుక మీ మాటలో, మీ జ్ఞానంలో అన్ని
విధాలా అభివృద్ధి చెందారు. 6క్రీస్తును గురించి చెప్ప
బడిన సందేశం మీలో బాగా నాటుకుపోయింది.
7మరియు ప్రభువైన యేసు క్రీస్తు రెండవ రాకడ
కొరకు మీరు కాచుకొని ఉన్నారు. ఆత్మీయ జ్ఞానానికి
మీలో ఏ కొరతా లేదు. 8మన యేసు క్రీస్తు ప్రభువు
వచ్చిన రోజున మీరు నిర్దోషులుగా పరిగణింప
బడతారు. దానికి తగినట్లు దేవుడు మీకు చివరిదాకా
శక్తినిస్తాడు. 9తన కుమారుడును, మన ప్రభువు అయిన
టువంటి యేసు క్రీస్తుతో సహ వారసులగుటకు
దేవుడు మిమ్మల్ని పిలిచాడు. ఆయన నమ్మకస్తుడు.

సంఘంలో చీలికలు

10సోదరులారా! మీలో చీలికలు కలుగకుండా అంతా
ఒకే మాటపై నిలబడండి. మీరంతా ఒకే ధ్యేయంతో,
ఒకే మనస్సుతో ఉండాలని మన యేసు క్రీస్తు ప్రభువు
పేరిట మిమ్మల్ని వేడుకొంటున్నాను. 11నా సోదరు
లారా! మీలో మీరు పోట్లాడుకుంటున్నారని క్లోయె
కుటుంబం నాకు తెలియ చేసింది. 12నేను చెప్పేదే
మిటంటే మీలో ఒకడు, "పౌలును అను సరిస్తు న్నానని"
ఇంకొకడు, " నేను అపొల్లోను అనుసరిస్తున్నానని"
మరొకడు, "నేను కేఫాను* అనుసరిస్తున్నానని"
నాలుగో వాడు, "నేను క్రీస్తును అనుసరిస్తున్నానని"
అంటున్నారు. 13అంటే క్రీస్తు విభజింపబడ్డాడా? పౌలు
మీకోసం సిలువపై చనిపోయ్యాడా? పౌలు పేరిట
మీరు బాప్తిస్మము పొందారా? 14నేను క్రిస్పుకు,
గాయియుకు తప్ప ఎవ్వరికీ బాప్తిస్మము నివ్వలేదు.
అందుకు నేను దేవునికి కృతజ్ఞుణ్ణి. 15కనుక మీరు నా
నామంలో బాప్తిస్మము పొందినట్లు ఎవ్వరూ అనలేరు.
16ఔను, నేను స్తెఫను కుటుంబానికి చెందిన వాళ్ళకు
మాత్రమే బాప్తిస్మము ఇచ్చితిని. వీరికి తప్ప మరెవ్వ
రికైనా ఇచ్చితినేమో జ్ఞాపకం లేదు. 17ఎందుకంటే,
క్రీస్తు బాప్తిస్మము యివ్వటానికి నన్ను పంపలేదు.
సువార్త ప్రకటించటానికి పంపాడు. తెలివిగా మాట్లాడి
బోధించటానికి నన్ను పంపలేదు. అలా చేస్తే క్రీస్తు
సిలువకు ఉన్న శక్తి తగ్గిపోతుంది.

నిజమైన జ్ఞానము

18ఎందుకంటే, క్రీస్తు సిలువను గురించిన సందే
శము నశించిపోయే వాళ్ళకు నిష్ప్రయోజనంగా కని
పిస్తుంది. కాని రక్షింపబడుతున్న మనకు అది దేవుని
శక్తి. 19దీన్ని గురించి ప్రవచనాల్లో ఈ విధంగా వ్రాయ
బడి ఉంది:

> "విజ్ఞానుల్లో ఉన్న విజ్ఞానాన్ని నేను నాశనం
> చేస్తాను. పండితుల్లో ఉన్న తెలివిని నిష్ప్ర
> యోజనం చేస్తాను."
>
> *యెషయా 29:14*

20మరి విజ్ఞానులు ఏమయ్యారు? పండితులు ఏమ
య్యారు? సమకాలిక తర్క శాస్త్రజ్ఞులు ఏమయ్యారు?
అంటే, దేవుడు ఈ ప్రపంచంలో ఉన్న జ్ఞానం నిష్ప్ర
యోజనమని రుజువు చేసినట్లే కదా! 21తనను
జ్ఞానంతో కనుక్కోవటం సాధ్యం కారాదని దేవుడే
నిర్ణయించాడు. దానికి మారుగా ప్రజలు 'మూర్ఖత్వం'

కేఫా అంటే పేతురు.

అని భావిస్తున్న ‘మా సందేశాన్ని’ విశ్వసించిన వాళ్ళు
రక్షింపబడాలని ఆయన నిర్ణయించాడు. [22]యూదులు
మహిమలు అడుగుతారు. గ్రీకులు జ్ఞానాన్ని అన్వేషి
స్తారు. [23]మేమైతే, సిలువపైనున్న క్రీస్తును ప్రకటి
స్తాము. మా సందేశం యూదులకు ఒక ఆటంకంగాను,
యూదులుకాని వాళ్ళకు అర్థం లేని దానిగాను కనిపి
స్తుంది. [24]కాని దేవుడు పిలిచిన యూదులకు, యూదు
లుకాని వాళ్ళకు ‘క్రీస్తు’ దేవుని శక్తితో, ఆయన
జ్ఞానంతో సమానము. [25]దేవునికి అవివేకంలా కని
పించేది, నిజానికి మానవుని జ్ఞానం కన్నా శ్రేష్టమైనది.
దేవుని బలహీనత మానవుల బలంకన్నా శక్తి
వంతమైనది.

[26]సోదరులారా! మిమ్మల్ని పిలిచినప్పుడు మీరు ఏ
విధంగా ఉన్నారో జ్ఞాపకం ఉందా? ప్రపంచం మిమ్మల్ని
జ్ఞానులుగా పరిగణించలేదు. మీకు పేరు ప్రతిష్టలు లేవు.
మీరు ఉన్నత కుటుంబాలకు చెందలేదు. [27]కాని దేవుడు
విజ్ఞానుల్ని సిగ్గుపరచాలని, ప్రపంచంలోని మూర్ఖుల్ని
ఎన్నుకొన్నాడు. బలవంతుల్ని సిగ్గుపరచాలని ప్రపం
చంలోని బలహీనుల్ని ఎన్నుకొన్నాడు. [28]ప్రపంచం
ముఖ్యమైన వాళ్ళని భావి స్తున్న మనుష్యుల ప్రాముఖ్య
తను తీసివేయటానికి, దేవుడు ఈలోకంలో చిన్న
చూపుతో చూడబడే వాళ్ళనూ, ఏవగించుకొనబడే
వాళ్ళనూ, లెక్క చెయ్యబడని వాళ్ళను ఎన్ను
కొన్నాడు. [29]తనముందు ఎవ్వరూ గర్వించరాదని
ఆయన ఉద్దేశ్యం. [30]కాని దేవుని కారణంగా మీకు
యేసు క్రీస్తులో ఐక్యత కలిగింది. దేవుడు క్రీస్తును
మీకు జ్ఞానంగా యిచ్చాడు. క్రీస్తు మనకు నీతి, పవిత్రత,
విమోచన కలిగిస్తాడు. [31]అందువల్ల లేఖనాల్లో వ్రాయ
బడినట్లు, “గర్వించాలనుకొన్నవాడు ప్రభువు విష
యంలో గర్వించాలి.”*

2 సోదరులారా! నేను మీ దగ్గరకు వచ్చి దేవుని
రహస్యాన్ని ప్రకటించినప్పుడు మాటల చాతు
ర్యంతో గాని లేక ఉత్కృష్టమైన విజ్ఞానంతోగాని ప్రక
టించలేదు* [2]ఎందుకంటే నేను మీతో ఉన్నప్పుడు
యేసు క్రీస్తునూ ఆయన సిలువ మరణాన్ని తప్ప
మిగతా వాటిని గురించి మరచిపోవాలని నిర్ణయించు
కొన్నాను. [3]నేను మీ దగ్గరకు వచ్చినప్పుడు నా శక్తిపై
నమ్మకం పెట్టుకొని రాలేదు. భయంతో వణుకుతూ
వచ్చాను. [4]మిమ్మల్ని సమ్మతింప చెయ్యాలని నేను
జ్ఞానంతో నిండిన పదాలుపయోగించి నా సందేశం
బోధించలేదు. దేవుని ఆత్మ యిచ్చిన శక్తినుపయో
గించి నా సందేశంలో ఉన్న సత్యాన్ని ఋజువు చేసాను.
[5]మీ విశ్వాసానికి మానవుల పాండిత్యం కాకుండా దేవుని
శక్తి పునాదిగా ఉండాలని నా ఉద్దేశ్యం.

ఆత్మ ఇచ్చిన జ్ఞానము

[6]కాని ఆత్మీయ పరిపూర్ణత పొందినవాళ్ళకు మేము
జ్ఞానంతో నిండిన సందేశం చెపుతాము. ఆ సందేశం
ఈ ప్రపంచానికి సంబంధించిన జ్ఞానం కాదు. అది
ప్రపంచాన్ని పాలించే పాలకులకు సంబంధించిన
జ్ఞానమూ కాదు. చివరికి ఆ పాలకులు లేకుండా
పోతారు. [7]నేను చెపుతున్నది దేవుడు చెప్పిన రహస్య
జ్ఞానం. ‘ఇది’ ఇంతదాకా మానవులనుండి రహస్యంగా
దాచబడిన జ్ఞానం. ఆ జ్ఞానం ద్వారా మనకు మహిమ
కలగాలని కాలానికి ముందే దేవుడు నిర్ణయించాడు.
[8]ఈనాటి పాలకులు దాన్ని అర్థం చేసుకోలేదు. దాన్ని
అర్థం చేసుకొనివుంటే మహిమా స్వరూపి అయిన
మన ప్రభువును సిలువకు వేసి చంపేవాళ్ళు కాదు.
[9]దీన్ని గురించి ప్రవచనాల్లో ఈ విధంగా వ్రాయబడి
ఉంది:

> “దేవుడు తనను ప్రేమించిన వాళ్ళకోసం
> సిద్ధంగా ఉంచిన వాటిని ఎవరి కళ్ళూ చూడ
> లేదు. ఎవరి చెవులు వినలేదు. ఎవరూ
> వాటిని ఊహించలేదు.”
>
> *యెషయా 64:4*

[10]కాని దేవుడు ఈ రహస్యాన్ని మనకు తన ఆత్మ
ద్వారా తెలియచేసాడు.

ఆత్మ అన్నిటినీ పరిశోధిస్తాడు. దేవునిలో దాగి
ఉన్న వాటిని కూడా పరిశోధిస్తాడు. [11]మానవునిలో
ఉన్న ఆలోచనలు అతనిలో ఉన్న ఆత్మకు తప్ప
ఇతరులకు తెలియదు. అదేవిధంగా దేవునిలో ఉన్న
ఆలోచనలు ఆయన ఆత్మకు తప్ప ఇతరులకు తెలి
యదు. [12]మనం ఈ ప్రపంచానికి సంబంధించిన
ఆత్మను పొందలేదు. దేవుడు పంపిన ఆత్మను మనం
పొందాము. తాను ఉచితంగా యిచ్చిన వాటిని గురించి
మనం తెలుసుకోవాలని ఆయన ఉద్దేశ్యం. [13]మాన
వులు తమ జ్ఞానంతో బోధించిన పదాలను వాడకుండా
ఆత్మ బోధించిన పదాలను వాడి, ఆత్మీయ సత్యాలను
ఆత్మీయ భాషలో చెపుతూ ఉంటాము. [14]తనలో
దేవుని ఆత్మలేని మానవుడు, దేవుని ఆత్మ ఇచ్చే
వరాలను అంగీకరించడు. అతనికవి మూర్ఖంగా కని
పిస్తాయి. వాటిని ఆత్మీయంగా మాత్రమే అర్థం చేసు
కోగలము కనుక అతడు వాటిని అర్థం చేసుకోలేడు.
[15]ఆత్మీయంగా ఉన్నవాడు అందరిపై తీర్పు చెప్ప
కలడు. కాని అతనిపై ఎవడూ తీర్పు చెప్పలేడు.
[16]దీన్ని గురించి ప్రవచనాల్లో ఈ విధంగా వ్రాయబడి
ఉంది:

గర్వించా ... గర్వించాలి యిర్మీయా 9:24.

ప్రకటించలేదు కొన్ని ప్రతులలో దేవుని రహస్యాన్ని మాత్రమే ప్రకటించాను అని ఉంది.

"ప్రభువులో ఉన్న జ్ఞానం ఎవరు తెలుసుకో
గలరు? ప్రభువుకు ఎవరు సలహా యివ్వ
గలరు?"

యెషయా 40:13

కాని మన విషయం వేరు. మనలో క్రీస్తు మనస్సు
ఉంది.

మానవులను అనుసరించుట తప్పు

3 సోదరులారా! ఆత్మీయత కలవాళ్ళతో మాట్లా
డినట్లు నేను మీతో మాట్లాడలేక పొయ్యాను.
ఆత్మీయత లేనివాళ్ళతో మాట్లాడినట్లు మాట్లాడాను.
క్రీస్తు వల్ల మీరు పొందిన జీవితంలో, మిమ్మల్ని పసి
పిల్లలుగా పరిగణించి మాట్లాడాను. 2మీరు అన్నం
తినటానికి సిద్ధంగా లేరు. కనుక పాలు యిచ్చాను.
మీరు యిప్పటికీ సిద్ధంగా లేరు. మీరింకా ఆత్మీయత
లేని వాళ్ళలా ప్రవర్తిస్తున్నారు. 3మీలో అసూయలు,
పోట్లాటలు, ఇంకా ఉన్నాయి. అంటే మీరు ఆత్మీయత
లేని వాళ్ళలా జీవిస్తున్నట్లే కదా! అంటే మీరు
మిగతావాళ్ళలా జీవిస్తున్నట్లే కదా! 4మీలో ఒకడు,
"నేను పౌలును అనుసరిస్తున్నానని" మరొకడు, "నేను
అపొల్లోను అనుసరిస్తున్నానని" అంటున్నారు. అలా
మామూలు మనుష్యులు అంటారు.
5ఇంతకూ అపొల్లో ఎవరు? పౌలు ఎవరు? మేము
కేవలం దేవుని సేవకులం. మా ద్వారా మీరు క్రీస్తును
విశ్వసించారు. అంతే. ప్రభువు అప్పగించిన కర్తవ్యాన్ని
మాలో ప్రతి ఒక్కడూ నిర్వర్తించాడు. 6నేను విత్తనం
నాటాను. అపొల్లో నీళ్ళుపోసాడు. కాని దాన్ని పెంచు
తున్నవాడు దేవుడే. 7విత్తనం నాటటం, నీళ్ళు
పోయటం ముఖ్యం కాదు. దాన్ని పెంచే దేవుడు
ముఖ్యమైనవాడు. 8విత్తనం నాటేవానికి, నీళ్ళు పోసే
వానికి ఉద్దేశ్యం ఒక్కటే. చేసిన పనిని బట్టి ప్రతీఒక్కనికి
ప్రతిఫలం లభిస్తుంది. 9ఎందుకంటే, మేము దేవునితో
కలిసి పని చేసేవాళ్ళం. మీరు ఆయన పొలమునూ
ఆయన భవనమునై యున్నారు.
10దేవుని అనుగ్రహం వల్ల నేను నేర్పుగల నిర్మా
ణకుడుగా పునాదులు వేసాను. ఇతరులు ఆ పునాదిపై
కడుతున్నారు. ప్రతి ఒక్కడూ తానేవిధంగా కడుతు
న్నాడో గమనిస్తూ జాగ్రత్తగా కట్టాలి. 11ఆ 'పునాది'
యేసు క్రీస్తు కనుక ఇదివరకే వేసిన ఆ పునాది తప్ప
వేరొక పునాదిని ఎవ్వరూ వేయలేరు. 12కొందరు
బంగారము, వెండి, విలువైన రత్నాలు ఉపయోగించి
ఈ పునాది మీద కడుతారు. మరికొందరు చెక్కను,
గడ్డిని, ఆకుల్ని ఉపయోగించి కడుతారు. 13వాళ్ళ
పనితనము క్రీస్తు వచ్చిన రోజున ఆయనయొక్క
వెలుగులో బయటపడుతుంది. 'ఆ రోజు' నిప్పువలె
వస్తుంది. ఆ నిప్పు ప్రతి ఒక్కరి పనితనాన్ని పరీక్షిస్తుంది.
14వాళ్ళు నిర్మించింది నిలిస్తే వాళ్ళకు ప్రతిఫలం
లభిస్తుంది. 15అది కాలిపోతే వాళ్ళకు నష్టం కలుగు
తుంది. కాని మంటలనుండి అతనొక్కడే తప్పించు
కొన్న విధంగా రక్షింపబడతాడు.
16మీరు దేవుని మందిరమని, దేవుని ఆత్మ మీలో
నివసిస్తున్నాడని మీకు తెలియదా? 17కనుక దేవుని
మందిరాన్ని నాశనం చేసిన వాణ్ణి దేవుడు నాశనం
చేస్తాడు. దేవుని మందిరం పవిత్రమైనది. మీరే ఆ
మందిరం.
18మిమ్మల్ని మీరు మోసం చేసుకోకండి. ప్రాపం
చిక విషయాల్లో తెలివి ఉందని భావించేవాడు మొదట
తనను తాను జ్ఞానహీనునిగా ఎంచుకొంటే తర్వాత
జ్ఞాని కాగలడు. 19ఎందుకంటే దేవుడు ఈ ప్రాపంచిక
జ్ఞానాన్ని మూర్ఖమైన దానిగా పరిగణిస్తాడు. దీన్ని
గురించి లేఖనాల్లో, "తమ చమత్కారము ఉపయోగించే
జ్ఞానుల్ని దేవుడు పట్టేస్తాడు"* అని వ్రాయబడివుంది.
20మరొకచోట, "జ్ఞానుల ఆలోచనలు పనికిరావని
ప్రభువుకు తెలుసు"* అని వ్రాయబడివుంది. 21కనుక
మానవుల తెలివిని పొగడకండి. అవన్నీ మీవి. 22పౌలు,
అపొల్లో, కేఫా, ప్రపంచము, బ్రతుకు, చావు, ప్రస్తు
తము, భవిష్యత్తు అన్నీ మీవి. 23మీరు క్రీస్తుకు
చెందినవారు. క్రీస్తు దేవునికి చెందినవాడు.

క్రీస్తు యొక్క అపొస్తలులు

4 అందువల్ల మమ్మల్ని మీరు క్రీస్తు సేవకులుగా,
దేవుని రహస్యాలు అప్పగింపబడ్డ వాళ్ళుగా పరిగ
ణించండి. 2బాధ్యత అప్పగింపబడిన సేవకుడు ఆ
బాధ్యతను నమ్మకంతో నిర్వర్తించాలి. 3మీరు నాపై
తీర్పు చెప్పినా, ఇతరులు తమ నియమాల ప్రకారము
తీర్పు చెప్పినా నేను లెక్కచెయ్యను. నాపై నేనే తీర్పు
చెప్పుకోను. 4నా మనస్సు నిర్మలమైనది. అంత
మాత్రాన నేను నిర్దోషినికాను. ప్రభువు నాపై తీర్పు
చెపుతాడు. 5అందువల్ల తీర్పుచెప్పే సమయం వచ్చే
దాకా, ఎవరిమీదా తీర్పు చెప్పకండి. ప్రభువు వచ్చేదాకా
ఆగండి. ఆయన చీకట్లో దాగివున్నదాన్ని వెలుగులోకి
తెస్తాడు. మానవుల హృదయాల్లో దాగివున్న ఉద్దే
శ్యాలను బహిరంగ పరుస్తాడు. అప్పుడు ప్రతి ఒక్కడూ
తనకు తగిన విధంగా దేవుని మెప్పు పొందుతాడు.
6సోదరులారా! "లేఖనాల్లో వ్రాయబడినవాటిని
అతిక్రమించకండి" అనే లోకోక్తి యొక్క అర్థం మీరు
నేర్చుకోవాలని, దానివల్ల మీరు లాభం పొందాలని
మేము, అంటే నేను, అపొల్లో ఆ లోకోక్తి ప్రకారం
నడుచుకొన్నాము. మీరు ఒకరిని పొగిడి యింకొకరిని

తమ ... పట్టేస్తాడు యోబు 5:13.

జ్ఞానుల ... తెలుసు కీర్తన. 94:11.

ద్వేషించకండి. 7ఇతరులకన్నా మీలో ఏమి ప్రత్యేకత ఉంది? మీదగ్గరున్నవన్నీ మీరు దేవుని నుండే కదా పొందింది. మరి అలాంటప్పుడు మీకు అవి దేవుడు యివ్వనట్లు ఎందుకు చెప్పుకొంటున్నారు?

8ఇప్పటికే మీకు కావలసినవన్నీ మీ దగ్గర ఉన్నాయి. మీరు ధనవంతులై పొయ్యారు. మేము రాజులం కాకపోయినా, మీరు రాజులైపొయ్యారు. మీరు నిజంగా రాజులు కావాలని మా అభిలాష. అప్పుడు మేము మీతో సహా రాజులమౌతాము. 9మరణ శిక్ష పొందిన నేరస్థుల్లాగా, దేవుడు అపొస్తులులమైన మమ్మల్ని చివరన ఉంచాడు. లోకమునకంతటికీ, దేవదూతలకు, మానవులకు అపొస్తులమైన మేము ప్రదర్శనా వస్తువులయ్యాము. 10క్రీస్తు కొరకు మేము మూర్ఖులమయ్యాము. కాని మీరు క్రీస్తు విషయంలో తెలివిగా నడుచుకొన్నారు. మేము బలహీనులము. మీరు బలవంతులు. మీకు గౌరవం లభిస్తోంది. మాకు అవమానం లభిస్తోంది. 11ఇప్పటికీ మేము ఆకలిదప్పులతో బాధ పడ్తున్నాము. చినిగిన దుస్తులు వేసుకొని జీవిస్తున్నాము. నిర్దాక్షిణ్యమైన హింసలు అనుభవిస్తున్నాము. మాకు ఇల్లు వాకిలి లేదు. 12మేము మా చేతుల్తో కష్టపడి పనిచేస్తున్నాం. మమ్మల్ని దూషించిన వాళ్ళను మేము దీవిస్తున్నాం. మాకు శిక్ష విధిస్తే అనుభవిస్తాం. 13అవమానిస్తే, మర్యాదగా సమాధానం చెపుతున్నాం. ఇంతదాకా మేము ఈ ప్రపంచానికి చెందిన చెత్తలాగా, పారవేసిన కసువులాగా చూడబడ్డాము.

14మిమ్మల్ని సిగ్గుపరచాలని ఇలా వ్రాయటం లేదు. నా పుత్రులవలె ప్రేమించి హెచ్చరిస్తున్నాను. 15క్రీస్తులో మీకు పదివేల మంది ఉపదేశకులు ఉన్నా మీకు తండ్రులు అనేకులు లేరు. యేసు క్రీస్తు వల్ల మీరు పొందిన జీవితం మూలంగా సువార్త తెచ్చి మీకు తండ్రినయ్యాను. 16కనుక నన్ను అనుసరించుమని మిమ్మల్ని వేడుకొంటున్నాను. 17ఈ కారణంగా నాకు ప్రియమైన నా కుమారునిలాంటి తిమోతిని, మీదగ్గరకు పంపుతున్నాను. తిమోతి ప్రభువు ప్రేమించిన కుమారుడు. అతడు యేసు క్రీస్తుతో నేను సాగిస్తున్న జీవిత విధానాన్ని మీకు జ్ఞాపకం చేస్తాడు. నేను ఈ జీవిత విధానాన్ని గురించి ప్రతి సంఘంలో బోధిస్తుంటాను.

18నేను రానసుకొని మీలో కొందరు గర్వాన్ని ప్రదర్శించటం మొదలు పెట్టారు. 19కాని ప్రభువు చిత్తమైతే నేను త్వరలోనే వస్తాను. గర్వంతో మాట్లాడుతున్నవాళ్ళు ఏమి చెయ్యకలుగుతారో చూస్తాను. 20దేవుని రాజ్యం అంటే ఒట్టి మాటలు కాదు. అది శక్తితో కూడినది. 21మీకేమి కావాలి:

> మిమ్మల్ని శిక్షించటానికి మీ దగ్గరకు
> రావాలా? లేక దయ, ప్రేమ చూపటానికి
> రావాలా?

నీతిలేని సోదరుణ్ణి బహిష్కరించండి

5 మీలో లైంగిక అవినీతి బాగా వ్యాపించి పోయిందని నాకు స్పష్టంగా తెలిసింది. అలాంటి అవినీతి, క్రైస్తవులు కానివాళ్ళలో కూడా లేదు. ఒకడు తన సవతి తల్లితో సంబంధం పెట్టుకొన్నాడని విన్నాను. 2ఇది గర్వించతగిన విషయమా? ఇది చాలా దుఃఖించవలసిన విషయము. ఈ పని చేసిన వాణ్ణి మీరు సంఘం నుండి బహిష్కరించవలసి ఉంది. 3నేను శరీరముతో మీ దగ్గర లేకున్నా నా ఆత్మలో మీతో ఉన్నాను. నేను మీతోవున్నట్లు భావించి ఈ అపరాధము చేసిన వానిపై తీర్పు చెపుతున్నాను. 4మీరు యేసు ప్రభువు పేరిట సమావేశమైనప్పుడు నా ఆత్మలో మీతో ఉంటాను. యేసు ప్రభువు శక్తి మీలో ఉంటుంది. 5అప్పుడు అతణ్ణి సైతానుకు అప్పగించండి. తద్వారా వాని పాపనైజం నశించి అతని ఆత్మ మన ప్రభువు వచ్చిన రోజున రక్షింపబడుతుంది.

6“మీరు గర్వించటం మంచిది కాదు. పులుపు కొంచెమైనా, పిండినంతా పులుపు చేస్తుందని తెలియదా?”

7పులిసిన పాత పిండిని పారవేయండి. క్రీస్తు మన పస్కా గొఱ్ఱెపిల్లగా బలి ఇవ్వబడ్డాడు. అప్పుడు మీరు క్రొత్త పిండిలా ఉంటారు. నిజానికి మీరు పులియని క్రొత్త పిండివంటి వాళ్ళు. 8కనుక పులియని రొట్టెతో పండుగ చేసుకొందాము. ద్వేషంతో, పాపంతో కూడుకున్న పాత పులి పిండితో కాక నిష్కపటంతోనూ, సత్యంతోనూ కూడుకొన్న పులియని రొట్టెతో పండుగ ఆచరిద్దాము.

9నేను నా లేఖల్లో లైంగిక అవినీతి కలవాళ్ళతో సాంగత్యం చేయవద్దని వ్రాసాను. 10అంటే, సంఘానికి చెందని అవినీతిపరులతో, లోభులతో, మోస గాళ్ళతో, విగ్రహారాధకులతో సాంగత్యం చేయవద్దని నేను చెప్పటం లేదు. అలా చేస్తే మీరు ఈ ప్రపంచాన్నే వదిలివేయవలసి వస్తుంది. 11నేను ప్రస్తుతం వ్రాసేది ఏమిటంటే తాను సోదరుణ్ణని చెప్పుకొంటూ, లైంగిక అవినీతితో జీవించే వానితో, లోభత్వం చేసేవానితో, విగ్రహారాధన చేసే వానితో, ఇతరులను దూషించే వానితో, త్రాగుబోతుతో, మోసంచేసే వానితో, సహవాసం చేయవద్దని చెపుతున్నాను. అలాంటి వానితో కలిసి భోజనం కూడా చేయవద్దు.

12సంఘానికి చెందని వానిపై తీర్పు చెప్పే అధికారం నాకు లేదు. కాని సంఘంలో ఉన్న వానిపై తీర్పు చెప్పవలసిన అవసరం ఉంది. 13“సంఘానికి చెందని వాళ్ళపై దేవుడు తీర్పు చెపుతాడు. కాని ఆ దోషిని మీ సంఘం నుండి వెలివేయండి.”*

సంఘానికి … వెలివేయండి ద్వితీ. 17:7; 19:19; 22:21; 24:7.

క్రైస్తవుల మధ్య వివాదాలు

6 ఒకవేళ మీ మధ్య తగువులొస్తే, మన సంఘంలో
ఉన్న పవిత్రుల దగ్గరకు వెళ్ళాలి కాని, సంఘానికి
చెందని వాళ్ళ దగ్గరకు వెళ్ళేందుకు మీ కెంత ధైర్యం?
2పవిత్రులు ప్రపంచం మీద తీర్పు చెపుతారన్న
విషయం మీకు తెలియదా? మీరు ప్రపంచంమీద తీర్పు
చెప్పగలిగినప్పుడు, సాధారణమైన విషయాలపై తీర్పు
చెప్పే స్తోమత మీలో లేదా? 3మనము దేవదూతల
మీద కూడా తీర్పు చెపుతామన్న విషయం మీకు
తెలియదా? అలాంటప్పుడు ఈ జీవితానికి సంబంధిం
చిన విషయాలు ఏ పాటివి? 4మీ మధ్య వివాదాలొస్తే,
సంఘం లెక్కచెయ్యని వాళ్ళ దగ్గరకు వెళ్ళి వాళ్ళను
న్యాయం చెప్పమంటారా? 5సిగ్గుచేటు! సోదరుల మధ్య
కలిగే తగువులు తీర్చగలవాడు మీలో ఒక్కడు కూడా
లేడా? 6సంఘానికి చెందినవాని దగ్గరకు వెళ్ళకుండా
ఒక సోదరుడు మరొక సోదరునిపై నేరారోపణ చేయ
టానికి న్యాయస్థానానికి వెళ్ళుతున్నాడు. అంటే సంఘా
నికి చెందనివాళ్ళను అడుగుతున్నాడన్న మాట.

7మీ మధ్య వ్యాజ్యాలు ఉండటం వల్ల మీరు పూర్తిగా
ఓడిపొయ్యారని చెప్పవచ్చు. వ్యాజ్యాలు పెట్టు కోవ
టంకన్నా అన్యాయం సహించటం, మోసపోవటం
మంచిది. 8దానికి మారుగా మీరే అన్యాయాలు,
మోసాలు చేస్తున్నారు. ఇతరులను కాక, మీ సోదరులనే
మోసం చేస్తున్నారు.

9దుష్టులు దేవుని రాజ్యానికి వారసులు కాలేరని
మీకు తెలియదా? మోసపోకండి. లైంగిక విషయాల్లో
అవినీతిగా జీవించేవాళ్ళకు, విగ్రహారాధికులకు, వ్యభి
చారులకు, మగ వేశ్యలు, మగవాళ్ళతో మగవాళ్ళు,
ఆడవాళ్ళతో ఆడవాళ్ళు తమ కామాన్ని తీర్చుకొనే
వాళ్ళకు, 10దొంగలకు, దురాశాపరులకు, త్రాగు బోతు
లకు, అపవాదాలు లేవదీసేవాళ్ళకు, మోస గాళ్ళకు,
దేవుని రాజ్యం దొరకదు. 11మీలో కొందరు ఆ విధంగా
జీవించారు. కాని దేవుడు మీ పాపాలు కడిగివేశాడు.
కనుక మీరు పవిత్రంగా ఉన్నారు. యేసు క్రీస్తు ప్రభువు
పేరిట మన దేవుని ఆత్మ ద్వారా మీరు నిర్దోషులుగా
పరిగణింపబడ్డారు.

లైంగిక అవినీతి

12"ఏది చెయ్యటానికైనా నాకు అనుమతి ఉంది."
కాని వాటివల్ల లాభం కలుగదు. "ఏది చెయ్యటానికైనా
నాకు అనుమతి ఉంది" కాని నేను దానికి బానిసను
కాను, 13"తిండి కడుపు కోసము, కడుపు తిండి కోసము
సృష్టింపబడినాయి." కాని దేవుడు రెంటినీ నాశనం
చేస్తాడు. దేహం ఉన్నది వ్యభిచారం చేయటానికి కాదు.
అది ప్రభువు కోసం ఉంది. ప్రభువు దేహం కోసం
ఉన్నాడు. 14దేవుడు తన శక్తితో ప్రభువును బ్రతి
కించాడు. అదే విధంగా మనల్ని కూడా బ్రతికిస్తాడు.
15మీ దేహాలు క్రీస్తుకు అవయవాలని మీకు తెలియదా?
మరి అలాంటప్పుడు క్రీస్తు అవయవాల్ని, వేశ్య
దేహంతో కలుపమంటారా? అసంభవము. 16తన
దేహాన్ని వేశ్య దేహంతో కలిపిన వాడు ఆ దేహంతో
ఒకటైపోతాడని మీకు తెలియదా? దీన్ని గురించి,
"రెండు దేహాలు ఒక దేహంగా అవుతాయి"* అని లేఖ
నాల్లో వ్రాయబడివుంది. 17కాని ప్రభువుతో ఐక్యమైన
వాడు ఆయన ఆత్మతో ఐక్యమౌతాడు.

18లైంగిక అవినీతికి దూరంగా ఉండండి. మనిషి
చేసే మిగతా పాపాలు తన దేహానికి సంబంధించినవి
కావు. కాని వ్యభిచారం చెయ్యటంవల్ల వ్యక్తి తన స్వంత
దేహంపట్ల పాపం చేసినట్లౌతుంది. 19మీ దేహం
పరిశుద్ధాత్మకు మందిరమని మీకు తెలియదా? దేవుడు
యిచ్చిన పరిశుద్ధాత్మ మీలో ఉన్నాడు. మీ దేహంపై
మీకు హక్కులేదు. 20మీకోసం వెల చెల్లించబడింది.
కనుక మీ దేహాల్ని దేవుని మహిమ కోసం ఉపయో
గించండి.

వివాహం

7 ఇక మీరు వ్రాసిన ప్రశ్నలకు నా సమాధానం
ఇది: ఔను. వివాహం చేసుకోకుండా ఉండటం
మంచిది. 2కాని లైంగిక అవినీతి చాలా వ్యాపించి
పోయింది కనుక స్త్రీ పురుషులు వివాహం చేసుకోవటం
మంచిది. 3ప్రతీ పురుషుడు భర్తగా తన కర్తవ్యాలు
నిర్వహించాలి. అలాగే ప్రతీ స్త్రీ భార్యగా తన కర్తవ్యాలు
నిర్వహించాలి. 4భార్యకు తన శరీరంపై అధికారం లేదు.
భర్తకు మాత్రమే ఆమె శరీరంపై అధికారం ఉంది.
అలాగే భర్తకు తన శరీరంపై అధికారం లేదు. అతని
శరీరంపై అతని భార్యకు మాత్రమే అధికారం ఉంది.
5భార్యాభర్తలు ఇరువురు సమ్మతించి దేవుని ప్రార్థించ
టంలో తమ కాలాన్ని గడపదలిస్తే తప్ప వేరువేరుగా
ఉండకూడదు. ప్రార్థనా సమయం ముగిసాక మళ్ళీ
మీరు కలిసికొనండి. మీలో ఆత్మనిగ్రహం లేదు. కనుక
సైతాను ప్రేరేపణకు లొంగిపోకుండా జాగ్రత్త పడ
టానికి ఇలా చెయ్యటం అవసరం. 6ఇలా చెయ్యు
మని నేను ఆజ్ఞాపించటం లేదు. ఇలా చెయ్యటానికి
నా అనుమతి తెలుపుతున్నాను. 7అందరూ నాలా ఉండా
లని నా కోరిక. కాని ప్రతి ఒక్కనికీ దేవుడు ఒక ప్రత్యే
కమైన వరం ఇచ్చాడు. ఒకనికి ఒక వరం, ఇంకొకనికి
ఇంకొక వరం ఇచ్చాడు.

8అవివాహితులకు, వితంతువులకు నా సలహా ఇది:
వాళ్ళు నాలాగే పెళ్ళి చేసుకోకుండా ఉండటం
మంచిది. 9కాని వాళ్ళలో నిగ్రహం లేకపోతే పెళ్ళి
చేసుకోవటం ఉత్తమం. కామంతో కాలిపోవటం కన్నా
పెళ్ళి చేసుకోవటం మంచిది.

రెండు … అవుతాయి ఆది. 2:24.

10వివాహితులకు నా ఆజ్ఞ ఇది. ఇది నా ఆజ్ఞ కాదు
ప్రభువుయొక్క ఆజ్ఞ. భార్య తన భర్తను వదిలి వేయ
రాదు. 11అలా వదిలివేస్తే ఆమె తిరిగి పెళ్ళి చేసుకో
కూడదు. లేదా భర్తతో సమాధాన పడాలి. అలాగే భర్త
తన భార్యకు విడాకులు ఇవ్వకూడదు.

12మిగతా వాళ్ళకు నా ఆజ్ఞ యిది. ఇది ప్రభువు
ఆజ్ఞ కాదు. నా ఆజ్ఞ. ఒక విశ్వాసి భార్య ప్రభువును
నమ్మనిదై అతనితో ఉండటానికిష్టపడితే అతడు
ఆమెకు విడాకులు ఇవ్వకూడదు. 13అలాగే ఏ స్త్రీకైనను
అవిశ్వాసియైన భర్తయుండి అతడు ఆమెతో జీవిం
చాలని అనుకొంటే ఆమె అతనికి విడాకులు ఇవ్వ
కూడదు. 14అంటే, విశ్వాసం లేని భర్త విశ్వాసురాలైన
భార్యతో కలిసి జీవించటంవల్ల పవిత్రమౌతాడు.
అదేవిధంగా అవిశ్వాసియైన భార్య విశ్వాసియైన భర్తతో
కలిసి జీవించటం వల్ల పవిత్రమౌతుంది. అలాకానట్ల
యితే మీ సంతానం అపవిత్రంగా ఉంటుంది. కాని
ఇప్పుడున్న ప్రకారం వాళ్ళు పవిత్రులే.

15కాని, విశ్వాసి కానివాడు వెళ్ళిపోవాలని అను
కొంటే వెళ్ళిపోనివ్వండి. ఇలాంటి పరిస్థితుల్లో విశ్వాసికి
కాని, విశ్వాసురాలికి కాని ఏ నిర్బంధం ఉండకూడదు.
దేవుడు శాంతితో జీవించటానికే మనల్ని పిలిచాడు.
16ఓ స్త్రీ! నీ వల్ల నీ భర్త రక్షింపబడుతాడో లేదో!
నీకేమి తెలుసు? ఓ పురుషుడా! నీ వల్ల నీ భార్య
రక్షింపబడుతుందో లేదో! నీకేమి తెలుసు?

17ప్రతి ఒక్కడూ తన జీవితాన్ని ప్రభువు ప్రసాదిం
చిన వరం ప్రకారం జీవించాలి. మీ జీవితం ప్రభువు
నియమించిన ప్రకారముగా పిలుపుకు తగినట్టుగా
ఉండాలి. ఈ నియమాన్ని అన్ని సంఘాలు పాటించా
లని ఆజ్ఞాపిస్తున్నాను. 18సున్నతి చేయించుకొన్న
వాడు దేవుని పిలుపును అంగీకరిస్తే, అతడు ఆ సున్నతి
లేనివానిగా ఉండుటకు ప్రయత్నించరాదు. సున్నతి
చేయించుకొననివాడు దేవుని పిలుపును అంగీ కరిస్తే
అతడు సున్నతి చేయించుకోవటానికి ప్రయత్నం
చేయరాదు. 19సున్నతి చేయించుకొన్నా, చేయించు
కోక పోయినా జరిగేది ఏమీలేదు. దేవుని ఆజ్ఞల్ని
పాటించటం ముఖ్యం. 20ప్రతి ఒక్కడూ, దేవుడు పిలిచి
నప్పుడు ఏ విధంగా ఉన్నాడో అదేవిధంగా ఉండాలి.
21దేవుడు పిలిచినప్పుడు నీవు బానిసవా? చింతించకు.
కాని నీవు స్వేచ్ఛ పొందగలిగితే అందుకు ప్రయత్నం
చేయి. 22ప్రభువు పిలిచినప్పుడు బానిసగా ఉన్నవాడు,
ప్రభువులో ఐక్యత పొందటంవల్ల స్వేచ్ఛను పొందు
తాడు. అదేవిధంగా ప్రభువు పిలిచినప్పుడు స్వేచ్ఛగా
ఉన్నవాడు ప్రభువుకు బానిస అవుతాడు. 23మీకోసం
వెల చెల్లించి దేవుడు మిమ్మల్నికొన్నాడు. మానవులకు
బానిసలు కాకండి. 24సోదరులారా! దేవుడు మిమ్మల్ని
పిలిచినప్పుడు మీరేవిధంగా ఉన్నారో ఇప్పుడు కూడా
మీరు అదేవిధంగా ఉండి దేవునితో కలిసి ఉండండి.

25ఇక కన్యలను గురించి: ప్రభువు మీకు ఏ ఆజ్ఞ
ఇవ్వలేదు. కాని దేవుని అనుగ్రహంవల్ల నేను మీకు
చెపుతున్న సలహాలు నమ్మతగినవి. 26ప్రస్తుతమున్న
క్లిష్ట పరిస్థితుల వల్ల మీరు కన్యలుగా ఉండిపోవటం
మంచిది. 27ఇక పురుషులు. మీరు వివాహితులైనట్ల
యితే విడాకులు ఇవ్వకండి. మీరు అవివాహితులైన
ట్లయితే భార్యల కోసం వెతక్కండి. 28అలాగని మీరు
వివాహం చేసుకొంటే పాపం కాదు. అదే విధంగా కన్యలు
కూడా వివాహం చేసుకొంటే పాపం కాదు. కాని వివాహం
చేసుకొన్నవాళ్ళు జీవితంలో చాలా కష్టాలు అనుభవి
స్తారు. మీకా కష్టాలు కలుగరాదని ఇలా చెపుతున్నాను.

29సోదరులారా! ఇక వ్యవధి లేదు. ఇక మీదట
నుండి భార్యలున్నవాళ్ళు భార్యలు లేనట్లు జీవించాలి.
30దుఃఖించేవాళ్ళు దుఃఖించనట్లు, ఆనందిస్తున్నవాళ్ళు
ఆనందించనట్లు, కొనేవాళ్ళు కొన్నవి తమవి కానట్లు
జీవించాలి. 31ఇప్పుడున్న ప్రపంచం నశించబోతోంది.
కనుక ఈ ప్రపంచంలో జీవిస్తున్నవాళ్ళు దానిలో ఉన్న
వస్తువుల పట్ల ఆశ పెంచుకోకుండా జీవించాలి.

32మీరు చింతించరాదని నా కోరిక. 'వివాహం చేసు
కోనివాడు ప్రభువును ఏ విధంగా ఆనంద పరచాలా'
అని, అంటే ఆత్మీయమైన విషయాలను గురించి ఆలో
చిస్తూ ఉంటాడు. 33కాని వివాహితుడు తన భార్యను
ఎలా ఆనందపరచాలని ఆలోచిస్తూ ఉంటాడు. కనుక
ప్రాపంచిక విషయాలను గురించి ఆలోచిస్తూ
ఉంటాడు. 34అందువల్ల అతని మనస్సు రెండు రకాలుగా
పని చేస్తూ ఉంటుంది. పెళ్ళికాని స్త్రీలు, కన్యలు ప్రభువు
ఆజ్ఞల్ని పాటించటంలో నిమగ్నులై ఉంటారు. తమ
మనస్సును, శరీరాన్ని ప్రభువుకు అర్పించి పని చేస్తుం
టారు. కాని పెళ్ళి చేసుకొన్న స్త్రీలు తమ భర్తను
ఆనందపరచటానికి, ప్రాపంచిక విషయాలను గురించి
ఆలోచిస్తూ ఉంటారు. 35ఇది నేను మీ మంచి కోసం
చెపుతున్నాను. అనవసరమైన కట్టుబాట్లు నియమిం
చాలని కాదు. మీరు సక్రమంగా నడుచుకోవాలని, మన
స్పూర్తిగా మిమ్మల్ని మీరు ప్రభువుకు అర్పించు
కోవాలని నా ఉద్దేశ్యం. 36తనతో పెళ్ళి నిశ్చయమైన
కన్యను పెళ్ళి చేసుకోకుండా ఉండటం అక్రమమని
భావించినవాడు, లేక ఆమెకు వయస్సు పెరిగిపోవటం
వల్ల పెళ్ళి చేసుకోవటం అవసరమని భావించినవాడు,
పెళ్ళి చేసుకోవచ్చు. ఇది పాపం కాదు. 37కాని పెళ్ళి
చేసుకోరాదని తన మనస్సులో నిశ్చయించుకొన్న
వాడు, పెళ్ళి చేసుకోవాలనే నిర్బంధం లేనివాడు, తన
మనస్సును అదుపులో పెట్టు కోగలవాడు కూడా,
పెళ్ళిమాని సరియైన పని చేస్తున్నాడు. 38కనుక తనతో
పెళ్ళి నిశ్చయమైన కన్యను పెళ్ళి చేసుకొన్నవాడు
మంచి పని చేస్తున్నాడు. కాని పెళ్ళి చేసుకోనివాడు
ఇంకా మంచి పని చేస్తున్నాడు. 39భర్త బ్రతికి ఉన్నంత
కాలము భార్య అతనికి కట్టుబడి ఉండాలి. అతడు

చనిపోతే ఆమె తనకు ఇష్టమున్నవాణ్ణి వివాహం చేసు
కోవచ్చు. కాని అతడు ప్రభువు యొక్క విశ్వాసియై
ఉండాలి. 40ఆమె విధవరా లుగా ఉండిపోతే ఆనందంగా
ఉంటుందని నా అభి ప్రాయం. నాకును దేవుని ఆత్మ
సహాయం ఉన్నదని తలస్తున్నాను.

విగ్రహార్పితమైన పదార్థం

8 ఇక విగ్రహాలకు బలి యిచ్చిన వాటిని గురించి:
మనలో జ్ఞానం ఉందని మనకు తెలుసు. జ్ఞానం
గర్వాన్ని కలిగిస్తుంది. ప్రేమ మనిషిని అభివృద్ధి పరు
స్తుంది. 2తనలో జ్ఞానముందని భావిస్తున్న వానిలో
నిజానికి ఉండవలసిన జ్ఞానం లేదు. 3కాని తనను
ప్రేమిస్తున్న మనిషిని దేవుడు గుర్తిస్తాడు.
4ఇక విగ్రహాలకు బలి ఇచ్చిన వాటి విషయం:
విగ్రహానికి అర్థం లేదని, ఒక్కడే దేవుడున్నాడని మనకు
తెలుసు. 5దేవుళ్ళని పిలువబడేవాళ్ళు ఆకాశంలోగాని,
భూమిమీదగాని ఉన్నా, వాళ్లు “దేవుళ్ళని”, “ప్రభువు
లని” పిలవబడుచున్నారు. 6అయితే నిజానికి మనకు
ఒక్కడే దేవుడున్నాడు. ఆయనే మన తండ్రి. అన్నిటినీ
ఆయనే సృష్టించాడు. ఆయన కోసమే మనము జీవిస్తు
న్నాము. మనకు ఒక్కడే ప్రభువు. ఆయనే యేసు
క్రీస్తు. ఆయన ద్వారానే అన్నీ సృష్టింపబడ్డాయి.
ఆయన వల్ల మనము జీవిస్తున్నాము.
7కాని ఈ విషయం తెలియని వాళ్ళు చాలామంది
ఉన్నారు. ఈనాటికీ విగ్రహారాధనకు అలవాటు పడ్డ
కొందరు ఆ పదార్థాన్ని తిన్నప్పుడు అది విగ్రహానికి
అర్పించింది అనుకొని తింటారు. వాళ్ళ మనసులు
బలహీనమైనవి కనుక వాళ్ళు మలినమయ్యారు.
8ఆహారంవల్ల మనము దేవునికి సన్నిహితులము
కాలేము. ఆ ఆహారం తినకపోతే నష్టం ఏమీ లేదు.
తింటే వచ్చిన లాభం లేదు.
9కాని మీ నిర్ణయము, దృఢ విశ్వాసం లేనివాళ్ళకు
నష్టం కలిగించకుండా జాగ్రత్త పడండి. 10ఈ విష
యంపై గట్టి అభిప్రాయంలేని వాడొకడు, ఈ విష
యాన్ని గురించి జ్ఞానమున్న మిమ్మల్ని గుడిలో
నైవేద్యం తినటం చూస్తాడనుకోండి. అప్పుడు అతనికి
విగ్రహాలకు నైవేద్యం పెట్టిన ఆహారం తినటానికి ధైర్యం
కలుగుతుంది.
11బలహీనమైన మనస్సుగల మీ సోదరుని కోసం
క్రీస్తు మరణించాడు. కాని మీ “ఆ జ్ఞానం” వల్ల ఆ
సోదరుడు నశిస్తాడు. 12అలా చేస్తే మీ సోదరునిపట్ల
పాపం చేసి అతని మనస్సును గాయపరిచిన వాళ్ళవు
తారు. తద్వారా మీరు క్రీస్తుపట్ల పాపం చేసిన వాళ్ళవు
తారు. 13నా సోదరుడు పాపం చేయటానికి నా ఆహారం
కారణమైతే నేనిక మీదట మాంసం తినను! ఏ విధంగా
నైనా అతని పతనానికి కారకుణ్ణి కాకుండా ఉంటాను.

అపొస్తులుని హక్కులు

9 నాకు స్వేచ్ఛ లేదా? నేను అపొస్తలుడను కానా?
నేను మన యేసు క్రీస్తు ప్రభువును చూడలేదా?
‘మీరే’ ప్రభువు కోసం నేను చేసిన సేవా ఫలితం
కదా? 2నేను ఇతరులకు క్రీస్తు అపొస్తులుడను కాక
పోవచ్చు. కాని నేను మీకు క్రీస్తు అపొస్తులుడను.
నేను క్రీస్తు అపొస్తులుడనన్న దానికి మీరే నా రుజువు.
3నాపై తీర్పు చెప్పాలనుకొన్నవాళ్ళకు నా సమా
ధానం యిది: 4అన్న పానాలకు మాకు అధికారం
లేదా? 5ఇతర అపొస్తులుల వలె, ప్రభువు సోదరులవలె,
కేఫావలే, విశ్వాసురాలైన భార్యను వెంట తీసుకెళ్ళ
టానికి మాకు అధికారం లేదా? 6నేనూ, బర్నబా
మాత్రమే జీవించటానికి పనిచేయాలా? 7తన స్వంత
డబ్బుతో సైనికునిగా ఎవరు పని చేస్తారు? ద్రాక్షా
మొక్కల్ని నాటి వాటి ఫలాన్ని తినకుండా ఎవరుం
టారు? పశువుల మందలను కాస్తూ, వాటి పాలు త్రాగ
కుండా ఎవరుంటారు?
8నేను దీన్ని మానవ దృష్టిలో చెపుతున్నానా?
ధర్మశాస్త్రం కూడా ఈ మాటే చెబుతోంది. 9మోషే
ధర్మశాస్త్రంలో, “ధాన్యం త్రొక్కే ఎద్దు నోటికి చిక్కం
వేయరాదు”* అని వ్రాయబడివుంది. ఎద్దులకోసం
మాత్రమే దేవుడు ఈ మాట అన్నాడా? 10ఈ మాట
మనకోసమే వ్రాయబడిందని నేను గట్టిగా చెప్పగలను.
పొలం దున్నేవాడూ, పంట నూర్చేవాడూ, పంట
ఫలంలో భాగం లభిస్తుందన్న ఆశతో ఆ పనులు
చేస్తారు. 11మేము మీలో ఆత్మీయ విత్తనాలు చల్లాము.
మీనుండి మా అవసరాలు తీర్చుకోవటం తప్పా?
12మిగతావాళ్ళకు మీనుండి ఈ సహాయం పొందే
హక్కు ఉన్నప్పుడు మాకు వాళ్ళకంటే ఎక్కువ హక్కు
ఉందికదా? కానీ, మేమాహక్కు ఉపయోగించు కోలేదు.
క్రీస్తు సువార్తా ప్రచారంలో ఏ ఆటంకం కలుగకుండా
ఉండాలని మేము ఎన్నో కష్టాలు అనుభవించాము.
13మందిరంలో పనిచేసే వాళ్ళకు మందిరం నుండి
ఆహారం లభిస్తుంది. బలిపీఠం దగ్గర పనిచేసేవాళ్ళకు
బలి ఇవ్వబడిన వాటిలో భాగం లభిస్తుందని తెలి
యదా? 14అదే విధంగా సువార్త బోధించే వాళ్ళకు
సువార్త ద్వారా జీవితావసరాలు తీరాలని ప్రభువు ఆజ్ఞా
పించాడు.
15కాని నేను ఈ హక్కుల్ని ఉపయోగించు కోలేదు.
మీరు నాకు సహాయం చెయ్యాలనే ఉద్దేశ్యంతో నేను
ఇది వ్రాయటం లేదు. అభిమానం దెబ్బతినటం కన్నా
నాకు చావటం మేలనిపిస్తుంది. 16కాని నేను సువార్త
ప్రకటిస్తున్నందుకు గొప్పలు చెప్పుకోలేను. సువార్త
బోధించటం నా కర్తవ్యం. నేను సువార్త బోధించటం
ఆపేస్తే నాకు శాపం కలుగు గాక! 17స్వయంగా ఈ

ధాన్యం ... వేయరాదు ద్వితీ. 25:4.

పని చేస్తే నాకు బహుమానం ఉంది. ఈ పని చెయ్యాలని
నేను స్వయంగా కోరలేదు. ఆ బాధ్యతను నాకు దేవుడే
అప్పగించాడు. 18మరి నా ప్రతిఫలం ఏమిటి? ప్రతిఫలం
పుచ్చుకోకుండా, నా హక్కులు అడగకుండా సువార్తను
ప్రకటించటమే నా ప్రతిఫలం.
19నేను స్వేచ్ఛాజీవిని, ఎవ్వరికీ బానిసను కాను.
కాని చేతనైనంతమందిని గెలవాలని నేను ప్రతి ఒక్కనికీ
బానిసనౌతాను. 20నేను యూదులతో ఉన్నప్పుడు
వాళ్ళని గెలవాలని యూదునిలా జీవించాను. ధర్మ
శాస్త్రాన్ని అనుసరించే వాళ్ళతో ఉన్నప్పుడు వాళ్ళ
హృదయాలు గెలవాలని, నేను ధర్మశాస్త్రం అను సరించ
వలసిన అవసరం లేకపోయినా ధర్మశాస్త్రం అను
సరించేవాళ్ళ కోసం దాన్ని అనుసరిస్తూ ఉన్నట్లు జీవిం
చాను. 21ధర్మశాస్త్రం లేనివాళ్ళతో ఉన్నప్పుడు వాళ్ళని
గెలవాలని, ధర్మశాస్త్రం లేనివానిగా ప్రవర్తించాను. అంటే
నేను దేవుని న్యాయానికి అతీతుడను కాను. నిజానికి
నేను క్రీస్తు న్యాయాన్ని అనుసరిస్తున్నాను. 22బలహీ
నుల్ని గెలవాలని బలహీనుల కోసం బలహీనుడన
య్యాను. ఏదో ఒక విధంగా కొందరినైనా రక్షించ
గలుగుతానేమో అని నేను అందరికోసం అన్ని విధా
లుగా మారిపొయ్యాను. 23నేను ఇవన్నీ సువార్త కోసం
చేసాను. అది అందించే దీవెనలు పొందాలని నా
అభిలాష.
24పరుగు పందెంలో అందరూ పాల్గొన్నా ఒక్కనికే
బహుమతి లభిస్తుందని మీకు తెలియదా? కనుక ఆ
బహుమతి పొందాలనే ఉద్దేశ్యంతో పరుగెత్తండి.
25పరుగు పందెంలో పాల్గొనదలచిన వాళ్ళందరూ
మంచి క్రమశిక్షణ పొందుతారు. విజయకిరీటం పొందా
లనే వాళ్ళ ఉద్దేశ్యం. కాని వాళ్ళు పొందే కిరీటం
చిరకాలం ఉండదు. మనం చిరకాలం ఉండే కిరీటం
కోసం పోరాడుతున్నాం. 26నేను గమ్యం లేకుండా
పరుగెత్తను. గాలితో పోరాడుతున్న వానిలా పోరాడను.
27నేను నా దేహానికి సరియైన శిక్షణనిచ్చి, అదుపులో
ఉంచుకొంటాను. బోధించిన తర్వాత కూడా ఆ
బహుమతి పొందే అర్హత పోగొట్టుకోరాదని ప్రయాస
పడుచున్నాను.

ఇశ్రాయేలు చరిత్ర నుండి హెచ్చరికలు

10 సోదరులారా! ఈ సత్యమును గ్రహించకుండా
యుండుట నాకిష్టం లేదు. మన పూర్వీకులు
మేఘం క్రింద యుండిరి. సముద్రాన్ని చీల్చి ఏర్పరచ
బడిన దారి మీద వాళ్ళు నడిచి వెళ్ళారు. 2వాళ్ళు
మేఘంలో, సముద్రంలో బాప్తిస్మము పొందాక, మోషే
లోనికి ఐక్యత పొందారు. 3అందరూ ఒకే ఆత్మీయ
ఆహారం తిన్నారు. 4అందరూ ఒకే విధమైన ఆత్మీయ
నీటిని త్రాగారు. ఈ నీటిని వాళ్ళ వెంటనున్న ఆత్మీయ
మైన బండ యిచ్చింది. ఆ బండ క్రీస్తే. 5అయినా
వాళ్ళలో కొందరు మాత్రమే దేవునికి నచ్చిన విధంగా
జీవించారు. మిగతా వాళ్ళు ఎడారిలో చనిపొయ్యారు.
6వాళ్ళలా మనం చెడుచేయరాదని వారించటానికి
ఇవి దృష్టాంతాలు. 7కొందరు పూజించినట్లు మీరు
విగ్రహాలను పూజించకండి. ధర్మశాస్త్రంలో ఈ విధంగా
వ్రాయబడి ఉంది: "ప్రజలు తిని, త్రాగటానికి కూర్చొ
న్నారు. లేచి నృత్యం చేసారు."* 8మనం వాళ్ళు
చేసినట్లు వ్యభిచారం చేయరాదు. వ్యభిచారం
చెయ్యటం వల్ల ఒక్కరోజులో, వాళ్ళలో ఇరవై మూడు
వేలమంది మరణించారు. 9వాళ్ళు ప్రభువును శోధించిన
విధంగా మనం శోధించరాదు. పరీక్షించిన వాళ్ళను
పాములు చంపివేసాయి. 10వాళ్ళవలె సణగకండి. సణ
గిన వాళ్ళను మరణదూత చంపివేశాడు.
11మనకు దృష్టాంతముగా ఉండాలని వాళ్ళకు ఇవి
సంభవించాయి. మనల్ని హెచ్చరించాలని అవి ధర్మ
శాస్త్రంలో వ్రాయబడ్డాయి. ఈ యుగాంతములో బ్రతు
కుతున్న మనకు బుద్ధి కలుగుటకై ఇవి వ్రాయ
బడ్డాయి. 12కనుక గట్టిగా నిలుచున్నానని భావిస్తున్న
వాడు క్రింద పడకుండా జాగ్రత్త పడాలి. 13మానవులకు
సహజంగా సంభవించే పరీక్షలు తప్ప మీకు వేరే పరీక్షలు
కలుగలేదు. దేవుడు నమ్మకస్తుడు. భరించగల పరీక్షల
కన్నా, పెద్ద పరీక్షలు మీకు ఆయన కలుగనీయడు.
అంతేకాక, పరీక్షా సమయం వచ్చినప్పుడు వాటిని
ఎదుర్కొని జయం పొందే మార్గం కూడా దేవుడు
చూపుతాడు.

విగ్రహారాధన; విందులు ప్రభు రాత్రి భోజనము!

14కనుక నా ప్రియ మిత్రులారా! మీరు విగ్రహా
రాధనకు దూరంగా ఉండండి. 15మీరు తెలివిగల వాళ్ళు
కనుక ఇలా మాట్లాడుతున్నాను. నేను చెపుతున్న
వాటిని గురించి మీరే నిర్ణయించండి. 16మనము కృతజ్ఞ
తతో దీవెన పాత్రనుండి త్రాగటం క్రీస్తు రక్తాన్ని
పంచుకోవటం కదా? మనము విరిచిన రొట్టెను పంచు
కోవటము, క్రీస్తు శరీరాన్ని పంచుకోవటము కదా?
17రొట్టె ఒకటే గనుక ఆ ఒకే రొట్టెలో పాలుపొందే
మనం అనేకులమైనప్పటికిని ఒకే శరీరమైయున్నాము.
18ఇశ్రాయేలు ప్రజల్ని చూడండి. బలి ఇచ్చిన
దాన్ని తినేవాళ్ళు బలిపీఠానికి భాగస్వాములు కారా?
19మరి నేను చెపుతున్న దానికి అర్థం ఏమిటి? విగ్ర
హాల్లో కాని, ఆరగింపు చేసిన ప్రసాదంలోకాని, ఏదో
ప్రత్యేకత ఉందని చెపుతున్నానా? 20లేదు. నేను చెపు
తున్నది ఏమిటంటే యూదులుకాని వాళ్ళు బలి పీఠా
లపై బలి ఇచ్చినవి దయ్యాల కోసం బలి ఇవ్వబడ్డాయి.
అవి దేవునికి అర్పితం కావు. మీరు దయ్యాలతో
భాగస్వాములు కారాదని నా విన్నపం. 21మీరు ప్రభువు

ప్రజలు … చేసారు నిర్గమ 32:6.

పాత్రనుండి త్రాగుతూ దయ్యాల పాత్రనుండి కూడా
త్రాగాలని ప్రయత్నించరాదు. మీరు ప్రభువు పంక్తిలో
కూర్చొని భోజనం చేస్తూ దయ్యాల పంక్తిలో కూడా
కూర్చోవటానికి ప్రయత్నం చేయరాదు. 22మనం
దేవుని కోపాన్ని రేపటానికి ప్రయత్నిద్దామా? మనం
ఆయన కంటే శక్తిగల వాళ్ళమా? ఎన్నటికీ కాదు.

మరికొన్ని కర్తవ్యాలు

23“మనకు ఏది చెయ్యటానికైనా స్వేచ్ఛ ఉంది”
కాని అన్నీ లాభదాయకం కావు, “మనకు అన్నీ చెయ్య
టానికి స్వేచ్ఛ ఉంది” కాని అన్నిటి వల్ల వృద్ధి కలుగదు.
24ఎవరూ తమ మంచి కొరకే చూసుకోరాదు. ఇతరుల
మంచి కోసం కూడా చూడాలి.
25మీ మనస్సులు పాడు చేసుకోకుండా కటికవాని
అంగడిలో అమ్మే ఏ మాంసాన్నైనా తినండి. 26“ఎందు
కంటే ఈ భూమి, దానిలో ఉన్నవన్నీ ప్రభునివే.”*
27క్రీస్తును విశ్వసించని వాడు మిమ్మల్ని భోజ
నానికి పిలిస్తే మీకు ఇష్టముంటే వెళ్ళండి. మనస్సుకు
సంబంధించిన ప్రశ్నలు వేయకుండా మీ ముందు ఏది
ఉంచితే అది తినండి. 28కాని ఎవరైనా మీతో, “ఇది
విగ్రహాలకు ఆరగింపు పెట్టిన ప్రసాదం” అని అంటే,
ఈ విషయం మీతో చెప్పినవాని కోసం, వాని
మనస్సుకోసం దాన్ని తినకండి* 29అంటే, మీ మనస్సు
కోసం అని కాదు, ఆ చెప్పిన వాని మనస్సు కోసం
దాన్ని తినకండి. నా స్వాతంత్ర్యం విషయంలో అవతలి
వాని మనస్సు ఎందుకు తీర్పు చెప్పాలి? 30నేను కృతజ్ఞ
తలు అర్పించి భోజనం చెయ్యటం మొదలుపెడ్తాను.
నేను కృతజ్ఞతలు అర్పించి తినే భోజనాన్ని గురించి
ఇతరులు నన్నెందుకు విమర్శించాలి?
31కానీ మీరు తిన్నా, త్రాగినా, ఏది చేసినా అన్నీ
దేవుని ఘనత కోసం చేయండి. 32యూదులకు గాని,
యూదులుకాని వాళ్ళకు గాని, దేవుని సంఘానికి గాని,
కష్టం కలిగించకుండా జీవించండి. 33నేను చేస్తున్నట్లు
మీరు చెయ్యండి. నేను అన్ని పనులూ ఇతరులను
సంతోషపెట్టాలని చేస్తాను. నా మంచి నేను చూసు
కోను. వాళ్ళ మంచి కోసం చేస్తాను. వాళ్ళు రక్షింప
బడాలని నా ఉద్దేశ్యం.

ఆరాధనా, పవిత్రత – తలపై ముసుగు

11 నేను క్రీస్తును అనుసరించిన విధంగా, మీరు
నన్ను అనుసరించండి.
2నన్ను ఎప్పుడూ జ్ఞాపకం చేసుకొంటూ, నేను
చెప్పిన బోధనల్ని పాటిస్తున్నందుకు మిమ్మల్ని అభి
నందిస్తున్నాను. 3క్రీస్తుకు ప్రతీ మనిషిపై అధికారం
ఉంది. ప్రతీ పురుషునికి తన భార్యపై అధికారం ఉంది.
దేవునికి క్రీస్తుపై అధికారం ఉంది. ఇది మీరు అర్థం
చేసుకోవాలని నా కోరిక. 4కనుక తన తల కప్పుకొని
బహిరంగంగా దేవుణ్ణి ప్రార్థించేవాడు లేక దైవసందేశాన్ని
ప్రకటించేవాడు తన తలను అవమానపరచిన వానితో
సమానము. 5తల మీద ముసుగు వేసుకోకుండా బహి
రంగంగా దేవుణ్ణి ప్రార్థించే స్త్రీ, లేక దైవ సందేశాన్ని
బోధించే స్త్రీ తన తలను అవమానపరచినట్లు అవు
తుంది. ఆమె తలగొరిగించుకొన్న దానితో సమా
నము. 6స్త్రీ తన తల మీద ముసుగు వేసుకోకపోతే
ఆమె తన తలవెంట్రుకలు కత్తిరించుకోవటం మంచిది.
తల వెంట్రుకలు కత్తిరించుకోవటం కాని, లేక తల
గొరిగించుకోవటం కాని అవమానంగా అనిపిస్తే ఆమె
తన తలపై ముసుగు వేసుకోవాలి. 7పురుషుడు దేవుని
ప్రతి రూపం. దేవునికి కీర్తి కలిగించేవాడు పురుషుడు.
కనుక అతడు తన తల కప్పుకొనకూడదు. కాని స్త్రీ
వల్ల పురుషునికి కీర్తి కలుగుతుంది.
8ఎందుకంటే పురుషుడు స్త్రీ నుండి సృష్టింప
బడలేదు. స్త్రీ పురుషుని నుండి సృష్టింపబడింది. 9అంతే
కాక పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు. స్త్రీ
పురుషుని కొరకు సృష్టింపబడింది. 10ఈ కారణంగా
మరియు దేవదూతల కారణంగా స్త్రీ తనపై ఒకరికి
అధికారముందని చూపటానికి తన తలపై ముసుగు
వేసుకోవాలి. 11కాని ప్రభువు దృష్టిలో పురుషుడు
లేకుండా స్త్రీ, స్త్రీ లేకుండా పురుషుడు జీవించలేరు.
12ఎందుకంటే, స్త్రీ పురుషుని నుండి సృష్టింపబడినట్లే,
పురుషుడు కూడా స్త్రీ నుండి సృష్టింపబడ్డాడు. కాని
అన్నిటినీ దేవుడే సృష్టించాడు. 13తలపై ముసుగు
వేసుకోకుండా స్త్రీ దేవుణ్ణి ప్రార్థించటం సరియేనా?
మీరే నిర్ణయించండి. 14పురుషునికి పొడుగాటి వెంట్రు
కలు ఉండటం వలన అతనికి అవమానమని ప్రకృతే
మీకు తెలియచెయ్యటం లేదా? 15స్త్రీకి తన తల
వెంట్రుకలు ముసుగుగా ఉండటానికి పొడుగాటి వెంట్రు
కలు ఇవ్వబడ్డాయి. దాని వల్ల ఆమెకు గౌరవం లభి
స్తుంది. 16దీన్ని గురించి ఎవరైనా వాదించాలను కొంటే
మా సమాధానం యిదే తప్ప వేరొకటి లేదు. దేవుని
సంఘం కూడా దీన్నే అనుసరిస్తుంది.

ప్రభువు భోజనం

17మీ సంఘ సమావేశాలు మంచి కన్నా చెడును
ఎక్కువగా చేస్తున్నాయి. కనుక ఈ క్రింది ఆజ్ఞలు
మిమ్మల్ని పొగుడుతూ వ్రాయటం లేదు. 18మీరు
సమావేశమైనప్పుడు మీలో విభాగాలు కలుగుతున్నట్లు
నేను విన్నాను. ఇందులో నిజముండవచ్చు. 19సక్రమ
మార్గాల్లో నడుచుకొనే వాళ్ళు రుజువు కావాలంటే
మీలో విభేదాలు ఉండటం అవసరం. 20మీరు సమా

ఎందుకంటే ... ప్రభునివే కీర్తన 24:1; 50:12; 89:11.

వచనము 28 కొన్ని వ్రాతప్రతులలో ‘ఈ భూమి, అందులో ఉన్నవన్నీ ప్రభునివి’ అని చేర్చాయి.

వేశమైనప్పుడు నిజమైన "ప్రభు రాత్రి భోజనం"
చెయ్యటం లేదు. 21ఎందుకంటే మీరు తినేటప్పుడు
ఎవరికోసం కాచుకోకుండా తింటారు. బాగా త్రాగు
తారు. కాని కొందరు ఆకలితో ఉండిపోతారు. 22తిన
టానికి, త్రాగటానికి మీకు ఇళ్ళు లేవా? మీరు
పేదవాళ్ళను అవమానిస్తున్నారు. అంటే, మీరు దేవుని
సంఘాన్ని లెక్కచెయ్యనట్లే కదా! మీరు ఇలా చేస్తు
న్నందుకు మిమ్మల్ని పొగడాలా? ఈ విషయంలో
మిమ్మల్ని పొగడను.

23నేను ప్రభువు నుండి పొందిన సందేశాన్ని మీకు
చెప్పాను. యేసు ప్రభువు అప్పగింపబడిన రాత్రి రొట్టె
చేత పట్టుకొని 24దేవునికి కృతజ్ఞతలు చెప్పిదాన్ని
విరిచి, "ఇది మీ కొరకైన నా శరీరం నన్ను జ్ఞాపకం
చేసుకొనుటకే దీనిని చేయుడి" అని అన్నాడు. 25అదే
విధముగా వారు భోజనమయిన తర్వాత ద్రాక్షారసం
ఉన్న పాత్రను తీసుకొని, "ఈ పాత్ర నా రక్తంవలనైన
క్రొత్త నిబంధన. మీరు దీనిని త్రాగునప్పుడెల్లా నన్ను
జ్ఞాపకం చేసుకొనండి" 26కనుక మీరు ఈ రొట్టెను
తిని, ద్రాక్షా రసమును త్రాగినప్పుడెల్ల ఆయన
మరణాన్ని ఆయన వచ్చేదాకా ప్రకటిస్తారు.

27కనుక ప్రభువు పట్ల అయోగ్యముగా ఎవరు
ఆయన రొట్టె తింటారో, ఎవరు ఆయన పాత్ర నుండి
త్రాగుతారో అతడు ప్రభువు శరీరం పట్ల, ఆయన
రక్తంపట్ల పాపం చేసిన వాడగును. 28ప్రతీ వ్యక్తి రొట్టెను
తినే ముందు, ఆ పాత్రనుండి త్రాగే ముందు తన
ఆత్మను స్వయంగా పరిశోధించుకోవాలి. 29ప్రభువు
శరీరమని గ్రహించక రొట్టెను తినువాడు, మరియు
ద్రాక్షారసం త్రాగువాడు శిక్షావిధికి గురి అవుతాడు.
30అందువల్లనే మీలో అనేకులు బలహీనులు, రోగ
గ్రస్తులు అయిన్నారు, కొందరు మరణించారు. 31కనుక
మొదటే మనల్నిమనం పరీక్షించుకొంటే మనం శిక్ష
పొందం. దేవుడు మనల్ని శిక్షించడు. 32కాని, మనకు
సరియైన శిక్షణ యివ్వాలని ప్రభువు మనల్ని శిక్షిస్తాడు.
ప్రపంచంతోపాటు మనకు శిక్ష లభించరాదని ఆయన
ఉద్దేశ్యం. 33అందువల్ల నా సోదరులారా! మీరు భోజ
నానికి సమావేశమైనప్పుడు ఒకరి కోసం ఒకరు కాచు
కోండి. 34మీరు సమావేశమైనప్పుడు ఒకవేళ మీలో
ఎవరికైనా ఆకలి వేస్తే, అలాంటి వాడు యింట్లోనే
తిని రావాలి. అలా చేస్తే మీరు సమావేశమైనప్పుడు
తీర్పుకు గురికారు. నేను వచ్చినప్పుడు మీకు మిగతా
ఆజ్ఞలు యిస్తాను.

పవిత్రాత్మ వరాలు

12 సోదరులారా! పరిశుద్ధాత్మ యిచ్చే వరాలను
గురించి మీరు తెలుసుకోవాలని నా అభి
ప్రాయము. 2మీరు క్రీస్తులో విశ్వాసులు కానప్పుడు
ఏదో ఒక విధంగా ప్రేరేపింపబడి త్రోవ తప్పి, మాట్లాడ
లేని విగ్రహాల వైపుకు మళ్ళారు. ఇది మీకు తెలుసు.
3అందువల్ల నేను చెప్పేదేమిటంటే, దేవుని ఆత్మ
ద్వారా మాట్లాడేవాడెవ్వడూ, "యేసు శాపగ్రస్తుడని"
అనడు. అదే విధంగా ఆత్మ ద్వారా మాత్రమే "యేసే
ప్రభువు" అని అనగలడు.

4దేవుని ఆత్మ ఒక్కడే అయినా ఆయన ఎన్నో
రకాల వరాలిస్తాడు. 5ప్రభువు ఒక్కడే కాని, ఆయనకు
ఎన్నో విధాలుగా సేవ చేయవచ్చు. 6దేవుడు నలుగు
రిలో పలువిధాలుగా పని చేస్తాడు. దేవుడు ఒక్కడే
అయినా ఆయన అన్నీ చేస్తాడు. అందరిలో చేస్తాడు.
7దేవుడు ప్రతీ ఒక్కరిలో తన ఆత్మ ఉండేటట్లు
చేసాడు. ఇది మనము చూస్తున్నాము. అందరికి
శ్రేయస్సు కలగాలని ఆయన ఉద్దేశ్యం. 8ఒకనికి పరి
శుద్ధాత్మ ద్వారా ఆత్మీయ జ్ఞానంతో మాట్లాడే వరాన్ని,
ఆ ఆత్మ ద్వారానే బుద్ధి వాక్యాన్ని ఇచ్చాడు. 9అదే
పరిశుద్ధాత్మ ద్వారా ఒకనికి విశ్వాసము ఇచ్చాడు.
మరొకనికి వ్యాధులు నయం చేసే వరము నిచ్చాడు.
10ఒకనికి అద్భుతాలు చేయు శక్తిని, మరొకనికి
ప్రవచించే శక్తిని ఇచ్చాడు. ఒకనికి ఆత్మలను గుర్తించే
శక్తిని, మరొకనికి రకరకాల భాషల్లో మాట్లాడే శక్తిని
ఇచ్చాడు. ఇంకొకనికి వాటి అర్థాలను విడమర్చి చెప్పే
శక్తినిచ్చాడు. 11ఆ ఒక్క ఆత్మయే అన్నీ చేస్తున్నాడు.
ఆయన తన యిచ్చానుసారం ప్రతీ ఒక్కనికి వరాల్ని
ఇస్తాడు.

ఒకే శరీరం, అనేక అవయవాలు

12శరీరంలో అనేక భాగాలు ఉన్నా అవి కలిసి ఒక
దేహంగా పని చేస్తాయి. క్రీస్తు కూడా అంతే. 13అంటే
మనమంతా ఒక ఆత్మ ద్వారా బాప్తిస్మము పొంది,
ఒక శరీరంలో ఐక్యం అయ్యాము. మనము యూదుల
మైనా, గ్రీకులమైనా, బానిసలమైనా, బానిసలముకాక
పోయినా, మనకందరికీ ఒకే ఆత్మ యివ్వబడినాడు.

14మన శరీరంలో ఎన్నో భాగాలున్నాయి. ఒకటి
కాదు. 15ఒకవేళ, కాలు, "నేను చేతిని కాను, కనుక
నేను ఈ శరీరానికి చెందను" అని అన్నంతమాత్రాన
అది శరీరంలో ఒక భాగం కాకపోదు. 16అదే విధంగా
ఒక వేళ చెవి,"నేను కన్నును కాను. కనుక ఈ శరీరానికి
చెందను" అని అన్నంతమాత్రాన అది శరీరంలో ఒక
భాగం కాకపోదు. 17శరీరమంతా కన్నైపోతే దేనితో
వింటాం? శరీరమంతా చెవియైతే దేనితో వాసన
చూస్తాం? 18కాని నిజానికి దేవుడు ఈ శరీరంలోని
ప్రతి అవయవాన్ని తాను అనుకొన్న విధంగా అమ
ర్చాడు. 19అన్ని అవయవాలు ఒక అవయవంగా మారితే
శరీరం ఉండదు. 20నిజానికి శరీరంలో అనేక భాగాలు
ఉన్నా శరీరం ఒక్కటే.

21కన్ను చేతితో, "నీవు నాకు అవసరం లేదు"
అని అనలేదు. అదే విధంగా శిరస్సు పాదాలతో, "మీరు

నాకు అవసరం లేదు” అని అనలేదు. 22సున్నితంగా
కనిపించే అవయవాలే నిజానికి ముఖ్యమైనవి. 23ముఖ్యం
కాదనుకొనే భాగాలను మనము ప్రత్యేకంగా కాపాడు
తాము. బహిరంగ పరచలేని భాగాలపట్ల మనము ప్రత్యేక
మైన శ్రద్ధ చూపుతాము. 24బహిరంగ పరచగల భాగాల
పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపనవసరం లేదు. కాని
దేవుడు శరీరానికి సంబంధించిన భాగాల్ని ఒక చోట
చేర్చి ప్రాముఖ్యత లేని భాగాలకు ప్రాముఖ్యత కలిగిం
చాడు. 25శరీరంలో చీలికలు ఉండరాదని, దాని భాగాలు
పరస్పరం శ్రద్ధ చూపుతూ ఉండాలని, ఆయన ఉద్దేశ్యం.
26ఒక భాగానికి కష్టం కలిగితే ప్రతీయొక్క భాగం దానితో
సహా కష్టం అనుభవిస్తుంది. ఒక భాగానికి గౌరవం లభిస్తే
మిగతా భాగాలన్నిటికీ దానితో సహా ఆనందం కలుగు
తుంది.

27మీరు క్రీస్తు శరీరం. మీలో ప్రతి ఒక్కరూ ఆ
శరీరానికి చెందిన భాగాలు. 28దేవుడు సంఘంలో ఉన్న
వాళ్ళందర్నీ తమతమ స్థానాల్లో ఉంచాడు. మొదటి
స్థానంలో అపొస్తలులను, రెండవస్థానంలో ప్రవక్తల్ని,
మూడవస్థానంలో బోధించే వాళ్ళను, ఆ తర్వాత
మహాత్కార్యాలను చేసేవాళ్ళను, వాళ్ళ తర్వాత
వ్యాధులు నయం చేసే శక్తి గలవాళ్ళను, ఇతరులకు
సహాయం చేసే వాళ్ళను, పరిపాలించే వాళ్ళను, తమకు
తెలియని భాషల్లో మాట్లాడగల శక్తి గలవాళ్ళను
ఉంచాడు. 29వీళ్ళలో అందరూ అపొస్తలులు కారు,
అందరూ ప్రవక్తలు కారు, అందరూ బోధించే వాళ్ళు
కారు, అందరూ అద్భుతాలు చేసే వాళ్ళుకారు.
30వీళ్ళలో అందరికి వ్యాధులు నయం చేసే శక్తి లేదు.
తెలియని భాషలో మాట్లాడే శక్తి లేదు. ఆ మాటలకు
అర్థం విడమర్చి చెప్పే శక్తి లేదు. 31కనుక మీ హృదయా
లను ముఖ్యమైన వరాల వైపుకు మళ్ళించండి. ఏది
ఏమైనా అన్నిటి కన్నా ముఖ్యమైన మార్గం చూపిస్తాను.

13 ఇతరుల భాషల్లో, దేవదూతల భాషల్లో మాట్లా
డగలిగిన నాలో ప్రేమ లేకపోతే నా మాటలకు
అర్థం ఉండదు. 2నాకు దైవ సందేశం చెప్పే వరం
ఉన్నా, నాలో సంపూర్ణ జ్ఞానం ఉన్నా, నాకు అన్ని
రహస్యాలు తెలిసినా, నాలో పర్వతాలను కదిలించగల
విశ్వాసం ఉన్నా, నాలో ప్రేమ లేక పోయినట్లయితే
నేను నిరర్థకుణ్ణి. 3నేను నా సర్వము పేదలకు దానం
చేసినా, నా దేహాన్ని అగ్నికి అర్పితం చేసినా నాలో
ప్రేమ లేకపోతే అది నిరర్థకము.

4ప్రేమలో సహనము ఉంది. ప్రేమలో దయ ఉంది.
ప్రేమలో ఈర్ష్య లేదు. అది గొప్పలు చెప్పుకోదు.
దానిలో గర్వము లేదు. 5దానిలో క్రూరత్వము లేదు.
దానిలో స్వార్థం లేదు. దానికి ముక్కుమీద కోపం
ఉండదు. అది తప్పులు ఎంచదు. 6ప్రేమ చెడును
గురించి ఆనందించదు. అది సత్యాన్నిబట్టి ఆనంది
స్తుంది. 7ప్రేమ అన్ని సమయాల్లో కాపాడుతుంది.
అది అన్ని వేళలా విశ్వసిస్తుంది. ఆశను ఎన్నటికీ
వదులుకోదు. అది ఎప్పుడూ సంరక్షిస్తుంది.

8దైవసందేశాన్ని చెప్పేవరము మనము పొందాము.
అది అంతమౌతుంది. తెలియని భాషల్లో మాట్లాడే
శక్తి మనకు ఉంది. అది అంతమౌతుంది. మనలో
జ్ఞానం ఉంది. అది నశించిపోతుంది. కాని ప్రేమ నశించి
పోదు. 9ఎందుకంటే, మన జ్ఞానం మితమైంది, మన
కుండే ఈ సందేశము అసంపూర్ణమైనది. 10అయితే
సంపూర్ణత కలిగినప్పుడు ఈ అసంపూర్ణత అంత
మౌతుంది. 11నేను పసివానిగా ఉన్నప్పుడు పసివాని
మాటలు, అనుభవాలు, ఆలోచనలు నాలో ఉండేవి.
నేను యవ్వనంలోకి వచ్చాక నా బాల్యంలో ఉన్న
గుణాల్ని మరిచి పోయాను. 12ప్రస్తుతం అద్దంలో
మసకగా కనిపిస్తున్న ప్రతిబింబాన్ని మాత్రమే మనము
చూస్తున్నాము. తదుపరి మనము ఆ ముఖాన్ని
స్పష్టంగా చూస్తాము. ఇప్పుడు నాకు తెలిసింది సంపూ
ర్ణంకాదు. కాని తదుపరి నా గురించి దేవునికి తెలిసినంత
సంపూర్ణంగా నాకు ఆయన్ని గురించి తెలుస్తుంది.
13అంతందాకా ఈ మూడు, అంటే విశ్వాసము, నిరీక్షణ,
ప్రేమ ఉంటాయి. వీటిలో ప్రేమ గొప్పది.

వరాలు, వాటి ప్రాముఖ్యత

14 కనుక ప్రేమ మార్గాన్ని అనుసరించండి.
ఆత్మీయ శక్తి లభించాలని, ముఖ్యంగా దైవ
సందేశం ప్రకటించగలిగే వరం లభించాలని ఆశించండి.
2తనకు తెలియని భాషలో మాట్లాడే వాడు దేవునితో
మాట్లాడుతూ ఉన్నాడన్న మాట. మానవులతో కాదు.
అతని మాటలు ఎవ్వరూ అర్థం చేసుకోలేరు. అతడు
పవిత్రాత్మ శక్తితో రహస్యాలను చెబుతూ ఉంటాడు.
3కాని దైవసందేశం చెప్పేవాడు విశ్వాసాన్ని బలపర
చాలని ప్రజల్లో ఉత్సాహము, శాంతి కలిగించాలని దైవ
సందేశం చెపుతాడు. 4తనకు తెలియని భాషలో మాట్లా
డేవాడు తనకు మాత్రమే మేలు కలిగించుకొంటాడు.
కాని దైవ సందేశం చెప్పేవాడు సంఘానికి మేలు కలిగి
స్తాడు. 5మీలో ప్రతి ఒక్కడూ తెలియని భాషల్లో మాట్లా
డితే నాకు యిష్టమే. కాని మీరు దైవసందేశం చెప్పటం
నాకు ఇంకా ఎక్కువ యిష్టం. తెలియని భాషల్లో
మాట్లాడే వాని మాటలకు అర్థం విడమర్చి చెప్పేవాడు
ఉంటే సంఘానికి లాభం కలుగుతుంది. అది సంభ
వించక పోతే తెలియని భాషల్లో మాట్లాడే వానికన్నా
దైవసందేశం చెప్పేవాడే గొప్ప. 6సోదరులారా! నేను
అక్కడికి వచ్చి తెలియని భాషలో మాట్లాడితే మీకు
ఏం లాభం కలుగుతుంది? నా ద్వారా మీకు దేవుడు
ఒక క్రొత్త విషయం తెలియచెయ్యాలి. లేక నా ద్వారా
మీకు జ్ఞానం కలగాలి. లేక మీకు నా ద్వారా దైవసందేశం
తెలియాలి. లేక నేను మీకు ఒక క్రొత్త విషయం
బోధించగలగాలి. అలా జరగనట్లయితే లాభం ఏమిటి?

7పిల్లనగ్రోవి, వీణ వంటి ప్రాణం లేని వస్తువులు కూడా
శబ్దం చేస్తాయి. వాటి స్వరాల్లో భేదం లేకుంటే ఏ
రాగం వాయిస్తున్నారో ఎట్లా తెలుస్తుంది? 8బాకా
సక్రమంగా ఊది పిలవకుంటే యుద్ధానికి ఎవరు
సిద్ధమౌతారు? 9అదే విధంగా మీ నాలుకతో అర్థం
అయ్యే పదాలు మాట్లాడితే తప్ప మీరేం మాట్లాడు
తున్నారో యితరులకు ఎట్లా అర్థం అవుతుంది. మీరు
గాలిలో మాట్లాడినట్లు ఉంటుంది. 10ప్రపంచంలో
చాలా రకాల భాషలు ఉన్నాయి. సందేహం లేదు. కాని
అర్థం లేని భాష ఏదీ లేదు. 11ఒకడు మాట్లాడే విషయం
నేను అర్థం చేసుకోలేక పోతే, నేను అతనికి పరదేశీయు
నిగా, అతడు నాకు పరదేశీయునిగా ఉంటాము. 12మీకు
ఆత్మీయ శక్తి లభించాలని ఆసక్తి ఉంది. కనుక
సంఘాన్ని అభివృద్ధి పరిచే వరాలను అమితంగా
కోరుకొండి.

13కనుక తనకు తెలియని భాషల్లో మాట్లాడేవాడు
తాను మాట్లాడిన వాటికి అర్థం చెప్పగలిగే శక్తి నివ్వమని
దేవుణ్ణి ప్రార్థించాలి. 14ఎందుకంటే నేను నాకు తెలి
యని భాషల్లో ప్రార్థిస్తే నా ఆత్మ ప్రార్థిస్తుంది కాని
నా బుద్ధి అందులో పాల్గొనదు. 15మరి నేను ఏం
చెయ్యాలి? నేను నా ఆత్మతో మాత్రమే కాక, నా
బుద్ధితో కూడా ప్రార్థిస్తాను. నా ఆత్మతోను నా మనస్సు
తోను కూడా పాడుతాను. 16మీరు దేవుణ్ణి ఆత్మతో
స్తుతిస్తున్నారనుకోండి. మీ సమావేశంలో సభ్యుడు
కానివాడుంటే, అతనికి మీరు ఏమంటున్నారో తెలి
యదు. కనుక, మీరు చేస్తున్న ప్రార్థనలకు ఎప్పుడు,
"ఆమేన్" అని అనాలో అతనికి ఎట్లా తెలుస్తుంది?
17మీరు సక్రమంగా స్తుతించినా ఆ వ్యక్తికి దాని వల్ల
మేలు కలుగదు.

18మీ అందరి కంటే ఎక్కువగా యితర భాషల్లో
మాట్లాడగలందుకు నేను దేవునికి కృతజ్ఞుణ్ణి. 19నేను
సంఘంలో మాట్లాడినప్పుడు తెలియని భాషల్లో పది
వేల పదాలు మాట్లాడటంకన్నా నాకు తెలిసిన భాషల్లో
ఐదు పదాలు ఉపయోగించి బోధించటం ఉత్తమమని
నా అభిప్రాయము. 20సోదరులారా! చిన్నపిల్లలవలె
ఆలోచించకండి. చెడు విషయంలో చిన్న పిల్లల్లా
ఉండండి. కాని ఆలోచించేటప్పుడు పెద్దవాళ్ళలా
ఆలోచించండి. 21లేఖ నాల్లో ఇలా వ్రాయబడివుంది:

> "ఇతర భాషలు మాట్లాడే వాళ్ళ ద్వారా,
> విదేశీయుల పెదాల ద్వారా వీళ్ళతో నేను
> మాట్లాడుతాను. అయినా వాళ్ళు నా
> మాటలు వినరు."
>
> యెషయా *28:11-12*

22తెలియని భాషల్లో మాట్లాడగల శక్తి వుంటే, అది
విశ్వాసం లేని వాళ్ళకు రుజువుగా ఉంటుంది. కాని ఆ
రుజువు విశ్వాసం ఉన్న వాళ్ళకు అవసరం లేదు.
అయినా దైవ సందేశం విశ్వాసం ఉన్న వాళ్ళకే గాని,
విశ్వాసం లేని వాళ్ళకు కాదు. 23సంఘంలో ఉన్న
వాళ్ళందరూ ఒకచోట సమావేశమై, తమకు తెలియని
భాషల్లో మాట్లాడటం మొదలు పెడతారనుకోండి.
అప్పుడు సభ్యులు కానివాళ్లు లేక విశ్వాసంలేని వాళ్ళు
ఆ సమావేశంలో ఉంటే మీకు పిచ్చి ఎక్కిందని
అనుకోరా? 24దానికి మారుగా మీరంతా దైవసందేశాన్ని
చెపుతున్నారనుకోండి. అప్పుడు విశ్వాసం లేనివాడో
లేక సభ్యుడు కానివాడో సమావేశంలో ఉంటే మీరు
చెపుతున్నది విని తన తప్పు తెలుసుకుంటాడు. అంటే
దైవ సందేశం అతనిపై తీర్పు చెప్పిందన్నమాట.
25అతని మనస్సులో ఉన్న ఆలోచనలు బయట
పడతాయి. అతడు మోకరిల్లి దేవుణ్ణి ఆరాధిస్తూ,
"దేవుడు నిజంగా యిక్కడ మీతో ఉన్నాడు" అని
అంగీకరిస్తాడు.

నియమాలు

26సోదరులారా! యిక మేము ఏమని చెప్పాలి?
మీరంతా సమావేశమైనప్పుడు ఒకడు స్తుతిగీతం పాడు
తాడు. మరొకడు ఒక మంచి విషయాన్ని బోధిస్తాడు.
ఇంకొకడు దేవుడు తనకు తెలియచేసిన విషయాన్ని
చెపుతాడు. ఒకడు తనకు తెలియని భాషలో మాట్లాడు
తాడు. మరొకడు దాని అర్థం విడమరచి చెపుతాడు.
ఇవన్నీ సంఘాన్ని బలపరచటానికి జరుగుతున్నాయి.
27తెలియని భాషల్లో మాట్లాడగలిగే వాళ్ళు ఉంటే,
ఇద్దరు లేక ముగ్గురి కంటే ఎక్కువ మాట్లాడకూడదు.
ఒకని తర్వాత ఒకడు మాట్లాడాలి. దాని అర్థం విడమర్చి
చెప్పగలవాడు ఉండాలి. 28అర్థం చెప్పేవాడు లేకపోయి
నట్లయితే తెలియని భాషలో మాట్లాడేవాడు మాట్లా
డటం మానెయ్యాలి. అతడు తనలో తాను మాట్లాడు
కోవచ్చు. లేదా దేవునితో మాట్లాడవచ్చు.

29దైవసందేశాన్ని యిద్దరు లేక ముగ్గురు మాట్లాడ
వచ్చు. మిగతావాళ్ళు చెప్పిన దాన్ని జాగ్రత్తగా గమ
నించాలి. 30ఒకవేళ అక్కడ కూర్చున్న వాళ్ళకు దేవుడు
తన సందేశాన్ని చెప్పమంటే, మాట్లాడు తున్నవాడు
మాట్లాడటం ఆపివెయ్యాలి. 31అలా చేస్తే ఒకరి తర్వాత
ఒకరు దైవసందేశం చెప్పవచ్చు. అలా చెయ్యటం
వల్ల అందరూ నేర్చుకొంటారు. ప్రతీ ఒక్కరికి
ప్రోత్సాహం కలుగుతుంది. 32దైవ సందేశం చెప్పే వాళ్ళు
తమ ప్రేరణను అదుపులో పెట్టుకోవచ్చు. 33దేవుడు
శాంతి కలుగ చేస్తాడు. అశాంతిని కాదు.

34ఇతర సంఘాలలో జరుగుతున్నట్లు స్త్రీలు
సమావేశాలలో మౌనం వహించాలి. మాట్లాడటానికి
వాళ్ళకు అధికారం లేదు. ధర్మశాస్త్రంలో, "స్త్రీలు అణ
కువతో ఉండాలి" అని వ్రాయబడి ఉంది. 35స్త్రీలు
సంఘంలో మాట్లాడటం అవమానకరం. కనుక ఒకవేళ

స్త్రీ ఒక విషయాన్ని గురించి తెలుసుకోదలిస్తే, తమ
ఇండ్లలో తమ భర్తల్ని అడిగి తెలుసుకోవాలి. 36దైవ
సందేశం మీ నుండి ప్రారంభం కాలేదు. అది మీకు
మాత్రమే లభించలేదు.
37దేవుడు తన ద్వారా సందేశం పంపాడన్నవాడు,
లేక తనలో ఆత్మీయ శక్తి ఉందని అనుకొన్నవాడు
నేను మీకు వ్రాసినది ప్రభువు ఆజ్ఞ అని గుర్తించాలి.
38అతడు యిది గుర్తించకపోతే దేవుడు అతణ్ణి గుర్తిం
చడు* 39సోదరులారా! దైవసందేశం చెప్పాలని ఆశిం
చండి. తెలియని భాషలో మాట్లాడే వాళ్ళను ఆపకండి.
40కాని అన్నిటినీ చక్కగా, సక్రమమైన పద్ధతిలో
జరపండి.

క్రీస్తు బ్రతికి రావటం

15 సోదరులారా! నేను మీకు ప్రకటించిన
సువార్తను విని దాన్ని సంపూర్ణంగా విశ్వ
సించారు. దాన్ని మీకు మళ్ళీ జ్ఞాపకం చెయ్యాలని
నా ఉద్దేశ్యం. 2నేను బోధించిన సువార్తను మీరు విడవ
కుండా అనుసరిస్తే అది మీకు రక్షణ కలిగిస్తుంది.
లేనట్లయితే మీ విశ్వాసం వృధా అయిపోతుంది.
3నేను పొందిన దాన్ని మీకు మొదట అందించాను.
లేఖనాల్లో వ్రాయబడిన విధంగా క్రీస్తు మన పాపాల
నిమిత్తం మరణించాడు. 4లేఖనాల్లో వ్రాయబడిన
విధంగా ఆయన పాతి పెట్టబడి మూడవరోజున బ్రతి
కింపబడ్డాడు. 5పేతురుకు కనిపించాడు. ఆ తదుపరి
పన్నెండు మందికి కనిపించాడు. 6ఒకేసారి ఐదు వందల
మందికి కనిపించాడు. వాళ్ళలో చాలా మంది ఇంకా
జీవించివున్నారు. కొందరు మాత్రమే చనిపొయ్యారు.
7ఆ తర్వాత ఆయన యాకోబుకు కనిపించాడు.
అపొస్తలులందరికీ కనిపించాడు. 8చివరకు అయోగ్యుడ
నైన నాకు కూడా కనిపించాడు. 9ఎందుకంటే, అపొస్త
లుల్లో నేను అధముణ్ణి. దేవుని సంఘాన్ని హింసించిన
వాణ్ణి. కనుక అపొస్తులుడనని అనిపించుకోవటానికి
కూడా అర్హుణ్ణి కాను. 10కాని దేవుని దయవల్ల ఈ
స్థాయిలో ఉన్నాను. ఆయన దయ వృధా కాలేదు.
నేను వాళ్ళందరికన్నా కష్టించి పని చేసాను. ఇది నిజానికి
నేను చెయ్యలేదు. దేవుని దయ నాతో ఈ పని
చేయించింది. 11నేను బోధించినా లేక వాళ్ళు బోధిం
చినా మేమంతా ఒకటే బోధించాము. మీరు దాన్ని
విశ్వసించారు.

చనిపోయిన వాళ్ళు బ్రతికి రావటం

12కాని మేము, క్రీస్తు చావు నుండి బ్రతికి వచ్చాడని
బోధించాము కదా! మరి మీలో కొందరు చనిపోయిన
వాళ్ళు బ్రతికి రారని ఎందుకంటున్నారు? 13అది
నిజమైతే క్రీస్తు కూడా చనిపోయి బ్రతికి రాలేదనే
అర్థం వస్తుంది. 14క్రీస్తు చనిపోయి బ్రతికి రానట్లయితే
మా బోధన, మీ విశ్వాసము వృధా అయినట్లే కదా!
15అంతేకాదు దేవుడు చనిపోయిన క్రీస్తును బ్రతికించా
డని మేము చెప్పాము. అలాకాని పక్షంలో మేము దేవుణ్ణి
గురించి తప్పు సాక్ష్యము చెప్పిన వాళ్ళమౌతాము.
కాని ఒకవేళ దేవుడు చనిపోయిన వాళ్ళను నిజంగా
బ్రతికించనట్లయితే ఆయన్ని కూడా బ్రతికించలేదు.
16ఎందుకంటే చనిపోయిన వాళ్ళను బ్రతికించనట్ల
యితే క్రీస్తును కూడా బ్రతికించలేదు. 17క్రీస్తును బ్రతి
కించలేదు అంటే, మీ విశ్వాసం వ్యర్థం. మీకు మీ
పాపాలనుండి విముక్తి కలగలేదన్న మాట. 18అంటే
చనిపోయిన క్రీస్తు విశ్వాసులు కూడా తమ పాపాల
నుండి విముక్తి పొందలేదన్నమాట. 19మనకు క్రీస్తు
పట్ల ఉన్న ఆశాభావం ప్రస్తుత జీవితం కోసం మాత్రమే
అయినట్లయితే మన స్థితి అందరికన్నా అధ్వాన్నం
ఔతుంది. 20కాని నిజానికి చనిపోయిన క్రీస్తు బ్రతికింప
బడ్డాడు. చనిపోయి బ్రతికింపబడ్డ వాళ్ళలో ఆయన
ప్రథముడు. 21ఒక మనుష్యుని ద్వారా మరణం వచ్చి
నట్లు, పునరుత్థానం కూడా ఒక మనుష్యుని ద్వారా
వచ్చింది. 22ఆదాములో ఐక్యత పొందటం వల్ల మాన
వులు మరణిస్తున్నట్లుగానే క్రీస్తులో ఐక్యత పొందటం
వల్ల చనిపోయిన వాళ్ళు బ్రతుకుతారు. 23ప్రతీ ఒక్కడు
తన వరుసను బట్టి బ్రతికింపబడతాడు. మొదట క్రీస్తు,
ఆయన వచ్చిన తరువాత ఆయనకు సంబంధించిన
వాళ్ళు బ్రతికింపబడతారు. 24అన్నీ అంతమయ్యే కాలం
వస్తుంది. అప్పుడాయన రాజ్యాలన్నిటినీ, అధికారంలో
ఉన్న వాళ్ళందరి శక్తిని నాశనం చేసి తండ్రి అయిన
దేవునికి తన రాజ్యం అప్పగిస్తాడు. 25ఎందుకంటే,
దేవుడు శత్రువులందరిని తన పాదాల ముందు పడవేసే
దాకా ఆయన రాజ్యం చెయ్యాలి. 26చివరి శత్రువైన
మృత్యువు నాశనము చేయబడుతుంది. 27ఎందుకంటే
లేఖనాల్లో, "అన్నిటినీ ఆయన పాదాల క్రింద
ఉంచాడు" అని వ్రాయబడి ఉంది. 'అన్నిటినీ ఆయన
పాదాల క్రింద ఉంచాడు' అని అంటే, వీటిలో దేవుడు
కూడా ఉన్నాడని కాదు. దేవుడు అన్నిటినీ క్రీస్తు పాదాల
క్రింద ఉంచాడు. 28కాని అన్నీ తన పాదాల క్రింద
ఉంచబడగా కుమారుడు తనకు తానే దేవునికి విధే
యుడై ఉన్నాడు. ఆ తదుపరి దేవుడు అన్నిటినీ
పాలిస్తాడు. 29పునరుత్థానం లేనట్లయితే, మరి చని
పోయిన వాళ్ళ కోసం, బాప్తిస్మము పొందిన వాళ్ళ
సంగతేమిటి? వాళ్ళు ఏ విధంగా బ్రతికివస్తారు? చని
పోయిన వాళ్ళు బ్రతికి రానట్లయితే ఇంకా బాప్తిస్మము
ఎందుకు ఇస్తున్నారు.
30మరి మేము ప్రతి గడియ మా ప్రాణాలను
ఎందుకు ప్రమాదంలో వేసుకొంటున్నాం? 31సోదరు

గుర్తించడు కొన్ని వ్రాత ప్రతులలో, "అతడు దీన్ని గుర్తించక
పోతే, అది అతని ఇష్టం" అని ఉంది.

లారా! నేను ప్రతీరోజు మరణాన్ని ఎదుర్కొంటు
న్నాను. మన క్రీస్తు ప్రభువులో మిమ్మల్ని చూసి
నేను గర్విస్తాను. కనుక మీకు ఈ విషయం చెపుతు
న్నాను. 32ఒకవేళ నేను ఎఫెసులో క్రూర మృగాలతో
పోట్లాడటం, మానవ కారణంగా మాత్రమే అయినట్ల
యితే నాకొచ్చిన లాభం ఏమిటి? చనిపోయిన వాళ్ళు
తిరిగి బ్రతకనట్లయితే, "తిని, త్రాగుదాం, ఎలాగో
మరణిస్తాంగదా."*

33మోసపోకండి, "చెడు సహవాసం మంచి వాణ్ణి
చెడుపుతుంది." 34మేలుకోండి. పాపం చెయ్యటం
మానుకొండి. మీలో కొందరికి దేవుణ్ణి గురించి తెలి
యదు. అది సిగ్గు చేటు.

బ్రతికి వచ్చిన దేహం

35కొందరు, "చనిపోయిన వాళ్ళు ఏ విధంగా బ్రతి
కింపబడతారు? వాళ్ళు ఎలాంటి దేహంతో వస్తారు?"
అని అడగవచ్చు. 36ఎంతటి మూర్ఖులు! నీవు భూమిలో
నాటిన విత్తనం చనిపోకపోతే అది మొలకెత్తదు. 37నీవు
ఒక చిన్న విత్తనాన్ని, ఉదాహరణకు ఒక గోధుమ
విత్తనాన్ని నాటుతావు, కాని పెరగబోయే మొలకను
నాటవు. 38దేవుడు తాను అనుకొన్న విధంగా ప్రతీ
విత్తనానికి దానికి తగిన దేహాన్ని యిస్తాడు. 39మాంసా
లన్నీ ఒకే రకం కావు. మానవుల మాంసం ఒక రకం.
జంతువులమాంసం ఒక రకం. పక్షుల మాంసం ఒక
రకం. చేపల మాంసం ఒక రకం. 40ఆకాశంలో జ్యోతు
లున్నాయి, భూమ్మీద జ్యోతులున్నాయి, గాని వాటి
వాటి ప్రకాశం వేరు. 41సూర్యుడు ఒక రకంగా, చంద్రుడు
ఒక రకంగా, నక్షత్రాలు ఒక రకంగా ప్రకాశిస్తాయి. ఒక
నక్షత్రం ప్రకాశించిన విధంగా మరొక నక్షత్రం
ప్రకాశించదు.

42చనిపోయిన వాళ్ళు బ్రతికి రావటం కూడా
అదేవిధంగా ఉంటుంది. నశించిపోయే శరీరాన్ని నాటి
నశించని శరీరాన్ని పొందుతారు. 43గౌరవం లేని శరీరంగా
నాటబడి మహిమగల శరీరముగా లేపబడుతుంది. బల
హీనమైన శరీరంగా నాటబడి శక్తిగల శరీర ముగా లేస్తుంది.
44భౌతికమైన శరీరాన్ని నాటి, ఆత్మీయమైన శరీరాన్ని
పుట్టిస్తాడు.

భౌతికమైన శరీరం ఉంది అంటే, ఆత్మీయ శరీరం
కూడా ఉంటుంది. 45ఈ విధంగా వ్రాయబడింది:
"ప్రథమ పురుషుడైన ఆదాము జీవించే నరుడయ్యాడు,
చివరి ఆదాము జీవాన్ని ఇచ్చే ఆత్మ అయ్యాడు."
46ముందు ఆత్మీయత రాలేదు. ముందు భౌతిక శరీరం
వచ్చింది. ఆ తర్వాత ఆత్మీయత వచ్చింది. 47మొదటి
పురుషుడు భూమ్మీద ఉన్న మట్టితో సృష్టింపబడ్డాడు.
రెండవ మనుష్యుడు పరలోకంనుండి దిగివచ్చాడు.
48భూమ్మీద ఉన్న వాళ్ళు మట్టితో సృష్టింపబడిన
వానివలె ఉన్నారు. పరలోకానికి సంబంధించిన వాళ్ళు
పరలోకంనుండి వచ్చిన వానివలె ఉన్నారు. 49మట్టితో
సృష్టింపబడిన వాని పోలికలతో మనము జన్మించినట్లే
పరలోకం నుండి వచ్చిన వాని పోలికలను కూడా
మనము పొందుతాము.

50సోదరులారా! నేను చెప్పేదేమిటంటే, రక్త
మాంసాలతో ఉన్న వాళ్ళు దేవుని రాజ్యం పొందలేరు.
నశించిపోయేది అమరత్వం పొందదు. 51మీకో రహస్యం
చెపుతాను వినండి. మనలో ఎవ్వరూ చని పోరు.
అందరూ మారిపోతారు. 52చివరి బూర ఊది నప్పుడు,
మనమందరము ఒక్క క్షణంలో, కనురెప్ప పాటులో
మారిపోతాము. ఆ క్షణంలో చనిపోయిన వాళ్ళు బ్రతికి
వచ్చి చిరంజీవులై పోతారు. మనలో మార్పు కలుగు
తుంది. 53ఎందుకంటే నశించిపోయే ఈ దేహం నాశనం
కాని దేహాన్ని ధరించాలి. చనిపోయే ఈ దేహం
అమరత్వం పొందాలి. 54ఇది జరిగినప్పుడు లేఖనాల్లో
వ్రాయబడినట్లు జరుగుతుంది:

"మరణం ఓడిపోయి, సంపూర్ణ విజయం
కలిగింది."

యెషయా *25:8*

55"ఓ మరణమా! నీ విజయం ఎక్కడ! ఓ
మరణమా! నీ కాటు వేసే శక్తి ఎక్కడ?"

హోషేయ *13:14*

56మరణం కాటు వేయగల శక్తిని ధర్మశాస్త్రం నుండి
పొందుతుంది. 57కాని దేవుడు మన యేసు ప్రభువు
ద్వారా మనకు విజయం యిస్తాడు. కనుక దేవునికి
వందనాలు.

58కనుక నా ప్రియమైన సోదరులారా! ఏదీ
మిమ్మల్ని కదిలించలేనంత స్థిరంగా నిలబడండి.
ప్రభువుకోసం పడిన మీ శ్రమ వృధాకాదు. ఇది మీకు
తెలుసు. కనుక సదా ప్రభువు సేవలో లీనమై ఉండండి.

పరిశుద్ధుల కోసం చందా

16 పరిశుద్ధుల కోసం సేకరించవలసిన చందాల
విషయంలో ఏం చెయ్యాలో, గలతీయలో
ఉన్న సంఘాలకు చెప్పాను. మీరు కూడా అదేవిధంగా
చెయ్యండి. 2తన సంపాదనను బట్టి ప్రతి ఒక్కడూ
కొంత డబ్బు ఆదివారం రోజు దాచాలి. అలా చేస్తే
నేను వచ్చిన రోజెల్లా చందానెత్తనవసరం ఉండదు.
3నేను వచ్చాక మీరెన్నుకొన్న వాళ్ళకు పరిచయ
పత్రాలు వ్రాసి వాళ్ళతో మీరు సేకరించిన డబ్బును
యెరూషలేము పంపుతాను. 4నేను కూడా వెళ్ళటం
ఉచితమని అనిపిస్తే అంతా కలిసి వెళ్తాం.

తిని … మరణిస్తాంగదా యెషయా 22:13.

మనవి

5నేను మాసిదోనియ ద్వారా వెళ్ళాలి కనుక అక్క
డికి వెళ్ళి, మీ దగ్గరకు వస్తాను. 6అలా చేస్తే నేను
మీతో కొంతకాలం గడపవచ్చు. బహుశా చలికాల
మంతా అక్కడే ఉంటానేమో. ఆ తర్వాత నా ముందు
ప్రయాణం ఎక్కడికైతే అక్కడికి వెళ్ళటానికి మీరు
సహాయపడవచ్చు. 7అందుకే ప్రస్తుతం మీ దగ్గరకు
రావాలని లేదు. అలా చేస్తే, నేను వెళ్తూ మిమ్మల్ని
చూసినట్లు మాత్రమే ఔతుంది. అలా కాక! ప్రభువు
చిత్తమైతే మీతో కొంతకాలం గడపాలని ఉంది. 8నేను
ఎఫెసులో పెంతుకొస్తు పండుగ దాకా ఉంటాను.
9అక్కడ ఫలవంతమైన కార్యాలు చెయ్యటానికి నాకొక
గొప్ప అవకాశం కలిగింది. కాని చాలా మంది వ్యతి
రేకిస్తున్నారు.

10తిమోతి మీ దగ్గరకు వస్తే అతనికి ధైర్యం
చెప్పండి. ఎందుకంటే, నాలాగే అతడు కూడా ప్రభువు
కార్యాన్ని చేస్తున్నాడు. 11ఎవ్వరూ అతణ్ణి నిరాకరించ
కండి. అతని ప్రయాణం శాంతంగా సాగేటట్లు
చూడండి. అతడు యితర సోదరులతో కలిసి నా
దగ్గరకు రానున్నాడు. అతని కోసం నేను ఎదురు
చూస్తున్నాను. 12ఇక మన సోదరుడైన అపొల్లోను
గురించి: నేను మిగతా సోదరులతో కలిసి మీ దగ్గరకు
వెళ్ళుమని చాలా వేడుకొన్నాను. అతనికి ప్రస్తుతం
వెళ్ళటానికి కొంచెంకూడా యిష్టం లేదు. కాని తనకు
మనస్సున్నప్పుడు అతడు వస్తాడు.

13మెలకువగా ఉండండి. సంపూర్ణంగా విశ్వసిం
చండి. ధైర్యంగా ఉండండి. శక్తిని వదులుకోకండి.
14చేసే కార్యాలు ప్రేమతో చెయ్యండి.

15అకయ ప్రాంతంలో విశ్వాసులుగా మారిన
వాళ్ళలో స్తెఫను కుటుంబం మొదటిది. ఇది మీకు
తెలుసు. వాళ్ళు తమ జీవితాన్ని విశ్వాసుల సేవకు
అంకితం చేసారు. 16వాళ్ళను అనుసరించుమని
మిమ్మల్ని వేడుకొంటున్నాను. వాళ్ళనే కాక వాళ్ళతో
కలిసి సేవ చేస్తున్న ప్రతి ఒక్కణ్ణి మీరు అనుసరించాలి.
17స్తెఫను, పొర్తూనాతు, అకాయికు వచ్చి మీరు
తీర్చలేని కొరత తీర్చారు. వాళ్ళు రావటంవల్ల నాకు
ఆనందం కలిగింది. 18వాళ్ళు మీ ఆత్మలకు, నా ఆత్మకు
ఆనందం కలిగించారు. వాళ్ళను గౌరవించటం
సమంజసం.

శుభాకాంక్షలు

19ఆసియ ప్రాంతంలోని సంఘాలు మీకు శుభా
కాంక్షలు తెలుపుతున్నాయి. అకుల, ప్రిస్కిల్ల మరియు
వాళ్ళింట్లో సమావేశమయ్యే సంఘము మీకు ప్రభువు
పేరిట తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపు
తున్నారు. 20ఇక్కడున్న సోదరులందరు మీకు శుభా
కాంక్షలు తెలుపుతున్నారు. సోదరుల ప్రేమతో ఒకళ్ళ
నొకళ్ళు హృదయాలకు హత్తుకోండి. పవిత్రమైన
ముద్దుతో ఒకరికొకరు వందనాలు చెప్పండి.
21నేను పౌలును ఈ శుభాకాంక్షలు నా స్వహస్తాలతో
వ్రాస్తున్నాను.
22ప్రభువును ప్రేమించని వాడు శాపగ్రస్తుడు అవు
తాడు! ప్రభువా రమ్ము!* 23యేసు ప్రభువు యొక్క
అనుగ్రహము మీకందరికి లభించుగాక. 24యేసు క్రీస్తు
పేరిట నా ప్రేమ మీకందరికీ తెలుపుతున్నాను.
ఆమేన్.

ప్రభువా రమ్ము అన్నది అరాము భాషలో “మారనాత” అని ఉంది.

కొరింథీయులకు వ్రాసిన రెండవ లేఖ

దీవెనలు

1 దైవేచ్ఛ వల్ల యేసు క్రీస్తు అపొస్తులునిగా ఉన్న
పౌలు నుండి, మన సోదరుడైన తిమోతి నుండి
కొరింథులో ఉన్న దేవుని సంఘానికి మరియు అకయ
ప్రాంతంలోని పవిత్రులకు.
2మన తండ్రియైన దేవుని నుండి, యేసు క్రీస్తు
ప్రభువు నుండి మీకు అనుగ్రహము, శాంతి లభించాలని
కోరుతున్నాను.

దేవునికి వందనాలు చెల్లించుట

3మన యేసు క్రీస్తు ప్రభువును తండ్రియైన దేవుణ్ణి
స్తుతిద్దాము. దేవుడు దయామయుడు. మనకు అన్ని
విషయాల్లో సహాయం చేస్తాడు. 4ఆయన మన కష్టాలు
తొలిగిపోవటానికి సహాయం చేస్తాడు. ఆయన లాగే
మనము కూడా యితరుల కష్టాలు తొలగించటానికి
సహాయం చెయ్యాలని ఆయన ఉద్దేశం. 5క్రీస్తు కష్టాల్ని
మనము పంచుకొన్న విధంగా ఆయన ద్వారా కలిగే
సహాయాన్ని కూడా పంచుకొందాము. 6మీకు
సహాయం చెయ్యాలని రక్షణ కలగాలని మేము కష్టాలు
అనుభవిస్తున్నాము. మీకు సహాయం చెయ్యటానికి
దేవుడు మాకు సహాయం చేస్తున్నాడు. ఈ సహాయం
వల్ల మేము అనుభవించిన కష్టాలు మీరు కూడా
అనుభవించేటట్లు మీలో సహనం కలుగుతుంది. 7నాకు
మీ పట్ల గట్టి నమ్మకం ఉంది. మీరు మా కష్టాలు
పంచుకొన్నట్లు గానే, మాకు కలిగే సహాయాన్ని కూడా
పంచుకొంటారని మాకు తెలుసు.
8మేము ఆసియ ప్రాంతంలో అనుభవించిన కష్టాలు
మీకు చెప్పకుండా ఉండ లేము. మాకు అక్కడ తీవ్ర
మైన కష్టాలు కలిగాయి. అవి మేము మోయలేనంతగా
ఉండినవి. జీవిస్తామనే ఆశ కూడా పోయింది. 9మా
మనస్సులకు మరణదండన పొందినట్లు అనిపించింది.
మమ్మల్ని మేము నమ్ముకో రాదని, చనిపోయిన
వాళ్ళను బ్రతికించే దేవుణ్ణి నమ్మాలని ఇలా జరిగింది.
10దేవుడు మమ్మల్ని ఆ ప్రమాదకరమైన చావునుండి
రక్షించాడు. ఇక ముందు కూడా రక్షిస్తాడు. మాకు
ఆయన పట్ల పూర్తిగా విశ్వాసం ఉంది. 11మీరు ప్రార్థించి
మాకు సహాయం చెయ్యాలి. ఎంతమంది ప్రార్థిస్తే
దేవుడు మాకు అంత సహాయం చేస్తాడు. దేవుడు
మాకు ఆ సహాయం చేసాక, అందరూ ఆయనకు
కృతజ్ఞతలు చెప్పుకొనే అవకాశం కలుగు తుంది.

పౌలు ఉద్దేశం మారుట

12మేము ఈ ప్రపంచంలో నిజాయితీగా, సదుద్దేశా
లతో జీవిస్తున్నాము. ముఖ్యంగా మీకోసం చేసినవి
సదుద్దేశంతో చేసాము. మేము చేసినవన్నీ దేవుని దయ
వల్ల సంభవించాయి. ఇది మానవ ప్రయత్నంవల్ల సంభ
వించ లేదు. ఇది నిజమని మా అంతరాత్మలు చెపుతు
న్నాయి. ఇది మేము గర్వించదగ్గ విషయం. 13మేము
మీరు చదవ కలిగింది, అర్థం చేసుకోగలిగింది మాత్రమే
వ్రాస్తున్నాము. 14మీరు మమ్మల్ని కొద్దిగా అర్థం చేసు
కొన్నారు. మున్ముందు పూర్తిగా అర్థం చేసుకొంటారని
ఆశిస్తున్నాను. యేసు ప్రభువు వచ్చిన రోజు, మీ
కారణంగా మేము గర్విస్తున్నట్లే, మా కారణంగా మీరు
గర్వించ కలుగుతారు.
15నాకు ఈ విషయంలో నమ్మకం ఉంది. కనుకనే
మీకు రెండుసార్లు లాభం కలగాలని నేను మొదట
మిమ్మల్ని దర్శించాలని అనుకొన్నాను. 16మాసిదోని
యకు వెళ్ళే ముందు, తిరిగి వచ్చేముందు మీ దగ్గరకు
రావాలనుకొన్నాను. అక్కడి నుండి నేను యూదయకు
వెళ్ళేటప్పుడు మీ నుండి సహాయం లభిస్తుందని ఆశిస్తు
న్నాను. 17నేను ఈ ఏర్పాట్లు ఆలోచించకుండా చేసా
నని అనుకొంటున్నారా? నేను అందరిలా ఒకసారి
'ఔనని' ఒకసారి 'కాదని' అనను.
18దేవుని సాక్షిగా చెపుతున్నాను. మీకు బోధించిన
విషయంలో "ఔను" "కాదు" అనే ప్రశ్నే లేదు. 19నేను,
సిల్వాను, తిమోతి, మీకు బోధించిన దేవుని కుమారు
డైన యేసు క్రీస్తు విషయం "ఔను" "కాదు" అని
అనలేదు. ఆయన అన్నివేళలా "ఔను" అని అన్నాడు.
20దేవుడు క్రీస్తునందు చేసిన ఎన్ని వాగ్దానాలైనను
"ఔను" అని అన్నట్లుగానే ఉన్నవి. అందువల్ల యేసు
క్రీస్తు ద్వారా మనము "ఆమేన్" అని అంటున్నాము.
ఇలా అని దేవునికి మహిమ కలిగిస్తున్నాము. 21దేవుడు

మనకు, అంటే మీకు, మాకు క్రీస్తు పట్ల ధృఢవిశ్వాసము ఉండేటట్లు చేస్తున్నాడు. మనకు అభిషేక మిచ్చిన వాడు దేవుడు. 22దేవుడు మనము తన వాళ్ళమన్న ముద్ర మనపై వేసాడు. తన ఆత్మను రానున్న దానికి హామీగా మన గుండెల్లో ఉంచాడు.

23నేను దైవసాక్షిగా చెపుతున్నాను. మిమ్మల్ని నొప్పించరాదని నా ఉద్దేశ్యం. కనుక నేను కొరింథుకు తిరిగి రాలేదు. 24మీ విశ్వాసము ద్వారా ధృఢంకాగలరు. కనుక మీరు ఏ విధంగా విశ్వసించాలో మేము చెప్పటం లేదు. మీ ఆనందం కోసం మీతో కలిసి పని చెయ్యాలని మా ఉద్దేశ్యము.

2 అందువల్ల నేను మళ్ళీ మీ దగ్గరకువచ్చి మిమ్మల్ని దుఃఖపెట్టరాదని నిర్ణయించుకొన్నాను. 2నేను మిమ్మల్ని దుఃఖపెడితే దుఃఖపడిన మీరు తప్ప నన్ను సంతోష పెట్టటానికి ఇతరులు ఎవరున్నారు? 3కనుక మీకా ఉత్తరం వ్రాసాను. నేను వచ్చినప్పుడు నన్ను సంతోషపెట్టాలనుకొన్న వాళ్ళు నాకు దుఃఖం కలిగించ రాదని నా ఉద్దేశ్యం. నేను ఆనందంగా ఉంటే మీరు కూడా ఆనందిస్తారని నాకు తెలుసు.

4దుఃఖంతో కన్నీళ్ళు కారుస్తూ, వేదన పడుతూ మీకా ఉత్తరం వ్రాసాను. మీకు దుఃఖం కలిగించాలని కాదు. మీ పట్ల నాకున్న ప్రేమను మీకు తెలియ చెయ్యాలని అలా వ్రాసాను.

తప్పు చేసిన వాణ్ణి క్షమించటం

5ఎవరైనా దుఃఖం కలిగించి ఉంటే, అతడు నాకు కాదు, మీకు దుఃఖం కలిగించాడు. అందరికీ కాకున్నా మీలో కొందరికన్నా దుఃఖం కలిగించాడు. అతని పట్ల కఠినంగా ప్రవర్తించటం నాకు యిష్టం లేదు. 6మీలో చాలా మంది అతణ్ణి శిక్షించారు. అతనికి ఆ శిక్ష చాలు. 7అతణ్ణి క్షమించి ఓదార్చండి. అలా చెయ్యకపోతే అతడు ఇంకా ఎక్కువ దుఃఖంలో మునిగిపోతాడు. 8అతని పట్ల మీకున్న ప్రేమను అతనికి తెలియ చెయ్యుమని వేడుకొంటున్నాను. 9మీరు పరీక్షకు నిలువగలరా లేదా అన్నది చూడాలని, దేవుని ఆజ్ఞల్ని అన్నివేళలా పాటిస్తారా లేదా అన్నది గమనించాలని, నేను మీకా ఉత్తరం వ్రాసాను. 10మీరు క్షమించిన వాళ్ళను నేనూ క్షమిస్తాను. నేను క్షమించింది, నిజానికి నేను క్షమించవలసింది ఏదైనా ఉండి ఉంటే అది మీకోసం క్రీస్తు అంగీకారంతో క్షమించాను. 11సైతాను కుట్రలు మనకు తెలియనివి కావు. వాడు మనల్ని మోసం చెయ్యరాదని ఇలా చేసాను.

క్రీస్తు ద్వారా విజయము

12నేను క్రీస్తు సందేశం ప్రకటించటానికి త్రోయకు వెళ్ళాను. నా కోసం ప్రభువు ఎన్నో అవకాశాలు కలిగించాడు. 13నా సోదరుడైన తీతు నాకు కనిపించ లేదు. కనుక నా మనస్సుకు శాంతి కలుగలేదు. వాళ్ళ నుండి సెలవు తీసుకొని మాసిదోనియకు వెళ్ళాను.

14దేవుడు, క్రీస్తు ద్వారా అన్ని వేళలా మనకు విజయం కలిగిస్తాడు. అందుకు మనము దేవునికి కృతజ్ఞతతో ఉందాము. క్రీస్తు యొక్క జ్ఞాన పరిమళాన్ని మా ద్వారా అన్ని చోట్లా ఆయన వెదజల్లాడు. 15రక్షింపబడే వాళ్ళకు, నాశనమవుతున్న వాళ్ళకు మనము క్రీస్తు పరిమళంగా ఉండేటట్లు దేవుడు మనల్ని ఉపయోగించాడు. 16మన పరిమళము ఒకరికి మరణము కలిగిస్తే మరొకరికి అది జీవాన్నిస్తుంది. ఇది చెయ్యటానికి ఎవరు అర్హులు? 17అనేకులు దైవ సందేశాన్ని సంతలో అమ్మే సరకులా అమ్ముతున్నారు. మేము అలాంటి వాళ్ళము కాదు. మేము క్రీస్తు సేవకులము. దేవుని సాక్షిగా చెపుతున్నాము. దేవుడే మమ్మల్ని పంపాడు.

క్రొత్త నిబంధన యొక్క సేవకులు

3 ఇలా మాట్లాడటం మమ్మల్ని మేము పొగడు కొంటున్నట్లు అనిపిస్తోందా? మీ నుండి మాకు పరిచయపత్రాలు కావాలా? లేక మీ దగ్గరకు వచ్చినప్పుడు యితరులవలే పరిచయ పత్రాలు తీసుకు రావాలా? 2మీరే మా పరిచయ పత్రం. మిమ్మల్ని గురించి మా హృదయాలపై వ్రాయబడి ఉంది. ఇది అందరికీ తెలుసు. దాన్ని అందరూ చదివారు. 3మీరు క్రీస్తును గురించి వ్రాసిన పత్రంలా స్పష్టంగా కనిపిస్తున్నారు. ఈ పత్రం సిరాతో కాక, సజీవమైన దేవుని ఆత్మతో వ్రాయబడింది. అది రాతి పలకపై కాక, మానవుల హృదయాలపై వ్రాయ బడింది. మీరు మా సేవా ఫలితం.

4మేము దేవుణ్ణి క్రీస్తు ద్వారా విశ్వసిస్తున్నాము. కనుక మాకానమ్మకం ఉంది. 5మేము చేస్తున్న కార్యాలు చేయగల సామర్థ్యం మాలో ఉందని చెప్పటం లేదు. ఆ శక్తి మాకు దేవుడు ప్రసాదించాడు. 6దేవుడు మేము క్రొత్త నిబంధనకు సేవకులుగా ఉండేటట్లు మాకు శక్తినిచ్చాడు. ఈ నిబంధన వ్రాత రూపంలో లేదు. అది దేవుని ఆత్మ రూపంలో ఉంది. వ్రాత రూపంలో ఉన్న నియమాలు మరణాన్ని కలిగిస్తాయి. కాని దేవుని ఆత్మ జీవాన్నిస్తాడు.

క్రొత్త నిబంధన యొక్క మహిమ

7రాతిపలకపై అక్షరాలతో చెక్కబడిన నియమాలను దేవుడు యిచ్చినప్పుడు, మోషే ముఖం మీద మహిమాప్రకాశం కనిపించింది. తదుపరి ఆ మహిమ తగ్గుతూ పొయింది. అయినా ఇశ్రాయేలు ప్రజలు అతని ముఖం చూడలేక పోయారు. చావును కలిగించే పాలనలో మహిమ అంత గొప్పగా ఉంటే, 8దేవుని ఆత్మనిచ్చే పాలనలో యింకెంత మహిమ ఉంటుందో ఆలోచించండి. 9శిక్షను కలిగించే పాలనలో అంత

మహిమ ఉంటే, నీతిని స్థాపించే పాలనలో యింకెంత మహిమ ఉంటుందో ఆలోచించండి. [10]ఇప్పుడు మనకు లభించిన గొప్ప మహిమతో పోలిస్తే, గతంలో ఉండిన ఆ మహిమకు ప్రకాశం లేదు. [11]నశించిపోతున్న ఆ మహిమకు అంత ప్రకాశం ఉంటే చిరకాలం ఉండే మహిమకు యింకెంత ప్రకాశం ఉంటుందో ఆలోచించండి.

[12]మాకు అంత నిరీక్షణ ఉంది కనుకనే మాలో యింత ధైర్యముంది. [13]తగ్గిపోతున్న తన ప్రకాశాన్ని ఇశ్రాయేలు ప్రజలు చూడరాదని మోషే తన ముఖానికి ముసుగు వేసుకొన్నాడు. మేము మోషే లాంటి వాళ్ళము కాదు. [14]వాళ్ళు అర్థం చేసుకోలేదు. ఈ నాటికీ వాళ్ళు పాత నిబంధన గ్రంథం చదివినప్పుడు వాళ్ళకు ముసుగు కనిపిస్తూవుంటుంది. దాన్ని ఎవ్వరూ తీయలేరు. క్రీస్తు మాత్రమే ఆ ముసుగు తీసి వేయగలడు. [15]ఈ నాటికీ మోషే గ్రంథాలు చదివినప్పుడు ఆ ముసుగు వాళ్ళ బుద్ధిని కప్పివేస్తుంది. [16]కాని ప్రభువు వైపుకు మళ్ళిన వాళ్ళ 'ముసుగు తీసివేయ బడింది.'* [17]ప్రభువే 'ఆత్మ'. ప్రభువు ఆత్మ ఎక్కడ ఉంటే అక్కడ స్వేచ్ఛ ఉంటుంది. [18]ముసుగు తీసివేయబడ్డ మా ముఖాల్లో ప్రభువు మహిమ ప్రకాశిస్తోంది. అది ఆత్మ అయినటు వంటి ప్రభువు నుండి వచ్చింది. అనంతమైన ఆ మహిమ మమ్మల్ని ప్రభువులా మారుస్తోంది.

మట్టి కుండలో సంపద

4 దేవుని అనుగ్రహం వల్ల మేము ఈ సేవ చేస్తున్నాము. కనుక ధైర్యం కోల్పోము. [2]నిజానికి అవమానం కలిగించే రహస్య మార్గాలను మేము వదిలివేసాము. మేము మోసాలు చెయ్యము. దైవసందేశాన్ని మార్చము. సత్యాన్ని అందరికీ స్పష్టంగా తెలియచేస్తాము. తద్వారా మేము ఎలాంటి వాళ్ళమో మేము దేవుని సమక్షంలో ఏ విధంగా జీవిస్తున్నామో ప్రజలు తెలుసుకున్నారు. [3]మేము చెప్పే దైవ సందేశం మూయబడితే నశించే వాళ్ళకు మాత్రమే అది మూయబడింది. [4]క్రీస్తు దేవుని ప్రతిరూపం. దైవ సందేశం ఆయన మహిమను ప్రకాశింప చేస్తుంది. దాన్ని చూడనీయకుండా ఈ యుగపుపాలకుడు* నమ్మని ప్రజల హృదయాలను గ్రుడ్డి చేసాడు. [5]మమ్మల్ని మేము ప్రకటించుకోము. యేసు క్రీస్తు ప్రభువని ప్రకటిస్తాము. యేసు కొరకు మేము మీ సేవకులమని ప్రకటిస్తాము. [6]"చీకటి నుండి వెలుగు ప్రకాశించనీ!"* అని అన్న దేవుడు తన వెలుగు మా హృదయాల్లో వెలిగించాడు. క్రీస్తు ముఖంలో దేవుని మహిమ ప్రకాశిస్తోంది. ఆ మహిమలో ఉన్న జ్ఞానాన్ని మాలో ప్రకాశింప చేసాడు.

[7]దేవుడు ఇచ్చిన ఈ ఐశ్వర్యం మామూలు మట్టికుండల్లో దాగివుంది. మేమే ఆ కుండలము. దీని వల్ల ఈ శక్తి మాది కాదని, దేవునిదని స్పష్టంగా తెలుస్తోంది. [8]మా చుట్టూ కష్టాలు ఉన్నాయి. కాని మేము ఆ కష్టాలకు నలిగిపోలేదు. మాకు అవమానాలు కలిగాయి. కాని మేము వాటివల్ల దిగులుపడలేదు. [9]మేము హింసించబడుతున్నాము కాని, మేము దిక్కులేని వాళ్ళము కాము. మేము క్రింద పడ్డాము కాని నశించి పోలేదు. [10]మేము అన్ని వేళలా యేసు మరణాన్ని మోసుకొని తిరుగుతూ ఉంటాము. 'ఆయన' జీవితం మా జీవితాల ద్వారా వ్యక్తం కావాలని మా ఉద్దేశ్యం. [11]బ్రతికి ఉన్న మేము యేసుకోసం మా జీవితాలను మరణానికి అప్పగిస్తూ ఉంటాము. ఆయన జీవితం మా భౌతిక దేహాల్లో వ్యక్తం కావాలని మా ఉద్దేశ్యం. [12]కనుక ఆయన మరణం మాలో పనిచేస్తోంది. ఆయన జీవితం మీలో పని చేస్తోంది.

[13]లేఖనాల్లో, "నేను విశ్వసించాను. కనుక మాట్లాడుతున్నాను"* అని వ్రాయబడివుంది. మేము కూడా అదే విధంగా విశ్వసించాము. కనుక మాట్లాడుతున్నాము. [14]ఎందుకంటే, చనిపోయిన యేసు ప్రభువును బ్రతికించిన వాడు, ఆయనతో సహా మమ్మల్ని కూడా బ్రతికిస్తాడని మాకు తెలుసు. ఆ విధంగా మమ్ములను కూడా లేపి, మీతో సహా మమ్మల్ని కూడా దేవుని సమక్షంలో నిలబెడతాడు. [15]ఇవన్నీ మీ కోసమే జరుగుతున్నాయి. దైవానుగ్రహం ప్రజల్లో వ్యాపిస్తూ పోవాలనీ, దేవుని మహిమ నిమిత్తమై ప్రజలు అర్పించే కృతజ్ఞతలు పెరుగుతూ పోవాలని యిందులోని ఉద్దేశ్యం.

[16]కనుక మేము అధైర్యపడము. భౌతికంగా మేము క్షీణించిపోతున్నా, మా ఆంతర్యం ప్రతి రోజూ శక్తి పొందుతూ ఉంది. [17]క్షణికమైన మా మామూలు కష్టాలు మా కోసం శాశ్వతమైన మహిమను కలిగిస్తున్నవి. మనము పొందుతున్న మహిమతో, అనుభవింపనున్న కష్టాలను పోలిస్తే ఈ కష్టాలు లెక్కింపతగినవి కావు. [18]అందువల్ల కనిపించేవాటిపై మా దృష్టి ఉంచక కనిపించని వాటిపై మా దృష్టి కేంద్రీకరిస్తున్నాము. కనిపించేది క్షణికము. కనిపించనిది అనంతము.

పరలోకంలో నివాసం

5 భూలోక నివాసులమైన మనము నివసిస్తున్న ఈ గుడారం, అంటే మన శరీరం నశిస్తే, పరలోకంలో మనము నివసించటానికి ఒక భవనం ఉంది. దాన్ని మానవుడు నిర్మించలేదు. శాశ్వతమైన ఆ భవనాన్ని దేవుడే నిర్మించాడు. [2]పరలోకపు గుడారాన్ని ధరిం

ముసుగు ... బడింది నిర్గమ. 34:34.

పాలకుడు లేక సాతానుడు.

చీకటి ... ప్రకాశించనీ ఆది. 1:3.

నేను ... మాట్లాడుతున్నాను కీర్తన. 116:10.

చాలని ఆశిస్తూ మనము ఇంకా మూల్గుతూ ఉన్నాము.
3మనము ఆ శరీరాన్ని ధరించాక మనకు నగ్నత
ఉండదు. 4ఈ గుడారంలో నివసిస్తున్నంత కాలం మనం
పెద్ద భారంతో మూల్గుతూ ఉంటాము. ఈ భౌతిక
శరీరాన్ని ధరించిన మనము ఈ జీవితం యొక్క
అంతంలో పరలోకపు శరీరాన్ని ధరించుకొంటాము.
5ఆ శరీరాన్ని ధరించ టానికి దేవుడు మనల్ని సిద్ధం
చేసాడు. దానికి హామీగా తన ఆత్మను మనకు ఇచ్చాడు.
6అందువల్ల మనము ఈ శరీరంలో నివాసమున్నంత
కాలము ప్రభువుకు దూరంగా ఉన్నామని మనకు ఖండి
తంగా తెలుసు. 7మనము దృష్టి ఉండటం వల్ల జీవిం
చటం లేదు. విశ్వాసం ఉండటం వల్ల జీవిస్తున్నాము.
8మనమీశరీరానికి దూరమై, ప్రభువుతో నివసించాలని
కోరుకొంటున్నాము. మనకు ఆ ధైర్యం ఉంది. 9అందు
వల్ల మనమీ శరీరంలో నివసిస్తున్నా లేక దానికి దూరంగా
ఉన్నా ఆయన్ని ఆనంద పరచటమే మన ఉద్దేశ్యం.
10ఎందుకంటే మన మంతా క్రీస్తు సింహాసనం ముందు
నిలబడవలసి వస్తుంది. అప్పుడు, ఈ శరీరంలో మన
ముండగా చేసిన మంచికి, చెడుకు తగిన విధంగా ప్రతి
ఒక్కడూ ప్రతిఫలం పొందుతాడు.

దేవునితో సమాధానము

11కనుక ప్రభువుకు భయపడుట అంటే ఏమిటో
స్పష్టంగా తెలుస్తోంది. కనుక ఆయన సందేశాన్ని అంగీ
కరించుమని ఇతరులను కూడా ఒత్తిడి చేస్తాము. మా
గురించి దేవునికి బాగా తెలుసు. మీ హృదయాలకు
కూడా ఈ విషయం తెలుసునని నా విశ్వాసం. 12మా
గురించి మేము చెప్పుకోవాలని లేదు. మా విషయంలో
గర్వించటానికి మీకు అవకాశం యిస్తున్నాము. అప్పుడు
మీరు మనిషి గుణాన్ని కాక, అతని వేషం చూసి పొగిడే
వాళ్ళకు, సమాధానం చెప్పగలుగుతారు. 13మాకు మతి
పోయిందా? ఔను, అది దేవుని కోసం పోయింది.
మాకు మతి ఉందా? ఔను అది మీకోసం ఉంది.
14క్రీస్తు ప్రేమ మమ్మల్ని బలవంతము చేస్తుంది. ఎందు
కంటే ప్రజల కోసం ఆయన మరణించాడు. అందువల్ల
అందరూ ఆయన మరణంలో భాగం పంచుకొన్నారు.
ఇది మనకు తెలుసు. 15ఆయన అందరి కోసం మరణిం
చాడు. కనుక జీవిస్తున్న వాళ్ళు యిక మీదట తమ
కోసం జీవించరాదు. మరణించి ప్రజలకోసం మళ్ళీ
బ్రతికింపబడిన వాని కోసం జీవించాలి. 16ఇక నుండి
మేము ఎవ్వరినీ లౌకికంగా పరిగణించము. ఒకప్పుడు
మనం క్రీస్తును లౌకికంగా పరిగణించాము, గాని ఇప్పుడు
అలా కాదు. ఆయన్ని గురించి మా అభిప్రాయం
మారిపోయింది. 17క్రీస్తులో ఐక్యత పొందినవాడు క్రొత్త
జీవితం పొందుతాడు. పాత జీవితం పోయి క్రొత్త
జీవితం వస్తుంది. 18ఇదంతా దేవుడు చేసాడు. శత్రువు
లుగా ఉన్న మనల్ని క్రీస్తు ద్వారా తన మిత్రులుగా
చేసుకొన్నాడు. ఇతరులను కూడా తన మిత్రులుగా
చేసే బాధ్యత మనపై ఉంచాడు. 19క్రీస్తు ద్వారా దేవుడు
అందరినీ తన మిత్రులుగా చేసుకొనుచు న్నాడన్నదే
మా సందేశం. దేవుడు ప్రజలు చేసిన పాపాలను క్షమి
స్తాడు. వాళ్ళను తన మిత్రులుగా ఏ విధంగా చేసుకొంటా
డన్న సందేశం చెప్పాడు. 20మేము క్రీస్తు రాయబా
రులం. దేవుడే మా ద్వారా ఈ విజ్ఞప్తి చేస్తున్న విషయం
గ్రహించండి. క్రీస్తు పక్షాన దేవునితో సమాధాన
పడుమని మిమ్మల్ని వేడుకొంటున్నాము. 21క్రీస్తు
పాపం చెయ్యలేదు. కాని మనకోసం దేవుడు ఆయన్ని
పాపంగా చేసాడు. మనం క్రీస్తులో ఐక్యత పొంది దేవుని
దృష్టిలో నీతిమంతులంగా ఉండాలని ఇలా చేసాడు.

6 దేవునితో సహపనివారంగా మేము, దైవాను
గ్రహాన్ని వృథా చేసుకోవద్దని మిమ్మల్ని వేడు
కొంటున్నాము. 2ఎందుకంటే, దేవుడే ఈ విధంగా
అన్నాడు:

> "నేను సరియైన సమయానికి మీ మనవి
> విన్నాను. రక్షించే రోజున మీకు సహాయం
> చేసాను."
>
> *యెషయా 49:8*

నేను చెప్పేదేమిటంటే, దేవుడు అనుగ్రహించే
సమయం ఇదే. రక్షించే రోజు ఈ దినమే.

పౌలు యొక్క కష్టాలు

3మేము చేసే సేవ చెడుపేరు పొందరాదని, మేము
ఎవరి దారికీ ఆటంకాలు కలిగించము. 4దానికి మారుగా
మేము అన్ని విషయాలలో దేవుని సేవకులమని
రుజువు చేసుకొంటున్నాము. ఆ గొప్ప సహనం మాకు
కష్టాలు, దుఃఖాలు, అవసరాలు కలిగినప్పుడు, 5దెబ్బలు
తిన్నప్పుడు, చెరసాలలో పడినప్పుడు, ప్రజలు ఎదురు
తిరిగినప్పుడు, నిద్రాహారాలు లేక కష్టపడి పని చేసిన
ప్పుడు, 6నిష్కల్మషంగా ఉండటంలో, యితర్లను అర్థం
చేసుకోవటంలో, సహనం, దయ చూపటంలో, పరిశు
ద్ధాత్మ విషయంలో, నిజమైన ప్రేమ వ్యక్తం చేయ
టంలో, 7సత్యంగా మాట్లాడటంలో, దేవుని శక్తి విష
యంలో, కుడిఎడమ చేతుల్లో ఉన్న నీతి ఆయుధాల
విషయంలో, 8కీర్తి వచ్చినా, అవమానాలు కలిగినా,
పొగడ్తలు వచ్చినా, నిందలు కలిగినా, సత్యవంతులన్నా,
మోసగాళ్ళన్నా, 9మేము తెలిసినా మమ్మల్ని తెలియని
వాళ్ళుగా చూసినప్పుడు, చనిపోవు చున్నను చనిపోని
వారిగా ఉన్నప్పుడు, కొట్టబడినా, చంపబడకుండా
ఉన్నప్పుడు, 10దుఃఖంతో ఉన్నా ఆనందంగా ఉన్న
ప్పుడు, దరిద్రులమైనా యితరులను ధనవంతులుగా
చేస్తున్నప్పుడు, మా దగ్గర ఏమీ లేకున్నా అన్నీ

ఉన్నాయన్నట్టుగా వున్నప్పుడు మేము దేవుని సేవకులంగా రుజువు చేసుకొంటున్నాం.

11కొరింథులోని ప్రజలారా! మేము మీతో దాచకుండా మాట్లాడి మిమ్మల్ని హృదయ పూర్వకంగా అంగీకరించాము. 12మేము మా ప్రేమ దాచకుండా మీకు చూపాము. కాని మీరు మీ ప్రేమ మాకివ్వకుండా దాస్తున్నారు. 13నేను మిమ్మల్ని నా బిడ్డలుగా భావించి మాట్లాడుతున్నాను. మేము మిమ్మల్ని హృదయ పూర్వకంగా అంగీకరించినట్లే, మమ్మల్ని మీరు హృదయపూర్వకంగా అంగీకరించండి.

అవిశ్వాసులతో కలిసిపోకండి

14అవిశ్వాసులతో అంటిపెట్టుకోకండి. నీతికి, దుర్మార్గతకు పొత్తు ఏ విధంగా కుదురుతుంది? వెలుగుకూ, చీకటికి ఏమి సహవాసము? 15క్రీస్తుకు, బెలియాలుకు మధ్య సంబంధము ఎలా ఉంటుంది? విశ్వాసం ఉన్న వానికి, విశ్వాసం లేని వానికి మధ్య స్నేహం ఎలా కుదురుతుంది? 16దేవుని ఆలయానికి, విగ్రహాలకు ఒడంబడిక ఎలా ఉంటుంది? మనం జీవంతో ఉన్న దేవునికి ఆలయంగా ఉన్నాము. దేవుడు ఈ విధంగా అన్నాడు:

> "నేను వాళ్ళ మధ్య నడుస్తూ వాళ్ళతో జీవిస్తాను. వాళ్ళు నా ప్రజగా, నేను వాళ్ళ దేవునిగా ఉంటాము."
>
> *లేవీ. 26:11-12*

> 17 "కాబట్టి వాళ్ళను వదిలి వేరుగా ఉండండి. అపవిత్రమైన దానికి దూరంగా ఉంటే నిన్ను స్వీకరిస్తాను అని ప్రభువు అన్నాడు."
>
> *యెషయా 52:11*

> 18 "నేను మీకు తండ్రిగా ఉంటాను. మీరు నాకు కుమారులుగా, కుమార్తెలుగా ఉంటారు అని సర్వశక్తిసంపన్నుడైన ప్రభువు అంటున్నాడు."
>
> *2 సమూ. 7:14; 7:8*

7 మిత్రులారా! మనకు ఈ వాగ్దానాలు వున్నాయి. కనుక మన దేహాలకు, మన ఆత్మలకు కలిగిన మలినాన్ని కడిగి పరిశుద్ధమౌదాం. మనకు దేవునిపట్ల భయ భక్తులు ఉన్నాయి. కనుక పరిపూర్ణత పొందటానికి ప్రయత్నం చేద్దాం.

పౌలు యొక్క సంతోషం

2మీ హృదయాల్లో మాకు స్థానం ఇవ్వండి. మేము ఎవ్వరికీ అన్యాయం చేయలేదు. ఎవ్వరినీ తప్పుదారి పట్టించలేదు. మా స్వలాభానికి ఎవ్వరినీ దోచుకోలేదు. 3మిమ్మల్ని నిందించాలని ఇలా అనటం లేదు. మా హృదయాల్లో మీకు ఎలాంటి స్థానం ఉందో మీకు ముందే చెప్పాను. మేము మీతో కలిసి జీవించటానికి, మరణించటానికి కూడా సిద్ధంగా ఉన్నాము. 4మీ పట్ల నాకు సంపూర్ణ నమ్మకం ఉంది. మీ విషయంలో నేను గర్విస్తూంటాను. మీ ప్రోత్సాహం వల్ల మేము మా కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కొంటున్నాము. నాకు చాలా ఆనందంగా ఉంది.

5మేము మాసిదోనియ దేశానికి వచ్చినప్పటినుండి మా ఈ దేహాలకు విశ్రాంతి లేదు. ప్రతిచోటా మమ్మల్ని కష్టపెట్టారు. బయట ఆందోళనలు, లోపల భయాలు. 6కాని క్రుంగిన మనస్సులకు శాంతిని కలిగించే దేవుడు తీతును పంపి మాకు సహాయం చేసాడు. 7అతడు రావటం వల్ల మాత్రమే కాకుండా మీరతనికి చేసిన సహాయాన్ని గురించీ, ఆదరణను గురించీ అతడు చెప్పటం వల్ల మాకు ఆనందం కలిగింది. అతడు మీ కోరికను గురించి, మీ దుఃఖాన్ని గురించి, మీరు నా పట్ల చూపిన అభిమానాన్ని గురించీ చెప్పాడు. దానివల్ల ఇంకా ఎక్కువ ఆనందపడ్డాను.

8నా లేఖ మీకు దుఃఖం కలిగించినా, అది వ్రాసినందుకు నేను బాధ చెందటం లేదు. అది మీకు కొంత దుఃఖం కలిగించిందని నాకు తెలుసు. అది నాకు కూడా కొంత దుఃఖం కలిగించింది. అయినా అది కొంచెం సేపు మాత్రమే. 9కాని యిప్పుడు నాకు ఆనందంగా ఉంది. మీకు దుఃఖం కలిగించానని కాదు, మీ దుఃఖం మారుమనస్సుకు నడిపింది. దేవుని చిత్తానుసారంగా మీరు దుఃఖపడ్డారు. గాని మేము మీకు ఏ హానీ కలిగించలేదు. 10దేవుడు కలిగించిన దుఃఖం, మారుమనస్సు పొందేటట్లు చేసి రక్షణకు దారితీస్తుంది. దాని వల్ల నష్టం కలుగదు. కాని ఈ ప్రపంచం కలిగించే దుఃఖం మరణానికి దారితీస్తుంది. 11దేవుడు కలిగించిన దుఃఖం వల్ల మీలో కలిగిన మార్పుల్ని గమనించండి. మీలో ఎంత నిజాయితీ కలిగిందో చూడండి. నిర్దోషులని నిరూపించుకోవటానికి మీరు ఎంత ఉత్సాహంతో ఉన్నారో గమనించండి. ఎంత ఆందోళన కలిగిందో గమనించండి. మీ అభిమానం ఎంతగా అభివృద్ధి చెందిందో గమనించండి. మీ విశ్వాసం ఎంతగా పెరిగిందో, న్యాయం చేకూర్చాలనే ఆత్రుత ఎంతగా కలిగిందో గమనించండి. మీరు ఈ సమస్యవల్ల కలిగిన ప్రతీ నిందనుండి తప్పించుకొన్నారు. 12కనుక నేనా ఉత్తరం మీలో అన్యాయం చేసిన వానికొరకు గాని, ఆ అన్యాయానికి గురి అయిన వానికొరకు గాని, వ్రాయలేదు. దేవుని సాక్షిగా చెపుతున్నాను–మీరు కనబరుస్తున్న అభిమానాన్ని, మీరు చూడగలగాలని వ్రాసాను. 13అది మాకు ప్రోత్సాహం కలిగించింది. మా ప్రోత్సాహంతో పాటు, తీతు యొక్క ఆనందాన్ని చూసి

మాకు ఇంకా ఎక్కువ ఆనందం కలిగింది. మీరు అతని
మనస్సుకు శాంతి చేకూర్చారు. 14నేను మిమ్మల్ని
అతని ముందు పొగిడాను. మీరు నా మాట నిలబెట్టారు.
మేము మీతో ఎప్పుడూ సత్యం మాట్లాడాము.
మిమ్మల్ని పొగుడుతూ తీతునకు చెప్పినవి కూడా
సత్యమని మీరు రుజువు చేసారు. 15మీరు అతణ్ణి విధే
యతతో, భయంతో, వణుకుతూ ఆహ్వానించారు.
ఆ విషయం అతడు జ్ఞాపకం చేసుకొని మీ పట్ల ఉన్న
వాత్సల్యాన్ని పెంచుకొన్నాడు. 16నేను మిమ్మల్ని
సంపూర్ణంగా విశ్వసించగలను. అందుకు నాకు
ఆనందంగా ఉంది.

చందాలు సేకరించటం

8 సోదరులారా! మాసిదోనియ దేశంలోని సంఘాల
పట్ల దేవుడు చూపిన అనుగ్రహాన్ని గురించి మీకు
తెలపాలని మా అభిప్రాయం. 2వాళ్ళ కష్టాలు వాళ్ళను
తీవ్రంగా పరీక్షించాయి. వాళ్ళు చాలా పేదరికం అనుభ
వించారు. అయినా వాళ్ళలో చాలా ఆనందం కలిగి,
వాళ్ళు యివ్వటంలో మిక్కిలి ఔదార్యం చూపారు.
3వాళ్ళు యివ్వగలిగింది స్వయంగా యిచ్చారు. అంతే
కాదు, తాము యివ్వగలిగినదానికన్నా ఇంకా ఎక్కువే
యిచ్చారని నేను ఖచ్చితంగా చెప్పగలను. 4విశ్వాసులైన
వారికి చేసే సహాయంలో తాము కూడా చేరుతామని
వాళ్ళు మమ్మల్ని ప్రాధేయపడ్డారు.
5మేము ఆశించినంతగా చేయలేదు. అయినా
వాళ్ళు మొదట తమను తాము ప్రభువుకు అర్పించు
కొన్నారు. తర్వాత దేవుని చిత్తాను సారంగా మాకును
అప్పగించుకున్నారు. 6ఈ కార్యాన్ని ప్రారంభించిన
తీతును దీన్ని కొనసాగించుమని వేడుకొన్నాము. మీరు
చేయాలనుకొన్న ఈ సేవాకార్యాన్ని అతడు పూర్తి
చేసాడు. 7మీరు విశ్వాసంలో, మాటలో, జ్ఞానంలో,
సంపూర్ణ ఆసక్తిలో, మా పట్ల వ్యక్తపరుస్తున్న ప్రేమలో
అందరినీ మించి పోయారు. మీ దాతృత్వంలో కూడా
అందరినీ మించిపోవాలని మిమ్మల్ని అడుగుతున్నాను.
8నేను మీకు ఆజ్ఞాపించటం లేదు. ఇతరులు
చేస్తున్న సేవతో మీ ప్రేమను పోల్చి చూడాలని ఉంది.
మీ ప్రేమ ఎంత నిజమైందో చూడాలని ఉంది. 9మన
యేసు క్రీస్తు ప్రభువు అనుగ్రహం ఎంత గొప్పదో
మీకు తెలుసు. ఆయన ఐశ్వర్యవంతుడైనా మీ కొరకు
పేదవాడయ్యాడు. ఆయన పేదరికం వల్ల మీరు ఐశర్య
వంతులు కావాలని ఆ విధంగా చేసాడు.
10ఈ విషయంలో మీకు ఏది మంచిదో అది
చెబుతాను. పోయిన సంవత్సరం మీరు అందరికన్నా
ఎక్కువగా యివ్వటమే కాకుండా అలాంటి ఉద్దేశ్యం
ఉన్న వాళ్ళలో మీరే ప్రథములు. 11కార్యాన్ని మొదలు
పెట్టటంలో చూపిన ఆసక్తి దాన్ని పూర్తి చెయ్యటంలో
కూడా చూపండి. మీ శక్త్యానుసారం చెయ్యండి. 12మీకు
యివ్వాలనే ఆసక్తి ఉంటే దేవుడు దాన్ని అంగీకరిస్తాడు.
మీ దగ్గర లేని దాన్ని బట్టి కాకుండా ఉన్నదాన్ని బట్టి
మీరిచ్చింది అంగీకరిస్తాడు. 13మీ మీద భారం మోపి
యితరుల భారం తగ్గించాలని కాదు కాని అందరికీ
సమానంగా ఉండవలెనని నా ఉద్దేశ్యం. 14ప్రస్తుతం మీ
దగ్గర అన్నీ సమృద్ధిగా ఉన్నాయి. కనుక అవసరమున్న
వాళ్ళకు మీరు సహాయం చెయ్యటం సమంజసమే.
అలా చేస్తే మీకు అవసరంవున్నప్పుడు వాళ్ళు
సహాయం చేస్తారు. అప్పుడు సమంజసంగా ఉంటుంది.
15లేఖనాల్లో ఈ విధంగా వ్రాసారు:

> “ఎక్కువ కూడబెట్టిన వాని దగ్గర ఎక్కువ
> లేదు. తక్కువ కూడబెట్టిన వాని దగ్గర
> తక్కువలేదు.”
>
> *నిర్గమ. 16:18*

తీతును కొరింథుకు పంపటం

16మీపట్ల నాకున్న చింతనే, దేవుడు తీతు హృద
యంలో కూడా పెట్టాడు. అందుకు నేను దేవునికి
కృతజ్ఞుణ్ణి. 17తీతు మా నివేదన అంగీకరించాడు. అంతే
కాక, చాలా ఉత్సాహంతో స్వయంగా మీ దగ్గరకు వస్తు
న్నాడు. 18అతని వెంట యింకొక సోదరుణ్ణి పంపుతు
న్నాము. ఈ సోదరుడు సువార్త ప్రకటించి చేసిన
సేవను అన్ని సంఘాలు అభినందిస్తున్నాయి. 19పైగా,
అతడు మా వెంట ఉండి, మాతో సహా ఈ కానుకను
తీసుకు వెళ్ళాలని సంఘాలు అతణ్ణి ఎన్నుకొన్నాయి.
మేమీకానుక ప్రభువు మహిమ కోసం తీసుకు వెళ్తు
న్నాము. సహాయం చేయాలన్న మా ఉత్సాహాన్ని
చూపాలని మా ఉద్దేశ్యం.
20ఈ గొప్ప విరాళాలు విమర్శకు గురి కాకుండా
జాగ్రత్తగా యిస్తాము. 21ప్రభువు దృష్టిలోనే కాకుండా
ప్రజల దృష్టిలో కూడా ఏది ధర్మమో అది చెయ్యాలని
మేము శ్రద్ధతో కష్టపడుతున్నాము.
22అందువల్ల మా సోదరుణ్ణి కూడా వాళ్ళతో
పంపుతున్నాము. ఇతన్ని మేము చాలాసార్లు పరీ
క్షించాము. సేవ చెయ్యాలనే ఉత్సాహం అతనిలో
ఉన్నట్లు గ్రహించాము. ఇక అతనికి మీపట్ల సంపూర్ణ
మైన విశ్వాసం ఉండటంవల్ల అతని ఉత్సాహం ఇంకా
ఎక్కువైంది.
23ఇక తీతు విషయమా! అతడు నేను మీకోసం
చేస్తున్న సేవలో భాగస్తుడు. నాతో కలిసి పని చేసే
వాడు. ఇక మేము పంపిన సోదరులు, సంఘాల ప్రతి
నిధులు, క్రీస్తుకు గౌరవం కలిగించే వాళ్ళు. 24అందు
వల్ల, మీకు ప్రేమ ఉన్నట్లు వాళ్ళకు రుజువు చెయ్యండి.
మేము మీ విషయంలో ఎందుకు గర్విస్తున్నామో
వాళ్ళకు చూపండి. అలా చెయ్యటం వల్ల సంఘాలన్నీ
దీన్ని గమనిస్తాయి.

9 భక్తులకు చేయవలసిన సహాయాన్ని గురించి
నేను మీకు వ్రాయవలసిన అవసరం లేదు.
2సహాయం చెయ్యాలనే ఉత్సాహం మీలో ఉన్నట్లు
నాకు తెలుసు. అకయలో ఉన్న మీరు, పోయిన
సంవత్సరం నుండి యివ్వటానికి సిద్దంగా ఉన్నారని
మాసిదోనియా ప్రజలకు నేను గర్వంగా చెప్పాను.
మీ ఉత్సాహం వాళ్ళలో చాలా మందిని ప్రోత్సాహ
పరిచింది. వాళ్ళు కార్యానిర్వహణకు పూనుకొన్నారు.
3ఈ విషయంలో మేము మిమ్మల్ని గురించి పొగు
డుతూ చెప్పిన మాటలు వ్యర్థం కాకూడదని నా
ఉద్దేశ్యం. మీరు సహాయం చెయ్యటానికి సిద్ధంగా ఉంటా
రని నాకు తెలుసు. కనుక సోదరుల్ని పంపుతున్నాను.
4ఒక వేళ మాసిదోనియ వాళ్ళు నాతో వచ్చి మీరు
సిద్ధంగా లేరని తెలుసుకొంటే, మీకే కాక, మీపై యింత
నమ్మకం ఉన్న మాకు కూడా అవమానం కలుగు
తుంది. 5కనుక సోదరుల్ని ముందే మీ దగ్గరకు పంపటం
అవసరం అనిపించింది. వాళ్ళు వచ్చి మీరు ధారాళంగా
వాగ్దానం చేసిన విరాళాన్ని ప్రోగుచేస్తారు. అలా చేస్తే
మేము వచ్చినప్పుడు ఆ కానుక సిద్ధంగా ఉంటుంది.
అప్పుడు ఆ కానుక అయిష్టంగా కాక, ఆనందంగా
యిచ్చినట్లు అందరికీ తెలుస్తుంది.

సమృద్ధిగా విత్తనం నాటటం

6కొంచెముగా విత్తేవాడు కొద్ది పంటను మాత్రమే
పొందుతాడు. అదే విధంగా ఎక్కువగా విత్తేవానికి
పంటకూడా ఎక్కువగా లభిస్తుంది. మీరిది జ్ఞాపకం
ఉంచుకొండి. 7ఆనందంగా యిచ్చే వాణ్ణి దేవుడు ప్రేమి
స్తాడు. కనుక ప్రతి ఒక్కడూ గొణుక్కోకుండా
యివ్వాలి. ఒకరి బలవంతంతో కాకుండా తాను
స్వయంగా నిర్ణయించుకొని యివ్వాలి. 8అప్పుడు
దేవుడు మీకవసరమున్న దాని కన్నా ఎక్కువే యిస్తాడు.
మీకు అవసరమున్నవన్నీ అన్ని వేళలా మీకు లభించే
టట్లు చెయ్యటమే కాకుండా సత్కార్యాలు చెయ్య
టానికి కావలసినవి సమృద్ధిగా యిస్తాడు. 9దీన్ని గురించి
లేఖనాల్లో ఇలా వ్రాసారు:

> "అతడు పేదలకు ధారాళంగా యిచ్చాడు
> అతని నీతి చిరకాలం ఉంటుంది."
> *కీర్తన 112:9*

10రైతుకు విత్తనాలు, తినటానికి ఆహారము యిచ్చే
దేవుడే మీ పంటను సమృద్ధిగా పండించటానికి కావల
సిన విత్తనాలు యిస్తాడు. తద్వారా మీ నీతికి ఫలం
కలిగిస్తాడు. 11మీరు అన్ని విషయాల్లో ధారాళంగా ఉండే
టట్లు మీకు సకల ఐశ్వర్యాలు యిస్తాడు. మా ద్వారా
మీరిచ్చిన విరాళాలు తీసుకొని విశ్వాసులు దేవునికి
కృతజ్ఞతలు చెపుతారు. 12మీరు చేసిన సహాయం
విశ్వాసుల అవసరాలను తీరుస్తుంది. అంతే కాక, వాళ్ళు
దేవుణ్ణి అన్నివేళలా స్తుతించేటట్లు చేస్తుంది. 13మీరు
ఈ సేవ చేసి మీ విశ్వాసాన్ని నిరూపించుకున్నారు.
క్రీస్తు సువార్తను అంగీకరించారు. దాన్ని విధేయతతో
పాటించారు. మీకున్న దాన్ని వాళ్ళతో మాత్రమే కాక,
అందరితో ధారాళంగా పంచుకొన్నారు. ఇది చూసి
ప్రజలు దేవుణ్ణి స్తుతిస్తారు. 14దేవుడు మీపై యింత
కరుణ చూపినందుకు, వాళ్ళు ప్రార్థించినప్పుడు మన
సారా మిమ్మల్ని ప్రేమతో తలచుకుంటారు. 15దేవుడు
యిచ్చిన వర్ణనాతీతమైన ఆ కానుకకు మనము ఆయ
నకు కృతజ్ఞతతో ఉందాము.

పౌలు తనను సమర్థించుకోవటం

10 క్రీస్తులో ఉన్న సాత్వికం పేరిట, దయ పేరిట
మిమ్మల్ని వేడుకొంటున్నాను. కొందరు నేను
మీ సమక్షంలో ఉన్నప్పుడు నాలో ధైర్యం ఉండదని,
మీకు దూరంగా ఉన్నప్పుడు నాలో ధైర్యముంటుందని
అంటున్నారు. 2నేను మీ దగ్గరకు వచ్చినప్పుడు
ధైర్యంగా మాట్లాడవలసిన అవసరం లేదు. మేము లౌకి
కంగా జీవిస్తున్నామని అనుకొనేవాళ్ళతో కూడా
ధైర్యంగా మాట్లాడనవసరం లేదు. 3మేము ఈ ప్రపం
చంలో జీవిస్తున్నా, ఈ ప్రపంచంలో ఉన్నవాళ్ళు
యుద్ధం చేసినట్లు మేము చెయ్యము. 4మేము ఉపయో
గించే ఆయుధాలు ఈ ప్రపంచంలోని వాళ్ళు ఉపయో
గించేవి కావు. కాని శత్రువుల కోటలను పడగొట్టగల
దైవికమైన శక్తి మా ఆయుధాల్లో ఉంది. 5మేము దేవుని
జ్ఞానాన్ని ఎదిరించే తర్కాలను, డాంబిక వాదాలను
ఓడించి పడగొడతాము. ప్రతి భావాన్ని బంధించి
అందరినీ క్రీస్తుకు విధేయులు అయ్యేటట్లు చేస్తాము.
6మిమ్మల్నందర్నీ విధేయులుగా చేసాక అవిధేయతతో
ఉన్న ప్రతి సంఘటనను శిక్షించటానికి సిద్ధంగా
ఉంటాము.

7మీరు పైకి కనిపించే వాటిని మాత్రమే చూస్తు
న్నారు. తాను క్రీస్తుకు చెందినవాణ్ణని విశ్వ సించిన
వాడు, తాను ఏ విధంగా క్రీస్తుకు చెందాడో మేము
అతనిలాగే క్రీస్తుకు చెందిన వాళ్ళమని గమనించాలి.
8మిమ్మల్ని నాశనం చెయ్యటానికి కాకుండా అభివృద్ధి
పరచటానికి ప్రభువు మాకు అధికార మిచ్చాడు. దాన్ని
గురించి నేను గొప్పలు చెప్పు కోవటానికి సిగ్గుపడను.
9నా లేఖల ద్వారా మిమ్మల్ని భయపెట్టాలని ప్రయ
త్నించటం లేదు. మీరు అలా అనుకోకండి. 10ఎందు
కంటే కొందరు, "అతని లేఖలు బలంగా, ముఖ్యమైనవిగా
కనిపిస్తాయి. కాని మనిషిని ఎదురుగా ఉన్నప్పుడు
చూస్తే బలహీనంగా ఉంటాడు. మాటలు నిస్సారంగా
ఉంటాయి" అని అంటారు. 11వాళ్ళు మేము దూరంగా
వుండి లేఖల్లో వ్రాసిన విధంగా సమక్షంలో ఉన్నప్పుడు
కూడా నడుచుకొంటామని గమనించాలి.

12ఆ ప్రగల్భాలు పలికే గుంపుతో పోల్చుకొనే ధైర్యం కూడా మాకు లేదు. మేము వాళ్ళతో పోల్చుకోము. తెలివిలేని వాళ్ళు తమ గొప్పతనాన్ని తామే కొల్చుకుంటూ, తమతో తమను పోల్చుకొంటారు. 13మేము యితర విషయాల్లో గొప్పలు చెప్పుకోము. కాని, దేవుడు మాకప్పగించిన విషయంలో గొప్పలు చెప్పుకోవటం మానము. ఆ విషయాలు మీకు కూడా చెప్పాము. 14మేము మా హద్దులు మీరిపోవటం లేదు. మీరు ఆ హద్దుల్లో ఉన్నారు కనుక మేము క్రీస్తు సువార్త తీసుకొని మీ దగ్గరకు వచ్చాము. మేము మా హద్దులు మీరలేదు. 15లేక మేము యితరులు చేసిన కార్యాల్ని గొప్పగా చెప్పి మా హద్దులు దాటిపోలేదు. మీ విశ్వాసం అభివృద్ధి చెందుతుందని మాకు నమ్మకం ఉంది. మేము చేస్తున్న సేవాకార్యం మీ ద్వారా నలువైపులా వ్యాపించాలి. 16దైవసందేశాన్ని మీ ప్రాంతంలోనే కాక, మీకు ముందున్న ప్రాంతాల్లో కూడా ప్రకటించాలని మా ఉద్దేశం. ఇతరులు తమ ప్రాంతాల్లో యిదివరకే చేసిన కార్యాల్ని గురించి మేము గొప్పలు చెప్పుకోవాలని మాకు లేదు. 17కాని, "గర్వించాలనుకొన్నవాడు ప్రభువు విషయంలో గర్వించాలి"* అని వ్రాయబడింది. 18ప్రభువు ఎవరిని యోగ్యుడని సమ్మతిస్తాడో వాడే యోగ్యుడౌతాడు. కాని తనకు తాను యోగ్యుడని చెప్పుకొనే వాడు యోగ్యుడు కాడు.

పౌలు మరియు అబద్ధపు అపొస్తలులు

11 నా తెలివి తక్కువ తనాన్ని మీరు కొద్దిగా సహిస్తారని ఆశిస్తున్నాను. మీరు సహిస్తున్నారని నాకు తెలుసు. 2మీ విషయంలో నాకు అసూయగా ఉంది. ఆ అసూయ దేవుని కోసం. మిమ్మల్ని ఒకే భర్తకు అంటే క్రీస్తుకు అప్పగిస్తానని వాగ్దానం చేసాను. మిమ్మల్ని పవిత్ర కన్యగా ఆయనకు బహూకరించాలని అనుకున్నాను. 3సర్పం కుయుక్తిగా చెప్పిన అబద్ధాల వల్ల 'హవ్వ' మోసపోయినట్లే మీరునూ మోసపోతారని, మీ మనస్సులు మలినం అవుతాయని నా భయం. మీకు క్రీస్తుపట్ల ఉన్న భక్తి పవిత్రమైంది. సంపూర్ణమైనది. అది విడిచివేస్తారని నా భయం. 4ఎవరైనా మీ దగ్గరకు వచ్చి మేము యేసును గురించి బోధించినట్లు గాక, వేరే విధంగా బోధిస్తే మీరు దాన్ని ఆనందంగా అంగీకరిస్తారు. మా నుండి పొందిన దైవ సందేశానికి, ఆత్మకు వ్యతిరేకంగా దైవ సందేశాన్ని, ఆత్మను ఎవరైనా యిస్తే మీరు వాటిని అంగీకరిస్తారు."* 5ఆ 'గొప్ప అపొస్తలుల కన్నా' నేను కొంచెం కూడా తక్కువ కానని అంటున్నాను. 6మాట్లాడటంలో నాకు అనుభవం లేకపోయినా జ్ఞానం ఉంది. దీన్ని గురించి మేము అన్ని విధాలా మీకు స్పష్టంగా తెలియజేసాము. 7దైవ సందేశాన్ని మీకు ఉచితంగా ప్రకటించాను. మీకు ప్రాముఖ్యత యిచ్చి నేను తగ్గించుకొన్నాను. అలా చెయ్యటం పాపమా? 8ఇతర సంఘాలు నన్ను పోషించాయి. అందువలన మీకు సేవ చేయటానికి వాటిని దోచినట్లయింది. 9నేను మీతో ఉన్నప్పుడు ఎవ్వరికీ భారంగా ఉండలేదు. మాసిదోనియ నుండి వచ్చిన సోదరులు నాకు కావలసినవన్నీ తెచ్చారు. నేను మీపైఏ విధమైన భారం మోప లేదు. ఇకముందు కూడా మోపను. 10దీన్ని గురించి నేను గర్వపడకుండా అకయ ప్రాంతంలో ఉన్న వాడెవ్వడూ నన్ను ఆప లేడు. ఇది నేను క్రీస్తు సత్యంగా చెపుతున్నాను. 11ఎందుకు, మీ పట్ల నాకు ప్రేమ లేదనా? నేను ప్రేమిస్తున్నానని దేవునికి తెలుసు.

12వాళ్ళు తమను గురించి గర్వంగా చెప్పుకోవాలని చూస్తారు. తాము మాతో సమానంగా ఉన్నట్లు మీరు గమనించాలని వాళ్ళ ఉద్దేశ్యం. ఆ అవకాశం కోసం వాళ్ళు ఎదురు చూస్తూ ఉంటారు. వాళ్ళు గర్వించటానికి కారణం లేకుండా చెయ్యటానికి నేను చేస్తున్నది చేస్తూపోతాను. 13అలాంటి వాళ్ళు దొంగ అపొస్తలులు. మోసాలు చేస్తారు. క్రీస్తు అపొస్తలుల వలే నటిస్తారు. 14దీనిలో ఆశ్చర్యమేలేదు! సైతాను కూడా తాను వెలుగుదూత అయినట్లు నటిస్తాడు. 15మరి సైతాను సేవకులు నీతిమంతులవలె నటించటంలో ఆశ్చర్యమే లేదు! చివరన వాళ్ళు చేసిన పనుల్ని బట్టి ఫలితం పొందుతారు.

పౌలు తన కష్టాలలో అతిశయించుట

16నన్నొక తెలివితక్కువవానిగా పరిగణించవద్దని మళ్ళీ చెపుతున్నాను. మీరు నేను తెలివితక్కువ వాణ్ణని అనుకొంటే, తెలివిలేని వాణ్ణి అంగీకరించినట్లు నన్ను అంగీకరించండి. అప్పుడు దానికి నేను కొద్దిగా గర్వపడవచ్చు. 17నాలో ఉన్న ఆత్మవిశ్వాసం వల్ల గర్వంగా మాట్లాడుతున్నాను. ప్రభువు మాట్లాడమన్నట్లు కాకుండా తెలివిలేనివాడు మాట్లాడినట్లు మాట్లాడుతున్నాను. 18అందరూ లౌకికులవలె తమను గురించి గర్వంగా మాట్లాడుకుంటున్నారు. కనుక నేను కూడా గర్వంగా మాట్లాడుతున్నాను. 19మీరు బుద్ధిమంతులైయుండి తెలివిలేనివాళ్ళ పట్ల మీరు ఆనందంగా సహనం చూపిస్తున్నారు. 20మిమ్మల్ని బానిసలుగా చేసుకొన్న వాళ్ళ పట్ల, దోచుకొనే వాళ్ళ పట్ల, మీ వల్ల లాభం పొందే వాళ్ళపట్ల, మిమ్మల్ని అణచి పెట్టే వాళ్ళ పట్ల, మీ చెంపమీద కొట్టిన వాళ్ళ పట్ల, మీరు సహనం చూపుతారు. 21వాళ్ళలా ప్రవర్తించే ధైర్యం మాకు లేదు. ఇది చెప్పుకోవటానికి నాకు సిగ్గు వేస్తోంది.

గర్వించా … గర్వించాలి యిర్మీయా 9:24.

ఎవరైనా … అంగీకరిస్తారు ఇది వ్యంగ్యంగా చెప్పబడింది. దీని అర్థమేమంటే: వాళ్ళు అలాంటి విషయాల్ని సహించకలగాలి.

ఎవరికైనా గర్వంగా మాట్లాడే ధైర్యం ఉంటే,
నేనూ ఒక అవివేకిగా మాట్లాడుతున్నాను, నాకు కూడా
గర్వంగా మాట్లాడే ధైర్యం ఉంది. 22వాళ్ళు
హెబ్రీయులా? నేను కూడా హెబ్రీయుణ్ణి, వాళ్ళు
ఇశ్రాయేలీయులా? నేను కూడా ఇశ్రాయేలీయుడను.
వాళ్ళు అబ్రాహాము వంశీయులా? నేను కూడా అబ్రా
హాము వంశీయుణ్ణి. 23వాళ్ళు క్రీస్తు సేవకులా? ఈ
విధంగా మాట్లాడాలంటే నాకు మతిపోతుంది. నేను
వాళ్ళకన్నా ఎక్కువ సేవ చేస్తున్నాను. నేను వాళ్ళకన్నా
ఎక్కువ కష్టించి పని చేసాను. వాళ్ళకన్నా ఎక్కువ
సార్లు కారాగారానికి వెళ్ళాను. వాళ్ళకన్నా తీవ్రమైన
కొరడాదెబ్బలు తిన్నాను. ఎన్నోసార్లు చావుకు గురి
అయ్యాను.

24యూదులు నన్ను ఐదు సార్లు ముప్పై తొమ్మిది
కొరడాదెబ్బలు కొట్టారు. 25మూడు సార్లు ఇనుప కడ్డీ
లతో కొట్టారు; ఒకసారి రాళ్ళతో కొట్టారు. మూడు
సార్లు పడవ పగిలి ఒక రాత్రి, ఒక పగలు సముద్రం
మీద గడిపాను.

26విరామం లేకుండా ప్రయాణం చేసాను. ఆ
ప్రయాణాల్లో నదులవల్ల ప్రమాదం కలిగింది. బంది
పోటు దొంగలవల్ల ప్రమాదం కలిగింది. నా జాతీయుల
వల్ల ప్రమాదం కలిగింది. యూదులుకాని వాళ్ళవల్ల
ప్రమాదం కలిగింది. పట్టణాల్లో ప్రమాదం కలిగింది.
నిర్మానుష్య ప్రాంతాల్లో ప్రమాదం కలిగింది. సముద్రం
మీద ప్రమాదం కలిగింది. దొంగ సోదరుల వల్ల
ప్రమాదం కలిగింది. 27నేను కష్టాలు ఎదుర్కొని, కష్టించి
పని చేసాను. నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపాను.
ఆకలి దప్పులు అంటే ఏమిటో తెలుసుకొన్నాను.
ఎన్నోసార్లు ఆహారం లేక గడిపాను. చలిలో వస్త్రాలు
లేకుండా గడిపాను.

28ఇవే కాక, సంఘాల కొరకు నేను ప్రతిరోజూ
దిగులు పడుతుంటాను. 29మీలో ఒకడు బలహీనుడై
నప్పుడు, నేనూ బలహీనుడు కాకుండా ఉండగలనా?
ఒకడు పాపంలో పడితే, నేను నా అంతరంగంలో
మండి పోకుండా ఉండగలనా? పాపం చెయ్యటానికి
మీలో ఎవరైనా కారకుడు అయితే అతని పట్ల నాకు
కోపం కలగదా?

30నేను గర్వంగా చెప్పుకోవాలి అంటే బలహీనతను
చూపే వాటిని గురించి గర్వంగా చెప్పుకొంటాను.
31యేసు ప్రభువుకు తండ్రి అయిన దేవునికి, సర్వదా
స్తుతింపతగిన దేవునికి, నేను అసత్యం ఆడటం లేదని
తెలుసు. 32నేను డెమాస్కసులో ఉన్నప్పుడు అరెత
అను రాజు పరిపాలనలో ఉన్న రాజ్యాధికారి, నన్ను
బంధించాలని ఊరి చుట్టూ కాపలా ఉంచాడు. 33కాని
కొందరు నన్ను గంపలో ఉంచి గోడ మీదనుండి
క్రిందికి దింపారు. నేను చిక్కకుండా తప్పించుకొని
పారిపోయాను.

పౌలుకు దర్శనం, ముల్లు

12 లాభం లేకపోయినా నేను గర్వంగా చెప్పు
కొంటూ పోవాలి. ప్రభువు వలన కలిగిన దర్శ
నాలు, ప్రత్యక్షతలు గురించి చెప్పనివ్వండి. 2క్రీస్తును
విశ్వసించే ఒక వ్యక్తి నాకు తెలుసు. పద్నాలుగు సంవత్స
రాల క్రితం దేవుడు అతణ్ణి మూడవ ఆకాశమునకు
తీసుకు వెళ్ళాడు. అతణ్ణి శరీరంతో తీసుకొని వెళ్ళాడో
లేక అతని ఆత్మను తీసుకొని వెళ్ళాడో, నాకు తెలి
యదు. అది దేవునికే తెలుసు. 3నాకు తెలిసిన ఈ
వ్యక్తి శరీరంతో వెళ్ళాడో లేక అతని ఆత్మ మాత్రమే
వెళ్ళిందో నాకు తెలియదు. దేవునికే తెలుసు. 4దేవుడు
యితణ్ణి పరదైసునకు తీసుకు వెళ్ళాడు. అక్కడ అతడు
పవిత్రమయిన విషయాలు విన్నాడు. ఇవి చెప్పటానికి
అనుమతి లేదు. 5నేను అతణ్ణి గురించి గర్వంగా చెపు
తున్నాను. కాని నా గురించి నేను గర్వంగా చెప్పుకోను.
నా బలహీనతను గురించి మాత్రమే గర్వంగా చెప్పు
కొంటాను. 6ఒకవేళ నేను గర్వంగా మాట్లాడినా, నేను
ఎప్పుడూ నిజం చెబుతాను కనుక తెలివిలేని వాణ్ణని
అనిపించుకోను. నేను చెప్పిన వాటి కన్నా, చేసిన
వాటి కన్నా నన్ను గురించి మీరు గొప్పగా అనుకోరాదని
నా అభిలాష. కనుక నేను నన్నుగురించి గర్వంగా
చెప్పుకోకుండా నిగ్రహించుకొంటాను.

7దేవుడు కనుపరచిన ఈ గొప్పవిషయాల వల్ల
నాకు గర్వం కలుగరాదని నా శరీరంలో ఒక ముల్లు
ఉంచబడింది. అది సైతానుదూత. అది నన్ను బాధ
పెడుతూ ఉంటుంది. 8ఆ ముల్లు తీసివేయుమని ప్రభు
వుతో మూడు సార్లు మొరపెట్టుకొన్నాను. 9కాని
ప్రభువు నాతో, “నీకు నా అనుగ్రహం చాలు. నా శక్తి
నీ బలహీనత ద్వారా పరిపూర్ణత పొందుతుంది” అని
అన్నాడు. అందువల్ల క్రీస్తు శక్తి నాలో ఉండాలని నా
బలహీనతను గురించి ఇంకా ఎక్కువ ఆనందంతో,
గర్వంగా చెప్పుకొంటాను. 10అందువల్లే క్రీస్తు కోసం
నేను బలహీనతల్లో, అవమానాల్లో, ఇబ్బందుల్లో,
హింసల్లో, కష్టాల్లో ఆనందం పొందుతూ ఉంటాను.
నేను బలహీనంగా ఉన్నప్పుడు బలంగా ఉంటాను.

కొరింథు ప్రజల విషయంలో చింత

11నేను తెలివిలేని వానిలా ప్రవర్తిస్తున్నాను. కాని
దీనికి మీరే కారకులు. నేను ఏమీకాకపోయిన ఆ “గొప్ప
అపొస్తలుల”కన్నా తీసిపోను. కనుక మీరు నన్ను
మెచ్చుకోవలసింది. 12అపొస్తలుడని అనిపించుకొను
టకు తగిన ఋజువులు, అద్భుతాలు, మహాత్కార్యాలు
మీ మధ్య నేను పట్టుదలతో చేసాను. అవి నేను
మీకోసం పట్టుదలతో చేసాను. 13నేను మీకు ఎన్నడూ
భారంగా ఉండలేదు, అన్న విషయంలో తప్ప ఇతర
సంఘాలకన్నా మీరు ఏ విషయంలో తీసిపోయారు?
దీనికి నన్ను క్షమించండి.

14ఇక యిప్పుడు మూడవసారి మీ దగ్గరకు
రావటానికి సిద్ధంగా ఉన్నాను. ఈసారి కూడా నేను
మీకు భారంగా ఉండను. నాకు కావలసింది మీ దగ్గరున్న
వస్తువులు కాదు. మీరు నాకు కావాలి. పిల్లలు తల్లి
దండ్రుల కోసం ఆస్తిని కూడపెట్టరు. కాని తల్లిదండ్రులే
తమ పిల్లల కోసం ఆస్తి కూడ బెడ్తారు 15అందువల్ల
నా దగ్గరున్నదంతా ఆనందంతో మీకోసం వ్యయం
చేస్తాను. 'నన్ను' మీకోసం ఉపయోగించుకోండి. నేను
మిమ్మల్ని ఎక్కువ ప్రేమిస్తే నన్ను మీరు తక్కు వగా
ప్రేమిస్తారా?

16అది అలా ఉండనివ్వండి, నేను మీకు భారంగా
ఉండలేదని తెలుసు కాని, "నేను పన్నాగాలు పన్ని
మిమ్మల్నివలలో వేసుకొన్నానని" కొందరు అనవచ్చు.

17నేను పంపిన మనుష్యుల్లో ఎవర్నైనా మిమ్మల్ని
మోసగించటానికి ఉపయోగించుకొన్నానా? లేదని
నాకు తెలుసు. నేను వాళ్ళద్వారా మిమ్మల్ని ఉపయో
గించుకొన్నానా? 18నేను తీతును మీ దగ్గరకు వెళ్ళ
మని వేడుకొన్నాను. మా సోదరుణ్ణి అతని వెంట
పంపాను. తీతు మిమ్మల్ని వంచించలేదు కదా? వంచిం
చాడా? లేదు. మేమంతా ఒకే ఆత్మతో, ఒకే మార్గాన్ని
అనుసరించామని మీకు తెలుసు.

19మిమ్మల్ని మేము మీ ముందు సమర్థించుకోవా
లని మా పక్షాన మేము వాదిస్తున్నామని అనుకొంటు
న్నారా? లేదు. మేము దేవుని ముందు క్రీస్తులో మాట్లా
డుతున్నాము. సోదరులారా! మీ విశ్వాసాన్ని ధృఢపర
చాలని, మేము యివి చేస్తున్నాము. 20ఎందుకంటే,
మేము మీ దగ్గరకు వచ్చినప్పుడు నేను అనుకొన్నట్లు
మీరు, మీరనుకొన్నట్లు నేను ఉండమేమోనని నాకు
భయం వేస్తోంది. కలహాలు, అసూయలు, కోపాలు,
కక్షలు, వదంతులు, గుస గుసలు, అహంభావాలు, అల్లర్లు
ఉంటాయేమోనని భయపడుతున్నాము. 21నేను మీ
దగ్గరకు మళ్ళీ వచ్చినప్పుడు నా దేవుని ముందు నాకు
తలవంపులు కలుగుతాయేమోనని భయం వేస్తోంది.
గతంలో కామక్రీడలు, వ్యభిచారంలాంటి అపవిత్రమైన
పనులు చేసి ఆ పాపాలకు పశ్చాత్తాపం పొందని వాళ్ళు
చాలా మంది ఉన్నారు. అలాంటి వాళ్ళవల్ల నాకు
దుఃఖం కలుగుతుందనే భయం వేస్తోంది.

చివరి హెచ్చరికలు

13 మూడవసారి మీ దగ్గరకు వస్తున్నాను. "ప్రతి
విషయం యిద్దరు లేక ముగ్గురు సాక్ష్యాలతో
రుజువు పరచాలి."* 2నేను రెండవ సారి వచ్చి మీతో
ఉన్నప్పుడు ఈ విషయంలో మిమ్మల్ని యిదివరకే
హెచ్చరించాను. నేను యిప్పుడు మీ సమక్షంలో లేను
కనుక మళ్ళీ చెపుతున్నాను. 3కనుక నేను ఈ సారి
వచ్చినప్పుడు ఇదివరలో పాపంచేసిన వాళ్ళను,
ఇప్పుడు పాపంచేసిన వాళ్ళను శిక్షిస్తాను. క్రీస్తు నా
ద్వారా మాట్లాడుతున్నాడన్న దానికి మీరు రుజువు
అడుగుతున్నారు. మీ పట్ల క్రీస్తు బలహీనంగా ఉండడు.
ఆయన మీ మధ్య శక్తివంతంగా ఉన్నాడు. 4బల
హీనతల్లో ఆయన సిలువ వేయబడ్డాడు. అయినా,
దైవశక్తివల్ల జీవిస్తున్నాడు. అదే విధంగా మేము ఆయ
నలో బలహీనంగా ఉన్నా, దైవశక్తి వల్ల ఆయనతో
సహా జీవించి మీ సేవ చేస్తున్నాము.

5మీరు నిజమైన 'విశ్వాసులా, కాదా' అని తెలుసు
కోవాలనుకొంటే మిమ్మల్ని మీరు పరిశోధించుకోవాలి.
మీలో యేసు క్రీస్తు ఉన్నట్లు అనిపించటం లేదా?
మీరు ఈ పరీక్షల్లో ఓడిపోతే క్రీస్తు మీలో ఉండడు.
6మేము ఈ పరీక్షల్లో విజయం సాధించిన విషయం
మీరు గ్రహిస్తారని నమ్ముతున్నాను.

7మీరు ఏ తప్పూ చేయకుండా ఉండాలని మేమే
దేవుణ్ణి ప్రార్థిస్తాము. మేము పరీక్షల్లో నెగ్గినట్లు ప్రజలు
గమనించాలని కాదు కాని, మేము పరీక్షల్లో నెగ్గినట్లు
కనపడకపోయినా మీరు మంచి చెయ్యాలని దేవుణ్ణి
ప్రార్థిస్తాము. 8మేము సత్యానికి విరుద్ధంగా ఏదీ చెయ్య
లేము. అన్నీ సత్యంకొరకే చేస్తాము. 9మీరు బలంగా
ఉంటే, మేము బలహీనంగా ఉంటానికి సంతోషిస్తాం.
మీలో పరిపూర్ణమైన శక్తి కలగాలని మేము
ప్రార్థిస్తున్నాము.

10అందువల్లే నేను మీ సమక్షంలో లేనప్పుడు యివి
వ్రాస్తున్నాను. అలా చేస్తే నేను వచ్చినప్పుడు నా
అధికారం ఉపయోగించటంలో కాఠిన్యత చూప
నవసరం ఉండదు. ఈ అధికారం ప్రభువు మీ విశ్వాసాన్ని
వృద్ధిపరచటానికి యిచ్చాడు, కాని నాశనం చేయటానికి
కాదు.

11తుదకు, సోదరులారా! పరిపూర్ణులుగా ఉండటా
నికి ప్రయత్నించండి. నేను చెప్పేవాటిని చెయ్యండి.
ఒకరితో ఒకరు సహకరిస్తూ జీవించండి. ప్రేమను, శాంతి
నిచ్చే దేవుడు మీతో ఉంటాడు. 12పవిత్రమైన ముద్దుతో
పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకోండి. 13ఇక్కడున్న
విశ్వాసులందరు తమ శుభాకాంక్షలు తెలుపమన్నారు.

14యేసు క్రీస్తు ప్రభువు యొక్క అనుగ్రహం, దేవుని
ప్రేమ, పరిశుద్ధాత్మ యొక్క సహవాసము మీ అందరితో
ఉండుగాక!

ప్రతి … పరచాలి ద్వితీ. 19:15.

గలతీయులకు వ్రాసిన లేఖ

1 మనుష్యుని నుండియైనను, మనుష్యుని ద్వారానై
నను కాక, యేసుక్రీస్తు ద్వారాను, ఆయనను మరణ
ములో నుండి లేపిన తండ్రియైన దేవుని ద్వారాను
అపొస్తలుడైన పౌలు నుండియు,
2మరియు నాతో ఉన్న యితర సోదరుల
నుండియు, గలతీయలో ఉన్న సంఘాలకు:
3మన తండ్రియైన దేవుడు, యేసు క్రీస్తు ప్రభువు
మిమ్మల్ని కనికరించి మీకు శాంతి ప్రసాదించుగాక!
4ప్రస్తుతం మనము అనుభవిస్తున్న చెడుకాలం నుండి
రక్షించటానికి మన పాపాలకోసం క్రీస్తు బలి అయ్యాడు.
తద్వారా మన తండ్రియైన దేవుని యిచ్ఛను పూర్తి
చేసాడు. 5దేవునికి మహిమ చిరకాలం ఉండుగాక!
ఆమేన్.

ఒకే ఒక సువార్త

6తనలో దయవుండటం వల్ల దేవుడు మిమ్మల్ని
పిలిచాడు. మీరు ఆయన్ని యింతత్వరలో వదిలివే
యటం, మరొక సువార్తవైపు మళ్ళటం నాకు ఆశ్చర్యం
కలిగిస్తుంది. 7నిజానికి మేము మీకు ప్రకటించిన సువార్త
కాక వేరొక సువార్త లేనేలేదు. కొందరు మిమ్మల్ని
కలవరపెట్టటానికి క్రీస్తు సువార్తను మార్చటానికి ప్రయ
త్నంచేస్తున్నారు. 8నేను గాని, లేక పరలోకం నుండి
వచ్చిన దేవదూత గాని మేము ప్రకటించిన సువార్త
గాక మరొక సువార్తను ప్రకటిస్తున్నట్లయితే అలాంటి
వాడు నిత్యనాశనానికి గురియగు గాక.
9మేము యిదివరకు చెప్పినదాన్ని యిప్పుడు నేను
మళ్ళీ చెపుతున్నాను. మీరు అంగీకరించిన సువార్త
గాక వేరొక సువార్తను ఎవడైనా మీకు భోధిస్తున్నట్ల
యితే వాడు నిరంతరము శాపగ్రస్తుడవును గాక! 10నేని
ప్పుడు మానవుని మెప్పు పొందటానికి ప్రయత్ని
స్తున్నానా లేక దేవుని మెప్పునా? మానవుణ్ణి నేను
సంతోషపెట్టాలని చూస్తున్నానా? నేను ఇంకా మాన
వుణ్ణి సంతోషపెట్టాలని చూస్తున్నట్లయితే క్రీస్తు
సేవకుణ్ణి కాదు.

దేవుని పిలుపు

11సోదరులారా! నేను ప్రకటించిన సువార్త మాన
వుడు కల్పించింది కాదు. అది మీరు గమనించాలి.
12నేనా సువార్తను మానవుని ద్వారా పొందలేదు. దాన్ని
నాకెవరూ బోధించనూలేదు. దాన్ని నాకు యేసుక్రీస్తు
తెలియచేసాడు. 13నేను యూదునిగా ఎట్లా జీవించానో
మీరు విన్నారు. నేను దేవుని సంఘాన్ని అపరిమితంగా
హింసించిన విషయం మీకు తెలుసు. దాన్ని ఏ విధంగా
నాశనం చెయ్యాలని చూసానో మీకు తెలుసు. 14నేను
యూదునిగా నా వయస్సులో ఉన్న వాళ్ళందరి కన్నా
చురుకైనవాడను. నా పూర్వీకుల సాంప్రదాయాల విష
యంలో నాకు చాలా పట్టుదల ఉంది.
15కాని దేవుడు తన దయతో నేను పుట్టినప్పుడే
నన్ను ప్రత్యేకంగా ఉంచాడు. నన్ను పిలిచి తన కుమా
రుణ్ణి తెలియ చెయ్యటానికి నిశ్చయించుకొన్నాడు.
16నేను యూదులుకానివాళ్ళకు తన కుమారుని
గూర్చిన సువార్తను బోధించాలని ఆయన ఉద్దేశ్యం.
నేనీ విషయంలో మరొకవ్యక్తిని సంప్రదించ లేదు.
17నాకన్నా ముందునుండి అపొస్తలులుగా ఉన్న వాళ్ళను
చూడటానికి నేను యెరూషలేము కూడా వెళ్ళలేదు.
దానికి మారుగా నేను వెంటనే అరేబియా దేశానికి
వెళ్ళి ఆ తర్వాత డెమాస్కసుకు తిరిగి వచ్చాను.
18మూడు సంవత్సరాలు గడిచాక పేతురును పరిచయం
చేసుకోవటానికి యెరూషలేము వెళ్ళాను. అతనితో
పదిహేను రోజులు గడిపాను. 19ఆ సమయంలో
ప్రభువు సోదరుడైన యాకోబు తప్ప మిగతా అపొస్తలు
లెవరూ నాకు కనిపించలేదు. 20నేను అబద్ధం వ్రాయ
టంలేదని దేవునిపై ప్రమాణం చేసి చెపుతున్నాను.
21ఆ తర్వాత నేను సిరియ, కిలికియ దేశాలకు
వెళ్ళాను.22యూదయ ప్రాంతంలోని క్రీస్తు సంఘాలు
నన్ను ప్రత్యక్షంగా ఎప్పుడూ చూడలేదు. 23“ఇదివరలో
మన వాళ్ళను హింసించిన వ్యక్తి యిప్పుడు సువార్త
ప్రకటిస్తున్నాడు. ఒకప్పుడు అతడు సువార్తను నాశనం
చెయ్యాలని చూసాడు” అని యితర్లు అనగా వాళ్ళు
విన్నారు. మరియు 24నా గురించి వాళ్ళు దేవుణ్ణి
స్తుతించారు.

అపొస్తలులు పౌలును అంగీకరించటం

2 పద్నాలుగు సంవత్సరాల తర్వాత బర్నబాతో
కలిసి నేను మళ్ళీ యెరూషలేము వెళ్ళాను. తీతు
కూడా నా వెంట ఉన్నాడు. 2దేవుడు ఆదేశించటం

వల్ల నేను అక్కడికి వెళ్ళాను. యూదులుకాని వాళ్ళకు
నేను ప్రకటిస్తున్న సువార్తను రహస్యంగా ముందు
అక్కడి నాయకులకు చెప్పాను. నేను ప్రస్తుతం
చేస్తున్న సేవ, యిది వరకు చేసిన సేవ వ్యర్థంకా
కూడదని నా అభిప్రాయం. 3నా వెంటనున్న తీతు
గ్రీకు దేశస్థుడైనా సున్నతి చేయించుకోమని వాళ్ళు
బలవంతం చెయ్యలేదు.
4మాలో కొందరు దొంగసోదరులు చేరారు.
వాళ్ళలో కొందరు తీతు సున్నతి పొందాలని బల
వంతం చేసినా నేను ఒప్పుకోలేదు. వీళ్ళు గూఢచారు
లుగా సంఘంలో మేము యేసుక్రీస్తులో విశ్వాసుల
ముగా అనుభవిస్తున్న స్వాతంత్ర్యాన్ని పరిశీలించాలని
వచ్చారు. మమ్మల్ని మళ్ళీ బానిసలుగా చెయ్యాలని
వాళ్ళ ఉద్దేశ్యం. 5సువార్తలో ఉన్న సత్యం మీకు లభిం
చాలని మేము వాళ్ళకు కొంచెం కూడా లొంగలేదు.
6సంఘంలో ముఖ్యమైన వాళ్ళలా కనిపించే వాళ్ళు,
వాళ్ళ అంతస్థు ఏదైనా సరే నేను లెక్కచెయ్యను.
అంతేకాక అంతస్థును బట్టి దేవుడు తీర్పుచెప్పడు,
నేను చెప్పిన సందేశాన్ని మార్చలేదు. 7పైగా యూదు
లకు బోధించే బాధ్యత పేతురుకు ఇవ్వబడినట్లే,
యూదులుకానివాళ్ళకు బోధించే బాధ్యత నాకివ్వబ
డిందని వాళ్ళు గమనించారు. 8పేతురు యూదులకు
అపొస్తలుడుగా చేసిన సేవలో దేవుడు సహకరించినట్లే,
అపొస్తలుడనుగా యూదులు కాని వాళ్ళ కోసం నేను
చేస్తున్న సేవలో కూడా దేవుడు నాకు సహకరించాడు.
9ముఖ్యమైన వాళ్ళని పేరు పొందిన యాకోబు, కేఫా,
యోహాను దేవుడు నాపై చూపిన అనుగ్రహాన్ని గుర్తించి
నాకు, బర్నబాకు సహాయం చెయ్యటానికి అంగీకరిం
చారు. మేము యూదులుకాని వాళ్ళదగ్గరకు వెళ్ళే
టట్లు, వాళ్ళు యూదుల దగ్గరకు వెళ్ళేటట్లు నిర్ణయిం
చుకొన్నాము. 10మేము పేదవాళ్ళకు సహాయం
చెయ్యాలని మాత్రం వాళ్ళు కోరారు. మాకును అదే
అభిలాషవుంది.

పౌలు పేతురును విమర్శించటం

11పేతురు అంతియొకయకు వచ్చినప్పుడు అతని
తప్పు స్పష్టంగా కనిపించటంవల్ల అది నేను అతని
ముఖం ముందే చెప్పాను. 12ఇదివరలో ఏం జరిగిం
దంటే యాకోబు దగ్గరనుండి కొందరు వ్యక్తులు
పేతురు దగ్గరకు వెళ్ళారు. అప్పటి దాకా పేతురు
యూదులుకానివాళ్ళతో కలిసి తింటూవుండేవాడు.
కాని, వాళ్ళురాగానే సున్నతి గుంపుకు చెందిన వాళ్ళకు
భయపడి వాళ్ళతో కలిసి తినటం మానుకొని వాళ్ళకు
దూరంగా వెళ్ళాడు. 13మిగతా యూదులు కూడా
అతడు చేస్తున్న ఈ వంచనలో పాల్గొన్నారు. దీని
ప్రభావం వల్ల బర్నబా కూడా తప్పుదారి పట్టాడు.
14సువార్త బోధించిన విధంగా వాళ్ళు నడుచుకోవటం
లేదని నేను గ్రహించి పేతురుతో అందరి ముందు,
“నీవు యూదుడుకాని వానివలె జీవిస్తున్నావు. మరి
అలాంటప్పుడు యూదులుకాని వాళ్ళను యూదుల
సాంప్రదాయాల్ని అనుసరించుమని ఎందుకు ఒత్తిడి
చేస్తున్నావు?” అని అడిగాను.
15పుట్టుకతో మనము యూదులము. యూదులు
కాని వాళ్ళలా పాపం చేసేవాళ్ళము కాదు. 16ధర్మ
శాస్త్రాన్ని ఆచరించటం వల్ల నీతిమంతుడు కాడని,
యేసుక్రీస్తును విశ్వసించటంవల్ల మాత్రమే ఒకడు నీతి
మంతుడౌతాడని మనకు తెలుసు. ధర్మశాస్త్రం వల్ల
ఎవ్వరూ నీతిమంతులుగా కాలేరు. కనుక మనం కూడా
ధర్మశాస్త్రం వల్ల కాకుండా యేసుక్రీస్తు పట్ల మనకున్న
విశ్వాసంవల్ల నీతిమంతులం కావాలనే ఉద్దేశ్యంతో
ఆయన్ని విశ్వసించాము.
17మనము క్రీస్తు వల్ల నీతిమంతులం కావాలని
ఆయన్ని విశ్వసించామంటే దాని అర్థం మనం పాపు
లమనే కాదా! అంటే క్రీస్తు పాపానికి తోడ్పడు
తున్నాడా? ఎన్నటికీ కాదు. 18నేను వదిలివేసిన ధర్మ
శాస్త్రాన్ని నేనే మళ్ళీ బోధిస్తే నేను ఆ ధర్మశాస్త్రాన్ని
అతిక్రమించిన వాణ్ణవుతాను. 19నేను దేవుని కోసం
జీవించాలని ధర్మశాస్త్రం పట్ల మరణించాను. ధర్మ
శాస్త్రమే నన్ను చంపింది. 20నేను క్రీస్తుతో సహా సిలువ
వేయబడ్డాను కాబట్టి నేను జీవించటం లేదు. క్రీస్తు
నాలో జీవిస్తున్నాడు. ఈ దేహంలో నన్ను ప్రేమించి
నా కోసం మరణించిన దేవుని కుమారుని పట్ల నాకున్న
విశ్వాసంవల్ల నేను జీవిస్తున్నాను. 21దేవుని దయను
నేను కాదనలేను. ధర్మశాస్త్రం వల్ల ఒకడు నీతిమంతు
డుకాగలిగితే మరి క్రీస్తు ఎందుకు మరణించినట్లు?

ధర్మశాస్త్రమా? లేక విశ్వాసమా?

3 గలతీయ ప్రజలారా! మీరు అవివేకులు. మిమ్మ
లను ఎవరు మోసగించారు? యేసుక్రీస్తు సిలువకు
వేయబడినదానిలోవున్న అర్థం మీ కళ్ళముందు
స్పష్టంగా చిత్రించాము. 2మిమ్మల్ని ఒక ప్రశ్న అడుగ
నివ్వండి. ధర్మశాస్త్రం అనుసరించటంవల్ల మీరు పరిశు
ద్ధాత్మను పొందారా? లేక సువార్త విశ్వసించటం వల్ల
పొందారా? 3మీరింత అవివేకులా? పరిశుద్ధాత్మతో
ప్రారంభించి ఇప్పుడు మానవ ప్రయత్నంద్వారా నీతి
మంతులు కావాలని చూస్తున్నారా? 4మీరు ఇన్ని కష్టాలు
వ్యర్థంగా అనుభవిస్తున్నారా? అది నేను అంగీకరించను.
5దేవుడు పరిశుద్ధాత్మను పంపి మీకోసం మహత్కార్యాలు
చేస్తున్నది మీరు ధర్మశాస్త్రం అనుసరించినందుకా? లేక
సువార్తను విశ్వసించినందుకా?

6అబ్రాహామును పరిశీలించండి. "అతడు దేవుణ్ణి
విశ్వసించాడు. కనుక దేవుడతణ్ణి నీతిమంతునిగా పరిగ
ణించాడు"* 7కనుక విశ్వాసమున్న వాళ్ళే అబ్రాహాము
కుమారులని గ్రహించండి. 8యూదులు కానివాళ్ళను
దేవుడు వాళ్ళ విశ్వాసాన్ని బట్టి నీతిమంతులుగా నిర్ణయి
స్తాడని లేఖనాలు వ్రాసినవాళ్ళు దివ్యదృష్టితో చూసి
చెప్పారు. ఈ విషయాన్ని దేవుడు అబ్రాహా ముతో,
"అన్ని జనములవారు నీ కారణంగా ధన్యులౌతారు!"*
అని ముందే చెప్పాడు. 9కనుక అబ్రాహాము విశ్వసించి
ధన్యుడయ్యాడు. అదేవిధంగా అతనివలె విశ్వసించిన
వాళ్ళు కూడా ధన్యులౌతారు. 10ధర్మశాస్త్రంపై ఆధార
పడిన వాళ్ళందరి మీద శాపం ఉంది. "ధర్మశాస్త్ర
గ్రంథంలో వ్రాయబడిన వాటన్నిటిని అన్నివేళలా
ఆచరిస్తూ జీవించని వాడు దేవుని శాపానికి గురి
ఔతాడు"* అని వ్రాయబడి ఉంది. 11ధర్మశాస్త్రం
ద్వారా దేవుడు ఎవ్వరినీ నీతిమంతునిగా చెయ్యడని
మనకు స్పష్టంగా తెలుస్తోంది. ఎందుకంటే, "విశ్వాసం
ద్వారా నీతిమంతుడైనవాడు అనంతజీవితం పొందు
తాడు"* అని ప్రవచనంలో వ్రాయబడి ఉంది. 12ధర్మ
శాస్త్రానికి విశ్వాసం పునాదికాదు. పైగా, "ధర్మశాస్త్రం
చెప్పినట్లు అన్నీ చేసినవాడు మాత్రమే అనంతజీవితం
పొందుతాడు"* అని వ్రాయబడి ఉంది. 13"చెట్టుకు
వ్రేలాడవేయబడిన ప్రతి ఒక్కడూ శాపగ్రస్థుడు!"* అని
ధర్మశాస్త్రంలో వ్రాయబడింది. కనుక మనకు ధర్మ
శాస్త్రం యొక్క శాపంనుండి విముక్తి కలిగించాలని క్రీస్తు
ఆ శాపానికి గురి అయ్యాడు. 14దేవుడు అబ్రాహాముకు
చేసిన వాగ్దానం తనద్వారా యూదులుకాని వాళ్ళకు
కూడా లభించాలని క్రీస్తు మనకు విముక్తి కలిగించాడు.
వాగ్దానం చేయబడిన పరిశుద్ధాత్మ మనకు విశ్వాసం
ద్వారా లభించాలని ఆయన ఉద్దేశ్యం.

ధర్మశాస్త్రము; వాగ్దానము

15సోదరులారా! ఇక మన నిత్యజీవితం నుండి ఒక
ఉదాహరణ తీసుకొంటాను. అంగీకరించిన ఒడంబడి
కను మనం రద్దుచెయ్యలేము, లేక మార్చలేము. ఈ
విషయంకూడా అలాంటిదే. 16అబ్రాహాముకు, అతని
వారసునికి దేవుడు వాగ్దానం చేసాడు.* కాని ధర్మ
శాస్త్రంలో, "వారసులకు" అని వ్రాయబడలేదు. కాని
"అనేకులు" అని అర్థం రాకుండా "ఒకనికి" అనే అర్థం
వచ్చేటట్లు వ్రాయబడి ఉంది. ఆయనే క్రీస్తు. 17నేను
చెప్పేది ఏమిటంటే నాలుగు వందల ముప్పై సంవత్స
రాల తర్వాత ప్రవేశపెట్టబడిన ధర్మశాస్త్రం గతంలో
దేవుడు చేసిన ఒడంబడికను ప్రక్కకు త్రోసి ఆయన
చేసిన వాగ్దానాన్ని రద్దు చెయ్యలేదు. 18అయితే వార
సత్వం ధర్మశాస్త్రంపై ఆధారపడిలేక అది వాగ్దానంపై
ఆధారపడి వుందన్న మాట. ఆ రీతిగా దేవుడు ఆ
వారసత్వాన్ని వాగ్దానం ద్వారా అబ్రాహాముకు
యిచ్చాడు. 19మరి అలాగైతే ధర్మశాస్త్రం ఉండటంలో
ఉద్దేశ్య మేమిటి? పాపాన్ని ఎత్తి చూపటమే దాని
ఉద్దేశ్యం. వాగ్దానం చెయ్యబడిన అబ్రాహాము వంశీ
యుడు వచ్చే వరకే దాని ఉపయోగం. దేవదూతల
ద్వారా ఒక మధ్యవర్తి చేత ధర్మశాస్త్రం మనకు అంద
జేయబడింది. 20కాని వాగ్దానం విషయంలో దేవుడు
ఒక్కడే కనుక మధ్యవర్తి అవసరం కలుగలేదు. రెండు
పక్షాలుంటే కదా మధ్యవర్తి కావాలి.

21మరి అలాగైతే ధర్మశాస్త్రం దేవుని వాగ్దానాలకు
విరుద్ధమా? ఎన్నటికీ కాదు. ధర్మశాస్త్రానికి అనంత
జీవితాన్నిచ్చే శక్తివుండిఉంటే దాని ద్వారా నీతిమం
తులం అయ్యేవాళ్ళం. 22కాని లేఖనాల్లో, 'ప్రపంచం
పాపాల్లో చిక్కుకు పోయింది' అని వ్రాయబడి ఉంది.
ఇలా ఎందుకైందంటే యేసుక్రీస్తు పట్ల ఉన్న విశ్వాసం
వల్ల వాగ్దానం చెయ్యబడిన వరము విశ్వాసం ఉన్న
వాళ్ళకే యివ్వబడుతుంది.

23విశ్వాసంలేక ముందు మనం ధర్మశాస్త్రం యొక్క
ఖైదీలము. విశ్వాసం మనకు బయలు పడే దాకా
మనము ఖైదీలుగా ఉన్నాము. 24మనము విశ్వాసం
ద్వారా నీతిమంతులం కావటానికి, మనల్ని క్రీస్తు దగ్గ
రకు పిలుచుకువెళ్ళటానికి ఈ ధర్మశాస్త్రం నియమింప
బడింది. 25ఇప్పుడు ఆ విశ్వాసం వచ్చింది. కనుక
ధర్మశాస్త్రానికి మనపై ఇక ఏ మాత్రం అధికారం లేదు.

దేవుని పుత్రులు

26యేసుక్రీస్తులో మీకు విశ్వాసం వుండటంవల్ల
మీరంతా దేవుని పుత్రులయ్యారు. 27ఎందుకంటే
క్రీస్తులో బాప్తిస్మము పొందిన మీరు క్రీస్తును ధరించు
కొన్నారు. 28ఇప్పుడు యేసుక్రీస్తులో యూదుడని,
యూదుడుకానివాడని, బానిసని, యజమాని అని, ఆడ
అని, మగ అని, వ్యత్యాసం లేదు. క్రీస్తుయేసులో
మీరందరు సమానం. 29మీరు క్రీస్తుకు చెందితే అబ్రా
హాము సంతానంగా పరిగణింపబడతారు. దేవుడు అబ్రా
హాముతో చేసిన వాగ్దానం ప్రకారం దేవుని ఆశీర్వాదా
లకు మనం వారసు లమౌతాం.

4 నేను చెప్పేదేమిటంటే వారసుడు చిన్నవానిగా
ఉన్నంత కాలం, అతడు ఆస్తికంతా వారసుడైనా

అతడు ... పరిగణించాడు ఆది. 15:6.

అన్ని ... ధన్యులౌతారు ఆది. 12:3; 18:8; 22:18.

ధర్మశాస్త్ర ... గురి ఔతాడు ద్వితీ. 27:26.

విశ్వాసం ... పొందుతాడు హబక్కూకు 2:4.

ధర్మశాస్త్రం ... పొందుతాడు లేవీ. 18:5.

చెట్టుకు ... శాపగ్రస్థుడు ద్వితీ. 21:23.

అబ్రాహాముకు ... చేసాడు ఆది. 12:7; 24:7.

అతనికి, బానిసకు వ్యత్యాసం లేదు. 2అతని తండ్రినియ
మించిన కాలం వచ్చేదాకా అతడు సంరక్షకుల ఆధీ
నంలో ఉండవలసిందే. 3అదేవిధంగా మనము పిల్లలంగా
ఉండినప్పుడు ప్రపంచం యొక్క నియమాలకు బాని
సలమై జీవించాము. 4కాని సరైన సమయం రాగానే
దేవుడు తన కుమారుణ్ణి పంపాడు. ఆ కుమారుడు
ఒక స్త్రీకి జన్మించాడు. ఆయన కూడా ధర్మశాస్త్రం
క్రింద జన్మించాడు. 5మనము దేవుని సంతానం కావా
లని ఆయన మనలను ధర్మశాస్త్ర బంధం నుండి విముక్తి
కలిగించాడు.

6మీరు దేవుని కుమారులు గనుక దేవుడు తన
కుమారుని ఆత్మను మీ హృదయాల్లోకి పంపాడు. ఆ
ఆత్మ “అబ్బా!* తండ్రీ!” అని తన తండ్రిని పిలుస్తూ
ఉంటాడు. 7కనుక మీరు బానిసలుకారు. మీరు దేవుని
సంతానం. కనుక దేవుడు మిమ్మల్ని కూడా తనకు
వారసులను చేసుకొన్నాడు.

గలతీయులపట్ల పౌలు శ్రద్ధ

8ఇదివరలో మీకు నిజమైన దేవుణ్ణి గురించి తెలి
యదు. కనుక మీరు వట్టి దేవుళ్ళకు బానిసలై జీవిం
చారు. 9కాని యిప్పుడు మీకు దేవుడెవరో తెలుసు.
లేక దేవుడు మిమ్మల్ని తెలుసుకొన్నాడు; అలాంట
ప్పుడు బానిసలుకావటానికి నిస్సారమైన నిరర్థకమైన ఆ
శక్తులవైపు మళ్ళీ ఎందుకు వెళ్తున్నారు? 10మీరు ప్రత్యే
కమైన దినాలను, నెలలను, ఋతువులను, సంవత్సరా
లను యింకా పాటిస్తున్నారు. 11మిమ్మల్ని చూస్తే
నాకు దిగులు వేస్తోంది. మీకోసం వ్యర్థంగా శ్రమపడ్డానే
మోనని అనిపిస్తోంది.

12సోదరులారా! నేను మీలా అయ్యాను. కనుక
మీరు నాలా కావాలని విన్నవించుకుంటున్నాను. మీరు
నా పట్ల ఏ అపరాధమూ చెయ్యలేదు. 13నాకు అనారో
గ్యంగా ఉండటం వల్ల నేను మీ దగ్గరకు వచ్చాను.
తద్వారా మీకు మొదట సువార్త ప్రకటించే అవకాశం
నాకు కలిగింది. 14నా అనారోగ్యం మీకు కష్టం కలిగిం
చినా మీరు నన్ను తిరస్కరించలేదు. విసుక్కోలేదు.
దానికి మారుగా నేనొక దేవదూత నైనట్లు, నేను
యేసు క్రీస్తునైనట్లు నాకు స్వాగతం చెప్పారు. 15మీ
ఆనందం ఏమైంది? మీరు నా సహాయంకోసం మీ
కళ్ళుకూడా పీకి నాకిచ్చి ఉండేవాళ్ళు. ఇది నేను ఖచ్చి
తంగా చెప్పగలను. 16నిజం చెప్పటం వల్ల యిప్పుడు
నేను మీ శత్రువునయ్యానా?

17వాళ్ళు మిమ్మల్ని లోబరుచుకోవాలని గట్టిగా
ప్రయత్నిస్తున్నారు. దానివల్ల మీకు మంచి కలుగదు.
మానుండి మిమ్మల్ని వేరుచెయ్యాలని వాళ్ళ
ప్రయత్నం. మీరు వాళ్ళను మాత్రమే అనుసరించాలని
వాళ్ళ ఉద్దేశ్యం. 18ఉద్దేశ్యం మంచిదైతే పట్టుదలతో
ఉండటం మంచిదే. కనుక నేను మీతో ఉన్నప్పుడు
మాత్రమే కాకుండా ఎప్పుడూ అదేవిధంగా ఉండండి.
19నా ప్రియమైన బిడ్డలారా! క్రీస్తులో మీరు మరలా
రూపం దాల్చే వరకూ నేను మీకోసం మళ్ళీ ఈ ప్రస
వవేదనపడ్తూ ఉండవలసిందే. 20మీ విషయంలో నాకు
చాలా దిగులుగా ఉంది. కనుక మీతో ప్రత్యక్షంగా మాట్లా
డాలని, మరొక విధంగా మీకు చెప్పాలని ఉంది.

హాగరు మరియు శారా

21ధర్మశాస్త్రం చెప్పినట్లు నడుచుకోవాలని అను
కొన్న మీకు ధర్మశాస్త్రం ఏమి చెపుతుందో తెలియదా?
22అబ్రాహాముకు ఇద్దరు పుత్రులని, ఒకడు బానిసస్త్రీకి
జన్మించాడని, మరొకడు స్వంతస్త్రీకి జన్మించాడని
ధర్మశాస్త్రంలో వ్రాయబడివుంది. 23బానిస స్త్రీ వల్ల
అతనికి జన్మించిన కుమారుడు ప్రకృతి సిద్దంగా జన్మిం
చాడు. కాని స్వంత స్త్రీకి జన్మించిన వాడు వాగ్దానం
వల్ల జన్మించాడు.

24ఈ వృత్తాంతం అలంకారికంగా చెప్పబడింది. ఆ
యిరువురు స్త్రీలు రెండు ఒడంబడికలతో పోల్చ
బడ్డారు. సీనాయి పర్వతం మీద నుండి ఒక ఒడంబడిక
వచ్చింది. దీనివల్ల జన్మించినవాళ్ళు బానిసలు కావాలని
ఉంది. ‘హాగరు’ను ఆ మొదటి ఒడంబడికతో పోల్చ
వచ్చును. 25అరేబియాలో ఉన్న సీనాయి పర్వతంతో
కూడా ‘హాగరు’ను పోల్చవచ్చు. ఆమెను ప్రస్తుతం
యెరూషలేముతో పోల్చవచ్చు. ఎందుకంటే ఆ పట్టణ
పు ప్రజలు కూడా ఆమె సంతానంలా బానిసలు. 26కాని
పరలోకంలో ఉన్న యెరూషలేము స్వతంత్రమైంది.
అది మన తల్లి. 27దీన్ని గురించి ప్రవచనాల్లో ఈ
విధంగా వ్రాయబడి ఉంది:

> “ఓ! గొడ్రాలా! పిల్లల్ని కనని దానా! ఆనం
> దించు, పురిటి నొప్పులు పడని దానా!
> గట్టిగా కేకలువేయి! ఎందుకనగా భర్తవున్న
> స్త్రీకన్నా భర్తలేని స్త్రీకి పిల్లలు ఎక్కువ.”
> యెషయా *54:1*

28కనుక సోదరులారా! మీరు ఇస్సాకు వలే వాగ్దానపు
పిల్లలుగా జన్మించలేదు. 29ఆనాడు ప్రకృతి సిద్దంగా
జన్మించిన కుమారుడు పరిశుద్ధాత్మ శక్తి ద్వారా జన్మిం
చిన కుమారుణ్ణి హింసించాడు. ఈనాడు కూడా అదే
జరుగుతోంది. 30కాని ధర్మశాస్త్రం ఏమి చెపుతున్నది?
“బానిస స్త్రీ కుమారుడు, స్వంత స్త్రీకి జన్మించిన
కుమారునితో ఆస్తిపంచుకోలేడు. కనుక ఆ బానిస

అబ్బా ఇది అరామికు పదము. దీని అర్థం “తండ్రి” లేక “నాన్న.”

స్త్రీని, ఆమె కుమారుణ్ణి బయటికి తరిమి వేయండి”*
అని వ్రాయబడి ఉంది. 31సోదరులారా! మనము స్వంత
స్త్రీకి జన్మించిన బిడ్డలం. బానిస స్త్రీకి జన్మించిన బిడ్డలం
కాము.

క్రీస్తు వల్లనే స్వేచ్ఛ

5 మనము స్వతంత్రంగా ఉండాలని క్రీస్తు మనకు
స్వేచ్ఛకలిగించాడు. కనుక పట్టుదలతో ఉండండి.
‘ధర్మశాస్త్రం’ అనే బానిసత్వంలోనికి పోకుండా జాగ్రత్త
పడండి. 2నా మాట వినండి. మీరు సున్నతి చేయించు
కోవటానికి అంగీకరిస్తే క్రీస్తువల్ల మీకు ఏమాత్రమూ
ప్రయోజనంలేదని పౌలను నేను చెపుతున్నాను.
3సున్నతి చేయించుకోవటానికి అంగీకరించినవాడు
ధర్మశాస్త్రాన్నంతా పాటించవలసి వస్తుందని నేను మళ్ళీ
ప్రతీ ఒక్కరికి ఖచ్చితంగా చెపుతున్నాను.
4ధర్మశాస్త్రంద్వారా నీతిమంతులుగా కావాలనుకొం
టున్న మీరు స్వయంగా క్రీస్తులోనుండి విడిపోయారు.
తద్వారా దైవానుగ్రహాన్ని పొగొట్టుకొన్నారు. 5కాని,
మనము పరిశుద్ధాత్మ ద్వారా ఆశిస్తున్న నీతి, విశ్వాసం
ద్వారా లభిస్తుందని సంపూర్ణంగా విశ్వసించి దానికోసం
నిరీక్షిస్తున్నాము. 6ఎందుకంటే యేసుక్రీస్తు దృష్టిలో
సున్నతికి విలువ లేదు. సున్నతి చేసుకొన్నా, చేసుకోక
పోయినా ఒకటే. ప్రేమద్వారా వ్యక్తమయ్యే విశ్వాసానికి
మాత్రమే విలువ ఉంటుంది. 7మీరు పందెంలో బాగా
పరిగెత్తుచుండిరి. ఈ సత్యాన్ని అనుసరించకుండా
మిమ్మల్ని ఎవరు ఆటంకపరిచారు? 8మిమ్మల్ని పిలి
చిన వాడు ఆటంక పరచలేదు. 9“పులుపు కొంచెమైనా,
పిండినంతా పులిసేటట్లు చేస్తుంది” అని మనకు
తెలుసు. 10మీరు మరో విధంగా అలోచించరని ప్రభువు
నందు నాకు సంపూర్ణమైన నమ్మకం ఉంది. మీ దృఢ
విశ్వాసాన్ని కదిలిస్తున్నవాడు, ఎవడైనాసరే వాడు తప్పక
శిక్షననుభవిస్తాడు.
11నా సోదరులారా సున్నతి చేయించుకోవాలని
నేనింకా బోధిస్తున్నట్లైతే, నన్ను వాళ్ళెందుకు ఇంకా
హింసిస్తున్నారు? నేను ఆ విధంగా ఉపదేశిస్తున్నట్ల
యితే నేను సిలువనుగురించి బోధించినా ఎవరికీ
అభ్యంతరం ఉండేది కాదు. 12మిమ్మల్ని కలవర పెట్టే
వాళ్లు పూర్తిగా అంగచ్ఛేదన జరిగించుకోవటం మంచిది.

పరిశుద్ధాత్మ చూపిన జీవిత మార్గము

13నా సోదరులారా! మీరు స్వేచ్ఛగా జీవించాలని
దేవుడు మిమ్మల్ని పిలిచాడు. మీరీ స్వేచ్ఛను మీ
శారీరిక వాంఛలు తీర్చుకోవటానికి ఉపయోగించకండి.
దానికి మారుగా ప్రేమతో పరస్పరం సహాయం చేసు
కొంటూ ఉండండి. 14“నిన్ను నీవు ప్రేమించు కొన్నం
తగా నీ పొరుగు వాణ్ణి ప్రేమించు”* అన్న ఒకే నియ
మంలో ధర్మశాస్త్రమంతా యిమిడి ఉంది. 15మీరీవిధంగా
కలహములాడుకొంటూ హింసించు కొంటూ ఉంటే
మిమ్మల్ని మీరు నాశనం చేసుకొంటారు. అలా జరగక
ముందే జాగ్రత్త పడండి.
16కనుక పరిశుద్ధాత్మశక్తి ద్వారా జీవించండి.
అప్పుడు మీ మానవ స్వభావంవల్ల కలిగే వాంఛల్ని
తీర్చుకోకుండా ఉండగలరు. 17ఎందుకంటే మానవ
స్వభావము పరిశుద్ధాత్మ కోరుకొంటున్న దానికి విరు
ద్ధంగా ఉంటుంది. పరిశుద్ధాత్మ కోరేది మన స్వభావం
కోరేదానికి విరుద్ధంగా ఉంటుంది. ఇవి ఒకదానికొకటి
విరుద్ధంగా ఉంటాయి. తద్వారా మీరు చెయ్యాలను
కుంటున్న దాన్ని చెయ్యలేకపోతున్నారు. 18కాని పరి
శుద్ధాత్మ చూపిన మార్గాన్ని అనుసరిస్తే ధర్మశాస్త్రం
మిమ్మల్ని బంధించదు.
19మానవ స్వభావం యొక్క పనులు మనకు బాగా
తెలుసు. అవేవనగా-వ్యభిచారము, అపవిత్రత, కామము,
20విగ్రహారాధన,మంత్రతంత్రాలు, ద్వేషము, కలహము,
ఈర్ష్య, కోపము, స్వార్థము, విరోధము, చీలికలు,
21అసూయ, త్రాగుబోతు తనము, కామకేళీలు మొదల
గునవి. వీటిని గురించి నేనిదివరకే వారించాను. మళ్ళీ
వారిస్తున్నాను. ఈ విధంగా జీవించేవాళ్ళు దేవుని రాజ్యా
నికి వారసులు కాలేరు. 22కాని పరిశుద్ధాత్మ వల్ల కలిగే
ఫలాలు, ప్రేమ, ఆనందం, శాంతం, సహనం, దయ,
మంచితనం, విశ్వాసం, 23వినయం, ఆత్మ నిగ్రహం.
వీటికి విరుద్ధంగా ఏ చట్టమూ లేదు. 24యేసుక్రీస్తుకు
చెందినవాళ్ళు తమ శరీరాన్ని, దానికి చెందిన మోహా
లను, కోరికలను సిలువకు వేసి చంపారు. 25మనము
పరిశుద్ధాత్మ వలన జీవిస్తున్నాము. కనుక ఆయన ప్రకా
రము నడుచుకొందాము. 26ఒకరికొకర్ని రేపకుండా,
ద్వేషించకుండా, గర్వించకుండా ఉందాం.

అందరికీ మంచి చెయ్యండి.

6 నా సోదరులారా! మీలో ఎవరైనా పాపం చేస్తే,
మీలో ఆత్మీయంగా జీవిస్తున్న వాళ్ళు అతన్ని
సరిదిద్దాలి. ఇది వినయంగా చెయ్యాలి. కాని మీరు
స్వతహాగా ఆ పాపంలో చిక్కుకుపోకుండా జాగ్రత్త
పడండి. 2పరస్పరం కష్టాలు పంచుకోండి. అప్పుడే
క్రీస్తు ఆజ్ఞను పాటించినవాళ్ళౌతారు. 3తనలో ఏ
గొప్పతనమూ లేనివాడు, తాను గొప్ప అని అనుకొంటే
తనను తాను మోసం చేసుకొన్న వాడౌతాడు. 4ప్రతి
ఒక్కడూ తన నడవడికను స్వయంగా పరీక్షించుకోవాలి.
అప్పుడు తాను మరొకరితో పోల్చుకోకుండా తన
నడతను గురించి గర్వించవచ్చు. 5ప్రతి ఒక్కడూ తన
కర్తవ్యాన్ని నిర్వర్తించాలి.

బానిస ... వేయండి ఆది. 21:10.

నిన్ను ... ప్రేమించు లేవీ. 19:18.

6దేవుణ్ణి గురించి బోధన పొందినవాడు, బోధించిన
వానికి అన్నివిధాల సహాయం చెయ్యాలి.
7మోసపోకండి, ప్రతి ఒక్కడూ తాను నాటిన చెట్టు
ఫలాన్నే పొందుతాడు. ఈ విషయంలో దేవుణ్ణి మోసం
చెయ్యలేము. 8శారీరికవాంఛలు అనే పొలంలో విత్తనం
నాటితే మరణాన్ని ఫలంగా పొందుతాడు. పరిశుద్ధా
త్మను మెప్పించే విధంగా నాటితే పరిశుద్ధాత్మ నుండి
అనంతజీవితం అనే ఫలం పొందుతాడు. 9కనుక మనం
విశ్రాంతి తీసుకోకుండా మంచి చేద్దాం. మనము విడువ
కుండా మంచి చేస్తే సరియైన సమయానికి మంచి
అనే పంటకోయ గలుగుతాము. 10మనకు మంచి చేసే
అవకాశం ఉంది కనుక అందరికీ మంచి చేద్దాం.
ముఖ్యంగా విశ్వాసులకు మంచి చేద్దాం.

చివరి మాట

11ఇది మీకు నేను నా స్వహస్తాలతో వ్రాసాను.
మీరు గమనించాలని అక్షరాలు ఎంత పెద్దగా వ్రాసానో
చూడండి. 12నలుగురిలో మంచి పేరు పొందాలను
కొన్నవాళ్ళు సున్నతి చేయించుకోమని మిమ్మల్ని
ఒత్తిడి చేస్తున్నారు. వాళ్ళీవిధంగా చెయ్యటానికి ఒకే
ఒక కారణం ఉంది. అది క్రీస్తు సిలువనుగురించి
బోధించటంవల్ల కలిగే హింసనుండి తప్పించుకోవాలని
వాళ్ళ ఉద్దేశ్యం.
13సున్నతి చేసుకొన్నవాళ్ళుకూడా ధర్మశాస్త్రాన్ని
ఆచరించరు. కాని శారీరకంగా వాళ్ళు గర్వించటానికి
మిమ్మల్ని సున్నతి చేయించు కోమంటున్నారు.
14యేసుక్రీస్తు ప్రభువు యొక్క సిలువయందు
తప్ప మరి దేనియందును అతిశయించను. ఎందు
కనగా క్రీస్తు సిలువ ద్వారా లోకానికి నేను, నాకు
లోకం చచ్చియున్నాము. 15సున్నతి చేయించుకొన్నా
చేయించుకోకపోయినా ఒకటే. క్రొత్త జీవితం
పొందటం ముఖ్యం.
16ఈ నియమాల్ని పాటించే వాళ్ళందరికీ, దేవుని
ఇశ్రాయేలు ప్రజలకు శాంతి, అనుగ్రహం లభించును
గాక.
17చివరకు, నా దేహంపై యేసును గురించి పొందిన
గుర్తులు ఉన్నాయి. కనుక నా కెవ్వరూ ఆటంకం కలి
గించకుండా ఉండండి.
18సోదరులారా! యేసుక్రీస్తు ప్రభువు యొక్క అను
గ్రహము మీ ఆత్మకు తోడై ఉండుగాక! ఆమేన్.

ఎఫెసీయులకు వ్రాసిన లేఖ

1 దైవేచ్ఛవల్ల యేసు క్రీస్తు అపొస్తలుడు అయిన
పౌలు నుండి యేసు క్రీస్తును విశ్వసించే ఎఫెసు
లోని* పవిత్రులకు:
2మన ప్రభువైన యేసు క్రీస్తు, మన తండ్రియైన
దేవుడు మీకు అనుగ్రహం, శాంతి ప్రసాదించు గాక!

క్రీస్తులో ఆత్మీయ దీవెనలు

3మన యేసు క్రీస్తు ప్రభువుకు తండ్రి అయినటు
వంటి దేవునికి స్తుతి కలుగుగాక! దేవుడు పరలోకానికి
చెందిన మనకు ఆత్మీయతకు కావలసిన వన్నీ మనలో
క్రీస్తు ద్వారా సమకూర్చి మనల్ని దీవించాడు. 4మనము
తన దృష్టియందు పవిత్రంగా ఏ తప్పూ చెయ్యకుండా
ఉండాలని ప్రపంచాన్ని సృష్టించక ముందే క్రీస్తులో
మనల్ని తన ప్రేమవల్ల ఎన్నుకొన్నాడు. 5యేసు క్రీస్తు
ద్వారా మనల్ని తన కుమారులుగా ప్రేమతో దగ్గరకు
చేర్చుకోవాలని సృష్టికి ముందే నిర్ణయించాడు. ఇదే
ఆయనఉద్దేశ్యము. ఇలా చేయటమే ఆయన ఆనందం!
6కనుక ఈ అద్భుతమైన అనుగ్రహాన్ని తాను ప్రేమి
స్తున్న క్రీస్తులో ఉన్న మనకు ఉచితంగా యిచ్చిన
దేవుణ్ణి మనము స్తుతించుదాం. 7ఆయన రక్తం వల్ల
మనకు విడుదల కలిగింది. మన పాపాలు క్షమించ
బడ్డాయి. ఆయన అనుగ్రహం ఎంతో గొప్పది. 8ఆ
అనుగ్రహాన్ని దేవుడు మనపై ధారాళంగా కురిపించాడు.
ఇది బాగా అలోచించి దివ్యజ్ఞానంతో చేసాడు. 9ఆయన
తాను క్రీస్తు ద్వారా ఆనందముతో చెయ్యదలచిన
మర్మాన్ని తన యిచ్ఛానుసారం మనకు తెలియ
చేసాడు. 10సరియైన సమయం రాగానే తాను పూర్తి
చేయదలచిన దాన్ని పూర్తి చేస్తాడు. సృష్టినంతటిని,
అంటే భూలోకాన్ని, పరలోకాన్ని ఒకటిగా చేసి దానికి
క్రీస్తును అధిపతిగా నియమిస్తాడు.
11అన్నీ ఆయన ఉద్దేశ్యానుసారం, ఆయన నిర్ణ
యించిన విధంగా సంభవిస్తాయి. తాను సృష్టికి ముందు
నిర్ణయించిన విధంగా తన ఉద్దేశ్యం ప్రకారం మనము
క్రీస్తులో ఐక్యతపొంది ఆయన ప్రజగా ఉండేటట్లు
ఆయన మనల్ని ఎన్నుకున్నాడు. 12క్రీస్తు మనకు
రక్షణ యిస్తాడని విశ్వసించిన వాళ్ళలో మనము
మొదటివాళ్ళము. మనము ఆయన మహిమకు కీర్తి
కలిగించాలని ఆయన ఉద్దేశ్యము. ఆయన మహిమను
బట్టి ఆయనన్ను స్తుతించుదాం. 13మీరు రక్షణను
గురించి చెప్పబడిన సువార్త విన్నారు. ఆ గొప్ప సత్యం
మీకు లభించింది. కనుక మీకు కూడా క్రీస్తులో ఐక్యత
కలిగింది. ఆయన్ని మీరు విశ్వసించినప్పుడు మీపై
ముద్ర వేయబడింది. ఆ ముద్రే దేవుడు వాగ్దానం
చేసిన పరిశుద్ధాత్మ. 14తన ప్రజలందరికీ రక్షణ కలిగే
వరకు వారసత్వానికి హామీగా ఆయన పరిశుద్ధాత్మను
మనదగ్గర ఉంచాడు. ఇది ఆయన మహిమ కోసం
జరిగింది.

పౌలు యొక్క ప్రార్థన

15ఈ కారణాన నేను మీకు యేసు ప్రభువుపట్ల
ఉన్న విశ్వాసాన్ని గురించి, విశ్వాసులపట్ల మీకున్న
ప్రేమను గురించి విన్నప్పటినుండి 16దేవునికి కృతజ్ఞ
తలు చెప్పటం మానలేదు. ప్రార్థించినప్పుడు మిమ్మల్ని
తలుచుకోవటం మానలేదు. 17నేను ఎల్లప్పుడు మన
క్రీస్తు ప్రభువు యొక్క దేవుడు అయిన ఆ మహిమగల
తండ్రి మీకు పరిశుద్ధాత్మను యివ్వాలని ప్రార్థిస్తు
న్నాను. ఆ పరిశుద్ధాత్మ మీకు జ్ఞానాన్నిచ్చి, దేవుణ్ణి
తెలియజేయాలని నా అభిలాష. అప్పుడు మీరు దేవుణ్ణి
యింకా ఎక్కువగా తెలుసుకోగలుగుతారు. 18మీ మనో
నేత్రాలు తెరుచుకోవాలని, మీరు ఆశిస్తున్న వార
సత్వాన్ని గురించి తెలుసుకోవాలని నా ప్రార్థన. ఆ
వారసత్వం మీకివ్వటానికి ఆయన మిమ్మల్ని పిలిచాడు.
అప్పుడు ఆయన తన విశ్వాసులకు వాగ్దానం చేసిన
ఆశీస్సులు ఎంత అద్భుతమైనవో మీరు చూడగలుగు
తారు. 19క్రీస్తును విశ్వసించే మనలో పని చేస్తున్న
ఆయన శక్తి ఎంత ఉత్తమమైనదో మీరు తెలుసు
కోవాలని నా ప్రార్థన. 20ఈ శక్తి ద్వారా క్రీస్తును బ్రతి
కించి పరలోకంలో తన కుడివైపు కూర్చోబెట్టుకు
న్నాడు. 21దేవుడు క్రీస్తుకు యిచ్చిన స్థానం అన్ని
హోదాలకన్నా, అన్ని అధికారాలకన్నా, అన్ని శక్తుల
కన్నా, అన్ని రాజ్యాలకన్నా గొప్పది. అది ప్రస్తుత
మున్న బిరుదులకన్నా, భవిష్యత్తులో లభించే బిరుదుల
కన్నా గొప్పది. 22దేవుడు అన్నిటిని ఆయన పాదాల
క్రింద ఉంచి, ఆయన్ని సంఘానికి సంబంధించిన వాట

ఎఫెసు కొన్ని ప్రాచీన ప్రతుల్లో ఈ పదం లేదు.

న్నిటిపై అధిపతిగా నియమించాడు. 23సంఘము
ఆయన శరీరం. ఆయన అన్నిటికీ అన్ని విధాల పరి
పూర్ణత కలిగిస్తాడు. సంఘం కూడా ఆయన వల్ల పరి
పూర్ణత పొందుతుంది.

క్రీస్తులో పునర్జీవం

2 ఇక మీ విషయమా! ఇదివరలో మీరు మీ పాపాల్లో,
అతిక్రమాల్లో మరణించారు. 2అప్పుడు మీరు
ప్రపంచాన్ని అనుసరించి జీవించారు. వాయుమండలా
ధికారిని అనుసరించే వాళ్ళు. ఆ వాయుమండలాధికారి
ఆత్మ దేవునికి అవిధేయతగా ఉన్నవాళ్ళలో ఇప్పుడూ
పని చేస్తుంది. 3నిజానికి మనం కూడా మన మానవ
స్వభావం వల్ల కలిగే వాంఛల్ని, శారీరిక వాంఛల్ని,
మన ఆలోచనలవల్ల కలిగే వాంఛల్ని తృప్తిపరుచు
కుంటున్న వాళ్ళలా జీవించాము. కాబట్టి వాళ్ళలా
మనము కూడా దేవుని కోపానికి గురి అయ్యాము.
4కాని దేవుడు కరుణామయుడు. ఆయనకు మనపై
అపారమైన ప్రేమ ఉంది. 5మనము అవిధేయత వల్ల
ఆత్మీయ మరణం పొందినా ఆయన మనల్ని క్రీస్తుతో
పాటు బ్రతికించాడు. ఆయన అనుగ్రహం మిమ్మల్ని
రక్షించింది. 6మనకు యేసు క్రీస్తులో కలిగిన ఐక్యతవల్ల
పరలోకంలో తనతో కలిసి రాజ్యం చెయ్యటానికి
మనల్ని క్రీస్తుతో పాటు బ్రతికించాడు. 7యేసు క్రీస్తు
ద్వారా తన అనుగ్రహాన్ని తెలియజేసి, తన అపారమైన
దయ మనపై చిరకాలం ఉంటుందని నిరూపించాడు.
8మీరు ఆయన అనుగ్రహంవల్ల రక్షింపబడ్డారు. మీలో
విశ్వాసం ఉండటం వల్ల మీకాఅనుగ్రహం లభించింది.
అది మీరు సంపాదించింది కాదు. దాన్ని దేవుడు మీకు
ఉచితంగా యిచ్చాడు. 9అది మీ కృషి వల్ల లభించింది
కాదు. కనుక గొప్పలు చెప్పుకోవటానికి అవకాశం
లేదు. 10దేవుడు మన సృష్టికర్త. ఆయన యేసు క్రీస్తులో
మనలను సత్కార్యాలు చేయటానికి సృష్టించాడు. ఆ
సత్కార్యాలు ఏవో ముందే నిర్ణయించాడు.

మనము క్రీస్తులో ఒకటిగా ఉన్నాము

11మీరు యూదులుగా పుట్టలేదు. కనుక యూదులు
మిమ్మల్ని ‘సున్నతి చేయించుకోని వాళ్ళు’ అని
అంటారు. తాము సున్నతి పొందిన వాళ్ళైనందుకు
వాళ్ళు గర్విస్తూవుంటారు. వీళ్ళ సున్నతి శారీరక
మైనది. ఆత్మవల్ల పొందింది కాదు. ఇది మీరు జ్ఞాపకం
ఉంచుకోండి. 12అంతేకాక ఒకప్పుడు మీరు క్రీస్తుతో
కాక విడిగా ఉండేవాళ్ళు. ఇశ్రాయేలు దేశంలో మీకు
పౌరసత్వం లేదు. దేవుడు వాగ్దానం చేసిన ఒడంబడికలో
మీకు భాగం లేదు. మీరు రక్షణ లభిస్తుందన్న ఆశలే
కుండా, ఈ ప్రపంచంలో దేవుడనే వాడు లేకుండా
జీవించారు. ఇది కూడా మీరు జ్ఞాపకం ఉంచుకోండి.
13కాని ఒకప్పుడు దూరంగా ఉన్న మీరు క్రీస్తు రక్తం
వల్ల దేవునికి దగ్గర అయ్యారు. 14మనకు సంధి
కలిగించిన వ్యక్తి క్రీస్తు. ఆయన యిద్దరినీ ఒకటిగా
చేసి ద్వేషమనే అడ్డుగోడను నిర్మూలించాడు. 15ధర్మ
శాస్త్రాన్ని, అందులో చెప్పిన ఆజ్ఞల్ని, నియమాల్ని
తన ప్రాణం అర్పించి రద్దు చేసాడు. ఇద్దరినీ కలిపి
తనలో ఒక క్రొత్త మనిషిని సృష్టించి శాంతి స్థాపించాలని
ఆయన ఉద్దేశ్యం. 16ఈ విధంగా సిలువద్వారా వాళ్ళ
మధ్య ఉన్న ద్వేషాన్ని నిర్మూలించి ఒకటిగా ఉన్న ఆ
క్రొత్త మనిషికి, దేవునికి సంధి కుదర్చాలని ఆయన
ఉద్దేశ్యం. 17క్రీస్తు వచ్చి దూరంగా ఉన్న మీకు, మరియు
దగ్గరగా ఉన్న వాళ్ళకు శాంతి సువార్తను ప్రకటించాడు.
18ఆయన కారణంగా మన యిద్దరికీ, తండ్రి దగ్గరకు
ఒక ఆత్మద్వారా వెళ్ళే అవకాశం కలిగింది.
19అందువల్ల మీరిక మీదట పరులు కారు. పరదేశీ
యులు కారు. పవిత్రులతో కలిసి జీవిస్తున్న తోటి
పౌరులు. దేవుని కుటుంబానికి చెందిన సభ్యులు.
20మీరు కూడా అపొస్తలులు, ప్రవక్తలు వేసిన పునాదిపై
కట్టబడ్డారు. క్రీస్తు దానికి ప్రధానమైన మూలరాయి.
21ఆయన వల్ల ఈ ఇల్లు సక్రమంగా నిర్మింపబడి అభి
వృద్ధి చెందుతుంది. అది ప్రభువు పవిత్ర దేవాలయము.
22ఆయనలో ఐక్యత పొందిన మిమ్మల్ని కూడా యిత
ర్లతో చేర్చి ఈ ఇల్లు నిర్మింపబడుతుంది. ఈ
యింటిలో దేవుని ఆత్మ నివసిస్తాడు.

పౌలు యూదులుకాని వాళ్ళకు బోధించుట

3 అందువల్ల యూదులు కాని మీ కోసం పౌలు
అను నేను, యేసు క్రీస్తు ఖైదీని అయ్యాను.
2దేవుడు నన్ను అనుగ్రహించి మీకోసం ఈ పని నాకు
అప్పగించినట్లు మీరు తప్పకుండా వినేవుంటారు. 3ఈ
రహస్యం నాకు తెలుపబడినట్లు నేను యిదివరకే
క్లుప్తంగా మీకు వ్రాసాను. 4క్రీస్తును గురించి రహస్య
జ్ఞానం నాకు అర్థమైనట్లు నేను వ్రాసింది చదివితే
మీకు తెలుస్తుంది. 5ఈ రహస్యజ్ఞానాన్ని దేవుడు మన
పూర్వీకులకు ఇవ్వలేదు. ఇప్పుడా రహస్యజ్ఞానాన్ని
దేవుడు తన ఆత్మ ద్వారా పవిత్రులైన అపొస్తలులకు,
ప్రవక్తలకు, తెలియచేసాడు. 6ఆ రహస్యం ఏమిటంటే,
సువార్త వల్ల యూదులు కానివాళ్ళు ఇశ్రాయేలు
వాళ్ళతో సహా వారసులౌతారు. వాళ్ళు ఒకే శరీరానికి
సంబంధించిన అవయవాలు. అంతేకాక దేవుడు యేసు
క్రీస్తు ద్వారా చేసిన వాగ్దానానికి వాళ్ళు భాగస్తులు.
ఇది సువార్త వల్ల సంభవిస్తోంది.
7దేవుడు తన శక్తిని నాపై ఉపయోగించి తన
అనుగ్రహాన్ని నాకు వరంగా ప్రసాదించటం వల్ల నేను
ఈ సువార్తకు దాసుణ్ణయ్యాను. 8దేవుని ప్రజలంద
రిలో నేను అధముణ్ణి. అయినా దేవుడు నాకీవరం
ప్రసాదించాడు. క్రీస్తులో ఉన్న అనంతమైన ఐశ్వర్యాన్ని
గురించి యూదులుకాని వాళ్ళకు బోధించే అవకాశం

నాకిచ్చి నన్ను అనుగ్రహించాడు. 9అన్నిటినీ సృష్టించిన
దేవుడు తరతరాల నుండి తనలో దాచుకొన్న ఈ
రహస్య ప్రణాళికను ప్రతి ఒక్కరికీ స్పష్టం చేయుమని
నాకు అప్పగించాడు. 10వాయుమండలంలో ఉన్న పాల
కులకు, అధికారులకు సంఘంద్వారా అన్నిటిలో అతీ
తుడైన దేవుని జ్ఞానాన్ని తెలియచేయాలని ఆయన
ఉద్దేశ్యం. 11దేవుడు యిలా చెయ్యాలని కాలానికి ముందే
అనుకున్నాడు. ఆ అనుకొన్న దాన్ని ఇప్పుడు మన
యేసు క్రీస్తు ద్వారా సాధించాడు. 12క్రీస్తుతో మనకు
కలిగిన ఐక్యత వల్ల మరియు ఆయనలో మనకున్న
విశ్వాసం వల్ల మనము దేవుని సమక్షంలో ధైర్యంగా
సంపూర్ణమైన స్వేచ్ఛతో నిలబడగలుగుతున్నాము.
13మీ కోసం నేను కష్టాలు అనుభవిస్తున్నందుకు అధైర్య
పడకండి. ఇది నా విజ్ఞప్తి. నా కష్టాల వల్ల మీకు
గౌరవం లభిస్తుంది.

ఎఫెసీయుల కోసం ప్రార్థన

14ఈ కారణాన నేను తండ్రి ముందు మోకరిల్లుచు
న్నాను. 15కనుక భూలోకంలో, పరలోకంలో ఉన్న
విశ్వాసులందరు ఆయన పేరులో ఒకే కుటుంబముగా
జీవిస్తున్నారు. 16ఆయన తన అనంతమైన మహిమతో
పరిశుద్ధాత్మ ద్వారా శక్తినిచ్చి ఆత్మీయంగా బలపరచు
మని వేడుకొంటున్నాను. 17అప్పుడు క్రీస్తు మీలో
విశ్వాసం ఉండటం వల్ల మీ హృదయాల్లో నివసిస్తాడు.
మీ వేర్లు ప్రేమలో నాటుక పోయేటట్లు చేయుమనీ
మీ పునాదులు ప్రేమలో ఉండేటట్లు చేయుమనీ ప్రార్థి
స్తున్నాను. 18అప్పుడు మీరు పవిత్రులతో సహా క్రీస్తు
ప్రేమ ఎంత అనంతమైనదో, ఎంత లోతైనదో అర్థం
చేసుకో కలుగుతారు. 19జ్ఞానాన్ని మించిన క్రీస్తు
ప్రేమను మీరు తెలుసుకోవాలని దేవునిలో ఉన్న పరి
పూర్ణత మీలో కలగాలని నా ప్రార్థన.

20దేవుడు మనమడిగిన దానికన్నా, ఊహించిన దాని
కన్నా ఎక్కువే యివ్వగలడు. ఇది మనలో పని చేస్తున్న
ఆయన శక్తిద్వారా సంభవిస్తోంది. 21సంఘంలో యేసు
క్రీస్తు ద్వారా దేవునికి చిరకాలం శాశ్వతమైన మహిమ
కలుగుగాక! ఆమేన్.

క్రీస్తు దేహంలో ఐక్యత

4 ప్రభువు మిమ్మల్ని పిలిచిన పిలుపు సార్థకమయ్యే
టట్లు జీవించుమని ప్రభువు యొక్క ఖైదీనైన
నేను విజ్ఞప్తి చేస్తున్నాను. 2అన్ని వేళలా విధేయతగా,
శాంతంగా ఉండండి. వినయంతో, దయతో, సహ
నంతో జీవించండి. ఇతర్ల తప్పులను ప్రేమతో క్షమిం
చండి. 3శాంతి కలిగించిన బంధంతో పరిశుద్ధాత్మ
యిచ్చిన ఐక్యతను పొందటానికి అన్నివిధాలా
ప్రయత్నంచెయ్యండి. 4శరీరము ఒక్కటే, ఆత్మయు
ఒక్కటే, నిరీక్షణ ఒక్కటే, 5ఆ ఒకే నిరీక్షణయం
దుండుటకే ఆయన మనలను పిలిచాడు. అదే విధముగా
ప్రభువు ఒక్కటే విశ్వాసము ఒక్కటే, బాప్తిస్మము
ఒక్కటే. దేవుడు ఒక్కడే. 6ఆయనే అందరికి తండ్రి.
అందరికి ప్రభువు. అందరిలో ఉన్నాడు. అందరి ద్వారా
పని చేస్తున్నాడు.

7క్రీస్తు చెప్పిన విధంగా ప్రతి ఒక్కరికి కృప యివ్వ
బడింది. 8అందువల్ల లేఖనాల్లో ఇలా వ్రాయబడి ఉంది:

> "ఆయన పైకి వెళ్ళినప్పుడు బంధితుల్ని
> వరుసగా తనతో తీసుకు వెళ్ళాడు. మాన
> వులకు వరాలిచ్చాడు."
>
> *కీర్తన 68:18*

9"ఆయన పైకి వెళ్ళాడు" అని అనటంలో అర్థమే
మిటి? ఆయన క్రిందికి, అంటే భూమి క్రింది భాగాలకు
దిగి వచ్చాడనే అర్థం కదా! 10క్రిందికి దిగి వచ్చిన
వాడే ఆకాశములను దాటి పైకి వెళ్ళాడు. ఆ విధంగా
పైకి వెళ్ళి లోకాలన్నిటిని నింపి వేసాడు. 11కొందరు
అపొస్తలులు కావాలని, కొందరు ప్రవక్తలు కావాలని,
కొందరు సువార్తికులు కావాలని, కొందరు సంఘ కాప
రులు కావాలని, మరి కొందరు బోధకులు కావాలని
ఆదేశించి వాళ్ళకు తగిన వరాలిచ్చాడు. 12పవిత్రుల్ని
సేవా కార్యాలకు సిద్ధం చేయాలనీ, దాని వల్ల క్రీస్తు
శరీరం అభివృద్ధి చెందాలని ఆయన ఉద్దేశ్యం.
13అప్పుడు మనము విశ్వాసంతో, దేవుని కుమారుణ్ణి
గురించిన జ్ఞానంలో ఒకటిగా ఉంటాము. క్రీస్తులో
ఉన్న పరిపూర్ణతను పొందేదాకా ఆత్మీయంగా అభివృద్ధి
చెందుతాము.

14అప్పుడు మనము పసిపిల్లల వలె ఉండము. అల
లకు యిటు అటు కొట్టుకొనిపోము. గాలిలాంటి ప్రతి
బోధనకు కదిలిపోము. కపటంతో, కుయుక్తితో పన్నిన
మాయోపాయాలకుమోసపోకుండా ఉంటాము.

15మనము ప్రేమతో నిజం చెబుతూ అన్ని విధాల
అభివృద్ధిచెంది శిరస్సైన క్రీస్తును చేరుకోవాలి. 16శరీ
రంలోని అన్నిభాగాలు ఆయన ఆధీనంలో ఉంటాయి.
చక్కగా అమర్చబడిన ఆ భాగాలన్నీ కలిసి శరీరానికి
ఆధారమిస్తాయి. ఇలా ప్రతీ భాగం తన పని చెయ్య
టంవల్ల శరీరం ప్రేమతో పెరిగి అభివృద్ధి చెందుతుంది.

వెలుగు పిల్లలుగా జీవించటం

17ప్రభువు పేరిట నేను ఈ విషయం చెప్పి వారి
స్తున్నాను. ఇక మీదట యూదులుకాని వాళ్ళవలే జీవిం
చకండి. వాళ్ళ ఆలోచనలు నిరుపయోగమైనవి.
18వాళ్ళు చీకట్లో ఉన్నారు. వాళ్ళలో ఉన్న మూర్ఖత
కారణంగా వాళ్ళ హృదయాలు కఠినంగా ఉండటం
వల్ల వాళ్ళకు దేవుడిచ్చిన జీవితంలో భాగం లభించ

లేదు. [19]వాళ్ళు మంచిగా ఉండటం మానుకొన్నారు.
అంతులేని ఆశతో శారీరక సుఖాలు అనుభవిస్తూ అన్ని
రకాల అపవిత్రమైన సుఖాలకు మరిగారు. [20]కాని మీరు
క్రీస్తును గురించి నేర్చుకొన్నది యిది కాదు. [21]మీరు
యేసును గురించి విన్నారు. ఆయనలో ఉన్న సత్యాన్ని
ఆయన పేరిట నేర్చుకొన్నారు. [22]మీ గత జీవితం
మిమ్మల్ని పాడు చేసింది. దాన్ని మరిచిపొండి. మీ
మోసపు తలంపులు మిమ్మల్ని తప్పు దారి పట్టిం
చాయి. తద్వారా మీ గత జీవితం మిమ్మల్ని నాశనం
చేసింది. [23]మీ బుద్ధులు, మనస్సులు మారి మీలో
నూతనత్వం రావాలి. [24]దేవుడు తన పోలికలతో సృష్టిం
చిన క్రొత్త మనిషిగా మీరు మారాలి. ఆ క్రొత్త మనిషిలో
నిజమైన నీతి, పవిత్రత ఉన్నాయి.

[25]మనమంతా ఒకే శరీరానికి చెందిన వాళ్ళము కనుక
అబద్ధం చెప్పటం మానుకోవాలి. సత్యమే మాట్లాడాలి.
[26]మీరు మీ కోపంలో పాపం చెయ్యకండి. ఒకవేళ
కోప్పడినా సూర్యాస్తమయం కాకముందే మీకోపం తగ్గి
పోవాలి. [27]సాతానుకు అవకాశమివ్వకండి. [28]దొంగలు
యికమీదట దొంగతనం చెయ్యరాదు. వాళ్ళు తమ
చేతుల్ని మంచి పనులు చెయ్యటానికి ఉపయోగించాలి.
అప్పుడు వాళ్ళు పేద వాళ్ళకు సహాయం చెయ్య
గలుగుతారు.

[29]దుర్భాషలాడకండి. ఇతర్ల అభివృద్ధికి తోడ్పడే
విధంగా, వాళ్ళకు అవసరమైన విధంగా మాట్లాడండి.
మీ మాటలు విన్న వాళ్ళకు లాభం కలగాలి. [30]మీకు
విమోచన కలిగే రోజుదాకా మీలో ముద్రింపబడిన
దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకండి. [31]మీలో ఉన్న
కక్షను, కోపాన్ని, పోట్లాడే గుణాన్ని, దూషించే
గుణాన్ని, మీ నుండి తరిమి వేయండి. మీలో ఎలాంటి
చెడుగుణం ఉండకూడదు. [32]దయాదాక్షిణ్యాలు అల
వరచుకోండి. దేవుడు క్రీస్తు ద్వారా మిమ్మల్ని క్షమించి
నట్లు మీరు కూడా యితరులను క్షమించండి.

వెలుగులో జీవించటం

5 మీరు దేవుని సంతానం. మీరు ఆయనకు ప్రియ
మైన బిడ్డలు. కనుక ఆయన వలె ఉండటానికి
ప్రయత్నించండి. [2]క్రీస్తు మనల్ని ప్రేమించి పరిమళ
వాసనగా ఉండుటకు మనకోసం దేవునికి తనను తాను
ధూపంగా, బలిగా అర్పించుకొన్నాడు. మీరు ఆయనలా
మీ తోటి వాళ్ళను ప్రేమిస్తూ జీవించండి.

[3]కాని మీరు వ్యభిచారాన్ని గురించి గాని, అపవిత్ర
తను గురించి గాని, దురాశను గురించి గాని మాట
కూడా ఎత్తకూడదు. ఇలాంటి దుర్గుణాలు విశ్వాసుల్లో
ఉండకూడదు. [4]అంతేకాక మీరు బూతు మాటలు,
అర్థంలేని మాటలు పలుకకూడదు. అసభ్యమైన పరి
హాసాలు చేయకూడదు. వీటికి మారుగా అన్నివేళలా
దేవునికి కృతజ్ఞతతో ఉండండి. [5]ఒకటి మాత్రం తథ్య
మని గ్రహించండి. అవినీతి పరులు, అపవిత్రులు, అత్యా
శాపరులు, నిజానికి ఇలాంటివాళ్ళు విగ్రహారాధకులతో
సమానము, ఇలాంటివాళ్ళు దేవుడు మరియు క్రీస్తు
పాలిస్తున్న రాజ్యానికి వారసులు కాలేరు.

[6]వట్టిమాటలతో మిమ్మల్నెవరూ మోసం చెయ్య
కుండా జాగ్రత్తపడండి. దేవుని పట్ల అవిధేయత ఉన్న
వాళ్ళు శిక్షింపబడతారు. [7]వాళ్ళు చేస్తున్న పనుల్లో
పాల్గొనకండి. [8]ఒకప్పుడు మీరు చీకట్లో జీవించారు.
కాని ప్రభువులో ఐక్యత కలిగినందువల్ల ప్రస్తుతం వెలు
గులో జీవిస్తున్నారు. వెలుగు సంతానం వలే జీవించండి.
[9]ఎందుకంటే వెలుగునుండి మంచితనము, నీతి అనే
ఫలాలు లభిస్తాయి. [10]ప్రభువుకు ఏది ఇష్టమో తెలుసు
కొని ఆ ప్రకారము వెలుగు సంబంధులవలే చేయండి.
[11]చీకటికి సంబంధించిన కార్యాలు చెయ్యకండి. వాటి
వల్ల ఉపయోగం లేదు. అలాంటి కార్యాలు చేస్తున్న
వాళ్ళను గురించి అందరికీ చెప్పండి. [12]అవిధేయులు
రహస్యంగా చేసినవాటిని గురించి మాట్లాడటం కూడా
అవమాన కరం. [13]వాటిని వెలుగులోకి తెస్తే వాటి
నిజస్వరూపం బయటపడుతుంది. [14]వెలుగు అన్నీ
కనిపించేలా చేస్తుంది. అందువల్లే ఈ విధంగా వ్రాయ
బడింది:

"నిద్రిస్తున్న ఓ మనిషీ మేలుకో!
బ్రతికి లేచిరా!
క్రీస్తు నీపై ప్రకాశిస్తాడు."

[15]మీరు ఏ విధంగా జీవిస్తున్నారో జాగ్రత్తగా గమనిం
చండి. బుద్ధిహీనుల్లాకాక, బుద్ధిగలవారిలా జీవించండి.
[16]ఇవి మంచి రోజులు కావు. కనుక వచ్చిన ప్రతీ అవ
కాశాన్ని ఉపయోగించుకోండి. [17]మూర్ఖంగా ప్రవర్తించ
కండి. ప్రభువు ఆంతర్యాన్ని తెలుసుకోండి. [18]మత్తు
పదార్థాలు త్రాగుతూ త్రాగుబోతుల్లా జీవించకండి.
త్రాగుబోతుతనం వ్యభిచారానికి దారితీస్తుంది. కనుక
దానికి మారుగా పరిశుద్ధాత్మతో నింపబడండి. [19]స్తుతి
గీతాలతో, పాటలతో, ఆత్మీయ సంకీర్తనలతో హెచ్చ
రింపబడుతూ, ప్రభువును మీ మనస్సులలో కీర్తిస్తూ
స్తుతిగీతాలు, పాటలు పాడండి. [20]మన ప్రభువైన
యేసు క్రీస్తు పేరిట తండ్రియైన దేవునికి అన్ని వేళలా
కృతజ్ఞతలు చెల్లించండి.

భార్యాభర్తలు

[21]మీకు క్రీస్తుపట్ల భయ భక్తులు ఉన్నాయి. కనుక
ఒకరొకొకరు లోబడి ఉండండి.

[22]స్త్రీలు మీరు ప్రభువుపట్ల విశ్వాసం కనబరచండి.
అలాగే మీ భర్తలపట్ల కూడా గౌరవము కనబరుస్తూ
జీవించండి. [23]క్రీస్తు సంఘానికి శిరస్సు. సంఘము
ఆయనకు శరీరంలాంటిది. ఆయన దాన్ని రక్షిస్తు

న్నాడు. అదేవిధంగా భర్త, భార్యకు శిరస్సులాంటి వాడు.
24సంఘం క్రీస్తుకు విధేయతగా ఉన్నట్లే భార్య తన
భర్తకు అన్ని విషయాల్లో విధేయతగా ఉండాలి.
25క్రీస్తు తన సంఘాన్ని ప్రేమించి దాని కోసం
తనను అర్పించుకున్నట్లే భర్త తన భార్యను ప్రేమించి
తనను అర్పించుకోవటానికి సిద్ధంగా ఉండాలి. 26క్రీస్తు
తన సంఘాన్ని పవిత్రం చేయాలని తనను తాను
అర్పించుకున్నాడు. ఆ సంఘాన్ని దేవుని వాక్యమను
నీళ్ళతో కడిగాడు; సువార్త సందేశంతో దాన్ని శుద్ధీక
రించాడు. 27దాన్ని తేజోవంతంగా, పవిత్రంగా మరకా
మచ్చా లేకుండా, మరే తప్పూ లేకుండా, అపకీర్తి
లేకుండా చేసేందుకు ఆ సంఘం కోసం తనకు తానే
అర్పించుకొన్నాడు. 28అదే విధంగా భర్త తన భార్యను
తన శరీరంగా భావించి ప్రేమించాలి. తన భార్యను
ప్రేమిస్తే తనను తాను ప్రేమించు కొన్నదానితో సమా
నము. 29సహజంగా ఎవ్వరూ తమ శరీరాన్ని ద్వేషిం
చరు. అందరూ తమ శరీరాన్ని పోషించుకొంటూ
రక్షించుకొంటారు. 30అదే విధంగా మనము క్రీస్తు శరీ
రంలో భాగాలము. కనుక ఆయన సంఘంగా ఉన్న
మనల్ని ఆయన పోషించి రక్షిస్తాడు. 31“ఈ కారణంగా
పురుషుడు తన తల్లి దండ్రులను వదిలి తన భార్యతో
కలిసి జీవిస్తాడు. వాళ్ళిద్దరూ ఒకే శరీరంగా జీవిస్తారు.”*
32ఇది గొప్ప రహస్యం. కాని నేను క్రీస్తును గురించి
ఆయన సంఘాన్ని గురించి మాట్లాడుతున్నాను. 33ఏది
ఏమైనా ప్రతి ఒక్కడూ తనను తాను ప్రేమించు
కొన్నంతగా తన భార్యను ప్రేమించాలి. భార్య తన
భర్తను గౌరవించాలి.

తల్లిదండ్రుల్ని గౌరవించండి

6 బిడ్డలారా! ప్రభువు ఆజ్ఞాపించిన విధంగా మీరు
మీ తల్లిదండ్రుల్ని గౌరవించండి. ఇది మంచిపని,
2“మీ తల్లిదండ్రుల్ని గౌరవించండి”* అన్న దేవుని
ఆజ్ఞ వాగ్దానముతో కూడినవాటిలో మొదటిది. 3“మీకు
శుభం కలుగుతుంది. భూలోకంలో మీ ఆయువు అభి
వృద్ధిచెంది ఆనందంగా జీవిస్తారు.”*
4తండ్రులు తమ పిల్లలకు కోపం కలిగించరాదు.
దానికి మారుగా ప్రభువు చెప్పిన మార్గాన్ని వాళ్ళకు
బోధించి, అందులో శిక్షణనిచ్చి వాళ్ళను పెంచాలి.

బానిసలు, యజమానులు

5బానిసలు తమ యజమానుల పట్ల విధేయతతో
ఉండాలి. వాళ్ళకు మనస్ఫూర్తిగా క్రీస్తుకు విధేయులై
నట్లు సేవ చెయ్యాలి. 6వాళ్ళ అభిమానం సంపాదిం
చాలనే ఉద్దేశ్యంతో వాళ్ళు గమనిస్తున్నప్పుడు
మాత్రమే కాక అన్నివేళలా మీ పనులు మీరు చెయ్యాలి.
మీరు క్రీస్తు బానిసలు. కనుక మనస్ఫూర్తిగా దైవేచ్ఛాను
సారం చెయ్యండి. 7సంతోషంగా సేవ చెయ్యండి.
మానవుల సేవ చేస్తున్నామని అనుకోకుండా ప్రభువు
సేవ చేస్తు న్నట్లు భావించండి. 8ప్రభువు మనిషి చేసిన
సేవను బట్టి ప్రతిఫలం ఇస్తాడు. అతడు బానిస
అయినాసరే. లేక యజమాని అయినాసరే. ఇది మీరు
జ్ఞాపకం ఉంచు కోండి. 9యజమానులు బానిసలపట్ల
మంచిగా ఉండాలి. యజమానులు బానిసలను భయ
పెట్టరాదు. మీ యజమాని, వాళ్ళ యజమాని పర
లోకంలో ఉన్నాడు. ఆయన పక్షపాతం చూపడు.

దేవుడు యిచ్చిన ఆయుధాలు

10చివరకు చెప్పేదేమిటంటే ప్రభువుతో మీకు
లభించిన ఐక్యత మీకు అధిక బలాన్నిస్తుంది. ఆయ
నలో ఉన్న శక్తి మీకు శక్తినిస్తుంది. 11సైతాను పన్నే
పన్నాగాలను ఎదిరించటానికి దేవుడిచ్చిన ఆయుధాల
న్నిటిని ధరించండి. 12మనం పోట్లాడు తున్నది మాన
వులతో కాదు. చీకటిని పాలించే వాళ్ళతో, దానిపై
అధికారమున్నవాళ్ళతో, చీకటిలోని శక్తులతో, ఆకా
శంలో కనిపించని దుష్టశక్తులతో మనం పోరాడుతు
న్నాము. 13కనుక దేవుడిచ్చిన ఆయుధాలను ధరిం
చండి. అప్పుడు ఆ దుర్దినమొచ్చి నప్పుడు మీరు
శత్రువును ఎదిరించ గలుగుతారు. చివరిదాకా పోరాడాక
కూడా మీ యుద్ధరంగంలో మీరు నిలబడగలుగుతారు.
14కనుక ధైర్యంగా నిలబడండి. సత్యమనేదట్టి
నడుముకు చుట్టుకొని, నీతి అనే కవచాన్ని ధరించండి.
15శాంతి సందేశమనే పాదరక్షల్ని ధరించి సిద్ధంగా
ఉండండి. 16వీటితో పాటు విశ్వాసమనే డాలును
ధరించి సైతాను ప్రయోగించే అగ్నిబాణాల్ని ఆర్ప
టానికి సిద్ధంకండి. 17రక్షణ అనే శిరస్త్రాణము, ఆత్మ
యిచ్చిన వాక్యమనే దేవుని ఖడ్గాన్ని ధరించండి. 18ప్రార్థ
నలు, విన్నపాలు, పరిశుద్ధాత్మ ద్వారా చెయ్యండి.
అన్నివేళలా ప్రార్థించండి. మెలకువతో ఉండండి.
దేవుని ప్రజలకోసం ప్రార్థించటం మానవద్దు. వాళ్ళ
కోసం అన్ని వేళలా ప్రార్థించండి.
19నేను నా నోరు కదల్చినప్పుడు దేవుడు తన
వాక్యాన్ని నాకందివ్వాలని నాకోసం కూడా ప్రార్థిం
చండి. అప్పుడు నేను దైవసందేశంలో ఉన్న రహ
స్యాన్ని ధైర్యంగా చెప్పగలుగుతాను. 20సంకెళ్ళలో
వున్న నేను ఈ సందేశం బోధించటానికి రాయబారిగా
వచ్చాను. నేను ధైర్యంగా ప్రకటించాలి కనుక ఆ ధైర్యం
నాలో కలిగేటట్లు నాకోసం ప్రార్థించండి.
21ప్రభువును విశ్వసిస్తున్న సేవకుడును, మన
ప్రియ సోదరుడునైన 'తుకికు' మీకు అన్నీ చెబుతాడు.
అతని ద్వారా మీకు నేను ఎలా ఉన్నానో, ఏమి చేస్తు

ఈ కారణంగా ... శరీరంగా జీవిస్తారు ఆది. 2:24.

మీ తల్లి... గౌరవించండి ద్వితీ. 5:16.

మీకు ... జీవిస్తారు ద్వితీ. 5:16.

న్నానో తెలుస్తుంది. 22మేము ఏవిధంగా ఉన్నామో
మీరు తెలుసుకోవాలని మరియు అతడు మీకు
ప్రోత్సాహం కలిగించాలని అతణ్ణి నేను మీ దగ్గరకు
పంపుతున్నాను. 23సోదరులందరికీ తండ్రియైన దేవుని
నుండి, యేసు క్రీస్తు ప్రభువు నుండి విశ్వాసంతోపాటు
శాంతి, ప్రేమ లభించుగాక! 24మన యేసు క్రీస్తు ప్రభు
వును ప్రేమించే వాళ్ళకు ఆయన అనుగ్రహం
ఎల్లప్పుడూ లభించుగాక!

ఫిలిప్పీయులకు వ్రాసిన లేఖ

1 యేసు క్రీస్తు సేవకులైన పౌలు మరియు తిమో
తియు, యేసు క్రీస్తులో ఐక్యమై, ఫిలిప్పీ పట్ట
ణంలో నివసిస్తున్న పవిత్రులకు, పెద్దలకు, పరిచారకు
లకు వ్రాయునది ఏమనగా: 2మన తండ్రియైన దేవుని
నుండి, యేసు క్రీస్తు ప్రభువు నుండి మీకు అను
గ్రహము, శాంతి లభించును గాక!

కృతజ్ఞత, ప్రార్థన

3నేను మిమ్మల్ని తలచుకొన్నప్పుడెల్లా దేవునికి
కృతజ్ఞతలు చెప్పుకొనుచున్నాను. 4కనుక మీకోసం
ప్రార్థించినప్పుడెల్లా ఆనందంతో ప్రార్థిస్తాను. 5దైవ
సందేశం ప్రచారం చెయ్యటానికి మీరు మొదటి రోజు
నుండి ఈ రోజుదాకా నాతో కలిసి పని చేసారు. 6ఈ
మంచికార్యాన్ని మీలో ప్రారంభించినవాడు అది పూర్తి
అయ్యేదాకా, అంటే యేసు క్రీస్తు వచ్చే దాకా కొనసాగి
స్తాడని నాకు నమ్మకం ఉంది.
7మీరు నా హృదయంలో ఉన్నారు. కనుక మీ
అందర్ని గురించి నేనీవిధంగా ఆలోచించటం సమంజ
సమే. ఎందుకంటే నేను సంకెళ్ళలో ఉన్నా, లేక సువా
ర్తను ప్రకటిస్తూ దానిలో ఉన్న నిజాన్ని నిరూపిస్తూ,
స్వేచ్ఛగా పర్యటన చేస్తున్నా దైవానుగ్రహాన్ని మీరు
నాతో కలిసి పంచుకొన్నారు. 8మీ పట్ల నాకున్న
ప్రేమ యేసు క్రీస్తు నుండి వచ్చిందని నేను దైవసాక్షిగా
చెపుతున్నాను.
9ఇదే నా ప్రార్థన:

మీ ప్రేమ అవధులు లేకుండా పెరగాలి,
దానితో బాటు మీకు నిజమైన జ్ఞానము,
ఆ జ్ఞానంలోని లోతులు తెలుసుకొనే శక్తి
కలగాలి.
10 అప్పుడు మీకు మంచి, చెడు విడమరిచే
శక్తి కలుగుతుంది. క్రీస్తు వచ్చే వరకు మీరు
పవిత్రంగా ఎలాంటి అపవాదులు లేకుండా
ఉండగలుగుతారు.
11 మీరు నీతిగా జీవించటం వల్ల ఫలం పొందు
తారు. ఆ ఫలం యేసుక్రీస్తు నుండి వచ్చి
మీలో నిండిపోతుంది. తద్వారా దేవునికి
కీర్తి, స్తుతి కలుగుతుంది.

పౌలు సంకెళ్ళు, సువార్త

12సోదరులారా! నాకు జరిగిన సంఘటనలు దైవ
సందేశాన్ని ప్రచారం చేయటానికి తోడ్పడుతాయని
మీరు గమనించాలి. 13ఈ సంఘటనలు సంభవించటం
వల్ల క్రీస్తుకోసం సంకెళ్ళలో బంధింపబడ్డానని అందరికీ
తెలిసిందే. ఇది రాజభవనంలో ఉన్న రక్షకభటులకు
కూడా తెలిసిందే. 14ఈ సంకెళ్ళ మూలంగా, ప్రభువు
కారణంగా నా సోదరులైన అనేకులకు దైవసందేశం
బోధించటానికి ప్రోత్సాహం కలిగింది. వాళ్ళు ఇంకా
ఎక్కువ ధైర్యంతో భయం లేకుండా మాట్లాడగలుగు
తున్నారు.
15కొందరు నాపై అసూయవల్ల పగతో క్రీస్తును
గురించి బోధిస్తున్నారు. కాని మరి కొందరు మంచి
ఉద్దేశ్యంతో బోధిస్తున్నారు. 16వీళ్ళు, దైవసందేశాన్ని
ప్రకటించటానికి నేనిక్కడ ఉంచబడ్డానని గమనించి
ప్రేమతో భోదిస్తున్నారు. 17మొదట పేర్కొన బడ్డ
వాళ్ళు స్వార్థంతో, విశ్వాసహీనులై క్రీస్తును గురించి
బోధిస్తున్నారు. ఎందుకంటే నేనిక్కడ సంకెళ్ళలో
ఉన్నప్పుడు నాకు ఎక్కువ కష్టాలు కలిగించాలని వాళ్ళ
ఉద్దేశ్యం.
18దాని వల్ల కలిగేది ఏమీలేదు. ముఖ్యమైన విషయ
మేమిటంటే సదుద్దేశాలతో అయితేనేమిటి, దురుద్దే
శాలతో అయితేనేమిటి క్రీస్తును గురించి బోధింపబడు
తోంది. కనుక నాకు ఆనందంగా ఉంది. ఔను నేను
యిదేవిధంగా ఆనందిస్తూ ఉంటాను. 19ఎందుకంటే
మీ ప్రార్థనవల్ల యేసు క్రీస్తుయొక్క ఆత్మ చేసిన
సహాయం వల్ల నేను అనుభవిస్తున్న ఈ కష్టాలే నా
విడుదలకు దారితీస్తాయని నాకు తెలుసు. 20నాకు
ఎలాంటి అవమానం కలుగరాదని, నాకు ధైర్యం కల
గాలని మనసారా కోరుకొంటున్నాను. ఎప్పటిలాగే
యిప్పుడు కూడా క్రీస్తు, నా దేహంలో మహిమ పొందా
లని ఆశిస్తున్నాను. ఇది నేను జీవించటం వల్ల సంభ
వించినా, లేక మరణం వల్ల సంభవించినా నాకు చింత
లేదు. 21ఎందుకంటే, నాకు క్రీస్తే జీవితం. నేను మర
ణిస్తే, అదికూడా లాభకరమే. 22నేను ఈ దేహంతో
జీవిస్తే దానివల్ల నా శ్రమకు తగిన ఫలం లభిస్తుంది.
అయినా నేను ఏది కోరుకోవాలో నాకే తెలియదు.
23ఈ రెంటి మధ్య నేను నలిగిపోతున్నాను. ఒక విధంగా

చూస్తే ఈ దేహాన్ని వదిలి క్రీస్తు సమక్షంలో ఉండాలని
అనిపిస్తోంది. ఇది అన్నిటికన్నా ఉత్తమం. 24కాని
యింకొక విధంగా చూస్తే మీ కొరకు నేనీ దేహంతో
ఉండటం చాలా అవసరం. 25ఇది నాకు బాగా తెలుసు.
అందువల్ల నేను బ్రతికి ఉండి అందరితో కలిసి విశ్వాసం
ద్వారా సంభవిస్తున్న మీ అభివృద్ధి కోసం, ఆనందం
కోసం పని చేస్తాను. 26నేను మళ్ళీ మీతో కలిసి జీవిం
చునప్పుడు మీకు యేసు క్రీస్తులో కలిగిన ఐక్యత
కారణంగా యింకా ఎక్కువ గర్విస్తాను.

27ఏది ఏమైనా క్రీస్తు సువార్తకు తగిన విధంగా
జీవించండి. అప్పుడు నేను మిమ్మల్ని చూసినా చూడక
పోయినా, మీరు ఒక ఆత్మగా, ఒక మనిషిగా సువార్త
వల్ల సంభవించే విశ్వాసంకోసం పని చేస్తున్నారని నేను
వినాలి. 28మీ శత్రువులకు ఏ మాత్రం భయపడకండి.
అన్నివేళలా ధైర్యంగా ఉండండి. అప్పుడు మీరు గెలుస్తా
రని, తాము ఓడిపోతామని వాళ్ళకు తెలుస్తుంది. ఇది
దేవుడు చేసాడు. 29ఎందుకంటే, క్రీస్తును విశ్వసించే
అవకాశమే కాకుండా, ఆయన కోసం కష్టాలు అనుభ
వించే అవకాశం మీకు కూడా దేవుడు కలిగించాడు.
30గతంలో నేను సాగించిన పోరాటాన్ని చూసారు.
దాన్ని గురించి విన్నారు. మీరు కూడా ఆ పోరాటాన్ని
సాగిస్తున్నారు.

క్రీస్తు వినయంను అనుకరించుట

2 క్రీస్తులో ఐక్యత పొందటం వలన మీకు శక్తి కలి
గింది కదా! ఆయన ప్రేమ మీకు ఆనందం
యిస్తుంది కదా! ఆయన ఆత్మతో మీకు స్నేహం
కలిగింది గదా! మీలో దయాదాక్షిణ్యాలు అభివృద్ధి
చెందుతున్నాయి కదా!

2అలాగైతే ఒకే మనస్సుతో, ఒకే ప్రేమలో పాలు
పంచుకొంటూ, ఒకే ఆత్మతో, ఒకే ఉద్దేశంతో ఉండి
నన్ను పూర్తిగా ఆనందపరచండి. 3స్వలాభం కోసంగాని,
స్వాభిమానంకోసం గాని ఏదీ చేయకండి. వినయంగా
ఉండండి. మీరు యితరుల కన్నా గొప్ప అని భావించ
కండి. 4మీ స్వార్థం కోసం మాత్రమే చూసు కోకుండా
యితరుల అవసరాలను కూడా గమనించండి. 5యేసు
క్రీస్తులో ఉన్న మనస్సును పెంచుకోండి.

6ఆయన దేవునితో సమానము. అయినా ఆయనా
స్థానాన్ని పట్టుకొని కూర్చోవాలనుకోలేదు.

7ఆయన అంతా వదులుకొన్నాడు. మానవ రూపం
దాల్చి సేవకునివలే ఉండటానికి వచ్చాడు. 8మానవుని
వలే కనిపిస్తూ, వినయంగా వుంటూ, మరణాన్ని కూడా
విధేయతగా అంగీకరించి, సిలువపై మరణించాడు.

9అందువల్ల దేవుడాయనకు ఉన్నతస్థానం ఇచ్చి
అన్ని పేర్లకన్నా ఉత్తమమైన పేరు యిచ్చాడు. 10యేసు
పేరు విన్నప్పుడు పరలోకంలో, భూలోకంలో, పాతా
ళలోకంలో ఉన్న వాళ్ళంతా ఆయన ముందు మోకరి
ల్లాలని ఈ విధంగా చేసాడు. 11ప్రతి నాలుక యేసు
క్రీస్తు ప్రభువని అంగీకరించాలని ఈ విధంగా చేసాడు.
తండ్రియైన దేవునికి మహిమ కలుగుగాక!

నక్షత్రాలవలె ప్రకాశించటం

12నా ప్రియమిత్రులారా! నేను మీతో ఉన్నప్పుడు
మీరు దేవుని ఆజ్ఞల్ని అతిక్రమించలేదు. ప్రస్తుతం నేను
మీతో లేను కనుక యిప్పుడు మీరు దేవుని ఆజ్ఞల్ని
పాటించుచూ మీ స్వంత రక్షణను భయముతోను,
వణకుతోనూ, కార్యసాధకము చేయండి. 13దేవుడు
మీలో ఉండి తన ఉద్దేశ్యాన్ని నెరవేర్చుకోవటానికి కావల
సిన ఉత్సాహము, శక్తి మీకు యిస్తాడు.

14మీరు చేస్తున్న పని గొణగకుండా, వాదించ
కుండా చెయ్యండి. 15అప్పుడు మీరు నిష్కళంకులై
మంచి వాళ్ళుగా ఉంటారు. దుర్మార్గులై నీతిలేకుండా
జీవిస్తున్న వీళ్ళమధ్య ఏ అపరాధమూ చెయ్యని దేవుని
బిడ్డల్లా ఉంటారు. మీరు వాళ్ళమధ్య ఆకాశంలోని నక్ష
త్రాల్లా ప్రకాశిస్తారు. 16మీరు జీవంగల దైవసందేశాన్ని
ప్రకటిస్తున్నారు. కనుక క్రీస్తు వచ్చిన రోజున మీ విష
యంలో గర్వించటానికి నాకు ఆస్కారం ఉంటుంది.
నా కృషి, సాధన వ్యర్థం కాలేదని ఋజువౌతుంది.
17మీ విశ్వాసం వల్ల అర్పిస్తున్న బలికి తోడుగా నా
రక్తాన్ని బలిగా ధార పోయవలసివస్తే నేను వెనుకాడను.
చాలా ఆనందిస్తాను. నా ఆనందాన్ని మీతో పంచు
కోవాలని నా కోరిక. 18అందువల్ల మీరు కూడా
ఆనందించి, మీ ఆనందాన్ని నాతో పంచుకొండి.

తిమోతిని పంపటం

19మిమ్మల్ని గురించి తెలిస్తే నాకు కూడా ఆనందం
కలుగుతుంది. కనుక తిమోతిని మీ దగ్గరకు పంపే
అవకాశం యేసు ప్రభువు త్వరలో కలిగిస్తాడని నిరీ
క్షిస్తాను. 20మీ క్షేమం విషయంలో నిజంగా శ్రద్ధ వహించే
వ్యక్తి అతను తప్ప నా దగ్గర మరొకడు లేడు. 21ప్రతి
ఒక్కడూ తన స్వార్థం కోసం ఆలోచిస్తాడే కాని యేసు
క్రీస్తును గురించి ఆలోచించడు. 22సువార్త ప్రచారం
చెయ్యటానికి అతడు నా కుమారునిలా పని చేసాడు.
అలా చేసి తన యోగ్యతను ఋజువు చేసుకొన్నాడని
మీకు తెలుసు. 23నా పరిస్థితులు ఎలా ఉంటాయో
తెలియగానే అతణ్ణి మీ దగ్గరకు పంపటానికి ఎదురు
చూస్తున్నాను. 24నన్ను కూడా త్వరలో మీ దగ్గరకు
పంపుతాడనే నమ్మకం నాకు ప్రభువుపట్ల ఉంది.

ఎపఫ్రొదితును తిరిగి పంపటం

25నాకు సహాయం చెయ్యటానికి మీరు ఎపఫ్రొ
దితును పంపారు. అతడు మీరు పంపిన దూత. అతణ్ణి
తిరిగి మీ దగ్గరకు పంపటం అవసరమని భావిస్తున్నాను.
ఎపఫ్రొదితు నాతో కలిసి నా సోదరునివలే పోరాడి,

పని చేసాడు. 26మిమ్మల్ని చూడాలని, మీ దగ్గరకు
రావాలని అతడు ఎదురు చూస్తున్నాడు. అతడు
జబ్బుతో ఉన్నాడన్న విషయం మీరు విన్నట్లు అతనికి
తెలిసి అతడు చాలా చింతిస్తున్నాడు. 27అతనికి నిజంగా
చనిపోయేటంత జబ్బు చేసింది. కాని దేవుని దయ
అతనిపై ఉంది. కనుక అతను బ్రతికాడు. దేవుడు
అతనికే కాకుండా, నాకు మరొకసారి దుఃఖం కలుగ
రాదని నాపై కూడా దయచూపాడు. 28అందువల్ల
అతణ్ణి మీ దగ్గరకు పంపాలని ఎదురు చూస్తున్నాను.
అతణ్ణి చూసి మీరు ఆనందించాలని నా ఉద్దేశ్యం.
అప్పుడు నాకు నిశ్చింతగా ఉంటుంది. 29కనుక ప్రభువు
పేరిట ఆనందంతో అతనికి స్వాగతం చెప్పండి.
అలాంటి వాళ్ళను మీరు గౌరవించాలి. 30మీరు చేయ
లేని సహాయం తాను చేయాలని అతడు తన ప్రాణం
కూడా తెగించాడు. క్రీస్తు అప్పగించిన పని పూర్తి
చేయటం కొరకు మరణించటానికి కూడా అతడు
సిద్ధమయ్యాడు.

నిజమైన ధర్మము

3 సోదరులారా! చివరి మాట, ప్రభువు మీకు కావలసి
నంత ఆనందం ప్రసాదించుగాక! వ్రాసిన విష
యాలే మళ్ళీ వ్రాయటానికి నేను వెనుకాడను. దాని
వల్ల మీకు యింకా ఎక్కువ లాభం కలుగుతుంది.
2దుర్మార్గులైన ఆ కుక్కల విషయంలో శరీరాన్ని
ముక్కలు చేసే వాళ్ళ విషయంలో జాగ్రత్తగా ఉండండి.
3మనం దేవుణ్ణి ఆయన ఆత్మ ద్వారా ఆరాధిస్తు
న్నాము.* ఇది నిజమైన సున్నతి. వాళ్ళు పొందిన
సున్నతిలాంటిది కాదు. మనము యేసు క్రీస్తులో
ఉన్నందుకు గర్విస్తున్నాము. కనుక బాహ్యంగా కనిపించే
ఈ ఆచారాలను మనము విశ్వసించము. 4కాని అలాంటి
ఆచారాలను విశ్వసించటానికి నాకు కారణాలు
ఉన్నాయి. బాహ్యమైన ఈ ఆచారాలను నమ్మటం
ముఖ్యమని యితరులు అనుకొంటున్నట్లైతే వాటిని
నమ్మటానికి వాళ్ళకన్నా నాకు ఎక్కువ కారణాలు
ఉన్నాయి. 5నేను పుట్టిన ఎనిమిదవ రోజు నాకు
సున్నతి చేసారు. నేను బెన్యామీను తెగకు చెందిన
వాణ్ణి. పుట్టుకతో ఇశ్రాయేలు దేశస్తుణ్ణి. హెబ్రీయులకు
జన్మించిన హెబ్రీయుణ్ణి. ధర్మశాస్త్రాన్ని అనుసరించే
పరిసయ్యుణ్ణి. 6ఉత్సాహంతో సంఘాన్ని హింసించిన
వాణ్ణి. ధర్మశాస్త్రాల్లోని నియమాలను పాటించటంలో
నేను ఒక్క తప్పు కూడా చేయలేదు. 7నేను క్రీస్తు
విశ్వాసిని అయినందుకు, ఇదివరలో లాభంగా పరిగణిం
చిన వాటిని నేను ప్రస్తుతం నష్టంగా పరిగణిస్తున్నాను.
8అంతేకాక, నా ప్రభువైన యేసు క్రీస్తును తెలుసు

మనం … ఆరాధిస్తున్నాము లేక దేవుని ఆత్మచేత ఆరాధిస్తున్నాము.

కోవటం చాలా గొప్ప విషయం. ఆయనతో పోల్చి
చూస్తే అన్నీవృధా అనిపిస్తుంది. ఆయన కొరకు నేను
అన్నీ వదిలి వచ్చాను. క్రీస్తును పొందాలని వాటిని
చెత్తగా పరిగణిస్తున్నాను. 9ఆయనలో ఐక్యత పొంది
ఉండటమే నా ఉద్దేశ్యము. ధర్మశాస్త్రాన్ని అనుసరించి
పొందే నీతి నాకు అనవసరం. క్రీస్తులో విశ్వాసం
ఉండటం వల్ల లభించే నీతి నాకు కావాలి. 10నాకు
క్రీస్తును తెలుసుకోవాలని ఉంది. చావునుండి బ్రతికి
రాగల శక్తిని గురించి తెలుసుకోవాలని ఉంది. ఆయన
పొందిన కష్టాల్లో పాలు పంచుకొని ఆయనతో స్నేహం
పొందాలని ఉంది. ఆయనతో మరణించి ఆయనలా
అయి పోవాలని ఉంది. 11ఇవన్నీ చేసి తిరిగి బ్రతికి
రావాలని ఉంది. దీన్ని ఏదో ఒక విధంగా సాధించాలని
ఉంది.

గమ్యం వైపు పరుగెత్తటం

12వీటన్నిటిని నేను యింకా సాధించలేదు. నాలో
పరిపూర్ణత యింకా కలుగలేదు. కాని క్రీస్తు దేనికోసం
నన్ను ఎన్నుకొన్నాడో దాన్ని నేను చేజిక్కించు కోవా
లని పట్టుదలతో సాగిపోతున్నాను. 13సోదరులారా!
అది నాకు చిక్కిందని నేను అను కోవటం లేదు. కాని
ఒకటి మాత్రం నేను చేస్తున్నాను. గతాన్ని మరచిపోయి
భవిష్యత్తులో ఉన్నదాని కోసం కష్టపడుతున్నాను.
14గమ్యాన్ని చేరుకొని బహుమతి పొందాలని ముందుకు
పరుగెత్తుతున్నాను. దేవుడు నేను ఈ గమ్యాన్ని చేరు
కోవాలని యేసు క్రీస్తు ద్వారా నన్ను పరలోకం కొరకు
పిలిచాడు.
15ఆత్మీయంగా పరిపూర్ణత పొందిన మనమంతా
అన్ని విషయాల్లో యిలాంటి దృక్పథం ఉంచుకోవాలి.
ఒకవేళ మీలో ఎవరికైనా దేని మీదనన్నా వేరు అభి
ప్రాయం ఉంటే దేవుడు దాన్ని కూడా మీకు స్పష్టం
చేస్తాడు. 16మనం మాత్రం, మనమిదివరలో సాధించిన
వాటికి అనుగుణంగా నడుచుకొందాము.
17సోదరులారా! నావలె జీవించండి. మేము బోధిం
చిన విధానాన్ని అనుసరిస్తున్న వాళ్ళను గమనించండి.
18నేనిదివరకే ఎన్నోసార్లు చెప్పాను. ఇప్పుడు మళ్ళీ
కన్నీళ్ళతో చెబుతున్నాను. క్రీస్తు సిలువ పట్ల శత్రు
త్వంతో జీవిస్తున్న వాళ్ళు చాలా మంది ఉన్నారు.
19వినాశనమే వాళ్ళ గమ్యం. వాళ్ళ కడుపే వాళ్ళ దేవుడు.
అవమానమే వాళ్ళ కీర్తి. వాళ్ళ మనస్సులు ఐహికమైన
వాటిపై ఉంటాయి. 20కాని మన నివాసం పరలోకంలో
ఉంది. మనల్ని రక్షించటానికి పరము నుండి రానున్న
క్రీస్తు ప్రభువు కోసం మనం ఆశతో ఎదురు చూస్తు
న్నాము. 21అన్నిటినీ తన ఆధీనంలో ఉంచుకోగల
శక్తి ఆయనలో ఉంది. ఆ శక్తితో ఆయన మన నీచమైన
శరీరాలను తన తేజోవంతమైన శరీరంలా ఉండేటట్లు
చేస్తాడు.

చివరి సలహా

4 నా ప్రియమైన సోదరులారా! మిమ్మల్ని చూడా
లని నాకు ఎంతో ఆత్రుతగా ఉంది. మీరు నాకు
చాలా ఆనందం కలిగించారు. మీ విషయంలో నేను
చాలా గర్విస్తుంటాను. ప్రియ మిత్రులారా! ప్రభువును
అనుసరించటం మానుకోకండి.
2యువొదియ, సుంటుకే అనేవాళ్లు ప్రభువు విశ్వా
సులు కనుక వాళ్ళు పరస్పరం ఒక అంగీకారానికి రావా
లని అర్థిస్తున్నాను. 3నిజమైన జత పనివాడా! నీవు
నాతో కలిసి పని చేసావు. నీవు నమ్మకంగా పని చేసే
వాడవని నాకు తెలుసు. ఈ స్త్రీలకు సహాయం చేయి.
దైవసందేశాన్ని ప్రకటించటంలో వీళ్ళు క్లెమెంతు
తోను, మరియు మిగతా వాళ్ళతోను కలిసి నా పక్షాన
నిలిచారు. ఈ మిగతా వాళ్ళ పేర్లు జీవగ్రంథంలో
ఉన్నాయి. 4అన్ని వేళలందును మీరు ప్రభువునందు
ఆనందించండి, మళ్లీ చెపుతున్నాను. ప్రభువునందు
ఆనందించండి. 5మీరు దయగల వాళ్ళనే పేరు
పొందాలి. ప్రభువు త్వరలో రానున్నాడు. 6ఏ విష
యంలో చింతలు పెట్టుకోకండి. ప్రతిసారి ప్రార్థించి
మీ కోరికల్ని దేవునికి తెలుపుకోండి. కృతజ్ఞతా హృద
యంతో అడగండి. 7దేవుడు యిచ్చే శాంతిని ఎవ్వరూ
అర్థం చేసుకోలేదు. అది మీ హృదయాలను, మీ బుద్ధిని,
యేసు క్రీస్తులో ఉంచి కాపలాకాస్తుంది.
8కనుక సోదరులారా! నేను చివరకు చెప్పేదేమి
టంటే, సత్యమైనవాటిని, మంచివాటిని, ధర్మమైన
వాటిని, పవిత్రమైనవాటిని, ఆనందమైన వాటిని, మెచ్చు
కోతగ్గవాటిని, అంటే ఉత్తమంగా ఉన్న వాటిని గురించి,
ప్రశాంతమైన వాటిని గురించి మీ మనస్సులో ఆలోచిం
చండి. 9మీరు నా ద్వారా నేర్చుకొన్న వాటిని, నా
నుండి పొందిన వాటిని, నా నుండి విన్నవాటిని, నాలో
చూసినవాటిని ఆచరణలో పెట్టండి. అప్పుడు శాంతిని
కలిగించే దేవుడు మీతో ఉంటాడు.

కానుకలకు కృతజ్ఞత

10మీకు నా పట్ల ఉన్న అభిమానం మళ్ళీ మొలకె
త్తినందుకు నేను ప్రభువు పేరిట చాలా ఆనంది
స్తున్నాను. ఔను మీకు నా పట్ల అభిమానం ఉంది
కాని, దాన్ని చూపించుకొనే అవకాశం మీకు చిక్కలేదు.
11నాకు మీ అవసరముందని ఈ విధంగా మాట్లాడటం
లేదు. ఏ పరిస్థితుల్లోనైనా తృప్తిగా ఉండేందుకు నేను
నేర్చుకొన్నాను. 12అవసరంలో ఉండటం అంటే
ఏమిటో, అధికంగా కలిగి ఉండటం అంటే ఏమిటో
నాకు తెలుసు. అన్ని పరిస్థితుల్లో, అంటే కడుపు
నిండి ఉండుటను ఆకలితో ఉండుటను, అవసరాలలో
ఉన్నప్పుడును అధికంగా కలిగి ఉన్నప్పుడును సంతృప్తి
కరంగా ఎలా ఉండాలో, దాని రహస్యమేమిటో, నేను
తెలుసుకున్నాను. 13నాకు శక్తి నిచ్చే క్రీస్తు ద్వారా
నేను ఏపనినైనా చేయగలను.
14అయినా మీరు నా కష్టాలు పంచుకొని మంచి
పని చేసారు. 15పైగా దైవసందేశాన్ని గురించి మీరు
క్రొత్తగా విన్నప్పుడు, ఫిలిప్పీలోవున్న మీరు తప్ప
ఎవ్వరూ నాకు సహాయం చెయ్యలేదు. నేను మాసి
దోనియ నుండి ప్రయాణం సాగించినప్పుడు ఒక్క
సంఘం కూడా నాకు సహాయం చెయ్యలేదు. నాకు
వాళ్ళు ఏమీ యివ్వలేదు. నానుండి ఏమీ పుచ్చు
కోలేదు.
16నేను థెస్సలొనీకలో ఉన్నప్పుడు కూడా నా
అవసరాన్ని బట్టి మీరు నాకు ఎన్నోసార్లు సహాయం
చేసారు. 17నేను మీ నుండి విరాళాలు పొందాలని యిలా
మాట్లాడటం లేదు. మీ జీవితం యొక్క లెక్కలకు
కొంత లాభం చేకూర్చాలని నా అభిప్రాయం. 18నాకు
కావలసిన దాని కన్నా ఎక్కువే చెల్లించారు. మీరు ఎప
ఫ్రొదితు ద్వారా నాకు పంపిన విరాళాలు నాకు
ముట్టాయి. దానితో నా అవసరాలు పూర్తిగా తీరి
పోయాయి. సుగంధ పరిమళాల వలే ఉన్న మీ విరా
ళాలను దేవుడు ఆనందంగా అంగీకరిస్తాడు.
19నా దేవుడు యేసు క్రీస్తులో ఉన్న గొప్ప ఐశ్వ
ర్యంతో మీ అవసరాలన్నీ తీరుస్తాడు. 20మన తండ్రి
యైన దేవునికి చిరకాలపు కీర్తి కలుగుగాక! ఆమేన్.

చివరి మాట

21యేసు క్రీస్తులో ఐక్యత పొందిన ప్రతి పవిత్రునికి
నా వందనాలు తెలుపండి. నాతోవున్న సోదరులందరూ
మీకు వందనాలు తెలుపుతున్నారు. 22పవిత్రులందరు,
ముఖ్యంగా చక్రవర్తి భవనంలో నివసించే వాళ్ళు, మీకు
వందనాలు తెలుపుతున్నారు.
23యేసు క్రీస్తు ప్రభువుయొక్క అనుగ్రహము మీ
ఆత్మకు తోడుగా ఉండుగాక!

కొలొస్సయులకు వ్రాసిన లేఖ

1 దైవేచ్ఛవల్ల యేసు క్రీస్తు ప్రభువుయొక్క అపొస్తలు
డైన పౌలు నుండి, మరియు మన సోదరుడైన
తిమోతి నుండి;
2విశ్వాసంతో పరిశుద్ధతలో సోదరులుగా క్రీస్తులో
ఐక్యత పొంది జీవిస్తున్న కొలొస్సయి పట్టణంలోని
పవిత్రులకు, మనతండ్రియైన దేవుడు మీకు శాంతిని,
కృపను ప్రసాదించుగాక!

ప్రార్థన; కృతజ్ఞత

3మేము మీ గురించి విన్నందుకు మన యేసు
ప్రభువుకు తండ్రి అయిన దేవునికి సర్వదా కృతజ్ఞు
లము. మేము మీకోసం దేవుణ్ణి ప్రార్థిస్తున్నాము. 4క్రీస్తు
పట్ల మీకున్న విశ్వాసాన్ని గురించి, విశ్వాసుల పట్ల
మీకున్న ప్రేమను గురించి మేము విన్నాము. 5నిజమైన
సందేశాన్ని, అంటే సువార్తను మొదటినుండి మీరు
విన్నారు. అది రక్షణ కలుగజేస్తుందన్న ఆశ మీలో
కలిగింది. మీ విశ్వాసము, ప్రేమ, మీ ఆశపై ఆధారపడి
ఉంటాయి. దేవుడు మీ నిరీక్షణను మీకోసం పరలో
కంలో భద్రంగా దాచి ఉంచాడు. 6దైవసందేశాన్ని విని,
దేవుని అనుగ్రహాన్ని గురించి సంపూర్ణంగా అర్థం చేసు
కొన్న నాటి నుండి మీరు ఫలం పొందారు. అదే
విధంగా యిప్పుడు కూడా దేవుడు తన ఆశీస్సులు
అందరికీ ప్రసాదిస్తాడు. సువార్త ప్రపంచమంతా వ్యాపి
స్తోంది. 7మీరీ సువార్త 'ఎపఫ్రా' ద్వారా విన్నారు. అతడు
మాకు ప్రియమైనవాడు. మాతో కలసి మా పక్షాన
విశ్వాసంతో క్రీస్తు సేవ చేస్తున్న వాడు. 8మీకు పరి
శుద్ధాత్మ యిచ్చిన ప్రేమను గురించి అతడు మాకు
చెప్పాడు. 9ఆత్మీయత జ్ఞానము, తనను గురించిన
జ్ఞానము, మీకు ప్రసాదించుమని మిమ్మల్ని గురించి
విన్న నాటి నుండి విడువకుండా మీకోసం దేవుణ్ణి
ప్రార్థించాము:

మీకు 'దైవేచ్ఛ'ను తెలుసుకొనే జ్ఞానం కల
గాలని మా అభిలాష.
10 మీరు ప్రభువు యిచ్ఛానుసారం జీవిం
చాలనీ, అన్ని వేళలా ఆయనకు ఆనందం
కలిగించే వాటిని మాత్రమే చేయాలనీ
మా అభిలాష. సత్కార్యాలు చేసి ఫలం
చూపించండి. దేవుణ్ణి గురించి మీకున్న
జ్ఞానాన్ని అభివృద్ధి పరచుకోండి.
11 సర్వశక్తి సంపన్నుడైన దేవుడు మీకు శక్తి
నిచ్చు గాక! అప్పుడు అన్నిటినీ సంతో
షంతో భరించగల సహనము మీలో కలుగు
తుంది.

12దేవుడు తన వెలుగు రాజ్యంలో, అంటే తన
విశ్వాసుల కోసం ప్రత్యేకంగా ఉంచిన దానిలో మీకు
భాగం లభించేటట్లు చేసాడు. దానికి మీరు తండ్రికి
మనస్ఫూర్తిగా కృతజ్ఞతతో ఉండండి. 13మనల్ని చీకటి
రాజ్యం నుండి రక్షించి, తాను ప్రేమించే కుమారుని
రాజ్యంలోకి రప్పించాడు.
14కుమారుడు మన పక్షాన మన పాపాల నిమిత్తం
తన ప్రాణం చెల్లించాడు. కనుక ఆయన కారణంగా
దేవుడు మనల్ని క్షమించాడు.

క్రీస్తు యొక్క గొప్పతనము

15క్రీస్తు కనిపించని దేవుని ప్రతిబింబం. ఆయన
అన్నిటికన్నా పూర్వంనుండి అనగా జగత్తుకు పునాది
వేయుటకు ముందునుండి ఉన్నవాడు. 16క్రీస్తు అన్ని
టినీ సృష్టించాడు. పరలోకంలో ఉన్న వాటిని,
భూమ్మీద కనిపించే వాటిని, కనిపించని వాటిని, సింహాస
నాలను, ప్రభుత్వాలను, పాలకులను, అధికారులను,
అన్నిటినీ ఆయనే సృష్టించాడు. అన్నీ తన కోసం
సృష్టించుకొన్నాడు. 17క్రీస్తు ఆదినుండి ఉన్నాడు.
ఆయనలో అన్నీ ఐక్యమై ఉన్నాయి. 18సంఘం
ఆయన శరీరం. ఆయన సంఘానికి శిరస్సు. ఆయనే
అన్నిటికీ మూలం. చనిపోయి తిరిగి బ్రతికిన వాళ్ళలో
ఆయన మొదటి వాడు. అన్నిటిలో ఆయనకు ప్రాము
ఖ్యత ఉండాలని దేవుడు యిలా చేసాడు.
19దేవుడు తనలో ఉన్న పరిపూర్ణత ఆయనలో
ఉండటానికి ఆనందంగా అంగీకరించాడు. 20దేవుడు
అన్నిటినీ, అంటే భూమ్మీద ఉన్నవాటినీ, పరలోకంలో
ఉన్నవాటినీ, కుమారుని ద్వారా తిరిగి తనలో చేర్చు
కోవాలనుకొన్నాడు. తన కుమారుడు సిలువపై
చిందించిన రక్తం ద్వారా ఈ సంధి కలగాలని ఆయన
ఉద్దేశ్యం.

21మీ దుష్ప్రవర్తనల వల్ల, మీ మనస్సులో ఉన్న
దురాలోచనల వల్ల ఒకప్పుడు మీరు దేవునికి దూరంగా
ఉండి, ఆయనకు శత్రువులుగా జీవించారు. 22కాని
ప్రస్తుతం తన కుమారుని భౌతిక మరణం ద్వారా
మీతో సంధి చేసి, మిమ్మల్ని పవిత్రం చేసి, మిమ్మల్ని
నిష్కళంకులుగా, నిరపరాధులుగా తన ముందు నిల
బెట్టుకోవాలని ఆయన ఉద్దేశ్యం. 23మీరు విన్న సువార్త
వలన రక్షణ కలుగుతుందన్న ఆశ మీలో కలిగింది.
దాన్ని పోగొట్టు కోకుండా, ధృఢంగా స్థిరంగా ఆయన్ని
విశ్వసిస్తూ ఉంటేనే అది సంభవిస్తుంది. మీరు విన్న
ఈ సువార్త ఆకాశం క్రింద ఉన్న ప్రతీ జీవికి ప్రకటింప
బడింది. నేను ఈ సందేశానికి సేవకుణ్ణి అయ్యాను.

సంఘం కోసం పౌలు పడిన శ్రమ

24మీ కొరకు నేను కష్టాలు అనుభవించినందుకు
యిప్పుడు నాకు ఆనందం కలుగుతోంది. ఎందుకంటే
క్రీస్తు సంఘం అనబడే తన శరీరం ద్వారా అనుభవించ
వలసిన కష్టాలు నా దేహం అనుభవించి పూర్తి చేస్తోంది.
25తన సందేశాన్ని మీకు సంపూర్ణంగా ఉపదేశించుమని
దేవుడు నన్ను నియమించాడు. తత్కారణంగా నేను
క్రీస్తు సంఘానికి సేవకుణ్ణి అయ్యాను. 26యుగ
యుగాలనుండి, తరతరాలనుండి రహస్యంగా దాచబడిన
ఈ దైవ సందేశం ప్రస్తుతం భక్తులకు చెప్పబడింది.
27భక్తులకు ఈ రహస్యంలోని గొప్ప మహత్మ్యాన్ని
తెలియ చేసి, యూదులుకాని వాళ్ళకు చూపాలని
ఆయన ఉద్దేశ్యం. మీలో ఉన్న 'క్రీస్తే' ఆ రహస్యం.
ఆయన వల్ల మహిమను తప్పక పొందుతామనే ఆశ
మనలో ఉంది. 28ఆయన్ని గురించి మేము ప్రకటి
స్తున్నాము. మాలో ఉన్న జ్ఞానాన్నంతా ఉపయోగించి
ప్రతి ఒక్కరికీ బోధిస్తున్నాము. సలహాలిస్తున్నాము.
ఈ విధంగా ప్రతి ఒక్కరినీ క్రీస్తు ద్వారా దేవుని ముందు
ఆధ్యాత్మికతలో పరిపూర్ణత పొందిన వాళ్ళలా నిలబె
ట్టాలని మా ఉద్దేశ్యము. 29దీన్ని సాధించటానికి నేను
నా శక్తినంతా ఉపయోగించి కష్టపడి పని చేస్తున్నాను.
నాలో ఉన్న ఈ బలవత్తరమైన శక్తి క్రీస్తు నాలో ఉండి
పని చేయటం వల్ల కలుగుతోంది.

2 మీ కోసం, లవొదికయలో ఉన్న వాళ్ళకోసం,
నన్ను ఇంతవరకూ కలుసుకోకుండావున్న వాళ్ళ
కోసం నేను ఎంత శ్రమిస్తున్నానో మీరు గ్రహించాలని
నా కోరిక. 2మీ హృదయాలు ధైర్యంతో నిండిపోవాలనీ,
ప్రేమతో మీరు ఐక్యము కావాలనీ నా అభిలాష.
అప్పుడు మీరు సంపూర్ణంగా అర్థం చేసుకోగలుగు
తారు. అదే ఒక సంపద. ఈ విధంగా మీరు దేవుణ్ణి
గురించి, అంటే క్రీస్తును గురించి, రహస్య జ్ఞానం పొందు
తారు. 3క్రీస్తులో వివేకము, జ్ఞానము అనే సంపదలు
దాగి ఉన్నాయి.

4తియ్యటి మాటలతో మిమ్మలెవ్వరూ మోసం
చెయ్యకుండా ఉండాలని మీకీ విషయాలు చెబు
తున్నాను. 5నేను శరీరంతో అక్కడ మీ దగ్గర లేక
పోయినా నా ఆత్మ మీ దగ్గరే ఉంది. మీ క్రమశిక్షణను,
క్రీస్తు పట్ల మీకున్న సంపూర్ణ విశ్వాసాన్ని చూసి నా
ఆత్మ ఆనందిస్తోంది.

క్రీస్తు వల్ల సంపూర్ణమైన జీవితం

6మీరు యేసు క్రీస్తును ప్రభువుగా స్వీకరించినట్లే
ఆయనలో ఐక్యమై జీవించండి. 7మీ వేర్లు ఆయనలో
నాటి, ఆయనలో అభివృద్ధి చెందుతూ జీవించండి.
మీకు ఉపదేశించిన విధంగా సంపూర్ణమైన విశ్వాసంతో
ఉండండి. మీ కృతజ్ఞత పొంగిపోవాలి.

8మోసంతో, పనికిరాని తత్వజ్ఞానంతో మిమ్మల్ని
ఎవ్వరూ బంధించకుండా జాగ్రత్త పడండి. వాళ్ళ తత్వ
జ్ఞానానికి మూలం క్రీస్తు కాదు. దానికి మానవుని
సాంప్రదాయాలు, అతని నైజంవల్ల కలిగిన నియమాలు
కారణం. 9ఎందుకంటే, దేవుని ప్రకృతి క్రీస్తులో సంపూ
ర్ణంగా మానవ రూపంతో జీవిస్తోంది. 10మీరు ఆయ
నలో ఐక్యత పొందారు. కనుక మీకు ఆ సంపూర్ణత
లభించింది. క్రీస్తు అన్ని శక్తులకూ, అన్ని అధికారాలకూ
అధిపతి.

11ఆయనతో మీకు కలిగిన ఐక్యత వల్ల మీరు
సున్నతి పొందారు. ఈ సున్నతి మానవులు చేసింది
కాదు. ఇది క్రీస్తు స్వయంగా చేసిన సున్నతి. పాపాలతో
కూడుకొన్న ఈ దేహం నుండి విముక్తి పొందటమే
ఈ సున్నతి. 12మీరు బాప్తిస్మము పొందటం వల్ల
క్రీస్తులో సమాధి పొందారు. క్రీస్తును బ్రతికించిన దేవుని
శక్తి పట్ల మీకున్న విశ్వాసం వలన మిమ్మల్ని కూడా
దేవుడు ఆయనతో సహా బ్రతికించాడు. అంటే బాప్తి
స్మము వల్ల యిది కూడా సంభవించింది. 13మీరు
చేసిన పాపాల వల్ల, పాపాలతో కూడుకొన్న ఈ
దేహం నుండి స్వేచ్ఛ పొందకుండా మీరు గతంలో
ఆత్మీయంగా మరణించారు. కాని దేవుడు మీ పాపాల
న్నిటినీ క్షమించి క్రీస్తుతో సహా మిమ్మల్ని బ్రతికిం
చాడు. 14ఆ పద్ధతులను గురించి, నియమాలను
గురించి మనం వ్రాత మూలంగా అంగీకరించిన
పత్రాన్ని, అది మనకు వ్యతిరేకంగా ఉంది కనుక,
ఆయన దానిని తీసుకెళ్ళి మేకులతో సిలువకు
కొట్టాడు. 15అధికారాలను, శక్తుల్ని పనికి రాకుండా
చేసి వాటిని బహిరంగంగా హేళన చేసి, సిలువతో
వాటిపై విజయం సాధించాడు.

16అందువల్ల అన్నపానాల విషయంలో గాని, మత
సంబంధమైన పండుగ విషయాల్లో గాని, అమావాస్య
పండుగ విషయంలో గాని, యూదుల విశ్రాంతి రోజు
విషయంలో కాని యితరులు మీపై తీర్పు చెప్పకుండా
జాగ్రత్తపడండి. 17ఇవి నీడలా రానున్న వాటిని సూచిస్తు

న్నాయి. కాని సత్యం క్రీస్తులో ఉంది. 18కొందరు
తాము దివ్యదర్శనం చూసామని, కనుక తాము గొప్ప
అని చెప్పుకొంటారు. అతి వినయం చూపుతూ దేవ
దూతల్ని పూజిస్తుంటారు. వాళ్ళు మిమ్మల్ని అయో
గ్యులుగా పరిగణించకుండా జాగ్రత్త పడండి. వాళ్ళు
ప్రాపంచిక దృష్టితో ఆలోచిస్తారు. కనుక, నిష్కారణంగా
గర్విస్తు వుంటారు. 19శిరస్సు కారణంగా కీళ్ళు, నరాలు
దేహాన్ని ఒకటిగా ఉంచి ఆ దేహానికి శక్తిని కలిగిస్తు
న్నాయి. శిరస్సు కారణంగా దేవుని ఆదేశానుసారం ఆ
దేహం అభివృద్ధి చెందుతూ ఉంటుంది. అలాంటి
శిరస్సుతో వాళ్ళు సంబంధం తెంచుకొన్నారు.

20మీరు క్రీస్తుతో మరణించినప్పుడే ఈ ప్రపంచం
యొక్క ప్రాథమిక నియమాల నుండి స్వేచ్ఛను
పొందారు. మరి అలాంటప్పుడు ఈ ప్రపంచానికి
చెందిన వాళ్ళైనట్లు ఆ ప్రాథమిక నియమాలను
ఎందుకు పాటిస్తున్నారు: 21"ఇది వాడకు, దాన్ని రుచి
చూడకు, ఇది ముట్టుకోకు" 22ఈ నియమాలు మాన
వుల ఆజ్ఞలతో, బోధనలతో సృష్టింపబడినవి కనుక
అవి వాడుక వల్ల నశించిపోయే వస్తువులలాంటివి.
23ఇలాంటి నియమాలు పైకి తెలివైనవిగా కనిపిస్తాయి.
అవి దొంగపూజలకు, దొంగవినయం చూపటానికి,
దేహాన్ని అనవసరంగా, కఠినంగా, శిక్షించటానికి ఉప
యోగపడవచ్చు. కాని శారీరక వాంఛల్ని అదుపులో
పెట్టుకోవటానికి పనికి రావు.

క్రొత్త జీవితం

3 మీరు క్రీస్తుతో కూడా సజీవంగా లేచి వచ్చారు.
ఆయన పరలోకంలో దేవుని కుడిచేతి వైపు
కూర్చొని ఉన్నాడు. కనుక పరలోకంలో ఉన్నవాటిని
ఆశించండి. 2-3మీరు మరణించారు. ఇప్పుడు మీ
ప్రాణం క్రీస్తుతో సహా దేవునిలో దాగి ఉంది. కనుక
భూమ్మీద ఉన్న వాటిని కాకుండా పరలోకంలో ఉన్న
వాటిని గురించి ఆలోచించండి. 4క్రీస్తు మీ నిజమైన
ప్రాణం. ఆయన వచ్చినప్పుడు మీరాయనతో సహా
దేవుని మహిమలో భాగం పంచుకొంటారు.

5మీరు మీ భౌతిక వాంఛల్ని చంపుకోవాలి. అంటే,
వ్యభిచారము, అపవిత్రత, మోహము, దురాశ, అత్యాశ,
ఇవి ఒక విధమైన విగ్రహారాధన కనుక, వీటన్నిటినీ
వదులుకోవాలి. 6వీటివల్ల దేవునికి కోపం వస్తుంది.*
7మీ గత జీవితంలో ఈ గుణాలు మీలో ఉన్నాయి.

8కాని యిక మీరు ఆగ్రహాన్ని, ద్వేషాన్ని, దుష్ట
త్వాన్ని వదులుకోవాలి. ఇతరులను దూషించరాదు.
బూతులు మాటలాడరాదు. 9మీరు మీ పాత స్వభా
వాల్ని, పద్ధతుల్ని వదిలి వేసారు, కనుక అసత్యములాడ
రాదు. 10మీరు క్రొత్త జీవితం పొందారు. ఆ జీవితానికి
సృష్టికర్త అయినటువంటి దేవుడు మిమ్మల్ని తన ప్రతి
రూపంలో మలుస్తూ, తనను గురించిన జ్ఞానాన్ని మీలో
అభివృద్ధి పరుస్తున్నాడు. 11ఇక్కడ గ్రీకు దేశస్థునికి,
యూదునికి భేదం లేదు. సున్నతి పొందినవానికి, పొంద
నివానికి భేదం లేదు. విదేశీయునికి సిథియనుడుకి*
భేదం లేదు. బానిసకు, బానిసకానివానికి భేదం లేదు.
క్రీస్తే సర్వము. అన్నిటిలోనూ ఆయనే ఉన్నాడు.

12మీరు దేవుడు ఎన్నుకొన్న వాళ్ళు. ఆయన
ప్రేమిస్తున్న పవిత్రులు. అందువల్ల మీరు సానుభూతి,
దయ, వినయము, సాత్వికము, సహనము, అలవర్చు
కోవాలి. 13మీలో ఎవడైనా మీకు అన్యాయం చేసినవాడ
నిపిస్తే కోపగించుకోకుండా అతణ్ణి క్షమించండి. ప్రభువు
మిమ్మల్ని క్షమించినట్లు మీరు కూడా యితరులను
క్షమించండి. 14అన్నిటికన్నా ముఖ్యంగా ప్రేమను అల
వర్చుకోండి. అది సంపూర్ణమైన బంధాన్ని, పరిపూర్ణ
మైన ఐక్యతను, కలుగ చేస్తుంది. 15క్రీస్తు కలుగ చేసిన
శాంతిని మీ హృదయాలను పాలించనివ్వండి. మీరు
ఒకే శరీరంలో ఉండాలని దేవుడు మిమ్మల్ని పిలిచాడు.
మీలో శాంతి కలుగచేయాలని ఆయన ఉద్దేశ్యం.
కృతజ్ఞతతో ఉండండి. 16క్రీస్తు సందేశాన్ని మీలో
సంపూర్ణంగా జీవించనివ్వండి. మీ తెలివినంతా ఉప
యోగించి పరస్పరం సహాయం చేసుకోండి. దైవ
సందేశాన్ని బోధించుకోండి. దేవునికి మీ హృదయాల్లో
కృతజ్ఞతలు తెలుపుకొంటూ స్తుతిగీతాలు, కీర్తనలు
పాడుకోండి. వాక్యాలు చదవండి. 17మాటద్వారా కాని,
క్రియా రూపంగా కాని మీరేది చేసినా యేసు ప్రభువు
పేరిట చెయ్యండి. ఆయన ద్వారా తండ్రి అయినటు
వంటి దేవునికి కృతజ్ఞతతో ఉండండి.

క్రొత్త జీవితంలో ఉండవలసిన బంధాలు

18స్త్రీలు తమ భర్తలకు విధేయులై ఉండాలి. ఇది
ప్రభువును బట్టి విశ్వాసులు చేయవలసిన విధి.

19పురుషులు తమ భార్యలను ప్రేమించాలి.
వాళ్ళతో కఠినంగా ప్రవర్తించరాదు.

20పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల అన్ని విషయాల్లో
విధేయతతో ఉండాలి. అప్పుడు వాళ్ళను ప్రభువు
మెచ్చుకొంటాడు.

21తండ్రులు తమ పిల్లలకు చిరాకు కలిగించరాదు.
అలా చేస్తే వాళ్ళకు నిరుత్సాహం కలుగుతుంది. 22బాని
సలు తమ యజమానుల పట్ల అన్ని విషయాల్లో
విధేయతతో ఉండాలి. వాళ్ళు మిమ్మల్ని గమనిస్తున్న
ప్పుడే కాకుండా, వాళ్ళ అభిమానం సంపాదించటానికి
మాత్రమే కాకుండా, మీకు ప్రభువు పట్ల ఉన్న విశ్వాసం

వచనము 6 కొన్ని పురాతన ప్రతులలో అవిధేయుల మీద
దేవునికి కోపం వస్తుంది. అన్న వచనం చివరలో చేర్చబడి
వుంది.

సిథియనులు అనాగరికమైన ఒక జనం.

కారణంగా మనస్ఫూర్తిగా పని చేయాలి. 23అలా చేసేది
మనస్ఫూర్తిగా చేయండి. ఎందుకంటే మీరు సేవ చేస్తు
న్నది క్రీస్తు ప్రభువు కోసం. 24మీరు ప్రభువుకు దాసు
లని మీకు తెలుసు. కనుక ఏది చేసినా అది మానవుల
కోసమే కాకుండా ప్రభువు కోసం కూడా చేయండి.
25తప్పు చేసిన వాడు ఆ తప్పుకు తగిన శిక్ష అనుభ
వించాలి. దేవుడు పక్షపాతం చూపకుండా తీర్పు
చెబుతాడు.

4 యజమానులు తమ సేవకుల పట్ల మంచిగా,
న్యాయంగా ఉండాలి. మీకు కూడా పరలోకంలో
ఒక యజమాని ఉన్నాడని జ్ఞాపకం ఉంచుకోండి.

మరికొన్ని ఉపదేశములు

2మనస్సు నిమగ్నం చేసి, భక్తితో దేవుణ్ణి ప్రార్థిం
చండి. దేవునికి మీ కృతజ్ఞత తెలుపుకోండి. 3మా
సందేశానికి దేవుడు దారి చూపాలని, ఆయన క్రీస్తును
గురించి తెలియ చేసిన రహస్య సత్యాన్ని మేము ప్రకటిం
చగలగాలని మా కోసం కూడా ప్రార్థించండి. నేను
దాని కోసమే సంకెళ్ళలో ఉన్నాను. 4నేను ఆ సందే
శాన్ని స్పష్టంగా, యితరులకు అర్థమయ్యేలా ప్రక
టించగలగాలని కూడా ప్రార్థించండి. ఇది నా కర్తవ్యం.
5అవిశ్వాసులతో తెలివిగా ప్రవర్తించండి. వచ్చిన
ప్రతి అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోండి. 6మీరు
మర్యాదగా, తెలివిగా మాట్లాడాలి. మీ మాటలు అందరి
ప్రశ్నలకు సమాధానం యిచ్చేటట్లు ఉండాలి.

చివరి మాట

7‘తుకికు’ నా గురించి అన్ని విషయాలు మీకు
చెప్పుతాడు. అతడు విశ్వాసంగల పరిచారకుడు.
ప్రభువు సేవ చేయటంలో నా సహచరుడు. 8మా
పరిస్థితులు మీకు తెలియాలనీ, అతడు మీ మనస్సుకు
శాంతి కలిగించాలనే ముఖ్యోద్దేశంతో అతణ్ణి మీ దగ్గరకు
పంపుతున్నాను. 9మనకు ప్రియ సోదరుడు, విశ్వాసం
కలవాడు అయినటువంటి ఒనేసిముతో కలిసి అతడు
వస్తున్నాడు. ‘ఒనేసిము’ మీ వద్దనుండి వచ్చినవాడే.
ఇక్కడ జరుగుతున్నవన్నీ వాళ్ళు చెబుతారు. 10నాతో
కారాగారంలో ఉన్న ‘అరిస్తార్కు’, ‘మార్కు’ మీకు వంద
నములు తెలుపుతున్నారు. మార్కు బర్నబాకు మేన
ల్లుడు. మార్కు కోసం మీరు చేయవలసిన వాటిని
గురించి యిదివరకే చెప్పాను. అతడక్కడికి వస్తే అతనికి
స్వాగతం చెప్పండి. 11‘యూస్తు’ అని పిలువబడే యేసు
కూడా మీకు వందనములు చెప్పమన్నాడు. దేవుని
రాజ్యంకొరకు నాతో కలిసి పని చేస్తున్న వాళ్ళలో
ఈ ముగ్గురు మాత్రమే యూదా మతము నుండి
మనలో చేరిన వారు. నా ఈ కృషిలో వాళ్ళు నాకు
చాలా ఆదరణగా ఉన్నారు.

12మీలో ఒకడైన ‘ఎపఫ్రా’ మీకు వందనములు
తెలుపుతున్నాడు. ఇతడు యేసు క్రీస్తు సేవకుడు.
మీకు దైవేచ్ఛపై పూర్తిగా విశ్వాసం ఉండాలనీ మీరు
ఆత్మీయంగా పరిపూర్ణత పొందాలనీ, మీ కొరకు అతడు
దేవుణ్ణి పట్టుదలతో ప్రార్థిస్తూ ఉన్నాడు. 13ఇతడు
మీకోసం ‘లవొదికయ’ ‘హియెరాపొలి’ గ్రామాలలోని
వాళ్ళ కోసం కష్టపడి పని చేస్తున్నాడని నేను గట్టిగా
చెప్పగలను. 14మన ప్రియమిత్రుడు, వైద్యుడైన
‘లూకా’ మరియు ‘దేమాయి’ మీకు వందనములు
చెపుతున్నారు.

15లవొదికయలోని సోదరులకు, ‘నుంఫా’కు, ఆమె
యింట్లోని క్రీస్తు సంఘానికి నా శుభాకాంక్షలు. 16ఈ
లేఖను మీ సంఘంలో చదివాక, లవొదికయలోనున్న
సంఘంలో కూడా చదివేటట్లు చూడండి. ఆ తర్వాత
లవొదికయ నుండి వచ్చిన లేఖను మీ సంఘంలో
చదవండి. 17ప్రభువు అప్పగించిన కార్యాన్ని పూర్తి
చెయ్యుమని ‘అర్ఖిప్పు’తో చెప్పండి. 18ఈ శుభాకాంక్షలు
పౌలను నేను స్వయంగా నా చేతులతో వ్రాస్తున్నాను.
నా ‘సంకెళ్ళను’ జ్ఞాపకం ఉంచుకోండి. దేవుని యొక్క
అనుగ్రహం మీపై ఉండుగాక!

థెస్సలొనీకయులకు వ్రాసిన మొదటి లేఖ

1 మన తండ్రియైన దేవునికి యేసు క్రీస్తు ప్రభువుకు
చెందిన థెస్సలొనీక పట్టణంలో ఉన్న సంఘానికి
పౌలు, సిల్వాను మరియు తిమోతి వ్రాయటమేమనగా,
మీకు దైవానుగ్రహము, శాంతి లభించుగాక!

దేవునికి కృతజ్ఞతలు

2మేము మీకోసం ప్రార్థిస్తూ మీరు మా సోదరులై
నందుకు మేము దేవునికి అన్నివేళలా కృతజ్ఞతతో
ఉన్నాము. 3విశ్వాసం వల్ల మీరు సాధించిన కార్యాన్ని
గురించి, ప్రేమ కోసం మీరు చేసిన కార్యాల్ని గురించి
యేసు క్రీస్తు ప్రభువులో మీకున్న ధృఢవిశ్వాసంవల్ల
మీరు చూపిన సహనాన్ని గురించి విన్నాము. దానికి
తండ్రియైన దేవునికి మేము అన్ని వేళలా కృతజ్ఞులము.
4సోదరులారా! దేవుడు మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు.
ఆయన మిమ్మల్ని ఎన్నుకొన్నాడని మాకు తెలుసు.
5ఎందుకంటే, మేము సువార్తను మీకు ఒట్టి మాట
లతో బోధించలేదు. శక్తితో, పరిశుద్ధాత్మతో, గట్టి
నమ్మకంతో బోధించాము. మేము మీకోసం మీతో
కలిసి ఏ విధంగా జీవించామో మీకు తెలుసు. 6మీరు
మమ్మల్ని, ప్రభువును అనుసరించారు. మీకు కష్టం
కలిగినా పరిశుద్ధాత్మ ఇచ్చిన ఆనందంతో సందేశాన్ని
అంగీకరించారు. 7కనుక మాసిదోనియ, అకయ పట్టణా
లలో ఉన్న విశ్వాసులందరికీ మీరు ఆదర్శులయ్యారు.
ఆ పట్టణాలలో మీ ద్వారా ప్రభువు సందేశం ప్రచార
మైంది. 8దేవుని పట్ల మీకున్న విశ్వాసం, ఆ పట్టణా
లలోనే కాక, ప్రతి చోటా తెలిసింది. దాన్ని గురించి
మేమేమీ చెప్పనవసరం లేదు. 9మీరు మాకెలాంటి
స్వాగతమిచ్చారో వాళ్ళు అందరికీ చెపుతున్నారు.
అంతేకాక, సజీవమైన నిజమైన దేవున్ని పూజించటానికి
మీరు విగ్రహారాధనను వదిలి నిజమైన దేవుని వైపుకు
ఏ విధంగా మళ్ళారో వాళ్ళు అందరికీ చెపుతున్నారు.
10పరలోకంలో నుండి రానున్న దేవుని కుమారుడైన
యేసు కొరకు మీరు ఏ విధంగా కాచుకొని ఉన్నారో
వాళ్ళు అందరికీ చెపుతున్నారు. దేవునిచే సజీవంగా
లేపబడిన ఈ యేసు రానున్న ఆగ్రహం నుండి మనల్ని
రక్షిస్తాడు.

థెస్సలొనీకలో పౌలు సేవ

2 సోదరులారా! మేము మీ దగ్గరకు రావటం వల్ల
లాభం కలుగకపోలేదు. ఇది మీకు తెలుసు. 2మేము
యిదివరలో కష్టాలు అనుభవించిన విషయము, ఫిలి
ప్పీలో అవమానాలు భరించిన విషయము మీకు
తెలుసు. మాకు అనేక ఆటంకాలు కలిగినా మేము
మా దేవుని సహాయంతో యేసు సువార్తను మీకు
బోధించటానికి ధైర్యం చేసాము. 3మేము తప్పుగా
బోధించలేదు. లేక దురుద్దేశ్యాలతో బోధించలేదు.
మేము మిమ్మల్ని మోసం చేయాలని ప్రయత్నం
చేయటంలేదు.

4దేవుడు మా యోగ్యతను గమనించి మాకు
సువార్తను అప్పగించాడు. మా హృదయాలను పరీక్షించే
దేవుణ్ణి సంతోషపెట్టాలని చూస్తున్నాము కాని, మాన
వుల్ని కాదు. 5మేము పొగడ్తలు ఉపయోగించలేదని
మీకు తెలుసు. స్వార్థానికోసం మేము దొంగవేషాలు
వేయలేదు. దీనికి దేవుడే సాక్షి. 6మీ పొగడ్తలు కాని,
లేక ఇతర్ల పొగడ్తలు కాని మాకు అవసరం లేదు.
7క్రీస్తు అపొస్తలులముగా మేము మా భారం మీపై
మోపగల్గినా అలా చేయలేదు. తల్లి తన పిల్లల్ని చూసు
కొన్నట్టు మిమ్మల్ని చూసుకొని మీ పట్ల దయతో
ఉండినాము.* 8మేము మిమ్మల్ని మనసారా ప్రేమిం
చాము. తద్వారా మీరు మాకు సన్నిహితులయ్యారు.
దానితో సువార్తే కాకుండా, మా జీవితాలను కూడా
మీతో పంచుకొన్నాము. 9సోదరులారా! మా శ్రమ,
కష్టము మీకు తప్పక జ్ఞాపకం ఉండి ఉండవచ్చును.
మేము దేవుని సువార్తను మీకు ప్రకటించినప్పుడు
మేము మీకు భారంగా ఉండరాదని రాత్రింబగళ్ళు పని
చేసాము.

10విశ్వాసులైన మీ మధ్య మేము ఎంతో పవిత్రంగా,
నీతిగా, అపకీర్తి లేకుండా జీవించాము. దీనికి మీరే
సాక్షులు. దేవుడు కూడా దీనికి సాక్షి. 11మేము మీ
అందరితో, తండ్రి తన పిల్లలతో ఏ విధంగా ఉంటాడో

మీ పట్ల … ఉండినాము మీ మధ్య పిల్లలవలె ఉండినాము అని కొన్ని ప్రతులలో వ్రాయబడివుంది.

ఆ విధంగా ఉన్నాము. 12మీకు ఆధ్యాత్మిక శక్తినిస్తూ,
మిమ్మల్ని ఓదారుస్తూ, తన రాజ్యంలోకి ఆహ్వానించి,
తన మహిమలో మీకు భాగం యిచ్చే దేవుని మెప్పు
పొందేటట్లు మిమ్మల్ని జీవించుమని చెప్పాము.
13దైవసందేశాన్ని మీరు మా నుండి విని దాన్ని
మానవుల సందేశంలా కాకుండా, దైవ సందేశంలా
అంగీకరించారు. ఇలా జరిగినందుకు మేము దేవునికి
సర్వదా కృతజ్ఞులము. అది నిజంగా దైవ సందేశము.
అది భక్తులైన మీలో పని చేస్తోంది. 14సోదరులారా!
యేసు క్రీస్తులో ఐక్యతపొందిన యూదయలోని దేవుని
సంఘాలవలే మీరు కూడా కష్టాలు అనుభవించారు.
యూదుల వల్ల ఆ సంఘాలు అనుభవించిన కష్టాలే
మీరు మీ ప్రజల వల్ల అనుభవించారు. 15ఆ యూదులు
యేసు ప్రభువును, ప్రవక్తలను చంపారు. మిమ్మల్ని
తరిమి వేసారు. వాళ్ళు దేవుణ్ణి దుఃఖపెట్టారు. మానవు
లందరికి శత్రువులై జీవించారు. 16రక్షణ కలిగించే
సందేశాన్ని యూదులుకాని వాళ్ళకు చెప్పనీయకుండా
మమ్మల్ని అడ్డగించారు. ఈ విధంగా చేసి తమ పాపా
లను అంతులేకుండా పెంచుకొంటూ పోయారు.
చివరకు దేవునికి వాళ్ళ మీద కోపం వచ్చింది.

థెస్సలొనీకయులను మళ్ళీ చూడాలని పౌలు వాంఛించటం

17సోదరులారా! కొద్దికాలం మేము మీ నుండి
దూరంగా ఉండవలసి వచ్చింది. మా శరీరాలు మాత్రమే
మీ నుండి దూరంగా ఉన్నాయి. కాని మా మనసులు
కాదు. మిమ్మల్ని చూడాలని మా మనస్సుల్లో చాలా
ఉంది. కనుక మేము ఎన్నో విధాల ప్రయత్నించాము.
18మాకు మీ దగ్గరకు రావాలని ఉంది. పౌలునైన నేను
ఎన్నోసార్లు రావటానికి ప్రయత్నం చేసాను. కాని
సైతాను మమ్మల్ని అడ్డగించాడు. 19ఎందుకంటే మా
ఆశలు మీ మీద పెట్టుకున్నాము. మా ఆనందం మీరే.
మన యేసు క్రీస్తు ప్రభువు వచ్చినప్పుడు ఆయన
సమక్షంలో గర్వించటానికి కిరీటం మీరే కదా! 20మాకు
కీర్తి లభించటానికి నిజంగా మీరే కారణం. మీరే మా
ఆనందం.

3 మేము మీ దగ్గరకు రావాలని ఎంతో ప్రయత్నించి
రాలేకపోయాము. 2అందుచేత తిమోతిని పంపించి
మేము ఏథెన్సులో ఉండి పొయ్యాము. కనుక దేవుని
సేవ చేయటంలో మరియు క్రీస్తును గురించి సువార్త
ప్రచారం చేయటంలో మాతో కలిసి పనిచేసిన మా
సోదరుడు తిమోతిని ప్రోత్సాహ బలం కోసం మీ దగ్గరకు
పంపాము. 3ఈ హింసల కారణంగా మీలో ఎవ్వరూ
వెనుకంజ వేయరాదని మా ఉద్దేశ్యము. ఈ హింసలను
అనుభవించటం మన విధి అని మీకు బాగా తెలుసు.
4నిజానికి, మేము మీతో ఉన్నప్పుడే మనము ఈ
హింసల్ని అనుభవించవలసి వస్తుందని మీకు చెప్పాము.
మేము అన్నట్టుగానే జరిగింది. మీరు గమనించే
ఉంటారు. 5ఆ కారణంగా నేనిక ఓపికతో ఉండలేక మీ
విశ్వాసాన్ని గురించి తెలుసుకోవటానికి అతణ్ణిపంపాను.
ఏదో ఒక విధంగా సైతాను మిమ్మల్ని శోధిస్తాడని,
నా శ్రమ వృధా అయిపోయిందని భయపడ్డాను.
6కాని తిమోతి మీ దగ్గర నుండి యిప్పుడే వచ్చాడు.
మీ విశ్వాసాన్ని గురించి, మీ ప్రేమను గురించి మంచి
వార్త తీసుకొని వచ్చాడు. మమ్మల్ని గురించి అన్ని
వేళలా మీరు మంచిగా భావిస్తున్నారని తెలిసింది. మేము
మిమ్మల్ని చూడటానికి ఎదురు చూస్తున్నట్లే, మీరు
కూడా మమ్మల్ని చూడటానికి ఆశిస్తున్నారని అతడు
మాకు చెప్పాడు. 7సోదరులారా! మేము దుఃఖంతో
ఉన్నప్పుడు, హింసలను అనుభవిస్తున్నప్పుడు మీ
విశ్వాసం చూసి ఆనందించాము. 8మీకు ప్రభువు పట్ల
ఉన్న విశ్వాసాన్ని మీరు విడువకుండా ఉంటే మా
జీవితం సార్థకమౌతుంది. 9మేము దేవుని సమక్షంలో
ఉన్నప్పుడు మీ విషయంలో చాలా కృతజ్ఞులము.
మేము ఎన్ని కృతజ్ఞతలు చెప్పినా అవి తక్కువే!
10మిమ్మల్ని చూసే అవకాశం కలగాలని, మీ విశ్వాసం
దృఢపడాలని, దానికి కావలసినవి దేవుడు ఇవ్వాలని,
రాత్రింబగళ్ళు మనసారా దేవుణ్ణి ప్రార్థిస్తూ ఉంటాము.
11మన తండ్రియైన దేవుడు, మన ప్రభువైన యేసు
మేము మీ దగ్గరకు రావటానికి మాకు దారి చూపుగాక!
12మీపై ఉన్న మా ప్రేమ అభివృద్ధి చెందుతున్నట్లే,
మీలో పరస్పరం ప్రేమ అభివృద్ధి చెందేటట్లు,
యితరుల పట్ల కూడా మీ ప్రేమ అభివృద్ధి చెందేటట్లు
ప్రభువు అనుగ్రహించుగాక. 13మన యేసు ప్రభువు
భక్తులతో వచ్చినప్పుడు మన తండ్రియైన దేవుని
ముందు మీరు ఏ అపకీర్తి లేకుండా పవిత్రంగా ఉండే
టట్లు దేవుడు మీకు శక్తి ననుగ్రహించుగాక!

దేవునికి నచ్చిన జీవితం

4 సోదరులారా! చివరకు చెప్పేదేమిటంటే దేవుని
మెప్పు పొందటానికి ఏ విధంగా జీవించాలో మేము
మీకు బోధించాము. మీరు మేము చెప్పినట్లు జీవిస్తు
న్నారు. కాని మేము ప్రస్తుతం యేసు ప్రభువు పేరిట
మిమ్మల్ని అడిగేదేమిటంటే మీరు ఆ జీవితాన్ని యింకా
సంపూర్ణంగా జీవించాలి. ఇది మా విజ్ఞప్తి. 2యేసు
ప్రభువు యిచ్చిన అధికారంతో మేము చెప్పిన ఉపదే
శాలు మీకు తెలుసు. 3మీరు పవిత్రంగా ఉంటూ వ్యభి
చారం చేయకుండా ఉండాలి. ఇది దేవుని యిచ్ఛ.
4మీరు పవిత్రంగా, గౌరవప్రదంగా జీవించాలి. మీ దేహా
లను మీరు అదుపులో పెట్టుకోవాలి.* 5పవిత్రులు
కాని వాళ్ళు లైంగిక వాంఛలతో బ్రతుకుతూ ఉంటారు.

మీ దేహాలను ... పెట్టుకోవాలి లేక “నీ భార్యతో ఎలా జీవించాలో నేర్చుకోవాలి.”

ఆ విధంగా మీరు జీవించకూడదు. 6ఈ విషయంలో
ఎవరూ తమ సోదరుల్ని మోసం చేయరాదు. వాళ్ళను
తమ లాభానికి ఉపయోగించుకోరాదు. అలాంటి పాపం
చేసిన వాళ్ళను ప్రభువు శిక్షిస్తాడు. మేము దీన్ని గురించి
ముందే చెప్పి వారించాము. 7దేవుడు మనల్ని పిలిచింది
అపవిత్రంగా ఉండేందుకు కాదు. పవిత్రంగా జీవించేం
దుకు పిలిచాడు. 8అందువల్ల ఈ ఉపదేశాన్ని తృణీకరిం
చిన వాడు మానవుణ్ణి కాదు, తన పరిశుద్ధాత్మ నిచ్చిన
దేవుణ్ణి తృణీకరించిన వాడౌతాడు.

9సోదర ప్రేమను గురించి మేము వ్రాయవలసిన
అవసరం లేదు. ఎందుకంటే పరస్పరం ప్రేమించు
కొనుమని దేవుడే మీకు బోధించాడు. 10నిజానికి మాసి
దోనియ ప్రాంతంలో ఉన్న సోదరులందరినీ మీరు
ప్రేమిస్తున్నారు. కాని సోదరులారా! మీరు యింకా
ఎక్కువ ప్రేమించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

11మేమిదివరకే చెప్పిన విధంగా శాంతితో జీవించా
లని ఆశించండి. మీ స్వహస్తాలతో పని చేస్తూ యితర్ల
జోలికి పోకుండా జీవించండి. 12అలా చేస్తే మీ నిత్య
జీవితాన్ని చూసి యితర్లు మిమ్మల్ని గౌరవిస్తారు.
అప్పుడు మీరు యితర్లపై ఆధార పడనవసరం
ఉండదు.

ప్రభువు రాక

13సోదరులారా! చనిపోయిన వాళ్ళను గురించి మీకు
తెలియాలని మా కోరిక. బ్రతుకుపై ఆశలేని వాళ్ళవలే
దుఃఖించరాదని మా కోరిక. 14యేసు చనిపోయి తిరిగి
బ్రతికివచ్చాడని మనం నమ్ముతాము. అందుకే
యేసును విశ్వసించిన వాళ్ళు మరణించినప్పుడు
దేవుడు వాళ్ళను ఆయనతో సహా బ్రతికిస్తాడని కూడా
మనం విశ్వసిస్తాము. 15ప్రభువు వచ్చేవరకు మనం
బ్రతికి ఉంటే, యింతకు క్రితము చనిపోయిన వాళ్ళ
కంటే ముందు వెళ్ళము. ఇది ప్రభువు స్వయంగా
చెప్పాడు. 16ప్రభువు పరలోకం నుండి దిగివచ్చి
నప్పుడు ప్రధాన దూతతో అధికార పూర్వకంగా
వస్తాడు. అప్పుడు ప్రధాన దూత శబ్దము, దేవుని బూర
శబ్దం వినిపిస్తాయి. అప్పుడు క్రీస్తులో చనిపోయిన
వాళ్ళు మొదటలేస్తారు. 17ఆ తర్వాత యింకా బ్రతికి
ఉన్న మనల్ని ప్రభువు వాళ్ళతో సహా ఆకాశంలో
ఉన్న మేఘాల్లోకి తీసుకువెళ్తాడు. అప్పటినుండి మనం
ఆయనతో చిరకాలం ఉండిపోతాము. 18అందువల్ల
వీటిని గురించి మాట్లాడుకొని పరస్పరం ధైర్యం చెప్పు
కోండి.

ప్రభువు రాకకు సిద్ధంగా ఉండండి

5 సోదరులారా! ఇవి ఎప్పుడు జరుగనున్నాయో,
వాటి సమయాలను గురించి, కాలములను గురించి
మేము వ్రాయనవసరం లేదు. 2ప్రభువు రానున్న
దినము అకస్మాత్తుగా రాత్రి పూట దొంగ వచ్చినట్లు
వస్తుందని మీకు బాగా తెలుసు. 3ప్రజలు, "మేము
శాంతంగా, క్షేమంగా ఉన్నాము" అని అంటున్నప్పుడు
గర్భిణీయైన స్త్రీకి ఆకస్మాత్తుగా నొప్పులు వచ్చినట్లే
వాళ్ళు నాశనమౌతారు. తప్పించుకోలేరు. 4కాని సోదరు
లారా! మీరు చీకట్లో లేరు. కనుక ఆ దినం మిమ్మల్ని
దొంగల్లా ఆశ్చర్యపరచదు. 5మనం వెలుగుకు, పగటి
వేళకు సంబంధించిన వాళ్ళము. రాత్రికి, చీకటివేళకు
సంబంధించిన వాళ్ళము కాము. 6మరి అలాంటప్పుడు
యితరుల వలె నిద్రపోకుండా, హుషారుగా, ఆత్మ నిగ్ర
హంతో ఉందాము. 7ఎందుకంటే, నిద్రపొయ్యే వాళ్ళు
రాత్రివేళ నిద్రపోతారు. త్రాగుబోతులు రాత్రివేళ త్రాగు
తారు. 8మనం పగటికి చెందిన వాళ్ళము కనుక ఆత్మ
నిగ్రహంతో ఉందాము. విశ్వాసాన్ని, ప్రేమను కవచం
గాను; రక్షణ, నిరీక్షణలను శిరస్త్రాణంగా ధరించుదాము.
9ఎందుకంటే దేవుడు కోపాన్ని చూపటానికి మనల్ని
ఎన్నుకోలేదు. మన యేసు క్రీస్తు ప్రభువు ద్వారా
రక్షణ ఇవ్వటానికి ఎన్నుకొన్నాడు. 10మనం మరణిం
చినా, లేక బ్రతికి ఉన్నా తాను వచ్చినప్పుడు తనతో
కలిసి జీవించాలని క్రీస్తు మన కోసం మరణించాడు.
11మీరు ఎప్పటిలాగే పరస్పరం ఉత్సాహ పరచుకుంటూ,
యితర్ల అభివృద్ధికి తోడ్పడుతూ ఉండండి.

చివరి మాట

12సోదరులారా! మేము ప్రస్తుతం కోరేదేమిటంటే,
కష్టపడి పని చేస్తూ ప్రభువు సేవలో మీకు దారి
చూపుతూ మీకు బోధిస్తున్న వాళ్ళను గౌరవించండి.
13వాళ్ళు మంచి కార్యం చేస్తున్నారు కనుక వాళ్ళను
అందరికన్నా ఎక్కువగా ప్రేమించి గౌరవించండి.
శాంతంగా జీవించండి. 14సోదరులారా! సోమరులను
వారించండి. పిరికి వాళ్ళకు ధైర్యం చెప్పండి. అందరి
పట్ల శాంతంగా ఉండండి. బలహీనుల్ని బలపర్చండి.
ఇది మా విజ్ఞాపన. 15కీడు చేసిన వాళ్ళకు తిరిగి కీడు
చేసే వాళ్ళను గమనిస్తూ వాళ్ళను అలా చేయనీయ
కుండా జాగ్రత్త పడండి. పరస్పరం దయ కలిగి యితర్ల
పట్ల దయచూపుతూ ఉండండి. 16ఎప్పుడూ ఆనం
దంగ వుండండి. విడువకుండా ప్రార్థించండి. 17దైవ
నియమాన్ని తప్పక పాటించండి. 18అన్ని వేళలా దేవు
నికి కృతజ్ఞతతో ఉండండి. యేసు క్రీస్తు వల్ల కలిగిన
జీవితంలో మీరు ఈ విధంగా ఉండాలని దేవుని కోరిక.

19ఆత్మ వెలిగించిన జ్యోతిని ఆర్పి వేయకండి.
20ప్రవక్తలు చెప్పిన వాటిని తూలనాడకండి.

21అన్నిటినీ పరీక్షించండి. మంచిని విడువకండి.
22చెడుకు దూరంగా ఉండండి.

23శాంతిని ప్రసాదించే ఆ దేవుడు మిమ్మల్ని పూర్తిగా
పవిత్రం చెయ్యనీయండి. మన యేసు క్రీస్తు ప్రభువు

వచ్చేరోజు, మీ అంతరాత్మ, ప్రాణం, దేహం ఏ అపకీర్తి
లేకుండా ఉండుగాక! 24మిమ్మల్ని పిలిచేవాడు విశ్వ
సింపదగ్గవాడు. ఆయన మేము కోరింది తప్పక
చేస్తాడు. 25సోదరులారా! మా కోసం ప్రార్థించండి.
26సోదరులందరినీ ప్రేమతో హృదయాలకు హత్తు
కోండి. 27ప్రభువు సమక్షంలో ఈ లేఖను సోదరు
లందరికీ చదివి వినిపించమని నేను ఆజ్ఞాపిస్తున్నాను.
28మన యేసు ప్రభువు అనుగ్రహం మీపై ఉండుగాక!

థెస్సలొనీకయులకు వ్రాసిన రెండవ లేఖ

ప్రార్థన, కృతజ్ఞత

1 పౌలు, సిల్వాను మరియు తిమోతిల నుండి మన
తండ్రియైన దేవునికి మరియు యేసు క్రీస్తు
ప్రభువుకు చెందిన థెస్సలొనీకయుల సంఘానికి:
2మన తండ్రియైన దేవుడు, యేసు క్రీస్తు ప్రభువు
మీకు అనుగ్రహము, శాంతి ప్రసాదించు గాక!
3సోదరులారా! మీ విశ్వాసం రోజు రోజుకు అభివృద్ధి
చెందుతోంది. మీ మధ్య ఉన్న ప్రేమ వర్థిల్లుతోంది.
కనుక మీ విషయంలో మేము దేవునికి అన్నివేళలా
కృతజ్ఞతగా ఉండాలి. 4మీరు ఓర్పుతో సహిస్తున్న హింస
లను గురించి, కష్టాలను గురించి విశ్వాసాన్ని గురించి
మేము పొగడుతూ దేవుని ఇతర సంఘాలకు చెపుతూ
ఉంటాము.
5దేవుడు న్యాయంగా తీర్పు చెబుతాడన్న దానికి
ఇది సాక్ష్యం. మీరు దేనికొరకు వీటిని అనుభవిస్తున్నారో
ఆ రాజ్యానికి దేవుడు మిమ్మల్ని అర్హులుగా చేస్తాడు.
6దేవుడు నీతిమంతుడు. మిమ్మల్ని కష్టపెట్టిన వాళ్ళకు
కష్టం కలిగిస్తాడు. 7ఆయన మనందరి కష్టాలు తొలిగి
స్తాడు. ఇది యేసు ప్రభువు పరలోకం నుండి, శక్తిగల
దేవదూతలతో, అగ్ని జ్వాలలతో వచ్చినప్పుడు సంభ
విస్తుంది. 8దేవుడు అంటే ఎవరో తెలియని వాళ్ళను,
మన ప్రభు యేసు సువార్తను అంగీకరించని వాళ్ళను
ఆయన శిక్షిస్తాడు. 9వాళ్ళు ప్రభువు సమక్షంలో నుండి,
ఆయన గొప్పశక్తి నుండి దూరమై శాశ్వతంగా నాశనమై
పోతారు. 10ఆయన వచ్చినప్పుడు ఆయన విశ్వాసులు
ఆయనతోసహా మహిమను పొందుతారు. అప్పుడు
ఆయనయందు విశ్వసించినవాళ్ళు ఆయన్ని చూసి
దిగ్భ్రాంతి చెందుతారు. మేము చెప్పిన సందేశాన్ని
మీరు కూడా విశ్వసించారు కనుక మహిమను పొందే
వాళ్ళలో మీరు కూడా ఉన్నారు.
11ఇది మనస్సులో పెట్టుకొని తాను పిలిచిన పిలు
పుకు తగినట్లు మీ జీవితాలను నడుపమని మేము
దేవుణ్ణి ప్రతి రోజూ ప్రార్థిస్తూ ఉంటాము. అంతేకాక,
మీరు మంచి చేయాలని ఆశిస్తూ కోరుకొన్న ప్రతి
కోరికను, విశ్వాసం వల్ల మీరు చేస్తున్న ప్రతి కార్యాన్ని
దేవుడు తన శక్తి ద్వారా పూర్తి చేయాలనీ ప్రార్థిస్తూ
ఉంటాము. 12మీ ద్వారా మన యేసు క్రీస్తు ప్రభువు
మహిమ పొందాలని, మీకు ఆయన ద్వారా తన మహి
మలో భాగం కలగాలని మేము ప్రార్థిస్తూ ఉంటాము.
ఇది మన దేవుని అనుగ్రహం వల్ల, యేసు క్రీస్తు ప్రభువు
యొక్క కృప వల్ల సంభవిస్తుంది.

పాప పురుషుడు

2 సోదరులారా! మన యేసు ప్రభువు రాకను
గురించి, ఆయనతో జరుగబోయే సమావేశాన్ని
గురించి మీకు కొన్ని విషయాలు చెప్పాలి. 2ఎవరైనా
వచ్చి తమకు మేము ఏదైనా ఉత్తరం వ్రాసినట్లు లేదా
ప్రభువు రానున్నదినం వచ్చినట్లు తెలిసిందని చెప్పినా,
లేక ఆత్మద్వారా ఆ విషయం తెలిసిందని చెప్పినా,
లేక ఆ విషయాన్ని గురించి మిమ్మల్ని ఎవరైనా
వారించినా భయపడకండి. దిగులు చెందకండి.
3మిమ్మల్ని ఎవ్వరూ ఏ విధంగా మోసం చేయకుండా
జాగ్రత్త పడండి. దేవుని పట్ల తిరుగుబాటు జరిగి, ఆ
నాశన పుత్రుడు, దుష్టుడు కనిపించేదాకా ఆ రోజు
రాదు. 4అంతేగాక దేవునికి సంబంధించిన ప్రతిదానిపై
ఆ భ్రష్టుడు తనను తాను హెచ్చించు కొంటూ మంది
రంలో ప్రతిష్ఠించుకుని తానే దేవుణ్ణని ప్రకటిస్తాడు.
5నేను మీతో ఉన్నప్పుడు ఈ విషయాలన్నీ
చెప్పాను. మీకు జ్ఞాపకం ఉంది కదా? 6ఆ భ్రష్టుని
రాకను ఏది అడ్డగిస్తుందో మీకు తెలుసు. సరియైన
సమయానికి రావాలని వాని రాక ఆపబడింది. 7వాని
అధర్మం రహస్యంగా పనిచేస్తూ తన శక్తిని చూపటం
అప్పుడే మొదలు పెట్టింది. దాన్ని అడ్డగించే వాడు
ఒకాయన ఉన్నాడు. వాణ్ణి అడ్డగిస్తున్న వాడు తీసివేయ
బడేదాకా ఆయన వాణ్ణి అడ్డగిస్తూనే ఉంటాడు.
8అప్పుడు ఆ భ్రష్టుడు కనిపిస్తాడు. యేసు ప్రభువు
వాణ్ణి తన వూపిరితో హతమారుస్తాడు. యేసు తేజోవం
తంగా ప్రత్యక్షమై ఆ భ్రష్టుణ్ణి నాశనం చేస్తాడు. 9ఆ
భ్రష్టుడు సైతాను శక్తితో వచ్చి రకరకాల మహాత్కా
ర్యాలు చేస్తాడు. దొంగ చిహ్నాలు, అద్భుతాలు చేసి
మోసం చేస్తాడు. 10నాశనం కానున్న వాళ్ళను అన్ని
విధాలా మోసం చేస్తాడు. వాళ్ళు సత్యాన్ని ప్రేమించ

టానికి, దేవుని రక్షణను స్వీకరించటానికి నిరాకరించారు
కనుక నశించిపోతారు. 11ఈ కారణంగా దేవుడు వాళ్ళకు
మోసం చేసే శక్తిని పంపుతాడు. వాళ్ళు దాన్ని నమ్ము
తారు. 12సత్యాన్ని నమ్మక అధర్మంగా జీవించా లని
నిశ్చయించుకొన్న వాళ్ళం దరినీ శిక్షిస్తాడు.

బలంగా నిలబడండి

13సోదరులారా! ప్రభువు మిమ్మల్ని ప్రేమిస్తు
న్నాడు. మీకోసం మేము దేవునికి అన్నివేళలా కృతజ్ఞ
తతో ఉండాలి. పరిశుద్ధాత్మ మిమ్మల్ని పరిశుద్ధ పరచు
టవల్ల, సత్యంలో మీకున్న విశ్వాసం వల్ల దేవుడు
మిమ్మల్ని రక్షించటానికి కాలానికి ముందే ఎన్ను
కొన్నాడు.
14మన యేసు క్రీస్తు ప్రభువు యొక్క మహిమలో
మీరు భాగం పంచుకోవాలని, మీరు రక్షణ పొందాలనీ,
దేవుడు మా సువార్త ద్వారా మిమ్మల్ని పిలిచాడు.
15సోదరులారా! మేము లేఖ ద్వారా మరియు మా
బోధన ద్వారా బోధించిన సత్యాలను విడువకుండా
నిష్ఠతో అనుసరించండి.
16యేసు క్రీస్తు ప్రభువు, మనల్ని ప్రేమించిన మన
తండ్రియైన దేవుడు మనల్ని అనుగ్రహించి మనకు
అనంతమైన ధైర్యాన్ని, మంచి ఆశాభావాన్ని ఇచ్చారు.
17దేవుడు మిమ్మల్ని ప్రోత్సాహ పరిచి, మంచి పనులు
చేయటానికి, మంచి మాటలు ఆడటానికి, మీకు ధైర్యం
కలుగజేయునుగాక!

మా కోసం ప్రార్థించండి

3 సోదరులారా! చివరకు చెప్పేదేమిటంటే మా
కోసం ప్రార్థించండి. ప్రభువు సందేశం మీలో
వ్యాపించిన విధంగా త్వరలోనే మిగతా వాళ్ళలో కూడా
వ్యాపించి కీర్తి చెందాలని ప్రార్థించండి. 2విశ్వాసం అంద
రిలో ఉండదు. కనుక దుర్మార్గుల నుండి, దుష్టుల
నుండి మేము రక్షింపబడాలని ప్రార్థించండి.
3కాని ప్రభువు నమ్మతగిన వాడు. కనుక ఆయన
మిమ్మల్ని సైతాను నుండి రక్షించి మీకు శక్తి కలిగిస్తాడు.
4మా ఆజ్ఞల్ని పాటిస్తున్నారనీ ఇక ముందుకునూ
పాటిస్తారనీ మాకు నమ్మకం ఉంది. ఈ నమ్మకం
మాకు ప్రభువువల్ల కలిగింది. 5తండ్రియైన దేవునిలో
ఉన్న ప్రేమ, క్రీస్తులో ఉన్న సహనము మీ హృదయాల్లో
నింపబడాలని మా అభిలాష.

పని చెయ్యటం మీ కర్తవ్యం

6సోదరులారా! యేసు క్రీస్తు ప్రభువు పేరిట మేము
ఆజ్ఞాపిస్తున్నదేమనగా మా నుండి విన్న క్రీస్తు సందేశం
ప్రకారం జీవించక అక్రమంగా జీవిస్తున్న ప్రతి సోదరు
నితో సాంగత్యం చెయ్యకండి. 7మమ్మల్ని అనుసరించా
లని మీకు బాగా తెలుసు. మేము మీతో ఉన్నప్పుడు
సోమరులంగా ఉండలేదు. 8అంతేకాక మేము ఎవరి
ఇంట్లోనైనా వూరికే భోజనం చేయలేదు. మీలో
ఎవ్వరికీ కష్టం కలిగించరాదని మేము రాత్రింబగళ్ళు
కష్టపడి పని చేసాము. 9మీ నుండి అలాంటి సహాయం
కోరే అధికారం మాకు ఉంది. కాని మీకు ఆదర్శంగా
ఉండాలని అలా చేసాము. 10మేము మీతో ఉన్నప్పుడే,
“మనిషి పని చేయకపోతే భోజనం చేయకూడదు”
అని చెప్పాము.
11మీలో కొందరు సోమరులని విన్నాము. వాళ్ళు
పని చెయ్యక పోవటమే కాకుండా ఇతరుల విషయంలో
జోక్యం కలుగ చేసుకొంటున్నారని విన్నాము. 12వాళ్ళు
ఇతరుల విషయంలో జోక్యం కలిగించుకోరాదని,
తాము తినే ఆహారం పనిచేసి సంపాదించాలని యేసు
క్రీస్తు పేరిట ఆజ్ఞాపిస్తున్నాము. 13ఇక మీ విషయ
మంటారా, మంచి చెయ్యటం మానకండి.
14ఈ లేఖలో వ్రాసిన మా ఉపదేశం ఎవరైనా
పాటించక పోతే అలాంటి వాళ్ళను ప్రత్యేకంగా గమ
నించండి. అలాంటి వాణ్ణి సిగ్గుపడేటట్లు చెయ్యటానికి
అతనితో సాంగత్యం చేయకండి. 15అయినా అతణ్ణి
శత్రువుగా పరిగణించకుండా సోదరునిగా భావించి అతణ్ణి
వారించండి.

చివరి మాట

16శాంతిని ప్రసాదించే ప్రభువు మీకు అన్ని వేళలా,
అన్ని విధాలా శాంతి ప్రసాదించుగాక! పైగా ఆయన
మీ అందరికీ తోడై ఉండుగాక!
17పౌలను నేను, నా స్వహస్తాలతో మీకు శుభా
కాంక్షలు తెలుపుతున్నాను. నా లేఖలన్నిటిలో నేను
ఇదే విధంగా సంతకం చేస్తాను. ఇది నా పద్ధతి. 18మన
యేసు క్రీస్తు అనుగ్రహం మీ అందరికీ లభించుగాక!

తిమోతికి వ్రాసిన మొదటి లేఖ

1 విశ్వాసంలో నా కుమారునితో సమానమైన తిమో
తికి పౌలు వ్రాయడం ఏమనగా, నేను మన రక్షకుడైన
దేవుని ఆజ్ఞానుసారమూ, మనకు రక్షణ లభిస్తున్న
ఆశకు మూలకారకుడైన యేసు క్రీస్తు ఆజ్ఞానుసా
రమూ, యేసు క్రీస్తుకు అపొస్తలుడనయ్యాను. 2తండ్రి
అయినటువంటి దేవుడు, మన యేసు క్రీస్తు ప్రభువు,
నీపై అనుగ్రహం చూపాలనీ, నిన్ను కరుణించాలనీ,
నీకు శాంతి చేకూర్చాలనీ ఆశిస్తున్నాను.

దొంగ బోధకుల విషయంలో జాగ్రత్త

3నేను మాసిదోనియకు వెళ్ళినప్పుడు నీకు చెప్పిన
విధంగా నీవు ఎఫెసులో ఉండుము. అక్కడ కొందరు
తప్పుడు సిద్ధాంతాలు బోధిస్తున్నారు. వాళ్ళతో ఆ
విధంగా చెయ్యవద్దని చెప్పు. 4అంతేకాక, వాళ్ళు
పుక్కిటి పురాణాలు చెప్పకూడదనీ, అంతు పొంతులేని
వంశావళితో సమయం వ్యర్థం చేయవద్దని కూడా ఆజ్ఞా
పించు. ఇలాంటివి దైవకార్యానికి తోడ్పడడానికి బదు
లుగా చీలికలు కల్గిస్తాయి. దైవకార్యం విశ్వాసంతో
కూడుకొన్న పని. 5ఇందులోని ఉద్దేశ్యం ఏమిటంటే,
పవిత్ర హృదయం నుండీ, స్వచ్ఛమైన అంతరాత్మ
నుండీ, నిజమైన విశ్వాసం నుండి ఉద్భవించే ప్రేమను
కలిగియుండటమే. 6కొందరు వ్యక్తులు నిజమైన
ధ్యేయం మరిచిపోయి, వ్యర్థంగా తిరిగిపోయారు.
7తాము ధర్మశాస్త్ర పండితులు కావాలనుకొంటారు.
కాని వాళ్ళకు వాళ్ళు చెప్పే మాటలే తెలియదు.
నమ్మకంతో మాట్లాడు తున్న విషయాలను గురించి
వాళ్ళకు తెలియదు.
8ధర్మశాస్త్రాన్ని మానవుడు సక్రమంగా ఉపయో
గిస్తే మంచిదని మనకు తెలుసు. 9మంచి వాళ్ళ కోసం
ధర్మశాస్త్రం వ్రాయబడలేదని మనకు తెలుసు. చట్ట
విరుద్దంగా ప్రవర్తించే వాళ్ళ కోసం, తిరుగుబాటు చేసే
వాళ్ళ కోసం, దేవుణ్ణి నమ్మని వాళ్ళకోసం, భక్తిహీనుల
కోసం, పాపులకోసం, అపవిత్రమైనవాళ్ళకోసం, తల్లి
దండ్రులను గౌరవ పరచనివాళ్ళకోసం, హంతకుల
కోసం, 10వ్యభిచారుల కోసం, కామంతో అసహజంగా
ప్రవర్తించేవాళ్ళకోసం, బానిస వ్యాపారం చేసేవాళ్ళ
కోసం, అసత్యాలాడే వాళ్ళకోసం, దొంగ సాక్ష్యాలు
చెప్పేవాళ్ళకోసం, నిజమైన బోధనకు వ్యతిరేకంగా
నడుచుకొనే వాళ్ళకోసం, అది వ్రాయబడింది. 11నాకం
దించిన దివ్యమైన ఆ సువార్తలో ఈ ఉపదేశం ఉంది.
దాన్ని తేజోవంతుడైన దేవుడు నాకందించాడు.

దేవుని దయకు నేను కృతజ్ఞుణ్ణి

12నాకు శక్తినిచ్చి, నన్ను విశ్వాసపాత్రునిగా ఎంచి,
ఈ సేవకోసం నన్ను నియమించిన మన యేసు
క్రీస్తు ప్రభువుకు నా కృతజ్ఞతలు అర్పిస్తున్నాను. 13ఒక
నాడు నేను దైవదూషణ చేసిన వాణ్ణి, హింసించిన
వాణ్ణి, క్రూరుణ్ణి. నేను అమాయకంగా నాలో విశ్వాసం
లేకపోవడం వల్ల అలా ప్రవర్తించానని దేవుడు నన్ను
కనికరించాడు. 14మన ప్రభువు తన అనుగ్రహాన్ని నాపై
ధారాళంగా కురిపించాడు. ఆ అనుగ్రహంతో పాటు
యేసు క్రీస్తులో ఉన్న విశ్వాసగుణాన్ని, ప్రేమను కూడా
నాకు ప్రసాదించాడు.
15పాపులను రక్షించటానికి యేసు క్రీస్తు ఈ లోకా
నికి వచ్చాడు. ఇది విశ్వసింపదగిన విషయం. దీన్ని
అందరూ అంగీకరించాలి. ఆ పాపుల్లో నేను ప్రథముణ్ణి,
16నేను ప్రథముణ్ణి కనుకనే యేసు నాపై దయ
చూపాడు. ఈ విధంగా తనను విశ్వసించబోయే
వాళ్ళకు, తన వల్ల విముక్తి పొందబోయే వాళ్ళకు
అనంతమైన తన సహనము ఆదర్శంగా ఉండాలని
అంతులేని సహనాన్ని ప్రదర్శించాడు. 17చిరకాలం
రాజుగా ఉండే దేవునికి, కంటికి కనిపించని, చిరంజీవి
అయినటువంటి ఆ ఒకే ఒక దేవునికి గౌరవము, మహిమ
చిరకాలం కలుగుగాక! ఆమేన్.
18తిమోతీ, నా కుమారుడా! గతంలో ప్రవక్తలు నీ
భవిష్యత్తును గురించి చెప్పారు. దాని ప్రకారం మంచి
పోరాటం సాగించి ఆ ప్రవక్తలు చెప్పినవి సార్థకం చేయు
మని ఆజ్ఞాపిస్తున్నాను. 19విశ్వాసంతో, మంచి హృద
యంతో పోరాటం సాగించు. కొందరు వీటిని వదిలి
తమ విశ్వాసాన్ని పోగొట్టుకొన్నారు. 20హుమెనైయు,
అలెక్సంద్రు ఇలాంటి వాళ్ళు. వీళ్ళు దైవదూషణ
చెయ్యకుండా ఉండటం నేర్చుకోవాలని వాళ్ళను
సైతానుకు అప్పగించాను.

ప్రార్థన

2 నేను మిమ్మల్ని వేడుకొనేదేమిటంటే మొదట
విజ్ఞాపనలు, ప్రార్థనలు, కృతజ్ఞతలు ప్రజలందరి
పక్షాన చెయ్యండి. 2ముఖ్యంగా రాజుల పక్షాన, అధి
కారుల పక్షాన దేవునికి విజ్ఞాపన చెయ్యండి. అప్పుడు
మనము నిశ్చింతగా, శాంతంగా సత్ప్రవర్తనతో, ఆత్మీ
యతతో జీవించగల్గుతాము. 3ఇలా చెయ్యటం
ఉత్తమం. మరియు మన రక్షకుడైన దేవునికి అది
సంతృప్తి కలిగిస్తుంది. 4మానవులందరూ రక్షింపబడా
లనీ, సత్యాన్ని గ్రహించాలనీ దేవుని ఇష్టం. 5ఎందుకంటే
ఒకే ఒక దేవుడున్నాడు. దేవునికి, మానవులకు మధ్య
సంధి కుదుర్చటానికి ఒకే ఒక మధ్యవర్తి ఉన్నాడు.
ఆయనే మానవునిగా జన్మించిన యేసు క్రీస్తు.
6ఆయన మానవులకు విమోచన కలిగించాలని సరి
యైన సమయానికి తనను తాను ఒక వెలగా అర్పించు
కొన్నాడు. మానవులందరూ రక్షింపబడటమే దేవుని
ఉద్దేశ్యమన్న దానికి యిది నిదర్శనము. 7అందువలన
దేవుడు నన్ను ఒక దూతగా, అపొస్తలునిగా నియమించి
యూదులుకాని వాళ్ళకు నిజమైన విశ్వాసాన్ని బోధించ
టానికి పంపాడు. ఇది సత్యం. అబద్ధం కాదు.

8అన్ని స్థలాల్లో పురుషులు ఆగ్రహం చెందకుండా,
వాదనలు పెట్టుకోకుండా తమ పవిత్రమైన చేతులెత్తి
ప్రార్థించాలని నా అభిలాష. వాళ్ళు ఎక్కడ నివసిస్తున్నా
ఈ విధంగా ప్రార్థించాలి.

9స్త్రీలు గౌరవం కలిగించే దుస్తులు ధరించి విన
యంగా, మర్యాదగా ఉండాలి. బంగారునగలు,
ముత్యాలు, ఖరీదైన దుస్తులు, తలవెంట్రుకలతో నానా
విధపు ముడులు వేయటం. ఇవి మీకు అలంకార
ముగా అనుకొనక, 10దైవభక్తులమని చెప్పుకొనుటకు
తగినట్లుగా సత్కార్యములనే ఆభరణాలను అలంకా
రంగా ధరించాలి.

11స్త్రీలు నెమ్మదిగ ఉంటూ సంపూర్ణమైన విన
యంతో ఉండటం నేర్చుకోవాలి. 12స్త్రీలు బోధించ
టంగాని, పురుషులపై అధికారం చెయ్యటం గాని నేను
ఒప్పుకోను. వాళ్ళు ఎక్కువగా మాట్లాడకూడదు.
13దేవుడు ఆదామును మొదట సృష్టించాడు. ఆ తర్వాత
హవ్వను సృష్టించాడు. 14మోసపోయింది ఆదాము
కాదు. స్త్రీ మోసపోయి పాపియైనది. 15దేవుని పట్ల
విశ్వాసము, పవిత్రత, ప్రేమ, మర్యాద అనే గుణాలు
అలవర్చుకోవాలి. సంతానం కలుగుట ద్వారా ఆమెకు
క్షేమం కలుగుతుంది.

పెద్దలు, పరిచారకులు

3 ఇక్కడొక నమ్మదగిన సంగతి: సంఘంలో పెద్ద
కావాలనుకొన్నవాడు గొప్ప సంగతినే కోరుకొను
చున్నాడు. 2పెద్దనిందకు చోటివ్వనివాడై ఉండాలి.
అతడు ఏకపత్నీవ్రతుడై ఉండాలి. మితంగా జీవించాలి.
వివేకవంతుడై ఉండాలి. సంఘంలో గౌరవం కలిగి
ఉండాలి. ఇతర్లకు సహాయం చేస్తూ ఉండాలి. బోధిం
చగల సామర్థ్యం ఉండాలి. 3అలాంటి వాడు మద్యం
త్రాగరాదు. అతనిలో కోపానికి మారుగ వినయం
ఉండాలి. పోట్లాడే గుణం ఉండకూడదు. ధనం మీద
ఆశ ఉండకూడదు. 4తన సంసారాన్ని సక్రమంగా
నడుపుకోగలిగి ఉండాలి. అతడు, తన పిల్లలు తనపట్ల
విధేయతగా ఉండేటట్లు, తనను మనస్ఫూర్తిగా గౌరవిం
చేటట్లు చేసుకోవాలి. 5తన సంసారాన్ని సక్రమంగా
నడుపుకోలేనివాడు, దేవుని సంఘాన్ని ఏ విధంగా నడప
గలడు? 6అతడు క్రొత్తగా నమ్మిన వాడై ఉండకూడదు.
అటువంటి వ్యక్తి ఉబ్బెక్కిపోయి సైతాను పొందిన
శిక్షనే పొందవచ్చు. 7సంఘానికి చెందని వాళ్ళలో
కూడా అతనికి మంచి పేరు ఉండాలి. అప్పుడే అతడు
చెడ్డ పేరు పొందకుండా సైతాను వలలో పడకుండా
ఉంటాడు.

8అదే విధంగా సంఘ పరిచారకులు గౌరవింపదగిన
వాళ్ళై ఉండాలి. నీతిపరులై ఉండాలి. త్రాగుబోతులు
కాకూడదు. మోసాలు చేసి లాభాలు పొందే వాళ్ళు
కాకూడదు. 9దేవుడు చెప్పిన సత్యాలను వాళ్ళు పవిత్ర
హృదయంతో ఆచరించాలి. 10వాళ్ళు మొదట పరీక్షింప
బడాలి. ఆ తర్వాత ఎవ్వరికీ ఏ ఆక్షేపణ లేనట్లయితే
వాళ్ళను పరిచారకులుగా ఎన్నుకోవచ్చు. 11అదే
విధంగా పరిచర్యచేయు స్త్రీలు* కూడా గౌరవింపదగిన
వాళ్ళై ఉండాలి. వాళ్ళు యితర్లను నిందిస్తూ మాట్లాడ
రాదు. అన్ని విషయాల్లో మితంగా ఉండాలి. నమ్మదగిన
వాళ్ళై ఉండాలి. 12పరిచారకుడు కూడా ఏకపత్నీ
వ్రతుడై ఉండాలి. తన పిల్లల్ని, కుటుంబాన్ని సక్ర
మంగా నడపాలి. 13ఆ విధంగా నడిపేవాళ్ళు క్రీస్తులో
మంచి పేరు, బలమైన విశ్వాసం సంపాదించుకొంటారు.

14నేను నీ దగ్గరకు త్వరలోనే రావాలను కొంటు
న్నాను. అయినా నేనీ ఆజ్ఞల్ని ఎందుకు వ్రాస్తున్నా
నంటే, 15ఒకవేళ నేను రావటం ఆలస్యం అయితే
ప్రజలు దేవుని కుటుంబంలో, అంటే సజీవుడైన దేవుని
సంఘంలో ఏ విధంగా ప్రవర్తించాలో ఈ లేఖ ద్వారా
నీకు తెలియజేస్తున్నాను. దేవుని సంఘం ఒక స్తంభం
లాంటిది. అది సత్యానికి ఆధారమైనది. 16ఆత్మీయ
తలో ఉన్న రహస్యం నిస్సందేహంగా చాలా గొప్పది.

> క్రీస్తు మానవ రూపం ఎత్తాడు. పరిశుద్ధాత్మ
> వలన ఆయన నిజమైన నిర్దోషిగా నిరూపిం
> చబడ్డాడు. దేవదూతలు ఆయన్ని
> చూసారు. రక్షకుడని ఆయన గురించి ప్రజ

స్త్రీలు ఈ స్త్రీలు పరిచారకుల భార్యలైయుండవచ్చు. లేక పరిచారకులకు సహకరించేసహాయకులైయుండవచ్చు. విశేష సేవ చేయుటకు ఏర్పరచబడిన స్త్రీలు, రోమా 16:1 చూడండి.

లకు ప్రకటింపబడింది. ప్రజలు ఆయన్ని
విశ్వసించారు. ఆయన తన మహిమతో
పరలోకానికి కొనిపోబడ్డాడు.

దొంగ పండితులు

4 చివరిదినాల్లో కొందరు విశ్వాసాన్ని వదిలి మోస
గించే దయ్యాల బోధనల్ని అనుసరిస్తారని పరి
శుద్ధాత్మ స్పష్టంగా చెపుతున్నాడు. 2దొంగ మాటలు
చెప్పేవాళ్ళు దొంగ ఉపదేశాలు చేస్తారు. వాళ్ళ అంత
రాత్మలు మొద్దుబారాయి. 3అలాంటి వాళ్ళు వివాహం
చేసుకోవటం తప్పని, కొన్ని రకాల ఆహారాలు తిన
కూడదని బోధిస్తారు. కాని దేవుడు అన్ని ఆహారాలూ
తినటానికే సృష్టించాడు. విశ్వాసులు, సత్యాన్ని తెలుసు
కొన్న వాళ్ళు, దేవునికి కృతజ్ఞతలర్పించి ఆహారాన్ని
భుజించాలి. 4దేవుడు సృష్టించిన వన్నీ మంచివే కనుక
మనం దేన్నీ నిరాకరించకూడదు. అన్నిటినీ దేవునికి
కృతజ్ఞతలర్పించి భుజించాలి. 5అవి దేవుని వాక్యం
వల్లను, ప్రార్థన ద్వారాను పవిత్రం చేయబడినాయి.

మంచి సేవకునిగా ఉండుము

6నీవీ బోధనలు సోదరులకు చెబితే యేసు క్రీస్తు
యొక్క మంచి సేవకునిగా పరిగణింపబడతావు. నీవు
విశ్వసించిన సత్యాలను, సుబోధనలను నీవు అనుసరి
స్తున్నావు కనుక నీకు అభివృద్ధి కల్గుతుంది. 7ఆత్మీ
యత లేని కాకమ్మ కథలకు, ముసలమ్మ కథలకు
దూరంగా ఉండు. భక్తితో ఉండటానికి అభ్యాసం
చెయ్యి. 8శారీరక శిక్షణ వల్ల కొంత ఉపయోగం ఉంది.
దైవభక్తివల్ల ప్రస్తుత జీవితంలోనూ, రానున్న జీవి
తంలోనూ మంచి కల్గుతుంది. కనుక అది అన్ని విష
యాల్లో ఉపయోగపడుతుంది. 9ఇది నమ్మదగిన
విషయం. సంపూర్ణంగా అంగీకరించ దగినది. 10మానవ
జాతి రక్షకుడైన దేవుణ్ణి, ముఖ్యంగా తనను నమ్మిన
వాళ్ళను రక్షించే సజీవుడైన దేవుణ్ణి మనం విశ్వ
సించాము. కనుకనే మనము సహనంతో కష్టించి
పనిచేస్తున్నాము.

11ఈ విషయాలు మిగతా వాళ్ళకు బోధించి,
వాటిని ఆచరించుమని ఆజ్ఞాపించు. 12నీవు వయస్సులో
చిన్నవాడైనందుకు నిన్నెవ్వడూ చులకన చెయ్య
కుండా జాగ్రత్త పడుము. క్రీస్తును విశ్వసించే వాళ్ళకు
మాటల్లో, జీవిత విధానంలో, ప్రేమలో, విశ్వాసంలో,
పవిత్రతలో ఆదర్శంగా ఉండు. 13నేను వచ్చేవరకు నీ
కాలాన్ని దైవవాక్యాలు బహిరంగంగా చదవటానికి,
వాటిని ఉపదేశించటానికి ఉపయోగించు. ప్రజల్లో విశ్వా
సాన్ని పెంపొందింప చేయుము. 14పెద్దలు తమ చేతుల్ని
నీపై ఉంచినప్పుడు ప్రవక్తలు చెప్పిన భవిష్యత్తు
ప్రకారం నీకు వరం లభించింది. దాన్ని నిర్లక్ష్యం చెయ్య
వద్దు. 15నేను చెప్పిన విషయాలపై నీ మనస్సు లగ్నం
చేయి. అప్పుడు అందరూ నీ అభివృద్ధిని గమనిస్తారు.
16నీ వ్యక్తిగత జీవితాన్నీ, నీవు బోధించే వాటినీ జాగ్రత్తగా
గమనించు. వాటిని పట్టుదలతో సాధించు. అలా చేస్తే
నిన్ను నీవు రక్షించుకొన్నవాడవౌతావు. నీ బోధన
విన్నవాళ్ళను రక్షించిన వాడవౌతావు.

సలహాలు

5 వృద్ధులతో కఠినంగా మాట్లాడవద్దు. వాళ్ళను
తండ్రులుగా భావించి సలహాలు చెప్పు. చిన్న
వాళ్ళను నీ తమ్ముళ్లుగా భావించు. 2వయస్సు మళ్ళిన
స్త్రీని నీ తల్లిగా, పిన్న వయస్సుగల స్త్రీని పవిత్ర హృద
యంతో నీ సోదరిగా భావించు.

3అవసరంలోవున్న వితంతువులకు సహాయం
చేయుము. 4వితంతువులకు పిల్లలు గాని, పిల్లల పిల్లలు
గాని ఉన్నట్లయితే, వాళ్ళు తమ కుటుంబాన్ని
పోషించు కోవటం ముఖ్యంగా నేర్చుకోవాలి. ఆ విధంగా
తమ మతానికి సంబంధించి కర్తవ్యాలను నిర్వర్తించాలి.
అలా చేస్తే తమ తల్లిదండ్రుల ఋణం, తాత ముత్తాతల
ఋణం తీర్చు కొన్నట్లవుతుంది. అది దేవునికి సంతృప్తి
కలుగ చేస్తుంది. 5ఒంటరిగా దీనావస్థలో ఉన్న వితం
తువు తన ఆశల్ని దేవునిలో పెట్టుకొని, సహాయం
కోసం రాత్రింబగళ్ళు ప్రార్థిస్తుంది. 6కాని భోగాలకొరకు
జీవించే వితంతువు జీవిస్తున్నా మరణించినట్లే. 7ఈ
ఉపదేశాలను ప్రజలకు బోధించు. అప్పుడు వాళ్ళలో
ఎవ్వరూ నీలో తప్పు పట్టలేరు. 8తన స్వంతవారిని
ముఖ్యంగా తన కుటుంబాన్ని కాపాడ లేనివాడు మనం
నమ్మే సత్యాలను విడిచి అవిశ్వాసి అయిన వానితో
సమానం. అతడు దేవుణ్ణి నమ్మని వానికన్నా
అధ్వాన్నం.

9ఒకే పురుషుణ్ణి పెండ్లాడి అరవై ఏండ్లు దాటి
ఉంటే తప్ప ఆమె పేరు వితంతువుల జాబితాలో
చేర్చరాదు. 10అంతేకాక, సత్కార్యాలు చేసే స్త్రీయని
ఆమెకు మంచి పేరుండాలి. పిల్లల్ని సక్రమంగా
పెంచటం, అతిథి సత్కార్యాలు చెయ్యటం, పవిత్రుల
కాళ్ళు కడగటం, కష్టాల్లో ఉన్న వారికి సహాయం
చెయ్యటంలాంటి గుణాలు ఆమెలో ఉండాలి. తన
జీవితాన్ని యిలాంటి మంచి పనులు చెయ్యటానికి
అంకితం చేసిన స్త్రీగా ఉండాలి.

11పిన్న వయస్సుగల వితంతువుల్ని ఈ జాబితాలో
చేర్చవద్దు. వాళ్ళ వాంఛలు క్రీస్తు పట్ల వాళ్ళకున్న
భక్తిని మించిపోయినప్పుడు, వాళ్ళు మళ్ళీ పెళ్ళి చేసు
కోవాలనుకొంటారు. 12తద్వారా తమ మొదటి ప్రమా
ణాన్ని ఉల్లంఘిస్తారు. ఇలా చెయ్యటం వల్ల వాళ్ళకు
శిక్ష లభిస్తుంది. 13పైగా వాళ్ళు వ్యర్థంగా కాలయాపన
చెయ్యటానికి, ఇంటింటికి తిరగటానికి అలవాటు పడి
పోతారు. వాళ్ళిలా కాలాయాపన చెయ్యటమే కాకుండా
కబుర్లకు, యితర్ల విషయాల్లో జోక్యం కలిగించుకోవ

టానికి అలవాటుపడ్తారు. వాళ్ళకు మౌనంగా ఉండటం
చేతకాదు. [14]అందువల్ల పిన్న వయస్సులో ఉన్న వితం
తువులు పెళ్ళి చేసుకొని పిల్లల్ని కని, తమ యిండ్లను
చూసుకోవాలి. ఇది నా సలహా. అప్పుడు వాళ్లను
నిందించడానికి యితర్లకు ఆస్కారము ఉండదు. [15]నిజా
నికి కొందరు సైతాన్ను అనుసరించటానికి యిది వరకే
తిరిగి వెళ్ళారు. [16]క్రీస్తును విశ్వసించే స్త్రీ,* తన
కుటుంబంలో వితంతువులున్నట్లైతే, వాళ్ళకు
సహాయం చేయాలి. సంఘంపై ఆ భారం వేయరాదు.
అప్పుడు క్రీస్తు సంఘం నిజంగా ఆసరాలేని వితంతు
వులకు సహాయం చేయ కల్గుతుంది.

[17]క్రీస్తు సంఘం యొక్క కార్యక్రమాలు నడిపించే
పెద్దలు, ముఖ్యంగా ఉపదేశించటానికి, బోధించటానికి
కష్టపడి పని చేస్తున్న పెద్దలు రెట్టింపు గౌరవానికి
అర్హులు. [18]ఎందుకంటే ధర్మశాస్త్రంలో, “ధాన్యము
తొక్కే ఎద్దు మూతి కట్టరాదు” మరియు “పని చేసే
వానికి కూలి దొరకాలి” అని వ్రాయబడి ఉంది.

[19]ఇద్దరు లేక ముగ్గురు సాక్షులు ఉంటే తప్ప సంఘం
పెద్దలమీద మోపిన నేరాన్ని పరిశీలించవద్దు. [20]తప్పు
చేసిన వాళ్ళను బహిరంగంగా ఖడించు. అలా చేస్తే
అది చూసి మిగతా వాళ్ళు జాగ్రత్త పడతారు.

[21]నేను దేవుని సమక్షంలో, యేసు క్రీస్తు సమ
క్షంలో, దేవుడు ఎన్నుకొన్న దేవదూతల సమక్షంలో
ఆజ్ఞాపిస్తున్నాను. ఒకని పక్షం వహించి మరొకని పట్ల
వ్యతిరేకంగా ఉండవద్దు. నిష్పక్షపాతంగా ఈ ఆజ్ఞల్ని
అమలులో పెట్టు. ఏదీ పక్షపాతంతో చెయ్యవద్దు.

[22]నీవు తొందరపడి ఎవరిమీద హస్తనిక్షేపణ చేయ
వద్దు. ఇతర్లపాపాల్లో భాగస్తుడవు కావద్దు. నిన్ను నీవు
పవిత్రంగా చూచుకో.

[23]నీళ్ళు మాత్రమే త్రాగవద్దు. నీ కడుపు బాగు
కావటానికి కొద్దిగా ద్రాక్షారసము త్రాగు. అప్పుడు నీవు
ఆరోగ్యంగా ఉంటావు.

[24]కొందరు చేసిన పాపాలు స్పష్టంగా కనిపిస్తు
న్నాయి. అవి వాళ్ళకన్నా ముందు తీర్పుకై పరుగెత్తుచు
న్నాయి. మరి కొందరి పాపాలు ఆలస్యంగా కనిపి
స్తాయి. [25]అదే విధంగా మంచి పనులు స్పష్టంగా కనిపి
స్తాయి. రహస్యంగానుండే మంచి పనులు కూడా
బయలు పరచబడును.

6 బానిసత్వంలో ఉన్నవాళ్ళు తమ యజమాను
లను పూర్తిగా గౌరవించాలి. అప్పుడే దేవునికి,
మా బోధనకు చెడ్డపేరు రాకుండా ఉంటుంది. [2]యజ
మానులు దేవుని కుటుంబానికి చెందినంత మాత్రాన
బానిసలు వారిని గౌరవించటం మానుకోరాదు. అలా
కాక వాళ్ళకు యింకా ఎక్కువ సేవ చేయాలి. ఎందు
కంటే ఈ సేవ పొందే వాళ్ళు భక్తులు. వీరు ప్రేమ
చూపుతున్న వాళ్ళు. ఈ విధంగా నీవువీటిని ఉపదేశించి
ఆచరణలో పెట్టుమని వాళ్ళకు చెప్పు.

ధన ఆశ

[3]మన యేసు క్రీస్తు ప్రభువు బోధించిన చక్కటి
ఉపదేశాలను, మన దేవుని సేవకు సంబంధించిన సక్రమ
మార్గాలను వదిలి యితర మార్గాలను బోధించు వాడు
[4]మోసగాడు అన్నమాట. అలాంటి వానికి ఏమీ తెలియ
దన్నమాట. అలాంటి వానిలో వివాదాస్పదమైన విష
యాలను అనవసరంగా తర్కించాలనే అనారోగ్యకర
మైన ఆసక్తి ఉంటుంది. అది ద్వేషానికి, పోరాటానికి,
దూషణలకు, దుష్టత్వంతో నిండిన అనుమానాలకు
దారి తీస్తుంది. [5]అంతేకాక, సత్యాన్ని గ్రహించక దైవభక్తి,
ధనార్జనకు ఒక సాధనమని భావించే దుష్టబుద్ధి గలవాళ్ళ
మధ్య నిరంతరమైన ఘర్షణలు కల్గుతాయి.

[6]కాని సంతృప్తితో ఉండి, భక్తిని అవలంబిస్తే అదే
ఒక గొప్ప ధనము. [7]ఈ లోకంలోకి మనమేమీ తీసుకు
రాలేదు. ఈ లోకంనుండి ఏమీ తీసుకుపోలేము.
[8]మనకు తిండి, బట్ట ఉంటే చాలు. దానితో తృప్తి
పొందుదాము. [9]కాని ధనవంతులు కావాలనుకొనేవారు,
ఆశలకులోనై మూర్ఖత్వంతో హానికరమైన ఆశల్లో
చిక్కుకుపోతారు. అవి వాళ్ళను అధోగతి పట్టించి
పూర్తిగా నాశనం చేస్తాయి. [10]ధనాశ అన్ని రకాల దుష్ట
త్వానికి మూలకారణం. కొందరు, ధనాన్ని ప్రేమించి,
క్రీస్తు పట్ల ఉన్న విశ్వాసానికి దూరమైపోయారు.
తద్వార దుఃఖాల్లో చిక్కుకుపోయారు.

తిమోతికి చెప్పిన ఉపదేశము

[11]కాని నీవు విశ్వాసివి. కనుక వీటికి దూరంగా
ఉండు. నీతిని, భక్తిని, విశ్వాసాన్ని, ప్రేమను, సహనాన్ని,
వినయాన్ని అలవరచుకో. [12]నీ విశ్వాసాన్ని కాపాడు
కోవటానికి బాగా పోరాటం సాగించు. అనంత జీవితాన్ని
సంపాదించు. దీని కోసమే దేవుడు నిన్ను పిలిచాడు.
నీవు అనేకుల సమక్షంలో ఆ గొప్ప సత్యాన్ని అంగీక
రించావు. [13]అన్నిటికీ ప్రాణం పోసే దేవునిపేరిట,
పొంతి పిలాతు సమక్షంలో అదే గొప్ప సత్యాన్ని అంగీ
కరించిన యేసు క్రీస్తు పేరిట నిన్ను ఆజ్ఞాపిస్తున్నాను.
[14]మన యేసు క్రీస్తు ప్రభువు వచ్చేదాక ఈ ఆజ్ఞను
పాటించు. దాన్ని పాటించటంలో ఏ మచ్చా రానీయ
కుండా, ఏ అపకీర్తి రానివ్వకుండా చూడు. [15]‘మన
పాలకుడు,’ రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువునై
యున్నాడు.

సర్వాధిపతి అయిన దేవుడు తగిన సమయం
రాగానే యేసు క్రీస్తును పంపుతాడు. [16]మనం సమీపిం
చలేని వెలుగులో ఉండే అమరుడైన దేవుడాయన.
దేవుణ్ణి ఎవ్వరూ చూడలేదు, మరి ఎవ్వరూ చూడలేరు.

క్రీస్తును … స్త్రీ లేక పురుషుడు.

ఆయనకు చిరకాలం మహిమ కలుగుగాక! ఆయన
శక్తి తరగకుండా ఉండుగాక! ఆమేన్.
17ధనవంతులు గర్వించరాదనీ, క్షణికమైన ధనాన్ని
నమ్మకూడదనీ, వాళ్ళతో చెప్పుదానికి మారుగా మన
ఆనందానికి అన్నీ సమకూర్చే దేవుణ్ణి నమ్ముమని
ఆజ్ఞాపించు. 18సత్కార్యాలు చేస్తూ సత్ పవర్తన కలిగి
అవసరమైనవాటిని యితర్లతో ఔదార్యముగా పంచు
కుంటూ ఉండుమని ఆజ్ఞాపించు. 19ఈ విధంగా ఆత్మీ
యతలో ఐశ్వర్యాన్ని సంపాదిస్తే అది భవిష్యత్తుకు
చక్కటి పునాది వేస్తుంది. తద్వారా నిజమైన జీవితం
పొందకల్గుతారు.

20తిమోతీ, నీకు అప్పగింపబడిన సత్యాన్ని జాగ్ర
త్తగా కాపాడు. ఆత్మీయతలేని చర్చలకు దూరంగా
ఉండు. జ్ఞానంగా చెప్పబడే వ్యతిరేక సిద్ధాంతాలకు
దూరంగా ఉండు. 21కొందరు ఈ వ్యతిరేక సిద్ధాంతాలు
బోధించారు. ఇలా చేసిన వాళ్ళు, మనము విశ్వసిస్తున్న
సత్యాలను వదిలి తప్పు దారి పట్టారు.

దైవానుగ్రహం నీకు తోడుగా ఉండుగాక!

తిమోతికి వ్రాసిన రెండవ లేఖ

1 పౌలు నుండి నా ప్రియమైన కుమారుడు తిమోతికి
వ్రాయడమేమనగా మన తండ్రియైన దేవుని నుండి,
మన ప్రభువైన యేసు క్రీస్తు నుండి నీకు కృప,
దయ, శాంతి లభించుగాక!
2నేను దైవేచ్ఛానుసారం యేసు క్రీస్తుకు అపొస్తలుడ
నయ్యాను. దేవుడు వాగ్దానము చేసిన అనంతజీవితము
యేసు క్రీస్తు వలన సంభవిస్తుంది. దాని కారణముగా
నేను అపొస్తలుడనయ్యాను.

విశ్వాసంలో ఉండండి

3నేను నిష్కల్మష హృదయంతో నా పూర్వీకుల
దేవునికి సేవచేస్తూ కృతజ్ఞుడనై యున్నాను. రాత్రింబ
గళ్లు నిన్ను జ్ఞాపకము పెట్టుకొని నీ కోసం ప్రార్థిస్తూ
ఉంటాను. 4నీలాంటి వాణ్ణి నాకు యిచ్చినందుకు నేను
దేవునికి ఎంతో కృతజ్ఞుణ్ణి. నీ కన్నీళ్ళు జ్ఞాపకం వస్తు
న్నాయి. నిన్ను చూడాలని పిస్తుంది. నిన్ను చూసాక
నా మనస్సు ఆనందంతో నిండిపోతుంది. 5నీలో ఉన్న
నిజమైన విశ్వాసం నాకు జ్ఞాపకము ఉంది. అటువంటి
విశ్వాసం మీ అమ్మమ్మ లోయిలోనూ ఉండేది. నీ
తల్లి యునీకేలో కూడా ఉండేది. నీలో కూడా అలాం
టిది ఉందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నాను. 6అందు
కోసం, నా చేతులు నీ తలపై ఉంచడం వల్ల నీకు
దేవుడు యిచ్చిన వరాన్ని ఉపయోగిస్తూ ఉండుమని
నీకు జ్ఞాపకం చేస్తున్నాను. 7దేవుడు మనకు పిరికి
ఆత్మను ఇవ్వలేదు. ఆయన మనకు శక్తి, ప్రేమ,
స్వయం క్రమశిక్షణగల ఆత్మనిచ్చాడు.
8కనుక ప్రభువును గురించి చెప్పవలసి వచ్చిన
ప్పుడు గాని, అతని ఖైదీనైన నా విషయము చెప్పవలసి
వచ్చినప్పుడు గాని సిగ్గుపడకుము. దానికి మారుగా
దేవుడు ఇచ్చిన శక్తిని ఉపయోగించి, సువార్త కోసం
నాతో కలిసి కష్టాలు అనుభవించుము. 9దేవుడు మనల్ని
రక్షించి తన ప్రజలుగా మాత్రమే ఉండటానికి పిలిచాడు.
మనము చేసిన పనులను బట్టి ఆయన ఇలా చేయలేదు.
కాని ఇది కేవలం ఆయన అనుగ్రహంవల్ల, ఆయన
ఉద్దేశానుసారం చేసాడు. దేవుడు కాలానికి ముందే
యేసు క్రీస్తు ద్వారా మనకు అనుగ్రహాన్ని ప్రసాదిం
చాడు. 10కాని ఇప్పుడు మన రక్షకుడైన యేసు క్రీస్తు
వచ్చి దాన్ని మనకు వ్యక్తము చేసాడు. ఈయన తన
సువార్త ద్వారా మరణాన్ని నిర్మూలించి అనంత జీవి
తాన్ని, అమరత్వాన్ని వెలుగులోకి తెచ్చాడు. 11ఈ
సువార్తను ప్రకటించటానికి, నన్ను వార్తాహరునిగానూ,
అపొస్తులునిగానూ, ఉపాధ్యాయునిగానూ నియమిం
చాడు. 12ఆ కారణంగా నేను ప్రస్తుతం కష్టాలు అనుభవి
స్తున్నాను. అందుకు నేను సిగ్గుపడను. ఎందుకంటే
నేను విశ్వసించిన వాణ్ణి గురించి నాకు బాగా తెలుసు.
ఆ రానున్న రోజు దాకా ఆయన నాకు అప్పగించిన
దాన్ని, కాపాడుతాడని నాకు విశ్వాసం ఉంది. 13నేను
నీకు బోధించిన ఉపదేశాలను ఆదర్శంగా పెట్టుకో.
యేసు క్రీస్తులో వాటిని విశ్వాసంతో, ప్రేమతో వాటిని
మార్గదర్శంగా ఉంచుకో.

అనవసరంగా వాదించకండి

14దేవుడు దాచమని నీకు అప్పగించిన గొప్ప
సత్యాన్ని, మనలో నివసిస్తున్న పరిశుద్ధాత్మ సహాయ
ముతో కాపాడు. 15ఆసియ ప్రాంతములో ఉన్న
వాళ్ళంతా నన్ను ఒంటరివాణ్ణి చేసి వెళ్ళిపొయ్యారని
నీకు తెలుసు. ‘ఫుగెల్లు’ ‘హెర్మొగెనే’ కూడా నన్ను
వదిలి వెళ్ళిపొయ్యారు. 16నా చేతికి సంకెళ్ళు ఉన్నా
యని సంకోచించక ‘ఒనేసిఫోరు’ ఎన్నోసార్లు వచ్చాడు.
అది నాకు చాలా ఆనందం కలిగించింది. అతని
కుటుంబాన్ని దేవుడు కాపాడు గాక! 17అంతేకాక అతడు
రోములో ఉన్నప్పుడు నేను కనిపించేవరకు నా కోసం
కష్టపడి వెతికాడు. 18ఆ ‘రానున్న రోజున’ కని కరము
పొందేటట్లు ప్రభువు అతనికి కృప అనుగ్రహించుగాక!
నేను ఎఫెసులో ఉన్నప్పుడు అతడు నాకు ఎన్నివిధాల
సహాయం చేసాడో నీకు బాగా తెలుసు.
2 నా కుమారుడా! యేసు క్రీస్తులోనున్న కృప
ద్వారా బలవంతుడుగా నుండు. 2నేను బోధించిన
వాటిని నీవు విన్నావు. వాటిని నేను అనేకుల సమక్షంలో
బోధించాను. ఆ ఉపదేశాలను నీవు నమ్మగల వాళ్ళకు,
యితరులకు బోధించగల సామర్థ్యము ఉన్న వాళ్ళకు
అప్పగించు. 3యేసు క్రీస్తుకు మంచి సైనికునివలే,
మాతో కలిసి విశ్వాసంతో కష్టాలు సహించు. 4సైనికు
నిగా పని చేసేవాడు సామాన్య ప్రజల విషయాల్లో
తలదూర్చడు. గాని అతడు, తన సైన్యాధిపతిని
సంతోష పెట్టడానికి ప్రయత్నిస్తాడు. 5అదేవిధంగా ఆట

పందెంలో పాల్గొనేవాడు ఆ ఆట నియమాల్ని పాటిస్తే
కాని విజయం సాధించలేడు. 6కష్టించి పని చేసే
రైతుకు, వచ్చిన పంటలో భాగము అందరి కన్నా
ముందు లభిస్తుంది. 7నేను చెప్పే వాటిని గురించి
ఆలోచించు. ప్రభువు నీకు వీటన్నిటిని గురించి
తెలుసుకొనే జ్ఞానం కల్గిస్తాడు.
8దావీదు వంశానికి చెందిన యేసు క్రీస్తు బ్రతికింప
బడ్డాడన్న విషయం జ్ఞాపకం పెట్టుకో. ఇదే నేను
బోధించే సువార్త. 9ఈ సువార్త బోధించటం వల్ల
నేను సంకెళ్ళతో నేరస్తుని వలె కష్టాలు అనుభవిస్తు
న్నాను. కాని దేవుని సందేశానికి సంకెళ్ళు లేవు. 10కను
కనే, దేవుడు ఎన్నుకొన్న వాళ్ళ కోసం ఈ కష్టాలు
సహిస్తున్నాను. యేసు క్రీస్తు వల్ల లభించే రక్షణ,
శాశ్వతమైన మహిమ, వాళ్ళకు కూడా లభించాలని నా
అభిలాష.
11ఈ విషయము నమ్మటానికి యోగ్యమైంది:

మనం ఆయనతో సహా మరణిస్తే ఆయ
నతో కలిసి జీవిస్తాం.
12 మనం సహిస్తే ఆయనతో కలిసి రాజ్యం
చేస్తాం! మనం ఆయన్ని కాదంటే ఆయన
మనల్ని కాదంటాడు
13 మనం నమ్మతగని వాళ్ళమైనా ఆయన
నమ్మతగినవాడుగానే ఉంటాడు.తన స్వభా
వానికి వ్యతిరేకంగా ఏదీ చేయలేడు.

దేవుడు సమ్మతించిన పనివాడు

14వాళ్ళకు ఈ విషయాలు జ్ఞాపకము చేస్తూ ఉండు.
వ్యర్థమైన మాటల్ని గురించి వాదించరాదని దేవుని
సమక్షంలో వాళ్ళను వాదించు. అలాంటి వాదనవల్ల ఏ
లాభం కలుగదు. పైగా విన్నవాళ్ళను అది పాడు
చేస్తుంది. 15దేవుని సమక్షంలో ఆయన అంగీకారం
పొందే విధంగా నీ శక్తికి తగినట్లు కృషి చేయి. అప్పుడు
నీవు చేస్తున్న పనికి సిగ్గు పడనవసరం ఉండదు.
సత్యాన్ని సక్రమంగా బోధించు. 16విశ్వాస హీనమైన
మాటలు, పనికిరాని మాటలు మాట్లడవద్దు. అలాంటి
వాళ్ళు దేవునికి యింకా దూరమైపోతారు. 17వీళ్ళ
బోధన పైకి కనిపించని వ్యాధిలా వ్యాపిస్తుంది. హుమె
నైయు, ఫిలేతు, ఈ గుంపుకు చెందిన వాళ్ళు. 18వీళ్ళు
సత్యాన్ని విడిచి తప్పు దారి పట్టారు. పునరుత్థానం
జరిగిపోయిందని చెప్పి కొందరి విశ్వాసాన్ని పాడు
చేస్తున్నారు. 19అయినా, దేవుడు వేసిన పునాది గట్టిది.
దాన్ని ఎవ్వరూ కదల్చలేరు. ఈ పునాదిపై, "తన
వాళ్ళెవరో ప్రభువుకు తెలుసు.* ప్రభువు నామాన్ని
అంగీకరించిన ప్రతి ఒక్కడు దుర్మార్గాలు వదిలి
వెయ్యాలి" అని వ్రాయబడి ఉంది.
20గొప్ప వాళ్ళ యిండ్లలో వెండి, బంగారు వస్తువులే
కాక, చెక్కతో మట్టితో చేయబడిన వస్తువులు కూడా
ఉంటాయి. కొన్ని ప్రత్యేక సమయాల్లో ఉపయోగిం
చేవి, మరికొన్ని ప్రతి రోజు ఉపయోగించేవి. 21దుర్మా
ర్గాలను వదిలిన వాణ్ణి దేవుడు ప్రత్యేక మైన కార్యాలకు
ఉపయోగిస్తాడు. అలాంటి వాడు పవిత్రంగా ఉండి దేవు
నికి ఉపయోగకరంగా ఉంటాడు. మంచి కార్యాలను
చేయటానికి సిద్ధంగా ఉంటాడు.
22యవ్వనంలో కలిగే చెడు కోరికలకు దూరంగా
ఉండు. ప్రభువును పవిత్ర హృదయంతో కొలిచే
వాళ్ళతో కలిసి నీతిని విశ్వాసాన్ని ప్రేమను, శాంతిని
అనుసరించు. 23కొందరు అర్థం లేకుండా మూర్ఖంగా
వాదిస్తారు. అవి పోట్లాటలకు దారి తీస్తాయని నీకు
తెలుసు. కనుక అలాంటి వివాదాల్లో పాల్గొనవద్దు.
24అంతేకాక ప్రభువు సేవకుడు పోట్లాడరాదు. అందరి
పట్ల దయ చూపాలి. బోధించ కలిగి ఉండాలి. సహనం
ఉండాలి. 25తనకు వ్యతిరేకంగా మాట్లాడే వాళ్ళకు
శాంతంగా బోధించాలి. వాళ్ళ హృదయాలు మార్చి
దేవుడు వాళ్ళకు సత్యం తెలుసుకొనే మార్గం చూపి
స్తాడని ఆశించాలి. 26అప్పుడు వాళ్ళకు బుద్ధివచ్చి
సైతాను వేసిన వలనుండి తప్పించుకో గల్గుతారు.
ఎందుకంటే సైతాను వాళ్ళను తన యిచ్ఛ నెరవేర్చ
టానికి బంధించి పెట్టాడు.

చివరి కాలపు సంగతులు

3 ఈ విషయాలు జ్ఞాపకం పెట్టుకోండి. చివరి
రోజులు ఘోరంగా ఉంటాయి. 2మనుష్యుల్లో
స్వార్థం, ధనంపై ఆశ, గొప్పలు చెప్పుకోవటం,గర్వం,
దూషణ, తల్లితండ్రుల పట్ల అవిధేయత, కృతఘ్నత,
అపవిత్రత, 3ప్రేమలేని తనం, క్షమించలేని గుణం,
దూషించే గుణం, మనోనిగ్రహం లేకుండుట, మంచిని
ప్రేమించకుండుటం, 4ద్రోహబుద్ధి, దురుసుతనం,
అహంభావం, దేవునికంటె సుఖాన్ని ప్రేమించటం.
5పైకి భక్తిపరుల్లావుండి దాని శక్తిని అంగీకరించ
కుండటం, అలాంటి వాటికి దూరంగా ఉండు. 6వాళ్ళు
యిళ్ళల్లోకి చొరబడి, దురాశల్లో చిక్కుకు పోయి,
పాపాలతో జీవిస్తున్న బలహీనమైన మనస్సుగల స్త్రీలను
లోబరుచుకొంటారు. 7ఈ స్త్రీలు ఎప్పుడూ నేర్చు
కొంటారు. కాని, సత్యాన్ని గ్రహించ లేకపోతున్నారు.
8యన్నే, మరియు యంబ్రే అనువారు మోషేను
ఎదిరించిన విధంగా వీళ్ళ బుద్ధులు పాడై సత్యాన్ని
ఎదిరిస్తున్నారు. మనం నమ్ముతున్న సత్యాన్ని వీళ్ళు
నమ్మలేక పోతున్నారు. 9వీళ్ళు ముందుకు పోలేరు.
మోషేను ఎదిరించిన వాళ్ళలాగే వీళ్ళ అవివేకం ప్రతి
ఒక్కరికి తెలుస్తుంది.

తన … తెలుసు సంఖ్యా. 16:5.

చివరి మాట

10కాని, నీకు నా ఉపదేశాలు, నా జీవితం, నా
ఉద్దేశ్యం, నా విశ్వాసం, నా శాంతం, నా ప్రేమ, నా
సహనం, 11అంతియొకయ, ఈకొనియ, లుస్త్ర
పట్టణాల్లో నేను అనుభవించిన హింసలు, నా బాధలు,
ఇవన్నీ పూర్తిగా తెలుసు. ఇన్ని జరిగినా దేవుడు నన్ను
వీటినుండి రక్షించాడు. 12యేసు క్రీస్తులో ఆధ్యాత్మి
కంగా జీవిం చాలనుకొన్న ప్రతి ఒక్కడూ హింసింప
బడతాడు. 13దుష్టులు, వేషధారులు, మోసంచేస్తూ,
మోసపోతూ ఉంటారు. ఇది రోజు రోజుకూ
అధికమవుతుంది.

14కాని, నీవు ఎవరినుండి నేర్చుకొన్నావో తెలుసు.
కనుక, నీవు నేర్చుకొన్న వాటిని, విశ్వసించిన వాటిని
పాటిస్తూ ఉండు. 15అంతే కాక, నీవు నీ చిన్ననాటినుండి
పవిత్ర గ్రంథాలు తెలిసిన వాడవు. అవినీలో జ్ఞానం
కలిగించి యేసు క్రీస్తు పట్ల నీకున్న విశ్వాసం మూలంగా
రక్షణను ప్రసాదించాయి. 16లేఖనాలన్నీ దేవునిచే ప్రేరే
పింపబడినవి. నీతిని బోధించటానికి, గద్దించటానికి,
సరిదిద్దటానికి, నీతి విషయం తర్ఫీదు చేయటానికి,
ఉపయోగపడతాయి. 17వీటి ద్వారా దైవజనుడు ప్రతి
మంచి కార్యాన్ని చేయటానికి సంపూర్ణంగా తయారు
కాగలడు.

4 చనిపోయిన వాళ్ళపై, బతికివున్న వాళ్ళపై తీర్పు
చెప్పే దేవుని సమక్షంలో యేసు క్రీస్తు సమక్షంలో
నీకొక ఆజ్ఞ యిస్తున్నాను. ఆయన ప్రత్యక్షంకాను
న్నాడు కనుక, ఆయన రాజ్యం రానున్నది కనుక, నీకీ
విధంగా ఆజ్ఞాపిస్తున్నాను. 2దైవ సందేశాన్ని ప్రకటించు.
అన్ని సమయాల్లో సిద్ధంగా ఉండు. తప్పులు సరిది
ద్దుతూ, అవసరమైతే గద్దిస్తూ, ప్రోత్సాహమిస్తూ, సహ
నంతో బోధిస్తూ ఉండు. 3ప్రజలు మంచి ఉపదేశాలు
వినటం మాని వేసే సమయం వస్తుంది. వాళ్ళు తమ
యిష్టం వచ్చినట్లు చేస్తారు. తాము వినదల్చిన లౌకిక
మైన వాటిని చెప్ప గలిగే పండితుల్ని తమ చుట్టూ
ప్రోగుచేసుకొంటారు. 4సత్యం వినటం మాని, పురాణా
లను వింటారు. 5కాని అన్ని విషయాల్లో నిగ్రహంగా
ఉండు. కష్టాలు ఓర్చుకో. సువార్త ప్రచారం చెయ్య
టానికి కష్టించి పనిచెయ్యి. నీ సేవా సంబంధంలో
చెయ్యవలసిన కర్తవ్యాలు పూర్తిగా నిర్వర్తించు.

6నా ప్రాణాలు ధారపోయవలసిన గడియ దగ్గరకు
వచ్చింది. నేను వెళ్ళే సమయంవచ్చింది. 7ఈ పోటీలో
నేను బాగా పరుగెత్తాను. విశ్వాసాన్ని వదులుకోకుండా
పందెం ముగించాను. 8ఇప్పుడు 'నీతి' అనే కిరీటం నా
కోసం కాచుకొని ఉంది. నీతిగా తీర్పు చేప్పే ప్రభువు
'ఆ రానున్న రోజు' దాన్ని నాకు బహుమతిగా యిస్తాడు.
నాకే కాక, ఆయన రాక కోసం నిరీక్షిస్తున్న వాళ్ళందరికీ
ఆ బహుమతి లభిస్తుంది.

వ్యక్తిగత సలహాలు

9నా దగ్గరకు త్వరలో రావటానికి సాధ్యమైనంత
ప్రయత్నం చెయ్యి. 10ఎందుకంటే, 'దేమా' ప్రపంచం
మీద వ్యామోహంవల్ల నన్ను వదిలి థెస్సలొనీకకు వెళ్ళి
పొయ్యాడు. క్రేస్కే, గలతీయకు వెళ్ళిపొయ్యాడు.
తీతు, దల్మతియకు వెళ్ళిపొయ్యాడు. 11లూకా
మాత్రము నాతో ఉన్నాడు. మార్కు ఎక్కడ ఉన్నాడో
కనుక్కొని నీ వెంట పిలుచుకొనిరా. నా ఈ సేవా
కార్యక్రమంలో అతని సహాయం నాకు ఉపయోగపడు
తుంది. 12తుకికును ఎఫెసుకు పంపాను.

13నేను త్రోయలో ఉన్నప్పుడు కర్పు యింట్లో
నా అంగీ మరిచిపొయ్యాను. దాన్ని, గ్రంథాలను,
ముఖ్యంగా తోలు కాగితాల గ్రంథాలను, తీసుకొనిరా.

14కంచరి అలెక్సంద్రు నాకు చాలా అపకారం
చేసాడు. అతడు చేసిన దానికి ప్రభువు అతనికి తగిన
శిక్ష విధిస్తాడు. 15అతడు మన సందేశాన్ని చాలా తీవ్రంగా
విమర్శిస్తాడు కనుక, అతని విషయంలో నీవు కూడా
జాగ్రత్తగా ఉండు. 16నా విషయంలో మొదటి సారి
విచారణ జరిగినప్పుడు నాకు ఎవ్వరూ సహాయం
చెయ్యలేదు. అందరు నన్ను ఒంటరిగా వదిలి వెళ్ళి
పొయ్యారు. దేవుడు వాళ్ళను క్షమించు గాక! 17నా
ద్వారా సువార్త ప్రకటింపబడాలని యూదులుకాని
వాళ్ళందరు వినాలని ప్రభువు నా ప్రక్కన నిలబడి
నాకు శక్తినిచ్చాడు. సింహాల నోటినుండి నన్ను కాపా
డాడు. 18ప్రభువు నాకు ఏ విధమైన కీడు సంభవించ
కుండా నన్ను కాపాడి, క్షేమంగా పరలోకంలో ఉన్న
తన రాజ్యానికి పిలుచుకు వెళ్తాడు. ఆయనకు చిరకాలం
మహిమ కలుగుగాక! ఆమేన్. 19ప్రిస్కిల్లను, అకులను,
ఒనేసిఫోరు కుటుంబం వాళ్ళకు నా వందనాలు చెప్పు.
20ఎరస్తు, కొరింథులోనే ఉండి పొయ్యాడు. త్రోఫిము
జబ్బుతో ఉండటం వల్ల అతణ్ణి మిలేతులో వదల
వలసి వచ్చింది. 21చలి కాలానికి ముందే నీవిక్కడికి
రావటానికి గట్టిగా ప్రయత్నించు.

యుబూలు, పుదే, లిను, క్లౌదియ, మిగతా సోదరు
లందరు నీకు వందనాలు చెప్పుచున్నారు.

22ప్రభువు నీ ఆత్మకు తోడైయుండును గాక!
దైవానుగ్రహం నీపై ఉండుగాక!

తీతుకు వ్రాసిన లేఖ

1 దేవుని సేవకుడును, యేసు క్రీస్తు యొక్క అపొస్త
లుడయినటువంటి పౌలు నుండి. దేవుడు తానెన్ను
కున్న ప్రజల విశ్వాసాన్ని ధృఢపరచడానికి, వాళ్ళను
భక్తి కల్గించే మన సత్యం వైపు మళ్ళించటానికి నన్ను
ఎన్నుకొన్నాడు. 2ఈ సత్యం, అనంతజీవితం లభిస్తుం
దని విశ్వసించటంపై ఆధారపడి ఉంది. అబద్ధం ఆడని
దేవుడు మనకి జీవితం యిస్తానని కాలానికి ముందే
వాగ్దానం చేసాడు.
3సరియైన సమయానికి దాన్ని తన సందేశం ద్వారా
మనకు తెలియచేసాడు. ఈ సందేశం నాకప్పగింప
బడింది. మన రక్షకుడైనటువంటి దేవుడు దాన్ని మీకు
ప్రకటించుమని ఆజ్ఞాపించాడు. కనుక దాన్ని మీకు
ప్రకటిస్తున్నాను.
4మనలో ఉన్న విశ్వాసం మూలంగా నా ప్రియ
కుమారునిగా భావిస్తున్న తీతుకు వ్రాయుటమేమనగా,
మన తండ్రియైన దేవుని నుండి, మన రక్షకుడైన
యేసు క్రీస్తునుండి నీకు శాంతి, కృప లభించుగాక!

క్రేతులో తీతు చేయవలసిన పని

5అసంపూర్ణంగా వదిలి వేయబడిన వాటిని పూర్తి
చేయటానికి, నేను ఆదేశించిన విధంగా ప్రతి పట్ట
ణంలో పెద్దలను నియమించటానికి నిన్ను క్రేతులో
వదిలి వచ్చాను. 6క్రీస్తు సంఘంలోయున్న అధ్యక్షుడు
నిందారహితుడై, ఏకపత్నీవ్రతుడై ఉండాలి. తనపిల్లలు
అవిధేయతగా ఉండక అవినీతిగా ఉండక చెడ్డపేరు
లేకుండా విశ్వసించినవాళ్ళుగా ఉండాలి. 7సంఘాధ్య
క్షుడు దైవకార్యాన్ని నడిపించే బాధ్యత కలవాడు కనుక
అతడు నిందారహితుడై ఉండాలి. అతనిలో గర్వము
ఉండరాదు. ముక్కోపి కాకూడదు. త్రాగుబోతు కాకూ
డదు. పోట్లాడరాదు. అధర్మంగా లాభాలు సంపాదించ
రాదు. 8అతిథులను పరామర్శించే వాడైయుండాలి.
మంచి పనులు చెయ్యాలి. మనో నిగ్రహం, నీతి, పవి
త్రత, క్రమశిక్షణ మొదలగు గుణాలు అతనిలో ఉండాలి.
9తనకు బోధింపబడిన సందేశాన్ని విశ్వాసంతో ఆచరిం
చాలి. అప్పుడే యితరులకు ఈ గొప్ప సత్యాన్ని
చెప్పి వాళ్ళను కూడా ప్రోత్సాహపరచగలడు. ఈ
సందేశాన్ని అంగీకరించని వాళ్ళకు వాళ్ళు చేస్తున్న
తప్పు చూపగలడు.
10తాము అవిధేయతగా ఉంటూ, అధికంగా
మాట్లాడి నమ్మించాలని ప్రయత్నించే మోసగాళ్ళు
చాలా మంది ఉన్నారు. ముఖ్యంగా సున్నతి అవసరమని
వాదించే యూదులు ఈ విధంగా చేస్తున్నారు. 11అన్యా
యంగా లాభం గడించటానికి బోధించరాని విషయాలు
బోధించి కుటుంబాల్ని నాశనం చేస్తున్నారు. వాళ్ళను
ఆపటం అవసరం. 12“క్రేతీయులు అబద్ధాలాడుతున్నా
రనీ, క్రూర మృగాల్లాంటి వాళ్ళనీ, సోమరిపోతులనీ,
తిండి పోతులనీ” క్రేతీయులలో ప్రవక్త ఒకడు అన్నాడు.
13ఈ సాక్ష్యము నిజము. వాళ్ళను గట్టిగా వారించటం
అవసరం. అలా చేస్తే, వాళ్ళ విశ్వాసం ధృఢమౌతుంది.
14అప్పుడు వాళ్ళు యూదుల కల్పిత కథలను మరిచి
పోయి, మన సత్యాన్ని నిరాకరించే వాళ్ళ బోధలను
లెక్క చెయ్యరు. 15పవిత్రంగా ఉన్నవాళ్ళకు అన్నీ
పవిత్రంగా కనిపిస్తాయి. కాని దుష్టులకు, విశ్వాసంలేని
వాళ్ళకు ఏదీ పవిత్రంగా కనిపించదు. వాళ్ళ బుద్ధులు,
మనస్సులు చెడుతో నిండి ఉంటాయి. 16వాళ్ళు తమకు
దేవుని గురించి తెలుసునంటారు కాని, వాళ్ళ ప్రవర్తన
ఆ దేవుణ్ణి నిరాకరిస్తున్నట్లు చూపిస్తుంది. వాళ్ళు
ద్వేషంతో, అవిధేయతతో ప్రవర్తిస్తూ ఉంటారు. వాళ్ళు
మంచి పని చేయటానికి అంగీకరించరు.

మంచి బోధన

2 ఉత్తమ సిద్ధాంతాల ప్రకారం సత్యాన్ని అనుసరించు
మని ప్రజలకు బోధించు. 2వృద్ధులకు శాంతంగా
ఉండుమని, గౌరవంగా జీవించుమని, ఆత్మ నిగ్రహం,
సంపూర్ణమైన విశ్వాసం, ప్రేమ, సహనము కలిగి ఉండు
మని బోధించు.
3అదే విధంగా వృద్ధ స్త్రీలకు పవిత్రంగా జీవించు
మని, ఇతర్లను దూషించకూడదని, త్రాగుబోతులు
కాకూడదని, మంచిని మాత్రమే ఉపదేశమిమ్మని చెప్పు.
4అలా చేస్తే వాళ్ళు యౌవన స్త్రీలకు తమ భర్తల్ని,
తమ పిల్లల్ని ప్రేమించాలని, 5ఆత్మ నిగ్రహం కలిగి
ఉండి పవిత్రంగా జీవించాలని, తమ గృహనిర్వాహక
కర్తవ్యాలను పూర్తి చెయ్యాలని, దయను అలవరుచు
కోవాలని, వారి భర్తలకు విధేయతగా ఉండాలని ఉప
దేశించి శిక్షణ నిస్తారు. అప్పుడు దైవసందేశాన్ని
ఎవ్వరూ విమర్శించరు.

[6]అదే విధంగా మనోనిగ్రహం కలిగి ఉండుమని
యువకులకు బోధించు. [7]నీవు స్వయంగా ఉత్తమ
కార్యాలు చేస్తూ వాళ్ళకు ఆదర్శంగా ఉండాలి. నీవు
బోధించేటప్పుడుమనస్ఫూర్తిగా, గంభీరంగా బోధించు.
[8]విమర్శకు గురికాకుండా జాగ్రత్తగా బోధించు.
అప్పుడు నీ శత్రువులు విమర్శించటానికి ఆస్కారం
దొరకక సిగ్గుపడతారు.

[9]బానిసలు తమ యజమానుల యిష్టానుసారం నడు
చుకోవాలని బోధించు. తమ యజమానులకు
ఆనందం కలిగేటట్లు మసలుకోవాలనీ, వాళ్ళకు ఎదురు
తిరిగి మాట్లాడరాదనీ వాళ్ళకు బోధించు. [10]తమ యజ
మానులనుండి, దొంగిలించరాదనీ, తమ యజమా
నులు తమను విశ్వసించేటట్లు నడుచుకోవాలనీ
బోధించు. అప్పుడే మన రక్షకుడైన దేవుని గురించి
నేర్చుకొన్నవి సార్థకమౌతాయి.

[11]ఎందుకంటే, మానవులకు రక్షణ కలిగించే దైవా
నుగ్రహం అందరికి ప్రత్యక్షమైంది. [12]అది నాస్తికత్వాన్ని,
ఐహిక దురాశల్ని మానివేయుమని బోధిస్తుంది.
మనోనిగ్రహం కలిగి, క్రమశిక్షణతో, ఆత్మీయంగా ఈ
ప్రపంచంలో జీవించుమని బోధిస్తుంది. [13]మనం ఆశి
స్తున్న ఆ గొప్ప రోజు వస్తుందని, ఆ రోజున మన
గొప్ప దేవుడునూ మన రక్షకుడైనటువంటి యేసు
క్రీస్తు కనిపిస్తాడని నిరీక్షిస్తూ ఉన్నాము. [14]అన్ని పాపాల
నుండి మనకు విముక్తి కలగాలని యేసు క్రీస్తు తనను
తాను అర్పించుకొన్నాడు. సత్కార్యాలు చెయ్యాలని
ఉత్సాహపడుతున్న ఈ ప్రజలు ఈ యేసు క్రీస్తుకు
చెందిన వాళ్ళు. ఆయన వాళ్ళను తనకోసం పవిత్రంగా
చేసాడు. [15]నీవు ఈ విషయాలను బోధించాలి. సంపూ
ర్ణమైన అధికారంతో ప్రజలను ఉత్సాహపరుస్తూ,
ఖండిస్తూ, నిన్ను ఎవ్వరూ ద్వేషించకుండా జాగ్రత్త
పడుము.

విశ్వాసులు చేయవలసిన విధులు

3 పాలకులు, అధికారులు ఆజ్ఞాపించినట్లు నడుచు
కోమని ప్రజలకు జ్ఞాపకం చేయి. విధేయతగా
ఉండుమని, సత్కార్యాలు చేయటానికి సిద్ధంగా ఉండు
మని బోధించు. [2]ఇతర్లను దూషించకుండా శాంతిని,
మంచి తనాన్ని అలవర్చుకోమని, అందరిపట్ల దయ
చూపుమని బోధించు.

[3]గతంలో మనం కూడా మూర్ఖంగా, అవిధేయంగా
ఉంటిమి. తప్పులు చేస్తూ మానసిక వాంఛలకు, సుఖా
లకులోనై అసూయతో యితర్ల చెడును కోరుతూ,
ద్వేషిస్తూ, ద్వేషింపబడుతూ జీవించాము. [4]అలాంటి
సమయంలో మన రక్షకుడైనటువంటి దేవుని దయ,
ప్రేమ మనకు కనిపించాయి. [5]మనం నీతికార్యాలు
చేసినందుకు ఆయన మనలను రక్షించలేదు కాని తన
కృప ద్వారానే మనల్ని పవిత్రపరచి, మనకు పరి
శుద్ధాత్మ ద్వారా ఆత్మీయ పునర్జన్మ కల్గించాడు. క్రొత్త
జీవితాన్నిచ్చి, మనల్ని రక్షించాడు. [6]పరిశుద్ధాత్మను
మన రక్షకుడైన యేసు క్రీస్తు ద్వారా ధారాళంగా మనపై
కురిపించాడు. [7]ఆయన అనుగ్రహం వల్ల మనం నీతి
మంతులంగా వారసులం కావాలని ఆయన ఉద్దేశ్యం.
ఈ విధంగా మనమాశిస్తున్న అనంతజీవితం పొంద
గలుగుతాము. [8]ఇది నిజం. నీవు ఈ విషయాన్ని నొక్కి
చెప్పాలి.

అలా చేస్తే దేవుణ్ణి విశ్వసించిన వాళ్ళు జాగ్రత్తగా
ఉండి, మంచి చేయటంలో నిమగ్నులౌతారు. ఇది
మంచిది. దాని వలన ప్రజలకు లాభం కలుగుతుంది.

[9]కాని మూర్ఖంగా వాదించే వాళ్ళకు, వంశ చరిత్రల్ని
చర్చించే వాళ్ళకు, ధర్మశాస్త్రాన్ని గురించి వాదించే
వాళ్ళకు, పోట్లాడే వాళ్ళకు దూరంగా ఉండు. అలాంటి
చర్చలవల్ల ఉపయోగమేమీ ఉండదు. వాటివల్ల లాభం
కలుగదు. [10]చీలికలు కలిగించే వాణ్ణి ఒకటి రెండు
సార్లు గద్దించు. ఆ తర్వాత అతనితో సంబంధం
తెంపుకో. [11]అలాంటి వాడు దుర్మార్గుడని, పాపి అని
నీకు బాగా తెలుసు. అతడు తనకు తాను శిక్ష విధించు
కొన్నాడు.

చివరి మాట

[12]అర్తెమానును, తుకికును, నీ దగ్గరకు పంపిన
తక్షణం నీవు నికొపొలికి వచ్చి నన్ను కలుసుకో. ఈ
చలికాలం నేనక్కడ గడపదలిచాను. [13]న్యాయవాది
జేనా, అపొల్లోల ప్రయాణానికి కావలసినవన్నీ సమ
కూర్చి వాళ్ళకు సహాయం చెయ్యి.

[14]మన వాళ్ళు సత్కార్యాలు చేయటానికి నేర్చుకొని
వాటిలో నిమగ్నులై ఉండాలి. తమ నిత్యావసరాలకు
కావలిసినవి సంపాదించుకోవాలి. వ్యర్థంగా జీవించ
కూడదు.

[15]నాతో ఉన్న వాళ్ళు నీకు వందనాలు తెలుపు
తున్నారు. విశ్వాసం మూలంగా మన స్నేహితులైన
వాళ్ళకు నా శుభాకాంక్షలను తెలుపుము. మీ అందరిపై
దేవుని కృప ఉండునుగాక!

ఫిలేమోనుకు వ్రాసిన లేఖ

యేసు క్రీస్తు కోసం ఖైదీనైన పౌలును మరియు
మన సోదరుడైన తిమోతియు,
మా ప్రియ జతపనివాడైన ఫిలేమోనుకు, 2మరియు
మన సోదరి అప్పియకు, మనతో సహా పోరాటం సాగి
స్తున్న అర్ఖిప్పుకు, మీ యింట్లో సమావేశమయ్యే
సంఘానికి వ్రాస్తున్న సంగతులు:
3మన తండ్రియైన దేవుడు, మన యేసు క్రీస్తు
ప్రభువు మిమ్మల్ని అనుగ్రహించి మీకు శాంతి ప్రసా
దించు గాక!

ప్రార్థన, కృతజ్ఞత

4కాబట్టి నేను ప్రార్థనలు చేసినప్పుడెల్లా నిన్ను
జ్ఞాపకం పెట్టుకొని నా దేవునికి కృతజ్ఞతలు చెప్పుకొను
చున్నాను. 5యేసు ప్రభువు పట్ల నీకున్న భక్తిని
గురించి, భక్తులపట్ల నీకున్న ప్రేమను గురించి నేను
విన్నాను. 6క్రీస్తు మనకు చేసిన మంచిని నీవు పూర్తిగా
అర్థం చేసుకోవాలనీ, తద్వారా మన విశ్వాసాన్ని నీవు
యితరులతో ఉత్సాహంగా పంచుకోగల్గాలనీ నేను
దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను. 7సోదరా! నీవు భక్తులకు
సహాయం చేసి వాళ్ళను ఆనందపరిచావు. కనుక నీ
ప్రేమ నాకు చాలా ఆనందమును, తృప్తిని కల్గించింది.

ఒనేసిము కొరకు విజ్ఞప్తి

8క్రీస్తు పేరిట నీవు చేయవలసిన కర్తవ్యాలను ఆజ్ఞా
పించగల అధికారం నాకున్నా, 9నేను ప్రేమతో నీకు
విజ్ఞప్తి చేస్తున్నాను. పౌలను నేను, వయస్సు మళ్ళిన
వాణ్ణిగా, యేసు క్రీస్తు ఖైదీని. 10నా కుమారు నితో
సమానమైన ఒనేసిము విషయంలో నిన్ను ఒకటి వేడు
కొంటున్నాను. నేను ఖైదీగా ఉన్నప్పుడు అతడు నా
కుమారుడయ్యాడు. 11గతంలో అతని వలన నీకు
ఉపయోగం లేదు. కాని యిప్పుడు అతని వలన నీకూ,
నాకూ, యిద్దరికీ ఉపయోగం ఉంది.
12నా గుండెలాంటివాడైన అతణ్ణి తిరిగి నీ దగ్గరకు
పంపుతున్నాను. 13నేను సువార్త కారణంగా ఖైదీగా
ఉన్నాను. ఈ సమయంలో నీ స్థానంలో అతడు
నాకు సహాయం చేయాలని నా అభిలాష. కనుక అతణ్ణి
నా దగ్గరే ఉంచుకోవాలనుకొన్నాను. 14కాని నీ అనుమతి
లేకుండా నేనిది చేయదలచుకోలేదు. నీవు చేసే ఈ
సహాయం నా ఒత్తిడివల్ల కాకుండా నీ యిష్టం ప్రకారం
చెయ్యాలని నా ఉద్దేశ్యం.
15ఒనేసిము నీ నుండి కొంతకాలం దూరం
అయ్యాడు. చిరకాలం నీ దగ్గర ఉండాలని యిలా జరి
గిందేమో. 16అతడు యిప్పుడు దాసుడు మాత్రమే
కాదు. క్రీస్తును నమ్మిన మన ప్రియసోదరుడు. అతడు
నాకు చాలా దగ్గరి వాడు. తోటి మనిషిగా, ప్రభువు
వల్ల కలిగిన బంధంలో ఒక సోదరునిగా, అతన్ని నీవు
యింకా దగ్గరివానిగా భావిస్తావు. 17నీవు నన్ను నీ భాగ
స్వామిగా భావిస్తున్నట్లయితే నాకు స్వాగతం చెప్పి
నట్లే, అతనికి కూడా స్వాగతం చెప్పు. 18అతడు నీ
పట్ల ఏదైనా అపరాధం చేసి ఉంటే, లేక అతడు నీకు
ఏదైన అప్పు ఉంటే అది నా లెక్కలో వ్రాయి. 19నేను
ఆ అప్పును తీరుస్తానని పౌలు అను నేను నా స్వహ
స్తంతో వ్రాస్తున్నాను. కాని నీవు నీ జీవితంతో సహా
నాకు బాకీ ఉన్నావని చెప్పనవసరం లేదు. 20కనుక
నా సోదరా! ప్రభువు కోసం దయచేసి నాకీ సహాయం
చేయుము. క్రీస్తు కారణంగా మనం సోదరులం కనుక
నాకీ తృప్తి కలిగించు. 21నీ విధేయతపై నాకు నమ్మకం
ఉంది. నేను అడిగిన దానికన్నా ఎక్కువే చేస్తావని
నాకు తెలుసు. అందుకే నీకు వ్రాస్తున్నాను.
22మరొక విషయం. అతిథులకోసం ఉంచిన గదిని
నా కోసం సిద్ధంగా ఉంచు. నీ ప్రార్థనలు విని దేవుడు
నన్ను నీ దగ్గరకు పంపుతాడని ఆశిస్తున్నాను.
23యేసు క్రీస్తు నిమిత్తం నాతో సహా కారాగారంలో
ఉన్న ఎపఫ్రా నీకు వందనాలు తెలుపమన్నాడు.
24నాతో పని చేస్తున్న మార్కు, అరిస్తార్కు, దేమా,
లూకా కూడా నీకు వందనాలు తెలుపుతున్నారు.
25యేసు క్రీస్తు ప్రభువు యొక్క అనుగ్రహం మీ
ఆత్మకు తోడుగా ఉండుగాక!

హెబ్రీయులకు వ్రాసిన లేఖ

1 దేవుడు గతంలో ప్రవక్తల ద్వారా ఎన్నో సార్లు,
ఎన్నో విధాలుగా మన పూర్వీకులతో మాట్లా
డాడు. 2అన్నిటిపై తన కుమారుణ్ణి వారసునిగా నియ
మించాడు. ఆయన ద్వారా ఈ విశ్వాన్ని సృష్టించాడు.
ఈ చివరి రోజుల్లో ఆయన ద్వారా మనతో మాట్లా
డాడు. 3కుమారుడు దేవుని మహిమ యొక్క ప్రకాశం.
తండ్రి యొక్క ఉనికిలో పరిపూర్ణ ఉనికిగలవాడు.
కుమారుడు శక్తివంతమైన తన మాటతో అన్నిటినీ
పోషించి సంరక్షిస్తున్నాడు. పాపపరిహారం చేసాక
ఈయన పరలోకంలోకి వెళ్ళాడు. అక్కడ, మహా తేజ
స్వియైన దేవుని కుడివైపు కూర్చున్నాడు. 4ఆయన
దేవదూతలకన్నా గొప్పవాడు. దానికి తగ్గట్టుగా ఆయన
గొప్ప పేరు కూడా వారసత్వం పొందాడు. దేవదూతల
కన్నా కుమారుడు గొప్పవాడు.
5ఎందుకంటే దేవుడు ఏ దేవదూతతో కూడా ఈ
విధంగా అనలేదు:

> "నీవు నా కుమారుడవు, నేడు నేను నీ తండ్రినయ్యాను."
>
> *కీర్తన 2:7*

మరొక చోట:

> "నేనతనికి తండ్రినౌతాను. అతడు నా కుమారుడౌతాడు."
>
> *2 సమూయేలు 7:14*

6మరొకచోట, దేవుడు తన మొదటి సంతానాన్ని ఈ
ప్రపంచంలోకి తీసుకొని వచ్చినప్పుడు ఈ విధంగా
అన్నాడు:

> "దేవదూతలు ఆయన్ని ఆరాధించాలి!"
>
> *ద్వితీయోపదేశ 32:43*

7దేవదూతల గురించి దేవుడు మాట్లాడుతూ:

> "దేవుడు తన దూతల్ని ఆత్మలుగాను తన సేవకుల్ని అగ్ని జ్వాలల్లా చేస్తాడు!"
>
> *కీర్తన 104:4*

8కాని కుమారుణ్ణి గురించి ఈ విధంగా అన్నాడు:

> "ఓ దేవా! నీ సింహాసనం చిరకాలం వుంటుంది. నీతి నీ రాజ్యానికి రాజదండంగా వుంటుంది.
> 9 నీవు నీతిని ప్రేమించి దుర్నీతిని ద్వేషించావు. అందువల్ల దేవుడు! నీ దేవుడు ఆనందమనే నూనెతో నిన్ను అభిషేకించి నీ స్నేహితులందరి కన్నా నిన్ను అధికంగా గౌరవించాడు."
>
> *కీర్తన 45:6-7*

10ఆయనింకా ఈ విధంగా అన్నాడు:

> "ఓ ప్రభూ! ఆదిలో ఈ ప్రపంచానికి నీవు పునాదులు వేశావు. ఆకాశాలను నీ చేతుల్తో సృష్టించావు.
> 11 అవి నశించి పోతాయి ఒక వస్త్రంలా పాతబడతాయి. కాని, నీవు చిరకాలం వుంటావు.
> 12 వాటిని నీవు ఒక వస్త్రంలా మడుస్తావు. వాటిని నీవు దుస్తులు మార్చినట్లు మారుస్తావు. కాని నీవు మాత్రం అలాగే వుంటావు! నీ సంవత్సరములకు అంతంలేదు!"
>
> *కీర్తన 102:25-27*

13దేవుడు ఏ దేవదూతతోనైనా:

> "నీ శత్రువుల్ని నీ పాద పీఠంగా చేసే వరకు నా కుడివైపు కూర్చో,"
>
> *కీర్తన 110:1*

అని ఎన్నడైనా అన్నాడా?

14ఈ దేవదూతలందరూ సేవ చేయటానికి వచ్చిన
ఆత్మలే కదా! రక్షణ పొందే వ్యక్తుల సేవ చేయటానికే
గదా దేవుడు వీళ్ళను పంపింది?

జాగ్రత్తపడమని హెచ్చరిక

2 అందువల్ల, మనం విన్న సత్యాలను మనం ముందు
కన్నా యింకా ఎక్కువ జాగ్రత్తగా పరిశీలించాలి.
అప్పుడే మనం వాటికి దూరమైపోము. 2దేవదూతలు

చెప్పిన సందేశంలో సత్యం ఉందని రుజువైంది.* ఆ
సందేశాన్ని అనుసరించని వానికి దాన్ని వినని వానికి
తగిన శిక్ష లభించింది. 3మరి, అటువంటి మహత్తరమైన
రక్షణను మనం గమనించకపోతే శిక్షనుండి ఏ విధంగా
తప్పించుకోగలం? ఈ రక్షణను గురించి మొట్ట మొదట
మన ప్రభువు ప్రకటించాడు. ఆ సందేశాన్ని విన్న
వాళ్ళు అందులో ఉన్న సత్యాన్ని మనకు వెల్లడి చేసారు.
4దేవుడు ఎన్నో సూచనల్ని, అద్భుతాల్ని, మహిమల్ని
చూపాడు. తన యిష్టాను సారం పరిశుద్ధాత్మ యొక్క
వరాల్ని పంచి పెట్టాడు. తద్వారా ఆ సందేశంలో
ఉన్న సత్యాన్ని మనకు రుజువు చేసాడు.

యేసు మానవజన్మనెత్తటం

5మనం మాట్లాడుతున్న ప్రపంచాన్ని, అంటే
రాబోవు ప్రపంచాన్ని దేవుడు తన దూతలకు లోపర్చ
లేదు. 6ధర్మశాస్త్రంలో ఒకచోట ఈ విధంగా వ్రాయ
బడింది:

"మానవుణ్ణి గురించి నీవాలోచించటానికి
అతడెంతటి వాడు? మానవ కుమారుణ్ణి
నీవు చూడడానికి అతడెంతటి వాడు?
7 నీవతనికి దేవదూతలకన్నా కొద్దిగా తక్కువ
స్థానాన్ని యిచ్చావు! కీర్తి గౌరవమనే కిరీ
టాన్ని నీవతనికి తొడిగించి,
8 అన్నిటినీ అతని పాదాల క్రింద వుంచావు."
కీర్తన 8:4-6

దేవుడు అన్నిటినీ ఆయన పాదాల క్రింద ఉంచాడు
అంటే, ప్రతి ఒక్కటి ఆయన అధికారానికి లోబడి
ఉండాలన్నమాట. కాని ప్రస్తుతం, అన్నీ ఆయన ఆధీ
నంలో ఉన్నట్లు మనకు కనిపించటం లేదు. 9యేసు,
దేవదూతల కన్నా కొంత తక్కువ వానిగా చేయ
బడ్డాడు. అంటే ఆయన మానవులందరి కోసం మరణిం
చాలని, దేవుడాయన్ని అనుగ్రహించి ఈ తక్కువ స్థానం
ఆయనకు యిచ్చాడు. యేసు కష్టాలను అనుభవించి
మరణించటంవలన 'మహిమ, గౌరవము' అనే కిరీటాన్ని
ధరించగలిగాడు.
10దేవుడు తన కుమారుల్లో చాలామంది తన మహి
మలో భాగం పంచుకొనేటట్లు చెయ్యాలని, వాళ్ళ
రక్షణకు కారకుడైనటువంటి యేసును కష్టాలను
భవింపజేసి, ఆయనలో పరిపూర్ణత కలుగ చేసాడు.
ఎవరికోసం, ఎవరిద్వారా, ఈ ప్రపంచం సృష్టింప
బడిందో ఆ దేవుడు ఈ విధంగా చేయటం ధర్మమే!
యేసు మానవుల్ని పవిత్రం చేస్తాడు. 11ఆయన
పవిత్రం చేసిన ప్రజలు, పవిత్రం చేసే ఆయన ఒకే
కుటుంబానికి చెందిన వాళ్ళు. అందువలనే, వాళ్ళు
తన సోదరులని చెప్పుకోవటానికి యేసు సిగ్గుపడటం
లేదు. 12ఆయన ఈ విధంగా అన్నాడు:

"నిన్ను గురించి నా సోదరులకు తెలియ
చేస్తాను. సభలో, నిన్ను స్తుతిస్తూ పాటలు
పాడతాను!"
కీర్తన 22:22

13మరొక చోట

"నేను దేవుణ్ణి నమ్ముతున్నాను!"
యెషయా 8:17

అంతేకాక ఇలా కూడా అన్నాడు:

"నేను, దేవుడు నాకిచ్చిన సంతానం యిక్కడ
ఉన్నాము!"
యెషయా 8:18

14ఆయన 'సంతానమని' పిలువబడిన వాళ్ళు రక్త
మాంసాలుగల ప్రజలు. యేసు వాళ్ళలా అయిపోయి
వాళ్ళ మానవనైజాన్ని పంచుకొన్నాడు. ఆయన తన
మరణం ద్వారా మరణంపై అధికారమున్న సైతాన్ను
నాశనం చేయాలని ఇలా చేశాడు. 15తద్వారా జీవి
తాంతం మరణానికి భయపడి జీవించే వాళ్ళకు స్వేచ్ఛ
కలిగించాడు.
16నిజానికి, ఆయన దేవదూతలకు సహాయం
చెయ్యాలని రాలేదు. అబ్రాహాము సంతానానికి
సహాయం చెయ్యాలని వచ్చాడు. 17ఈ కారణంగా
ఆయన అన్ని విధాల తన సోదరులను పోలి జన్మించ
వలసి వచ్చింది. ఆయన మహాయాజకుడై తన ప్రజ
లపై దయ చూపటానికి మానవ జన్మనెత్తాడు. ఆయన
ప్రజల పాపాలకు ప్రాయశ్చిత్తం చెయ్యాలని వారిలో
ఒకడాయెను. 18శోధన సమయాల్లో యేసు కష్టాలను
అనుభవించాడు. కనుక యిప్పుడు శోధనలకు
గురౌతున్న వాళ్ళకు ఆయన సహాయం చేయగలడు.

యేసు మోషే కన్నా గొప్పవాడు

3 పరలోక దేవుని పిలుపులో పాలివారైన సోదరు
లారా! మీరు పవిత్రత గలవాళ్ళు. మనం బహి
రంగంగా విశ్వసిస్తున్న ప్రధాన యాజకుడు, దేవుని
అపొస్తలుడు అయినటువంటి యేసు పట్ల మీ మనస్సు
లగ్నం చెయ్యండి. 2మోషే దేవుని ఇల్లంతటిలో నమ్మ
కస్తుడు. అలాగే యేసు కూడా తనను నియమించిన
దేవునియందు నమ్మకస్తుడుగా ఉండెను. 3ఇంటికంటే,
ఇల్లు కట్టిన వానికి ఎక్కువ గౌరవముంటుంది. అలాగే

దేవదూతలు ... రుజువైంది సీనాయి పర్వతం మీద
దేవుడు దేవదూతల ద్వారా మోషేకు యిచ్చిన ఆదేశం.

మోషే కన్నా యేసు ఎక్కువ గౌరవానికి అర్హుడనిపించు కొన్నాడు. [4]ఎందుకంటే, ప్రతి ఇంటిని ఎవరో ఒకడు కడతాడు, కాని దేవుడు అన్నిటినీ నిర్మించాడు.

[5]దేవుని ఇల్లంతటిలో మోషే సేవకునిగా విశ్వా సంతో పని చేసాడు. ఆ కారణంగా, చాలా కాలం తర్వాత మోషే జరుగబోవువాటికి సాక్షిగా ఉండెను. [6]కాని క్రీస్తు దేవుని ఇల్లంతటికి నమ్మకస్తుడైన కుమా రుడు. మనం అతిశయించే నిరీక్షణ, ధైర్యంను గట్టిగా పట్టుకొన్న వారమైతే మనం ఆయన ఇల్లౌతాం. అందు వల్ల మనం ఆశిస్తున్న దానికోసం, విశ్వాసంతో ధైర్యంగా ఉంటే ఆ యింటికి చెందిన వాళ్ళమౌతాము.

దేవుని ప్రజలకు విశ్రాంతి

[7-8]అందువల్ల పరిశుద్ధాత్మ ఈ విధంగా అంటున్నాడు:

"ఆనాడు ఎడారిలో మూర్ఖులై మీరాయనకు
ఎదురు తిరిగారు. ఆయన సహనాన్ని పరీ
క్షించారు. కాని నేడు మీరాయన మాట
వింటే మీ హృదయాలు కఠిన పర్చు
కోవద్దు.
9 నేను నలభై సంవత్సరాలు చేసినదంతా
చూసి కూడా మీ పూర్వీకులు నన్నూ,
నా సహనాన్ని పరీక్షించారు.
10 ఆ కారణంగానే, ఆ ప్రజలంటే నాకు కోపం
వచ్చింది, 'వాళ్ళ హృదయాలు పెడ
దారులు పట్టాయి, నేను చూపిన దారుల్ని
వాళ్ళు చూడ లేదు' అని అన్నాను.
11 అందుకే, 'నా విశ్రాంతిలోనికి వాళ్ళను
రానివ్వనని కోపంతో ప్రమాణం చేశాను.'"

కీర్తన 95:7-11

[12]సోదరులారా! సజీవంగా ఉన్న దేవునికి దూరమై పోయే హృదయంకాని, విశ్వాసంలేని హృదయంకాని, మీలో ఉండకుండా జాగ్రత్త పడండి. [13]ఆ 'నేడు' అనేది యింకా ఉంది గనుక, పరస్పరం ప్రతి రోజు ప్రోత్సాహ పరచుకొంటూ ఉండండి. అప్పుడు పాపం మిమ్మల్ని మోసం చెయ్యలేదు. మీలో మూర్ఖత్వం ఉండదు. [14]మనలో మొదటినుండి ఉన్న విశ్వాసాన్ని చివరిదాకా గట్టిగా పట్టుకొనివుంటే, మనం క్రీస్తుతో కలిసి భాగం పంచుకొంటాం. [15]ఇంతకు ముందు చెప్పబడినట్లు:

"ఆనాడు మూర్ఖులై మీరాయనకు ఎదురు
తిరిగారు కాని, నేడు మీరాయన మాట
వింటే అలా చెయ్యకండి."

కీర్తన 95:7-8.

[16]వీళ్ళందరూ ఈజిప్టు దేశంనుండి మోషే పిలుచు కొని వచ్చిన ప్రజలే కదా! దేవుని స్వరం విని ఎదురు తిరిగింది వీళ్ళే కదా! [17]నలభై సంవత్సరాలు దేవుడు కోపగించుకొన్నది ఎవరిమీద? పాపం చేసి ఎడారిలో పడి చనిపోయిన వాళ్ళమీదనే కదా! [18]"నా విశ్రాంతి లోనికి వాళ్ళను రానివ్వను" అని, అవిధేయతగా ప్రవర్తిం చిన వాళ్ళ విషయంలో దేవుడు ప్రమాణం చేయలేదా?

[19]వాళ్ళు విశ్వసించలేదు గనుగ ఆ విశ్రాంతిలో ప్రవేశించ లేకపొయ్యారు. ఇది మనం గమనిస్తూనే ఉన్నాము.

4 దేవుని విశ్రాంతిలో ప్రవేశించుదుమన్న వాగ్దానం యింకా అలాగే ఉంది. అందువలన అక్కడికి వెళ్ళ గలిగే అవకాశాన్ని ఎవ్వరూ జారవిడుచుకోకుండా జాగ్రత్త పడదాం. [2]ఎందుకంటే, వాళ్ళకు ప్రకటింప బడినట్లే మనకు కూడా సువార్త ప్రకటింపబడింది. కాని, వాళ్ళు ఆ సువార్తను విశ్వాసంతో వినలేదు గనుక అది వాళ్ళకు నిష్ప్రయోజనమైపోయింది. [3]సువార్తను విశ్వసించే మనం దేవుని విశ్రాంతిలో ప్రవేశిస్తాము.

"నా కోపంతో ప్రమాణం చేసి చెప్పు
చున్నాను: 'నా విశ్రాంతిలోనికి వాళ్ళను
రానివ్వను'"

కీర్తన 95:11

అని దేవుడు అన్నాడు. ప్రపంచాన్ని సృష్టించిన తర్వాత ఆయన కార్యం ముగిసింది. [4]కాని, "దేవుడు ప్రపం చాన్ని సృష్టించటం ముగించిన తర్వాత విశ్రాంతి తీసు కొనెను* అని ఏడవ రోజును గురించి ఒక చోట వ్రాయబడి ఉంది. [5]దేవుడు ఈ విషయాన్ని గురించి మళ్ళీ చెబుతూ, "నా విశ్రాంతిలోనికి వాళ్ళను రాని వ్వను" అని అన్నాడు.

[6]ఆ విశ్రాంతిలో ప్రవేశించటానికి అవకాశం ఇంకా వుంది. ఇదివరలో శుభసందేశాన్ని విన్న వాళ్ళు, వాళ్ళ అవిధేయతవల్ల లోపలికి వెళ్ళలేక పొయ్యారు. [7]అందు వల్ల దేవుడు మరొక దినాన్ని నిర్ణయించాడు. దాన్ని "ఈ రోజు" అని అన్నాడు. నేను ముందు వ్రాసినట్లు చాలాకాలం తర్వాత దేవుడు దావీదు ద్వారా ఈ విధంగా మాట్లాడాడు:

"ఈ రోజు మీరాయన స్వరం వింటే,
మూర్ఖంగా ప్రవర్తించకండి."

కీర్తన 95:7-8

[8]యెహోషువా వాళ్ళకు విశ్రాంతి ఇచ్చినట్లయితే దేవుడు ఆ తర్వాత మరొక రోజును గురించి మాట్లాడి

దేవుడు … తీసుకొనెను ఆది. 2:2.

ఉండేవాడు కాదు. 9అందువల్ల, దేవుని ప్రజల కోసం
‘విశ్రాంతి’ కాచుకొని ఉంది. 10దేవుడు తన పని ముగించి
విశ్రమించాడు. అలాగే, దేవుని విశ్రాంతిలో ప్రవేశించే
ప్రతి ఒక్కడూ తన పనినుండి విశ్రాంతి పొందుతాడు.
11అందువల్ల ఆ విశ్రాంతిని పొందటానికి మనం అన్ని
విధాలా ప్రయత్నంచేద్దాం. వాళ్ళలా అవిధేయతగా ప్రవ
ర్తించి క్రింద పడకుండా జాగ్రత్తపడదాం.
12దైవ సందేశం సజీవమైంది. దానిలో చురుకు
దనం ఉంది. అది రెండు వైపులా పదునుగానున్న
కత్తికన్నా పదునైంది. అది చొచ్చుకొని పోయి
ఆత్మను, ప్రాణాన్ని, కీళ్ళను, ఎముకలో ఉన్న మూలు
గను విభాగించగలదు. అది మనస్సు యొక్క భావాల
మీద, ఆలోచనల మీద తీర్పు చెప్పగలదు. 13సృష్టిలో
ఉన్న ఏ వస్తువూ దేవుని దృష్టినుండి తప్పించుకోలేదు.
కళ్ళ ముందు పరచబడినట్లు ఆయనకు అన్నీ స్పష్టంగా
కనిపిస్తాయి. అలాంటి దేవునికి మనం మనకు సంబం
ధించిన లెక్కల్ని చూపవలసి వుంటుంది.

యేసు గొప్ప ప్రధాన యాజకుడు

14పరలోకానికి వెళ్ళిన యేసు దేవుని కుమారుడు.
ఆయనే మన ప్రధాన యాజకుడు. మనం బహిరంగంగా
అంగీకరించిన విశ్వాసాన్ని విడువకుండా దృఢంగా
ఉండాలి. 15మన ప్రధాన యాజకుడు మన బలహీన
తలను చూసి సానుభూతి చెందుతూ ఉంటాడు. ఎందు
కంటే ఆయన మనలాగే అన్ని రకాల పరీక్షలకు గురి
అయ్యాడు. కాని, ఆయన ఏ పాపమూ చెయ్యలేదు.
16అందువలన మనకు అనుగ్రహం ప్రసాదించే దేవుని
సింహాసనం దగ్గరకు విశ్వాసంతో వెళ్ళుదాం. అలా
చేస్తే మనకు అవసరమున్నప్పుడు, ఆయన దయ,
అనుగ్రహము మనకు లభిస్తాయి.

5 ఆధ్యాత్మిక విషయాల్లో, తమ పక్షాన పని చెయ్య
టానికి ప్రజలు తమ నుండి ప్రధాన యాజకుని
ఎన్నుకొంటారు. పాప పరిహారార్థం అర్పించే కానుకల్ని,
బలుల్ని దేవునికి యితడు సమర్పిస్తాడు. 2ఇతనిలో
కూడా ఎన్నో రకాల బలహీనతలు ఉంటాయి కనుక,
అజ్ఞానంతో తప్పులు చేస్తున్న ప్రజల పట్ల యితడు
సానుభూతి కనుబరుస్తాడు. 3ఈ కారణంగానే, ప్రజల
పాపాలకు బలిని అర్పించినట్లే తన పాపాలకు కూడా
బలిని అర్పించవలసి వుంటుంది.
4ప్రధాన యాజకుని స్థానం గౌరవనీయమైంది. ఆ
స్థానాన్ని ఎవ్వరూ, స్వయంగా ఆక్రమించలేరు. దేవుడు
అహరోనును పిలిచినట్లే ఈ స్థానాన్ని ఆక్రమించటానికి
అర్హత గలవాణ్ణి పిలుస్తాడు. 5క్రీస్తు ప్రధానయాజకుని
యొక్క గౌరవ స్థానాన్ని స్వయంగా ఆక్రమించ లేదు.
దేవుడాయనతో,

“నీవు నా కుమారుడవు. నేడు నేను నీకు
తండ్రినయ్యాను”

కీర్తన *2:7*

అని చెప్పి మహిమ పరచెను.

6మరొక చోట, ఇలా అన్నాడు:

“నీవు మెల్కీసెదెకు వలె చిరకాలం యాజకు
డవై వుంటావు.”

కీర్తన *110:4*

7యేసు తాను భూమ్మీద జీవించినప్పుడు తనను
చావునుండి రక్షించగల దేవుణ్ణి కళ్ళ నిండా నీళ్ళు
పెట్టుకొని పెద్ద స్వరంతో ప్రార్థించి వేడుకొన్నాడు.
ఆయనలో భక్తి, వినయం ఉండటం వల్ల దేవుడాయన
విన్నపం విన్నాడు. 8యేసు దేవుని కుమారుడైనా,
తాననుభవించిన కష్టాల మూలంగా విధేయతతో
ఉండటం నేర్చుకొన్నాడు. 9పరిపూర్ణత పొందాక, తన
పట్ల విధేయతగా ఉన్న వాళ్ళందరికీ శాశ్వతమైన రక్షణ
ప్రసాదించ గలవాడయ్యాడు. 10దేవుడు మెల్కీసెదెకు
యొక్క క్రమంలో యేసును ప్రధానయాజకునిగా
నియమించాడు.

మీరింకా పసికందులు

11ఈ విషయాన్ని గురించి మేము చెప్పవలసింది
ఎంతో ఉంది. కాని మీలో గ్రహించే శక్తి తక్కువగా
ఉండటం వల్ల, విడమర్చి చెప్పటానికి చాలా కష్టమౌ
తుంది. 12నిజం చెప్పాలంటే, మీకిదివరకే బోధించి
ఉండవలసింది. కాని దైవ సందేశంలోని ప్రాథమిక
సత్యాలను మీకు మళ్ళీ నేర్పించవలసిన అవసరం
కలుగుతోంది. అంటే, మీరు పాలు త్రాగగలరు కాని,
ఆహారం తినగల శక్తి మీకింకా కలుగలేదు.
13పాలతో జీవించేవాళ్ళు యింకా పసికందులే కనుక
వాళ్ళకు మంచి చెడులను గురించి తెలియదు. 14కాని,
ఆహారం ఎదిగిన వాళ్ళు తినగలుగుతారు. అంటే, వాళ్ళు
జీవితానికి అలవాటు పడి మంచి చెడులను గుర్తించ
టంలో నేర్పు సంపాదించారన్న మాట.

6 అందువల్ల క్రీస్తును గురించి బోధింపబడిన ప్రాథ
మిక పాఠాలను చర్చించటం మాని ముందుకు
వెళ్తూ పరిపూర్ణత చెందుదాం. ఘోరమైన తప్పులు
చేసి మారుమనస్సు పొందటం, దేవుని పట్ల విశ్వాసం,
2బాప్తిస్మమును* గురించి బోధించటం, చేతులు తల
మీద ఉంచి అభిషేకించటం, చనిపోయిన వాళ్ళు తిరిగి

బాప్తిస్మము ఇక్కడ బాప్తిస్మము అనగా “క్రైస్తవ బాప్తిస్మము” అయివుండవచ్చు లేక యూదా సంప్రదాయ శుద్ధీకరణలు అయివుండవచ్చు.

బ్రతికి రావటం, శాశ్వతమైన తీర్పు, యివి మన
పునాదులు. ఈ పునాదుల్ని మళ్ళీ మళ్ళీ వేయకుండా
ఉందాం. [3]దేవుడు సమ్మతిస్తే అలాగే జరుగుతుంది.
[4]ఒకసారి వెలిగింపబడిన వాళ్ళు, పరలోకం నుండి
పొందిన వరాన్ని రుచి చూసిన వాళ్ళు, పవిత్రాత్మలో
భాగం పంచుకున్న వాళ్ళు, [5]దైవ సందేశం యొక్క
మంచితనాన్ని రుచి చూసిన వాళ్ళు, రానున్న కాలం
యొక్క శక్తిని రుచిచూచిన వాళ్ళు [6]పడిపోతే మారు
మనస్సు పొందేటట్లు చేయటం అసంభవం. ఎందు
కంటే, వాళ్ళు ఈ విధంగా చేసి దేవుని కుమారుణ్ణి
మళ్ళీ సిలువవేసి చంపుతున్నారు. ఆయన్ని నలుగు
రిలో అవమాన పరుస్తున్నారు.
[7]తన మీద తరచుగా పడ్తున్న వర్షాన్ని పీల్చుకొనే
భూమి, తనను దున్నిన రైతులకు పంటనిచ్చిన భూమి
దేవుని ఆశీస్సులు పొందుతుంది. [8]కాని, ముళ్ళ
మొక్కలు, కలుపుమొక్కలతో పెరిగేభూమి నిరుప
యోగమైనది. అలాంటి భూమిని దేవుడు శపిస్తాడు.
చివరకు దాన్ని కాల్చి వేస్తాడు.
[9]ప్రియమైన సోదరులారా! మేము మాట్లాడుతున్న
ఈ రక్షణ సంబంధమైన విషయాల ద్వారా మీకు
మంచి కలుగుతుందనే విశ్వాసం మాకుంది. [10]దేవుడు
అన్యాయంచెయ్యడు. మీరు దేవుని ప్రజలకు సహాయం
చేసారు. యిప్పుడు కూడా చేస్తూనే ఉన్నారు. మీరు
చేసిన కార్యాలను మీరాయన పట్ల చూపిన ప్రేమను
ఆయన మరిచిపోడు. [11]మీ నిరీక్షణ సంపూర్ణమగు
నట్లుగా మీలో ప్రతి ఒక్కడు మీరిదివరకు చూపిన
ఆసక్తి చివరివరకు చూపాలి. [12]మీరు సోమరులుగా
నుండకూడదు. కాని వాగ్దానము చేయబడిన దానిని
విశ్వాసము ద్వారా, సహనము ద్వారా పొందినవారిని
అనుసరించండి.
[13]దేవుడు అబ్రాహాముతో వాగ్దానం చేసినప్పుడు
తనకంటే గొప్పవాడెవ్వడూ లేనందు వలన స్వయంగా
తన మీదే ప్రమాణం తీసుకొంటూ, [14]ఇలా అన్నాడు:
“నేను నిన్ను తప్పకుండా ఆశీర్వదిస్తాను. నీ సంతతిని
అభివృద్ధి పరుస్తాను.” [15]అబ్రాహాము ఓర్పుతో కాచు
కొన్నాడు. దేవుడు తన వాగ్దానాన్ని నెరవేర్చాడు.
[16]ప్రజలు తమకన్నా గొప్ప వాళ్ళ మీద ప్రమాణం
చేస్తారు. ఈ ప్రమాణాలు వివాదాలు సాగనీయకుండా
చేసి మాటల్లో మీ సత్యాన్ని దృఢ పరుస్తాయి. [17]దేవుడు
తన వాగ్దానం విషయంలో తన ఉద్దేశ్యాన్ని మార్చు
కోనని వాగ్దానం పొందిన వారసులకు స్పష్టం చేయా
లనుకున్నాడు. అందువల్ల ఆ వాగ్దానాన్ని తన మీద
ప్రమాణం చేసి ధృఢపరిచాడు. [18]అందువల్ల ఈ
‘రెండూ’ మార్పు చెందలేవు. వీటివిషయంలో దేవుడు
అసత్యమాడలేడు. తానివ్వబోయే వాటికోసం ఆశా
భావంతో పరుగెత్తుతున్న వాళ్ళకు ప్రోత్సాహం కలగాలని
ఈ ప్రమాణం చేశాడు. [19]భద్రతను దృఢత్వాన్ని కలి
గించే ఈ నిరీక్షణ మన ఆత్మలకు లంగరు లాంటిది.
ఈ నిరీక్షణ తెరవెనుక లోపలి భాగంలో స్థిరముగా
ప్రవేశించగలదు. [20]యేసు మన కోసం, మనకన్నా
ముందు ఆ తెరలోపలికి వెళ్ళాడు. మెల్కీసెదెకు
క్రమంలో యేసు కూడా శాశ్వతంగా ప్రధాన యాజకు
డుగా ఉంటాడు.

మెల్కీసెదెకు

7 ఈ మెల్కీసెదెకు షాలేము రాజు; మరియు
మహోన్నతుడైన దేవుని యాజకుడు. అబ్రా
హాము రాజులను ఓడించి తిరిగి వస్తున్నప్పుడు మెల్కీసె
దెకు అతన్ని కలుసుకొని ఆశీర్వదించాడు. [2]అబ్రా
హాము తాను జయించిన వాటిలో పదవ వంతు మెల్కీ
సెదెకుకు యిచ్చాడు. మొదటిదిగా ‘మెల్కీసెదెకు’ అనే
పదానికి నీతికిరాజు అనే అర్థం. రెండవదిగా ‘షాలేము
రాజు’ అను యితని పేరుకు శాంతికి రాజు అనే అర్థం
కూడా వుంది. [3]మెల్కీసెదెకు తల్లిదండ్రులెవరో మనకు
తెలియదు. అతని పూర్వీకులెవరో మనకు తెలియదు.
అతని బాల్యాన్ని గురించి కాని, అంతిమ రోజుల్ని
గురించికాని మనకు తెలియదు. దేవుని కుమారునివలె
అతడు కూడా చిరకాలం యాజకుడుగా ఉంటాడు.
[4]మూల పురుషుడైన అబ్రాహాము కూడా తాను
జయించిన దానిలో పదవ వంతు అతనికిచ్చాడంటే,
అతడు ఎంత గొప్పవాడో గ్రహించండి. [5]ఇశ్రాయేలు
ప్రజలు అబ్రాహాము వంశానికి చెందిన వాళ్ళు, లేవి
జాతికి చెందిన యాజకుల సోదరులు. అయినా ధర్మ
శాస్త్రంలో ఈ లేవి యాజకులు ప్రజలు ఆర్జించిన
దానిలో పదవ వంతు సేకరించాలని ఉంది. [6]మెల్కీ
సెదెకు లేవి జాతికి చెందిన వాడు కాకపోయినా, అబ్రా
హాము నుండి అతని ఆదాయంలో పదవ వంతు సేక
రించాడు. దేవుని వాగ్దానాలు పొందిన అతణ్ణి ఆశీర్వ
దించాడు. [7]ఆశీర్వదించేవాడు, ఆశీర్వాదం పొందే వాని
కన్నా గొప్ప వాడవటంలో అనుమానం లేదు. [8]ఒక
వైపు చనిపోయేవాళ్ళు పదవ వంతు సేకరిస్తున్నారు.
మరొక వైపు చిరకాలం జీవిస్తాడని లేఖనాలు ప్రక
టించిన మెల్కీసెదెకు పదవ వంతు సేకరిస్తున్నాడు.
[9]ఒక విధంగా చూస్తే పదవ వంతు సేకరించే లేవి,
అబ్రాహాము ద్వారా పదవ వంతు చెల్లించాడని చెప్పు
కోవచ్చు. [10]ఎందుకంటే, మెల్కీసెదెకు అబ్రాహామును
కలుసుకొన్నప్పుడు లేవి యింకా జన్మించ లేదు.
అతడు, తన మూల పురుషుడైన అబ్రాహాములోనే
ఉన్నాడు.

యేసు, మెల్కీసెదెకు లాంటి యాజకుడు

[11]మోషే ధర్మశాస్త్రంలో లేవి జాతికి చెందిన యాజ
కుల గురించి వ్రాసాడు. ఒకవేళ, ఆ యాజకుల ద్వారా
ప్రజలు పరిపూర్ణత పొంద గలిగి ఉంటే అహరోనులాంటి

వాడు కాకుండా మెల్కీసెదెకులాంటి యాజకుడు
రావలసిన అవసరమెందుకు కలిగింది? 12దేవుడు మన
కోసం క్రొత్త యాజకుణ్ణి నియమించాడు కాబట్టి
ఆయనకు తగ్గట్టుగా యాజక ధర్మాన్ని కూడా
మార్చాడు. 13ఈ విషయాలు ఎవర్ని గురించి చెప్ప
బడ్డాయో, ఆయన వేరొక గోత్రపు వాడు. ఆ గోత్రానికి
చెందిన వాళ్ళెవ్వరూ ఎన్నడూ బలిపీఠం ముందు
నిలబడి యాజకునిగా పనిచేయ లేదు. 14మన ప్రభువు
యూదా వంశానికి చెందిన వాడనే విషయం మనకు
స్పష్టమే! ఈ గోత్రపు వాళ్ళు యాజకులౌతారని మోషే
అనలేదు.

15పైగా మెల్కీసెదెకు లాంటి మన ప్రభువు యాజ
కుడై ఈ విషయం ఇంకా స్పష్టం చేశాడు. 16మన
ప్రభువు ధర్మశాస్త్రంలో వ్రాయబడిన వంశావళిని అను
సరించి యాజకుడు కాలేదు. ఆయన చిరంజీవి గనుక
యాజకుడయ్యాడు. 17ఎందుకంటే, “నీవు మెల్కీసె
దెకు క్రమంలో చిరకాలం యాజకుడవై ఉంటావు”*
అని లేఖనాలు ప్రకటిస్తున్నాయి.

18పాత నియమం సత్తువ లేనిది, నిరుపయోగ
మైనది. కనుక, అది రద్దు చేయబడింది. 19ఆ ధర్మ
శాస్త్రం ఎవనిలోనూ పరిపూర్ణత కలిగించలేక పోయింది.
అందువల్ల దేవుడు మనలో క్రొత్త నిరీక్షణను ప్రవే
శపెట్టాడు. ఈ నిరీక్షణ మనల్ని ఆయనకు దగ్గర
చేస్తుంది.

20దీని విషయంలో దేవుడు ప్రమాణం కూడా
చేశాడు. మిగతా వాళ్ళు యాజకులైనప్పుడు ఎవ్వరూ
ప్రమాణం చెయ్యలేదు. 21కాని, యేసు ప్రమాణం
ద్వారా యాజకుడైనాడు. ఈయన విషయంలో
దేవుడాయనతో ఇలా అన్నాడు:

> “ప్రభువు ప్రమాణం చేశాడు. తన మనస్సును
> మార్చుకోడు: ‘నీవు చిరకాలం యాజకు
> డుగా వుంటావు.’”
>
> కీర్తన *110:4*

22ఈ ప్రమాణంద్వారా యేసు శ్రేష్టమైన క్రొత్త
ఒడంబడికకు బాధ్యుడయ్యాడు.

23ఎందరో యాజకులయ్యారు కాని, చావు వాళ్ళని
యాజకులుగా పనిచేయనీయకుండా అడ్డగించింది.
24కాని యేసు చిరంజీవి గనుక చిరకాలం యాజకుడుగా
ఉంటాడు. 25అందువలన తన ద్వారా దేవుని దగ్గరకు
వచ్చే వాళ్ళను ఆయన ఎప్పుడూ రక్షిస్తూ ఉంటాడు.
ఆయన వాళ్ళ పక్షాన దేవుణ్ణి వేడుకోటానికి చిరకాలం
జీవిస్తూ ఉంటాడు.

26పవిత్రమైన వాడు, ఏ కళంకం లేనివాడు, పరి
శుద్ధమైన వాడు, పాపుల గుంపుకు చెందనివాడు, పర
లోకంలో ఉన్నత స్థానాన్ని పొందినవాడు, ఇలాంటి
ప్రధాన యాజకుడై అవసరాన్ని తీరుస్తున్నాడు.
27ఆయన, ఇతర ప్రధాన యాజకులవలె తన పాపాల
కొరకు గానీ, ప్రజల పాపాల కొరకు గానీ ప్రతిరోజు
బలుల్ని అర్పించవలసిన అవసరం లేదు. ఆయన
తనను తానే బలిగా అర్పించుకున్నాడు. అంటే మొదటి
బలి, చివరి బలి ఆయనే! 28ధర్మశాస్త్రం బలహీనులైన
వాళ్ళను యాజకులుగా నియమించింది; కాని, ధర్మ
శాస్త్రం తర్వాత వచ్చిన ప్రమాణం కుమారుణ్ణి ప్రధాన
యాజకునిగా నియమించింది. అంతే కాక, ఆయన
చిరకాలం పరిపూర్ణునిగా చేయబడ్డాడు.

క్రొత్త ఒడంబడిక

8 మేము చెబుతున్న దానిలో ముఖ్య అంశం ఏమి
టంటే: పరలోకంలో మహోన్నతుని సింహాస
నానికి కుడి వైపు కూర్చోగల అధికారమున్న ప్రధాన
యాజకుడు మనకున్నాడు. 2అంతే కాక ఆయన
నిజమైన గుడారంలో, అంటే ప్రభువు నిర్మించిన
పరిశుద్ధాలయములో సేవ చేస్తున్నాడు. ఈ గుడారం
మానవుడు నిర్మించింది కాదు.

3కానుకల్ని, బలుల్ని అర్పించటానికి ప్రధాన యాజ
కుడు నియమించబడతాడు. అందువల్ల ఈయన దగ్గర
కూడా అర్పించటానికి ఏదైనా ఉండవలసిన అవసరం
ఏర్పడింది. 4ఈయన భూలోకంలో ఉండినట్లయితే
యాజకుడుగా పని చేసేవాడు కాదు. ఎందుకంటే,
ధర్మశాస్త్రం ఆదేశించిన విధంగా కానుకలు అర్పించే
యాజకులు యిదివరకే భూలోకంలో ఉన్నారు.
5వాళ్ళు భూమ్మీద నున్న పరిశుద్ధ స్థలములో సేవ
చేస్తూ ఉంటారు. భూలోకంలో ఉన్న ఈ పరిశుద్ధ
స్థలము పరలోకంలో ఉన్న దానికి నీడలాంటిది, అంటే
ప్రతిబింబం. ఈ కారణంగానే, మోషే గుడారాన్ని నిర్మిం
చటానికి మొదలు పెట్టినప్పుడు దేవుడు అతనితో,
“నేను నీకు కొండమీద చూపించిన విధంగా దాన్ని
నిర్మించు!”* అని హెచ్చరించాడు. 6యేసు మధ్య
వర్తిగా ఉండి నియమించిన ఒడంబడిక పాత దానికన్నా
ఉత్తమమైనది. అందులో ఉత్తమ వాగ్దానాలు న్నాయి.
అందువల్లదేవుడు యేసుకిచ్చిన యాజకత్వము వాళ్ళు
చేసే యాజకత్వం పనికన్నా ఉత్తమమైనది.

7ఎందుకంటే ఒకవేళ మొదటి ఒడంబడికలో ఏ
తప్పూ లేక పోయినట్లయితే యింకొక ఒడంబడిక
యొక్క అవసరం ఉండక పోయేది. 8కాని ప్రభువు
ప్రజల పొరపాట్లను కనిపెట్టి వాళ్ళతో ఈ విధంగా
అన్నాడు:

నీవు … ఉంటావు కీర్తన 110:4.

నేను … నిర్మించు నిర్గమ. 25:40.

"ఇశ్రాయేలు, యూదా, ప్రజలతో క్రొత్త ఒడంబడిక చేయవలసిన సమయం వస్తుంది!
9 వాళ్ళ ముత్తాతల్ని ఈజిప్టు దేశంనుండి, చేయి పట్టుకొని వెలుపలికి పిలుచుకొని వచ్చాను. ఆనాడు వాళ్ళతో ఒక ఒడంబడిక చేసాను. నేను మీతో చేయబోతున్న ఒడంబడిక ఆనాటి ఒడంబడికలా ఉండదు. వాళ్ళు నా ఒడంబడిక ప్రకారం నడుచుకోలేదు గనుక వాళ్ళను నేను లెక్క చెయ్యలేదు.
10 ఆ తర్వాత, ఇశ్రాయేలు ప్రజలతో ఈ విధంగా ఒడంబడిక చేస్తాను: నా నియమాల్ని వాళ్ళ మనసుల్లో ఉంచుతాను. వాటిని వాళ్ళ హృదయాలపై వ్రాస్తాను. నేను వాళ్ళ దేవునిగా ఉంటాను. వాళ్ళు నా ప్రజగా ఉంటారు.
11 అప్పుడు ప్రభువుని తెలుసుకోమని ప్రక్కింటి వానికి గాని, తన సోదరునికి గాని బోధించ వలసిన అవసరం ఉండదు. ఎందుకంటే ఆ రోజుల్లో అధముడు, గొప్పవాడు, అందరు నన్ను తెలుసుకొంటారు.
12 నేను వాళ్ళ దోషాల్ని క్షమిస్తాను. వాళ్ళ పాపాల్ని మరచి పోతాను."

యిర్మీయా 31:31-34

13ఈ ఒడంబడికను "క్రొత్త ఒడంబడిక" అని పిలవటం వల్ల మొదటిది పాత ఒడంబడిక అయిపోయింది. పురాతనమైనది, శిథిలమైనది, త్వరలోనే అదృశ్యమైపోతుంది.

భూలోక గుడారములో సేవ

9 సేవా నియమాలను గురించి, మానవ నిర్మితమైన గుడారమును గురించి మొదటి ఒడంబడికలో వ్రాయబడి ఉంది. 2గుడారం వేసి మొదటి గదిని సిద్ధం చేసే వాళ్ళు. ఆ గదిలో ఒక దీప స్థంభం, ఒక బల్ల, ప్రతిష్టించబడిన రొట్టె ఉంచేవాళ్ళు. ఈ గదిని పవిత్ర స్థానమని పిలిచే వాళ్ళు. 3మరొక తెరవేసి రెండవ గదిని సిద్ధం చేసేవాళ్ళు. దీన్ని అతి పవిత్ర స్థానమని పిలిచే వాళ్ళు. 4ఇక్కడ బంగారు ధూప వేదిక, మరియు బంగారు రేకుచేత కప్పబడిన ఒడంబడిక మందసము ఉండేవి. ఈ మందసంలో మన్నా* ఉంచబడిన బంగారుగిన్నె, చిగురు వేసిన అహరోను చేతికర్ర, ఒడంబడిక పలకలు ఉండేవి. 5ఈ మందసం మీద కరుణాపీఠం ఉండేది. దానికి యిరువైపులా దేవదూతలు ఉండేవారు. వారి రెక్కలు ఆ కరుణాపీఠాన్ని కప్పి ఉంచేవి. కాని వీటిని గురించి ప్రస్తుతం వివరంగా చర్చించలేము.

6అన్నీ ఈ విధంగా అమర్చబడిన తర్వాత, యాజకులు నియమానుసారం ముందున్న గదిలోకి ప్రవేశించి సేవ చేసేవాళ్ళు. 7కాని ప్రధాన యాజకుడు మాత్రమే సంవత్సరానికి ఒకసారి అతిపరిశుద్ధ స్థలంలోకి రక్తంతో ప్రవేశించే వాడు. తన పక్షాన, అజ్ఞానంతో పాపాలు చేసిన ప్రజల పక్షాన తప్పకుండా రక్తాన్ని తెచ్చి దేవునికి అర్పించేవాడు. 8అంటే మొదటి గది ఉన్నంతకాలం అతి పవిత్ర స్థానానికి ప్రవేశం కలగదని పరిశుద్ధాత్మ తెలియజేస్తున్నాడు. 9ఇది ప్రస్తుత కాలాన్ని సూచిస్తోంది. అంటే కానుకలు, బలులు అర్పించటం వల్ల యాజకుని అంతరాత్మ పరిశుద్ధం కాదని పరిశుద్ధాత్మ సూచిస్తున్నాడు. 10ఇవి కేవలం అన్న పానాలకు, పలురకాల పరిశుద్ధ స్నానాలకు సంబంధించిన ఆచారాలు. క్రొత్త క్రమం వచ్చేదాకా ఈ బాహ్య నియమాలు వర్తిస్తాయి.

యేసు రక్తం

11దేవుడు చేసిన మంచి పనులు సాగించటానికి క్రీస్తు ప్రధాన యాజకుడై పరలోకంలోని గుడారానికి వెళ్ళాడు. ఆ గుడారం చాలా పెద్దది. శ్రేష్టమైనది. అది మానవుడు నిర్మించింది కాదు. 12ఆయన మేకల రక్తం ద్వారా, దూడల రక్తం ద్వారా, ఆ గుడారంలోకి వెళ్ళలేదు. తన స్వంత రక్తంతో అతి పవిత్రమైన ఆ స్థానాన్ని శాశ్వతంగా ప్రవేశించి, మనకు శాశ్వతమైన రక్షణ కలిగించాడు. 13మేకల రక్తాన్ని, ఎద్దుల రక్తాన్ని, దూడలను కాల్చిన బూడిదను, అపవిత్రంగా ఉన్న వాళ్ళపై ప్రోక్షించి, వాళ్ళను పవిత్రం చేసేవాళ్ళు. ఇలా చేయటం వల్ల వాళ్ళు బాహ్యంగా మాత్రమే పవిత్రులౌతారు. 14కాని, నిష్కళంకుడైన యేసు శాశ్వతమైన తన ఆత్మను దేవునికి అర్పించుకొన్నాడు. తద్వారా క్రీస్తు రక్తం మన చెడు అంతరాత్మల్ని కూడా పరిశుద్ధం చేస్తోంది. మనము సజీవుడైన దేవుణ్ణి ఆరాధించాలని ఆయనీవిధంగా చేసాడు.

15ఈ కారణంగా క్రీస్తు క్రొత్త ఒడంబడికకు మధ్యవర్తి అయ్యాడు. ఈయన దేవుడు పిలిచిన వాళ్ళకు దేవుడు వాగ్దానం చేసిన శాశ్వత వారసత్వం లభించేటట్లు చేస్తాడు. మొదటి ఒడంబడిక చెలామణిలో ఉండగా ప్రజలు చేసిన పాపాలకు తన ప్రాణాన్ని వెలగా చెల్లించి వాళ్ళకు స్వేచ్ఛ కలిగించాడు.

16వీలునామా చెలామణిలోకి రావాలంటే, దాన్ని వ్రాసిన వ్యక్తి యొక్క మరణాన్ని నిరూపించటం అవసరం. 17ఎందుకంటే, వ్రాసిన వాడు మరణిస్తే వీలునామా చెలామణిలోకి వస్తుంది. వీలునామా వ్రాసిన వాడు జీవిస్తుంటే, అది ఎట్లా చెలామణిలోకి వస్తుంది?

మన్నా యూదులు ఎడారుల్లో ఉండగా దేవుడు ఇచ్చిన ఆహారం.

18ఈ కారణంగానే, మొదటి ఒడంబడిక కూడా
రక్తాన్ని ఉపయోగించకుండా చెలామణి కాలేక
పోయింది. 19ధర్మశాస్త్రంలో ఉన్న నియమాల్ని మోషే
ప్రజలకు ప్రకటించిన తర్వాత దూడల రక్తాన్ని నీళ్ళలో
కలిపి, ఆ మిశ్రమాన్ని హిస్సోపు చెట్ల కొమ్మలతో,
సింధూర వర్ణముగల గొఱ్ఱె బొచ్చుతో ధర్మశాస్త్ర
గ్రంథం మీద, ప్రజల మీద చల్లాడు. 20ఆ తర్వాత
మోషే వాళ్ళతో, "దేవుడు తన ఒడంబడికను ఆచరిం
చుమని ఆజ్ఞాపించి ఈ ఒడంబడిక రక్తాన్ని మీకిచ్చాడు"
అని అన్నాడు. 21అదేవిధంగా అతడు గుడారం మీద,
సేవా సామగ్రి మీద ఆ రక్తాన్ని ప్రోక్షించాడు. 22నిజానికి,
యించుమించు అన్ని వస్తువుల్ని రక్తంతో పరిశుద్ధం
చెయ్యాలని ధర్మశాస్త్రం ఆదేశిస్తుంది. రక్తం చిందించక
పోతే పాప పరిహారం కలగదు. 23అందువల్ల పర
లోకంలో ఉన్నవస్తువుల ప్రతిరూపాలను బలి యిచ్చి
పరిశుద్ధం చేయవలసిన అవసరం ఏర్పడింది. కాని,
పరలోకంలో ఉన్న వాటిని పవిత్రం చెయ్యటానికి
యింకా మంచిరకమైన బలులు కావాలి. 24భూమ్మీద
వున్న ఈ పవిత్ర స్థానం నిజమైన దానికి ప్రతిరూపం
మాత్రమే. క్రీస్తు మానవుడు నిర్మించిన ఈ పవిత్ర
స్థానాన్ని కాదు ప్రవేశించింది. ఆయన మనకోసం పర
లోకంలో ఉన్న దేవుని యొద్దకు వెళ్ళాడు. 25ప్రధాన
యాజకుడు ప్రతి సంవత్సరం పశువుల రక్తంతో అతి
పవిత్ర స్థానాన్ని ప్రవేశించినట్లు, ఆయన తనను తాను
పదే పదే బలిగా సమర్పించుకోవటానికి పరలోకానికి
వెళ్ళలేదు. 26అలా అర్పించి ఉంటే ప్రపంచం సృష్టింప
బడినప్పటినుండి క్రీస్తు ఎన్నోసార్లు మరణించ వలసి
వచ్చేది. కాని, ప్రస్తుతం యుగాల అంతంలో తనను
తాను ఒకే ఒకసారి బలిగా అర్పించుకుని పాపపరిహారం
చెయ్యాలని ప్రత్యక్ష్యమయ్యాడు. 27ప్రతి ఒక్కడూ,
ఒక్క సారే మరణించాలి. తర్వాత దేవుని తీర్పుకు
గురి అవ్వాలి. వాళ్ళపై తీర్పు చెబుతాడు. 28అందువల్ల,
అనేకుల పాప పరిహారం కోసం క్రీస్తు ఒకసారి మాత్రమే
తనను తాను బలిగా అర్పించుకున్నాడు. ఆయన రెండ
వసారి ప్రత్యక్ష్యమౌతాడు. పాపం మోయటానికి కాదు
తనకోసం కాచుకొని ఉన్నవాళ్లకు రక్షణ కలిగించటానికి
ప్రత్యక్ష్యమౌతాడు.

10 ధర్మశాస్త్రం రాబోవు మంచి విషయాల
నీడలాంటిది. అది అస్పష్టమైనది. అంటే, ఆ
మంచి విషయాలు అప్పటికింకా రాలేదన్నమాట. ధర్మ
శాస్త్రం ఆదేశించిన విధంగా ప్రజలు దేవుని దగ్గరకు
ప్రతి సంవత్సరం వచ్చి తప్పకుండా ఒకే రకమైన బలులు
అర్పించే వాళ్ళు. కాని ధర్మశాస్త్రం వాళ్ళలో పరిపూర్ణత
కలిగించలేదు. 2అలా చేసినట్లైతే, వాళ్ళు ఆ బలులు
యివ్వటం మాని ఉండేవాళ్ళు. పాపాలు శాశ్వతంగా
పరిహారమై వాళ్ళు పశ్చాత్తాపం చెందవలసిన అవసరం
ఉండేది కాదు.

3కాని దానికి మారుగా ఆ బలులు వాళ్ళు చేసిన
పాపాల్ని ప్రతి సంవత్సరం వాళ్ళకు జ్ఞాపకం చేస్తూ
ఉంటాయి. 4ఎద్దుల రక్తంతో, మేకల రక్తంతో పాప
పరిహారం కలగటమనేది అసంభవం. 5ఆ కారణంగానే,
క్రీస్తు ఈ ప్రపంచంలోకి వచ్చాక దేవునితో ఈ విధంగా
అన్నాడు:

"బలుల్ని, అర్పణల్ని నీవు కోరలేదు కాని,
నేనుండటానికి ఈ శరీరాన్ని సృష్టించావు.
6 జంతువుల్ని కాల్చి అర్పించిన ఆహుతులు
కాని, పాప పరిహారం కోసం యిచ్చిన
బలులు కాని, నీకు ఆనందం కలిగించలేదు.
7 అప్పుడు నేను, 'ఇదిగో దేవా! ఇక్కడ
ఉన్నాను! నన్ను గురించి గ్రంథాల్లో
వ్రాశారు. నేను నీ యిచ్ఛ నెరవేర్చటానికి
వచ్చాను' అని అన్నాను."

కీర్తన 40:6-8

8"బలుల్ని, అర్పణల్ని, జంతువుల్నికాల్చి యిచ్చిన
ఆహుతుల్ని, పాప పరిహారం కోసం యిచ్చిన
ఆహుతుల్ని, నీవు కోరలేదు. అవి నీకు ఆనందం కలి
గించ లేదు" అని మొదట అన్నాడు. కాని, ధర్మశాస్త్రం
ఈ ఆహుతుల్ని యివ్వమని ఆదేశించింది. 9ఆ తర్వాత
క్రీస్తు, "ఇదిగో దేవా! ఇక్కడ ఉన్నాను. నీ యిచ్ఛ
నెరవేర్చటానికి వచ్చాను" అని అన్నాడు. ఆయన
రెండవ దాన్ని నెరవేర్చటానికి మొదటి దాన్ని రద్దు
చేశాడు. 10దైవేచ్ఛ నెరవేర్చటానికి క్రీస్తు తన శరీరాన్ని
బలిగా అర్పించి మనల్ని శాశ్వతంగా పవిత్రం చేశాడు.
ఆయన యిచ్చిన మొదటి బలి, చివరి బలి యిదే.
11ప్రతి యాజకుడు మత సంబంధమైన కర్తవ్యాన్ని
ప్రతి రోజు నెరవేరుస్తూ ఉంటాడు. ఇచ్చిన బలుల్నే
మళ్ళీ మళ్ళీ యిస్తూ ఉంటాడు. ఈ బలులు పాప
పరిహారం చెయ్యలేవు. 12కాని క్రీస్తు మన పాప పరిహా
రార్థం ఒకే ఒక బలి యిచ్చి దేవుని కుడిచేతి వైపు
శాశ్వతంగా కూర్చొండి పొయ్యాడు. 13అప్పటినుండి,
ఆయన శత్రువుల్ని దేవుడు ఆయన పాదపీఠంగా
చెయ్యాలని కాచుకొని ఉన్నాడు. 14ఆయన ఒకే ఒక
అర్పణ చేసి పరిశుద్ధులలో శాశ్వతమైన పరిపూర్ణత
కలిగించాడు.

15ఈ విషయాన్ని గురించి పరిశుద్ధాత్మ మనకు
యిలా ప్రకటిస్తున్నాడు:

16 "ఆ తర్వాత నేను వాళ్ళతో ఈ ఒడంబడిక
చేస్తాను. నా నియమాల్ని వాళ్ళ హృద
యాల్లో ఉంచుతాను. వాటిని వాళ్ళ
మనస్సులపై వ్రాస్తాను."

యిర్మీయా 31:33

17ఆ పరిశుద్ధాత్మ ఇంకా యిలా అన్నాడు:

> "వాళ్ళ పాపాల్ని, దుర్మార్గాల్ని నేను మరిచి
> పోతాను!"
>
> *యిర్మీయా 31:34*

18వాళ్ళ పాపాల్ని దేవుడు క్షమించాడు కాబట్టి,
పాపం కోసం బలుల్ని అర్పించవలసిన అవసరం
తీరి పోయింది.

విశ్వాసాన్ని వదులుకోకండి

19సోదరులారా! యేసు తన రక్తాన్ని అర్పించాడు.
తద్వారా అతి పవిత్ర స్థానానికి వెళ్ళగలమనే విశ్వాసం
మనలో కలిగింది. 20ఆయన శరీరం ఒక తెరగా ఉంది.
దాన్ని తొలగించి మనకోసం సజీవమైన నూతన
మార్గాన్ని వేశాడు. 21అంతే కాక, ఆ ప్రధాన యాజకుడు
మన దేవాలయంపై అధికారిగా పనిచేస్తున్నాడు.
22తప్పు చేసి బాధపడ్తున్న మన హృదయాలపై రక్తం
ప్రోక్షింప బడింది. స్వచ్ఛమైన నీళ్ళతో మన దేహాలు
పరిశుభ్రం చేయబడ్డాయి. ఇప్పుడిక మంచి హృదయా
లతో, సంపూర్ణ విశ్వాసంతో దైవ సన్నిధిని చేరు
కొందాం. 23మనకు వాగ్దానం చేసినవాడు నమ్మదగిన
వాడు. అందువల్ల మనం బహిరంగంగా ప్రకటిస్తున్న
విశ్వాసాన్ని విడువకుండా ధైర్యంతో ఉందాం.
24ప్రేమిస్తూ మంచిపనులు చేస్తూ ఉండమని పర
స్పరం ప్రోత్సాహపరుచుకొందాం. 25సమావేశాలకు
రాకుండా ఉండటం కొందరికి అలవాటు. కాని, మనం
పరస్పరం కలుసుకొంటూ ఉందాం. ముఖ్యంగా ప్రభువు
రానున్నదినం* సమీపిస్తోంది గనుక పరస్పరం
ప్రోత్సాహ పరచుకొంటూ ఉందాం.
26సత్యాన్ని గురించి జ్ఞానం సంపాదించిన తర్వాత
కూడా, మనం కావాలని పాపాలు చేస్తూ ఉంటే, యిక
అర్పించటానికి మన దగ్గర బలి ఎక్కడుంది? 27తీర్పు
జరుగుతుందనే భయము, దేవుని శత్రువుల్ని కాల్చివేసే
మంటలురానున్నాయనే భయము మాత్రమే మిగిలి
పోతాయి. 28మోషే నియమాల్ని ఉల్లంఘించిన వానిపై
యిద్దరు లేక ముగ్గురు చెప్పిన సాక్ష్యాలతో దయ
చూపకుండా మరణ శిక్ష విధించే వాళ్ళు. 29మరి దేవుని
కుమారుణ్ణి కాళ్ళ క్రింద త్రొక్కిన వాణ్ణి, తనను పవిత్రం
చేసిన ఒడంబడిక రక్తాన్ని అపవిత్రంగా పరిగణించే
వాణ్ణి, అనుగ్రహించే ఆత్మను అవమాన పరిచేవాణ్ణి,
యింకెంత కఠినంగా శిక్షించాలో మీరే ఊహించండి.
30"పగ తీర్చుకోవలసిన పని నాది, తిరిగి చెల్లించే
వాణ్ణి నేను" అని అన్నవాడు, "ప్రభువు తన ప్రజలపై
తీర్పు చెపుతాడు"* అని అన్న వాడు ఎవరో మనకు
తెలుసు. 31సజీవంగా ఉన్న దేవుని చేతుల్లో పాపా
త్ములు చిక్కు కోవటమనేది భయానకమైన
విషయము.
32మీరు వెలిగింపబడిన రోజుల్ని జ్ఞాపకం తెచ్చు
కోండి. ఆ రోజుల్లో మీరు ఎన్నో కష్టాలు అనుభ
వించారు. అయినా మీరు వాటిని సహించారు. 33కొన్ని
సార్లు మీరు అవమానాన్ని, హింసను బహిరంగంగా అను
భవించారు. మరికొన్నిసార్లు అవమానాన్ని, హింసను
అనుభవించే వాళ్ల ప్రక్కన నిలుచున్నారు. 34అంతేకాక,
చెరసాలల్లో ఉన్న వాళ్ళ పట్ల మీరు సానుభూతి
చూపించారు. పైగా 'మీ ఆస్తుల్ని' దోచుకొంటుంటే
ఆనందంగా అంగీకరించారు. ఎందు కంటే, మీరు
పొందిన ఆస్తి మీరు పోగొట్టుకొన్న ఆస్తి కన్నా ఉత్తమమై
నదని మీకు తెలుసు. అది శాశ్వతమైనదని కూడా
మీకు తెలుసు.
35అందువల్ల మీ విశ్వాసాన్ని వదులు కోకండి. దానికి
మంచి ప్రతి ఫలం లభిస్తుంది. 36మీరు పట్టుదలతో
ఉండాలి. దైవేచ్ఛ ప్రకారం నడుచు కోవాలి. ఆ తర్వాత
దేవుడు, తాను వాగ్దానం చేసిన దాన్ని ప్రసాదిస్తాడు.
37ఎందుకంటే, త్వరలోనే,

> "వస్తున్నవాడు, వస్తాడు, ఆలస్యం
> చెయ్యడు!
> 38 నీతిమంతులైన నా ప్రజలు నన్ను విశ్వ
> సిస్తూ జీవిస్తారు. కాని వాళ్ళలో ఎవరైనా
> వెనుకంజ వేస్తే నా ఆత్మకు ఆనందం
> కలుగదు."
>
> *హబక్కూకు 2:3-4*

39కాని, మనం వెనుకంజ వేసి నశించిపోయే వాళ్ళ
లాంటి వారం కాదు. గాని విశ్వాసం ద్వారా రక్షించ
బడే వాళ్ళ లాంటివారం.

విశ్వాసము

11 ఆశించినవి తప్పక లభిస్తాయని నమ్మటం,
మనకు కనిపించనివాటిని ఉన్నాయని
నమ్మటం. ఇదే విశ్వాసం. 2మన పూర్వీకుల్లో
యిలాంటి విశ్వాసముంది కనుకనే దేవుడు వాళ్ళను
మెచ్చుకొన్నాడు.
3దేవుడు ఆజ్ఞాపించటం వల్ల ఈ ప్రపంచం సృష్టింప
బడిందని మనము విశ్వశిస్తున్నాము. అంటే, కనిపించని
వాటితో కనిపించేది సృష్టింపబడిందన్న మాట.

ప్రభువు ... దినం బహుశః, ఇది క్రీస్తు రెండవ సారి తిరిగి వస్తాడని సూచిస్తుంది.

ప్రభువు ... చెపుతాడు ద్వితీ. 32:35; ద్వితీ. 32:36; కీర్తన 135:14.

4హేబెలుకు దేవుని పట్ల విశ్వాసముంది గనుకనే
అతడు కయీను అర్పించిన బలికన్నా విలువైన బలిని
దేవునికి అర్పించాడు. హేబెలు అర్పించిన బలిని దేవుడు
మెచ్చుకొని అతణ్ణి నీతిమంతునిగా పరిగణించాడు.
అందుకే హేబెలు మరణించినా అతనిలో ఉన్న విశ్వాసం
ద్వారా యింకా మాట్లాడుతునే ఉన్నాడు.

5హనోకు దేవుణ్ణి విశ్వసించాడు కాబట్టే దేవుడతణ్ణి
సజీవంగా పరలోకానికి తీసుకు వెళ్ళాడు. ఆ కారణంగానే
అతడు ఎవ్వరికీ కనపడలేదు. పరలోకానికి వెళ్ళక
ముందు అతడు దేవుణ్ణి సంతోషపరచినందుకు దేవుడు
అతణ్ణి మెచ్చుకొన్నాడు. 6విశ్వాసం లేకుండా దేవుణ్ణి
ఆనంద పరచటం అసంభవం. దేవుని దగ్గరకు రావాలను
కొన్నవాడు ఆయనున్నాడని, అడిగిన వాళ్ళకు ప్రతి
ఫలం యిస్తాడని విశ్వసించాలి.

7నోవహు దేవుణ్ణి విశ్వసించినందువల్ల దేవుడతనికి,
'ప్రళయం రాబోతున్నది' అని ముందే చెప్పాడు.
అతనిలో భయ భక్తులుండటం వల్ల అతడు దేవుని
మాట విని, తన కుటుంబాన్ని రక్షించటానికి ఒక
ఓడను నిర్మించాడు. అతనిలో ఉన్న విశ్వాసము
ప్రపంచం తప్పు చేసిందని నిరూపించింది. ఆ విశ్వాసం
మూలంగా అతడు నీతిమంతుడయ్యాడు.

8అబ్రాహాములో విశ్వాసముంది కనుక అతడు
దేవుడు చెప్పిన దేశానికి, తానెక్కడికి వెళ్తున్నది తనకు
తెలియక పోయినా విధేయతతో వెళ్ళాడు. ఆ తర్వాత
దేవుడతనికి ఆ దేశాన్ని అతని పేరిట యిచ్చాడు.
9విశ్వాసముంది కనుకనే అతడు దేవుడు చూపిన
దేశంలో ఒక పరదేశీయునిగా నివసించాడు. దేవుడు
వాగ్దానం చేసిన వాటిల్లో తనతో సహా వారసులైన
ఇస్సాకు మరియు యాకోబులతో కలిసి గుడారాల్లో
నివసించాడు. 10దేవుడు తన నమూన ప్రకారం శాశ్వత
మైన పునాదులు వేసి నిర్మించిన పట్టణం కోసం అబ్రా
హాము ఎదురు చూస్తూ ఉండేవాడు.

11శారా వృద్ధురాలు. పైగా గొడ్రాలు. అబ్రాహాం
వృద్ధుడయినా, దేవుడు చేసిన వాగ్దానాన్ని విశ్వసించి
నందువల్ల అబ్రాహాము తండ్రి కాగలిగాడు. 12చని
పోవటానికి సిద్ధంగా ఉన్న అబ్రాహాముకు ఆకాశంలో
ఉన్న నక్షత్రాల్లా, సముద్ర తీరానవుండే యిసుక
రేణువుల్లా లెక్కలేనంత మంది వారసులు కలిగారు.

13వీళ్ళందరు దేవుణ్ణి విశ్వసిస్తూ జీవించి, మరణిం
చారు. దేవుడు వాగ్దానం చేసినవి వాళ్ళకు లభించలేదు.
వాళ్ళు అవి రావటం దూరం నుండి చూసి ఆహ్వా
నించారు. ఈ భూమ్మీద తాము పరదేశీయుల్లా జీవి
స్తున్నట్లు వాళ్ళు అంగీకరించారు. 14వాళ్ళు మాట్లాడిన
తీరు చూస్తే వాళ్ళు తమ స్వదేశానికోసం వెతుకు
తూండేవాళ్ళని అనిపిస్తుంది. 15ఒక వేళ వాళ్ళు తాము
వదిలివచ్చిన దేశాన్ని గురించి ఆలోచిస్తున్నట్లయితే
తమ దేశానికి తిరిగి వెళ్ళే అవకాశం వాళ్ళకు ఉండింది.
16కాని వాళ్ళు యింకా గొప్ప దేశానికి, అంటే పర
లోకానికి వెళ్ళాలని ఆశించారు. అందువల్ల దేవుడు
యితర్లు తనను 'వాళ్ళ దేవుడు' అని పిలిచినందుకు
సిగ్గుపడలేదు. పైగా తన వాళ్ళ కోసం ఒక పట్టణం
నిర్మించాడు.

17-18దేవుడు అబ్రాహామును పరీక్షించినప్పుడు అత
నిలో విశ్వాసముండటంవల్ల ఇస్సాకును బలిగా అర్పించ
టానికి సిద్ధం అయ్యాడు. దేవుడు ఇస్సాకు ద్వారా నీ
వంశం అభివృద్ధి చెందుతుంది* అని యింతకు
పూర్వం వాగ్దానం చేశాడు. అయినా అబ్రాహాము తన
ఏకైక పుత్రుణ్ణి బలిగా అర్పించ బోయాడు. 19దేవుడు
చనిపోయిన వాళ్ళను బ్రతికించగలడని అబ్రాహాముకు
తెలుసు. ఒక విధంగా చూస్తే దేవుడు ఇస్సాకును బ్రతి
కించి అబ్రాహాముకు ఇచ్చాడనే చెప్పకోవచ్చు.

20ఇస్సాకు దేవుణ్ణి విశ్వసించాడు కాబట్టి, యాకో
బును, ఏశావును వాళ్ళ భవిష్యత్తు ప్రకారం
దీవించాడు. 21దేవుణ్ణి విశ్వసించాడు కాబట్టి
యాకోబు, తాను మరణించే ముందు యోసేపు కుమా
రుల్ని దీవించగలిగాడు. అంతే కాక తన చేతి కఱ్ఱపై
వ్రాలి దేవుణ్ణి ప్రార్థించాడు.

22యోసేపు దేవుణ్ణి విశ్వసించాడు కాబట్టి తాను
చనిపోయేముందు ఇశ్రాయేలు ప్రజలు ఈజిప్టు దేశం
నుండి వెళ్ళిపోతారని ముందుగానే చెప్పగలిగాడు. అంతే
కాక, అప్పుడు తన ఎముకల్ని ఏమి చెయ్యాలో
వాళ్ళకు చెప్పాడు. 23మోషే తల్లి తండ్రులకు దేవుని
పట్ల విశ్వాసముంది గనుక, మోషే జన్మించాక అతడు
సాధారణమైన శిశువు కాడని గ్రహించగలిగారు. తద్వారా
వాళ్ళు రాజశాసనానికి భయపడకుండా అతణ్ణి మూడు
నెలల దాకా దాచివుంచారు.

24మోషే దేవుణ్ణి విశ్వసించాడు కాబట్టే, అతడు
పెద్దవాడైన తర్వాత ఫరోకుమార్తె యొక్క కుమా
రునిగా గుర్తింపబడటానికి నిరాకరించాడు. 25పాపం
ద్వారా లభించే సుఖాల్ని కొద్దికాలం అనుభవించటాని
కన్నా దేవుని ప్రజలతో సమానంగా కష్టాలను అను
భవించటానికి అతడు సిద్ధమయ్యాడు. 26అతడు ప్రతి
ఫలం కోసం ఎదురు చూస్తూ ఉండేవాడు కనుక,
ఈజిప్టులోని ఐశ్వర్యానికన్నా క్రీస్తు కొరకు అవమానం
భరించటం ఉత్తమమని భావించాడు. 27మోషే దేవుణ్ణి
విశ్వసించాడు కనుక, అతడు రాజు యొక్క ఆగ్రహానికి
భయపడకుండా ఈజిప్టు దేశాన్ని వదిలి వెళ్ళి
పోయాడు. అదృశ్యంగా ఉన్నవాణ్ణి చూసినట్లు అతడు
భావించటం వల్ల అతని పట్టుదల పెరిగింది. 28అతడు
దేవుణ్ణి విశ్వసించటం మూలంగానే పస్కా పండుగను,
రక్తాన్ని ద్వారాలపై ప్రోక్షించాలనే ఆచారాన్ని నియ
మించాడు. మృత్యు దూత ఇశ్రాయేలు ప్రజల మొదటి

దేవుడు … చెందుతుంది ఆది. 21:12.

సంతానాన్ని తాకరాదని ఈ ఆచారం నియమించాడు.
29దేవుణ్ణి విశ్వసించినందుకే ప్రజలు ఎఱ్ఱ సముద్రంలో
ఏర్పడిన ఆరిన నేల మీద నడిచారు. కాని ఈజిప్టు
దేశస్థులు అలా చెయ్యాలని ప్రయత్నించి సముద్రంలో
మునిగి పొయ్యారు.

30ప్రజలు యెరికో కోట చుట్టు ఏడు రోజులు
విశ్వాసంతో తిరగటం వల్ల ఆ కోట గోడలు పడి
పొయ్యాయి.

31దేవుణ్ణి విశ్వసించటం వల్లనే, వేశ్య అయినటు
వంటి రాహాబు యెహోషువా పంపిన గూఢచారులకు
తన యింట్లో ఆతిథ్యమిచ్చింది. ఆ కారణంగానే, అవి
శ్వాసులతో సహా ఆమె మరణించలేదు.

32ఇంకేం చెప్పమంటారు? గిద్యోనును గురించి,
బారాకు గురించి, సమ్సోను గురించి, యెఫ్తా గురించి,
దావీదు గురించి, సమూయేలును గురించి మరియు
ప్రవక్తల గురించి చెప్పటానికి నాకు వ్యవధి లేదు.
33వీళ్ళు దేవుణ్ణి విశ్వసించటం వల్ల రాజ్యాలు జయిం
చారు. న్యాయాన్ని స్థాపించారు. దేవుడు వాగ్దానం చేసిన
దాన్ని పొందారు. సింహాల నోళ్ళు మూయించారు.
34భయంకరమైన మంటల్ని ఆర్పివేశారు. కత్తి
పోట్లనుండి తమను తాము రక్షించుకొన్నారు. వాళ్ళ
బలహీనత బలంగా మారిపోయింది. వాళ్ళు యుద్ధా
లలో గొప్ప శక్తి కనబరుస్తూ పరదేశసైన్యాలను ఓడిం
చారు. 35దేవుణ్ణి విశ్వసించటం వల్లనే కొందరు స్త్రీలు
చనిపోయిన తమ వాళ్ళను తిరిగి సజీవంగా పొందారు.
కొందరు చావునుండి బ్రతికి వచ్చాక ఉత్తమ జీవితం
గడపాలనే ఉద్దేశ్యముతో చిత్రహింసలనుండి విడుదల
కోరలేదు. 36భక్తిహీనులు వీళ్ళలో కొందర్ని పరిహాసం
చేస్తూ కొరడా దెబ్బలు కొట్టారు. మరి కొందర్ని
సంకెళ్ళతో బంధించి చెరసాలలో వేశారు. 37కొందర్ని
రాళ్ళతో కొట్టారు; రంపంతో కోసారు; కత్తితో పొడిచి
చంపారు. ఆ భక్తులు మేకల చర్మాలను, గొఱ్ఱెల
చర్మాలను ధరించి అనాథలై తిరిగారు. అంతేకాక
హింసను, దుష్ప్రవర్తనను సహించారు. 38ఎడారుల్లో
పర్వత ప్రాంతాల్లో, గుహల్లో, సొరంగాల్లో, నివ
సించారు. ఈ ప్రపంచం వాళ్ళకు తగిందికాదు.

39వాళ్ళ విశ్వాసాన్ని దేవుడు మెచ్చు కొన్నాడు.
కాని దేవుడు వాగ్దానం చేసింది వాళ్ళకు యింకా లభిం
చలేదు. 40దేవుడు మనకివ్వటానికి ఉత్తమమైన దాన్ని
దాచి ఉంచాడు. మనతో కలిసి మాత్రమే వాళ్ళకు
పరిపూర్ణత కలగాలని యిలా చేసాడు.

కుమారులు, క్రమశిక్షణ

12 అందువల్ల మన పక్షాన కూడా ఇందరు
సాక్షులున్నారు గనుక మన దారికి అడ్డం వచ్చిన
వాటన్నిటిని తీసిపారవేద్దాం. మనల్ని అంటుకొం
టున్న పాపాల్ని వదిలించుకొందాం. మనం పరుగెత్త
వలసిన పరుగు పందెంలో పట్టుదలతో పరుగిడుదాం.
2మన దృష్టిని యేసుపై ఉంచుదాం. మనలో విశ్వాసం
పుట్టించిన వాడు, ఆ విశ్వాసంతో పరిపూర్ణత కలుగ
చేయువాడు ఆయనే. తనకు లభింపనున్న ఆనందం
కోసం ఆయన సిలువను భరించాడు. సిలువను భరించి
నప్పుడు కలిగిన అవమానాల్ని ఆయన లెక్క చెయ్య
లేదు. ఇప్పుడాయన దేవుని సింహాసనానికి కుడివైపున
కూర్చొని ఉన్నాడు. 3పాపాత్ములు తనపట్ల కనుబర
చిన ద్వేషాన్ని ఆయన ఏ విధంగా సహించాడో జాగ్రత్తగా
గమనించండి. అప్పుడు మీరు అలిసిపోకుండా, ధైర్యం
కోల్పోకుండా వుంటారు. 4మీరు పాపంతో చేస్తున్న
యుద్ధంలో రక్తం చిందించ వలసిన అవసరం యింత
వరకు కలుగలేదు. 5మిమ్మల్ని కుమారులుగా భావించి
చెప్పిన ప్రోత్సాహకరమైన ఈ సందేశాన్ని పూర్తిగా మరిచి
పోయారు:

> “నా కుమారుడా! ప్రభువు విధించిన
> క్రమశిక్షణను చులకన చెయ్యకు! నీ తప్పు
> ప్రభువు సరిదిద్దినప్పుడు నిరుత్సాహపడకు!
> 6 ఎందుకంటే, ప్రభువు తనను ప్రేమించిన
> వాళ్ళనే శిక్షిస్తాడు. అంతేకాక తన కుమారు
> నిగా అంగీకరించి ప్రతిఒక్కణ్ణి శిక్షిస్తాడు.”
> సామెతలు *3:11-12*

7కష్టాల్ని శిక్షణగా భావించి ఓర్చుకోండి. దేవుడు
మిమ్మల్ని తన కుమారులుగా చూసుకొంటాడు. తండ్రి
నుండి శిక్షణ పొందని కుమారుడెవడున్నాడు? 8మీకు
శిక్షణ లభించక పోతే మీరు దేవుని నిజమైన కుమారులు
కారన్న మాట. ప్రతి ఒక్కడూ క్రమశిక్షణ పొందుతాడు.
9మన తల్లిదండ్రులు మనకు శిక్షణనిచ్చారు. ఆ
కారణంగా వాళ్ళను మనం గౌరవించాము. మరి అలాం
టప్పుడు మన ఆత్మలకు తండ్రి అయిన వానికి
యింకెంత గౌరవమివ్వాలో ఆలోచించండి. 10మన
తండ్రులు, వాళ్ళకు తోచిన విధంగా కొద్దికాలం పాటు
మనకు క్రమశిక్షణ నిచ్చారు. కాని దేవుడు మన మంచి
కోసం, ఆయన పవిత్రతలో మనం భాగం పంచుకోవా
లని మనకు శిక్షణనిచ్చాడు. 11శిక్షణ పొందేటప్పుడు
బాధగానే వుంటుంది. ఆనందంగా ఉండదు. కాని ఆ
తర్వాత శిక్షణ పొందిన వాళ్ళు నీతి, శాంతి అనే ఫలం
పొందుతారు.

12అందువల్ల మీ బలహీనమైన చేతుల్ని, వణకు
తున్న మోకాళ్ళను శక్తివంతం చేసుకోండి. 13మీరు
నడిచే దారుల్ని* సమంగా చేసుకోండి. అప్పుడు ఆ
దారులు కుంటి వాళ్ళకు అటంకం కలిగించటానికి
మారుగా సహాయపడ్తాయి.

దారుల్ని సామెత. 4:26.

హెచ్చరికలు, ఉపదేశాలు

14అందరిపట్ల శాంతి కనబరుస్తూ జీవించటానికి ప్రయత్నించండి. పవిత్రంగా జీవించండి. పవిత్రత లేకుండా ఎవ్వరూ ప్రభువును చూడలేరు. 15ఒక్కరు కూడా దైవానుగ్రహానికి దూరం కాకుండా జాగ్రత్త పడండి. 16వ్యభిచారం చెయ్యకండి. ఒక పూట భోజనంకోసం జ్యేష్ఠపుత్రునిగా తన హక్కుల్ని అమ్మివేసిన ఏశావువలె భక్తిహీనులై జీవించకండి. 17ఏశావు ఆ తర్వాత ఆ ఆశీర్వాదం పొందాలని కోరినప్పుడు దేవుడు నిరాకరించిన విషయం మీకు తెలుసు. అతడు ఆ ఆశీర్వాదాన్ని పొందాలని పశ్చాత్తాపం చెందుతూ కన్నీళ్ళు పెట్టుకొన్నాడు. కాని లాభం కలుగలేదు.

18తాకగల పర్వతం దగ్గరకు మీరు రాలేదు. అగ్ని జ్వాలలతో మండుతున్న పర్వతం దగ్గరకు మీరు రాలేదు. కారు మబ్బులు, చీకటి, తుఫాను క్రమ్ముకొన్న పర్వతం దగ్గరకు మీరు రాలేదు. 19ఆ పర్వతం నుండి బూర ధ్వని, మాట్లాడుతున్న కంఠ ధ్వని వినటానికి రాలేదు. ఆ కంఠం విన్నవాళ్ళు భయపడి వినడానికి నిరాకరించారు. 20ఎందుకంటె, "ఆ పర్వతాన్ని ఒక జంతువు తాకినా ఆ జంతువును రాళ్ళతో కొట్టాలి"* అని ఆ స్వరం ఆజ్ఞాపించింది. ఈ ఆజ్ఞను వాళ్ళు భరించలేక పొయ్యారు. 21ఆ దృశ్యము ఎంత భయంకరంగా ఉందంటే, మోషే 'నేను భయంతో ఒణికి పోతున్నాను'* అని అన్నాడు.

22కాని మీరు సీయోను పర్వతం దగ్గరకు వచ్చారు. ఇదే పరలోకపు యెరూషలేము! సజీవుడైన దేవుని నగరం. ఆనందంతో సమూహమైన వేలకొలది దేవదూతల దగ్గరకు మీరు వచ్చారు. 23మొట్టమొదట జన్మించిన వాళ్ళ సంఘానికి మీరు వచ్చారు. వీళ్ళ పేర్లు పరలోకంలో వ్రాయబడి ఉన్నాయి. మానవుల న్యాయాధిపతియైన దేవుని దగ్గరకు మీరు వచ్చారు. దేవుడు పరిపూర్ణత కలిగించిన నీతిమంతుల ఆత్మల దగ్గరకు మీరు వచ్చారు. 24క్రొత్త ఒడంబడికకు మధ్యవర్తి అయిన యేసు దగ్గరకు మీరు వచ్చారు. హేబేలు రక్తానికన్నా ఉత్తమసందేశాన్నిచ్చే 'ప్రోక్షింపబడే రక్తం' దగ్గరకు మీరు వచ్చారు.

25జాగ్రత్త! మనతో మాట్లాడుతున్న ఆయన్ని నిరాకరించకండి. ఆయన ఇహలోకానికి వచ్చి పలికిన మాటల్ని ఆనాటి వాళ్ళు నిరాకరించారు. తద్వారా ఆయన ఆగ్రహం నుండి తప్పించుకోలేక పొయ్యారు. మరి ఆయన పరలోకంనుండి పలికే మాటల్ని నిరాకరిస్తే ఆయన ఆగ్రహంనుండి ఎలా తప్పించుకొనగలము? 26ఆనాడు ఆయన కంఠం భూకంపం కలిగించింది. కాని యిప్పుడు ఆయన, "నేను భూమినే కాక ఆకాశాన్ని కూడా, మరొక్కసారి కదిలిస్తాను"* అని వాగ్దానం చేసాడు. 27"మరొక్కసారి" అన్న పదాలు, కదిలే వాటిని, అంటే సృష్టింపబడ్డవాటిని నాశనం చేస్తాడని సూచిస్తున్నాయి. కదలనివి అలాగే ఉండిపోతాయి.

28ఎవ్వరూ కదిలించలేని రాజ్యం మనకు లభింపనున్నది కనుక దేవునికి మనము కృతజ్ఞులమై ఉందాం. ఆయన్ని భయ భక్తులతో, ఆయనకు యిష్టమైన విధంగా ఆరాధించుదాము. 29ఎందుకంటే, మన దేవుడు "మండుచున్న అగ్నిలాంటివాడు."*

చివరి మాటలు

13 పరస్పరం సోదరుల్లా జీవించండి. 2తెలియని వాళ్ళకు ఆతిథ్యమివ్వండి. కొందరు యిలా చేసి తమకు తెలియకుండానే దేవదూతలకు ఆతిథ్యమిచ్చారు. 3చెరసాలల్లో ఉన్న వాళ్ళను, మీరు వాళ్ళతో సహా ఉన్నట్లు భావించి జ్ఞాపకంచేసుకోండి. అదేవిధంగా కష్టాలనుభవిస్తున్న వాళ్ళను, మీరు వాళ్ళతో సహా కష్టాలనుభవిస్తున్నట్లు భావించి జ్ఞాపకంచేసుకోండి.

4వివాహాన్ని అందరూ గౌరవించాలి. వివాహ పాన్పును నిష్కళంకంగా ఉంచాలి. వ్యభిచారుల్ని, వివాహితులతో లైంగిక సంబంధాలను పెట్టుకున్న వాళ్ళను దేవుడు శిక్షిస్తాడు. 5ధనాశ లేకుండా జీవితాలు గడపండి. మీ దగ్గరున్న దానితో సంతృప్తి చెందండి. ఎందుకంటే దేవుడు ఈ విధంగా అన్నాడు:

> "నేను నిన్ను ఎన్నటికీ విడువను నిన్నెన్నటికీ ఒంటరివాణ్ణి చెయ్యను."
> *ద్వితీయోపదేశ 31:6*

6అందువల్ల మనం దృఢ విశ్వాసంతో,

> "ప్రభువు నా రక్షకుడు, నాకే భయం లేదు.
> మానవుడు నన్నేమి చెయ్యగలడు?"
> *కీర్తన 118:6-7*

అని అంటున్నాము.

7మీకు దైవ సందేశాన్ని ఉపదేశించిన గురువుల్ని జ్ఞాపకముంచుకోండి. వాళ్ళ జీవిత విధానం వలన కలిగిన మంచిని గమనించండి. వాళ్ళ విశ్వాసాన్ని అనుసరించండి. 8నిన్న, నేడు, నిరంతరం యేసు క్రీస్తు ఒకే విధంగా ఉంటాడు.

9ఎన్నో రాకాల విచిత్రమైన బోధనలు ఉన్నాయి. వాటివల్ల మోసపోకండి. దైవానుగ్రహంతో మన హృద

ఆ … కొట్టాలి నిర్గమ. 19:12-13.

నేను … పోతున్నాను ద్వితీ. 9:19.

నేను … కదిలిస్తాను హగ్గయి 2:6.

మండు … లాంటివాడు ద్వితీ. 4:24.

యాలు శక్తి పొందాలి గాని ఆహారంతో కాదు. ఆహార
నియమాల వల్ల వాళ్ళకు లాభం కలుగదు.
10యూదుల గుడారంలో సేవచేసే యాజకులకు
మన బలిపీఠం మీద బలి ఇచ్చిన దాన్ని తినే అధికారం
లేదు. 11పాపాలకు ప్రాయశ్చిత్తంగా అర్పించటానికి
ప్రధాన యాజకుడు జంతువుల రక్తాన్ని అతి పవిత్ర
స్థానంలోకి తీసుకు వెళ్ళేవాడు. ఆ జంతువుల దేహాల్ని
శిబిరానికి ఆవలి వైపు కాల్చేవాడు. 12మనుష్యుల్ని
తన రక్తంతో పవిత్రం చెయ్యాలని యేసు నగరపు
సింహద్వారానికి ఆవల మరణించాడు. 13అందువల్ల
శిబిరం వెలుపలనున్న ఆయన దగ్గరకు వెళ్ళి ఆయన
అవమానాన్ని పంచుకుందాం. 14మనకు స్థిరమైన
పట్టణం లేదు. కాని మున్ముందు రానున్న పట్టణం
కొరకు ఎదురు చూస్తున్నాము. 15అందువల్లే మనం
యేసు ద్వారా దేవుణ్ణి అన్ని వేళలా స్తుతించుదాం.
మన నోటి ద్వారా కలిగే స్తుతిని ఆయనకు బలిగా
అర్పించి, ఆయన పేరులో ఉన్న కీర్తిని పంచుకుందాం.
16ఇతరులకు ఉపకారం చెయ్యండి. మీకున్న దాన్ని
యితరులతో పంచుకోండి. ఇలాంటి పనులు దేవునికి
చాలా యిష్టం.

17మీ నాయకుల పట్ల విధేయతగా ఉంటూ, వాళ్ళు
చెప్పినట్లు చెయ్యండి. మీ ఆత్మల్ని కాపాడ వలసిన
పని వాళ్ళది. వాళ్ళు దేవుని ముందు లెక్క చెప్పవలసి
వుంటుంది. వాళ్ళకు మీరు విధేయులై వుంటే, వాళ్ళు
తాము చేయవలసిన పనిని ఆనందంగా చేయగలుగు
తారు. అది వాళ్ళకు భారంగా వుండదు. వాళ్ళకు
భారం కలగటం మీకు మంచిది కాదు.

18మా కోసం ప్రార్థించండి. మా అంతరాత్మలు
నిర్మలమైనవనే విశ్వాసం మాకు ఉంది. మేము అన్ని
విధాలా గౌరవప్రదంగా జీవించాలనుకొంటున్నాము.
19నేను ముఖ్యంగా వేడుకునేదేమిటంటే, నేను త్వర
లోనే మిమ్మల్ని కలుసుకోవాలని దేవుణ్ణి ప్రార్థించండి.
20శాంతిని స్థాపించే దేవుడు, గొర్రెల గొప్ప కాపరి
అయిన మన యేసు ప్రభువును తిరిగి బ్రతికించాడు.
ఈ కార్యాన్ని దేవుడు శాశ్వతమైన ఒడంబడిక రక్తం
ద్వారా జరిగించాడు. 21ఆ దేవుడు మీరు ఆయన
యిష్టానుసారం నడుచుకునేటట్లు మీకు కావలసినవి
సమకూర్చు గాక! ఆయన మనలో ఉండి, యేసు
క్రీస్తు ద్వారా తన యిష్టాన్ని నెరవేర్చుగాక! ఆయనకు
చిరకాలం మహిమ కలుగుగాక! ఆమేన్.

22సోదరులారా! నేనీ లేఖను క్లుప్తంగా వ్రాసాను.
ప్రోత్సాహం కలుగ చేసే ఈ సందేశాన్ని సహృదయంతో
చదువమని వేడుకుంటున్నాను. 23మన సోదరుడైన
తిమోతిని విడుదల చేసినట్లు మీకు తెలియ జేస్తు
న్నాను. అతడు నా వద్దకు త్వరలో వస్తే అతనితో
కలిసి మిమ్మల్ని చూడటానికి వస్తాను. 24మీలోవున్న
పెద్దలకు, దేవుని ప్రజలకు వందనాలు తెలుపండి.
ఇటలీ దేశానికి చెందిన విశ్వాసులు మీకు వందనాలు
తెలుపుతున్నారు. 25మీ అందరికి ప్రేమానుగ్రహము
తోడుగా వుండునుగాక!

యాకోబు వ్రాసిన లేఖ

విశ్వాసము, జ్ఞానము

1 దేవునికి, యేసుక్రీస్తు ప్రభువుకు సేవకుడైన
యాకోబునైన నేను, చెదరిపోయి పలు ప్రాంతా
లలో నివసిస్తున్న పన్నెండు గోత్రాల వారికి శుభా
కాంక్షలు తెలుపుతూ వ్రాయునదేమనగా:
2-3నా సోదరులారా! మీకు పరీక్షలు కలిగినప్పుడు
పరమానందంగా భావించండి. విశ్వాసం పరీక్షింప
బడటం వల్ల సహనం కలుగుతుందని మీకు తెలుసు.
4మీరు చేసిన పనిలో పూర్తిగా సహనం చూపండి.
అలా చేస్తే మీరు బాగా అభివృద్ధి చెంది పరిపూర్ణత
పొందుతారు. అప్పుడు మీలో ఏ లోపం ఉండదు.
5మీలో జ్ఞానం లేనివాడు ఉంటే అతడు దేవుణ్ణి అడగాలి.
దేవుడు కోపగించుకోకుండా అందరికీ ధారాళంగా
యిస్తాడు. కనుక మీకు కూడా యిస్తాడు. 6కాని దేవుణ్ణి
అడిగినప్పుడు సంశయించకుండా విశ్వాసంతో అడ
గండి. సంశయించేవాడు గాలికి ఎగిరి కొట్టుకొను సము
ద్రంమీది తరంగంతో సమానము. 7అలాంటి వాడు
ప్రభువు నుండి తనకు ఏదైనా లభిస్తుందని ఆశించ
కూడదు. 8అలాంటివాడు ద్వంద్వాలోచనలు చేస్తూ
అన్ని విషయాల్లో చంచలంగా ఉంటాడు.

ధనము, దరిద్రము

9దీనస్థితిలో ఉన్న సోదరుడు తనకు గొప్ప స్థానం
లభించినందుకు గర్వించాలి. 10ధనవంతుడు తాను
కూడా గడ్డిపువ్వులా రాలిపోవలసిన వాడే కనుక తనకు
దీనస్థితి కలిగినందుకు ఆనందించాలి. 11ఎందుకంటే,
సూర్యుడు ఉదయిస్తాడు. మండుటెండకు గడ్డి ఎండి
పోతుంది. దాని పువ్వులు రాలి దాని అందంచెడి
పోతుంది. అదేవిధంగా ధనవంతుడు తన వ్యాపారం
సాగిస్తుండగానే మరణిస్తాడు.

పరీక్షలు, దుర్బుద్ధులు

12పరీక్షా సమయంలో సహనం కలవాడు ధన్యుడు.
ఆ విధంగా పరీక్షింపబడినవాడు జీవకిరీటాన్ని పొందు
తాడు. అంటే దేవుడు తనను ప్రేమించిన వాళ్ళకు
చేసిన వాగ్దానం అతడు పొందుతాడన్నమాట. 13ఒకడు
శోధింపబడినప్పుడు, దేవుడు నన్ను శోధిస్తున్నాడని
అనకూడదు. ఎందుకంటే దేవుడు చెడు ద్వారా
శోధింపడు. ఆయన ఎవర్నీ శోధించడు. 14దురాశలకు
లోనై ఆశల్లో చిక్కుకు పోయినప్పుడు నీతికి దూరమై
చెడును చెయ్యాలనే బుద్ధి పుడుతుంది. 15దురాశ
గర్భం దాల్చి పాపాన్ని ప్రసవిస్తుంది. ఆ పాపం పండి
మరణాన్ని కంటుంది.
16నా ప్రియమైన సోదరులారా! మోసపోకండి.
17ప్రతి మంచి వరానికి, ప్రతి శ్రేష్టమైన వరానికి పరలోకం
మూలం. వెలుగును సృష్టించిన తండ్రి ఈ వరాలిస్తాడు.
ఆ వరాలిచ్చే తండ్రి మార్పుచెందడు. ఆయన
ఎప్పుడూ ఒకే విధంగా ఉంటాడు. 18దేవుడు తన
సృష్టిలో మనము ప్రథమ ఫలాలుగా ఉండాలని సత్య
వాక్యం ద్వారా మనకు జన్మనివ్వటానికి సంకల్పించాడు.

వినటం, చెయ్యటం

19నా ప్రియమైన సోదరులారా! ఈ విషయాల్ని
తెలుసుకోండి: ప్రతీ మనిషి వినటానికి సిద్ధంగా ఉండాలి.
మాట్లాడే ముందు ఆలోచించాలి. కోపాన్ని అణచు
కోవాలి. 20ఎందుకంటే కోపం ద్వారా దేవుడు ఆశించే
నీతి కలుగదు.
21అందువల్ల దుర్మార్గాన్ని, అవినీతిని పూర్తిగా వదిలి
వెయ్యండి. మీలో నాటుకు పోయిన దైవసందేశాన్ని
విధేయతతో ఆచరించండి. అది మీ ఆత్మల్ని రక్షించ
గలదు.
22దైవసందేశం చెప్పినట్లు చెయ్యండి. దాన్ని విని
కూడా మీరు ఏమీ చెయ్యలేక పోతే మిమ్మల్ని మీరు
మోసపుచ్చుకొన్న వాళ్ళవుతారు. 23-24దైవసందేశం
విని అది చెప్పినట్లు చెయ్యని వాడు అద్దంలో తన
ముఖం చూసుకొని తానేవిధంగా కనిపించాడో వెంటనే
మరిచిపోయే వ్యక్తిలాంటివాడు. 25స్వేచ్ఛను కలిగించే
పరిపూర్ణమైన ధర్మశాస్త్రాన్ని పరిశీలిస్తూ దాని ప్రకారం
జీవించేవాడు క్రియచేస్తున్న వానిగా పరిగణింపబడ
తాడు. అలాంటివాడు విని మరిచిపోయే రకం కాదు.
అతడు చేస్తున్న ప్రతీ కార్యము ఫలించాలని దేవుడు
అతణ్ణి దీవిస్తాడు.
26తానొక విశ్వాసినని తలంచి తన నాలుకకు కళ్ళెం
వేసుకోకపోతె తనను తాను మోసం చేసుకొన్నవాడౌ
తాడు. అతని విశ్వాసం నిష్ప్రయోజనమౌతుంది.
27అనాథుల్ని, వితంతువుల్ని కష్టాల్లో ఆదుకోవటం,

ఈ ప్రపంచంలో ఉన్న చెడువల్ల మలినం కాకుండా
ఉండటము. ఇదే మన తండ్రియైన దేవుడు అంగీకరించే
నిజమైన భక్తి. అదే నిజమైన భక్తి.

పక్షపాతం చూపరాదు

2 నా సోదరులారా! తేజోవంతుడైన మన యేసు
క్రీస్తు ప్రభువును విశ్వసిస్తున్న మీరు పక్షపాతం
చూపకూడదు. 2బంగారు ఉంగరాలు, మంచి దుస్తులు
వేసుకొన్న వాడొకడు, మాసిన దుస్తులు వేసుకొన్న
వాడొకడు మీ సమావేశానికి వస్తారనుకోండి. 3అప్పుడు
మీరు మంచి దుస్తులు వేసుకొన్న వాని పట్ల ప్రత్యేకమైన
శ్రద్ధ కనపరుస్తూ, “రండి! ఈ మంచి స్థానంలో
కూర్చోండి” అని అంటూ పేదవానితో, “నీ వక్కడ
నిలబడు!” అనిగాని “నా కాళ్ళ దగ్గర కూర్చో” అనిగాని
అంటే, 4మీరు వ్యత్యాసము చూపుతున్నట్లే కదా!
దుర్బుద్ధితో తీర్పు చెప్పినట్లే కదా!
5నా ప్రియమైన సోదరులారా! ప్రపంచ దృష్టిలో
పేదవాళ్ళు విశ్వాసంలో ధనికులు కావాలనీ, వాళ్ళు
తన రాజ్యానికి వారసులు కావాలనీ దేవుడు వాళ్ళను
ఎన్నుకోలేదా? తనను ప్రేమించిన వాళ్ళకు రాజ్యాన్ని
స్తానని దేవుడు యింతకు క్రితమె వాగ్దానం చేసాడు.
6మీరు పేదవాళ్ళను అవమానిస్తున్నారు. మిమ్మల్ని
దోచుకొనే వాళ్ళు ధనికులే కదా! వాళ్ళేకదా మిమ్మ
లను న్యాయస్థానానికి ఈడ్చేది? 7మీరు ఎవరికి
చెందారో గౌరవప్రదమైన ఆయన పేరును దూషి
స్తున్నది వాళ్ళే కాదా?
8“నీ పొరుగింటి వాణ్ణి నిన్ను నీవు ప్రేమించు
కొన్నంతగా ప్రేమించు”* అని ధర్మశాస్త్రంలో ఉన్న
ఈ ఆజ్ఞను మీరు నిజంగా పాటిస్తే మీలో సత్ప్రవర్తన
ఉన్నట్లే. 9కాని ఒకవేళ మీరు పక్షపాతం చూపితే పాపం
చేసిన వాళ్ళౌతారు. తద్వారా ధర్మశాస్త్రం ప్రకారం
మీరు నీతిని ఉల్లంఘించిన వాళ్ళౌతారు. 10ఎందుకంటే
ధర్మశాస్త్రంలో ఉన్న నియమాలన్నిటినీ పాటిస్తూ ఒకే
ఒక నియమాన్ని ఉల్లంఘిస్తే అలాంటి వాడు ధర్మ
శాస్త్రాన్నంతా ఉల్లంఘించిన వాడౌతాడు. 11ఎందు
కంటే, “వ్యభిచారం చేయరాదు”* అని అన్నవాడే
“హత్యచేయరాదు” అని కూడా అన్నాడు. మీరు
వ్యభిచారం చేసివుండక పోవచ్చు. కాని హత్య చేసి
ఉంటే! అలాంటప్పుడు మీరు ధర్మశాస్త్రాన్ని ఉల్లం
ఘించినట్లే కదా! 12స్వేచ్ఛను కలిగించే క్రొత్త ధర్మ
శాస్త్రాన్ని బట్టి తీర్పు పొందనున్న వాళ్ళలా ప్రవర్తిం
చండి. అదేవిధంగా మాట్లాడండి. 13దేవుడు తీర్పు
చెప్పేటప్పుడు దయాహీనులపై దయ చూపడు. కాని
దయచూపిన వాళ్ళు తీర్పు చెప్పే సమయంలో
ఆనందిస్తారు.

విశ్వాసము, క్రియ

14నా సోదరులారా! ‘నాకు విశ్వాసం ఉంది’ అని
అన్న వ్యక్తి ఆ విశ్వాసాన్ని క్రియా రూపకంగా చూపక
పోతే అది నిష్ప్రయోజనం. అలాంటి విశ్వాసం అతణ్ణి
రక్షించగలదా? 15ఒక సోదరుడో లేక సోదరియో
కూడూ గుడ్డా లేక బాధపడ్తున్నారనుకోండి. 16అప్పుడు
మీరు అతనితో, “క్షేమంగా వెళ్ళిరా! కడుపునిండా తిని
ఒంటి నిండా దుస్తులు వేసుకో!” అని అంటూ వాళ్ళ
అవసరాలు తీర్చకపోతే దానివల్ల వచ్చిన లాభమేమిటి?
17విశ్వాసంతో పాటు క్రియ లేకపోతే ఆ విశ్వాసం
పూర్తిగా నిష్ప్రయోజనమై పోతుంది.
18కాని, “ఒకనిలో విశ్వాసం ఉండవచ్చు. మరొ
కనిలో క్రియ ఉండవచ్చు!” అని మీరనవచ్చు! అలా
గైతే క్రియలు లేకుండా మీలో ఉన్న విశ్వాసాన్ని
నాకు చూపండి. నేను క్రియారూపకంగా నా విశ్వాసాన్ని
చూపుతాను. 19ఒక్కడే దేవుడున్నాడని మీరు విశ్వసి
స్తారు. మంచిదే. దయ్యాలు కూడా దాన్ని నమ్ము
తాయి. అయినా, దేవుడు తమను శిక్షిస్తాడేమోనని
భయపడ్తూ ఉంటాయి.
20ఓ మూర్ఖుడా! క్రియలు లేని విశ్వాసం వ్యర్థ
మన్న* దానికి నీకు ఋజువు కావాలా? 21మన పూర్వీ
కుడు అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును బలి
పీఠంపై బలిగా యివ్వటానికి సిద్ధమైనందుకు దేవుడ
తణ్ణి, అతడు చేసిన క్రియలను బట్టి నీతిమంతునిగా
పరిగణించలేదా? 22అతనిలో ఉన్న విశ్వాసము క్రియతో
కలిసి పని చెయ్యటం మీరు గమనించారు. అతడు
చేసిన క్రియ అతని విశ్వాసానికి పరిపూర్ణత కలిగించింది.
23“అబ్రాహాము దేవుణ్ణి నమ్మాడు. తద్వారా దేవుడతణ్ణి
నీతిమంతునిగా పరిగణించాడు”* అని లేఖనాల్లో
చెప్పిన విషయం నిజమైంది. దేవుడతణ్ణి తన మిత్రునిగా
పిలిచాడు. 24మానవునిలో ఉన్న విశ్వాసాన్ని బట్టి
మాత్రమే కాకుండా అతడు చేసిన క్రియలను బట్టి
నీతిమంతునిగా పరిగణింపబడటం మీరు చూసారు.
25మరొక ఉదాహరణ రాహాబు. ఆమె గూఢచారు
లకు ఆతిథ్యమిచ్చి వాళ్ళను వేరొక దారిన పంపివేసింది.
ఆమె చేసిన క్రియను బట్టి దేవుడు ఆమెను నీతి
మంతురాలిగా పరిగణించ లేదా?
26ఆత్మలేని శరీరం ఏ విధంగా నిర్జీవమైందో అదే
విధంగా క్రియలేని విశ్వాసము నిర్జీవమైనది.

నీ పొరుగింటి … ప్రేమించు లేవీ. 19:18.

వ్యభిచారం చేయరాదు నిర్గమ. 20:14; ద్వితీ. 5:18.

వ్యర్థము కొన్ని ప్రాచీన వ్రాత ప్రతులలో ‘చనిపోయింది’ అని ఉంది.

అబ్రాహాము … పరిగణించాడు ఆది. 15:6.

నాలుకను మచ్చిక చేసుకొండి

3 నా సోదరులారా! దేవుడు మిగతా వాళ్ళ కన్నా,
బోధించే మనల్ని కఠినంగా శిక్షిస్తాడని మీకు
తెలుసు. కనుక అందరూ బోధకులు కావాలని ఆశించ
కండి. 2మనమంతా ఎన్నో తప్పులు చేస్తుంటాము.
తాను ఆడే మాటల్లో ఏ తప్పూ చేయనివాడు పరి
పూర్ణుడు. అలాంటివాడు కళ్ళెం వేసి తన శరీరాన్ని
అదుపులో పెట్టుకోగలడు. 3చెప్పినట్లు వినాలనే ఉద్దే
శ్యంతో మనం గుఱ్ఱం నోటికి కళ్ళెం వేస్తాం. అలా
చేస్తేనే మనం దాన్ని పూర్తిగా అదుపులో పెట్టుకో
గలము. 4ఓడను ఉదాహరణగా తీసుకొండి. అది చాలా
పెద్దగా ఉంటుంది. బలమైన గాలివల్ల అది నడుస్తుం
టుంది. కాని దాన్ని నావికుడు చిన్న చుక్కానితో
తన యిష్టం వచ్చిన చోటికి తీసుకు వెళ్ళగలడు.
5అదేవిధంగా నాలుక శరీరంలో చిన్న భాగమైనా
గొప్పలు పలుకుతుంది.

చిన్న నిప్పురవ్వ పెద్ద అడవిని ఏ విధంగా కాలు
స్తుందో గమనించండి. 6నాలుక నిప్పులాంటిది. అది
చెడుతో నిండిన ప్రపంచానికి ప్రతినిధిగా మన శరీరంలో
ఉంది. అది మన శరీరంలో ఒక భాగంగా ఉండి శరీ
రమంతా చెడును వ్యాపింపచేస్తుంది. మనిషి యొక్క
జీవితానికే నిప్పంటిస్తుంది. నాలుక ఈ నిప్పును నరకం
నుండి పొందుతుంది. 7మానవుడు అన్ని రకాల జంతు
వుల్ని, పక్షుల్ని, ప్రాకే జీవుల్ని, సముద్రంలోని
ప్రాణుల్ని మచ్చిక చేసుకొంటున్నాడు; ఇదివరకే
మచ్చిక చేసుకొన్నాడు. 8కాని నాలుకను ఎవ్వరూ
మచ్చిక చేసుకోలేదు. అది ప్రాణాంతకమైన విషంతో
కూడుకున్న ఒక అవయవం. అది చాలా చెడ్డది.
విరామం లేకుండా ఉంటుంది. 9మనం, మన నాలుకతో
ప్రభువును, తండ్రిని స్తుతిస్తాము. అదే నాలుకతో దేవుని
పోలికలో సృష్టింపబడిన మానవుణ్ణి శపిస్తాము. 10స్తుతి,
శాపము ఒకే నోటినుండి సంభవిస్తున్నాయి. నా సోదరు
లారా! ఇది తప్పు. 11ఉప్పు నీళ్ళు, మంచి నీళ్ళు ఒకే
ఊట నుండి పారుతున్నాయా? 12నా సోదరులారా!
అంజూరపు చెట్టుకు ఒలీవ పండ్లు, లేక ద్రాక్షతీగకు
అంజూరపు పండ్లు కాస్తాయా? అలాగే ఉప్పు నీటి
ఊట నుండి మంచి నీళ్ళు ఊరవు.

తెలివిగల వాళ్ళు

13జ్ఞానవంతులు, విజ్ఞానవంతులు మీలో ఎవరైనా
ఉన్నారా? అలాగైతే వాళ్ళను సత్ప్రవర్తనతో, విన
యంతో కూడుకొన్న విజ్ఞానంతో సాధించిన కార్యాల
ద్వారా చూపమనండి. 14ఒకవేళ మీ హృదయాల్లో
అసూయతో కూడుకొన్న కోపము, స్వార్థంతో కూడు
కొన్న ఆశ ఉంటే మీలో వివేకముందని ప్రగల్భాలు
చెప్పుకోకండి. అలా చేస్తే నిజాన్ని మరుగు పరచినట్లౌ
తుంది. 15మీలో ఉన్న ఈ జ్ఞానము పరలోకంలో
నుండి దిగి రాలేదు. ఇది భూలోకానికి చెందింది.
ఇందులో ఆధ్యాత్మికత లేదు. ఇది సైతానుకు
చెందింది. 16ఎందుకంటే అసూయ, స్వార్థము, ఎక్కడ
ఉంటాయో అక్కడ అక్రమాలు, అన్ని రకాల చెడు
పద్ధతులు ఉంటాయి. 17కాని పరలోకం నుండి వచ్చిన
జ్ఞానం మొదట పవిత్రమైనది. అది శాంతిని ప్రేమిస్తుంది,
సాధుగుణం, వినయం, సంపూర్ణమైన దయ, మంచి
ఫలాలు, నిష్పక్షపాతం, యధార్థత కలిగియుంటుంది.
18శాంతి స్థాపకులు శాంతిని విత్తి నీతి అనే పంటను
కోస్తారు.

దేవుణ్ణి శరణు కోరండి

4 మీలో మీకు యుద్ధాలు, పోట్లాటలు ఎందుకు
జరుగుతున్నాయి? మీ ఆంతర్యంలోని ఆశలు
మీలో యుద్ధం చేయటం వల్లనే గదా యివి జరగటం?
2మీరు కోరుతారు. అది లభించదు. దాని కోసం మీరు
చంపటానికి కూడా సిద్ధమౌతారు. మీలో అసూయ
కలుగుతుంది. అయినా మీ కోరిక తీర్చుకోలేరు. మీరు
పోట్లాడుతారు. యుద్ధం చేస్తారు. కాని మీరు దేవుణ్ణి
అడగరు కనుక మీ కోరిక తీరదు. 3మీరు దురుద్దేశ్యంతో
అడుగుతారు. కనుక మీరు అడిగినా మీకు లభించదు.
మీరు అడిగేది మీ సుఖాలకు ఖర్చు పెట్టాలని
అడుగుతారు. 4నమ్మక ద్రోహులారా! ప్రపంచంతో
స్నేహం చేస్తే దేవుణ్ణి ద్వేషించినట్లని మీకు తెలియదా?
ప్రపంచంతో స్నేహం చెయ్యాలను కొన్నవాడు
దేవునికి శత్రువు అవుతాడు. 5లేఖనాల్లో ఈ విషయం
వృధాగా వ్రాసారనుకుంటున్నారా? "ఆయన మన
కిచ్చిన ఆత్మను* మనం ఆయన కోసం మాత్రమే
వాడాలని చూస్తుంటాడు." 6దేవుడు మనపై ఎంతో
అనుగ్రహం చూపుతున్నాడు. అందువల్ల లేఖనాల్లో,
"దేవుడు అహంకారం కలవాళ్ళను ద్వేషిస్తాడు. వినయం
కలవాళ్ళను కనికరిస్తాడు"* అని వ్రాయబడింది.

7అందువల్ల దేవుని పట్ల విధేయతతో ఉండండి.
సైతాన్ను ఎదిరించండి. అప్పుడు ఆ సైతాను మీ
నుండి పారిపోతాడు. 8దేవుణ్ణి మీరు సమీపిస్తే దేవుడు
మిమ్మల్ని సమీపిస్తాడు. పాపాత్ములారా! మీ పాపాలు
కడుక్కోండి. చంచలమైన మనస్సుగల ప్రజలారా! మీ
హృదయాల్ని పవిత్రం చేసుకోండి. 9విచారించండి,
దుఃఖించండి, శోకించండి. మీ నవ్వును దుఃఖంగా
మార్చుకోండి. మీ ఆనందాన్ని విషాదంగా మార్చు
కోండి. 10ప్రభువు సమక్షంలో మీరు తగ్గింపు కలవారుగా
ఉండండి. అప్పుడు ఆయన మిమ్మల్ని పైకిలేపుతాడు.
11సోదరులారా! పరస్పరం దూషించుకోకండి. తన
సోదరుల్ని దూషించిన వాడు, లేక సోదరునిపై తీర్పు

ఆత్మ పరిశుద్ధాత్మ.

దేవుడు … కనికరిస్తాడు సామెత 3:34.

చెప్పినవాడు, ధర్మశాస్త్రాన్ని దూషించిన వానిగా పరి
గణింపబడతాడు. మీరు అలా చేస్తే ధర్మశాస్త్రాన్ని ఆచ
రించటానికి మారుగా, న్యాయాధిపతివలె ఆ ధర్మ
శాస్త్రంపై తీర్పు చెపుతున్నారన్న మాట. 12ధర్మశాస్త్రా
న్నిచ్చిన వాడును, న్యాయాధిపతియు ఆయనే. రక్షించ
గలవాడు, నాశనం చెయ్యగలవాడు ఆయనే. మరి
యితర్లపై తీర్పు చెప్పటానికి నీవెవరు?

ప్రగల్భాలు చెప్పుకోకండి

13వినండి! “ఈ రోజో లేక రేపో మేము ఈ పట్ట
ణానికో లేక ఆ పట్టణానికో వెళ్ళి అక్కడ ఒక సంవత్సరం
గడిపి వ్యాపారం చేసి డబ్బు గడిస్తాము” అని మీరంటూ
ఉంటారు. 14అంతెందుకు, రేపేమి జరుగబోతుందో
మీకు తెలియదు. మీరు కొంతసేపు కనిపించి ఆ
తర్వాత మాయమైపోయే పొగమంచు లాంటి వాళ్ళు.
15మీరు దానికి మారుగా, “ప్రభువు అనుగ్రహిస్తే మేము
జీవించి యిదీ అదీ చేస్తాము” అని అనాలి. 16మీరు
గర్వంగా ప్రగల్భాలు పలుకుతూ ఉంటారు. అలా ప్రగ
ల్భాలు పలకటం తప్పు. 17అందువల్ల మంచి చెయ్య
టానికి నేర్చుకొన్నవాడు మంచి పనినే చెయ్యాలి.
అలా చెయ్యకపోవటం పాపం అవుతుంది.

ధనికులకు హెచ్చరిక

5 ధనికులారా! వినండి. మీకు కష్టాలు కలుగనున్నవి.
కనుక దుఃఖించండి. శోకిస్తూ కేకలు వేయండి.
2మీ ధనం చెడిపోతుంది. మీ దుస్తులకు చెదలు
పడ్డాయి. 3మీ దగ్గరున్న వెండి బంగారాలకు త్రుప్పు
పడుతుంది. వాటి త్రుప్పు మీకు వ్యతిరేకంగా సాక్ష్యం
చెప్పి మీ శరీరాల్ని నిప్పులా కాల్చి వేస్తుంది. చివరి
దినాలకు మీరు ధనాన్ని దాచుకొన్నారు. 4మీ పొలాల్ని
సాగు చేసిన పనివాళ్ళకు మీరు కూలి యివ్వలేదు.
వాళ్ళు ఏడుస్తూ మీపై ఫిర్యాదు చేస్తున్నారు. ఆ కూలి
వాళ్ళ ఏడ్పులు సర్వశక్తి సంపన్నుడైన ప్రభువు చెవిలో
పడ్డాయి. 5మీరు ఐశ్వర్యంతో విలాసాలు చేసుకొంటూ
ఈ ప్రపంచంలో జీవించారు. మీరు మీ హృదయాల్ని
కొవ్వెక్క చేసి చివరి రోజు వధింపబడటానికి సిద్ధపరుస్తు
న్నారు. 6తప్పు చేయని వాళ్ళపై మీరు శిక్ష విధించారు.
వాళ్ళను చంపారు. అయినా వాళ్ళు మిమ్మల్ని
ఎదిరించటం లేదు.

సహనము

7అందువల్ల సోదరులారా! ప్రభువు వచ్చే వరకు
సహనంతో ఉండండి. రైతు పొలం నుండి వచ్చే
విలువైన పంటకోసం ఏ విధంగా కాచుకొని ఉంటాడో
గమనించండి. అతడు, తొలకరి కడవరి వర్షం దాకా
సహనంతో కాచుకొని ఉంటాడు. 8ప్రభువు రానున్న
సమయం సమీపిస్తోంది. కనుక ధైర్యం చెడకుండా
సహనంతో ఉండండి. 9సోదరులారా! ఒకరి మీద ఒకరు
చాడీలు చెప్పుకోకండి. అలా చేస్తే దేవుడు మిమ్మల్ని
శిక్షిస్తాడు. ఆ న్యాయాధిపతి మీ తలుపు ముందు నిలుచు
న్నాడు.
10సోదరులారా! ప్రభువు పక్షాన మాట్లాడిన ప్రవక్తలు
కష్టాలు అనుభవించారు. వాళ్ళలో సహనం ఉంది.
వాళ్ళను ఆదర్శంగా తీసుకోండి. 11కష్టాలు అనుభవించి
కూడా విశ్వాసంతో ఉన్న వాళ్ళను మనము ధన్యులుగా
భావిస్తాము. యోబు సహనాన్ని గురించి మీరు
విన్నారు. ప్రభువు చేసిన దాన్ని చూసారు. ప్రభువులో
దయా దాక్షిణ్యాలు సంపూర్ణంగా ఉన్నాయి. 12నా
సోదరులారా! అన్నిటికన్నా ముఖ్యమైన దేమిటంటే,
పరలోకం పేరిట గాని, భూమి పేరిట గాని, మరేదానిపై
గాని ఒట్టు పెట్టుకోకండి. మీరు “ఔను” అని
అనాలనుకొంటె “ఔను” అనండి. “కాదు” అని
అనాలనుకొంటె “కాదు” అని అనండి. అలా చేస్తే
దేవుడు మిమ్మల్ని శిక్షించడు.
13మీలో ఎవరైనా కష్టాల్లో ఉంటే అలాంటి వాడు
ప్రార్థించాలి. ఆనందంగా ఉన్నవాడు దేవుణ్ణి స్తుతిస్తూ
పాటలు పాడాలి. 14అనారోగ్యంగా ఉన్నవాడు సంఘ
పెద్దల్ని పిలవాలి. ఆ పెద్దలు వచ్చి, ప్రార్థించి ప్రభువు
పేరిట అతనికి నూనె రాయాలి. 15విశ్వాసంతో చేసిన
ప్రార్థన ఆ రోగికి ఆరోగ్యం కలుగచేస్తుంది. ప్రభువు
అతనికి ఆరోగ్యం కలుగచేస్తాడు. పాపం చేసి ఉంటె
అతన్ని క్షమిస్తాడు. 16అందువల్ల చేసిన తప్పుల్ని పర
స్పరం ఒప్పుకోండి. ఒకరికొకరు ప్రార్థించండి.
తద్వారా ఆరోగ్యం చేకూరుతుంది. నీతిమంతుని
ప్రార్థన బహు బలముగలది. కనుక ఎంతో మేలు చేయ
గలదు. 17ఏలీయా మనలాంటి మనిషే. ఒకప్పుడు
వర్షాలు కురియరాదని అతడు ఆసక్తితో ప్రార్థించాడు.
మూడున్నర సంవత్సరాల దాకా వర్షాలు కురియలేదు.
18ఆ తర్వాత మళ్ళీ ప్రార్థించాడు. ఆకాశం నుండి
వర్షాలు కురిసాయి. భూమి నుండి పంటలు పండాయి.
19నా సోదరులారా! మీలో ఎవరైనా నీతిమార్గానికి
దూరంగా పోయిన వాణ్ణి వెనక్కు పిలుచుకు వస్తే
యిది గమనించండి. 20పాపిని వాని తప్పు మార్గం
నుండి మళ్లించినవాడు అతని ఆత్మను పాపాలన్నిటి
నుండి రక్షించిన వాడౌతాడు. అదీగాక అతన్ని చావు
నుండి తప్పించిన వాడౌతాడు.

పేతురు వ్రాసిన మొదటి లేఖ

1 చెదరిపోయి పొంతు, గలతీయ, కప్పదొకియ,
ఆసియ, బితూనియ, ప్రాంతాలలో పరదేశీయు
లుగా నివసిస్తున్న వాళ్ళకు, యేసు క్రీస్తు అపొస్తలుడైన
పేతురు వ్రాయునదేమనగా, ప్రియులారా! మీరు
దేవునిచే ఎన్నుకోబడ్డ వాళ్ళు. మీకు ఆయన అను
గ్రహము, శాంతి సమృద్ధిగా లభించాలని కోరుతున్నాను.
2మీరు యేసు క్రీస్తుకు విధేయులై ఉండాలని, ఆయన
రక్తం చేత ప్రోక్షింపబడాలని, తండ్రి అయినటువంటి
దేవుడు మిమ్మల్ని తన దివ్యజ్ఞానంతో ఎన్నుకున్నాడు;
పరిశుద్ధాత్మ మిమ్మల్ని పవిత్రం చేసాడు.

సజీవమైన ఆశాభావం

3మన ప్రభువైన యేసు క్రీస్తుకు తండ్రి అయినటు
వంటి దేవుణ్ణి స్తుతించుదాం. ఆయనకు మనపై అను
గ్రహం ఉండటం వల్ల యేసు క్రీస్తును బ్రతికించి మనకు
క్రొత్త జీవితాన్ని యిచ్చాడు. అంతేకాక మనలో సజీవ
మైన ఆశాభావాన్ని కలిగించాడు. 4నాశనంకాని, మచ్చ
లేని, తరగని వారసత్వం పొందటానికి ఆశించండి.
దేవుడు మీకోసం దాన్ని పరలోకంలో దాచి ఉంచాడు.
5చివరి దశలో మనకు వ్యక్తం కావటానికి రక్షణ సిద్ధంగా
ఉంది. మీలో విశ్వాసం ఉండటంవల్ల, అది లభించే
వరకూ మీకు దైవశక్తి రక్షణ కలిగిస్తుంది. 6కొంతకాలం
సంభవించిన అనేక రకాల కష్టాల్ని అనుభవించవలసి
వచ్చినప్పుడు మీరు అనుభవించారు. దానికి ఆనందిం
చండి. 7మీ విశ్వాసం యధార్థమైనదని రుజువగుటకు
ఈ శ్రమలు మీకొచ్చాయి. బంగారం నిప్పుచేత కాల్చ
బడి శుద్ధి అయినా, చివరికది నాశనం కాక తప్పదు.
మీ విశ్వాసం బంగారం కంటే విలువైనదిగా యుండి
యేసు క్రీస్తు వచ్చినప్పుడు ప్రశంస, మహిమ, ఘనత
పొంద తగినదిగా వుంటుంది.

8మీరాయన్ని చూడలేదు. అయినా ప్రేమిస్తు
న్నారు. ప్రస్తుతం చూడటం లేదు. అయినా విశ్వసిస్తు
న్నారు. వ్యక్తం చేయలేని దివ్యమైన ఆనందం మీలో
నిండిపోయింది. 9ఎందుకంటే ఏ ఉద్దేశ్యంతో మీరు
విశ్వసిస్తున్నారో ఆ ఉద్దేశ్యం నెర వేరుతోంది. మీ
ఆత్మలకు రక్షణ లభిస్తోంది.

10ఈ రక్షణ విషయంలో, ప్రవక్తలు మీకోసం
రాబోవు కృపను గురించి మాట్లాడుతూ అతిజాగ్రత్తతో
తీవ్రంగా పరిశోధించారు. 11వాళ్ళలో ఉన్న క్రీస్తు ఆత్మ
క్రీస్తు బాధల్ని గురించి, ఆ తర్వాత ఆయన పొందనున్న
మహిమను గురించి వాళ్ళకు ముందుగానే తెలియ
జేసాడు. ఆ ఆత్మ సూచించిన కాలాన్ని, పరిస్థితుల్ని
తెలుసుకోవటానికి వాళ్ళు ప్రయత్నం చేసారు. 12తమ
లాభం కోసం కాకుండా మీకు సేవ చేయాలని ఇలా
చేసారు. ఈ విషయం దేవుడు వాళ్ళకు తెలియ
చేసాడు. పరలోకం నుండి దేవుడు పంపిన పరిశుద్ధాత్మ
ద్వారా, సువార్తను బోధించిన వాళ్ళు మీకు వాటిని
గురించి తెలిపారు. వాటిని గురించి తెలుసుకోవాలని
దేవదూతలు కూడా ఎదురు చూస్తున్నారు.

పవిత్రంగా జీవించండి

13అందుచేత కార్యసిద్ధికోసం మీ మనసుల్ని సిద్ధం
చేసికొంటూ మిమ్మల్ని అదుపులో పెట్టుకోండి.
యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీ కందివ్వబోయే
అనుగ్రహంపై సంపూర్ణమైన ఆశాభావంతో ఉండండి.
14మీరు అజ్ఞానంతో జీవించినప్పుడు దురాశలకు లోనై
జీవించారు. ఇప్పుడావిధంగా జీవించకుండా చిన్న పిల్లల
వలె విధేయతతో జీవించండి. 15మిమ్మల్ని పిలిచిన
వాడు ఏ విధంగా పవిత్రుడో అదేవిధంగా మీరు కూడా
పవిత్రమైన కార్యాలను చేస్తూ పవిత్రంగా జీవించండి.
16ఎందుకంటే ధర్మశాస్త్రంలో, “నేను పవిత్రుణ్ణి; కనుక
మీరు కూడా పవిత్రంగా ఉండండి”* అని వ్రాయబడి
ఉంది.

17పక్షపాతము చూపకుండా ఒక వ్యక్తి చేసిన కార్యా
లను బట్టి తీర్పు చెప్పే దేవుణ్ణి మీరు ‘తండ్రీ’ అని
పిలుస్తారు కనుక మీరు భయ భక్తులతో పరదేశీయు
లుగా మీ జీవితాలను గడపండి. 18ఎందుకంటే, మీ
పూర్వీకులు వంశపారంపర్యంగా మీ కందించిన వ్యర్థ
జీవితం నుండి మీకు విడుదల కలుగలేదు. నశించి
పోయే వెండి, బంగారం వంటి వస్తువుల వల్లనూ కలుగ
లేదు. ఈ విషయం మీకు తెలుసు. 19ఏ లోపమూ,
మచ్చాలేని గొఱ్ఱెపిల్లయైన క్రీస్తు యొక్క అమూల్య
మైన రక్తం ద్వారా మీకు విముక్తి కలిగింది. 20ఈ
ప్రపంచానికి పునాది వేయకముందే దేవుడు క్రీస్తును

నేను … ఉండండి లేవీ. 11:44-45; 19:2; 20:7.

ఎన్నుకున్నాడు. కాని మీకోసం ఈ చివరి రోజుల్లో
ఆయనన్ను వ్యక్తం చేసాడు. [21]ఆయన కారణంగా మీరు
దేవుణ్ణి విశ్వసిస్తున్నారు. ఆయన్ని బ్రతికించి మహిమ
గలవానిగా చేసాడు. తద్వారా మీకు దేవుని పట్ల
విశ్వాసము, ఆశ కలిగాయి.
[22]సత్యాన్ని విధేయతతో ఆచరించటం వల్ల మీ
జీవితాలు పవిత్రమయ్యాయి. తద్వారా మీ సోదరుల
పట్ల మీకు నిజమైన ప్రేమ కలిగింది. పరస్పరం హృద
యపూర్వకంగా* చిరకాలం ప్రేమించుకుంటూ
ఉండండి. [23]నశించిపోయే సంతానంగా మీరు తిరిగి
పుట్టలేదు, గాని నశించని సంతానంగా సజీవమైన దేవుని
వాక్యం ద్వారా తిరిగి పుట్టారు. [24]ఎందుకంటే,

“మానవులు గడ్డిపోచల్లాంటి వాళ్ళు వాళ్ళ
కీర్తి గడ్డిపువ్వు లాంటిది గడ్డి ఎండిపోతుంది,
పువ్వు రాలిపోతుంది,
[25] కాని, ప్రభువు సందేశం చిరకాలం నిలిచి
పోతుంది.”

యెషయా 40:6-8

మీకు ప్రకటింపబడిన సందేశం యిదే!

2 అందువలన మీరు దుష్టత్వమంతటినీ, మోస
మంతటినీ, వేషధారణను, అసూయను మరియు
ప్రతివిధమైన దూషణను మీ నుండి తీసివేయండి.
[2]అప్పుడే జన్మించిన శిశువులు పాలకోసం తహతహలా
డినట్లు, మీరు కూడా దేవుని వాక్యమను పరిశుద్ధ
పాల కోసం తహతహలాడండి. ఆ పాల వల్ల మీరు
ఆత్మీయంగా రక్షణలో ఎదుగుతారు. [3]ప్రభువు మంచి
వాడని అనుభవ పూర్వకంగా మీరు తెలిసికొన్నారు.

సజీవమైన రాయి

[4]మీరు సజీవమైన రాయియగు ప్రభువు వద్దకు
రండి. మానవులు ఈ సజీవమైన రాయిని తృణీకరిం
చారు. కాని, దేవుడు ఆయన్ని అమూల్యంగా పరిగణించి
ఎన్నుకొన్నాడు. [5]మీరు కూడా సజీవమైన రాళ్ళుగా
ఆత్మీయమైన మందిర నిర్మాణంలో కట్టబడు
చున్నారు. యేసు క్రీస్తు ద్వారా దేవునికి ఆత్మీయ
బలుల్ని అర్పించడానికి మీరు పవిత్ర యాజకులుగా
ఎన్నుకోబడ్డారు. [6]ఎందుకంటే, ధర్మశాస్త్రంలో ఈ విష
యాన్ని గురించి ఈ విధంగా వ్రాసారు:

“అదిగో చూడు! సీయోనులో ఒక రాయి
స్థాపించాను! పునాది రాయిగా ఎన్నుకున్న
అమూల్యమైన రాయి అది. ఆయన్ని
నమ్మిన వానికెవ్వనికీ అవమానం ఎన్నటికీ
కలుగదు!”

యెషయా 28:16

[7]ఇప్పుడు నమ్మిన మీకు అది అమూల్యమైన రాయి.
కాని నమ్మని వాళ్ళకు:

“ఇల్లు కట్టేవాళ్ళు నిషేధించిన రాయి
మూలకు తలరాయి అయింది.”

కీర్తన 118:22

[8]మరొక చోట యిలా వ్రాయబడి ఉంది:

“ఈ రాయి, మానవులు తొట్రుపడేటట్లుచే
స్తుంది ఈ బండ వాళ్ళను క్రింద పడ
వేస్తుంది.”

యెషయా 8:14

దైవసందేశాన్ని నిరాకరించిన వాళ్ళు తొట్రు పడతారు.
వాళ్ళు దానికని నిర్ణయించబడ్డారు.
[9]కాని, మీరు దేవుడు ఎన్నుకున్నప్రజలు, మీరు
రాజవంశానికి చెందిన యాజకులు, మీరు పవిత్రమైన
జనాంగము, మీరు దేవునికి సన్నిహితమైన ప్రజలు.
తన ఘనతను గూర్చి చెప్పటానికి దేవుడు మిమ్మల్ని
ఎన్నుకున్నాడు. అంధకారం నుండి అద్భుతమైన తన
వెలుగులోకి రమ్మని ఆయన మిమ్మల్ని పిలిచాడు.
[10]పూర్వం మీరు దేవుని ప్రజ కాదు. ఇప్పుడు మీరు
దేవుని ప్రజ. పూర్వం మీకు దైవానుగ్రహం లభించ
లేదు. కాని యిప్పుడు లభించింది.
[11]ప్రియమైన సోదరులారా! ఈ ప్రపంచంలో మీరు
పరదేశీయుల్లా, యాత్రికుల్లా, జీవిస్తున్నారు. మీ
ఆత్మలతో పోరాడుతున్న శారీరక వాంఛల్ని వదిలి
వేయమని మిమ్మల్ని వేడుకుంటున్నాను. [12]యూదు
లుకాని వాళ్ళ మధ్య నివసిస్తున్న మీరు మంచి నడవడిక
గలిగి జీవించాలి. ఎందుకంటే, ‘దుర్మార్గులని’ మిమ్మల్ని
నిందిస్తున్న వాళ్ళు మీ మంచి నడవడికను చూసి
దేవుడు తీర్పు చెప్పనున్న రోజు ఆయన మహిమను
బట్టి ఆయన్ని స్తుతిస్తారు.

పరిపాలకుల పట్ల, అధికారుల పట్ల వినయం

[13]మీరు ప్రభువు కోసం అధికారుల పట్ల విధేయ
తతో ఉండండి. అది సర్వాధికారమున్న చక్రవర్తికా
నివ్వండి, [14]లేక, ఆ చక్రవర్తి నియమించిన రాజ్యాధికా
రులు కానివ్వండి. చక్రవర్తి ఈ రాజ్యాధికారుల్ని తప్పు
చేసిన వాళ్ళను శిక్షించటానికి, ఒప్పు చేసిన వాళ్ళను
మెచ్చుకోవటానికి పంపించాడు. [15]మీరు మంచి పనులు
చేసి, అవివేకంగా మాట్లాడే మూర్ఖుల నోళ్ళను కట్టి

హృదయపూర్వకంగా కొన్ని ప్రాచీన ప్రతులలో పవిత్ర హృదయంతో అని ఉంది.

వేయాలని దేవుని కోరిక. [16]స్వేచ్ఛగా జీవించండి.
కాని ఈ స్వేచ్ఛను మీ దుష్ట స్వభావాన్ని కప్పిపుచ్చ
టానికి ఉపయోగించకండి. దేవుని సేవకులవలె జీవిం
చండి. [17]అందర్నీ గౌరవించండి. తోటి విశ్వాసులైన
సోదరులను ప్రేమించండి. దేవునికి భయపడండి.
రాజును గౌరవించండి. [18]బానిసలారా! తమ యజమా
నులను, వాళ్ళు దయాదాక్షిణ్యాలతో మంచిగా ప్రవ
ర్తించే యజమానులు కానివ్వండి, లేక దౌర్జన్యంతో
ప్రవర్తించే యజమానులు కానివ్వండి పూర్తిగా గౌర
విస్తూ విధేయతతో ఉండండి. [19]ఎందుకంటే, తనకు
అన్యాయంగా సంభవిస్తున్న బాధల్ని, దేవుణ్ణి దృష్టిలో
ఉంచుకొని అనుభవించే వ్యక్తి శ్లాఘనీయుడు. [20]నీవు
చేసిన తప్పులకు దెబ్బలు తిని ఓర్చుకుంటే అందులో
గొప్పేమిటి? కాని మంచి చేసి కూడా బాధల్ని అనుభ
వించి ఓర్చుకుంటే అది దేవుని సాన్నిధ్యంలో శ్లాఘనీయ
మౌతుంది. [21]దేవుడు మిమ్మల్ని పిలిచింది అందు
కోసమే! మీకు ఆదర్శంగా ఉండాలనీ, మీరు తన
అడుగు జాడల్లో నడుచుకోవాలనీ క్రీస్తు మీకోసం
కష్టాలనుభవించాడు.

[22] "ఆయన ఏ పాపం చేయలేదు! ఆయన
మాటల్లో ఏ మోసం కనబడలేదు!"
యెషయా 53:9

[23]వారాయన్ని అవమానించినప్పుడు ఎదురుతిరిగి
మాట్లాడలేదు. కష్టాలను అనుభవించవలసి వచ్చిన
ప్పుడు ఆయన ఎదురు తిరగలేదు. దానికి మారుగా,
న్యాయంగా తీర్పు చెప్పే ఆ దేవునికి తనను తాను
అర్పించుకున్నాడు. [24]ఆయన మన పాపాలను సిలు
వపై భరించాడు. పాపం చేస్తూ జీవించటం మాను
కున్న మనం నీతిగా జీవించాలని యిలా చేసాడు.
ఆయన దెబ్బల ద్వారా మన రోగాలు మాని
పోయాయి. [25]ఎందుకంటే, ఇదివరలో మీరు దారి
తప్పిన గొర్రెల్లా ప్రవర్తించారు. కాని యిప్పుడు మీరు,
మీ ఆత్మల్ని కాపలా కాచే కాపరి, అధిపతి దగ్గరకు
తిరిగి వచ్చారు.

భార్యాభర్తలు

3 అదే విధంగా భార్యలు తమ భర్తలకు అణిగి ఉండాలి.
అప్పుడు ఒక వేళ ఏ పురుషుడైనా దైవసందేశాను
సారం నడుచుకోక పోతే ఆ సందేశాన్ని గురించి ప్రస్తా
వించకుండానే స్త్రీలు, తమ నడత ద్వారా [2]మీ పవి
త్రతను, భక్తిని వాళ్ళు చూడటం వల్ల మీ భర్తలు
మంచి దారికి రాగలరు. [3]జడ వేసి, బంగారు నగలు
ధరించి, విలువైన దుస్తుల్ని కట్టుకొని శరీరాన్ని
బాహ్యంగా అలంకరించటంకన్నా [4]మీ అంతరాత్మను,
సాత్వికత, శాంతత అనే నశించని గుణాలతో అలంక
రించుకోండి. దేవుడు యిలాంటి అలంకరణకు ఎంతో
విలువనిస్తాడు. [5]దేవుణ్ణి విశ్వసించి పవిత్రంగా జీవించిన
పూర్వకాలపు స్త్రీలు యిలాంటి గుణాలతో అలంకరిం
చుకునేవాళ్ళు. వాళ్ళు తమ భర్తలకు అణిగిమణిగి ఉండే
వాళ్ళు. [6]శారా తన భర్త అబ్రాహాముకు అణిగిమణిగి
ఉండి, అతణ్ణి 'యజమాని' అని పిలిచేది. మీరు కూడా
నీతిగా ప్రవర్తిస్తూ, భయపడకుండా ఉంటే దేవుడు
మిమ్మల్ని శారా కుమార్తెల్లా పరిగణిస్తాడు.
[7]భర్తలు, తమ భార్యలు తమకన్నా శారీరకంగా
తక్కువ శక్తి కలవాళ్ళని గుర్తిస్తూ కాపురం చెయ్యాలి.
మీతో సహా వాళ్ళు కూడా దేవుడు అనుగ్రహించిన
జీవితాన్ని పంచుకుంటున్నారు. కనుక వాళ్ళను మీరు
గౌరవించాలి. అలా చేస్తే మీ ప్రార్థనలకు ఏ ఆటంకము
కలుగదు.

నీతి కోసం బాధలనుభవించటం

[8]చివరకు చెప్పేదేమిటంటే మీరంతా కలిసిమెలిసి
ఉంటూ దయా సానుభూతులతో పరస్పరం సోదరుల
వలె ప్రేమించుకుంటూ, నమ్రతగలవారై జీవించండి.
[9]అపకారం చేసిన వాళ్ళకు అపకారం చెయ్యకండి.
అవమానించిన వాళ్ళను అవమానించకండి. అంత
టితో ఆగక అలాంటి వాళ్ళను దీవించండి. ఎందు
కంటే, దేవుడు తన దీవెనలకు మీరు వారసులు కావాలని
మిమ్మల్ని పిలిచాడు. [10]లేఖనాల్లో ఈ విధంగా వ్రాయ
బడి ఉంది:

"బ్రతకాలని ఇష్టపడే వాడు, మంచిరోజులు
చూడదలచినవాడు, తన నాలుక చెడు
మాటలాడకుండా చూసుకోవాలి. తన
పెదాలు మోసాలు పలుకకుండా కాపాడు
కోవాలి.
[11] చెడు చెయ్యటం మాని, మంచి చెయ్యాలి.
శాంతిని కోరి సాధించాలి.
[12] నీతిమంతులను దేవుడు గమనిస్తూ
ఉంటాడు. వాళ్ళ ప్రార్థనల్ని శ్రద్ధతో వింటూ
ఉంటాడు. కాని దుష్టుల విషయంలో
ముఖం త్రిప్పుకుంటాడు."
కీర్తన 34:12-16

[13]ఉత్సాహంతో మంచి చేస్తున్న మీకు ఎవరు హాని
చేస్తారు? [14]కాని ఒకవేళ నీతికోసం మీరు కష్టాలు అను
భవిస్తే మీకు దేవుని దీవెనలు లభిస్తాయి. "వాళ్ళ
బెదిరింపులకు భయపడకండి. ఆందోళన చెందకండి."
[15]క్రీస్తును మీ హృదయ మందిరంలో ప్రతిష్టించండి.
మీ విశ్వాసాన్ని గురించి కారణం అడుగుతూ ఎవరైనా
ప్రశ్నిస్తే, అలాంటి వాళ్ళకు సమాధానమివ్వటానికి
అన్ని వేళలా సిద్ధంగా ఉండండి. [16]కాని మర్యాదగా

గౌరవంతో సమాధాన మివ్వండి. మీ మనస్సును
నిష్కల్మషంగా ఉంచుకోండి. సత్ప్రవర్తనతో క్రీస్తును
అను సరిస్తున్న మిమ్మల్ని అవమానించి దుర్భాషలాడిన
వాళ్ళు స్వయంగా సిగ్గు పడిపోతారు. 17చెడును చేసి
కష్టాలను అనుభవించటం కన్నా మంచి చేసి కష్టాలను
అనుభవించటమే దైవేచ్ఛ. యిదే ఉత్తమం. 18క్రీస్తు
మీ పాపాల నిమిత్తం తన ప్రాణాన్ని ఒకేసారి యిచ్చాడు.
దేవుని సన్నిధికి మిమ్మల్ని తీసుకు రావాలని నీతిమంతు
డైన క్రీస్తు మీ పాపాల నిమిత్తం మరణించాడు.
వాళ్ళాయనకు భౌతిక మరణం కలిగించినా, ఆయన
పరిశుద్ధాత్మ ద్వారా పునర్జీవం పొందాడు. 19పరిశుద్ధాత్మ
ద్వారా చెరలోబడిన ఆత్మల దగ్గరకు వెళ్ళి బోధిం
చాడు. 20గతంలో ఈ ఆత్మలు దేవుని పట్ల అవిధేయ
తతో ప్రవర్తించాయి. నోవహు కాలంలో, నోవహు
ఓడ నిర్మాణాన్ని సాగించినంతకాలం దేవుడు శాంతంగా
కాచుకొని ఉన్నాడు. ఆ తర్వాత కొందరిని మాత్రమే,
అంటే ఓడలో ఉన్న ఎనిమిది మందిని మాత్రమే నీళ్ళ
నుండి రక్షించాడు. 21అదేవిధంగా మీరు బాప్తిస్మము
పొందటం వల్ల దేవుడు మిమ్మల్ని రక్షిస్తాడు. బాప్తిస్మము
పొందటం అంటే శరీరం మీదినుండి మలినాన్ని కడిగి
వేయటం కాదు. దేవుణ్ణి స్వచ్ఛమైన మనస్సునిమ్మని
వేడుకోవడం. ఇది యేసు క్రీస్తు చావు నుండి బ్రతికి
రావటం వల్ల సంభవిస్తోంది.

22ఆయన పరలోకానికి వెళ్ళి దేవుని కుడి చేతి
వైపు కూర్చొని, దేవదూతల మీద, అధికారుల మీద
శక్తుల మీద రాజ్యం చేస్తున్నాడు.

4 క్రీస్తు శారీరకమైన బాధననుభవించాడు గనుక మీరు
కూడా ఆ గుణాన్ని ఆయుధంగా ధరించండి.
2ఎందుకంటే శారీరకమైన బాధననుభవించే వ్యక్తి తన
మిగతా భౌతిక జీవితాన్ని, మానవులు కోరే దురాశల్ని
తీర్చుకోవటానికి ఉపయోగించకుండా దైవేచ్ఛ కోసం
ఉపయోగిస్తాడు. అలాంటి వానికి పాపంతో సంబంధ
ముండదు. 3గతంలో మీరు యూదులుకాని వాళ్ళవలే
పోకిరి చేష్టలు, దురాశకు, త్రాగుడుకు, అల్లరితో
కూడిన ఆటపాటలు, త్రాగుడు విందులకు, చేయతగని
విగ్రహారాధనలకు లోనై జీవించారు. వారి ఇష్టము నెర
వేర్చుచుండుటకు గడచిన కాలమే చాలును. 4కాని
ప్రస్తుతం మీరు వాళ్ళ వలె మితిమీరిన దుష్ప్రవర్తనకు
లోనై వాళ్ళతో సహా పరుగెత్తనందుకు, వాళ్ళు ఆశ్చర్య
పడి మిమ్మల్ని దూషిస్తున్నారు. 5అయితే చనిపోయిన
వాళ్ళ మీద బ్రతికియున్న వాళ్ళ మీద, తీర్పు చెప్పే
ఆ దేవునికి వాళ్ళు సమాధానం చెప్పుకోవలసి
ఉంటుంది. 6ఈ కారణంగానే సువార్త ఇప్పుడు చని
పోయిన వాళ్ళకు కూడా ప్రకటింపబడింది. వాళ్ళు
కూడా ఆధ్యాత్మికంగా జీవించాలని దేవుడు మానవు
లపై తీర్పు చెప్పినట్లు గానే వాళ్ళ మీద కూడా
తీర్పు చెపుతాడు.

7అన్నీ అంతమయ్యే సమయం దగ్గరకు వచ్చింది.
అందువల్ల స్థిరబుద్ధితో, ఆత్మ నిగ్రహంతో ఉండండి.
అప్పుడే మీరు ప్రార్థించ గలుగుతారు. 8అన్నిటికన్నా
ముఖ్యంగా, 'ప్రేమ' పాపాలన్నిటినీ కప్పివేస్తుంది గనుక
పరస్పరం హృదయపూర్వకంగా ప్రేమించుకోండి.
9సణగకుండా, పరస్పరం అతిథి సత్కార్యాలు చేసు
కోండి. 10ప్రతి ఒక్కడూ ఆత్మీయంగా తాను పొందిన
వరాన్ని యితర్ల సేవ చేయటానికి ఉపయోగించాలి.
అనేక రకాలుగా లభించిన ఈ దైవానుగ్రహాన్ని విశ్వా
సంతో ఉపయోగించాలి. 11మాట్లాడాలని అనుకున్న
వాడు దైవసందేశానుసారం మాట్లాడాలి. సేవ చేయ
దలచిన వాడు దేవుడిచ్చిన శక్తిని ఉపయోగించి సేవ
చెయ్యాలి. అలా చేస్తే, శాశ్వతంగా తేజోవంతుడూ,
శక్తివంతుడూ అయినటువంటి దేవుణ్ణి యేసు క్రీస్తు
ద్వారా అన్ని విషయాల్లో స్తుతించినట్లు అవుతుంది.

12నా ప్రియమైన సోదరులారా! మీకు అగ్నిపరీక్ష
జరుగుతోంది. తద్వారా ఏదో జరుగరానిది జరిగినట్లు
ఆశ్చర్యపడకండి. 13క్రీస్తు కష్టాల్లో మీరు పాలు పంచు
కుంటున్నందుకు ఆనందించండి. అలా చేస్తే ఆయన
మహిమ వ్యక్తమైనప్పుడు మీరు చాలా ఆనందిస్తారు.
14ఒకవేళ క్రీస్తు పేరు కారణంగా మీకు అవమానం
కలిగితే, మీరు ధన్యులు. అంటే దేవుని తేజోవంతమైన
ఆత్మ మీలో ఉన్నాడన్న మాట. 15హత్య చేసి కాని,
దొంగతనం చేసికాని, దుర్మార్గంగా ప్రవర్తించి గాని,
లేక యితర్ల విషయాల్లో జోక్యం కలిగించుకోవటం
వలన కాని, మీరు శిక్షను అనుభవించ కూడదు. 16మీరు
క్రైస్తవులైనందు వలన శిక్షననుభవించ వలసివస్తే సిగ్గు
పడనవసరం లేదు. మీరు క్రైస్తవులైనందుకు దేవుణ్ణి
స్తుతించండి. 17ఎందు కంటే, తీర్పు చెప్పే సమయం
దగ్గరకు వచ్చింది. మొదట దేవుని కుటుంబానికి
చెందిన వాళ్ళ మీద తీర్పు చెప్పబడుతుంది. మరి ఆ
తీర్పు మనతో ప్రారంభమైతే దేవుని సువార్తను నిరాక
రించిన వాళ్ళగతేమౌతుంది? 18లేఖనాల్లో ఈ విధంగా
వ్రాసారు: "నీతిమంతులకే రక్షణ లభించటం కష్టమైతే,
నాస్తికుని గతి, పాపాత్ముని గతి, ఏమౌతుంది?"*
19అందువలన, దైవేచ్ఛ ప్రకారం కష్టాలనుభవించే
వాళ్ళు, విశ్వసింప దగిన సృష్టికర్తకు తమను తాము
అర్పించుకొని సన్మార్గంలో జీవించాలి.

5 మీలో ఉన్న సంఘ పెద్దలకు విజ్ఞప్తి చేయట
మేమనగా, మీలాగే నేను కూడా ఒక పెద్దను.
క్రీస్తు అనుభవించిన బాధల్ని చూసిన వాణ్ణి. దేవుడు
వ్యక్తం చేయనున్న మహిమలో భాగస్తుణ్ణి. 2సంరక్షణలో
ఉన్న దేవుని మందకు కాపరులుగా ఉండి దాన్ని
జాగ్రత్తగా కాపాడండి. కర్తవ్యంగా కాకుండా మీ మన
స్ఫూర్తిగా ఆ కార్యాన్ని చేయండి. దైవేచ్ఛ కూడా

నీతిమంతులకే … ఏమౌతుంది సామెత. 11:31.

అదే! డబ్బుకు ఆశపడి కాకుండా మీ అభీష్టంతో ఆ
కార్యాన్ని చెయ్యండి.
3దేవుడు మీకప్పగించిన వాళ్ళపై అధికారం చూప
కుండా ఆ మందకు ఆదర్శ పురుషులుగ ఉండండి.
4ముఖ్య కాపరి ప్రత్యక్షం అయినప్పుడు ఎన్నటికీ
నశించిపోని వెలుగు కిరీటం మీకు లభిస్తుంది. 5అదే
విధంగా యువకులు పెద్దలకు అణిగిమణిగి ఉండాలి.
వినయమనే వస్త్రాన్ని ధరించి యితర్ల సేవ చెయ్యండి.
ఎందుకంటే లేఖనాల్లో:

> "దేవుడు గర్వంతో ఉన్నవాళ్ళకు వ్యతి
> రేకంగా ఉంటాడు, కాని, వినయంతో ఉన్న
> వాళ్ళకు కృపననుగ్రహిస్తాడు."
>
> *సామెత 3:34*

అని వ్రాయబడి ఉంది. 6అందువల్ల దేవుని బలమైన
చేతి క్రింద వినయంతో ఉండండి. సరియైన సమయం
రాగానే ఆయన మిమ్మల్ని పైకి తెస్తాడు. 7ఆయన
మీ గురించి చింతిస్తాడు. గనుక మీ చింతల్ని ఆయనపై
వదిలివేయండి.
8మీ ఆలోచనల్ని అదుపులో పెట్టుకొని మెలుకు
వతో ఉండండి. మీ శత్రువైనటువంటి సైతాను
సింహంలా గర్జిస్తూ మిమ్మల్ని మ్రింగి వేయాలని మీ
చుట్టూ తిరుగుతూ ఉన్నాడు. 9ఈ ప్రపంచంలో ఉన్న
మీ సోదరులు యిలాంటి కష్టాలే అనుభవిస్తున్నారని
మీకు తెలుసు. గనుక దృఢ విశ్వాసంతో ఉండి ఆ
సైతానుకి ఎదురు తిరగండి. 10దయామయుడైన
దేవుడు, మీరు క్రీస్తులో శాశ్వతమైన తన మహిమను
పంచుకోవాలని మిమ్మల్ని పిలిచాడు.
మీరు కొన్ని కష్టాలనుభవించాక, ఆయన
స్వయంగా మీకు శక్తిని, ధృఢత్వాన్ని యిచ్చి గట్టి
పునాది వేసి మీలో పరిపూర్ణత కలిగిస్తాడు. 11ఆయన
యొక్క అధికారం చిరకాలం ఉండుగాక! ఆమేన్.
12నా సోదరునిగా భావించే విశ్వాసనీయుడైన
సిల్వాను సహాయంతో మీకీ లేఖను పంపుచున్నాను.
మిమ్మల్ని ప్రోత్సాహపరచాలని, ఇది దేవుని నిజమైన
అనుగ్రహమని సాక్ష్యం చెప్పాలని ఉద్దేశించి ఈ లేఖను
వ్రాస్తున్నాను. ఆ అనుగ్రహాన్ని వదులుకోకండి.
13మీతో సహా ఎన్నుకోబడి బబులోనులో ఉన్న
ఆమెయు, నా కుమారునితో సమానమైన మార్కు,
మీకు తమ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 14ప్రేమలో
ఒకళ్ళనొకళ్ళు హృదయాలకు హత్తుకొని శుభాకాంక్షలు
తెలుపుకోండి. క్రీస్తులో నున్న మీ అందరికీ శాంతి
కలుగు గాక!

పేతురు వ్రాసిన రెండవ లేఖ

1 యేసు క్రీస్తు సేవకుడును, అపొస్తలుడునైన
సీమోను పేతురు మన దేవుని యొక్కయు, మన
రక్షకుడైన క్రీస్తు యొక్కయు నీతినిబట్టి మాలాగే
అమూల్యమైన విశ్వాసాన్ని పొందినవాళ్లకు వ్రాస్తున్నది.
2దేవుణ్ణి గురించి, మన ప్రభువైన యేసు క్రీస్తును
గురించి మీరు జ్ఞానం సంపాదించాలి. ఆ జ్ఞానం ద్వారా
మీకు అనుగ్రహం, శాంతి సమృద్ధిగా లభించాలని కోరు
తున్నాను.
3మన దేవుడు తనను గురించి మనలో ఉన్న
జ్ఞానం ద్వారా తన మహిమను, మంచితనాన్ని పంచు
కోవటానికి మనల్ని పిలిచాడు. అంతేకాక రక్షణ,
ఆత్మీయ జీవితానికి కావలసినవాటిని దేవుడు తన శక్తి
ద్వారా మనకిచ్చాడు. 4ఈ విధంగా, అమూల్యమైన
టువంటి గొప్ప వాగ్దానాన్ని మనకోసం చేసాడు. ఆ
వాగ్దానాల సహాయంతో దురాశ వల్ల సంభవించే ఈ
ప్రపంచంలోని పాపాలనుండి తప్పించుకొని, తన
స్వభావంలో మీరు భాగం పంచుకోవాలనే ఉద్దేశ్యంతో
ఇలా చేసాడు.
5అందువల్ల మీలో ఉన్న విశ్వాసానికి తోడుగా మంచి
తనాన్ని కూడా అలవరుచుకోవటానికి అన్ని విధాలా
ప్రయత్నం చెయ్యండి. మంచితనానికి తోడుగా
జ్ఞానాన్ని, 6జ్ఞానానికి తోడుగా ఆత్మనిగ్రహాన్ని, ఆత్మ
నిగ్రహానికి తోడుగా పట్టుదలను, పట్టుదలకు తోడుగా
ఆత్మీయతను, 7ఆత్మీయతకు తోడుగా సోదర
ప్రేమను, సోదర ప్రేమకు తోడుగా అనురాగంతో
నిండిన ప్రేమను అలవరుచుకోండి. 8ఈ గుణాలు
మీలో పెరుగుతూ ఉండాలి. మన ప్రభువైన యేసు
క్రీస్తును గురించిన జ్ఞానం మీలో ఉంది. పై గుణాలు
మీలో ఉంటే ఈ జ్ఞానాన్ని ఫలవంతంగాను, ఉపయోగక
రంగాను చేస్తాయి. 9ఆ గుణాలు లేనివానికి దూరదృష్టి
ఉండదు. అలాంటివాడు గ్రుడ్డివానితో సమానము.
అంటే ఇలాంటి వ్యక్తి, తాను యిదివరలో చేసిన
పాపాల్ని దేవుడు క్షమించాడన్న విషయం మరిచి
పోయాడన్న మాట.
10సోదరులారా! దేవుని పిలుపు, మీ ఎన్నిక ఫలించే
టట్లు యింకా ఎక్కువ శ్రద్ధ వహించండి. ఇవన్నీ
చేస్తూవుంటే మీరేనాటికీ క్రిందపడరు. 11తద్వారా మన
ప్రభువు, రక్షకుడు అయినటువంటి యేసు క్రీస్తు
యొక్క శాశ్వతమైన రాజ్యంలోకి మీకు ఘనస్వాగతం
లభిస్తుంది.
12వీటిని గురించి మీకిదివరకే తెలుసు. ప్రస్తుతం
మీరంగీకరించిన సత్యంలో మీకు దృఢమైన విశ్వాస
ముంది. అయినా ఈ విషయాల్ని గురించి మీకు
ఎప్పుడూ జ్ఞాపకం చేస్తూ ఉంటాను. 13గుడారమనే
ఈ శరీరంలో ప్రాణమున్నంతవరకు, మీకు జ్ఞాపకం
చేయటం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. 14ఎందుకంటే,
మన యేసు క్రీస్తు ప్రభువు ముందే స్పష్టం చేసినట్లు,
నేను త్వరలోనే ఈ దేహాన్ని వదిలివేస్తానని నాకు
తెలుసు.* 15నేను వెళ్ళాక కూడా మీరీ విషయాల్ని
ఎప్పుడూ జ్ఞాపకం పెట్టుకొనేటట్లు నేను అన్ని విధాలా
పాటుపడతాను.

ప్రవచన వాక్యం

16యేసు క్రీస్తు ప్రభువు రాకను గురించి, ఆయన
శక్తిని గురించి తెలివిగా అల్లిన కథల ద్వారా మేము
మీకు చెప్పలేదు. మేము ఆయన గొప్పతనాన్ని కళ్ళారా
చూసాము. 17ఆయన తన తండ్రి అయిన దేవుని
నుండి కీర్తిని, మహిమను పొందుతుండగా, గొప్ప బల
ముగల స్వరము వినిపించింది: “ఈయన నా కుమా
రుడు. ఈయన పట్ల నాకు చాలా ప్రేమ ఉంది.
ఈయన కారణంగా నాకు చాలా ఆనందం కలుగు
తోంది”* అని, 18పవిత్రమైన పర్వతంపై మేము
ఆయనతో ఉన్నప్పుడు పరలోకంనుండి ఈ స్వరం
వినిపించటం మేము స్వయంగా విన్నాము.*
19అందువల్ల, ప్రవక్తలు చెప్పిన సందేశమంటే మాకు
యింకా ఎక్కువ విశ్వాసం కలిగింది. మీరు ఆ సందేశాన్ని
గమనించటం మంచిది. ఆ సందేశం చీకటిలో వెలిగే
వెలుగులాంటిది. సూర్యోదయ మయ్యేవరకూ, వేకువ
చుక్క మీ హృదయాల్లో ఉదయించే వరకూ ఆ
వెలుగును మీరు గమనిస్తూ ఉండాలి. 20అన్నిటి కన్నా
ముఖ్యంగా మీరు తెలుసుకోవలసినది ఏమిటంటే, ప్రవ

వచనము 14 యోహాను 21:18-19.

ఈయన … కలుగుతోంది మత్తయి 17:5, మార్కు 9:7; లూకా 9:35.

వచనము 18 మత్తయి 17:1-9.

చనాల్లో వ్రాయ బడిన విషయాలు, ప్రవక్తలు తమ
వ్యక్తిగత అభిప్రాయాలతో వ్రాయలేదు. 21ఎందుకంటే,
'ప్రవచనం' మానవులు తమ యిష్ట ప్రకారం పలికింది
కాదు. పవిత్రాత్మచే ప్రేరేపణ పొంది వాళ్ళు దేవుణ్ణుండి
సందేశాన్ని పలికారు.

దుర్బోధకులు

2 కాని పూర్వం ప్రజల మధ్య దొంగ ప్రవక్తలు
కూడా ఉండేవాళ్ళు. అదే విధంగా మీ మధ్యకూడా
దుర్బోధకులు ఉంటారు. వాళ్ళు నాశనానికి దారితీసే
సిద్ధాంతాల్ని రహస్యంగా ప్రవేశపెడుతూ, తమను కొన్న
ప్రభువును కూడా కాదంటారు. తద్వారా తమను తాము
నాశనం చేసుకుంటారు. ఇది త్వరలోనే జరుగుతుంది.
2అవమానకరమైన వాళ్ళ పద్ధతుల్ని అనేకులు పాటించి
సత్యానికే అపకీర్తి తెస్తారు. 3ఈ దుర్బోధకులు తమలో
ఉన్న అత్యాశలవల్ల తాము సృష్టించిన కథలతో తమ
స్వలాభం కొరకు మిమ్మల్ని ఉపయోగించు కుంటారు.
దేవుడు వాళ్ళకు విధించిన శిక్ష చాలాకాలం నుండి
వాళ్ళకోసం కాచుకుని ఉంది. రానున్న ఆ వినాశనం
ఆగదు.

4దేవుడు పాపం చేసిన దేవదూతల్ని కూడా విడిచి
పెట్టకుండా నరకంలో* వేసాడు. తీర్పు చెప్పే
రోజుదాకా అక్కడ వాళ్ళను అంధకారంలో బంధించి
ఉంచుతాడు. 5దేవుడు పురాతన ప్రపంచంపై సాను
భూతి చూపలేదు. దుర్మార్గులైన ఆనాటి ప్రజలమీదికి
ప్రళయం రప్పించాడు. నీతిని బోధించిన నోవహు,
మిగతా ఏడుగురు తప్ప అందరూ నాశనమై పొయ్యారు.
6దుర్మార్గులకు ఏమి సంభవిస్తుందో చూపడానికి
దేవుడు సొదొమ, గొమొఱ్ఱా పట్టణాలను భస్మం చేసి
వాటిని ఉదాహరణలుగా చూపించాడు. 7కాని దేవుడు
నీతిమంతుడైన లోతును రక్షించాడు. ప్రజలు అరాచ
కంగా, అసభ్యంగా ప్రవర్తిస్తూ ఉండటం వల్ల లోతు
చాలా బాధపడ్తూ ఉండేవాడు. 8ఆ నీతిమంతుడు
దుర్మార్గుల మధ్య ప్రతిరోజూ నివసిస్తూ, వాళ్ళ దుష్ప్ర
వర్తనల్ని చూస్తూ వింటూ ఉండేవాడు. వాళ్ళు చేస్తున్న
దుష్ట పనులు చూసి అతని హృదయం తరుక్కు
పోయేది. 9విశ్వాసుల్ని పాపాలు చేయకుండా చేసి
ఎలా కాపాడుకోవాలో ఆ ప్రభువుకు తెలుసు. తీర్పు
చెప్పే రోజుదాకా దుర్మార్గుల్ని ఎలా శిక్షిస్తూ ఉండాలో
కూడా ఆ ప్రభువుకు తెలుసు.

10అధికారాన్నుల్లంఘిస్తూ, అసహ్యకరమైన ఐహిక
వాంఛల్ని తీర్చుకుంటూ గర్వాంధులై పరలోక నివా
సుల్ని దూషించటానికి భయపడని వాళ్ళ విషయంలో
యిది ముఖ్యంగా నిజమౌతుంది. ఇలాంటి దుర్బోధ
కులు ధైర్యంగా గర్వంతో గొప్పవాళ్ళను దూషిస్తారు.
11వాళ్ళకన్నా బలవంతులు, శక్తివంతులు అయినటు
వంటి దేవదూతలు కూడా ప్రభువు సమక్షంలో ఆ
గొప్పవాళ్ళపై నేరారోపణ చేసి దూషించారు.
12తమకు తెలియని వాటిని ఆ దుర్బోధకులు దూషి
స్తారు. వాళ్ళు అడివి జంతువుల్లాంటి వాళ్ళు. ఇలాంటి
జంతువులు పట్టుకుని చంపబడటానికే పనికి వస్తాయి.
ఆ జంతువుల్లాగే వాళ్ళు కూడా నశించిపోతారు.
13వాళ్ళు చేసిన చెడ్డకార్యాలకు ప్రతి ఫలంగా వాళ్ళకు
హాని కలుగుతుంది. పట్టపగలు శారీరిక వాంఛల్ని తీర్చు
కోవటమే వాళ్ళకు ఆనందం. వాళ్ళు తాము చేసిన
మోసాలకు ఆనందిస్తూ మీతో కలిసి విందులు
చేయటం మీకు అవమానం. అది మీకు తీరని కళంకం.
14వాళ్ళు కళ్ళనిండా కామాన్ని నింపుకొని, పాపం
చేయటం ఎన్నటికీ మానరు. వాళ్ళు మనస్సు స్థిరంలేని
వాళ్ళను అడ్డదారి పట్టిస్తారు. దేవుని శాపానికి గురియైన
వాళ్ళు, డబ్బు లాగటంలో నిపుణులు.

15వాళ్ళు సక్రమ మార్గాన్ని వదిలేసి, దారితప్పి
బిలాము మార్గాన్ని అనుసరిస్తారు. బిలాము, అధర్మంగా
ధనార్జన చేసిన బెయోరు* కుమారుడు. 16కాని ఈ
బిలామును అతడు చేసిన తప్పుకు మాటలురాని ఒక
గాడిద మానవుని గొంతుతో గద్దించి, ఆ ప్రవక్త పిచ్చి
తనాన్ని ఆపింది.

17ఇలాంటి దుర్బోధకులు నీళ్ళు లేని బావుల్లాంటి
వాళ్ళు. తుఫాను గాలికి కొట్టుకొని పోయే మేఘాల్లాంటి
వాళ్ళు. గాఢాంధకారాన్ని దేవుడు వాళ్ళకోసం దాచి
ఉంచాడు. 18ఆ బోధకులు ప్రగల్భాలు పలుకుతూ
ఉంటారు. అంతేకాక, అప్పుడే మోసగాళ్ళ నుండి
తప్పించుకొన్న వ్యక్తుల శారీరక వాంఛల్ని ప్రేరేపించి,
అడ్డదారి పట్టిస్తూ ఉంటారు. 19తాము స్వయంగా
దుర్వ్యసనాలకు బానిసలై ఉండి, యితరులకు స్వేచ్ఛ
కలిగిస్తామని వాగ్దానం చేస్తూ ఉంటారు. తనను జయిం
చిన దానికి మానవుడు బానిసై పోతాడు. 20ప్రపం
చంలో ఉన్న దుర్నీతి నుండి తప్పించు కోవాలంటే,
మన ప్రభువు, రక్షకుడు అయినటువంటి యేసు
క్రీస్తును తెలుసుకోవాలి. వాళ్ళు మళ్ళీ ఆ దుర్నీతిలో
చిక్కుకొని బానిసలైతే యిప్పటి స్థితి మునుపటి స్థితి
కన్నా అధ్వాన్నంగా ఉంటుంది. 21వాళ్ళకందివ్వబడిన
పవిత్ర ఆజ్ఞను తెలుసుకుని వెనక్కి మళ్ళటం కన్నా
ఆ ధర్మ మార్గాన్ని తెలుసుకోకపోయినట్లయితే ఉత్త
మంగా ఉండేది. 22అలా వెనక్కు మళ్ళిన వాళ్ళ విష
యంలో ఈ సామెతలు నిజమౌతాయి: "కుక్క తాను
కక్కిన దాన్ని తిరిగి తింటుంది. దేహాన్ని కడిగిన పంది
బురదలో పొర్లాడటానికి తిరిగి వెళ్తుంది."

నరకంలో కొన్ని ప్రాచీన ప్రతులలో "అంధకారపు సంకెళ్ళలో" అని ఉంది.

బెయోరు కొన్ని గ్రీకు ప్రతుల్లో "బెసోరు" అని వుంది.

3 ప్రియమైన సోదరులారా! ఇది నా రెండవ ఉత్తరం.
కల్మషం లేని మీ హృదయాలను ఉత్తేజపరచాలని
మీకీ రెండు ఉత్తరాలు వ్రాసాను. 2పవిత్రులైన ప్రవక్తలు
చాలాకాలం క్రిందటే చెప్పిన సందేశాలను మన ప్రభువు,
రక్షకుడు అయినటువంటి యేసు క్రీస్తు మీ అపొస్తలుల
ద్వారా యిచ్చిన ఆజ్ఞను మీకు జ్ఞాపకం చెయ్యాలని
నా ఉద్దేశ్యం. 3చివరి రోజుల్లో కొందరు వ్యక్తులు
వచ్చి తమ వాంఛల్ని తీర్చుకుంటూ మిమ్మల్ని ఎగ
తాళి చేస్తారు. ఈ విషయాన్ని మీరు ముఖ్యంగా అర్థం
చేసుకోవాలి: 4“వస్తానని వాగ్దానం చేసాడే, ఎప్పుడు
వస్తాడు? మా పూర్వీకులు మరణించినప్పటి నుండే
కాదు ప్రపంచం సృష్టింపబడినప్పటి నుండీ అన్నీ
సక్రమంగానే నడుస్తున్నాయి” అని వాళ్ళంటారు.
5చాలా కాలం క్రితమే దేవుడు తన మాటతో ఆకాశా
లను, భూమిని సృష్టించాడు. వాళ్ళు ఈ విషయాన్ని
కావాలనే మరిచిపోతారు. ఈ భూమి నీళ్ళనుండి, నీళ్ళ
ద్వారా సృష్టింపబడింది. 6నీళ్ళ కారణంగా ప్రళయం
వచ్చి ఆనాటి ప్రపంచం నాశనమై పోయింది. 7దేవుడు
ఆ మాటతోటే ఈనాటి ఆకాశాన్ని, భూమిని మంట
లతో నాశనం చెయ్యటానికి దాచి ఉంచాడు. తీర్పు
చెప్పే రోజుదాకా, అంటే దైవభక్తి లేనివాళ్ళను నాశనం
చేసే రోజుదాకా దాచి ఉంచుతాడు.

8కాని ప్రియమైన సోదరులారా! ఈ విషయాన్ని
మరచిపోకండి. ప్రభువుకు ఒక రోజు వెయ్యి సంవత్స
రాలుగాను, వెయ్యి సంవత్సరాలు ఒక రోజుగాను
ఉంటాయి.* 9ప్రభువు ఆలస్యం చేస్తున్నాడని
కొందరు అనుకుంటారు. కాని, ఆయన తన వాగ్దానాన్ని
నిలబెట్టుకోవటంలో ఆలస్యం చెయ్యడు. ఎవ్వరూ
నాశనం కాకూడదని, అందరూ మారుమనస్సు పొందా
లని ఆయన ఉద్దేశ్యం. అందుకే ఆయన మీ పట్ల
సహనం వహిస్తున్నాడు. 10కాని ప్రభువు రానున్న దినం
ఒక దొంగలా వస్తుంది. ఆ రోజు ఆకాశాలు గర్జిస్తూ
మాయమైపోతాయి. ఆకాశాల్లో ఉన్నవన్నీ మంటల్లో
కాలి నాశనమై పోతాయి. పృథ్వి, దానిలో ఉన్న సమస్త
వస్తువులూ కాలిపోతాయి. 11అన్నీ ఈ విధంగా
నాశనమైపోతాయి కనుక దేవుని ప్రజలై పవిత్రంగా
జీవించటం ఎంత అవసరమో గ్రహించండి. 12దేవుని
దినం రావాలని మీరు ఎదురు చూస్తున్నారు కనుక ఆ
దినం త్వరలోనే రావాలని మీరు ఆశించాలి. ఆ రోజు
వచ్చి ఆకాశాలను మంటలతో నాశనం చేస్తుంది. ఆ
వేడికి పరమాణువులు కరిగి పోతాయి. 13దేవుడు
వాగ్దానం చేసిన క్రొత్త ఆకాశంలో క్రొత్త భూమిపై
నీతి నివసిస్తుంది. వాటికోసమే మనం ఎదురు
చూస్తున్నాం.

14ప్రియ మిత్రులారా! మీరు వీటికోసం ఎదురు
చూస్తున్నారు గనుక మీలో ఏ దోషమూ, కళంకమూ
లేకుండా ఉండేటట్లు అన్నివిధాల ప్రయత్నించె
య్యండి. శాంతం వహించండి. 15మన ప్రభువు యొక్క
సహనము మనకు రక్షణను యిస్తుందని గ్రహించండి.
దేవుడు యిచ్చిన విజ్ఞానంతో మన ప్రియ మిత్రుడు
పౌలు మీకు ఈ విషయాల్ని గురించి వ్రాసాడు.

16అతడు వ్రాసిన ఉత్తరాలన్నీ యిదేవిధంగా
వ్రాసాడు. వాటన్నిటిలోనూ ఈ విషయాల్ని గురించే
మాట్లాడాడు. అతని ఉత్తరాల్లోని కొన్ని విషయాలు
అర్థం చేసుకోవటానికి కష్టంగా ఉంటాయి. జ్ఞానం
లేనివాళ్ళు, చపల చిత్తం గలవాళ్ళు యితర లేఖనాలపై
తప్పుడు వ్యాఖ్యానం చేసినట్లే దీనిమీద కూడా తప్పుడు
వ్యాఖ్యానం చేస్తారు. ఇలా చేయటం వల్ల వాళ్ళు నాశన
మైపోతారు.

17అందువల్ల ప్రియమైన సోదరులారా! ఇప్పుడీ విష
యాలు మీకు తెలుసు. కనుక జాగ్రత్తగా ఉండండి.
నీతికి విరుద్ధంగా ప్రవర్తించే వ్యక్తుల తప్పుడు మాటలకు
మోసపోకండి. మీలోవున్న స్థిరత్వాన్ని వదులుకోకండి.
18మన ప్రభువు, రక్షకుడు అయినటువంటి యేసు
క్రీస్తు పట్ల మీకున్న కృతజ్ఞతను పెంచుకుంటూ,
ఆయన్ని గురించి జ్ఞానంలో అభివృద్ధి చెందుతూ
ఉండండి. ఆయనకి ఇప్పుడూ, చిరకాలం మహిమ
కలుగుగాక! ఆమేన్.

వచనము 8 కీర్తన. 90:4 చూడండి.

యోహాను వ్రాసిన మొదటి లేఖ

జీవం కలిగించే వాక్యం

1 ఏది మొదటినుండి ఉన్నదో,
దాన్ని మేము విన్నాము
మా కళ్ళారా చూసాము.
చూసి మాచేతుల్తో తాకాము.

అదే జీవం కలిగించే వాక్యం. దాన్ని గురించే మీకు
ప్రకటిస్తున్నాము. 2జీవం కనిపించింది. మేము దాన్ని
చూసాము. చూసినట్టు సాక్ష్యం కూడా చెపుతున్నాము.
ఆ జీవాన్ని గురించి మీకు ప్రకటిస్తున్నాము. ఆ జీవం
తండ్రితో ఉంది. అది మాకు కనిపించింది. 3తండ్రితో
ఆయన కుమారుడైన యేసు క్రీస్తుతో మాకు సహ
వాసం ఉంది కనుక, మీరు కూడా మాతో సహవాసం
చెయ్యాలనే ఉద్దేశ్యంతో మేము చూసినదాన్ని, విన్న
దాన్ని మీకు ప్రకటిస్తున్నాము. 4మన* ఆనందం
సంపూర్ణంగా ఉండాలని యిది మీకు వ్రాస్తున్నాను.

వెలుగులో నడుచుట

5దేవుడు వెలుగైవున్నాడు. ఆయనలో చీకటి ఏ
మాత్రం లేదు. ఈ సందేశాన్ని ఆయన మాకు
చెప్పాడు. దాన్ని మేము మీకు ప్రకటిస్తున్నాం. 6మనకు
ఆయనతో సహవాసముందని అంటూ చీకట్లో నడిస్తే
మనము అసత్యమాడినట్లే కదా! సత్యాన్ని ఆచరిం
చటం మానుకొన్నట్లే కదా! 7దేవుడు వెలుగులో
ఉన్నాడు. కాబట్టి మనం కూడా వెలుగులో నడిస్తే
మన మధ్య సహవాసం ఉంటుంది. దేవుని కుమారుడైన
యేసు క్రీస్తు రక్తం మన పాపాలన్నిటిని కడుగుతుంది.
8మనలో పాపం లేదని అంటే, మనల్ని మనము
మోసం చేసుకొన్న వాళ్ళమౌతాము. సత్యం మనలో
ఉండదు. 9మనం చేసిన పాపాన్ని ఒప్పుకొంటే దేవుడు
సత్యవంతుడు సక్రమంగా న్యాయం జరిగించే వాడు
కనుక మన పాపాల్ని క్షమిస్తాడు. మనలో ఉన్న అవినీతిని
కడిగి వేస్తాడు. 10మనం పాపాలు చెయ్యలేదని అంటే
ఆయన్ని మనం అబద్ధమాడుతున్న వానిగా చేసినట్లౌ
తుంది. ఆయన సందేశానికి మన జీవితాల్లో స్థానం
ఉండదు.

2 బిడ్డలారా! మీరు పాపం చెయ్యకూడదని మీకు
లేఖను వ్రాస్తున్నాను. ఒకవేళ ఎవరైనా పాపం
చేస్తే, మన పక్షాన తండ్రితో మాట్లాడేందుకు న్యాయ
వాది అయిన యేసు క్రీస్తు ఉన్నాడు. 2ఆయన మన
పాప పరిహారార్థం బలి అయ్యాడు. మన పాపాల కోసమే
కాకుండా ప్రపంచంలో ఉన్న వాళ్ళందరి పాపాలకోసం
బలి అయ్యాడు.
3ఆయన ఆజ్ఞల్ని మనం ఆచరిస్తే ఆయన మనకు
తెలుసుననే విశ్వాసం మనలో కలుగుతుంది. 4ఆయన
నాకు తెలుసని అంటూ ఆయన ఆజ్ఞల్ని పాటించని
వాడు అబద్ధాలాడుతున్నాడన్నమాట. అలాంటి
వ్యక్తిలో సత్యం ఉండదు. 5యేసు ఆజ్ఞల్ని పాటించిన
వానిలో దేవుని ప్రేమ సంపూర్ణంగా ఉంటుంది. తద్వారా
మనం ఆయనలో ఉన్నామని తెలుసుకొంటాము.
6యేసులో జీవిస్తున్నానని చెప్పుకొనే వాడు,
ఆయనలా నడుచుకోవాలి.
7ప్రియ మిత్రులారా! నేను మీకోసం క్రొత్త ఆజ్ఞను
వ్రాయటం లేదు. మొదటినుండి మీ దగ్గరవున్న పాత
ఆజ్ఞనే వ్రాస్తున్నాను. మీరు విన్న సందేశమే ఈ పాత
ఆజ్ఞ. 8అయినా, ఆ ఆజ్ఞను ఒక క్రొత్త ఆజ్ఞగా మీకోసం
వ్రాస్తున్నాను. దాని సత్యం అందరిలో కనిపిస్తోంది.
చీకటి గతిస్తోంది. నిజమైన వెలుగు ప్రకాశించటం
మొదలు పెట్టింది. 9తాను వెలుగులో ఉన్నానని చెప్పు
కొంటూ తన సోదరుణ్ణి ద్వేషించేవాడు యింకా అంధ
కారంలో ఉన్నాడన్నమాట. 10సోదరుణ్ణి ప్రేమించే
వాడు వెలుగులో జీవిస్తాడు. అతనిలో ఏ ఆటంక
కారణం ఉండదు. 11కాని సోదరుణ్ణి ద్వేషించేవాడు
అంధకారంలోనే ఉండిపోతాడు. అంటే, ఆ అంధకారం
లోనే తిరుగుతూ ఉంటాడన్నమాట. చీకటి అతణ్ణి
గ్రుడ్డివానిగా చేసాయి కాబట్టి తానెక్కడికి వెళ్తున్నది
అతనికే తెలియదు.

12 బిడ్డలారా! ఆయన పేరిట మీ పాపాలు
క్షమించబడ్డాయి. అందుకే మీకు వ్రాస్తు
న్నాను!
13 వృద్ధులారా! మొదటినుండి ఉన్నవాడెవరో
మీకు తెలుసు! అందుకే మీకు వ్రాస్తు
న్నాను. యువకులారా! మీరు సైతాన్ను

మన కొన్ని గ్రీకు ప్రతులలో 'మీ' అని వున్నది.

గెలిచారు. అందుకే మీకు వ్రాస్తున్నాను!
బిడ్డలారా! తండ్రిని మీరెరుగుదురు.
అందుకే మీకు వ్రాస్తున్నాను.
14 వృద్ధులారా! మొదటి నుండి ఉన్న వాణ్ణి
మీరెరుగుదురు. అందుకే మీకు వ్రాస్తు
న్నాను! యువకులారా! మీలో బలం
ఉంది. దేవుని సందేశం మీలో జీవిస్తోంది.
మీరు సైతానును గెలిచారు. అందుకే మీకు
వ్రాస్తున్నాను.

ప్రపంచాన్ని ప్రేమించకండి

15ప్రపంచాన్ని కాని, ప్రపంచంలో ఉన్నవాటిని కాని
ప్రేమించకండి. అంటే, ప్రపంచాన్ని ప్రేమించే వ్యక్తిలో
తండ్రి ప్రేమ ఉండదన్నమాట.

16 శారీరిక వాంఛలు, కళ్ళలోని దురాశలు,
ఒకడు చేసేదాన్ని బట్టి, కలిగియున్న
దాన్ని బట్టి కలిగే గర్వం.

ఇవి తండ్రికి సంబంధించినవి కావు. ఇవి ప్రపంచానికి
సంబంధించినవి. 17ఈ ప్రపంచము, దానిలో ఉన్న
ఆశలు నశించిపోతాయి. కాని దైవేచ్ఛానుసారం జీవించే
వ్యక్తి శాశ్వతంగా జీవిస్తాడు.

క్రీస్తు విరోధుల విషయంలో జాగ్రత్త

18బిడ్డలారా! ఇది చివరి గడియ. క్రీస్తు విరోధి
రానున్నాడని మీరు విన్నారు. ఇప్పటికే క్రీస్తు విరోధులు
చాలామంది వచ్చారు. తద్వారా యిది చివరి గడియ
అని తెలిసింది. 19క్రీస్తు విరోధులు మన నుండి విడి
పొయ్యారు. నిజానికి, వాళ్ళు మనవాళ్ళు కారు. ఎందు
కంటే వాళ్ళు మనవాళ్ళైనట్లయితే మనతోనే ఉండి
పొయ్యేవాళ్ళు. వాళ్ళు వెళ్ళిపోవటం, వాళ్ళలో
ఎవ్వరూ మనవాళ్ళు కారని తెలుపుతోంది.
20కాని దేవుడు మిమ్మల్ని అభిషేకించాడు. తద్వారా
మీరంతా సత్యాన్నిగురించి తెలుసుకొన్నారు. 21మీకు
సత్యాన్ని గురించి తెలియదని భావించి నేను మీకు
వ్రాస్తున్నాననుకోకండి. సత్యాన్ని గురించి మీకు
తెలుసు. పైగా సత్యం నుండి అసత్యం బయటకు
రాదు.
22అసత్యమాడేవాడెవ్వడు? యేసే క్రీస్తు కాదని
అనేవాడు. అతడే క్రీస్తు విరోధి. అలాంటి వ్యక్తి తండ్రిని,
కుమారుణ్ణి నిరాకరిస్తాడు. 23కుమారుణ్ణి నిరాకరించే
వ్యక్తికి తండ్రి రక్షణ ఉండదు. కుమారుణ్ణి అంగీకరించే
వ్యక్తికి తండ్రి రక్షణ తోడుగా ఉంటుంది.
24మొదట మీరు విన్నవి మీలో ఉండిపోయేటట్లు
చూసుకోండి. అప్పుడే మీరు కుమారునిలో, తండ్రిలో
జీవించగలుగుతారు. 25పైగా ఆయన మనకు నిత్యజీవం
గురించి వాగ్దానం చేసాడు.
26ఇవన్నీ మిమ్మల్ని తప్పుదారి పట్టించటానికి
ప్రయత్నం చేస్తున్నవాళ్లను గురించి వ్రాస్తున్నాను.
27ఇక మీ విషయం అంటారా? దేవుడు మిమ్మల్ని
అభిషేకించాడు. దానివల్ల కలిగిన ఫలం మీలో ఉంది.
మీ కెవ్వరూ బోధించవలసిన అవసరం లేదు. ఆ
అభిషేకం వల్ల మీలో జ్ఞానం కలుగుతుంది. దేవుడు
మీకు నిజంగా అభిషేకమిచ్చాడు. అది అసత్యం కాదు.
ఆయన బోధించిన విధంగా ఆయనలో నివసించండి.

దేవుని సంతానం

28బిడ్డలారా! ఆయన ప్రత్యక్షమైనప్పుడు మనలో
ధైర్యం ఉండేటట్లు, ఆయన సమక్షంలో సిగ్గు పడ
కుండా ఉండేటట్లు ఆయనలో జీవిస్తూ ఉండండి.
29ఆయన నీతిమంతుడని మీకు తెలిసి ఉంటే నీతిని
అనుసరించే ప్రతి ఒక్కడూ ఆయన నుండి జన్మించా
డని మీరు గ్రహిస్తారు.

3 మనం దేవుని సంతానంగా పరిగణింపబడాలని
తండ్రి మనపై ఎంత ప్రేమను కురిపించాడో
చూడండి. అవును; మనం దేవుని సంతానమే.
ప్రపంచం ఆయన్ని తెలుసుకోలేదు కనుక మనల్ని
కూడా తెలుసుకోవటం లేదు. 2ప్రియ మిత్రులారా!
మనం ప్రస్తుతానికి దేవుని సంతానం. ఇకముందు ఏ
విధంగా ఉంటామో దేవుడుమనకింకా తెలియబరచ
లేదు. కాని యేసు తిరిగి వచ్చినప్పుడు ఆయనెలా
ఉంటాడో చూస్తాము. కనుక మనంకూడా ఆయనలాగే
ఉంటామని మనకు తెలుసు. 3ఇలాంటి ఆశాభావాన్ని
ఉంచుకొన్నప్రతిఒక్కడూ ఆయనలా పవిత్రమౌతాడు.
4పాపాలు చేసిన ప్రతి ఒక్కడూ నీతిని ఉల్లంఘించిన
వాడౌతాడు. నిజానికి, పాపమంటేనే ఆజ్ఞను ఉల్లంఘిం
చటం. 5కాని, యేసు పాప పరిహారం చెయ్యటానికి
వచ్చాడని మీకు తెలుసు. ఆయనలో పాపమనేది లేదు.
6ఆయనలో జీవించేవాడెవ్వడూ పాపం చెయ్యడు.
ఆయన్ని చూడని వాడు, ఆయనెవరో తెలియనివాడు
మాత్రమే పాపం చేస్తూ ఉంటాడు.
7బిడ్డలారా! మిమ్మల్నెవరూ మోసం చెయ్య కుండా
జాగ్రత్త పడండి. యేసు నీతిమంతుడు. ఆయనలా
నీతిని పాలించే ప్రతివ్యక్తి నీతిమంతుడు. 8ఆదినుండి
సైతాను పాపాలు చేస్తూ ఉన్నాడు. అందువల్ల పాపం
చేసే ప్రతీవ్యక్తి సైతానుకు
చెందుతాడు. సైతాను చేస్తున్న పనుల్ని నాశనం
చెయ్యటానికే దేవుని కుమారుడు వచ్చాడు.
9దైవేచ్ఛవల్ల జన్మించిన వానిలో దేవుని బీజం
ఉంటుంది. కనుక పాపం చెయ్యడు. అతడు దేవుని
వల్ల జన్మించాడు కనుక పాపం చెయ్యలేడు. 10అదే

విధంగా తన సోదరుణ్ణి ప్రేమించనివాడు దేవుని
సంతానంకాదు. నీతిని పాటించని వాడు దేవుని సంతా
నంకాదు. దీన్నిబట్టి దేవుని సంతానమెవరో, సైతాను
సంతానమెవరో మనంస్పష్టంగా తెలుసుకోగలుగుతాం.

పరస్పరం ప్రేమతో ఉండండి

[11]"పరస్పరం ప్రేమతో ఉండాలి" అనే సందేశాన్ని
మీరు మొదటినుండి విన్నారు.
[12]సైతాను సంబంధియైన కయీను తన సోదరుణ్ణి
హత్య చేసాడు. మీరు అతనిలా ఉండకూడదు. కయీను
తన సోదరుణ్ణి ఎందుకు హత్య చేసాడు? కయీను
దుర్మార్గుడు. అతని సోదరుడు సన్మార్గుడు. [13]ప్రపంచం
మిమ్మల్ని ద్వేషిస్తే ఆశ్చర్యపడకండి.
[14]మనం మన సోదరుల్ని ప్రేమిస్తున్నాము కనుక
మరణం నుండి బ్రతికింపబడ్డాము. ఈ విషయం
మనకు తెలుసు. ప్రేమించనివాడు మరణంలోనే ఉండి
పోతాడు. [15]సోదరుణ్ణి ద్వేషించేవాడు హంతకునితో
సమానము. అలాంటివానికి నిత్య జీవం లభించదని
మీకు తెలుసు. [16]యేసు క్రీస్తు మనకోసం తన ప్రాణా
లర్పించాడు. మనం మన సోదరులకోసం ప్రాణాల్ని
ధారపొయ్యాలి. అప్పుడే 'ప్రేమ' అంటే ఏమిటో మనం
తెలుసుకోగలము.
[17]ఒకని దగ్గర అన్ని సౌకర్యాలు ఉన్నాయనుకోండి.
కాని, అతడు తన సోదరునికి అవసరాలు ఉన్నాయని
తెలిసి కూడా దయ చూపకుండా ఉంటే అతని పట్ల
దేవుని దయ ఎందుకు ఉంటుంది? [18]బిడ్డలారా! మనం
మాటలతో కాక క్రియా రూపంగా, సత్యంతో మన
ప్రేమను వెల్లడి చేద్దాం.
[19-20]మన హృదయాలు మనల్ని గద్దించినప్పుడు,
దేవుడు మన హృదయాలకన్నా గొప్పవాడు. అన్నీ
తెలిసినవాడు కనుక, మనం నోటి మాటలతో కాక
క్రియారూపంగా సత్యంతో ప్రేమను చూపుదాం. అలా
చేస్తే మనం సత్యానికి చెందిన వాళ్ళమని తెలుసు
కొంటాం. పైగా ఆయన సమక్షంలో దేవుడు మన
హృదయాలకన్నా గొప్పవాడని, మన హృదయాలకు
నచ్చ చెప్పగలుగుతాం.
[21]ప్రియమిత్రులారా! మన హృదయాలు మనమీద
నిందారోపణ చేయలేనిచో మనకు ఆయన సమక్షంలో
ధైర్యం ఉంటుంది. [22]దేవుని ఆజ్ఞల్ని పాటిస్తూ ఆయ
నకు ఆనందం కలిగే విధంగా నడుచుకొంటే మనం
అడిగింది మనకు లభిస్తుంది. [23]ఆయన ఆజ్ఞ యిది:
దేవుని కుమారుడైన యేసు క్రీస్తు నామమందు విశ్వాస
ముంచండి. ఆయనాజ్ఞాపించిన విధంగా పరస్పరం
ప్రేమతో ఉండండి. [24]దేవుని ఆజ్ఞల్ని పాటించిన వాళ్ళు
ఆయనలో జీవిస్తారు. ఆయన వాళ్ళలో జీవిస్తాడు.
ఆయన మనకు ఇచ్చిన ఆత్మద్వారా ఆయన మనలో
జీవిస్తున్నాడని తెలుసు కోగలుగుతాం.

ఆత్మల్ని పరిశీలించండి

4 ప్రియమిత్రులారా! అన్ని ఆత్మల్ని నమ్మకండి.
ఆ ఆత్మలు దేవుని నుండి వచ్చాయో అన్న
విషయాన్ని పరిశీలించండి. ఎందుకంటే, మోసం చేసే
ప్రవక్తలు చాలామంది ఈ ప్రపంచంలోకి వచ్చారు.
[2]యేసు క్రీస్తు దేవుని నుండి శరీరంతో వచ్చాడని
అంగీకరించిన ప్రతీ ఆత్మ దేవునికి చెందినదని దేవుని
ఆత్మద్వారా మీరు గ్రహించాలి. [3]యేసును అంగీకరిం
చని ప్రతి ఆత్మ దేవుని నుండి రాలేదన్నమాట.
అలాంటి ఆత్మ క్రీస్తు విరోధికి చెందింది. ఆ ఆత్మలు
రానున్నట్లు మీరు విన్నారు. అవి అప్పుడే
ప్రపంచంలోకి వచ్చాయి.
[4]బిడ్డలారా! మీరు దేవుని సంతానం కనుక వాటిని
జయించగలిగారు. పైగా మీలో ఉన్నవాడు, ఈ ప్రపం
చంలో ఉన్నవాళ్ళకన్నా గొప్పవాడు. [5]క్రీస్తు విరోధులు
ప్రపంచానికి చెందినవాళ్ళు. అందువల్ల వాళ్ళు ప్రపం
చాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతారు. ప్రపంచం
వాళ్ళ మాటలు వింటుంది. [6]మనం దేవునికి చెందిన
వాళ్ళం. అందువల్ల దేవుణ్ణి తెలుసుకొన్నవాడు మన
మాటలు వింటాడు. కాని దేవునికి చెందనివాడు మన
మాటలు వినడు. దీన్నిబట్టి మనము, ఏ ఆత్మ సత్య
మైనదో, ఏ ఆత్మ అసత్య మైనదో తెలుసు
కోగలుగుతాము.

దేవుడు ప్రేమా స్వరూపుడు

[7]ప్రియమిత్రులారా! ప్రేమ దేవుని నుండి వస్తుంది.
కనుక మనం పరస్పరం ప్రేమతో ఉందాం. ప్రేమించే
వ్యక్తి దేవుని వలన జన్మిస్తాడు. అతనికి దేవుడు తెలుసు.
[8]దేవుడు ప్రేమస్వరూపం గలవాడు. ప్రేమలేనివానికి
దేవుడెవరో తెలియదు. [9]మనం కుమారుని ద్వారా
జీవించాలని దేవుడు తన ఒక్కగానొక్క కుమారుణ్ణి
ఈ ప్రపంచంలోకి పంపి తన ప్రేమను మనకు వెల్లడి
చేసాడు. [10]"మనం, ఆయన్ని ప్రేమిస్తున్నందుకు
ఆయన ఈ పని చెయ్యలేదు. ఆయన మనల్ని ప్రేమిస్తు
న్నాడు కనుక, మన ప్రాయశ్చిత్తానికి బలిగా తన
కుమారుణ్ణి పంపాడు." ఇదే ప్రేమ.
[11]ప్రియ మిత్రులారా! దేవుడు మనల్ని యింతగా
ప్రేమించాడు కనుక మనం కూడా పరస్పరం ప్రేమతో
ఉండాలి. [12]దేవుణ్ణి ఎవ్వరూ చూడలేదు. మనం పర
స్పరం ప్రేమతో ఉంటే దేవుడు మనలో నివసిస్తాడు.
ఆయన ప్రేమ మనలో పరిపూర్ణత చెందుతుంది.
[13]ఆయన తన ఆత్మను మనకిచ్చాడు. తద్వారా
మనము ఆయనలో జీవిస్తున్నామని, ఆయన మనలో
జీవిస్తున్నాడని మనం తెలుసుకోగలుగుతున్నాము.
[14]దేవుడు తన కుమారుణ్ణి ప్రపంచాన్ని రక్షించటానికి
పంపాడు. ఆయన్ని మేము చూసాము, కాబట్టి సాక్ష్యం
చెపుతున్నాము. [15]యేసు దేవుని కుమారుడని

అంగీకరించిన వానిలో దేవుడు నివసిస్తాడు దేవునిలో
వాడు నివసిస్తున్నాడు. 16దేవునికి మనపట్ల ప్రేమ
ఉందని మనం నమ్ముతున్నాము. ఆ ప్రేమ మనకు
తెలుసు. దేవుడే ప్రేమ. ప్రేమలో జీవించేవాడు దేవు
నిలో జీవిస్తాడు. దేవుడు అతనిలో జీవిస్తాడు. 17తీర్పు
చెప్పేరోజు మనం ధైర్యంతో ఉండాలని మనమధ్య
నున్న ప్రేమ పరిపూర్ణం చెయ్యబడింది. ఎందుకంటే,
మనమీ ప్రపంచంలో ఆయనవలె జీవిస్తున్నాము.
18ప్రేమలో భయం ఉండదు. పరిపూర్ణతపొందిన ప్రేమ
భయాన్ని పారద్రోలుతుంది. ఎందుకంటే, భయం
శిక్షకు సంబంధించింది. భయపడే వ్యక్తి ప్రేమలో
పరిపూర్ణత పొందలేడు.

19దేవుడు మనల్ని ప్రేమించినందుకు మనం
ఆయన్ని ప్రేమిస్తున్నాము. 20'నేను దేవుణ్ణి ప్రేమిస్తు
న్నాను' అని అంటూ తన సోదరుణ్ణి ద్వేషించే వాడు
అసత్య మాడుతున్నాడన్న మాట. కనిపిస్తున్న సోద
రుణ్ణి ప్రేమించలేనివాడు కనిపించని దేవుణ్ణి ప్రేమించ
లేడు. 21దేవుడు మనకి ఆజ్ఞనిచ్చాడు: నన్ను ప్రేమించే
వాడు తన సోదరుణ్ణి కూడా ప్రేమించాలి.

దేవుని కుమారునిలో విశ్వాసము

5 యేసే క్రీస్తు అని నమ్మిన వాణ్ణి దేవుడు తన
సంతానంగా పరిగణిస్తాడు. తండ్రిని ప్రేమించిన
ప్రతీ ఒక్కడు కుమారుణ్ణి ప్రేమించినట్లుగా పరిగణింప
బడతాడు. 2దేవుణ్ణి ప్రేమిస్తూ ఆయన ఆజ్ఞల్ని పాటిం
చటం వల్ల ఆయన కుమారుణ్ణి ప్రేమిస్తున్నట్లు
మనము తెలుసుకోగలము. 3ఆయన ఆజ్ఞల్ని పాటించి
మనము మన ప్రేమను వెల్లడి చేస్తున్నాము. ఆయన
ఆజ్ఞలు కష్టమైనవి కావు. 4దేవుని కారణంగా జన్మిం
చినవాడు ప్రపంచాన్ని జయిస్తాడు. మనలో ఉన్న
ఈ విశ్వాసం వల్ల మనము ఈ ప్రపంచాన్ని జయించి
విజయం సాధించాము. 5యేసు దేవుని కుమారుడని
విశ్వసించేవాళ్ళే ప్రపంచాన్ని జయిస్తారు.

6యేసు క్రీస్తు నీళ్ళద్వారా, రక్తంద్వారా వచ్చాడు.
ఆయన నీళ్ళద్వారా, మాత్రమే రాలేదు. నీళ్ళద్వారా,
రక్తం ద్వారా కూడా వచ్చాడు. ఆత్మ సత్యవంతుడు.
అందుకే ఆ ఆత్మ సాక్ష్యం చెపుతున్నాడు. 7సాక్ష్యం
చెప్పేవారు ముగ్గురున్నారు. 8ఆత్మ, నీళ్ళు, రక్తం ఈ
ముగ్గురూ ఒకే సాక్ష్యాన్ని చెపుతున్నారు. 9మనము
మనుష్యుల సాక్ష్యం అంగీకరిస్తాము. కాని యిది దేవుని
సాక్ష్యం కనుక యింకా గొప్పది. ఈ సాక్ష్యం తన
కుమారుణ్ణి గురించి యిచ్చింది. 10దేవుని కుమారుని
పట్ల విశ్వాసమున్నవాడు ఈ సాక్ష్యాన్ని నమ్ముతాడు.
దేవుడు తన కుమారుని విషయంలో యిచ్చిన సాక్ష్యం
నమ్మనివాడు దేవుడు అసత్యవంతుడని నిందించిన
వాడౌతాడు. 11ఆ సాక్ష్యం యిది! దేవుడు మనకు
నిత్యజీవం యిచ్చాడు. ఈ జీవము ఆయన కుమారు
నిలో ఉంది. 12కుమారుణ్ణి స్వీకరించిన వానికి ఈ
జీవము లభిస్తుంది. ఆ కుమారుణ్ణి స్వీకరించని వానికి
జీవం లభించదు.

చివరి మాట

13దేవుని కుమారుని పేరులో విశ్వాసం ఉన్న మీకు
నిత్యజీవం లభిస్తుంది. ఈ విషయం మీకు తెలియాలని
యివన్నీ మీకు వ్రాస్తున్నాను. 14దేవుణ్ణి ఆయన
యిష్టానుసారంగా మనము ఏది అడిగినా వింటాడు.
దేవుణ్ణి సమీపించటానికి మనకు హామీ ఉంది. 15మన
మేది అడిగినా వింటాడని మనకు తెలిస్తే మన మడిగింది
మనకు లభించినట్లే కదా!

16మరణం కలిగించే పాపము తన సోదరుడు
చెయ్యటం చూసిన వాడు తన సోదరుని కోసం దేవుణ్ణి
ప్రార్థించాలి. అప్పుడు దేవుడు అతనికి క్రొత్త జీవితం
యిస్తాడు. ఎవరి పాపం మరణానికి దారితీయదో
వాళ్ళను గురించి నేను మాట్లాడుతున్నాను. మరణాన్ని
కలిగించే పాపం విషయంలో ప్రార్థించమని నేను
చెప్పటం లేదు. 17ఏ తప్పు చేసినా పాపమే. కాని
మరణానికి దారితీయని పాపాలు కూడా ఉన్నాయి.
18దేవుని బిడ్డగా జన్మించిన వాడు పాపం చెయ్యడని
మనకు తెలుసు. తన బిడ్డగా జన్మించిన వాణ్ణి దేవుడు
కాపాడుతాడు. సైతాను అతణ్ణి తాకలేడు. 19మనము
దేవుని సంతానమని, ప్రపంచమంతా సైతాను ఆధీ
నంలో ఉందని మనకు తెలుసు.

20దేవుని కుమారుడు వచ్చి నిజమైన వాడెవడో
తెలుసుకొనే జ్ఞానాన్ని మనకు యిచ్చాడు. ఇది మనకు
తెలుసు. మనము నిజమైన వానిలో ఐక్యమై ఉన్నాము.
ఆయన కుమారుడైన యేసు క్రీస్తులో కూడా ఐక్యమై
ఉన్నాము. ఆయనే నిజమైన దేవుడు. ఆయనే నిత్య
జీవం. 21బిడ్డలారా! విగ్రహాలకు దూరంగా ఉండండి.

యోహాను వ్రాసిన రెండవ లేఖ

దేవుడు ఎన్నుకొన్న అమ్మగారికి, ఆమె సంతానానికి,
పెద్దనైన నేను వ్రాస్తున్నది ఏమనగా,
2మీ పట్ల నాకు నిజమైన ప్రేమవుంది. సత్యం
మాలో శాశ్వతంగా ఉంది కాబట్టే, నాకేకాకుండా సత్యం
తెలిసిన వాళ్ళందరికీ మీ పట్ల ప్రేమ ఉంది.
3తండ్రి అయిన దేవుడు, తండ్రి యొక్క కుమారు
డైన యేసు క్రీస్తు మనకు సత్యంతో, ప్రేమతో ఇచ్చిన
కృప, దయ, శాంతి, మనలో ఉండాలని కోరుతున్నాను.
4మీ సంతానంలో కొందరు, తండ్రి ఆజ్ఞాపించి
నట్లు నిజాయితీగా జీవిస్తున్నారని తెలిసి నాకు చాలా
ఆనందం కలిగింది. 5అమ్మా! మొదటినుండి ఉన్న
ఆజ్ఞనే నేను మీకు వ్రాస్తున్నాను. కాని, క్రొత్త ఆజ్ఞను
వ్రాయటం లేదు. మనము పరస్పరం ప్రేమతో ఉండా
లని అంటున్నాను. 6ఆయన ఆజ్ఞల్ని విధేయతతో
పాటించటమే ప్రేమ. మీరు మొదటి నుండి విన్నట్లు,
ప్రేమతో జీవించుమని ఆయన ఆజ్ఞాపించాడు.
7యేసు క్రీస్తు శరీరంతో రాలేదనే మోసగాళ్ళు
చాలామంది ఈ ప్రపంచంలో వ్యాపించారు. వాళ్ళు
మోసగాళ్ళు; క్రీస్తు విరోధులు. 8పని చేయటంవల్ల
లభించే ఫలాన్ని వదులుకోకుండా జాగ్రత్త పడండి.
సంపూర్ణమైన ఫలం లభించేటట్లు చూసుకోండి.
9క్రీస్తు ఉపదేశాన్ని ఉల్లంఘించిన వానిపై దేవుని
అనుగ్రహం ఉండదు. ఆ ఉపదేశానుసారం నడుచుకొనే
వానిపై తండ్రి, కుమారుల అనుగ్రహం ఉంటుంది.
10ఈ ఉపదేశం తమ వెంట తీసుకురాకుండా మీ దగ్గరకు
వచ్చిన వాణ్ణి మీ ఇంట్లోకి రానివ్వకండి. అలాంటి
వాణ్ణి పలుకరించకండి. 11ఎవరైనా అలాంటి వాణ్ణి
పలుకరిస్తే, ఆ పలుకరింపబడినవాడు చేసిన చెడ్డ
పనుల్లో భాగస్తుడౌతాడు.
12నాకింకా ఎన్నో విషయాలు వ్రాయాలని ఉంది.
కాని కాగితాన్ని సిరాను ఉపయోగించటం నాకు యిష్టం
లేదు. నేను మిమ్మల్ని కలిసి ముఖాముఖి మీతో మాట్లా
డటానికి ఎదురు చూస్తున్నాను. అప్పుడు మనకు
సంపూర్ణమైన ఆనందం కలుగుతుంది. 13దేవుడు ఎన్ను
కొన్న మీ సోదరి యొక్క సంతానం,* వాళ్ళ అభి
వందనాలు మీకు తెలుపుతున్నారు.

సంతానం అంటే సంఘానికి చెందిన సభ్యులు.

యోహాను వ్రాసిన మూడవ లేఖ

నా ప్రియ మిత్రుడైన గాయునకు,
పెద్దనైన నాకు నీపట్ల నిజమైన ప్రేమ ఉంది.
2ప్రియ మిత్రమా! నీ ఆత్మ క్షేమంగా ఉన్నట్లు
నీవు ఆరోగ్యంగా ఉండాలని, నీ జీవితం చక్కటి
మార్గాల్లో నడవాలని ప్రార్థిస్తున్నాను. 3కొందరు సోద
రులు వచ్చి నీలో ఉన్న సత్యాన్ని గురించి చెప్పారు.
నీవేవిధంగా సత్యాన్ని అనుసరిస్తున్నావో చెప్పారు. అది
విని నాకు చాలా ఆనందం కలిగింది. 4నా పిల్లలు
సత్యాన్ని అనుసరిస్తూ ఏ విధంగా జీవిస్తున్నారో తెలుసు
కోవటంకన్నా మించిన ఆనందం నాకు మరొకటి
లేదు.

5ప్రియ మిత్రమా! ఆ సోదరులు నీకు పరాయి
వాళ్ళయినా వాళ్ళకోసం నీవు చేస్తున్నది విశ్వాసంతో
చేస్తున్నావు. 6-7నీ ప్రేమను గురించి వాళ్ళు సంఘానికి
చెప్పారు. వాళ్ళు క్రైస్తవులు కానివాళ్ళనుండి సహాయం
కోరక క్రీస్తు పేరు కోసం బయలుదేరారు. నీవు దేవునికి
నచ్చే విధంగా వాళ్ళను సాగనంపి మంచి పని చేసావు.
8సత్యం కోసం మనం కలిసి పని చెయ్యాలంటే,
అలాంటివాళ్ళను ఆదరించాలి.

9నేను సంఘానికి వ్రాసాను. కాని దియొత్రెఫే
తనకు ప్రాముఖ్యత కావాలని కోరుకుంటున్నాడు
కనుక, మనకు సుస్వాగతం చెప్పలేదు.

10దానితో తృప్తి పడక సోదరులకు సుస్వాగతం
చెప్పటానికి అంగీకరించటం లేదు. పైగా సుస్వాగతం
చెప్పే వాళ్ళను అడ్డగిస్తూ వాళ్ళను సంఘంనుండి
బహిష్కరిస్తున్నాడు. అందువల్ల నేను వస్తే అతడు
మనల్ని గురించి ద్వేషంతో ఎందుకు మాట్లాడు
తున్నాడో కనుక్కుంటాను.

11ప్రియ స్నేహితుడా! చెడుననుసరించటం మాని
మంచిని అనుసరించు. మంచి చేసిన వాణ్ణి దేవుడు
తన వానిగా పరిగణిస్తాడు. చెడు చేసిన వాడెవ్వడు
దేవుణ్ణి ఎరుగడు.

12దేమేత్రిని గురించి అందరూ సదాభిప్రాయంతో
మాట్లాడుకొంటారు. సత్యమే అతణ్ణి గురించి సదా
భిప్రాయము కలిగిస్తుంది. మేము కూడా అతణ్ణి గురించి
సదాభిప్రాయంతో మాట్లాడుకుంటున్నాము. మేము
చెపుతున్నది నిజమని నీకు తెలుసు.

13నేను నీకు వ్రాయవలసినవి ఎన్నో ఉన్నాయి.
కాని సిరాతో కలంతో వ్రాయాలని అనిపించటం లేదు.
14నేను నిన్ను త్వరలోనే చూడగలనని ఆశిస్తున్నాను.
అప్పుడు ముఖా ముఖిగా మాట్లాడుకుందాము.

15నీకు శాంతి కలుగుగాక! ఇక్కడి స్నేహితులు తమ
అభివందనాలు తెలుపుతున్నారు. అక్కడి స్నేహితుల్ని
ఒక్కొక్కరిని పేరుతో పిలిచి అభివందనాలు తెలుపు.

యూదా వ్రాసిన లేఖ

యేసు క్రీస్తు సేవకుడు, యాకోబు సోదరుడు అయిన
టువంటి యూదా,
తండ్రియైన దేవుని ద్వారా పిలువబడి, ప్రేమింపబడి,
యేసు క్రీస్తులో భద్రం చేయబడిన వారికి వ్రాయున
దేమనగా:
2దేవుని అనుగ్రహం, శాంతి, ప్రేమ మీకు సమృద్ధిగా
లభించునుగాక!

దుర్బోధకులు

3ప్రియమిత్రులారా! మనమందరము కలిసి పంచు
కొంటున్న రక్షణను గురించి మీకు వ్రాయాలని
పించింది. కాని మరొక విషయాన్ని గురించి వ్రాయటం
చాలా ముఖ్యమనిపిస్తోంది. అదేమిటంటే దేవుడు తన
పవిత్రులకు అప్పగించిన సువార్తలో ఏ మార్పు
రాకుండా మీరు పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.
4కొందరు దుర్బోధకులు మీలో రహస్యంగా చేరి
ఉన్నారు. వీళ్ళు శిక్షింపదగిన వాళ్ళని చాలా కాలం
క్రిందటే లేఖనాల్లో వ్రాయబడింది. వీళ్లు దేవుణ్ణి వ్యతి
రేకించువారు. వీళ్ళు దైవానుగ్రహాన్ని ఉపయోగించు
కొంటూ అవినీతిగా జీవిస్తారు. వీళ్ళు మన ఏకైక
ప్రభువు, పాలకుడు అయిన యేసు క్రీస్తును నిరా
కరిస్తూ ఉంటారు.
5మీకీ విషయాలన్నీ తెలుసు. అయినా కొన్ని విష
యాలు జ్ఞాపకం చెయ్యాలని అనుకొంటున్నాను.
ఈజిప్టు దేశంలో బానిసలుగా ఉండిన తన ప్రజలకు,
ప్రభువు స్వేచ్ఛ కలిగించాడు. కాని ఆ తర్వాత వాళ్ళలో
విశ్వాసం లేని వాళ్ళను నాశనం చేసాడు. 6తమ తమ
స్థానాలను, అధికారాలను వదిలిన దేవదూతలను
దేవుడు చిరకాలపు సంకెళ్ళతో అంధకారంలో బంధించి
ఉంచాడు. చివరిరోజుదాకా అదేవిధంగా బంధించి
ఉంచుతాడు. 7సొదొమ, గొమొఱ్ఱా పట్టణాల ప్రజలు,
వాటి పరిసర పట్టణాల్లోని ప్రజలు లైంగిక అవినీతికి,
అసహజమైన లైంగిక సహవాసాలకు లోనైపొయ్యారు.
అందువల్ల వాళ్ళు శాశ్వతమైన మంటల్లో శిక్షనను
భవించారు. తద్వారా ఈ సంఘటన కూడా ఇతరులకు
నిదర్శనంగా నిలిచిపోయింది. 8వాళ్ళలాగే కలలుగనే
ఈ దుర్బోధకులు తమ శరీరాల్ని మలినం
చేసికొంటూ, అధికారాన్ని ఎదిరిస్తూ, దేవదూతల్ని
దూషిస్తూ ఉంటారు. 9కాని ప్రధాన దేవదూత అయిన
మిఖాయేలు కూడా తాను మోషే దేహం విషయంలో
వాదించినప్పుడు ఆ సాతాన్ని నిందించలేదు. వాణ్ణి
దూషించ లేదు. అతడంత ధైర్యం చెయ్యలేకపో
య్యాడు. ఆ సాతానుతో, "ప్రభువు నిన్ను గద్దిస్తాడు"
అని మాత్రం అన్నాడు. 10ఈ దుర్బోధకులు తమకర్థం
కాని విషయాన్ని గురించి దూషిస్తూ మాట్లాడుతారు.
తెలివిలేని లౌకికంగా అర్థంచేసికొంటారు. పశువుల్లా వీటి
ద్వారా నశించిపోతారు.
11వీళ్ళు కయీను మార్గాన్ని అనుసరించారు. లాభం
కోసం బిలాము చేసిన తప్పునే చేసారు. కోరహువలె
తిరుగుబాటు చేసి అతనిలాగే నశించిపొయ్యారు.
వీళ్ళకు శ్రమ కలుగుగాక!
12వీళ్ళు మీరు చేసే సమాజ విందుల్లో ఏ మాత్రం
సిగ్గు లేకుండా పాల్గొంటారు. తమ కడుపులు బాగా
నింపుకొంటారు. గాలికి ఎగిరే నీళ్ళులేని మేఘాల్లాంటి,
ఫలమివ్వని ఎండిన వృక్షం లాంటి వాళ్ళు. వ్రేళ్ళు
పెకిలింపబడి రెండు సార్లు చనిపోయిన వృక్షం లాంటి
వాళ్ళు. 13అవమానమనే నురుగు కక్కే సముద్రపు
కెరటాల్లాంటి వాళ్ళు. ఆకాశంలో గతితప్పి తిరిగే నక్ష
త్రాల్లాంటి వాళ్ళు. వారి కోసం దేవుడు గాఢాంధకారాన్ని
శాశ్వతంగా దాచి ఉంచాడు.
14ఆదాము తర్వాత ఏడవ వాడైన హనోకు వీళ్ళను
గురించి ఈ విధంగా ప్రవచించాడు: "అదిగో! ప్రభువు
వేలకొలది పరిశుద్ధులతో కలిసి వస్తున్నాడు. 15వచ్చి
అందరిపై తీర్పు చెపుతాడు. దుర్మార్గపు పనులు చేసే
అవిశ్వాసుల్ని, తమకు వ్యతిరేకంగా చెడు మాట్లాడే
పాపుల్ని శిక్షిస్తాడు." 16ఈ దుర్బోధకులు సణుగుతూ
తప్పు లెంచుతూ ఉంటారు. తమ దుర్వ్యసనాలు తీర్చు
కొంటూ, ప్రగల్భాలు చెప్పుకొంటూ తమ లాభం
కోసం ఇతర్లను పొగడుతూ ఉంటారు.

హెచ్చరికలు, ఉపదేశాలు

17కాని ప్రియమిత్రులారా! మన ప్రభువైన యేసు
క్రీస్తు యొక్క అపొస్తలులు చెప్పిన ప్రవచనాల్ని జ్ఞాపకం
ఉంచుకోండి. 18"చివరి రోజుల్లో దేవుణ్ణి దూషించే
వాళ్ళు తమ దుర్వ్యసనాలు తీర్చుకొంటూ వస్తారు"
అని అపొస్తలులు చెప్పారు. 19వాళ్ళు ప్రస్తావించిన

ఈ దుర్బోధకులే మిమ్మల్ని విడదీస్తారు. ఈ దుర్బో
ధకులు పశువుల్లా ప్రవర్తిస్తారు. వీళ్ళలో దేవుని ఆత్మ
ఉండదు.
20కాని ప్రియమిత్రులారా! మీలో ఉన్న విశ్వాసం
అతిపవిత్రమైనది. దానితో మిమ్మల్ని మీరు అభివృద్ధి
పరుచుకోండి. పవిత్రాత్మ ద్వారా ప్రార్థించండి.
21దేవుని ప్రేమను వదులుకోకండి. మీకు నిత్యజీవం
ఇచ్చే మన యేసు క్రీస్తు ప్రభువు దయకొరకు కాచు
కొని ఉండండి. 22సంశయాలున్న వాళ్ళపట్ల కనికరం
చూపండి. 23మంటల్లో పడబోయే వాళ్ళను బయ
టకు లాగి కాపాడండి. దుర్నీతిలో మలినమైన దుస్తుల్ని
వేసుకొన్న వాళ్ళ పట్ల మీకు అసహ్యము, భయము
కలిగినా వాళ్ళ పట్ల కనికరం చూపండి.
24ఆ దేవుడు క్రిందపడకుండా మిమ్మల్ని కాపాడ
గలడు. మీలో ఏలోపం లేకుండా చేసి తేజోవంతమైన
తన సమక్షంలో నిలుపుకొని ఆనందాన్ని కలిగించ
గలడు. అలాంటి ఆయనకు 25మన రక్షకుడైనటువంటి
ఏకైక దేవునికి, మన యేసు క్రీస్తు ప్రభువు ద్వారా
గొప్పతనము, తేజస్సు, శక్తి, అధికారము, భూత
భవిష్యత్ వర్తమాన కాలాలలో లభించుగాక! ఆమేన్.

ప్రకటన గ్రంథము

తొలి పలుకు

1 దేవుడు త్వరలోనే జరుగనున్న వాటిని తన సేవ
కులకు తెలియచేయుమని యేసు క్రీస్తుకు
చెప్పాడు. యేసు తన దూతను, తన భక్తుడైన
యోహాను దగ్గరకు పంపి ఈ విషయాలు తెలియ
చేసాడు. ఈ గ్రంథంలో ఆ విషయాలు ఉన్నాయి.
2యోహాను దేవుని సందేశాన్ని, యేసు క్రీస్తు చెప్పిన
దాన్ని దివ్య దర్శనంలో చూసాడు. అందులో చూసిన
వన్నీ చెప్పాడు. 3ఈ దైవ సందేశంలో ఉన్న వాటిని
చదివిన వాళ్ళు, వాటిని విని, వాటిలో వ్రాయబడిన
వాటిని ఆచరించే వాళ్ళు ధన్యులు. సమయం దగ్గరగా
నున్నది.

శుభాకాంక్షలు

4యోహాను నుండి,

ఆసియ ప్రాంతంలో ఉన్న ఏడు సంఘాలకు,
భూత, భవిష్యత్ వర్తమానకాలాల్లో ఉన్నవాడు, ఆయన
సింహాసనం ముందున్న ఏడు ఆత్మలు మీకు తమ
అనుగ్రహాన్ని, శాంతిని ప్రసాదించుగాక! 5మరియు, చని
పోయి బ్రతికింపబడిన వాళ్ళలో మొదటివాడు, నిజ
మైన విషయాలు చెప్పేవాడు రాజులకు రాజైన యేసు
క్రీస్తు మీకు అనుగ్రహం, శాంతి ప్రసాదించుగాక!

ఆయన మనలను ప్రేమిస్తున్నాడు. ఆయనే తన
రక్తంతో మనల్ని మన పాపాలనుండి రక్షించాడు. 6మన
కోసం ఒక రాజ్యాన్ని స్థాపించాడు. మనము ఆయన
తండ్రియైన దేవుని సేవ చేయాలని మనల్ని యాజకు
లుగా చేసాడు. ఆయనకు చిరకాలం మహిమ శక్తి కలుగు
గాక! ఆమేన్!

7చూడు! ఆయన మేఘాలపై వస్తున్నాడు. ప్రతీ
నేత్రము ఆయన్ని చూస్తుంది. ఆయన్ని పొడిచిన
వాళ్ళు* కూడా ఆయన్ని చూస్తారు. ప్రపంచంలోని
ప్రజలందరూ ఆయన్ని చూచి భయాందోళనలతో
దుఃఖిస్తారు. అలాగే జరుగు గాక! ఆమేన్.

8భూత, భవిష్యత్, వర్తమాన కాలాల్లో ఉండేవాడు,
సర్వశక్తి సంపన్నుడైనవాడు, మన ప్రభువైన దేవుడు
"ఆదియు, అంతమును* నేనే!" అని అన్నాడు.

మనుష్య కుమారునిలాంటి వాడు

9నేను యోహానును, మీ సోదరుణ్ణి యేసుతో
పొందిన ఐక్యత వల్ల మనము ఆయన రాజ్యంలో ఒక
టిగా ఉన్నాము. సహనంతో కష్టాలు అనుభవిస్తు
న్నాము. యేసు చెప్పిన సత్యాన్ని దేవుని సందేశాన్ని
ప్రకటించటం వల్ల నన్ను వాళ్ళు పత్మాసు ద్వీపంలో
ఒంటరిగా ఉంచారు. 10ఆదివారము నాడు నేను దేవుని
ఆత్మపూర్ణుడనైయుండగా బూర వూదినట్లు నా వెనుక
నుండి ఒక పెద్ద శబ్దం వినిపించింది. 11అది నాతో,
"నీవు చూసిన దాన్ని ఒక గ్రంథంగా వ్రాసి ఈ ఏడు
సంఘాలకు అనగా, ఎఫెసు, స్ముర్న, పెర్గము, తుయ
తైర, సార్దీసు, ఫిలదెల్ఫియ, లవొదికయకు పంపుము"
అని అన్నది. 12నాతో మాట్లాడుతున్న స్వరం ఎవరిదో
చూడాలని వెనక్కు తిరిగి చూసాను. వెనక్కు తిరిగి
చూడగా ఏడు బంగారు దీపస్తంభాలు కన్పించాయి.
13వాటి మధ్య ఒక వ్యక్తి కనిపించాడు. ఆయన
మనుష్యకుమారునిలా* ఉన్నాడు. ఆయన వేసుకొన్న
అంగీ ఆయన పాదాల వరకు ఉంది. ఆయన
రొమ్మునకు బంగారు దట్టి కట్టబడివుంది. 14ఆయన
తల వెంట్రుకలు తెల్లని ఉన్నిలా ఉన్నాయి. ఆయన
వెంట్రుకల్ని మంచుతో కూడా పోల్చవచ్చు. ఆయన
కళ్ళు అగ్ని జ్వాలల్లా ఉన్నాయి. 15ఆయన పాదాలు
కొలిమిలో కాలే యిత్తడిలా ఉన్నాయి. ఆయన కంఠ
ధ్వని జల ప్రవాహం చేసే శబ్దంలా ఉంది. 16ఆయన
తన కుడి చేతిలో ఏడు నక్షత్రాలను పట్టుకొని ఉన్నాడు.
ఇరువైపులా పదునుగానున్న ఒక కత్తి ఆయన నోటి
నుండి బయటకు వచ్చింది. ఆయన ముఖం దివ్యంగా
ప్రకాశిస్తున్న సూర్యునిలా ఉంది.

ఆయన్ని ... వాళ్ళు యోహాను 19:34.

ఆదియు, అంతమును ఇది గ్రీకు అక్షరమాలలో మొదటి మరియు చివరి అక్షరాలు. ఈ విధంగా దేవుడే ఆది మరియు అంతము అయివున్నాడు.

మనుష్యకుమారునిలా దానియేలు 7:13 చూడండి.

[17]నేనాయన్ని చూసి, ప్రాణం పోయిన వానిలా ఆయన పాదాల ముందు పడ్డాను. అప్పుడు ఆయన తన కుడి చేతిని నా తలపై ఉంచి, "భయపడకు. ఆదిని, అంతాన్ని నేనే!" అని అన్నాడు. [18]"నేను చిర కాలం జీవించేవాణ్ణి. ఒకప్పుడు నేను మరణించి ఉంటిని. కాని యిక శాశ్వతంగా జీవించి ఉంటాను. మరణంపై నాకు అధికారం ఉంది. మృత్యులోకపు తాళంచెవులు నా దగ్గర ఉన్నాయి. [19]అందువల్ల యిప్పుడున్న వాటిని, ముందు జరుగబోయే వాటిని, నీవు చూసిన వాటిని గురించి వ్రాయి. [20]నీవు నా కుడి చేతిలో చూసిన ఏడు నక్షత్రాల రహస్యము, ఏడు దీపస్తంభాల రహస్యము యిది. ఆ ఏడు నక్షత్రాలు ఏడు సంఘాలకు చెందిన దూతలు, ఆ ఏడు దీప స్తంభాలు ఏడు సంఘాలన్నమాట.

ఎఫెసులోని సంఘానికి

2 "ఎఫెసులోని సంఘానికి చెందిన దూతకు ఈ విధంగా వ్రాయి:

"ఏడు నక్షత్రాలను తన కుడి చేతిలో పట్టుకొని, ఏడు బంగారు దీపస్తంభాల మధ్య నడిచేవాడు ఈ విధంగా అంటున్నాడు. [2]నీవు చేసిన పనులు నాకు తెలుసు. నీవు పట్టుదలతో శ్రమించి పని చేసావు. నీవు దుష్టుల్ని సహించలేవని నాకు తెలుసు. అపొస్తలులమని చెప్పుకొంటున్న వాళ్ళను నీవు పరీక్షించి వాళ్ళు మోసగాళ్ళని తెలుసుకొన్నావు. [3]నీవు పట్టుదలతొ అలసిపోకుండా నా పేరిట కష్టాలు ఓర్చుకొన్నావు.

[4]"కాని నీ తొలి ప్రేమను నీవు పూర్తిగా మరిచి పోయావు. ఇది నాకు యిష్టము లేదు. [5]నీవు ఎంత దిగజారిపోయావో జ్ఞాపకం తెచ్చుకో. మారు మనస్సు పొందు. మొదట చేసిన విధంగా చేయి. నీవు మారు మనస్సు పొందకపోతే, నేను వచ్చి నీ దీపాన్ని దాని స్థలం నుండి తీసి వేస్తాను.

[6]"నీకొలాయితులు* చేసే పనులు నీకు యిష్టం లేదు. నాకు కూడా యిష్టం లేదు. ఆ విషయంలో మనం ఏకీభవిస్తున్నాము.

[7]"ఆత్మ సంఘాలకు చెపుతున్న వాటిని ప్రతీవాడు వినాలి. గెలుపు సాధించిన వానికి పరదైసులో ఉన్న జీవవృక్షం యొక్క ఫలం తినే అధికారం యిస్తాను.

స్ముర్నలోని సంఘానికి

[8]"స్ముర్నలోని క్రీస్తు సంఘానికి చెందిన దూతకు ఈ విధంగా వ్రాయి:

"ఆదియు, అంతము అయిన వాడు, చనిపోయి తిరిగి బ్రతికి వచ్చిన వాడు ఈ విధంగా చెబుతున్నాడు: [9]మీ దుఃఖాలను గురించి, మీ దారిద్ర్యాన్ని గురించి నాకు తెలుసు. అయినా మీరు భాగ్యవంతులు. మిమ్మల్ని గురించి కొందరు చెడుగా మాట్లాడుతున్నారు. వాళ్ళు తాము యూదులమని చెప్పు కొంటారు గాని నిజానికి వాళ్ళు యూదులు కారు. వాళ్ళు సైతాను సమాజానికి చెందిన వాళ్ళు. [10]మీరు అనుభవించ బోయే శ్రమలను గురించి భయపడకండి. సైతాను మీలో కొందరిని చెరసాలలో వేస్తాడు. మీరు పది రోజులు హింసను అనుభవిస్తారు. ఇది మీకొక పరీక్ష. మరణానికి కూడా భయపడకుండా విశ్వాసంతో ఉండండి. నేను మీకు జీవ కిరీటాన్ని యిస్తాను.

[11]"ఆత్మ సంఘాలకు చెబుతున్న వాటిని ప్రతీవాడు వినాలి. వీటిని జయించిన వాడు రెండవ మరణాన్నుండి తప్పించుకొంటాడు.

పెర్గములోని సంఘానికి

[12]"పెర్గములోని సంఘానికి చెందిన దూతకు ఈ విధంగా వ్రాయి:

"రెండు వైపులా పదునైన కత్తిగలవాడు ఈ విధంగా చెబుతున్నాడు. [13]సైతాను సింహాసనం ఎక్కడ ఉందో అక్కడే నీవు నివసిస్తున్నావని నాకు తెలుసు. అయినా నీకు నా పేరంటే విశ్వాసం ఉంది. విశ్వాసంతో నా విషయంలో అంతిపయి తన భక్తిని వ్యక్తపరచిన కాలంలో కూడా నా పట్ల నీకున్న విశ్వాసాన్ని నీవు వదులుకోలేదు. సైతాను నివసించే పట్టణంలో అంతిపయి చంపబడ్డాడు.

[14]"కాని కొన్ని విషయాల్లో నాకు నీవు నచ్చలేదు. బిలాము బోధనలు* పఠించే వాళ్ళు కొందరు నీ సంఘంలో ఉన్నారు. ఈ బిలాము, ఇశ్రాయేలీయులను రేకెత్తించి వాళ్ళతో పాపపు పనులు చేయించమని బాలాకుకు బోధించాడు. బాలాకు వాళ్ళు విగ్రహాలకు* ఆరగింపు పెట్టిన ఆహారం తినేటట్లు అవినీతిగా బ్రతికేటట్లు చేసాడు. [15]నీకొలాయితులను అనుసరించే వాళ్ళు కూడా నీ దగ్గరున్నారు. [16]మారుమనస్సు పొందండి. అలా చేయకపోతే నేను త్వరలోనే మీ దగ్గరకు వచ్చి, నా నోటి నుండి బయలువెడలు కత్తితో యుద్ధం చేస్తాను.

[17]"ఆత్మ క్రీస్తు సంఘాలకు చెప్పిన వాటిని ప్రతీ వాడు వినాలి.

"విజయం సాధించిన వానికి నేను దాచి ఉంచిన 'మన్నా'ను* తినుటకు యిస్తాను. ఒక తెల్ల రాయి

నీకొలాయితులు ఆసియామైనర్‌లోని ఒక మతానికి చెందిన గుంపు.

బిలాము బోధనలు సంఖ్యా. 22:20; 25:5 చూడండి.

విగ్రహాలకు ఇశ్రాయేలీయుల విగ్రహారాధన ఆత్మీయ వ్యభిచారంగా చెప్పబడింది. యిర్మీయా 3:6-10; 5:7 యెహెజ్క. 16:1-43 చూడండి.

మన్నా యూదులు ఎడారిలో ఉండగా దేవుడిచ్చిన ఆహారం.

మీద ఒక క్రొత్త పేరు వ్రాసి దాన్ని కూడా అతనికి
యిస్తాను. నేను ఆ రాయి ఎవరికి యిస్తానో అతనికి
మాత్రమే ఆ పేరు తెలుస్తుంది.

తుయతైరలోని సంఘానికి

18"తుయతైరలోని సంఘానికి చెందిన దూతకు
ఈ విధంగా వ్రాయి:
"అగ్ని జ్వాలల్లా మండుతున్న కళ్ళు కలవాడు
కొలిమిలో కాల్చి మెరుగు పెట్టబడిన యిత్తడిలా
పాదాలు కలవాడు ఈ విధంగా చెబుతున్నాడు. 19నీవు
చేస్తున్న పనులు, నీ ప్రేమ, విశ్వాసము, సేవ, పట్టుదల
నాకు తెలుసు. నీవు మొదట చేసినదానికన్నా,
యిప్పుడు ఎక్కువ చేస్తున్నావని నాకు తెలుసు.
20తానొక ప్రవక్తనని చెప్పుకొంటున్న యెజెబెలు
చేస్తున్న పనుల్ని నీవు సహిస్తున్నావు. ఇది నాకు యిష్టం
లేదు. ఆ స్త్రీ తన బోధనలతో నా సేవకులను తప్పుదారి
పట్టిస్తోంది. దాని కారణంగా వాళ్ళు నీతి లేని కామ
కృత్యాలు చేస్తున్నారు. విగ్రహాలకు ఆరగింపు పెట్టిన
ఆహారం తింటున్నారు.* 21అది చేసిన అవినీతికి మారు
మనస్సు పొందమని నేను దానికి కొంత గడువునిచ్చాను.
కాని అది దానికి అంగీకరించలేదు. 22అందువల్ల దానికి
కష్టాలు కలిగిస్తాను. అవినీతిగా దానితో కామకృత్యాలు
చేసిన వాళ్ళు తమ పాపానికి మారుమనస్సు పొందక
పోతే, వాళ్ళను తీవ్రంగా శిక్షిస్తాను. 23దాని బిడ్డల్ని
చంపివేస్తాను. అప్పుడు హృదయాల్ని, బుద్ధుల్ని
శోధించేవాణ్ణి నేనేనని అన్ని సంఘాలు తెలుసు
కొంటాయి. చేసిన కార్యాలను బట్టి ప్రతీ ఒక్కరికి
ప్రతిఫలం యిస్తాను.
24"తుయతైరలో ఉన్న మిగతా ప్రజలకు, అంటె,
దాని బోధనల్ని ఆచరించని వాళ్ళకు, మరియు
సైతాను రహస్యాలను అభ్యసించని వాళ్ళకు నేను చెప్పే
దేమిటంటే, నేను మీ మీద మరే భారము వెయ్యను.
25నేను వచ్చేదాకా మీరు అనుసరిస్తున్న వాటినే అను
సరిస్తూ ఉండండి.
26"విజయాన్ని సాధించి నా ఇచ్ఛానుసారం చివరి
దాకా ఉన్నవానికి నేను జనములపై అధికారం
యిస్తాను.

27 'అతడు వాళ్ళను కఠిన శాసనాలతో పాలి
స్తాడు. వాళ్ళను కుండల్ని పగులకొట్టినట్లు
పగులగొడ్తాడు.'

కీర్తన 2:9

28ఈ అధికారం నేను నా తండ్రినుండి పొందాను.
అదే విధంగా వాళ్ళు నా నుండి అధికారం పొందుతారు.
నేను అతనికి వేకువ చుక్కను కూడా యిస్తాను.
29ఆత్మ సంఘాలకు చెబుతున్న వాటిని ప్రతీవాడు
వినాలి.

సార్దీసులోని సంఘానికి

3 "సార్దీసులోని సంఘానికి చెందిన దూతకు ఈ
విధంగా వ్రాయి:
"దేవుని ఏడు ఆత్మలను, ఏడు నక్షత్రాలను తన
ఆధీనంలో ఉంచుకొన్నవాడు ఈ విధంగా చెపుతు
న్నాడు: నీవు చేస్తున్న పనులు నాకు తెలుసు. ప్రజలు
నీవు బ్రతికి ఉన్నావని అనుకొంటున్నారు. కాని నీవు
నిజానికి చనిపోయిన వానితో సమానము. 2నా దేవుని
దృష్టిలో నీవు చేస్తున్న పనులు యింకా పూర్తి కాలేదు.
ఇది నేను గమనించాను. కనుక జాగ్రత్త. నీలో ఉన్న
శక్తి పూర్తిగా నశించకముందే నీ శక్తిని కాపాడుకో. 3నీకు
లభించిన దాన్ని, నీవు విన్నదాన్ని జ్ఞాపకం తెచ్చుకో.
ఆచరించు. మారుమనస్సు పొందు. కాని నీవు జాగ్రత్తగా
ఉండకపోతే నేను ఒక దొంగలా వస్తాను. నేను ఎప్పుడు
వస్తానో నీవు తెలుసుకోలేవు. 4మలినంకాని కొందరు
వ్యక్తులు అక్కడ సార్దీసులో నీ దగ్గరున్నారు. వాళ్ళు
యోగ్యులు కనుక, తెల్లని దుస్తులు ధరించి నాతో
సహా నడుస్తారు. 5విజయం సాధించిన వాళ్ళలా తెల్లని
దుస్తులు ధరించండి. అలా చేసిన వాని పేరును నేను
జీవగ్రంథంనుండి తుడిచివేయను. అతణ్ణి నా తండ్రి
ముందు, దేవ దూతల ముందు అంగీకరిస్తాను. 6సంఘా
లకు ఆత్మ చెపుతున్న దాన్ని ప్రతీవాడు వినాలి.

ఫిలదెల్ఫియలోని సంఘానికి

7"ఫిలదెల్ఫియలోని సంఘానికి చెందిన దూతకు
ఈ విధంగా వ్రాయి:
"పవిత్రమైన వాడు, సత్యవంతుడు, దావీదు తాళం
చెవి ఉన్నవాడు ఈ విధంగా చెపుతున్నాడు. ఆయన
తెరిచిన దాన్ని ఎవ్వరూ మూయలేరు.* ఆయన
మూసినదాన్ని ఎవ్వరూ తెరువలేరు. 8నీ పనులు నాకు
తెలుసు. అదిగో చూడు! ఎవ్వరూ మూయలేని
ద్వారాన్ని నీ ముందు ఉంచాను. నీ దగ్గర ఎక్కువ
బలంలేదని నాకు తెలుసు. అయినా నా పేరును తృణీ
కరించకుండా అంగీకరించావు. 9సైతాను మందిరానికి
చెందిన వాళ్ళను, యూదులు కాకున్నా యూదులమని
చెప్పుకొనే వాళ్ళను, అబద్ధాలాడేవాళ్ళను, నీ కాళ్ళ
ముందు పడేటట్లు చేస్తాను. నాకు నీ పట్ల ప్రేమ
ఉందని వాళ్ళు తెలుసుకొనేటట్లు చేస్తాను. 10సహ
నంతో కష్టాలు అనుభవించమని నేను ఆజ్ఞాపించాను.
నీవా ఆజ్ఞను పాటించావు. కనుక విచారించే సమయం
వచ్చినప్పుడు నిన్ను రక్షిస్తాను. ఈ ప్రపంచంలో నివ

వచనము 20 ప్రకటన 2:14 చూడండి.

తెరిచిన … మూయలేరు యెషయా 22:22.

సిస్తున్న వాళ్ళందరిపై విచారణ జరిగే సమయం రాబోతోంది.

11"నేను త్వరలోనే రాబోతున్నాను. నీ దగ్గరున్న దాన్ని అంటిపెట్టుకొని ఉండు. అలా చేస్తే నీ కిరీటాన్ని ఎవ్వరూ తీసుకోలేరు. 12అలా విజయం సాధించిన వాణ్ణి, నేను నా దేవుని మందిరంలో ఒక స్తంభంలా ఉంచుతాను. అతనా స్థానాన్ని ఎన్నటికీ వదిలి వెళ్ళడు. నేను అతనిపై నా దేవుని పేరు వ్రాస్తాను. నా దేవుని నగరమైన క్రొత్త యెరూషలేము పేరు వ్రాస్తాను. ఈ క్రొత్త యెరూషలేము పరలోకంలో ఉన్న నా దేవుని దగ్గరినుండి వస్తోంది. అతని మీద నా క్రొత్త పేరు కూడా వ్రాస్తాను. 13ఆ సంఘాలకు ఆత్మ చెబుతున్న విషయాలను ప్రతీవాడు వినాలి.

లవొదికయలోని సంఘానికి

14"లవొదికయలోని సంఘానికి చెందిన దూతకు ఈ విధంగా వ్రాయి:

"ఈ విషయాలకు ఆమేన్* అనువాడును, దేవుడు సృష్టించిన వాటన్నిటికీ మొదటివాడును నిజమైన సాక్షి అయినవాడును చెప్పుచున్నాడు.

15"నీవు చేసిన పనుల్ని గురించి నాకు తెలుసు. నీలో చల్లదనం గాని వేడిమి గాని లేదు. రెండింటిలో ఏదైనా ఒకటి నీలో ఉండాలని నా కోరిక. 16నీవు వేడి గానూ లేవు, చల్లగాను లేవు. గోరు వెచ్చగా ఉన్నావు. కనుక నిన్ను నా నోటి నుండి బయటకు ఉమ్మి వేయబోతున్నాను. 17'నేను ధనవంతుణ్ణి, నా దగ్గర ఐశ్వర్యం ఉంది. నాకు ఏ కొరతా లేదు' అని నీవంటు న్నావు. కాని నీవు దౌర్భాగ్యుడవు. దీనావస్థలో ఉన్నావు. నీవు దరిద్రుడవు, గ్రుడ్డివాడవు, దిగంబ రుడవు. 18నీవు ధనవంతుడవు కావాలనుకొంటే, నిప్పులో పుటం వేయబడిన బంగారాన్ని నా దగ్గర నుండి కొనుమని సలహా ఇస్తున్నాను. సిగ్గు కలిగించే నీ దిగంబరత్వాన్ని దాచుకోవటానికి నా నుండి తెల్లని దుస్తులు కొనుమని సలహా ఇస్తున్నాను. నా నుండి కాటుకను కూడా కొనుక్కొని నీ కళ్ళకు పెట్టుకో. అప్పుడు చూడగల్గుతావు.

19"నేను ప్రేమించిన వాళ్ళను గద్దిస్తాను. వాళ్ళను శిక్షిస్తాను. అందువల్ల నిజాయితీతో ఉండి పశ్చాత్తాపం చెందు. 20ఇదిగో! నేనిక్కడ తలుపు దగ్గర నిలబడి తట్టుతున్నాను. ఎవరైనా నా స్వరం విని తలుపుతెరిస్తే నేను లోపలికి వచ్చి అతనితో కలిసి తింటాను. అతడు నాతో కలిసి తింటాడు.

21"నేను విజయం సాధించి నా తండ్రితో కలిసి ఆయన సింహాసనంపై కూర్చొన్నాను. అదే విధంగా విజయం సాధించినవాడు నాతో సింహాసనంపై కూర్చొంటాడు. 22సంఘాలకు ఆత్మ చెబుతున్న వాటిని ప్రతీవాడు వినాలి."

4 ఇది జరిగిన తర్వాత నేను కళ్ళెత్తి చూశాను. పర లోకంలో ఒక ద్వారం కనిపించింది. ఆ ద్వారము తెరుచుకొని ఉంది. బూర ఊదినట్లు యింతకు ముందు మాట్లాడిన స్వరం నాకు మళ్ళీ వినిపించింది. అది నాతో, "ఇలా మీదికి రా; దీని తర్వాత ఏమి జరుగు తుందో నీకు చూపిస్తాను" అని అంది.

2నేను వెంటనే పరిశుద్ధాత్మ ఆధీనమయ్యాను. పరలోకంలో ఉన్న సింహాసనం నాముందు కనిపిం చింది. దాని మీద ఎవరో కూర్చొని ఉన్నారు. 3దాని మీద కూర్చున్నవాడు సూర్యకాంత మణివలే, పద్మరాగ మువలెవున్నాడు. ఆ సింహాసనం చుట్టూ మరకతమును పోలిన ఆకాశ ధనుస్సు ప్రకాశిస్తూ ఉంది. 4దాని చుట్టూ యిరువది నాలుగు యితర సింహాసనాలు ఉన్నాయి. వాటి మీద యిరువది నాలుగు మంది పెద్దలు కూర్చొని ఉన్నారు. వాళ్ళు తెల్లని దుస్తులు ధరించి ఉన్నారు. వాళ్ళ తలలపై బంగారు కిరీటాలు ఉన్నాయి. 5సింహా సనం నుండి మెరుపులువచ్చాయి. పెద్ద గర్జనలు ఉరు ములు దాన్నుండి వినిపించాయి. ఆ సింహాసనం ముందు ఏడు దీపాలు దివ్యంగా వెలుగుతూ ఉన్నాయి. ఇవి దేవుని ఏడు ఆత్మలు. 6గాజుతో కప్పిన సముద్రంలా కనిపించే ఒక గాజు సముద్రం ఆ సింహాసనం ముందు కనిపించింది. అది స్ఫటికంలా నిర్మలంగా ఉంది.

సింహాసనం మధ్య, చుట్టూ, అంటే ముందు, వెనుకా, నాలుగు ప్రాణులు ఉన్నాయి. వాటి దేహాలు ముందు, వెనుకా, కళ్ళతో కప్పబడి ఉన్నాయి. 7మొదటి ప్రాణి ఒక సింహంలా, రెండవది ఒక ఎద్దులా, మూడవది ఒక మనిషి ముఖంలా, నాలుగవది ఎగిరే పెద్దపక్షిలా ఉన్నాయి.* 8ప్రతీ ప్రాణికి ఆరు రెక్కలు ఉన్నాయి. వాటి శరీరాలుపైన, క్రిందా కళ్ళతో పూర్తిగా కప్పబడి ఉన్నాయి. రెక్కల క్రింద కళ్ళతో కప్పబడి ఉన్నాయి. రాత్రింబవళ్ళు అవి విడువక:

"భూత, భవిష్యత్ వర్తమాన కాలాల్లో ఉన్న
వాడు, సర్వశక్తి సంపన్నుడును ప్రభువునైన
దేవుడు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరి
శుద్ధుడు"

అని పాడుతూ ఉన్నాయి. 9సింహాసనంపై కూర్చొన్న వానికి, చిరకాలం జీవించే వానికి, మహిమ, గౌరవము కలగాలని అంటూ ఈ ప్రాణులు తమ కృతజ్ఞతలు తెలుపుతూ పాడాయి. 10అవి ఆ విధంగా పాడినప్పుడు ఆ యిరవై నాలుగు మంది పెద్దలు ఆ

ఆమేన్ ఇది ఇక్కడ యేసుక్రీస్తు పేరుగా ఉపయోగించ బడింది. ఈ హీబ్రూ పదం "తథాస్తు" లేక "నిజంగా" అనే అర్థాన్నిస్తుంది.

వచనము 7 యెహెజ్కే. 1:4-14 చూడండి.

సింహాసనంపై కూర్చొన్నవానిముందు సాష్టాంగపడి
చిరకాలం జీవించే ఆయన్ని స్తుతించారు. తమ
కిరీటాల్ని సింహాసనం ముందువేసి,

11 "మా ప్రభూ! దైవమా! నీవు తేజమును,
గౌరవమును, శక్తిని పొందతగిన యోగ్యు
డవు, నీవు అన్నిటినీ సృష్టించావు. అవి నీ
యిష్టానుసారం సృష్టింపబడి జీవాన్ని
పొందాయి" అని అన్నారు.

గంథము, గొఱ్ఱెపిల్ల

5 ఆ తర్వాత, సింహాసనంపై కూర్చొన్న వాని కుడి
చేతిలో చుట్టబడియున్న ఒక గ్రంథాన్ని
చూసాను. దాని యిరువైపులా ఏదో వ్రాయబడి ఉంది.
దానిపై ఏడు ముద్రలు ఉన్నాయి. 2శక్తివంతమైన ఒక
దేవదూత నాకు కనిపించాడు. అతడు పెద్ద స్వరంతో,
"ఆ ముద్రలను విప్పి ఆ గ్రంథాన్ని తెరువగల యోగ్యు
డెవరు?" అని ప్రకటించటం నేను చూసాను. 3పర
లోకంలోగాని, భూమ్మీదగాని, పాతాళంలోగాని ఆ
గ్రంథాన్ని తెరువగలవాడు, దాని లోపలవున్నది చూడ
గలవాడు ఎవ్వడూ నాకు కనిపించలేదు. 4ఆ గ్రంథాన్ని
తెరువగల వాడు దాని లోపల ఏముందో చూడగల
యోగ్యుడు కనిపించనందుకు నేను చాలా విలపించాను.
5అప్పుడు ఆ పెద్దల్లో ఒకడు నాతో, "విలపించ
వద్దు. యూదాతెగకు చెందిన సింహము, దావీదు
వంశాంకురము విజయం పొందాడు చూడు. ఆ
గ్రంథాన్ని, దాని ఏడు ముద్రల్ని తెరువగలవాడు
ఆయనే!" అని అన్నాడు.
6అప్పుడు నాకొక గొఱ్ఱె పిల్ల కనిపించింది. అది
సింహాసనం మధ్య ఉంది. అది వధింపబడినదానిలా
నాకు కనిపించింది. దాని చుట్టూ ఆ నాలుగు ప్రాణులు
ఉన్నాయి. పెద్దలు ఉన్నారు. ఆ గొఱ్ఱె పిల్లకు ఏడు
కొమ్ములు, ఏడు కళ్ళు ఉన్నాయి. అవి దేవుని ఏడు
ఆత్మలు. దేవుడు ప్రపంచమంతా వ్యాపింపచేసింది ఈ
ఆత్మలనే. 7ఆయన వచ్చి సింహాసనంపై కూర్చొన్న
వాని కుడిచేతినుండి ఆ గ్రంథాన్ని తీసుకొన్నాడు.
8ఆయన ఆ గ్రంథాన్ని తీసుకొన్న వెంటనే, ఆ నాలుగు
జీవులు ఆ యిరవై నాలుగుమంది పెద్దలు, ఆ గొఱ్ఱెపిల్ల
ముందు సాష్టాంగపడ్డారు. ప్రతి ఒక్కరి దగ్గర ఒక సితార
ఉంది. సాంబ్రాణితో నిండిన బంగారు గిన్నెలు
ఉన్నాయి. ఇవి విశ్వాసుల ప్రార్థనలన్న మాట. 9వాళ్ళు
ఒక క్రొత్త కీర్తన పాడారు:

"నీవు వధింపబడినందుకు ప్రతీ జాతినుండి
ప్రతీ భాషనుండి,ప్రతీ దేశంనుండి, ప్రతీ
గుంపునుండి, నీ రక్తంతో మానవుల్ని
దేవుని కోసంకొన్నావు. కనుక ఆ
గ్రంథాన్ని తీసుకొని దాని ముద్రలు విప్పే
అర్హత నీవు పొందావు.
10 మా దేవుని కొరకు ఈ ప్రజలతో ఒక
రాజ్యాన్ని సృష్టించావు. వాళ్ళను యాజకు
లుగా నియమించావు. వాళ్ళు ఈ ప్రపం
చాన్ని పాలిస్తారు."

11ఆ తర్వాత చూస్తే నాకు చాలామంది దేవదూతల
స్వరం వినిపించింది. వాళ్ళ సంఖ్య కోట్లకొలదిగావుంది.
వాళ్ళు సింహాసనం చుట్టూ, ప్రాణుల చుట్టూ, పెద్దల
చుట్టూ గుమికూడి ఉన్నారు. 12వాళ్ళు బిగ్గరగా,

"శక్తిని, ఐశ్వర్యాని, జ్ఞానాన్ని, బలాన్ని, గౌర
వాన్ని, మహిమను స్తుతిని పొందటానికి
వధింపబడిన గొఱ్ఱె పిల్ల యోగ్యమైనవాడు"

అని పాడారు.

13ఆ తర్వాత పరలోకంలో, భూమ్మీద, పాతా
ళంలో, సముద్రం మీద ఉన్న ప్రతీ ప్రాణి, ఈ విధంగా
పాడటం విన్నాను:

"సింహాసనంపై కూర్చున్న వానికి, గొఱ్ఱె
పిల్లకు చిరకాలం స్తుతి, గౌరవము, మహిమ,
శక్తి కల్గుగాక!"

14ఆ నాలుగు ప్రాణులు, "ఆమేన్" అని అన్నాయి.
పెద్దలు సాష్టాంగ నమస్కారం చేసి స్తుతించిరి.

ముద్ర

6 ఆ గొఱ్ఱె పిల్ల ఆ ఏడింటిలో మొదటి ముద్రను
తెరవటం చూసాను. ఆ నాలుగు ప్రాణుల్లో ఒక
ప్రాణి "రా!" అని ఉరుముతూ అనటం విన్నాను.
2నా ముందు ఒక తెల్లటి గుఱ్ఱం కనిపించింది.
దానిమీద స్వారి చేస్తున్నవాడు విల్లు పట్టుకొని
ఉన్నాడు. అతనికి ఒక కిరీటం యివ్వబడింది. అతడు
విజయం సాధించాలని నిర్ణయించుకొన్న వీరునిలా
స్వారీ చేస్తూ యుద్ధరంగానికి వెళ్ళిపోయాడు.
3ఆ గొఱ్ఱెపిల్ల రెండవ ముద్రను తీసినప్పుడు
రెండవ ప్రాణి "రా!" అని అనటం విన్నాను. 4అప్పుడు
యింకొక గుఱ్ఱం వెలుపలికి వచ్చింది. అది ఎఱ్ఱటి
రంగులో ఉంది. భూమ్మీద శాంతి లేకుండా చేయ
టానికి, మానవులు ఒకరినొకరు వధించు కొనేటట్లు
చేయటానికి, దాని రౌతుకు అధికారం యివ్వబడింది.
అతనికి ఒక పెద్ద ఖడ్గం యివ్వబడింది.
5ఆ గొఱ్ఱెపిల్ల మూడవ ముద్రను తీసినప్పుడు
మూడవ ప్రాణి "రా!" అని అనటం విన్నాను. నా

ముందు ఒక నల్లటి గుఱ్ఱం కనిపించింది. దాని రౌతు
చేతిలో ఒక తక్కెడ ఉంది. 6అప్పుడు ఆ నాలుగు
ప్రాణులనుండి ఒక స్వరం, “ఒక దేనారమునకు ఒక
సేరు గోధుమలనియు ఒక దేనారమునకు మూడు
సేర్లు యవలనియు నూనెను, ద్రాక్షారసమును పాడు
చేయవద్దనియు!” అని అనటం వినిపించింది.
7ఆ గొఱ్ఱెపిల్ల నాల్గవ ముద్రను తీసినప్పుడు నాల్గవ
ప్రాణి “రా!” అని అనటం విన్నాను. 8అక్కడ నా
ముందు పాలిపోయినట్టుగా ఉన్న ఒక గుఱ్ఱం కనిపిం
చింది. దాని రౌతు పేరు “మృత్యువు.”* మృత్యు
లోకము వానిని అనుసరిస్తూ వాని వెనుకనే ఉంది.
భూమి నాల్గవ వంతుపై అతనికి అధికారం యివ్వ
బడింది. కత్తితో, కరువుతో, తెగులుతో, క్రూర మృగా
లతో భూనివాసులను చంపటానికి అతనికి అధికారం
యివ్వబడింది.
9ఆ గొఱ్ఱెపిల్ల ఐదవ ముద్రను తీసినప్పుడు, వధింప
బడిన ఆత్మల్ని బలిపీఠం క్రింద చూసాను. వీళ్ళు
దేవుని సందేశాన్ని బోధించటం వల్ల మరియు సాక్ష్యం
చెప్పటం వల్ల వధింపబడిన వాళ్ళు. 10వాళ్ళు పెద్ద
స్వరంతో, “మహా ప్రభూ! నీవు పరిశుద్ధుడవు, సత్య
వంతుడవు. ఈ భూమ్మీద నివసించే వాళ్ళపై తీర్పు
చెప్పటానికి, మా రక్తము నిమిత్తము పగ తీర్చుకోవ
టానికి యింకా ఎంతకాలం పడ్తుంది?” అని అన్నారు.
11ఆ తర్వాత ప్రతీ ఒక్కరికి ఒక తెల్లటి వస్త్రం
యివ్వబడింది. ‘మీరు చంపబడినట్లే, మీ తోటి సేవ
కులు, సోదరులు చంపబడతారు. వాళ్ళ సంఖ్య ముగిసే
వరకు మీరు మరికొంత కాలం కాచుకొని ఉండాలి’
అని వాళ్ళకు తెలుపబడింది.
12ఆయన ఆరవ ముద్రను విప్పుతూ ఉంటే నేను
చూసాను. ఒక పెద్ద భూకంపం కలిగింది. గొఱ్ఱె
బొచ్చుతో చేసిన గొంగళి లాగా, సూర్యగోళం నల్లగా
మారిపోయింది. పున్నమి చంద్రబింబం ఎఱ్ఱటి రక్తంలా
మారిపోయింది. 13తీవ్రంగా గాలి వీచినప్పుడు, కాలం
కాని కాలంలో కాచిన అంజూరపు పండ్లు క్రింద పడి
నట్లు, ఆకాశంలో ఉన్న నక్షత్రాలు భూమ్మీద పడ్డాయి.
14ఆకాశం కాగితంలా చుట్టుకు పోయి మాయమై
పోయింది. అన్ని పర్వతాలు, ద్వీపాలు స్థానం తప్పినవి.
15అప్పుడు ఈ భూమిని పాలించే రాజులు, యువ
రాజులు, సైన్యాధిపతులు, శ్రీమంతులు, శక్తివంతులు,
బానిసలు, బానిసలుకాని వాళ్ళు గుహల్లో, పర్వాతాలపై
ఉన్న రాళ్ళ మధ్య దాక్కొన్నారు. 16వాళ్ళు పర్వతా
లను, రాళ్ళను పిలుస్తూ, “మాకు అడ్డంగా పడి
మమ్మల్ని సింహాసనంపై కూర్చొన్న వానినుండి, ఆ
గొఱ్ఱెపిల్ల కోపం నుండి కాపాడండి” అని అన్నారు.
17“ఆయన ఆగ్రహం చూపించే గొప్పదినం
వచ్చింది! దాన్ని ఎవరు ఎదుర్కోగలరు?”

దేవుని సేవకులు రక్షింపబడతారు

7 ఇది జరిగిన తర్వాత భూమి నాలుగు మూలలా
నలుగురు దేవదూతలు నిలబడి ఉండటం
చూసాను. వాళ్ళు భూమ్మీద, సముద్రం మీద, చెట్ల
మీద, గాలివీయకుండా భూమి యొక్క నలుదిశలనుండి
వీచే గాలిని పట్టుకొన్నారు. 2అతడు వారిని పిలిచాడు.
ఈ నలుగురి దూతలకు భూమికి, సముద్రానికి హాని
చేయగల శక్తి ఉంది. మరొక దూత తూర్పునుండి
రావటం చూసాను. అతని దగ్గర చిరంజీవి అయిన
దేవుని ముద్ర ఉంది. 3అతడు బిగ్గరగా ఆ నలుగురి
దూతలతో, “దేవుని సేవకుల నొసళ్ళపై ముద్ర వేసే
వరకు, భూమికి గాని, సముద్రానికి గాని, చెట్లకు గాని
హాని కలిగించకండి” అని అన్నాడు. 4ఆ తర్వాత
ముద్రలు వేయబడ్డవారి సంఖ్య నాకు వినబడింది.
వాళ్ళ సంఖ్య మొత్తం ఒక లక్ష నలభై నాలుగు వేలు.
వీళ్ళందరు ఇశ్రాయేలు జనాంగం. అన్ని గోత్రాలకు
చెందిన వాళ్ళు. 5యూదా గోత్రం నుండి పన్నెండు
వేలమందికి, రూబేను గోత్రం నుండి పన్నెండు వేల
మందికి, గాదు గోత్రం నుండి పన్నెండు వేలమందికి,
6ఆషేరు గోత్రం నుండి పన్నెండు వేలమందికి, నఫ్తాలి
గోత్రం నుండి పన్నెండు వేలమందికి, మనష్షే గోత్రం
నుండి పన్నెండు వేలమందికి, 7షిమ్యోను గోత్రం
నుండి పన్నెండు వేలమందికి, లేవి గోత్రం నుండి
పన్నెండు వేలమందికి, ఇశ్శాఖారు గోత్రం నుండి
పన్నెండు వేలమందికి, 8జెబూలూను గోత్రం నుండి
పన్నెండు వేలమందికి, యోసేపు గోత్రం నుండి
పన్నెండు వేలమందికి, బెన్యామీను గోత్రం నుండి
పన్నెండు వేలమందికి, ముద్ర వేయబడింది.
9దీని తర్వాత ఎవ్వరూ లెక్క వెయ్యలేని ఒక పెద్ద
ప్రజల గుంపు నాముందు కనిపించింది. వాళ్ళలో ప్రతి
దేశానికి చెందిన వాళ్ళు ఉన్నారు. ప్రతి భాషకు చెందిన
వాళ్ళు ఉన్నారు. వాళ్ళు తెల్లటి దుస్తులు వేసుకొని,
చేతుల్లో ఖర్జూర మట్టలు పట్టుకొని ఉన్నారు. వాళ్ళు
సింహాసనం ముందు, గొఱ్ఱెపిల్ల ముందు నిలబడి
ఉండటం నాకు కనిపించింది. 10వాళ్ళందరు, “సింహాస
నంపై కూర్చొన్న మన దేవునికి, మన గొఱ్ఱెపిల్లకు,
జయము!” అని బిగ్గరగా అన్నారు. 11సింహాసనం
చుట్టూ, పెద్దల చుట్టూ ఆ నాలుగు ప్రాణుల చుట్టూ
దేవదూతలు నిలబడి ఉన్నారు. వాళ్ళు సింహాసనం
ముందు సాష్టాంగపడి దేవుణ్ణి స్తుతించటం మొదలు
పెట్టారు. 12“ఆమేన్! మన దేవుణ్ణి స్తుతించుదాం!
ఆయనకు కృతజ్ఞతలు చెప్పుకొందాం. ఆయనలో
తేజస్సు, జ్ఞానము, గౌరవము, అధికారము, శక్తి చిరకాలం
ఉండుగాక! ఆమేన్!”

మృత్యువు ఈ పదానికి ఉపయోగించబడిన గ్రీకు పదం “రోగం”అనే అర్థాన్ని కూడా ఇస్తుంది.

13పెద్దల్లో ఒకడు నాతో, “తెల్లటి దుస్తులు వేసు
కొన్న వాళ్ళెవరు? ఎక్కడినుండి వచ్చారు?” అని
అడిగాడు.
14“అయ్యా! మీకే తెలియాలి!” అని నేను
సమాధానం చెప్పాను.
“అనేకమైన కష్టాలు అనుభవించిన వాళ్ళు వీళ్ళే.
తమ దుస్తుల్ని గొఱ్ఱెపిల్ల రక్తంలో ఉతికి శుభ్రం చేసు
కొన్నారు. 15అందువల్ల వాళ్ళు దేవుని సింహాసనం
ముందున్నారు. రాత్రింబగళ్ళు ఆయన మందిరంలో
ఉండి ఆయన సేవ చేస్తున్నారు. ఆ సింహాసనంపై
కూర్చొన్న వాడు వాళ్ళందరిపై తన గుడారం కప్పు
తాడు. 16వాళ్ళకిక మీదట ఆకలి కలుగదు. దాహం
కలుగదు. సూర్యుడు తన ఎండతో వాళ్ళను మాడ్చడు.
వాళ్ళకు ఏ వేడీ తగులదు. 17సింహాసనంపై కూర్చొన్న
గొఱ్ఱెపిల్ల వాళ్ళ కాపరిగా ఉంటాడు. ఆయన సజీవమైన
నీటి ఊటల దగ్గరకు వాళ్ళను పిలుచుకు వెళతాడు.
దేవుడు వాళ్ళ కళ్ళనుండి కారే ప్రతీ కన్నీటి బొట్టును
తుడిచి వేస్తాడు.”

8 ఆయన ఏడవ ముద్ర విప్పినప్పుడు పరలోకంలో
అరగంటదాకా నిశ్శబ్దంగా ఉండెను. 2దేవుని
ముందు నిలబడి ఉన్న ఆ ఏడుగురు దేవదూతల్ని
చూసాను. వాళ్ళకు ఏడు బూరలు యివ్వబడ్డాయి.
3బంగారు ధూపార్తి పట్టుకొన్న మరొక దూత వచ్చి
ధూప వేదిక ముందు నిలుచున్నాడు. సింహాసనం
ముందున్న ధూప వేదికలో ధూపం వేయటానికి అత
నికి ఎన్నో ధూపద్రవ్యాలు యివ్వబడ్డాయి. పవిత్రుల
ప్రార్థనలతో ధూపం వేయబడింది. 4దూత వేసిన
సుగంధ ధూపము, పవిత్రుల ప్రార్థనలతో పాటు దేవు
నికి అందింది. 5దూత ధూపార్తిని తీసుకొని ధూప
వేదికలో ఉన్న నిప్పు అందులో ఉంచి దాన్ని భూమ్మీ
దకు విసిరి వేసాడు. దాంతో ఉరుములు, పెద్దగర్జనలు,
మెరుపులు, భూకంపాలు కలిగాయి.

ఏడు బూరలు

6ఏడు బూరలు పట్టుకొన్న ఆ ఏడుగురు దూతలు
ఆ బూరలు ఊదటానికి సిద్ధపడ్డారు.
7మొదటి దూత బూర ఊదాడు. వెంటనే రక్తంతో,
నిప్పుతో కూడిన వడగండ్లు భూమ్మీదికి విసిరివేయబ
డ్డాయి. భూమిపైనున్న మూడవ భాగం కాలిపోయింది.
మూడవ భాగం చెట్లు కూడా కాలిపోయాయి. పచ్చిగడ్డి
పూర్తిగా కాలిపోయింది.
8రెండవ దూత బూర ఊదాడు. ఒక మండుతున్న
పెద్ద పర్వతం లాంటిది సముద్రంలో పార వేయ
బడింది. సముద్రంలో మూడవ భాగం రక్తంగా మారి
పోయింది. 9సముద్రంలో ఉన్న ప్రాణులలో మూడవ
భాగం చనిపోయాయి. మూడవ భాగం ఓడలు నాశన
మయ్యాయి.
10మూడవ దేవదూత తన బూర ఊదాడు. ఒక
పెద్ద నక్షత్రం దివిటీలా మండుతూ ఆకాశం నుండి
వచ్చి నదుల మూడవ భాగం మీద, నీటి ఊటల మీద
పడింది. 11ఆ నక్షత్రం పేరు మాచిపత్రి.* దానివల్ల
మూడవ భాగం నీళ్ళు చేదుగా మారిపోయాయి. చేదుగా
మారిన ఆ నీటి వల్ల చాలామంది మరణించారు.
12నాలుగవ దేవదూత బూర ఊదాడు. అప్పుడు
సూర్యునిలో మూడవ భాగము, చంద్రునిలో మూడవ
భాగము, నక్షత్రాలలో మూడవ భాగము నాశన
మయ్యాయి. తద్వారా అవి చీకటిగా మారిపోయాయి.
దాని మూలంగా దినంలో మూడవ భాగం, రాత్రిలో
మూడవ భాగం చీకటితో నిండుకుపోయాయి.
13నేను ఇంకా చూస్తూనే ఉన్నాను. ఇంతలో గాలిలో
ఎగురుతున్న ఒక పెద్దపక్షి గొప్ప స్వరంతో, “భూమ్మీద
జనులకు శ్రమ! శ్రమ! శ్రమ!. ఎందుకనగా ఇంకా
ముగ్గురు దేవదూతలు ఊదబోతున్నారు” అని కేకలు
వేయటం విన్నాను.

పాతాళం నుండి మిడుతలు

9 ఐదవ దేవదూత తన బూర ఊది నప్పుడు ఆకాశం
నుండి భూమ్మీద పడ్డ నక్షత్రాన్ని చూశాను.
పాతాళం* యొక్క తాళం చెవి ఈ నక్షత్రానికి
యివ్వబడింది. 2అతడు పాతాళాన్ని తెరిచాడు.
అప్పుడు దాన్నుండి పెద్ద పొగ లేచింది. అది ఒక
పెద్ద కొలిమి నుండి వచ్చినట్లు అనిపించింది. పాతాళం
నుండి వచ్చిన పొగవల్ల సూర్యుడు, ఆకాశం చీకటై
పోయాయి. 3ఆ పొగ నుండి మిడతలు భూమ్మీదికి
వచ్చాయి. తేళ్ళ వలె కుట్టే శక్తి ఆ మిడతలకివ్వబడింది.
4భూమ్మీద ఉండే గడ్డికి కాని, మొలకకు కాని, చెట్టుకు
కాని హాని చేయవద్దని, నుదుటిమీద దేవుని ముద్రలేని
వాళ్ళకు మాత్రమే హాని కలిగించమని ఆ మిడతలకు
చెప్పబడింది. 5మనుష్యుల్ని ఐదు నెలల దాకా
హింసించే శక్తి వాటికి యివ్వబడింది. వాళ్ళను చంపే
శక్తి వాటికి యివ్వబడలేదు కాని అవి కుట్టినప్పుడు
తేళ్ళు కుట్టినట్లు నొప్పి కలుగుతుంది. 6ఆ కాలంలో
మనుష్యులు చావే మంచిదని చావును వెతుకుతారు.
కాని వాళ్ళకది దొరకదు. వాళ్ళు చావాలని చాలా ఆశి
స్తారు. కాని చావు వాళ్ళని తప్పించుకొని వెళ్ళి పోతుంది.
7ఆ మిడుతలు యుద్ధానికి సిద్ధం చేయబడిన
గుఱ్ఱాలలా కనిపించాయి. వాటి తలలమీద బంగారు
కిరీటాల్లాంటివి ఉన్నాయి. వాటి ముఖాలు మనుష్యుల
ముఖాల్లా ఉన్నాయి. 8వాటి తలవెంట్రుకలు స్త్రీల తల
వెంట్రుకల్లా ఉన్నాయి. వాటి కోరలు సింహపు కోరల్లా

మాచిపత్రి ఇది ఒక చేదు చెట్టుయొక్క పేరు. ఇది విచారాన్ని సూచిస్తుంది.

పాతాళం ప్రకటన 20:1-3 చూడండి.

ఉన్నాయి. 9అవి ఇనుప కవచాలు వేసుకొని ఉన్నాయి.
వాటి రెక్కల ధ్వని గుఱ్ఱాలు, రథాలు యుద్ధానికి
వెడుతున్నప్పుడు కలిగే ధ్వనిలా ఉంది. 10వాటి తోకలు
తేళ్ళ తోకల్లా కొండ్లతో ఉన్నాయి. వాటి తోకల్లో
ఐదునెలల దాకా ప్రజల్ని హింసించే శక్తి ఉంది. 11పాతాళ
లోకపు దూత వాటికి రాజుగా ఉన్నాడు. హెబ్రూ
భాషలో వాని పేరు అబద్దోను. గ్రీకు భాషలో వాని
పేరు అపొల్లుయోను.
12మొదటి శ్రమ సమాప్తమయింది. మిగతా రెండు
శ్రమలు యింకా జరుగవలసి ఉన్నాయి.
13ఆరవ దేవదూత తన బూర ఊదాడు. దేవుని
ముందున్న బంగారు ధూపవేదిక యొక్క నాలుగు
కొనల నుండి నాకు ఒక స్వరం వినిపించింది. 14ఆ
స్వరం బూర ఊదుతున్న ఆరవ దూతతో, “యూఫ్ర
టీసు మహానది దగ్గర బంధింపబడిన నలుగురి దూతల్ని
విడుదల చేయి” అని అనింది. 15ఇదే గడియ, ఇదే
రోజు, ఇదే నెల, ఇదే సంవత్సరము, విడుదల చేయ
టానికి వాళ్ళు యింతదాకా బంధింపబడ్డారు. మనుష్యు
లలో మూడవ భాగాన్ని హతమార్చటానికి వాళ్ళు విడు
దల చేయబడ్డారు. 16ఆ రౌతులసంఖ్య ఇరవై కోట్లు
అన్నట్లు నేను విన్నాను.
17నాకు కనిపించిన రౌతులు, గుఱ్ఱాలు ఈ విధంగా
ఉన్నాయి. రౌతుల కవచాలు అగ్నివలె ఎరుపు,
ముదురు నీలం, గంధకాన్ని పోలిన పసుపు రంగుల్లో
ఉన్నాయి. గుఱ్ఱాల తలలు సింహాల తలల్లా ఉన్నాయి.
వాటి నోళ్ళనుండి మంటలు, పొగ, గంధకము బయ
టికి వచ్చాయి. 18వాటి నోళ్లనుండి వచ్చిన ఈ మూడు
పీడలు, అంటే మంటలు, పొగలు, గంధకాల వల్ల
మనుష్యులలో మూడవ భాగం హతులై పోయారు.
19ఆ గుఱ్ఱాల శక్తి వాటి నోళ్ళల్లో, తోకల్లో ఉంది.
వాటి తోకలు పాముల్లా ఉన్నాయి. ఆ తోకలకు
పాము తలలు ఉన్నాయి. వాటితో అవికాటు వేసి
భాధిస్తవి. 20ఈ మూడు పీడలు యింత నాశనం చేసినా,
మరణించని మానవజాతి తాము చేసిన పాపాలకు పశ్చా
త్తాప పడలేదు. వాళ్ళు దయ్యాల్ని పూజించటం మాను
కోలేదు. బంగారమూ, వెండి, కంచు, రాతి విగ్రహాలను,
చెక్కతో చేసిన విగ్రహాలను పూజించటం వాళ్ళు
మానుకోలేదు. ఈ విగ్రహాలు చూడకపోయినా, వినక
పోయినా, కదలక పోయినా, వాటిని పూజించటం
మానుకోలేదు. 21అంతేకాక, వాళ్ళు తాము చేసిన హత్య
లకు, మంత్రతంత్రాలకు, లైంగిక అవినీతికి, దొంగత
నాలకు మారుమనస్సు పొందలేదు.

దేవదూత, చిన్న గ్రంథము

10 శక్తివంతుడైన మరొక దేవదూత పరలోకం
నుండి క్రిందికి రావటం చూశాను. ఆయన
మేఘాన్ని ఒక వస్త్రంగా ధరించి ఉన్నాడు. ఆయన
తలపై మేఘధనుస్సు ఉంది. ఆయన ముఖం సూర్యు
నిలా ఉంది. ఆయన కాళ్ళు మండుతున్న స్తంభాల్లా
ఉన్నాయి. 2ఆయన చేతిలో ఒక చిన్న గ్రంథం ఉంది.
అది తెరువబడి ఉంది. ఆయన తన కుడి కాలు
సముద్రం మీద ఎడమకాలు భూమ్మీద ఉంచి బిగ్గరగా
అరిచాడు. 3ఆ అరుపు సింహ ఘర్జనలా ఉంది. ఆయ
నలా అరచినప్పుడు ఏడు ఉరుములు మాట్లాడాయి.
4ఏడు ఉరుములు మాట్లాడిన వాటిని నేను వ్రాయటం
మొదలుపెట్టాను. కాని పరలోకం నుండి ఒక స్వరం
నాతో, “ఏడు ఉరుములు అన్న మాటల్ని దాచి ముద్ర
వేయి, వాటిని వ్రాయవద్దు” అని అన్నది.
5సముద్రం మీద, భూమ్మీద నిలబడి ఉన్న దూత
నేను చూస్తుండగా తన కుడి చేతిని పరలోకం వైపుకు
చాపాడు. 6చిరకాలం జీవించే వాని మీద, పరలోకం
అందులో ఉన్న వాటిని సృష్టించిన వాని మీద, భూమిని
అందులో ఉన్న వాటన్నిటినీ సృష్టించిన వాని మీద,
సముద్రాన్ని అందులోవున్న వాటన్నిటినీ సృష్టించిన
వాని మీద ప్రమాణం చేసి ఈ విధంగా అన్నాడు:
“ఇక ఆలస్యం ఉండదు. 7కాని ఏడవ దూత తన
బూర ఊదటం మొదలు పెట్టే రోజులు వచ్చినప్పుడు
దేవుని రహస్య ప్రణాళిక సమాప్తమౌతుంది. దేవుడు
తన సేవకులైన ప్రవక్తలకు ఈ రహస్యాన్ని ముందే
చెప్పాడు” అని అన్నాడు.
8నేను పరలోకం నుండి విన్న స్వరం మళ్ళీ నాతో,
“వెళ్ళు. సముద్రం మీదా, భూమ్మీదా, నిలబడి ఉన్న
దూత చేతిలో తెరువబడివున్న గ్రంథాన్ని తీసుకో!”
అని అన్నది.
9అందువల్ల, నేను దేవదూత దగ్గరకు వెళ్ళి, ఆ
చిన్న గ్రంథాన్నివ్వమని అడిగాను. ఆయన నాతో,
“ఇది తీసుకొని తిను. అది నీ కడుపుకు చేదు కలిగి
స్తుంది. కాని నీ నోటికి తేనెలా మధురంగా ఉంటుంది”
అని అన్నాడు. 10నేనా చిన్న గ్రంథాన్ని, దూత
చేతినుండి తీసుకొని తినివేసాను. అది నా నోటికి
తేనెలా మధురంగా ఉండెను. కాని అది తిన్నాక నా
కడుపుకు చేదుగానుండెను.11ఆ తర్వాత ఆ దూత
నాతో, “నీవు చాలా మంది ప్రజల్ని, గురించి, దేశాల్ని
గురించి, రాజుల్ని గురించి మళ్ళీ ప్రవచనం చెప్పాలి”
అని అన్నాడు.

ఇద్దరు సాక్షులు

11 ఒక దేవదూత ఒక కొలత బద్ద లాంటిది నాకిచ్చి
ఈ విధంగా అన్నాడు: వెళ్ళు. దేవుని మంది
రాన్ని, బలిపీఠాన్ని కొలత వేయి. ఎంతమంది ప్రజలు
ఆరాధిస్తున్నారో కూడా లెక్కపెట్టు. 2కాని వెలుపలి
ఆవర్ణం, యూదులుకాని వాళ్ళకివ్వబడింది. కనుక
దాన్ని కొలత వేయకుండా వదిలేయి. వాళ్ళు నలభై
రెండు నెలలు దాకా ఈ పవిత్ర నగరాన్ని త్రొక్కుతూ

నడుస్తారు. 3నేను నా యిరువురి సాక్షులకు శక్తినిస్తాను.
వాళ్ళు గోనె పట్ట కట్టుకొని పన్నెండువందల అరువది
దినాల దాకా దైవ సందేశం చెబుతారు. 4రెండు ఒలీవ
వృక్షాలు, రెండు దీపస్తంభాలు ఆ సాక్షులు. ఇవి ఈ
భూమిని పాలించే దేవుని సమక్షంలో ఉన్నాయి. 5వారికి
హాని కలిగించాలని ఎవరైనా ప్రయత్నం చేస్తే వాళ్ళ
నోళ్ళనుండి మంటలు వచ్చి, తమ శత్రువుల్ని మ్రింగి
వేస్తాయి. వారికి హాని తల పెట్టిన వాళ్ళు ఈ విధంగా
మరణిస్తారు. 6తాము దేవుని సందేశం బోధించే
కాలంలో వర్షం కురియకుండా చేయటానికి వాళ్ళు
ఆకాశాన్ని మూసి వేస్తారు. వాళ్ళకా శక్తి ఉంది. అంతేకాక,
నీళ్ళను రక్తంగా మార్చగల శక్తి కూడా వాళ్ళకు ఉంది.
రకరకాల తెగుళ్ళను తమకు యిష్టం వచ్చినప్పుడు
ప్రపంచంలో వ్యాపింప చేయగల శక్తి కూడా వాళ్ళకు
ఉంది.

7వాళ్ళు తమ సందేశం చెప్పటం ముగించాక,
మృగం పాతాళంనుండి మీదికి వచ్చి, వాళ్ళతో యుద్ధం
చేసి వాళ్ళను ఓడించి చంపి వేస్తుంది. 8వాళ్ళ దేహాలు
మహానగరపు వీధుల్లో పడి ఉంటాయి. ఈ మహానగరం
సొదొమతో, ఈజిప్టుతో పోల్చబడింది. ఇక్కడ ప్రభువు
సిలువకు వేయబడ్డాడు. 9మూడున్నర రోజులు ప్రతీ
దేశానికి, ప్రతీ జాతికి, ప్రతీ భాషకు, ప్రతీ గుంపుకు
చెందిన ప్రజలు, ఆ శవాలను చూస్తారు. వాళ్ళు వాటిని
సమాధి చేయటానికి నిరాకరిస్తారు. 10ఈ యిరువురు
ప్రవక్తలు భూమ్మీద నివసిస్తున్న వాళ్ళకు కష్టాలు కలి
గించారు. కనుక ప్రజలు ఆ ప్రవక్తలు మరణించటం
చూసి ఆనందించారు. పరస్పరం కానుకలు పంపు
కున్నారు. వేడుకలు చేసుకొన్నారు.

11కాని మూడున్నర రోజుల తర్వాత దేవుడు ప్రవ
క్తల్లో మళ్ళీ ప్రాణం పోశాడు. వాళ్ళు లేచి నిలుచు
న్నారు. వీళ్ళను చూసిన ప్రజలు చాలా భయపడి
పోయారు. 12అప్పుడు పరలోకంనుండి ఒక స్వరం
బిగ్గరగా, "మీదికి రండి" అని అనటం వాళ్ళు విన్నారు.
శత్రువులు చూస్తుండగా, వాళ్ళు ఒక మేఘం మీద పర
లోకానికి వెళ్ళిపోయారు.

13అదే క్షణంలో ఒక పెద్ద భూకంపం వచ్చింది.
పట్టణంలో పదవ భాగం నాశనమైపోయింది. భూ
కంపం వల్ల సుమారు ఏడువేల మంది మరణించారు.
బ్రతికున్న వాళ్ళు చాలా భయపడిపోయి పరలోకంలో
ఉన్న దేవుణ్ణి స్తుతించారు.

14రెండవ శ్రమ ముగిసింది. మూడవ శ్రమ త్వరలో
జరుగనుంది.

ఏడవ బూర

15ఏడవ దేవదూత తన బూర ఊదాడు. పరలోకం
నుండి అనేక స్వరాలు యిలా బిగ్గరగా అనటం విని
పించింది:

"ప్రపంచం మన ప్రభువు రాజ్యంగా మారింది.
ఆయన క్రీస్తు రాజ్యంగా మారింది. ఆయన
చిరకాలం రాజ్యం చేస్తాడు."

16దేవుని సమక్షంలో సింహాసనాలపై కూర్చొన్న
యిరువది నాలుగు మంది పెద్దలు సాష్టాంగపడ్డారు.
17వాళ్ళు దేవుణ్ణి పూజిస్తూ ఈ విధంగా అన్నారు:

"ప్రభూ! సర్వ శక్తివంతుడవైన దైవమా!
నీవు ప్రస్తుతం ఉన్నావు. గతంలో ఉన్నావు.
నీ గొప్పశక్తిని ఉపయోగించి మళ్ళీ పాలిం
చటం మొదలుపెట్టావు. కనుక నీకు మా
కృతజ్ఞతలు!
18 దేశాలు ఆగ్రహం చెందాయి. ఇప్పుడు నీకు
ఆగ్రహం వచ్చింది. చనిపోయిన వాళ్ళపై
తీర్పు చెప్పే సమయం వచ్చింది. నీ సేవ
కులైన ప్రవక్తలకు ప్రతిఫలం యిచ్చే
సమయం వచ్చింది. నీ పవిత్రులకు, నీ
నామాన్ని గౌరవించే వాళ్ళకు, సామాన్యు
లకు పెద్దలకు, అందరికీ ప్రతిఫలం యిచ్చే
కాలం వచ్చింది. భూమిని నాశనం చేసే
వాళ్ళను నాశనం చేసే కాలం వచ్చింది."

19అప్పుడు పరలోకంలో ఉన్న దేవుని మందిరం
తెరువబడింది. ఆ మందిరంలో ఉన్న ఆయన పరి
శుద్ధమైన ఒడంబడిక మందసం కనిపించింది. అప్పుడు
మెరుపులు, గర్జనలు, ఉరుములు, భూకంపము, పెద్ద
వడగండ్లవాన వచ్చాయి.

స్త్రీ, ఘటసర్పం

12 పరలోకంలో ఒక గొప్ప అద్భుతమైన దృశ్యం
కనిపించింది. సూర్యుణ్ణి తన వస్త్రంగా,
చంద్రుణ్ణి తన పాదాల క్రింద, పన్నెండు నక్షత్రాల
కిరీటాన్ని తలపై పెట్టుకొన్న ఒక స్త్రీ కనిపించింది.
2ఆమె గర్భంతో ఉంది. ప్రసవించే సమయం రావటం
వల్ల ఆమె నొప్పులతో బిగ్గరగా కేక వేసింది. 3అప్పుడు
పరలోకంలో ఇంకొక దృశ్యం కనిపించింది. ఒక పెద్ద
ఘటసర్పం, ఏడు తలలతో, పది కొమ్ములతో కని
పించింది. అది ఎర్రగా ఉంది. అ ఏడు తలలమీద
ఏడు కిరీటాలు ఉన్నాయి. 4ఆ ఘటసర్పం తన తోకతో
ఆకాశం నుండి నక్షత్రాలలో మూడవభాగాన్ని ఊడ్చి,
వాటిని భూమ్మీదికి పారవేసింది. ఆ స్త్రీ ప్రసవించిన
వెంటనే శిశువును మ్రింగి వేద్దామని, ఆ ఘటసర్పం
ప్రసవించబోయే ఆ స్త్రీ ముందు నిలబడివుంది. 5ఆమె
ఒక మగశిశువును ప్రసవించింది. ఆ బాలుడు దేశాలను
గొప్ప అధికారంతో పాలిస్తాడు. ఆ శిశువును ఎవరో

ఎత్తుకొని దేవుని సింహాసనం దగ్గరకు తీసుకు వెళ్ళారు.
6ఆ స్త్రీ ఎడారి ప్రాంతానికి పారిపోయింది. ఆమెను
పన్నెండు వందల అరువది రోజులదాకా జాగ్రత్తగా
చూసుకోవటానికి దేవుడు ఒక స్థలం ఏర్పాటు చేశాడు.
7పరలోకంలో ఒక యుద్ధంజరిగింది. మిఖాయేలు,
అతని దూతలు, ఘటసర్పంతో యుద్ధం చేసారు.
ఘటసర్పం తనదూతలతో తిరిగి యుద్ధం చేసింది.
8ఆ ఘటసర్పానికి తగినంత శక్తి ఉండనందువల్ల ఓడి
పోయిపరలోకంలో వాటి స్థానాన్ని పోగొట్టుకొన్నాయి.
9వాళ్ళు ఆ ఘటసర్పాన్ని భూమ్మీదికి త్రోసి వేశారు.
ఇది ప్రపంచాన్ని తప్పుదారి పట్టించే ఆది సర్పం.
చాలాకాలం నుండి ఉన్న ఈ ఘటసర్పానికి దయ్యమని,
సైతాను అని పేరు. ఆ ఘటసర్పాన్ని, దాని దూతల్ని
వాళ్ళు క్రిందికి త్రోసి వేశారు.
10పరలోకం నుండి ఒక పెద్దస్వరం బిగ్గరగా యిలా
అనటం విన్నాను: "మనదేవుని ముందు మన సోద
రుల్ని రాత్రింబగళ్ళు నిందించే వాడు క్రిందికి త్రోసి
వేయబడ్డాడు. అందుకే మన దేవుని రాజ్యం వచ్చింది.
రక్షణ శక్తి లభించింది. ఆయన క్రీస్తుకు అధికారం
వచ్చింది. 11గొఱ్ఱెపిల్ల రక్తంతో, తాము బోధించిన
సత్యంతో మన సోదరులు వాణ్ణి ఓడించారు. వాళ్ళు
తమ జీవితాల్ని, చావుకు భయపడేటంతగా ప్రేమించ
లేదు. 12కనుక పరలోకమా! ఆనందించు. పరలోకంలో
ఉన్న ప్రజలారా! ఆనందించండి. ప్రపంచమా! నీలో
సైతాను ప్రవేశించాడు కనుక నీకు శాపం కలుగుతుంది!
సముద్రమా! నీకు శాపం కలుగుతుంది! సైతానుకు
తన కాలం తీరిందని తెలుసు. కనుక వాడు చాలా
కోపంతో ఉన్నాడు."
13ఘటసర్పం తాను భూమ్మీదకు విసిరివేయ
బడటం గమనించి మగశిశువును ప్రసవించిన స్త్రీని
వెంటాడింది. 14ఆమెకోసం ఎడారి ప్రాంతంలో
ఏర్పాటు చేయబడిన స్థలానికి ఆమె ఎగిరిపోవటానికి,
దేవుడు ఆమెకు రెండు పక్షిరాజు రెక్కల్ని యిచ్చాడు.
అక్కడ ఆ ఘటసర్పానికి దూరంగా ఆమె మూడున్నర
సంవత్సరాలు జాగ్రత్తగా పోషించబడుతుంది. 15ఆ
సర్పం తన నోటినుండి నీళ్ళను వదిలింది. ఆ నీళ్ళు
ఒక నదిలా ప్రవహించాయి. ఆ నీళ్ళు ఆమెను కొట్టుకు
పోయేటట్లు చేయాలని ఆ ఘటసర్పం ప్రయత్నిం
చింది.
16కాని భూమి తన నోరు తెరిచి ఘటసర్పం కక్కిన
నీటిని త్రాగి ఆ స్త్రీని రక్షించింది. 17ఆ స్త్రీని చూసి
ఘటసర్పానికి చాలా కోపం వచ్చింది. అది ఆమె
యొక్క మిగతా సంతానంతో యుద్ధం చేయాలని
వెళ్ళింది. దేవుని ఆజ్ఞలను పాటిస్తూ యేసును గురించి
సాక్ష్యం చెప్పింది ఈమె మిగతా సంతానమే.
18వారితో యుద్ధంచేయుటకై ఆ ఘట సర్పం
సముద్రతీరం దగ్గర నిలుబడి ఉంది.

సముద్రం నుండి మృగం రావటం

13 సముద్రం నుండి ఒక మృగం రావటం నేను
చూసాను. దానికి పది కొమ్ములు, ఏడు తలలు
ఉన్నాయి. ఆ పది కొమ్ములమీద పది కిరీటాలు
ఉన్నాయి. ప్రతి తలపై ఒక దేవ దూషణ పేరు
వ్రాయబడి ఉంది. 2నేను చూసిన ఆ మృగం ఒక
చిరుత పులిలా ఉంది. కాని దాని కాళ్ళు ఎలుగుబంటి
కాళ్ళలా ఉన్నాయి. దాని నోరు సింహం నోరులా
ఉంది. ఆ ఘటసర్పం ఆ మృగానికి తన శక్తిని, తన
సింహాసనాన్ని, గొప్ప అధికారాన్ని యిచ్చింది. 3ఆ
మృగానికి ఉన్న తలల్లో ఒక తలకు ప్రమాదకరమైన
గాయం ఉన్నట్లు కనిపించింది. కాని ఆ ప్రమాద కరమైన
గాయం మానిపోయింది. ప్రపంచమంతా ఆశ్చర్యపడి
ఆ మృగాన్ని అనుసరించింది. 4ఘటసర్పం ఆ మృగానికి
అధికారమిచ్చినందువల్ల మానవులు ఆ ఘటసర్పాన్ని
పూజించారు. వాళ్ళు మృగాన్ని కూడా పూజిస్తూ,
"మృగం వలె ఎవరున్నారు? మృగంతో ఎవరు యుద్ధం
చేయగలరు?" అని అన్నారు.
5గర్వంగా మాట్లాడటానికి, దైవ దూషణ చేయటా
నికి, తన అధికారాన్ని నలుబది రెండు నెలలు చెలాయిం
చడానికి ఆ మృగానికి నోరు యివ్వబడింది. 6ఆ మృగం
తన నోరు తెరచి దేవుణ్ణి దూషించింది. ఆయన
నామాన్ని, ఆయన నివసించే స్థానాన్ని, పరలోకంలో
నివసించే వాళ్లను దూషణ చేసింది. 7భక్తులతో యుద్ధం
చేసి జయించటానికి దానికి శక్తి యివ్వబడింది.
అంతేకాక, అన్ని జాతుల మీద, అన్ని గుంపుల మీద,
అన్ని భాషల మీద, అన్ని దేశాల మీద ఆ మృగానికి
అధికారమివ్వబడింది. 8ఈ భూమ్మీద నివసించే
వాళ్ళంతా, అంటే ప్రపంచం సృష్టింపబడిన నాటినుండి
ఎవరి పేర్లు వధింపబడిన గొఱ్ఱెపిల్ల జీవ గ్రంథంలో
వ్రాయబడలేదో, వాళ్ళు ఈ మృగాన్ని పూజిస్తారు.
9చెవులున్న వాళ్ళు వినండి:

10 బంధింపబడవలసిన వాడు బంధింపబడ
తాడు. కత్తితో వధింపబడవలసిన వాడు
వధింపబడతాడు. కనుక భక్తుల్లో శాంతము,
విశ్వాసము ఉండాల్సి వస్తుంది.

భూమినుండి మృగం రావటం

11తదుపరి మరొక మృగం భూమిలోపలి నుండి
రావటం చూసాను. ఆ మృగానికి గొఱ్ఱెకు ఉన్నట్లు
రెండు కొమ్ములు ఉన్నాయి. కాని అది ఘటసర్పం
మాట్లాడినట్లు మాట్లాడింది. 12అది ప్రమాదకరమైన
గాయం నయమైన మొదటి మృగం పక్షాన, దాని అధి
కారమంతా ఉపయోగించి భూమిని, దానిపై నివసించే
వాళ్ళను, మొదటి మృగాన్ని పూజించేటట్లు చేసింది.
13అది అద్భుతమైన సూచనలు చూపింది. ప్రజలు

చూస్తుండగా ఆకాశం నుండి మంటల్ని కూడా భూమ్మీ
దికి రప్పించింది. 14మొదటి మృగం పక్షాన సూచనలు
చూపటానికి దానికి అధికారమివ్వబడింది. ఈ అధికా
రంతో అది భూమ్మీద నివసించే వాళ్ళను మోసం
చేస్తోంది. కత్తితో గాయపడికూడా జీవించిన మృగానికి
గౌరవార్థంగా ఒక విగ్రహాన్ని స్థాపించమని ప్రజల్ని ఆజ్ఞా
పించింది. 15మొదటి మృగం యొక్క విగ్రహానికి
ప్రాణం పోసే శక్తి యివ్వబడింది. ఆ విగ్రహం మాట్లాడి,
తనను పూజించటానికి నిరాకరించిన వాళ్ళను చంపే
టట్లు చేసింది. 16అంతేకాక చిన్నా, పెద్దా, ధనికుడూ,
పేదవాడు, బానిస, స్వతంత్రుడు అనే బేధం లేకుండా
ప్రతి ఒక్కడూ తన కుడి చేతి మీదగాని, నుదుటిమీద
గాని, ఒక ముద్ర వేసుకోవాలని నిర్బంధం చేసింది.
17ఈ ముద్ర లేకుండా ఎవ్వరూ అమ్మటం కాని,
కొనటం కాని, చేయరాదని యిలా చేసింది. ఈ ముద్ర
లలో ఆ మృగం పేరు, లేక వాని పేరు సంఖ్య వ్రాయబడి
ఉంది. 18ఇక్కడే తెలివి కావాలి. ఆ పరిజ్ఞానం ఉన్నవాడు
ఆ మృగం యొక్క సంఖ్య ఏదో చెప్పనీ! ఎందుకంటే
అది ఒక మనుష్యుని సంఖ్య. వాని సంఖ్య ఆరువందల
అరువదియారు.

గొఱ్ఱెపిల్ల మరియు లక్ష నలభైనాలుగువేలు

14 అప్పుడు నేను చూశాను. నా ముందు ఆ
గొఱ్ఱెపిల్ల కనబడినాడు. ఆయన సీయోను
పర్వతంపై నిలబడి ఉన్నాడు. ఆయనతో ఒకలక్షా
నలుబది నాలుగు వేల మంది ఉన్నారు. వాళ్ళ
నొసళ్ళపై ఆయన పేరు, ఆయన తండ్రి పేరు వ్రాయ
బడి ఉంది. 2పరలోకం నుండి నాకొక శబ్దం వినిపిం
చింది. ఆయన ధ్వని జలపాతపు ధ్వనిలా, పెద్ద ఉరుము
ధ్వనిలా ఉంది. నేను విన్న ఆ ధ్వని వీణను మీటి
నప్పుడు కలిగే ధ్వనిలా ఉంది.
3వాళ్ళు సింహాసనం ముందు, ఆ నాలుగు ప్రాణుల
ముందు, పెద్దల ముందు నిలబడి ఒక క్రొత్త పాట
పాడారు. భూలోకం నుండి విమోచించబడ్డ ఒక లక్షా
నలువది నాలుగు వేల మంది తప్ప యితరులు ఆ
పాట నేర్చుకోలేక పోయారు. 4వీళ్ళు స్త్రీ సంపర్కంతో
మలినం కాకుండా పవిత్రంగా ఉన్నవాళ్ళు. వీళ్ళు గొఱ్ఱె
పిల్ల ఎక్కడికి వెళ్ళినా ఆయన్ని అనుసరించే వాళ్ళు.
వీళ్ళు మానవులనుండి కొనుక్కోబడి ప్రథమ ఫలంగా
దేవునికి, గొఱ్ఱెపిల్లకు ప్రత్యేకింపబడినవాళ్ళు. 5వీళ్ళ
మాటల్లో అసత్యం లేదు. వీళ్ళు నిర్దోషులు.

ముగ్గురు దూతలు

6ఆ తర్వాత మరొక దూత మధ్యాకాశంలో ఎగ
రటం చూసాను. ప్రపంచంలో నివసించే ప్రజలందరికీ,
అంటే ప్రతీ దేశానికి, ప్రతీ జాతికి, ప్రతీ భాషకు ప్రతీ
గుంపుకు చెందిన ప్రజలకు ప్రకటించటానికి అతని
దగ్గర “అనంత జీవితాన్ని” గురించిన సువార్త ఉంది.
7అతడు బిగ్గరగా, “దేవునికి భయపడండి. ఆయన
మహిమను స్తుతించండి. ఆయన తీర్పు చెప్పే గడియ
దగ్గరకు వచ్చింది. ఆకాశాన్ని, భూమిని, సముద్రాన్ని,
నీటి ఊటలను సృష్టించిన వాణ్ణి పూజించండి” అని
అన్నాడు.
8రెండవ దూత మొదటి దూతను అనుసరిస్తూ,
“బాబిలోను పతనమైపోయింది. బాబిలోను మహా
నగరం పతనమైపోయింది. ‘వ్యభిచారం’ అనబడే
మద్యాన్ని దేశాలకు త్రాగించింది ఇదే” అని అన్నాడు.
9మూడవ దూత మొదటి యిద్దరిని అనుసరిస్తూ
బిగ్గరగా, “మృగాన్ని గాని, దాని విగ్రహాన్ని గాని పూజించి
దాని ముద్రను నుదుటిమీద గాని, చేతిమీదకాని
వేయించు కొన్నవాడు దేవుని కోపమనే మద్యాన్ని
త్రాగక తప్పదు. 10ఈ మద్యం దేవుని ఆగ్రహం అనబడే
గిన్నెలో పూర్తి ఘాటుతో చేయబడింది. అంతేకాక
పరిశుద్ధమైన దూతల ముందు, గొఱ్ఱెపిల్ల ముందు
మండుతున్న గంధకంతో వానిని హింసిస్తారు. 11వాళ్ళు
కాలటం వల్ల రగులుతున్న పొగ చిరకాలం లేస్తూనే
ఉంటుంది. మృగాన్ని గాని, దాని విగ్రహాన్ని గాని
పూజించే వాళ్ళకు, లేక దాని పేరును ముద్రగా పొందిన
వాళ్ళకు పగలు, రాత్రి విరామం ఉండదు” అని
అన్నాడు. 12అంటే దేవుని ఆజ్ఞలను పాటించే పవిత్రులు
యేసుపట్ల విశ్వాసం ఉన్నవాళ్ళు సహనంగా ఉండాలి.
13ఆ తదుపరి పరలోకం నుండి ఒక స్వరం, “ఇది
వ్రాయి. ఇప్పటి నుండి ప్రభువులో చనిపోయిన వాళ్ళు
ధన్యులు” అని అన్నది.
“అది నిజం. వాళ్ళకిక విశ్రాంతి ఉంటుంది. ఇది
వరకు వాళ్ళు చేసిన మంచిపనులు వాళ్ళ వెంట
ఉంటాయి” అని పరిశుద్ధాత్మ అన్నాడు.

భూమ్మీద పంట కోత

14ఒక తెల్లటి మేఘం నాముందు కనిపించింది.
దానిమీద “మనుష్య కుమారుని”* లాంటివాడు
కూర్చొనివుండటం చూశాను. ఆయన తలపై బంగారు
కిరీటం ఉంది. ఆయన చేతిలో పదునైన కొడవలి
ఉంది 15ఆ తర్వాత మందిరం నుండి మరొక దూత
వచ్చాడు. అతడు బిగ్గరగా మేఘం మీద కూర్చొన్నవాణ్ణి
పిలిచి, “భూమ్మీద పంట పండింది. పంటను కోసే
సమయం వచ్చింది. నీ కొడవలి తీసుకొని పంటను
కోయి!” అని అన్నాడు. 16మేఘంమీద కూర్చొన్న
వాడు తన కొడవలిని భూమ్మీదికి విసిరాడు. వెంటనే
ఆ కొడవలి పంటను కోసింది.

మనుష్య కుమారుని ఇది యేసు క్రీస్తు యొక్క మరోపేరు. యేసు కొన్నిసార్లు తనను గురించి మాట్లాడుతూ ఈ పదాన్ని ఉపయోగించాడు. దానియేలు 7:13-14.

[17]పరలోకంలో ఉన్న మందిరంనుండి యింకొక
దూత వచ్చాడు. అతని దగ్గర కూడా ఒక పదునైన
కొడవలి ఉంది. [18]మరొకదూత బలిపీఠం నుండి
వచ్చాడు. అగ్నికి అధికారియైన యితడు బిగ్గరగా పదు
నైన కొడవలి ఉన్నవాణ్ణి పిలుస్తూ, "ద్రాక్ష పండింది.
నీ పదునైన కొడవలి తీసుకెళ్ళి భూమ్మీదవున్న ద్రాక్షా
తోటనుండి ద్రాక్షా గుత్తుల్ని కోయి" అని అన్నాడు.
[19]ఆ దూత కొడవలిని భూమ్మీదికి విసిరి ద్రాక్షా
పండ్లు కోసి వాటిని దేవుని కోపం అనబడే పెద్ద
తొట్టిలో వేసాడు. [20]ఊరికి అవతలవున్న ద్రాక్షా
తొట్టిలో ద్రాక్షాపళ్ళను వేసి వాటిని త్రొక్కారు.
దాన్నుండి రక్తం ప్రవహించింది. ఆ రక్తం గుఱ్ఱం నోటి
కళ్ళెం అంత ఎత్తు లేచి, సుమారు రెండు వందల
మైళ్ళదూరందాకా ప్రవహించింది.

ఏడు తెగుళ్ళతో ఏడుగురు దూతలు

15 నేను పరలోకంలో యింకొక అద్భుతమైన
దృశ్యం చూశాను. ఏడుగురు దూతలు ఏడు
చివరి తెగుళ్ళు పట్టుకొని ఉండటం చూశాను. వీటితో
దేవుని కోపం సమాప్తమౌతుంది. కనుక యివి చివరివి.
[2]నిప్పుతో కలిసిన గాజు సముద్రం లాంటి ఒక
సముద్రం నాకు కనిపించింది. మృగాన్ని, దాని
విగ్రహాన్ని జయించిన వాళ్ళు దాని నామానికున్న
సంఖ్యను జయించిన వాళ్ళు సముద్రతీరం మీద నిల
బడి ఉండటం చూసాను. వాళ్ళు తమ చేతుల్లో
దేవుడుంచిన వీణల్ని పట్టుకొని ఉన్నారు. [3]దేవుని
సేవకుడైన మోషే గీతాన్ని, గొఱ్ఱెపిల్ల గీతాన్ని వాళ్ళు
ఈ విధంగా పాడుతూ ఉన్నారు:

"ప్రభూ! సర్వశక్తి సంపన్నుడవైన దైవమా!
నీ కార్యాలు గొప్పవి. అద్భుతమైనవి. యుగ
యుగాలకురాజువు నీవు. నీ మార్గాలు సత్య
సమ్మతమైనవి. న్యాయసమ్మతమైనవి.
4 ఓ ప్రభూ! నీ కెవరు భయపడరు? నీ
నామాన్ని స్తుతించనివారెవరున్నారు? నీ
వొక్కడివే పరిశుద్ధుడవు. నీ నీతికార్యాలు
ప్రత్యక్షమైనవి. కనుక ప్రజలందరూ వచ్చి
నిన్ను ఆరాధిస్తారు."

[5]దీని తర్వాత పరలోకంలో ఉన్న మందిరాన్ని
చూసాను. అంటే సాక్ష్యపు గుడారము తెరుచుకోవటం
చూసాను. [6]ఆ మందిరం నుండి ఏడుగురు దేవదూతలు
ఏడు తెగుళ్ళతో బయటకు వచ్చారు. వాళ్ళు తెల్లటి
మెరిసే నార బట్టలు వేసుకొని ఉన్నారు. రొమ్ముల
మీద బంగారు దట్టి కట్టుకొని ఉన్నారు. [7]ఆ తర్వాత
ఆ నాలుగు ప్రాణుల్లో ఒకటి ఆ ఏడుగురి దూతలకు,
చిరంజీవి అయిన దేవుని ఆగ్రహంతో నిండిన ఏడు
బంగారు పాత్రల్ని యిచ్చింది. [8]ఆ మందిరమంతా
దైవశక్తి వల్ల మరియు ఆయన తేజస్సువల్ల కలిగిన
పొగలతో నిండిపోయింది. ఏడుగురు దూతలు తెచ్చిన
ఏడు తెగుళ్ళు పూర్తి అయ్యేవరకు ఆ మందిరంలో
ఎవ్వరూ ప్రవేశించలేకపోయారు.

కోపంతో నిండుకొన్న ఏడు పాత్రలు

16 మందిరం నుండి ఒక స్వరం బిగ్గరగా ఆ ఏడు
గురు దూతలతో, "వెళ్ళండి, దేవుని కోపంతో
నిండిపోయిన ఆ ఏడు పాత్రల్ని భూమ్మీద కుమ్మరిం
చండి" అని అనటం నాకు వినిపించింది.
[2]మొదటి దూత వెళ్ళి తన పాత్రను భూమ్మీద
కుమ్మరించాడు. మృగం ముద్రవున్న వాళ్ళ దేహాల
మీద, మృగం విగ్రహాన్ని పూజించిన వాళ్ళ దేహాలమీద,
బాధ కలిగించే వికారమైన కురుపులు లేచాయి.
[3]రెండవ దూత వెళ్ళి, తన పాత్రను సముద్రం
మీద కుమ్మరించాడు. ఆ సముద్రం శవంలోని రక్తంలా
మారిపోయింది. సముద్రంలో ఉన్న సమస్త జీవ
రాసులు మరణించాయి.
[4]మూడవ దూత తన పాత్రను నదులమీద, నీటి
ఊటలమీద కుమ్మరించాడు. వాటి నీళ్ళు రక్తంగా
మారాయి. [5]నీటి మీద అధికారమున్న దూత ఈ
విధంగా అనటం విన్నాను:

"నీవు న్యాయంగా తీర్పు చెప్పావు. నీవు
ప్రస్తుతం ఉన్నావు. గతంలో ఉండిన
వాడవు. నీవు పవిత్రమైన వాడవు, ఎందు
కంటే నీవు ఆవిధంగా తీర్పు తీర్చావు.
6 వాళ్ళు నీ భక్తుల రక్తాన్ని, నీ ప్రవక్తల రక్తాన్ని
కార్చారు. దానికి తగిన విధంగా నీవు
వాళ్ళకు త్రాగటానికి రక్తాన్నిచ్చావు."

[7]బలిపీఠం ఈ విధంగా సమాధానం చెప్పటం నేను
విన్నాను:

"ఔను ప్రభూ! సర్వ శక్తి సంపన్నుడవైన
ఓ దైవమా! నీ తీర్పులు సత్యసమ్మత
మైనవి. న్యాయసమ్మతమైనవి."

[8]నాల్గవ దూత తన పాత్రను సూర్యుని మీద కుమ్మ
రించాడు. ప్రజల్ని వేడితో మాడ్చి వేయటానికి సూర్యు
నికి అధికారమివ్వబడింది. [9]తీవ్రమైన వేడివల్ల ప్రజలు
మాడిపోయారు. వాళ్ళు ఈ తెగుళ్ళ మీద అధికార
మున్న దేవుని నామాన్ని దూషించారు. వాళ్ళు పశ్చా
త్తాపం చెందటానికి నిరాకరించారు. ఆయన్ని స్తుతించ
టానికి నిరాకరించారు.

10ఐదవ దూత తన పాత్రను మృగం యొక్క
సింహాసనం మీద క్రుమ్మరించాడు. వెంటనే వాని
రాజ్యం చీకటిలో మునిగి పోయింది. ప్రజలు నొప్పితో
తమ నాలుకలు కొరుక్కున్నారు. 11తమ బాధలకు,
తమ కురుపులకు పరలోకంలోవున్న దేవుణ్ణి దూషిం
చారు. కాని తాము చేసిన చెడ్డ పనులను మాని మారు
మనస్సు పొందటానికి నిరాకరించారు.
12ఆరవ దూత, తన పాత్రను యూఫ్రటీసు అను
మహానది మీద క్రుమ్మరించాడు. తూర్పున ఉన్న
రాజులకు మార్గం సిద్ధం కావాలని ఆ నది ఎండి
పోయింది. 13ఆ తర్వాత కప్పల్లా కనిపించే అసహ్య
కరమైన మూడు దయ్యాలు కనిపించాయి. అవి ఘట
సర్పం నోటినుండి, మృగం నోటినుండి, దొంగ ప్రవక్త
నోటినుండి బయటికి వచ్చాయి. 14అవి భూతాత్మలు.
వాటికి మహాత్కార్యలు చేసే శక్తి ఉంది. అవి సర్వ శక్తి
సంపన్నుడైన దేవుని 'మహాదినం' నాడు జరిగే యుద్ధాని
కోసం రాజుల్ని సిద్ధం చేయటానికి ప్రపంచంలోని
రాజులందరి దగ్గరికి వెళ్తాయి.
15"జాగ్రత్త! నేను దొంగలా వస్తాను. తన దుస్తులు
తన దగ్గర ఉంచుకొని, మేలుకొని ఉన్నవాడు ధన్యుడు.
అలా చేయకపోతే అతడు నగ్నంగా వెళ్ళి తన నగ్నతకు
అవమాన పడవలసి వస్తుంది."
16ఆ భూతాత్మలు హీబ్రూ భాషలో 'హార్‌మెగిద్దోను'
అనే ప్రదేశంలో రాజుల్ని సమావేశ పరిచాయి.
17ఏడవ దూత తన పాత్రను గాలిలో క్రుమ్మరిం
చాడు. మందిరంలో ఉన్న సింహాసనం మీదినుండి
ఒక స్వరం బిగ్గరగా "సమాప్తం" అని అన్నది. 18వెంటనే
మెరుపులు మెరిసాయి. ఉరుములు, గర్జనలు వినిపిం
చాయి. తీవ్రమైన భూకంపం వచ్చింది. మానవుడు
భూమ్మీద పుట్టిననాటినుండి అటువంటి భూకంపం
ఎన్నడూ జరుగలేదు. ఆ భూకంపం అంత తీవ్రంగా
ఉంది. 19మహానగరం మూడు భాగాలుగా చీలిపోయింది.
దేశాల్లో ఉన్న పట్టణాలు కూలిపోయాయి. దేవుడు
బాబిలోను మహానగరాన్ని శిక్షించటం మరచిపోలేదు.
దాని పాత్రలో 'తీవ్రమైన ఉగ్రత' అనబడే మద్యాన్ని
పోసాడు. 20ద్వీపాలు, పర్వతాలు మాయమై
పోయాయి. 21ఆకాశం నుండి పెద్ద వడగండ్లు వచ్చి
ప్రజలమీద పడ్డాయి. అవి ఒక్కొక్కటి అయిదేసి మణు
గుల బరువు ఉన్నాయి. ఈ వడగండ్లవాన కలిగించి
నందుకు ప్రజలు దేవుణ్ణి దూషించారు. ఈ వడగండ్ల
వల్ల ప్రజలకు చాలా బాధ కలిగింది.

మృగము పైనున్న స్త్రీ

17 ఏడు పాత్రలున్న ఏడుగురి దేవదూతల్లో ఒకడు
వచ్చి నాతో ఈ విధంగా అన్నాడు: అది పేరు
గాంచిన వేశ్య. బహు జనములమీద కూర్చున్న ఆ
వేశ్యకు యివ్వబడే శిక్షను నీకు చూపిస్తాను. నా వెంట
రా. 2దానితో భూపతులు వ్యభిచరించారు. ఈ
భూమ్మీద నివసించే ప్రజలు అది అందించే వ్యభిచార
మనే మద్యంతో మత్తెక్కిపోయారు.
3ఆ తర్వాత ఆ దేవదూత నన్ను ఆత్మద్వారా
ఒక ఎడారి ప్రాంతానికి తీసుకు వెళ్ళాడు. అక్కడ ఒక
స్త్రీ ఎర్రటి, ఊదా రంగులుగల మృగం మీద కూర్చొని
ఉండటం చూసాను. ఆ మృగం మీద దూషణలు
వ్రాయబడి ఉన్నాయి. ఆ మృగానికి ఏడు తలలు,
పదికొమ్ములు ఉన్నాయి. 4ఆ స్త్రీ ఊదా, ఎరుపు
రంగుగల వస్త్రాల్ని కట్టుకొని ఉంది. బంగారుతో, రత్నా
లతో, ముత్యాలతో చేసిన మెరిసే ఆభరణాలను వేసు
కొని ఉంది. అది తన చేతిలో ఒక బంగారు పాత్రను
పట్టుకొని ఉంది. ఆ పాత్ర అసహ్యమైన వాటితో,
అది చేసిన వ్యభిచార కల్మషంతో నిండివుంది. 5ఈ
పేరు దాని నుదుటి మీద వ్రాయబడి ఉన్నది:

బాబిలోను మహానగరం
వేశ్యలకు తల్లి!
ప్రపంచంలోని కల్మషాలకు తల్లి!

6ఆ స్త్రీ భక్తుల రక్తాన్ని త్రాగి, మత్తుగా ఉండటం
చూసాను. ఆ రక్తం యేసును గురించి సాక్ష్యం చెప్పిన
వాళ్ళది. నేనా స్త్రీని చూసి ఆశ్యర్యపడ్డాను. 7అప్పుడు
ఆ దేవదూత నాతో ఈ విధంగా అన్నాడు, "నీ వెందుకు
అంత ఆశ్చర్యపడుతున్నావు? ఆ స్త్రీ యొక్క రహస్యం
నీకు చెబుతాను. ఆమె స్వారీ చేసే ఏడుతలల, పది
కొమ్ముల మృగాన్ని గురించి చెపుతాను. 8నీవు చూసిన
మృగం ప్రస్తుతం లేదు. ఒకప్పుడు ఉండింది. పాతాళం
నుండి లేచి వచ్చి అది నాశనమౌతుంది. ఆ మృగం
ఒకప్పుడు ఉండేది. ఇప్పుడు లేదు. భవిష్యత్తులో
వస్తుంది. కనుక ప్రపంచంలో ఉన్నవాళ్ళు ఆ మృగాన్ని
చూసి దిగ్భ్రాంతి చెందుతారు. సృష్టి మొదలైనప్పటి
నుండి వీళ్ళ పేర్లు జీవ గ్రంథంలో వ్రాయబడలేదు.
9"దీన్ని అర్థం చేసుకోవటానికి బుద్ధి అవసరం."
ఆ ఏడుతలలు ఆ స్త్రీ కూర్చొన్న ఏడుకొండలు. ఆ
ఏడు తలలు ఏడుగురు రాజులతో పోల్చబడ్డాయి.
10ఐదుగురు పడిపోయారు. ఒకడు ఉన్నాడు. ఇంకొ
కడు యింకా రాలేదు. అతడొచ్చాక కొద్దికాలం
ఉంటాడు. 11ఒకప్పుడు ఉండి ప్రస్తుతము లేని మృగము
ఎనిమిదవ రాజు. అతడు ఏడుగురిలో ఒకడు. అతడు
కూడా నాశనమౌతాడు.
12"నీవు చూసిన ఆ పది కొమ్ములు పదిమంది
రాజులు. వాళ్ళకు యింకా రాజ్యము లభించలేదు.
కాని వాళ్లకు రాజులకున్న అధికారము, మృగంతో
పాటు ఒక గంట సమయం మాత్రమే లభిస్తుంది.
13వాళ్ళందరి ఉద్దేశ్యం ఒకటి. దాని కోసం తమ శక్తిని,
అధికారాన్ని ఆ మృగానికిచ్చారు. 14వాళ్ళు గొఱ్ఱె

పిల్లతో యుద్ధం చేస్తారు. కాని గొఱ్ఱెపిల్ల ప్రభువులకు
ప్రభువు. రాజులకు రాజు. కనుక విజయం పొందు
తాడు. ఆయన వెంట ఆయన పిలిచిన వాళ్ళు, ఆయన
ఎన్నుకొన్నవాళ్ళు, ఆయన్ని విశ్వసించే వాళ్ళు
ఉంటారు.”
15ఆ తర్వాత దూత నాతో ఈ విధంగా అన్నాడు:
“నీవు ఆ వేశ్య కూర్చున్న నీళ్ళను చూసావు. ఆ
నీళ్ళు ప్రజల గుంపుల్ని, జాతుల్ని, దేశాలను, భాషలను
సూచిస్తోంది. 16నీవు చూసిన మృగము, దాని పది
కొమ్ములు ఆ వేశ్యను ద్వేషిస్తాయి. అవి ఆమె దగ్గర
ఉన్నవన్నీ తీసుకొని ఆమెను నగ్నంగా వదిలేస్తాయి.
ఆమె దేహాన్ని తిని, ఆమెను మంటల్లో కాల్చివేస్తాయి.
17దేవుడు తన ఉద్దేశ్యం నెరవేర్చుమని వాటి హృదయా
లకు చెప్పాడు. కనుక ఆ పదికొమ్ములు తమ రాజ్యాన్ని
దేవుడు చెప్పిన మాట నెరవేరే వరకు ఆ మృగానికి
యివ్వటానికి అంగీకరించాయి. 18నీవు చూసిన ఆ
స్త్రీ భూలోకంలోని రాజులను పాలించే మహానగరం.”

బాబిలోను పతనము

18 ఇది జరిగిన తర్వాత పరలోకంనుండి మరొక
దూత దిగి రావటం చూసాను. అతని తేజస్సు
భూమిని ప్రకాశింప చేసింది. 2అతడు బిగ్గరగా యిలా
అన్నాడు:

“బాబిలోను మహానగరం కూలిపోయింది,
కూలిపోయింది. అది అక్కడ దయ్యాలకు
నివాసమైంది. పతి దురాత్మకు అది తిరుగు
లాడు స్థలమైంది. ప్రతి ఏవగింపు కలిగించే
అపవిత్రమైన పక్షికి అది సంచరించు స్థల
మైంది.
3 దేశాలన్నీ దాని వ్యభిచారమనే మద్యాన్ని
త్రాగాయి. దేవుని ఆగ్రహమనే మద్యాన్ని
త్రాగి మత్తెక్కి పోయాయి. భూరాజులు
దాంతో వ్యభిచరించారు. ప్రపంచంలోని
వర్తకులు, దాని మితి మీరిన విలాసాలతో
ధనవంతులయ్యారు.”

4ఆ తదుపరి ఇంకొక స్వరం పరలోకంలో నుండి
ఈ విధంగా అనటం విన్నాను:

“నా ప్రజలారా! దానిలో నుండి బయటకు
రండి. ఎందుకంటే దాని పాపాల్లో మీరు
పాలు పంచుకోరు. అప్పుడు దానికున్న
తెగుళ్ళు మీకు రావు.
5 దాని పాపాలు ఆకాశం అంత ఎత్తుగా పేరుకు
పోయాయి. దేవునికి దాని నేరాలు జ్ఞాపకం
ఉన్నాయి.
6 అది యిచ్చింది తిరిగి దానికే యివ్వండి.
అది చేసిన దానికి రెండింతలు దానికి చెల్లిం
చండి. దాని పాత్రలో రెండింతలు ఘాటుగా
ఉన్న మద్యాన్ని పొయ్యండి.
7 ఆ పట్టణం అనుభవించిన పేరు ప్రతిష్టలకు
సమానంగా అది అనుభవించిన సుఖాలకు
సమానంగా దానికి దుఃఖాలు కలిగించి
హింసించండి. అది తన మనస్సులో, ‘నేను
రాణిలా సింహాసనంపై కూర్చుంటాను.నేను
ఎన్నటికీ వితంతువును కాను. నేను ఎన్న
టికీ దుఃఖించను’ అని తనలో గర్విస్తుంది.
8 అందువల్ల చావు, దుఃఖము, కరువు, తెగులు
ఒకేరోజు వచ్చి దాన్ని బాధిస్తాయి. దానిపై
తీర్పు చెప్పే మన ప్రభువైన దేవుడు శక్తి
వంతుడు కనుక దాన్ని మంటల్లో కాల్చి
వేస్తాడు.”

9దానితో వ్యభిచరించి సుఖాలనుభవించిన భూరా
జులు అది మండుతున్నప్పుడు వచ్చిన పొగలు చూసి
దానికోసం గుండెలు బాదుకొని దుఃఖిస్తారు. 10దానికి
జరుగుతున్న హింసను చూసి భయపడి దూరంగా
నిలబడి,

‘అయ్యో! అయ్యో! మహానగరమా! శక్తి
వంతమైన బాబిలోను నగరమా! ఒకే ఒక
గంటలో నీకు నాశనం వచ్చింది’ అని
విలపిస్తారు.

11ప్రపంచంలోని వర్తకులు తమ వస్తువులు యిక
మీదట కొనేవారు ఎవ్వరూ ఉండరు కనుక తమ నష్టానికి
దానిమీద విలపిస్తారు. 12వీళ్ళు బంగారు, వెండి వస్తు
వులు, రత్నాలు, ముత్యాలు, సున్నితమైన నార బట్టలు,
ఊదారంగు వస్త్రాలు, పట్టు వస్త్రాలు, ఎర్రటి రంగుగల
వస్త్రాలు, దబ్బచెట్ల పలకలు, దంతంతో, మంచి
చెక్కతో, కంచుతో, ఇనుముతో, చలువరాతితో చేసిన
అన్ని రకాల వస్తువులు, 13దాల్చిన చెక్క, ఓమము,
అగరుబత్తులు, మంచి అత్తరు, సాంబ్రాణి, ద్రాక్షారసం,
ఒలీవ నూనె, మెత్తని పిండి, గోధుమలు, పశువులు,
గొర్రెలు, గుర్రాలు, బండ్లు, బానిసలు, మనుష్యుల
శరీరాలు, ప్రాణాలు అమ్మేవాళ్ళు.
14వాళ్ళు,

‘నీవు కోరిన ఫలము దొరక లేదు. నీ ఐశ్వ
ర్యము, నీ భోగము నశించి పొయ్యాయి.
అవి మళ్ళీ రావు’

అని అన్నారు.

15వస్తువులు అమ్మి ధనం గడించిన వర్తకులు ఆమె అనుభవిస్తున్న హింసను చూసి భయపడి దూరంగా నిలుచుంటారు. వాళ్ళు దుఃఖంతో విలపిస్తారు. 16వాళ్ళు,

‘అయ్యో! అయ్యో! సున్నితమైన వస్త్రాల్ని, ఊదారంగు వస్త్రాల్ని, ఎర్రటి రంగు వస్త్రాల్ని ధరించిన మహానగరమా! బంగారుతో, రత్నాలతో, ముత్యాలతో చేసిన నగలు ధరించిన మహానగరమా!
17 ఒకే ఒక గంటలో నీ ఐశ్వర్యమంతా నశించి పోయిందే!’ అని విలపిస్తారు

“ప్రతి నావికాధికారుడు, ఓడలో ప్రయాణం చేసే ప్రతి యాత్రికుడు, నావికులు, సముద్రం ద్వారా తమ జీతం గడించి జీవించే వాళ్ళు అందరూ దూరంగా నిలబడి ఉన్నారు. 18ఆ పట్టణం కాలుతున్నపుడు వచ్చే పొగలను చూసి వాళ్ళు ఆశ్చర్యంతో, “ఈ మహా నగరమంత గొప్పగా ఏ పట్టణమైనా ఉందా?” అని అంటారు. 19వాళ్ళు దుఃఖంతో విలపిస్తూ, దుమ్మును నెత్తిన వేసుకొంటూ,

‘అయ్యో! అయ్యో! మహానగరమా! సముద్రంలో ఓడ ఉన్న ప్రతి ఒక్కడూ దాని ధనం వల్ల ధనికులయ్యారే! ఒకే ఒక గంటలో ఆమె నాశనమయ్యిందే! అని ఏడుస్తారు.
20 పరలోకమా! దాని పతనానికి ఆనందించు! విశ్వాసులారా! అపొస్తలులారా! ప్రవక్తలారా! ఆనందించండి. అది మీతో ప్రవర్తించిన విధానానికి దేవుడు దానికి తగిన శిక్ష విధించాడు’”

అని అంటారు.

21అప్పుడు ఒక శక్తివంతుడైన దూత తిరుగటిరాయి వంటి పెద్దరాయిని ఎత్తి సముద్రంలో పారవేసి ఈ విధంగా అన్నాడు:

“గొప్ప శక్తితో బాబిలోను మహానగరం క్రిందికి పారవేయబడుతుంది. అది మళ్ళీ కనిపించదు.
22 వీణను వాయించే వాళ్ళ సంగీతం, యితర వాయిద్యాలు వాయించే వాళ్ళ సంగీతం, పిల్లనగ్రోవి ఊదేవాళ్ళ సంగీతం, బూర ఊదేవాళ్ళ సంగీతం, నీలో మళ్ళీ వినిపించదు. పని చేయగలవాడు నీలో మళ్ళీ కనిపించడు. తిరుగటి రాయి శబ్దం మళ్ళీ నీలో వినిపించదు.
23 దీపపు కాంతి నీలో మళ్ళీ ప్రకాశించదు. క్రొత్త దంపతుల మాటలు నీలో మళ్ళీ వినిపించవు. నీ వర్తకులు ప్రపంచంలో గొప్పగా ఉన్నారు. నీ ఇంద్రజాలంతో దేశాలు తప్పుదారి పట్టాయి.
24 ఆ పట్టణంలో ప్రవక్తల రక్తం, పవిత్రుల రక్తం కనిపించింది ప్రపంచంలో వధింపబడిన వాళ్ళందరి రక్తం, ఆ పట్టణంలో కనిపించింది.’

దేవుణ్ణి స్తుతించండి

19 ఇది జరిగిన తర్వాత పరలోకంలో ఒక పెద్ద ప్రజా సమూహం మాట్లాడుతున్నట్లు నాకు ఒక స్వరం వినిపించి యిలా అన్నది:

“దేవుణ్ణి స్తుతించండి! రక్షణ, మహిమ, అధికారం మనదేవునిదే.
2 ఆయన నీతిమంతుడు కనుక న్యాయంగా సత్యంగా తీర్పు చెబుతాడు. తన వ్యభిచారంతో ప్రపంచాన్ని పాడు చేసిన ఆ వేశ్యను ఆయన శిక్షించాడు. తన సేవకుల రక్తానికి దానిపై కక్ష తీర్చుకొన్నాడు.”
3వాళ్ళందరు మళ్ళీ, ఇలా అన్నారు:

“దేవుణ్ణి స్తుతించండి! కాలిన ఆ మహా నగరంనుండి పొగ ఆగకుండా మీదికి వెళ్తుంటుంది.”

4ఆ యిరవై నాలుగుమంది పెద్దలు సాష్టాంగ పడి సింహాసనంపై కూర్చొన్న దేవుణ్ణి ఆరాధించారు. అదే విధంగా ఆ నాలుగు ప్రాణులు కూడా ఆరాధించాయి. వాళ్ళు ఇలా
అన్నారు:

“ఆమేన్! దేవుణ్ణి స్తుతించండి!”

5అప్పుడు సింహాసనం నుండి ఒక స్వరం యిలా అన్నది:
“ఆయన సేవకులైన మీరంతా, చిన్నా, పెద్దా అనే బేధం లేకుండా మన దేవుణ్ణి స్తుతించండి ఆయనకు భయపడే మీరంతా మన దేవుణ్ణి స్తుతించండి.”

6ఆ తర్వాత నాకు ఒక ధ్వని వినిపించింది. ఆ ధ్వని పెద్ద ప్రజాసమూహం చేసిన ధ్వనిలా జలపాతం

చేసే ధ్వనిలా పెద్ద ఉరుముల ధ్వనిలా ఉంది. వాళ్ళు,
యిలా అన్నారు:

“దేవుణ్ణి స్తుతించండి. సర్వశక్తిసంపన్నుడు,
మన ప్రభువు అయిన దేవుడు మనల్ని
పాలిస్తున్నాడు.
7 మనం ఆనందించుదాం. సంతోషంతో
ఆయన్ని ఘనపర్చుదాం గొఱ్ఱెపిల్ల వివాహం
కానున్నది. ఆయన పెళ్ళి కూతురు తనకు
తానే సిద్ధం అయింది.
8 సున్నితమైన నార బట్టలు ఆమె ధరించ
టానికి యివ్వబడ్డాయి. అవి స్వచ్ఛంగా
తెల్లగా ఉన్నాయి.”

(సున్నితమైన నార బట్టలు పవిత్రులు చేసిన నీతి
పనులను సూచిస్తున్నాయి).
9 ఆ తదుపరి దూత నాతో, “ఇది వ్రాయి. గొఱ్ఱెపిల్ల
పెళ్లి విందుకు ఆహ్వానింపబడ్డ వాళ్ళు ధన్యులు.”
అతడు యింకా ఇలా అన్నాడు, “ఇవి నిజంగా దేవుని
మాటలు.”
10 ఇది విన్నాక అతన్ని ఆరాధించాలని నేను అతని
కాళ్ళ మీద పడ్డాను. కాని అతడు నాతో, “అలా చేయ
వద్దు. నేను నీ తోటి సేవకుణ్ణి. యేసు చెప్పిన దాన్ని
అనుసరించే సోదరుల సహచరుణ్ణి. దేవుణ్ణి ఆరాధించు.
యేసు చెప్పిన విషయాలనే ప్రవక్తలు కూడా చెప్పారు”
అని అన్నాడు.

తెల్లటి గుర్రంపై రౌతు

11 నేను తెరుచుకొని ఉన్న పరలోకాన్ని చూసాను.
నా ముందు ఒక తెల్లటి గుఱ్ఱం కనిపించింది. దాని
రౌతు నమ్మకమైన వాడని, సత్యవంతుడని పేరున్న
వాడు. అతడు నీతిగా తీర్పు చెబుతాడు. న్యాయంగా
యుద్ధం చేస్తాడు. 12 ఆయన కళ్ళు నిప్పులా మండుతూ
ఉన్నాయి. ఆయన తలమీద ఎన్నో కిరీటాలు
ఉన్నాయి. ఆయన మీద ఒక పేరు వ్రాయబడి ఉంది.
ఆయనకు తప్ప మరెవ్వరికీ ఆ పేరు తెలియదు.
13 ఆయన రక్తంలో ముంచబడిన వస్త్రాన్ని ధరించి
ఉన్నాడు. ఆయన పేరు దేవుని వాక్యం. 14 తెల్లగా పరి
శుద్ధంగా ఉన్న సున్నితమైన దుస్తులు వేసుకొని పర
లోకంలో ఉన్న సైనికులు తెల్లటి గుర్రాలపై స్వారీ
చేస్తూ ఆయన్ని అనుసరించారు. 15 దేశాలను ఓడించ
టానికి ఆయన నోటినుండి పదునైన కత్తి బయటకు
వచ్చింది. ఆయన దేశాలను గొప్ప అధికారంతో
పాలిస్తాడు. ఆయన సర్వ శక్తి సంపన్నుడైన దేవుని
ఆగ్రహమనబడే ద్రాక్షా గానుగను త్రొక్కుతాడు. ఆ
ఆగ్రహం తీవ్రమైనది. 16 ఆయన వస్త్రంమీద, ఆయన
తొడమీద:

“రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు”

అని వ్రాయబడి ఉంది.
17 ఒక దూత సూర్యునిలో నిలబడి ఉండటం
చూసాను. అతడు బిగ్గరగా గాలిలో ఎగురుతున్న పక్షు
లతో, “దేవుని గొప్ప విందుకొరకు అందరూ సమా
వేశం కండి. 18 మీరు వస్తే రాజుల మాంసం, సైన్యాధి
పతుల మాంసం, వీరుల మాంసం, గుఱ్ఱాల మాంసం,
రౌతుల మాంసం, ప్రజల మాంసం, బానిసలుకాని
వాళ్ళ మాంసం, బానిసల మాంసం, ముఖ్యమైన వాళ్ళ
మాంసం, తినటానికి లభిస్తుంది” అని అన్నాడు.
19 ఆ తదుపరి మృగము మరియు భూపాలకులు,
వాళ్ళ సైన్యాలు, అంతా కలిసి గుఱ్ఱంపై స్వారీ చేస్తున్న
వానితో, ఆయన సైన్యంతో యుద్ధం చేయటానికి
సిద్ధం అయ్యారు. 20 కాని ఆ మృగము బంధింపబడింది.
ఆ మృగం పక్షాన మహత్వపూర్వకమైన సూచనలు
చూపిన దొంగ ప్రవక్త కూడా బంధింపబడ్డాడు. వాడు
ఈ సూచనలతో మృగం యొక్క ముద్రను పొందిన
వాళ్ళను, ఆ మృగాన్ని ఆరాధించిన వాళ్ళను మోసం
చేస్తూపోయాడు. వీళ్ళందరిని గంధకంతో మండు
తున్న భయానకమైన గుండంలో ఆ గుఱ్ఱంపై స్వారీ
చేస్తున్న వాడు సజీవంగా పడవేసాడు. 21 గుఱ్ఱపు రౌతు
నోటినుండివచ్చిన కత్తితో మిగతా వాళ్ళు చంపబడ్డారు.
పక్షులు వచ్చి వీళ్ళ దేహాలను కడుపు నిండా తిన్నాయి.

వెయ్యి సంవత్సరాలు

20 పరలోకంలో నుండి ఒక దూత దిగి రావటం
చూసాను. అతని దగ్గర పాతాళలోకపు తాళం
చెవి ఉంది. అతని చేతిలో ఒక పెద్ద గొలుసు ఉంది.
2 అతడు ఘటసర్పాన్ని పట్టుకొని వెయ్యి ఏండ్లదాకా
బంధించి వేసాడు. దీన్ని ఆది సర్పమని, దయ్యమని,
సైతానని అంటారు. 3 అతడు దాన్ని పాతాళలోకంలో
పడవేసి, తాళం వేసి, దాని మీద ముద్ర వేసాడు.
వెయ్యి ఏండ్లు ముగిసేదాకా, అది దేశాలను మళ్ళీ
మోసం చెయ్యకుండా ఉండాలని ఈ విధంగా చేసాడు.
ఆ తర్వాత కొద్ది సమయం దానికి విడుదల ఇవ్వ
బడుతుంది.
4 నేను సింహాసనాలు చూసాను. తీర్పు చెప్పటానికి
అధికారం పొందినవారు ఆ సింహాసనాలపై కూర్చొని
ఉన్నారు. యేసు చెప్పిన సందేశాన్ని నమ్మకంగా బోధిం
చినందుకు దేవుని సందేశాన్ని ప్రకటించి నందుకు
తలలు కొట్టి వేయబడినవాళ్ళ ఆత్మల్ని చూసాను.
వీళ్ళు మృగాన్నిగాని, దాని విగ్రహాన్ని గాని ఆరాధించ
లేదు. వాళ్ళు దాని ముద్రను వాళ్ళ నొసళ్ళ మీదగాని,
చేతులమీదగాని వేయించుకోలేదు. వాళ్ళు మళ్ళీ బ్రతికి
క్రీస్తుతో పాటు వెయ్యి ఏండ్లు పాలించారు. 5 మిగతా
చనిపోయిన వాళ్ళు వెయ్యి ఏండ్లు పూర్తి అయ్యేదాకా

బ్రతికి రాలేదు. ఈ విధంగా చనిపోయి బ్రతికి రావటం
యిది మొదటిసారి. 6మొదటిసారి బ్రతికి వచ్చినవాళ్ళ
గుంపుకు చెందిన వాళ్ళు ధన్యులు. పరిశుద్ధమైన వాళ్ళు.
ఇక రెండవ మరణానికి* వాళ్ళపై అధికారము ఉండదు.
వాళ్ళు దేవునికి, క్రీస్తుకు యాజకులుగా ఉండి క్రీస్తుతో
సహా వెయ్యి ఏండ్లు రాజ్యం చేస్తారు.

సైతాను అపజయం పొందటం

7వెయ్యి ఏండ్లు గడిచాక సైతాను కారాగారంనుండి
విడుదల చేయబడతాడు. 8వాడు బయటకు వచ్చి
దేశాలను మోసం చేస్తాడు. వాడు ప్రపంచం నలు
మూలలకు, అంటే గోగు, మాగోగులకు వెళ్ళి యుద్ధం
చేయటానికి ప్రజల్ని సమకూరుస్తాడు. సముద్ర తీరాన
ఉన్న ఇసుక రేణువుల సంఖ్యతో సమానంగా వాళ్ళ
సంఖ్య ఉంటుంది. 9వాళ్ళు భూమి నలుమూలలకు
వెళ్ళి భక్తుల శిబిరాలను ఆక్రమించారు. దేవుడు
ప్రేమించే పట్టణాన్ని చుట్టుముట్టారు. కాని పర
లోకంలో నుండి అగ్ని కురిసి వాళ్ళను నాశనం చేసింది.
10ఇక వాళ్ళను మోసం చేసిన సైతాను మండుతున్న
గంధకపు గుండంలో పారవేయబడ్డాడు. దానిలో క్రూర
మృగం, దొంగ ప్రవక్త యింతకు ముందే పడవేయ
బడ్డారు. గుండం లోనే వాళ్ళు రాత్రింబగళ్ళు నిరంతరం
హింసింపబడతారు.

చనిపోయిన వాళ్ళపై తీర్పు

11తర్వాత నాకు ఒక పెద్ద సింహాసనము కనిపిం
చింది. అది తెల్లగా ఉంది. దానిపై కూర్చొన్నవాణ్ణి
చూసాను. భూమి, ఆకాశం ఆయన నుండి పారి
పొయ్యాయి. వాటికి స్థలం దొరకలేదు. అవి అదృశ్య
మయ్యాయి. 12నేను చనిపోయిన వాళ్ళను చూసాను.
అందులో గొప్పవాళ్ళు, కొద్దివాళ్ళు ఉన్నారు. వాళ్ళు
సింహాసనం ముందు నిలబడి ఉన్నారు. అప్పుడు
గ్రంథాలు తెరువబడ్డాయి. మరొక గ్రంథంకూడా తెరువ
బడింది. అది జీవగ్రంథం. చనిపోయిన వాళ్ళపై తీర్పు
చెప్పబడింది. వాళ్ళు చేసినవి ఆ గ్రంథాల్లో వ్రాయబడి
ఉన్నాయి. వాటి ప్రకారం వాళ్ళ మీద తీర్పు చెప్ప
బడింది. 13సముద్రం తనలో చనిపోయిన వాళ్ళను
విడుదల చేసింది. మృత్యువు తన మృత్యులోకంలో
ఉన్నవాళ్ళను విడుదల చేసింది. వాళ్ళు చేసిన వాటిని
బట్టి తీర్పు చెప్పబడింది. 14ఆ తర్వాత మృత్యువు,
మృత్యు లోకము, మంటలు ఉన్న గుండంలో పార
వేయబడ్డాయి. మంటల గుండం రెండవ మరణం.
15జీవ గ్రంథంలో పేరులేని వాడు మంటల గుండంలో
పారవేయబడ్డాడు.

రెండవ మరణం అంటే నరకం.

క్రొత్త యెరూషలేము

21 ఆ తర్వాత నేను ఒక క్రొత్త ఆకాశాన్ని, క్రొత్త
భూమిని* చూసాను. మొదటి ఆకాశం,
మొదటి భూమి అదృశ్యమయ్యాయి. ఇప్పుడు సము
ద్రము లేదు. 2నేను పరిశుద్ధ పట్టణమైన క్రొత్త యెరూష
లేము పరలోకం నుండి దిగిరావటం చూసాను. అది
దేవుని నుండి, పెళ్ళికుమారుని కోసం పెళ్ళికూతురిలా
అలంకరించుకొని దిగి వచ్చింది. 3సింహాసనం నుండి
ఒక స్వరం బిగ్గరగా, “ఇక నుండి దేవుడు మానవులతో
ఉంటాడు. వాళ్ళతో నివసిస్తాడు. వాళ్ళు ఆయన
ప్రజలు; ఆయన వాళ్ళ దేవుడై వాళ్ళతో స్వయంగా
ఉంటాడు. 4వాళ్ళ కళ్ళ నుండి కారిన ప్రతి కన్నీటి
బొట్టును తుడిచివేస్తాడు. పాత సంగతులు గతించి
పోయాయి. కనుక యిక మీదట చావుండదు. దుఃఖం
ఉండదు. విలాపం ఉండదు, బాధ ఉండదు” అని
అన్నది.
5సింహాసనంపై కూర్చొన్నవాడు, “నేను ప్రతి వస్తు
వును క్రొత్తగా చేస్తాను” అని అన్నాడు. “ఇవి విశ్వసింప
దగినవి, సత్యం, కనుక యివి వ్రాయి” అని అన్నాడు.
6ఆయన నాతో, “అంతా సమాప్తమైంది. అల్ఫా,
(ఆదిని) ఓమెగా (అంతాన్ని) నేనే. మొదటివాణ్ణి, చివరి
వాణ్ణి నేనే. దాహంతోవున్న వానికి ఊటనుండి జీవ
జలాన్ని ఉచితంగా ఇస్తాను. 7జయించినవాడు వీటన్ని
టికీ వారసుడౌతాడు. నేను అతనికి దేవునిగా, అతడు
నాకు కుమారునిగా ఉంటాము. 8కాని, పిరికి వాళ్ళు,
విశ్వాసం లేనివాళ్ళు, నీచులు, హంతకులు, అవినీతి
పరులు, ఇంద్ర జాలకులు, విగ్రహారాధకులు, అసత్యా
లాడేవాళ్ళు మండే గంధకమున్న భయానకమైన
గుండంలో ఉంటారు. యిది రెండవ మరణం” అని
అన్నాడు.
9ఏడు పాత్రలతో ఏడు చివరి తెగుళ్ళు పట్టుకొని
ఉన్నవారిలో ఒక దూతవచ్చి నాతో, “పెళ్ళికూతుర్ని,
అంటే గొఱ్ఱెపిల్ల భార్యను చూపిస్తాను రా!” అని
అన్నాడు. 10అతడు నన్ను ఆత్మ ద్వారా ఎత్తుగా
ఉన్న గొప్ప పర్వతం మీదికి తీసుకు వెళ్ళాడు. పర
లోకంలో ఉన్న దేవుని దగ్గరనుండి దిగివస్తున్న పరిశుద్ధ
పట్టణమైన యెరూషలేమును చూపించాడు. 11అది
దేవుని మహిమతో వెలుగుతూ ఉంది. దాని మహిమ
అమూల్యమైన ఆభరణంగా, అంటే సూర్య కాంత
మణిలా ఉంది. అది స్పటికంలా స్వచ్ఛంగా ఉంది.
12దాని చుట్టూ ఎత్తైన ఒక ప్రాకారం ఉంది. ఆ ప్రాకారా
నికి పన్నెండు ద్వారాలు ఉన్నాయి. పన్నెండుమంది
దేవదూతలు ఆ ద్వారాల యొద్ద ఉన్నారు. ఆ ద్వారాల
మీద ఇశ్రాయేలీయుల పన్నెండు గోత్రాల పేర్లు వ్రాయ

క్రొత్త ఆకాశాన్ని, క్రొత్త భూమిని యెషయా 65:17; 66:22 2 పేతురు 3:13 చూడండి.

బడ్డాయి. 13తూర్పు వైపు మూడు ద్వారాలు, ఉత్తరం
వైపు మూడు ద్వారాలు, దక్షిణం వైపు మూడు
ద్వారాలు, పడమర వైపు మూడు ద్వారాలు ఉన్నాయి.
14ఆ నగర ప్రాకారానికి పన్నెండు పునాదులున్నాయి.
వాటి మీద గొర్రెపిల్ల యొక్క పన్నెండుగురి అపొస్తలుల
పేర్లు ఉన్నాయి.

15నాతో మాట్లాడిన దూత దగ్గర బంగారంతో చేసిన
కొలత బద్ద ఉంది. అతడు దాని పట్టణాన్ని, దాని
ప్రాకారాన్ని, ద్వారాలను కొలవటానికి తెచ్చాడు. 16ఆ
పట్టణం చతురస్రంగా కట్టబడి ఉంది. దాని వెడల్పు,
పొడవు సమానంగా ఉన్నాయి. అతడు కొల బద్దతో
పట్టణాన్ని కొలిచాడు. దాని పొడవు, వెడల్పు, ఎత్తు,
1500 మైళ్ళు* ఉన్నట్లు కనుగొన్నాడు. 17ఆ పట్టణం
యొక్క ప్రాకారాన్ని కొలిచి దాని ఎత్తు ఆ నాటి
కొలత పద్ధతి ప్రకారం 144 మూరలు* ఉన్నట్లు
కనుగొన్నాడు. 18ఆ ప్రాకారం సూర్య కాంతములతో
కట్టబడి ఉంది. ఆ పట్టణం బంగారంతో కట్టబడి
ఉంది. అది గాజు వలె స్వచ్ఛంగా ఉంది. 19ఆ ప్రాకారాల
పునాదులు రకరకాల రత్నాలతో అలంకరింపబడి
ఉన్నాయి. మొదటి పునాదిరాయి సూర్య కాంతం,
రెండవది నీలం, మూడవది యమున, నాలుగవది
పచ్చ,

20ఐదవది వైఢూర్యం, ఆరవది కెంపు, ఏడవది
సువర్ణ రత్నము, ఎనిమిదవది గోమేధికము, తొమ్మి
దవది పుష్యరాగము, పదవది సువర్ణ సునీయము, పద
కొండవది పద్మరాగము, పన్నెండవది సుగంధము. 21ఆ
పన్నెండు ద్వారాలు పన్నెండు ముత్యాలతో చేయబడి
ఉన్నాయి. ఒక్కొక్క ద్వారం ఒక్కొక్క ముత్యంతో
చేయబడి ఉంది. ఆ పట్టణపు వీధులు మేలిమి బంగా
రంతో చేయబడి ఉన్నాయి. అవి గాజువలె స్వచ్ఛంగా
ఉన్నాయి.

22ఆ పట్టణంలో నాకు మందిరం కనిపించలేదు.
సర్వశక్తి సంపన్నుడు, ప్రభువు అయినటువంటి దేవుడు
మరియు గొర్రెపిల్ల ఆ పట్టణానికి 'మందిరమై ఉన్నారు'.
23దేవుని తేజస్సు ఆ పట్టణానికి వెలుగు నిస్తుంది.
గొర్రెపిల్ల ఆ పట్టణానికి జ్యోతి కాబట్టి ఆ పట్టణానికి
వెలుగునివ్వటానికి సూర్యచంద్రులు అవసరం లేదు.
24జనులు ఆ వెలుగులో నడుస్తారు. ప్రపంచంలో ఉన్న
రాజులు తమ ఘనతను ఆ పట్టణానికి తీసుకు వస్తారు.
25ఆ పట్టణంలో రాత్రి అనేది ఉండదు. కనుక ఆ
పట్టణం యొక్క ద్వారాలు ఎన్నటికీ మూయబడవు.
26జనముల గౌరవము, వారి కీర్తి, ఈ పట్టణానికి తేబడు
తాయి. 27అపవిత్రమైనది ఆ పటణ్ణంలో ప్రవేశింపదు.
అదే విధంగా అవమానకరమైన పనులు చేసేవాళ్ళు,
మోసగాళ్ళు ఆ పట్టణంలోకి ప్రవేశించరు. గొర్రెపిల్ల
జీవ గ్రంథంలో ఎవరి పేర్లు వ్రాయబడ్డాయో వాళ్ళు
మాత్రమే ప్రవేశించకలుగుతారు.

జీవజలం పారే నది

22 ఆ తర్వాత ఆ దేవదూత స్ఫటికంలా
స్వచ్ఛంగా ఉన్న నదిని నాకు చూపాడు.
దానిలో జీవజలం ఉంది. ఆ నది దేవుడు మరియు
గొర్రెపిల్ల కూర్చున్న సింహాసనం నుండి మొదలై,
2పట్టణంలోని గొప్ప వీధి మధ్యనుండి పారుతూ ఉంది.
ఆ నదికి యిరువైపులా జీవ వృక్షం ఉంది. ఆ వృక్షానికి
పన్నెండు కాపులు కాస్తాయి. ప్రతి నెలా ఆ వృక్షం
ఫలాలనిస్తుంది. ఆ వృక్షం యొక్క ఆకులు జనములను
నయం చేయటానికి ఉపయోగింపబడుతాయి. 3ఇక
మీదట ఏ శాపం ఉండదు. దేవునికి మరియు గొర్రె
పిల్లకు చెందిన సింహాసనం పట్టణంలో ఉంటుంది.
ఆయన భక్తులు ఆయనకు సేవచేస్తారు. 4వాళ్ళు
ఆయన ముఖం చూస్తారు. ఆయన పేరు వాళ్ళ
నొసళ్ళపై ఉంటుంది. 5ఇక మీదట చీకటి ఉండదు.
ప్రభువైన దేవుడు వాళ్ళకు వెలుగునిస్తాడు. కనుక
వాళ్ళకు దీపపు వెలుగు కాని, సూర్యుని వెలుగు కాని
అవసరం ఉండదు. వాళ్ళు చిరకాలం రాజ్యం చేస్తారు.

6ఆ దూత నాతో, "ఇవి నమ్మదగినవి. నిజమైనవి.
ప్రవక్తల ఆత్మలకు దేవుడైన ప్రభువు త్వరలోనే జరుగ
నున్న వాటిని తన సేవకులకు చూపించటానికి తన
దూతను పంపాడు" అని అన్నాడు.

యేసు రావటం

7"చూడు! నేను త్వరలోనే రాబోతున్నాను. ఈ
గ్రంథంలో చెప్పబడిన ప్రవచన వాక్కును ఆచరించే
వాడు ధన్యుడు."

8యోహాను అనబడే నేను ఈ విషయం చూసాను.
నేను అవి విని, చూసినప్పుడు నాకు యివి చూపిస్తున్న
దూతను ఆరాధించటానికి అతని కాళ్ళ మీదపడ్డాను.
9కాని అతడు నాతో, "నేను నీ తోటి సేవకుణ్ణి, నీ
సోదరులతో, ప్రవక్తలతో, ఈ గ్రంథంలో ఉన్న సందే
శాలు ఆచరించే వాళ్ళతో కలిసి సేవచేసేవాణ్ణి. నన్ను
ఆరాధించకు. దేవుణ్ణి ఆరాధించు" అని అన్నాడు.
10అతడు యింకా ఈ విధంగా అన్నాడు: కాలం సమీపి
స్తుంది, కనుక ఈ గ్రంథంలోని ప్రవచన వాక్కును
రహస్యంగా దాచవద్దు.

11తప్పు చేసేవాణ్ణి తప్పు చేయనీ! నీచంగా
ప్రవర్తించే వాణ్ణి నీచంగా ప్రవర్తించనీ! నీతిగా ఉండేవాణ్ణి
నీతిగా ఉండనీ! పవిత్రంగా ఉండేవాణ్ణి పవిత్రంగా
ఉండనీ. 12"జాగ్రత్త, నేను త్వరలో రాబోతున్నాను.
ప్రతి ఒక్కనికి అతడు చేసే వాటిని బట్టి నా దగ్గ

1500 మైళ్లు అనగా 2,200 కిలోమీటర్లు.

144 మూరలు అనగా 200 అడుగులు లేదా 65 మీటర్లు.

రున్నదాన్ని బహుమతిగా ఇస్తాను. 13ఆదియు,
అంతామును* నేనే. మొదటివాణ్ణి, చివరివాణ్ణి నేనే.
ఆరంభాన్ని, సమాప్తాన్ని నేనే.
14“జీవవృక్షం మీది ఫలాన్ని తినటానికి అర్హత
పొందేందుకు, గుమ్మాల ద్వారా పట్టణంలోకి వెళ్ళే
అర్హత పొందేందుకు తమ తమ దుస్తుల్ని శుభ్రం చేసు
కొని సిద్ధంగా ఉన్నవాళ్ళు ధన్యులు. 15పట్టణానికి వెలు
పట కుక్కలు, ఇంద్ర జాలికులు, అవినీతిపరులు, హంత
కులు, విగ్రహారాధకులు, అసత్యాన్ని ప్రేమించి జీవించే
వాళ్ళు రకరకాల మనుష్యులు ఉంటారు.
16 “నేను యేసును. ఈ విషయాన్ని సంఘాలకు
చెప్పటానికి నా దూతను నీ దగ్గరకు పంపాను. నేను
వేరును, దావీదు వంశాంకురాన్ని, ప్రకాశించే వేకువ
చుక్కను.” 17ఆత్మ మరియు పెళ్ళికుమార్తె “రండి”
అని అంటున్నారు. ఇది విన్నవాడు “రండి!” అనాలి.
దాహంతో ఉన్నవాళు రావచ్చును. ఇష్టమున్నవాడు
ఉచితంగా లభించే జీవజలాన్ని త్రాగవచ్చు.
18ఈ గ్రంథంలో ఉన్న ప్రవచన వాక్కును వినే
ప్రతి ఒక్కణ్ణి నేను ఈ విధంగా హెచ్చరిస్తు న్నాను.
19ఒకవేళ ఎవరైనా దీనికి ఏదైనా చేర్చితే, ఈ
గ్రంథంలో వ్రాయబడిన తెగుళ్ళు వాని మీదకువస్తాయి.
ఎవడైనా ఈ ప్రవచన గ్రంథంనుండి ఏవైనా మాటలు
తీసి వేస్తే, ఈ గ్రంథంలో వర్ణింపబడిన జీవవృక్షంలో,
పవిత్ర పట్టణంలో అతనికున్న హక్కును దేవుడు
తీసివేస్తాడు.
20యేసు ఇవన్నీ నిజమని చెపుతున్నాడు. ఇప్పుడు
ఆయన, “ఔను, నేను త్వరలోనే వస్తాను” అని అంటు
న్నాడు. ఆమేన్! రండి యేసు ప్రభూ!
21యేసు ప్రభువు అనుగ్రహం దేవుని జనులపై
ఉండుగాక. ఆమేన్.

ఆదియు, అంతము మూలభాషలో అల్ఫా మరియు ఓమెగ.

License Agreement for Bible Texts

World Bible Translation Center
Last Updated: September 21, 2006

These Scriptures:
- Are copyrighted by World Bible Translation Center.
- Are not public domain.
- May not be altered or modified in any form.
- May not be sold or offered for sale in any form.
- May not be used for commercial purposes (including, but not limited to, use in advertising or Web banners used for the purpose of selling online add space).
- May be distributed without modification in electronic form for non-commercial use. However, they may not be hosted on any kind of server (including a Web or ftp server) without written permission. A copy of this license (without modification) must also be included.
- May be quoted for any purpose, up to 1,000 verses, without written permission. However, the extent of quotation must not comprise a complete book nor should it amount to more than 50% of the work in which it is quoted. A copyright notice must appear on the title or copyright page using this pattern: "Taken from the HOLY BIBLE: EASY-TO-READ VERSION™ © 2006 by World Bible Translation Center, Inc. and used by permission." If the text quoted is from one of WBTC's non-English versions, the printed title of the actual text quoted will be substituted for "HOLY BIBLE: EASY-TO-READ VERSION™." The copyright notice must appear in English or be translated into another language. When quotations from WBTC's text are used in non-saleable media, such as church bulletins, orders of service, posters, transparencies or similar media, a complete copyright notice is not required, but the initials of the version (such as "ERV" for the Easy-to-Read Version™ in English) must appear at the end of each quotation.

Any use of these Scriptures other than those listed above is prohibited. For additional rights and permission for usage, such as the use of WBTC's text on a Web site, or for clarification of any of the above, please contact World Bible Translation Center in writing or by email at distribution@wbtc.com.

World Bible Translation Center
P.O. Box 820648
Fort Worth, Texas 76182, USA
Telephone: 1-817-595-1664
Toll-Free in US: 1-888-54-BIBLE
E-mail: info@wbtc.com

WBTC's web site – World Bible Translation Center's web site: http://www.wbtc.org

Order online – To order a copy of our texts online, go to: http://www.wbtc.org

Current license agreement – *This license is subject to change without notice. The current license can be found at:* http://www.wbtc.org/downloads/biblelicense.htm

Trouble viewing this file – If the text in this document does not display correctly, use Adobe Acrobat Reader 5.0 or higher. Download Adobe Acrobat Reader from:
http://www.adobe.com/products/acrobat/readstep2.html

Viewing Chinese or Korean PDFs – To view the Chinese or Korean PDFs, it may be necessary to download the Chinese Simplified or Korean font pack from Adobe. Download the font packs from:
http://www.adobe.com/products/acrobat/acrrasianfontpack.html